SSR02A232

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి: డా॥ వెల్గా వెంకటప్పయ్య
అలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం
తేపల్లె. Cell : 93920

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజల సమస్యలను ముఖ్యంగా బడుగువర్గాల వారి పరిస్థితులను ప్రజల దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసికొని వచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న "ప్రజాశక్తి' ' దినపత్రిక సేవలు ప్రశంసనీయము. కార్మిక, కర్షక, ఉద్యోగ వర్గముల ప్రయోజనాలకు నిరంతర పోరాటం జరపడంలో వారిని సంఘటితం చేయడంలోను ఈ పత్రిక చేస్తున్న మేలు శ్లాఘనీయము.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర గణనీయమైంది. ప్రజలను రాజకీయంగా, సామాజికంగా చైతన్య పరచి ఈ వ్యవస్థను పటిష్ఠ పరచడంలో "ప్రజాశక్తి" తన వంతు కృషిని నిరాఘాటంగా సాగించగలదని ఆశిస్తాను. శతాబ్ది ప్రత్యేక సంచికను ప్రచురిస్తున్నందుకు పత్రికను అభినందించుతున్నాను.

మానవాళి సుఖశాంతులతో జీవించుటకై తమ కృషితో, పోరాటాలతో, పరిశోధనలతో, మేధస్సుతో శ్రమతో తమ జీవితాలనే త్యాగంచేసిన ఎందరో మిలీనియం మహనీయులందరికీ నమస్సుమాంజలులు.

(రాయపాటి సాంబశివరావు)
మాజీ పార్లమెంటు సభ్యులు
గుంటూరు.

శ్రీ రాయపాటి సాంబశివరావు
మాజీ పార్లమెంటు సభ్యులు, గుంటూరు

*Space Donated by* **Sri Jayalakshmi Tobacco Ltd.**

SSR03A232 H = 10.8
W = 7.8

# నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# కనబడుటలేదు

మరికొద్ది సంవత్సరాల తరువాత ఇలా TO-LET బోర్డుకోసం రోజులతరబడి వెదకవలసి వస్తుంది. ఎందుకంటే నగరాలలో రోజురోజుకీ పెరిగిపోతున్న జనాభాతో అద్దె ఇళ్ళు దొరకడం గగనమై పోతుంది. ఒక్క ఇల్లు ఖాళీగా ఉంటే చాలు ఎందరో 'క్యూ'లు కట్టే పరిస్థితి వస్తుంది. కాబట్టి, ఇప్పుడే మీ స్వంత ఇంటి స్వప్నాలకు పునాది వేయండి, జనచైతన్యలో సభ్యులవడం ద్వారా ! అందరి ఆర్థిక పరిస్థితులకు అనుకూలంగా సులభవాయిదాలలో ఇంటిస్థలం మీ సొంతమవుతుంది. ఇప్పటికే జనచైతన్య లక్షకుపైగా కుటుంబాలకు సకల సౌకర్యాలతో కూడిన ఇళ్ళ స్థలాలందించింది. అందరి విశ్వసనీయతను చూరగొంది. భవిష్యత్తులో విలువపెరిగే ఇళ్ళస్థలాలందించడం జనచైతన్య - ప్రత్యేకత.

చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్

- సులభ నెలసరి వాయిదాలసౌకర్యం
- రోడ్లు,స్కూల్,పార్కు మొ॥ వాటి కోసం 10% స్థలం కేటాయింపు
- పుష్కలంగా నీటివసతి

## జనచైతన్య హౌసింగ్ లిమిటెడ్.

సెంట్రల్ ఆఫీస్ : చౌదరి మాన్షన్, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 016.
ఫోన్స్ : 3311580, 3318602, 3325226, ఫ్యాక్స్ : 040-3318601.

బ్రాంచీలు : హైదరాబాద్ - I ☎ 242556, II ☎ 319464, III ☎ 233517, సికింద్రాబాద్ ☎ 3325486, గుంటూరు ☎ 232634, విజయవాడ ☎ 475590,67041, కాకినాడ ☎ 75992, తిరుపతి ☎ 20152, విశాఖపట్నం ☎ 565852, 517346, 549530.

**దక్షిణ భారతదేశంలో అగ్రగామి రియల్ ఎస్టేట్ సంస్థ.**

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు....

క్రమశిక్షణ!! ఉత్తమబోధన!!

విద్యారంగంలో సాగరతీరాన ఆణిముత్యంలా వెలుగొందుతున్న విద్యాసంస్థ

## నాగార్జున రెసిడెన్షియల్ హైస్కూల్

★ L.K.G. నుండి 10వ తరగతి వరకు
ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో విద్యాబోధన

★ 1998-99 ఫలితాలు 7 th CLASS-100%, 10th CLASS - 95%

# నాగార్జున
## రెసిడెన్షియల్ హైస్కూల్

(ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ)

విజయపురిసౌత్, నాగార్జునసాగర్, గుంటూరుజిల్లా ఫోన్ : 78242



జి. క్లారమ్మ M.A., B.Ed.
ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్

2

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

# ప్రగతి పథంలో బాపట్ల పురపాలక సంఘం

## బాపట్ల, గుంటూరుజిల్లా

**శ్రీ యన్. చంద్రబాబునాయుడు**
ముఖ్యమంత్రి

**శ్రీ కె.వి.రాఘవరావు**
మున్సిపల్ ఛైర్మన్

- ★ స్వర్ణజయంతి షహరి రోజ్‌గార్ యోజన పథకం క్రింద బాపట్ల పురపాలక సంఘానికి మంజూరైన రూ.3.17 లక్షలతో 133 మంది నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధికి సహాయం చేయటం జరిగింది.
- ★ వేతన ఉపాధి పథకం క్రింద రు.14 లక్షలతో నాలుగు సిమెంటు రోడ్లు వేయటం జరిగింది.
- ★ జాతీయ మురికివాడల అభివృద్ధి పథకం క్రింద పట్టణములో రు. 50 లక్షలతో సిమెంటు రోడ్లు పూర్తి చేయటం జరిగింది.
- ★ లోకాస్ట్ శానిటేషన్ క్రింద రు.86.54 లక్షలతో 3.319 మరుగుదొడ్లను నిర్మించటం జరిగింది.
- ★ ఇంటిగ్రేటెడ్ అర్బన్ డవలప్‌మెంట్ పథకం ద్వారా షాపింగు కాంప్లెక్సు నిర్మాణము కొరకు రు. 2.5 కోట్లు నిధులు మంజూరైనాయి.
- ★ ఆదరణ పథకం క్రింద 698 మంది లబ్దిదారులకు పలురకాల పరికరాలను పంపిణీ చేయటం జరిగింది. సి.యం.ఇ.వై. క్రింద 13 గ్రూపులకు రు. 13 లక్షలు పంపిణీ చేయటం జరిగింది.
- ★ మున్సిపాలిటీ పరిధిలోని 54 మహిళా గ్రూపులకు స్వయం ఉపాధి పథకం ద్వారా రూ. 6.52 లక్షలు మంజూరు చేయటం జరిగింది.
- ★ ఎస్.జె.ఎస్.ఆర్.వై క్రింద రు. 70 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టటం జరిగింది.
- ★ జన్మభూమి పథకం ద్వారా రూ.60 లక్షలతో రోడ్లు, డ్రైయినులు, పైపులైను పనులను పూర్తి చేయటం జరిగింది.
- ★ ఆడిటోరియం నిర్మాణం పనులు రూ.35 లక్షలతో జరుగుచున్నవి.
- ★ పట్టణ ప్రజల అవసరాల దృష్ట్యా మంచినీటి ఎద్దడి నివారణకు రు.36 లక్షలతో రెండవ ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులు జరుగుచున్నాయి.

## కౌన్సిల్ సభ్యులు :

| | | | |
|---|---|---|---|
| కేసాని పున్నారావు | 1వ వార్డు కౌన్సిలరు | శ్రీమతి జిట్టా ప్రమీలరాణి | 19వ వార్డు కౌన్సిలరు |
| తలకాయల ప్రసన్నకుమార్ | 2వ వార్డు కౌన్సిలరు | చావలి శివశంకరావు | 20వ వార్డు కౌన్సిలరు |
| యలవల వెంకటేశ్వరరావు | 3వ వార్డు కౌన్సిలరు | శ్రీమతి రాజు బాలకోటమ్మ | 21వ వార్డు కౌన్సిలరు |
| పి.వి.ఎన్. కేశవమూర్తి | 4వ వార్డు కౌన్సిలరు | ఇమ్మడి శెట్టి రామయ్య | 22వ వార్డు కౌన్సిలరు |
| శ్రీమతి కారుమంచి అనంతమ్మ | 5వ వార్డు కౌన్సిలరు | శ్రీమతి సూరేపల్లి ఆదిలక్ష్మి | 23వ వార్డు కౌన్సిలరు |
| షేక్ సర్దార్ బాషా | 6వ వార్డు కౌన్సిలరు | శ్రీమతి ఎస్.కె. జియాబేగం | 24వ వార్డు కౌన్సిలరు |
| శ్రీమతి నంగనం సుబ్బారావమ్మ | 7వ వార్డు కౌన్సిలరు | గొర్ల బిక్షాలు | 25వ వార్డు కౌన్సిలరు |
| తుపాకుల సుబ్బారావు | 8వ వార్డు కౌన్సిలరు | శ్రీమతి సాధు తిరపతమ్మ | 26వ వార్డు కౌన్సిలరు |
| మేడికొండు లాజరు | 9వ వార్డు కౌన్సిలరు | మారం కోటేశ్వరరావు | 27వ వార్డు కౌన్సిలరు |
| జె.ఎస్. బిల్లి గ్రహం | 10వ వార్డు కౌన్సిలరు | మల్లెల సుబ్బారావు | 28వ వార్డు కౌన్సిలరు |
| జోగి సత్యానందం | 11వ వార్డు కౌన్సిలరు | శ్రీమతి ఎక్కల దేవి శివపార్వతి | 29వ వార్డు కౌన్సిలరు |
| నక్కల రాంబాబు | 12వ వార్డు కౌన్సిలరు | శ్రీమతి డి. ప్రేమ కుమారి | 30వ వార్డు కౌన్సిలరు |
| శ్రీమతి చేజర్ల కోటేశ్వరమ్మ | 13వ వార్డు కౌన్సిలరు | శ్రీమతి మండే రూతు | 31వ వార్డు కౌన్సిలరు |
| మారిశెట్టి వెంకటేశ్వర్లు | 14వ వార్డు కౌన్సిలరు | వేల్పుల వెంకటేశ్వర్లు | 32వ వార్డు కౌన్సిలరు |
| ఈమని కోటేశ్వరరావు | 15వ వార్డు కౌన్సిలరు | మంతెన అనంతవర్మరాజు | ఎం.ఎల్.ఎ. ఎక్స్ అఫిషియో మెంబర్ |
| కుంటా వెంకట రామారావు | 16వ వార్డు కౌన్సిలరు | గోరంట్ల రంగయ్య | కో-ఆప్టెడ్ మెంబర్ |
| దేవకి వెంకట సుబ్బయ్య | 17వ వార్డు కౌన్సిలరు | డా॥ షేక్ హనీఫ్ | కో-ఆప్టెడ్ మెంబర్ |
| బి. బాబు నాగేంద్రం | 18వ వార్డు కౌన్సిలరు | ఉల్చి యల్లమంద | కో-ఆప్టెడ్ మెంబర్ |



**శ్రీమతి సి.అనురాధ**
మున్సిపల్ కమిషనర్
బాపట్ల.

3

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

**2000**

# విజయా కన్‌స్ట్రక్షన్స్

**16/3, అరండల్‌పేట్, గుంటూరు - 2**

**☎ (0863) 235215 (Off), 241322 (Res)**



శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి ఆలయం

గుంటూరు కోర్టు భవన సముదాయము

## విజయా కన్‌స్ట్రక్షన్స్ వారి ప్రతిష్టాత్మక నిర్మాణాలివే

- కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరాలయ నిర్మాణం
- ప్రతిష్టాత్మకమైన గుంటూరుజిల్లా న్యాయస్థాన భవనాలు
- నరసరావుపేటలో ''శివ'' గెస్ట్ హౌస్ నిర్మాణం
- లేపాక్షిలో నవోదయ స్కూలు నిర్మాణం
- ''పుట్టపర్తి'' ప్రశాంతి నిలయంలో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం
- శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ''లా'' కాలేజీభవనాల నిర్మాణం
- గుంటూరు '' వికాస్'' విద్యాసంస్థ భవనాలు, లేడీస్ హాస్టల్ నిర్మాణం

దేవినేని బాలగంగాధరరావు

కాంట్రాక్టర్, విజయా కన్‌స్ట్రక్షన్స్

ప్రజాశక్తి

2000 మిలీనియం స్పెషల్

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | ముందుమాట | | 6 |
| 2. | సహస్రాబ్ది ప్రాంగణంలో ప్రపంచ పరిస్థితి | - హరికిషన్ సింగ్ సూర్జిత్ | 9 |
| 3. | అనన్య మహానుభావుడు మార్క్స్ | - మోటూరు హనుమంతరావు | 12 |
| 4. | 20వ శతాబ్దం మహోత్కృష్టమైనది, మహానీచమైనది | - నండూరి ప్రసాదరావు | 15 |
| 5. | రాబోయే కాలంలో రాష్ట్రం ముందున్న సవాళ్ళు | - కొరటాల సత్యనారాయణ | 19 |
| 6. | భారత వ్యవసాయరంగ పరిణామం | - వి. శ్రీనివాసరావు | 22 |
| 7. | తెలుగు ప్రజల చారిత్రక పోరాటాలు, ఉద్యమాలు | - వాసిరెడ్డి | 27 |
| 8. | సమాచార సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు | - ఎస్. వెంకట్రావు | 31 |
| 9. | మార్కెట్ శక్తులుకాదు మార్క్సిజమే నిలుస్తుంది | - ప్రకాష్ కరత్ | 41 |
| 10. | భారతదేశంలో సామాజిక పరివర్తన | - తెలకపల్లి రవి | 45 |
| 11. | శతాబ్ది శిరస్సున సైన్సు కిరీటం | - నాగసూరి వేణుగోపాలరావు | 53 |
| 12. | తెలుగునాట ఆధునిక నాటకరంగం | - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి | 59 |
| 13. | తెలుగు కవులు-కాలం | - ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | 65 |
| 14. | 20వ శతాబ్దిలో తెలుగు సినిమా | - పి.ఎస్.రావు | 69 |
| 15. | నేటికీ దూరంగానే స్త్రీ విముక్తి | - ఫాతిమా | 79 |
| 16. | ఉన్నత విద్యారంగం- సవాళ్ళు: ఒక సమీక్ష | - వకుళాభరణం రామకృష్ణ | 87 |
| 17. | దేశ చరిత్రను మలుపులు తిప్పిన 20వ శతాబ్దం | - తెలకపల్లి రవి | 93 |
| 18. | సహస్రాబ్ది ముఖ్యఘటనలు | | 101 |
| 19. | తెలుగు సాహిత్యంలో నూరేళ్ళ వెలుగులు | - పీ.పీ. | 105 |
| 20. | భారత ఆర్థికాభివృద్ధి పరిణామం | - వి.శ్రీహరి | 113 |
| 21. | క్రీడారంగంలో క్రీనీడలు-వెలుగు జాడలు | - గమిడి శ్రీనివాస్ | 123 |
| 22. | రాబోయే శతాబ్దాన్ని శాసించనున్న సమాచార విజ్ఞానం | - జి. రఘుపాల్ | 131 |
| 23. | విద్యుత్ ఛార్జీల పెంపుదల అవసరంలేదు | - మైనేని హరిప్రసాదరావు | 137 |
| 24. | కార్లకు కొత్త రూపు వూపు | | 143 |
| 25. | స్వర్ణాంధ్రప్రదేశ్ అనబడు ప్రపంచీకరణ | - ఎం. కోదండరామ్ | 151 |
| 26. | ఆంధ్రభాషోద్ధారకుడు సి.పి.బ్రౌన్ | - వి.ఆర్. బొమ్మారెడ్డి | 155 |
| 27. | ప్రముఖులు- ప్రసిద్ధులు | | 163 |
| 28. | మహోదయం (కవిత) | - అడిగోపుల | 169 |
| 29. | ఆధునిక చిత్రకళా మార్గాన ఇండియా | - టి. వెంకట్రావు | 177 |
| 30. | మహత్తర విప్లవాలు, విజయాల ప్రస్థానం | - ఎం. కోటేశ్వరరావు | 191 |
| 31. | కులవివక్షపై ఐక్యంగా పోరాడుదాం | - ఎస్. వినయకుమార్ | 201 |
| 32. | నూతన సహస్రాబ్ది ముంగిట్లో భారత ఆర్థిక వ్యవస్థ | - గుడిపూడి విజయరావు | 208 |
| 33. | గతమెంతో ఘన చరిత్రగల గుంటూరుజిల్లా | | 216 |
| 34. | కరువుకు కళ్ళెం వేయాలంటే పులిచింతల అవశ్యం | | 229 |
| 35. | ఆంధ్రప్రదేశ్ రూపురేఖలనే తీర్చిదిద్దిన నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ | | 233 |
| 36. | బుర్రకథ పితామహుడు పద్మశ్రీ నాజర్ | | 252 |
| 37. | భూస్వామ్య వ్యవస్థపై పోరాటంలో అమరులైన పాలపర్రు వీరులు | | 259 |


సంపాదకులు: మోటూరు హనుమంతరావు, ప్రచురణకర్త: వి. కృష్ణయ్య, ముద్రణ: ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం

# ముందుమాట

వందేళ్లుగా మానవులు తేదీ వేస్తే 19 అంకె తప్పకుండా వుండేది. ఇక ఈరోజు నుంచి ఆ అంకెలు కాలగర్భంలో కలసిపోతాయి. కొత్త శతాబ్దం, దాంతోపాటే కొత్త సహస్రాబ్దం కూడా అవతరిస్తున్నాయి. సాంకేతికంగా ముందువెనకల గురించి వాదనలు వున్నా ఇదొక అరుదైన సందర్భం. శతాబ్ది మార్పును తిలకించిన తరాలు చాలా వుంటాయి. కాని సహస్రాబ్ది మార్పును చివరి శతాబ్ది వాసులు మాత్రమే చూడగలుగుతారు. ఆవిధంగా వందేళ్ల, వెయ్యేళ్ల చరిత్రను సింహావలోకనం చేసి భవిష్యత్తులోకి పురోగమించే అవకాశం ఇప్పటి మానవళికి లభించింది. ఈ చారిత్రిక సంధ్యలో నిలిచి కాలగమనంలో మార్పును చూడటం ఎంతైనా సంతోషదాయకమే.

కాలానికి విలువ కార్యాచరణతోనే ఏర్పడింది. మానవుడు అవతరించాక వేల, లక్షల సంవత్సరాలు కాలమానం లేకుండానే గడచిపోయాయి. ఇప్పడు విజ్ఞాన శాస్త్రం సెకండు వ్యవధిని కూడా విభజించి, కర్తవ్యాలు నిర్వర్తించగలుగుతున్నది. కనుకనే కాలాన్ని మానవకృషితో, పురోగమనంతో కొలవాలి. ఈ వెయ్యేళ్ల చరిత్రలో మానవులు మహాద్భుత ప్రగతి సాధించారు. ఉత్పత్తివిధానం, కళాసాహిత్యాలు, రాజకీయాలు, విజ్ఞానం, సామాజిక సంబంధాలు ప్రతిదాంట్లోనూ అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి. సమిష్టి జీవితంతో మొదలైన మానవసమాజంలో ఆర్థిక అసమానతలు ఆధిపత్యాలు పెరిగి, మళ్లీ వాటిని నిర్మూలించే సమసమాజాలు ఏర్పడటం అన్నిటికంటే గొప్పమార్పు. ఈ వందేళ్లలో ప్రపంచం రెండు యుద్ధాలు చూసింది. మొదటి యుద్ధంతో సోషలిజం ఏర్పడి, సామ్యవాద వలసాధిపత్యానికి గండిపడింది. రెండో యుద్ధంలో ఆ సోషలిజమే మళ్లీ ముందుండి విజయం సాధించి వలసదేశాల విముక్తికి బాటవేసింది. ఆవిధంగా స్వాతంత్ర్యానికి, సమసమాజాలకు ఆరంభవచనం పలికిన సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమై సామ్యవాద శిబిరం ఎదురుదెబ్బతినడం అన్నిటికన్నా విచారకరమైన మార్పు. సోషలిజం విజయం ప్రపంచంలో సామ్రాజ్యవాద ప్రాబల్యానికి, వలస వ్యవస్థ విచ్ఛిన్నానికి దారితీసింది. అలాగే దాని పతనంతో మళ్లీ ఆ పెత్తనం ఆధిపత్యవాదం ప్రబలడం కనిపిస్తోంది. అదికాస్తా దెబ్బతినగానే అంతర్యుద్ధాలు, అనుచిత జోక్యాలు నిత్యకృత్యమయ్యాయి. దోపిడీని, పీడనను అంతం చేసే సామ్యవాద సిద్ధాంతం పైనే అవిశ్వాసం సృష్టించే ప్రచారాలు సాగుతున్నాయి. కాని వెయ్యేళ్ల మానవ చరిత్రను పరిశీలిస్తే ఎన్ని ఎదురుదెబ్బలు, అవాంతరాలు వున్నావాటిని అధిగమించి ముమ్ముందుకు సాగడం తథ్యమని అర్థమవుతుంది. గతంలో బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా వంటి దేశాలలో వచ్చిన ప్రగతిశీల మార్పులను వెనక్కు కొట్టడానికి జరిగిన ప్రయత్నాలు తాత్కాలికంగా జయప్రదమైనా, మళ్లీ క్రమంగా ప్రగతిశీల శక్తులు నిలదొక్కుకుని ప్రతిబంధకాలు అధిగమించడం ఎవరూ కాదనలేని సత్యం. ఇప్పడా అమెరికా పెత్తనానికి ఎదురులేని ఏకధ్రువ ప్రపంచమని అంటున్నా, ప్రతిఘటనా స్వరాలు, సంఘర్షణలు కళ్ల ముందు కనిపిస్తున్న వాస్తవాలు. సీటెల్‌లో ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఓ.) సమావేశం ఎలాటి నిర్ణయాలు లేకుండా ముగియడం ఇటీవలి పరిణామమే. ఆఖరుకు కొన్ని మిత్రదేశాలు, అతి బలహీనమైన వర్థమానదేశాలు కూడా స్వీయ ప్రయోజనాల కోసం గట్టిగా నిలబడవలసి వస్తోంది. సోషలిస్టు చైనా ఒక మహత్తర ఆర్థిక, రాజకీయ శక్తిగా ఆవిర్భవించనున్నది. అయినా రాబోయే కాలంలో ప్రపంచం సామ్రాజ్యవాద కూటమి ఆధిపత్యానికి, ఒత్తిళ్లకు వ్యతిరేకంగా పోరాడవలసే వుంటుంది.

## II

సుదీర్ఘ చరిత్ర, సంస్కృతి గల భారతదేశం బ్రిటీష్ వలసాధిపత్యాన్ని పారదోలి, స్వాతంత్ర్యం సముపార్జించుకున్నది 20వ శతాబ్దిలోనే. స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకున్న ఈ దేశం ఇప్పడు సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కొంటున్నది. జాతీయోద్యమమూ, అది ప్రబోధించిన ఉత్తమ విలువలూ కొడిగట్టిపోగా

మహా ప్రమాదకరమైన మతోన్మాద శక్తులు దేశాధిపత్యం చేపట్టాయి. ప్రత్యామ్నాయం కోసం ప్రజానీకం ఎదురుచూస్తున్నది. మారిన ప్రపంచ పరిస్థితుల్లో ఈ నూతన పాలకవర్గాలు అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగుబాటు ప్రదర్శించడమేగాక దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని కూడా తాకట్టు పెడుతున్నాయి. ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో సామ్రాజ్యవాద ప్రభావమూ, దేశంలోని ప్రతీపశక్తుల ప్రభావమూ ప్రమాదకరంగా తయారయ్యాయి. యాభయ్యేళ్లనాడు ఎంతో ఆలోచించి రూపొందించుకున్న రాజ్యాంగం మూలసూత్రాలపై కూడా దాడి జరుగుతున్నది. సామ్రాజ్యవాదుల ప్రేరణ, స్వార్థపర శక్తుల కుట్రల కారణంగా అనేకరకాల విచ్ఛిన్నశక్తులు దేశసమైక్యతకు గండికొడుతున్నాయి. రాబోయేకాలంలో ఈ సవాళ్లన్నింటిని ఎదుర్కొనేందుకు సమాయత్తం కావలసి వుంది.

## III

అభ్యుదయ భావాలకు, ఉద్యమాలకు పుట్టినిల్లయిన ఆంధ్రావని కూడా ఈ యుగ సంధ్యలోనే నిలిచివుంది. జాతీయోద్యమం, సంఘ సంస్కరణలు, వీరతెలంగాణా సాయుధపోరాటం, విశాలాంధ్రలో భాషా సంయుక్త రాష్ట్రాలకు అంకురార్పణ తదితర ఎన్నెన్నో ఘట్టాలు, విజయాలు ఆంధ్రులకు ఘనకీర్తి నార్జించిపెట్టాయి. ఎనభయ్యో దశకంలో అదివరకటి అవినీతి అసమర్ధ ప్రభుత్వాలకు స్వస్తిచెప్పి ప్రజలు ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకున్నారు. తర్వాత చాలా పరిణామాలు కలిగాయి. ప్రత్యామ్నాయ పాలనకోసం ప్రజలు ఎన్నుకున్న ఆపాలకులే నేడు ప్రపంచీకరణ మాయాజాలంతో ఆంధ్రప్రదేశ్‌ను అధోగతికీడుస్తున్నారు. అంతర్జాతీయ సామ్రాజ్యవాదులకు, కుబేరులకు హారతికర్పూరం చేస్తున్నారు. ఇదే స్వర్ణయుగమని, నవ్యయుగమని నమ్మించజూస్తున్నారు. వేయినాల్కలతో విస్తరించిన మీడియా అన్నిస్థాయిల్లోనూ ఈ అసత్యాలనే ప్రచారం చేయడానికి సాధనంగా వుంది. ఈ అసత్యాల కారడవుల్లోంచి అమాయక ప్రజానీకాన్ని బయటకు తెచ్చి, సరైన విధానాల సాధనకోసం నడిపించాల్సిన అవసరం అంతకంతకూ పెరుగుతున్నది.

## IV

సామాజిక న్యాయం, స్త్రీ పురుష సమానత్వం, మానవహక్కులు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలు విస్మరించవీల్లేని విధంగా రంగస్థలం పైకొచ్చి కూచున్నాయి. మరీ ముఖ్యంగా మహిళా జాగృతి రాబోయేకాలంలో అతి ప్రధానాంశంగా ప్రపంచాన్ని ప్రభావితం చేస్తుందని ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారు. సాంస్కృతికాంశాలు, జాతుల మధ్య సంబంధాలు కూడా సముచిత పరిష్కారం కోరుతున్నాయి. ప్రపంచీకరణ బారినుంచి తమతమ సంస్కృతులను కాపాడుకోవాలని అన్నిదేశాలు కోరుకుంటున్నాయి. సమాచారరంగంలో విప్లవాత్మక మార్పులు అనూహ్య పరిణామాలకు సూచికలుగా గోచరిస్తున్నాయి. అమోఘంగా వికసించిన శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం ఆహ్వానించదగింది అయినా ఆర్థిక అసమానతలు అవి అందరికీ అందుబాటులోకి రాకుండా అవరోధమవుతున్నాయి. అభివృద్ధి ఫలాలు అందరికీ చెందాలనే స్పృహ పెరుగుతున్నది.

ఈ అపశృతులు, అవరోధాలు ఎన్నెదురైనా వాటిని అధిగమించి మానవాళి మున్ముందుకు సాగుతుంది. తరతరాల చైతన్యాన్ని, విజ్ఞానాన్ని, విప్లవస్ఫూర్తిని మరింత ముందుకు గొనిపోతుంది. సకల జన శ్రేయస్సు గాక స్వార్థం ప్రధానమని చెప్పే శక్తులను, ధోరణులను త్రోసిపుచ్చి సమానత్వ సాధనకు సమరశంఖం పూరిస్తుంది. మానవుడు అజేయుడని మళ్లీ మళ్లీ నిరూపిస్తుంది. కాలంతోపాటే లోకాన్ని మారుస్తుంది.

**ఆవిశ్వాసంతోనే నూతన సహస్రాబ్దికి**

**స్వాగతం పలుకుతున్నాం**

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో.....
నకిలీల నుండి విముక్తి
ఈ సహస్రాబ్దిలో
హాలోగ్రామ్ సెక్యూరిటీ సీల్‌తో
నకిలీల నుండి పూర్తి రక్షణ
సూర్యసెమ్
డిలైట్ కెమికల్స్ ప్రై. లిమిటెడ్.
పిడుగురాళ్ళ
DELIGHT'S
SURYA CEM®
Regd.No 526030
SPARKLING
WHITE LIMEWASH
NETT. WEIGHT : 25 Kg ( When Packed)
MAXIMUM RETAIL PRICE : RS.175/-
( INCLUSIVE OF ALL TAXES )
Selling Distributors :
SURYA CEM®
ప్రతి ఇంటా తెలుపు - ఊరంతా వెలుగు

# సహస్రాబ్ది ప్రాంగణంలో ప్రపంచపరిస్థితి

హరికిషన్‌సింగ్ సూర్జిత్

ప్రస్తుత శతాబ్దం ముగింపుకు చేరుకున్న మనం యీ దశాబ్దంలో చరిత్ర గమనాన్ని మార్చివేసిన సంఘటనలను సింహావలోకనం చేసుకోవలసివుంది. ఈ దశాబ్ది ప్రారంభంలో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైంది. తూర్పు ఐరోపాలోని దేశాలలో సోషలిజానికి ఎదురుదెబ్బలు తగిలాయి. ఈ పరిణామం అంతర్జాతీయ వర్గశక్తుల బలాబలాల పొందికలో తీవ్రమైన మార్పుకు దారితీసింది. తత్ఫలితంగా అమెరికా ఆధిపత్యాన ఏకధ్రువ ప్రపంచం ఏర్పడింది. కాలం గడుస్తున్నకొలదీ అమెరికన్ సామ్రాజ్యవాదం అంతర్జాతీయ సంస్థలకు ఏమాత్రం విలువనివ్వకుండా తన కుయుక్తులను ఆచరణలో పెడుతూ ప్రపంచంపై తన పెత్తనాన్ని రుద్దటానికి ప్రయత్నించడాన్ని మనం చూశాము. మునుపటి దశాబ్దంలో సామ్రాజ్యవాదానికి అలీనోద్యమమూ, అరబ్‌లీగ్, ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనిటీలు బ్రహ్మాండమైన ప్రతిఘటన నిచ్చాయి. ప్రస్తుత పరిస్థితి దీనికి పూర్తి వ్యతిరేకంగా వుంది.

ఏదిఏమైనప్పటికీ నాటకీయమైన మార్పులకు తొమ్మిదవ దశాబ్దం సాక్షీభూతంగా ఉన్నది. ప్రత్యేక మాతృభూమికోసం పాలస్తీనియన్లు సాగిస్తున్న ఉద్యమానికి దెబ్బతగిలింది. అమెరికా సారథ్యంలో పి.ఎల్.ఒ. తనకు పూర్తిగా ఇష్టంలేని ఒప్పందాన్ని ఇజ్రాయిల్‌తో కుదుర్చుకోవలసి వచ్చింది. ప్రపంచంలోని ఇతర ఉద్యమాలకు కూడా ఇదే గతి పట్టింది. ఐ.రా.స. పూర్తిగా అమెరికా ఆదేశాలకు లొంగిపోయింది. లేదా మౌనసాక్షిగా నిలబడిపోయింది. ఇరాక్‌పై దాడికి తొలుత అమెరికా ఐ.రా.స.ను బలవంతంగా ఒప్పించింది. ఆ తరువాత అలాంటి అంగీకారం లేకుండానే యుగొస్లావియాపై దురాక్రమణ చర్యకు పూనుకున్నది. ఇటీవలికాలంలో చెచెన్యా వేర్పాటువాదులకు మద్దతునివ్వడంద్వారా రష్యా అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవటానికి ప్రయత్నించింది. క్యూబా విషయానికి వస్తే ఆ దేశంపై ఆంక్షలు



ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ సమావేశ దృశ్యం

ఎత్తివేయాలన్న ఐ.రా.స. తీర్మానాన్ని అమెరికాతోసహా మూడుదేశాలు మాత్రమే వ్యతిరేకించినప్పటికీ యీ తీర్మానాన్ని అమలుచేయటానికి సామ్రాజ్యవాదులు తిరస్కరించారు.

సోవియట్ యూనియన్ విచ్ఛిన్నంతో ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితి తొలగిపోయినప్పటికీ మూకుమ్మడి మారణకాండను సృష్టించే తన ఆయుధాలను తగ్గించటానికిగాని లేదా నాశనం చేయటానికిగాని అది తిరస్కరిస్తున్నది. అందుకుమారుగా మనం యీనాడు చూస్తున్నదేమిటంటే ఆయుధాలను ఆధునికీకరించడం మాత్రమే. సి.టి.బి.టి.ని ఆమోదించవలసిందిగా భారతదేశంతోసహా యితర దేశాలపై అది ఒత్తిడితెచ్చింది. కాని స్వదేశంలోని సెనెట్ మాత్రం ఆ ఒప్పందాన్ని తిరస్కరించింది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతోపాటు తూర్పు ఐరోపా దేశాలలో పెట్టుబడిదారీ విధానం తిరిగి తలెత్తడంతో వార్సా ఒప్పందం రద్దయింది. ఇటువంటి స్థితిలో కమ్యూనిజాన్ని నిరోధించేందుకు ఏర్పడిన నాటో కూటమిని రద్దుచేయకుండా తూర్పు దిశవైపుకు దానిని అమెరికా విస్తరింపచేసింది. పోలెండ్, హంగరీ, జెక్‌లను నాటోలో చేర్చింది. ప్రచ్ఛన్నయుద్ధం ముగింపుతో శాంతిబావుటా పైకెగరగలదన్న ఊహలు భ్రమలుగా తేలిపోయాయి. మరింత తీవ్రస్థాయిలో దురాక్రమణలు సాగుతున్నాయి. అమెరికాకు మునుపటికన్నా ధైర్యం వచ్చింది.

అరకొర శాంతి ఒప్పందాన్ని సైతం భగ్నమొనర్చి, పాలస్తీనియన్ల నిజమైన స్వయం ప్రతిపత్తిని అణచివేసి, స్వతంత్ర పాలస్తీనా రాజ్యస్థాపనను అడ్డుకొనడంలో ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతే ధైర్యాన్నిచ్చింది. పశ్చిమాసియాలో సైనిక కిరాతకాలనూ, ఇరాన్‌కు వ్యతిరేకంగా అమానుష ఆంక్షలనూ అమెరికా కొనసాగిస్తూనే ఉన్నది. లిబియా సైతం ఆంక్షలకు గురైంది. సూడాన్, ఆఫ్ఘనిస్తాన్‌లపై అమెరికన్ సామ్రాజ్య వాదం ఏకపక్షంగా సాగించిన మిసిలీదాడి మరోసారి దాని పెత్తందారీ పోకడలను తెలియ జేశాయి. తన లక్ష్యసాధనకుగానుగాను అభివృద్ధి నిరోధక, ఉగ్రవాద శక్తులన్నింటినీ అమెరికా ఉపయోగించుకుంటున్నదని యిటీవలి ఘటనలు వెల్లడిచేస్తున్నాయి. భారత ఉపఖండంలో అస్థిరతా సృష్టికి అమెరికా కుతంత్రాలు దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. కాగా ఇప్పుడు అమెరికాకు మధ్యఆసియా రిపబ్లిక్‌లు మరొక వ్యూహాత్మక ప్రాంతంగా మారిపోయాయి. బాల్కన్స్‌లో అమెరికా జోక్యానికి డేటన్ ఒప్పందం తగిన ప్రాతిపదికను ఏర్పరచింది. నికరాగువా,

→

ఎల్‌సాల్వడార్ తదితర లాటిన్ అమెరికా దేశాలలోని ప్రగతిశీల, విప్లవ శక్తులను అణగద్రొక్కడానికి అమెరికా చురుకుగా ప్రయత్నాలు సాగిస్తున్నది.

అమెరికానుంచి మద్దతు లభించగల దన్న పేరాశతో ఉన్న రష్యన్ అధ్యక్షుడు బోరిస్ ఎల్సిన్‌ను అమెరికా కుతంత్రాలు చిక్కులు కలగజేస్తున్నాయి. ఎల్సిన్ చైనా పర్యటన, ఆ పర్యటన సందర్భంగా అమెరికా చర్యలను సమైక్యంగా వ్యతిరేకించాలన్న నిర్ణయమూ యీ పూర్వరంగంలోనే చూడవలసి వుంటుంది. ఎలాంటి ఒత్తిళ్ళకూ తలొగ్గనని రష్యా ప్రకటించగా, అదేసమయంలో యిరుగుపొరుగు దేశాలు రెండూ ఒక ప్రకటన చేస్తూ ఏకధ్రువ ప్రపంచం శాశ్వతంకాదని, బహుళధ్రువ ప్రపంచ పునరుజ్జీవం త్వరలోనే జరుగుతుందని తెలిపాయి. పెత్తందారీ పోకడలను త్రిప్పికొట్టడంలో పరస్పరం సహకారాన్ని అందించుకోగలమని అవి ప్రతిజ్ఞ చేశాయి. ఆరకంగా యీ కల్లోల దశాబ్దం ముగియకముందే సామ్రాజ్యవాద వ్యతిరేక స్ఫూర్తి తిరిగి కాలూనుకునే చిహ్నాలు కనిపిస్తున్నాయి.

## భారత విదేశాంగ విధానం

అంతర్జాతీయంగా వస్తున్న యీ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని భారత విదేశాంగ విధానాన్ని చూడవలసివుంది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన సమయంలోనే ఉదారవాద శకం ప్రారంభమైంది. భారత విదేశాంగ విధానం పశ్చిమదేశాలవైపు మొగ్గు చూపుతున్నదనటానికి ఇది గుర్తు. భారత్-అమెరికా నౌకాదళాల సంయుక్త విన్యాసాల ఒప్పందంపై సంతకం చేయటం దీనికి తిరుగులేని నిదర్శనం. తదనంతరకాలంలో యీ ఒప్పందాన్ని ఇతర రంగాలకు కూడా విస్తృతం చేశారు. నావికా, పదాతిదళాలు జరిపే సంయుక్త విన్యాసాలను ఉన్నతాధికారులు సందర్శిస్తున్నారు. వ్యక్తిగత అభిప్రాయాలను తెలుసుకోవడం, సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం, సహకారాన్ని అందించుకోవడం ఇవన్నీకూడా యీ పథకంలో భాగాలే. 1995లో భారత్-అమెరికా సైనిక సహకార ఒప్పందంపై సంతకాలు చేయడం వీటన్నింటికీ పరాకాష్ట.

కేంద్రంలో బి.జె.పి. అధికారాన్ని చేజిక్కించుకోవటంతో మితవాదంవైపు మరింత మొగ్గు కనిపించింది. పాకిస్తాన్‌ను ప్రక్కకుతోసి దక్షిణాసియాలో అమెరికా వత్తాసుదారు పాత్రను నిర్వహించడానికి బి.జె.పి. మహా ఆరాటపడుతున్నది. ఇక్కడ ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలి. భారతదేశంతో సహకారం పెరుగుతున్నప్పటికీ పాకిస్తాన్‌తో దీర్ఘకాలంగా వున్న సైనిక సహకారాన్ని వదులుకోవటానికి అమెరికా సిద్ధంగాలేదు.

పోఖ్రాన్ అణుపరీక్షలను చూపి అమెరికా ఆంక్షలు విధించడంతో యీ ప్రయత్నాలకు ఆటంకమేర్పడింది. అమెరికాను ఎదిరించడానికి బదులుగా వాజ్‌పేయి ప్రభుత్వం రహస్య చర్యలకు పూనుకున్నది. జస్వంత్‌సింగ్-స్ట్రోబ్ టాల్బోట్‌ల చర్చలు జరిపారు. సి.టి.బి.టి.పై సంతకం చేస్తానంటూ వాజ్‌పేయి ప్రభుత్వం హామీ ఇవ్వటానికి యీ చర్చలు దారితీశాయి.

ఇటీవల నిర్వహించిన లోక్‌సభ ఎన్నికలలో కార్గిల్ ఘర్షణలను బి.జె.పి. కూటమి తన రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నది. కాని ఇది దేశానికి సంబంధించిన విషయమన్న సంగతిని విస్మరించింది. పాక్ మద్దతు కలిగిన చొరబాటు దారుల్లో కిరాయి సైనికులు ఉన్నారు. వీరు గతంలో ఆఫ్ఘనిస్తాన్‌లో పనిచేశారు. తాలిబాన్ అనేది అమెరికా ప్రత్యక్ష ప్రోత్సాహంతో పాక్‌లో తయారయిందన్న సంగతి రహస్యమేమీ కాదు. ఆఫ్ఘన్ తిరుగుబాటుదారులకు అమెరికా ఆధునిక ఆయుధాలను అందజేసింది. దానితో వారు నజీబుల్లా ప్రభుత్వాన్ని కూలదోయగలిగారు. తద్వారా అమెరికా ప్రాంతంలో తిష్టవేయగలిగింది.

## కాశ్మీర్ విషయంలో అమెరికా కుతంత్రాలు

అమెరికా బయటకు ఏమిచెప్పినప్పటికీ కాశ్మీర్‌ను స్వతంత్రదేశంగా మార్చాలని కోరుతున్నది. కార్గిల్‌నుంచి పాక్ చొరబాటుదారులు వెనక్కు మరలడానికి దారితీసిన క్లింటన్-నవాజ్ షరీఫ్ ప్రకటనలో యీ వాస్తవం వెల్లడైంది. కాశ్మీర్ విషయంలో క్లింటన్ 'వ్యక్తిగత శ్రద్ధ చూపుతారని' యీ సంయుక్త ప్రకటన తెలిపింది. దానికి వ్యతిరేకంగా వాజ్‌పేయి ప్రభుత్వం ఏమాత్రం నిరసన తెలపలేదు. ఒకవైపునకార్గిల్ పర్వతాలు ఖాళీ వుతుంటే మరవైపు లోయలోకి రెండువేలమందికిపైగా చొరబాటుదారులు వచ్చిచేరారు. లాహోర్ ఒప్పందంపై ప్రధాని వాజ్‌పేయి, నవాజ్‌షరీఫ్‌లు సంతకాలు చేయటానికిముందే చొరబాటుదారులుకార్గిల్ ప్రాంతంలోకి జొరపడినట్లు యిటీవల వెల్లడైంది. పాకిస్తాన్‌లో ప్రభుత్వం మారినంతమాత్రాన అమెరికాతో దాని సంబంధాలు మారవని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. పాక్‌లో సైన్యం అధికారాన్ని చేపట్టిన విషయంలో అమెరికా ఆచితూచి ప్రవర్తిస్తున్నది. సాధ్యమైనంత త్వరలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరగాలన్న ప్రకటనకు మాత్రమే అది పరిమితమవుతున్నది.

## గౌరవహాని

బి.జె.పి. నేతృత్వంలోని ప్రభుత్వం ఏమి చెపుతున్నప్పటికీ తృతీయ ప్రపంచ నాయకుడి హోదాను భారతదేశం పోగొట్టుకున్నది. పొరుగుదేశాలతో దాని సంబంధాలు సైతం సంతృప్తికరంగాలేవు. బంగ్లాదేశ్, నేపాల్ తదితరదేశాలతో సంబంధాలు మెరుగుపడినా పటిష్టంకాలేదు. ఎందుకంటే ప్రాధాన్యతలు మరోచోట నిర్ణయించడం జరుతున్నది.

ఉపఖండంలో తన స్వీయ వ్యూహాత్మక ప్రయోజనాలకోసమే భారతదేశంతో అమెరికా సహకారాన్ని వాంఛిస్తున్నదని బి.జె.పి. నేతృత్వంలోని ప్రభుత్వానికి తెలిసున్నట్లుగానే కనిపిస్తున్నది. సమీప గతంలో అమెరికానిర్వహించిన పాత్రను అది కావాలనే మరచిపోతున్నది. మారిన ప్రపంచపరిస్థితిలో దక్షిణాసియా ప్రాంతంలో అమెరికా పెత్తనం మినహా మరొక ప్రత్యామ్నాయం లేనట్లుగా వాజ్‌పేయి ప్రభుత్వం భావిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. అమెరికా వ్యూహాత్మక ప్రణాళికలో జూనియర్ భాగస్వామిగా ఉండటంద్వారా మాత్రమే భారతదేశం ప్రపంచశక్తిగా రూపొందగలదని పాలకవర్గాలలో కొందరు భావిస్తున్నట్లుగా కనపడుతున్నది. ఇది దేశానికి వినాశనాన్ని కలిగిస్తుంది. దీనివల్ల భారతదేశ సార్వభౌమత్వం కుదించుకుపోయి సామ్రాజ్యవాదుల దోపిడీకి మార్గమేర్పడుతుంది.

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# స్పీడు యుగంలో మంచి నిర్ణయాలకు ఎక్కువ సమయం తీసుకుంటే

# ఖచ్చితంగా మీరు వెనుకబడిపోతారు

ఈ స్పీడు యుగంలో మనం తీసుకునే నిర్ణయాల విషయంలో కూడా త్వరపడాలి. అదే సమయంలో సరియైన నిర్ణయాలు తీసుకోవాలి. మంచి సంస్థలో ఇళ్లస్థలం కొనాలనుకునే మీరు, దానిని వాయిదా వేస్తూ ఉంటే రేపు మీరు అందుకు సిద్ధపడే సమయానికి అక్కడ ఇంటిస్థలాల కొరత ఏర్పడవచ్చును. అదే స్థలం మీకు ముందుకంటే కొన్ని రెట్లు ఎక్కువ విలువతో మీకు అందుబాటులో లేకుండా ఉండవచ్చు. కాబట్టి త్వరపడండి.

అంజలి టౌన్‌షిప్స్ ప్రై. లిమిటెడ్ విలువైన, భవిష్యత్తులో ఎంతో అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రదేశాలలో ఇళ్ల స్థలాలను అందిస్తోంది. అంతే కాకుండా కేవలం వ్యాపారమే లక్ష్యంగా కాక సేవాభావంతో రూపొందించిన ప్రాజెక్టులలో అన్ని సదుపాయాలు కల్పించి, సభ్యుల శ్రేయస్సే ముఖ్యంగా భావిస్తూ కృషి చేస్తోంది.

### అద్భుతంగా రూపుదిద్దుకుంటున్న మా నూతన ప్రాజెక్టులు

- సైబర్ మెడోస్
- లిటిల్ సిటీ

హైదరాబాద్

- శ్రీశక్తి
- అంజలి ఎన్‌క్లేవ్

వైజాగ్

- లిటిల్ గుంటూరు

గుంటూరు

## అంజలి టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్

రియల్ రియల్‌ఎస్టేట్

సెంట్రల్ ఆఫీస్ : ఫస్ట్ లేన్, నవభారత్ నగర్, గుంటూరు. ఫోన్ 354660.
గుంటూరు బ్రాంచి : డోర్ నెం. 6-11-16, 11/2, అరండల్ పేట, గుంటూరు.ఫోన్ : 234337, 246650.
హైదరాబాద్ బ్రాంచి : ఫస్ట్ ఫ్లోర్, ఎల్.బి. భవన్, మెయిన్ రోడ్, సోమాజిగూడ, ఫోన్ : 3319498, 3319517.
విశాఖపట్నం బ్రాంచి : శంకరమఠం ప్రక్కన, ద్వారకా నగర్, ఫోన్ : 541139, 573998.

# అనన్య మహానుభావుడు మార్క్స్

మోటూరు హనుమంతరావు

**20వ** శతాబ్దానికి కాలం తీరింది. 21వ శతాబ్దం అవతరిస్తున్నది. మానవజాతి గత శతాబ్దాలలో ఏమి సాధించింది, భావితరాలలో ఏమి చేయవలసి ఉన్నదీ అన్నది ప్రస్తుతాంశం. అదే విధంగా ఆ కాలంలో ఆయా రంగాలలో ప్రఖ్యాతి గాంచిన వారు ఎవరు? వారు సాధించినది ఏమిటి అన్నది వివరించి, ఫోటోలతో సహా ప్రపంచ పత్రికలు ప్రకటిస్తున్నాయి. అందుకు "మిలినీయం మహానుభావులు" అని నామకరణంచేస్తున్నవి. కారల్ మార్క్సు, డార్విన్, ఐన్‌స్టీన్ , షేక్స్‌పియర్, టాల్‌స్టాయ్, చార్లీ చాప్లిన్ వంటి మహానుభావుల అందరి పేర్లు అందున్నాయి. మానవ సమాజాభివృద్ధికి అవసరమైన అన్ని అంశాలను పరిశీలించి పరిశోధించిన వారు ఆ మహానుభావులు. కానీ కారల్ మార్క్సు ఏ ఒక్క అంశాన్నో పరిశీలించి అందుకు పరిమితమైనవాడు గాదు. డార్విన్ పరిణామ వాదం కోతి నుండి మానవావతారం జనించిందని వెల్లడించినది. అంతేగానీ మన వాళ్ళు మూఢంగా నమ్మినట్లు ఆకాశం నుండి అమాంతంగా అవతరించిన "ఆడమ్ అండ్ ఈవ్‌ల" సంతానం గాదు మానవజాతి. ఆ డార్విన్ వాదాన్ని సమాజ పరిణామానికి అన్వయించి ఏదశలో మానవుడు ఎలా మారుతూ వచ్చిందీ వివరించి చెప్పారు మార్క్సు. ఏంగిల్సు మహానుభావులు. 1781లో ఫ్రెంచి విప్లవం ఫ్యూడల్ వ్యవస్థను రాచరికాన్ని రద్దుచేసి పారిశ్రామిక యుగంలోనికి అడుగు పెట్టింది. ఆకలి మంటలకుగురౌతూ ఆర్తనాదం చేస్తున్న గ్రామీణ పేదలకు "స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం, సమానత్వం" అన్న నివనాదాలతో నెపోలియన్ బోనపార్టీ ఐరోపా ఖండాన్ని అంతటినీ జయించాడు. అయితే ఆ విప్లవాశయాలకు తర్వాత తిలోదకాలు ఇచ్చి నిరంకుశుడై నేల కూలాడు. ఆ నేపధ్యంలో పారిశ్రామిక విప్లవాలు నెలకొన్నాయి. జర్మన్ అడియాలజీని, ఫ్రెంచి సోషలిజాన్ని, బ్రిటన్ ఆర్ధికవిధానాన్ని మార్క్సు, ఏంగిల్సు ఓడించారు. ఏంగిల్సు జర్మనీలో రైతాంగ యుద్ధాన్ని గురించి ఒక పుస్తకాన్ని రచించారు. ఆయనే జర్మనీ నుండి మకాం లాంక్‌షైర్‌కు మార్చి, అక్కడ ప్రత్యక్షంగా అధ్యయనం చేసి "కండిషన్ ఆఫ్ వర్కింగ్ క్లాస్ ఇన్ బ్రిటన్" అన్న పుస్తకాన్ని వ్రాశారు. ఆ విధంగా విప్లవాధినేతలుగా మార్క్సు, ఏంగిల్సు తయారయ్యారు. కనుకనే "లీగ్ ఆఫ్ కమ్యూనిస్టులు, అంటే మొదటి కమ్యూనిస్ట్ అంతర్జాతీయం మ్యానిఫెస్టోను వ్రాసే పని మార్క్సు, ఏంగిల్సుకు పురమాయించింది. 1848లో కమ్యూనిస్టు ప్రణాళికను ఆమోదించిన వారిలోనే తర్వాత సిద్ధాంత చీలికలు వచ్చాయి. అనార్కిస్టులు బాకునిన్, ప్రిన్స్ కృపాట్కిన్ నాయకత్వాన మార్క్సిస్టులతో తలబడ్డారు. ఆ అనార్కిస్టులను వేరు చేసి మార్క్సిస్టులు రెండవ అంతర్జాతీయాన్ని నిర్మించారు.

అంతకుముందు ఆదిమ కమ్యూనిజం తర్వాత గడచిన చరిత్రంతా వర్గ పోరాటాల చరిత్ర అని మార్క్స్, ఏంగెల్స్ ఉద్ఘాటించారు. పీడిత ప్రజాకోటి అనేక తిరుగుబాట్లు చేశారు. సిద్ధాంతరీత్యా తెలియకపోయినా భౌతికంగా వారిపై జరుగుతున్న దోపిడీని పీడిత ప్రజలు ప్రతిఘటించారు. జీవకారుణ్య దృక్పథంతో ఫ్రాన్స్‌లో సైమన్‌లాంటివారు సహకారసంఘాల రూపంలో వారిని సమీకరించి సోషలిజాన్ని నిర్మించవచ్చని భావించారు.



కానీ ఆ ప్రయోగాలు జయప్రదం గాలేదు. దానికే మార్క్స్, ఎంగెల్స్ ఊహాజనిత సోషలిజం అని నామకరణం చేసి తాము సామాజిక పరిణామాన్ని అర్థం చేసుకొని వర్గ పోరాటానికి శాస్త్రీయ దృక్పథం కలిగించి శాస్త్రీయ సోషలిజానికి పునాదులు కల్పించారు.

మార్క్స్, ఏంగెల్స్ చేసిన అధ్యయనాన్ని అనుసరించి సమాజం వివిధ దశలు, వ్యవస్థలు ఒకదాని తరువాత మరొకటిగా మారుతూ వచ్చాయి. ఆదిమ సమాజం తరువాత సమాజం పీడితులు-తాడితులుగా ఏర్పడింది. స్థూలంగా బానిసయుగం భూస్వాములు-సాగుదారు వ్యవస్థ, పెట్టుబడిదారులు-కార్మికుల వ్యవస్థగా మారుతూ వచ్చాయి. ఫ్రాన్స్‌లో 1781లో ఫ్రెంచ్ విప్లవం తరువాత పారిశ్రామిక విప్లవాలు పశ్చిమ యూరప్ అంతటా జరుగుతూ వచ్చాయి. 1848లో ఒకవైపు ఫ్రాన్స్‌లో పారిశ్రామిక విప్లవాలు జరిగాయి. ఆ విప్లవాల్లో మార్క్స్, ఏంగెల్స్ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఏంగెల్స్ స్వయంగా విప్లవ శక్తులు నగరాల్లో బారికేట్స్ నిర్మించడంలో పాల్గొనానరు. ఆయన మిలిటరీ సైన్స్‌ను గురించి సాహిత్య రచనలను కూడా చేశారు.

ఈ శాస్త్రీయ దృక్పథంతో ఫ్రాన్స్‌లో 1871లో పారిస్ కమ్యూన్ పేరిట మొదటి కార్మికవర్గ రాజ్యాన్ని ఏర్పరచుకునేందుకు ప్రయత్నం జరిగింది. కానీ దానికి అవసరమైన పునాదుల్ని ఏర్పరచుకోకపోవడం వల్ల బూర్జువా పాలకవర్గ శక్తులు మూడు మాసాలలోనే దానిని కూలదోయడం జరిగింది. దోపిడీ వర్గ పాలకయంత్రాన్ని నిర్మూలించకుండా అదే యంత్రాన్ని కార్మికవర్గమూ ఉపయోగించుకోవడం అసాధ్యం అన్న గుణపాఠాన్ని మార్క్స్, ఎంగెల్స్ నిర్ధారణ చేశారు. రైతాంగం అండ లేకుండా కార్మికవర్గం ఒక్కటే కమ్యూనిజాన్ని కాపాడుకోలేకపోయిందన్న గుణపాఠాన్ని తెలియజెప్పారు.

ఆ దశలో మార్క్సు తన బృహత్తర " కాపిటల్ ' గ్రంధాన్ని రచించారు. అది ప్రపంచ పీడిత వర్గపోరాటానికే మూల మలుపుగా ప్రఖ్యాతి గన్నది. గత చరిత్రంతా వర్గపోరాటాల చరిత్ర కాగా కష్టజీవుల కష్టార్జితమే ధనవంతుల పెట్టుబడిగా మార్చుకున్నారని ఆగ్రంథంలో వివరించారు. అందుకే తమ కష్టాన్ని దోచుకున్న వారి నుండి పీడిత ప్రజలు, తమ నుండి దోచుకున్న తమ సంపదను మళ్ళీ తిరిగి కార్మికవర్గం దోచుకోవాలని చమత్కారంగా మార్క్సు వివరించారు.

మే దినోత్సవం - అరుణ పతాక ఆవిష్కరణ

అనంతరం రోజుకు 8గంటల పని నినాదం ప్రపంచం నలుమూలలా విస్తరించింది. 1886లో అమెరికా లో చికాగో నగరాన 8 గంటల పని నినాదంగానేకాక అమలు జరిపించుకోవాలని కార్మికులు సమ్మెలు చేసి ప్రదర్శనలు సాగించారు. అప్పుడే పోలీసులు కాల్పులు జరిపి ఆరుగురిని ఆహుతిగొన్నారు. ఎనిమిది మంది కార్మిక నాయకులపై చార్జిషీట్లు పెట్టి విచారణ జరిపారు. తరువాత ఎనిమిది గంటల పని అన్న దానిని సాధించడానికి మే 1వ తేదీని జరపాలని కార్మికసంస్థలు నిర్ణయించాయి. ఆ విధంగా అరుణ పతాకాన్ని కార్మికులు తమ జెండాగా అప్పటి నుండి వినువీధిన ఆశాజ్యోతిగా నిలుపుతున్నారు. ఈ పరిణామాల్లో పారిశ్రామిక దేశాలు సామ్రాజ్యవాద దేశాలుగా విస్తరించుతూ వచ్చాయి. పారిశ్రామిక దేశాలు తమకు ఉన్న సాంకేతిక బలం ద్వారా అనేక స్వాతంత్ర్య దేశాలను వాణిజ్య దోపిడీ ద్వారాను, దురాక్రమణ ద్వారాను వలస దేశాలుగా మార్చుకొని అవి సామ్రాజ్యదేశాలుగా అవతరించాయి.

→

# మండే సూర్యుడు

ఇదిగో ఇది నా ఇనప పిడికిలి
కాలపు కఠిన శిలల్లోని క్రాంతిజ్వాల
త్రవ్వితీస్తా
ఎదిరించే శతాబ్దాల నిలిదీసి
నిప్పంటిస్తా

సూర్యుడు
ఈ శుభదినాన్ని
మోసం చెయ్యనివ్వను

ఈ దినపు ప్రాచీన రేఖమీద
సూర్యుడు ఉదయించకపోతే
మండినగుండె చీల్చి
దానిమీద పెడతా
ఎర్రటి
నా కాగడాలతో
ఎండలు కాలుస్తా

-గుంటూరు శేషేంద్రశర్మ

ఆ దోపిడీలో భాగంగా తమ దేశాల్లో కార్మికుల హక్కులను సంతృప్తి పరిచాయి. అందువల్ల పాశ్చాత్య దేశాలలో చాలా మంది దారి తప్పి పార్లమెంటరీ తత్వ ఊబిలో దిగబడ్డారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో గానీ, అంతకు ముందుగానీ ఏ సామ్రాజ్య వాద దేశాలలో ఉన్న కార్మిక సంఘాలు ఆ సామ్రాజ్య వాదులకు వంత వలికారు. రష్యాలో లెనిన్ ఈ రివిజనిస్టుల దిగజారుడుతనాన్ని ఖండించి జారిస్టు పరిపాలనకు వ్యతిరేకంగా విప్లవ పోరాటాన్ని కొనసాగిస్తూ వచ్చారు. ఏదేశ కార్మిక వర్గం ఆ దేశంలో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా అంతర్ యుద్ధాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. రష్యాలో విప్లవ పోరాట శక్తిగా బోల్షివిక్ పార్టీని లెనిన్ నిర్మించారు. అయినా 1905లో వచ్చిన విప్లవంలో రైతాంగం విస్తృతంగా పాల్గొననందున అది విఫలమైంది. ఇటు రైతాంగ విప్లవశక్తులను కూడగట్టుకునేందుకు. అటు మార్క్సిజం నుండి దారి తప్పిన రివిజనిస్టు కార్మిక వర్గ నాయకులను ఖండించీ మహనీయుడు లెనిన్ నిర్మించిన మహత్తర బోల్షివిక్ పార్టీ నాయకత్వాన అక్టోబరు విప్లవం జయప్రదమైనది. అనంతరం మూడవ కమ్యూనిస్టు అంతర్జాతీయం నిర్మాణానికి పిలుపునిచ్చారు. దానినే "కోమెన్‌టర్న్" అని పిలుస్తుండేవారు. తత్ఫలితంగా అనేక దేశాల్లో మార్క్సిజం-లెనినిజంకు అనుకూలంగా పరిస్థితులు మారాయి.

అక్టోబర్ విప్లవ అనంతరం మన సిద్ధాంతం మార్క్సిజం, లెనినిజంగా పేరుపొందింది. అక్టోబరు విప్లవం యూరప్ అంతటికీ విస్తరించితే తప్ప విజయం నిలవదన్న ఒంటెత్తువాదంతో పెడత్రోవతొక్కిన ట్రాట్స్కీబుకారిన్ వంటి వారి వాదాన్ని లెనిన్, స్టాలిన్‌లు ఓడించి ఒక్క దేశంలోనే సోషలిజాన్ని నిర్మించారు. రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ యువతి ఒకామె 1918లో లెనిన్‌పై కాల్పులు జరిపిన కారణంగా ఆయన అకాలంగానే 1924 జనవరి 21వ తేదిన అస్తమించారు. తర్వాత 30 సంవత్సరాలపాటు బోల్షివిక్ పార్టీకి కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వం వహించారు. పంచవర్ష ప్రణాళికలద్వారా సోవియట్‌ను పారిశ్రామిక దేశంగా స్టాలిన్ నిర్మించాడు. ఆ విధంగా సోవియట్ యూనియన్ను ఒక గొప్ప ప్రపంచ పారిశ్రామికదేశంగా అభివృద్ధిచేశాడు. శైశవ దశలోనే విప్లవాన్ని సాధించిన సోవియట్‌ని రూపుమాపడానికి సిద్ధమైన పెట్టుబడిదారులు మళ్ళీ హిట్లర్‌ని రెచ్చగొట్టారు. ఆ ఫాశిస్టు దాడిని ప్రపంచ ప్రజాస్వామిక శక్తులను కూడగట్టి రష్యా తిప్పికొట్టింది. ఆ ప్రతిఘటనా ఉద్యమంలో తూర్పు యూరప్ దేశాల్లో పైకి వచ్చిన విప్లవశక్తులు తూర్పు యూరప్ దేశాల్లో సోషలిస్టు దేశాలుగా మారాయి. చైనా, వియత్నాం, ఉత్తరకొరియా, 1959లో క్యూబా సోషలిస్టు దేశాలుగా తయారైనాయి. అదివరకు మానవజాతి అనేక తిరుగుబాట్లు, విప్లవాల ద్వారా విముక్తి పొందాలని ప్రయత్నించి విఫలమైంది. అసలు మానవజాతి కష్టనష్టాలకు కారణమైన వర్గదోపిడీ పునాదుల్ని పెకిలించకుండా సామాజిక విముక్తి అసాధ్యం. అని రుజువైనది.

ధనకేంద్రీకరణ పెరిగిన కొలదీధి సమాజంలో అధికంగా దారిద్ర్యం పెరుగుతుంది. ధనవంతులు మరింత ధనవంతులుగాను, దరిద్రులు మరింత దరిద్రులుగానూ మారడం తథ్యం. సమాజవనరులన్నీ చేతబట్టుకొని, పరిపాలనాయంత్రాన్ని స్వాధీనంలో పెట్టుకొని దోపిడీ తిరుగుబాట్లను, విప్లవాలను అణచి పెట్టి శ్రామికుల కష్టార్జితాన్ని దోపిడీవర్గం చేసి ధనికులు తమ పెట్టుబడిగా వినియోగించుకుంటున్నారని మార్క్స్ చెప్పారు. వారు నిలవచేస్తున్న దోపిడీని కష్టజీవులు దోచుకుంటే తప్ప సమానత్వం చేకూరదు. ఆ మాటలు పారిశ్రామికవేత్తల సాంకేతిక సంపదగా మరల్చుకున్నా, కంప్యూటర్ల ప్రయోగం ద్వారా సాధించినా ఆ క్రమం అలాగే నడుస్తుంది. బహుళజాతి కంపెనీలుగా ఏర్పడినా, ప్రపంచబ్యాంకులద్వారా సామ్రాజ్యవాదులు ప్రయోగించినా అదే ఫలితాన్నిస్తాయన్నది నేటి వాస్తవం.

ఆ పరిణామాలను ప్రపంచ భూభాగంలో ఆరవవంతుగా వున్న సోషలిస్టు రాజ్యాలు రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచ జనాభాలో మూడవవంతుగా మారాయి. యుద్ధాన్ని నివారించి, శాంతిని రక్షించగలిగాయి. ఆ ప్రభావంతో 100కు పైగా వలస దేశాలు విముక్తి పొందాయి. అలీన విధానం ఆ నేపథ్యంలో జయప్రదమైనాయి. అప్పుడే ఐక్యరాజ్యసమితి ఏర్పడింది. కాని అక్టోబర్ విప్లవానికి ముందు సాత్వికంగా సోషలిజానికి తిలోదకాలు వదిలినట్లే ప్రపంచ రాజకీయాలనే మూలమలుపు తిప్పిన అవకాశాన్ని ఆధారం చేసుకొని పార్లమెంటరీ విధానమే సర్వస్వం అని భావించి వర్గపోరాటాలతకు తిలోదకాలిస్తూ ఒక్కుమడిగా ప్రపంచవ్యాపితంగా రివిజనిజాన్ని ఆశ్రయించారు. రష్యాలో ముఖ్యంగా కృశ్చేవ్, గోర్బచేవ్‌ల సిద్ధాంత దిగజారుడుతో సోవియట్ యూనియన్‌లోనూ మరికొన్ని దేశాల్లోనూ సోషలిస్టు రాజ్యాలు అంతరించాయి. జనచైనా, వీరోచిత వియత్‌నాం, అమెరికాకు సింహస్వప్నంగా వున్న ఉత్తరకొరియా, అమెరికా ఖండంలోనే సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించి నిలిచిన క్యూబా మొదలైనచోట్ల సోషలిజం అజేయంగా నిలబడ్డది. దాదాపు నాల్గోవవంతు జనాభాగల యీ రాజ్యాలు ఆశాజ్యోతులుగా వెలుగొందుతూనే వున్నాయి. మంచి అవకాశం వున్నదనుకున్నప్పుడల్లా కొందరు విప్లవకారులు రివిజనిస్టులు అవ్వడం జరుగుతూ వచ్చింది. ఆ విధంగా కొన్ని ఎదురు దెబ్బలు తగిలినా మార్క్సిజం-లెనినిజం అజేయంగా నిలిచింది.

కనుకనే మార్క్స్, ఎంగెల్స్ తాము రచించిన మేనిఫెస్టోలో "ప్రపంచ కార్మికులారా! ఏకముగండు! పోయేదేమీలేదు సంకెళ్ళు తప్ప" అన్న పిలుపునిచ్చారు.

మార్క్సు, ఎంగెల్సు సమకాలీనులేగాదు. సిద్ధాంత సహచరులు, అపూర్వ మిత్రులు. అయినా మార్క్స్‌కే ఎంగెల్సు పెద్దరికం ఇచ్చాడు. వర్గపోరాటం, అదనపు విలువను దోచుకున్న విషయాన్ని విశధీకరించి రచించిన కాపిటల్ తయారుగావడానికి తనవద్దగల డబ్బంతటినీ మార్క్సుకు అందించి పుస్తకాన్ని పూర్తిచేయడానికి తోడ్పడ్డాడు.

మార్క్సు అందరి మహానుభావుల్లో ఒకడుగాదు. ఆయనకు మరొకరు సాటిరారు. అందరిలో గొప్పవాడు మార్క్సు. అన్ని ఇజాల్లోకి గొప్పది మార్క్సిజం. గత రెండు శతాబ్దాల చరిత్ర ఆవిషయాన్ని రుజువు చేసింది. గత శతాబ్దాల్లోనేగాదు. రానున్న భవిష్యత్ శతాబ్దాలకు కూడా మానవజాతి ముక్తిదాత మార్క్సు చెప్పినదే వెలుగుబాట.

ఆందుకే ఆయన చనిపోయినపుడు ఎంగెల్సు అన్న మాటలు మరపురానివి.

మార్క్సు అస్తమయంతో "కొండంత గుండె కొట్టుకోవడం ఆగిపోయింది. ఒక మహత్తర మస్తిష్కం ఆలోచించడం మానివేసింది."

మార్క్స్ అనన్య మేధావి, చరిత్రకే మలుపుతెచ్చిన మహనీయుడు. ఆయన దృక్పథం సామాజిక పరిణామాన్ని అనుసరించిన శాస్త్రీయ సోషలిజం మార్క్స్, ఏంగెల్స్ దృక్పథానికి, ఆచరణలో ఆధారం చూపిన మహనీయుడు లెనిన్. అందుకే మార్క్సిజం-లెనినిజంగా ప్రసిద్ధికి వచ్చింది. మార్క్స్ ఎంతటి గొప్పవాడైనా ఆయనతోనే మార్క్సిజం అంతరించలేదు. మార్క్సిజం-లెనినిజం అన్నది అనివార్యం, అజేయం. మానవుడు సాంకేతిక శక్తితో చంద్ర మండలాన్ని తాకినా, మనిషిని మనిషి దోచుకునే విధానాన్ని అంతం చేయలేకపోయింది. అందుకే మార్క్సిజం-లెనినిజం అవసరం. మానవజాతికి ఆశాజ్యోతి మార్క్సిజం-లెనినిజం. అందుకే అది అజేయం, సోషలిజం అజేయం.

*

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

మానవాళి సుఖశాంతులతో జీవించుటకు తమ మేధస్సుతో
పరిశోధనలతో తమ జీవితాలనే త్యాగం చేసిన ఎందరో
మిలీనియం మహనీయులకు నమస్సుమాంజలులు.

# సౌత్ ఇండియన్
## ఇంగ్లీషు మీడియం స్కూల్

**నగరంపాలెం, గుంటూరు, ఫోన్: 323145**

ఎల్.కె.జి. నుండి
10వ తరగతి వరకు

# SITE EXPORTERS
## PRIVATE LIMITED
### TOBACCO DEALERS & EXPORTERS

NAGARAMPALEM
GUNTUR-522 004, (A.P.), S. INDIA
GRAMS: 'SITE'
Phone: 35567, 221333, 350888

# 20వ శతాబ్దం బహువృత్తభ్రష్టమైనది, మహానీచమైనది



నండూరి ప్రసాదరావు

Ringut out the old, Ring in the new (పాత దానికి స్వస్తి పలుకు, క్రొత్త దానికి స్వాగతం పలుకు) అని బ్రిటీషు సామ్రాజ్యవాద ఆస్థాన కవి 'టెన్నిసన్' ఆలపించాడు. ఆయన ఫ్యూడల్ వ్యవస్థకు స్వస్తి పలికాడు. సామ్రాజ్యవాదానికి స్వాగతం పలికాడు. అది 19వ శతాబ్దం. 20వ శతాబ్దంలో ఈ వరవడి మారింది. సామ్రాజ్యవాదానికి స్వస్తి పలుకు. సోషలిజానికి స్వాగతం పలుకు అని మయకోవాస్కీ ఉచ్ఛస్వరంతో పాడాడు. ఎందుకు?

1917 అక్టోబరులో ప్రపంచాన్ని అంతటిని కుదిపివేసిన రష్యన్ మహావిప్లవం జరిగింది. ప్రపంచంలో సామ్రాజ్యవాదానికి స్వస్తిపలకడం ప్రారంభించింది. నూతన సమాజాన్ని, సోషలిస్టు సమాజాన్ని నిర్మించబూనింది. చైనా మహావిప్లవంతో అది ప్రపంచ వ్యాప్తమైంది. పోలెండ్, జెకోస్లోవోకియా, రుమేనియా, బల్గేరియా, హంగరీ, తూర్పు జర్మనీ, అల్బేనియా, ఉత్తరకొరియా, లావోస్, క్యూబా వగైరా దేశాలు దోపిడీనంతం చేసే సోషలిస్టు సమాజ నిర్మాణానికి పూనుకొన్నాయి. సోషలిజం ప్రపంచ వ్యవస్థ అయింది. ఈ దేశాలలో దోపిడీ అంతం చేయబడింది. ఉత్పత్తి సాధనాలన్నీ - భూమి, పరిశ్రమలు, గనులు మున్నగున్నవి ప్రజల పరం చేయబడ్డాయి. ఆకలి దప్పులు అంతరించాయి. కట్టుకోవడానికి బట్ట, వుండటానికి ఇల్లు ప్రతి ఒక్కరికి లభ్యమయ్యాయి. చేతి నిండా పని దొరికింది. పరిశ్రమలు బ్రహ్మాండంగా అభివృద్ధి అయ్యాయి. మొట్టమొదటగా రోదశీలోకి నౌకను పంపిందీ, ప్రాణిని పంపిందీ, వ్యోమగామి 'గగారిన్'ను పంపిందీ. మొట్టమొదటి స్త్రీ 'వలంటీనా తెరెస్కోవా'ను పంపిందీ, రోదసీనౌకను చంద్రమండలంపైకి పంపింది సోవియట్ యూనియన్. ప్రకృతికి దాసుడిగా వుండే స్థితిలో నుంచి ఎదిగిపోయి ప్రకృతికి అధినాథుడిగా మానవుడు నిలబడ్డాడు. ఆగ్రాలో దివాన్ ఇమామ్ పై వ్రాయబడ్డ "భూమిపై స్వర్గం వుంటే అది ఇదే ఇదే ఇదే" అన్న సూక్తి సోషలిజంలోనే సాధ్యం అయింది.

సామ్రాజ్యవాదంగా పెరిగిన పెట్టుబడిదారీ విధానం 20వ శతాబ్దం ప్రారంభానికి ప్రపంచమంతటిని జయించి తన ఆధిపత్యం క్రిందికి తెచ్చుకుంది. బ్రిటన్, ఫ్రాన్స్‌లు రవి అస్తమించని సామ్రాజ్యాలను ఏల సాగాయి. తరవాత అభివృద్ధి అయిన జర్మనీ తన వాటా కొరకై పెనుగులాడజూచింది. ఇందుకై రెండు ప్రపంచయుద్ధాలను జరిపింది. ఈ యుద్ధాలలో పెట్టుబడిదారీ ప్రపంచం అంతా అతలాకుతలం అయింది. అమెరికా ఒక్కటే అపారమైన పారిశ్రామిక శక్తితో ముందుకు వచ్చింది. అనేక కొత్త కొత్త అణ్వాయుధాలను మిసిలీలను తయారు చేసింది. సోషలిస్టు ప్రపంచమే గనుక అణ్వాయుధాల తయారీలో దీనితో పోటీ పడి అధిగమించకపోతే ప్రపంచమంతా ఈ పాటికే సర్వనాశనమై వుండేది. యూరప్‌లో సోషలిస్టు వ్యవస్థ విచ్ఛిన్నంకావడంతో అమెరికా ఏకధృవ ప్రపంచంగా పెత్తనం చేయసాగింది. జర్మనీ, జపాన్‌లు దీని ఆధిపత్యాన్నే సవాల్ చేసే శక్తిగా ముందుకు వచ్చాయి. ప్రపంచ ఆధిపత్యానికై వాటి మధ్య పోటీ పెరిగింది. సామ్రాజ్యవాదానికి యుద్ధం తోడునీడ.

ఈ శతాబ్దంలోనే ప్రపంచం కనీ వినీ ఎరుగని ఆర్థిక సంక్షోభాలు ప్రారంభమయ్యాయి. 1929-33 మధ్య ఆర్థిక సంక్షోభం ప్రపంచం మొత్తాన్ని ఆవరించింది. పరిశ్రమలు, వ్యవసాయం. వ్యాపారం, బ్యాంకింగ్ మున్నగు సమస్తరంగాలు దీనితో విపరీతంగా దెబ్బతిన్నాయి. కూలెర్ ఇన్‌సల్ మొన్నగు కుబేరులు దివాళా తీశారు. నిరుద్యోగం మిన్ను ముట్టింది. లోగడ 8-10 సంవత్సరాలకు దాపురించే ఆర్థిక సంక్షోభాలు ఈనాడు 4-5 సంవత్సరాలకే సంభవిస్తున్నాయి. ఈ శతాబ్ది ఆఖరి దశకంలో వచ్చిన ఆర్థిక సంక్షోభం, 1923-33 మధ్య సంభవించిన ఆర్థిక సంక్షోభంకన్నా తీవ్రతరమైందని అనేక మంది ఆర్థిక శాస్త్రవేత్తలు భావించారు.

ఈ శతాబ్దంలోనే అన్ని వలస దేశాలు స్వతంత్రమైనాయి. కొన్ని సోషలిస్టు దేశాలుగా అభివృద్ధి అయ్యాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో సోవియట్ యూనియన్ సాధించిన మహత్తర విజయం ఫలితంగా ఇవి స్వాతంత్రాన్ని పొందాయి. ఈ స్వాతంత్ర్యం సాధించిన దేశాల మనుగడకు సోషలిస్టు ప్రపంచం అమితంగా తోడ్పడింది. వలస పరాధీనత నుండి విముక్తి పొందడానికై పారిశ్రామిక, వ్యవసాయక అభివృద్ధికి కావలసిన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందించింది. భారతదేశం

→

ఇందుకొక ఉదాహరణ. ఈ దేశ పరిశ్రమలకు పునాదిగా నిలబడిన ప్రభుత్వరంగ పరిశ్రమలన్నీ దాదాపు సోవియట్ తదితర సోషలిస్టు దేశాల సహాయంతో నిర్మించబడ్డవే.

ఈ శతాబ్దంలో శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి విపరీతంగా పెరిగింది. మానవుడు గ్రహాంతరయానం చేస్తున్నాడు. ప్రకృతి రహస్యాలను బయటకు తీస్తున్నాడు. విమానాలు, అంతరిక్ష ఉపగ్రహాలు, రేడియో, టెలివిజన్, ఫ్యాక్స్, కంప్యూటర్, ఇంటర్‌నెట్ మున్నగు పరికరాల ద్వారా ప్రపంచాన్ని అంతటినీ సాంకేతికంగా ఏకం చేశాడు. వైద్యరంగంలో అపూర్వమైన అభివృద్ధిని సాధించారు. బయో టెక్నాలజీ విపరీతంగా మార్పు చెందింది. మానవుడు, ఇతర జీవులు కృత్రిమంగా సృష్టించబడుతున్నాయి. నూతన జీవిని సృష్టించడంలో శాస్త్రం కొత్త పుంతలు తొక్కింది. ఈ సాంకేతికాభివృద్ధి ఫలితంగా పెట్టుబడిదారీ విధానం ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందింది. పరిశ్రమలు ఆటోమేటిక్ యంత్రాల ద్వారా నడుస్తున్నాయి. రోబోట్ ఉపయోగంలోకి వచ్చింది. ఎంగెల్స్ చెప్పినట్లు మానవుడు ప్రకృతికి అధినాథుడిగా అయ్యే స్థితి ఏర్పడింది.

అయితే ఈ శాస్త్రసాంకేతిక అభివృద్ధి అంతా మానవ జాతి కంతటికీ సుఖప్రదమైన జీవనం ప్రసాదించ డం గాక మానవజాతి హననానికే ఉపయోగించ బడుతున్నది. కొద్ది మంది కుబేరుల చేతుల్లో సంపద ప్రోగు పడింది. బిల్‌గేట్స్, రాక్‌ఫెల్లర్, మోర్గన్ లాంటి కుబేరులు తయారైనారు. పరిశ్రమల సంలీనం మరియు సమీకరణల ద్వారా కొన్ని పారిశ్రామిక సంస్థలు ప్రపంచాన్నే ఏలే పరిస్థితికి చేరినాయి. మరొక వైపు కూడు, గుడ్డ, ఇల్లు లేని నిర్భాగ్యుల సంఖ్య అమితంగా పెరిగింది. సంస్కృతి అధోగతికి చేరింది. ఆత్మహత్యలు, హత్యలు దోపిడీలు నిత్యకృత్యమై నాయి. ఆల్‌కపోన్ బిలింజర్ రాజామాన్‌సింగ్, దావూద్ ఇబ్రహిం, లాంటి హంతక ముఠాలు అన్ని దేశాల్లో ఏర్పడ్డాయి. ఆయుధాలు, మారకద్రవ్యాల అంతర్జాతీయ స్మగ్లింగ్ పెరిగింది. అవినీతి విలయతాండవం చేస్తున్నది. పెట్టుబడిదారీ విధానం యొక్క వికృత స్వరూపమే ఇది. 20వ శతాబ్దంలోనే మరొక మహోన్నతమైన, వినూత్నమైన ఉద్యమం బయలుదేరింది; అదే శాంతి ఉద్యమం.

మానవాళి ఎల్లప్పుడూ శాంతినే కోరుతూ వున్నది. మన పూర్వీకులు ఓం శాంతిః శాంతిః శాంతిః అన్న స్వస్తి వచనంతో ఏపనైనా పూర్తి చేసేవారు. కొందరు ప్రవక్తలు, మహాత్ములు దీనిని ప్రబోధం కావించేవారు. కాని యిది ఎన్నడూ ప్రజా ఉద్యమంగా వెలుగొందలేదు. ఈ 20వ శతాబ్దంలోనే అదొక వుద్యమంగా, ప్రపంచవ్యాప్తమైన వుద్యమంగా పెంపొందింది.

ఈ శతాబ్దంలోనే పెట్టుబడిదారీ విధానంలో అంతర్గత వైరుధ్యాలు మిన్నుముట్టాయి. మామూలుగా బూర్జువావర్గం



పార్లమెంటరీ పద్ధతిలో పాలన నిర్వహించేది కాని వైరుధ్యాలు పరిష్కారం కానంత తీవ్రతకు చేరుకున్న సమయంలో పార్లమెంటరీ పద్ధతుల్లో పాలన సాగించటం అసాధ్యమై నిరంకుశ పాలనకు దారితీసింది. అదే ఫాసిజం. 1921లో ఇటలీలో తలెత్తిన ఫాసిజం 1933లో జర్మనీలో వికృతాట్టహాసం చేసింది. ఆస్ట్రియా, పోలండ్, హంగేరీ, రుమానియా స్పెయిన్ దేశాలలో ఫాసిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఒక బూర్జువా ప్రభుత్వంపోయి మరొక బూర్జువా ప్రభుత్వం రావటం గాక పచ్చి నిరంకుశ నియంతృత్వం యేర్పడటం, కార్మికోద్యమాన్ని ప్రజావుద్యమాలను కాలరాని పారవేయటం, యుద్ధానికి తయారుకావటం ఫాసిజమని 3వ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మహాసభ ప్రధాన కార్యదర్శి జార్జి డిమిట్రోవ్ వర్ణించాడు.

రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిజం దెబ్బతిన్న తర్వాత అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచాధిపత్యం కొరకై అపరిమితమైన అణు బాంబులను తయారుచేసి నిల్వ చేయటమే కాక నక్షత్ర యుద్ధాలకు కూడా తయారైంది. అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచ ప్రతీప శక్తుల కోట బురుజుగా వున్నదని అంతర్జాతీయ పోలీసు దళంగా వ్యవహరిస్తున్నదనీ, మొత్తం ప్రపంచంలోని ప్రజలందరరి శత్రువైందని, దురాక్రమణకు యుద్ధానికి మూలహేతువైందని 1960 మాస్కో ప్రకటన వర్ణించటం జరిగింది. ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్త, శాస్త్రవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ అమెరికా ప్రపంచశాంతికి ప్రధాన శత్రువుగా తయారైందని హెల్సింకీలో జరిగిన ప్రపంచ శాంతి మహాసభలో అన్నారు.

పెట్టుబడిదారీ విధానం వున్నంతవరకు యుద్ధానికి బీజాలువుంటాయి. సామ్రాజ్యవాద దశలో రెండు ప్రపంచ యుద్ధాలకు దారి తీయటమే కాక అనేక స్థానిక యుద్ధాలను ప్రేరేపించింది. మొదటి ప్రపంచ యుద్ధంలో దాదాపు కోటి మంది చనిపోగా రెండు కోట్ల మంది వికలాంగులైనారు. 26వేల కోట్ల డాలర్ల నుండి 36వేల కోట్ల డాలర్లవరరరకు యీ యుద్ధానికి ఖర్చయింది. రెండవ ప్రపంచ యుద్ధంలో 3కోట్ల మందికి పైగా చనిపోగా 9కోట్ల మందికి పైగా వికలాంగులైనారు. 3లక్షల 30వేల కోట్ల డాలర్ల నుండి 4 లక్షల కోట్ల డాలర్ల వరకు ఖర్చయింది. ఆ తర్వాత 1980 వకు జరిగిన సుమారు నూటయాభై యుద్ధాలలో కోటి మందికి పైగా చనిపోయారు. 7లక్షల యాభై వేల కోట్ల డాలర్లు యుద్ధాలలోగాని, ఆయుధ పోటీలోగాని ఖర్చయింది. ఇపుడు ప్రపంచాన్నంతటినీ అనేకమార్లు భస్మీభూతం చేయగల ఆటంబాంబులు తయారైవున్నవి. ఏరోజునైనా, ఏసాకుతోనైనా యుద్ధాన్ని సామ్రాజ్యవాదం ప్రారంభించవచ్చు. చిలికి చిలికి గాలి వానైనట్లు ప్రపంచ యుద్ధంగానూ మారవచ్చు. అటువంటి యుద్ధమే వస్తే మామూలు ఆయుధాలతో గాదు అణ్వాయుధాలతోనే జరుగుతుంది. ప్రపంచమంతా భస్మీభూతమ వుతుంది. వేల సంవత్సరాలుగా మానవజాతి సంతరించుకున్న సంపద, విజ్ఞానం, సంస్కృతి, కళలు అన్నీ అంతరించుతాయి. మానవ జాతియే అంతరిస్తుంది. మానవజాతి మిగిలి వుంటే మరొక యుద్ధమే వస్తే రాయి రప్పలతోనే యుద్ధం జరగవలసి వుంటుందని ఐన్‌స్టీన్ అన్నారు.

→

కాబట్టి ప్రపంచ శాంతి సంరక్షణ అతిజరూరైన సమస్య. బాంబులు పడ్డప్పుడు కాదు, బాంబులు పడకుండా వుండటానికే కృషి చేయాలి. అందుకై ప్రపంచశాంతి వుద్యమం బయలుదేరింది.

ప్రపంచశాంతి సంఘంలో అన్నిదేశాలు, ప్రజలు, అంతర్జాతీయ సంస్థలు వున్నాయి. ఐన్‌స్టీన్ మొదలుకొని ప్రపంచ విఖ్యాత శాస్త్రజ్ఞులు, రచయితలు, కళాకారులు, వైద్యులు, రాజకీయజ్ఞులు, మతాచార్యులూ వున్నారు. యునైటెడ్ నేషన్సు ప్రతినిధులున్నారు. ప్రపంచ క్రైస్తవ సంఘాలు, ప్రపంచ బౌద్ధసంఘాలు, ముస్లిం, హిందూ సంస్థల నాయకులు ప్రఖ్యాత జర్నలిస్టులు ప్రపంచ కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా సంఘ ప్రతినిధులూ సభ్యులుగా వున్నారు. సంపూర్ణ ఆయుధ విసర్జన కొరకు, నిరాయుధీకరణ కొరకు, సంపూర్ణ అణ్వస్త్ర నిషేదం కొరకు యీ సంస్థ పాటుపడుతున్నది. ప్రపంచ మందలి ప్రజాతంత్ర శక్తులన్నీ దీనిని బలపరుస్తున్నవి. కమ్యూనిస్టు ప్రపంచం ఈ ఉద్యమంలో ముందుపీఠిన వున్నది. సోషలిస్టు దేశాలన్నీ ప్రపంచ కార్మికవర్గ మంతా ప్రపంచ ప్రజాస్వామిక శక్తులంతా ఐక్యమయితే అమెరికన్ సామ్రాజ్యవాదపు యుద్ధ ప్రయత్నాలను అరికట్టవచ్చు.

ఈ శతాబ్దంలో భారతదేశంలో స్వాతంత్ర్య ఉద్యమం అభివృద్ధి అయింది. గాంధీజీ నాయకత్వాన కోటాను కోట్ల మంది ప్రజలు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అశేష త్యాగాలు చేశారు. సత్యాగ్రహ ఉద్యమాలు జరిగాయి. సైన్యంలో కూడా తిరుగుబాటు జరిగింది. వచ్చిన తర్వాత బ్రిటీషు సామ్రాజ్యవాదులు స్వాతంత్ర్యాన్ని ప్రదానం చేయక తప్పిందికాదు.

ఈ శతాబ్దంలోనే భారత దేశంలో అరుణతార పొడిచింది. 1920లో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాల ఫలితంగా దేశ వ్యాప్తమైంది. పునప్రా, వాయలార్, వర్లీ, పెప్సు, బలియా, బస్తీ, అజింగడ్, ముంగేర్, బాగల్పూర్ సాయుధ పోరాటాలు జరిగాయి. అన్నింటికీ తలమానికంగా త్రిపుర, మణిపూర్, తెభాగ, తెలంగాణా సాయుధ విప్లవ రైతాంగ పోరాటం సాగాయి. భూమి సమస్య ముందుకు వచ్చింది. రాష్ట్రాల పునఃవిభజన జరిగింది. గాంధీయిజంకు ప్రత్యామ్నాయంగా సోషలిజం నిలిచింది. చివరకు బూర్జువా వర్గం కూడా పేరుకైనా సోషలిజాన్ని రాజ్యాంగ చట్టంలో చేర్చక తప్పింది కాదు.

ఈ శతాబ్దంలోనే కుల మత శక్తులు ప్రజ్వరిల్లాయి. అవి సంఘటిత రూపం ధరించి ముస్లింలీగ్, హిందూ మహాసభగా తర్వాత జనసంఘంగా బి.జె.పి.గా ఆర్.ఎస్.ఎస్.గా రూపుదాల్చాయి. చివరకు బి.జె.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. భారతదేశాన్ని మతరాజ్యంగా చేయడానికి ప్రయత్నాలు సాగాయి.

ఈ కాలంలో పెట్టుబడిదారీ విధానం పారిశ్రామిక రంగాన్ని అంతా ఆవరించి వ్యవసాయంలో కూడా ప్రవేశించింది. ఒకవైపు గుత్త సంస్థలు పెరుగుతుండగా మరొకవైపున దరిద్రం పెరుగుతున్నది. ప్రపంచంలోకెల్లా ఎక్కువ మంది నిరుద్యోగులు మన దేశంలోనే వున్నారు. ప్రపంచంలోకెల్లా ఎక్కువ మంది అడుక్కుతినేవారు మన దేశంలోనే వున్నారు. శిశుమరణాలు, ప్రసూతి మరణాలు, అంటువ్యాధులలో కూడా మన దేశం అగ్రభాగానే వుంది.

" మొత్తం ఉత్పత్తి శక్తుల పెరుగుదలకు తనలో చోటున్నంత వరకు ఏ సామాజిక వ్యవస్థ అంతరించదు. తమ ఉనికికి కావాల్సిన భౌతిక పరిస్థితులు పాత సమాజ గర్భంలోనే ఉదయించ నంతవరకు ఉన్నత ఉత్పత్తి సంబంధాలు ఉదయించవు" అని మార్క్స్ మహాశయుడు చెప్పాడు. గ్లోబలైజేషన్‌లో ఈ ఉత్పత్తి శక్తుల అభివృద్ధి అత్యున్నత దశకు జేరింది. పరాశ్రయ జీవనమే దీని గతి అయింది. ఉత్పత్తి పై తమ సర్వాధికారాలకు దెబ్బతగులుతుందనే భయం వల్ల గానీ, లేక తాము విపరీతంగా పెట్టినపెట్టుబడి అంతా నిరర్థకమైపోతుందనే భయం వల్లగానీ ఈ గుత్త సంస్థలు రానురాను సాంకేతిక అభివృద్ధికి అడ్డం తగులుతాయి.

బూర్జువా వర్గం కేవలం బ్యాంకు చెక్కులపై సంతకాలు చేసే సంస్థలుగానే ఉండిపోయి ఉత్పత్తినంతా టెక్నికల్ వర్కర్లపై వదులుతారు. నాగరికత పతనం ప్రారంభమౌతుంది. నీచత్వం, డబ్బుకక్కుర్తి ప్రబలమై రాజకీయాలు, కళలు, ప్రజాహిత జీవనం మున్నగు అన్ని శాఖలకు విస్తరిస్తుంది. పార్లమెంటులోను, పెద్ద ప్రభుత్వ ఉద్యోగులలోను తమ ప్రతినిధులుగా ఉంచుకొనుటకై గుత్తసంస్థలు కొన్ని ముఠాలకు లంచాలు మేపుతూ ఉంటారు. ప్రభుత్వాధిపతులు కూడా సామాన్యంగా పెద్ద బ్యాంకులతోను, ట్రస్టులు, కార్పొరేషన్లతోనూ, దగ్గర సంబంధాలు కలిగి ఉంటారు. పత్రికలు కూడా కోటీశ్వరుల కీలుబొమ్మలుగానే ఉంటాయి. ఈ విధంగా పెట్టుబడిదారి విధానం గ్లోబలైజేషన్ దశలో పరాశ్రయ జీవనానికి శిధిలతకు దారితీసి పతనావస్థకు చేరుతుంది. ఇది సోషలిజానికి కావల్సిన భౌతిక పరిస్థితుల నన్నింటిని సేకరిస్తుంది.

'If winter comes, will spring be far behind) శిశిర ఋతువు వస్తే వసంత ఋతువురాక ఎంతో కాలం ఉండదు) అని విప్లవ కవి షెల్లీ చెప్పారు. విప్లవానికి కావల్సిన పరిస్థితులన్నీ ఒనగూడాయి. కార్మిక వర్గం ఇతర పీడిత సామాన్య ప్రజానీకమంతటితో కలిసి విప్లవ పోరాటాలు సాధించటం ద్వారానే పెట్టుబడిదారీ విధానం అంతరించి సోషలిజం ఆవిర్భావం కాగలదు. ఇందుకై సకల దేశాల పీడిత ప్రజలు కార్మికవర్గ నాయకత్వాన పోరాడవల్సిన అవసరం ఉంది.

"Arise Avise ye prisoners of starvation,
ye wretched of the earth
For, justice thunders eondemnatiom
A better world is in birth
ఆకలి మంటల మలమలమాడే
అనాధులందరు లేవండోయ్
హింసారతిని సహించగలేక
ఈసడించినది ధర్మంబెల్లా
మంచిదినాలు రానున్నాయి
మనకందరకును లేవండోయ్ అన్న అంతర్జాతీయ గేయాన్ని సదా గుర్తుంచుకోవాలి.

*




1945, జూన్ 25: యాభై దేశాల ప్రతినిధులు సమావేశమై ఐక్యరాజ్యసమితి స్థాపనకు సంబంధించి ఒప్పందంపైన సంతకాలుచేశారు. దక్షిణాఫ్రికా ప్రధాని, సీనియర్ నాయకుడు జనరల్ స్మట్స్ సమితి లక్ష్యాలను వివరించుతూ ప్రసంగించారు. మొదటగా చైనా ప్రతినిధి సంతకం చేయగా, అతిథేయ దేశమైన అమెరికా విదేశాంగ మంత్రి చివరగా సంతకం పెట్టారు. చైనా, సోవియట్, ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా భద్రతామండలిలో శాశ్వత సభ్యదేశాలుగా వుండాలని నిర్ణయించారు. 1946 జూన్ 30న ఐరాస తొలి సమావేశం జరిగింది.

నూతన సంవత్సర శుభాకాంక్షలు
VIJAYADURGA
ONIONS & GENERAL MERCHANTS
MAIN ROAD, NARASARAO PET,
GUNTUR (DT.). PH: 23782
మా వద్ద నాణ్యమైన ఉల్లి గడ్డలు,
వేరు శనగ పప్పు విక్రయించబడును.
PROPRIETOR
VANKAYALA SAMBASIVA RAO


18

# రాబోయే కాలంలో రాష్ట్రం ముందు సవాళ్లు

కొరటాల సత్యనారాయణ

**నూ**తన శతాబ్ది, సహస్రాబ్ది వస్తుందనే పేరుతో ప్రపంచంలో చాలా హడావుడి సాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనైతే చాలాకాలం ముందునుంచే ప్రచారార్భాటం నడుస్తున్నది. రాష్ట్రం ఇదివరకెన్నడూ ఎరుగని అపూర్వాభివృద్ధి సాధించి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారిపోతున్నట్లు చంద్రబాబునాయుడు ప్రభుత్వం చెప్పుకొంటోంది. ఆయనకు అనుకూలమైన మీడియా ఈ ప్రచారానికి సాధనంగా వుంది. చంద్రబాబు విధానాలవల్ల లాభపడిన సామ్రాజ్యవాద దేశాలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, బహుళజాతి సంస్థలు కూడా ఆయనను ఆకాశానికెత్తుతున్నాయి. మహోధృతంగా సాగుతున్న ఈ ప్రచార ప్రభంజనంలో ఏది వాస్తవమో, ఏది మిథ్యో ప్రజలు అర్థం చేసుకోవడం కష్టమైపోతున్నది.

ఈ శతాబ్ది చివరి దశాబ్దంలో అంతర్జాతీయ పరిస్థితులు సమూలంగా మారిపోయాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత అమెరికా కూటమి ఆధిపత్యానికి అడ్డులేకుండా పోయింది. ఈ అవకాశం తీసుకుని ప్రపంచదేశాలను కొల్లగొట్టడానికి అది అనేక వ్యూహాలకు పాల్పడుతున్నది. మొదట్లో సామ్రాజ్యవాద దేశాలు ఇతర దేశాలను ఆక్రమించి వలసలుగా చేసుకున్నాయి. తర్వాత తమ పెట్టుబడులను ఎగుమతి చేసి, ఆర్థికాధిపత్యం సాధించడం ద్వారా నయావలస వాదం అనేది ప్రారంభించాయి. ఇక ఇప్పుడు ఐక్యరాజ్యసమితి ఐ.ఎం.ఎఫ్., ప్రపంచబ్యాంకుల ద్వారా వర్ధమానదేశాలను పూర్తిగా తమ చెప్పుచేతల్లో పెట్టుకునే విధానం అనుసరిస్తున్నాయి. అయితే గత అనుభవాల దృష్ట్యా తమవిధానాలను ఆయాదేశాలలో తమకు అనుకూలమైన నాయకుల ద్వారా వారి స్వంత విధానాలుగా చలామణీలోకి తేవడం వారి వ్యూహంలో ప్రధానాంశం. లాటిన్ అమెరికాలో బ్రెజిల్, మెక్సికో, అర్జెంటీనాలు ఐ.ఎం.ఎఫ్. ఆదేశిత విధానాలతో సంక్షోభం పాలైన తర్వాత సామ్రాజ్యవాదులు ఈ కొత్త ఎత్తుగడ చేబట్టారు. చంద్రబాబునాయుడు వంటి నాయకులద్వారా తమ విధానాలను అమలులోకి తెస్తున్నారు. ఎప్పుడు ఏమాటలు చెప్పినా అంతిమంగా ఈ నాయకులు ప్రపంచబ్యాంకు విధానాలనే అమలు చేయడం అనివార్యం. చంద్రబాబు విధానాలు ఎక్కడకు దారితీస్తాయో మొదట మేము వెల్లడించినపుడు ఆయన వాటిని ఖండించారు. ఎన్నికల కారణంగాగాని, ప్రజల నిరసనకు జడిసిగాని వెంట వెంటనే ప్రవేశపెట్టకపోయినా విషం నెమ్మదిగా మింగించినట్లు తర్వాత క్రమంగా ఆచర్యలన్నీ అమలు జరిపారు. అందులో కూడా పారదర్శకత బొత్తిగా పాటించలేదు. ప్రపంచబ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందంలోని అంశాలను వెల్లడించడానికి సిద్ధం కాలేదు. మేము వెల్లడించితే అవి నిజమో, కాదో కూడా వ్యాఖ్యానించలేదు. ఈ లక్షణాలన్నీ అక్షరాలా ప్రపంచబ్యాంకు తరహాకు చెందినవే. సంస్కరణల పేరుతో ముఖ్యమంత్రి చేబుడుతున్న ఈ చర్యలు రాష్ట్రాన్ని అభివృద్ధి పరచకపోగా అధోగతికి చేరుస్తాయని అనుభవం చాటి చెబుతున్నది. లాటిన్ అమెరికా దేశాల ఉదాహరణ అటుంచి, తాజాగా ఆగ్నేయాసియా దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలిన తీరు కూడా దీన్ని ధృవీకరిస్తోంది. అన్ని విషయాల్లోకి పోకుండా, కొన్ని ఉదాహరణలు పరిశీలించినా చంద్రబాబు విధానాల పర్యవసానం ఎలా వుంటుందో తెలుసుకోవచ్చు.

## విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు

ముఖ్యమంత్రి మొదటి నుంచి చెబుతున్న వాటిలో విద్యుత్ సంస్కరణలు ప్రధానమైనవి. విద్యుచ్ఛక్తి బోర్డుని సమర్ధవంతంగా నడిపి పంపిణీలో నష్టాలను నివారించేందుకు, భారీ బకాయిలు వసూలు చేసేందుకు చర్యలు చేబట్టే బదులు ప్రైవేటీకరణే తారకమంత్రమని ప్రభుత్వం ప్రచారం చేసింది. విద్యుత్‌బోర్డును ట్రాన్స్‌కో, జెన్‌కోలుగా రెండుముక్కలు చేసింది. సంస్కరణలకు రు.26వేల కోట్లు అవసరం కాగా ఇందులో రు.10వేలు విదేశీ రుణం, రు.16వేలు అంతర్గత వనరుల ద్వారా సమకూరుస్తానని అంచనాలు చెబుతోంది. ఇవి పగటికలలు తప్ప వాస్తవాలు కాదు; విద్యుత్ సరఫరాలో నష్టాలు తగ్గకపోగా ఈ నాలుగేళ్ళలో దాదాపు 29శాతం నుంచి 33శాతానికి పెరిగాయి. మొత్తంపైన ట్రాన్స్‌కోనెలకు రు. 250కోట్ల నష్టంతో వుంది. 1999-2000 మార్చినాటికి రు. 3500కోట్ల నష్టంతో వుంటుంది. మరోసారి వినియోగదా రులపై భారం మోపక తప్పదట. యిప్పటికే యీ రెండు సంవత్సరాలలో రు. 2500కోట్ల భారం వేశారు. ఇంకోవైపున హిందూజాల నుంచి అత్యంత నష్టదాయక షరతులతో విద్యుత్ కొనుగోలుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరుగుతున్నది. పెట్టుబడివ్యయమే దేశంలో ఎక్కడాలేనివిధంగా మెగావాట్‌కు దాదాపు ఆరుకోట్లుగా అంగీకరించడం జరిగింది. గతంలోనే బాగా పెరిగిన కరెంటు రేట్లు వీటన్నిటి తర్వాత ఇంకా తడిసి మోపెడుకావడం తథ్యం. అత్యంతకీలకమైన విద్యుచ్ఛక్తి వ్యవస్థ మొత్తం దేశ విదేశీ పెట్టుబడిదారుల చేతుల్లోకి పోవడం, వ్యవసాయ, గృహ వినియోగదారులు తీవ్రమైన భారాలకు గురికావడం జరుగుతుంది.

పారిశ్రామికరంగంలోనూ చంద్రబాబు ప్రభుత్వం ఎలాటి మెరుగదల సాధించలేక పోతున్నది. పెట్టుబడుల గురించి గొప్పగా చెబుతున్నా, ఇంతవరకు చెప్పుకోదగిన స్థాయిలో పెట్టుబడులు రావడంగాని, ప్రముఖ పరిశ్రమ ఏదీ ప్రారంభించడం గాని జరగనేలేదు. పైగా ప్రభుత్వ, సహకార రంగాల్లోని 39 పరిశ్రమలను కావాలని ఖాయిలాపెట్టి, ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఆవిధంగా వాటిలో పెట్టిన ప్రజాధనానికి పనిచేసే ఉద్యోగుల భవిష్యత్తుకు కూడా చేటు తెస్తోంది. ప్రైవేటురంగంలో పరిశ్రమలు పెద్ద సమర్ధవంతంగా పనిచేస్తున్నదీ లేదు. వేలాది ప్రైవేటు సంస్థలు కూడా ఖాయిలాగానే వున్నా ప్రైవేటీకరణే సర్వరోగ నివారిణి అన్నట్లు ముఖ్యమంత్రి వాదించడం విచిత్రమైన విషయం.

## వ్యవసాయం

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధానమైన వ్యవసాయం విషయంలోనూ ఇదే వరస. ఇటీవలనే ప్రభుత్వం ప్రకటించిన నూతన వ్యవసాయ విధానం అసలు సమస్యలు గుర్తించేదిగా గాక వూహాజనితమైంది గానూ, హానికరమైందిగానూ వుంది. ఇరిగేషన్‌పై అదివరకు పెట్టిన భారీ పెట్టుబడులు, కృషి కారణంగా 60, 70 దశకాలలో వ్యవసాయోత్పత్తి పెరిగింది.

→

90వ దశకంలో వ్యవసాయ ఉత్పత్తి 1.9శాతానికి పడిపోయింది. గత సంవత్సరం ప్రకృతి అనుకూలంగా వుండటంతో వ్యవసాయ ఉత్పత్తి పెరిగింది. యీ సంవత్సరం వర్షాభావం వలన వ్యవసాయ ఉత్పత్తి 120లక్షల టన్నులకు పడిపోతుందని అంచనా. ఇలా గత రెండు మూడేళ్ళలో వాతావరణ పరిస్థితులను బట్టి కొంచెం హెచ్చుతగ్గులతో అది కొనసాగుతున్నది. అయితే రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయవిధానం 2020నాటికి వ్యవసాయోత్పత్తిని నాలుగురెట్లు పెంచాలని అతిశయోక్తిగా లక్ష్యం నిర్ణయించింది. ఇందుకు ప్రతిపాదించిన మార్గాలలో ఏదీ సరైంది కాదు. ఈనాడు వ్యవసాయంలో రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు నీటివసతి, పరపతి, మార్కెటింగ్. ఈమూడు అంశాల్లో దేనికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాటి పరిష్కారాలు సూచించకపోగా, వాటిని అసలు సమస్యలుగానే గుర్తించలేదు. నీటి పారుదలకు కేటాయింపులు పెంచి, ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసే బదులు రైతులు కాల్వల నుంచి నీటిసరఫరా బాధ్యత తీసుకోవాలని, అందుకు బాగా రేట్లు నిర్ణయించాలని పేర్కొంది. ఇక పరపతి విషయానికొస్తే వ్యవసాయ పరపతిలో ప్రభుత్వం, ఆర్థిక సంస్థల వాటా 25శాతంలోపునే వుందని ఆపత్రమే అంగీకరించింది. ఫలితంగా రైతులు వడ్డీ వ్యాపారులపై ఆధారపడక తప్పనిస్థితి. అంతేగాక ఎరువులు, మందులు, విత్తనాలు కూడా అప్పుగా తెచ్చుకోవడం కద్దు. దాంతో అనవసరమైనవి, హానికరమైనవి, కల్తీవికూడా అంటగట్టడం, రైతు దారుణంగా నష్టపోవడం జరుగుతున్నది. దీనంతటికి కీలకం పరపతి సదుపాయం కాగా, ప్రభుత్వ విధానంలో దానిజోలికి పోలేదు. పైగా చిన్న చిన్న భూకమతాలవల్ల ఫలసాయం తగ్గిపోతోందని యాంత్రీకరణ, కార్పొరేట్ తరహా వ్యవసాయంరావాలని చెప్పింది. ఇందుకు చైనాను ఉదాహరణగా చూపడానికి ప్రయత్నించింది. చైనాలో భూసంస్కరణలు అమలుజరిగాయి. రైతాంగం తమకు తాము కలిసి, భూములు కాంట్రాక్టులు తీసుకోవడం, అధునాతన యంత్రాలు తెచ్చి వినియోగించడం జరుగుతున్నది. వ్యవసాయ ఆధార పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నారు. ఫలితంగా వ్యవసాయంపై 30శాతం వత్తిడి తగ్గింది. ఇందుకు భిన్నంగా పంజాబ్‌లో పెప్సీ లక్ష 60వేల ఎకరాలు గుత్తకు తీసుకుంది. ఆపొలాల్లో రైతులు ఆకంపెనీ చెప్పిన పంట పండించి, దానికే విక్రయించడం తప్ప మరోమార్గం వుండదు. మొదట్లో ఇది లాభదాయకంగా కనిపించినా, నిజంగా బలపడేది కంపెనీ తప్ప రైతుకాదు. మూడో విషయం మార్కెటింగ్. రైతులు న్యాయమైన ధరకు అమ్ముకునేందుకు మార్కెట్ వసతి కల్పించడానికి బదులు ప్రభుత్వం తాడు బొంగరంలేని అంతర్జాతీయ మార్కెట్ గురించి మాట్లాడుతోంది. దానికి ఎగుమతి చేసేందుకు రైతు పోటీ పడాలంటున్నది. అనాదిగా మనదేశం ఎగుమతి చేస్తున్న సుగంధద్రవ్యాలుగాని, తర్వాతిదశలోని కాఫీ, తేయాకువంటివిగాని ఎగుమతి చేయడంపై కేంద్రీకరించడంలో తప్పులేదు. అలాగాక అన్ని పంటల్లో ఎగుమతి దృష్టి ప్రధానమైతే మనరైతు దెబ్బతింటాడు. ఆహారభద్రత దెబ్బతింటుంది. అంతర్జాతీయ ఒడిదుడుకులకు గురవుతాడు. పంచదార దిగుమతి వల్ల చెరకు రైతు దెబ్బతిన్నాడు. అలాగే ఆయిల్‌పామ్, పత్తి రైతులు కూడా సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. పంచదార విషయంలో తాజాగా ఇదే అనుభవమైంది. ప్రస్తుతానికి పంచదార దిగుమతి సుంకాలు హెచ్చించి నిలబెట్టినా, ఇది ఎల్లకాలం సాగదు. పైగా వ్యవసాయోత్పత్తులపై సబ్సిడీల రద్దుకు ప్రభుత్వాలు తొందరపడుతున్నాయి. పెద్ద పెట్టుబడిదారీ దేశాల్లో కూడా వ్యవసాయానికి భారీ సబ్సిడీలు కొనసాగుతున్నాయి. అమెరికాలో 65శాతం సబ్సిడీ అందుతున్నది. కాని మన పాలకులు మాత్రం వ్యవసాయానికి సబ్సిడీ ఇవ్వడం మహాపాపమన్నట్లు మాట్లాడుతున్నారు. ఈ విధానాలతో వ్యవసాయం అభివృద్ధి కావడం కల్ల.

## ఉపాధి హుళక్కి

ఇతర విషయాల్లోనూ ప్రభుత్వ వైఖరి భిన్నంగా లేదు. ఇటీవలికాలంలో ముఖ్యమంత్రి సామాజిక శాస్త్రాల అధ్యయనం అనవసరమని ప్రకటించారు. మానవ మేధస్సును, చైతన్యాన్ని పెంచే ఉన్నత విద్య అవసరం లేకుండా కేవలం ప్రాథమిక స్థాయితో సరిపెట్టి ఆపైన పెట్టుబడిదారుల సాంకేతిక అవసరాలకు, సేవలకు ఉపయోగించుకోవడం దీని సారాంశం. ఎంతో ప్రచారంతో, ఏర్పాటు చేసిన బిజినెస్ స్కూల్ నమూనా ముఖ్యమంత్రి ఆలోచనాధోరణులను ప్రతిబింబిస్తుంది. ఒక విద్యార్థి లక్షరూపాయలు చెల్లించితే నాలుగు లక్షలు కంపెనీ భరిస్తుంది. తర్వాత ఆ విద్యార్థి ఆ కంపెనీకి కట్టుబానిసగా సేవ చేయాల్సివుంటుంది. విద్యార్థులను పరిశ్రమాధిపతుల సేవకులుగా మార్చడం మహత్తర మార్గమట! ఇప్పటికే రాష్ట్రంలో 40లక్షలమంది నమోదైన నిరుద్యోగులు వుండగా, ముఖ్యమంత్రి కొత్తగా ఎవరికి ఉద్యోగాలిచ్చేది లేదని, కాంటాక్టు పద్ధతి పాటిస్తామని చెబుతున్నారు.

కనుక ఏవిధంగా చూసినా చంద్రబాబు సంస్కరణలు స్వర్ణాంధ్రకు దారితీసేవి కాకపోగా రాష్ట్రాన్ని ఇంకా అధ్వాన్న స్థితికే నడిపిస్తాయి. ప్రపంచబ్యాంకుకు, సామ్రాజ్యవాదానికి రాష్ట్రాన్ని తాకట్టు పెడతాయి. పాశ్చాత్య పత్రికలు, పాలకులు కూడా ఆయనను ఆకాశానికెత్తుతున్నారు. ఆయనకూడా రోజుకో కొత్త నినాదంతో రంగుల స్వప్నాలు ఆవిష్కరిస్తున్నాడు. ఈ ప్రచారపు తళుకులకు మోసపోకుండా అప్రమత్తత వహించడం చాలా అవసరం. ఇప్పటికే ఈ విధానాల దుష్ఫలితాలు కనిపిస్తున్నాయి. రైతాంగం ఆత్మహత్యలు, చేతివృత్తిదార్ల ఆకలిచావులు యాధృచ్ఛికం కాదు వైద్యరంగంలో కూడా పి.హెచ్.సి.లను తప్ప ఇతర ప్రజారోగ్య అవసరాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కార్పొరేట్ ఆస్పత్రుల దయాదాక్షిణ్యాలకు ప్రజలను వదలివేస్తున్నది. ఇటీవలికాలంలో రాష్ట్రంలో మలేరియా, మెదడువాపు తదితర వ్యాధులు విజృంభించి, ఎందరో ప్రాణాలు కోల్పోయారు.

అందుకే ప్రభుత్వం చెబుతున్న 'హైటెక్' పాలన కబుర్లకు, ఈ వాస్తవాలకు ఎక్కడా పొంతనలేదు. వీడియో, టెలికాన్ఫరెన్సులు, ఆకస్మిక తనిఖీలు ఇవే మౌలిక సమస్యలను పరిష్కరించజాలవు. ప్రజా ప్రయోజనాల పరిరక్షణ, పరిస్థితుల మెరుగుదల లేకుండా ఎన్ని గొప్పలు చెప్పుకున్నా ఫలితం శూన్యం. ఈ విధానాల ప్రభావం స్పష్టమయ్యేకొద్ది ఆయా తరగతుల ప్రజల అసంతృప్తి నిరసన రూపం తీసుకోవడం కూడా అనివార్యమే. రాష్ట్ర ప్రభుత్వ అప్పుల భారం అదుపు తప్పుతోందని ప్రణాళికా సంఘం కూడా ఆందోళన వెలిబుచ్చడం గమనార్హం. వాస్తవానికి ఈ దశాబ్దం మొదటి నుంచి పాలకులు ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానాలపై వామపక్షాలు, ప్రజాసంఘాలు అనేక విధాల పోరాడుతున్నాయి. అయినా దేశంలో ప్రధాన బూర్జువా జాతీయ పార్టీలైన బి.జె.పి., కాంగ్రెస్‌లుగాని, ప్రాంతీయంగా తెలుగుదేశం, డి.ఎం.కె. వంటివిగాని ఈ విధానాల విషయంలో ఒకే విధంగా వ్యవహరిస్తున్నాయి. బి.జె.పి., కాంగ్రెస్ ఆర్థిక విధానాలను మరింత ఉధృతంగా అమలు చేస్తోంది. చంద్రబాబునాయుడు అవకాశవాద రాజకీయ వైఖరితో హిందూ మతోన్మాద బి.జె.పి. చెలిమి చేయడంలో ఆర్థిక విధానాల పాత్ర కూడా చాలా ముఖ్యమైంది. కాంగ్రెస్ వ్యతిరేకతే తన మూల సూత్రమని చెప్పే ముఖ్యమంత్రి ఆకాంగ్రెస్ ఆర్థిక విధానాలనే అక్షరాలా అనుసరించటంలోని బూటకత్వం గర్హనీయమైంది. బి.జె.పి. - తెలుగుదేశం ఓట్లు కలవడం వల్ల, మీడియా తోడ్పాటు వల్ల మొన్నటి ఎన్నికల్లో తెలుగుదేశం తిరిగి అధికారం చేపట్టినప్పటికి ఈ హానికర విధానాలతో అది ప్రజలను ఎంతోకాలం మభ్యపెట్టడం సాధ్యంకాదు. గత యాభైయేళ్ళలోనూ పాలకపార్టీలు రకరకాల ఆకర్షణీయ నినాదాలతో, తాత్కాలికంగా ప్రజలను దారితప్పించినా, జీవితానుభవం ప్రజల కళ్ళు తెరిపించిన సందర్భాలు చాలావున్నాయి.

అయితే ఇప్పుడు బలీయమైన అంతర్జాతీయ సామ్రాజ్యవాదం, దేశీయ బడా పెట్టుబడిదారులు, ప్రధాన బూర్జువాపార్టీలు కూడాబలుక్కుని ఈ విధానాలను ప్రజలపై రుద్దుతున్నాయి. అందులోనూ చంద్రబాబునాయుడు మిగిలినవారికన్నా నాలుగాకులు ఎక్కువచదివారు. అందుకే ఆయన విధానాల నిజస్వరూపాన్ని, వాటివల్ల కలిగే తీవ్ర కష్టనష్టాలను ప్రజలకు ఓపికగా వివరించి సమీకరించవలసిన బాధ్యత వామపక్షాలపై, ప్రజాతంత్రవాదులపై వుంది. ఎన్నికల పోరాటంలో తాత్కాలికంగా ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన అవి తమ కర్తవ్యాలనుంచి వైదొలగే ప్రసక్తి ఉండదు. తన రాజకీయ, నిర్మాణ పరిస్థితిని మరింత పటిష్టపరచుకుని, ప్రజలను కదిలించేందుకు సి.పి.ఐ.(ఎం.) శాయశక్తులా కృషి చేస్తుంది.

*

# తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్

TULASI SEEDS

10-2-30, ఉమెన్స్ కాలేజిరోడ్, గుంటూరు-522001,ఫోన్ నెం.:321374,224947,223254 ఫ్యాక్స్ : 221161

రీజినల్ ఆఫీస్ : 16-2-705/5/8, రైస్‌మిల్స్‌దగ్గర, మలక్‌పేట, హైదరాబాదు - 500 036, ఫోన్ : 4550348

## ప్రతికూల వాతావరణంలోనూ అధిక దిగుబడులనివ్వగల



శ్రీతులసి (TCHH-4) | కావ్య (TCH - 603)

లక్ష్మీతులసి (TCHH-5) | కాంచనమాల (TCH - 604)

కృష్ణతులసి (TCHH-11) | ఐశ్వర్య (TCH - 605)



విత్తనములనే వాడండి

**తులసి సీడ్స్ తో వ్యవసాయం అందిస్తుంది అధిక ఫలసాయం**

# భారత వ్యవసాయరంగ పరిణామం

పి. శ్రీనివాసరావు

తొలుత వ్యాపారం కోసం భారత దేశంలోకి ప్రవేశించిన బ్రిటీష్ వారు మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థనే తమ వలసగా మార్చుకున్నారు. ఈ క్రమంలో వ్యవసాయరంగంలో కూడా అనేక మార్పులు ప్రవేశపెట్టారు. బ్రిటీషువారి పరిశ్రమలకు కావలసిన ముడిసరుకు పత్తి, పొగాకు, నీలిమందు వగైరాలను సరఫరా చేసే రంగంగా భారతదేశపు వ్యవసాయరంగాన్ని మార్చేందుకు బ్రిటీషువాళ్ళు మనదేశపు వ్యవసాయ విధానంలో అనేక మార్పులు ప్రవేశపెట్టారు. పన్నుల విధానాన్ని తమకనుకూలంగా మార్చుకున్నారు.

భారతదేశం నుండి బ్రిటన్‌కు దిగుమతి అయ్యే బట్టలు, నూలుపై దిగుమతి సుంకం పెంచి మన మార్కెట్‌ను అడ్డుకున్నారు. ఫలితంగా 1802లో 15 వేల బేళ్ళు ఎగుమతి అయిన జౌళి ఉత్పత్తులు 1829 నాటికి 433 బేళ్ళకు పడిపోయింది. ఇదే సమయంలో పత్తి (ముడి సరుకు) పై సుంకం తగ్గించారు. ఫలితంగా 1800 సంవత్సరంలో 213 బేళ్ళు మాత్రమే పత్తి భారతదేశం నుండి బ్రిటన్‌కు ఎగుమతికాగా 1828 నాటికి ఇది 10 వేల బేళ్ళకు పెరిగింది. ఈ కారణంగా దేశంలో కార్ఖానాలకు పనిలేకుండాపోయింది. తర్వాత గ్రామాల్లో వ్యవసాయానికి, చేతివృత్తులకు మధ్య ఉన్న సజీవ సంబంధాలు దెబ్బతిన్నాయి. చేతివృత్తిదారులు దారుణంగా దెబ్బతిన్నారు. చేనేత వృత్తిదారులు ఆకలిచావులకు గురైనారు.

**భూ సంబంధాలలో మార్పులు : -** భూయాజమాన్యంలో మూడు రకాల పద్ధతులను ప్రవేశపెట్టారు. 1. జమిందారీ పద్ధతి 2. రైత్వారీ పద్ధతి, 3. మహల్వారీ పద్ధతి.

**జమిందారీ పద్ధతి :** మొఘల్‌కాలంలో రూపుదిద్దుకున్న జమిందారీ వ్యవస్థనే కొంత మార్చి బ్రిటీషు ప్రయోజనాలకనుగుణంగా వాడుకున్నారు. 1793లో బెంగాల్, బీహార్, ఒరిస్సా ప్రాంతంలో శాశ్వత జమిందారీ పద్ధతి (పర్మినెంట్ సెటిల్‌మెంట్) ప్రవేశపెట్టబడింది. మనరాష్ట్రంలో ఉత్తరకోస్తాలో 80 శాతం దక్షిణ కోస్తాలో 50 శాతం జమిందారుల క్రింద వుండేది. దీని ప్రకారం భూమిపై జమిందార్లకు శాశ్వత హక్కు కల్పించబడింది. ఆ ప్రాంతాల భూములపై పన్ను వసూలు చేసే పని జమిందార్లది. జమిందారులు బ్రిటీషువాళ్ళకు కట్టాల్సిన పన్నును శాశ్వత ప్రాతిపదికపై నిర్ణయించారు. భూమిని కౌలుదార్లు సాగు చేసేవాళ్ళు, కౌలుదార్లు కూడా చేయాల్సి వుండేది. కౌలుదార్లు కట్టాల్సిన పన్ను ప్రతి సంవత్సరం పెంచేవాళ్ళు.

**ఈ పద్ధతి కారణాలు :-** బ్రిటీషువాళ్ళు భారతదేశానికి కొత్త అయినందున ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకోలేక అందుకు జమిందార్లను మధ్యవర్తులుగా పెట్టుకున్నారు. భారతదేశంలో బ్రిటీషువారి ఏజెంట్లుగా జమిందార్లు వ్యవహరించారు. బ్రిటీషు వారి ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను జమిందార్లు కాపాడేవారు.

**ఈ పద్ధతివలన బ్రిటీషువారికి వచ్చిన నష్టాలు :-** శిస్తు శాశ్వత ప్రాతిపదికపై నిర్ణయించడంవలన బ్రిటీషువారి ఆదాయం పెరగలేదు. కొంత మంది జమిందార్లు పన్ను ఎగ్గొట్టేవాళ్ళు. (ఉదా : గుంటూరు జమిందారును అందుకే తొలగించారు) పైగా జమిందార్ల పట్ల ప్రజల్లో గల వ్యతిరేకత బ్రిటీషువాళ్ళపైకి మళ్ళింది. ఈ కారణాల వలన జమిందారీ పద్ధతిని విస్తరింపజేయలేదు.

**రైత్వారీ పద్ధతి :-** 1820లో దక్షిణ, మధ్య భారతదేశంలో రైత్వారీ పద్ధతిని ప్రవేశపెట్టారు. థామస్ మన్రో ఆద్యుడు. బ్రిటన్‌లో రాజరికపు పాలనపోయి పెట్టుబడిదారిపాలన రావడానికి ఇక్కడ రైత్వారీ విధానం ప్రవేశపెట్టడానికి మధ్య సంబంధమున్నది. ఇక్కడ మార్కెట్‌ను విస్తరించుకునే క్రమంలో భాగంగా రైత్వారీ పద్ధతి ప్రవేశపెట్టారు.

దీనిప్రకారం -రైతులకు,బ్రిటీషువారికి మధ్య దళారీలు తొలగించబడ్డారు. భూమిపై రైతులకు సకల హక్కులు కల్పిస్తూ పట్టాలు జారీ చేశారు. పన్నులు వసూలు చేయడానికి రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేశారు. భూమిని సర్వేచేసి సారాన్ని బట్టి తరగతులుగా విభజించారు. భూమిలో అధిక భాగం ఫ్యూడల్ ప్రభువులకు దక్కగా కొద్దిభాగం మాత్రమే గ్రామ రైతులు పొందగలిగినారు.

**దీని ద్వారా బ్రిటీషు వారికి కలిగిన ప్రయోజనాలు :-** రైతుల్ని పీడించే జమిందార్లు తొలగించబడ్డారు. బ్రిటీషువాళ్ళకు పన్ను వసూళ్ళు పెరిగాయి. బ్రిటీషు వారికి గ్రామ భూస్వాముల నుండి సాంఘిక తోడ్పాటు పెరిగింది.

ప్రజలకు నష్టాలు :- గ్రామ సేవకులు భూమిపై హక్కు కోల్పోయారు. భూయాజమాన్యంలో అసమానతలు పెరిగాయి. పన్ను చెల్లించకపోతే భూమి లాక్కునేవారు చిన్నరైతులకు పన్నుపోగా ఏమీ మిగిలేదికాదు. ప్రతి 30 సంవత్సరాలకు పన్ను పెంచబడేది. రైతు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కోల్పోయాడు.

**మహల్వారీ పద్ధతి :-** ఉత్తర భారతదేశంలో →

గ్రామసభ్యుల నుండి పంచాయితీ పెద్దలు పన్నులు వసూలు చేసి బ్రిటీషువారికి గ్రామం తరపున ఉమ్మడిగా చెల్లించేవారు. దీని వలన గ్రామ సమాజంపై పంచాయితీ పెద్దల పెత్తనం పెరిగింది. తెలంగాణాలో మరియు ఇతర ప్రిన్సిలీ రాష్ట్రాలలో :- అర్ధ బానిసవ్యవస్థ అమల్లో వున్నది. నిజాం సంస్థానంలో భూకేంద్రీకరణ పెద్ద ఎత్తున వుండేది. నిజాంకు సొంత భూములున్నాయి. వీటిని సర్ఫేఖాస్ అనేవారు. వెట్టిచాకిరి, కౌలు, వడ్డీ దోపిడీ విపరీతంగా సాగేది. జాగీర్దార్లు దేశ్‌ముఖ్‌ల పట్టు ఎక్కువ, పాలకులు ముస్లింలైనా, జనాన్ని దోచుకున్నది. హిందూ జమిందారులే, నిజాం నవాబుకు జాగీర్దారులు లోబడి వ్యవహరించారు. ఇద్దరూ కలిసే జనాన్ని పీడించేవారు.

కొండ ప్రాంతాలు :- గిరిజన (కొండ) ప్రాంతలలో అడవులను రిజర్వు చేసి గిరిజనులకుండే సహజ హక్కులను రద్దు చేశారు. అధికారుల అనుమతిలేకుండా అడవిలో ప్రవేశించడానికి, పుల్లలు కొట్టడానికి, పశువులను మేపుకోడానికి వీలులేదు. అటవీ సంపదపై బ్రిటీషువారికి గుత్తహక్కు ఏర్పడింది. భూములను సాగుచేసుకునే గిరిజనుల నుండి ముఠాపెద్దల ద్వారా పన్ను వసూలు చేస్తారు. దీన్నే ముఠాదారీ పద్ధతి అంటారు.

## బ్రిటీషువారి అటవీ విధానం వలన వచ్చిన దుష్ఫలితాలు

-గిరిజనులు భూముల నుండి వేరు చేయబడ్డారు.

-పలుకుబడి కలిగిన గిరిజనేతర భూస్వాములు భూములు సంపాదించగలిగారు.

-పశువులమేతకు వైదాన ప్రాంతాలలో కొరత ఏర్పడింది. వంట చెరుకు కరువైంది. ఇందుకోసం పశువుల పేడను పిడకలుగా వాడేవారు. అందువలన పొలాలకు ఎరువు తగ్గింది.

పన్నుల విధానం : 1. గతంలో పంటలో వాటాగా రాజుకి పన్ను చెల్లించబడేది. దీన్ని రద్దుచేసి నేరుగా భూమిపైనే విస్తీర్ణాన్ని బట్టిపన్నులు వేశారు. అది పంట విలువలో 1/2 లేదా 1/3 వుండేది. 2. పన్ను ధాన్యం రూపంలో తీసుకోకుండా డబ్బురూపంలో విధిగా చెల్లించాలని నిబంధన పెట్టారు.

పైరెండు మార్పుల వలన కలిగిన దుష్ఫలితాలు :

పంట పండినా పండకపోయినా పన్ను కట్టాలి. కాబట్టి పంట పండని సంవత్సరం అప్పులు చేసి పన్నులు కట్టాల్సి వచ్చేది.

పన్ను చెల్లింపుకోసం చేసిన అప్పులు తీర్చలేక భూములు అమ్ముకోవాల్సి వచ్చింది.

భూములు కోల్పోయిన రైతులు కూలీలుగా, కౌలుదారులుగా మారారు.

వ్యవసాయ కార్మికుల సంఖ్య పెరుగుదల :- భూస్వామ్య విధానంలో శ్రమని అమ్ముకుని బతికే కూలీలు లేరు. బ్రిటీషువారి ఆర్థిక విధానాల వలన-

-చేతి వృత్తిదారులు వృత్తులు కోల్పోయి కూలీలుగా మారారు.

-అప్పుల పాలైన రైతులు కూలీలు లేదా కౌలుదార్లుగా మారారు.

-భూములు పోగొట్టుకున్న కౌలుదార్లు కూలీలుగా మారారు.

-ఫ్యాక్టరీలు విస్తరించనందున ప్రత్యామ్నాయ ఉపాధిలేక గ్రామీణ నిరుద్యోగం ఏర్పడింది.

-ఆహారధాన్యాలను కొనుగోలు చేయలేనివారు ఆకలిచావులకు గురైనారు. ప్రతి 3-4 ఏండ్లకొకసారి కరువు కాటకాలు ఏర్పడ్డాయి. ఈ విధంగా 1800-1878 సంవత్సరాల మధ్య దేశంలో 65 లక్షల మంది ఆకలిచావులకు గురైనట్లు అధికారిక నివేదికలను బట్టి వెల్లడైంది.

వ్యవసాయాభివృద్ధి కోసం: - కరువు కాటకాల వలన అశాంతి ఏర్పడటమేగాక బ్రిటీషువారి ఆదాయం కూడా పడిపోయింది. 1832-33 ప్రాంతంలో కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాల నుండి పెద్ద ఎత్తున వలసలు పోయారు. అందువలన వ్యవసాయాభివృద్ధి కోసం నీటి వనరులు కల్పించాలని బ్రిటీషు పాలకులు తలచారు. అందులో భాగంగానే కృష్ణా, గోదావరి వంటి నదులపై ఆనకట్టలు వెలిశాయి. ఫలితంగా ధాన్యం ఉత్పత్తి పెరిగింది. ఉపాధి పెరిగింది. బ్రిటీషువారి ఆదాయం పెరిగింది. ధాన్యం రవాణాకు రైలు, రోడ్డు మార్గాలు నిర్మించారు. ఉదా: విజయవాడ కేంద్రంగా నర్సాపురం, కాకినాడ, రేపల్లె, మద్రాసు పట్టణాలను కలుపుతూ రైలు మార్గాలను వేశారు. 1850 దశకంలోనే టెలిగ్రాఫ్, రైల్వే, ఓడరేవులు నిర్మించబడ్డాయి.

దేశంలో తొలిరైలు మార్గం 1854లో బొంబాయి నుండి ఠాణాకు 20 మైళ్ళు వేయబడింది. ఇది 20 శతాబ్దం ఆరంభానికి 24 వేల మైళ్ళకు, 1914 నాటికి 34 వేల మైళ్ళకు పెరిగింది.

రైల్వే నిర్మాణానికైన ఖర్చు భారతదేశపు అప్పుఖాతాలో వ్రాయబడింది. దానికి ప్రతి ఏటా మనం వడ్డీ చెల్లించాల్సి వచ్చేది. ఈ రూపంలో మన జాతీయాదాయం విదేశాలకు తరలించడింది. అయినా దేశంలో ఆధునిక పరిశ్రమల వ్యాప్తికి రైల్వేలు దోహదపడ్డాయి. బ్రిటీషు పాలకుల ఇష్టా ఇష్టాలతో నిమిత్తం లేకుండా భారతదేశంలో పెట్టుబడిదారి వ్యాప్తికి రైల్వేలు కారణభూతమైనాయి.

## స్వాతంత్ర్యానంతర ఆర్థిక వ్యవస్థ

స్వాతంత్ర్యానంతరం అధికారంలోకి వచ్చిన పెట్టుబడిదారి వర్గానికి తన స్వంత మార్కెట్‌ను విస్తరింపచేసుకోవడం తక్షణావసరం. బ్రిటీషు పెట్టుబడిదార్లకు ఉత్పత్తి కేంద్రాలు ఒకచోట మార్కెట్ మరోచోట వున్నది. మన పెట్టుబడిదార్లకు ఉత్పత్తి కేంద్రం కూడా ఇదే కావడంతో ఇక్కడ వాళ్ళ పరిశ్రమలకు కార్మికులు కావాలి. ఆ కార్మికులకు చౌకగా తిండిగింజలు సరఫరా చేయాలి. తమ పరిశ్రమలకు ముడిసరుకు కావాలి. టెక్నాలజీ, ఆధునిక యంత్రాలు కావాలి. తిరిగి తమ సరుకును అమ్ముకునే మార్కెట్ కావాలి. ఈ అవసరాల రీత్యా పెట్టుబడిదారీ వర్గం తన స్వంత ఆర్థిక విధానాలను రూపొందించుకున్నది.

**వ్యవసాయరంగం** :-మార్కెట్ విస్తరణకు వ్యవసాయ సంస్కరణలు చేయదలచారు. అయితే రాజకీయంగాతమకున్న ప్రాబల్యం తక్కువ. ఎన్నికలలో ఓట్లకోసం భూస్వాములు, గ్రామీణ పెత్తందార్లపై ఆధారపడాలి. కనుక రాజ్యాధికారంలో వీరికి వాటా కల్పించారు. స్థానిక పాలనపైనా, వ్యవసాయరంగంపైనా వీరికి పెత్తనం అప్పగించారు. అందువల్ల భూస్వామ్య విధానాన్ని దెబ్బకొట్టి భారతీయ పెట్టుబడిదారీ వర్గం మనగలగలేదు. కాబట్టి భూస్వామ్య విధానాన్ని సమూలంగా దెబ్బతీయకుండా తమ అవసరాల నిమిత్తం కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టారు. అందులో భాగంగానే జమిందారీ, జాగిర్దారీ విధానాల రద్దు, భూసీలింగు చట్టాలు, కౌలుదారీ చట్టాలు ఆవిర్భవించాయి. భూమిని ప్రైవేటు ఆస్తిగానే వుంచారు. ఇందులో పెట్టుబడి సమీకరణకు సహకార రంగాన్ని ప్రోత్సహించారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ విదానాన్ని ప్రవేశపెట్టడం వీటి లక్ష్యం, భూస్వాములు తమ భూముల్ని పాత పద్ధతిలో కౌళ్ళకిచ్చి వారిని పీడించి శిస్తువసూలు చేసుకోవడం వలన అత్యధిక జనాభా కొనుగోలు శక్తి పెరగదు. అందువలన భూస్వాములే నేరుగా వ్యవసాయాన్ని చేపట్టి ఉత్పత్తిని పెంచేందుకు ప్రోత్సహించారు. అందుకవసరమైన సౌకర్యాలను కల్పించారు. భారీ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు. సబ్సిడీలపై ఎరువులు, విత్తనాలు, యంత్రాలు సరఫరా చేశారు. కొత్తరకం విత్తనాల తయారీకి శాస్త్ర పరిశోధనల నిమిత్తం వ్యవసాయ విశ్వవిద్యాలయాలను నెలకొల్పారు. కొన్ని ప్రత్యేక ప్రాంతాలను ఎంపిక చేసుకొని అభివృద్ధిపై కేంద్రీకరించారు. దీనికి "హరిత విప్లవం" (గ్రీన్ రివల్యూషన్) అని పేరు →

పెట్టారు. సహకార సంఘాల ద్వారా ధనిక రైతులు, భూస్వాముల కవసరమైన పెట్టుబడులు (రుణం), మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలో ఒక కొత్త ధనిక వర్గం ఆవిర్భవించింది. వ్యవసాయాదాయంపై వీరికి వన్ను మినహాయించారు. ఆ తర్వాత రాజకీయాలలో కూడా వీరు ప్రముఖపాత్ర వహించారు.

స్వాతంత్ర్యానంతర ఆర్థిక పరిణామక్రమాన్ని స్థూలంగా 5 కాలాలుగా విభజించవచ్చు.

1951 నుండి 67 వరకు స్థూలంగా ఇది అభివృద్ధికర దశ. మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల కాలం.

1967-69 మొదటి సంక్షోభకాలం (ఆర్థిక మాంద్యం)

1973-74 రెండవ సంక్షోభకాలం (ద్రవ్యోల్బణం)

1980-91 మూడవ సంక్షోభకాలం (మాంద్యోల్బణం+విదేశీ మారక ద్రవ్యసమస్య)

1990-91 నాలుగవ సంక్షోభకాలం (మాంద్యోల్బణం+ విదేశీ మారక ద్రవ్యసమస్య) (సంక్షోభానికి, సంక్షోభానికి మధ్య కాలంలో ఆర్థిక వ్యవస్థ కోలుకొని తిరిగి పురోగమిస్తుంటుంది.)

భూసంస్కరణలు :- జాగీరు దారీ, జమిందారీ, ఈనాందారీ విధానాలను రద్దు రక్షిత కౌలుదారీ చట్టాలను తీసుకువచ్చారు. భూపరిమితి విధిస్తూ నీలింగు చట్టాలు తీనుకువచ్చారు. ఈ అధికారాలన్నీ రాష్ట్ర ప్రభుత్వాలకు దాఖలు పరిచారు. రాష్ట్రాల్లో అధికారంలో భూస్వామ్య ఆధిపత్యం వుండేది. అందువలన ఈ చట్టాలకు ఆచరణ కన్నా ప్రచారం ఎక్కువ లభించింది. ఈ చట్టాలన్నింటిలోనూ వున్న ఒక సాధారణ అంశం స్వంతసాగుకు సంబంధించిన నిర్వచనం. దీని ప్రకారం తాను స్వంతంగా చేసినా లేదా చేయించుకున్నా స్వంత సేద్యం క్రిందకు వస్తుంది. స్వంత సాగు పేరుతో కౌలుదార్లను తొలగించి భూస్వాములే భూములపై హక్కు నంపాదించుకున్నారు. బినామీ పేర్లతో వ్రాసుకున్నారు. మరికొంత భాగం అమ్ముకున్నారు. ఆ విధంగా సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకొని తమ సంపదను నిలబెట్టుకున్నారు. అందువలన భూ అమరకంలో గుణాత్మకమైన మార్పులేదు. నూటికి 60 శాతం భూమి 4 శాతం భూస్వాముల చేతుల్లో వుండిపోయింది. నూటికి 70 మందిగా వున్న పేద రైతుల చేతుల్లో 20 శాతం భూమి మాత్రమే వున్నది. వెట్టి చాకిరి, నిర్భంధం వంటి దోపిడీ రూపాల స్థానంలో శ్రమదోపిడీ ప్రవేశపెట్టబడింది.

ప్రభుత్వ ప్రోత్సాహం :- భూస్వామ్య వర్గాలు తమ భూములను తామే సాగుచేసుకొని ఉత్పత్తి పెంచడానికి ఈ సంస్కరణలు తెచ్చారు. అలా చేయలేని భూస్వాములు భూములనమ్ముకొని వ్యాపార, పారిశ్రామిక రంగాలకు తరలిపోయారు. తత్ఫలితంగా వ్యవసాయరంగంలో కొత్తరకం ధనికవర్గం పుట్టుకొచ్చింది. వీరు :

అదనపు భూమిని సాగులోకి తెచ్చారు.

నీటి వనరుల కల్పన పెరిగింది. (ప్రాజెక్టుల నిర్మాణం)

సబ్సిడీలపై ఎరువులు, విత్తనాలు, తక్కువ వడ్డీకి రుణసౌకర్యం పొందారు.

ఈ అవకాశాలను ఉపయోగించుకున్న ధనిక, భూస్వామ్య వర్గాలు కొంత మేరకు ఉత్పత్తిని పెంచగలిగాయి. 1951-65 మధ్య ఆహార ధాన్యాల ఉత్పత్తి 3 రెట్లు (5 కోట్లు నుండి 15 కోట్ల టన్నులకు) పెరిగింది.

పెట్టుబడి సేకరణకు సాధనంగా వ్యవసాయ రంగం : భారత పెట్టుబడిదారీ వర్గం వ్యవసాయ సంస్కరణల ద్వారా ఏమి ఆశించింది?

తమ పరిశ్రమల్లో పనిచేసే కార్మిక, ఉద్యోగ వర్గాలకు ఆహారధాన్యాల సరఫరా, ఆహారధాన్యాల దిగుమతిని నిరోధించడం, తద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదాచేసి దాన్ని యంత్రాల దిగుమతికి వినియోగించుకోవడం.

తక్కువ ధరకు ఆహారాన్ని అందించడం ద్వారా తక్కువ వేతనాలకు కార్మికుల చేత పని చేయించుకొని ఎక్కువ అదనపు విలువను (లాభాలను) గుంజడం.

తమ పరిశ్రమలకు అవసరమైన ధరకు ముడిసరుకును చౌకగా కొనుగోలు చేయడం, పారిశ్రామిక, వ్యవసాయిక ఉత్పత్తుల ధరల్లో తేడాల వలన వ్యవసాయరంగం నుండి పెట్టుబడి పారిశ్రామికరంగానికి తరలించబడింది.

తమ సరుకులను అమ్మే మార్కెట్‌ను విస్తరింపచేయడం.

ఈ కాలంలో పై లక్ష్యాలను పరిమితంగా సాధించగలిగారు.

వ్యవసాయరంగంలో మార్పులు

(ఎ) కాంట్రాక్టు పద్ధతి : వ్యవసాయంలో కాంట్రాక్టు పద్ధతిని ప్రవేశపెట్టాలని ప్రపంచ బ్యాంకు సూచిస్తున్నది. ఒక ప్రాంతంలో వ్యవసాయాధార పరిశ్రమ (ఉదా : ఆయిల్ ఫామ్ ఫ్రూట్‌జూస్, ఫుడ్ ప్రాసెసింగ్ వగైరా) లను పెట్టి రైతులతో కాంట్రాక్టు కుదుర్చుకుంటారు. విత్తనాలు, టెక్నికల్ సలహాలు ఇస్తారు. నాణ్యత ప్రాతిపదికపై ధర అగ్రిమెంట్ కుదుర్చుకుంటారు. చూడటానికి ఇది బాగానే ఉందనిపిస్తుంది. కానీ రైతుల్ని నిలువునా దోపిడీ చేసే పద్ధతి.

ఉదా : పంజాబ్‌లోని పెప్సి కంపెనీ రైతులతో టమోటాలు వేయించి నాణ్యతలేదని ధర తగ్గించి కొన్నందున రైతులు బాగా నష్టపోయారు.

మనరాష్ట్రంలో పొగాకు కంపెనీ ఐ.టి.సి కూడా ఇదే మాదిరి రైతుల్ని నష్టపరుస్తున్నది.

(బి). కార్పొరేటీకరణ : వ్యవసాయంలో అత్యధిక సంఖ్యలో ఉన్న సన్న, చిన్నకారు రైతులు పెట్టుబడి పెట్టలేరని, కనుక కార్పొరేట్ సంస్థల్ని ఆహ్వానించి వారికి భూములు అప్పగించి ప్రోత్సహిస్తే వ్యవసాయం అభివృద్ధి చెందుతుందనేది పాలకవర్గాల ఆలోచన. ఇప్పటికే దాని కనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు.

ఫలితాలు :

-భూమి కార్పొరేట్ సంస్థల పరమవుతుంది.

-సన్న, చిన్నకారు రైతులు చితికిపోతారు.

-మధ్యతరగతి రైతులు మరింత అప్పులపాలౌతారు.

-ధనిక రైతులు కూడా దీర్ఘకాలంలో నష్టపోతారు.

-అమెరికా తరహాలో ఎస్టేట్ వ్యవసాయం రూపుదిద్దుకొని రైతులు కూలీలుగా మారుతారు.

(సి). భూసంస్కరణలకు స్వస్తి : గతంలో ప్రచారం కోసం భూసంస్కరణల గురించి పాలకులు మాట్లాడేవారు. ఇప్పుడు మాట్లాడటంకూడా మానుకొన్నారు. ప్రపంచ బ్యాంకు కొత్తతరహా భూసంస్కరణలను సూచిస్తున్నది. దీని ప్రకారం పెద్ద భూఖండాలను ఏర్పాటు చేయాలి. చిన్న కమతాల వలన యాంత్రికీకరణ సాధ్యం కావడంలేదు. కనుక ఉత్పాదకత పెరగడం లేదు. అందువల్ల చిన్న రైతులు కార్పొరేట్ సంస్థలకు, తమ భూములు లీజుకిచ్చుకుంటే భూ సాంద్రీకరణ (consolidation)జరిగి ఉత్పత్తి పెరుగుతుంది.

భూసంస్కరణ చట్టాలను సవరిస్తే కొత్తవారికి భూమి రాకపోవడమేగాక పేద రైతుల నుండి భూముల్ని కొనుక్కోడానికి భూస్వాములకు అవకాశం లభిస్తుంది. తద్వారా భూకేంద్రీకరణ పెరుగుతుంది.

పై ఆలోచనలకనుగుణంగానే ఆంధ్రప్రదేశ్ విజన్ 2020లో ప్రతిపాదనలు చేయబడ్డాయి. దీనికి స్వర్ణాంధ్రప్రదేశ్ అని పేరు పెట్టారు.

**ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఓ) :**

గాట్ ఒప్పందం స్థానంలో 1995లో ఈ సంస్థ ఏర్పడింది. ప్రపంచీకరణ లక్ష్యాలను సాధించడమే ఈ సంస్థ ఉద్దేశ్యం. ఈ సంస్థ షరతులను అంగీకరించి చేరడం ద్వారా భారతదేశ ప్రమాణాలు దెబ్బతింటాయని,

సార్వభౌమాధికారమే ప్రమాదంలో పడుతుందని మేధావులు హెచ్చరించినప్పటికీ, ప్రజా ఉద్యమాల ద్వారా ప్రతిఘటన ఎదురైనప్పటికీ భారత ప్రభుత్వం దానిపై సంతకం పెట్టింది. ఇందులో వున్న అంశాలు.

**1. పేటెంట్ చట్టం (మేధోపర హక్కుల వాణిజ్యం)** దీని ప్రకారం విదేశీ కంపెనీలు పేటెంట్ హక్కు కలిగిన ఏ వస్తువునూ మనం తయారు చేయకూడదు. వాళ్ళు తయారు చేసిన పద్ధతిలోనే కాదు. ఏ పద్ధతిలోనూ 20 సంవత్సరాలలోపు తయారు చేయకూడదు. వీటినే ప్రాసెస్ పేటెంట్ మరియు ప్రొడక్ట్ పేటెంట్ అంటారు. వీటి ప్రకారం మనదేశ శాస్త్ర సాంకేతికాభివృద్ధి ఆగిపోతుంది.

విత్తనాలు, మందుల రంగంలో ఎక్కువ నష్టం జరుగుతుంది. పార్లమెంటులో పేటెంట్ (కొత్త) చట్టం ఇంకా ఆమోదం పొందలేదు. రాజ్యసభలో పాలక పార్టీలకు (గతంలో కాంగ్రె, ఇప్పుడు బి.జె.పి) మెజారిటీ లేకపోవడమే కారణం.

**2. పెట్టుబడిపైఆంక్షలుతొలగించాలి** : ఇది బహుళజాతి కంపెనీల పెట్టుబడికి లాభం బీమా తదితర సర్వీసు రంగాలలోకి కూడా విదేశీ పెట్టుబడిని అనుమతించాలి.

**3 వాణిజ్య ఆంక్షలు రద్దు చేయాలి :** ఒక దేశం సరుకులు మరోదేశంలో అమ్ముకోడానికి స్వేచ్ఛ వుండాలి. అడ్డగించరాదు. కావాలంటే పన్నులు వేసుకోవచ్చు. తప్పసరుకును ఆటంక పరచరాదు.

**4. పన్నులు తగ్గించాలి :** అన్ని దేశాల సరుకుల విలువను సమానం చేయడానికి వీలుగా పన్నుల మధ్య తేడాను తగ్గించాలి. దీనివలన వెనుకబడిన దేశాలు నష్టపోతాయి. బడా పెట్టుబడిదారీ దేశాల పోటీకి తట్టుకోలేవు.

**5. వ్యవసాయం :** గతంలో గాట్ ఒప్పందం క్రిందకు వ్యవసాయ రంగం రాదు. ఇప్పుడు వ్యవసాయోత్పత్తుల్ని కూడా దాని పరిధిలో చేర్చారు. వెనుకబడిన దేశాలలో అదనపు విలువ ఎక్కువ వచ్చేది ఈ రంగం నుండే. ఇందులో వాటా కోసం సామ్రాజ్యవాదులు ఈ సవరణ చేశారు.

**6. టెక్స్‌టైల్స్ :** గాట్ ఒప్పందంతో నిమిత్తం లేకుండా మల్టీఫైబర్ అగ్రిమెంటు (ఎం.ఎఫ్.ఎ) ప్రత్యేకంగా వున్నది. దీని ప్రకారం ఇండియా వంటి వెనుకబడిన దేశాల నుండి అమెరికా వంటి దేశాలకు బట్టలు, నూలు వగైరా ఎగుమతి చేస్తే వాళ్ళు ఎక్కువ పనులు వేయవచ్చు. సరుకులు ప్రమాణం, పరిమాణంపై ఆంక్షలు పెట్టవచ్చు. ఈ నిబంధనలు ప్రపంచ వాణిజ్యసంస్థ నియమాలకు విరుద్ధం. అయినా సామ్రాజ్యవాద దేశాల ప్రయోజనాల దృష్ట్యా ఎం.ఎఫ్.ఎ ఒప్పందం కొనసాగుతున్నది.

**7. సూపర్ 301 :** అమెరికా వాణిజ్య చట్టం ప్రకారం తన ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ దేశంపైనైనా వాణిజ్యపరమైన చర్యలు తీసుకోవచ్చు. గాట్ ఒప్పందాన్ని అనుసరించి ఇది రద్దుకాలేదు. వెనుకబడిన దేశాలకు ఈ సూపర్ 301 నిబంధన వ్యతిరేకమైనది.

**ఫలితాలు :** 1. మన ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి యొక్క పెత్తనం పెరుగుతుంది. దీనినే 'ఫైనాన్స్ పెట్టుబడి అంతర్జాతీయకరణ' అంటారు.

2. పెట్టుబడి కేంద్రీకరణ, సాంద్రీకరణ పెరుగుతాయి. తద్వారా చిన్న పరిశ్రమలు, చేతివృత్తులు దెబ్బతింటాయి. నిరుద్యోగం పెరుగుతుంది.

3. మన వ్యవసాయరంగం బహుళజాతి కంపెనీల చేతుల్లో బందీ అవుతుంది. అందుకే వ్యవసాయ రంగానికి 'స్వేచ్ఛ' కావాలనే నినాదాన్ని వారు ఇస్తున్నారు.

4. పేదరికం పెరుగుతుంది. ఆకలిచావులు సంభవిస్తాయి.

5. దేశం అప్పుల ఊబిలో ఇరుక్కుపోతుంది. మన ప్రజలు కష్టపడి సృష్టించే సంపదలో అధికభాగం రుణాల చెల్లింపులకే సరిపోతుంది.

**ప్రత్యామ్నాయ విధానాలు :-** సి.పి.ఐ(ఎం) తన 14-15 అఖిలభారత మహాసభల రాజకీయ తీర్మానాల ద్వారా వెల్లడించిన అంశాలను ఇక్కడ పేర్కొంటున్నాను.

1. భూసంస్కరణలను పటిష్టంగా అమలు జరపాలి. గతంలో ఎన్ని చట్టాలు తెచ్చినా వాటికి తూట్లు పొడిచి భూస్వాములను కాపాడుతూనే వస్తున్నారు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి నివేదిక కూడా పటిష్టమైన భూసంస్కరణలకు సిఫార్సు చేసింది. దీని వలన ప్రజల కొనుగోలు శక్తి పెరిగి దేశీయ మార్కెట్ విస్తరిస్తుంది.

2. ప్రజలకు అవసరం లేని దిగుమతులను తగ్గించాలి. ఉదా: విలాస వస్తువులు.

3. ప్రణాళికేతర వ్యయం తగ్గించాలి. దుబారాను అదుపులో పెట్టాలి. గత ఐదేండ్లలో రు. 50 వేల కోట్ల డబ్బు అవినీతిపాలైంది. ఉన్నతస్థాయిలో వున్న నాయకులు వీటిని కాజేశారు. మంత్రులు, అధికారులు పర్యటనల పేరుతో చేసే ఖర్చును తగ్గించాలి.

4. నల్లధనాన్ని వెలికితీయాలి. దేశంలో సుమారు లక్ష కోట్లరూపాయల నల్లధనం వుంటుందని అంచనా. దీన్నంతా బయటకు తీస్తే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు పనికొస్తుంది.

5. ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేయాలి. వీటి నిర్వహణలోవున్న లొసుగులను, అవినీతిని తొలగించాలి. కార్మికులకు యాజమాన్యంలో భాగస్వామ్యం కల్పించాలి. తద్వారా అధిక లాభాలు వస్తాయి. ఆర్థిక వ్యవస్థలో ఇదే కీలకపాత్రగా ఉంటుంది.

6. ప్రత్యక్ష పన్నుల వాటా పెంచాలి. పరోక్ష పన్నులు తగ్గించాలి. పన్నుల ఎగవేత అరికట్టాలి.

ఉదా : మన దేశంలో వున్న బడా కంపెనీలు 40 వేల కోట్ల రూపాయలు బకాయిలున్నాయి. వీటిని కఠినంగా వసూలు చేస్తే ప్రజలకు మరెన్నో సౌకర్యాలు కల్పించవచ్చు. అదనపు పన్నులు వేయాల్సిన అవసరం ఉండదు.

7. నిత్యజీవితావసర సరుకుల (14)ను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు అందించాలి.

8. బహుళజాతి కంపెనీల ప్రవేశాన్ని నిరోధించి ప్రవాస భారతీయుల (ఎన్.ఆర్.ఐ) పెట్టుబడులను ప్రోత్సహించి వినియోగించుకోవాలి.

9. ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలు పెట్టుకొని రక్షణ ఖర్చు తగ్గించుకోవాలి.

ఉదా : 1997లో యునైటెడ్ ఫ్రంట్ పాలనా కాలంలో చైనా అధ్యక్షుని పర్యటన సందర్భంగా కుదిరిన ఒప్పందం ప్రకారం సరిహద్దు నుండి ఇరువురం కొంత సైన్యాన్ని తగ్గించుకున్నాము. దాని వలన మనకు రు. 3000 కోట్ల ఖర్చు తగ్గింది.

10. దేశాభివృద్ధికి తోడ్పడే విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలి. శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు నిధులు వెచ్చించి ప్రోత్సహించాలి. మేధో వలసను అరికట్టాలి.

11. గ్రామీణ ఉపాధి పథకాలకు నిధులు హెచ్చించి అవి దుర్వినియోగం కాకుండా ప్రజల భాగస్వామ్యంతో అమలు జరపాలి.

12. అధికార వికేంద్రీకరణ : రాష్ట్రాలకు, పంచాయితీలకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలి. అవినీతిని అరికట్టేందుకు ఇది తోడ్పడుతుంది.

*



వికాస్ వారి ఉత్పాదనలు వాడండి...
జింక్ లోపాన్ని నివారించండి.
(పిచికారి చేయుటకు)
ఎకరాకు 150గ్రా. మాత్రమే
(వికాస్ శక్తి జింక్ 33% మోనోహైడ్రేట్)
(పిచికారి చేయుటకు)
ఎకరాకు 500గ్రా.
(వికాస్ ప్యాడి స్పెషల్)
ఎకరాకు 10 కేజీలు
వికాస్ జింక్
VIKAS ZINC
SOIL APPLICATION
VIKAS AGRO CHEMICAL INDUSTRIES
(వికాస్ జింక్ సాయిల్ అప్లికేషన్)
వికాస్ వినియోగం
రైతులకు ధనయోగం
VIKAS-Z
(వికాస్ –Z (ZNE.D.T. A12)
వికాస్ ఆగ్రో కెమికల్ ఇండస్ట్రీస్
0863-353789
-357654
522 212 ఎ.పి.
MFG MICRO NUTRIENT FERTILIZERS
©: 08644 54316 (Fac) 0863 221066 (R) 0863 211168 (Fax)


26

# తెలుగు ప్రజల చారిత్రక పోరాటాలు, ఉద్యమాలు

వాసిరెడ్డి

సమాజ పరిణామం ఒక నిరంతర ప్రక్రియ. ప్రజల చైతన్యమే దానికి చోదకశక్తి. సమాజం ప్రగతి పథంలో పయనించటానికి దోహదపడాలని, ఆ దిశలో పరిణామ క్రమాన్ని వేగిరపరచాలని పురోగామి శక్తులు కృషి చేస్తుంటాయి. అదే సందర్భంలో యధాతధస్థితి కొనసాగేలా చూడటానికి, సమాజాన్ని వెనకకు నడిపించటానికీ తిరోగామి శక్తులు తమ వంతు ప్రయత్నం చేస్తూనే వుంటాయి. అప్పుడప్పుడూ తమదే పైచేయి అనిపించుకుంటూనూ వుంటాయి. సమాజ పురోగమనానికి తాత్కాలికంగా అవరోధాలు ఏర్పడుతూనూ వుంటాయి. అయినా పురోగామి శక్తులదే దీర్ఘ కాలంలో విజయం.

ఇరవయ్యో శతాబ్దంలో ఆంధ్రప్రదేశ్‌లో సాగిన ప్రజా ఉద్యమాలన్నింటిలోకీ తలమానికమైనది 1946-51 సంవత్సరాల మధ్య తెలంగాణా ప్రాంతంలో సాగిన రైతాంగ పోరాటం. అత్యంత దారుణమైన ఫ్యూడల్ దోపిడీకి నిలయమైన నిజాం నవాబు పాలనలో హైదరాబాదు సంస్థానంలోని సామాన్య ప్రజలు సాగించిన పోరాటం అది. మొత్తం భారతదేశంలోనే భూ సమస్యను ఎజెండా మీదికి తెచ్చిన ఖ్యాతి ఆపోరాటానిదే. 1946 జూలై 4న నల్గొండ జిల్లా కడవెండి గ్రామంలో దొడ్డి కొమరయ్య వీరమరణంతో తెలంగాణా సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగింది.

జమీందార్లకు, దేశముఖులకు వ్యతిరేకంగా, సాగుదార్లను తమ భూముల నుంచి బేదఖలు చేయటానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన 1944 నుంచి సాగించబడిన సమరశీల పోరాటాలే అచ్చటి ప్రజల చైతన్యాన్ని ఆ స్థాయికి పెంపొందించాయి. మూడు వేల గ్రామాలను ఫ్యూడల్ దోపిడీ నుంచి, వెట్టి చాకిరి నుంచి విముక్తి గావించారు. భూపంపిణీ జరిపారు. చరిత్రాత్మకమైన ఈ పోరాటం జరిగింది తెలుగుగడ్డ మీదనే అయినప్పటికీ, యావద్భారతదేశంలోనే అగ్రగణ్యమైనదది. తెలుగుగడ్డ తెలుగువాని ఘనతను ప్రపంచమంతటికీ చాటిన పోరాటం అది. దేశం మొత్తం మీద పాలక వర్గాలు ఆ పోరాటాన్ని చూసి బెంబేలెత్తి పోయారు. కమ్యూనిస్టు ప్రభంజనాన్ని నిలవరించడం, అణచివేయటం నైజాం నవాబు వల్లయ్యే పని కాదన్న నిర్ణయానికొచ్చిన మీదటనే కేంద్రప్రభుత్వం తన సైనిక బలగాలను పంపించిన విషయం చారిత్రక సత్యం. స్వంత భూమి కోసం తహతహలాడుతున్న పేదలు పోరాటపథంలో పయనించటాన్ని నివారించటం కోసమే వినోబాభావే భూదానోద్యమం ఆవిర్భవించింది. ఇంతటి మహత్తర విజయాలను సాధించిన తెలంగాణా రైతాంగ పోరాటంలో దాదాపునాలుగు వేల మంది రక్త తర్పణ గావించారు. తెలంగాణా పోరాటానికి అండగా, కోస్తా జిల్లాల్లోనూ ప్రజలు పోరాటాలు సాగించారు.

ఆంధ్రప్రదేశ్ పేరుతో, తెలుగు మాట్లాడే వారంతా ఒకే రాష్ట్రంగా ఈనాడు మనం వున్నామంటే, దానికి వెనుక ఈ పోరాటం వున్నదనే విషయాన్ని మరువరాదు. ఫ్యూడల్ పాలన క్రింద గల నైజాం సంస్థానాన్ని విభజించి, అందులో గల తెలుగు, కన్నడ, మరాఠీ ప్రాంతాలతో సహా ఆయా భాషా రాష్ట్రాలు ఏర్పడాలనేది కూడా తెలంగాణా పోరాట లక్ష్యాలలో ఒకటి. విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే పిలుపునిస్తూ, కామ్రేడ్ సుందరయ్య 1946లోనే చిరుపొత్తాన్ని ప్రచురించారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణానికి కూడా తెలంగాణా పోరాటం దోహదకరమయింది.

ఆనాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో భాగంగా వున్న తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడగొట్టి ప్రత్యేకంగా అంధ్రరాష్ట్రంగా ఏర్పాటు చేయటం జరగాలన్న కోర్కె కూడా స్వాతంత్ర్య పోరాటానికి ముందు నుంచి వున్నదే. ఆ రోజుల్లోనే కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణంలో కూడా అందుకు అనుగుణంగానే ఆంధ్రరాష్ట్రం కాంగ్రెస్ కమిటీ పేరుతో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతానికి ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది కూడా. అందులో కోస్తా ప్రాంతంలోని వారికి, రాయలసీమ ప్రాంతానికి చెందిన వారికి మధ్య గల అపోహలను, అనుమానాలనూ తొలగించటానికి ప్రయత్నాలు కూడా స్వాతంత్ర్యం రాక ముందే ప్రారంభమయ్యాయి. అందుకోసమే రెండు ప్రాంతాలకూ చెందిన కాంగ్రెస్ నాయకులు ఒక ఒప్పందం కూడా చేసుకున్నారు. రాష్ట్ర రాజధాని, హైకోర్టు ఒకే చోటుగాక, చెరొక ప్రాంతంలో ఏర్పాటు చేయబడాలని, ముఖ్యమంత్రి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు చెరొక ప్రాంతానికి చెందిన వారైవుండాలనీ ఒప్పందం చేసుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర కాంక్షను వ్యక్తం చేయటమనేది నిజానికి 1914లో బాపట్లలో జరిగిన ప్రథమ ఆంధ్రమహాసభతోనే మొదలయింది. తెలంగాణా ప్రాంతంలోనూ అదే విధంగా 1930లో జోగిపేటలో జరిగిన ప్రథమ ఆంధ్రమహాసభ ఆంధ్రుల సంస్కృతీ సంరక్షణకై కృషి సాగించటానికి నాందివాచకం పలికింది.

అంతకు ముందంతా ఆందోళనా కార్యక్రమాలు సాగినప్పటికీ కేంద్రంనుంచి సానుకూల స్పందన రాని మీదటే రాష్ట్రసిద్ధి కై 1952 అక్టోబరు 19న పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. 45 రోజుల పాటు దీక్ష కొనసాగించి డిసెంబరు 15న కన్నుమూశారు. ఆయన మద్రాసులో నిరాహార దీక్షకు కూర్చున్న తర్వాత కొన్ని రోజుల తర్వాత గాని ఆంధ్రప్రాంత ప్రజలలో సంచలనం కలగలేదు. అంతకు ముందు ఇదే సమస్యపై స్వామీ సీతారాం నాయకత్వాన గుంటూరులో నిరాహారదీక్షలు సాగినప్పుడు ప్రజానీకంలో, ముఖ్యంగా విద్యార్థులలో మంచి కదలిక వచ్చింది. ఉద్యమం వూపు అందుకొనే సరికి స్వామీజీ తన నిరాహార దీక్షను పై నాయకుల ఆదేశానుసారం 35వ రోజున విరమించారు. ఆ జ్ఞాపకాలు కూడా పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష పట్ల ప్రజలలో స్పందన వెంటనే రాకపోవటానికి కారణం అయిందన్న భావం అప్పట్లో వ్యక్తమవుతోంది. ఏమయినా కొంత ఆలస్యంగానే అయినా వూపునందుకొని వివిధ ప్రాంతాలలో రిలే నిరాహార దీక్షలు, ప్రదర్శనలు, విద్యార్థుల సమ్మెలు, సంతకాల సేకరణ వంటి కార్యక్రమాలు చేపట్టబడినా కేంద్రంలో చలనం రాలేదు. వివాదాస్పదంకాని ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ కోరుతూ వచ్చింది. కాని ప్రకాశంపంతులు తదితర నాయకులు మద్రాసుతో కూడిన ఆంధ్రరాష్ట్రం కావాలని కోరుతూ వచ్చారు. పొట్టి శ్రీరాములు కూడా మద్రాసుతో కూడిన ఆంధ్రరాష్ట్రం కావాలనే కోరారు. తుదకు ఆయన

→

అశువులర్పించిన తర్వాత ఆంధ్రప్రాంతం అంతా స్తంభించిపోయింది. వివాదాస్పదం కాని 11 జిల్లాలు, మూడు తాలూకాలతో ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయటానికి కేంద్రం అంగీకరించింది. కర్నూలు తాత్కాలిక రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. మరో వైపున తెలంగాణా ప్రాంతంలోనూ అప్పటికే ఆందోళన సాగింది. విశాలాంధ్ర నిర్మాణం కావాలని మున్ముందుగా కోరింది. ప్రజలను అందుకు సన్నద్ధం చేసిందీ కమ్యూనిస్టుపార్టీ. అయితే ఆ తర్వాత కాంగ్రెస్‌వాదులలోనూ కొందరు అందుకు సుముఖత వ్యక్తం చేశారు. మరి కొందరేమో తెలంగాణా ప్రాంతం వేరే రాష్ట్రంగా వుండాలన్న కోర్కెను వ్యక్తం చేశారు. మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడగొట్టి ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరే సందర్భంలోనూ రాయలసీమ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొందరు, తమ ప్రాంతాన్ని మద్రాసు రాష్ట్రంలో కొనసాగించాలని కోరటం కూడా జరిగింది.

ఈ దశలన్నీ గడచి 1956 నవంబరు మొదటి తేదీన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత కూడా పాలక వర్గ పార్టీలు అడపాదడపా తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, తమ పార్టీలో అంతర్గత ముఠా కుమ్ములాటలలో పై చేయి సాధించే ప్రయత్నాలలో భాగంగానూ రాష్ట్ర సమైక్యతకు చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేశారు. 1969లో ప్రత్యేక తెలంగాణా ఆందోళన, 1972లో జై ఆంధ్ర పేరుతో ఆంధ్ర ప్రాంతం నుంచీ వేర్పాటు వుద్యమాలు తలెత్తాయి. ఈ రెండు సందర్భాలలోనూ కూడా వేర్పాటు వుద్యమాలను వ్యతిరేకించింది. వామపక్షాలు. రాష్ట్ర సమైక్యతను కాపాడాలని కోరడమే గాక, అందుకోసం జన సమీకరణ జరిపి సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే మొత్తం తెలుగు ప్రజల ప్రయోజనాలు ఇమిడి వున్నాయని గుర్తింప చేయటానికి కృషి చేశారు. ప్రత్యేక తెలంగాణాకై ఆందోళన జరగుతుండగా 1970లో హైదరాబాద్‌లో భారీ స్థాయిలో రైతు కూలీ ప్రదర్శన నిర్వహించి కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టుల) వేరు తెలంగాణా కాదు. సమైక్యాంధ్రా అని నినదించారు. అదే విధంగా జై ఆంధ్ర నినాదంతో ప్రత్యేక ఆంధ్ర ఆందోళన సాగుతుండగా 1972లో అదే విధంగా బ్రహ్మాండమైన కూలి - రైతు యాత్రను నిర్వహించడం జరిగింది.

రాష్ట్ర సమైక్యతను కాపాడటం కొసమేగాక, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి-సాధనకూ పలు మార్లు ప్రజా వుద్యమాలను నిర్వహించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు ఆంధ్ర రాష్ట్రంలోనూ, హైదరాబాద్ రాష్ట్రంలో భాగంగా వున్న తెలుగు భాషా ప్రాంతంలోనూ కూడా అలాంటి ఉద్యమాలు నిర్వహించటం జరిగింది.

ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయటానికి విశాఖ పట్నం అనువైన స్థలంగా నిపుణులు సూచించినప్పటికీ, దాన్ని పాటించకుండా అసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఆ పరిశ్రమ దక్కకుండా చేసే ప్రయత్నం కేంద్రంలో అధికారంలో వున్నవారు చేశారు. దానితో ఆంధ్ర ప్రజలు ఆగ్రహించారు. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' అనే నినాదం మార్మోగింది. 1966 చివరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన సాగింది. పలు కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర పారిశ్రామికీకరణకు దోహదపడటంతోపాటు ఉపాధి అవకాశాలు పెంపొందించే ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై విద్యార్థులు, యువజనులు నడుం బిగించారు. ఆందోళనను వుధృతం చేశారు. ఈ వుద్యమం సందర్భంగా జరిగిన పోలీసు కాల్పులలో 24 మంది మృతి

చెందారు. ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు 67 మంది తమ శాసనసభా సభ్యత్వాలకు రాజీనామా చేశారు కూడా. విజయవాడ నగరంలో ప్రతిష్టించబడి యున్న నీలం సంజీవరెడ్డి కాంశ్య విగ్రహాన్ని కూల్చివేసి, కాలవలో పడవేయడం కూడా ఈ సందర్భంలో జరిగింది. రాష్ట్ర ప్రయోజనాల పట్ల ప్రజల చైతన్యానికి ప్రతీకగా విశాఖ ఉక్కు వుద్యమం గణతికెక్కింది.

నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అవసరాలను విస్మరించి, కృష్ణా నదీ జలాలను తమిళనాడు తరలించటానికి వుద్దేశించిన కృష్ణా - పెన్నా ప్రాజెక్టును చేపట్టాలని ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయగా ఆంధ్ర ప్రాంత ప్రజలు 1952కు ముందే పెద్ద ఎత్తున వుద్యమాలు నిర్వహించారు. కృష్ణానదీ జలాల వినియోగం విషయంలో ఆంధ్ర ప్రాంతంలోనే ప్రాంతీయ విభేదాలు తలెత్తకుండా జాగ్రత్త పడుతూ ఆందోళనలు చేపట్టారు. సిద్ధేశ్వరం, నందికొండ, పులిచింతల ప్రాజెక్టులు మూడింటినీ కోరుతూ సమైక్యంగా వుద్యమాలు నడిచాయి. పాలకులు తలపెట్టిన కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టును ప్రక్కన పెట్టవలసి వచ్చింది. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండింటికీ పర్యవసానంగా సాధించుకున్న విజయమే. నదీ జలాల సద్వినియోగానికై చేపట్టవలసిన ప్రాజెక్టులు ఇంకా అనేకం. ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్న దశలోనే వున్నాయి. ప్రజా వుద్యమాల ద్వారానే వాటికి మోక్షం కలుగుతుందని గత అనుభవాలు చూపుతున్నాయి.

రాష్ట్ర రాజకీయ వాతావరణంలో గుణాత్మకమైన మార్పు సాధించడంలో 1980లో సాగిన అఖిలపక్ష వుద్యమం కీలకమైన పాత్ర వహించి 1977 నుంచి రాష్ట్రంలోని విస్తృత వుద్యమం కీలకమైన పాత్ర వహించింది. 1977 నుంచి రాష్ట్రంలోని విస్తృత ప్రాంతాలలో తుపాను, వరదలు, అనావృష్టి కారణంగా వుత్పన్నమైన పరిస్థితులు, గిట్టుబాటు ధరలు లభించక రైతులు పడుతున్న అవస్థలు, రైతాంగం కనీస వేతనాలు వృద్ధాప్య పించన్లు తదితర అంశాలతో 1980లో రాష్ట్రంలో అఖిలపక్షం వుద్యమాన్ని నిర్మించడంలో కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కీలక భూమిక నిర్వహించింది. ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యాన విజయవాడలో మూడుల లక్షల మందితో పెద్ద బహిరంగ సభ జరిగింది. అంతకుముందు వివిధ జిల్లాలలో అదే విధమైన సభలు జరిగాయి. సెప్టెంబరు 24వ తేదీన అవే సమస్యలపై రాష్ట్ర బంద్‌కు పిలుపివ్వగా ప్రజలు స్పందించారు. బంద్‌ను జయప్రదం చేశారు. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రాలేదన్న వాతావరణం ఏర్పడింది. 1983లో రాష్ట్రంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడటానికి అనుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడటానికి ఈ అఖిలపక్ష వుద్యమం దోహదపడింది. 1992-1994 మధ్య మహిళలు సాగించిన సారా వ్యతిరరేక ఉద్యమం దేశాన్నే ఆకర్షించింది.

ప్రజాస్వామ్య పరిరక్షణకై ఆంధ్రప్రదేశ్ ప్రజలు 1984లో సాగించిన వుద్యమం ఘన విజయం సాధించింది. కేంద్రంలో అధికారంలో వున్న ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. 1983 ఎన్నికలలో ఘన విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అధికారాన్ని చేపట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎన్.టి. రామారావును, శాసనసభ్యులలో అత్యధిక సంఖ్యాకులు మద్దతు కొనసాగుతున్నప్పటికీ, అక్రమంగా బర్తరఫ్ చేసి నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా ప్రతిష్టించిన గవర్నర్ రామ్‌లాల్ అప్రజాస్వామిక చర్యను నిరసిస్తూ రాష్ట్ర ప్రజలు వువ్వెత్తున వుద్యమించారు. ఆయన స్వంత పార్టీ వారిలో సైతం →

కొందరు తటపటాయించుతున్న దశలోనే అన్ని పార్టీలకంటే మున్ముందుగా కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రజా స్వామ్య పరిరక్షణకై వుద్యమించాలని పిలుపు నిచ్చింది. దేశ వ్యాప్త ఆందోళనకు, భారత్ బంద్‌కు సయితం పిలుపునివ్వటానికి చొరవ తీసుకున్నది. కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలు ఆ వుద్యమంలో ముందు నిలిచాయి. నెల రోజులపాటు ఆంధ్రప్రదేశ్ అంతటా నిరసన వెల్లువెత్తింది. ప్రజా వెల్లువ ధాటికి కేంద్ర పాలకులు తల వంచవలసివచ్చింది. ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న తర్వాత శాసనసభలో మెజారిటీ సంపాదించుకోవటం సునాయాసంగా జరిగే పనిగా భాస్కరరావు భావించారు, పదవులు, డబ్బు ఎరగా చూపి ఎమ్మెల్యేలను కూడ గట్టుకోగలననుకున్నారు. అయితే, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నిరసన వెల్లువను చూచిన మీదట అందుకు ఎవరూ సాహసించని వాతావరణం ఏర్పడింది. గవర్నర్‌చే బర్తరఫ్ చేయబడిన ముఖ్యమంత్రిని తిరిగి అధికారంలో ప్రతిష్ఠంపజేయడం అనేది భారతేదశంలో పార్లమెంటరీ ప్రజా స్వామ్య చరిత్రలో అపూర్వమైన ఘటన. ప్రజా వుద్యమం ద్వారా సాధించబడిన ఘనవిజయం.

రాష్ట్రంలో రాజకీయమైన వుద్యమాలూ, అదే విధంగా వివిధ వర్గాల సమస్యలపైన వుద్యమాలూ విస్తృతంగా సాగాయి. సి.పి.ఐ.(ఎం), సి.పి.ఐ. సంయుక్తంగా రాష్ట్ర ప్రజల ముందుంచిన ప్రత్యామ్నాయ కార్యక్రమానికి మద్దతుగా 1994 ఏప్రిల్‌లో విజయవాడలో నిర్వహించబడిన ర్యాలీకి రాష్ట్ర ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభించింది.

1996-97 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టిన వుద్యమాలలో పెద్ద సంఖ్యలో రైతులు, వ్యవసాయ కార్మికులు కదిలారు. 1996లో నాలుగు వేల గ్రామాలలోనూ, 1997లో 6362 గ్రామాల లోనూ కూలి పోరాటాలు, కూలి సమస్యపై ఆందోళన కార్యక్రమాలూ జరిగాయి. 97 మార్చిలో నిర్వహించబడిన రైతు రక్షణ యాత్ర సందర్భంగా 4420 గ్రామాలలో రైతు సమస్యలపై ప్రచారం జరిగాయి. 1989, 90లో అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు రాష్ట్ర వ్యాప్తంగా జరిగాయి. 1989 ఆగస్టులో భారత్ బచావో వుద్యమానికి రాష్ట్రంలో మంచి స్పందన లభించింది. బోఫోర్సు కుంభకోణంపై 89 ఆగస్టు 30న భారత్ బంద్‌లో ఆంధ్రప్రదేశ్‌లోనూ విజయవంతం అయింది. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా 91 ఆగస్టు 21న పికెటింగ్ కార్యక్రమం, ఎరువుల ధరల హెచ్చింపును నిరసిస్తూ ఆగస్టు 30న రాస్తారోకో రాష్ట్రమంతటా జరిగాయి.

ఆహార కొరత, సరఫరాలతోపాటు, ఎరువుల కొరత సమస్యలపై 1972, 73, 74 సంత్సరాలలో పలు కేంద్రాలలో ప్రదర్శనలు, నమ్మెలు, హర్తాళ్లు, సత్యాగ్రహాలు నిర్వహించబడినాయి. వ్యవసాయ కార్మిక సమస్యలపైనా, మిగులు భూములు పంపిణీని కోరుతూనూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలూ నిరంతరం సాగతూనే వున్నాయి. తునికాకు రేటు విషయంలో ఆందోళన ఏటేటా జరుగుతూనే వున్నాయి.

భూమి శిస్తు పెంచటాన్ని నిరసించుతూను, 1964 ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ప్రారంభమైన సత్యాగ్రహ కార్యక్రమం రెండు నెలలు పాటు సాగింది. కమ్యూనిస్టు పార్టీ, వివిధ ప్రజా సంఘాలు అందులో చురుకుగా పాల్గొన్నాయి. ఆ వుద్యమం మొత్తం రాష్ట్రాన్ని కదలించి వేసింది. అందులో 20 వేల మంది అరెస్టు చేయబడ్డారు. 15 వందల మంది కారాగార వాసం చేశారు. రైతు, వ్యవసాయ కార్మిక సమస్యలపైనే 1930 జూలై 30న హైదరాబాద్‌లో 20 వేల మందితో ప్రదర్శన జరిగింది.

1953లో ఆంధ్ర ప్రాంతంలో బంజరు భూములకై పోరాటాలనేకం జరిగాయి. గుంటూరు జిల్లాలో రొంపేరు బంజరు సత్యాగ్రహం, నెల్లూరు జిల్లాలో చెరువు లోతట్టు భూములు సాగుదార్లకు పట్టాల కోసం, అనంతపురం జిల్లాలో శివాయి జమా భూముల కోసం పోరాటం వుధృతంగా సాగాయి. 1954 మార్చి 20న కర్నూలుకు రైతు యాత్ర జయప్రదంగా నిర్వహించబడింది.

ఇటీవలి సంవత్సరాలలో రాష్ట్రంలో కుల వివక్షా వ్యతిరేక వుద్యమం, వివిధ సామాజిక వర్గాల, వృత్తిదారుల సమస్యలపై ఆందోళనలు రాష్ట్రమంతటా సాగుతున్నాయి. ఆర్థిక కోర్కెల విషయంలో సాగించే ఆందోళనల్లో, సామాజిక సమస్యలనూ జోడించి నిర్వహించడం జరుగుతోంది.

1947కు పూర్వం స్వాతంత్ర్య పోరాటం వివిధ దశలలోనూ ఆంధ్రప్రజలు తమ వంతు పాత్ర నిర్వహించారు.

1905లో బెంగాల్ విభజనకు వ్యతిరేక్మంగా వందేమాతరం వుద్యమం ప్రారంభం అయిన సమయంలోనే, "స్వరాజ్యం నా జన్మ హక్కు' ' అని బాలగంగాధర్ తిలక్ పిలుపునిచ్చారు. స్వరాజ్య వుద్యమ ప్రచారం నిమిత్తం 1907లో బిపిన్ చంద్రపాల్ పర్యటనకు ఆంధ్రలో అపూర్వ స్పందన లభించింది.

1916లో తిలక్ మహారాష్ట్రలోనే, అనిబిసెంట్ మద్రాసులోను ప్రారంభించిన హోంరూల్ వుద్యమం, ఆంధ్రలో గట్టిగా సాగింది.

1920-21లో దేశ వ్యాప్తంగా సాగిన శాసనోల్లంఘనోద్యమంలో భాగంగా ఆంధ్రాలో 108 మంది న్యాయవాదులు తమ వృత్తిని వదిలేశారు. 1921లో చీరాల - పేరాల ప్రజలు మనిసిపల్ పన్నులు చెల్లించటానికి నిరాకరించి, ప్రజలంతా వూరు విడిచి వెళ్ళి వూరి బయట గుడిసెలు వేసుకుని నివసించి నిరసన ప్రకటించారు. అదే సంవత్సరం పెదనందిపాడు, రైతులు పన్నుల నిరాకరణోద్యమం ప్రారంభించగా, అది కేంద్రాలకు విస్తరించించింది. పల్నాడులో రైతు తమ పశవులను అడవిలో మేపుకున్నందుకు గాను విధించబడే పుల్లరి (పన్ను) చెల్లించ నిరాకరించారు. 1922 ఫిబ్రవరిలో అచ్చట 50 మేకలను, 150 గేదెలను పట్టుకెళ్లి బందెల దొడ్డిలో పెట్టబోతుండగా ప్రజలు ఎదిరించారు. ఆ సందర్భంలో జరిగిన పోలీసు కాల్పులలో కన్నెగంటి హనుమంతుతో సహా ముగ్గురు మృతి చెందారు. 1922-24 సంవత్సరాలలో అల్లూరి సీతా రామరాజు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులను సమీకరించి పరాయిపాలకులకు వ్యతిరేకంగా పోరాటం నడిపారు.

1928-31 మధ్య కాలంలో రీ సెటిల్ మెంట్ పేరుతో భూమిపై పన్నులు పెంచే ప్రయతానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన సాగింది.

1929 ఆగస్టు 14న ఏలూరులో, 1931 సెప్టెంబరులో వెంకటగిరిలో రాష్ట్ర స్థాయిలో జమీన్ రైతు సదస్సులు జరిగాయి. ఆ తర్వాత చల్లపల్లి, మునగాల, మందసాలలో జమీందారీ వ్యతిరేక పోరాటాలు, 1938-39లో కాళీపట్నం రైతు పోరాటం చరిత్ర ప్రసిద్ధిగాంచి 1935లో రాష్ట్రంలో పలు ప్రదేశాలలో కూలి రక్షణ సమితులు ఏర్పడి పనిచేయనారంభించాయి.

## ముగింపు

దోపిడీ వ్యవస్థ ఉన్నంతకాలం ప్రజా పోరాటాలు ఉంటాయి. ఆకలితో అలమటించేవారు, చేయటానికి పనిదొరికనివారు, రోగమొస్తే వైద్యానికి నోచుకోనివారు, అక్షరంముక్క రానివారు వుంటారు. దారిద్ర్యం, నిరుద్యోగం, అవిద్య, అనారోగ్యం వెన్నాడుతూనే వుంటాయి. పీడితులు, తాడితులు చైతన్యవంతులై పోరాడితేనే దోపిడీవ్యవస్థకు భరతవాక్యం పలకవచ్చు. ప్రజల చైతన్యం ఆ స్థాయికి ఎదిగేలోగా వివిద వర్గాల ప్రజలు తమ జీవన పరిస్థితులను మెరుగుపరచుకోవటానికి ఉద్యమించుతూనే వుంటారు. ఆ ఉద్యమాలు సాగే క్రమంలోనే వారి చైతన్యస్థాయి పెంపొందుతుంది.

ఇరవయ్యో శతాబ్దంలో దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ తరతమ స్థాయిల్లో ప్రజా ఉద్యమాలు నడిచాయి. ఆటుపోట్లకు గురైనాయి. ఒక్కో దశాబ్దం గడిచేకొద్దీ ప్రజల చైతన్యస్థాయి పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోనూ అదే పరిస్థితి. భవిష్యత్తులో ఈ ఉద్యమాలు మరింత ముమ్మరమై ఉవ్వెత్తున సాగి, ప్రజల చైతన్యం తారాస్థాయికి చేరి, దోపిడీ వ్యవస్థను కూలదోసి, సమసమాజాన్ని స్థాపించుకోవటం ఇరవయొక్కటో శతాబ్దంలో సాధ్యంకాగలదని ఆకాంక్షించుదాం. గతకాలపు అనుభవాలను, ఘటనాక్రమాన్నీ పరిశీలించినప్పుడు ఈ విదమైన ఆశాభావానికి ప్రాతిపదిక కనిపించుతుంది.

*

నూతన సహస్రాబ్దిలోకి
అడుగిడుతున్న రైతు సోదరులకు
మా హార్దిక శుభాకాంక్షలు

ఇట్లు

# ఫర్టిలైజర్స్ & ఫెస్టిసైడ్స్ అసోసియేషన్

సత్తెనపల్లి, గుంటూరుజిల్లా.



గూటెన్‌బర్గ్ కనిపెట్టిన తొలిముద్రణ యంత్రం

# ప్రింటింగ్ ప్రెస్ నుండి ఇంటర్‌నెట్ వరకు

# సమాచారసాంకేతికరంగంలో విప్లవాత్మక మార్పులు



ఇంటర్‌నెట్

**నూతన డిజిటల్ కమ్యూనికేషన్స్ మీడియా అయిన ఇంటర్‌నెట్‌ను ఉపయోగించుకొని ప్రపంచంపై తమ ఆధిపత్యాన్ని మరింత పెంచుకోడానికి బహుళజాతి కార్పొరేట్ సంస్థలు ఒకవైపు ప్రయత్నిస్తుండగా కార్పొరేట్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రచారానికి అభ్యుదయగామిక శక్తులు కూడా ఇంటర్‌నెట్‌ను ఉపయోగించుకోజూస్తున్నాయి. వచ్చే సహస్రాబ్దిలో ఈ రంగంలో వచ్చే సాంకేతిక మార్పులు ఈ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయనున్నాయి**

ఎస్.వెంకట్రావు

ప్రపంచీకరణ క్రమంలో మన ప్రపంచం కొట్టుమిట్టాడుతోంది. ఆర్థిక ప్రపంచీకరణతోబాటు మీడియా ప్రపంచీకరణ కూడా శరవేగంతో సాగిపోతోంది. మీడియా ప్రపంచీకరణ సాంస్కృతిక ప్రపంచీకరణకు దారితీస్తోంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో ముఖ్యంగా 20వ శతాబ్దంలో టెలికమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్, రంగాలలో వచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రపంచాన్ని చిన్న గ్రామంగా – 'గ్లోబల్ విలేజ్‌గా' మార్చేస్తున్న ప్రస్తుత తరుణంలో ఎక్కడ చూసినా మీడియా ప్రపంచీకరణ అన్నమాట మారుమోగిపోతోంది. భారతదేశానికి సంబంధించినంతవరకు మీడియా ప్రపంచీకరణ ఇటీవలి పరిణామమే అయినా ప్రస్తుతం ఉరకలుపరుగులతో సాగుతోంది. దేశంలో శరవేగంగా విస్తరిస్తున్న టి.వి. ప్రసారాలు చాలావరకు విదేశీ మీడియా ప్రభావంలోకి ఈసరికే వెళ్ళాయి. సినిమా రంగాన్ని హాలీవుడ్ ఇప్పటికే సగం మింగేసింది. ప్రచురణ, సంగీతం, నృత్యం వంటి రంగాలలోకి విదేశీ సంస్కృతి చొచ్చుకువచ్చింది. చివరికి పత్రికారంగంలోకి కూడా విదేశీ నిధులు ప్రవేశించడానికి ప్రభుత్వం అనుమతించబూనుకోవడంతో నేడోరేపో ఈ రంగం కూడా విదేశీ సంస్థల వశమవుతుంది. దీన్నంతటినీ పెట్టుబడిదారీ పండితులు గ్లోబలైజేషన్ లేదా ప్రపంచీకరణ అంటున్నారు. కాని ఇది నిజమైన ప్రపంచీకరణకాదు. ప్రపంచీకరణ అంటే ఒక దేశపు ఆర్థిక వ్యవస్థ మరో దేశపు ఆర్థిక వ్యవస్థతో మిళితం కావడం. ఒక దేశ మీడియా మరో దేశపు మీడియాతో పెనవేసుకోవడం. వివిధ దేశాల సంస్కృతుల మధ్య ఆదానప్రదానాలు జరగడం. కాని నేడు జరుగుతున్న ప్రపంచీకరణ అదికాదు. ఒక ఆర్థిక వ్యవస్థను మరో ఆర్తిక వ్యవస్థ, ఒక దేశ మీడియాను మరో దేశపు మీడియా, ఒక దేశ సంస్కృతిని మరో దేశపు సంస్కృతి మింగేస్తున్నాయి. ఇదంతా ఏకపక్షంగా జరుగుతోంది. వర్ధమానదేశాల ఆర్థిక వ్యవస్థలను, మీడియాను, సంస్కృతిని పశ్చిమదేశాలు మింగేస్తున్నాయి. అందుకే ఇది ప్రపంచీకరణ కాదు. నిజమైన పరిభాషలో ఇది సామ్రాజ్యవాదం. ఆర్థిక సామ్రాజ్యవాదం, మీడియా సామ్రాజ్యవాదం, సాంస్కృతిక సామ్రాజ్యవాదం.

## సాంకేతిక పురోభివృద్ధి సమాచార విస్ఫోటనం

గత రెండు శతాబ్దాలుగా శాస్త్ర సాంకేతిక రంగాలలో వచ్చిన మార్పులు సమాచార విస్ఫోటనాన్ని సృష్టించాయి. ప్రింటింగ్ ప్రెస్‌తో ప్రారంభమైన సమాచార సాంకేతిక ప్రగతి రేడియో, సినిమా, టి.వి., తరువాత నేడు ఇంటర్‌నెట్ రంగంలోకి ప్రవేశించింది. ఒక్కో సాంకేతిక పురోగమనం సమాచార రంగంలో ఒక్కో పెనుమార్పుకు తెరతీసింది. వీటిలో టెలికమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ విప్లవాల సమాహారమైన ఇంటర్‌నెట్ ప్రపంచ ప్రజలను ఒక సమాచార సూపర్ హైవేతో అనుసంధానించే దిశగా పయనిస్తోంది.

## పత్రికా ప్రచురణ

సమాచార సాంకేతిక రంగంలో ఈరోజున జరుగుతున్న ప్రగతికి పునాదులు పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రారంభంలోనే →

పడ్డాయి. ప్రింటింగ్‌ప్రెస్ కనుగొనబడిన తరువాత కొన్ని శతాబ్దాలకుగాని మాస్ మీడియా అభివృద్ధి కాలేదు. ముఖ్యంగా పశ్చిమ యూరప్‌లో గత సహస్రాబ్దకాలంలో జరిగిన సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులు 19వ శతాబ్దంలో వార్తా పత్రికల ప్రచురణ అనేది ఒక పరిశ్రమగా అభివృద్ధి చెందడానికి దోహదపడ్డాయి. బూర్జువా ప్రజాతంత్ర విప్లవాలు అనేక ఐరోపా దేశాలలో జయప్రదం అయిన తరువాత మాత్రమే పత్రికా రంగం మాస్ మీడియాగా ఎదిగింది. అక్షరాశ్యత, పత్రికా ప్రచురణ ఒక దానికి ఒకటి తోడ్పడుతూ ముందుకు పోయాయి. ఫలితంగా 'జర్నలిజం' అనే ప్రత్యేక వృత్తి కూడా అభివృద్ధి చెందింది. మొట్టమొదటి మాస్ మీడియా అయిన పత్రికా ప్రచురణ, పుస్తకప్రచురణ ప్రజల సాంస్కృతిక జీవనంలో గణనీయమైన మార్పులు తెచ్చింది. ఐరోపా అంతటా ప్రజాస్వామ్య భావజాలాన్ని వ్యాపింపచేసింది. శాస్త్ర, సాంకేతిక, సామాజిక, ఆర్థిక విషయాలలో చర్చను లేవనెత్తింది. వివిధ దేశాలలో వర్తక, వాణిజ్యాలు, వలస రాజ్యాల స్థాపనకు సంబంధించిన సమాచారం ప్రజలకు అందజేసింది. ఒకరకంగా పత్రికా రంగం "ఐరోపాలో సమాచార సమాజం" ఏర్పాటుకు దారితీసింది. ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలలోనూ, ప్రపంచ ఆర్థికరగంలోనూ వచ్చిన మార్పులకు అనుగుణంగా పత్రికా రంగం కూడా మారుతూ వచ్చింది. తొలుత కేవలం రాజకీయాలకు పరిమితమై, ప్రభుత్వ అదుపాజ్ఞలలో వుండే పత్రికా రంగం రానురానూ వ్యాపార సాధనంగా మారింది. ఈ రంగంలో కూడా లాభాలు పెరుగుతున్న కొద్దీ అది ప్రభుత్వం నుండి క్రమంగా ప్రయివేటు వ్యాపారరంగం చేతుల్లోకి వెళ్ళింది. పెట్టుబడిదారీ వ్యాపార సరుకుగా పత్రికారంగం మారిన తరువాత దాని ఎదుగుదల పెట్టుబడిదారీ సూత్రాలకు అనుగుణంగానే మారుతూ వచ్చింది. వాణిజ్య ప్రచురణ రంగం చిన్న పరిశ్రమగా ప్రారంభమై పోటీ మార్కెట్‌లో క్రమంగా పెద్ద పరిశ్రమగా రూపాంతరం చెందింది. చివరికి అంతర్జాతీయ కార్టెల్స్, గుత్తసంస్థల చేతుల్లోకి వెళ్ళిపోయింది. ఈ విధంగా పశ్చిమ దేశాలలో మీడియా కార్పొరేషన్‌లు ఏర్పడి ప్రపంచమీడియాను సామ్రాజ్యవాద ఆధిపత్యానికి అనుకూలమైన రీతిలో మార్పు చేయడానికి ప్రయత్నించాయి.

పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి క్రమంలో నూతన రవాణా, సమాచార సాధనాలు 19, 20 శతాబ్దాలలో శీఘ్రంగా అభివృద్ధి చెందాయి. ప్రచురణ రంగం అభివృద్ధికి ఇవి దోహదం చేయడమేకాకుండా వలసదేశాలపై పశ్చిమదేశాల అదుపుకు మీడియా ఒక సాధనంగా మారేటట్లు చేశాయి. 19వ శతాబ్దం మధ్యలో టెలిగ్రాఫ్ రంగంలోకి రావడం, టెలిఫోన్ వైర్లు నీళ్ళలోగుండా వేస్తూ ఖండాల మధ్య


తొలి రేడియో ట్రాన్సిస్టర్

సంబంధాలను ఏర్పరచడంతో టెలికమ్యూనికేషన్స్ యుగం ఆరంభమైంది. ప్రపంచ చరిత్రలో తొలిసారిగా సమాచారం మనిషి ప్రయాణ వేగానికి మించిన వేగంతో పయనించి, మనిషికన్నా ముందుగా కోరుకున్న ప్రదేశానికి చేరడం ఆరంభమైంది. ప్రపంచంలో వాణిజ్యం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సమాచార రంగంలో కూడా వ్యాపారం బాగా విస్తరించింది.

ఈ కొత్త టెలికమ్యూనికేషన్స్ రంగం తంతుల ద్వారా, తంతులు లేకుండా వార్తలు చేరవేసే ప్రపంచ వార్తా సంస్థల ఆవిర్భావానికి దారితీసింది. బ్రిటిస్ రాయిటర్స్, అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ (ఎ.పి.) ఫ్రెంచ్ హవాస్, జర్మన్ వోల్ఫ్‌లు సమాచార రంగంలో ప్రపంచాధిపత్యాన్ని సాధించాయి. 1850లో రాయిటర్స్, హవాస్, వోల్ఫ్‌లు కార్టెల్‌గా ఏర్పడి ప్రపంచ మొత్తాన్ని విభజించుకుని వార్తల అమ్మకాన్ని ప్రారంభించాయి. ఆవిధంగా ఒక ప్రపంచవార్తా సర్వీసుల రంగం ఏర్పడింది. మొదటనుండీ ఈ రంగం సామ్రాజ్యవాద దేశాల ఆధిపత్యం క్రిందనే వుంటూ వచ్చింది.

## రేడియో

20 శతాబ్దం ప్రారంభంలో ఆరంభమైన రేడియో ప్రసారాలు సమాచార రంగంలో నూతన శకాన్ని ఆవిష్కరించాయి. వార్తా పత్రికలు జాతీయ సరిహద్దులకు పరిమితం కాగా రేడియో ముఖ్యంగా సార్ట్‌వేవ్ రేడియో మొదటిసారిగా ఈ హద్దులను చెరిపివేసింది. వార్తా పత్రికలు ఇతర ప్రచురణలు అక్షరాస్యులకు చేరతాయి. కాని రేడియో ప్రసారాలకు అక్షరాశ్యత అడ్డంకి కాదు. అందువల్ల త్వరలోనే రేడియో విస్తృతమైన మాస్‌మీడియాగా అభివృద్ధి చెందింది. రెండవ ప్రపంచ యుద్ధకాలం వరకు ప్రపంచ సమాచార ప్రసార వ్యవస్థలో రేడియో ఒక ప్రముఖ స్థానం ఆక్రమించింది. రేడియో ప్రసారాలు ఒకవైపు ప్రభుత్వాల చేతుల్లో ప్రచారాస్త్రాలుగా మరోవైపు ప్రయివేటు కార్పొరేట్ రంగం చేతుల్లో వినోద వ్యాపారంగా మారడంతో ప్రపంచంలోని మారుమూలలకు కూడా విస్తరించింది. 1920 ప్రారంభంలో రేడియో కేంద్రాల స్థాపన ప్రారంభమై 1930 నాటికి పశ్చిమ యూరప్ అంతటా వందలాది కేంద్రాలు వెలిశాయి. దాంతో రేడియో ఫ్రీక్వెన్సీ సమస్య కూడా వచ్చింది. యూరప్ దేశాలు అనేక సదస్సులు జరిపి వివిధ దేశాల మధ్య ఫ్రీక్వెన్సీల పంపకం చేసుకున్నాయి. రెండో ప్రపంచ యుద్ధం ముందు పాలక వర్గాల ప్రచారానికి రేడియో బలమైన ఆయుధంగా మారడంతో దాదాపు యూరప్‌లోని అన్ని దేశాలూ రేడియో ప్రసార వ్యవస్థను ప్రభుత్వ అధీనంలోనే అభివృద్ధి చేశాయి. వాటిలో అత్యంత సమర్థవంతమైన ప్రసార వ్యవస్థ బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి). దీనితోబాటు జర్మనీ, ఫ్రాన్స్, సోషలిస్టు సోవియట్ యూనియన్ కూడా విస్తృతమైన రేడియో వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాయి. అమెరికాలో మాత్రం మొదటి నుండి రేడియో ప్రసారాలు ప్రయివేటు కార్పొరేట్ సంస్థల ఆధీనంలోనే అభివృద్ధి చెందాయి. అమెరికాకు చెందిన నేషనల్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ (ఎన్.బి.సి.) కొలంబియా బ్రాడ్ కాస్టింగ్ సిస్టమ్ (సి.బి.టి.సి.)లు రేడియో ప్రసార వ్యవస్థలో వాణిజ్య దోరణులను విపరీతంగా వ్యాపింప జేశాయి. యూరప్‌లో కూడా క్రమంగా రేడియో ప్రసారాలలో వ్యాపార ప్రకటనల ప్రాముఖ్యత పెరగటంతో అది కూడా వ్యాపారంగా మారింది. 1920వ దశకం చివరిలో 3000 నుండి 30,000 కిలో హెర్జ్ ఫ్రీక్వెన్సీగల షార్ట్‌వేవ్ బ్యాండ్ అభివృద్ధి కావడంతో రేడియో ప్రసారాలు దేశాల ఎల్లలు దాటి విస్తరించాయి. 1930 దశకంనాటికి ప్రపంచంలోని రేడియోలన్నీ షార్ట్‌వేవ్ బ్యాండ్లతో ఉత్పత్తి కావడం ఆరంభించాయి. రేడియో ప్రసారాలు వివిధ దేశాల మధ్య రాజకీయ, సైద్ధాంతిక యుద్ధానికి సాధనాలుగా మారడంతో 1945 చివరికి 55 దేశాలు విదేశీ భాషల్లో రేడియో ప్రసారాలు ప్రారంభించాయి. దాంతో షార్ట్‌వేవ్ ఒడియో తొలిసారి నిజమైన ప్రపంచమీడియగా రూపుదిద్దుకుంది.

ప్రపంచ ప్రజలలో శరవేగంగా వ్యాప్తి చెందుతున్న సోషలిస్టు భావాలను అడ్డుకోవడానికి, రెండవ ప్రపంచ యుద్ధానంతరం విస్తరిస్తున్న సోషలిజాన్ని నిలువరించడానికి సామ్రాజ్యవాద దేశాలు రేడియోను సమర్థవంతమైన సాధనంగా ఉపయోగించుకొన్నాయి. ఒకవైపు కమ్యూనిజానికి, సోషలిజానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూనే మరోవైపు వర్ధమాన దేశాలతోసహా ప్రపంచం మొత్తంలో తమ వాణిజ్య ప్రయోజనాలు రక్షించుకోడానికి కూడా

→

తమ పరిశోధనలతో ప్రకృతిలోని రహస్యాలను ఛేదించి,
మానవాళి సుఖశాంతులతో జీవించుటకు,
తమ జీవితాలను త్యాగం చేసిన ఎందరో మిలీనియం
మహనీయులకు నమస్సుమాంజలులు....

2000 నూతన సంవత్సర శుభాకాంక్షలతో...



**జె.ఆర్. పుష్పరాజ్**

టి.డి.పి. శాసనసభ్యులు,
తాడికొండ నియోజకవర్గం
గుంటూరుజిల్లా




మ్యూజిక్ ఇప్పుడు ఒక పెద్ద పరిశ్రమ

రేడియో వాటికి సాధనమైంది. బ్రిటిష్ ఇతర యూరోపియన్ ప్రసారసాధనాలు - ఆసియా దేశాల మీడియా, సంస్కృతుల మీద ఆధిపత్యం సాధించగా, లాటిన్ అమెరికా దేశాల మీద అమెరికా ఆధిపత్యం వహించింది. 1940వ దశకంలో మన్రోయ్ సిద్ధాంతాన్ని సమాచారరంగంలో కూడా వర్తింపజేయాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. దానికి అనుగుణంగా లాటిన్ అమెరికా దేశాల మధ్య సమన్వయం కోసం నెల్సన్ రాక్‌ఫెల్లర్‌ను సమన్వయకర్తగా నియమించింది. లాటిన్ అమెరికా మీడియామీద, ప్రజల సంస్కృతిమీద అమెరికాకు ఆధిపత్యం సాధించి పెట్టడమే ఈయన పని. రెండో ప్రపంచ యుద్ధానంతరం ఐరోపా దేశాలు దెబ్బతింటాయని, తమ దేశం ఆర్థికంగా ఆధిపత్యం సంపాదిస్తుందని తెలుసుకున్న అమెరికా పాలకులు యుద్ధానంతరం సమాచార రంగంలో కూడా ఐరోపాను వెనక్కి త్రోసి ప్రపంచంపై తమ పూర్తి అదుపు సాధించేందుకు సకల సన్నాహాలు చేశారు.

## సినిమా

20 శతాబ్దం ఆరంభంలో ఆవిర్భవించిన మరో మాస్ మీడియా సినిమా. ఫొటో సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన మార్పు సినిమా ఆవిర్భావానికి దారితీసింది. మిగిలిన రంగాలు అంటే పత్రికలు, ప్రచురణ, రేడియో, చిన్న పరిశ్రమలుగా లేదా ప్రభుత్వరంగ సంస్థలుగా అభివృద్ధి చెంది క్రమేపీ బహుళజాతి సంస్థలుగా మారాయి. కాని సినిమా మాత్రం ప్రారంభంలోనే బహుళజాతి పెట్టుబడులతో కార్పొరేట్ రంగంగా అభివృద్ధి చెందింది. అందువల్ల సినిమా ఆవిర్భావం నుంచి వాణిజ్య ధోరణితోనే నడిచింది. మధ్యలో సామాజిక చలన చిత్ర నిర్మాణం కోసం సోవియట్‌లోనూ, యూరప్‌లోని అనేక దేశాలలోనూ ప్రయత్నాలు జరిగినా అవి ఎక్కువ కాలం నిలువలేదు.

సినిమా వ్యాపారం తొలి నుండీ కొద్దిపాటి అమెరికన్ ముఖ్యంగా హాలీవుడ్ కంపెనీల ఆధిపత్యం క్రింద నడుస్తూ వచ్చింది. అమెరికా వాణిజ్య వర్గాలు పెద్ద ఎత్తున హాలీవుడ్ చిత్రరంగంలో పెట్టుబడులు పెట్టాయి. అంతేకాదు మీడియాలో మొదటిసారిగా ప్రపంచ వాణిజ్యాన్ని శాసించిన రంగం సినిమానే. 1914 నాటికి ప్రపంచంలో సినిమా చూసే ప్రేక్షకులలో 85 శాతం మంది అమెరికన్ సినిమాలను మాత్రమే చూసేవారు. 1925 నాటికి బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అర్జెంటీనాలో 90 శాతం చలనచిత్ర ఆదాయం, ఫ్రాన్స్, బ్రెజిల్, స్కాండినేవియా దేశాలలో 70 శాతం ఆదాయం అమెరికన్ చిత్రాల ద్వారా లభించేది. అదంతా మూకీల (శబ్దంలేని సినిమా) యుగం. టాకీలు రంగప్రవేశం చేయడంతో భాషాపరమైన హద్దుల వల్ల అమెరికన్ ఆధిపత్యానికి అడ్డంకులు ఏర్పడినప్పటికీ హాలీవుడ్ దాన్ని త్వరలోనే అదిగమించింది. రెండో ప్రపంచ యుద్ధానంతరం అనేక దేశాలలో ముఖ్యంగా భారత్, జపాన్‌లలో స్వంత చలన చిత్ర పరిశ్రమలు అభివృద్ధి చెందినప్పటికీ హాలీవుడ్ ఆధిపత్యం మాత్రం తగ్గలేదు. మొత్తం ప్రపంచ చలన చిత్ర పరిశ్రమ వేళ్ళమీద లెక్కబెట్టదగ్గ కంపెనీల - ఉదాహరణకు కొలంబియా, ట్వంటీయత్ సెంచరీ ఫాక్స్, యునైటెడ్ ఆర్టిస్ట్స్, యూనివర్శల్, వార్నర్ బ్రదర్స్, మెట్రో గోల్డ్ విన్ మేయర్, పారామౌంట్ వంటి వాటి చేతుల్లో కేంద్రీకరించబడింది. 1960 దశకం నుండి హాలీవుడ్ చలన చిత్రాల ఎగుమతులు శీఘ్రంగా పెరుగుతూ వచ్చాయి. అమెరికన్ స్టూడియోలకు అమెరికా కన్నా విదేశాల నుండే అధికంగా ఆదాయం రావడం ఆరంభించింది. 1960 దశకంలో సోషలిస్టు దేశాల బయట గల మొత్తం సినిమా హాళ్ళలో సగం హాళ్ళు హాలీవుడ్ సినిమానే ప్రదర్శిస్తుండేవంటే దాని ఆధిపత్యం ఎంతగా పెరిగిందో అర్థమవుతుంది.

సినిమా ఆవిర్భావంతో వినోదం యొక్క స్వరూపం మారిపోయింది. రేడియో కేవలం వినడానికి మాత్రమే పరిమితం. కాని సినిమా అలాకాదు. సంగీత, నృత్యాది సమస్త కళలను ఒకే ఫ్రేమ్‌లో బంధించడాన్ని సినిమా సాంకేతిక పరిజ్ఞానం సుసాధ్యం చేసింది. దృశ్య, శ్రవణ రంగాలలో వచ్చిన ప్రతి అభివృద్ధినీ ఇముడ్చుకుంటూ వాణిజ్యపరమైన సినిమా అభివృద్ధి చెందుతూ వచ్చింది. హాలీవుడ్ బయట ప్రతి దేశమూ తన స్వంత సినీ పరిశ్రమను పెంపొందించుకున్నది. అయితే రేడియో మాదిరిగా కాకుండా ఈ రంగం సోషలిస్టు దేశాలు మినహా మిగిలిన అన్ని దేశాలలోనూ వాణిజ్య పరంగానే ప్రధానంగా పెంపొందింది.

## టెలివిజన్

రెండో ప్రపంచ యుద్ధానంతరం అభివృద్ధి చెందిన అత్యంత అద్భుతమైన సమాచార సాంకేతిక పరిజ్ఞానం టెలివిజన్, 'దృశ్య-శ్రవణ' సమాచారాన్ని థియేటర్ నుండి వ్యక్తుల ఇళ్ళకు తీసుకురావడం వల్ల టి.వి. విస్తరణ శరవేగంగా

టూ వే టెలివిజన్

సాగిపోయింది. తొలి దశలో పశ్చిమ దేశాలకు పరిమితమైన టి.వి. తరువాత ప్రపంచ వ్యాపితంగా విస్తరించింది. టి.వి. మీడియాలో తొలి నుండీ ఆధిపత్యం అమెరికాదే. ఉదాహరణకు 1961లో మొత్తం ప్రపంచంలోని టి.వి.లలో సగానికిపైగా అమెరికాలోనే వున్నాయి. సినిమా రంగంలో ప్రపంచాధిపత్యం వహించిన హాలీవుడ్ అనతికాలంలోనే టి.వి. కార్యక్రమాల ఉత్పత్తిలోకి కూడా ప్రవేశించి ప్రపంచాధిపత్యం సాధించింది. ఎన్.బి.సి., సి.బి.ఎస్., ఎ.బి.సి. వంటి కంపెనీలు టి.వి. ప్రసారాలపై గుత్తాధిపత్యం సాధించాయి. టెలికమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు టెలివిజన్ →

మీడియాలో గణనీయమైన మార్పులకు దారి తీశాయి. ఉపగ్రహ ఛానళ్ళు, కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్‌లు రంగ ప్రవేశం చేయడంతో ఒకవైపు ఛానళ్ళ సంఖ్య, ప్రసారకాలం పెరిగింది. మరోవైపు టి.వి. ప్రసారాలపై కొద్దిపాటి బహుళజాతి గుత్త సంస్థల అదుపుకూడా పెరిగింది.

## ఇంటర్‌నెట్

డిజిటల్ విప్లవం ఈరోజున మొత్తం సమాచార సాంకేతిక రంగాన్నే మార్చేస్తోంది. 1990వ దశకంలో టి.వి. ప్రసారాలతోబాటు మొత్తం సమాచార ప్రసారాలు డిజిటల్ రూపంలోకి మారిపోవడం ఆరంభమైంది. శ్రవణం, సంగీతం, దృశ్యం, సమాచార మొత్తాన్ని కంప్యూటర్ భాషలోకి మార్చడమే డిజిటల్ విప్లవం. ప్రస్తుతం సంగీతం చాలవరకు డిజిటల్ రూపంలోనే ఉత్పత్తి అవుతోంది. సినిమాలు, రేడియో, టెలివిజన్ కార్యక్రమాలు కూడా డిజిటల్ రూపంలోకి మారుతూ వున్నాయి. భవిష్యత్తులో అన్నిరకాల సమాచారాన్నీ డిజిటల్ రూపంలోనే ఉత్పత్తి చేయడం, దాచడం జరుగుతుంది. డిజిటల్ రూపంలో వున్న ఏ సమాచారమైన ఒక రూపం నుండి మరో రూపంలోకి మారడం సులువు. ఉపగ్రహ కమ్యూనికేషన్స్ వ్యవస్థ, ఫైబర్ ఆప్టిక్ వైర్ కమ్యూనికేషన్స్ వ్యవస్థల అభివృద్ధితో డిజిటల్ సమాచారాన్ని జోడించడం ద్వారా ప్రపంచ వ్యాపిత "సమాచార సూపర్ హైవే" లేదా "ప్రపంచ సమాచార ప్రసార వ్యవస్థ" (జి.ఐ.ఐ.)ని ఏర్పరచడం ఎంతో దూరంలోలేదని నిపుణులు చెబుతున్నారు. కావలసినదాంతా ఆప్టికల్ ఫైబర్ లైన్లపై కోట్లాది రూపాయల పెట్టుబడి పెట్టడమే. ఇదే జరిగితే వ్యక్తిగత కంప్యూటర్ గలిగిన ఏ వ్యక్తి అయినా ప్రపంచంలోని ఏ సమాచారాన్నైనా-పుస్తకాలుకాని,ఈ సినిమాగాని, సంగీతంగానీ, వార్తలుగానీ, ఫొటోలుగాని ఇతర ఏ సమాచారాన్నైనా కావాలనుకున్న క్షణంలో పొందగలడు. ఎక్కడినుండైనా ఎంత పెద్ద సమాచారాన్నైనా పొందగలడు. ఏ వ్యక్తి అయినా ప్రపంచంలో ఎక్కడ ఉన్న వ్యక్తినైనా అప్పటికప్పుడు కలుసుకోగలడు. మాట్లాడగలడు. చూడగలడు. ఇదంతా ఇన్‌ఫర్‌మేషన్ సూపర్ హైవే ఏర్పడినప్పటి మాటకదా అనుకోనక్కరలేదు. ఇప్పటికే ఇటువంటి సూపర్ హైవే నిర్మాణం జరుగుతోంది. దానికి ప్రాథమిక రూపమే ఇంటర్‌నెట్.

సకల కళల సమాహారంగా నాడు సినిమా ఆవిర్భవించినట్లే నేడు మీడియాలోని అన్ని రంగాలనూ కలుపుకుని ఇంటర్‌నెట్ ఆవిర్భవించింది. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ రంగంలో వచ్చిన మార్పులు వివిధ మీడియా రంగాల మధ్య హద్దులు చెరిపేసింది. సమాచారం డిజిటల్ రూరపంలోకి మారడం, ఒకే నెట్ వర్క్ ద్వారా ప్రసారం కావడం వల్ల కంప్యూటర్,

వైర్‌లెస్ ఇంటర్‌నెట్

కమ్యూనికేషన్స్ రంగాలు కూడా ఏకమైపోయాయి. ఫలితంగా ఇప్పటి వరకు రేడియో తరంగాలు ప్రసారం చేసే రేడియో, దృశ్యాన్ని ప్రసారం చేసే టి.వి., ప్రింట్ మీడియాగా వున్న పత్రికలు, పుస్తక ప్రచురణ, సినిమాలు అన్నిటినీ కలుపుకుని ఇంటర్‌నెట్ నూతన సమగ్ర రూపంలో ఆవిర్భవించింది. ప్రస్తుతం ఇంటర్‌నెట్‌లో వార్తాపత్రికలు చదవడం, పుస్తకాలు ఇతర సమాచారం చూడడం, ఫొటోలు కొన్ని రకాల వీడియో క్లిప్పింగ్‌లు చూడడం జరుగుతోంది. సమాచార ప్రసార సామర్థ్యం (బ్యాండ్‌విడ్త్) పెరుగుతున్న కొద్దీ సినిమాలు, వీడియోలు ప్రత్యక్ష ప్రసారాలను కూడా ఇంటర్‌నెట్‌లో చూడవచ్చు. ప్రింట్ తీసుకోవచ్చు. అప్పుడు ప్రస్తుతం టి.వి.లలో వస్తున్న అన్ని ఛానళ్ళు ఇంటర్‌నెట్‌లో ప్రసారమవుతాయి. ఇప్పటికే బ్యాండ్ విడ్త్ గణనీయంగా పెరిగిన అమెరికాలోనూ, పశ్చిమ దేశాలలోనూ టి.వి. కార్యక్రమాలు ఇంటర్‌నెట్ ద్వారా ప్రసారం అవుతున్నాయి. రానురాను ప్రస్తుత టి.వి.ల స్థానంలో డిజిటల్ టెలివిజన్‌ల ఉత్పత్తి పెరుగుతోంది. డిజిటల్ టెలివిజన్ ద్వారా ఇంటర్‌నెట్ బ్రౌజింగ్ చేసుకోవచ్చు. అంటే సమీప భవిష్యత్తులో టి.వి. ఇంటర్‌నెట్ కలిసిపోయి కొత్త మీడియా ఏర్పడుతున్నదన్నమాట. ఇప్పటికే అనేక పశ్చిమ దేశాలలో ఇంటర్‌నెట్ ఛానళ్ళు ప్రచారం పొందుతున్నాయి. ఇంటర్‌నెట్ అనేది కేవలం టి.వి.లను తనతో కలుపుకోవడమేకాదు టెలిఫోన్‌ను కూడా కలుపుకుంటుంది. ఇంటర్‌నెట్ ఫోన్‌లు ఇప్పటికే వాడుకలోకి వచ్చాయి. టెలిఫోన్, వీడియో, ఆడియో అంతా కలిశాక ఇంటర్‌నెట్ అనేది ప్రపంచంలో ఏమూల నుండైనా ఏ వ్యక్తి అయినా మరో వ్యక్తితో వీడియోలో చూస్తూ మాట్లాడుకునే అవకాశం కల్పిస్తుంది. కంప్యూటర్ రంగంలో వస్తున్న మార్పుల వల్ల చేతిలో ఇమిడే కంప్యూటర్లు,ఇళ్ళ గోడలకు తగిలించుకునే కంప్యూటర్లూ, కార్లలో పెట్టుకునే కంప్యూటర్లూ వస్తున్నాయి. దీనికి వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ (ఉపగ్రహం ద్వారా) తోడయితే మనిషి ప్రయాణిస్తూ కూడా ఇంటర్‌నెట్ తనతోపాటు తీసుకువెళ్ళగలడు. ప్రస్తుతం ప్రపంచ కమ్యూనికేషన్ వ్యవస్థ ఈ దిశలో శీఘ్రంగా ప్రయాణిస్తోంది. ప్రపంచాన్ని ఇంటర్‌నెట్ నిజంగా "గ్లోబల్ విలేజ్"గా మార్చే అవకావాలు వున్నాయి. దేశాల మధ్య నిజంగానే ఎల్లలు చేందివేసే లక్షణం ఇంటర్ నెట్‌ది. వ్యక్తుల మధ్య సబంధాలను, సమాచార మార్పిడిని ఇది శీఘ్రతరం చేస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే నిజమైన ప్రజాతంత్ర మీడియాగా ఇంటర్‌నెట్ అభివృద్ధి చెందేందుకు ఈరోజు మన ముందు మంచి అవకాశాలు వున్నాయి. కాని...

అలా జరగడానికి గతం నుండీ వస్తున్న ఒక్క పెద్ద అవరోధాన్ని మనం అధిగమించాలి. మీడియాపై ప్రపంచంలోని కొద్దిపాటి గుత్త సంస్థల పట్టు పెరగడమే ఆ అవరోధం.

## మీడియా గుత్తాధిపత్యం

రెండవ ప్రపపంచ యుద్ధం తరువాత బ్రిట్టన్ వుడ్స్ కవలలైన ఐ.ఎం.ఎఫ్., ప్రపంచ బ్యాంకుల ద్వారా అమెరికా దాని బహుళజాతి సంస్థలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై పట్టు సాధించాయి. ప్రపంచబ్యాంకు అప్పులు, ఐ.ఎం.ఎఫ్. షరతులతో అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలను తెరిచి విదేశీ పెట్టుబడిని ప్రధానంగా బహుళజాతి ఫైనాన్స్ సంస్థల పెట్టుబడిని చొప్పించి ఆయా దేశాల మార్కెట్లపైనా ఆర్థిక వ్యవస్థలపైనా ఆధిపత్యం సాధిస్తున్నాయి. ఇప్పుడు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఓ.) కూడా దానికి తోడైంది. దానికే పెట్టుబడిదారీ పండితులు ప్రపంచీకరణ అని నామకరణం చేశారు. "దేశాల మధ్య, ప్రజల మధ్య సమాచారం స్వేచ్ఛగా ప్రసారం కావాలని" యుద్ధానంతరం అమెరికా ఒక సార్వత్రిక సూత్రాన్ని ముందుకు తేవడమే కాకుండా సమాచార స్వేచ్ఛా ప్రసారాలకు అడ్డం వచ్చే అన్నింటినీ ఛేదించడం ప్రారంభించింది. ఐక్యరాజ్య సమితి శాస్త్ర, సాంస్కృతిక సంస్థ (యునెస్కో)లో కూడా ఈ సూత్రాన్ని చేర్చింది. అయితే స్వేచ్ఛా సమాచార మార్పిడి నినాదాన్ని అమెరికా, కార్పొరేట్ గుత్త సంస్థల ప్రయోజనాలకోసమే ముందుకు తెచ్చింది. అమెరికన్ మీడియా కార్పొరేట్ సంస్థలు, అడ్వర్టయిజ్ మెంట్‌సంస్థలు ఎటువంటి అవరోధాలు లేకుండా ప్రపంచ వ్యాపితంగా స్వేచ్ఛగా వ్యాపారం చేయడానికి అవకాశం కల్పించడమే అమెరికన్ స్వేచ్ఛా సమాచార మార్పిడి సూత్రం వెనుకనున్న గొప్ప లక్ష్యం. ఈ రోజున ప్రపంచం ఆర్థిక వ్యవస్థలో మీడియా పరిశ్రమ వాటా క్రమంగా పెరుగుతోంది. 1980లో సమాచార రంగంలో 35,000 కోట్ల డాలర్ల వ్యాపారం జరిగింది. అది మొత్తం ప్రపంచ వ్యాపారంలో 18 శాతం. 1986 నాటికి ఇది 1,60,000 కోట్ల డాలర్లకు పెరిగింది. ఫైనాన్షియల్ మార్కెట్‌ల తరువాత ఈనాడు ప్రపంచంలో అత్యంత శీఘ్రంగా అభివృద్ధి చెందుతున్న, అన్ని దేశాలనూ ఆవహిస్తున్న ఏకైక రంగం సమాచార సాంకేతిక రంగం. సినిమా, రేడియో, సంగీతం, పుస్తక ప్రచురణ రంగం, టి.వి., →

పత్రికలు..... ఒకటేమిటి సమస్త మీడియా మీద కొద్దిపాటి అమెరికన్ గుత్త సంస్థలు ఆధిపత్యం వహించాయి. వాటిలో టైమ్‌కార్నర్, డిస్నీ, బెర్టెల్స్‌మాన్, వియాకామ్, రూపర్ట్ మర్డోక్‌కు చెందిన న్యూస్ కార్పొరేషన్‌లు ప్రధానమైన అయిదు పెద్ద అమెరికన్ మీడియా కంపెనీలు. టైమ్ వార్నర్ ప్రపంచంలోనే అతిపెద్ద మీడియా కార్పొరేషన్. 1997లో అది 2,500 కోట్ల డాలర్ల అమ్మకాలు జరిపింది. డిస్నీ 1997లో 2,400 కోట్ల డాలర్ల అమ్మకాలు జరపగా, 1996లో బెర్టెల్‌మాన్ 1,500 కోట్ల డాలర్ల అమ్మకాలు, వియాకామ్ 1,300 కోట్ల డాలర్ల అమ్మకాలు, న్యూస్ కార్పొరేషన్ 1000 కోట్ల డాలర్ల అమ్మకాలు జరిపాయి. ఇవికాక మరో నలభై యాభై సంస్థలు మొత్తం ప్రపంచ మీడియాను దాదాపు స్వాధీనం చేసుకున్నాయి.

ఇక అమెరికన్ స్వేచ్ఛా సమాచార ప్రచారానికి గల రెండో లక్ష్యం సైద్ధాంతిక పరమైనది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా ప్రపంచంపై ఆధిపత్యం వహించడానికి దాని ఆర్థిక శక్తి, రాజకీయ, సైనికశక్తిని ఉపయోగించడంతోబాటు ప్రజల ఆలోచనలపై దాడి చేయడం కూడా అవసరమే. ఎందరికంటే ప్రపంచ ప్రజలు బహుళజాతి సంస్థల ఆధిపత్యాన్ని ఆమోదించరు. తమ సాంప్రదాయాలకు, సాంస్కృతికి భిన్నమైన వస్తువులను, తమ ఉద్యోగభద్రతకు ముప్పుతెచ్చే టెక్నాలజీని, తమ ప్రకృతి వనరులపై తమకు అదుపు లేకుండా చేసే విదేశీ పెట్టుబడులను ఏ దేశంలోనూ ప్రజలు ఆమోదించరు. అలా వారిచేత ఆమోదింపజేయాలంటే ముందుగా వారు ప్రపంచ కార్పొరేట్ సైద్ధాంతిక భావజాలాన్ని ఆమోదించేట్లు చేయాలి. వారిమీద ముఖ్యంగా ఆయా దేశాలలోని మధ్యతరగతి ప్రజల మీద సైద్ధాంతిక ఆధిపత్యం సాధించినప్పుడే బహుళజాతి సంస్థల విస్తరణ సాధ్యమవుతుంది. అమెరికా చెప్పే స్వేచ్ఛా సమాచార లక్ష్యాలలో ఇది రెండో ప్రధానమైన అంశం. "స్వేచ్ఛ మార్కెట్" "సరళీకరణ", "ప్రపంచీకరణ", "గ్లోబల్‌విలేజ్", 'ఇన్‌ఫర్మేషన్ ప్రపంచం', 'ఎలక్ట్రానిక్ పరిపాలన' వంటి పదజాలం చుట్టూ అల్లబడిన సైద్ధాంతిక భావాలు ఈ విదేశీ బహుళజాతి సంస్థల విస్తరణ కోసం ప్రపంచ ప్రజల మనసులను ప్రభావితం చేసేందుకు ఉద్దేశించబడినవే. ఈరోజున ప్రపంచీకరణ పొందిన భారతీయ మీడియా ప్రచారం చేస్తున్న భావజాలమంతా ఇదే. గతంలో వినిపించిన సామాజిక న్యాయం, సమానత్వం, పేద ప్రజల అభివృద్ధి , ప్రభుత్వరంగం, వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం, నియమ నిబంధనలు, సామాజిక స్పృహ వంటి పదజాలం, దాని వెనుకనున్న భావజాలం నేటి మీడియా రంగం నుండి తెరమరుగవడానికి కారణం కూడా ఇదే.

## భవిష్యత్తు

అమెరికా ఇతర పశ్చిమ దేశాల బహుళజాతి సంస్థల ఆర్థిక విస్తరణ సాగుతున్నంత కాలం మీడియాలో కూడా వాటి విస్తరణ సాగుతుంది. తమకు కావలసిన ప్రపంచ వ్యవస్థను సృష్టించుకోవాలంటే సామ్రాజ్యవాదులకు తమ భావజాలాన్ని వ్యాపింపజేయాల్సిన అవసరం కూడా వుంటూనే వుంది. అందువల్ల అవి గ్లోబల్ కార్పొరేట్ సంస్కృతిని విస్తరించడానికి మీడియాను సాధనంగా వాడుకుంటూనే వుంటాయి. అంటే ప్రపంచ ఆర్థికరంగంలో మీడియా వాటా దృష్ట్యా, ప్రపంచ సాంస్కృతిక రంగంపై ప్రభావం చూపగల దాని సామర్థ్యం దృష్ట్యా,మీడియా రానున్న కాలంలో బహుళజాతి సంస్థల చేతుల్లో మరింత కేంద్రీకరణకు గురవుతుంది. అయితే ఈ కేంద్రీకరణ ఎల్లకాలం సాగబోదు. ఒకవైపు మీడియా రంగం మొత్తం కొద్దిపాటి కార్పొరేట్ చేతుల్లో కేంద్రీకరించబడుతుండగా మరోవైపు మీడియా దారిద్ర్యం కూడా విపరీతంగా పెరిగిపోతోంది. ఒకవైపు సమాచార విస్ఫోటనం సంభవిస్తుండగా మరోవైపు సమాచారానికి దూరమైపోతున్న ప్రజల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిపోతున్నది. వర్ధమాన దేశాలలోనేకాదు, పశ్చిమ దేశాలలో కూడా ఈ మీడియా దారిద్ర్యం – మీడియా అంతరం విపరీతంగా పెరుగుతున్నది. ఈ వైరుధ్యం చివరికి మీడియా కేంద్రీకరణకు ప్రతిఘటనను కూడా సృష్టిస్తోంది. మీడియా వాణిజ్యీకరణ అనేది డబ్బు సంస్కృతిని, మితిమీరిన హింస, సెక్సు సంస్కృతిని వ్యాపింపజేయడమేకాకుండా స్థానిక సాంస్కృతిక విలువలను ధ్వంసం చేస్తోంది. కొద్దిపాటి బహుళజాతి సంస్థల చేతుల్లో మీడియా కేంద్రీకరణ ప్రజాస్వామ్యయుత చర్చను, నాశనం చేయడం ద్వారా నిరంకుశత్వాన్ని పెంచి పోషిస్తోంది. మీడియా ప్రపంచీకరణ దేశాల సార్వభౌమాధికారాలను, ప్రజల ప్రజాతంత్ర హక్కులను హరిస్తోంది. అందుకే ఈ త్రివిధ భూతాలను – అంటే మీడియా వాణిజ్యీకరణ అనేది మీడియా కేంద్రీకరణ, మీడియా ప్రపంచీకరణలను ప్రపంచ వ్యాపితంగా వ్యక్తులు, అభ్యుదయగాముశక్తులు, సామాజిక గ్రూపులు ప్రతిఘటిస్తున్నాయి. ప్రజాతంత్రయుతమైన, సామాజిక న్యాయంతో కూడిన మార్గంలో మీడియా ప్రపంచీకరణకు వీరు వ్యతిరేకం కాదు. కొద్దిపాటి కార్పొరేట్ సంస్థల అధీనంలో కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం జరిగే మీడియా ప్రపంచీకరణకు మాత్రమే వీరు వ్యతిరేకం. ఈరోజున ప్రపంచ వ్యాపితంగా ఇటువంటి ప్రతిఘటన శీఘ్రంగా అభివృద్ధి చెందుతోంది. నూతన సాంకేతిక పరిజ్ఞానమైన ఇంటర్‌నెట్ ఇప్పుడు .ఈ ప్రతిఘటనకు ఒక సాధనంగా మారుతుండడం ఆనందించదగ్గ విషయం.

వ్యక్తుల మధ్య, సంస్థల మధ్య స్వేచ్ఛా సమాచార మార్పిడికి ఇంటర్‌నెట్ ప్రస్తుతం నిజమైన సాధనంగా వుంది. అయితే కార్పొరేట్ సంస్థలు ఇంటర్‌నెట్ సామాచార మార్పిడిని కూడా తమ చేతుల్లోకి తీసుకోడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. నెట్‌కు బయట తమ సంస్థల పలుకుబడిని ఉపయోగించుకుని నెట్‌లో ఇవి ఆధిపత్యం సాధిస్తున్నాయి. ఉదాహరణకు మైక్రోసాఫ్ట్, బి.బి.సి., సి.ఎన్.ఎన్., ఎ.బి.సి., ఎన్.బి.సి. వంటి సంస్థలు బయట తమ పలుకుబడిని ఉపయోగించుకుని ఇంటర్‌నెట్ సమాచార వాహకాలుగా ఆధిపత్యం సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు ఈ ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతిఘటన గ్రూపులుకూడా ఇంటర్‌నెట్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోజూస్తున్నాయి. ఇటీవల సీటెల్‌లో డబ్ల్యు.టి.ఓ.కు వ్యతిరేకంగా వివిధ దేశాల నుండి వచ్చిన కార్మికులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించగలిగారంటే దానికి అనేక మాసాల ముందునుండి ఇంటర్‌నెట్‌లో నిర్వహించిన పెద్ద క్యాంపెయిన్ ప్రధాన కారణమైంది. అలానే ఇంటర్‌నెట్ ప్రచారం ద్వారా ఐరోపా దేశాల మధ్య పెట్టుబడుల బహుళ పాక్షిక ఒప్పందం (ఎం.ఎ.ఐ.) కుదరకుండా తిప్పికొట్టగలిగారు. యుగోస్లావియాలో అమెరికన్ బాంబు దాడులకు వ్యతిరేకంగా ప్రచారానికి ఇంటర్‌నెట్ ఎంతగానో ఉపయోగపడింది. టి.వి. రేడియోల మాదిరిగా కాకుండా ఇంటర్‌నెట్ – వ్యక్తుల గ్రూపుల మధ్య నేరుగా సంబంధాలకు అవకాశాలు ఇస్తున్నందున ఈరోజు నెట్ ద్వారా కార్పొరేట్ సామ్రాజ్య వాద ప్రచారాన్ని తిప్పికొట్టడానికీ సోషలిస్టు, కమ్యూనిస్టు భావాల వ్యాప్తికీ అవకాశం మెరుగైంది.

సమాచార, సాంస్కృతిక రంగాలలో తమ ఆధిపత్యాన్ని మరింత పెంచుకోడానికి నూతన డిజిటల్ కమ్యూనికేషన్స్ మీడియా అయిన ఇంటర్‌నెట్‌ను ఉపయోగించుకోడానికి కార్పొరేట్ సంస్థలు ఒకవైపు ప్రయత్నిస్తుండగా కార్పొరేట్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రచారానికి అభ్యుదయగాముక శక్తులు కూడా దాన్ని ఉపయోగించుకోజూస్తున్నాయి. వచ్చే సహస్రాబ్దిలో ఈ రంగంలో వచ్చే సాంకేతిక మార్పులు ఈ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయనున్నాయి.

మీ పంటల రక్షణకు

# సల్ఫర్ మిల్స్ వారి కోసవెట్ - డీఎఫ్

(నీటి ద్వారా వెదజల్లగల గంధకము యొక్క అతిసూక్ష్మమైన గుళికలు)

Regd.in
42 Countries




బహువిధమైన చర్య :-

**శిలీంధ్ర నాశని**

**అతి సూక్ష్మమైన క్రిమిసంహారిణి**

**మొక్క పోషకము**

PROSPERITY THROUGH
SULPHUR MILLS LIMITED
PLANT PROTECTION

# సల్ఫర్ మిల్స్ లిమిటెడ్

**ముంబాయి**

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

Regd No. 16754 ✆ : Hosp : 23625

# అమూల్య

## నర్సింగ్ హోమ్

డా. చదలవాడ అరవిందబాబు M.S. (ORTHO)

ఎముకలు, కీళ్ళ శస్త్ర వైద్యనిపుణులు

గుంటూరు రోడ్, నరసరావుపేట - 522 601.

With best compliments from

# SKP Medi Scripts




CENTRE FOR MEDICAL TRANSCRIPTION

10/1, MOURYA BUILDING
ARUNDELPET, GUNTUR

With Best Compliments

KCP CEMENT

0%

ASH ADDITION

కెసిపి సిమెంట్

100% సిమెంట్

Head Office : The KCP Ltd., 6-3-551, Somajiguda, Hyderabad - 500 082.
Tel : 040 - 3310799 / 040 - 331 4860. Fax : 040 - 3313922, Telex : 0425 - 6331.

*With Best Compliments from :*

# BEST INDIA GROUP

*Integrity ingrained Involvement*

## AGRO-PRODUCTS PROCESSORS & EXPORTERS

**Y.V. RAO** M.P., GUNTUR
CHAIRMAN

### TOBACCO DIVISION

**M/s. BEST INDIA TOBACCO SUPPLIERS PVT. LTD.**
EXPORT HOUSE RECOGNISED BY GOVT. OF INDIA

**M/s. BEST INDIA TOBACCO SUPPLIERS**
PROCESSORS & TRADERS OF ALL VARIETIES OF TOBACCOS

### COTTON DIVISION

**M/s. BEST OIL & AGRO PRODUCTS**
MANUFACTURERS OF COTTON LINT
COTTON SEED OIL & C.S.U.D. CAKES
EXPORTERS OF COTTON & COTTON YARN
TRADERS IN DRY CHILLIES

### JUTE DIVISION

**M/S YEMPARALA JUTE PRODUCTS PRIVATE LIMITED**
TRADERS & EXPORTERS OF JUTE BAGS & HESSIAN CLOTH

POST BOX NO. 243, KOTHAPET,
GUNTUR-522 001 (A.P.) INDIAN
PHONES : 222347, 220655, 356526, 220556.
G.H. 354124, RES : 350517
FAX : 91-863-356643, TLX : 0471-288 BEST IN,
GRAMS : "BESTLEAF"

# మార్కెట్ శక్తులుకాదు, మార్క్సిజమే నిలుస్తుంది

**ప్రకాష్ కరత్**

మొత్తం ఇరవయ్యవ శతాబ్దిపై ప్రపంచపు ప్రథమ సోషలిస్టు విప్లవ ప్రభా వాన్ని సింహావలోకనం చేయడానికి ఇది చాలా అనువైన సందర్భం. ఎందుకంటే అక్టోబర్ విప్లవ 82వ వార్షికోత్సవం ఈ శతాబ్దిలోనే చివరిది. మనం ఇరవై ఒకటో శతాబ్దిలోకి ప్రవేశిస్తున్న ఈ సమయంలో భవిష్యత్తులోని భావాలను, ఘటనలను తీర్చిదిద్దడంలో మార్క్సిజం ప్రాధాన్యత కొనసాగుతూనే వుంటుందనే సత్యాన్ని అది చాటిచెబుతుంది.

ఈ శతాబ్ది చివరి దశాబ్దంలోనే సోవియట్ యూనియన్ కుప్పకూలింది. రష్యాలో 1917లో ప్రారంభమైన సోషలిస్టు ప్రయోగం ముగిసిపోయింది. ఆ ఘటన లను మాత్రమే చూసేట్టయితే మనం పొర బాటు అభిప్రాయాలకు వచ్చే అవకాశ ముంది. పైవిధమైన సింహావ లోకనం ఇలాటి పొరబాటు జరగకుండా సరిదిద్దడానికి దోహదపడుతుంది. ఒక సిద్ధాంతంగా మార్క్సిజం ఇరవయ్యవ శతాబ్దిలో ప్రధాన ఆలోచనా ధోరణులను ఎలా ప్రభావితం చేసిందో ఈ శతాబ్ది చారిత్రక అవలోకనం విదితం చేస్తుంది. అందులో రష్యన్ విప్లవం అత్యంత ప్రముఖ ఘట్టం.

ఈ అంశం విస్తృతి దృష్ట్యా ఈ వ్యాసం కొన్ని ప్రధాన ఘటనలకే పరిమితమవుతుంది. శతాబ్దిని ప్రభావితం చేసి, తీర్చిదిద్ది, సామాజిక విముక్తికి దోహదపడిన అలాంటి ఘటనలను పరా మర్శిస్తుంది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకం గానూ, ప్రజాస్వామ్యం కోసమూ, సామాజిక సమానత, స్త్రీ పురుష సమానత కోసమూ జరిగిన పోరాటం ఈ శతాబ్దిలో ప్రాబల్యం వహిస్తుంది.

1917కు ముందున్న ప్రపంచం శతాబ్ది చివరిలోని నేటి ప్రపంచానికి ఎంతో భిన్నంగా ఉండేది. ఇరవయ్యవ శతాబ్ది ప్రారంభం ఇంకా సామ్రాజ్యాల యుగంగా అంటే సామ్రాజ్యవాద అత్యున్నత దశగా ఉండేది. బ్రిటిష్, జర్మన్, ఆస్ట్రో-హంగేరియన్, రష్యన్ , జపాన్ సామ్రాజ్యాలు ప్రపంచంలో ప్రాబల్యం వహిస్తూ, దాన్ని తమ మధ్య విభజించుకున్నాయి. ఇటాలియన్, పోర్చుగీసు వంటి చిన్న తరహా సామ్రా జ్యాలు కూడా వుండేవి. ప్రపంచ జనాభాలో అధిక భాగం ఈ సామ్రాజ్యాలకు లోబడి వలసల లోనూ, అర్ధవలసలలోనూ జీవిస్తుం డేది.

ఈ పాత తరహా వలసవాదానికి రష్యన్ విప్లవం భరత వాక్యం పలికింది. అక్టోబర్ విప్లవానికి ముందు వచ్చిన మొదటి ప్రపంచ యుద్ధంలో అది మరణ శయ్య పై చేరింది. జార్ చక్రవర్తిని కూల దోసిన యాభయ్యేళ్ళలోనే భూమండలంపై ఎలాంటి సామ్రాజ్యం లేకుండాపోయింది.

అయితే అతిపెద్ద సామ్రాజ్యవాదమైన అమెరికా పరిస్థితి ఏమిటి? ఈ శతాబ్ది ప్రారంభంలోనే అమెరికా ప్రపంచంలో అతిపెద్ద బలమైన పెట్టుబడిదారీ శక్తిగా అవతరించే సూచనలు కనిపించాయి. మొదటి ప్రపంచ యుద్ధ తరుణంలో అమెరికా బ్రిటన్‌కన్నా ఆరురెట్లు ఎక్కువగా ఉక్కు ఉత్పత్తి చేయటం, 10 రెట్లు ఎక్కువ ఇంధనం వినియోగించటం, 4 రెట్లు అధిక పారిశ్రామికోత్పత్తి చేయడం (తలసరి లెక్కన) జరిగింది. 1914లో అమెరికా బొగ్గు, ఉక్కు, చమురు ఉత్పత్తులలో ప్రపంచంలో ప్రథమ స్థానం ఆక్రమించింది. మొదటి ప్రపంచయుద్ధం ముగిసేప్పటికి ఆర్థిక ఉత్పత్తిలో అది ఐరోపాను అధిగమించింది.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత సైనికరంగంలో, సామ్రాజ్యవాద కూటమిలో అమెరికా ప్రాబల్యం మరింత పెరిగింది. దాంతో ఇరవయ్యవ శతాబ్దం అమెరికాదనే మాట వినవచ్చింది. అయితే ఇది చరిత్ర పట్ల పైపై అవగాహన మాత్రమే. శక్తివంతమైన అమెరికా సామ్రాజ్యవాదాన్ని సోవియట్ యూనియన్ మాత్రమే సవాలు చేయగలిగింది. సోషలిస్టు వ్యవస్థపై ఆధారపడి అది ఆర్థికంగా, సైనికంగా సాధించిన అభివృద్ధే అందుకు కారణం. సోవియట్ విచ్ఛిన్నమయ్యేంతవరకు, శతాబ్ది ద్వితీయార్ధభాగమంతా ఈ సవాలు పై ఆధారపడిన రెండు ధృవాల వ్యవస్థనే చూసింది. అమెరికా విజయం సాధించినప్పటికీ, అది అజేయం కాదని, సోషలిజం మాత్రమే ప్రత్యామ్నాయం చూపగలదని దీని నుంచి తీసుకోవలసిన పాఠం.

రెండో విషయమేమిటంటే అమెరికా కూడా మారకపోలేదు. ఈ శతాబ్దంలో జర్మనీ, యూరప్, జపాన్ వంటి ఇతర పెట్టుబడిదారీ కేంద్రాలతో పోలిస్తే దాని ఆర్థికశక్తి తగ్గింది. అమెరికా శక్తిలో దీర్ఘకాలికంగా కొనసాగుతున్న ఈ క్షీణతా ధోరణిని దాని అత్యధిక సైనికశక్తి, ప్రపంచవ్యాపిత విస్తరణ కప్పిపుచ్చుతు న్నాయి. చైనా గనక ఇప్పటి అభివృద్ధి

→

నూతన సహస్రాబ్దికి స్వాగతం పలుకుతూ మా కష్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# దొడ్డా బ్రహ్మారెడ్డి & సన్స్

## L.P.G. డిస్ట్రిబ్యూటర్

HP GAS

డోర్ నెం: 9-1-172, స్టేషన్ రోడ్,
నరసరావుపేట - 522 601,
గుంటూరు(జిల్లా) ఫోన్ 22159, 22169



దొడ్డా రఘురామి రెడ్డి

రేటును కాపాడుకోగలిగితే వచ్చే శతాబ్ది మొదటి భాగంలోనే అమెరికాను అందు కోగలు గుతుంది. ఆ శక్తికి ఎదురవు తున్న బహుముఖ సమస్యకు ఇదే ఒక ఉదాహరణ. 21వ శతాబ్దం చైనా ఒక అగ్రరాజ్యంగా అవతరించే అవకాశంతో ఈ శతాబ్ది ముగుస్తుండడం సామ్రాజ్యవాదాన్ని మెత్తబరిచే వాస్తవం. అక్టోబర్ విప్లవంతో చైనాలో రగిలిన విప్లవోద్యమం సోషలిస్టు ప్రవాహాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకు పోతుంది.

సామ్రాజ్యవాదంపై పోరాటం చేయవచ్చని, జరుగుతోందని అక్టోబర్ విప్లవ పాఠం, 20వ శతాబ్దపు చరిత్ర చెబుతున్నాయి. ఈ యుగంలో అత్యంత శక్తివంతమైన వాటిలో ఒకటి సామ్రాజ్యవాద వ్యతిరేక ధోరణి.

ఈ శతాబ్దిలో రెండో ప్రధాన ప్రవాహం ప్రజాస్వామ్యం. ఈ శతాబ్దం ముగిసి పోతుండగా, బూర్జువా వర్గం "ప్రపంచ ప్రజాస్వామ్యం" ఘనత తానే స్వీకరించింది. పెట్టుబడిదారీ శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని అది ప్రజాస్వామ్యం-నియంతృత్వాల మధ్య పోరాటంగా చిత్రిస్తోంది. దురదృష్టవశాత్తు ఈ పనిలో అది కొంతవరకు జయప్రదమైంది. కమ్యూనిస్టు శక్తుల పొరబాట్లు, లోపాలు కూడా ఇందుకు కొంత కారణం.

సోవియట్ యూనియన్, ప్రపంచ మంతటాగల సోషలిస్టు శక్తులు చేసిన మహత్తర త్యాగాల వల్లనే ప్రజాతంత్ర వ్యతిరేక శక్తులపై పోరాటం, ఫాసిజంపై పోరాటం జయప్రదమయ్యాయి. బూర్జువా, కార్మికవర్గాల ఉమ్మడి కృషివల్లనే ఫాసిజం తుడిచిపెట్టబడింది. అయితే ప్రధానంగా సోవియట్ యూనియన్ సాగించిన దృఢమైన రాజీలేని పోరాటం యుగోస్లేవియా, ఇటలీ, ఫ్రాన్స్, గ్రీస్, మధ్య యూరప్ వగైరాచోట్ల ఫాసిస్టు వ్యతిరేక కమ్యూనిస్టులు ప్రదర్శించిన శౌర్యం పరిస్థితిని మార్చివేశాయనడంలో సందేహానికి ఆస్కారం లేదు. తూర్పుకు వస్తే జపాన్ ఫాసిజాన్ని చైనా కమ్యూనిస్టు గెరిల్లాలు ఎదుర్కొన్నారు. విచిత్రమేమంటే, కమ్యూనిస్టుల విజయం వల్లనే పాశ్చాత్య ప్రజాస్వామ్యం ప్రపంచంలో సురక్షితంగా వుండటానికి వీలు కలిగింది. ఇలాంటి ఇంకో విశేషం కూడా ఉంది. పాశ్చాత్య ప్రజాస్వామ్యం ఆర్థిక సామ్రాట్టులను కాపాడటానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలు జరిపింది. అయితే శాస్త్రీయ సోషలిస్టు శక్తుల ఒత్తిడివల్ల అది కొంత దిగివచ్చి, తమ వ్యవస్థలను ప్రజాస్వామీకరించాల్సి వచ్చింది. ప్రజాస్వామ్యం అంటే ఆర్థిక, సామాజిక రంగాలలో పౌరులకు సమాన హక్కులు కల్పించడమేనని ఆ శక్తులు ఆచరణలో చూపించాయి. తూర్పు యూరప్‌లోని "నియంతృత్వ" దేశాలు సృష్టించిన ఉదాహరణల అడుగుజాడల్లోనే బ్రిటన్, ఫ్రాన్స్, స్కాండినేవియన్ దేశాలు అన్నీ తమ పౌరులకు సంక్షేమ వ్యవస్థ ప్రవేశపెట్టాయి. నిరుద్యోగ, ఆరోగ్య, పెన్షన్ భృతులు కల్పించాయి. ఎనభయ్యవ దశకంలో



సోషలిస్టు దేశాలు సంక్షోభంలో చిక్కి, బలహీనమవగానే పాశ్చాత్య దేశాలలో ఇలాంటి సదుపాయాలు కాలరాయాలని, రద్దుచేయాలని దాడులు తీవ్రమయ్యాయి. పై రెండు అంశాల మధ్య ప్రత్యక్ష సంబంధానికి ఇదే నిదర్శనం.

అక్టోబర్ విప్లవం శక్తివంతమైన ప్రజాస్వామ్య ప్రభావాలు ప్రవేశపెట్టింది. వలస దేశాలలో అది ప్రతిధ్వనించింది. పశ్చిమదేశాలలో కూడా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వల్ల సాంఘిక అసమానత్వం నుంచి బయటపడని వర్గాలు కూడా దానిచే ప్రభావితమయ్యాయి. అక్టోబర్ విప్లవానంతరం పశ్చిమ యూరప్‌లోని విశాల కార్మికోద్యమం పోరాటాలు చేసి, ప్రధానమైన విజయాలు సాధించింది. రష్యన్ తిరుగుబాటు స్త్రీ పురుష సమానత్వానికి సంబంధించి ఇచ్చిన విప్లవ సందేశం తోనే మహిళల విముక్తి ఉద్యమానికి ఊపు వచ్చింది. 1914 లో గని కార్మిక సంఘాలనుంచి వచ్చిన ఒత్తిడి వల్లనే బ్రిటన్‌లో లేబర్ పార్టీ మహిళల ఓటు హక్కును చేపట్టింది. ఆ తర్వాత దశాబ్ద కాలానికి స్త్రీలకు ఓటుహక్కు కల్పించి, 1920 సమాన ఓటు హక్కు చట్టం ఆమోదించ బడటంతో బ్రిటన్‌లో మహిళలకు ఓటు హక్కు లభించింది. మహిళల ఉపాధి ఉన్నత విద్య విషయంలో సోవియట్ యూని యన్ తర్వాత జి.డి.ఆర్. బల్గేరియా వంటి దేశాలు పాశ్చాత్య దేశాలకు దారిచూపిం చాయి.

ఇరవయ్యవ శతాబ్ది ప్రజాస్వామ్యపు అనుభవాన్ని క్రోడీకరిస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. పెట్టుబడిదారీ ప్రజాస్వామ్యాలు రాజకీయ రంగంలో ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని మాత్రం బాగా నిలబెడుతూ అది ఆర్థిక రంగంలోకి చొరబడనివ్వకుండా చూశాయి. అసమాన ఆర్థికవ్యవస్థ, సంపదలో ఎగుడుదిగుడు రాజకీయ ప్రజాస్వామ్యంపై ఆంక్షలు విధిస్తాయి. మార్కెట్ వ్యవస్థలో సమాన హక్కులనేవి ఉండవు. సోషలిస్టు ప్రజాస్వామ్య చరిత్రకూడా చాలా అవాంతరాలతో కూడినదే. వర్గదోపిడీని అంతంచేసిన విప్లవ ప్రజాతంత్రసారాన్ని ముందుకు గొనిపోయి వ్యవస్థీకరించడం, నిజమైన సోషలిస్టు ప్రజాస్వామ్యాన్ని అమలు చేయడం జరగలేదు. రాబోయే శతాబ్ది ఈ ప్రజాస్వామీకరణను తప్పక చూస్తుంది.

మహిళల సమానత, విముక్తి కోసం పోరాటం 20వ శతాబ్దంలో ఊపందుకుని ముందుకు సాగింది. పైన చెప్పిన పురోగమనంలో రాబోయే శతాబ్దిలో ఆదొక ప్రధాన శక్తి అవుతుంది. శతాబ్ది చివరినాటికి అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల శ్రామికులలో 60 శాతం మహిళలున్నారు. వర్గరీత్యా కూడా వారు భావి విమోచన ఉద్యమాలలో ఒక కీలక పాత్ర వహిస్తారు.

ఇరవయ్యవ శతాబ్దిలో అనుభవం వర్గాలు లేదా చరిత్ర రద్దుకావడంతో ముగిసిపోదు. సహజ సంపదను ఉత్పత్తిచేసే శ్రామిక శక్తులూ భౌతిక, బౌద్ధిక శ్రామికులే చరిత్రను తీర్చిదిద్దే పాత్ర కొనసాగిస్తారు.

ఒక సిద్ధాంతంగా మార్క్సిజం ఈ శతాబ్దంలో మొత్తం మానవాళి ఆలోచన యావత్తు పరిధిని సుసంపన్నం చేసింది. చరిత్ర, అర్థశాస్త్రం, సంస్కృతి, రాజకీయ రంగాలలో విప్లవ సిద్ధాంతం సృజనాత్మక ప్రభావం ప్రసరించింది. ఆ సిద్ధాంతం జడాత్మకమైనది, మృతప్రాయమైనది కాదు గనక రాబోయే శతాబ్దిలో మరిన్ని నూతన రంగాలను జయించుతుంది.

పర్యావరణ సమస్యలు, స్త్రీపురుష సమానత్వం కోసం తపన, బడా పెట్టు బడికి ప్రాబల్యం ఉండే ప్రపంచ సంస్కృతికి ప్రతిఘటన, సమాచార విప్లవం, కమ్యూని కేషన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని సంకుచిత ప్రయోజనాల కోసం వినియోగించుకోవ డానికి వ్యతిరేకత వంటి సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలి. ఇందుకు మార్క్సిజం సైద్ధాంతిక, ఆచరణాత్మక కృషి అవసరమవుతుంది. సామ్రాజ్యవాద నిరంకుశత్వం అంతిమంగా మార్కెట్ శక్తులే మానవ విలువలపై తీర్పరులుగా ఉండే స్థితి లేని 21వ శతాబ్దిని అది సాధించుతుంది. *

నూతన శతాబ్దికి స్వాగతం పలుకుతూ...

# ఎన్.ఆర్.కె., కె.ఎస్.ఆర్. గుప్తా డిగ్రీ కాలేజి

నేలపాడు, తెనాలి ఫోన్ : 29000

గ్రూపులు
ఎం.పి.సి., మాథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్
మాథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్
మాథ్స్, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్
మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ
బి.ఎ., బి.కామ్., బి.బి.ఎం.

సెక్రటరీ అండ్ కరస్పాండెంట్
కొలిపాకుల వెంకట సుబ్బారావు

అధ్యక్షులు
డా॥ కొత్తమాసు సాంబశివరావు

ప్రిన్సిపాల్ : శ్రీ కొండా శివరామిరెడ్డి

BEST COMPLIMENTS

# యశస్వి నర్సింగ్ హోం

"అమ్మ" సంతాన సాఫల్య కేంద్రం

6/2 అరండల్ పేట, గుంటూరు, ఫోన్ - 243244
మరియు ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు, ఫోన్-212188.

ప్రసూతి, స్త్రీలవ్యాధులు ✚ ఎముకలు కీళ్ళ ప్రత్యేక అసుపత్రి

డా॥ Mrs ప్రసన్నయశస్వి, M.D., D.G.O.
గర్భిణీస్త్రీల, గర్భకోసవ్యాధుల నిపుణులు

అధునిక సదుపాయాలు
ట్రాన్స్‌వెజైనల్‌సోనోగ్రఫీ,
స్పెర్మకాన్‌సన్‌ట్రేషన్,
I.V.I.

డా॥ రమణ యశస్వి, M.S., (Ortho)
ఎముకలు, కీళ్ళ, పోలియో, నరములువైద్యనిపుణులు

ఆర్థోసదుపాయాలు
ఇలిజరోవ్, ట్రామా, ఫ్రాక్చర్లు
T.H.R., T.K.R. స్పోర్ట్స్ మెడిసిన్,
పోలియో, సెరిబ్రల్‌పాల్సి


44

# భారతదేశంలో సామాజిక పరివర్తన

19వ శతాబ్దం చివరి దశ నుంచి భారతీయ సమాజం అనేక మార్పులకు గురైంది. కుల, మత సంబంధాలలోనూ, సాంస్కృతిక రంగంలోనూ అనూహ్యమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. రాజకీయ, సామాజిక మార్పులు పరస్పరం పెనవేసుకుపోయి, నడిచాయి. వేల సంవత్సరాల చరిత్రగల భారత సమాజంలో పాతుకుపోయిన సంప్రదాయాలు, కట్టుబాట్లు విశ్వాసాలు సవాల్ చేయబడ్డాయి. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత రెండుదశల్లోనూ సంభవించిన మార్పులు ఇంకా కొనసాగుతూనే వున్నాయి. వీటిలో కొన్ని ప్రగతిశీలమైనవికాగా, మరికొన్ని ప్రగతి నిరోధకమైనవి. ఇవన్నీ భారతదేశంలో సామాజిక పరివర్తనకు దోహదం చేశాయి. హిందూ ముస్లింల ఐక్యత, ఘర్షణ, హిందూ సమాజంలో దళితవర్గాల ఉద్ధరణకు సాగిన ఉద్యమాలు వీటిలో ముఖ్యమైనవి. సామాజికంగానే గాక రాజకీయంగా జాతీయోద్యమానికి అనుకూలంగా, ప్రతికూలంగా ప్రజలను ప్రభావితం చేయడంలో ఈమార్పుల పాత్ర వుంది. వాటిని అర్థం చేసుకోకుండా సమకాలీన దేశ పరిస్థితిని అర్థం చేసుకోలేము. సామాజికాంశాల ప్రభావం అంతకంతకు పెరుగుతున్న దృష్ట్యా ఈ నేపథ్యాన్ని అధ్యయనం చేయడం మరింత అవసరమౌతుంది. రాజకీయరంగంలో కంటే కూడా సామాజికరంగంలో మార్పులు సాధించడం ఎంత సంక్లిష్టమైన విషయమో విదితమవుతుంది.

1757లో ప్లాసీ యుద్ధంలో ఫ్రెంచివారిని ఓడించిన తర్వాత ఇండియాపై బ్రిటీష్‌వారి ఆధిపత్యం సుస్థిరమైంది. అప్పటి నుంచి 1947లో వారు నిష్క్రమించేవరకు అంటే దాదాపు 200 ఏళ్ల కాలంలోనూ భారతీయ సమాజం తీవ్ర మథనానికి గురైంది. భారతదేశ చరిత్రలో తొలిసారిగా మౌర్యులకాలంలో ఏకీకృత కేంద్రపాలనా వ్యవస్థ నెలకొన్నది. మళ్ళీ మొగలాయి చక్రవర్తి అక్బర్ అలాటి విశాలమైన వ్యవస్థను స్థాపించగలిగారు. 1707లో ఔరంగజేబు మృతి తర్వాత పరిస్థితి మారింది. 1730లో మరాఠీలు మొగలాయిను సవాలు చేశారు. చివరకు 1739లో నాదిర్షా దాడితో మొగల్ పాలన అంతమైంది. అప్పటి నుంచి వేర్వేరు రాజులు, వారసుల మధ్య, విదేశీ పాలకుల మధ్య ఆధిపత్యానికై పోరాటాలు కొనసాగాయి. ప్లాసీ యుద్ధం బ్రిటీష్‌వారి ఆధిక్యతను స్థిరపరచినా, మరో వందేళ్ళకుగాని వారు నిలదొక్కుకోలేదు. స్వాతంత్ర్యం కోసం పోరాడ్డంలోనే రెండు దృక్పథాలున్నాయి. బ్రిటీష్‌వారు తమమతానికి చెందిన రాజును కూలద్రోసి అధికారం చేపట్టారని ముస్లింలు కోపంగా వుండేవారు. వారి దృష్టిలో స్వాతంత్ర్యం అంటే గత వైభవ పునరుద్ధరణే. ఆదృష్టితోనే వారు 1857 తిరుగుబాటులో పాల్గొన్నారు. 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటం ఓటమి తర్వాతే బ్రిటిష్ పాలన పూర్తిగా స్థిరపడింది. ఆ పోరాటంలో హిందూ ముస్లిములు అపూర్వమైన ఐక్యత ప్రదర్శించడం బ్రిటీష్‌వారికి ఆందోళన కల్గించింది. ఆ ఐక్యతను దెబ్బతీయకపోతే భారతదేశంలో తమ పాలన సాగదని వారు గ్రహించారు.

రాజా రామ్మోహనరాయ్

తెలకపల్లి రవి

అయితే అంతకు ముందునుంచే నూతన సామాజిక పవనాలు వీచడం ప్రారంభమైంది. 1828-35 మధ్య పాలించిన విలియం బెంటిక్ నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు. జన్మతః భారతీయులైనా ఆలోచనలో బ్రిటన్‌కు అనుకూలంగా వుంటూ, వారి ప్రయోజనాలు విశ్వసనీయంగా నెరవేర్చే సైన్యాన్ని తయారు చేసుకోవడం ఈ నూతన విద్యావిధానాల లక్ష్యాలని దాని రూపశిల్పి మెకాలే ప్రవచించారు! బ్రిటీష్ విద్యావిధానంతోపాటే భారతీయులపై పాశ్చాత్య భావాల ప్రసారం అధికమైంది. అధ్యయనం, పరిశోధన పెరిగాయి. అలా పెరుగుతున్నకొద్దీ వారిలో తమ చరిత్ర, సంస్కృతిపట్ల ఆసక్తి కూడా పెరగనారంభించింది. తత్ఫలితంగా పాత సంస్కృతి గొప్పదనే భావనతో వెనక్కు చూడటం మొదలైంది. ప్రముఖ పాశ్చాత్య పరిశోధకులు కూడా ఈ ప్రాచీన సంస్కృతిని ప్రశంసించడం వారికి మరింత బలం చేకూర్చింది. స్తబ్దంగా వుండే హిందూ సమాజంలో వచ్చిన మార్పు మతపరమైన భావాలను కూడా మేల్కొల్పింది. బెంగాల్ అతివాద నాయకులు కొందరు దేశ సేవ అంటే దేవీ పూజ అన్నట్లు మాట్లాడేవారు. బంకించటర్జీ వందేమాతరం గీతంలో కూడా ఈ

→

బంకిం ఛటర్జీ



అంబేద్కర్

*With Best Compliments From :*

# APTECH

## COMPUTER EDUCATION

4/7 Brodipet, GUNTUR-522 002.
Tel : 91-863-234336
E-mail Social@vsnl.com.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# శ్రీమతి కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి జూనియర్ & డిగ్రీ కళాశాలలు

నరసరావుపేట - 522 601, గుంటూరుజిల్లా

**మా జూనియర్ కళాశాల 1972లో, డిగ్రీ కళాశాల 1974లో ప్రారంభమైనాయి.**

**ది: 23-1-2000న మా జూనియర్, డిగ్రీ కళాశాలల రజతోత్సవం జరుగుతుంది.**

**మా కళాశాలలో ఈ క్రింది కోర్సులు ఉన్నాయి**

జూనియర్ కళాశాల

బయోలాజికల్ అండ్ ఫిజికల్ సైన్సెస్ (ఇ.మీ. & తె.మీ.)
మ్యాథమ్యాటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ (ఇ.మీ. & తె.మీ.)
కామర్స్, ఎకనమిక్స్, సివిక్స్ (తె.మీ.)
హిస్టరీ, ఎకనమిక్స్, సివిక్స్ (తె.మీ.)
ఒకేషనల్ కోర్సులు : ఆఫీసు మేనేజ్‌మెంట్ (తె.మీ.)
సెరీకల్చర్ (తె.మీ.), కంప్యూటర్ & ఇంజనీరింగ్ సైన్సెస్ (ఇ.మీ.)

డిగ్రీ కళాశాల

బి.ఏ. 1. ఎకనమిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్ (తె.మీ.)
2. మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ (ఇ.మీ.)
బి.కాం (ఇ.మీ.), (తె.మీ.)
బి.ఎస్సీ 1. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ (ఇ.మీ. & తె.మీ.)
2. మ్యాథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్‌సైన్స్ (ఇ.మీ.)
3. మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్‌సైన్స్ (ఇ.మీ.)
బి.సి.ఏ (ఇ.మీ.)

**పాలకవర్గం**

డా॥ గంగాధరరెడ్డి, అధ్యక్షులు శ్రీ నంద్యాల కోటిరెడ్డి, ఉపాధ్యక్షులు
శ్రీ దొండేటి కృష్ణారెడ్డి, ఎక్స్ ఎం.ఎల్.ఎ. కార్యదర్శి & కరస్పాండెంట్
శ్రీ దొడ్డా బాలకోటిరెడ్డి, ఎక్స్ ఎం.ఎల్.ఎ. కోశాధికారి
శ్రీ డా॥ ఎన్.కె. హరనాథబాబురెడ్డి, సభ్యులు
శ్రీ కాసు వెంకటకృష్ణారెడ్డి, ఎక్స్ ఎం.పి.
శ్రీ యన్నం వెంకటనర్సిరెడ్డి, జి.వి. కోటిరెడ్డి,
శ్రీ డా॥ మద్దూరి చెన్నారెడ్డి, కె.బాలహనుమంతారెడ్డి, అడ్వకేట్
శ్రీ గాదె చినబ్రహ్మారెడ్డి శ్రీ మన్నెం వేణుగోపాలరెడ్డి
శ్రీ ఎస్. వీరారెడ్డి, ప్రిన్సిపాల్, డిగ్రీ కళాశాల
శ్రీ వి. వీరారెడ్డి, ప్రిన్సిపాల్, జూనియర్ కళాశాల

ధోరణి ప్రతిబింబించింది. సాహిత్య, సాంస్కృతిక రంగాలలో కూడా పునరుజ్జీవనం ప్రారంభమైంది. తత్ఫలితంగా రెండురకాల ధోరణులు పొడ సూపాయి. ప్రాచీన విధానాలు వదిలిపెట్టి ఆధునిక ఇంగ్లీషు విద్య నేర్పవలసిందిగా రాజా రామ్‌మోహన్‌రాయ్ వంటి వారు పోరాడారు. ఆయన స్థాపించిన బ్రహ్మసమాజం కూడా హిందూమతంలో సంస్కరణల కోసం కృషి చేసింది. మరోవైపున స్వామి దయానంద సరస్వతి స్థాపించిన ఆర్యసమాజం గతమే గొప్పదన్న తరహాలో ఆధునికతకు వ్యతిరేకంగా వ్యవహరించింది. మహారాష్ట్రలో జ్యోతిబాపులే స్థాపించిన సత్యశోధక్ మండలి, అలీఘర్‌లో ముస్లిం విద్యారంగంలో సయ్యత్ అహ్మద్‌ఖాన్ ఉద్యమం, పార్శీలలో రెహ్మానాయ్ మధుబన్‌సభ ఇవన్నీ వివిధరకాలుగా సంస్కరణ భావాలను ప్రవేశపెట్టాయి.

జ్యోతి బాపూలే

దీనికి తోడు ఆర్థిక వ్యవస్థలోనూ, వర్గ సంబంధాలలోనూ వచ్చిన మార్పులు కూడా పలు విధాల ప్రభావం ప్రసరిం చాయి. ఐరోపా దేశాలలో వలె ఇండియాలో వర్తక సమాజం ఫ్యూడల్ శక్తులతో మొదట ఘర్షణపడలేదు. ఆ సమాజానికి లోబడే మనుగడ సాగించింది. మొగలుల పతనానంతరం దానిబలం పెరిగింది. చేతివృత్తిదారులు కూడా ఐరోపాలో వలె బలమైనశక్తిగా తయారుకాలేకపోగా అంతకంతకు దుర్భరస్థితిలో పడిపోతూ వచ్చారు. ఈస్థితిలో బ్రిటీష్‌వారితో సంపర్కంవల్ల కొత్త వర్గం పుట్టుకొచ్చింది. దుబాసీలు, తాన్యానులు (భాగస్వామి), ష్రాఫ్స్(క్యాషియర్స్), పైకార్లు (సామాన్లు పంపిణీ చేస్తూ, ఆర్డర్లు సేకరించే వారు) వగైరా పనులు చేసేవారు పెరిగారు. బ్రిటీష్‌పాలన మొదటగా స్థిరపడిన బెంగాల్ లోనే వీరు కూడా పెరిగారు. ఇంగ్లీషు పాలకుల ప్రయోజనాలు నెరవేర్చే ఒక వర్గం వెలిసింది. క్రమేణా ఇతర రాష్ట్రాలలో కూడా ఈ తరహాకు చెందిన వారు విస్తరించారు. భారతీయ భాషలు అభివృద్ధి చెందినకొలది మధ్యతరగతి విద్యాధికుల సంఖ్య పెరిగింది. ఇందుకుతోడు ఇంగ్లీషు మిషనరీలు క్రైస్తవమత వ్యాప్తికోసం కూడా ఈ భాషలను బాగా ప్రోత్సహించారు. పాలనా బాషలుగా వున్న సంస్కృతం, పర్షియన్ తొలగిపోయినందువల్ల అనివార్యంగా ప్రాంతీయ భాషల అభివృద్ధి అవసరమైంది. భారతీయ భాషలు యూరప్‌లో వలె పత్రికల ద్వారా పెద్దగా పెరగలేదు. అయితే పత్రికలు కూడా ఈ క్రమానికి తోడ్పడ్డాయి. బెంగాల్‌లో ప్రారంభమైన తొలి ప్రముఖ భారతీయ పత్రిక 'హిందూ పేట్రియిట్''లో ప్రభుత్వం పై తీవ్ర విమర్శలే వుండేవి.

1833 చట్టం ప్రకారం భారతీయ భాషలన్నిటికి సమాన ప్రతిపత్తి లభించింది. అయినా కీలకమైన స్థానాలలో ఆంగ్లేయులే వుండేవారు. 1850 నాటికి భారతీయ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి పెరిగింది. పత్తి, జనుము, టీ, కాఫీ, చమురు గింజలు వగైరా ఎగుమతి అయ్యేవి. అయితే ప్రభుత్వం వాటిపైన హోంఛార్జీలు అంటూ వసూలు చేస్తుండేది. ఈ విధంగా భారతదేశంలోని ముడిసరుకులను కొల్లగొట్టడంతో పాటు, తమ ఉత్పత్తులు అమ్ముకొని లాభాలు తరలించుకుపోవడానికి పరాయిపాలకులు ఎన్నో ఎత్తుగడలకు, నిరంకుశ చర్యలకు పాల్పడేవారు. దాదాబాయి నౌరోజీ, రమేష్ చంద్రదత్ వంటి వారు ఇందుకు వ్యతిరేకంగా సమాన వ్యాపారహక్కులకోసం డిమాండ్ చేయడం మొదలు పెట్టారు. 1870-1880 నాటికి అనేక సామాజిక సంస్థలు పెంపొందాయి. ఇవి స్వాతంత్ర్య పోరాటంతో మమేకమై పనిచేశారు. సరిగ్గా ఈదశలోనే బెంగాల్ విభజన ప్రకటించబడింది. ఈ విభజన పట్ల హిందూ, ముస్లిం వర్గాలు భిన్నమైన వైఖరి తీసుకున్నాయి. హిందూ జమీందార్లు దాన్ని వ్యతిరేకించారు. కాగా వారి చేతుల్లో దోపిడీకి గురవుతున్న ముస్లిం కౌలుదార్లు, పేదలు విభజనను సమర్థించారు. స్వదేశీ ఉద్యమం విదేశీ వస్తువుల బహిష్కరణకై పిలుపునివ్వడం వల్ల కూడా పేద ముస్లింలు విభజనను బలపరిచారు. విదేశీ వస్త్రాలు వారికి చౌకగా లభించుతుండడం ఇందుకొక కారణం.

ఈపరిస్థితిని ఉపయోగించు కుని విభజించి పాలించే ఎత్తుగడలకు బ్రిటన్ పాల్పడింది. ముస్లిములకు ప్రత్యేక నియోజక వర్గాలు ప్రకటించింది. ఆకారణంగా హిందూ పునరుజ్జీవనోద్యమంలో గణనీయమైన భాగం ముస్లిం వ్యతిరేక వైఖరి కూడా తీసుకుంది. స్వామి దయానంద సరస్వతి ఇందుకు సరైన ఉదాహరణ. అయితే అప్పటికే జాతీయోద్య మంలో గాంధీజీ స్థానం బలపడింది. ఆయన పట్ల గల గౌరవం వల్ల ముస్లిములు జాతీయోద్య మాన్ని బలపరచకపోయినా, తటస్థ వైఖరి తీసుకున్నారు. ఏమైనా హిందూ ముస్లిం విభేదాలకు కేవలం నాయకులుగాని, కేవలం బ్రిటీష్ ఎత్తుగడలు గాని కారణం కాదు. అంతకుమించిన ఆర్థిక భూమిక వుంది. ఉదాహరణకు తూర్పు బెంగాల్‌లో దోపిడీదార్లయిన జమీందారులు హిందువులు కాగా, రైతాంగంలో ముస్లింలు అధికం. ఈ విభేదాలకు బ్రిటీష్‌వారి ప్రోత్సాహం లభించిన మాట యధార్థం. 1916లో లక్నోలో కాంగ్రెస్ ముస్లిం లీగ్ కలసి పనిచేయాలని అవగాహనకు వచ్చేవరకు ఈ విభేదాలు తీవ్రమవుతూనే వచ్చాయి. ఆ అవగాహన కూడా నిరాఘాటంగా కొనసాగలేదు.

టర్కీలో ఖలీపాను బ్రిటీష్‌వారు కూలద్రోసినందుకు నిరసనగా ప్రారంభమైన ఖిలాపత్ ఉద్యమం జాతీయోద్యమంలో హిందూ ముస్లిం ఐక్యతకు కొత్త రూపమిచ్చింది. ఖిలాపత్ పునరుద్ధరణ నినాదం ప్రగతిశీలమైందేమీకాదు. కాని దానిలో ఉభయమతాల ప్రజలు ఉమ్మడి నాయకత్వంలో పాల్గొన్నారు. చివరిదశ వచ్చేసరికి ఈ ఉద్యమంలో కూడా మతభేదాలు పొడచూపాయి.

1923లో దేశంలో తొలిసారిగా మత కలహాలు జరిగాయి. మదన్‌మోహన్ మాలవీయ నాయకత్వాన హిందూ మహాసభ ఉధృతంగా మతతత్వ కార్యక్రమాలు చేపట్టింది. మసీదుల ముందు మేళతాళాలతో ప్రదర్శనలు, గోవధ వంటి సమస్యలు మతపరమైన ఉద్రిక్తతలకు దారితీశాయి. ఈ ఘర్షణల కారణాలపై ఉభయపక్షాల అభిప్రాయాలు భిన్నంగా వుండేవి. 1925లో దేశంలో 25 మతకలహాలు జరిగాయి. 1922-27 మధ్య జరిగిన 112 మతకలహాలలో 450మంది మరణించగా, 5000మందికి గాయాలు తగిలాయి. ఈ సమస్యపట్ల కాంగ్రెస్, లీగ్‌ల వైఖరిని కమ్యూనిస్టులు మొదటినుంచి విమర్శిస్తూ వచ్చారు. సాంస్కృతిక సంస్కరణలు, స్వాతంత్ర్యపోరాటం కలసి కొనసాగించాలని, సాంఘిక సమస్యలకు రాజకీయ సమస్యలు జతచేయాలని వారు చెప్పారు. అయితే స్వాతంత్ర్యానంతర భారతంలో హిందువులకు ఆధిక్యత

→

నూతన సంవత్సర శుభాకాంక్షలు

HP GAS

☎ : 72191

# వినుకొండ గ్యాస్ కంపెనీ

## ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్

కొత్తపేట, వినుకొండ

గుంటూరుజిల్లా.

**సయ్యద్ సలీమ్**

డిస్ట్రిబ్యూటర్

48

లభిస్తుందని ముస్లింలలో భయసందేహాలు వుండేవి. హిందువులలో కూడా బ్రహ్మణాధిక్యత వస్తుందని క్రింది కులాలవారు భయపడేవారు. 1909 తర్వాత ఈ కారణంగానే బ్రాహ్మణేతర ఉద్యమం ప్రారంభించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో జస్టిస్ పార్టీ, మహారాష్ట్రలో అదివరకే ఉన్న కొన్ని సంస్థలు ఈకోవకు చెందినవే. జస్టిస్ పార్టీ 1920లో మద్రాసు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పరచగలిగింది. దాంతో రాజకీయాలలో కొత్తకోణం మొదలైంది. ఆతర్వాత చాలాకాలానికి దళితసంఘాలు విడిగా ఉనికిలోకి వచ్చాయి.

దీన్ని ఉవయోగించుకోవడానికే ప్రభుత్వం 1932లో కమ్యూనల్ అవార్డు ప్రకటించి, దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల ఆలోచన ముందుకు తెచ్చింది. అందుకు వ్యతిరేకంగా గాంధీజీ ఆమరణ నిరాహారదీక్ష చేశారు. అంబేద్కర్‌కు ఆయనకు మధ్య కుదిరిన పూనా ఒడంబడిక అనంతరమే దీక్ష విరమించారు. ఈవిధంగా సమాజంలోని వేర్వేరు దొంతరలకు చెందిన వారు తమతమ హక్కులు, ప్రయోజనాలకోసం పోరాడుతుండగా ఉమ్మడి ఉద్యమాలు వారిమధ్య విభజనలు తగ్గించి, ఐక్యతాభావన పెరిగేందుకు దోహదపడ్డాయి. ఐక్య రైతు ఉద్యమాలు హిందూముస్లిం ఘర్షణలను చల్లబర్చాయి. నౌఖాలీలో గాంధీ అలాటి పోరాటాలే నిర్వహించారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రజాప్రయోజనాల కోసం రాజీలేని పోరాటాలు సాగించే క్రమంలోనే ప్రజలమధ్య ఐక్యత పెరుగుతుందని కమ్యూనిస్టులు గట్టిగా అభిప్రాయపడ్డారు. గాంధీజీ వైఖరి మరోలా వుండేది. జనసామాన్యాన్ని జాతీయోద్యమం వైపు ఆకర్షించడంలో ఆయన పాత్ర సాటిలేనిది. కాని ప్రజల సమరశీల పోరాటాలపట్ల మాత్రం ఆయన సానుభూతిగా లేరు. కాంగ్రెస్‌లో వుండి నాయకత్వం వహించి నడిపినప్పుడు, బయట నుంచి సలహాలు ఇచ్చినప్పుడు కూడా ఆయన వైఖరి అలాగే వుండేది. ఆవిధంగా కాంగ్రెస్, లీగ్‌ల ధోరణులు, బ్రిటీష్ ఎత్తుగడలు హిందూ ముస్లిం ఐక్యత పూర్తిగా వేళ్లూనకుండా ఆటంకమయ్యాయి. జాతీయోద్యమం ఉధృతమవుతూ రకరకాల మలుపులు తిరిగేకొద్దీ ఈ దిశలో బ్రిటీష్‌వారి ఎత్తుగడలు తీవ్రమై, మత విభజనలు మరింతగా రగుల్కొల్పాయి. అయితే మరోవైపున స్వాతంత్ర్య పోరాటం, నిరంకుశ స్వదేశీ సంస్థానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలు కూడా ఉధృతమైనాయి. అందులోనూ మత ప్రభావం కొంత వుంది. కేరళలోని ఉన్న ప్రావాయిలార్ హిందూరాజుకు వ్యతిరేకంగా ప్రజాపోరాటం మొదలైంది. తెలంగాణాలో ముస్లిం అయిన నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం నడిచింది. పోరాడే ప్రజల్లో మాత్రం హిందువులు అధికులు. అయినా ఈపోరాటాలు మత ప్రభావాలను అధిగమించి విశాల ప్రాతిపదికన సాగాయి. జాతీయోద్యమం చివరి వరకు వచ్చేసరికి మతకలహాలు పెనుసవాలుగా మారిపోయాయి. బ్రిటీష్ ప్రభుత్వంతో రాజీకి వచ్చేందుకు పైస్థాయిలో కాంగ్రెస్, లీగ్ నేతలు సిద్ధమవుతుండగా క్రింద మతకలహాలు రోజురోజుకు భయానక రూపం దాల్చాయి. చివరకు ఆ మారణహోమం మధ్యనే దేశానికి స్వాతంత్ర్యం లభించింది. ఆవారసత్వం ముద్రలు అలాగే మిగిలిపోయాయి. దేశం రెండుగా విభజించబడింది. ఏ శక్తులైతే ఈ పరిస్థితికి కారణమైనాయో అవి తర్వాత కూడా తమ రాక్షస రాజకీయం కొనసాగించాయి. అధికారంలోకి వచ్చిన బూర్జువావర్గం ఫ్యూడల్ అశేషాలు తొలగించకపోగా ఆ శక్తులతో కుమ్మక్కు కావడంవల్ల కుల, మతతత్వాలు, ఛాందసాలుకొనసాగాయి. ఆర్.ఎస్.ఎస్. కుదురు నుంచి వచ్చిన జనసంఘం / బి.జె.పి.లు మతోన్మాద రాజకీయాలతో ప్రజల్లో చీలికలు పెంచాయి. స్వాతంత్ర్యానంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరిగిన అసంతృప్తిని వీరు మతతత్వ మార్గంవైపు మళ్ళించారు. 1980వ దశకం చివరికాలంలో ఇది ప్రమాదకర రూపం తీసుకుంది. 1992 డిసెంబర్ 6న బాబ్రీమసీదు విధ్వంసంతో స్వాతంత్ర్యానంతర మతకలహాల ప్రజ్వలన తారాస్థాయికి చేరింది. లోక్‌సభలో బి.జె.పి. బలం క్రమేణా పెరిగి →



## మిలీనియం డోమ్

కొత్త మిలీనియం సందడిని చాలామంది చాలారకాలుగా సొమ్ము చేసుకుంటున్నారు. బ్రిటన్‌లో ఇందుకోసం అతివిశాలమైన 'మిలీనియండోమ్' నిర్మించారు. 20ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ డోమ్ ప్రపంచంలోనే అతి పెద్దది. బ్రిటీష్ భావాలు, సాంకేతిక పరిజ్ఞానం గురించి ఏడాది పొడుగున ప్రచారం చేసేందుకు దీన్ని వినియోగిస్తారట. కాలానికి సంకేతమైన 'గ్రీన్ విచ్'లో దీన్ని కట్టారు. 13 స్టేడియంలకు సరిపడా దీనిలో చోటు వుంటుంది.

పని, విశ్రాంతి, ఆటలు, ఆలోచనలు, పర్యావరణం వగైరాలకు సంబంధించిన అనేక అంశాలు దీనిలో వున్నాయి. మార్క్‌పిషర్, పీటర్‌గాబ్రియేల్ రూపొందించిన మల్టీమీడియా ప్రదర్శనలు 12వేల మంది ప్రేక్షకుల ఎదుట రోజుకు అయిదు సార్లు ఇవ్వడం అతిపెద్ద ఆకర్షణగా వుంటుందని అనుకుంటున్నారు. వీటిలో సందర్శకులు కూడా పాల్గొనే అవకాశముంటుంది.

నూతన సహస్రాబ్దిలోకి అడుగిడుతున్న సందర్భంలో శుభాకాంక్షలు

# గుంటూరుజిల్లా కేంద్ర సహకారబ్యాంక్ లిమిటెడ్

## కేంద్ర కార్యాలయము - తెనాలి పరిపాలనా కార్యాలయము, గుంటూరు

మాకు సహకరించుచున్న సభ్యసహకారసంఘ అధ్యక్ష, పాలకమండలి సభ్యులకు మరియు మా ఖాతాదారులకు కృతజ్ఞతాభివందనములు. నూతన శతాబ్దిలో జిల్లాలో సంపూర్ణ గ్రామీణాభివృద్ధికి, ఆర్థికవనరులు కల్పించుటలో ప్రముఖ పాత్ర వహించుటకు ఈ బ్యాంక్ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది.

### ప్రాధాన్యతాంశములు

1. రైతులకు కోరినమేరకు రుణ సదుపాయము
2. అన్ని బ్రాంచిలలో లాకర్స్ మరియు గోల్డ్ సదుపాయము
3. విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి రుణసదుపాయము
4. ఉద్యోగులకు రుణసదుపాయము
5. మహిళలకు వంటగ్యాస్ కొనుగోలు రుణాలు
6. నిరుద్యోగ యువతకు చేయూత, సి.ఎం.ఇ.వై. పథకం
7. చేతివృత్తులే జీవనాధారంగానున్న బడుగువర్గాలకు ఆదరణ పథకం
8. గ్రామీణ కుటీర పరిశ్రమల స్థాపనకు ఆర్థికసహాయం
9. గృహనిర్మాణం కొరకు రుణ సదుపాయము

### డిపాజిట్లపై చెల్లింపబడుచున్న వడ్డీరేట్లు

| | |
|---|---|
| 15రోజులనుండి 45రోజులవరకు | 6.0% |
| 46రోజులనుండి 90రోజులవరకు | 7.0% |
| 91రోజులనుండి 179రోజులవరకు | 8.0% |
| 180రోజులనుండి సంవత్సరంలోపు | 9.0% |
| సంవత్సరం మరియు ఆపైన | |
| రెండుసంవత్సరాల లోపు | 10.5% |
| 2సంవత్సరాలు మరియు ఆపైన | |
| 3 సం॥లోపు | 11.0% |
| 3 సంవత్సరములు ఆపైన | 12.0% |

ఈ బ్యాంక్‌లో డిపాజిట్ చేయండి - అధికవడ్డీ పొందుటతోపాటు గ్రామీణాభివృద్ధికి సహకరించండి

**ఎన్.సుబ్బరామయ్య**
జనరల్ మేనేజర్

**శ్రీ మానం వెంకటేశ్వర్లు**
అధ్యక్షులు మరియు పాలకవర్గ సభ్యులు



1998, 1999లలో దాని నాయకత్వాన మిశ్రమప్రభుత్వాలు అధికారం చేపట్టగలిగాయి. రాజకీయాలను మతాన్ని కలగాపులగం చేసే ఈ ధోరణివల్ల భారతీయ సమాజంలో విభేదాల విషం జొప్పించబడింది. బాబ్రీ మసీదును కూలగొట్టి రామమందిరం నిర్మించాలనే నినాదంతో సాగిన రథయాత్రలు, రభసలు కోట్లాది నిరుద్యోగ యువతను దారితప్పించడానికి కారణమయ్యాయి. ఈ మెజారిటీ మతతత్వానికి ప్రతిగా మైనారిటీలలో కూడా మత ఛాందసత్వం రెచ్చగొట్టబడింది. ఈ రాజకీయ క్రీడలో సహజంగానే మైనారిటీలు ఎక్కువగా నష్టపోయారు. ముస్లిం మతంలో రావలసిన సంస్కరణలు కూడా మతం రంగు పులుముకున్నాయి. హిందూ ఛాందసులు వాటిని ముస్లిం వ్యతిరేకత కోణం నుంచి లేవనెత్తడంలో తమ విశ్వాసాలకు హాని జరుగుతుందని ముస్లిం మైనారిటీలు ఆందోళన చెందారు. దీన్ని మతతత్వనేతలు బాగా ఉపయోగించుకున్నారు. ఇంకోవైపున మైనారిటీల పట్ల బుజ్జగింపు ధోరణులు మెజారిటీ మతానికి నష్టం తెస్తాయనే విధంగా హిందూ మతతత్వ నేతలు అసత్య ప్రచారాలకు కూడా పాల్పడ్డారు. క్రైస్తవులపై దాడులు, హత్యలతో ప్రమాదం మరింత తీవ్రమైంది.

హెచ్చుతగ్గులకు మారుపేరైన హిందూ కులవ్యవస్థ కూడా ఈ క్రమంలో అనేక ఒడుదుడుకుల నెదుర్కోవలసి వచ్చింది. అస్పృశ్యులుగా ముద్రవేయబడి తరతరాలుగా అణచివేతకు గురైన దళితుల సమస్య ఒక ప్రధానాంశంగా రంగంమీద కొచ్చింది. హిందూ మత పునరుద్ధరణ వాద ధోరణులు ప్రబలుతున్న కొద్ది తమ ప్రయోజనాలకు నష్టం కలుగుతుందని అట్టడుగు కులాలవారు, భయపడసాగారు. జాతీయోద్యమ నేతల్లో కొన్ని తిరోగామ ధోరణులు కూడా ఆభయాన్ని పెంచారు. రాజకీయంగా అతివాదులైన తిలక్ వంటి వారు కూడా సాంఘికంగా మితవాదానికి ప్రాతినిధ్యం వహించారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన గాంధీజీ హరిజనోద్ధరణను జాతీయోద్యమ అజెండాలో ముఖ్యాంశంగా చేర్చారు. దేవాలయ ప్రవేశం వంటివి దానిలో భాగమయ్యాయి. అయితే కులపీడనకు వెనుకగల ఆర్థిక కారణాలను, వాటి నివారణను గాంధీజి పట్టించుకోలేదు. పైకులాల వారి సహృదయత మేల్కొల్పడంపైనే ఆయన ఆధారపడ్డారు. ఇలాటి సంస్కరణలు దళితుల నిజమైన విముక్తిని సాధించజాలవని అంబేద్కర్ గట్టిగా వాదించారు. ముందే పేర్కొన్నట్లు దక్షిణాది రాష్ట్రాలలో ప్రారంభమైన బ్రాహ్మణేతర ఉద్యమం కూడా అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని సవాలు చేసింది. రాజకీయాధికార సాధనలో దళిత వర్గాలు, వెనుకబడిన వర్గాల స్థానం చాలా ముఖ్యమని ఆచరణలో రుజువైంది. స్వాతంత్ర్యానంతరం సోషలిస్టు నాయకుడు రామ్ మనోహర్ లోహియా దీన్ని ఒక సిద్ధాంతంగా చేశాడు. వెనుకబడిన కులాల (ఒ.బి.సి.) సమీకరణే రాజకీయాలలో ప్రధాన మన్న అభిప్రాయం ప్రబలడానికి కారణాల య్యాయి. 1967లో ఉత్తరభారత రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాల వెనుక ఈ ప్రభావం వుంది. 1983లో మండల్ కమీషన్ వెనుకబడిన కులాల రిజర్వేషన్‌పై నివేదిక వెలువరించడం ఇబిసి రాజకీయాలను తీవ్రతరం చేసింది. 80వ దశకం చివరలోనూ, 90వ దశకంలోనూ బహుజన్ సమాజ్‌పార్టీ వంటివి ఇలాటి విధానాలతో రాజకీయంగా నిదొక్కుకున్నాయి. 1990లో వి.పి.సింగ్ మండల్ కమిషన్ సిఫార్సులు అమలును ప్రకటించడం దేశ రాజకీయాలలో పెద్ద మలుపు అయింది. రిజర్వేషన్ అనుకూల, ప్రతికూల వాదనలు రాజకీయరంగాన్ని కల్లోలితం చేయడమే గాక సమాజంలో ఆయా తరగతుల ప్రజల మనోభావాలనూ ప్రభావితం చేశాయి. సామాజిక న్యాయం నినాదం కొత్త ఊపిరిపోసుకుంది. ఆర్థిక, రాజకీయ అంశాలతోపాటు సామాజిక పార్శ్వాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నప్పుడే సామాన్య ప్రజలకు నిజంగా న్యాయం జరుగుతుందని అందరూ అంగీకరించవలసి వచ్చింది. అయితే అదే సమయంలో కుల విభజనే సర్వస్వమని చెప్పే ఒంటెత్తు ధోరణులు కూడా బయలుదేరాయి. దోపిడీకి వ్యతిరేకంగా ఐక్యపోరాటం చేయవలసిన ప్రజలను ఇవి పరస్పర వ్యతిరేక శిబిరాలుగా చీల్చి వేస్తున్నాయి. ప్రజా ప్రయోజనాలకై విశాల పోరాటాలు నడిపే క్రమంలో ఐక్యత పెంపొందాలనే పరమసత్యం విస్మరించ బడింది. రాజకీయాధికారం అంటే కేవలం ఏదో ఒకస్థాయిలో పదవులు పొందడమే కాదని, ఆర్థిక చట్రంపై పట్టు లభించాలని గుర్తించడం లేదు. కుల, వర్గ పోరాటాలను అనుసంధానపరచవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పడానికి బదులు వాటిని పరస్పర విరుద్ధమైనవిగా పరిగణించే ధోరణులను పాలకవర్గం ప్రోత్సహిస్తోంది. ఈ కారణంగానే క్రింది కులాలవారిలో వచ్చిన సామాజిక చైతన్యం పెడదోవ పట్టించబడుతున్నది. అయితే పెచ్చుపెరిగిన మతతత్వాన్ని, అభివృద్ధి నిరోధక ధోరణులను ప్రతిఘటించ చడంలో ఈ చైతన్యం ముఖ్యపాత్ర నిర్వహిస్తూనే వుంది.

స్వాతంత్ర్య పోరాటకాలంలో వలెనే ఇప్పుడు సామాజిక, ఆర్థిక, రాజకీయ పోరాటాలను సమ్మిళితం చేయడం ప్రధాన సమస్య. ప్రపంచీకరణ పేరిట సామ్రాజ్య వాద చొరబాటు, ప్రభుత్వరంగ ప్రైవేటీకరణ, సరళీకరణ సామాన్య ప్రజల జీవనానికి ముప్పుతెస్తున్నప్పటికి అందుకు తగిన స్థాయిలో విశాల ప్రజా ఉద్యమం పెంపొం దడం లేదు. ఆయా తరగతుల సమస్యలనే చూసే ధోరణి పెరుగుతున్నది.

స్త్రీ, పురుష సమానత్వ సమస్య కూడా గతం కన్నా ఎక్కువగా తెరమీదకు వచ్చింది. జాతీయోద్యమంలో సహితం స్త్రీలు గణనీయమైన పాత్ర నిర్వహించారు. అయినా సంప్రదాయ సమాజం స్త్రీల సమానత్వాన్ని, వారికి వ్యతిరేకమైన మూఢచారాల నిర్మూలన అవసరాన్ని అంగీకరించలేదు. స్వాతంత్ర్యానంతర కాలంలోకూడా బాలికల వివాహవయస్సు పెంచే హిందూ కోడ్ బిల్లు వచ్చినపుడు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ స్వయంగా వ్యతిరేకించారు. కాంగ్రెస్‌లోని చాలామంది మతవాద నాయకులకు ఈవిషయంలో తిరోగామ భావాలే వుండేవి. 1986లో కూడా షాబాను కేసులో ముస్లిం స్త్రీలకు నష్టపరిహారం కోసం సుప్రీంకోర్టు తీర్పునిచ్చినప్పుడు అప్పటి రాజీవ్‌గాంధీ ప్రభుత్వం అందుకు వ్యతిరేకంగా చట్టం తెచ్చింది. ఆ తర్వాత కొంతకాలానికి రాజస్థాన్‌లో సతీసహగమన దురాచారం పునరావృతమైంది. మహిళల విద్యార్హతలు, బాధ్యతా నిర్వహణ ఎన్నోరెట్లు పెరిగిన వారిని కీలకస్థానాల్లోకి ప్రోత్సహించడం, వారి సంఖ్యకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం ఇప్పటికి ఎండమావులుగానే వున్నాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు ఆమోదం పొందడంలో పదే పదే విఫలమవుతున్నది. మరొకవైపున సమాజంలో పెరిగిన భద్రతారాహిత్యం, అరాచకత్వం, ధనదాహం మహిళలకు మరింత అభద్రత కలిగిస్తున్నాయి. వరకట్న హత్యలు, అత్యాచారాలు. ఆందోళనకరంగా పెరిగిపోతున్నాయి పెరిగే ప్రజా చైతన్యమే వీటన్నిటికి సమాధానం చెప్పాలి. *

నీటి వినియోగదారులకు
నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు



కావూరి లింగయ్య

# కావూరి లింగయ్య

ప్రెసిడెంట్
నీటి వినియోగదారుల సంఘం
దైద, గురజాల మండలం-522 415.
గుంటూరుజిల్లా.

---

రైతుసేవలో

మిలీనియం సంవత్సర శుభాకాంక్షలతో...

# 95, గంగడిపాలెం నీటివినియోగదారుల సంఘం

రేపల్లె, గుంటూరుజిల్లా.

శ్రీ కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు
అధ్యక్షులు

**1999-2000 సంవత్సరంలో**

మంజూరైన పనులు: 5 చేసిన పనులు : 4

★ పోటుమెరక డైరెక్ట్ ఛానల్ స్ట్రక్చర్స్ రిపేర్ రు.1.05లక్షల్లో
★ పాన్‌లగాడీ ఛానల్ కట్టలు 2.4 కి.మీటర్ల వరకు బలపర్చటం రు.1.03లక్షలు
★ రాజు ఛానల్‌పై 34 స్ట్రక్చర్స్ రిపేర్‌కి : రు.1.06లక్షలు
★ పాన్‌లగాడీపై రివెట్‌మెంట్ నిర్మాణం 150 మీటర్లవరకు రు.35వేలు

**సంఘంలోని డైరెక్టర్లు**

1. గొల్లపూడి శ్రీరామమూర్తి, చెన్నుపల్లివారిపాలెం
2. కొక్కిలిగడ్డ హరిశ్చంద్రుడు, కొత్తపాలెం
3. కర్రిపాముల నారాయణ, మోళ్ళగుంట
4. రామాని వెంకటనారాయణ, మోళ్ళగుంట
5. గడ్డిపాటి శ్రీహరి, రాజుకాల్వ
6. గడ్డిపాటి భాస్కరరావు, రాజుకాల్వ
7. తలసిల సీతారామయ్య, రాజుచెరువు
8. లంకె కోటేశ్వరరావు, లంకెవానిదిబ్బ

# శతాబ్ది శిరసున సైన్స్ కిరీటం

నాగసూరి వేణుగోపాల్

ఉషోదయవేళ విప్పారిన పుష్పం కనువిందు చేస్తుంది. కాని అంతకు ముందు రోజే మొగ్గయి, రాత్రి విచ్చు కుంటేనే ఇది సాధ్యం. కాలప్రవాహంలో రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు జలజల రాలిపడుతుండటం-మనిషి జీవితకాలంతో పోల్చలేం. మానవాళి నాగరికతను అమోఘంగా ప్రభావితం చేసిన విజ్ఞాన శాస్త్రం ప్రగతివంటి అంశాలను బేరీజు వేసినప్పుడు ఒక్క వందసంవత్స రాలు పెద్దగా సుదీర్ఘమైన వ్యవధికాదు.

సంకేతంగా రాళ్ళు వాడటం క్రీ.పూ. 24,00,000లో ప్రారంభంకాగా, వేటకు సోలతులు బాణాలు, అంబులు వాడటం క్రీ.పూ. 25,000లో మొదలైంది. అలాగే ఆకులు గల చక్రం మెసపటోమియాలో తయారైంది. క్రీ.పూ. 2000 సంవత్సరంలో చూశారా.... ఈ మూడు పరిశోధనలకు ఎంత ఎడంవుందో? వీటిని ఎవరు



ఐన్‌స్టీన్

కనుగొన్నారో మనకు వివరాలు తెలియవు. ఈ దృష్టితో చూసినప్పుడు వంద సంవత్సరాలు కాలపురుషునికి ఒక అంగకు కూడా సరిపడవు. అంతేగాక క్రీ.పూ. 200నుంచి క్రీ.శ. 14వ శతాబ్దందాకా విజ్ఞానశాస్త్రం దాదాపు స్తబ్దంగా కనపడుతుంది. అందువల్ల వంద సంవత్సరాలు పెద్ద వ్యవధి కాకపోయినా – 20వ శతాబ్దంలో సైన్స్ సాధించిన ప్రగతి విస్మయం కలిగిస్తుంది. జె.డి. బెర్నాల్ "సైన్స్ ఇన్ హిస్టరీ" అనే గ్రంథంలో పేర్కొన్నట్లు ఈ శతాబ్ది తొలి అర్థభాగంలో వచ్చిన పరిశోధనల సమాహారం – అంతవరకు మానవాళి సాధించిన సైన్స్ సంచయంకన్నా గొప్పదని పేర్కొంటారు. 1954లో మొదట ప్రచురితమైన ఈ పుస్తకంలో బెర్నాల్ వెలిబుచ్చిన అభిప్రాయమిది. కాగా, రెండవ అర్ధభాగంలో వచ్చిన ఆవిష్కరణల గురించి ఏమని వ్యాఖ్యానించివుండేవారో! మానవాళి చరిత్రలో వ్యవసాయం చేయడాన్ని మొదటి విప్లవంగాను, తర్వాత పారిశ్రామిక విప్లవం రెండవదానిగానూ పేర్కొంటారు. మూడవ విప్లవం సమాచార విప్లవం ఈ శతాబ్ది రెండవ అర్ధభాగంలో సంభవించింది. ఈ ప్రకారంగా మనం బేరీజు వేసినా ఈ శతాబ్దం ప్రగతి అద్భుతమైనది.

సహస్రాబ్దం అంచున వున్న మనం 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం చివరా సైన్స్ గమనాన్ని వీక్షిస్తే అది నిద్రమత్తులో నడిచే నడకకూ, శరవేగంగా సాగే పరుగుకూ ఎంత తేడావుందో అంతవుందని మనకు అవగతమవుతోంది. ఇప్పుడు చంద్రమండ లానికి కాదు, ఇతరగ్రహాలకు అంతరిక్ష పర్యటన యాత్రలు ఎంతో దూరంలో లేవని సూచనలు వస్తున్నాయి. కాని గంటకు 135 కి.మీ. నడిచే ఎలక్ట్రిక్‌కారును ప్రయోగా త్మకంగా తయారుచేసింది 1902లోనే. హెలికాప్టర్ 1907లో ఆవిష్కరించబడగా, పారాచూట్ 1912లో తయారైంది. 1926లో తొలుత రూపకల్పన చేయబడ్డ రాకెట్ 60 మీటర్లు మాత్రమే ఎగరగలిగినా 1956కు గంటకు 20,000 కి.మీ. వేగం అందుకో గలిగింది. చంద్రమండలంలో కాలనీలూ, అంగారకగ్రహంమీద అపార్ట్‌మెంట్లు అనే రీతిలో సాగుతున్న ఈనాటి అంతరిక్ష పరిశోధనల పాదముద్రలు ఎంత నెమ్మదిగా మొదలయ్యాయో ఆశ్చర్యమేస్తుంది.

ఒక్క వేగం విషయంలోనేకాదు, అన్నింటా ఇదే వేగం మనకు ప్రస్ఫుటమ వుతుంది. భౌతికశాస్త్రంలో ఆధునిక భౌతిక శాస్త్రం అనే విభాగంవుంది. 1895 సంవత్స రం తర్వాత వెలువడిన భౌతికశాస్త్ర పరి శోధనలు ఆధునిక భౌతికశాస్త్ర పరిశోధన లుగా పేర్కొనబడు తున్నాయి. వాస్తవానికి ఆ సమయంలో అణువు అనేది అత్యంత చిన్న కణమని, ఇక దాన్ని పగలగొట్టలేమని పరిగణింపబడింది. న్యూటన్ ప్రతిపాదించిన సిద్ధాంత చట్రాలు అన్నీ పూర్తిగా అంగీకరించబడి, ఇక వాటికి ఎటువంటి మార్పులూ, కొనసాగింపులూ అవసరంలేదని భావించబడింది. అయితే 1895-96 ప్రాంతంలో ఆవిష్కరించబడిన ఎక్స్‌కిరణాలూ, రేడియోధార్మికత కొత్త పరిశోధనలకు కొత్త జెండా ఊపాయి. దాంతో అప్రతిహతంగా ఎలక్ట్రాన్, న్యూట్రాన్, ప్రోటాన్ ఆవిష్కరణలు రావడం జరిగింది. నేడు పరమాణువులో దాదాపు రెండు వందలకుపైగా మౌలిక కణాలున్నాయని ధృవపడింది. ఇంకా ఎన్నో ఉండవచ్చు. ఈ సంవత్సరం నోబెల్ బహుమతి కూడా ఈ రంగపు పరిశోధనకు రావడమేకాదు, ఈ దశాబ్దంలో మూడుసార్లు నోబెల్ బహుమతిని ఈ రంగం కైవసం చేసుకుంది. ది బ్రాగ్లీ 'పదార్థతరంగ భావన' గానీ, ఎలక్ట్రాన్ 'తరంగ ప్రవృత్తి' గాని, ఐన్‌స్టీన్ సాపేక్షతా సిద్ధాంతంగాని, ఆటుతర్వాత వచ్చిన క్వాంటం సిద్ధాంతంగాని, అనిశ్చితత్వ సూత్రంగాని అద్భుత సంచలనాలు కలిగించాయి.

అసలు అణువును పగలగొట్టలేమని భావించబడటంతో 19వ శతాబ్దం ముగిసినా, అణువిచ్ఛేదంతో అమోఘశక్తి ఉత్పన్నం చేయవచ్చని ఈ శతాబ్దం మొదట్లోనే సైద్ధాంతికంగా భావించబడి ప్రపంచయుద్ధ సమయంలో అణుబాంబు రూపం పొందింది. రెండవ ప్రపంచయుద్ధ సమయంలో మానవాళినిని ఆటంబాంబు వేసినకాటు కిరాతక చిహ్నాలు నేటికీ సుస్పష్టంగా కనపడుతున్నాయి. మొదటి ప్రపంచయుద్ధం సముద్ర తలంపై జరగ్గా, రెండవ ప్రపంచయుద్ధానికి రంగస్థలం ఆకాశం కావడంలో సైన్స్ పాత్ర ఎంతోవుంది. సబ్‌మెరిన్స్



డార్విన్

రైఫిల్, విషవాయువు, టియర్‌గ్యాస్, క్లురిక్‌గ్యాస్ వాడకం తొలి 15సంవత్సరాల వ్యవధిలోనే మొదలైంది. యుద్ధాలు ప్రపంచయుద్ధాలు కావడానికి సైన్సును ఎంతగానో వాడటం జరిగింది. కేవలం సైన్స్ ప్రగతి మూలంగా మిలటరీ ఆయుధాలకు పదును మాత్రమేగాక టెలికమ్యూనికేషన్లు, ఇతర రంగాలలో వచ్చిన పరిణామాలతో యుద్ధం ఒకేసారి సర్వప్రపంచాన్ని భయపెట్టగలి గింది. నేడు ఎయిర్ టు ఎయిర్‌మిస్సైల్స్ దాకా ఈ మిలటరీ సామర్థ్యం ఎన్నో దేశాలకూ, ఎంతోమందిని కలవరపెడు తోంది. ఆయు ధాలుగల దేశాలు, ఆయుధాలు లేని దేశాలు అనే కొత్త విభజన నేడు మొదలైంది. అంతేకాదు ప్రపంచ శాంతి అందునా కొత్తగా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడి అరశతాబ్దం దాటిపోయింది. 'న్యూక్లియర్ వెపన్స్' తయారీకి దోహదపడిన మౌలిక పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలు తమ ఆవిష్కరణల వికృతరూపాలకు తల్లడిల్లవలసివచ్చింది.

ఇప్పుడు సైన్స్ అంటే టి.వి., కంప్యూటర్,

→

*With Best Compliments*

# JOCIL LIMITED

*(A Subsidiary of The Andhra Sugars Limited)*

Mail: BOX 216, ARUNDELPET P.O. GUNTUR-522 002, A.P.
FACTORY & Regd. Office: DOKIPARRU, **GUNTUR - 522 438**, A.P.

Phones: (0863) 290190/91/92 Fax: 0863-290090
E-Mail: jocil@ JOCIL.XEEVGA.xeemail.com .
Cable: JOCIL, GUNTUR

Manufacturers of:

**STEARIC ACID, OLEIC ACID,
OTHER FATTY ACIDS, FATTY ACID PITCH,
REFINED GLYCERINE, INDUSTRIAL OXYGEN,
TOILET SOAP AND SOAP NOODLES**

ఇంటర్‌నెట్ చిహ్నాలుగా భాసిస్తున్నాయి. కంప్యూటర్ రాకతోనే మూడవ విప్లవం-సమాచార విప్లవం శ్రీకారం చుట్టుకుంది. టి.విగాని, కంప్యూటర్‌గానీ ఏ ఒక్కరి పరిశోధనల ఫలితంకాదు. ఈ పరిశోధనలు పలువురు శాస్త్రవేత్తల కృషి ఫలితంగా టి.వి., కంప్యూటర్ లాంటి ఆవిష్కరణలతో తాజమహళ్ళు సాధ్యపడ్డాయి. 1901లో వైర్‌లెస్ రేడియో కమ్యూనికేషన్ ఊపిరి పోసుకుంది. 1904లో డయోడ్ వాల్వ్య, 1906లో ట్రయోడ్‌వాల్వు ఆవిష్కరించబడ్డాయి. అయితే 1948లో జాన్‌బర్డీన్, వాల్టర్ హెచ్. బ్రిట్టయిన్, విలియం షాక్లీ గార్లు ట్రాన్సిస్టర్ రూపకల్పన చేయడంతో ఎలక్ట్రానిక్ విప్లవం పురుడుపోసుకుంది. తర్వాత పది సంవత్సరాలకు ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ (ఐసి) రావడంతో "సూక్ష్మంలో మోక్షంగా" అన్నీ కుంచించుకుపోయాయి. దీనితో మొదలైన ఎలక్ట్రానిక్స్ ఆవిష్కరణలు కమ్యూనికేషన్ రంగంలో ప్రవేశించడంతో ప్రపంచం చిన్న గ్రామంగా మారిపోయింది. ఫోన్లు, ఫాక్స్, ఫాసిమిలి, ఐ.ఎస్.టి., టి.వి., టెలికాన్ఫరెన్స్ ఇంటర్‌నెట్, కేబుల్‌టీవీ ఇలా ఆవిష్కరణల జలపాతంలో మానవాళి తడిసి ముద్దుచుకుపోతోంది.

20వ శతాబ్దంలో దూరాన్ని, కాలాన్ని జయించగలిగాం. అణువును విచ్ఛిన్నం చేయడమే కాదు, పరమాణువులను సంశ్లేషణ చేయగలిగాం. ఒక టెలిస్కోపు మాత్రమేకాదు, మైక్రోస్కోపు కూడా కొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించింది. ఒక్కసారి వైద్యశాస్త్రంలో వచ్చిన నోబెల్ బహుమతుల వివరాలు చూద్దాం.

1902 – మలేరియా (రోనాల్‌రాస్)
1904 – జీర్ణవ్యవస్థ (ఐవాక్ పర్‌లాల్)
1905 – క్షయ (రాబర్ట్‌కోల్)
1906 – నరాల వ్యవస్థ (కెమిలోగోల్గి)
1907 – ప్రోటోజోవా, రోగం చార్లెస్ లావెరిన్)
1908 – రోగనిరోధకత్వం (పాల్ ఎర్లిచో)

ఇలా మొదలైన పరిశోధనలు కణరసాయనశాస్త్రం, కంటినిర్మాణం, మెటబాలిజం, ఇన్సులిన్, రక్తవిభజన, ఎంజైములు, రక్తహీనత, విటమిన్లు, ని, గి క్రోమోజోములు ఇలా సాగుతుందీ జాబితా. కలరా, క్షయరోగాలు దేవుని శాపాలని భావించబడే స్థితిని నిర్మూలించగలిగే స్థితికి వచ్చాం. వంధ్యత్వం కూడా శాపమనే భావననుంచి మానవశారీరక లోపమనే అవగాహనకు రావడమే కాదు, టెస్ట్‌ట్యూబ్‌లో ప్రకృతికార్యాన్ని ఫలప్రదంగా నిర్వహించడం జరిగి రెండు దశాబ్దాలైపోయింది. అంతేకాదు, నేడు అవి ఏదోకణంనుంచి మరో 'నకలు' జీవిని తయారుచేయగల క్లోనింగ్ సామర్థ్యం సాధ్యపడింది.

వైద్యరంగంలో సాధ్యపడిన ఆవిష్కరణలతో రోగాల గండాలు గడిచి, మనిషి ఆయుర్దాయం పెరిగింది. ఒక్క మనదేశంలోనే గడిచిన 50సం॥ మనిషి సగటు ఆయుష్షు రెట్టింపు అయింది. అంతేకాదు, శిశుమరణాలు బాగా తగ్గడంతో జనాభా అడ్డూ, అదుపూ లేకుండా పెరుగుతోంది. పెరిగిన జనాభాతో అవసరాలు పెరిగాయి. అన్వేషణ మొదలైంది. సహజవనరులు పెంచుకోవడానికిగానీ, వాటి ఉత్పత్తి పెరగడానికి



న్యూటన్

సైన్స్ అవసరమైంది. దాంతో రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు పెరిగాయి. హరితవిప్లవం అంటూ భుజాలు ఎగురవేస్తూ మనం నేల నోట రసాయనాలు కుమ్మరించి ధాన్యం పితుక్కున్నాం. అయితే నేడు నేలతల్లి వృక్షం కాలుష్యమయం కావడమేగాక, పండినపంట పొట్టలో ఈ రసాయనాల చిరునామా కనపడటం ప్రారంభించింది. బంగారు బాతుగుడ్డు కథలాగా అత్యాశతో మనం సహజవనరులను విషతుల్యం చేసుకోవడంతో కొత్త భావన మన స్ఫురణకు వచ్చింది. అదే పర్యావరణం. ఈ సంగమస్థానంలో మనిషి పరిధికూడా తేటతెల్లమైంది. 70వ దశకందాకా మనం రియాక్టయ్యే ప్రతిదీ మనలను ప్రభావితం చేస్తుందని మనకు బోధపడలేదు. పెరిగే వాతావరణం ఉష్ణోగ్రతతో కరిగే మంచుగడ్డలూ, కలిగే ఓజోన్ పొర కన్నాలతోపాటు పలు రకాల పర్యావరణ కాలుష్య ఫలితాలు కనపడుతున్నాయి. ఈ కాలుష్య స్థూలస్థాయినుంచి ఆవిష్కరణల ఫలితంగా జన్యుస్థాయికి చేరాయి. అందుకు నేడు జెనెటికల్లి మోడిఫైడ్ ఫుడ్, క్రాప్స్, టెర్మినేటర్‌లాంటి విత్తనాలు యావత్ ప్రపంచాన్ని గగ్గోలు పెట్టిస్తున్నాయి. పదార్థం, శరీరంలోకే చూడటం కాదు మనోవాల్మీకంలోకి కూడా తొంగిచూడటం ఈ శతాబ్దంలోనే ప్రాధాన్యత సంతరించుకుంది. భౌతికశాస్త్రాల్లో ఐన్‌స్టీన్, జీవ పరిణామానికి సంబంధించి డార్విన్ ఎంత కుదుపు కుదిపారో సైకాలజీతో ఫ్రాయిడ్ అంత కుదుపు కుదిపారు. కలల వివరణకు సంబంధించిన సిద్ధాంతం 1900లోనే సిగ్మండ్ ఫ్రాయిడ్ ప్రతిపాదించారు. మనిషి ప్రవర్తననూ, ఆలోచనలనూ ఫ్రాయిడ్ సైన్స్ రీత్యా విశ్లేషించడానికి కృషిచేసి, విజయం సాధించారు. సైకాలజీ కేవలం మనసు అవి మాత్రమేగాక మనిషి లైంగికావసరాలు, ప్రవృత్తులను విశ్లేషించి సంప్రదాయ భావనలకు గండికొట్టింది.

ఈ ఆవిష్కరణల ప్రస్థానంతో పాటే మనకు స్పష్టంగా కనపడే దుష్ఫలి తాలు

1. అణ్వాయుధాల భీతి, 2. పెరిగే జనాభా
3. పర్యావరణకాలుష్యం, 4. పెరిగినయాంత్రిక జీవనం
5. విచ్చలవిడితనం, భోగలాలసత, ఇంటర్‌నెట్‌లో సెక్స్
6. మానవ క్లోనింగ్, టెర్మినేటర్ సీడ్స్‌లాంటి బయోటెక్నాలజీ భయాందోళనలు
7. విశృంఖల వినిమయతత్వం
8. స్పెషలైజేషన్ వేలం వెర్రి

ఈ శతాబ్ది మొదట పాదార్థిక పరిశోధన అణువు అంత:కుహరాలలోకి పోవడంతో మొదలై, అణువిస్ఫోటనం ఒకవైపూ, ట్రాన్సిష్టర్, ఐ.సి., మైక్రోచిప్, కంప్యూటర్, టీవీ, ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీవైపూ సాగింది. ఇంత సూక్ష్మ రీతిలో పరిశోధన సాగడానికి అనువైన పరికరాలు, పద్ధతులూ రూపొందించ బడ్డాయి. ఈ సౌకర్యాలు, సౌలభ్యాలూ జీవశాస్త్రంవైపు అనువర్తించడంతో కొత్త శాస్త్రాలు బయలు దేరాయి. కొత్తరంగాలు ఆవిష్కృత మయ్యాయి. అలా పెంపొందిందే బయో టెక్నాలజీ, జెనెటిక్ ఇంజనీరింగ్. మరోరకంగా చెప్పాలంటే ఈ శతాబ్దాన్ని పాదార్థిక పరిశోధన ఆక్రమిస్తే, రేపటి శతాబ్దాన్ని జీవపాదార్థిక పరిశోధన వ్యాపిస్తుందని సూచనలు కనపడుతు న్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది శాస్త్రవేత్తలు రేపు రాబోయేది జీవ సాంకేతిక ప్రపంచమని కూడా పేర్కొంటున్నారు. ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీవైపు పరిణితి పుష్పించిం దని, ఇక కేవలం ఇటువైపే సంచలనాలని అభిప్రాయ పడుతున్నారు. ఆధునిక భౌతికశాస్త్రం కలిగించిన సంచలనంకన్నా ఎక్కువస్థాయిలో రేపు జీవసంబంధమైన అద్భుతాలు వీలవుతాయని భావిస్తున్నారు. ఇక్కడ జీవరహితమైన పదార్థంతో వచ్చిన ఆవిష్కరణలే విచిత్రాలూ, కాలుష్యాలు కలిగించినప్పుడు జీవపదార్థ పరిశోధనలు ఎంత విస్మయం, గగ్గోలు కలిగించాలి? సరిగ్గా ఈ విషయంలో నైతిక సూత్రాలు, చట్టాలు అవసరమవుతున్నాయి. గ్లోబల్ ఎథిక్స్ కమిటీలు ఏర్పడుతున్నాయి. విపరీతంగా వచ్చిపడుతున్న ఆవిష్కరణలను ఆకళింపు చేసుకోవడానికి సాధ్యంకాదు కనుక విభిన్న విభాగాలు ఏర్పడ్డాయి. స్పెషలైజేషన్లుగా వృద్ధిచెందాయి. ఈ సందోహంలో ఈ విభాగాలమధ్య సంబంధాన్ని మనం మరచిపోతున్నాం. దాంతో సామాజికశాస్త్రాల ప్రభావం ఏమిటో, ప్రాధాన్యత ఎంతో మనం అర్థం చేసుకోలేకపోతున్నాం.

ఇదివరకటిలాగాక నేడు రేడియో, టీవీ, పత్రికలు, ఇంటర్నెట్‌ద్వారా ప్రపంచం ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో ఇతర ప్రాంతాలకు తెలుస్తోంది. ఇదికూడా సైన్స్ ఆవిష్కరణల ఫలితం. అయితే ఈ సైన్స్ ప్రగతి ఏమిటి? ఎందుకు? ఎవరికి? అని సమాజం ఆధారంగా ఆలోచన పెరగాల్సిన అవసరం ఎంతోవుంది. దీనికి తోడ్పడే రీతిలో 'సైన్స్ లిటరసి' పెంపొందాలి. సైన్స్ ప్రయోగాలూ, ఫలితాలు, పర్యవసానాలు ప్రయోగశాల పరిధులు దాటి జనబాహుళ్యంలోకి రావాలి. దానికి తోడ్పడేవిధంగా సి.పి. స్నో పేర్కొన్నట్లు రెండు సంస్కరణల మధ్య వారధి నిర్మించబడి శాస్త్ర, సాంకేతిక సమాచార ప్రసారం సవ్యంగా జరగాలి. దీనికి శాస్త్రవేత్తలు, మీడియా, రచయితలు దోహదపడాలి. సైన్స్ సమాజ కళ్యాణానికి తోడ్పడాలి.

→

# నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

# భాష్యం విద్యాసంస్థలు

1 "భాష్యం" మన జిల్లాలో విద్యాకుసుమాలు వికసింజేయుటకు 1993లో స్థాపించిన ఈ సంస్థ నేటివరకు ఎన్నో కలికితురాళ్ళను కీర్తి కిరీటంలో చేర్చుకొని నేడు తన "విజ్ఞానజ్యోతులును" మన జిల్లాలోనేకాక రాష్ట్రవ్యాప్తంగా ప్రకాశింపచేయుచున్నారు.

2. విద్యార్థుల విద్యావికాసానికి మానసిక ఉల్లాసం, ప్రశాంతమైన వాతావరణం ముఖ్యం. దానికి అనుగుణంగా పట్టణానికి దూరంగా విశాలమైన భవన సముదాయాన్ని నిర్మించి, ఆశ్రమ వాతావరణం కల్పించింది.

3. కుసుమాలు ఎచ్చట ఉన్నా పరిమళం వెదజల్లుతాయి. వెన్నెల ఉన్న చోట చల్ల దనం ఉంటుంది. అదే విధంగా "కష్టేఫలి" అనే దానిని నమ్మి "భాష్యం" నుండి వెల్లివిరిసిన మరోరెండు అణిముత్యాలు "లిటిల్‌భాష్యం", "భాష్యం జూనియర్‌కళాశాల".



4. కాలేజీస్థాయిలో కూడా క్రమశిక్షణతో ముందుకు సాగుతూ "బాష్యంకళాశాల" స్థాపించి ర్యాంకులు సాధిస్తూ చదువుల సాగరంలో "దిక్సూచి"గా నిలిచింది.

5. ఉత్తమ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారు ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించే విధంగా కృషి చేస్తూ చిరకాలంలోనే చిరస్మరణీయలైన విజయకేతనంతో ముందుకు సాగుతున్నది.

6. రామానుజం 3వజయంతిని పురస్కరించుకొని, సృజనాత్మక మేధాసంపత్తిని వెలికితీసేందుకుగాను, ఎవరూ నిర్వహించని రీతిలోమేథ్స్, క్విజ్‌ను నిర్వహించి విజయవంతం చేయడం జరిగింది.

7. జిల్లాలోని విద్యార్థుల ప్రతిభాపాటవాలను వెలికితీయుటకు భాష్యం స్థాపించిన నాటినుండి "భాష్యం టాలెంట్‌టెస్ట్"లు నిర్వహిస్తూ బాలల భవిష్యత్తు బంగారు బాటవైపు ప్రయాణించుటకు పోత్సహిస్తున్నాము.




బి. రామకృష్ణ డైరెక్టర్

భాష్యం విద్యాసంస్థలు,
3వలైను, చంద్రమౌళినగర్, గుంటూరు.
ఫోన్: 354109, 242051.

# 20వ శతాబ్దపు ముఖ్య ఆవిష్కరణలు

1900 - బ్లాక్ బాడి సంబంధించి మాక్స్‌ప్లాంక్ సూత్రం ప్రతిపాదన క్వాంటం సిద్ధాంతం సూచనలు
- బఠాణీ మొక్కలకు సంబంధించి మెండెల్ సిద్ధాంతాన్ని హ్యూగో డివ్రయ్యస్ బలపరచడం
- గామా కిరణాల ఆవిష్కరణ

1902 - ఫొటోఎలెక్ట్రిక్ఎఫెక్ట్ మీద మరింత అధ్యయనం
- హార్మోన్‌ల ప్రాధాన్యతను విలియం బైలెస్, ఎర్నెస్ట్ స్టార్‌లింగ్ బలపరచడం

1903 - Chromosomes theory of Heredity ని సటన్ ప్రచురించడం

1905 - ఫోటాన్ భావన, Special Theory of Relativity లను అల్బర్ట్ ఐన్‌స్టీన్ ప్రతిపాదించడం

1908-09 - ఆల్ఫాకిరణాల విక్షేపణం పై రూథర్ ఫర్డు పరిశోధనలు

1909 - Genr, Genotype, phenotippe అనే పదాలను విల్‌హెల్మ్ జాకన్‌సెన్ వాడటం

1910 - వారసత్వ లక్షణాలకూ, సెక్స్‌కూ సంబంధం వుందని మోర్గాన్ కనుక్కోవడం.

1911 - రూథర్ ఫోర్డు పరమాణు కేంద్రక ఆవిష్కరణ
- విశ్వకిరణాల.మీద విక్టర్ ఫ్రాంజ్ అధ్యయనం

1913 - Correspondence principle ను నీల్స్‌బోర్ ప్రతిపాధించడం.

1914 - రూథర్‌ఫోర్డు Proton Theory ని ప్రతి పాదించడం.

1916 - ఐన్‌స్టీన్ Theory of General relativity

1922 - ఫ్రెడెరిక్ బ్యాంటింగ్, చార్లెస్ బెస్ట్ యిన్ సులిన్‌ను తయారు చేయడం.

1923 - ఎలెక్ట్రాన్ల తరంగ-కణ ప్రవృత్తిని బాయిస్ దిబ్రాగ్లీ ప్రతిపాదించడం.

1925 - పాలీ 'ఎక్స్‌క్లూషన్ ప్రిన్సిపల్' ప్రతిపాదన

1926 - ఎర్విన్ ష్రుడింజర్ "వేక మెకానిక్స్" పరిశోధన తొలి రూపం

1927 - పాల్ డిరాక్ "క్వాంటం ఎలెక్ట్రోడ్రినమక్స్"
- హైసన్‌బెర్గ్ "అనిశ్చతత్వ సూత్రం"
- బోర్ "కాంప్లిమెంటాలిటి" భావన

1928 - అలెగ్జాండర్ ఫ్లెమింగ్ పెన్సిలిన్ ఆవిష్కరణ

1931 - ' న్యూట్రిన్' వుంటుందని పౌలి ప్రతిపాదన
- 'పాజిట్రాన్' వుంటుందని డిరాక్ ప్రతిపాదన

1932 - జేమ్స్ ఛాడ్విక్ 'న్యూట్రాన్' ఆవిష్కరణ

1934 - ఐరిన్, ఫ్రెడ్రిక్ జూలియట్ క్యూరీలు కృత్రిమ రేడియో ధార్మికతను ఆవిష్కరించడం

1938 - ఫెన్సిలిన్‌ను వైద్య రంగంలో ఎర్నస్ట్‌బి. చెయిన్, హోవార్డ్ వాల్టర్ ఫ్లోరీలు వాడటం.

1942 - మొట్ట మొదటి అణబాంబు నిర్మాణం

1945 - హిరామి, నాగసాకిల మీద అణుబాంబు ప్రయత్నం

1947 - రేడియో కార్బన్ డేటింగ్ విధానాన్ని విలార్డ్ ఫ్రాంక్ లిబీ రూపకల్పన
- బెల్ లాబరేటరీలో విలియం షాక్లి బృందం ట్రాన్సిస్టర్ ఆవిష్కరణ

1948 - జార్జిగామోక్, రాల్ఫ్ అల్ఫర్, రాబర్ట్ హార్మన్‌లు విశ్వం పుట్టుకకు సంబంధించి "బిగ్‌బ్యాంగ్ థియరి"ని ప్రతిపాదించడం.

1951 - తొలివాణిజ్యపరమైనకంప్యూటర్UNIVAC నిర్మాణం
- ప్రయోగాత్మక బ్రీడర్ రియాక్టర్ నిర్మాణం

1952 - న్యూక్లిర్ రియాక్టర్‌లో తొలి ప్రమాదం
- గర్భనిరోధక మాత్ర తయారి

1953 - డి.ఎన్.ఎ. అణువుకు డబుల్ హెలిక్స్ నిర్మాణం వున్నట్టు ఫ్రాన్సిస్ క్రిక్, జేమ్స్ వాట్సన్ ఆవిష్కరణ

1954 - పోలియో వాక్సిన్‌ను బోనాస్ సాక్ తయారి
- న్యూక్లియర్ సబ్ మెరిక్ ప్రారంభం

1957 - కృత్రిమ ఉపగ్రహం 'స్ఫుత్నిక్' ప్రయోగం

1958 - పాలపుంత అధ్యయనానికి రేడియో టెలిస్కోపు వాడటం
- "ఎక్స్‌ప్లోరర్" ఉపగ్రహం భూకక్ష్యలోకి ప్రవేశించడం

1959 - సోవియట్ రష్యా చంద్ర గ్రహశోధన

1960 - క్వాజర్స్ ను (Quasars) కనుక్కోవడం (అలన్ శాండేజ్, థామస్ మాథ్యూస్)
- థియోడర్ హెచ్. యమ్.యన్. విజయవం తంగా ప్రయోగాత్మక 'లేజర్'

1961 - అంతరిక్షంలో - భూకక్ష్యలు తొలి మానవుడు యూరీగ గారిన్

1962 - సమాచార ఉపగ్రహం "టెల్‌స్టార్"ను అమెరికా ప్రయోగించడం.

1963 - తట్టు, అమ్మవారుకు వాక్సిన్

1969 - డోరతి హడ్‌కెన్ B 12 విటమిన్ నిర్మాణం గురించి పరిశోధన
- చంద్రుని మీద నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ దిగడం

1970 - ఆర్.ఎన్.ఎ.ల, ఐ.ఎన్ఎ. లకు సంబంధించి వైరస్‌లోని ఎండ్రిమ్ - తొలి క్రెడిటిక్ యింజ నీరింగ్ పోకడను హోవర్డ్ ఎం.టి.ఎన్. డేవిడ్ బాల్టిమోర్ ఆవిష్కరించడం.
- హర్‌గోవింద ఖురానా తొలిసారి జన్యువును సంశ్లేషించడం

1973 - 'స్కైలాబ్' ప్రయోగం
- గడ్డ కట్టిన పిండం నుంచి దూడ జననం

1976 - అంగాకరశోధనకోసంవైరింగ్-1, -2ల ప్రయోగం
- పని చేజే సింథటిక్ జన్యువును ఖోరానా ను తయారు చేయడం

1980 - పరమాణువును విడిగా ఫొటో తీయడం.
- DNA నిర్మాణానికిసంబంధించి అధ్యయనం

1983 - కృత్రిమ క్రోమోజోమ్‌ను ఆంద్ర్యూ డబ్ల్యు ముర్రే, జాక్ డబ్ల్యు సోస్టాక్ సృష్టి.

1985 - అంటార్కిటికా ప్రాతంలో ఓజోన్ పొరలో చిల్లు వుందని గమనించడం

1986 - ఛాలెంజర్ ప్రమాదంలో ఐదుగురి మంది మరణం
- సోవియట్ 'మీర్' ప్రయోగం
- రష్యాలో చెర్నోబిల్ న్యూక్లియర్ ప్లాంట్ ప్రమాదం

1990 - కేబుల్ టెలిస్కోపు ప్రారంభం

1991 - గామారే అబ్జర్వేటరీ ప్రయోగం

1993 - పెద్ద ప్రేగు క్యాన్సర్‌కు కారణమైన జన్యువును గుర్తించడం

1994 - షు మేకర్-లెవీ-9 తోకచుక్క గురుగ్రహాన్ని ఢీకొనడం
- కాన్సర్ నిర్మూలనకు తోడ్పడే TAXOL ను నిక్లాక్ బృందం తయారు చేయడం.

1995 - పదార్థానికి ఐదవ స్థితి వుందని ప్రయోగాత్మకంగా ధృవీకరించటం.

1997 - క్లోనింగ్ ద్వారా 'దాలీ' గొర్రెపిల్ల జననం
- అంగారక గ్రహంపై పాత్ ఫైండర్ దిగడం
- అంతరిక్షంలోకి వెళ్ళివచ్చిన కల్పనాచావ్ల

1998 - న్యూట్రినో ఉపకరణానికి ద్రవ్యరాశి వుందని స్పష్టంకావడం (యింతవరకు లేదని భావించేవారు)
- క్లోనింగ్ ద్వారా జన్మించి 'దాలి' తల్లికావడం
- పరం - 10,000 సూపర్ కంప్యూటర్‌కు భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించడం
- చంద్రునిమీద నీరు వుందని స్పష్టంచేయడం

1999 - క్లోనింగ్'దాలి'కిత్వరగా-తనతల్లిని పోలినముదిమిలక్షణాలు రావడం.

*

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# ప్రగతి పథంలో నిడమర్రు గ్రామపంచాయతీ

### మంగళగిరి (మండలం), గుంటూరుజిల్లా



తురకా ఆల్‌ఫ్రెడ్
సర్పంచ్

| తురకా ఆల్‌ఫ్రెడ్ | కట్టెపోగు ప్రకాశరావు | తాడిబోయిన కోటేశ్వరరావు |
|---|---|---|
| సర్పంచ్ | ఎం.పి.టి.సి. | ఉపసర్పంచ్ |

**సభ్యులు:** భీమిరెడ్డి శంకరరెడ్డి, బేతపూడి సుజాత, కొత్తపల్లి నాగేశ్వరరావు, గాదె ధనలక్ష్మి, భీమవరపు మోహనరెడ్డి, కుర్రా బ్రహ్మం, కుర్రా పుల్లారావు, కట్టెపోగు బాబూరావు, కట్టెపోగు పానకాలు, మండిపూడి సలోమి, ఎమ్మెల మాణిక్యరావు, కట్టెపోగు భారతి, మర్రెడ్డి లక్ష్మి, గాదె శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కం బిల్ కలెక్టర్.

**అభివృద్ధి పనులు:** ఇ.ఎ.ఎస్.లో ఊరచెరువు లోతుచేయుటకు రు. 5,00,000/- ముర్తికుంట లోతుచేయుట రు. 4,00,000/-, పోలయ్య కుంట నిర్మాణం రు. 2,00,00/- గండి డొంక నిర్మాణం రు. 1,50,000/-

**జన్మభూమి పనులు:** గండి డొంకకు రోడ్డువేయుటకు రు. 1,50,000/-, పాముల డొంక నిర్మాణం రు. 50,000/- ఎర్రవాగు నిర్మాణం 2,00,000/- 10వ ఆర్థికసంఘం పనులు: దళితవాడలో రు. 92,000/-, రు. 50,000/- సిమెంట్ రోడ్డుల నిర్మాణం, జడ్.పి. నిధులు రు. 1,00,000/-లతోను, గ్రామంలో సిమెంట్ రోడ్డును డ్రైన్‌ల నిర్మాణం రు. 85,000/- సిమెంట్ రోడ్డుల నిర్మాణం

**జె.ఆర్.వై. పనులు:** రు. 2,00,000తో గండిడొంక, పరిమిడొంక, దళితవాడ నుండి సినిమాహాలు డొంకల నిర్మాణం రు. 4,00,000 పి.డబ్ల్యుయస్. స్కీం, విస్తరణ, అంగన్‌వాడీ బిల్డింగ్‌ల నిర్మాణం, జడ్.పి. నిధులు నిడమర్రు నుండి తాడికొండ డొంక నిర్మాణం, రు. 1,00,000/- ఎం.ఎల్.ఎ. గ్రాంటు పరిమి డొంక నిర్మాణంనకు రు. 50,000.

---

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

# నరసరావుపేట తాలూకా డాల్ మిల్లర్స్ అసోసియేషన్

రిజిస్టర్ నెం. 34/1984
వినాయక దేవాలయము దగ్గర,
మెయిన్ రోడ్, నరసరావుపేట-522602.
☎ : 22898

| ప్రెసిడెంట్ | సెక్రటరీ | ట్రెజరర్ |
|---|---|---|
| **వై.ఎల్.కాంతారావు** | **పి.వెంకటేశ్వర్లు** | **జె.ఎల్.శేఖర్‌బాబు** |
| ☎ మిల్లు : 24778, 23026<br>ఇల్లు : 22778. | ☎ మిల్లు: 23698 | ☎ : 22618 |

# తెలుగునాట ఆధునిక నాటకరంగం

కావ్యేషు నాటకం రమ్యం; నాటకాన్తంహి సాహిత్యం అని, సాహిత్య ప్రక్రియలలో నాటకానికి అగ్రతాంబూల మిచ్చారు. కాని దానిననుసరించి మన పూర్వకవులెవరూ తెలుగులో నాటకాలు వ్రాయలేదు. 20వ శతాబ్దంలోనే అది వికసించింది.

ఆంధ్ర నాటకరంగం తొలిదశ ఈనాటికి నూటపదకొండు సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. ఆనాటి ప్రజాసామాన్యానికి అందుబాటులో వున్నవి జానపద కళారూపాలు మాత్రమే.

నాటి జానపద కళారూపాలైన కురవంజి, యక్షగానం, వీధినాటకం, తోలుబొమ్మలాటలు, పగటివేషాలు, బుర్రకథలు, జముకుల కథలు, హరికథలు, పిచ్చుకుంటుల కథలు, కాటమరాజు కథలు, హరిహరి పదాలు మొదలైన చిత్ర విచిత్రమైన నూటయాభై కళారూపాలు ఆంధ్ర ప్రజలనుర్రూతలూగించాయి. వారి విజ్ఞాన వినోద వికాసాలకు తోడ్పడ్డాయి. ఆంధ్రదేశంలో ఆనాటికి చెప్పుకోదగ్గ నాటక కళాభివృద్ధి అంతంతమాత్రమే. దేశమంతా బ్రిటీష్ ప్రభుత్వ బానిసత్వంలో మగ్గుతున్న రోజులవి.

ధార్వాడవారు ఆంధ్రదేశమంతా పర్యటించి వెళ్ళిన తరువాత తెలుగు నాటకరంగ వికాసానికి అనేక నాటక సమాజాలు తోడ్పడ్డాయి.

పూనా సాంగ్లీ నాటక సమాజం, బాలీవాలా థియేటర్, జంఖండికంపెనీ, దాదాబాయి తూంలే కంపెనీ, రిప్పన్ థియేటర్, సిర్వియా కంపెనీ, రాజ్జీ కంపెనీ, గూహరాబ్‌మాడి థియేటర్, సిం.కన్నయసెట్టి కంపెనీ, నటేశం కంపెనీ, గుబ్బి వీరన్న థియేటర్, పృథ్వీ థియేటర్ మొదలైన అనేక నాటక సమాజాలు హిందీ నాటకాలు ప్రదర్శించి అధునాతన రీతుల్లో ఆంధ్రనాటకరంగానికి ఊతమిచ్చాయి. అన్ని పట్టణాల్లోనూ నాటకోత్సాహం వెల్లివిరిసింది. బళ్ళారి, రాజమండ్రి, బందరు, గుంటూరు వంటి చోట్ల నాటక సమాజాలు వెలశాయి.

పై సమాజాలు ఆంధ్రదేశపు పట్టణాల్లో ప్రదర్శనలిచ్చి వెళ్ళిన తరువాతే, అప్పటి వరకూ మనవారు ఉపయోగించే కాగడాలూ, చెక్కనగలూ, అర్ధళపు పూతరంగులూ పోయి వాటిస్థానే వారు ప్రవేశపెట్టిన గాజుదీపాలు, ముఖానికి ఉపయోగించే నాజూకు రంగులు, దగదగమెరిసే హారాలు, పరదా, చమ్కీదుస్తులూ, క్రింది నుండి

బళ్ళారి రాఘవ

పైకి పోయే తెరలూ, పక్క తెరలూ, తెరలకు హంగుగా ఉండే పైన వ్రేలాడే జుల్సూ వచ్చాయి. ధార్వాడ వారి నాటకాలు హిందీలో వుండేవి. నాటక ప్రారంభంలో నటి సూత్రధారుల సంభాషణలూ, విదూషకుని హాస్య ప్రసంగాలు, ఛలోక్తులూ, మధ్యమధ్య కథావిధాన ప్రకటన

**మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి**

మొదలైన విషయాలన్నీ తెలుగునటుల్ని ఆకర్షించాయి.

1900 సంవత్సరం నాటికి తెలుగు నాటక రచన, తెలుగు నాటక రంగం పూర్ణవికాసం పొందుతూ వున్నాయి. నాటకాలన్నీ గ్రాంథిక భాషలో ఉండేవి. ఈ స్థితిలో వ్యావహారిక భాషలో కూడా నాటకాన్ని ఉత్తమంగా వ్రాయవచ్చని గురజాడ కన్యాశుల్కాన్ని రచించి, ఆంధ్రనాటక రంగంలో ఒక నూతనోత్తేజాన్ని కలిగించారు. విజయనగరంలో ఆనందగజపతి మహారాజు నాటకరంగాన్ని చాలా ప్రోత్సహించారు. నెల్లూరులో వేదం వెంకటరాయశాస్త్రి ఆంధ్రభాషాభిమాన సంఘం, ఏలూరులో మింటేవారి నాటకసమాజం, నర్సాపురం, పిఠాపురంలో నాటకసమాజాలు 1906, 1907 ప్రాంతంలోనే కళారంగానికి ఎంతో సేవ చేశాయి. మైలవరం బాలభారతి, తెనాలి శ్రీకృష్ణ హిందు థియేటర్, కాకినాడ యంగ్‌మన్స్ హాపీక్లబ్, విశాఖపట్నంలోని విక్రమదేవవర్మ ఆధ్వర్యంలోని సమాజాలు నాటకరంగానికి ఎంతో తోడ్పడ్డాయి. వీరేశలింగంగారి ప్రభావంతో సాంఘిక నాటకాల ప్రదర్శన బాగా ఊపందుకుంది.

బళ్లారి రాఘవ బళ్ళారి నుండి మద్రాసు వరకు, మద్రాసు నుండి బరంపురం వరకు నాటకరంగంలో నూతన విప్లవాన్ని తీసుకువచ్చారు. ఆయన తొలిసారిగా విజయవాడలో ప్రదర్శన లిచ్చారు. ఆంధ్రనాటక రంగంలో పాతుకుపోయిన పాత పద్ధతులకు స్వస్తి చెప్పారు. రచయితలకు, నటులకు కొత్తదనం ప్రతిపాదించారు. స్త్రీ పాత్రలు స్త్రీలే ధరించాలని ఎలుగెత్తి చాటారు. నటీనటులకు శిక్షణకోసం 1924లో గూడవల్లి రామబ్రహ్మం, బి.టి.రాఘవాచార్యులు 'భరతముని' బృందం అనే పేరుతో ఒక నాటకశాలను స్థాపించారు. కాని, అట్టేకాలం నిలువలేకపోయింది.

ఆనాటి నటులందరూ ఎంతో క్రమశిక్షణతో ఈ నాటకాలను ప్రదర్శిం చారు. ఆనాటికీ, ఈనాటికీ ఆ నాటకాలు సజీవంగా శాశ్వత నాటకాలుగా నిలిచి వున్నాయి. ఆ తరువాతి కాలంలో కంట్రాక్టు నటకుల చేతులలోనూ, వృత్తినాటక సంఘాల చేతులలోనూ పడి ఈ నాటకాలు కొంత అపఖ్యాతి పాలయ్యాయి.

1920 నుంచి, 30వరకూ సత్యాగ్రహపు రోజులు 1930 నుండి, 39వరకు ఆర్థిక మాంద్యం, నటీనటుల స్థితిగతులూ, నాటకసమాజాల స్థితిగతులూ దుర్భరంగా వున్నాయి. ప్రారంభదినాలలో వున్న నాటకతృష్ణ క్రమేపీ చల్లబడుతూ వచ్చింది. స్వయంగా నాటక సమాజాలను పోషించే దాతలు తగ్గిపోయారు. ఈ రోజుల్లోనే కాంట్రాక్టర్లు బయలుదేరారు.

సమిష్టి కృషి అంతరించి వ్యక్తి స్వార్థం ఎక్కువైంది. నాటకాలను రసాభానగా తయారుచేశారు. వన్సుమోరు విధానానికి అవకాశమిచ్చారు. స్టేజీమీద వివిధ రకాల పాటలు మొదలుపెట్టారు. నాటకం నకాలానికి ప్రారంభమవడం లేనేలేదు. రిహార్సల్స్ లేకుండా నలుగురూ నాలుగు పక్కల నుంచి వచ్చి ఎవరి చిత్తం వచ్చినట్లు వారు నాలుగు పాటలు, పద్యాలు పాడి, ఎవరి కిరాయి వారు పుచ్చుకుని తెల్లారేసరికి

→

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

ప్రగతి పథంలో

# పిడుగురాళ్ళ గ్రామ పంచాయతీ

భావనాసి యల్లారావు

తన్నీరు వెంకట్రావు

## గుంటూరు జిల్లా.

సర్పంచ్: భావనాసి యల్లారావు

**సభ్యులు:**

| | |
|---|---|
| వెన్ను ఉషారాణి | 1వ వార్డు |
| మోటమర్రి రామారావు | 2వ వార్డు |
| యడవల్లి సైదారావు | 3వ వార్డు |
| గుర్రం గురవయ్య | 4వ వార్డు |
| చింతేటి పద్మజ | 5వ వార్డు |
| ఆముదాల సీతమ్మ | 6వ వార్డు |
| వడవల్లి సాంబశివరావు | 7వ వార్డు |
| పిల్లి భారతి | 8వ వార్డు |
| తాడిమళ్ళ సుభద్రమ్మ | 9వ వార్డు |
| యరగాని వెంకటేశ్వర్లు | 10వవార్డు |
| నూనె భారతి | 11వ వార్డు |
| వర్ల రత్నం | 12 వార్డు |
| చల్లా సీతారామిరెడ్డి | 13వ వార్డు |
| పఠాను మాబు | 14వ వార్డు |
| వేముల శివపార్వతి | 15 వార్డు |
| కంపా రంగారావు | 16 వార్డు |
| కుంచాల కోటేశ్వరరావు | 17వ వార్డు |
| పసుపులేటి కృపానందం | 18వ వార్డు |
| షేక్ అబ్దుల్లాసాహెబ్ | 20వ వార్డు |

- సిమెంట్ రోడ్లు– 31
- తారురోడ్డు– 1
- గ్రావెల్ రోడ్లు– 72
- మట్టిరోడ్లు– 18
- కమ్యూనిటీ హాల్స్– 6
- స్కూలు భవనాలు– 2
- ప్రధాన డ్రైనేజీలు– 4 కి.మీ.
- 10వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 7 లక్షల 90 వేలతో పనులు పూర్తి
- గ్రామ పంచాయతీ సాధారణ నిధుల నుంచి 73 పనులకుగాను 14.60 లక్షలు ఖర్చు

**సిబ్బంది:**

తన్నీరు వెంకట్రావు, ఇ.ఒ.
షేక్ షహీద్‌జాన్, జూనియర్ అసిస్టెంట్ 1
యన్. సైదులు, జూనియర్ అసిస్టెంట్ 2
యన్. శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్
పఠాన్ ఖాసిం, బిల్‌కలెక్టర్ 1
యం. గురవయ్య, బిల్ కలెక్టర్ 2
ఎస్.కె. జమాల్ సైదా, అటెండర్

60

ఎవరికి వారే యమునాతీరేలాగ త్రోవపట్టేవారు. ఎవరికి డబ్బు ఇవ్వకపోయినా నాటకమే ఆగిపోయేది. కంట్రాక్టర్లు టిక్కెట్లు అమ్మి సొమ్ము చేసుకుని దొడ్డిదోవన పారిపొయ్యేవారు. ప్రేక్షకులు నాటకాలను తిట్టడం, తెరలు చించటం వంటి బీభత్సానికి దారి తీసింది.

ఆంధ్రదేశంలో కంట్రాక్టు నాటకాలు, వృత్తి నాటకసంఘాలు ఏర్పడి నాటకరంగం అధోగతిలో పడిపోయే రోజులలో నాటకరంగాభివృద్ధికి పాటుపడాలనే ఉద్దేశ్యంతో తెనాలిలో 1929లో ఆంధ్రనాటక కళాపరిషత్తు ఏర్పడింది. నాటి నుంచి నేటివరకు ఎన్నో పరిషత్తులు జరిపి, నాటకపోటీలు నిర్వహించి ఎంతోమంది ఽఽ ాధకులను సన్మానించి ఔత్సాహిక నాటకరంగానికి ఒక కొత్త ఉత్సాహాన్ని బలాన్ని చేకూర్చింది. తద్వారా ఎందరో రచయితలు కొత్త నాటకాలను వ్రాశారు. ఎన్నో ఉత్తమ నాటకాలు వెలుగులోకి వచ్చాయి. ఎందరో ఉత్తమ నటులుగా తీర్చిదిద్దబడ్డారు. కళాపరిషత్తు అభివృద్ధికోసం, కాశీనాథుని నాగేశ్వరరావు, రఘుపతి వెంకటరత్నం, వనారస గోవిందరావు, బట్టి పూర్ణయ్య పంతులు, విశ్వనాథ కవిరాజు, కాజ వెంకటరామయ్య, కొత్తపల్లి లక్ష్మయ్య, ఎం.ఆర్.అప్పారావు, పసల సూర్యచంద్రరావు, యర్రోజు మాధవాచార్యులు మొదలైనవారు ఎంతగానో పాటుపడ్డారు. ఈ విధంగా ఆంధ్రనాటక కళాపరిషత్తు నవ్య నాటకరంగంలో ఒక నవ చైతన్యాన్ని కలిగించింది.

ఆంధ్ర నాటకరంగంలో అత్యంత ప్రాముఖ్యం వహించేది సురభి నాటకాల చరిత్ర. ఆంధ్రనాటకరంగం ప్రారంభంతోపాటే సురభి నాటకరంగం కూడా సమాంతరంగా నడిచింది. స్వతహాగా మహారాష్ట్రకు చెందిన సురభివారు బ్రిటీష్‌వారిచే ఈనాములు పొంది కడపలో నివాస మేర్పరుచుకున్నారు.

తరువాత కడపజిల్లాలో వున్న సురభి గ్రామంలో నాటకాలను ప్రారంభించారు. అలా 1895లో ప్రథమంగా కీచకవధ నాటకాన్ని ప్రదర్శించారు. సురభి నాటక సంస్థ సంస్థాపకులు వనారస గోవిందరావు, మరెందరో గొప్ప కళాకారులుగా వర్ధిల్లారు. అలా వారి కుటుంబాలన్నీ నాటకాలనే వృత్తిగా చేసుకున్నారు. మన నాటకరంగంతోపాటు వారూ పట్టణాలు మొదలు పల్లెలవరకు నాటకాలు ప్రదర్శించారు.

వారే నాటకాలు వ్రాసుకోవడం, పురుషులు పురుష పాత్రలనూ, స్త్రీలు స్త్రీ పాత్రలనూ, పిల్లలు బాల పాత్రలను ధరించేవారు. వారే తెరలను పెయింటింగ్ చేయటం, దుస్తులు కట్టుకోవడం, సంగీతాన్ని కూర్చుకోవడం, పక్కా హాలును రేకులతో నిర్మించుకోవడం, ప్రచారం చేసుకోవడం, ఒక వూరి నుంచి మరోవూరికి బండ్లమీద సామానంతా వేసుకుని మరోవూరిలో హాలును నిర్మించడం, హాలుపక్కనే కాపురముండటం, ప్రతిరోజూ టైము ప్రకారం రోజుకొక నాటకం ప్రదర్శించటం - అలా 20 నాటకాలవరకూ ప్రదర్శించేవారు.

పావలా మొదలు పది రూపాయలు కలెక్షన్ వచ్చినా క్రమం తప్పకుండా నాటకాలాడేవారు. వారి నాటక ప్రదర్శనలలో రంగురంగుల ఫోకసింగ్ లైట్లు, స్ప్రింగ్ వర్కుతో భూమిలోనుంచి లక్ష్మీదేవి ప్రసన్నం కావటం, నారదుడు వైరువర్కు ద్వారా ఆకాం నుండి భూలోకంలో ప్రత్యక్షమవడం, హనుమంతుడు సముద్రం దాటి లంకకు వెళ్ళడమూ, దేవుళ్ళ ప్రత్యక్షాలు అంతర్ధానాలు, మొదలైన ట్రిక్కులన్నింటినీ ప్రవేశపెట్టి ప్రజలను ఆకట్టుకున్నారు.

అలా నూరు సంవత్సరాలు 30 తెలుగు నాటకాలను వేలసంఖ్యలో ఆంధ్రదేశ మంతటా ప్రదర్శించారు. ఎంతోమంది ఉత్తమనటులుగా వెలుగొం దారు. సురభి కమలాబాయి, సురభి బాల సరస్వతి, కోటేశ్వరి, పూర్ణిమ మొదలైనవారు సినీ ఆర్టిస్టులుగా వెలుగొందారు.

రానురాను నాటకాలకు ప్రజల ఆదరణ తగ్గిపోయింది. ప్రభుత్వం వారి విషయం పట్టించుకోకపోవడంతో సమాజాలన్నీ మూలబడిపోయి, సామానుల నమ్ముకొని జీవిస్తున్నారు.

ఆంధ్ర నాటకరంగ చరిత్రలో 1943 నుండి 1949 వరకూ ఒక ఉజ్వల నాటకసంస్థ నడిచింది. అదే ప్రజానాట్య మండలి. ఒక ఉధృత వాతావరణంలో రెండవ ప్రపంచయుద్ధకాలంలో ఆవిర్భవించింది. కమ్యూనిస్టు పార్టీ అండదం డలతో ఉన్నతాశయ ప్రబోధంతో దేశానికి ప్రజలకు సేవ చేసింది. ప్రజానాట్య మండలి అంటే ప్రజాపోరాటాల రంగస్థలం. అది శ్రామిక జనసంస్కృతిని ప్రతిబింబించింది. నాటకరంగంలో నవశకాన్ని సృష్టించి ప్రజలను జాగృతమొనర్చిన విప్లవ నాట్యమండలి అది. నాటకరంగం ఏనాడూ ఒక ఉద్యమంగా రూపొందలేదు. అలాంటి ఉద్యమాన్ని రూపొందించింది ఒక్క ప్రజానాట్య మండలి మాత్రమే.

ఔత్సాహిక నటులంటే కొత్తగా నాటక సమాజాలను ఉత్సాహం కొద్దీ స్థాపించి, నాటకాలను ప్రదర్శించేవారనీ, ప్రాథమిక దశలో వున్న నటులనీ కూడా చెప్పుకోవచ్చు. ఔత్సాహిక నటులకంతా కేవలం కళాదృష్టి తప్ప మరే విధమైన స్వార్థాలు వున్నాయని చెప్పలేము. అనేకమంది ఉద్యోగాలు చేసుకునేవారు, విద్యార్థులూ, విద్యాధికులూ, గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ ఉత్సాహవంతులైన యువకులు అనేకమంది ఔత్సాహిక నాటక సమాజాలను నడుపుతున్నారు. ఔత్సాహిక నటులు ఎవ్వరూ ఒక్కదమ్మిడీ తీసుకోకపోయినా వారికి నాటక సమాజాలు నడపడం చాలా కష్టంగా వుంది. సమాజ ప్రారంభంలో ఏదో ఒక నాటకం ప్రదర్శించాలన్న ఉత్సాహం మినహా, సమాజాన్ని ఎలా నడపాలో, ఎలాంటి కట్టుబాటులుంటే నాటకసమాజం

→



## టైటానిక్ మునక

1912, ఏప్రిల్ 14 అత్యంత ఆకర్షణీయమైన "టైటానిక్" నౌకలోని 2340 మంది ప్రయాణీకుల్లో 1500 మంది సిబ్బంది ఘోర ప్రమాదానికి గురై దుర్మరణం పాలయ్యారు. చాలా సురక్షితమైందిగా చెప్పబడిన "టైటానిక్" మునక అతి ఘోరమైన సముద్ర ప్రమాదాల్లో ఒకటి. మంచు కొండను ఢీకొన్న ఫలితంగా ఈ ప్రమాదం సంభవించింది. వేలాది మంది ప్రయాణీకులు నిస్సహాయంగా మునిగిపోయారు. ముగ్గురు కోటీశ్వరులు రక్షణబోట్లలో తప్పించుకోగలి గారు. చాలా మంది మహిళలు తమ భర్తలు, పిల్లలతోపాటు చావడానికే సిద్ధమయ్యారుగాని ఒంటరిగా ప్రాణాలు కాపాడుకోవడానికి ఒప్పుకోలేదు.

అనేక దశాబ్దాల తర్వాత టైటానిక్ శిథిలాలు లభ్యమయ్యాయి. అదే పేరుతో 1997లో నిర్మితమైన హాలివుడ్ చిత్రం ప్రపంచ వ్యాపితంగా విజయం సాధించి• కోటానుకోట్ల డాలర్ల వర్షం కురిపించింది.

నూతన సహస్రాబ్ది
శుభాకాంక్షలతో ...

# ది సత్తెనపల్లి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్

సత్తెనపల్లి, గుంటూరుజిల్లా

అధ్యక్షులు

**గుండకోటి రత్తయ్య**

ఫోన్ : 32620

కార్యదర్శి :

**చిలకం మల్లేశ్వరరావు**

ఫోన్ : 32126



నిలుస్తుందో, పెట్టుబడి ఎంత కావాలో, ఆ పెట్టిన పెట్టుబడి ఎలా తీర్చాలో కూడా ఆలోచించరు.

ఒక్కొక్క సమాజం రెండు, మూడు ప్రదర్శనలకే మూలబడిపోతూ వుంటుంది. ఇందుకు కారణం ఆ ప్రదర్శనలు విజయవంతం కాకపోవడమే. అంటే, ప్రేక్షకులను ఏమాత్రం సంతృప్తి పరచలేకపోతున్నాయన్నమాట.

అలాంటి నాటకాలు ఎదురీత, పునర్జన్మ, కీర్తిశేషులు, రాగరాగిణి, ఎన్.జి.ఓ., భయం, కాళరాత్రి, దొంగవీరుడు, శ్రీరంగనీతులు, ఇన్‌స్పెక్టర్ జనరల్, నిజరూపాలు, తరంగాలు, కొడుకు పుట్టాల, కళ్ళు, సంఘం చెక్కిన శిల్పాలు, మళ్ళీ మధుమాసం, మరో మొహంజదారో, ఆర్తి, కుక్క, తరంగాలు, క్షీరసాగరమధనం, లా ఒక్కింతయులేదు. లేడిపంజా, కోహినూర్, గాలివాన, తుపాన్, సంధ్యాఛాయ, ఆకాశరామన్న, సంధ్యారాగంలో శంఖారావం, ఊరేగింపు, గారడి పలుకే బంగారమాయె, ఊరుమ్మడి బ్రతుకులు, సర్పయాగం, సమాధానం కావాలి, నాతిచరామి, ప్రెసిడెంట్ పట్టయ్య, తాజి, మాట తప్పకు, ఛైర్‌మెన్ ఆసామి, మా భూమి, మందడుగు, పరివర్తన, ఈనాడు, పోతుగడ్డ మొదలైన నాటికా నాటకాలు ఆంధ్రదేశంలో ఎంతో పేరుతెచ్చుకున్నాయి.

గురజాడ కన్యాశుల్కం, కాళ్ళకూరి వారి చింతామణి, మధుసేవ, వరవిక్రయం, కాలేజిగరల్, ప్రేమలీల, రంగూన్‌రౌడి మొదలైన సాంఘిక నాటకాల తరువాత ఈ నలభై సంవత్సరాలలో కొండముది గోపాలరాయశర్మ, భమిడిపాటి రాధాకృష్ణ, ఆచార్య ఆత్రేయ, కొర్రపాటి, సోమంచి యజ్ఞన్నశాస్త్రి, అనిసెట్టి, పినిశెట్టి మల్లాది, నరసరాజు, బెల్లంకొండ రామదాసు, ఎన్.ఆర్.నంది, గొల్లపూడి మారుతీరావు, కాశీవిశ్వనాథ్, దీన్‌బద్రూ, జాన్‌సన్, గణేష్‌పాత్రో, ఎ.ఆర్.కృష్ణ, హరనాథరావు, భూషణబాబు, కారెపు అప్పలస్వామి, కొప్పరపు సుబ్బారావు, తారకరామారావు, పరుచూరి బ్రదర్స్, యండమూరి వీరేంద్రనాథ్, జంధ్యాల, కె.ఎస్.శాయి, దాడి వీరభద్రరావు, ఆర్.వి.చలం, అత్తిలి కృష్ణరావు, అబ్బూరి గోపాలకృష్ణ, ఆర్.వి.ఎస్.రామస్వామి, తణికెళ్ళ భరణి, కె.చిరంజీవి, కప్పగంతుల మల్లికార్జునరావు, కొర్లపాటి శ్రీరామమూర్తి, సి.ఎస్.రావు, పులిగొండ్ల రామకృష్ణయ్య, కొండేటి సుబ్రహ్మణ్యం మొదలైన వారెందరో ఎన్నో గొప్ప నాటకాలను రచించారు. సాంఘిక నాటకాలే లేకపోతే ఔత్సాహిక నాటకరంగమే లేదు. అలా సాంఘిక నాటకాలను సామాజిక స్పృహతో, సంఘ చైతన్యం కోసం, సృజనాత్మకంగా ఎంతోమంది అభ్యుదయ భావాలతో నాటకాలు వ్రాశారు. వారందర్నీ ఒకసారి గుర్తుచేసుకోవడం అవసరం.

రచయితలు నూతన ప్రయోగాలు ప్రారంభించారు. ఆకాలంలో నార్లవారి కొత్తగడ్డ నాటికల సంపుటి వెలువడింది. అది రచయితలకూ, నటులకూ కొత్త వూపునిచ్చింది. కొండముది గోపాలరాయశర్మ, ఆత్రేయ, పినిశెట్టి, మల్లాది, కొర్రపాటి, ప్రఖ్య శ్రీరామమూర్తి, కొడాలి గోపాలరావు, మొదలైన నాటక రచయితలు ముందుకొచ్చారు. గరికపాటి రాజారావు, రామచంద్ర కాశ్యప, పెరుమాళ్ళు, మాచినేని, నరసరాజు, ఆత్రేయ, మిక్కిలినేని, మల్లాది, రమణారెడ్డి, గాడేపల్లి, టి.జి.కమలాదేవి, సురభి బాలసరస్వతి, వెంపటి మొదలైన ఎందరో ఔత్సాహిక నటీనటులు రంగస్థలమెక్కి విజయవంతులయ్యారు. ఆతరువాత ఎందరో నాటక రచయితలూ, నటులూ, కొల్లలుగా వచ్చారు. ఆ తరాల వారిలో ఎందరో మహనీయులు భౌతికంగా నిష్క్రమించినా నాటకరంగానికి వారి సేవ మరువరానిది.

ఈ నాటకాలలో పాత్రలు ధరించి, ఆ పాత్రలకు ప్రాణం పోసి, రచయిత వ్రాసిన నాటకానికి న్యాయం కలుగజేసి, ఆయా పాత్రల్లో జీవించిన మహాకళాకారులు ఎందరో వున్నారు. గుర్తువచ్చిన కొందరి పేర్లను పేర్కొంటున్నాను. కె.వెంకటేశ్వరరావు, కొడాలి ఆదిశేషయ్య, సి.హెచ్.కృష్ణమూర్తి, రామన్నపంతులు, సోమయాజులు, రమణమూర్తి, రావుజీ, ఆర్.వి.చలం, కె.వి.నాగేశ్వరరావు, చాట్ల శ్రీరాములు, జి.ఎస్.ఆర్.మూర్తి, అట్లూరి బలరాం, శ్యామసుందర్, డి.ఎస్.ఎన్.మూర్తి, గరిమెళ్ళ రామమూర్తి, కృష్ణచైతన్య, కాశీ, మిశ్రో, మిక్కిలినేని, జవ్వాది రామారావు, ఎ.ఆర్.క్రిష్ణ, మాచినేని, దేశిరాజు జగన్నాథరావు, పట్టాభి, వంకాయల, వెంపటి, భానుప్రకాష్, శ్రీకాంత్ వర్మ, వీరభద్రరావు, నిర్మల, వాణీబాల, అన్నపూర్ణ, సరోజిని, సీతాలత, పద్మలత, ఉషాబాల, శకుంతల, విజయలక్ష్మి, ఉమ బృందం మొదలైన ఉత్తమ నటీనటులు ఎన్నో నాటకాలలో పాత్రలను జీవింపచేశారు.

ప్రజానాట్యమండలి రంగస్థలం మీద ప్రగతిశీల వుద్యమంలో కోగంటి, కోడూరి, రాజారావు, మాచినేని, ఉమామహేశ్వరరావు, పెరుమాళ్ళు, కుటుంబరావు, మిక్కిలినేని, నాజరు, సాలారు, రామకోటి, అచ్చయ్య, మోహన్‌దాసు, టి.చలపతిరావు, వల్లం నరసింహారావు, మిక్కిలినేని, సీత, రాజమ్మ, రాధ, అన్నపూర్ణమ్మ మొదలైనవారంతా అహోరాత్రులు కృషి చేశారు. అలా నాటక ప్రయోజనానికి కొత్త అర్థం చెప్పింది ప్రజానాట్యమండలి. నాజర్ బుర్రకథను బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. మోటూరు ఉదయం, వీరమాచనేని సరోజిని, కొండేపూడి రాధలతో కూడిన మహిళా దళం కూడా బుర్ర కథలు చెప్పింది.

కాలక్రమేణా టి.వి., సినిమాలు బహుళవ్యాప్తి తరువాత రంగస్థల నాటకాలకు ఆదరణ తగ్గిపోవడం అనివార్యంగా కనిపిస్తోంది. ఇలాంటి స్థితిలో ప్రజాకళాకారుడు షఫ్దర్ హష్మీ వంటి వారు వీధినాటకాన్ని వుద్యమంలా తీసుకువచ్చారు. మన రాష్ట్రంలో కూడా వీధినాటిక పోరాట ఆయుధంగా రూపొందింది. సందర్భానికి తగినట్లు వెంట వెంటనే నాటకాలు రూపొందించుకుని, అదనపు ఖర్చులేకుండా ప్రజల మధ్యనే ప్రదర్శించే సౌలభ్యం ఏర్పడింది. పట్టణాల్లో స్టేజీ నాటకాలు ఇంకా కొంతవరకు కొనసాగుతున్న ప్రజాబాహుళ్య కళా రూపాలుగా వీధినాటికలు వెలుగొందు తున్నాయి.

సాంకేతిక రంగంలో సాధించిన అభివృద్ధి నేపథ్యంలో రంగస్థలాన్ని కూడా మరింత మెరుగుపరిచే అవకాశాలున్నా వాటిని సద్వినియోగపరుచుకోవడం అవసరం. వీధినాటకం రంగస్థలం పరస్పర వ్యతిరేకమైనవిగా పరిగణించనక్కర్లేదు. అన్ని కళారూపాలు ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించడమే కీలకమైన విషయం. *



## పికాసో

ఆధునిక చిత్రకళా పితామహుడు పాబ్లో పికాసో 1973 ఏప్రిల్ 8న 91వ ఏట మరణించారు. ఆయన 1,4,000 పెయింటింగ్స్, లక్ష ఎన్‌గ్రేవి 300 శిల్పాలు సృష్టించారు. క్యూబిజం వగైరా నూతన ప్రయోగాలు చేశారు. నాజీల అమానుషత్వాన్ని చిత్రించిన గెర్నికా చిత్రం యుద్ధ బీభత్సానికి ప్రతీకగా నిలిచిపోయింది.

GSR విద్యాసంస్థలవారి నూతన సంవత్సర శుభాకాంక్షలు

సాధారణ విద్యార్థులను అసాధారణ ప్రజ్ఞావంతులుగా మలుస్తూ, సమున్నత శిఖరాలకు నడిపిస్తూ విద్యా సుగంధ పరిమళాలను దశదిశలా వ్యాపింపజేసే మహోన్నత లక్ష్యంతో రూపుదిద్దుకున్న

# GSR విద్యాసంస్థలు

4వ లైన్, బృందావన్ గార్డెన్స్,
గుంటూరు-6, ఫోన్: 353653

జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులకు
**MPC + IIT + EAMCET**
**BiPC + EAMCET + AFMC**
**AIIMS + JIPMER etc.**

మాథమేటిక్స్‌లో గత 15 సం॥లుగా నూతన బోధనా పద్ధతులతో వేలాది మంది విద్యార్థులను రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ఇంజనీర్లు, ఉన్నత విద్యావంతులు కావడానికి దోహదపడ్డ GSR ఆధ్వర్యంలో ఉత్తమ విద్యాబోధన.

★ ఇంగ్లీషు మీడియం మరియు తెలుగు మీడియంలు

★ బాల బాలికలకు వేరు వేరుగా క్లాసులు, వేరువేరుగా హాస్టల్ వసతి

డైరెక్టర్: జి. సాంబశివరావు (GSR)

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

# కొల్లూరు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం

## కొల్లూరు, గుంటూరు జిల్లా

మైనేని మురళీకృష్ణ ప్రెసిడెంట్

**పాలకవర్గసభ్యులు**

1. మున్నంగి రాజారావు (వైస్ ప్రెసిడెంట్)
2. గుమ్మడి గాంధీ
3. మురాల చెంచయ్య
4. ఈమని శంకర్
5. గవిని నాగేశ్వరరావు
6. పులుగుజ్జు వెంకటేశ్వర్లు
7. చొప్పర అన్నమ్మ
8. చొప్పర బాపమ్మ

* ప్రతి సం॥ లక్ష రూపాయలు తగ్గకుండా రైతులకు పంచడం జరుగుతుంది.
* స్థలం నిర్మించుకొని 4.50 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగింది.
* 4 లక్షల వ్యయంతో మరో బిల్డింగ్ నిర్మాణంకోసం బోర్డు మొత్తం తీర్మానించింది.
* రోజుకు 750 లీటర్లు పాలు సరాసరి ఉత్పత్తి జరుగుతుంది.
* సొసైటీలో 500 మంది సభ్యులు ఉండి, సమిష్టిగా నిర్ణయాలు తీసుకొని అమలు జరపటం జరుగుతుంది.
* మెంబర్‌షిప్ విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించుతాం.

# తెలుగు కవులూ - కాలం

**ఇంద్రగంటి శ్రీకాంత శర్మ**

మనకి మూడు కొలతలు తెలుసు పొడవు-వెడల్పు-లోతు, ఈ మూడు పరిమాణాలకి అదనంగా వుండే పరిమాణాన్ని ఫోర్తు డైమన్షన్ అని, నాలుగో పరిమాణం అనీ వ్యవహరి స్తూంటారు. అదే 'కాలం' - కాలం గురించిన ఆలోచనే మనల్ని గొప్ప ఊహల్లోకి అంతరిక్షంలోకి తీసుకు వెడుతుంది. అదేదో శివ లింగం కథ లాగా ఆదీ, అంతూ అందదు. కాలం గురించి కవులే వూహచేసే సందర్భం వస్తే, ఇంక చెప్పాలా!

ఆధునిక కాలంలో కవులూ, కవిత్వం, కాలం - అనే సందర్భం గురించి ఆలో చన రాగానే ఉగాది కవి సమ్మేళనాలు, అందులో రుతుగానాలూ గుర్తుకొస్తాయి. వీటిలో ఏ ఒక్క వసంత ఋతువు గురించి కీర్తించడమో, లేదా అభినందించడమో వింటూ వుంటాం. నిజానికి మనం ఇక్కడే ఆగిపోతే, ఆసక్తికరమైన మన కవుల కాల విచారణ, ఇతిహాస కాలం నుంచి అభ్యుదయ కవుల కాలం వరకూ ఎలా నడిచిందో తెలుసుకోలేం.

ఒకసారి అటు చూపువిప్పుదాం. తిక్కన మహాకవి భారతం శాంతి పర్వంలో

**కళలుం గాష్ఠలు లోనుగ**
**గల చిదురుల గూర్చుకొనుచు - కాలంబుజనం**
**బుల వడ్డికినిచ్చునాతని**
**వలె-నలవడ బొదిలి తనకు వశ్యులజేయున్**

అంటారు. కాలాన్ని వడ్డీ వ్యాపారిగా ఊహించిన కవి బహుశా మరొకరు కనిపించరు. మన తెలుగు కవుల్లో, ప్రబంధ యుగం అంతా తిరగేస్తే కృష్ణ దేవరాయల లాగ అమోఘంగా ఊహచేసే కవి మరి కనిపించడు. ఆయన తన ఆముక్తమాల్యద కావ్యంలో అంటాడూ

**ఉన్నట్లు యుండా-దరి**
**కిన్నరులను -నావ' జేర్చుక్రియ-వెనుదాచు**
**కున్నట్లు యుండి కాలం**
**బున్నరులకు వయసుబుచ్చిమోసమొనర్చున్**

కాలాన్ని ఆయన నావగా ఊహిస్తున్నాడు. నావ కడుపులో కూర్చున్న వాళ్ళకి అది కదులుతున్నట్లు కనిపించదు. అవతలి ఒడ్డున వచ్చేస్తుంది. కాలం కూడా అంతే. కదులుతున్నట్లు కనిపించకుండా మనిషిని బతుకు ఆవలిగట్టుకి జేర్చి ఊరుకుంటుంది.

సంకలన రూపంలో - క్రీస్తు శకం ఒకటో శతాబ్ది ప్రాంతాల శాతవాహనుడు (హాల) కూర్చిన గాథాసప్తశతి పేరు చాలామంది వినేవుంటారు. అందులో కొన్ని గాథల్ని 'సారం' పేరుతో తెలుగులోకి అనువదించిన రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు తమ పీఠికలో కాలానికి సంబంధించిన ఒక గొప్ప గాథను ఉదహరించారు. దీనిని హాల శాతవాహనుడి ఆస్థానకవి పాదల లిప్తాచార్యుడు సిద్ధ నాగార్జునుడికి ఉపదేశించాడట.

ప్రాకృత మూలగాథకి రాళ్ళపల్లి వారి అనువాదం ఇది.

**ఉరగపతి నిడునాళమై, గిరులు, కేస**
**రంబులై, దిఙ్ముఖములు దళంబులైన**
**పుడమి తామరపూవున, కడిగి క్రోలు**
**మనుజమకరందమును కాలమనెడి తేటి.**

ఇక్కడి కవి కాలాన్ని తుమ్మెదగా ఊహిస్తు న్నాడు. ఈ భూమి మొత్తం తామర పువ్వు అనుకుంటే, అందులో బతికే జనం ప్రాణాలు తేనె. జనప్రాణ మకరందాన్ని కాలం అనే తుమ్మెద త్రాగుతూ వుంటుందట.

ఇవి-గత కాలంలో కవుల ఊహలు, ఇరవయ్యో శతాబ్దిలోకి వచ్చి వ్రాలి చూస్తే - ఋతువుల్ని, కాలాన్ని, గానం చేసిన వాళ్ళు, భావకవుల్లో కనిపిస్తారు.

రాయప్రోలు సుబ్బారావుగారు ఒక ఉగాదికి -

**పరమవ్యోమమునన్ వెలుంగు అవి**
**కల్పజ్యోతి కానందసుం**
**దరలీలాశయమైన ఈ ప్రకృతి**
**పూనన్‌లేదె నానా భయం**
**కర, భద్రంకర రూపముల్ మును**
**జగత్కల్యాణ యోగార్థమై**
**పురుషున్ చూడుడు. వీరమాతలగుచున్**
**పుత్రాకృతిన్ గౌహిమల్....**

అన్నారు. అంటే, ఈయన దృష్టికి కాలం 'పరమ వ్యోమమునన్ వెలుంగు అవి కల్పజ్యోతి"గా తోచింది. (ఆకాశంలో వెలిగే సూర్యుడే మనకి కాల ప్రమాణానికి, ఉన్నంతలో ప్రత్యక్ష సాక్షి.)

భావకవులలో విలక్షణ కవి, వేదుల సత్యనారాయణ శాస్త్రిగారు. అయితే, భావ కవికి సహజమైన ఖరీదైన ఊహగారాకుండా మనిషి ప్రక్కన కష్టసుఖాలెరిగిన మనిషిగా నిలబడి-

**మెల్లవారికి - అట్లు కాలేని, బ్రతుకు**
**భారవైతో చునెంతటి వారికైనా.**

అంటున్నారు. కాలం వెంట ప్రయాణించే మనిషికి 'ఆశ' దారిబత్తెం అని కదా ఈ కవి నమ్మకం.

విశ్వనాథ సత్యనారాయణగారు భావకవిగా ప్రారంభమై ఆ తరువాత →



ఆరుద్ర

తిలక్

రైతు సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...

నేషనల్ వారి నాణ్యత గల ఉత్పాదనలే గత 11 సంవత్సరాలుగా
అధిక దిగుబడులు పొందిన రైతు ఆదరణకు నిదర్శనము

**మైక్రోజింక్** Zn EDTA 12%

**నైట్రోజింక్** MICRO NUTRIENTS MEXTURE

**నైట్రోమిక్స్** FS 94

**నేషనల్ జింక్** FOLIAR-21%

తయారు చేయువారు:

# నేషనల్ ఆగ్రో కెమికల్స్

డోర్ నెం: 4-23-66/48,
చైతన్యపురి-522 007 (ఆం. ప్ర.)

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

ఫోన్: 22505

# రామ చిల్డ్రన్స్ నర్సింగ్ హోమ్

రావిపాడు రోడ్డు, నర్సరావుపేట. గుంటూరుజిల్లా.

**డా॥ కొండపల్లి వెంకటేశ్వర్లు**
ఎం.బి.బి.ఎస్.,
డి.సిహెచ్.



డా॥ కొండపల్లి వెంకటేశ్వర్లు

నవ సంప్రదాయకుడిగా పరిణమించినా ఆయన అంతరంగం మాత్రం భావకవిత్వానికి సంబంధించినదే. సువిశాల పటం మీద ఊహల్ని పెద్ద యెత్తున చిత్రించగల నేర్పరి.

**ఇంత పరచబడ్డ ఈ మహాకాలంబు**
**ఇంత పరచబడ్డ యీ జగత్తు**
**ఇంత సుఖము మరిగి, యింతటి దుఃఖమ్ము**
**అణువులందు యెట్లు మణగజేయు!**

అంటున్నారు. కాల పరిమాణంలోంచి, దుఃఖ పరిమా ణాన్ని అంచనాకట్టడం ఇక్కడ విశేషం!

మన భావకవిత్వోద్యమం ముమ్మ రంగా ఉన్న రోజుల్లో సైతం దానికి పెడగా నిలిచి తమ సొంత ధోరణిలో కవిత్వం చెప్పిన వారు జాషువా, దువ్వూరి రామిరెడ్డి, ఉమర్ ఆలీషాకవులు. ముఖ్యంగా ఉమర్ ఆలీషా సూఫీ తత్త్వాన్ని ఒంటబట్టించుకున్న కవి.

**కాలమా! నిన్ను వర్ణింపగా తరంబె!**
**ఎవరు నీనా వివాదమూ లెరుగువారు?**
**ఏది రేయింబవళ్ళచే నెరుగబడెనో**
**ఏది పరిణామ కవితయై యిలమిగలదో**
**ఏది రవితారకల చేత నిముద నిదియొ**
**ఏది నేను కొలిచి చెప్పనీయనిదియొ**
**ఏదిక్షణికంపు మోపుల నెనయనిదియొ**
**ఏది పలుకంగవేనోళ్ళ కేనిగాదో....**

అని ఈయన 'కాల విచారణ కొనసాగుతుంది.

మరికొంచెం కాలంలో ముందుకి జరుగుదాం. అభ్యు దయ కవిత్వోద్యమం అంటే శ్రీశ్రీ యుగం. సామ్యవాద, హేతువాద, వాస్తవవాదాల త్రివేణి సంగమం ఈ యుగ కవుల భావలక్షణం. మహాకవి శ్రీశ్రీ, కాలాన్ని నాలుగో పరిమాణంగా గ్రహించి ప్రయోగాత్మకంగా నాటకాలు రాశారు. ఆయన కవిత్వంలో

**"ఏ వి తల్లీ నిరుడు కురిసిన**
**హిమ సమూహములు"** అనే అనువాద గీతం అద్భుతమైంది. ఇది ఎఫ్.విలాన్ అనే ఫ్రెంచి కవి రాసిన "స్నోస్ ఆఫ్ ఎస్టర్ ఇయర్" కవితకి అనుసరణ అయినా, శ్రీశ్రీ గారు ఎంత సొంతంగా మన హృదయాలకి దగ్గరగా తెచ్చారో! కాలం మీద వర్తమానపు మూత తొలగించి లోపలికి చూస్తే చారిత్రక స్మృతులు ఎంత విషాద మధురంగా వుంటాయో ఇందులో చెప్పారు.

**"పసిడి రెక్కలు విసిరి కాలం**
**పారిపోయిన జాడలేవీ!**
**ఏవి తల్లీ నిరుడు కురిసిన**
**హిమ సమూహములు!"** అని

ఆయన ప్రశ్నిస్తే – ఏ మనిషి మనస్సు అర్థం కాదు? శ్రీశ్రీ తరువాతి తరంలో ఆరుద్ర, బాలగంగాధర్ తిలక్, కుందుర్తి, కొంచెం ఏటవాలుగా దూరంగా బైరాగి.

ఆరుద్ర 'త్వమేవాహమ్'లో ఆవాహన కాలంతోనే ప్రారంభం–

**"ఎందులోంచి పుట్టింది కాలం?**
**ఎవరి వల్ల ఎవరికోసం జరిగింది ఇంద్రజాలం?**
**ఏది దాని తల్లివేరు? ఎలా మూసుకొంటుందీ పెద్దనోరు?**
**ఏమిటీ దీని భాష? ఏమిటీ దీని శబ్ద సముద్ర ఘోష?**

ఏమిటీ కాలం? ఏమిటీ దాని పారిభాషిక పదజాలం? అని విచారణ చేసి చేసి – "మానవుడి నిట్టూర్పుకి ఓదార్పు" అనీ, "మార్పుల కూర్పు అనీ, "మృత్యువుకి పర్యాయపద"మనీ, – నిర్వచించ ప్రయత్నించి – 'కాలం మన ఆశయాలకి పెద్ద సవాలు' అని తేల్చారు.

**"...... ఇక మొదలు ఒక తుది మధ్య**
**కదలాడుతున్నట్లుంది.**
**ఉదయాస్తమయాలవంటి**
**జననమరణ సంధ్యల చివళ్ళకు**
**అంటుకొని పరిమితమైనట్లు**
**కంటికి కనిపిస్తుంది–"** అని కుందుర్తి వచిస్తే –
**"కాలం అద్దంలాంటిది**
**అంధయుగమైనా, స్వర్ణయుగమైనా**
**అది మన ప్రతిబింబంలాంటిది**
**దానికి కేంద్రం లేదు."** – అని

నిర్వచిస్తూ, దేవర కొండ బాలగంగాధర తిలక్. 'కాలం జాలం లాంటిద'నీ, కాలం సవాల్ వంటిదనీ, – హెచ్చరిస్తున్నాడు.

బైరాగి, మారే కొత్త సంవత్సరాన్ని

**"కాలసరసిని రాలిన మరొక తామర రేకు**
**బ్రతుకు గుండియకు గ్రుచ్చిన మరొక బాకు**
**తుది మొదళ్ళు, వీడ్కోలుపులు, రావింపులు కాలం ఎక్కువ చదివిన మరొక ఆకు"**

అని ఊహ చేస్తున్నాడు.

తెలుగుకవుల 'కాల' విచారణ, ఇలా వెతికే కొద్దీ దొరుకుతూనే వుంటుంది. ఇప్పుడు 'పల్లివగ్రహి'గా చెప్పినది ఒక 'లిప్త' కూడా లేదేమో!–

## ఆకాశవీధిలో....
## తొలి విహారం

1903 డిసెంబర్ 17 రైట్ సోదరులు తాము కొత్తగా కనిపెట్టిన ఆకాశ వాహనాన్ని ప్రయోగాత్మకంగా నడిపి చూపారు. ఉత్తర కరోలినాలోని సముద్రతీరంలో మొదటిసారి 12 సెకండ్లు మాత్రమే నడిపి నేలకు దింపారు. తర్వాత ఇంకా ఎక్కువ సేపు వుండగలిగారు. చాలా సంవత్సరాలు శ్రమపడిన తర్వాతనే దీన్ని తయారు చేయడంలో సఫలీకృతమయ్యారు.

మిలీనియం స్పెషల్ సందర్భంగా
నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుతూ అభినందనలతో...

## చిలకలూరిపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్

గౌ॥ అధ్యక్షులు : ఆర్.ఎ.పున్నారావు,
చౌదరి మెడికల్స్

కార్యదర్శి : ఎం.అజయ్‌కుమార్ ఘోష్,
గాయత్రి మెడికల్స్

ఉపాధ్యక్షులు: వి.శ్రీహరి, హరిహర మెడికల్స్

కోశాధికారి : టి.శంకరరావు,
క్వాలిటీ మెడికల్స్

అధ్యక్షులు: ఎం.వి.ఎస్.శివానందకుమార్,
అన్నపూర్ణ మెడికల్స్

ఉపాధ్యక్షులు: వి.రవి, శివా మెడికల్స్

సహాయ కార్యదర్శి: మద్ది శ్రీనివాసరావు,
శ్రీ శ్రీనివాస మెడికల్స్

సహాయ కార్యదర్శి : ఆర్.లక్ష్మణరావు,
న్యూ తిరుమల మెడికల్స్

### కార్యనిర్వాహక సభ్యులు

ఎ.శ్రీనివాసరావు, అనిత మెడికల్స్
పి.నాగేశ్వరరావు, పసుమర్తి వెంకట కోటయ్య మెడికల్స్
వై.వి.సుబ్బారావు, రాఘవేంద్రా మెడికల్స్
ఎ.వెంకటేశ్వరరావు, లక్ష్మీగణపతి మెడికల్స్
ఆర్.జగన్మోహనరావు, వాయుపుత్రా మెడికల్స్
శ్రీ తిలక్, రేఖా మెడికల్స్
ఎ.కోటేశ్వరరావు, శాయిదుర్గా మెడికల్స్
పి.నర్సింహరావు, నవీన మెడికల్స్

## నూతన శతాబ్దికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి సహస్రాబ్ది స్పెషల్ ప్రచురించు సందర్భముగా
నూతన శతాబ్ది శుభాకాంక్షలు

## కె. వెంకటేశ్వర్లు

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్
మరియు
మాచర్ల సర్కిల్ పంచాయతీరాజ్ సిబ్బంది,
గుంటూరుజిల్లా

# 20వ శతాబ్దిలో తెలుగు సినిమా

పి.ఎస్.రావు

"చలనచిత్రాలు నేటి ప్రపం చంలోని బలమైన శక్తులలో ఒకటిగా రూపొందాయి. ఏ యితర ప్రచార సాధనంకన్నా సినిమా అన్నది ప్రజాభి.ప్రాయాలు, ఆలోచనల్ని మలచడంలో అగ్రస్థానం వహిస్తుంది. ఆ కారణంగానే సినిమా పరిశ్రమలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్న వారిది గురుతరమైన బాధ్యత, ఒక పవిత్ర ధర్మం అనవచ్చు. దుష్టశక్తులనుండి ప్రపంచాన్ని రక్షించవలసింది కూడా వారే".

"కళారూపాలన్నింటిలోనూ సినిమా మనకు అత్యంత ప్రముఖమైంది

ఆదిలో సినిమా కళను అలా నిర్వచించిన ఇద్దరిలో మొదటివారు హాలీవుడ్‌ను విఖ్యాత సినీ చిత్రశాలగా ప్రతిష్టించిన ఆదిగురువు సిసిల్ బి.డి.మిల్లీ. రెండవవారు సోవియట్ విప్లవ మూల పురుషుడు లెనిన్.

అటువంటి సినిమాకు భారతదేశంలో ఆద్యుడు దాదాసాహెబ్ ఫాల్కే, తెలుగు చిత్రపరిశ్రమకు సౌధానికి బలమైన పునాది వేసిన చిరస్మరణీయుడు రఘుపతివెంకయ్య. ఎలాంటి వనరులందు బాటులో లేకున్నా, తన అభినివేశం, అంకితభావం బలంతో మొదటి నిశ్శబ్దకథా చిత్రం 'రాజాహరిశ్చంద్ర' ఏప్రిల్ 13, 1913లో విడుదల చేసి ఫాల్కే సంచలనం సృష్టించాడు. స్వయం కృషితో పట్టుదలతో పలు విజయాలు సాధించిన దాదాసాహెబ్ కీర్తికాంతులు భారతీయ సినిమా మనగలి గినన్నాళ్ళూ మాసిపోవు.

ఇటు దక్షిణాదిన మూకీ చిత్రాలకు నాటు వేసిన వెంకయ్యా నాయుడుకి మద్రాసునగరంలో 1909 నాటికే మూడు సినిమాథియేటర్స్ - గ్లోబ్, క్రౌన్, గెయిటీ - వుండేవి. 1920లో 'స్టార్ ఆఫ్ ద ఈస్ట్' అన్న స్టూడియో అక్కడే నిర్మించి, తన కుమారుడు ఆర్.ఎస్.ప్రకాష్ ద్వారా చిత్ర నిర్మాణానికుపక్రమించాడు. (అమెరికా చలన చిత్ర పరిశ్రమకు మూలస్థంభమైన సిసిల్ బి.డి. మిల్లీ వద్ద శిక్షణ పొందిన ఘనత ప్రకాష్‌ది) వారిద్దరి ఆధ్వర్యంలో నిర్మితమైన మొదటి మూకీచిత్రం "భీష్మప్రతిజ్ఞ" (1921). అదే సమయంలో దర్శకుల్లో భీష్మ సమానుడైన చిత్తుజల్లు, పుల్లయ్య "భక్త మార్కండేయ" (1926) అనే చిత్రం తీశారు.


రఘుపతి వెంకయ్య

ఐతే తెరమీద కదిలే బొమ్మల విన్యాసాలంతగా సాగలేదు. పైగా 1931 వరకు అవి మాటా పాటా నేర్వలేదు. 1929లో యూనివర్శల్ పిక్చర్స్ (అమెరికా) వారి శబ్ద చిత్రం "మెలోడీ ఆఫ్ లవ్" కలకత్తాలో ప్రదర్శించబడిన నాటినుండీ భారతీయులు మూగసినిమాకు మాటెప్పుడు వుందా అని ఆత్రంగా నిరీక్షించారు. వారి ఆశలకు సాఫల్యం చేకూరింది. ఆర్దేషిర్ ఎం.ఇరానీ నిర్మించిన తొలి భారతీయ (హిందీ) టాకీ 'ఆలం ఆరా'తోనే. ఆ సంవత్సరం (1931)లోనే తొలి తెలుగు శబ్దచిత్రం "భక్తప్రహ్లాద' ' తొలి తమిళ శబ్ద చిత్రం "కాళిదాసు", 'టాకీపులి' గా ప్రసిద్ధుడైన హెచ్.ఎం.రెడ్డి దర్శకత్వంలో విడుదలై తెలుగువారినీ, తమిళుల్ని, సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తాయి. ఆసక్తికరమైన విషయమేమిటంటే, "కాళిదాసు" చిత్రానికి నాయకుడు పి.శ్రీనివాసరావు తమిళంరానందున తెలుగులోనే. సంభాషించడం!

## సాంఘిక చిత్రాలకు నాంది

ఐతే పలుకునేర్చిన తెలుగు సినిమాల నిర్మాణం మందకొడిగానే సాగింది. స్వల్ప సంఖ్యలో విడుదలైనవి కూడా పౌరాణికాలు, చారిత్రకాలు. అందునా స్టేజినాటకాలకు తెరమీద దృశ్య చిత్రీకరణ మాత్రమే జరిగింది. 1936లో విడుదలైన ఒకే ఒక సాంఘిక చిత్రం 'ప్రేమ విజయం' ప్రేక్షకుల మీద ఎలాంటి ప్రభావం చూపలేదు. 1938వ సంవత్స రంలో దర్శకుల, నిర్మాతల ఆలోచనా సరళిలో పరివర్తన వచ్చిందనేందుకు నిదర్శనాలు "గృహలక్ష్మి", "మాలపిల్ల". జాతీయవాది, దేశభక్తుడైన గూడవల్లి రామబ్రహ్మం సమకాలీన జీవితాన్ని చిత్రించే ఇతివృత్తాలనే ఎన్నుకుని "రైతుబిడ్డ", "మాలపిల్ల" చిత్రాల ద్వారా సాంఘిక విప్లవ కాంక్షను ప్రోదిచేశాడు. ఒకటి జమీందారీ వ్యవస్థమీద రైతాంగం తిరుగుబాటుకు అద్దంపడితే, రెండోది అంటరానితనాన్ని గర్హించింది. అదే ప్రగతిశీల బాటలో నడిచిన వై.వి.రావు ఆనాటి మూఢాచారాలను నిరసిస్తూ వితంతు పునర్వివాహాన్ని ప్రబోధించిన "మళ్ళీపెళ్లి" (1939)కి దర్శకత్వం వహించాడు. కళాత్మక దర్శకుడు బి.ఎన్.రెడ్డి చిత్రం "సుమంగళి" (1940) కూడా ఆ కోవకు చెందినదే. స్టేజినాటకం "రంగూన్‌రౌడీ" ఆధారంగా హెచ్.ఎం.రెడ్డి దర్శకత్వం నెరపిన "గృహలక్ష్మి (1938) రెండు వ్యసనాలను దుయ్యబట్టింది. అవి మదిరాపానం, మానినీనలోలత.

సూక్ష్మంగా చెప్పాలంటే, మొదటి రెండు దశకాల్లోనూ (31-40; 41-50) సాంఘిక నిబద్ధత, నైతిక బాధ్యత, తమ మార్గదర్శక సూత్రాలుగా దర్శకులు "ప్రభోధయుతంగానే గాక, ప్రమోదభరి తంగా" మంచి చిత్రాలందించారు. 'వందేమాతరం' (1939)తో కళాత్మక చిత్రాలకు నాందిపలికిన బి.ఎన్.రెడ్డి, "బంగారుపాప".

→


రామబ్రహ్మం

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## పట్టణ సినిమా థియేటర్స్ అసోసియేషన్

పిడుగురాళ్ళ, గుంటూరుజిల్లా

1. అశ్వని డీలక్స్
2. వెంకటేశ్వర మహల్
3. జయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్
4. గంగా మహల్
5. మారుతి డీలక్స్
6. మహాలక్ష్మి థియేటర్

## నాదెండ్ల మండల విద్యా కమిటీలు, గుంటూరుజిల్లా

| స్కూలు | గ్రామం | ఛైర్మన్ | కన్వీనర్ |
|---|---|---|---|
| ఎం.పి. ఎలిమెంటరీ స్కూలు (టి.సి) | చిరుమామిళ్ల | కె.శ్రీనివాసరావు | కె.వీరాస్వామి |
| ఎం.పి. ఎలిమెంటరీస్కూలు (బి.సి) | సాతులూరు | వి.నరసింహారావు | పి.వి.శేషాచార్యులు |
| ఎం.పి.ఎలిమెంటరీ స్కూలు (టి.వి) | గణపవరం | కె.శ్రీపతి | జె.సాంబశివరావు |
| ఎం.పి. ఎలిమెంటరీ స్కూలు (హెచ్.ఇ) | చిరుమామిళ్ల | ఎం.వెంకటరెడ్డి | ఆర్.అన్నమ్మ |
| ఎం.పి. ఎలిమెంటరీస్కూలు | మైనంపాడు | ఎస్.కె.మహబూబ్‌సుభాని | కె.జ్ఞానప్రకాశరావు |
| గవర్నమెంట్ ఉర్దూస్కూలు | చిరుమామిళ్ల | ఎస్.కె.మొహిద్దీన్‌పీరా | ఎస్.కె.ఎం.డి.బాషా |
| ఎం.పి.ఎలిమెంటరీ స్కూలు (హెచ్.ఇ) | సంక్రాంతిపాడు | పి.సుబ్బారావు | జి.విన్సెంట్ |
| ఎం.పి. ఎలిమెంటరీ స్కూలు (హెచ్.ఇ) | జంగాలపల్లె | సిహెచ్.వెంకటేశ్వరరెడ్డి | జి.వెంకటసుబ్బయ్య |
| జెడ్.పి.హెచ్.స్కూలు | సంక్రాంతిపాడు | కె.అంకమ్మరావు | బి.నాగయ్య |
| ఎం.పి. ఎలిమెంటరీ స్కూలు | ఇర్లపాడు | అక్కయ్య | టి.శ్రీనివాసరావు |

'స్వర్గసీమ' (1945), దృశ్య శబ్ద కావ్యమైన "మల్లీశ్వరి" (1951), వంటి చిత్రాలలో తానెంత భావకుడో, ఎంత రసజ్ఞ హృదయుడో నిరూపించుకున్నాడు. మానవ సంబంధాలకు మెరుగుపెట్టిన చిత్రాలవి. దర్శకులకే దర్శకుడిగా గౌరవించబడిన కె.వి.రెడ్డి అటు జానపద, భక్తి ప్రధానాలైన "పాతాళభైరవి", "పోతన", "వేమన' ' వంటి చిత్రాలతోబాటు సున్నితహాస్యం, నిశిత వ్యంగ్యం మేళవించిన "పెళ్ళినాటి ప్రమాణాలు", ''పెద్దమనుషులు'' చిత్రాలతో ఒక విశిష్టస్థానములంకరించాడు. ఆయన చిత్రాలన్నీ యువ దర్శకులకు పాఠ్యగ్రంథాలయ వంటివి అని సినీ లాక్షణికులు ప్రశంసించారు. "గృహప్రవేశం' ' (1946)లో దర్శకుడుగా రంగప్రవేశం చేసి ''షావుకారు'' (1950) చిత్రాన్ని గ్రామీణ వాతావరణ చిత్రణ, నిర్దిష్ట పాత్ర రూపకల్పనతో సంపూర్ణత్వం సాధించిన అక్కినేని లక్ష్మీవరప్రసాద్ (ఎల్.వి.ప్రసాద్) ఒక్కొక్కమెట్టుగా దర్శకనిర్మాతగా అత్యున్నత శిఖరాలనధిరోహించాడు. తెలుగు చిత్రసీమలో "షావుకారు"ఒక మణిదీపం.

తెలుగుసినిమా బాల్య, కౌమారదశల్ని దాటి యవ్వనదశకు చేరుకున్న మూడవదశకంలో సామాజిక ప్రయోజనం లక్ష్యంతో నిర్మించబడిన చిత్రాలు వూపందుకున్నాయి. అందుకు నిదర్శనాలు వెండితెర వేలుపుగా తెలుగు చలన చిత్ర రంగంలో విశిష్ట స్థానం ఆర్జించిన ఎన్టీరామారావు ప్రయోగాత్మక చిత్రం "తోడుదొంగలు". ప్రజాకళా తపస్వి డా॥రాజారావు నిర్మించిన "పుట్టిల్లు". "చలనచిత్రాలు సర్వకళా సమన్వితంగా వుండాలి. వ్యాపారాత్మకంగానూ" వుండాలి అని నాగిరెడ్డి చక్రపాణి నిర్దేశించిన సూత్రానికి కట్టుబడిన సాంఘిక చిత్రాల సంఖ్య క్రమంగా పెరిగింది. 'షావుకారు"తో మొదలైన విజయా వారి చిత్రాలు "పెళ్ళి చేసి చూడు", "అప్పు చేసి పప్పుకూడు" కుటుంబ గాథలేగాక, నవ్వులు పండించిన ఆరోగ్యవంతమైన హాస్యరస వీచికలు. అక్కినేనికి దిలీప్‌కుమార్ ప్రశంసనార్జించి పెట్టిన శోక, కరుణ రసాలమేళవింపైన చిత్రం "దేవదాసు". పతాక సన్నివేశాన్ని దర్శకుడు వేదాంతం రాఘవయ్య హృదయాలు ద్రవించే రీతిలో, "సెంటిమెంట్"తో నింపి, రూపొందించిన తీరు శ్లాఘనీయం. బి.ఎన్.రెడ్డికి ప్రీతిపాత్రమైన "బంగారుపాప",



కె. విశ్వనాథ్

"మమతలోని మాధుర్యాన్ని, మానవత్వం లోని మహత్యాన్ని" మనోజ్ఞంగా చిత్రించిన చిత్రం. ఎస్వీరంగారావు అద్వితీయాభినయ ప్రతిభకు అద్దంపట్టిన చిత్ర రాజం.

## సంగీతప్రధాన చిత్రాలు

సంగీతపరంగా "మల్లీశ్వరి" తర్వాత ''జయభేరి'' ఉత్తమ కళాఖండంగా పరిగణించవచ్చు. ప్రజాకళలు, అస్పృశ్యత సమస్యను స్పృశించిన "జయభేరి" ద్వారా పెండ్యాలవారు శ్రావ్య సంగీతసుధను ప్రేక్షకులకు పంచారు. అలాగే ఆపాత మధురసంగీతానికి ప్రతీక "సువర్ణసుందరి". సంగీత దర్శకుడు ఆదినారాయణరావుకు యావద్భారత ఖ్యాతి తెచ్చిపెట్టిన ఆ చిత్రంలో పాటలన్నీ తేనెవాకలు.

రానురాను రాశి కోసం నిర్మాతల తాపత్రయం అధికమైంది. ఇతివృత్తాల్లో మితవాద ధోరణులు ఎక్కువయ్యాయి. ఉమ్మడి కుటుంబం, రక్తసంబంధాలు, 'పతియే ప్రత్యక్ష దైవం', వంటి ధోరణులకు ప్రాబల్యం లభించింది 1961-70 దశకంలోనే. "కలిసి వుంటే కలదు సుఖం", "ఆత్మబంధువు", "ఇంటికి దీపం ఇల్లాలే" మొదలైనవి అందుకు సాక్ష్యం. ముక్కోణపు ప్రేమాణయానికి క్కూడా ఉదాత్తత కల్పించిన ఘనత ఆదుర్తి సుబ్బారావుది. "డాక్టర్ చక్రవర్తి' ' ఆయనది 'గోల్డెన్ టచ్' (స్వర్ణస్పర్శ)గా అభివర్ణించబడడానికి కారణం, సావిత్రి -జానకి ఒక వంక, జగ్గయ్య-ఎ.ఎన్.ఆర్. మరోవంక తమ అభినయ కౌశలాన్ని ప్రకాశింప చేయడమే. ఉమ్మడి కుటుంబం ఇతివృత్తమైనా, దర్శకుడు పి.రామకృష్ణ "ఆత్మబంధువు" చిత్రాన్ని ఆర్ధ్రతతో నింపాడు. సప్తవర్ణ భరితమైన జీవితం చిత్రపటంగా దాన్ని చిత్రించాడు.

ఈ దశాబ్దంలోనే రెండు అద్భుతప్రయోగాలు జరిగాయి. అక్కినేని, ఆదుర్తి కలిసి చేసిన సాహసం "సుడిగుండాలు", "మరో ప్రపంచం" చిత్రాల నిర్మాణం. ఎంతో సామాజిక స్పృహతో తీసిన ఆ రెండు ఆలోచనామృత గుళికలు ప్రజలకు రుచించలేదు. సాంఘికాచారాలకు ఎదురీది ప్రత్యగాత్మ దర్శకత్వం నెరపిన "మనసు-మాంగల్యం" మనసున్నవాడికే మాంగల్యధారణ చేసే హక్కు అర్హత వుంటుందని చాటి చెప్పింది. అన్ని కొత్తముఖాలతో ఆదుర్తి చేసిన ప్రయోగం "తేనెమనసులు" (1965). సినీ అంబరాన మెరిసిన కొత్త తారకల వంటి చిత్రాలు విడుదలైనా, పెదధోరణులు అప్పుడప్పుడే తలెత్తసాగాయి. అందులో ముఖ్యమైంది ''తారాబలం''! ఐనా దర్శకుల "సంకల్పబలం" ఆ ధాటిని తట్టుకోగలిగింది.

వెంకటేష్ సౌందర్య నాగార్జున చిరంజీవి

దర్శకులు తమ వ్యక్తిత్వాన్ని, భావ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టు కోగలి గారనేందుకు ఐదవ దశకం (71-80)లో ''నిద్రలేచింది మహిళాలోకం, దద్దరిల్లింది పురుష ప్రపంచం" అని ఎలుగెత్తిచాటిన చిత్రాలు, రంగులు సింగారించుకుని ప్రేక్షకుడిని వివశుణ్ణి చేసే లక్ష్యంతో సంఖ్యాపరంగా పెరిగిన చిత్రాల కాలుష్యం నడుమ పునరుత్థానం. బడుగువర్గాల తిరుగుబాటుకు ప్రతీకలైన ప్రగతి శీలచిత్రాలు, తమ ప్రాభవాన్ని చాటుకోవడం శుభపరిణామం. "నేను మార్క్సిస్టు పక్షపాతిని"అని సగర్వంగా చాటుకున్న నవతా కృష్ణంరాజు నిర్వచనం. "ప్రతిభావంతుడైన డైరెక్టర్ ప్రతిభావంతమైన కథను ఎన్నుకుని ప్రతిభావంతంగా చిత్రిస్తాడు. కోకిల లేత చిగుళ్ళు తిని వసంతగానం చేస్తుంది. కాకి నానా చెత్త తిని కావ్ కావ్ అంటుంది" అలాంటి కోకిల లుండ బట్టే ప్రయోజనాత్మకమైన చిత్రాలాదశకంలో వచ్చాయి. కాకులం టారా?

→

శతాబ్దం చివర దశకంలో కావలసి నదన్ని!

ఉత్తమాభిరుచి, అభ్యుదయ భావాలు పుణికిపుచ్చుకున్న ప్రత్యగాత్మ చిత్రం "స్త్రీ" (1973). ఇతివృత్తం విస్ఫోటనాత్మకం. నిండు చూలాలైన తన తనయను అమానుషంగా హింసించిన అల్లుణ్ణి తుపాకిగుండుకెరజేసిన రౌద్ర మహిళగా చంద్రకళ ప్రదర్శించిన క్రోధావేశం మహిళా ప్రేక్షకుల్లో ఉద్వేగం కలిగిస్తుంది. అలా పురుషాహంకారాన్ని ఎదుర్కొమ్మని ప్రబోధించిన చిత్రాలు "గోరింటాకు". "చిలకమ్మ చెప్పింది" (1977), "ఓ సీతకథ" (1974), "కవిత" (1975).

## తిరుగుబాటు బావుటా

ఇక సాంఘిక దురాచారాలమీద, దోపిడీ విధానంమీద, పెత్తందారీతనం మీద తిరుగుబాటు బావుటా నెగరవేసిన చైతన్యవంతమైన చిత్రాల్లో గణనీయమైనవి. దాశరధి రంగాచార్య "చిల్లరదేవుళ్లు" (తెలంగాణా పల్లెసీమల్లో పెత్తందార్ల ప్రాబల్యం, నిరంకుశత్వం వికృత రూపాలకద్దంపట్టింది). "ఊరుమ్మడి బ్రతుకులు", "ఓ మనిషీ తిరిగిచూడు" గ్రామీణ వాతావరణం చుట్టూ అల్లబడిన కథలు. సహనం దుస్సహమైనపుడు, దౌష్ట్యం మీద తిరుగుబాటు తప్పదని రుజువు చేశాయవి. "చలిచీమలు" బలిసిన దోపిడీసర్పాలకు జాగ్రుతమైన యువతరం వంటి చలిచీమలనుండి శాస్తి తప్పదని చాటితే, "ప్రాణంఖరీదు"లో భూస్వాముల పీడనకు గురైన పేదలు చివరకు పులులై విజృంభిస్తారని హెచ్చరించింది. లేనివాడి దుస్థితిని ఎంతో దయనీయంగా చిత్రించింది. "కుక్క", "హరిజన్", "మాభూమి" (తెలంగాణా పోరాటం), దర్శకుల లక్ష్యశుద్ధి, నిబద్ధతకు ప్రతీకలు.

తెలుగు చలనచిత్రరంగంలో మైలురాళ్ళ వంటి "అల్లూరి సీతారామరాజు", "శంకరాభరణం" విడుదలైంది యీ దశకాంతంలోనే. మన్నెం విప్లవవీరుని దేశభక్తి, శౌర్యసాహసాల కు ప్రాణప్రతిష్ట చేయగలిగాడు కృష్ణ. ప్రతి "ఫ్రేం"ను దీప్తివంతంగా మలిచాడు దర్శకుడు వి.రామచంద్రరావు. లలిత శాస్త్రీయ సంగీతానికి ప్రాముఖ్యం సంతరింపచేసి, దానికి భాషా భేదాలు లేవని నిరూపించాడు. కళాతపస్వి కె.విశ్వనాథ్, వాద్య ఘోషనుండి జనాన్ని రక్షించి, శ్రావ్య, సంగీతానికి ఆదరణ ఎప్పుడూ వుంటుంది చాటగలిగాడు.

అయినా అప్పటికే పెడ ధోరణులు మొగ్గతొడిగాయి. క్రమేణా పంపిణీ వ్యవస్థ అంతరించి, చలనచిత్ర నిర్మాణం ఓనమాలు



గిన్నిస్ రికార్డు సాధించిన తెలుగు నిర్మాత రామానాయుడు

తెలియని 'బయ్యర్స్' (కొనుగోలుదార్లు) రంగప్రవేశంచేసి, విలువలకు గండికొట్టసాగారు. వారి చౌకబారు అభిరుచులకనుగుణ్యంగా సినిమా అసలు సిసలైన వ్యాపారమాధ్యమం స్థాయికి దిగజారింది. అర్ధనగ్న దృశ్యాలు, ద్వంద్వార్థాలమాటలు, పాటలు, పైశాచిక హింస, 70వ దశకం అంతంలో ప్రవేశించి, 80వ దశకంలో పెచ్చరిల్లాయి. దర్శకుడికీ, సినిమాకు 'ఆత్మ' అనేది లేకుండాపోయింది. నాయకులే ఖల్‌నాయకులు. నాయికలే "వ్యాంప్"లు. నాభిసౌందర్యం, ఊరు సౌందర్య ప్రదర్శనలకు కొదవలేకుండా పోయింది. ఈ దశలో విలువలు లేని సినిమాల రాశి విపరీతంగా పెరగటం, దాంతో బాటు అనువాద చిత్రాల ప్రాబల్యం, చలన చిత్రరంగాన్ని సోకిన పెనువ్యాధులు.

సాంఘిక ప్రయోజనం గల చిత్రాలు చిక్కిపోయినా, సంగీత నృత్యాలకు ప్రాముఖ్యతిచ్చిన చిత్రాలు కాస్తంత ఊరట కలిగించాయి. – అవి ఒక విధంగా ఆలోచనను జోకొట్టేవైనా. అలాంటి చిత్ర నిర్మాణంలో అగ్రస్థానం కె.విశ్వనాద్‌కు చెంది తీరాలి. 'సాగర సంగమం' ' శృతిలయలు' అందుకుదాహరణలు. రామోజీరావు నిర్మించిన 'మయూరి', జంధ్యాల 'ఆనందభైరవి' ఆకోవకు చెందినవైనా మయూరి ఒక వినూత్న ప్రయోగం. అంగవైకల్యమున్నా సరే, సంకల్పబలంతో, దృఢ నిశ్చయంతో ఒక ఉదాత్త లక్ష్యం సాధించవచ్చని 'మయూరి' నిరూపిం చింది. ఒక ఉన్నతాదర్శాన్ని యువలోకాని కందించింది.

## మేధకు పదును

మేధకు పదును పెట్టే చిత్రాలూ 81-90 దశకంలో విడుదలయ్యాయి. ప్రగతికి స్వాగతం పలికి, సాంఘిక పరివర్తనకు మార్గదర్శకమైనవిగా వాటిని పరిగణించవచ్చు. తెలుగు చిత్రరంగంలో కొత్తమలుపు వంటి వేజేళ్ళ చిత్రాలు 'మరోమలుపు', 'ఈ చదువులు మాకొద్దు" యువతనాలోచింప చేసేవి. అభ్యుదయ కాముకులైన ప్రేక్షకుల్లో ఎన్నో ఆశలు రేపిన యువదర్శకుడు కృష్ణ "ప్రతిఘటన"చిత్రంతో విప్లవాగ్నికీలరగిలించాడు. దుష్టశక్తులు సృష్టించే అరాచకాన్ని ఎదిరించి, పోరాడేందుకు ఒక జాగృత మహిళ జనాన్ని సమీకరించింది. కృష్ణ దృఢ విశ్వాసాలు, సిద్ధాంతాలకు ప్రతీక 'రేపటిపౌరులు'. సినీ అంబరంలో స్వల్పకాలం వెలిగిరాలిపోయిన తార టి.కృష్ణ.

ఆదర్శ భావాలకు రూప కల్పన చేసిన మరో దర్శకుడు బి.నరసింగ రావు, ఫ్యూడల్ వ్యవస్థలో నిస్సహాయులైన ఆడకూతుర్ల, దుర్భర జీవితాలకద్దంపట్టిన అతడి చిత్రం 'దాసి'. 'మట్టిమనుషులు'. జీవనోపాధికోసం పల్లెనుంచి పట్నవాసమనే జనారణ్యానికొచ్చిన పల్లీయుల కడగళ్ళను కళ్ళకు కట్టిన చిత్రం. మానవ హక్కుల పరిరక్షణకోసం, పోలీసుల అత్యాచారాల నెదుర్కోవడం కోసం, 'ఒక ఇల్లాలు (రేవతి) సాగించిన ఒంటరిపోరాటాన్ని ఎంతో సంయమనంతో, నినాదరహితంగా, శక్తివంతంగా యువదర్శకుడు ఉమా మహేశ్వరరావు చిత్రించిన చిత్రం 'అంకురం' (1990) ఒక మైలురాయి. ఒక ఉజ్వల కరదీపిక.

శతాబ్దం చివరిదశకంలో అంతా అవరోహణే. "హమ్ ఆప్కే హై కౌన్", "దిల్ వాలే దుల్హానియా లేజాయేంగే" వంటి హిందీచిత్రాల ప్రభావంతో కుటుంబగాథలు చిత్రాలు అధికమయ్యాయి. 1994 నాటి ఉత్తమచిత్రం 'బంగారుకుటుంబం' తండ్రి తనయుల వైమనస్యాలకు సంబంధించిన దైనా, ముగింపు ఒక కొత్తసందేశాలన్నందించింది. "కలిసే వుండనక్కరేల్లేదు, విడిగా వుంటూనే మమతానుబంధాలను దృఢంగా వుంచుకోవచ్చు' 'అని దానితాత్పర్యం – 1995 సంవత్సరం ఉత్తమ చిత్రం 'సొగసుచూడతరమా' ఇతి వృత్తం ఒక ఆంగ్లచిత్రం నుండి ఎరువు తెచ్చుకున్నా దర్శకుని పనితనం, ఇంద్రజ నటన ఆ చిత్రానికి వన్నె తెచ్చాయి. దాని 'లిరికల్' సౌందర్యం కళాభిమానుల్ని అలరిస్తుంది.

## పెడధోరణులు

ఆకాశాన మినుకు మినుకు మనే తారల్లా కొన్ని చిత్రాలే విలువలతో కూడినవి. →

పరుగులిడే ప్రాయంలో
పరిపూర్ణ వ్యక్తిత్వం
చదువూ, సంస్కారం
సత్ప్రవర్తన
ప్రతి ఒక్కరిలో కలగజేసే

అన్ని హంగులతో
అధునాతన బోధనా పద్ధతులతో,
అంకితభావంతో
అలరారుతున్న విద్యాసంస్థ
''చలపతి''

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

నగర కాలుష్యానికి దూరంగా ప్రకృతి ఒడిలో... తరగతులకు, ఆటస్థలాలకు పదెకరాలు, హాస్టల్ భవనాలకు, వసతులకు మరో పదెకరాలు మొత్తం నాలుగు కోట్ల రూపాయలకు పైగా ప్రాజెక్టు **4 నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, స్టేట్ సిలబస్** రాష్ట్ర ప్రభుత్వంచే చలపతి హైస్కూలు గుర్తింపు పొందినది.

ప్రత్యేకతలు :

- దృశ్య, శ్రవణ (ఆడియో విజువల్) విద్యావిధానం
- హాస్టల్, తరగతులు, భోజనశాల బాలికలకు ప్రత్యేకం
- నాలుగోతరగతి నుంచే కంప్యూటర్ విద్య
- పూర్తి హంగులతో ప్రయోగశాలలు, గ్రంథాలయాలు
- అధునాతన బోధనా పద్ధతులతో అంకిత భావం వున్న టీచర్లు
- ప్రతి విద్యార్థిపట్ల ప్రత్యేక శ్రద్ధ
- చదువులో వెనుకబడివున్నవారికి ప్రత్యేక శిక్షణ
- నాట్యం, సంగీతం, చిత్రలేఖనం వగైరా కళల్లో అభిరుచి వున్నవారికి ప్రత్యేక శిక్షణ, ప్రోత్సాహం
- కరాటే, స్కేటింగ్, జిమ్, ఇతర క్రీడల్లో శిక్షణ
- రుచికరమైన, శుచికరమైన శాఖాహార, మాంసాహార భోజనం

రాష్ట్రవ్యాప్తంగా మేధావుల, విద్యావేత్తల విశేష ప్రశంసలు అందుకున్న సమగ్ర విద్యాలయం

# చలపతి

## రెసిడెన్షియల్ స్కూలు

Lam, Guntur-34 Ph : 0863-232717, 355326
e-mail; info @ chalapathi.com website: chalapathi.com

మీ పిల్లల భవిష్యత్తును నిశ్చింతగా మాకప్పగించండి.

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

శ్రీమతి సోనియా గాంధి
ఎ.ఐ.సి.సి. అధ్యక్షురాలు

డా॥ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్ష నాయకుడు

జంగా కృష్ణమూర్తి
శాసనసభ్యులు, గురజాల

సదా మీ సేవలో

# జంగా కృష్ణమూర్తి

శాసనసభ్యులు, గురజాల


శుభం కలుగుగాక
మానవాళి సుఖశాంతులతో జీవించుటకై తమ మేధస్సుతో
పరిశోధనలు చేసి పూలబాటలు వేసి, తమ జీవితాలనే
త్యాగంచేసిన ఎందరో మిలీనియం మహనీయులకు
నమస్సుమాంజలులు
2000
నూతన సహస్రాబ్ది
శుభాకాంక్షలతో...
త్రిపుల్ ఎక్స్
XXX
Triplex
XXX
SNOW WHITE DETERGENT CAKE
ముచ్చటగా మూడు గుణాలున్న
త్రిపుల్ ఎక్స్ డిటర్జంట్ కేక్
క్రొత్త దనపు మెరుపులతో
మీ కోసం
గుంటూరు డిటర్జంట్




## 2000వ సంవత్సరంలోకి
## అడుగిడిన సందర్భంగా
## చిలకలూరిపేట పట్టణ
## పరిసరప్రాంతప్రజలందరికీ

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ

# చిలకలూరిపేట వైన్ డీలర్ల అసోసియేషన్, చిలకలూరిపేట.

| | | |
|---|---|---|
| **కళ్యాణి వైన్స్**<br>పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు సెంటర్, చిలకలూరిపేట. | **న్యూ కళ్యాణి వైన్స్**<br>నర్సరావుపేట సెంటర్, చిలకలూరిపేట. | **క్వాలిటి వైన్స్**<br>యన్.ఆర్.టి. సెంటర్, చిలకలూరిపేట. |
| **నాగార్జున వైన్స్**<br>యన్.ఆర్.టి. సెంటర్, చిలకలూరిపేట. | **బాబా వైన్స్**<br>పాత బస్టాండ్ సెంటర్, చిలకలూరిపేట. | **ప్యారడైజ్ వైన్స్**<br>మార్కెట్ సెంటర్, చిలకలూరిపేట. |
| **విజయ వైన్స్**<br>గాంధి పార్క్ ఎదురు, చిలకలూరిపేట. | **సాయి వైన్స్**<br>కృష్ణమహల్ సెంటర్, చిలకలూరిపేట. | **శ్రీభాగ్యలక్ష్మివైన్స్**<br>యం.ఆర్.ఒ. ఆఫీసు ఎదురుగా, చిలకలూరిపేట. |
| **శ్రీ విజయలక్ష్మివైన్స్**<br>కె.బి. రోడ్డు, చిలకలూరిపేట. | **శ్రీ కనకదుర్గా వైన్స్**<br>కె.బి. రోడ్డు, చిలకలూరిపేట. | **ద్వారకా వైన్స్**<br>క్లాక్ టవర్ సెంటర్, చిలకలూరిపేట. |
| **విఘ్నేశ్వర వైన్స్**<br>కళామందిరం సెంటర్, చిలకలూరిపేట. | **వెంకటరమణ వైన్స్**<br>కళామందిరం సెంటర్, చిలకలూరిపేట. | **బాలాజి వైన్స్**<br>కళామందిరం సెంటర్, చిలకలూరిపేట. |
| **మహరాజ వైన్స్**<br>యన్.ఆర్.టి. సెంటర్, చిలకలూరిపేట. | **బ్లూమూన్ వైన్స్**<br>మున్సిపల్ ఆఫీస్ వద్ద, చిలకలూరిపేట. | **మురళీకృష్ణ వైన్స్**<br>నర్సరావుపేట సెంటర్, చిలకలూరిపేట. |

ఇద్దరమ్మాయిలు, ఒక అబ్బాయి లేక ఇద్దరబ్బాయిలు - ఒక అమ్మాయి ధోరణికి చెందినవే 'పెళ్ళి', 'పెళ్ళిసందడి', 'ప్యూడలిజం' ఆవరించిన 'పెదరాయుడు'గానీ మంత్రతంత్రాల 'అమ్మోరు'గానీ, ప్రజలను ముందుకు నడిపించవు. అయితే రాంగోపాల్‌వర్మ, ఎస్వీ.కృష్ణారెడ్డి వంటి దర్శకులు కొత్తపోకడలు పోయినా, తెలుగు సినీరంగాన్ని ఆవరిస్తున్న కారుమబ్బుల్ని తొలగించలేకపోయారు. రానురాను సంగీతం రండోళ్ళ రొద అయిపోయింది. వీనులవిందు చేసి, మనసుకు ఆహ్లాదం చేకూర్చే శ్రావ్య సంగీతం ఇప్పట్లో ముందు ముందు వినగలమా అనే భయం ప్రేక్షకులను పీడిస్తోంది. ఇటీవలే విడుదలైన కృష్ణవంశీ చిత్రం 'సముద్రం' (సంగీత దర్శకుడు శశిప్రీతమ్) అందుకు నిదర్శనం. ఏదో కాస్త ఇంపైన సంగీతమందిస్తున్నాడు గదా అని ఉపశమనం పొందే తరుణంలో కీరవాణిని వెనక్కునెట్టివేశారు. అయితే ప్రేమాయణాలకు భిన్నమైన కథా వస్తువునెన్నుకుని ఆలోచింపేజే చిత్రాలు (సింధూరం, అంతఃపురం, సముద్రం) అందించిన కృష్ణవంశీ అభినందనీయుడే. 'స్వయంవరం', 'ప్రేమకు వేళాయరా' హాస్యాన్ని కథాకథనానికంతర్భాగంగా మలచడం, ప్రేమ వెల్లువలో కొట్టుకుపోయే వారికూడా జీవితంలో లక్ష్యం ఒకటి ఉండాలని చాటడం, వాటి ఆరోగ్య లక్షణం.

కానీ ఆరోగ్య లక్షణాలకన్నా అనారోగ్యలక్షణాలు గోచరించిందీ శతాబ్ది చరమాంకంలోనే. ఎటుచూసినా ప్రేమపురాణాలే. పొట్టిచెడ్డీల అమ్మాయిలే. యువతకు అన్యసమస్యలు, అనన్య వ్యవహారాలు మరేమీ వుండవా; కాలేజీల్లో బృందగానాలు, బృంద నృత్యాలు మినహా చదువులుండవా? పైగా వాటి అర్థాలు, అంతరార్థాలు ఎవరికీ బోధపడవు. ఇలా కథాబలంలేని చిత్రాలందుకే వారం, రెండు వారాలకు మించి ఆడలేకపోతున్నాయి.

## హిందీ చిత్రాల తీరు

తెలుగు సినిమారంగంలో ఇలా నిరాశా తిమిరాలు ఆవరిస్తూ వుంటే, అటు బాలీవుడ్ 'సినారియో'లో వెలుగు పుంజాలు కంటికగపడడం లేదు. అలనాటి 'అబూత్‌కన్య'నుండి మొన్నటి 'సత్యా' వరకు సాగిన పరిణామ క్రమం ఒడుదుడుకులతో నిండినదే. ప్రథమార్థంలో ఉన్నత శిఖరసములైన దర్శకులు శాంతారాం, మెహబూబ్, బిమల్‌రాయ్, సత్యజిత్‌రే, రిత్విక్ ఘటక్, శ్యాంబెనెగల్, మృణాళ్‌సేన్, ఎం.ఎస్.సత్యు, గురుదత్, రాజ్‌కపూర్ ప్రభృతులు దర్శకత్వం

బి.ఎన్.రెడ్డి

వహించిన చిత్రాలన్నీ మహోజ్వల మానవతకు పట్టం గట్టినచిత్రాలు. సమకాలీన జీవితానికి దర్పణం పట్టిన కళాఖండాలు. లోకకల్యాణమే ధ్యేయంగా రూపొందించబడిన రూపచిత్రాలు. నిబద్ధత, ధృఢవిశ్వాసం, అంకితభావం, ప్రతిబింబించినవి. "దోబి ఘూజమీన్" (బిమల్ రాయ్), "గరమ్‌హవా" (సత్యు), 'పథేర్‌పాంచాలి' చిత్రత్రయం. "భువన్‌షోమ్", "ఏక్ దిన్ ప్రతిదిన్' ' (మృణాల్‌సేన్), "దునియా నమానే", "పడోసి' ' (శాంతారాం), "ప్యాసా", "కాగజ్ కే ఫూల్" (గురుదత్), 'రోటీ', 'ఔరత్' (మెహబూబ్), 'జాగ్తేరహో", "మేరానామ్ జోకర్' (రాజ్‌కపూర్), 'ఆక్రోష్', 'అర్థసత్య' (గోవింద్ నిహలానీ), 'మేఘేఢాకే తార', 'కోమల్‌గాంధార్' (రిత్విక్‌ఘటక్), ఇత్యాది చిత్రాలు అన్నివర్గాల ప్రేక్షకాదరణకు నోచుకున్నాయి. అందర్నీ అలరించి ఆలోచింపచేశాయి.

కాలం గడిచే కొద్దీ హిందీ చిత్ర రంగంలోనూ విలువలకు తిలోదకాలు ఇవ్వడం ప్రారంభమైంది. గౌతమ్ ఘోష్ 'ప్యార్', నానాపటేకర్ నటించిన 'క్రాంతివీర్' 'తమస్' వంటి చిత్రాలు వేళ్ళమీద లెక్కించగలిగినవి.

'రోజా', 'సర్ఫరోష్' టెర్రరిజం ముప్పును వెల్లడించాయి. లవ్‌ట్రయాంగిల్ (ప్రణయత్రి కోణం) ఆధారిత చిత్రాలు పెరగసాగాయి. "దిల్ తో పాగల్ హై", "కుచ్ కుచ్ హోతాహై" వంటివి అందుకుదాహరణలు. దర్శకుని కౌశలానికవి అద్దంపట్టినా, మౌలికంగా కండగల ఇతివృత్తం లోపించినవి. వినోదప్రధానమైనవి. బొంబాయి గూండా బృందాల దురాగతాల మీద బలంగా వెలుగు సారించిన రాంగోపాల్‌వర్మ చిత్రం "సత్య' ' మాత్రం శక్తివంతం. ఏవీ దానితో సరితూగ గల హిందీ చిత్రాలు, మన'ప్రేమ' పురాణాల్లానే 'బాలీవుడ్'లోనూ 'ప్యార్' (ప్రేమ)కు పట్టం గట్టినవే. అత్యధికం! యువత మీద మత్తుమందు చల్లేవే! ఆఖరికి ఎంతో భారీ చిత్రంగా పరిగణించబడ్డ సుభాష్‌ఘాయ్ సమర్పణ 'తాళ్' కూడా కొత్తరంగుల సీసాలో పాత సారాయే!

20వ శతాబ్దం చివరిఘట్టంలో వున్న తెలుగు సినిమా పరిశ్రమలో రాశితోబాటు వాసి కూడా క్షీణిస్తున్నదంటే, బాధ్యులైన నిర్మాతలు - దర్శకులు ఆత్మపరిశోధన చేసుకోవలసిన తరుణమొచ్చింది. 21వ శతాబ్ది ప్రారంభంలో జరుగనున్న అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ తాలూకు 'పనోరమ' విభాగంలో తెలుగు సినిమాకు చోటు లభించలేదని వాపోతు, పరుల్ని నిందించడానికి బదులు సంఘోన్నతికి తమ కర్తవ్యమేమిటో గుర్తు చేసుకోవడం మేలు. తాము కేవలం కలల బేహారులుగా మిగిలిపోక 21వ శతాబ్దంలోనైనా విజ్ఞతతో, విచక్షణతో, వ్యవహరించి, తెలుగు సినిమా ఔన్నత్యాన్ని, విలువల్ని పునరుద్ధరించగలరని ఆశిద్దాం. సినిమాకు పుట్టిలైన బాలీవుడ్‌లో "కంప్యూటర్ జనరేటెడ్ ఇమేజరీ" వచ్చేస్తోందని భయకంపనలు బయల్దేరాయి. సాంకేతిక పరిజ్ఞానం కళను కబళించకుండా వుండాలంటే మనవారి దృక్పథంలో పరివర్తన రాకతప్పదు. అందుకే తస్మాత్ జాగ్రత్త!

*

## నా శతాబ్ది

గత ఏడాది సాహిత్యంలో నోబుల్ బహుమతి పొందిన జర్మన్ రచయిత గంథర్ గ్రాస్ 'మై సెంచరీ'(నా శతాబ్దం) పేరిట ఒక కథా సంపుటి ప్రచురించారు. శతాబ్దిలో ప్రతి సంవత్సరానికి ఒక కథ చొప్పన రాశారు. పరస్పర సంబంధం కలిగిన ఇతివృత్తాలతో కథలు సాగుతాయి. చరిత్రలో సంభవించిన మహత్తర ఘటనలు, అప్రధాన సంఘటనలు, వైజ్ఞానిక ఆవిష్కరణలు, క్రీడా, సాంస్కృతిక రంగాలు వగైరాలను రచయిత స్పృశిస్తారు. హింసాకాండ, యుద్ధాలు, మానవ హత్యాకాండలు, నూతన ధోరణులు అన్నిటిని గ్రాస్ తనదైన శైలిలో కథనం చేశారు. ఒక్కో కథ ఒకరు చెప్పినప్పటికీ, అవన్నీ ఒక ఉమ్మడి చిత్రణ అందిస్తాయి. వ్యక్తి వాటికి కేంద్రంగా వుంటాడు.

*With best compliments from :*

**Shirdi Book Depot**

2nd Line, Gunturivari Thota
GUNTUR - 1.
☎ 225624, 225283

Publishers of

SHIRDI SERIES

BOOKS FROM L.K.G. TO X CLASS
★ TEXT BOOKS ★ WORK BOOKS

నూతన సహస్రాబ్ది 2000కు స్వాగతం ...

**నావెల్ కంప్యూటర్స్**

2వ ఫ్లోర్, ఎం.ఎస్.ఆర్. కాంప్లెక్స్
మున్సిపల్ ఆఫీసు రోడ్డు, రేపల్లె

**INTERNET** సౌకర్యంగల ఏకైక సంస్థ

ఆఫర్ చేయు కోర్సులు : DCA, PGDCA, MS OFFICE, DTP, C. C++, ORACLE & VB.

**Our PGDCA Students can appear MCA 3rd Semister Directly**

ప్రత్యేకతలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తించబడిన సంస్థ
అధునాతన కంప్యూటర్లచే 24 గం॥ లాబ్ సదుపాయం.
అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఉత్తమ శిక్షణ.

*Jobwork Facility is also Available.*

నూతన సంవత్సర శుభాకాంక్షలు

**హైమా అండ్ హేమా మిల్క్ లైన్స్**

(క్రీమ్‌లైన్ జెర్సి అనుబంధ సంస్థలు)
వినుకొండ, గుంటూరు జిల్లా

**డా॥ ఎన్.వెంకట్రావు**
మేనేజింగ్ డైరెక్టర్
హైమా మిల్క్ లైన్ ప్రై. లిమిటెడ్,
వినుకొండ.



డా॥ఎన్.వెంకట్రావు

*With Best Complements From*

Special Quality

UMBRELLA BRAND

Trade Mark
Regd. No. 252089

Best taste and coolest experience only from

**RAJASREE**

BETEL NUT POWDER
రాజశ్రీ
వక్కపొడి

Rs. 2-00

✆ : 72103

**RAJASREE NUT POWDER WORKS**

*Manufacturers of Nut Powder*

RAJASREE & UMBRELLA BRANDS

12-17-75(12), Sontivari Street,
REPALLE- 522 265, Guntur Dist, A.P.

# నేటికీ దూరంగానే స్త్రీ విముక్తి

ఫాతిమా

స్త్రీలను గురించి తెలుసుకోవ డమంటే ఆ దేశంలోని పీడితుల్లో కెల్లా పీడితుల గురించి తెలుసుకోవటమే అవుతుంది. పీడితులైన పురుషులు సైతం స్త్రీల విషయంలో పీడకులుగా వ్యవహరిస్తున్నందున ప్రజలందరిలోకీ స్త్రీలే ఎక్కువగా అణచివేతకు గురవుతున్నారు. కనుకనే స్త్రీలను మొట్టమొదటి బానిసలుగా అగస్ట్ బెబెల్ పేర్కొన్నాడు. ఈ బానిసత్వం బలప్రయోగం ద్వారాకన్నా, సంస్కృతీ సంప్రదాయాల పేరుతో అవిచ్ఛిన్నంగా కొనసాగుతూ, భగవంతుడో మరో పురాణ పురుషుడో ఏర్పాటు చేసిన స్త్రీ ధర్మంగా ప్రచలితమైంది. స్త్రీలు ఎల్లప్పుడూ పరాధీనలుగానే వుండాలి తప్ప స్వతంత్రించరాదని హిందూమతం చెప్తుంటే స్త్రీలకన్నా పురుషులకు దేవుడు ఎక్కువగా మంచి గుణగణాలను ఇచ్చాడని మహమ్మదీయుల పవిత్ర గ్రంథమైన ఖురాను చెప్తున్నది. క్రైస్తవ మత గ్రంథమైన బైబిలు ఇందుకేమీ తీసిపోకుండా స్త్రీని భగవంతుడు పురుషుని కొరకే సృష్టించినట్లు ప్రకటించింది. ఏ మతమైనప్పటికీ పురుషులకు స్త్రీలు కట్టుబడి వుండాలన్న నియమాన్నే ప్రచారం చేసింది.

మానవ సమాజ పరిణామ క్రమంలో స్త్రీ, పురుషుల మధ్య శ్రమ విభజనలో వచ్చిన తేడాలు స్త్రీని గృహశ్రమకు కట్టివేస్తే, పురుషునికి గృహేతర శ్రమను అప్పగించాయి. తత్ఫలితంగా సామాజిక సంపదలు, వాటితోపాటు సామాజిక పెత్తనము పురుషులకు సంక్రమించాయి. సమాజంలో పురుషాధిపత్యం స్థిరపడింది. మతగ్రంథాలు యీ ఆధిపత్యాన్ని భగవంతుని అభీష్టంగా చిత్రించాయి. తన ప్రయోజనాల కోసం మత విశ్వాసాలను అడ్డం పెట్టుకొన్న పాలకవర్గాలు పాలిత వర్గాన్నీ మొత్తంమీద స్త్రీ జనావళినీ అణచివేస్తూ వచ్చాయి. కనుకనే 20వ శతాబ్దానికి ముందు మానవ సమాజంలో ఎంతటి మహత్తరమైన మార్పులు వచ్చినప్పటికీ - అంటే ఫ్యూడల్ భూస్వామిస్థానంలో బూర్జువా పారిశ్రామిక వేత్త, బానిస - అర్ధబానిస స్థానంలో స్వేచ్ఛా కార్మికుడు వచ్చినప్పటికీ స్త్రీ మాత్రం పరాధీనగానే మిగిలిపోయింది. ఉత్పత్తి రంగంలో వచ్చిన మార్పులు పురుషాధిపత్యాన్ని యేమాత్రం తొలగించలేదని అర్థం చేసుకోవలసి వుంటుంది. నిజానికి తొలగించాలన్న ఆలోచన కూడా రాలేదనే చెప్పాలి. మధ్యయుగాల్లోనూ అంతకుముందు బానిసలుగా పడివున్న పురుషుల హక్కుల కోసం సాగినట్లుగా పురుష బానిసగా పడి ఉన్న స్త్రీల హక్కుల కోసం పోరాటాలు జరగలేదనే చెప్పాలి. ఇలాంటి పోరాటాలు పందొమ్మిదవ శతాబ్దిలో శ్రీకారం చుట్టుకొని ఇరవయ్యవ శతాబ్దిలో వూపందుకున్నాయి.

ప్రపంచంలోని ఇతర దేశాలతోపాటు మనదేశంలో కూడా ఇదే పరిస్థితి కన్పిస్తుంది. బ్రిటీష్‌వారు ప్రవేశించి తమ అధికారాన్ని స్థిరపరచుకున్న తరువాత భారతీయ సమాజంలో పూర్తిగా కొత్తదైన ఒక దశ ప్రారంభమైంది. శాశ్వతమూ, ప్రాక్తనమూ అనుకున్న ధర్మాలు వైదొలగటం ప్రారంభమైంది. వీటి స్థానంలో భారతీయులకు పరాయివైన ఆచార వ్యవహారాలు చోటుచేసుకోసాగాయి. దీనితోపాటే అవధులు లేని వలసదోపిడీకి ప్రజలు గురయ్యారు. అంటే బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టిన పరిపాలనా విధానాలు, విద్యా విధానము, యాంత్రిక విజ్ఞానము మొదలైన వాటివల్ల ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణ్యమైన ఆలోచనా విధానాలకు బీజాలు పడినప్పటికీ బ్రిటిష్‌వారు సాగించిన దోపిడీ కారణంగా జనజీవనం నికృష్టంగా మారింది. సనాతన సంప్రదాయాలతో ముడిపడివున్న విశ్వాసాలు చెల్లాచెదురైనప్పటికీ కొత్త ఆశలను చిగురింపచేసే ఆలోచనా విధానం మాత్రం రూపుదిద్దుకోలేదు. కారల్‌మార్క్స్ చెప్పినట్లు బ్రిటిష్ పాలన "...... హిందూస్థానాన్ని దాని పురాతన సంప్రదాయాల సర్వస్వం నుండీ దాని పూర్వ చరిత్రనంతటి నుండీ వేరు పడిపోయేటట్లు" చేసింది.

కాని మానవ సమాజం నిత్య చలన శీలం. అది ముమ్ముందుకే సాగుతుంది. బ్రిటిష్ వారి దోపిడీకి వ్యతిరేకంగా 18వ శతాబ్దిలోనే తిరుగుబాటు బావుటా ఎగిరింది. ఈ పోరాటాలు, వాటితోపాటు నూతన విద్యావిధానం ప్రజలలో ఒక విశేషమైన చైతన్యాన్ని కల్పించాయి. సామాజిక అసమానతల వైపు వారి దృష్టి మళ్ళటానికి ఈ చైతన్యమే దోహదపడింది. సంప్రదాయం పేరుతో స్త్రీ జాతిని అణచివేస్తున్న దురాచారాలను ప్రశ్నించటం కూడా ప్రారంభమైంది. తరతరాలుగా సాగుతున్న సతీసహగమన దురాచారాన్ని రామమోహనరాయ్ కృషి ఫలితంగా 1829లో ప్రభుత్వం నిషేధించ

*With Best Compliments From*

## కన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్

రైలుపేట, గుంటూరు.

ఫోన్: 222970

**Nursery To X**

## కన్న డే స్కాలర్స్ కాలేజ్

ఇంటర్, డిగ్రీలకు ప్రత్యేకశిక్షణ

**SPOKEN English & Grammar**

మా ప్రత్యేకతలు

---

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు,
మిత్రులకు నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

RNC

## రాజ్ & నవీన్ చిట్‌ఫండ్స్

డోర్ నెం.6-19-48,
శ్రీ మట్టుపల్లి కాంప్లెక్స్,
రెండవ అంతస్తు, తాలూకా ఆఫీసు ఎదుట,
అరండల్‌పేట, మెయిన్‌రోడ్,
గుంటూరు-522 002. ఫోన్ : 356785

రాజ్ అండ్ నవీన్ చిట్స్‌లో సభ్యత్వం
మీ భావితరాలకు నవ్యత్వం

---

Best Compliments from....

RCD

## ROHIT CERAMICS AND DENTAL LAB

LAB: 230582
RES: 358460

We prepare different types of crowns, Bridges, Veneers of porcelain and other materials which possess high quality, good, acceptance and excellent esthetics.

CONTACT

**A DIVISION OF Kotilingams Dental And Oral Health Care Centre**

4/8, Brodipet, GUNTUR.

---

*With Best Compliments From*

74202

## Priyanka Computers

Repalle, Guntur Dist.

Our Courses

* PGDCA
* DCA
* DTP
* ACCOUNTING
* ADCA
* INTERNET
* ORACLE
* VISUAL BASIC
* C, C++

QUALITY EDUCATION AT EFFRADABLE COST

గలిగింది. ఈశ్వరచంద్రుని అవిరళ కృషి ఫలితంగా వితంతువులకు వివాహం చేసుకొనే హక్కును ఇస్తూ 1856 జూన్ 25న ఒక చట్టం వచ్చింది. అదే ఏడాది డిసెంబర్ 7న మొట్టమొదటి వితంతు వివాహం ఈశ్వర చంద్రుని చేతుల మీదుగా జరిగింది. ఈ చారిత్రక వివాహంలో వరుడు శ్రీచంద్రవిద్యారత్న కాగా వధువు పదేళ్ళ వితంతువైన కాళిమతి. దక్షిణాదిలో మొట్టమొదటి వితంతు వివాహం కందుకూరి వీరేశలింగం పంతులుగారు 1881 డిసెంబర్ 11న జరిపించారు. సహగమన నిషేధము, వితంతు వివాహచట్టంతో పాటుగా బహుభార్య త్వానికీ, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంస్కరణోద్యమం ఊపందుకోవటంతో సనాతర ధర్మాల పునాదులపై లేచిన కోటలు బీటలు వారసాగాయి. సమాజంలో స్త్రీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించటం అంతకంతకూ ఎక్కువైంది. మరో వైపున దానితోపాటే స్వాతంత్ర్య కాంక్ష కూడా పెరగసాగింది. అయితే ఇదే సమ యంలో ఇటు భారతదేశంలోని సనాతన సంప్రదాయాలకు ప్రాతినిధ్యం వహి స్తున్న వారుగానీ, అటు బ్రిటిష్ పాలకులుగానీ చూస్తూ కూర్చోలేదు. పందొమ్మిదవ శతాబ్ది చివరిలోను, ఇరవయ్యో శతాబ్ది ప్రారంభం లోను ఒక విచిత్రమైన పరిస్థితి కనిపిస్తుంది. తొలితరం సంస్కర్తలలో ఎక్కువమంది వలసపాల నను వ్యతిరేకించ లేదు. బ్రిటిష్ వారి సహాయంతో భారతీయ సమాజంలోని దురాచారాలను తొలగించాలని వారు ఆశించారు. అయితే ఆ తరువాత కాలంలో జాతీయోద్యమం ఊపందుకోవటంతో సంస్కరణోద్యమం తొలినాటి ప్రాధాన్యతను కోల్పోయింది. ఈ పరిస్థితిలో బ్రిటిష్‌వారు తమ అధికారాన్ని సుస్థిరం చేసుకుంటూ సంస్కరణలకు చేయూతనివ్వగా, అదే సమయంలో బ్రిటిష్ వాళ్ళను వ్యతిరేకించే భారతీయులలో అత్యధికులు సనాతన ధర్మాలవైపు మొగ్గారు. బాల్యవివాహ నిషేధాన్ని తిలక్ వ్యతిరేకించటం మనకు తెలిసిందే.

పందొమ్మిదవ శతాబ్ది సంస్కరణో ద్యమంలో స్త్రీలు దాదాపుగా పాల్గొనలేదనే చెప్పాలి. కాని ఇరవయ్యో శతాబ్ది వచ్చేసరికి ఈ పరిస్థితి మారిపోయింది. వేల సంఖ్యలోస్త్రీలు వివిధ పోరాటాలలో పాల్గొనటం ప్రారంభమైంది. అయితే ఈ పోరాటాలు ప్రధానంగా బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా సాగినవి లేదా స్థానిక భూస్వా ములకు, జమిందారులకు వ్యతిరేకంగా సాగినవి. తొలితరం స్త్రీ ఉద్యమకారుల్లో అత్యధికులు మధ్యతరగతికి చెందిన విద్యావంతులు. 1878కి ముందే విశ్వవిద్యాలయాల్లో చదివే భారతీయ యువతులు మనకు కన్పిస్తారు. 1888 నాటికే వైద్యవిద్యకోసం విదేశాలకు పోవటం కూడా కన్పిస్తుంది. అయితే సంఖ్యారీత్యా వీరు చాలా తక్కువగా ఉన్నారు. కాని వీరు కల్పించిన ప్రభావం మాత్రం అమితం.

బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా 1905లో సాగిన బ్రహ్మాండమైన ఉద్యమంలో పురుషులతోపాటు స్త్రీలు కూడా పాల్గొన్నారు. ఐక్యతకు చిహ్నంగా రాఖీలు కట్టడం, అదేవిధంగా తమ నిరసనకు ప్రతీకగా ఆరోజు వంట చేయకపోవటం జరిగింది. ఆ తరువాత స్వరాజ్యం, స్వదేశీ, జాతీయ విద్య అన్న నినాదాలు దేశమంతటా మార్మోగాయి. ముఖ్యంగా బెంగాల్, పంజాబ్, మహా రాష్ట్రల్లో ఈ ప్రభావం ఎక్కువగా వున్నది. బ్రిటన్‌లో తయారైన వస్తువులను, దుస్తులను తగటబెట్టటంలో స్త్రీలు కూడా అసంఖ్యాకంగా పాల్గొన్నారు. విద్యాలయా లను బహిష్కరించారు.

సిస్టర్ నివేదితగా పేరొందిన మార్గరేట్ నోబెల్, సరళాదేవి, మేడం కామా వంటివారు ఈ కాలానికి చెందినవారే. వీరిలో మేడం కామా పేరుమోసిన విప్లవకారిణి, ఈ పార్శీ మహిళ విదేశాల నుంచి భారత విప్లవకారులకు ఆయుధాలను పంపడానికి సహాయం చేసింది. 1907 ఆగస్టులో స్టుట్‌గార్ట్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు సభలకు కూడా ఈమె హాజరయ్యారు. అక్కడే ఆమెకు లెనిన్‌తో పరిచయం కలిగింది. ఈ సభల సందర్భంగానే ఆమె భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విదేశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తొలి మహిళగా మాడం కామా చరిత్రలో నిలిచిపోయారు. ఈ సమయంలోనే ఐరిష్ మహిళ అనిబిసెంట్ భారతదేశానికి వచ్చి 1907లో దివ్య జ్ఞాన సమాజాన్ని స్థాపించటమేకాక, మహిళల హక్కులకోసం కూడా పనిచేశారు. ఆ తరువాత కొంతకాలానికి (1915) మరో ఐరిష్ మహిళ మార్గరేట్ కజిన్స్ ఆమెకు తోడుకలిశారు. ఐర్లాండ్ మహిళల ఓటు హక్కు కోసం పోరాడిన యోధ ఈమె. వీరిరువురూ కలిసి 1917లో భారత మహిళల సమాఖ్యని స్థాపించారు. ఇది ప్రధానంగా దక్షిణ భారతదేశానికే పరిమితం. 1919లో రాజకీయ సంస్కరణల రూపకల్పనల పేరుతో మాంటెంగ్స్ దేశ పర్యటన చేస్తున్నప్పుడు ఈ సమాఖ్య స్త్రీలకు ఓటుహక్కునుకల్పించాలని డిమాండ్ చేసింది. ఆ తరువాత సరోజినీ నాయుడు సారధ్యంలో ఒక ప్రతినిధి బృందం ఆయనను కలిసింది. తనను కలుసు కోవాలని కోరుతూ జైపూర్ మహిళలు ఒక విజ్ఞప్తిని పంపినట్లు 1917 నవంబర్ 10న మాంటెంగ్స్ తన డైరీలో వ్రాసుకోవటం కూడా గమనార్హం. అంటే దేశవ్యాప్తంగా మహిళలు రాజకీయాలలోకి ప్రవేశిస్తున్నార నటానికి ఇది సూచన. ఒక దశాబ్దం తరువాత అఖిల భారత మహిళా సదస్సు స్థాపనకు అనిబీసెంట్ తదితరులు కృషి చేశారు. ఇది ప్రధానంగా మహిళల విద్యకోసం కృషి చేసింది.

1919 నాటికి భారతదేశంలో జాతీయోద్యమ తరంగాలు వువ్వెత్తున ఎగసిపడసాగాయి. మాంటెంగ్స్ సంస్కరణలు భారతీయులకు ఆమోదయోగ్యం కాలేదు. దానితోపాటు ఎక్కడికక్కడ తిరుగుబాట్లు సంభవించాయి. జలియన్‌వాలాబాగ్ దురంతం కూడా ఈ కాలంలోనే చోటు చేసుకున్నది. ఇదే సమయంలో బ్రిటిష్ పార్లమెంటులోని సంప్రదాయవాదులు భారత మహిళలకు ఓటు హక్కు ఇవ్వటానికి తిరస్కరించారు. తమ దేశ మహిళలకే ఓటు హక్కును కల్పించని వారు పరాయి దేశ మహిళలకు ఈ హక్కును కల్పిస్తారా? కాని భారతదేశంలో ఓటుహక్కు కోసం సాగే పోరాటం ఆగలేదు. చివరకు 1926లో ఈ హక్కును సాధించడం జరిగింది. నిజానికి బ్రిటిష్ వ్యతిరేక పోరాటంగానీ, స్త్రీల హక్కుల కోసం సాగే పోరాటంగానీ ఒక సమగ్రతను పూర్తిగా సాధించుకోలేక పోయింది. మహాత్మాగాంధీ ప్రవేశంతో జాతీయోద్యమానికి ఒకకొత్తవూపు వచ్చింది. స్త్రీలు కూడా వేలసంఖ్యలో ఈ పోరాటంలో పాల్గొనజొచ్చారు. ఇందుకు ఉప్పు సత్యాగ్రహాన్ని మంచి ఉదాహరణగా చూపవచ్చు. 1930 ఏప్రిల్ 6న ఉప్పు సత్యాగ్రహం

→




## కుటుంబ నియంత్రణకు నాంది

ఇప్పుడు సాధారణంగా మారిన అనేక విషయాలు ఆరంభంలో తీవ్ర అలజడికి, ఆందోళ నకు దారితీశాయని తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. కాని అది సహజమే. కుటుంబ నియంత్రణ, గర్భనిరోధం ఈనాడు బహుళ వ్యాప్తిలో వున్నాయి. కాని 1921 మార్చి 16న లండన్‌లో తొలిసారిగా ఈ కుటుంబనియంత్రణ వైద్యశాల ప్రారంభించినప్పుడు చాలాకలకలకాలం చెలరేగింది. మతాధిపతులు అందుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. కాని ఆ ఆస్పత్రి స్థాపించిన డాక్టర్ మేరీ స్టుప్స్ మాత్రం అధిక సంతానంతో బాధపడే పేద మహిళలకు ఉచితంగా గర్భనిరోధక సాధనాలు అందజేయాలనే తన సంకల్పాన్ని విరమించుకోవ డానికి నిరాకరించారు.



# శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల

నరసరావుపేట - 522601, ఫోన్స్ : 22011, 22111.

స్థాపితం : 1950-2000 : స్వర్ణోత్సవ సంవత్సర శుభాకాంక్షలతో

కపిలవాయి కాశీరామారావు,
అధ్యక్షులు
సంఘోద్ధారక సర్వజన శ్రేయోభిలాషి

- నరసరావుపేట దాని పరిసరాల ప్రాంతాలలోని యువతీ, యువకులకు అత్యుత్తమ విద్యా సౌకర్యాలు కల్గించాలన్న లక్ష్యంతో ఉదారగుణ విలసితులు వదాన్యులునైన నాగవరపు సుబ్బారాయుడు గారి భూరివిరాళంతో సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల 1950 జూన్ 22వ తేదీన స్థాపించబడినది.

నాగసరపు రామారావు
సెక్రటరీ & కరస్పాండెంట్
ప్రియదర్శిని ఇందిరా అవార్డు గ్రహీత

## డిగ్రీ మరియు పి.జి. స్థాయిలో కళాశాలలో గల గ్రూపుల వివరాలు

1. B.Sc (Maths, Physics, Chemistry) (T.M.)
2. B.Sc (Maths, Physics, Chemistry) (E.M.)
3. B.Sc (Maths, Computer, Statistics) (T.M.)
4. B.Sc (Botony, Zoology, Chemistry) (E.M.)
5. B.Sc (Industrial Fish and Fisheries) (E.M.)
6. B.Sc (Maths, Computer, Electronics) (E.M.)
7. B.Sc (Maths, Physics, Computer) (E.M.)
8. B.Sc (Maths, Computers, Physics) (E.M.)
9. B.Sc (Maths, Electronics, Physics) (E.M.)
10. B.C.A. (E.M.)
11. B.A. (History, Politics, Telugu,/English) (T.M.)
12. B.A. (Politics, History, Pub.Admn) (T.M.)
13. B.A. (Economics, History, Politics) (T.M.)
14. B.A. (Politics, English, Pub.Admn) (T.M.)
15. B.Com (T.M.)
16. B.Com (E.M.)
17. B.Com (Computer Appliances) (E.M.)
18. M.Sc. (Maths)

## ఇంటర్మీడియట్‌లో గ్రూపులు

1. Inter (M.P.) (T.M. & E.M.)
2. Inter (Bi.P.) (T.M. & E.M.)
3. Inter (C.E.C.) (T.M.)
4. Inter (H.E.C., H.C.T., H.C.Eng) (T.M.)
5. Inter Vocational (Computer & Engineering)

విద్యార్థినీ విద్యార్థులకు
తల్లి దండ్రులకు, పాలకవర్గం,
అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బందికి
నూతన సంవత్సర శుభాకాంక్షలు.



డి.హరగోపాల్, ఎం.కాం.
ప్రిన్సిపాల్

# శ్రీ లక్ష్మీపద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం



## వైకుంఠపురం, తెనాలి

వైకుంఠపురంలో వున్న శ్రీ లక్ష్మీ పద్మావతీసమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం నందు 24 గదుల చౌల్ట్రీ నిర్మాణం చేపడుతున్నది.

రు.12 లక్షల వ్యయంతో ప్రముఖదాత క్రేన్ వక్కపొడి అధినేత గ్రంధి సుబ్బారావుచే నిర్మించబడుతున్న రాజగోపురం పూర్తి కావస్తుంది. రాజగోపురానికి కనకాభిషేకం కూడా పూర్తికావస్తుంది.

- త్వరలో మొదటి ఫ్లోర్, 12 గదుల నిర్మాణం కొరకు అంచనాలు రూపొందించి పని ప్రారంభం
- మూడు లక్షల వ్యయంతో ఆయిల్ పెయింట్స్‌తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుంది.
- దేవస్థానంలో నిత్యాన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ పథకం క్రింద రు. 12 లక్షల విరాళాలు జమ చేయడం జరిగింది.
- ప్రతి సం॥ కార్తీకమాస ఆదివారం రోజులలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరుపబడును. - 1116/- చెల్లించిన యెడల దాత పేరుతో సం॥ పది మందికి ఉచిత అన్నదానం నిర్వహించుట.

1. దేవస్థానానికి ఎటువంటి భూవసతి లేదు. మొత్తం విరాళాల ద్వారా, హుండీలద్వారా ఆది సేవా టికెట్ల ద్వారా మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. పై పనులన్నీ కూడా పూర్తిచేసి భక్తులకు సర్వసదుపాయాల కోసం కృషి చేయడం జరుగుతుంది.



ఎ.సుభాష్‌రెడ్డి
సహాయ కమీషనర్
మరియు కార్యనిర్వహణాధికారి

ప్రారంభమైంది. యుద్ధరంగంలో అడుగిడే వీరుల్లా వారు సముద్ర తీరానికి చేరారు. ఆయుధాలకు బదులు మట్టికుండలను, ఇత్తడి, కంచు పాత్రలను చేతబట్టారు. నూలు చీరలేవారికి ఉక్కు కవచాల్లా భాసిల్లాయి. స్త్రీలు ఇల్లు విడిచిపోరాదనే సంప్రదాయం శృంఖలాలను తెంచుకొనివచ్చిన వారే వీరందరు. కనుకనే "భారతీయ మహిళలు నిర్వహించిన పాత్ర సువర్ణాక్షరాలతో లిఖించదగినదని" మహాత్ముడు శ్లాఘించాడు. ఇక్కడొక విశేషాన్ని కూడా చెప్పుకోవాలి. ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా మహాత్ముని సారథ్యంలో సాగిన దండియాత్రలో స్త్రీలు పాల్గొనటాన్ని తొలుత గాంధీజీ వ్యతిరేకించాడు. స్త్రీలను విడిగా వుంచటాన్ని భారత మహిళా సమాఖ్య నిరసించింది. సమాఖ్యతరఫున మార్గరేట్ కజిన్స్ తన అభిప్రాయాన్ని ఇలా ప్రకటించారు. "గాంధీజీ తన ఆశ్రమ బాధ్యతల్ని పూర్తిగా మహిళలకే విడిచిపెట్టారు. అహింసాయుత ప్రచారంలో ఈ రకమైన లైంగిక విభజన మాకు అసహజంగా కన్పిస్తున్నది. ఆధునిక మహిళల్లో వెల్లివిరిసిన చైతన్యానికే ఇది విరుద్ధం. భారత భవితవ్యం కోసం ఉద్యమిస్తున్న రోజుల్లో సేవలందించటంలో వ్యత్యాసాలు వుండరాదు".


a landlord is beaten up

ఆనాడు మహిళల్లో పెరిగిన చైతన్యానికి ఈ ప్రకటనను ప్రతీకగా తీసుకోవచ్చు. గాంధీజీ ఇష్టపడనప్పటికీ దేశ వ్యాప్తంగా సాగిన ఉప్పు సత్యాగ్రహంలో వేలాది మహిళలు పాల్గొన్నారు. దర్శన్ దగ్గర ఉప్పు సత్యాగ్రహానికి నేతృత్వం వహించిన సరోజినీ నాయుడితో సహా దాదాపు 17వేల మంది స్త్రీలు బ్రిటిష్ వారి నిర్బంధాన్ని చవిచూశారు. చెరసాలలు సైతం స్త్రీల మనోధైర్యాన్ని సడలించలేకపోయాయి. పదిహేనేళ్ళ యువతులు నుంచి వృద్ధుల వరకు జైళ్ళలో వుండేవారు. "ఉప్పు చట్టాన్ని మేము బద్దలు కొట్టాము. మనమిప్పుడు స్వేచ్ఛాజీవులం. ఈ స్వేచ్ఛా లవణాన్ని కొనేవారు ఎవరు?" అంటూ చిన్న చిన్న ఉప్పు పొట్లాలను పట్టుకొని ప్రతి వీధిలోనూ యువతులు నిలబడేవారు. చివరకు కోర్టుల్లోని లాయర్లకు సైతం వారు అమ్మేవారు.

దక్షిణాదిన ఉప్పు సత్యాగ్రహ నాయకులలో ఒకరైన రుక్మిణి లక్ష్మీపతి యువతులను సమీకరించి "వానరసేన"ను స్థాపించారు. నిజానికి ఈ సేన ఆవిర్భావం తొలుత బొంబాయిలో జరిగింది. ఆ తరువాత దక్షిణాదికి వ్యాపించింది. ఈ వానరసేనలో చేరిన యువతులు స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో వీరోచిత పాత్రను నిర్వహించారు. అటవీచట్టాల ఉల్లంఘన, విదేశీ వస్త్ర బహిష్కరణవంటి వాటిల్లో కూడా స్త్రీలు అసంఖ్యాకంగా పాల్గొన్నారు. ఈ ఆందోళనాకారులు విదేశీ వస్త్రాలనమ్మే దుకాణాల దగ్గరకు నరానరి వెళ్లి అమ్మకాలను ఆపివేయవలసిందిగా కోరేవారు. "మీరుగాని యీ పాపిష్టి వ్యాపారాన్ని విడిచిపెడితే దేశవాళీ పరిశ్రమలు పునరుజ్జీవం పొందుతాయి. ప్రతి ఇంటా రాట్నచక్రపు సుగీతాలు వినిపిస్తాయి, చేనేత మగ్గాలలో కదలిక వస్తుంది, తల్లులు తమ బిడ్డలకు కడుపారా తిండిపెట్టుకుంటారు" అని వారు వర్తకులకు చెప్పేవారు.

దుకాణాలు మూయమని సత్యాగ్రహుల ఒత్తిడి ఒకవైపున వుంటే మూయవద్దని బ్రిటిష్ అధికారులు మరోవైపున బెదిరించేవారు. అయినప్పటికీ దుకాణదారులు తమ దుకాణాలను మూసివేయక తప్పలేదు. మద్యపానానికి కూడా వ్యతిరేకంగా ఆనాటి స్త్రీలు వుద్యమించారు. ఈ ఉద్యమంలో భాగంగానే అనేక తాటిచెట్లను కొట్టివేశారు. గ్రామీణ ప్రాంతాలలో యీ వుద్యమం బాగా బలాన్ని పుంజుకొన్నది. "కల్లుమానండోయ్‌బాబూ కళ్ళుతెరవండి" అన్న గీతాలకు ఈ వుద్యమమే వూపిరిపోసింది.

బ్రిటిష్ పాలకులు మగవాళ్ళతో పాటు ఆడవాళ్ళను కూడా చెరసాల పాలుచేశారు. బ్రిటిష్ వారి జైళ్ళు భూలోక నరకాలుగా ప్రసిద్ధిపొందాయి. కొంతమంది ఆడవాళ్ళు జైళ్ళలోనే తమ బిడ్డలకు జన్మనిచ్చారు. వీరిని 'యుద్ధసంతానం' అంటూ గర్వంగా చెప్పుకొనేవారు. 'జైలు యువరాజు', 'యుద్ధ ప్రభువు', 'విజయ' అంటూ ముద్దుపేరులతో యీ బిడ్డలను పిలుచుకొనేవారు.

ఉప్పు సత్యాగ్రహం తరువాత చెప్పుకోదగినది క్విట్ ఇండియా ఉద్యమం. ఈ వుద్యమంలో కూడా వేలాదిగా స్త్రీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో సాగినపోరాటంతో పాటే మరోవైపున కమ్యూనిస్టుల నాయకత్వాన భూపోరాటాలు సాగాయి. వీటిల్లో కూడా మహిళలు అసంఖ్యాకంగా పాల్గొని అపూర్వమైన ధైర్యసాహసాలను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా పోరాటం, బెంగాల్‌లోని తెభాగా (మూడింట రెండువంతులు) పోరాటం, కేరళలోని పున్నప్ర వాయిలార్ పోరాటం చెప్పుకోదగినవి. తెలంగాణా పోరాటంలో మహిళల వీరోచిత పాత్ర చరిత్ర ప్రసిద్ధం. అదే విధంగా తెభాగా పోరాటంలో కూడా వేలాది మహిళలు పాల్గొన్నారు.

బెంగాల్‌లో కౌలుదారుల దుస్థితి మహాదారుణంగా వుండేది. భూస్వామి ఒక్కపైసా కూడా పెట్టుబడి పెట్టేవాడుకాదు. కౌలు రైతే మొత్తం ఖర్చు భరించాలి. వంటలో సగభాగం కౌలుక్రింద భూస్వామికి వెళ్ళేది. భూస్వామి సమక్షంలోనే నూర్పిళ్ళుసాగేవి. వడ్లు రాశిపోయగానే దానిని రెండు భాగాలు చేసి ఒక భాగాన్ని భూస్వామి పట్టుకెళ్ళేవాడు. గడ్డిలో కూడా సగం వాటాను తీసుకువెళ్ళేవాడు. దానితోపాటే భూస్వాముల జులుంకూడా చాలాఎక్కువగా వుండేది. మరీ ముఖ్యంగా స్త్రీలపట్ల వారి ప్రవర్తన చాలా నీచంగా వుండేది. 24 పరగణాల జిల్లాలోని ఒక జమీందారు తన అధీనంలోని గ్రామాన్ని తన అంత:పురంగా మార్చుకొన్నానని గర్వంగా చెప్పేవాడు. పెళ్ళి చేసుకొన్న ప్రతి పడుచూ ముందుగా యీ జమీందారుకు తనను సమర్పించుకోవలసి వచ్చేది. ఒక్కొక్కసారి గర్భవతి అయ్యేవరకు అతడి అధీనంలోనే వుండిపోవలసి వచ్చేది. ఈ రకమైన సామాజిక పీడనతోపాటు 1943లో వచ్చిన కరువు బెంగాల్ ప్రజలను అతలాకుతలం చేసింది. కట్టుకోను గుడ్డకూడా లేక అల్లాడిపోయారు. మరీ ముఖ్యంగా స్త్రీలు తమ నగ్నదేహాన్ని కప్పుకొనే అవకాశంలేక ఎంతగానో క్రుంగిపోయారు. దుస్తుల కరువు వూహించని విధంగా వుండటంతో ఒక్కొక్కసారి దాదాపు నగ్నంగానే తిరగవలసి వచ్చేది. ఇలా నగ్నంగా తిరగలేక అనేకమంది స్త్రీలు ఆత్మహత్యలు చేసుకొన్నారంటే దుస్తుల కరువు ఎంతగా వచ్చిందో అర్థంచేసుకోవచ్చు. ఈ రకమైన పరిస్థితిలోనే తెభాగా ఉద్యమానికి బీజాలు పడ్డాయి. 1946 సెప్టెంబర్‌లో కిసాన్ సభ ఉద్యమానికి పిలుపు నిచ్చింది. ఈ పిలుపునందుకొన్న బెంగాల్ కౌలుదారులు ఒక్కుమ్మడిగా కదిలారు. స్త్రీలు అసంఖ్యాకంగా పాల్గొనటమే కాక వుద్యమంలో

→

# సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ వార్డెన్స్ అండ్ మేట్రిన్స్,

# ఎ.ఎస్.డబ్ల్యు. మరియు సిబ్బంది

## ప్రత్తిపాడు, గుంటూరు జిల్లా.

పి.నక్షత్రం
ఎ.ఎస్.డబ్ల్యు.ఓ. ప్రత్తిపాడు

టి. నాగభూషణం. వార్డెన్
యనమదల గ్రామము ప్రత్తిపాడు (మం) గుంటూరు

బి.రామారావు వార్డెన్
పెదనందిపాడు, గుంటూరు

ఎస్.సోమయ్య వార్డెన్
కొపర్రు గ్రామము
పెదనందిపాడు (మం), గుంటూరు.

ఎన్.రామయ్య
జూనియర్ అసిస్టెంట్
ఎ.ఎస్.డబ్ల్యు.ఓ.ఆఫీసు ప్రత్తిపాడు, గుంటూరు



కె.రామారావు(అటెండర్), ఎ.ఎస్.డబ్ల్యు.ఓ. ఆఫీసు , ప్రత్తిపాడు.

ఆర్.అన్నపూర్ణ,
మాట్రిన్
ప్రత్తిపాడు గ్రామము
గుంటూరు .

టి.లుముంభరాజు
వార్డెన్
ప్రత్తిపాడు గ్రామము , గుంటూరు.

---

నూతన సహస్రాబ్దికి స్వాగతం!



# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం

## మంగళగిరి, గుంటూరుజిల్లా.



నిత్య అన్నదాన పథకంలో చేరండి - అన్నార్తులకు చేయూతనివ్వండి. ఆకలిగొన్నవారికి అన్నం పెట్టడం అనే సత్సంప్రదాయం మనకు వేదకాలంనుండి వస్తున్నదే. "అన్నదాత సుఖీభవ" అన్నారు పెద్దలు. నిత్య అన్నదానపథకం ద్వారా మంగళగిరి పుణ్యక్షేత్రంను దర్శించుటకు వచ్చు భక్తులకు ఉచితంగా భోజనాన్ని అందించాలనే సత్సంకల్పంతో ఈ నిత్యాన్నదాన పథకాన్ని 22-2-99వ తేదీన ప్రవేశపెట్టడమైనది.

భక్తులు ఇచ్చిన మొత్తం దేవస్థానం పేరిట శాశ్వత డిపాజిట్ చేసి అందుపై వచ్చే వడ్డీతో దాతపేరిట అన్నదానం చేయబడుతుంది.
రు.50,116 ఇచ్చినవారు మహారాజపోషకులుగా
రు.10,116 ఇచ్చినవారు రాజపోషకులుగా
రు.5,116 ఇచ్చినవారు పోషకులుగా
రు.1,116 ఇచ్చినవారు భక్తశిఖామణులుగా పరిగణింపబడతారు.

పి. సత్యనారాయణరావు ఎం.ఎ.,
కార్యనిర్వహణాధికారి

ప్రధాన పాత్ర వహించారు. పోలీసు కాల్పులకు ఎందరో బలయ్యారు. కత్తిపట్టి పోలీసు దళాలపైకి లంఘించిన రాసమణి వంటి వీరపుత్రికలకు ఆనాటి బెంగాల్ జన్మనిచ్చింది.

పేద రైతు కుటుంబంలో జన్మించిన మాతంగిని హజ్రా కూడా బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో పోలీసుల తుపాకీ గుళ్ళకు బలైన వీరవనితగా ప్రసిద్ధికెక్కింది. కొనవూపిరి వదిలే వరకు జాతీయ పతాకాన్ని విడువకుండా గట్టిగా పట్టుకొన్నది. ఇలాంటి వీర యోధలు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అనేకులు కన్పిస్తారు. జాతీయోద్యమంలో పురుషులకేమాత్రం తీసిపోకుండా ముందుకురికిన యిలాంటి వీర వనితల అపూర్వత్యాగాలే లేకుంటే భారతదేశ విముక్తి సాధ్యమై వుండేదికాదని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.

దేశ ప్రజలు దీక్షతో చేసిన వివిధ పోరాటాల కారణంగా మనదేశానికి స్వతంత్రం లభించింది. స్త్రీ, పురుషులు సమానులేనని స్వతంత్ర భారత రాజ్యాంగం పేర్కొన్నది. సంస్కరణోద్యమ కాలంనుంచి నేటి వరకు స్త్రీల సంక్షేమానికనిచెప్పుకునే అనేక చట్టాలు కూడా వచ్చాయి. సతీ సహగమన నిషేధ చట్టం, స్త్రీ పునర్వి వాహశాసనం, శారదా చట్టం, బహుభార్యత్వ నిషేధ చట్టం, వరకట్న నిషేధ చట్టం, ఆస్తి హక్కు చట్టం, వ్యభిచార నిరోధక చట్టం వగైరాలు అనేకం వచ్చాయి. కాని స్త్రీల పరిస్థితిలో మాత్రం మౌలికంగా మార్పు రాలేదు. స్వల్పసంఖ్యాకులే అయినప్పటికీ స్త్రీలు ఉన్నత ఉద్యోగాలలోకి, రాజకీయ పదవులలోకి వెళ్ళగలుగుతున్నారు. ఇంకా యితర రంగాలలో కూడా తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించగలుగుతున్నారు. కాని పురుషాధిపత్యమూ, తత్కారణంగా సంభవించే స్త్రీల అణచివేత మాత్రం యథాతథంగానే వున్నది. అత్యాచారాలు, వరకట్న మరణాలు ఏయేటికాయేడు పెరుగుతున్నాయి. స్త్రీ జనావళిలో అత్యధికులు యింకా గృహాశ్రమనుండి విముక్తికాలేదు. వంటిళ్ళు స్త్రీల పాలిట చెరసాలలుగానూ, కసాయి శాలలుగానూ వుంటున్నాయి. శ్మశానం వరకు పోవలసిన అవసరం లేకుండా వంటిళ్ళలోనే నూత్నవధువులు తగలబడిపోతున్నారు. ఎన్నడో రాజారామ మోహన్‌రాయ్ కృషితో వచ్చిన సతీసహగమన నిషేధ చట్టం వున్నప్పటికీ యీ నిషేధిత సహగమనాన్ని నిషేధిస్తూ మరలా ఒక చట్టాన్ని చేసుకోవలసివచ్చింది. ముస్లిం మహిళలకు భరణం హక్కులేకుండా స్వతంత్ర భారతం ఒక చట్టాన్ని తీసుకువచ్చింది. వీటన్నిటి వల్లా మనకు అర్థమయ్యేది ఒక్కటే. భారత దేశానికి వచ్చిన స్వాతంత్ర్యం స్త్రీలకుకాదు, పురుషులకు, వారిలోనూ ధనికులకు మాత్రమే. స్త్రీలను అణచిపెట్టి వుంచే సనాతన సంప్రదాయాలకు అండదండలిచ్చే భూస్వామ్యవర్గాలు యిప్పటికీ గ్రామాల్లో పెత్తనం చేస్తూనే వున్నాయి. ఈ భూస్వాములకతోడులేకుండా నిలబడలేని బూర్జువావర్గం రాజ్యాధికారాన్ని వహిస్తున్నది. ఇలాంటి పరిస్థితిలో పురుషాధిపత్యంనుంచి స్త్రీలకు విముక్తి లభించడం అసాధ్యం. అంటరానితనం వంటి అమానుష ఆచారాలు యిప్పటికీ బలంగా వున్నాయని మనం మరచి పోకూడదు. సామాజిక దురాచారా లను చట్టబద్ధంగా నిషేధించటమొక్కటే చాలదు. ఆ దురాచారాల వునికికి ఆధారమైన సామాజిక పరిస్థితులలో కూడా మార్పుతెచ్చుకోవలసి వున్నది. లేనిపక్షంలో స్త్రీల విముక్తి కేవలం కాగితాలకే పరిమిత మవుతుంది.

నిజమైన అర్థంలో స్త్రీపురుష సమానతను సాధించే సమాజాన్ని స్థాపించాలంటే ముందుగా బూర్జువా -భూస్వామ్య వర్గాలు కల్పించే భ్రమలనుండి బయట పడాలి. కేవలం చట్టాల ద్వారా లేదా స్త్రీలకు కొద్దిపాటి ఉద్యోగాలను కల్పించటం ద్వారా స్త్రీపురుష సమానతను సాధించగలమనే యీవర్గాల బూటకపు కబుర్లనుంచి బయటపడాలి. స్వంత ఆస్తి రాజ్యమేలే ఏ సమాజంలోనూ స్త్రీపురుషులు సమానంగా లేరు. కనుకనే పురుషాధి పత్యానికి పట్టంగట్టిన స్వంత ఆస్తి వ్యవస్థముందుగా రద్దుకావాలి. దాని స్థానంలో ఉత్పత్తి సాధనాలను సామాజి కీకరించే నూతన వ్యవస్థ ఆవిర్భవిం చాలి. అలా జరిగినప్పుడు మాత్రమే నిజమైన అర్థంలో స్త్రీవిముక్తి సాధ్యపడగల దని యిప్పటికే సోషలిస్టు దేశాలు నిరూపించాయి. ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లని చెప్పుకొనే బ్రిటన్‌గానీ, ప్రజాస్వామ్యమే తన వూపిరి అని చెప్పుకొనే అమెరికాగాని సాధించలేని స్త్రీ విమోచనను సోవియట్ యూనియన్ కొద్ది దశాబ్దాలలోనే సాధించిందన్న విషయాన్ని మరువరాదు. సోషలిస్టు వ్యవస్థ తొలగిపోయి మరలా పెట్టుబడిదారీ విధానం, అంటే వుత్పత్తి సాధనాలపై స్వంత స్వామ్యంరాగానే రష్యన్ మహిళలు జార్ కాలపు స్థితికి చేరుకోవటాన్ని కూడా మరచిపోరాదు. కనుక మహనీయుడు లెనిన్ చెప్పినట్లుగా "స్త్రీల మానవీయ, సామాజిక స్థానానికీ, ఉత్పత్తి సాధనాలక సొంత స్వామ్యానికి మధ్యగల అవిచ్ఛిన్నమైన సంబంధాన్ని" మనం నిత్యం గమనంలో వుంచుకోవాలి. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొన్నప్పుడు మనం యీ క్రింది నిర్ధారణకు రాకతప్పదు.

స్త్రీల విముక్తికోసం సామాజిక దురాచాలపై పోరాటమొక్కటే చాలదు. స్వంత ఆస్తిపైనా, శ్రమదోపిడీపైనా ఆధారపడిన సమాజాన్ని కూడా కూల్చవలసి వుంది. ఈ దిశలోనే స్త్రీవిముక్తి పోరాటాలు సాగాలి. ప్రస్తుతం మనదేశంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం యీ లక్ష్యంతోనే భారతీయ మహిళలను సంఘటిత పరుస్తున్నది.

పీడితుల్లోకెల్లా పీడితులైన స్త్రీలకు విముక్తి కల్పించటమంటే అన్నిరకాల అణచివేతలనుండీ, పీడనల నుండీ, దోపిడీలనుండీ సకలమానవాళినీ విముక్తిగావించే సమసమాజాన్ని నిర్మించుకోవటం. రానున్న నూతన శతాబ్దిలో యీ తరహా నవ్యసమాజ నిర్మాణానికి నడుంబిగించటమే మన కర్తవ్యం. ఈ కర్తవ్య పరిపూర్తిలో స్త్రీలు కీలక పాత్రవహిస్తారనటంలో ఎలాంటి సందేహమూ వుండనవసరం లేదు. మహాకవి గురజాడ వూహించినట్లుగా "నవీన యుగపు స్త్రీ చరిత్రను పునర్లిఖించ బోతున్నది"

*

మిలీనియం ప్రత్యేకతను సంతరించుకుని చిలకలూరిపేట పట్టణ ప్రజలందరికీ
నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ...

# చిలకలూరిపేట పట్టణ చౌకడిపో డీలర్ల అసోసియేషన్, గుంటూరు జిల్లా

| | | | |
|---|---|---|---|
| ఆర్. భాస్కరరావు | ఎస్.కె.మదార్ | టి. మణిప్రసాదరావు | ఎ. విజయలక్ష్మి |
| ఎస్. నాగేశ్వరరావు | ఆర్. సాంబశివరావు | జి. కోటేశ్వరరావు | బి. దామోదరం |
| పి. భారతీదేవి | బి. ఎమ్మాలయమ్మ | డి. ఏలియ | డి. వెంకటేశ్వర్లు |
| ఎస్. అబ్దుల్లా | ఎస్.కె.ఎ. అమీనాబి | ఎస్.కె.ఎం. సుభాని | పి. రాఘవరావు |
| కె. భాస్కరరావు | డి. సత్యనారాయణ | టి. మధుసూదనరావు | ఎన్. జగన్మోహనరావు |
| డి.ఎస్.ఎం.వి.ఎస్. మూర్తి | జి.ఆర్.కె. మూర్తి | టి. బాబూరావు | డి.వి. ప్రసాదరావు |
| పి. శ్రీనివాసరావు | బి.వి. సుబ్బారావు | వై. బ్రహ్మయ్య | ఎ. వాయుకుమార్ |
| సిహెచ్.శేషాద్రి | యు. కోటేశ్వరమ్మ | పి. బ్రహ్మానందం | ఆర్. నాగలక్ష్మి |
| పి. పున్నారావు | జి. ఫాతిమాబీ | ఎం.డి.ఎ. రషీద్ | ఎం.ఆర్.కె. రావు |

మరియు మండల రెవెన్యూ కార్యాలయపు సిబ్బంది, చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.



శ్రీ గాట్టిపాటి చెంచునాయుడు, సర్పంచ్

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# అభివృద్ధిపథంలో పసుమర్రు గ్రామపంచాయతీ

## చిలకలూరిపేట మండలం, గుంటూరుజిల్లా.



శ్రీ టి.సాంబశివరావు, ఇ.ఒ.,

కలసి శ్రమిద్దాం - ప్రగతి సాధిద్దాం! అన్న నినాదంతో పసుమర్రు గ్రామపంచాయతీకి ప్రస్తుత పాలకవర్గం ఏర్పడిన నాటినుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేబూని ప్రగతిని సాధించింది. సాధించిన ప్రగతిలో మచ్చుకి కొన్ని ఉదాహరణలు

### సాధించిన ప్రగతి

- జె.ఆర్.వై. నిధులు రు.8.35 లక్షలతో రోడ్ల నిర్మాణం
- పదవ ఆర్థిక ప్రణాళిక నిధులు రు.2.35లక్షలతో పంచాయతీ కార్యాలయ నిర్మాణం
- పదవ ఆర్థిక ప్రణాళిక నిధులు రు.95వేలతో డ్రెయిన్స్ కల్వర్టుల నిర్మాణం
- ప్రభుత్వ గ్రాంట్ రు.12.5 లక్షలతో వాటర్‌స్కీమ్ అభివృద్ధి పనులు
- పంచాయతీ నిధులు రు.2 లక్షలతో రహదార్లు, బందెలదొడ్డి నిర్మాణం

### జన్మభూమి కార్యక్రమంద్వారా

- ఎస్.సి. కాలనీలో రు.లక్షతో సైడ్‌కాల్వల నిర్మాణం
- ఎస్.సి., ఎస్.టి. కాలనీలలో రు.లక్షతో రోడ్ల నిర్మాణం
- పొలాలు వెళ్ళేందుకై రు.3.5లక్షలతో రోడ్డు నిర్మాణం

### డిపెప్‌ద్వారా:

- ఎస్.సి. కాలనీలో పాఠశాల నిర్మాణం
- మహిళాబ్యాంక్ ఏర్పాటు, సి.ఎం.ఇ.వై. క్రింద 5 మహిళా గ్రూపులు, 15 డ్వాక్రా గ్రూపుల ఏర్పాటు

### ఇంకా చేయాలి అని అనుకుంటున్నవి:

- గ్రామంలో సైడ్ డ్రెయిన్స్ ఏర్పాటు
- కళ్యాణ మండపం నిర్మాణం
- రక్షిత మంచినీటి పథకానికి ఫిల్టర్‌బెడ్ ఏర్పాటు, చెరువుకు ఫెన్సింగ్, రెండు సిమెంట్‌రోడ్ల నిర్మాణం

చేయి చేయి కలిపి పనిచేద్దాం - ప్రగతి సాధిద్దాం
అభినందనలతో

## పసుమర్రు పంచాయతీ

పాలకవర్గం, చిలకలూరిపేట మండలం.

విద్యారంగం మొత్తం ఇవాళ తీవ్ర సంక్షోభంలో వుంది. ఉన్నత విద్య నుంచి ప్రాథమిక విద్య వరకూ ఈ సంక్షోభం పాకింది. విద్యారంగం అస్తవ్యస్తంగా ఉందన్న అంశాన్ని దేశప్రధాని నుంచీ కింది స్థాయి వరకు గుర్తించని రాజకీయ నాయకులు, విద్యావేత్తలు లేరు. ఈ స్థితికి కారణాలేమిటన్న ప్రశ్నకు సమాధానాలు బోలెడు ఉన్నాయి. నిధుల కొరత నుంచీ, విద్యావిధానంలోని దినుసులు సరిగాలేవన్న విషయం సర్వసాధారణంగా అందరూ అంగీకరిస్తున్నారు. ఈలోపాలకు మూలాలు వలస పాలనలో ప్రారంభమై, స్వాతంత్ర్యా నంతరం పరిష్కరింపబడకపోగా, అవి ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. వలస పాలకుల దృష్టి కేవలం తమ



# ఉన్నత విద్యా రంగం సవాళ్ళు - ఒక సమీక్ష

పరిపాలనను సుగమం చేసుకోడానికి, అది సాఫీగా నడవడానికి మాత్రమే. దాని కోసమే విద్యను పెంపొందించారు. ఈ శతాబ్ది ప్రారంభం నుంచీ, 1947 వరకు వాళ్లు ప్రవేశపెట్టిన విద్య, విద్యాలయాన్ని పెంచటం వరకే అదీ చాలా కొద్ది పరిమాణంలోనే జరిగింది. స్వాతంత్ర్యం వచ్చే నాటికి, అంటే 1947లో, ఉన్నత విద్య, 20విశ్వవిద్యాలయాలకు పరిమితమైంది. ఈ విశ్వవిద్యాలయాల కింద 230 కళాశాలలు, (బి.ఎ. ఇంటర్‌మీడియట్ క్లాసులతో) ఉండేవి. దాదాపు ఇందులో నూరు కళాశాలలకు మించకుండా వృత్తిపరమైన లేదా సాంకేతిక విద్యాలయాలు ఉండేవి. 25 లక్షలకు మించకుండా విద్యార్థులు ఇందులో చదువుకునేవారు. వ్యవసాయం, వైద్యకళాశాలలు నామమాత్రంగా ఉండి పోయాయి. వ్యవసాయం ప్రధానంగా ఉన్న ఆర్థిక వ్యవస్థ, 90 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ ఉండే దేశంలో వ్యవసాయ విద్యను పెంచి గ్రామీణ అవసరాలకనుగుణ్యంగా విద్యను రూపొందించటంలో వలస పాలకులు విఫలమయ్యారు. వెనుకపడ్డ సమాజానికి కావాల్సిన మొదటి విద్యాంశం నిరక్షరాస్యతను నిర్మూలించి ప్రజలను విద్యావంతుల్ని చేయటం. ఈ మౌలిక సూత్రాన్ని వలస పాలకులు పట్టించుకోలేదు. అక్షరాస్యత శాతం పదికి మించని ఆనాటి పరిస్థితి స్వతంత్ర భారత దేశ పాలకులకు ఒక పెద్ద సవాలుగా ఎదురైంది. జాతీయోద్యమం కూడా విద్యపై తన దృష్టిని పూర్తిగా సారించలేక పోయింది. జాతీయ విద్యావిధానం, బేసిక్ విద్యావిధానం లాంటి కార్యక్రమాలను గాంధీ, గోఖలే లాంటి నాయకులు చేపట్టినా అవి రాజకీయ లక్ష్యాల చాటున మరుగుపడి

**ఆచార్య వకుళాభరణం రామకృష్ణ**

ప్రాచుర్యాన్ని పొందలేక పోయాయి. మొత్తం మీద జాతీయోద్యమ అజెండాలో విద్య పొందాల్సిన ప్రాముఖ్యాన్ని పొందలేకపోయింది,

ఇవాళ్ళ ఈ శతాబ్ది అంతానికి, దేశంలో దాదాపు 250 విశ్వవిద్యాయాలు (deemed universitiesతో సహా) ఉన్నాయి. సుమారు 60 లక్షల మంది విద్యార్థులు, 10 లక్షల మంది అధ్యాపకులు ఉన్నత విద్యారంగంలో ఉన్నారు. ఇది ఉన్నత విద్యారంగ విస్తరణను సూచిస్తుంది. దేశ జనాభా నూరు కోట్లకు దగ్గరవుతున్న సమయంలో ఎంతో ఎక్కువగా అన్పిస్తున్న ఈ విద్యారంగ విస్తరణ వాస్తవంలో ఎక్కువేమీ కాదు. ఉన్నత విద్యను అభ్యసించాల్సిన వయోదశలో, కేవలం 8 శాతం మాత్రమే ఈ ఉన్నత విద్యా సంస్థల్లో వున్నారు. అంతేకాక, ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల్లో 80 శాతం, దేశ జనాభాలో పై మెట్టులో ఉన్న 20 శాతం ప్రజలనుంచీ వస్తున్నారు. అంటే ఈ 20 శాతానికి దిగువన ఉన్న 80 శాతం ప్రజలు, కింద మధ్య తరగతి, ఇంకా అట్టడుగున వున్న ప్రజానీకానికి చెందినవారు. ఇంకా వివరంగా చెప్పుకోవాలంటే, దేశంలోని పేద ప్రజానీకానికి ఉన్నత విద్య ఒక తీరని కలగానే నేటికీ ఉండిపోయింది. ఎందుకని?

పై చెప్పుకున్న పరిస్థితి మనల్ని సమాజంలోని అక్షరాస్యత వైపుకు తీసుకెడుతుంది. 1991 జనాభా లెక్కల ప్రకారం, దేశం మొత్తం మీద అక్షరాస్యత 54 శాతానికి మించి లేదు. అది ఇప్పటికి 60 శాతానికి చేరుతూ ఉండవచ్చు. ఇంకా 40 శాతం ప్రజలు నిరక్షరాస్యులుగానే ఉన్నారు. ప్రపంచంలోని మొత్తం నిరక్షరాస్యుల్లో కొత్త శతాబ్ది ప్రారంభించే నాటికి అధిక సంఖ్యాకులు మన దేశంలోనే ఉంటారని ఐక్యరాజ్య సమితికి చెందిన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) తయారు చేసిన గణాంకాలు సూచిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పూర్తి అక్షరాస్యత, 2010 సంవత్సరాల నాటికి సాధిస్తామని ప్రభుత్వం తన విధానంగా ప్రకటించింది మంచిదే కాని, దీనికి కావాల్సిన నిధులు 40 వేల కోట్ల రూపాయలుగా అంచనావేశారు. ఈ నిధులు ఎక్కడ నుంచీ వస్తాయి. సమాజంలో ఆర్థిక వనరులను పెంచుకోకుండా ఇది సాధ్యమా? ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అక్షరాస్యత 54% మాత్రమే ఉంది. ఇందులోస్త్రీల అక్షరాస్యత చాలా తక్కువ. షెడ్యూల్డ్

→

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## పిల్లుట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

**1999-2000**

మాచవరం మండలం, గుంటూరుజిల్లా.

**"చేయి - చేయి కలుపుదాం - ప్రగతిపథంలో పయనిద్దాం"**

1. సభ్యుల సంఖ్య - 4995
2. స్వల్పకాలిక రుణాలు - 729 మందికి - రూ.41,15,000/-
3. దీర్ఘకాలిక రుణాలు - 231 మంది - రూ.51,36,000/-
4. షేర్‌ధనం - 11,16,000/-
5. ఎం.టి. లోన్స్ - 44

**మాదాల సుబ్బారావు**
సెక్రటరీ

**శ్రీ చల్లగుండ్ల శింగరయ్య**
ప్రెసిడెంట్

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

## నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజి

నరసరావుపేట-522 602. ఫోన్: 22331.

**మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు,**
ఛైర్మన్

కులాల్లో 21 శాతం, షెడ్యూల్డ్ తెగల్లో 9 శాతం మాత్రమే ఉంది. ఈ వర్గాల్లో మరో 10 సంవత్సరాల్లో పూర్తి అక్షరాస్యతను సాధించటానికి వీలౌ తుందా? బాల కార్మికత దినదినా భివృద్ధి చెందుతూ ఉంది. దీనికి ప్రధాన అకారణం ఆర్థిక వెనుకబాటుతనం. దానికి తోడు విద్యపట్ల ఈ వర్గాల్లో ఉన్న వైఖరి కూడా. ఈ రెంటిలో మార్పురానంత కాలం సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

స్వతంత్ర భారతదేశంలో నిన్న మొన్నటి దాకా విద్యపై పెట్టే ఖర్చు కేవలం వ్యయంగా మాత్రమే పరిగణించారు. మానవ వనరులను సమాజంలో గుణా త్మకంగా పెంపొందించి, వృత్తి నైపుణ్యాన్ని పెంచి, విద్యపై ఖర్చు చేసే డబ్బును ఒక ముఖ్య పెట్టుబడిగా భావించకపోవటం మన పాలకుల ఆలోచనా సరళిలో ప్రధాన లోపం. విద్యకూ ఆర్థిక వ్యవస్థకూ ముఖ్యలంకే ఉందనీ, విద్య సమాజంలో ప్రజలను విజ్ఞానవంతులను చేయటమే కాక, చైతన్యవంతంగా, శక్తివంతులుగా తయారు చేన్తున్నందన్న సత్యాన్ని వీరుగ్రహించలేదు. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన అమర్త్యసేన్, సామాజిక, ఆర్థిక వ్యవస్థలకు విద్యారంగాన్ని పునాదిగా పేర్కొనటం ఈ సందర్భంలో మనం గుర్తుంచుకోవాలి.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలిదినాల్లో అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విద్యావిధానాన్ని సమూలంగా మార్చి, నూతన విద్యావిధానాన్ని ఏర్పర్చాలన్న ధ్యేయంతో 1948లో సర్వేపల్లి రాధాకృష్ణన్ నేతృత్వంలో ఒక కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఇది చేసిన సూచనల్లో ఎక్కువ భాగం ఉన్నత విద్యారంగానికి చెందినవి. అయితే, ఈ కమీషన్ సిఫారసులను అమలు పర్చే కార్యక్రమంలో ప్రభుత్వం విఫలమైంది. దాని ఫలితమే 1976లో నియమించిన కొఠారీ కమిషన్. కొఠారీ నివేదిక భారత దేశ విద్యారంగంలో ఒక మైలురాయి. విద్యను శాస్త్రీయంగా విశ్లేషించి, జాతీయ ఆర్థికాభివృద్ధిలో అది నిర్వహించే పాత్రను స్పష్టంగా తెలియజెప్పింది. విశ్వవిద్యాల యాల స్వతంత్ర ప్రతిపత్తిని పెంచాలనీ, జాతీయాదా యంలో 6% విద్యకు ఖర్చుపెట్టాలనీ, అధ్యాపకుల స్థితిగతులు మెరుగుపర్చాలనీ, ప్రాంతీయ భాషల్లో విద్యాబోధన జరగాలనీ ఈ కమిషన్ పేర్కొంది. ఇందులో కొన్ని అంశాలు ఆచరణలోకి వచ్చినా, ఉన్నత విద్యలో, వైవిధ్యంతో కూడిన ఉపాధి కనుకూల కోర్సులను సూచించటంలో విఫలమైంది. విద్యాప్రమాణాలు పెంచటానికీ, జాతీ యాభి వృద్ధితో విద్యను ముడిపెట్టడానికి ఇది పూనుకోకపోవటం గమనార్హం. సైద్ధాంతికంగా కొఠారీకమిషన్ నివేదిక ఎంతో ఆదర్శవంతమైనా, అది అమలు జరిగిన తీరు విద్యారంగ స్వభావాన్ని మార్చటంలో విఫలమైంది.

1986లో నూతన విద్యావిధానం పేరుతో మరో బృహత్ప్రణాళికతో కూడిన సరికొత్త విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి, ఈ నివేదిక, దాని లక్ష్యాల్లో ఎంతో ఆశలు రేకెత్తించినా, వాస్తవంలో ఇది కూడా విధాన మార్పులకు దోహదం చెయ్యలేదు. ఈ నూతన విద్యావిధానంలో ఉన్న కొన్ని అంశాలను మనం పరిశీలించటం అవసరం. విద్యను ప్రైవేటీరణ చేయటమనే ప్రక్రియను మొదలెట్టి, అది క్రమేపీ వ్యాపారీకరణకు దారితీసేలా తోడ్పడింది. అంతేకాక, విద్యారంగాన్ని కమ్యూనలైజ్ చేయటానికి తోడ్పడింది. విద్యారంగంలో రాజకీయ ప్రభావాన్ని తగ్గించాలన్న సాకుతో అభివృద్ధి నిరోధక అంశాలను ప్రవేశపెట్టింది. అధ్యాపకులు, విద్యార్థుల భావ ప్రకటన స్వాతంత్ర్య హక్కులను కాలరాయ పూనుకొంది. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రభుత్వ జోక్యం, వాటికున్న ఆర్థిక, అధ్యయనం స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీయటానికి చర్యలు చేపట్టింది. విశ్వ విద్యాలయాలను ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేసే శాఖలుగా రూపొందించటం ఇప్పుడే ఆరంభమైంది. అంతేకాక, విద్యారంగంలో ద్వంద్వ పద్ధతిని ప్రవేశపెట్టింది. 'ప్రతిభావంతులైన' విద్యార్థుల కోసం ఒక వైపు నవోదయ విద్యాలయాలను ప్రారంభిస్తూ మరో వైపు పేద వర్గాల్లో చదువుకు నోచుకోని బిడ్డల కోసం 'ఓపెన్ స్కూల్' పద్ధతిని, అనియత విద్యను (non formal education) ప్రవేశపెట్టింది. ఈ విధానాల ద్వారా పేద వర్గాలను అందులోనే ఉంచి, దానికి తగ్గట్టుగా విద్యారంగాన్ని రూపొందించాలని చర్యలు చేపట్టింది. ఈ నూతన విద్యా విధానం, మన రాజ్యాంగ మౌలిక సూత్రాలకే విరుద్ధంగా పరిణమించింది. దీనికి నిరసనగా దేశ వ్యాప్తంగా ఉద్యమాలు, అటు ఉపాధ్యా యులు, ఇటు విద్యార్థులు, ఇంకా సామాజిక శాస్త్రవేత్తలు బలంగా నిర్మిం చారు. దాని ఫలితమే అఖిల భారత విద్యాపరిరక్షణ కమిటీ. ఈ కమిటీ ప్రత్యామ్నాయ విధానాన్ని సూచించింది కూడా. అయితే, వీటికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదు.

విద్యారంగం, అందులో భాగంగా ఉన్నత విద్యారంగం, నేడు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు ఏమిటి? ఒకటి నిధుల కొరత: నిధులు విద్యారంగానికి జాతీయదాయంలో కనీసం 6% కేటాయించాలన్న అంశం కేంద్ర ప్రభుత్వమే అంగీకరించింది. దీన్ని తక్షణం అమలు జరపాలి. విశ్వవిద్యాలయాలు కోల్పోయిన స్వతంత్ర ప్రతిపత్తిని తిరిగి వాటికి కల్పించాలి. వృత్తి విద్య లేక ఉద్యోగావకాశాలకు అనుగుణ్యమైన విద్యను శాస్త్రీయంగా చర్చించి, సామాజిక అవసరాలను గ్రహించి, దాన్ని ఉన్నత విద్యా దశలో కాక, సెకండరీ విద్యా స్థాయినుంచీ ప్రారంభించాలి. ఇక ప్రైవేటీకరణ అనే ప్రక్రియ వికృత రూపాన్ని ఇప్పటికే సంతరించుకొంది. సప్లై, డిమాండ్ లేక మార్కెట్ శక్తులు అనే మిషతో ఉన్నత విద్యను పూర్తిగా వ్యాపారీకరణకు గురిచేస్తున్నారు.

→

## మర్లిన్ మన్రో

ఈ పురుషాధిక్య ప్రపంచంలో అపారమైన కీర్తి సంపదలు ఆర్జించిన సినిమాతారలు కూడా అంతుచిక్కని విషాదాంతానికి గురికావడం అప్పుడు, ఇప్పుడు జరుగుతున్నదే. ప్రపంచ వ్యాపితంగా ప్రేక్షకుల ఆదరాభి మానాలు అమితంగా చూరగొన్న మర్లిన్ మన్రో 1962 ఆగస్టు 5న అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు. ఆమె నటించిన 22 చిత్రాలు 7 కోట్ల డాలర్లు ఆర్జించి పెట్టాయి. హాలీవుడ్ రాజకీయాలతో పాటు మాఫియా హస్తం కూడా ఆమె మృతి వెనుక వున్నట్లు సర్వత్రా భావించారు. ఇప్పటికీ మర్లిన్ గురించి, ఆమె హత్య గురించి రకరకాల కథనాలు వెలువడుతూనే వున్నాయి. వెండి తెర తళతళల వెనుక విషాద వికృత వాస్తవాలకు ప్రతీకగా మర్లిన్ కథ మిగిలిపోయింది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

శ్రీ కోడెల శివప్రసాదరావు

ఎం.ఎల్.ఎ. నరసరావుపేట

✪ బస్ సౌకర్యము : చిలకలూరిపేట నుండి కోటప్పకొండకు 16 కి.మీ. నరసరావుపేట నుండి కోటప్పకొండకు 11 కి.మీ.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రము

శ్రీ ఆర్.ఎం.వి.కె. గూడారావు బహద్దర్

# శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానము

కోటప్పకొండ - నరసరావుపేట (మం), గుంటూరు(జిల్లా)

**వి.ఎస్. రంగభాస్కర్**, బి.కాం., బి.ఎల్.,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, కోటప్పకొండ



వి.ఎస్. రంగభాస్కర్

---

సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# తాళ్ళ చెరువు పాలఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం

కోడ్ నెం. 34039

అచ్చంపేట మండలం, గుంటూరుజిల్లా

**కాసుమర్రెడ్డి** అధ్యక్షులు | **ఏరువ థోమస్ రెడ్డి** అధ్యక్షులు

## పాలకవర్గ సభ్యులు

1. తిరుమలరెడ్డి ఎలియాస్ రెడ్డి 2. తుమ్మా సలోమాన్ రెడ్డి 3. దొండేటి శేరెడ్డి 4. నెక్కంటి ఇన్నారెడ్డి 5. ఏరువ బాలరెడ్డి 6. నీలగిరి బాగ్యియ్య 7. ఏరువ మరియమ్మ 8. గోపు జెసింత

నెక్కంటి ఫాతిమా - మర్రెడ్డి టెస్టర్

890

ధనార్జనకోసం, కొత్త కోర్సుల మోజులో కంప్యూటర్ వగైరాలు ప్రజల్ని మభ్యపెట్టి, కోట్లాది రూపాయల లాభాలను ప్రైవేటు రంగంలో ఆర్జిస్తున్నారు. దీని వల్ల కల్గిన దుష్ఫలితాలు రెండు. ఒకటి, ఈ విధానం పట్టణ ప్రాంతాలకు ధనికవర్గాలకు మాత్రమే ఉపకరిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల యువతీయువకులు ఉన్నత విద్యకు మరింత దూరం అవుతున్నారు. రెండు. ఈ కొత్త కోర్సుల మోజులో, సామాజిక, మానవీయ శాస్త్రాల ప్రాముఖ్యాన్ని పనిగట్టుకొని తగ్గిస్తున్నారు. సమాజానికి ఇవి పనికిరావనీ, వీటిలో ఉద్యోగావకాశాలు లేవని, అందుచేత ఈ కోర్సులకు స్వస్తి చెప్పాలని ఒక విపరీత ధోరణిని ప్రతిపాదిస్తున్నారు. సామాజిక శాస్త్రాల అధ్యయనం లేకుండా పోతే, మర మనుష్యులు (robots) తయారవుతా రేకాని, ఒక సమగ్ర వ్యక్తిత్వంతో కూడిన మానవవుణ్ణి మనం తయారు చేసుకోలేం. సామాజిక శాస్త్రాలకు మిగతా శాస్త్ర సాంకేతిక కోర్సులకు ఒక సమతౌల్యాన్ని పాటించాలి.

నేడు మన ముందున్న మరో సమస్య ప్రధాన లోపం కూడా మానవశక్తి అవసరాల గూర్చి ప్రణాళికాబద్ధ వ్యూహాన్ని తయారు చేసుకోలేక పోవటం. మానవశక్తిని గూర్చిన వ్యూహరచన విద్యావిధానంలో చాలా అవసరం. అది లేనప్పుడు ఎన్ని రకాలైన కోర్సులు ప్రవేశ పెట్టినా, అవి ఎంతో కాలం కొనసాగలేవు. యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ (UGC) గత రెండు దశాబ్దాల్లో ప్రవేశపెట్టిన అనేకానేక పునర్నిర్మాణ కోర్సులు ఆచరణలో దెబ్బతిన్నాయి. ఈఅనుభవాన్ని మనం దృష్టిలో ఉంచుకోవాలి.

విద్యా విధానం విషయంలో మరో ముఖ్య సమస్య భావజలానికి సంబంధించినది. శాస్త్రీయ, లౌకిక విద్యావిధానం పాటించడానికి గత యాభై ఏళ్లుగా ప్రయత్నాలు జరిగాయి. కాని, ఇటీవలి కాలంలో ఈ ప్రయత్నాలను వమ్ముచేసి, విద్యను ఒక మతతత్వ మూసలో బిగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సాంస్కృతిక జాతీయ వాదం (Cultural Nationalism) పేరుతో హిందూత్వ శక్తులు ఈ విధానానికి దోహదం చేస్తున్నాయి. ఉన్నత విద్యను మొత్తంగా, అందులో భాగాలైన జాతీయ స్థాయి పరిశోధనా సంస్థలను కాషాయం (saffronise) చెయ్యడానికి పూనుకున్నారు. ఇది దేశ సమైక్యతకు సమగ్రతకు గొడ్డలి పెట్టు. వేలాది సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన విశిష్ట మిశ్రమ సంస్కృతీ వారసత్వానికి దీని వల్ల విఘాతం ఏర్పడుతుంది. దీన్ని గట్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం మన ముందుంది.

ఆఖర్లో ఒక మాట. ఒక దేశ విద్యా వ్యవస్థ, ఆదేశం అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగం. ప్రభుత్వాలను శాసించే పాలకవర్గ ప్రయోజనాలకు అది అద్దం పడుతుంది. అంతర్జాతీయ ద్రవ్య సంస్థలకులొంగిపోయి, ఆర్థిక వ్యవస్థను పెంచుకో చూస్తున్న మన పాలక వర్గాలు, అత్యధిక సంఖ్యలో ఉన్న ప్రజా సమూహాలకు కావాల్సిన విద్యను అందించలేవు. ఈ ఆర్థిక, సామాజిక వ్యవస్థను మార్చే క్రమంలో విద్యావ్యవస్థను కూడా మార్చాలన్న ఒక తీవ్ర ప్రయత్నం అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులైన అశేష ప్రజానీకం కలిసి కృషి చేస్తేనే కాని ఇది అసాధ్యం కాదు. ఈ శక్తులను కూడగట్టి, విద్యావిధాన మార్పుల కోసం ప్రయత్నాలు ఆరంభించి, నూతన శతాబ్దిలో, ఆశతాబ్ది అవసరాలకను గుణ్యంగా విద్యా విధానాన్ని మనం రూపొందించుకోవాలి.

*

# మిలీనియం నిఘంటువులు - నవీన పదవివరణలు

మిలీనియం జ్వరం మిగిలిన అన్ని రంగాల్లాగే ప్రచురణ రంగాన్ని కూడా పట్టుకుంది. ఇంగ్లాండు, అమెరికాల్లో ఎంతో మంది రచయితలు నూతన సహస్రాబ్ది గురించి రాయడానికి ఎగబడుతున్నారు. రెఫరెన్సు గ్రంథాలు మరింత ఎక్కువగా వెలువడ్డాయి. 'ఎంకార్టా వరల్డ్ డిక్షనరీ' పేరుతో వెలువడిన కొత్త డిక్షనరీ ప్రత్యేకంగా సంచలనం సృష్టిస్తోంది. సాంప్రదాయక ఇంగ్లీషు పదాలకే పరిమితంగాకుండా వాడుకలో వున్న అనేక ఆంగ్లేతర పదాలను కూడా దానిలో పొందుపరిచారు: అంటే బ్రిటన్ వెలువల దేశాల్లో ఇంగ్లీషు పదాలుగా పరిగణించబడేవి కూడా జోడించారన్నమాట. ఇంగ్లీషు ప్రపంచభాష గనుక దానిపై ఎవరికీ గుత్తాధిపత్యం లేదనే అభిప్రాయం ఇందుకు ప్రాతిపదిక. 1999 వేసవిలో వెలువడిన న్యూ ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ కూడా ఈ వాదననే బలపరిచింది. 2050వ సంవత్సరం నాటికి ప్రపంచజనాభాలో యాభై శాతం ఇంగ్లీషు ఉపయోగించవచ్చని ఒక అంచనా. అందుకే ఆ భాష పట్ల సమగ్రమైన అవగాహన వుండాలంటే అతి నవ్య ప్రయోగాలు కూడా సేకరించాలిగాని పాతను పట్టుకుని వేలాడరాదని వీరంటున్నారు.

1898లో మిలీనియం వెబ్‌స్టర్ కాలేజీ డిక్షనరీ మొదటి ముద్రణ వెలువడినప్పుడు పదాలపై పెద్ద యుద్ధమే జరిగింది. టెలిఫోన్ కంపెనీల యజమానులైన థామస్ ఎడిసన్, అలెగ్జాండర్ గ్రహంబెల్‌ల మధ్య ఆ వివాదం కొనసాగింది. టెలిఫోన్ ఎత్తుకోగానే ఉపయోగించే 'హలో' అనే మాట వివాదానికి మూలం. ఎడిసన్ 'హలో' అనే మాట వుంటే మంచిదన్నాడు. సముద్రయానంలో ఉపయోగించే 'అహో' అనే మాట చేర్పించాలని బెల్ ప్రయత్నించాడు. చివరకు ఎడిసన్‌ది పైచేయి అయింది.

ఇప్పుడు వెబ్‌స్టర్ 21వ శతాబ్ది తొలిముద్రణ తీసుకువచ్చేందుకు సిద్ధమవుతోంది. 101ఏళ్ళ అనుభవంలో నిపుణులు ధృవీకరించిన మాటలకే దీనిలో స్థానం కల్పించనున్నట్లు ప్రచురణ కర్తలు తెలిపారు. కొత్తగా చోటు చేసుకునే వాటిలో ఇంటర్‌నెట్‌కు సంబంధించిన పదాలు ఎక్కువ స్థానమాక్రమిస్తాయన్నవి "స్పామ్" "(బ్రౌజర్)", "హోంపేజి', "చాట్‌రూమ్", ఇ.మెయిల్ తదితర పదాలు స్థానం పొందనున్నాయి. హాలీవుడ్ ఎక్కువగా ఉపయోగించే పదాలను చేర్చే విషయమై ఇంకా నిర్ణయం జరగలేదు.

ఈ శతాబ్ది తొలిదశాబ్దిలో "ఎర్ ప్లేన్" , "బ్లూజీన్స్", "విండ్ షీల్డ్" వంటి పదాలు నిఘంటువులలో ప్రవేశించాయి. యంత్ర, సాంకేతిక పరికరాల అభివృద్ధి క్రమంలో ఉద్భవించిన ఆయా పదాలు పదేళ్ళకొకసారి కొత్తగా ప్రవేశం సంపాదించుతూ వచ్చాయి. ఉదాహరణకు 1900-1909 మధ్య 'మెషిన్‌గన్' అనే మాట అలాగే ప్రవేశించింది. చివరి దశాబ్దంలో "అజల్ట్ రైఫిల్" అనే మాట నిఘంటువుకెక్కింది.

నూతన శతాబ్ది శుభాకాంక్షలతో

శ్రీ మేడూరి వెంకట సుబ్రమణ్యం

**రంగా చంద్రశేఖర్,**

తెనాలి డ్రగ్ ఇన్‌స్పెక్టర్, ఫోన్ : 28424

**ది తెనాలి ఛాంబర్ ఆఫ్ కామర్స్**

ప్రెసిడెంట్ : శ్రీ పొత్తూరి నాగేశ్వరరావు

కార్యదర్శులు : శ్రీ మేడూరి వెంకట సుబ్రమణ్యం

రావూరి సుబ్బారావు, ఫోన్ : 29161

**ది తెనాలి కెమిస్ట్ & డ్రగ్గిస్టు అసోసియేషన్**

ప్రెసిడెంట్ : శ్రీ తాడిపర్తి గాంధీ

వైస్‌ప్రెసిడెంట్ : శ్రీ టి. రత్తయ్య

కార్యదర్శి : శ్రీ మేడూరి వెంకట సుబ్రమణ్యం

సంయుక్త కార్యదర్శి : ఎ. శివసత్యప్రసాద్

కోశాధికారి : టి. గోపాలకృష్ణమూర్తి

ఫోన్ : 27006 (పి.పి.)

**గీత మెడికల్ హాలు,**

కొత్తపేట - తెనాలి

**త్రిపురనేని రత్తయ్య**

**వి. వెంకట్రామయ్య**

**శ్రీ మురళీకృష్ణ మెడికల్ ఏజన్సీస్**

**శ్రీ గాయత్రి మెడికల్ ఏజన్సీస్**

గాంధీచౌక్, తెనాలి , ఫోన్ : 24814

సిహెచ్. మురళీ జగన్మోహన్‌రావు

బి. సుబ్రమణ్యం

**కార్పొరేట్ ఫార్మాలిమిటెడ్**

ఛైర్మన్ : తాడిపర్తి గాంధీ

మేనేజింగ్ డైరెక్టర్ : మేడూరి వెంకట సుబ్రమణ్యం

ఫోన్ : 23272


అభివృద్ధి పథంలో

నూతన శతాబ్ది శుభాకాంక్షలతో....

# తిక్కిరెడ్డిపాలెం గ్రామపంచాయతి

ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా.



శ్రీ మాకినేని పెదరత్తయ్య, ఎం.ఎల్.ఎ.

**సర్పంచ్: మామిడి యాకోబు**

**ఉపసర్పంచ్ : మాకినేని వెంకటేశ్వర్లు**



శ్రీ మామిడి యాకోబు, సర్పంచ్

## అభివృద్ధి కార్యక్రమాలు

★ దళితవాడ నుండి మామిడివారి మంచినీటి చెరువు వరకు రు.20 వేలు మండల నిధులతో నూతనంగా రోడ్డు నిర్మించారు. ★ రు.2 లక్షల ఇ.ఎ.ఎస్. నిదులతో రు.2 లక్షల జడ్.పి. నిధులతో హైస్కూల్‌లో రెండు అదనపు గదులు నిర్మాణం చేపట్టారు. ★ రు.50 వేలు జన్మభూమి నిధులతో బొర్రవారిపాలెం మంచినీటి చెర్వు రిపేర్లు, మరో 50 వేలు జన్మభూమి నిధులతో గ్రామంలో సైడ్ కాల్వలు నిర్మించారు. ★ గ్రామం నుండి దళితవాడకు దారి పొడవున కరెంట్ స్థంభాలకు మాజీ ఎం.పి. రాయపాటిసాంబశివరావు గ్రాంట్ నుంచి రు.55 వేలతో 12 కరెంట్ స్థంభాలు మంజూరయ్యాయి. ★ స్పెషల్ ఆర్.ఆర్.ఎం. గ్రాంట్ నుంచి మంత్రి శ్రీ కోడెల శివప్రసాదరావు రు.10 లక్షలు మంజూరు చేయగా, పాత మద్రాస్ రోడ్డు నుండి గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం జరిగింది. ★ దళితవాడ చెరువుపై బావి నిర్మాణానికి ప్రత్తిపాడు శాసనసభ్యులు డాక్టర్ మాకినేని పెదరత్తయ్య ఎం.ఎల్.ఎ. గ్రాంట్ నుండి నిధులు మంజూరు చేశారు. ★ పాత మద్రాస్ రోడ్డుపై తిక్కిరెడ్డిపాలెం వద్ద రు.65 వేల రోజ్‌గార్ నిధులతోను, బొర్రవారిపాలెం వద్ద శాసనసభ్యులు డాక్టర్ మాకినేని పెదరత్తయ్య ఎం.ఎల్.ఎ. నిధులతో బస్‌షెల్టర్లు నిర్మించారు. ★ 60 వేల ఎం.ఎల్.ఎ. నిధులు, జిల్లాపరిషత్ నుండి రు.90 వేలు ఇ.ఎ.ఎస్. నుండి రు.2 లక్షలు మొత్తం రు.3.5 లక్షలతో రక్షిత మంచినీటి చెరువు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేశారు.

# దేశ చరిత్రను మలుపులు తిప్పిన 20వ శతాబ్దం

భారతదేశానికి సంబంధించి నంత వరకు 20వ శతాబ్దం అత్యంత కీలకమైంది. వేల సంవత్సరాల చరిత్రగల ఈ దేశం ఆధునిక దశలో ప్రవేశించడం, అనేక కొత్త సవాళ్ళను ఎదుర్కోవడం ఈ శతాబ్దిలోనే జరిగింది.

19వ శతాబ్దం చివరినాటికే బ్రిటిష్ వలసపాలకులకు వ్యతిరేకంగా దేశంలో స్వతంత్ర భావాలు పెరుగుతూవచ్చాయి. 1892 తర్వాత ప్రపంచంలో జరిగిన ఘటనలు ఇందుకు ఊపునిచ్చాయి. బాలగంగాధర తిలక్, బిపిన్‌చంద్రపాల్ ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం అంటూ ఇచ్చిన నినాదాలు ప్రజలను ఉత్తేజపరచాయి. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలన, దోపిడీ ఫలితంగా చిన్న చిన్న ఉద్యోగులు, నిరుద్యోగులు తీవ్రమైన కడగండ్ల పాలయ్యారు. తిలక్, అరవిందఘోష్, లాలాలజపతిరాయ్ భావాలు వారిని ఆకర్షించాయి. తిలక్ తన 'కేసరి' పత్రిక ద్వారా సమరశంఖం పూరించారు. ఈ వ్యతిరేకతను అణచివేసేందుకై బ్రిటిష్ ప్రభుత్వం 1904లో పత్రికా స్వాతంత్ర్యంమీద ఆంక్షలు విధించింది. విశ్వవిద్యాలయాల చట్టం తెచ్చింది. ఈ రెంటినీ జాతీయోద్యమం తిరస్కరించింది. అయినా ధోరణిమారని బ్రిటిష్ పాలకులు 1905 జులై 20న బెంగాల్‌ను రెండుగా విభజిస్తూ ప్రకటించారు. 8.5 కోట్ల జనాభా గల బెంగాల్‌ను పాలనా సౌలభ్యం దృష్ట్యా విభజిస్తున్నట్లు చెప్పినా, నిజానికి అక్కడ ఉధృతంగా సాగే స్వాతంత్రోద్యమాన్ని బలహీనపరచడం ఈ చర్య ఉద్దేశ్యం. 3కోట్ల 10 లక్షల జనాభాతో తూర్పు బెంగాల్ అస్సాంలు ఒక రాష్ట్రంగా, 5 కోట్ల 40 లక్షలమందితో బీహార్, బర్మాలు కూడా కలుపుకుని మరొక రాష్ట్రంగా ఏర్పరచింది. ఈ నిర్ణయంపై పెల్లుబికిన వ్యతిరేకత జాతీయోద్యమాన్ని మరింత తీవ్రతరం చేసింది. అందులోని అన్ని స్రవంతులు ఏకమైనాయి.

బెంగాల్ విభజనను వ్యతిరేకించ డమేగాక స్వదేశీ ఉద్యమం, విదేశీ వస్తు బహిష్కరణ కూడా అజెండాలో ప్రవేశించాయి. అప్పుడప్పుడే పైకి వస్తున్న భారత పెట్టుబడిదారీ వర్గం ఇందుకు ఉత్సాహంగా మద్దతునిచ్చింది. 1906 ఆగస్టు 15న ఏర్పడిన జాతీయ విద్యాసమితి బ్రిటిష్ వారి బానిస విధానానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయానికి పిలుపునిచ్చింది. విద్యార్థులు చురుగ్గా పోరాటంలోకి రావడం సహించలేని ప్రభుత్వం వారిపై దారుణమైన దాడికి తలపడింది. మహిళలు కూడా పెద్ద ఎత్తున రంగంలోకి వచ్చారు. అప్పటి బొంబాయి, మద్రాసు రాష్ట్రాల్లోనూ, ఉత్తర భారతంలోనూ కూడా బెంగాల్ విభజనపట్ల నిరసన ప్రజ్వరిల్లింది. భారత జాతీయ కాంగ్రెస్ మితవాదం నుంచి అతివాదంవైపు మొగ్గింది. అందుకు తగినట్లే బ్రిటిష్ ప్రభుత్వ నిర్బంధమూ తీవ్రమైంది. 1908లోతిలక్‌ను, తొలి ఆంధ్ర రాజకీయ ఖైదీ, 'స్వరాజ్య' సంపాదకుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావును అరెస్ట్ చేసింది. దాంతో జాతీయోద్యమం సహాయ నిరాకరణ దశలోకి ప్రవేశించింది. అయితే అది ప్రధానంగా పట్టణాలకు పరిమితమైంది. ఈ కారణంగానే ఎంతోకాలం నిలవలేకపోయింది. ఆ నిరాశానిస్పృహల కారణంగా యువత తర్వాత తీవ్రవాదంవైపు మొగ్గింది. 1907లోబెంగాల్ గవర్నర్ పై హత్యా ప్రయత్నం జరిగింది. 1908లో ఖుదీరం బోస్ బ్రిటిష్ అధికారులపై బాంబుల దాడి చేశాడు. ఈ దశలో కాంగ్రెస్‌లో మళ్ళీ మితవాదులుపైచేయి సాధించారు. వారిని సంతృప్తిపరచి, జాతీయోద్యమాన్ని చల్లార్చడానికి బ్రిటిష్ ప్రభుత్వం 1909లో మింటోమార్లే సంస్కరణల పేరిట రాజ్యాంగ రాయితీలు ప్రకటించింది.! 1911లో బెంగాల్ విభజనను కూడా రద్దు చేసింది. కానీ ఇదే సమయంలో జాతీయ సమైక్యతకు తోడ్పడవలసింది పోయి వెనుకపట్టు పట్టింది. 1906లోనే ఏర్పడిన ముస్లింలీగ్, అందుకు దీటుగా జాతీయవాదం పేరిట బయలుదేరిన కొన్ని హిందూ ఛాందస పునరుద్ధరణ ధోరణులు ప్రజల ఏకోన్ముఖ పోరాటానికి ఆటంకాలైనాయి. మతతత్వ ప్రభావం పెరిగింది. విదేశీ పాలకులు కూడా ఈ విభేదాలను ప్రోత్సహించారు.

1914లో మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభంతో పరిస్థితులు మారిపోయాయి. అంతకుముందు సంవత్సరంలోనే అమెరికాలో గదర్ (విప్లవ) పార్టీ ఏర్పడింది. బ్రిటిష్ పాలకుల విభజన ఎత్తుగడలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలనే దృష్టి పెరిగింది. 1916లో లక్నోలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో వివిధ వర్గాలు ఏకమవడమేగాక ముస్లింలీగ్‌తో కూడా అవగాహనకుదిరింది. తత్ఫలితంగా మరోసారి జాతీయోద్యమ వెల్లువ వచ్చింది. వేలాది మందిని అరెస్టు చేసినాఅది చల్లారలేదు. అందుకే 1918లో మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు ప్రకటించబడ్డాయి. ఇవే 1919 రాజ్యాంగంగా పేరుపొందాయి. కేంద్ర, రాష్ట్రాలలో ద్వంద్వపాలన దాని ఉద్దేశ్యం. కాని కేంద్రంలో భారతీయులకు అధికారం ఎన్నడూరాలేదు. పైగా ఓటర్లు చాలా →


గాంధీ


మౌంట్ బాటన్‌తో జిన్నా

[stamp] ... రేపల్లె ... Cell: 93..2055..

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో....

# ప్రగతిపథంలో గోలి గ్రామ పంచాయతీ

## రెంటచింతల, గుంటూరుజిల్లా

**శ్రీ త్రిపుర రామేశ్వరరావు : సర్పంచ్ - పొట్లూరి సాంబయ్య : ఉపసర్పంచ్**

1. జన్మభూమి క్రింద వినాయకుడి గుడివద్ద నుండి బందిరిదొడ్డివరకు డ్రైనేజి, రోడ్డు రు.2 లక్షలతో
2. జన్మభూమి క్రింద ఎస్.సి.ల చర్చినుండి అట్ల పుల్లయ్యదొడ్డివరకు డ్రైనేజి, రోడ్ రు.3 లక్షలతో
3. వినాయకుడి గుడినుండి ఎస్.సి.ల చర్చివరకు రోడ్, డ్రైనేజి మరమ్మతులు రు.50వేలతో
4. రోడ్ల మధ్య నుండి ఆర్& బి రోడ్డువరకు మొరుమురోడ్డు రు.40వేలతో
5. క్రొత్తబావి వద్దనుండి దేవళ్ళ కొండలు ఇంటివరకు రు.17 వేలతో గ్రావెల్‌రోడ్
6. ఎస్.సి. కాలనీలో అన్ని బజారులకు డ్రైనేజి - నాపరాయి పరచుట రు. 1లక్షతో
7. బండి పెదకోటేశ్వరరావు ఇంటి నుండి పురంశెట్టి వెంకయ్య ఇంటివరకు రు. 72వేలతో రోడ్డువేయుట జె.ఆర్.వై. నిధులు
8. అసంపూర్తిగా ఉన్న పంచాయతీ బిల్డింగును పూర్తి చేయుట 10వ ఫైనాన్స్ రు. లక్షతో
9. డిపెప్ స్కూలు బిల్డింగ్ 90వేలతో నిర్మించుట
10. ఎస్.టి. కాలనీలో డిపెప్ స్కూలు ఒక లక్ష 85 వేలతో నిర్మించుట
11. రు.లక్ష 25 వేలతో అంగన్‌వాడి బిల్డింగ్ పూర్తి చేయుట
12. వాటర్ స్కీము ద్వారా రు.9.50,000తో వాటర్‌టాంకు నిర్మాణం
13. ఎస్.సి., ఎస్.టి. కాలనీ కరెంటు సదుపాయం మొదలుపెట్టారు.
14. ఎస్.సి.కాలనీలో నీటిబోరు వేయించుట
15. పాత పంపులు 19 పంపులు 25వేలతో రిపేరు చేయుట
16. ఆంజనేయస్వామి గుడివద్దనుండి ఎర్రకీరియా నాయక్ ఇంటివరకు లక్ష 25వేలతో బజారు వేయుట
17. ఎస్.టి. కాలనీలో రు.25వేలతో నాపరాయి రోడ్ జె.ఆర్.వై. నిధులతో
18. వాగులో పైపులైను, బావివద్ద మరమ్మత్తులు రు.32 వేలతో
19. 160 మందికి ఒక్కొక్కరికీ 3 సెంట్లు చొప్పున ఇండ్లస్థలాల పట్టాలు ఇప్పించుట
20. బస్‌స్టాండింగ్‌లోని స్కూలు బిల్డింగ్ ముందు గ్రౌండ్ క్లీనింగ్ రు.42 వేలతో పూర్తి చేయుట
21. రు.10వేలతో నూతన పైపులైను రెండు బజారులకు వేయించుట
22. అంగనవాడి స్కూలువద్ద, డిపెప్ స్కూలు వద్ద, వినాయకుడి గుడివద్ద 3 బోర్లు రు.90వేలతో వేయించుట.

**త్రిపుర రామేశ్వరరావు**
**గోలి సర్పంచ్**


## సహస్రాబ్ది నుండి 2000 సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా అభినందనలతో

**వాసవి మెడికల్ ఏజన్సీస్**
కాకుమానువారి స్ట్రీట్, నరసరావుపేట, ఫోన్ : 08647-24770
ప్రొ : కె.క్రిష్ణ, ఆంజనేయులు,
శ్రీనివాసులు, రమేష్, రామచంద్రన్

**మోహనానంద సాయి మెడికల్ ఏజన్సీస్**
శ్రీరాంపురం, నరసరావుపేట, ఫోన్ : 22449
ప్రొ : ఎస్. ఆనందకుమార్

**గణపతి మెడికల్ కార్పొరేషన్**
ఓల్డ్ పోలీస్ స్టేషన్ రోడ్
నరసరావుపేట
ప్రొ : శ్రీనివాసరావు

**సర్వమంగళ మెడికల్ ఏజన్సీస్**
పవర్‌హౌస్ రోడ్, నరసరావుపేట, ఫోన్ : 22059
మేనేజింగ్ పార్టనర్ :
సిహెచ్. శ్రీరామమూర్తి

**అన్నపూర్ణ మెడికల్స్**
రిటైల్ & హోల్‌సేల్
పల్నాడు రోడ్, నరసరావుపేట
ప్రొ : వై. సుబ్బారావు

నామమాత్రం. 1920లో దిగువసభ ఓటర్ల సంఖ్య 9,09,874 కాగా ఎగువసభ ఓటర్లు 17,364 మాత్రమే! సహజంగానే ఈ కంటితుడుపు చర్యలు భారతీయుల స్వాతంత్ర్య పిపాసను సంతృప్తి పర్చలేదు. వారిని అణచివేసేందుకు రౌలట్ చట్టం వచ్చింది.

దక్షిణాఫ్రికాలో శ్వేతజాతి వివక్షతకు వ్యతిరేకంగా సత్యాగ్రహం నడిపి అనుభవం గడించిన గాంధీజీ 1915లో స్వదేశం తిరిగి వచ్చారు. 1916లో సబర్మతి ఆశ్రమం స్థాపించారు. 1917లో చంపారన్ రైతుల సమస్యపైన, 1918లో అహ్మదాబాద్ మిల్లు కార్మికుల సమస్యలపైన సత్యాగ్రహాలు చేసి ఫలితాలు సాధించారు. ఆ పోరాటాలకు గాంధేయవాద సహజపరిమితులున్నప్పటికీ అవి ప్రజలను ఆయనకు చేరువచేశాయి. అలాటిస్థితిలో వచ్చిన రౌలట్ చట్టాన్ని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ సందర్భంగానే 1919 ఏప్రిల్ 17న పరమ దుర్మార్గమైన జలియన్ వాలాబాగ్ మారణహోమం జరిగింది. దీనిపై తీవ్ర నిరసన రగుల్కొంది. అదే ఏడాది నవంబర్‌లో టర్కీలో ఖలీఫాను కూలద్రోయడం ముస్లింలకు చాలా ఆగ్రహం కల్గించింది. అందుకు వ్యతిరేకంగా గాంధీజీ "ఖిలాఫత్" ఉద్య మానికి పిలుపునిచ్చారు. ఆ ఉద్యమంలో మొదటి సారిగా హిందూ ముస్లింలు భుజంభుజం కలిపి పాల్గొన్నారు. 1920 సెప్టెంబర్‌లో తిలక్ మృతి చెందడంతో స్వాతంత్ర్యపోరాటంలో ఒక ఘట్టం ముగిసి, గాంధీజీ నాయకత్వం మరింత స్థిరపడింది. 1921, 22లలో ప్రధానంగా విద్యాలయాల బహిష్కరణ కొనసాగింది. 1922 నవంబర్‌లో వేల్సు యువరాజు రాకకు నిరసన తెల్పుతుండగా జరిగిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. దానిపై సత్యాగ్రహోద్యమానికి గాంధీజీ పిలుపు నిచ్చారు. ఆ పోరాటం చాలా ఉత్తేజకరంగా జరిగింది. అయితే చౌరీచౌరాలో దుర్మార్గా లకు పాల్పడిన పోలీసులను ఆగ్రహించిన రైతులు సజీవ దహనం చేశారు. ఈ ఘటన కారణంగా గాంధీజీ ఉద్యమాన్ని హఠాత్తుగా విరమించారు. ఇది ప్రజలను ఎంతో నిరుత్సాహానికి గురి చేసింది. ఈ స్థితిలో రెండురకాల స్పందన వ్యక్తమైంది. నిరుత్సా హాన్ని సాకుగా చూపి మితవాదులు పోరాట పంథా విడనాడి బ్రిటీష్ వారు మన రాజ్యాంగ రాయితీలు ఉపయోగించు కోవాల న్నారు. అందుకు పార్టీలో ఆధికృత లభించకపోవడంతో స్వరాజ్యపార్టీగా ఏర్పడ్డారు. 1920లోనే దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి అంకురార్పణ జరిగింది. ఆ వెంటనే ప్రభుత్వం పెషావర్, కాన్పూర్ కుట్ర కేసులు బనాయించి



1947 ఆగస్టు 15: అధికారం బదలాయింపు

కమ్యూనిస్టులను అణచివేసేందుకు పాల్ప డింది. కాంగ్రెస్ నాయకత్వం ప్రజల సమర శీలతకు తగినట్లు స్పందించని స్థితిలో మత తత్వశక్తులు చెలరేగాయి. 1923లో దేశంలో మతకలహాలు జరిగాయి. ముస్లింలీగ్-హిందూ మహా సభ ప్రజల ఐక్యతకు గండికొట్టాయి. అయినా 1927లో సైమన్ కమీషన్ పట్ల పెల్లుబికిన వ్యతిరేకత ప్రజలను కదిలించింది.

1928నాటికి కాంగ్రెస్ మళ్ళీ పన్నుల నిరాకరణోద్యమానికి పిలుపునిచ్చింది. అదే ఏడాది దేశంలో 5లక్షల మంది కార్మికులు సమ్మెచేశారు. అదే అక్టోబర్‌లో హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ తదితరుల నాయకత్వాన ఏర్పడింది. 1929 డిసెంబర్‌లో దేశంలో త్రివర్ణపతాకాలు ఆవిష్కరించబడ్డాయి. 1930 జనవరి 26న 'ప్రథమ స్వాతంత్ర్యదినం' జరిగింది. 1930 మార్చి 12న గాంధీజీ దండియాత్ర ప్రారంభమైంది. దానిపై తీవ్ర నిర్బంధమూ వచ్చిపడింది. బ్రిటీష్ పాలకులు మళ్ళీ దిగివచ్చి సంప్రదింపులు జరిపారు. 1931 మార్చిలో కుదిరిన గాంధీ-ఇర్విన్ ఒడంబడిక ప్రకారం రాజకీయ ఖైదీలు విడుదల చేయబడ్డారు. కాని భగత్‌సింగ్‌కు ఉరిశిక్ష రద్దుపై గాంధీజీ పట్టుబట్టక పోవడంతో మార్చి 23న ఆయనతో సహా నలుగురు ఉరికంబ మెక్కారు. గాంధీ-ఇర్విన్ ఒడంబడిక ప్రకారం 1935 రాజ్యాంగ చట్టం అమలు లోకి వచ్చింది. దాని ప్రకారం ప్రజల్లో 14శాతం మందికే ఓటుహక్కు. ఫెడరల్ (కేంద్ర) రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకు అది వీలు కల్పించింది. కాని కేంద్రంలో భారతీయులకు అసలు మాట లేకుండా పోయింది. రాష్ట్రాల్లో కూడా కేంద్రం ఏజెంట్లయిన గవర్నర్‌కు నిరంకుశాధికారాలు కల్పించినందుకు నిరసనగా ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారం స్వీకరించేందుకు నిరాకరించాయి.

1936 తర్వాత కాంగ్రెస్ లోపలా, వెలుపలా సోషలిస్టు భావాల ప్రభావం పెరిగింది. 'ఆకలి దశకం'గా పేరుపొందిన 30'లలోని పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం అందుకు ముఖ్యకారణం. జవహర్‌లాల్ నెహ్రూ స్పష్టంగా వామపక్ష భావాలవైపు మొగ్గు చూపారు. 1935-39 మధ్య కాంగ్రెస్ ప్రపంచ వ్యవహారాల పట్ల శ్రద్ధ చూపింది. సామ్రాజ్యవాద వ్యతిరేక వైఖరులు ప్రదర్శించింది. ఫాసిజాన్ని ఖండించింది. అదేసమయంలో స్వదేశీ సంస్థానాలలో కూడా ప్రజా పోరాటాలు ఊపందుకున్నాయి. మతతత్వం కూడా సమాంతరంగా పెరుగుతూ వచ్చింది. 1939లో రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభమైంది. స్వాతంత్ర్య ప్రకటించకుండా యుద్ధంలో భారతీయులు పాల్గొనజాలరనే వైఖరిని కాంగ్రెస్ చేపట్టింది. అయితే 1941 జూన్ 22న సోవియట్ యూనియన్‌పై ఫాసిస్టు జర్మనీదాడి చేయడంతో యుద్ధ స్వభావం మారి 'ప్రజాయుద్ధం' అయిందని కమ్యూనిస్టు పార్టీ చెప్పింది. కాంగ్రెస్ ఆవాదనతో ఏకీభవించక ఆ సమయంలోనే క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించింది. సుభాష్ చంద్రబోస్ జపాన్, జర్మనీ సాయంతో బ్రిటీష్ పాలనను ఎదుర్కొనేందుకు వెళ్ళి, కొంతకాలం తర్వాత →

నూతన సంవత్సర శుభాకాంక్షలు

# ది కుంకలగుంట ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

## లిమిటెడ్ నెం. 1043, నకరికల్లు (మండలం), గుంటూరుజిల్లా

శ్రీ మర్రివేముల సిద్దయ్య
ప్రెసిడెంట్

- గత 5 సం॥ల నాడు ఈబోర్డు ప్రమాణస్వీకారం చేసే నాటికి 40 లక్షల రూపాయలుగా ఉన్న సొసైటీని రు.2కోట్లకు పెంచటం జరిగింది.
- బడుగువర్గాల జీవనోపాధి కొరకు 120 మంది లబ్దిదారులకు పాడి, పశువులను ఇప్పించడం జరిగింది.
- మా సొసైటీలోని సభ్యులైన మహిళలకు 120 గ్యాస్ కనెక్షన్స్ ఇప్పించడం జరిగింది.
- మా సొసైటీలో సభ్యులందరికీ ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే లక్ష రూపాయల భీమా సదుపాయం కలగజేయడమైంది.
- మా సొసైటీ సభ్యుడు 'రాచర్ల నాగయ్య' రోడ్డు ప్రమాదంలో చనిపోయినప్పుడు 50వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించడమైనది.



శ్రీ మరీదు పాములు
సెక్రటరీ

**పాలక వర్గం : మర్రివేముల సిద్దయ్య : ప్రెసిడెంట్ - కనుమూరి వాసురావు : వైస్ ప్రెసిడెంట్**

డైరెక్టర్స్ : చేజెర్ల రాజేంద్రప్రసాద్, పాపిశెట్టి వీరబ్రహ్మం, జెట్టి కటాక్షం , కొత్తపల్లి అచ్చయ్య , కొమ్మూరి కొండలు , పాపిశెట్టి ఏడుకొండలు, కొల్లి జయమ్మ, రత్నాకరం అంజంరాజు

క్లర్క్ : కె. శ్రీనివాసరావు

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

# దుగ్గిరాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ 99 - నీటిపారుదల సంఘం

## తమ్మపూడి, గుంటూరుజిల్లా



కీ॥శే॥ ఎన్.టి.ఆర్.

శ్రీ నారా చంద్రబాబునాయుడు,
ముఖ్యమంత్రి

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్,
ఎం.ఎల్.ఎ.



శ్రీ సూర్యదేవర శీతాంశుకుమార్,
ఛైర్మన్

**అభినందనలతో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్**

# శ్రీ సూర్యదేవర శీతాంశుకుమార్

సాగునీటి సంఘాల అధ్యక్షులు : యడ్ల వెంకట్రావు (చిలువూరు), బోళ్ళ లక్ష్మారెడ్డి (చినపాలెం), కాసరనేని సుబ్బారావు (నూతక్కి), యడ్ల సాంబశివకోటేశ్వరరావు (ఈమని), భీమిరెడ్డి సుబ్బారెడ్డి (నంబూరు), జాస్తి నాగేశ్వరరావు (కొలకలూరు), సిహెచ్. లక్ష్మీనారాయణ (ఉప్పలపాడు) మరియు టి.సి.మెంబర్లు

**1992 డిసెంబర్ 6 అయోధ్య అఘాయిత్యం: భారత రాజకీయాల్లో మతవాద, మితవాద మలుపు**

విమానప్రమాదంలో మరణించారు. 1943లో బెంగాల్‌లో వచ్చిన భయానక క్షామంలో 30లక్షల మంది మరణించారు! 1945లో సోవియట్ విజయంతో రెండవ ప్రపంచయుద్ధం పరిసమాప్తమైంది. దేశంలో ప్రజా పోరాటాలు మరింత ఉధృతమయ్యాయి. ఆజాద్ హింద్‌ఫౌజ్ సైనికుల విడుదలకై సంఘీభావ ఉద్యమం రగుల్కొంది. దాని పై కాల్పులు జరపగా బొంబాయిలో 250మంది చనిపోయారు. 1946లో రైల్వే, తంతి తపాలా కార్మికులు సమ్మె చేశారు. బొంబాయిలో రాయల్ నౌకాదళం తిరుగుబాటు చేసింది. ఈ ప్రజా పోరాటంతో బెంబేలెత్తిన బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వక తప్పదని గ్రహించింది. అయితే అభ్యుదయశక్తులు పైచేయి సాధించేలోగా కాంగ్రెస్ నేతలతో రాజీకి రావడం మెరుగని తలచింది. 1946 సెప్టెంబర్‌లో కాంగ్రెస్-లీగ్‌ల భాగస్వామ్యంతో నెహ్రూ నాయకత్వాన తాత్కాలిక జాతీయ ప్రభుత్వమేర్పడింది. హిందూ-ముస్లింల మధ్య వేర్పాటువాదాన్ని రగిలించి ఎంతో ప్రయోజనం పొందిన బ్రిటీష్ పాలకులు వెళ్ళిపోయే ముందు కూడా దేశ విభజన రూపంలో అదే ఎత్తుగడ పునరావృతం చేశారు. 1947 మార్చిలో దేశవిభజన పథకం ప్రకటించబడింది. ఆగస్టు 15న భారత, పాకిస్తాన్‌లు స్వతంత్ర్య దేశాలుగా ఏర్పడ్డాయి. రెండువందల ఏళ్ళపాటు సాగిన బ్రిటీష్ పాలన ఇరవయ్యో శతాబ్ది ప్రథమార్థంలో ఆవిధంగా పరిసమాప్తమైంది.

అయితే స్వాతంత్ర్యం, దేశ విభజనలను వెన్నంటి భయానకమైన మత మారణహోమం జరిగింది. 1948లో భారత పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్ సమస్యపై యుద్ధం వచ్చింది. ఈఉద్రిక్తతల మధ్య మతసామరస్యం కోసం పరితపించిన మహాత్మాగాంధీని 1948 జనవరి 30న ఆర్.ఎస్.ఎస్.కు చెందిన హిందూ మతోన్మాది గాడ్సే కాల్చి చంపారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. 1952లో జరిగిన మొదటి ఎన్నికలలో కాంగ్రెస్ ఆధిక్యత సాధించింది. అవిభక్త మద్రాసు రాష్ట్రంలో మాత్రం కమ్యూనిస్టు ఘనవిజయాలు సాధించారు. కమ్యూనిస్టుల నాయకత్వాన 1946లో ప్రారంభమైన వీరతెలంగాణా సాయుధ పోరాటం నైజాం నిరంకుశ పాలనను కూలదోయడంతోపాటు భూ సమస్యను రంగం పైకి తెచ్చింది. భాషారాష్ట్రాల స్థాపనకు బాటవేసింది. 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఇందుకు నాంది పలికింది. 1955 ఆంధ్ర మధ్యంతర ఎన్నికల్లో కమ్యూనిస్టు కాంగ్రెస్‌ను శక్తివంతంగా సవాల్ చేశారు. 1957లో కేరళలో ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ నాయకత్వంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వమేర్పడింది. ఇందిరా గాంధీ ప్రోద్భలంతో, నెహ్రూ ప్రభుత్వం 1951లో దాన్ని రద్దు చేసి కేంద్ర నిరంకుశత్వాన్ని ప్రదర్శించింది. 1962 ఎన్నికలలో కూడా కాంగ్రెస్ గెలుపొందింది. అదే ఏడాది భారత-చైనా యుద్ధం జరిగింది. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద ధోరణులపై పోరాటం ప్రారంభమైంది. 1964లో సి.పి.ఐ.(ఎం.) ఏర్పడింది. అదే ఏడాది నెహ్రూ మృతి చెందారు. లాల్‌బహదూర్ శాస్త్రి ప్రధాని అయ్యారు. 1965లో పాకిస్తాన్‌తో మళ్ళీ యుద్ధం వచ్చింది. 1966లో సోవియట్ మధ్యవర్తిత్వంతో తాష్కెంట్ ఒప్పందం ద్వారా అది ముగిసింది. అయితే అక్కడే లాల్‌బహదూర్ మరణించడంతో అప్పటి కాంగ్రెస్ నేతలు ఇందిరాగాంధీని ప్రధానిగా ఎంపిక చేశారు. 1966లోనే పంజాబ్ నుంచి హర్యానాను విడదీశారు. రాజధాని చండీఘర్‌ను సమస్యగా మిగిల్చారు. 1967 జనరల్ ఎన్నికల్లో పార్లమెంటులో కాంగ్రెస్ మెజారిటీ బాగా తగ్గిపోయింది. ఏడు రాష్ట్రాలలో కూడా అది ఓడిపోయింది. పశ్చిమబెంగాల్, కేరళల్లో సి.పి.ఐ.(ఎం.), సంఘటనలు, తమిళనాడులో డి.ఎం.కె., పంజాబ్‌లో అకాలీదళ్, ఉత్తరాది రాష్ట్రాలలో వివిధ మార్క్సిస్టేతర పార్టీలతో కూడిన మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ గుత్తాధిపత్యం బద్దలైపోయింది. ఈ పరిణామాన్ని అతిగా అంచనావేసి, అతివాద దుస్సాహసిక నగ్జలిజం పుట్టుకొచ్చి, కమ్యూనిస్టు ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసింది. స్వల్పకాలంలోనే వెనక్కుపోయింది. జనాదరణ పెంచుకునేందుకై ఇందిరాగాంధీ 1969లో బ్యాంకుల జాతీయకరణ, రాజభోగాల రద్దు వగైరా చర్యలు చేపట్టింది. 1971లో బంగ్లాదేశ్ యుద్ధంలో పాకిస్తాన్‌పై గెలుపొందడం ఆమెస్థానాన్ని మరింత బలపర్చింది. పార్టీలో అభివృద్ధినిరోధక నినాదాలిచ్చిన సిండికేట్‌పై ఇందిర పూర్తి ఆధిక్యత సాధించి కాంగ్రెస్‌ను చీల్చింది. అయిదవ జనరల్ ఎన్నికల్లోనూ, 1972లో తొలిసారి విడిగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మంచి విజయాలే సాధించింది. కాని ఆర్థిక సంక్షోభం, పెరిగిన ఇందిరాగాంధీ ఏకపక్ష ధోరణులు దేశంలో తీవ్ర అసంతృప్తికి దారితీశాయి. 1974లో రైల్వే కార్మికులు సమ్మె చేశారు. బీహార్‌లో జయప్రకాష్ నారాయణ్ ఉద్యమం ప్రారంభమైంది. ఇదే సమయంలో ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు తీర్పు వెలువడింది. దాంతో తన అధికారాన్ని కాపాడుకునేందుకై 1975లో ఆమె దేశంలో ఎమర్జెన్సీ విధించారు. ఇరవైమాసాలపాటు నిరంకుశ పాలన సాగించారు. 1977 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించి, జనతా ప్రభుత్వాన్ని అఖండ మెజారిటీతో గెలిపించారు. అయితే జనతాపార్టీలో విలీనమైన జనసంఘం మతరాజకీయాలవల్ల, నాయకుల అంతర్గత కలహాల వల్ల 1979లో ఆ ప్రభుత్వం పడిపోయింది. 1980లో ఇందిరాగాంధీ తిరిగి గద్దెక్కారు. 1981లో మండల్ కమీషన్ నివేదికలో బి.సి.లకు రిజర్వేషన్ల సమస్య రంగం మీద కొచ్చింది. అదే ఏడాది పంజాబ్‌లో ఖలిస్తాన్ పేరిట →

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# గూడవల్లి గ్రామ పంచాయతీ

చెరుకుపల్లి మండలం
గుంటూరుజిల్లా



శ్రీ తురిమెళ్ళ రామస్వామి
గ్రామసర్పంచ్

డా॥ ఆలపాటి వెంకట సుబ్బయ్య
రేపల్లె మార్కెటింగ్ యార్డ్ ఛైర్మన్

శ్రీ దాసరి భాస్కరరావు
గ్రామపంచాయతీ, ఇ.ఓ.

**వార్డుసభ్యులు:**

శ్రీమతి పట్టెం నాంచారమ్మ, కొల్లిమర్ల శ్రీనివాసరావు, షేక్ ఫాతిమాబీ, గంటా వెంకటేశ్వరరావు (ఉపసర్పంచ్), కొడాలి పూర్ణచంద్రరావు, మిద్దె చెంచు, పట్టెం ఆదాం, శ్రీమతి కామరాజుగడ్డ చుక్కమ్మ, ఘంటా విజయలక్ష్మీ, చందోలు వెంకయ్య, మరీదు రామకృష్ణ, శౌంరి నాగేశ్వరరావు, పి. శివరామకృష్ణయ్య (జూనియర్ అసిస్టెంట్), పి. శ్రీనివాసరావు (బిల్లు కలెక్టర్), బి. సుబ్బారావు (అటెండర్)

**అభివృద్ధి పనులు:**

జె.ఆర్.వై. నిధులు: 1) గ్రామ పంచాయతీ నుండి మేకా సాంబయ్య ఇంటివరకు రు.85,860 వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణం 2) జె.ఆర్.వై. క్రింద రు, 4,72,529 లక్షలతో 18 గ్రావెల్ రోడ్లు, 5 సిమెంటు రోడ్లు, 5 మెటల్ రోడ్లు 3) టి.ఎఫ్.సి. సిమెంట్ రోడ్డుకి రు. 91 వేలు. రు. 70 వేలతో మెటల్ రోడ్డు 4) హెచ్.వై.డబ్ల్యు. క్రింద రు. 3.15 వేలతో తారురోడ్డు 5) ఉర్దూ స్కూల్‌కి రు. 1.75 వేలు. 6) దేశమ్మ కాల్వకట్టపై ఫుట్‌బ్రిడ్జి నిర్మాణానికి రు. 20 వేలు 7) సైడ్ డ్రైన్స్‌కి రు. 35 వేలు. 8) జన్మభూమి క్రింద రు. 30 వేలతో అభివృద్ధి పనులు.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# ప్రగతి పథంలో గుళ్ళపల్లి గ్రామపంచాయతీ

చెరుకుపల్లి మండలం
గుంటూరుజిల్లా.

**మండలంలో ఉత్తమ గ్రామపంచాయతీ**



శ్రీ చెన్ను కోటేశ్వరరావు
గ్రామసర్పంచ్

**వార్డు మెంబర్లు**

దగ్గుమల్లి దేవదాసు 1వ వార్డు
ఓగిరాల బుచ్చయ్య 2వ వార్డు
శ్రీమతి కాటూరి లక్ష్మి 3వ వార్డు
శ్రీమతి గోవాడ యశోదమ్మ 4వ వార్డు
షేక్ మాలిక్ అహ్మద్ 5వ వార్డు
షేక్ రహమన్ 6 వార్డు(ఉపసర్పంచ్)
ఆకురాతి సాంబశివరావు 7వ వార్డు
శ్రీమతి కాటూరి శివపార్వతి 8వ వార్డు
యడ్లవల్లి శ్రీనివాసరావు 9వ వార్డు
ఒగుడు కనకరత్నం 10వ వార్డు
బిక్కా సుబ్బారావు 11వ వార్డు
శ్రీమతి పెనుగొండ నాగరత్నం 12వ వార్డు

శ్రీ మండే సుబ్బారావు
గ్రామ పంచాయతీ ఇ.ఓ.

**రు. 1,44,39,985/-లతో గ్రామపంచాయతీలోని అభివృద్ధి పనులు:**

- లక్షా 50 వేల రూపాయలతో దళితవాడలో ప్రాథమిక పాఠశాల అదనపు గది నిర్మాణం
- రు. 85 వేలతో మండల పరిషత్ హెచ్.ఇ. ప్రాథమిక పాఠశాల అదనపు గది నిర్మాణం
- రు. 67 వేలతో జిల్లా పరిషత్ హైస్కూలు, వీవర్స్ కాలనీ, ముస్లిం స్మశానం లెవెల్ చేయడానికి
- రు. 3 లక్షలతో కోటిసెంటర్ నుండి గ్రామపంచాయతీ వైపు సిమెంటు రోడ్డు
- రు.1.20 లక్షలతో కోటీ సెంటర్ నుండి ఎస్.టి. కాలనీకి రహదారిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం
- రు. 18 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం.
- రు. 2 లక్షలతో బస్‌షెల్టర్ నిర్మాణం.

**కార్యాలయ సిబ్బంది**

శ్రీ ఈవూరి విజయబాబు (జూనియర్ అసిస్టెంట్)
బడుగు జోతిరాజు (బిల్లు కలెక్టర్)
కాటూరి నారాయణ (లైబ్రేరియన్)
ఆలపాటి జనార్ధనరావు (ఎలక్ట్రీషియన్)

98

సిక్కు వేర్పాటు వాద ఉద్యమం ప్రారంభమై తీవ్రస్థాయికి చేరింది. 1983లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం విజయంతో కాంగ్రెస్ క్షీణత వేగవంతమైంది. సిక్కు టెర్రరిస్టులను అణచివేసేందుకు 1984లో సైన్యం స్వర్ణదేవాలయంలో ప్రవేశించి సిక్కుల మనోభావాలను గాయపరిచింది. అందుకు ప్రతీకారంగా 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీ హత్య చేయబడ్డారు. ఆ తర్వాత ఢిల్లీలో సిక్కులపై ఘోర నరమేధం జరిగింది. ఆ పరిస్థితుల్లో రాజీవ్‌గాంధీ సిక్కులకు వ్యతిరేకంగా హిందూ మెజారిటీవాదాన్ని వాడుకుని 1984 డిసెంబర్ ఎన్నికలలో అసాధారణ విజయం సాధించారు. 1985లో ఉదారవాద ఆర్థిక విధానాలు ప్రారంభించారు. 1986లో అయోధ్యలో రామజన్మభూమి బాబ్రీ మసీదు తాళాలు తెరిపించారు. హిందూత్వ రాజకీయాలకు ఊపిరిపోశారు. 1987లో బోఫోర్స్ కుంభకోణం వెల్లడై రాజీవ్‌గాంధీ ప్రతిష్ట కోల్పోయారు. అందుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వి.పి.సింగ్ నాయకత్వంలో జనతాదళ్, నేషనల్ ఫ్రంట్ ఏర్పడి, 1989లో ఆయన ప్రధాని అయ్యారు. అయితే అయోధ్య వివాదం ఆధారంగా బాగా బలం పెంచుకున్న బి.జె.పి. 1990లో ఆయన ప్రభుత్వాన్ని కూలదోసింది. 1991లో రాజీవ్‌గాంధీ హత్యకు గురైన తర్వాత సానుభూతి వెల్లువలో కాంగ్రెస్ పార్టీ పెద్ద పార్టీగా వచ్చింది. పి.వి.నరసింహారావు నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వం ఆర్థిక సంస్కరణల పేరిట పూర్తిగా ప్రపంచబ్యాంకు ఆదేశాలు అమలు జరిపేందుకు పూనుకున్నది. నెహ్రూ విధానాలు పూర్తిగా తెరమరుగైనాయి. పాలకవర్గాలకు వాటితో అవసరం తీరిపోయి, సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలను ప్రత్యక్షంగా ఆహ్వానించేందుకు, వాటి ప్రాబల్యాన్ని ఆమోదించేందుకు సిద్ధమైనారు. ఇదే సమయంలో దేశంలో హిందూ మతోన్మాద ప్రమాదం కూడా తీవ్రస్థాయికి చేరింది. 1992 డిసెంబర్ 6న బాబ్రీమసీదు విధ్వంసం ఇందుకు పరాకాష్ట. భారతదేశ మతసామరస్య సంప్రదాయాలను, లౌకిక విలువలను ఆఘటన పూర్తిగా మంటకలిపింది. దేశవ్యాపితంగా మత కలహాలకు ఆజ్యం పోసింది. ఈ మతోన్మాదానికి నాయకత్వం వహించింది. బి.జె.పి. అయితే దాని దుశ్చర్యలపట్ల ఉదాసీన, అవకాశవాద వైఖరి అనుసరించింది కాంగ్రెస్. 1995లో పి.వి.నరసింహారావు ప్రభుత్వం కుంభకోణాల పరంపరలో కూరుకుపోయింది. అందుకే 1996 ఎన్నికల్లో ఘోర పరాజయం పొందింది. 1996లో బి.జె.పి. మొదటిసారి పెద్దపార్టీగా వచ్చింది. అయినా మెజారిటీ మద్దతు లేకపోవడంతో వాజ్‌పేయి నాయకత్వాన ఆపార్టీ ఏర్పరచిన ప్రభుత్వం 13రోజుల్లోనే దిగిపోయి, లౌకిక, వామపక్షాలతో కూడిన నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చింది. బయటినుంచి బలపరుస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ దాన్ని వెన్నుపోటు పొడవడంతో 1998లో మళ్ళీ మధ్యంతర ఎన్నికలు జరిగాయి. నేషనల్ ఫ్రంట్‌లోని తెలుగుదేశం బి.జె.పి. వైపు చేరడంతో ఈసారి వాజ్‌పేయి ప్రభుత్వం నిలబడగలిగింది. అయితే అన్నాడి.ఎం.కె. మద్దతు ఉపసంహరణ వల్ల 1999 మార్చిలో అది విశ్వాస పరీక్షలో ఓడిపోయింది. 1999 మే-జులై మాసాల మధ్య కార్గిల్‌లో పాకిస్తాన్ చొరబాటు మరోసారి ఉభయదేశాల మధ్య సాయుధ ఘర్షణకు దారితీసింది. 1999 అక్టోబర్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బి.జె.పి. నాయకత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ (ఎన్.డి.ఎ.) మెజారిటీ స్థానాలు సంపాదించి అధికారం చేపట్టింది. సోనియాగాంధీ నాయకత్వాన కాంగ్రెస్ బలం మరింత దిగజారింది. కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన బి.జె.పి. కూటమి ప్రభుత్వం అమెరికా అనుకూలవైఖరి అనుసరించడమేగాక ఆర్థిక సంస్కరణలు ఇంకా వేగిర పరచింది. ఇందుకు వ్యతిరేకంగా కార్మికవర్గ పోరాటాలు కూడా పెరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మతోన్మాద ప్రమాదం పెరిగింది. వామపక్షాలు తమ బలం దాదాపుగా నిలుపుకోగా, కొన్ని బూర్జువా లౌకిక పార్టీలు ఊగిసలాటలతో, అవకాశవాదంతో బి.జె.పి. వైపు చేరాయి. రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు దృఢంగా నిలదొక్కుకున్నాయి. ఇలాటి నేపథ్యంలో 20వ శతాబ్దం ముగిసిపోతున్నది. ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద భారత నిర్మాణానికి పిలుపు నిస్తోంది.

-తె.ర.



తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రి నంబూద్రిపాద్



దేశంలోనే సీనియర్ ముఖ్యమంత్రి జ్యోతిబాసు

## ఆకాశ శునకం

1957 నవంబర్ 3న సోవియట్ యూనియన్ లైకా అనే శునకాన్ని అంతరిక్షంలోకి పంపించింది. లైకాకు ఆహారం, నీరు, గాలి అందించడంతోపాటు దాని పరిస్థితిని ఎప్పటికప్పుడు పరీక్షించేందుకు అవసరమైన పరికరాలు దానిలో అమర్చబడ్డాయి. భార రాహిత్యం జంతువుల ప్రవర్తనపై ఎలాంటి ప్రభావం చూపేది అధ్యయనం చేయడం ఈ ప్రయోగ ప్రధాన లక్ష్యం. లైకా రోదసీ విహారం మనిషి అంతరిక్షయానానికి మొదటి మెట్టు.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# ది నరసరావుపేట వెండి, బంగారు, డైమండ్స్ నగల వర్తక సంఘం

(రిజిష్టర్డ్ నెం. 142/84)

నరసరావుపేట - 522 601., గుంటూరుజిల్లా

ప్రెసిడెంట్
గాడవర్తి వెంకట అప్పారావు
ఫోన్ : 22193

కోశాధికారి
పెరుమాళ్ళ హనుమంతరావు, బి.కాం.
ఫోన్ : 22279

సెక్రటరీ
అల్లం చిన్నపరెడ్డి
ఫోన్ : 22657

గాడవర్తి
వెంకట అప్పారావు
ప్రెసిడెంట్

# ది ఇసుకపల్లి చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం లి. నెం. ఎన్.750

ఇసుకపల్లి, రేపల్లె మండలం. ఫోన్ : 72885

అధ్యక్షులు : కవుతరపు వెంకట సుబ్బారావు

ఉపాధ్యక్షులు : నీలి కనకయ్య

డైరెక్టర్లు : ✧ దివి తాతయ్య, ✧ కె.వి. నాంచారరావు ✧ అవ్వారు వెంకటేశ్వరరావు ✧ బట్టు వెంకట సీతారామయ్య, ✧ మాచర్ల వీరరాఘవయ్య, ✧ శ్రీమతి మాచర్ల సీతారావమ్మ,

మేనేజరు : కవుతరపు వెంకటేశ్వరరావు

సిబ్బంది : ✧ అవ్వారు శ్రీరాములు (డిజైనర్), ✧ కవుతరపు శ్యాంసుందరరావు, ✧ కవుతరపు శోభన్‌బాబు, ✧ నీలి చంద్రశేఖర్, ✧ అవ్వారు జితేంద్రం, ✧ తాడిపర్తి భగవంతరావు (రేపల్లె సేల్సు డిపో)

అందరికీ అందుబాటు ధరలలో ధోవతులు, చీరలు, దుప్పట్లు, షర్టింగ్స్, లుంగీలు, దోమతెరలు, పిల్లో కవర్స్ మొదలైన చేనేత ఉత్పత్తులు రేపల్లెలోని మా సేల్సు డిపోలో లభిస్తాయి.

కొనుగోలు చేయండి : చేనేతను ప్రోత్సహించండి

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

# తిరుమల ఏజెన్సీస్

వినుకొండ రోడ్, నర్సరావుపేట, గుంటూరుజిల్లా. ఫోన్: 23154

- ★ న్యూ కెమికల్ కార్పొరేషన్ - హైదరాబాద్
- ★ EI DUPONT INDIA LIMITED
- ★ VANTECH INDUSTRY - HYDERABAD

# సహస్రాబ్ది ముఖ్య ఘటనలు

1000 - వైకింగ్ లీఫ్ ఎరిక్సన్ ఉత్తర అమెరికాలో దిగాడు.
1066 - విలియం నార్మండీ ఇంగ్లండ్ ఆక్రమించాడు
1071 - ముస్లిం టర్కులు జెరూసలెం వచ్చే క్రైస్తవ యాత్రికులను అడ్డుకున్నారు.
1095 - పవిత్ర నగరాన్ని ముస్లిముల నుంచి విముక్తి చేసేందుకు మత యుద్ధం ప్రారంభించాల్సిందిగా పోప్ పిలుపునిచ్చారు.
1096 - తొలి మత యుద్ధం ప్రారంభం
1096 - జెరూసలెం స్వాధీనం
1147-1148 రెండవ మత యుద్ధం. డమాస్కస్ స్వాధీనంలో వైఫల్యం
1107 - క్రైస్తవుల చేతుల్లోంచి జెరూసలెం తిరిగి స్వాధీనం
1211 - చెంఘిజ్‌ఖాన్ నాయకత్వాన మంగోలులచే చైనా ఆక్రమణ
1215 - బ్రిటన్‌లో మాగ్నా కార్టాపై రాజు సంతకం
1218 - చెంఘిజ్‌ఖాన్‌చే పర్షియా స్వాధీనం
1234 - మంగోలులచే చైనా చక్రవర్తి పదవీచ్యుతి
1237 - మంగోలులచే మాస్కో స్వాధీనం
1250 - బర్బర్స్‌చే ఆఫ్రికాలో తొలి రాజ్య స్థాపన
1260 - మంగోల్ రాజుగా కుబ్లఖాన్
1291 - పాలస్తీనా క్రైస్తవ రాజు ముస్లింల చేతుల్లో పరాజయం
1337-1453 ఫ్రెంచి సింహాసనం తనదేనని బ్రిటిష్‌రాజు మూడవ ఎడ్వర్డ్ ప్రకటన. ఉభయదేశాలమధ్య వందేళ్ళ యుద్ధం.
1360-1644 చైనాలో మింగ్ వంశపు రాజుల పాలన
1401 - టర్కిస్తాన్ రాజు థమర్లాన్‌చే డమస్కస్ బాగ్దాద్ ఆక్రమణ
1415 - ఇంగ్లండ్ చేతిల్లో ఫ్రాన్స్ ఓటమి
1429 - ఫ్రాన్స్ చేతిలో ఇంగ్లండ్ ఓటమి
1431 - జోన్ ఆఫ్ ఆర్క్‌ను సజీవదహనం చేసిన ఇంగ్లీషువారు
1445 - యూరప్‌లో తొలిసారిగా బైబిల్ ముద్రణ
1480 - మంగోలుల నుంచి రష్యా విముక్తి
1487 - పోర్చుగీసు వారిచే దక్షిణాఫ్రికా గుడ్‌హోప్ ఆక్రమణ
1492 - గ్రెనాడాను ఆక్రమించుకోవడంతో క్రైస్తవ స్పానియార్డుల ఆధిక్యత పూర్తి
కొలంబస్ అట్లాంటిక్ దాటి కరీబియన్ దీవుల చేరిక
1493 - ప్రపంచాన్ని స్పెయిన్, పోర్చుగల్ మధ్య విభజిస్తూ పోప్ ప్రకటన
1498 - వాస్కోడిగామా భారత యాత్ర
1507 - ఇటలీ నాయకుడు అమెరిగో వెస్పసీ పేరిట అమెరికా స్థాపన
1510 - అమెరికాలో బానిసలుగా పనిచేయించేందుకై స్పెయిన్‌చే ఆఫ్రికన్ల దిగుమతి

1516 - ఐరోపాకు తొలిసారిగా కాఫీ దిగుమతి
1517 - కాథలిక్ చర్చిపై మార్టిన్ లూథర్ తిరుగుబాటు ప్రొటెస్టంట్ సంస్కరణోద్యమం ప్రారంభం
1520-1566 సులేమాన్ రాచరికంలో అట్టామిన్ సామ్రాజ్య ఆవిర్భావం
1526 - పానిపట్టు యుద్ధంలో బాబర్ గెలుపు, ఇండియాలో మొగల్ సామ్రాజ్యం
1531 - ఐరోపాలో చర్చి ఆధిపత్యం, కోపర్నికస్ సిద్ధాంతం
1533 -1504 రష్యాలో మొదటి జార్ (ఇవన్‌దిటెరిబుల్)అధికారం
1534 - ఇంగ్లీషు రాజు హెన్రీచే పోప్ ధిక్కారం రోమన్ కాథలిక్ చర్చితో తెగతెంపులు
1536-1605 ఇండియాలో అక్బర్ పాలన
1850 - బ్రిటన్‌లో ఎలిజిబెత్ రాణి రాజ్యం, ప్రొటెస్టెంట్ శాఖ స్వీకారం
1871 - ఐరోపా క్రైస్తవ రాజ్యాల కూటమి చేతుల్లో టర్కీ ఓటమి
మధ్యధరా ప్రాంతంలో టర్కీ ఆధిపత్యానికి అడ్డుకట్ట.
1572 - సెంట్ బర్తలో రోజున 20 వేల మంది ఫ్రెంచి ప్రొటెస్టంటుల ఊచకోత
1600 - బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ స్థాపన
1602 - డచ్‌ఈస్ట్ ఇండియా కంపెనీ
1607 - ఉత్తర అమెరికాలో మొదటి ఇంగ్లండ్ వలస
1618 -1648 ఇంగ్లండ్‌లో అంతర్యుద్ధం
1649 - బ్రిటిష్‌రాజు ఛార్లెస్ ఉరి 1660 నుండి రిపబ్లిక్‌గా అవతరణ
1663 -1699 అట్టామన్ టర్కులచే ఐరోపా ఆక్రమణ
1664 - డచ్‌వారి నుంచి ఇంగ్లండ్ చే న్యూఆమ్‌స్టర్ డ్యాం స్వాధీనం, న్యూయార్క్‌అని నామకరణం
1965 - న్యూటన్‌చే గురుత్వాకర్షణ సిద్ధాంతం
1707 - ఇంగ్లాండ్, స్కాట్లండ్ విలీనం
ఔరంగజేబు మరణంతో ఇండియాలో మొగలులపాలన సమాప్తి
1750 -1850 అనేక నూతన పరిశోధనల ఫలితంగా పారిశ్రామిక విప్లవం.
1757 - ప్లాసీయుద్ధంతో ఇండియాపై బ్రిటన్ ఆధిపత్యం......
1775 -1783: అమెరికా స్వాతంత్ర్య యుద్ధం
1776 - అమెరికా స్వాతంత్ర్య ప్రకటన
1782 - జేమ్స్‌వాట్‌చే ఆవిరియంత్రం పరిశోధన
1780 - బ్రిటన్ మొదటి శాశ్వత వలసగా ఆస్ట్రేలియా
1789 : అమెరికా తొలి అధ్యక్షుడుగా జార్జి వాషింగ్టన్
1789 -1799 ఫ్రెంచి విప్లవం
1793 - రాజు లూయీ ఉరి రిపబ్లిక్‌గా ఫ్రాన్స్
1799 - అధికారంలో నెపోలియన్
1804 - ఫ్రెంచి చక్రవర్తిగా నెపోలియన్
1805 - ఫ్రెంచి -స్పెయిన్ సైన్యంపై బ్రిటన్ విజయం.

మిలీనియం సంవత్సర శుభాకాంక్షలతో...

సోనియాగాంధి
ఎ.ఐ.సి.సి. అధ్యక్షురాలు



డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి
పి.సి.సి. అధ్యక్షులు

నూతన సంవత్సరంలోనేగాక నూతన
శతాబ్దంలోకి కూడా అడుగిడుతున్న
శుభసందర్భంలో గుంటూరుజిల్లా
అశేష ప్రజానీకానికి
నా హార్దిక శుభాకాంక్షలు

మీ...

# అంబటి రాంబాబు

మాజీ శాసనసభ్యులు రేపల్లె,
గుంటూరుజిల్లా.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# చిట్టినేని శ్యామసుందరావు

జనరల్ సెక్రటరీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ, గుంటూరుజిల్లా.
మాజీ సర్పంచ్, పేరేచర్ల, ఎక్స్ సర్వీస్‌మెన్

చిట్టినేని
శ్యామసుందరరావు

అవార్డు : మెన్షన్డ్ -ఇన్-డిస్పాచెస్
1968, 1975 సంవత్సరాలలో
భారత్, పాకిస్తాన్ యుద్ధరంగంలో
భారత జవాన్‌గా రాజస్థాన్ సరిహద్దులో
పనిచేసి అవార్డు పొందటం జరిగింది.

1812 : రష్యాను ఆక్రమించిన నెపోలియన్‌కు ఎదురు దెబ్బ
1815 : వాటర్లూ యుద్ధంలో నెపోలియన్ ఓటమి
1818 : దక్షిణాఫ్రికాలో జులూ రాజ్యస్థాపన
1819 : ఈస్టిండియా కంపెనీ స్థావరంగా బ్రిటన్‌చే సింగపూర్ స్థాపన
1821 -29 టర్కీకి వ్యతిరేకంగా గ్రీకు స్వాతంత్ర్యపోరాటం
1822 - పోర్చుగల్ నుంచి బ్రెజిల్‌కు స్వాతంత్రం సైమన్ బొలివర్ నాయకత్వాన స్పెయిన్ నుంచి విముక్తి పొంది కొలంబియా సంయుక్త రాజ్యఆవిర్భావం
1825 : ఇంగ్లండులో తొలి ప్రయాణీకుల రైలు
1848 : కమ్యూనిస్టు ప్రణాళిక ప్రచురణ
1857 : ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం
1861 -65 అమెరికాలో అంతర్యుద్ధం
1871 : జర్మనీ ఏకీకరణ
1880-81 దక్షిణాఫ్రికా, బ్రిటన్, డచ్ వలస వాదుల మధ్య మొదటి బోయర్ యుద్ధం
1897 : క్యూరీ దంపతులచే రేడియం పరిశోధన
1903 : అమెరికాలో రైట్ సోదరులచే విమానం
1910 : బ్రిటన్ వలసగా దక్షిణాఫ్రికా
1912 : అమెరికాలో ఫోర్డ్‌చే భారీ ఎత్తున కార్ల ఉత్పత్తి
1914 -10 మొదటి ప్రపంచ యుద్ధం
1917 - లెనిన్ నాయకత్వాన రష్యా అక్టోబర్ మహా విప్లవం
1920 - నానాజాతి సమితి ఏర్పాటు
1922 : ఇటలీలో ముస్సోలినీ అధికారం
సోషలిస్టు రిపబ్లిక్‌ల సమాఖ్యగా సోవియట్ యూనియన్ ఆవిర్భావం.
1924 : లెనిన్ మృతి
1927 : అట్లాంటిక్ మీదుగా చార్లెస్ లాడెన్ బర్గ్ విమానయాత్ర
1929 : ప్రపంచ ఆర్థిక మాంద్యం
ఇండియాలో సహాయ నిరాకరణోద్యమం
1933 : జర్మనీ ఛాన్సలర్‌గా హిట్లర్, నియంతృత్వ అధికారం
1934 -35 చైనా కమ్యూనిస్టుల లాంగ్ మార్చ్
1935 : జర్మనీ నాజీలచే యూదుల పై హింసాకాండ
1936 -39 స్పెయిన్ అంతర్యుద్ధం
1937 : జపాన్‌చే చైనా ఆక్రమణ
1939 : జర్మనీచే పోలండ్ ఆక్రమణ
1939 :45 రెండవ ప్రపంచయుద్ధం
1945 : జపాన్‌పై అమెరికా అణుబాంబు
1945 : ఐక్యరాజ్య సమితి ఏర్పాటు
1946 : వియత్నాం విముక్తి పోరాటం
1947 : భారత పాకిస్తాన్ విభజన
1949 : సామ్రాజ్యవాద సైనిక కూటమిగా నాటో, మావో నేతృత్వాన సోషలిస్టు చైనా
1950 -53 కొరియా పై సామ్రాజ్యవాద దురాక్రమణ
సోషలిస్టు ఉత్తరకొరియా అవతరణ
1949 : సోషలిస్టు తూర్పు పెట్టుబడిదారీ పశ్చిమ భాగాలుగా జర్మనీ
1953 : స్టాలిన్ మృతి
1955 : తూర్పు యూరప్‌లో సోషలిస్టు దేశాల వార్సాసంధి
1956 : సూయజ్‌కాల్వ స్వాధీనానికి బ్రిటన్, ఫ్రాన్స్ విఫలయత్నం సోవియట్ అడ్డు... నాజర్‌చే జాతీయకరణ
1957 : ఐరోపా ఉమ్మడి మార్కెట్ స్థాపన, ఆఫ్రికా తొలి స్వతంత్ర దేశంగా ఘనా
1960 : బ్రిటీష్, ఫ్రెంచి వలస పాలనలోని 17 ఆఫ్రికా దేశాల స్వాతంత్రం.
1962 : క్యూబా మిసిలీ సంక్షోభం
ఫ్రాన్స్ నుండి అల్జీరియాకు స్వాతంత్ర్యం
1963 : అమెరికా అధ్యక్షుడు కెనడి హత్య
1964 : వియత్నాం విమోచన పోరాటం. విభజన. చివరకు ఆవిర్భవించిన ఐక్య సోషలిస్టు వియత్నాం
1967 : ఈజిప్టు ఇజ్రాయిల్ యుద్ధం
1969 : చంద్రునిపై అమెరికా వ్యోమగామి ఆర్మ్‌స్ట్రాంగ్ తొలిసారిఅడుగుపెట్టారు.
1971 : బంగ్లాదేశ్ - పాకిస్తాన్, భారత్, పాకిస్థాన్ యుద్ధం
1979 : అమెరికా... ఈజిప్టు ఇజ్రాయిల్ ఒప్పందం, ఈజిప్టు లొంగుబాటు
ఇరాన్ 'షా'ను కూలదోసి ఇస్లామిక్ రిపబ్లిక్ ఏర్పాటు
1902 : అర్జంటీనాచే పాక్ లాండ్ ఆక్రమణ, బ్రిటన్‌తో యుద్ధం
1985 : సోవియట్ అధ్యక్షుడుగా గోర్బచెవ్ - సోషలిజానికి విచ్ఛిన్నకరమైన సంస్కరణలు ప్రారంభం
1989 : తూర్పు యూరప్‌లోని సోషలిస్టు దేశాల విచ్ఛిన్నం
1990 : పెట్టుబడిదారీ వ్యవస్థలో జర్మనీ ఏకీకరణ
1991 : గల్ఫ్‌యుద్ధం : ఇరాక్‌పై అమెరికాదాడి, యుగోస్లేవియాలో అంతర్యుద్ధం, దక్షిణాఫ్రికా వర్ణవివక్ష ప్రభుత్వం రద్దు
1992 : సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం
1993 - జెకోస్లోవేకియా రెండు రిపబ్లిక్‌లుగా చీలిక. పాలస్తీనా స్వయంప్రతిపత్తిపై ఇజ్రాయిల్‌తో పి.ఎల్.ఓ. ఒప్పందం
1994 - దక్షిణాఫ్రికా అధ్యక్షుడుగా నెల్సన్‌మండేలా, శ్వేతజాతి పాలనకు స్వస్తి, రువాండా అంతర్యుద్ధంలో మారణహోమం, అమెరికా జోక్యం, హైతిలో అమెరికా జోక్యం; యుగోస్లేవియా విచ్ఛిన్నం, బోస్నియాలో అంతర్యుద్ధం, అమెరికా జోక్యం, మెక్సికో ఆర్థిక సంక్షోభంతో లాటిన్ అమెరికాలో కల్లోలం.
1995 - ఇజ్రాయిల్ ప్రధాని రాబిన్ హత్య
1997 - బ్రిటన్‌లో లేబర్ పార్టీ విజయం, బ్రిటన్‌చే హాంకాంగ్ చైనా స్వాధీనం
1998 -
1999 - చైనాకు పోర్చుగల్‌చే మకావు అప్పగింత.

2000 సంవత్సరంలో అడుగిడుతున్న తరుణంలో అందరికీ
నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ...

**కె. సోమయ్య**
వార్డెన్, ఎస్.సి. బాలుర హాస్టల్

**శ్రీ జోసఫ్**
వార్డెన్, బి.సి. హాస్టల్

**సి. బాబూరావు**
ఎస్.టి.బాలుర హాస్టల్

చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.

రైతు సోదరులకు, గురజాల మండల ప్రజానీకానికి మిలీనియం సంవత్సర శుభాకాంక్షలతో...

**ముత్తన ఆంజనేయరెడ్డి**
అధ్యక్షులు,
నీటి వినియోగదారుల సంఘం
గోగులపాడు, గురజాల మండలం,
గుంటూరుజిల్లా.

104

# తెలుగు సాహిత్యంలో నూరేళ్ళ వెలుగులు

**19,20** శతాబ్దాల తెలుగు సాహిత్యాన్ని పరిశీలించాలంటే జాతీయోద్యమ ప్రభావాన్ని ప్రధానంగా దృష్టిలోకి తీసుకోవలసి ఉంటుంది. 19వ శతాబ్ది ద్వితీయార్ధంలో ఇంగ్లీషు విద్యవల్ల విశాలభావాలు పెంపొందాయి. సంప్రదాయ కవిత్వం చెప్పేవారు రాజులను, జమీందారులను సందర్శిస్తూ అష్టావధానాలను, శతావధానాలను ఫ్యాషన్‌గా చేశారు. కందుకూరి వీరేశలింగం సాహిత్యాన్ని సంఘసంస్కరణ దిశవైపు మరల్చారు. నవల, నాటకం, ప్రహసనం, చరిత్ర, వ్యక్తుల చరిత్ర, పత్రికా రచన అన్ని ప్రక్రియలలోనూ ఆయన కొత్త ఒరవడి పెట్టారు. ఆయన ప్రహసనాలు సామాన్య ప్రజలుకూడా ఆస్వాదించే వారు. 19వ శతాబ్ది చివరి దశాబ్దంలో గురజాడ అప్పారావు సామాజిక స్పృహతో కలంపట్టారు. ప్రజలలో అత్యధికులు నిరక్షరాస్యులు గనక నాటకరంగంవైపు దృష్టి మరల్చాలని గుర్తించారు. ఎందుకంటే అప్పట్లో నాటకాలకు అమితాదరణ ఉండేది. వీరేశలింగం రాసిన "బ్రాహ్మ వివాహం" (పెద్దయ్యగారి పెళ్ళి), వ్యవహారధర్మ బోధిని (ప్లీడరీ నాటకం), గురజాడ 'కన్యాశుల్కం' తప్ప మిగిలినవన్నీ పౌరాణికాలే. ఆంగ్ల, సంస్కృత నాటకాలకు అనువాద, అనుకరణలు ఎక్కువగా చెలామణిలో ఉండేవి. ఇలాంటి ప్రాచీన గాథలను వదిలి వాస్తవ జీవితం నుంచి ఇతివృత్తాలు చేపట్టాలని గురజాడ గట్టిగా భావించారు.

చిలకమర్తి లక్ష్మి నరసింహం పంతులు తొలి తెలుగు జాతీయ కవి. 1891లో 'చింతామణి' అనే పత్రిక నిర్వహించిన నవలల పోటీలో ఆయన 'రామచంద్ర విజయం' ప్రథమ బహుమతి పొందింది. వీరేశలింగం "రాజశేఖర చరిత్ర" దానికి ఆధారమైంది. చిలకమర్తి కాంగ్రెస్ వాది. 1905లో ఆయన రాసిన "భరతఖండంబు చక్కనిపాడియావు" అనే పద్యం జాతీయోద్యమంలో మార్మోగింది.

అయితే కవిత్వం మీదకన్నా నాటకాలపైనే ప్రజలకు మోజు ఎక్కువగా ఉండేది. తిరుపతి వెంకటకవుల 'ఉద్యోగ విజయాలు', చిలకమర్తి 'గయోపాఖ్యానం' ఈ కాలంలోనే వెలువడ్డాయి. ఉద్యోగ విజయాల్లో 'జెండాపై కపిరాజు...', 'చెల్లియొ చెల్లకో.....' వంటి పద్యాలు ప్రజానీకాన్ని ఉర్రూతలూగించాయి.

గురజాడ 1892లో రాసి ప్రదర్శించిన కన్యాశుల్కాన్ని సంస్కరించి, మధురవాణి పాత్రను మనోజ్ఞంగా మలచి 1909లో ప్రచురించారు. అదే ఏడాది వెంకట పార్వతీశ కవులు ఖండకావ్యాల ప్రచురణ ప్రారంభించారు. తెలుగు కవిత్వాన్ని ఆధునికం చేయడానికి పాత ఛందస్సులు పనికిరావని గ్రహించిన గురజాడ ముత్యాలసరం అనే నూతన ఛందస్సుకు అంకురార్పణ చేశారు.

గుత్తునా ముత్యాల సరములు  
కూర్చుకొని తేటైన మాటల  
కొత్తపాతల మేలు కలయిక  
క్రొమ్మెరుంగులు జిమ్మగా  
మెచ్చనంటా వీవు నీవిక  
మెచ్చుకొంటే మించిపాయను  
కొయ్యబొమ్మలె మెచ్చుకళ్ళకు  
కోమలుల సౌరెక్కునా

అంటూ ఆధునిక తెలుగు కవిత్వానికి ఆద్యులయ్యారు. ప్రజలలో ప్రదీప్తమవుతున్న దేశాభిమానానికి ఒక నిర్వచనం ఇవ్వాలని సంకల్పించిన గురజాడ 'దేశభక్తి' గీతం రాశారు. "దేశమంటే మనుషుల'ని, తిండి, కండ గలవారే మనుషులని' చాటారు. ఉత్పత్తి వాణిజ్యం పెరగాలని కూడా సందేశమిచ్చారు. అదే సమయంలో వ్యావహారిక భాషోద్యమంలో కూడా ఆయన ముఖ్యపాత్ర వహించారు.



కందుకూరి వీరేశలింగం | గురజాడ అప్పారావు

1906లో కొమర్రాజు లక్ష్మణరావు మిత్రులతో కలిసి హైదరాబాదులో 'విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి' స్థాపించారు. వివిధ శాస్త్ర విజ్ఞాన గ్రంథాలు తెలుగువారి అందుబాటులోకి తెచ్చారు.

రాయప్రోలు సుబ్బారావు దాదాపు గురజాడ కాలంలోనే భావకవిత్వాన్ని ప్రారంభించారు. ఆంగ్ల కవుల ప్రభావంతో ప్రకృతి కవిత్వాన్ని, ప్రణయకవిత్వాన్ని, అమలిన శృంగారం అనే భావన ప్రవేశపెట్టారు. రాయప్రోలు కవిత్వం ఉద్వేగం కలిగించదు, హాయిగా సాగిపోతుంది. అందుకే ఆయన యుగకర్త కాలేకపోయారు. అబ్బూరి రామకృష్ణారావు కూడా తొలి తెలుగు సాహిత్య ప్రముఖులలో ఒకరు. రవీంద్రుని సాహచర్యం, అరవిందఘోష్ ప్రభావం ఆయన రచనలలో కనిపిస్తాయి. మైసూరులో అబ్బూరి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, కట్టమంచి రామలింగారెడ్డి సాహిత్య చర్చలలో మునిగితేలేవారట. ఈ ముగ్గురు తెలుగు సాహిత్యంలో కొత్త వెలుగులు ప్రసరింప చేసినవారే.

1908లో బొంబాయిలో ప్రారంభించిన ఆంధ్రపత్రికను కాశీనాథుని నాగేశ్వరరావు మద్రాసుకు మార్చారు. ఆంధ్రపత్రిక ఉగాది సంచికలు కొత్త రచయితలను ప్రోత్సహించాయి. ప్రసిద్ధుల వ్యాసాలు,కవితలు, ఇతర ప్రక్రియలు ప్రచురితమయ్యాయి. 1913లో బాపట్లలో ప్రథమాంధ్ర మహాసభ జరిగింది. రాయప్రోలు అప్పుడు ఉద్వేగంగా 'ఆంధ్రావళి' రచించారు. విశ్వనాథ సత్యనారాయణ 'ఆంధ్ర ప్రశస్తి' రాశారు. గురజాడ 1915లో మరణించారు. ఆయన రచన చేసింది అయిదళ్ళే. తొలి తరంలో బసవరాజు అప్పారావు, చింత దీక్షితులు ఆయన వారసులయ్యారు. జాతీయ స్థాయిలో వలెను తెలుగు దేశంలోను సంస్కరణ భావాలు వ్యాపించసాగాయి. గుడిపాటి వెంకటాచలం, దేవులపల్లి కృష్ణశాస్త్రివంటి వారు బ్రహ్మసమాజీకులుగా చురుగ్గా పనిచేశారు. యజ్ఞోపవీతధారణ, విగ్రహారాధన పట్ల వైముఖ్యం పెరిగింది. "శిథిలాలమధ్య శివుడు లేడోయి" అని పాడారు.

1919లో తల్లావఝుల శివశంకరశాస్త్రి సాహితీ సమితి స్థాపించారు. యువ రచయితలను ఒక వేదిక మీదకు తెచ్చారు. పిఠాపురంలో

→

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో....

మతాలు, భాషలు, ప్రాంతాల పేరుతో అంతరరక్తం చిందించబడుతోంటే రేపు కార్చడానికి కన్నీళ్ళుంటాయా?



**రంజిత్‌సింగ్, C.I.**

**డి.ఎన్. బాబు, S.I.**

మరియు ఎక్సైజ్

కార్యాలయ సిబ్బంది, రేపల్లె.

నూతన సహస్రాబ్దిశుభాకాంక్షలతో

**వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ**

**(పల్నాడు)**

పిడుగురాళ్ళ, గుంటూరుజిల్లా.

**బండి రాఘవరెడ్డి,**

చైర్మన్.

శ్రీశ్రీ

కృష్ణశాస్త్రి, నూజివీడులోని నండూరి సుబ్బారావు, బందరులో విశ్వనాథ సత్యనారాయణ, అడవిబాపిరాజు ప్రభృతులందరూ ఒకే వేదిక పైకి వచ్చారు. భావకవిత్వం ఎంతో ప్రభావం చూపింది. భావకవిత్వంలో ప్రణయకవిత్వం, ప్రకృతి కవిత్వం, ప్రవాస కవిత్వం, ప్రవృత్తి కవిత్వం, ప్రశ్నీన కవిత్వం, ప్రబోధ కవిత్వం వగైరా అనేక శాఖలు ఉన్నాయి. "దిగిరాను, దిగిరాను దివి నుండి భువికి" అని భావకవులంటారు. "నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' ' "లోకముతో పని ఏమిటి, లోలాక్షి పదపోదము" వంటి భావాలు నిస్సంకోచంగా వెలిబుచ్చుతారు. అదే సమయంలో దేశభక్తి బోధించే జాతీయవాదం కూడా కొందరిలో కనిపిస్తుంది.

1919 ఏప్రిల్ 13న జలియన్ వాలాబాగ్ నరమేధంతో తెలుగు దేశం అట్టుడికిపోయింది. తెలుగు సాహిత్యంలో గాంధీయుగంప్రారంభమైంది. "కొల్లాయిగడితేనేమి మా గాంధి" అని బసవరాజు అప్పారావు ప్రశ్నించారు. మరో జాతీయ కవి గరిమెళ్ళ సత్యనారాయణ బ్రిటిష్వారి జైలు శిక్షలకు కూడా లొంగక "మాకొద్దీ తెల్లదొరతనము" అని గానం చేశారు. అదే దశలో దేశభక్తి ప్రధానమైన నాటకాలుకూడా వచ్చాయి. చింతామణి, వరవిక్రయం, మధుసేవ వంటి నాటకాలతో కాళ్ళకూరి నారాయణరావు సంఘ సంస్కరణకు ప్రయత్నించారు. (అయితే తర్వాతి కాలంలో చింతామణి ప్రదర్శనలు పెడతోవపట్టాయి.) ప్రసిద్ధ గాంధేయవాది ఉన్నవ లక్ష్మీనారాయణ 1921లో "మాలపిల్ల" అనే మహత్తర నవల రచించారు. నాటి సాంఘిక, రాజకీయ పరిస్థితులను సజీవంగా చిత్రించడమేకాక అక్టోబర్ విప్లవ సందేశాన్ని కూడా దాంట్లో పొందుపరిచారు. అంతకుముందే ఆంధ్రదేశంలో బ్రిటిష్వారి ప్రేరణతో జస్టిస్ పార్టీ అవతరించింది. దానిలో జమిందారులు, భూస్వాములు ప్రముఖపాత్ర వహించారు. బ్రాహ్మణేతర ఉద్యమం వచ్చింది. కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి 1911లో కురుక్షేత్ర సంగ్రామం అనే నాటకాన్ని రాసి పాండవుల విజయం ధర్మబద్ధం కాదని పేర్కొన్నారు. 1922లో ఆయనే శంబుకవధ రాశారు. కవికోకిలగా పేరుపొందిన దువ్వూరి రామిరెడ్డి రైతు జీవితాన్ని అద్భుతంగా చిత్రించారు. కవి కొండల వెంకటరావు తొలిరోజుల్లోనే కూలీలను గురించి ఎంతో ఆర్ద్రంగా రాశారు. దాదాపు అప్పుడే గుడిపాటి వెంకటచలం రంగ ప్రవేశంచేశారు. స్త్రీ జనోద్ధరణ ప్రధాన లక్ష్యంగా రచనలు సాగించారు. సాహితి, సఖి, శారద, భారతి, గృహలక్ష్మి, కృష్ణాపత్రికవంటివి సాహిత్యానికి సేవ చేశాయి. కోలవెన్ను రామకోటీశ్వరరావు "త్రివేణి" అనే ఆంగ్ల పత్రికను ఆధునిక సాహిత్య వేదికగా మలచారు. చింతా దీక్షితులు స్త్రీల, బాలల సాహిత్యాన్ని పెంపొందించారు.

1920 ప్రాంతంలో సోషలిస్టు సిద్ధాంత గ్రంథాలు తెలుగుదేశంలోకి రహస్యంగా రావడం మొదలైంది. ఆకలిదశకంగా పేరొందిన 1930లో అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం వచ్చిపడింది. వాటన్నిటికీ సోషలిజమే పరిష్కారమన్న దృష్టి పెరిగింది. 1934లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ, ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ ఏర్పడ్డాయి. పుచ్చలపల్లి సుందరయ్యగారి ప్రేరణతో బాలాంత్రపు నళినీకాంతరావు అంతర్జాతీయ గీతాన్ని ఆంధ్రీకరించారు. తుమ్మల వెంకట్రామయ్య ఎర్రజెండాపై తెలుగులో తొలి పాట రాశారు. ఆచార్య రంగా నిడుబ్రోలులో స్థాపించిన రైతు విద్యాలయం ఆధ్వర్యాన వెలువడిన రైతుభజనావళిలో అనేక శ్రామిక గేయాలున్నాయి. రష్యా విప్లవమే ఆదర్శమని ఆ పుస్తకం ముందుమాటలో స్పష్టంగా రాశారు. ముద్దుకృష్ణ 'జ్వాల', గద్దె లింగయ్య 'ప్రభ', 'నవశక్తి' రచనలకు నూతనోత్సాహమిచ్చారు. మాగ్జింగోర్కి 'అమ్మ' తెలుగు అనువాదం కూడా 1934లో వెలువడింది.

ఆ దశలోనే శ్రీశ్రీ భావకవిత్వ ప్రభావంతో కవిత్వ రచన ప్రారంభించారు. మొదటిగా 'ప్రభవ' అనే కవితా సంకలనం ప్రచురించారు. అనతికాలంలోనే సామ్యవాద భావాలవైపు ఆకర్షితుడైనాడు. "పదండి ముందుకు, పదండి తోసుకు' అంటూ మహాప్రస్థాన గీతం రచించి అభ్యుదయ సాహిత్య యుగకర్త అయ్యాడు. శ్రీరంగం నారాయణబాబు సోషలిస్టు పార్టీ ప్రభావంతో సామాజిక స్పృహగల గేయాలు రాశాడు.

1935లో చదువులకోసం లండన్ వెళ్ళిన భారతీయ విద్యార్థులు రాల్ఫ్‌ఫాక్స్ సూచనలపై ఇండియన్ ప్రోగ్రెసివ్ రైటర్స్ అనే సంస్థ స్థాపించారు. ఒక ప్రణాళికను



గుర్రం జాషువా

ప్రకటించారు. 1936 ఏప్రిల్‌లో ప్రేమ్‌చంద్ అధ్యక్షతన ఇండియన్ ప్రోగ్రెసివ్ రైటర్స్ సభలు కూడా జరిగాయి. అబ్బూరి రామకృష్ణారావు ద్వారా శ్రీశ్రీ లండన్ రచయితల సంఘ ప్రణాళిక అందుకోగలిగారు. ఆ ప్రేరణతో 'ప్రతిజ్ఞ', 'వ్యత్యాసం', ' దేశ చరిత్రలు' వంటి మహత్తర గేయాలు సృష్టించారు. 1936లో ఏర్పడిన నవ్య సాహిత్య పరిషత్తు ఆనాటి ప్రతిభావంతులైన కవులు, రచయితలందరి వేదికగా పనిచేసింది. వారిలో జాతీయ భావాలు మిక్కుటంగా ఉండేవి. అయితే వారిలో ఒకరైన శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గొప్ప కథకుడైనప్పటికీ, గాంధీని, జాతీయోద్యమాన్ని ద్వేషించడం ఒక వైపరీత్యం. 1935 తర్వాత ఆంధ్ర సాహిత్యంలో అభ్యుదయ, అభివృద్ధి నిరోధక దృక్పథాలు గలవారు స్పష్టంగా విడిపోయారు. విశ్వనాథ సత్యనారాయణ 'వేయి పడగలు' నవలతో వేదకాల సనాతన ధర్మంలోకి తిరోగమించారు. విశ్వనాథ 'వేనరాజు' జవాబుగా త్రిపురనేని ఖూనీ అనే నాటకం రాశారు.

బెనారస్‌లోని ఆంధ్ర విద్యార్థులు సామ్యవాద భావాలతో ప్రభావితులయ్యారు. కొడవటిగంటి కుటుంబరావు, పాలగుమ్మి పద్మరాజు, విద్వాన్ విశ్వం వంటివారు అందులో ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లా ముంగండలో మహీధర రామమోహనరావు సోదరులు విశ్వసాహిత్యమాల అనే ప్రచురణ సంస్థ స్థాపించి ఉత్తమ గ్రంథాలు అతి చౌకగా అందించారు. కుటుంబరావు, కరుణకుమార్, పద్మరాజు, గోపీచంద్, బుచ్చిబాబు వంటి వారి ప్రవేశంతో చిన్న కథ గొప్ప రూపం సంతరించుకుంది. తాపీ ధర్మారావు 'కాగడా', గూడవల్లి రామబ్రహ్మం 'ప్రజామిత్ర' పత్రికలు ప్రగతిశీల సాహిత్యాన్ని ప్రకటించేవి.

→



చలం

రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ సోషలిస్టు సోవియట్ యూనియన్‌పై దాడి చేయడంతో ప్రజాయుద్ధదశ మొదలైంది. అందుకు వ్యతిరేకంగా అన్ని రంగాలలో అభ్యుదయ శక్తుల కృషి సాగింది. ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం ప్రారంభమైంది. ప్రజానాట్యమండలి విజృంభించింది. ప్రజలను ఉత్తేజపరిచే ప్రజాకవిత్వం కళలు వెల్లివిరిసాయి. కోగంటి గోపాలకృష్ణయ్య వంటివారు మంచి పాటలు రాశారు. సుంకర-వాసిరెడ్డి వంటి రచయితలు ప్రగతిశీల నాటకాలు రాశారు. బుర్రకథలు, జముకుల కథలు వచ్చాయి. అభ్యుదయ రచయితల సంఘం మొదటి మహాసభలు 1943లో తెనాలిలోనూ, రెండవ సభలు విజయవాడలోనూ జరిగాయి. 1944లో గుంటూరు జిల్లా నర్సరావుపేటలో కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం, బెల్లంకొండ రామదాసు ఉమ్మడిగా 'నయాగరా' అనే కవితా సంకలనం వెలువరించారు. ఆరుద్ర కూడా అప్పుడే కవితారచన ప్రారంభించారు. చాగంటి సోమయాజులు విశాఖ మాండలికంలోనూ, మాధవపెద్ది గోఖలే గుంటూరుజిల్లా మాండలికంలోనూ మంచి రచనలు చేశారు. 1946 తర్వాత సాహిత్య పత్రిక 'అభ్యుదయ' ప్రారంభమై, కొంతకాలం నడిచింది.

1946-51 మధ్య సాగిన వీరతెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం సాహిత్యాన్ని అమోఘంగా ప్రభావితం చేసింది. అనిశెట్టి 'అగ్నివీణ', దాశరథి 'అగ్నిధార', సోమసుందర్ 'వజ్రాయుధం', గంగినేని 'ఉదయని', రెంటాల 'సంఘర్షణ', ఆరుద్ర 'త్వమేవాహం', కుందుర్తి 'తెలంగాణా', కె.వి.రమణారెడ్డి 'భువనఘోష', 'అడవి' ఇవన్నీ తెలంగాణా పోరాటానికి సంఘీభావం తెల్పేవే. మరోవైపున 'నైజాము సర్కారోడ' వంటి పాటలతో ప్రజాబాహుళ్యం నుంచి కూడా ఉత్తేజకరమైన సాహిత్య సృష్టి జరిగింది. మహీధర రామమోహనరావు, వట్టికోట ఆళ్వార్‌స్వామి, బొల్లిముంత శివరామకృష్ణ, దాశరథి రంగాచార్య, లక్ష్మీకాంత మోహన్ వంటివారు నవలారూపంలో ఆ చరిత్రను కథనం చేశారు. 1953లో 'నవ్వని పువ్వు' తో సాహిత్య ప్రవేశం చేసిన సి. నారాయణరెడ్డి తనదైన శైలిలో రచనలు చేస్తూ జ్ఞానపీఠ అవార్డు అందుకునే వరకు వెళ్ళారు. దేవరకొండ బాలగంగాధర్ తిలక్ అభ్యుదయానికి వేరే నిర్వచనాలతో రచన సాగించారు. గజ్జల మల్లారెడ్డి వ్యంగ్యానికి పట్టం కట్టారు.

ఈలోగా తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా కవిత్వంలో అనేక ప్రయోగాలు జరిగాయి. వచన కవిత్వాన్ని ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని ఫ్రీవర్స్ ఫ్రంట్ ఏర్పడింది. చేతనావర్తం కవుల పేరుతో మరొక బృందం బయలుదేరింది. 60వ దశకం చివరిలోనే 'దిగంబర కవులు' బయలుదేరి అప్పటి వరకు వున్న మానవ విలువలను విధ్వంసం చేసే వికృత కవిత్వం ప్రారంభించారు. దీనిపై అనేక కోణాల నుండి నిరసన వ్యక్తమైంది. అప్పుడే రాజకీయంగా నక్సలైట్ ఉగ్రవాదం పుట్టింది. ఉగ్రవాదం, దిగంబర వాదం కలిసి 1970లో శ్రీశ్రీ అధ్యక్షతన విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. అయితే సాహిత్యానికి రచయితలకు మధ్యగల సంబంధాన్ని సవ్యంగా అర్థంచేసుకోలేని విరసం అచిర కాలంలోనే అనేక విచ్ఛిన్నాలకు గురైంది.

మరోవైపున నవలాసాహిత్యం వ్యాపార సంస్కృతి ప్రభావంతో వెర్రితలలు వేసింది. 60,70 దశకాలలో యుద్ధనపూడి సులోచనారాణి, కోడూరి కౌసల్యాదేవి వంటి రచయిత్రుల కాల్పనిక సాహిత్యం మధ్య తరగతి వర్గాలను విశేషంగా ఆకర్షించింది. 80వ దశకం నుంచి యండమూరి వీరేంద్రనాథ్, మల్లాది వెంకట కృష్ణశాస్త్రి వంటివారు ప్రారంభించిన క్షుద్రసాహిత్యం, అతిశృంగార సాహిత్యం ప్రాబల్యం వహించాయి. పాశ్చాత్య సాహిత్యం ప్రేరణతో కొన్ని ఆకర్షణీయమైన అంశాలను తెలుగులో ప్రవేశపెట్టారు. నేరాలు, అక్రమ ధనార్జన, విశృంఖలత్వం ప్రధాన విలువలుగా నవలలు రాసే ఎందరో కొత్త రచయితలు పత్రికలలో పుట్టుకొచ్చారు. అయితే ఈ యాభై ఏళ్ళలో కాళీపట్నం రామారావు, రావిశాస్త్రి, బీనాదేవి, రంగనాయకమ్మ, వాసిరెడ్డి సీతాదేవి, ఉప్పల లక్ష్మణరావు ఇంకా ఎందరో ప్రముఖ రచయితలు కనిపిస్తారు.

సామాజిక న్యాయం కోసం పెరుగుతున్న చైతన్యం సాహిత్యంలోనూ ప్రతిబింబించింది. స్త్రీవాదం, దళితవాదం అనేవి రెండు ప్రవంతులుగా సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. వీటికి రకరకాల భాష్యాలు, వ్యాఖ్యానాలు

కొడవటిగంటి

ముందుకొచ్చాయి. ఓల్గా, జయప్రభ, సత్యవతి, కుప్పిలి పద్మ తదితరులు వివిధ కోణాలనుంచి స్త్రీవాద సాహిత్యాన్ని అందించారు. సతీష్‌చందర్, జూలూరు గౌరీశంకర్, ఎండ్లూరి సుధాకర్ ప్రభృతులు దళిత కవిత్వాన్ని, ఖాదర్ మొహియుద్దీన్ ఇత్యాదులు మైనారిటీల మనోవేదనలను ఆవిష్కరించారు. క్రమేణా అణగారిన కులాలు, ఉప కులాల తరపున కూడా సాహిత్యం వెలువడుతున్నది. అలాంటి కథలు, నవలలు కూడా అనేకం వస్తున్నాయి. నామిని సుబ్రహ్మణ్యం నాయుడు "పచ్చనాకు సాక్షిగా" తర్వాత ఆయా మాండలికాలలో రచనలు వెలువడడం పెరిగింది. ఒకవైపున వ్యాపార పరమైన సాహిత్యం ప్రధానంగా కొనసాగుతున్నా మరోవైపున ఈ సమాంతర ధోరణులు వాస్తవిక సాహిత్యాన్ని బ్రతికించేందుకు దోహదం చేస్తున్నాయి. దళితవాదంలో, స్త్రీవాదంలో పాక్షికత్వం కొంత ఉన్నప్పటికీ, ఆయా తరగతుల వారి బాధలను, వేదనలను, సమస్యలను ప్రతిబింబించడంలో అవి చాలా వరకు కృతకృత్యమవుతున్నాయని చెప్పాలి. ఏమైనా వివిధ తరగతులకు చెందిన ప్రజలను సమైక్యపరచి, సమిష్టి పోరాటం వైపు నడిపించే సాహిత్యమే ఎప్పుడూ ఆహ్వానించదగింది. అంతర్జాతీయ సామ్రాజ్యవాదం, అంతరంగికంగా అభివృద్ధి నిరోధక శక్తుల ప్రమాదం తీవ్ర రూపందాల్చిన నేటి స్థితిలో అభ్యుదయ భావాలు గల సాహిత్యకారులందరూ మరింత చైతన్యంతో, ఐక్యతతో కృషి కొనసాగించాల్సిన అవసరముంది. ఆ విధంగా ఇరవయ్యవ శతాబ్ది తెలుగు సాహిత్యం అందించిన సుసంపన్న వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలి.

-పీపీ

నూతన శతాబ్దికి సుస్వాగతం
మా కష్టమర్లకు, శ్రేయోభిలాషులకు, డిస్ట్రిబ్యూటర్స్‌కు, దేశ ప్రజలకు
నూతన సంవత్సర శుభాకాంక్షలతో Kumar®
కుమార్ పంప్స్ నో ప్రాబ్లమ్
ISI
ఉచిత సర్వీసు
కలదు
Manufacturers :
కుమార్ డిస్ట్రిబ్యూటర్స్
తెనాలి - ఫోన్ : 26470, 26471.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

# ప్రగతి పథంలో నరసరావుపేట పురపాలక సంఘం

## నరసరావుపేట, గుంటూరు జిల్లా.

శ్రీనారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి

శ్రీ కోడెల శివప్రసాదరావు యం.ఎల్.ఎ

శ్రీవనమా సుబ్బారావు మున్సిపల్‌ఛైర్‌పర్సన్

శ్రీ వి. విశ్వనాథం మున్సిపల్ కమీషనర్

## 1995-96 నుండి ఇప్పటి వరకు పురపాలకసంఘం అభివృద్ధి కార్యక్రమాలు :

- ద్విశతాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్రప్రభుత్వం విడుదలచేసిన స్పెషల్ గ్రాంటు రు. 50 లక్షలతో పట్టణంలో ఫుట్‌పాత్ కమ్ డ్రైన్స్, బి.టి.రోడ్లు, వన్నూరు కుంటను పార్కుగా అభివృద్ధి, సెంట్రల్ టూ వీలర్స్ పార్కింగ్, బైపాస్‌రోడ్డులో కల్వర్టుల నిర్మాణం, గాంధి పార్కు అభివృద్ధి.
- నేషనల్ స్లమ్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం రు. 42.43 లక్షలతో మంచినీటి పైపులైన్లు, సిమెంటు రోడ్లు, మురుగుకాలువల నిర్మాణం, రు. 16 కోట్లతో రక్షిత మంచినీటి పథకం విస్తరణ పథకం.
- స్వర్ణజయంతి షహరి రోజ్‌గార్ యోజన పథకం: రు. 40.38 లక్షలతో వివిధ సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం.
- జన్మభూమి: 2,4,6,9 విడతల జన్మభూమి కార్యక్రమంతో ప్రజావాటా ధనం రు. 14.46 లక్షలు, జన్మభూమి నిధులు రు. 49.25 లక్షలు కలిపి రు. 64.12 లక్షలతో 55 పనులు పూర్తి.
- టౌన్‌హాల్ నిర్మాణం, స్టేడియం నిర్మాణం.
- రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక నిధులు రు. 5 లక్షలతో 10.60 కిలోమీటర్ల పొడవునా డ్రెయిన్స్‌లో పూడిక తీయడమైనది.
- ఓ.బి.బి.మున్సిపల్ నిధులు రు. 8.76 లక్షలతో 4 పాఠశాలలకు అదనపు గదుల నిర్మాణం.
- వివిధ నిధులు రు. 14.58 లక్షలతో వినుకొండ రోడ్డు నుండి కూరగాయల మార్కెట్ మీదుగా గుంటూరురోడ్డువరకు తారురోడ్డు నిర్మాణం, గాంధిపార్కు అభివృద్ధి పనులు చేపట్టబడుతుంది.
- మున్సిపల్, వివిధ నిధులు రు. కోటి 79 లక్షలతో పట్టణంలో వివిధ రోడ్లు, డ్రెయిన్స్ నిర్మాణం, మరమ్మతులు, ఎలక్ట్రికల్, వాటర్ పనులు, వీటి నిర్వహణ కొరకు ఖర్చుచేయడం జరిగింది.
- జి.వో. ఎం. ఎస్. 369 మేరకు రాష్ట్రప్రభుత్వం నుండి స్పెషల్ గ్రాంటు రు. 2 కోట్లతో ప్రధాన డ్రెయిన్ల నిర్మాణం.

## పురపాలకసంఘం పాలకవర్గం

| | | | | |
|---|---|---|---|---|
| వనమా సుబ్బారావు<br>ఛైర్మన్ | వై. చెంచయ్య<br>వైస్ ఛైర్మన్ | పొదిలి వెంకటేశ్వర్లు<br>1వ వార్డు కౌన్సిలర్ | పోతంశెట్టి ఆంజనేయులు<br>2వ వార్డు కౌన్సిలర్ | గంజాం కోటేశ్వరమ్మ<br>3వ వార్డు కౌన్సిలర్ |
| షేక్ షమ్మి<br>4వ వార్డు కౌన్సిలర్ | దొడ్లా హనుమంతరావు<br>5వ వార్డు కౌన్సిలర్ | పోటు రామతులసి<br>6వ వార్డు కౌన్సిలర్ | కుర్రా విజయలక్ష్మి<br>7వ వార్డు కౌన్సిలర్ | తురకా వీరాంజనేయులు<br>8వ వార్డు కౌన్సిలర్ |
| కోకా జయమ్మ<br>10వ వార్డు కౌన్సిలర్ | షేక్ మౌలాలి<br>11వ వార్డు కౌన్సిలర్ | కాకుమాను చినపేరిరెడ్డి<br>12వ వార్డు కౌన్సిలర్ | షేక్ హుస్సేన్<br>13వ వార్డు కౌన్సిలర్ | బత్తుల రమాదేవి<br>14వ వార్డు కౌన్సిలర్ |
| చల్లా శ్రీనివాసరావు<br>15వ వార్డు కౌన్సిలర్ | బొగ్గరం విశాలాక్షి<br>16వ వార్డు కౌన్సిలర్ | దేవళ్ళ అనసూర్యమ్మ<br>17వ వార్డు కౌన్సిలర్ | సన్నిధి ఆంజనేయులు<br>18వ వార్డు కౌన్సిలర్ | యర్రంశెట్టి హనుమంతరావు<br>19వ వార్డు కౌన్సిలర్ |
| సల్లగుండ్ల సతీష్‌కుమార్<br>20వ వార్డు కౌన్సిలర్ | అనమర్లపూడి సత్యనారాయణమూర్తి<br>21వ వార్డు కౌన్సిలర్ | నెలటూరి మురళి<br>22వ వార్డు కౌన్సిలర్ | బోయిన రామకృష్ణంరాజు<br>23వ వార్డు కౌన్సిలర్ | పూదోట రమ<br>24వ వార్డు కౌన్సిలర్ |
| దేవరకొండ నాగేశ్వరరావు<br>25వ వార్డు కౌన్సిలర్ | షేక్ పెద్దమౌలాలి<br>26వ వార్డు కౌన్సిలర్ | | షేక్ కరిముల్లా<br>27వ వార్డు కౌన్సిలర్ | జంగాల లక్ష్మమ్మ<br>28వ వార్డు కౌన్సిలర్ |
| షేక్ బాషాజానీ<br>29వ వార్డు కౌన్సిలర్ | షేక్ మహబూబ్‌సుభాని<br>30వ వార్డు కౌన్సిలర్ | | మాడిశెట్టివెంకటేశ్వరరావు<br>31వ వార్డు కౌన్సిలర్ | వేముల లక్ష్మమ్మ<br>32వ వార్డు కౌన్సిలర్ |
| బత్తుల సుబ్బారావు<br>కో-ఆప్షన్ సభ్యులు | యమ్. ముజిమ్మల్<br>కో-ఆప్షన్ సభ్యులు | | కోమటినేని మాధవరావు<br>కో-ఆప్షన్ సభ్యులు | డి. రాజురమణ<br>మున్సిపల్ ఇంజనీర్ |


2000
నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో
విజ్‌డమ్
కోచింగ్ సెంటర్
రెసిడెన్షియల్ కాలేజి
4వలైన్, దేవపురం, గుంటూరు - 2
ఫోన్ : 233613, 351673
కోర్సులు : ఇంటర్మీడియట్ M.P.C., Bi.P.C., జూనియర్, సీనియర్ ఇంగ్లీషు మీడియం మాత్రమే
డైరెక్టర్స్ : ఎన్. మాలకొండయ్య ❀ ఎం. కోటేశ్వరరావు ❀ ఎన్. జయశ్రీ సుధాకర్
బాలబాలికలకు వేరువేరు క్లాసులు, హాస్టల్ వసతి
మెడికల్ ఇంజనీరింగ్ ఎంసెట్ ఎంట్రన్స్ కోచింగ్ Long & Short Term లు కలవు (E.M. & T.M.లలో)
బాలురకు, బాలికలకు డేస్కాలర్స్‌కు కూడా ప్రవేశం గలదు

## నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తెస్తూ, ప్రజలను చైతన్య వంతులుగా చేసేందుకు కృషిచేస్తున్న " ప్రజాశక్తి " కి

అభినందనలతో....

**ఎస్. వెంకట్రావు**
ఇ.ఇ. డ్రైనేజి డివిజన్
రేపల్లె
గుంటూరు జిల్లా

కుర్రా పాములు,
సర్పంచ్, నారాకోడూరు

## ప్రగతి పథంలో నారా కోడూరు గ్రామపంచాయతీ

చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా

### నారాకోడూరు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు

**నిర్మాణ దశలో కార్యక్రమాలు - విలువ**

* హరిజన వాడలో మంచినీటి ట్యాంక్ నిర్మాణం - రు. 6,00,000 * హైస్కూలు వద్ద కల్వర్టు నిర్మాణం - రు. 75,000 * 10వ ఫైనాన్స్ క్రింద సిమెంట్ రోడ్డు నిర్మాణం - రు. 1,30,000 * 97,98 జె.ఆర్.వై. ద్వారా తారు రోడ్డు నిర్మాణం -రు. 90,000 * నాల్గవ విడత జన్మభూమిలో ఎస్.సి. కాలనీ సిమెంట్ రోడ్డు నిర్మాణం - రు. 7,00,000 * బాడవ డొంకకు నాల్గవ విడత జన్మభూమిలో రోడ్డు నిర్మాణం - రు. 7,00,000 * తూర్పున పొలిమేర డొంకకు - రు. 4,00,000 * అనంతవరప్పాడు రోడ్డు నిర్మాణం (మండల గ్రాంటు) - రు. 40,000

**పూర్తి అయిన కార్యక్రమాలు -విలువ**

* గ్రామ రక్షిత మంచినీటి పథకం విస్తరణ - రు. 19,50,000 * సెంటర్‌లో బస్ షెల్టర్ నిర్మాణంకు చెరువు పూడ్చుట - రు. 5,50,000 * జడ్పీ స్కూలుకు అదనపు గదుల నిర్మాణం - రు. 2,50,000 * గ్రావెల్ రోడ్ల నిర్మాణం - రు. 1,69,000 * మెటల్ రోడ్ల నిర్మాణం - 1,37,000 * ఆర్.ఆర్.ఎం. ద్వారా రోడ్ల నిర్మాణం - రు. 2,50,000 * మొదటి విడత జన్మభూమిలో 100 శాతం శ్రమదానంతో రహదార్ల నిర్మాణం - రు. 67,000 * రెండవ విడత జన్మభూమిలో 100 శాతం శ్రమదానంతో - రు. 2,19,000 * మూడవ విడత జన్మభూమిలో 50 శాతం శ్రమదానంతో - రు. 3,00,000 * ఐదవ విడత జన్మభూమిలో 100 శాతం శ్రమదానంతో - రు. 57,000 * గ్రామంలో విద్యుత్, శానిటేషన్, వాటర్ ఆపరేషన్ ఖర్చు - రు. 1,20,000 * మరుగుదొడ్ల నిర్మాణంకు112 మందికి 2 వేలు వంతున మొత్తం - రు. 2,24,000 * గర్భిణీ స్త్రీలకు 21 మందికి 500/- చొప్పన మొత్తం - రు. 10,500 * యజమాని మృతి చెందిన 7 కుటుంబాలకు రు. 5 వేలు చొప్పన - రు. 35,000 * వేజెండ్ల పి.ఎ.సి.ఎస్ లో 18 మందికి గొర్రెల లోన్‌గా ఇచ్చింది - రు. 3,78,000 * హౌసింగ్ లోన్లు 37 మందికి - రు. 4,44,000 * వేజెండ్ల పి.ఎ.సి.ఎస్ లో క్రాప్ లోన్లు ఇచ్చింది - రు. 2,50,000 * గ్రామంలో మంచినీటి చెరువు నిర్మాణం - రు. 4,00,000 * హైస్కూలుకు మంచినీటి పథకం నిర్మాణం - రు. 1,50,000 * మంచినీటి చెరువు పూడిక - రు. 1,00,000 * ఎం.పి.పి. స్కూల్‌కు రిపేరు మండల గ్రాంటు - రు. 85,000 * గుంటూరు ఆర్ & బి నుంచి తెనాలి ఆర్ & బి వరకు బైపాస్ రోడ్డు * 42లక్షలతో నిర్మాణం చేపట్టాము. * జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన్మభూమి క్రింద పాతూరి కళావేదిక నిర్మాణం, సిమెంటు రోడ్లు, * జన్మభూమి క్రింద బి.సి.కాలనీ రోడ్లు నిర్మాణం జరుగుతున్నవి. అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది.

జన్మభూమి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చిత్రలేఖనం, నినాదాలు, వక్తృత్వము, వ్యాస రచన పోటీలలో, మండల జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాలు,రాష్ట్ర స్థాయిలో వక్తృత్వం పోటీలలో తృతీయ స్థానం సాధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి అవార్డు అందుకుని నారాకోడూరు గ్రామానికి రాష్ట్రస్థాయిలో పేరుతెచ్చిన మా యువ సర్పంచ్ కుర్రా పాములుకు మా అభిమాన మందారాలు :- నారాకోడూరు గ్రామ ప్రజలు సామాజికంగా, రాజకీయంగా, ఎంతో చైతన్యవంతమైన నారాకోడూరు గ్రామానికి బి.సి.వర్గానికి చెందిన నేను సర్పంచ్‌గా మొదటిసారి ఎన్నికై గ్రామస్తులు, పెద్దల సహాయసహకారాలతో నాలుగు సం॥లు పైగా రికార్డు స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. జిల్లాకే ఆదర్శంగా నిలిచాము. ముష్ముందు కూడా గ్రామస్తుల సహకారంతో మరింతగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తాను. కుర్రా పాములు, నారాకోడూరు సర్పంచ్

# భారత ఆర్థికాభివృద్ధి పరిణామం

వి. శ్రీహరి

మానవ జాతి చరిత్రలో ఆధునిక కాలమానం ప్రకారం మరొక శతాబ్దం ముగియబోతున్నది. కొత్త సహస్రాబ్ది 2001లో ప్రారంభమౌతుంది. కాని ఈ శతాబ్దానికే వీడ్కోలు అన్నట్లు అత్రుతగా 'మిలీనియం' కార్యక్రమాల్లో పోటీ పడుతున్నారు. గడిచిన పోయిన శతాబ్దం ఒక రంగుల కల. ఉత్పత్తి విస్తరించింది. ఉత్పాదన లోతులు అందుకుంది. పుడమిలో పుట్టిన ప్రతి జీవి తన కనీస అవసరాలైన తిండి, గుడ్డ, గూడు, ఆరోగ్యం, విజ్ఞానపు అవసరాలు అన్నీ మరొకసారి చెపుతున్నా అందరికీ తీర్చ గలగినంతగా మన సాంకేతిక నైపుణ్యం పెరిగింది. ప్రకృతి పై మానవ విజయం అసాధారణమైంది.

అదే సమయంలో అత్యంత ఆందోళనకరమైన పరిస్థితి గూడ ఎదురౌతున్నది. అందరికీ అందవలసిన ఫలితాలు కొందరి చేతుల్లో కేంద్రీకృతమైనాయి. ఈనాటికీ కోట్లాది ప్రజలు ఆకలితో అల్లాడుతున్నారు. తాగునీటికి అల్లాడుతున్నారు. మందులున్నా వైద్యం లేక బాధపడుతున్నారు. తిండి కోసం బాల్యం మసిబారి పోతున్నది. కండ్లు గూడా బాగా తెరవని బాలికలు కామరాజ్యపు సమిధలై మాడి పోతున్నారు. కాలుష్యంలేని గాలి పట్టణాలలోనే గాదు, పల్లెల్లో సహితం కరువు కాబోతున్న రోజులు.. ప్రకృతిపై తాను సాధించిన విజయం, తనకు యిచ్చే, యివ్వగల వరాలను మించి పీల్చేస్తున్నాడు. బంగారు బాతునే కోసుకు తినే మూర్ఖత్వానికి సంపద సొంతం చేసుకోవాలనే వాంఛ దారి తీస్తుంది.

ఈ వెలుగు చీకట్లు భారత ప్రజా జీవితంలోనూ ప్రతిబింబిస్తున్నాయి. మన అవసరాలకు చరిత్రకు కాలమానం ఏర్పర్చుకున్నాం. చరిత్రపై ఆధిపత్యానికి అది అవసరంగూడ. కాని చరిత్ర నిన్నటి నుండి ప్రారంభమై నేటిమీద తన నీడలు పరుస్తూనే వుంటుంది. అందువల్లనే ఈ శతాబ్దంలో భారతదేశ ఆర్థిక పరిణామాలను చూడాలంటే అంతకు ముందు గడిచిన చరిత్రలోకి సూక్ష్మంగా నైనా తొంగి చూడడం అవసరం.

ఈ దేశపు సింధు నాగరికత ప్రపంచంలో ఆశ్చర్యం కలగించిన విడ్డూరాలలో ఒకటి. అన్ని వైపులా వున్న దేశాలతో వాణిజ్య సంబంధాలు కలిగి వుండేది.

కర్రు-కవ్వం-కదురు జమిళ్లుగా పెనవేసుకొని తనలో తనే ఇమిడి పోయి ప్రపంచపు టాకాశంలోని ఉరుములకు, మెరుపులకు సంబంధంలేని జీవితం గడిపే గ్రామీణ జీవితం పుట్టుకతోనే ఏర్పడే వృత్తి, దానితోనే "తృప్తి" పడడం తప్ప, మరోదారి వెతికేందుకు, ప్రజలకు నూతనత్వం చూపేందుకు ఏ మాత్రం అవకాశంలేని జీవితం భూమి అందరిదీ. దాని ఆధారంగా సాగే జీవితంలో అందరూ పాత్రధారులు అదిచ్చే ఫలితంలో అందరూ భాగస్వాములు, పొందే ఫలితంలో తేడాలు వున్నాయి. సమాజపు అంతస్తులో హెచ్చు తగ్గులున్నాయి. అయితే అవి సంపద యాజమాన్యం నుండి గాక, పుట్టిక నుండి ఏర్పడే నిర్వేదం.

గూడు కట్టుకొని వుండే ఈ జీవితానికి బాహ్య సంబంధం రాజు, ఆ రాజుకు చెలించే లేదా అ రాజు పసుపునే దేవాలయాలకో, శారీరక శ్రమ నుండి దూరమైన బ్రాహ్మణులు పొందే ప్రతిపల భాగం మాత్రమే "సరుకు" అయ్యేది. భూమి మీద పన్నులేదు. పంటలో భాగస్వామ్యమే వీరికీ అందేది. గ్రామ జీవితపు వివాదాలు గ్రామస్థాయిలోనే సాంప్రదాయాల ప్రాతిపదికగా పరిష్కారం అయ్యేవి. చదువు అగ్రవర్ణాల సొత్తు. అనుభవ జ్ఞానమే అటు వ్యవసాయ రంగానికి, చేతి వృత్తులకూ అంకితమైన వారికీ గూడా ఆ సమాజం పరిమితం చేసింది.

రాజుకో వారి అనుగ్రహ పాత్రులకో అంది, ''సరుకు''గా మారిన పంట అంతఃపురవిలాసాలకు, వాటికి అనువైన వస్తువుత్పత్తికి మాత్రమే పట్టణ పరిశ్రమకి అవకాశం, పరిధి, పరిమితి కూడా.

ఆ మేరకుగల అవకాశాలే.

"ఆధునిక పారిశ్రామిక విధానానికి జన్మనిచ్చిన పశ్చిమ యూరోప్‌లో అనాగరిక తెగలు నివసిస్తున్న రోజుల్లోనే భారతదేశం దాని ప్రభువుల సంపదకు, చేతి వృత్తుల వారి కళాత్మక నైపుణ్యానికి ప్రఖ్యాతి చెందింది." 1916లో బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పర్చిన ఇండియన్ ఇండస్ట్రియల్ కమిషన్ పేర్కొంది. అత్యుమ ఉక్కు ఉత్పత్తికి ఈనాడు యూరోప్ అనుసరిస్తున్న ఉత్పత్తి పద్ధతులతో భారత దేశం ఏనాడో తయారు చేసిన ఇనుము, రాగి, ఇత్తడి వంటి వాటితో ఎంతో కళాత్మకంగా రూపొందించిన సామగ్రితో ఖనిజ శాస్త్రంలో ఒకనాడు భారతదేశం ఎంతో ప్రముఖ స్థానం కలిగి వుండేది. అని టి.హెచ్.హోలెండీ భారత ఖనిజ సంపద, నైపుణ్యాలను వర్ణించారు.

18వ శతాబ్దం వరకు భారతదేశపు ఆర్థిక పరిస్థితి ఎంతో పురోగమించింది. భాతరదేశ ఉత్పత్తి పద్ధతులు, పారిశ్రామిక వ్యాపార వ్యవస్థలు, ప్రపంచంలోని ఏ భాగంలో నైనా పోల్చదగి వుండేవి అని డాక్టర్ వేరా అన్‌స్టే ఉపన్యసించారు.

అతిచిన్న గ్రామంలోనైనాసరే బియ్యం, పిండి, వెన్న, పాలు, కూరగాయలు, పంచదార, ఇతర తీపి వస్తువులు కావలసినన్ని లభించేవని, భారతదేశంలో విస్తృతంగా పర్యటించిన టావెర్నియర్ తన అనుభవం గ్రంథస్తం చేశారు.

అజంతా ఎల్లోరాల శిల్పకళకు ఈనాటికీ చెరగని రంగులు వేసిన రసాయన శాస్త్రపరిజ్ఞానం.

అగ్గి పెట్టెలో తాను బట్టను నింపే దక్కన్ చేనేత వస్త్రాల వైభవం - ఇదీ ఒకనాటి భారతదేశం.

సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు, ఆభరణాలు దానికి సొత్తే గాదు శాపంగా గూడా మారాయి. యూరోప్‌లో వీటి అవసరం యూరోప్‌లో వాణిజ్య సంస్థల సంస్థాపనకు దారి తీసింది.

కాని ఈ వాణిజ్యంలో ఐరోపా చిక్కులను ఎదుర్కొంది.

భారతదేశ వస్తువులను పొందేందుకు,

→

## కాలరథం

మంచువంటిది గతం
మళ్ళీకనిపించదు
వెనక్కి తిరిగి చూడకు
వెళ్ళిపోయిందెపుడో
కత్తివంటి కాలాన్ని
గతం ప్రసవించింది
చిరిగిన జీవితాలు
చివురిస్తాయిసుమా

పాదరసంవంటిది
వచ్చే భవిష్యత్తు
నిశీధాలుపగిలిన
విశాల కాంతిరేఖ

కాలం విలువైనది
విలువైనది బ్రతుకు
కనిపించేదంతా
మనదే, అదిమనదే

-నార్ల చిరంజీవి

ప్రతిగా ఇంగ్లండ్ యివ్వగలిగిన వస్తువు లేవి లేవు. 17వ శతాబ్దపు ప్రారంభలో ఇంగ్లండు సాధించిన అభివృద్ధి స్థాయితో భారతదేశ సాంకేతిక, నైపుణ్యం స్థాయిలో ఎలాంటి వస్తువులనూ ఉత్పత్తి చేయగలిగేది కాదు. అలా యివ్వగలిగింది ఊలు బట్టలు, అవి భారత దేశానికి అవసరంలేదు. అందువల్ల వెండి, బంగారాలు యిచ్చి వస్తువులు కొనుక్కునేవారు అంటారు అర్.పి.దత్.

ఈ సమస్యను తమ అధికార విస్తరణ ద్వారా పరిష్కరించుకున్నది ఈస్టిండియా కంపెనీ.

రాజ్య విస్తరణ కోసం పెట్టిన ఖర్చులతో కుంగి పోయింది రాచరికం. ఉత్పత్తి రంగంలో అటు సాంఘిక వ్యవస్థ, ఇటు రాజ్యాధికారమూ గూడా అడ్డమై ప్రగతిని నిరోధించాయి. విస్తరించిన రాజ్యం ఎక్కడికక్కడ పాలకులను నియమించి, పన్నులు వసూలు చేసింది. రాజ్యం భారమై, సమర్ధుడైన రాజు తొలగగానే ఎక్కడి పన్నుదారు వసూలు దారు అక్కడే పాలకులుగా ప్రకటించుకున్నారు. అంతఃకలహాలు చెలరేగాయి. ఈస్టిండియా కంపెనీ వాటిని సొమ్ము చేసుకొని అధికారంలో తిష్ట వేసింది.

అక్కడి నుండి భారత దేశ అబివృద్ధి దేశ అవసరాలకుగాక విదేశీ మార్పులకు అనుగుణంగా సాగింది.

మొదటి దశలో వాణిజ్య దోపిడీ
రెండవ దశలో పారిశ్రామిక దోపిడీ
మూడవ దశలో సామ్రాజ్య వాద దోపిడీ

తో భారతదేశ ఆర్థికాభివృద్ధి ముడిపడి పోయింది. అధికారం చేజిక్కడంతో "రైతులు వ్యాపారుల నుండి వస్తువులు బలవంతంగా తీసుకునేవారు. విలువలో నాల్గో వంతు గూడా యివ్వరు. అలాగే ఒక రూపాయి విలువ చేసే తమ వస్తువుకు ఐదు రూపాయలు వసూలు చేస్తున్నారు. హింస, దమన కాండ ఇందుకు సాధనాలు" అని బెంగాల్ నవాబు ఫిర్యాదు. ఇంగ్లీషు వారు, వారి తొత్తులైన వ్యాపారులు, వారి గుమాస్తాలుగా వున్న భారతీయులు ఏ ఉత్పత్తి దారు ఎంత మొత్తం, ఏ ధరకు తమకు అందించాలో శాసించేవారు. నిరాకరిస్తే ప్రతిఫలానికి బదులు కొరడా దెబ్బలు మిగిలేవి అని విలియం బోల్ట్స్ రాశారు. అధికారం చేతికి రాగానే ఔన్స్ వెండి బంగారాలు అవసరం లేకుండా ఈస్టిండియా కంపెనీ వ్యాపారం చేసింది.

అధికారం ఈ ప్రత్యక్ష దోపిడీకే కాదు, సామాజిక జీవితాన్ని అంతా శాసించేందుకు వాడుకుంది.

అంతవరకూ లేని భూ యాజమాన్యం, భూమి శిస్తు, అదే డబ్బు రూపంలో ప్రవేశ పెట్టారు. వాణిజ్యానికి అవసరమైన శిక్షా స్మృతి, సివిల్ కోడ్‌లు ఏర్పాటు చేశారు. సనాతన విద్య స్థానంలో గుమస్తాలను తయారు చేసే ఇంగ్లీషు పాఠశాలలు ఏర్పడ్డాయి. తమ వాణిజ్య అవసరాలకు ప్రభుత్వ రాబడి వినియోగించుకొని, వ్యవసాయ అవసరమైన నీటి పారుదలను విస్మరించారు.

రాచరికాలు పోవడంతో, వాటి అవసరాలకు ఏర్పడిన ఉత్తత్తుల అవసరాలు లేకుండా పోయి, చేతి వృత్తుల వారూ వ్యవసాయంలో తలదాచుకోవలసి వచ్చింది. డబ్బు కోసం మార్కెట్ చేరిన రైతు వాణిజ్యం చేతుల్లో ఓడి, వడ్డీ వ్యాపారి కోరల్లో చిక్కి, భూమి కోల్పోయి, కౌలుదారుడైనాడు. శిస్తు భారంతో పాటు, కౌలు భారము పడి జీవచ్ఛవమైనాడు. కరువు కాటకం నిత్య కృత్యాలైనాయి.

భారతదేశాన్ని శల్యావశిష్టం చేసిన ఇంగ్లండ్, ఇక్కడి డబ్బుతో అక్కడ పారిశ్రామిక పునాది ఏర్పర్చుకుంది. డబ్బు కూడడంతో అంతవరకు నిరుపయోగంగా పడి వుండిన మేధావుల పరిశోధనలకు రెక్కలొచ్చాయి. ఉత్పత్తి రంగంలో తిష్ట వేశాయి. ఇంగ్లండు మొదటి పారిశ్రామిక దేశమైంది.

వాణిజ్య అవసరాలకు గాక, తన పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకుల ఉత్పత్తి స్థావరంగా, తన పారిశ్రామిక ఉత్పత్తుల అమ్మకానికి ఒక పెద్ద క్షేత్రంగా భారతదేశాన్ని రూపొందించారు.

1780-1850 మధ్య భారతదేశానికి బ్రిటిష్ ఎగుమతులు 3,86,152 పౌండ్ల నుండి 80,24,000 పౌండ్లకు దాదాపు 25 రెట్లు పెరిగాయి. 1850లో బ్రిటిష్ ప్రత్తి వస్తువులకు 4వ వంతు మార్కెట్ భారతదేశం, బ్రిటిష్ పౌరుల్లో 8వ వంతు ఈ పరిశ్రమలో పని చేస్తున్నారు. దాని జాతీయాదాయంలో 12 వంతు ఈ పరిశ్రమ నుండి వచ్చింది.

అదే సమయంలో "చేనేత కార్మికుల ఎముకలు భారతదేశంమంతా వెదజల్ల బడ్డాయి.'
'

పెట్టుబడిదారీ విధానమంటే యజమానుల చేతుల్లో సొమ్ము పోగుపడడం ఆ సొమ్ము తాను తిరిగి పెట్టుబడిగా మారి మరింతగా పెరుగుతానని తొందరపడడం. ఇలా పెరిగి స్వదేశంలో పెట్టుబడికి అవకాశాలు తగ్గేసరికి, లేదా లాభాల రేటు తగ్గే సరికి లాభదాయకమైన ప్రదేశాలను వెతుక్కుంటుంది. ఆ రెక్కలొచ్చి ఎగిరే పెట్టుబడినే ఫైనాన్స్ కాపిటల్ అంటారు. చౌకగా వస్తూత్పత్తికి, మార్కెట్‌కు దగ్గరగా వుండడానికి ఇది ప్రయత్నిస్తుంటుంది.

ఆ విధంగానే బ్రిటన్‌లోనూ రెక్కలొచ్చిన ఫైనాన్స్ కాపిటల్ పెరిగింది. ఎగిరి భారతదేశాన్ని ఆక్రమించ బూనింది.

ముందుగా అప్పు వాణిజ్యం (ప్రభుత్వ రుణ బాండ్లు)లో అడుగు పెట్టింది.

రైల్వేలకు మదుపు పెట్టింది. లాభాల గ్యారంటీ పొందింది. విదేశీయులు భూములు కొని తోటలు పెంచేందుకు భారత ప్రభుత్వం అధికారం యిచ్చింది. దానితో బ్రిటిష్ కంపెనీలు అస్సాంలో టీ తోటలకు యజమానులు అయినారు.

రైల్వే ప్రవేశంతో బొగ్గు, ఇనుము, యంత్ర పరికరాలు అవసరమైనాయి. ఈ రంగాలన్నిటిలో పెట్టుబడి ప్రవేశించింది. అన్నిటినీ మించి బ్యాంకింగ్ వంటి ఫైనాన్స్ రంగంలో ప్రవేశించాయి.

ఇవన్నీ భారతీయులలోను తగినంత స్పందనకు, నూతన శక్తుల ఆవిర్భావానికి దారి తీసాయి. చదువుకున్న మేధావులలో భారత దేశం గూడా అభివృద్ధి కావాలనే ఆకాంక్షను పెంచాయి.

భూమి యాజమాన్యంలో వచ్చిన మార్పులు బ్రిటిష్ వర్తకంతో మమేకత, రెండూ భారతీయులలో గూడా డబ్బు పెట్టుబడి పెట్టగల వారిని సృష్టించారు.

రైల్వేల వంటివి ప్రవేశించడంతో ఆధునిక కార్మిక వర్గం గూడ రూపొందింది.

విదేశీయులు భూములు కొని పంటలు వేసేందుకు అనుమతించడంతో అస్సాంలో టీ తోటలు పెంచేందుకు బ్రిటిష్ పెట్టుబడి ప్రవేశించింది.

బెంగాల్‌లో వండే జనపనారను సంచులుగా తయారు చేయడానికి పరిశ్రమలు పెట్టారు.

ఈ విధంగా బ్రిటిష్ పెట్టుబడుల ప్రవేశం అంతకు ముందుగల శిస్తు దోపిడీ, ప్రభుత్వ నిర్వహణకు జరిగే దోపిడీతో పాటు, పారిశ్రామిక

→

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

# చిలకలూరిపేట మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది

## చిలకలూరిపేట, గుంటూరు జిల్లా

జి. పోతురాజు, ఎం.ఎ.ఇ.

ఎం. అంజయ్య, ఇ.ఓ.పి.టి.ఎస్.,

ఎం.వి., బ్రహ్మం, గ్రేడ్, వి.డి.ఓ.,

కె. ఉషారాణి, గ్రేడ్-1, వి.డి.ఓ. ఉమెన్

వి. ఉలక్కి, గ్రేడ్-3 వి.డి.ఓ.

జి. మల్లికార్జునరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్

కె. అమరేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్

జి. కాశీవరప్రసాదరావు, ఇ.ఓ.ఆర్.డి.,

ఆర్.యస్.సి. ప్రకాశరావు
సూపరింటెండెంట్

ఎ. సాంబశివరావు, గ్రేడ్-1 వి.డి.ఓ.

వై. ఆంజనేయులు, గ్రేడ్-3 వి.డి.ఓ.

టి. రామబ్రహ్మం, గ్రేడ్-3 వి.డి.ఓ.

జి. శ్రీరామమూర్తి
సీనియర్ అసిస్టెంట్

సిహెచ్. జయకృష్ణ
జూనియర్ అసిస్టెంట్.

**గొట్టిపాటి అరుణాచలం**, మండలాధ్యక్షులు

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

# క్రోసూరు మండల చౌకధరల దుకాణ డీలర్ల సంఘం

| | | | |
|---|---|---|---|
| 1. ఉప్పలపాటి శివరామరాజు, ప్రెసిడెంట్, 88 తాళ్ళూరు డీలరు | 8. యనబర్ల కోటేశ్వరరావు పారుపల్లి డీలరు | 15. బి.లక్ష్మీబాయి పెరికపాడు తండ డీలరు | 22. ఎం.దానయ్య ఊటుకూరు డీలరు |
| 2.కొండవీటి లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్, విప్పర్ల డీలరు (ఆవులవారిపాలెం, బాలెమర్రు ఇన్‌ఛార్జి) | 9. పి.ఎ.సి.ఎస్. పీసపాడు డీలరు | 16. కె.సుశీలాదేవి, దొడ్లేరు డీలరు | 23. వి.కృష్ణవేణి, ఊటుకూరు డీలరు |
| 3. షేక్ శిలారు సాహెబ్ క్రోసూరు డీలరు | 10. బి.గురవయ్య 88తాళ్ళూరు డీలరు | 17.ఆర్.తేజోరమ్మ దొడ్లేరు డీలరు | 24. పి.వెంకటేశ్వర్లు, ఊటుకూరు డీలరు |
| 4. సింగడి వెంకటేశ్వర్లు, నాగవరం, డీలరు | 11. ఎ.నాగమణి, ఉయ్యందన డీలరు | 18.డి.రామప్ప, దొడ్లేరు డీలరు | 25. జె.బంగారయ్య, బయ్యవరం డీలరు |
| 5. దాడి అనసూర్యమ్మ క్రోసూరు డీలరు | 12. పి.దేవేంద్రరావు గుడిపాడు డీలరు | 19. ఎస్.లతీఫ్ బి దొడ్లేరు డీలరు | 26. ఎల్.అంకారావు, బయ్యవరం డీలరు |
| 6. జంగా నాగరత్నమ్మ క్రోసూరు డీలరు | 13. జి.సీతారావమ్మ గరికపాడు డీలరు | 20. డి.పార్వతి అనంతవరం డీలరు | 27. బి.యాకోబు, బయ్యవరం డీలరు |
| 7. కె.శివకుమారి, యర్రబాలెం డీలరు | 14. ఎం.ప్రేమయ్య హస్నాబాద్ డీలరు | 21.జి.రాజ్యలక్ష్మి ఊటుకూరు డీలరు | 28. ఎం.విద్యాధరి. అందుకూరు డీలరు. |

దోపిడీ గూడా కలసి భారత దేశ సంపద కొల్లగొట్టబడేది.

సంపన్న భారత దేశం పేద ప్రజల ఆవాసంగా మారింది.

కరువులు కాటకాలు విజృంభించి వేలాది మందిని బలిగొన సాగాయి.

వ్యవసాయ రంగం దివాలా తీయడంతో దానిపై ఆధారపడి జీవించే వారు బ్రతుకు తెరువు కోసం, అస్సాం టీ తోటలకు, బర్మా, మార్టురీస్ వంటి దేశాలకు బానిస స్థాయి జీవితాలను యిచ్చే ఇండెంట్యూర్డు కార్మికులుగా వలసలు వెళ్ళసాగారు.

అడవుల సంపదను అనుభవించే గిరిజనులకు ఫారెస్టు చట్టాలు అపారమైన కష్టాలను తెచ్చి పెట్టాయి. వారుతమ సనాత పద్ధతులలో, ఆలోచనలతో ఆయుధాలతో అధికారంపై ఘర్షణ పడసాగారు.

ప్లాసీతో ప్రారంభమైన బ్రిటిష్ విజయ యాత్ర, పంజాబ్ విజయంతో దాదాపు భారతదేశ మంతా వ్యాపించి భారతదేశంలో అధికారం అఫ్ఘనిస్థాన్, బర్మాల వంటి దేశాల బ్రిటిష్ ఆక్రమణకు, ఆర్థిక, మానవ సంపదలను ఒన గూర్చి పెట్టింది. ఫలితం బ్రిటన్‌ది కాగా ఆ ఖర్చుల భారం భారతదేశం పై బడింది.

బ్రిటిష్ అక్రమణకు వ్యతిరేకంగా జరిగిన అతిపెద్ద పోరాటం 1857-59ల మధ్య జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం ఓడిపోయింది. బ్రిటిష్ అధికారం స్థిమిత పడింది. అక్కడితో భారత దేశ స్వాతంత్ర్యానికి భూస్వామ్య శక్తుల తుది సమరం ముగిసింది. ఆ శక్తులతో కలసి, వారిని ప్రోత్సహించి తమ రాజ్యం నిలబెట్టుకునే నూతన వరవడిని అనుసరించింది బ్రిటిష్ ప్రభుత్వం. ప్రభుత్వమే నేరుగా భారతదేశ బాధ్యత చేపట్టి.

భారత ఆర్థిక వ్యవస్థలో సంపన్నులు బొంబాయి కేంద్రంగా కాటన్ స్పిన్నింగ్, వీవింగ్ పరిశ్రమలో ప్రవేశించారు. ఇందుకు అవసరమైన యంత్రాలకు, నైపుణ్యానికి బ్రిటన్ మీద ఆధారపడి వలసి వచ్చింది. తక్కువ నెంబర్ల నూలు, ముతక వస్త్రాలు మాత్రమే తయారు చేసినంత కాలం బ్రిటిష్ జౌళి పరిశ్రమతో ఈ పరిశ్రమకు ఘర్షణ రాలేదు. ఆ దశ దాటిన తరువాత లాక్‌షైర్, మాంఛెస్టర్లతో ఘర్షణ ప్రారంభమైంది. భారత మార్కెట్‌ను ఆక్రమణ కోసమేగాక, టారిఫ్ విధానంలో, పౌను-రూపాయి మారకపు విలువలలో మార్పులు సహితం ఈ ఘర్షణలను మరింత పెంచి పోషించాయి.

బ్రిటిష్ ఆధిపత్యం ఏర్పడిన తరువాత దేశం కొల్లగొట్ట బడుతున్నది. వ్యవసాయం దెబ్బతిన్నది. దేశీయ పరిశ్రమలు ఛిన్నాభిన్నమైనాయి. కరువు కాటకాలు విజృంభించాయి. ఆధునిక పరిశ్రమలో, ప్రభుత్వ యంత్రాంగంలో తమకూ భాగస్వామ్యం కావాలనే తపన సంపన్నులలో, భారతీయ మేధావులలో ప్రారంభమైంది.

## కాలం పిలుస్తున్నది

కాలం కేలెత్తి పిలుస్తున్నది
కంకాళం లేచి నడుస్తున్నది
పొగచూరిన బ్రతుకులలో
పొగిలిన నరజాతి ధరా
గగనాలకు వంతెన కడుతున్నది

సమరాలకు సమాధి అవుతున్నది
శాంతికి పరిణయం జరుగుతున్నది
విషద్రంష్ట్రా విముక్తమై
విశ్వంభర కార్తీకపు
వెన్నెల్లో జలకమాడుతున్నది
వెనక చూపు పైకి ముడుచుకొన్నది
ముందుచూపు రెక్కవిప్పుతున్నది
చివికిన తాటాకుపుటల
చెరిగివేసి చరిత్ర బంగరు
చిగురాకులను తొడుగుతున్నది

**-సి.నారాయణరెడ్డి.**

భారతదేశాన్ని బ్రిటన్ కొల్లగొడుతున్నది.

బ్రిటిష్ అధికార బృందం ఇందుకు కారణం అంటూ ఆ ప్రభుత్వ దోపిడీని బహిర్గతం చేస్తూ, ప్రభుత్వంలో భాగస్వామ్యం కోసం స్వంత పరిశ్రమల కోసం ఆందోళనకు ,అందుకు అవసరమైన సిద్ధాంతాలను రూపొందించారు. ఎక్కడికక్కడ బ్రిటిష్ ఇండియా అసోసియేషన్లు ప్రారంభమైనాయి. దేశం ఏ క్షణంలోనైనా భగ్గుమనే అగ్ని పర్వతంలా వుంది. మేధావులను తన వైపు తిప్పుకొని కొన్ని సౌకర్యాలు కలిగించి తన పరిపాలనలో భాగస్వాములను చేసుకోవాలని బ్రిటిష్ ప్రభుత్వ ప్రయత్నం. అందుకు స్థానిక స్వపరిపాలన, కౌన్సిళ్ల వంటి ఎన్నికల ఎర వేసింది.

ఇటువంటి పూర్వరంగంలో భారతదేశం 20వ శతాబ్దంలో అడుగుపెట్టింది. 1901 జనవరిలో సెయిల్ రాబార్ హిల్స్‌లో ముండా తిరుగుబాటుదారులు ఓటమి, బిర్సాను అరెస్టు చేయడం. ముగ్గురిని ఉరి తీసి 44 మందికి యావజ్జీవ కారాగారం

1901లో ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రభుత్వ విధానాలను తూర్పార బడుతూ గోఖలే ప్రసంగించారు.

ఈ రెండు ఘటనలతో కొత్త శతాబ్ది ప్రారంభమైంది. పోరాడే రెండు శక్తులకు చిహ్నం ఈ ఘటనలు రెండు రకాల పోరాట రూపాలకు గుర్తులు.

బ్రిటిష్ రాజ్యంలో భాగంగా, అది ప్రవచించే పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతిలో దేశాన్ని పారిశ్రామిక వంతం కావాలనేది ఆనాటి బూర్జువా వర్గపు ఆశ. అందుకు అనువుగా వాతావరణం వుంటే ఉపయోగించుకోవడం, లేకుంటే ఘర్షణ పడడం దాని ఎత్తుగడ.

పెరిగిన భూస్వామిక దోపిడీ, కౌలుదారు, వ్యవసాయ కార్మికుడు వారికి పట్టలేదు.

అలాగే తరువాత పెరిగిన కార్మికవర్గం అటు విదేశీ పారిశ్రామికులు ఇటు స్వదేశీ పారిశ్రామికులు ఇటు స్వదేశీ పారిశ్రామికులు గూడా దోపిడీ చేస్తున్నారని, ఆ దోపిడీని అంతం చేయాలనేది వారి నినాదం కాదు.

కుల, మత, సనాతన భావాలతో సతమతమయ్యే భారత సామాజిక జీవితాన్ని ఆధునీకరించే ఆలోచనా లేకపోగా, తమ పోరాటాలకు ఆ భావాల ఆధారంగా ప్రజలను సమీకరించే ప్రయత్నం చేశారు.

ఈ విషయాలు వారి దృష్టిలో లేవని కాదు.

రాజారామ్ మోహన్‌రాయ్ వంటి వారు ఈ సమస్యలను చేపట్టారు. విదేశీ పరిశ్రమలలో జరిగే సమ్మెలకు బొంబాయిలో తిలక్ ప్రత్యక్షంగా నాయకత్వం వహించారు. కూడా. కానీ వీటి నిన్నిటినీ మించింది బూర్జువా పారిశ్రామికీకరణ.

అధికారంలో భాగస్వామ్యం. ఆ భాగస్వామ్యం లభ్యంకాకపోయినా తరువాతనే ప్రథమ ప్రపంచ యుద్ధకాలంలో పెరిగిన అపారమైన లాభాలను పారిశ్రామిక పెట్టుబడిగా మార్చుకునే అవకాశాలు మృగ్యం కావడంతోనే "స్వరాజ్యం" కోసం పోరాడసాగారు.

ప్రజల పరిస్థితిపట్ల, వారి పోరాటాల పట్ల గూడా ఇదే ద్వైదీభావం. తమ పోరాటానికి అండగా, తాము విధించిన షరతులకు లోబడి ప్రజలు పోరాడాలనేదే వారి ఆకాంక్ష. "స్వరాజ్య నిధులు" సమకూర్చిన పెట్టుబడిదారులే. 'వార్ కాంట్రాక్టు'లలో లాభాలు పొందడం గూడా చూస్తాము.

తుదకు తమ పరిధులు దాటి శ్రామిక వర్గం, సాయుధ దళాలు గ్రామీణ పేదలు కలసి పోరాడే దశ వచ్చి, భారత సమాజమే శతాబ్దాలుగా తనను వెంటాడిన కుల, మత పీడనలను, ఫ్యూడల్ పెట్టుబడిదారీ దోపిడీలను గూడా అధిగమించేలాగా రెండవ ప్రపంచ యుద్ధానంతర ప్రజా వెల్లువ ప్రజ్వరిల్లేసరికి దేశాన్ని ముక్కలు చేసైనా →

సహస్రాబ్ది శుభాకాంక్షలతో....

"ఏదేశమేగినా
ఎందుకాలిడినా
పొగడరా నీతల్లి భూమిభారతిని
నిలపరా నీజాతి నిండుగౌరవాన్ని"



దాండపాటి లక్ష్మీనారాయణ
మండలపరిషత్ అధ్యక్షులు
గురజాల.



దాండపాటి శివనాగేశ్వరరావు
పులిపాడు,
గురజాల మండలం-522415
గుంటూరుజిల్లా.

## చేబ్రోలు రెసిడెన్షియల్ కాలేజివారి నూతన శతాబ్ది శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం మొట్టమొదటిసారిగా అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులకు ఇచ్చిన 'ప్రతిభ' పురస్కార్ అవార్డు 1998-99 సంవత్సరంలో సాధించిన ఏకైక విద్యాసంస్థ

ప్రతిభ పురస్కార్ అవార్డు గ్రహీత - సాతులూరి వెంకటపద్మజ
ఎం.ఇ.సి. గ్రూపు 869/1000
(ఇంగ్లీషుమీడియం)

మా సంస్థ ప్రత్యేకతలు
ఇంటర్ ఎం.పి.సి., బై.పి.సి., సి.ఇ.సి., ఎం.ఇ.సి. గ్రూపులతోపాటు డి.సి.ఎ., పి.జి.డి.సి.ఎ. కోర్సులు మా సంస్థద్వారా శిక్షణ ఇవ్వబడును.

మా సంస్థ గత 5 సంవత్సరాలలో సాధించిన విజయాలు

| | |
|---|---|
| 1995-96 సం॥లో ఉత్తీర్ణత | 89శాతం |
| 1996-97 సం॥లో ఉత్తీర్ణత | 92 శాతం |
| 1997-98 సం॥లో ఉత్తీర్ణత | 91శాతం |
| 1998-99 సం॥లో ఉత్తీర్ణత | 94శాతం |

డైరెక్టర్లు:
బోడేపూడి రజిత్‌కుమార్ ఎం.కాం.
అబ్దుల్ జిలానిబాషా బి.ఇ.



అవార్డు గ్రహీతలతో డైరెక్టర్లు

## చేబ్రోలు రెసిడెన్షియల్ కాలేజి

చేబ్రోలు బస్టాండ్ వద్ద ఫోన్: 54302

117

"స్వరాజ్యం" పొందారు.

అలాంటి స్వరాజ్యం పొంది 50 సంవత్సరాలు నిండాయి. కాని అధికారం చేపట్టేనాడు ఎదురైన సమస్యలు ఈనాడూ వెన్నాడుతూనే వున్నాయి.

భారతదేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మించాలని వారికల. 1905 బెంగాల్ విభజన సమయంలో 'స్వదేశీ' ఉద్యమం ప్రారంభించారు. విదేశీ వస్తు బహిష్కరణ, జాతీయ విద్య, స్వంత సాంకేతిక నిపుణులకు తరిఫీదుకు జపాన్‌కు విద్యార్థులను పంపడం. జాతీయ బ్యాంకుల ఏర్పాటు వంటి వాటికి పూనుకున్నారు. ఆ తరువాత కాలంలో ఆ కార్యక్రమం బూర్జువా వర్గ కార్యక్రమంలో అంతర్భాగం కాలేదు.

పెట్టుబడిదారీ విధానం నిజానికి లాభాల వేట. తమ సరుకులు అమ్ముకుంటే లాభాలు మార్కెట్ లేకుంటే అమ్మకాలు ఎలా?

అందువల్ల భారత బూర్జువా వర్గం తనకలను నిజం చేసుకోవాలంటే ముందుగా దేశీయ మార్కెట్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఇతర దేశాలకు వాణిజ్యం విస్తరించుకోగలగాలి.

దున్నేవాడికి భూమినిచ్చి మార్కెట్‌ను ఏర్పాటు చేసుకుని వుంటే పెట్టుబడిదారీ దేశానికి లేనంత మార్కెట్ భారతదేశానికి లభ్యమైవుండేది. కావలసిన ముడిసరుకులు, కావలసిన పెట్టుబడి సమకూరేది.

అలాగే భారతీయులను దోపిడీ చేయడంతో ఏర్పడిన విదేశీ పరిశ్రమలను జాతీయం చేసివుండాలి. అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం లభ్యమై వుండేది.

కాని భారత బూర్జువావర్గం భూస్వాములతో ఘర్షణ పడదలచుకోలేదు.

సామ్రాజ్యవాదంతో ఘర్షణకు సిద్ధంగా లేదు.

ఫలితంగా స్వాతంత్ర్యోద్యమకాలంలో ఎదురైన దారిద్ర్యం, నిరుద్యోగం, వనరుల కొరత, మార్కెట్ కొరత, సాంకేతిక నైపుణ్యం కొరత, విదేశీ నిధుల కొరత ఈనాటికీ వెన్నాడుతున్నాయి.

రాజ్యాధికారం ఉపయోగించుకొని ఈస్టిండియా కంపెనీ ఆ తరువాత కాలంలో బ్రిటీష్ ప్రభుత్వము దోపిడీ సాగించాయి.

సరిగా ఆ రాజకీయ అధికారం పునాదిగానే కాంగ్రెస్ పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మించుకోదలచింది.

స్వదేశంలో. ఫ్యూడలిజంను అణచడం, విదేశాలపై పెత్తనంతో వచ్చిన వనరులు యూరప్‌లో పెట్టుబడిదారీ విధానం పునాది. ప్రపంచంలో ఆభాగం మాత్రమే అభివృద్ధి చెందడం ఆనాటి ప్రత్యేకత. అదుపుకు, అడ్డుకు మరేశక్తీ లేకపోవడం దాని అదృష్టం.

కాని 20వ శతాబ్దం అలాగే లేదు. పారిశ్రామిక ప్రపంచం విస్తరించింది. సామ్రాజ్యవాదమైంది. జాగ్రుతమైన కార్మికవర్గం రష్యాను సోవియట్ చేశాయి. తూర్పు రాజ్యాలు ఎర్రబడ్డాయి. చైనా ఎర్రజెండా ఎగరేస్తున్నది. రెండవ ప్రపంచ యుద్ధంతో కూలిపోయిన యూరోప్, జపాన్‌లు పునర్నిర్మాణానికి పూనుకున్నాయి. పాత వలస రాజ్యాలలో అత్యధిక భాగం మూడవ ప్రపంచమైనాయి. కార్మికవర్గ నాయకత్వానగల దేశాలు మినహా మిగతా మూడవ ప్రపంచమంతా పారిశ్రామికీకరణ కోసం పోటీ పడుతున్నది.

## స్వేచ్ఛా ప్రతిమ శతవార్షికోత్సవం

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన 'స్వేచ్ఛా ప్రతిమ' (స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ) 1986 జులైలో శతవార్షికోత్సవం జరుపుకొన్నది. ఈ సందర్భంగా కొన్ని రోజులు దాని సందర్శన నిలువు చేసి మరమ్మతులు జరిపారు. అమెరికా స్వాతంత్ర్యం సంపాదించుకున్న సందర్భంగా ఫ్రాన్స్ ప్రజలు ఆ విగ్రహాన్ని కానుకగా పంపించారు. అయితే తర్వాతి కాలంలో అమెరికా సామ్రాజ్యవాదులే ప్రపంచప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ప్రమాదంగా తయారు కావడం వేరే విషయం.

ఆ విధంగా అంతర్గతంగా మార్కెట్‌ను సృష్టించుకునేందుకు యిష్టంలేని బూర్జువావర్గం, తన రాజకీయ అధికారం ఆధారంగా, రాజీపడిన సామ్రాజ్యవాద సహాయంతో పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మించుకోదలచుకుంది.

ఆ ఆలోచనల రూపమే బొంబాయి పథకం (తాతా -బిర్లా ప్లాన్) విస్తారమైన పెట్టుబడి అవసరమై, దీర్ఘకాల నిర్మాణ కాలం తీసుకొని, అతి తక్కువ ప్రతిఫలం వచ్చే పరిశ్రమలు, విద్యుత్, రవాణా, వంటి సౌకర్యాలు ప్రభుత్వరాబడి నుంచి ఖర్చు చేసి నిర్మించి, తక్షణలాభాలు వచ్చే అన్నిరంగాలను ప్రైవేట్ పరంచేయాలనేది అందులో నిర్దేశించిన మార్గం. సామ్రాజ్యవాద సహాయం, అంతర్గత పన్నులు, లోటు బడ్జెట్లు ఇందుకు ఆధారం. ఫ్యూడల్ ప్రభువుల రెక్కలు కత్తిరించి, వారి వేషం మార్చి పెట్టుబడిదారీ భూస్వామిక విధానం రూపొందించి, పెరిగే ప్రజలకు ఆహారం, పెరుగనున్న పరిశ్రమలకు ముడిసరుకులు అందించి వ్యవసాయం సహితం పెట్టుబడిదారీ అభివృద్ధిలో భాగం చేయడం దానికోరిక.

భారత పెట్టుబడిదారులు కోర్కొన్నదది.

సామ్రాజ్యవాదుల అవసరాలు వేరు

వారు యుద్ధానంతరం ప్రారంభించిన శీతల యుద్ధంలో భాగస్వాములు కావాలి. స్వాతంత్ర్యం అంటే పరిపాలన పగ్గాలు చేపట్టడం మాత్రమే. మూడవ ప్రపంచదేశాలు అంతర్జాతీయ సామ్రాజ్యవాద చట్రంలో శ్రమవిభజనను అంగీకరించాలి. మూడవ ప్రపంచం అభివృద్ధి చెందిన వ్యవసాయదేశాలుగా మారాలి. సామ్రాజ్యవాద పరిశ్రమలకు ముడిసరుకులు సరఫరా చేయాలి. అందుకు కొన్ని ప్రాసెస్ ఇండస్ట్రీస్ ప్రారంభించవచ్చు. అదీ ప్రైవేటురంగంలో .

ఈ విరుద్ధ ఆలోచనల - మధ్య ఘర్షణలు కొన్నాళ్ళు

ఆంతరంగిక విధానాలతో అనివార్యమైన సంక్షోభం.

దేశంలో పెరుగుతున్న దరిద్రం, నిరుద్యోగం, ఆ దరిద్రుల ఓట్లతోనే అధికారం పొందవలసిన అవసరం భారతదేశ పెట్టుబడిదారులు ఎదుర్కొన్న మరొక పరిమితి.

సోషలిస్టు ప్రపంచ పురోగమనం, కార్మికవర్గ చైతన్యం, ఆశలు మరొక పరిమితి.

ప్రపంచంలో అత్యంత ఎక్కువ జనాభా గలిగి పొరుగుదేశమై ప్రజారాజ్యం ఏర్పర్చుకొని సోషలిజం వైపు పరుగులు తీస్తున్న ప్రజాచైనా ఒక సవాలు.

సామాజిక రంగ నిర్మాణంలో కొన్ని మార్పులైనా చేసి భూమి హక్కుపై సీలింగ్, కౌలుదారీ రక్షణ, కమ్యూనిటీ ప్రాజెక్టు - దరిద్రానికి సమాధానం. మార్కెట్ పెరుగుదలకు మార్గం మానుకున్నారు. అది పెట్టుబడి వనరులను పెంచుతుందనుకున్నారు.

భూస్వామ్య శక్తులతో మైత్రి, రాజ్యాధికారంలో భాగస్వామ్యం ఈ పరిమితి అవకాశాలను మృగ్యం చేశాయి. ఆహార సమస్య జటిలమైంది. లోటు బడ్జెట్లు ప్రజకేగాదు, ప్రభుత్వ కార్యకలాపాలకు భారమైంది. ధరలు ఆకాశానికి అంటాయి. వీటి ప్రభావం ప్రజలకోసం సాయుధ పోరాటంతో సహా అన్ని పోరాటాలకు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు ఉద్యమ ఎన్నికల విజయాలలో ప్రతిబింబించాయి.

### సంక్షోభం - సంక్షోభం

ఇదే ఈ యాభై సంవత్సరాల పెట్టుబడిదారీ అభివృద్ధి సాధించింది. ప్రపంచ బ్యాంకు అప్పులకు షరతులు పెట్టింది. మేలిరకం విత్తనాలు, రసాయన ఎరువులు,

→

# మాచవరం మండల పరిషత్, గుంటూరు జిల్లా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి

శ్రీ బండి రాములమ్మ, ఎం.పి.పి.



శ్రీ కె.శివారెడ్డి, ఎం.డి.ఒ.

## అభివృద్ధిపనులు

1. రు.2,00,000లతో పాఠశాల మరమ్మతులు 2. రు.17,00,000లతో రోడ్లు నిర్మాణము.
3. రు10,350 మంజూరు. వితంతు పెన్షన్ 69 మందికి
4. రు.5,68,350/-లు వృద్ధాప్య పెన్షన్ 842 మందికి మంజూరు
5. 1,101 మరుగుదొడ్లు మంజూరు 6. ఆదరణ పథకం లబ్ధిదారులు 516 మంది
7. బాలికా సంరక్షణా యోజన పథకం క్రింద లబ్ధిదారులు 58 మంది .
8. 44 మందికి డి.ఆర్.డి.ఎ. క్రింద రుణ సహాయం.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# క్రోసూరు వైన్ డీలర్సు అసోసియేషన్

క్రోసూరు, గుంటూరుజిల్లా.

| | |
|---|---|
| **శ్రీ శ్రీనివాసా వైన్స్** | ప్రొ॥ శ్రీ కాల్వపల్లి బసివిరెడ్డి (క్రోసూరు) |
| **శ్రీ లక్ష్మీ శ్రీనివాసా వైన్స్** | ప్రొ॥ శ్రీ కాల్వపల్లి సాంబిరెడ్డి (క్రోసూరు) |
| **శ్రీనివాసా వైన్స్** | ప్రొ॥ శ్రీ మన్నెం శ్రీనివాసరావు (క్రోసూరు) |
| **శ్రీ కావేరి వైన్స్** | ప్రొ॥ శ్రీ పానెం కోటిరెడ్డి (దొడ్లేరు) |

పార్టనర్స్:

శ్రీ అనుముల వెంకట్రామిరెడ్డి (క్రోసూరు), శ్రీ చావా శ్రీనివాసరావు (క్రోసూరు), శ్రీ బద్దిగం రంగారెడ్డి (క్రోసూరు), శ్రీ చావా నాగేశ్వరరావు (క్రోసూరు), శ్రీ అత్తోట రామారావు (88 తాళ్ళూరు), శ్రీ పులమాల రామకృష్ణప్రసాద్ (88 తాళ్ళూరు).

**శ్రీ జి. నరసింహారావు** (S.I.), ఎక్సైజ్ పోలీస్ స్టేషన్, క్రోసూరు, మరియు సిబ్బంది

పురుగుమందులతో అందుకు ప్రైవేట్‌రంగంలో ఎరువుల ఫ్యాక్టరీలు ఇబ్బందులలో పడి అప్పు అడిగినప్పుడల్లా రూపాయి విలువ తగ్గింపు డిమాండ్. 1949లో, 1968లో 1991లో రూపాయి చిన్నబోయింది. అంతేగాదు ఫ్లోటింగ్ రేట్లతో రోజూ చిన్నబోతున్నది.

వ్యవసాయ ఉత్పత్తి పెరిగింది. ఉత్పత్తుల ధరలు పెరిగాయి. దేశవ్యవసాయ రంగంలో అసమాన అభివృద్ధి అభివృద్ధి అయింది. అభివృద్ధి అయినచోట అంతరాలు పెరిగాయి. అయినా ఈనాటికి తలసరి ఆహారోత్పత్తి కుదేలు పడుతోంది. ఆహారధాన్యాలను వదలి వ్యవసాయం వాణిజ్య పంటలకు, ఎగుమతి పంటలకు ఎగబాకుతోంది. నిన్నటి పొగాకు రైతు, నేటి పత్తిరైతు, రేపటి భారత రైతుకాబోతున్నాడు. పి.ఎల్. 480 నాటి రోజులు, వాటి సరఫరాలను ఆపి దేశాన్ని కాటకంతో సామ్రాజ్యవాదులు వేధించిన అనుభవమూ తిరిగి తలెత్తబోతోంది. వలస రోజుల్లో లాగే భూమిని కోల్పోయే రైతు ఎదురౌతున్నాడు. భూమి మీద కాంట్రాక్టు వ్యవసాయం పేరిట బహుళజాతుల కంపెనీల పెత్తనం రాబోతుంది. ఆనాటి పంట, ధర, అమ్మవలసిన ఏజెన్సీని కబ్రపట్టుకుని వలసవాది నిర్దేశించాడు. ఈనాడు బహుళజాతుల కంపెనీల తరపున ఆధునిక మీర్‌జాఫర్లు రాజ్యాధికారంతో ఆదేశించబోతున్నారు. వ్యవసాయ కార్మికులు పెరిగారు. పనిదినాలు తరుగుతున్నాయి. గ్రామీణ దారిద్ర్యం తిరిగి పెరుగుతోంది.

సామ్రాజ్యవాదుల సాయంతో వ్యవసాయాభివృద్ధి సాధిస్తే, సోషలిస్టు దేశాల సాయంతో ప్రభుత్వ రంగం రూపొందింది. వందలాది పరిశోధనాశాలలు, ఐ.టి.ఐ.లు శాస్త్రవేత్తలను, సాంకేతిక నిపుణులను తయారు చేశాయి.

ప్రభుత్వరంగం తెల్లఏనుగుగా ఈనాడు అంటున్నారు. అది విఫలమైందంటున్నారు. ఏనుగును కొంటే చాలదు. దానికి సరిపడా తిండి పెట్టాలి. పని చేయించుకోగల సత్తా వుండాలి. ప్రభుత్వ రంగానికి మార్కెట్ ప్రభుత్వవ్యయం. అది దిగజారింది. ఏనుగు ఎత్తుబడింది. తిండిపెట్టలేని యజమాని ఏనుగు జబ్బుదంటున్నాడు. జబ్బు పడిందని పేరు పెట్టి కారుచౌకగా విదేశీ యులకు కట్టబెడుతున్నారు. తోట అమ్మి తోలు బొమ్మలాట వేయిస్తున్నారు.

దేశం సృష్టించిన శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు సామ్రాజ్యవాద దేశాలలో పొట్ట పోసుకోవలసిన స్థితి మరొక రూపంలో ఇండెటర్డ్ లేబర్ ఏర్పడు తోంది.

రెండు లక్షల పరిశ్రమలను వ్యాధిగ్రస్తం చేసో, మూసివేసో స్వదేశీ వనరులను నిరుపయోగం చేసిన ప్రైవేట్‌రంగం, ప్రభుత్వరంగ ఆర్థిక సంస్థలు ఒనగూర్చే నిధులతో "బ్లాక్ మని' ' చేసుకుంటున్న ప్రైవేట్‌రంగం సమర్థవంతం అని ప్రచారం చేసుకుంటున్నది. చిన్న పరిశ్రమదారులు కుంగిపోతున్నారు.

ప్రజల సొమ్ముతో బడాబూర్జువా వర్గంగా, గుత్తాధిపతులుగా పెరిగిన వారు విదేశీ మోజులో జూనియర్ 'పార్టనర్ షిప్'కు వెంపర్లాడుతున్నారు. ఇది తాతా ప్రొడక్ట్ అని చెప్పుకున్న తాతా కంపెనీ తన వినిమయసరుకుల మార్కెట్‌నంతా విదేశాలకు, ఉత్పత్తులతో సహా అప్పగించారు. మందుల రంగంలో ప్రపంచాన్ని సవాలు చేసిన కంపెనీలు తమబ్రాండ్లను అమ్మి లైసెన్సీలుగా మారుతున్నారు. ఆధునిక పరిశ్రమలలో విదేశీ పెట్టుబడితో కలసి భాగస్వాముల పేరుతో "ఆధునిక గుమస్తాలు"గా తయారౌతున్నారు.

డాలర్ కోసం ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో మూడవ శ్రేణి పౌరసత్వానికి అంగలారుస్తున్నారు.

దేశీయ మార్కెట్‌ను విస్తరించడంలో విఫలమైన పెట్టుబడిదారీ వర్గం విదేశాలలో కునారిల్లుతున్న మార్కెట్ల కోసం పరుగుపందెం వేస్తానంటోంది. స్వదేశీ సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకోడం చేతగాని వర్గం.

విదేశీ సాంకేతిక నైపుణ్యంతో భారతదేశాన్ని "రామరాజ్యం" చేస్తారట!"అన్నమో! రామచంద్రా" అనిపిస్తారట!

పార్లే డ్రింకులు అమ్మిన చావ్లా సంపన్నుడు కావచ్చు.

టి.ఎం.సి. దాఖలు చేసి తాతా కంపెనీ డబ్బు చేసుకోవచ్చు.

కాని మొత్తం పెట్టుబడిదారీ వర్గం కూడా నష్టపోతోంది.

"ఆక్వా"వ్యాపారి, పూలదిగుమతిదారు గతంలో ఐ.ఎల్.టి.డి.లా లాభపడవచ్చు. మొత్తం వ్యవసాయరంగం నష్టపోతోంది. ప్రజలకు ఆహార భద్రత పోతోంది.

''మిలాఖత్''పేరుతో పెద్ద పెట్టుబడిదారు కొత్త 'మేనేజరు'కావచ్చు. ఏ.సి. వాసం విమానయానం పొందవచ్చు. చిన్న పరిశ్రమదారు దివాలా తీస్తాడు.

పెరిగే ధరలతో తినే తిండి తగ్గించుకొని, సాధారణ ప్రజలు సమకూర్చుకున్న నిధి ప్రభుత్వరంగం దానిని అమ్మి ప్రభుత్వలోటు పూడ్చుకొని యశ్వంత సిన్హాలు ప్రపంచబ్యాంక్ ప్రశంసలు అందవచ్చు.

కాని ఉద్యోగం వూడిన ఉద్యోగి, వీధినపడిన కార్మికుడు, ఆకలితో అల్లాడే కుటుంబాలకు ఏమిచ్చి ఓదారుస్తారు?

అప్పులు తెచ్చి, నాఖజానాలో డాలర్లు వున్నాయని గొప్పలు చెప్పచ్చు. పెట్టుబడిదారీ ప్రపంచం తలుపులు మూస్తున్నా విదేశీ వాణిజ్యం అప్పులు ఎలా తీరుస్తుంది? భావితరాల భవిష్యత్‌ను తాకట్టుపెట్టే అధికారం ఎవరిచ్చారు?

అభివృద్ధి అంటే జాతీయోత్పత్తి అంకెలు కావని, ప్రతి భారత పౌరుడికి తిండీ,
గుడ్డా, కొంపా, చదువు, ఆరోగ్యం అందించగల
సామ్రాజ్యవ్యతిరేక కలలుగన్న సమాజం ఏర్పర్చడంలో
బూర్జువావర్గానికి శక్తిలేదు.
ఇది యాభై సంవత్సరాల చరిత్ర రుజువు చేసిన తిరుగులేని సత్యం.
ఆ వర్గం విఫలమైంది.
ఆబాధ్యత ఇక శ్రామిక వర్గానిదే
శ్రామిక వర్గం మాత్రమే అలాంటి కొత్త సమాజాన్ని నిర్మించగలదని ఈ శతాబ్దం రుజువు చేసింది.
ఈ చారిత్రక సత్యాన్ని మననం చేసుకుందాం.
కష్టజీవులం ఒకటై
కష్టభారతాన్ని స్వర్గతుల్యంగా మార్చుకుందాం.

*

## 'వాటర్‌గేట్'

ఇప్పుడు ప్రపంచమంతటా సర్వ సాధారణమైపోయిన పెద్ద కుంభ కోణాలలో మొదటిగా చెప్పదగిన 'వాటర్‌గేట్' కుంభకోణం 1974 బయటకొచ్చింది. తన ప్రత్యర్థి పక్షమైన డెమోక్రటిక్ పార్టీ ఎన్నికల వ్యూహాన్ని గురించి తెలుసుకునేందుకు గాను ఆపార్టీ కేంద్రమైన వాటర్‌గేట్ హోటల్‌లో అధ్యక్షుడు నిక్సన్ ఆదేశాలమేరకు రహస్య పరికరాలు అమర్చినట్లు రుజువైంది. దీనిపై సుదీర్ఘ విచారణ కూడా జరిగింది. మొదట్లో తనకు తెలియదని బుకాయించిన నిక్సన్ చివరకు నిజం ఒప్పకొని, నిష్క్రమించక తప్పలేదు. 1974 ఆగస్టు 8న ఆయన రాజీనామా చేశారు. అయితే ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యక్షుడు ఫోర్డ్ క్షమాభిక్ష ప్రసాదించి కాపాడారు!

# First Computers Offers

## Career oriented courses

First Accountant
First Office
Internet Programming
Client Server Programming
&
Much More

Contact : **First Computers**
D.No : 5-37-203, 4/7 - Brodiepet
Guntur -2. Phone : 230990

సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

ఫోన్: 22855

# సాయిరమ్య నర్సింగ్ హోమ్

స్టేషన్‌రోడ్, నరసరావుపేట, గుంటూరుజిల్లా.



## పిల్లలులేనివారికి ఒకవరం

# సాయిరమ్య సంతాన సాఫల్య కేంద్రం

**Our Specialities.**

1. Ultra sound scanning
2. Sperm processing
3. sperm Bank
4. Intra Uterine Insemination (I.U.I).

డా॥ కట్టా రమేష్‌బాబు
ఎం.బి.బి.ఎస్., డి. ఆర్థో
ఎముకల కీళ్ళ వైద్యనిపుణులు

డా॥ చారులత
ఎం.బి.బి.ఎస్.
స్త్రీల ప్రసూతి వైద్యనిపుణులు

**A.S. Krishna,** Proprietor

Ph.:240188 (O), 230266 (R)
Cell: 098481-30053

# SRI BALAJI

## TENT HOUSE&DECORATORS

*Donka Road, 2nd Line, Guntur-522 002.*
*54x54, 36x36, Round Tents, 9,7,5,4,2 Ft. Height Stages, Crockery Items, Carpets, Buffet stalls, Buffet Dishes, Buffet Trai, Grinders, Gas Stoves.*
*SRI BALAJI TRAVELS, (TATA SUMO), MINI LORRY*


నాటిన ప్రతి మొక్క - మీ ప్రగతికి మెట్టు

విశ్వం పచ్చదనం - విశ్వతేజ ఆశయం

**రైతులపాలిట వెలుగు - టేకు మొక్కల సాగు**

అధికలాభాల కోసం టేకు, మాంజియం, ఎర్రచందనం, సిల్వర్ ఓక్ మొక్కలు పెంచండి
- ఎక్కువ వ్యాధి నిరోధక శక్తి కలిగి వుండి సమానంగా పెరుగుతాయి.
- తక్కువ కాలంలో మంచి చేవ, రంగు మరియు నాణ్యత గల కలపను అందిస్తాయి.
- నిటారుగా పెరుగుతాయి, ప్రక్క కొమ్మలు తక్కువగా వుండి, ప్రధాన కాండములు దృఢముగా పెరుగుతాయి.
- ఒక ఎకరం విస్తీర్ణంలో ఈ మొక్కలు పెంచి తక్కువ కాలంలో రు. 45 లక్షలకుపైగా నికర ఆదాయాన్ని పొందవచ్చు.
- ఒక ఎకరం (500 మొక్కలు)పైన ఈ మొక్కలు పెంచదలచుకున్న వారికి ఎక్కువ మొత్తంలో కంపెనీ వారిచే ఋణ సదుపాయం కల్పించబడును.

EVERY TREE WE PLANT IS A STEP FOR DEVELOPMENT

## విశ్వతేజ టిష్యూకల్చర్

డోర్ నెం. 6-14-23, 14/1, అరండల్‌పేట, గుంటూరు-2 ఫోన్: 231850
కేరాఫ్ బాలాజీ టెంట్‌హౌస్, డొంకరోడ్డు, గుంటూరు-2 సెల్: 098481-30053.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

# ప్రగతి పథంలో నరసరావుపేట మండల రెవెన్యూ కార్యాలయం

## నర్సరావుపేట, గుంటూరుజిల్లా.

**మండలంలో చేపట్టిన కార్యక్రమాలు 1994-1999**

- ప్రభుత్వ భూములలో, భూసేకరణ ద్వారా 2310 మంది లబ్దిదారులకు ఇళ్ళస్థలాల పంపిణీ
- వ్యవసాయ నిమిత్తం 54 మంది లబ్దిదారులకు ప్రభుత్వ భూములు మిగులు భూముల ద్వారా 25.94 ఎకరాల భూమి పంపిణీ.
- నరసరావుపేట పట్టణంలో ఆక్రమణల క్రమబద్దీకరణ లబ్దిదారులైన 1174 మందికి ఇళ్ళస్థలాలు పంపిణీ.
- తెలుపు, పింకు కార్డులు మొత్తం 40,979 కార్డుదారులకు ప్రతినెల నిత్యావసర వస్తువుల పంపిణీ,
- జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా 156 మంది లబ్దిదారులకు 10,17,550 రూపాయల పంపిణీ.
- వితంతు పెన్షన్‌లు క్రింద 170 మంది లబ్దిదారులకు రు. 5,13,300 పంపిణీ.
- ప్రకృతి వైపరీత్యాల ఆర్థిక సహాయం క్రింద 490 మంది లబ్దిదారులకు 3,22,100 లు పంపిణీ.
- మండలంలో శాశ్వత కుల ధృవీకరణ పత్రములు 1000 మందికి పంపిణీ చేయటమైనది.

జిల్లాలోనే ప్రప్రథమంగా, కార్యాలయంను కంప్యూటరీకరించి సిటిజన్ ఇంటర్‌ఫేస్ కౌంటర్ ప్రారంభించటమైనది. దీనిద్వారా ఇంతవరకు 1000 శాశ్వత కులధృవీకరణ పత్రాలు జారీచేసివున్నాము. మరియు సదరు ధృవపత్రాల జారీలో కాలయాపన లేకుండా ప్రజలకు కార్యాలయము సేవలందించుచున్నది.



కె. ప్రభాకరరావు
మండల రెవెన్యూ అధికారి
నరసరావుపేట

# క్రీడా రంగంలో క్రీనీడలు - వెలుగు జాడలు

ఈ శతాబ్దంలో ఎన్నో విజ్ఞాన వింతల ఆవిష్కరణ, విప్లవకర సామాజిక మార్పులు సంభవించాయి. అదే విధంగా క్రీడారంగంలో కూడా అనూహ్యమైన మార్పులు చోటుచేసుకున్నాయి. నాగరికత నేర్చిన నాటి నుండి మానవుని దైనందిన జీవితంలో క్రీడలు భాగంగా వున్నాయి. కాని క్రీడలకు సృష్టమైన స్వరూపం, అంతర్జాతీయ గుర్తింపు 19,20 శతాబ్ధంలోనే వచ్చాయి. అప్పటివరకు నియమ నిబంధనలు లేకుండా సాగిన క్రీడలకు ఈ రెండూ శతాబ్ధాలలో పరిపూర్ణమైన ఆకృతి సంతరించుకుంది. వ్యక్తిగత, టీం విభాగాలని రెండు విభాగాలుగా విభజించబడ్డాయి. క్రీడాకారులకు శాస్త్రీయ శిక్షణ నివ్వడం ప్రారంభమయింది. క్రీడలు సజావుగా సాగేందుకు నిబంధనలు, వాటి నిర్వహించేందుకు కమిటీలు ఏర్పడ్డాయి. క్రీడలను పర్యవేక్షించి, నిస్పక్షపాతంగా విజేతలను తేల్చేందుకు న్యాయనిర్ణేతలు, వీరిలో శాస్త్రీయ శిక్షణ, నేర్పరి తనం కల్గినవారికీ గుర్తింపునివ్వడం జరిగింది. 10 ఏళ్ళ పాటు శ్రమించి క్యూబెర్టెన్ నిర్మించిన ఒలింపిక్స్ ఉద్యమం అన్ని దేశాల అమోదం పొందింది. తదుపరి




ప్రపంచకప్ క్రికెట్, ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఛాంపియన్‌షిఫ్ , ప్రపంచ అథ్లెటిక్, గ్రాండ్‌శ్లామ్ టెన్నిస్ లాంటి ఎన్నో క్రీడా టోర్నమెంట్‌లు రంగం మీదకు వచ్చాయి. కాని క్రీడల్లో సమోన్నతమైనవిగా ఒలింపిక్స్ నిలిచాయి. ఇందుకు కారణం

**గమిడి శ్రీనివాస్**

ప్రపంచంలోని ప్రతిదేశం ఈ క్రీడల్లో తమ ప్రతిభ చూపించే అవకాశం కల్గివుండడమే

### క్రీడల్లో పెరుగుతున్న ధనాపేక్ష

ప్రపంచ సౌభ్రాతృత్వానికి తోడ్పడాలని, వ్యక్తిగత వికాసాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలనేది క్రీడల ప్రధానోద్దేశ్యం. అదే విధంగా క్రీడల్లో ప్రజలందరిని భాగస్వాములను చేయడం క్రీడలకు సాముహిక తత్వాన్ని అన్వయించడం చాలా ముఖ్యం. కాని దురదృష్టం కొద్ది క్రీడల్లో ప్రొఫెషలిజం, కేరీరిజం పెరిగిపోతున్నది. ఒలింపిక్స్ ఉద్యమ నిర్మాత క్యుబర్టిన్ ఏదైతే జరగకూదదని కొరుకున్నాడో ప్రస్తుతం అదే జరుగుతున్నది. గెలుపోటములు కన్నా పాల్గొనడమే ముఖ్యమన్న ఒలింపిక్ స్లోగన్‌కు విరుద్ధంగా క్రీడాకారుల ఆలోచనలు సాగుతున్నాయి. క్రీడల్లో ధనాపేక్ష ఎక్కువగా పెరుగుతున్నది. ముఖ్యంగా పెట్టుబడిదారి దేశాలలో క్రీడలు కూడా ఒక వ్యాపార రంగంగా తయారయ్యాయి. ప్రతి రంగాన్ని వ్యాపార దృష్టితో, లాభ నష్టాల బేరీజుతో అంచనా వేసే పెట్టుబడిదారి వ్యవస్థలో క్రీడలు కూడా ధనారంజకంగానే వుంటాయి. టెన్నిస్‌లో ఎ.టి.పి. టూర్ టోర్నమెంట్‌లు, అథ్లెటిక్స్‌లో అంతర్జాతీయ అథ్లెటిక్ అమెట్యూర్ ఫెడరేషన్ జాక్‌పాట్ మీట్‌లు, ఫుట్‌బాల్‌లో లీగ్ ట్రోఫిలు అచ్చంగా ఆటగాళ్ళను కుబేరులుగా మార్చడానికి తొడ్పడుతున్నాయి. టెన్నిస్‌లో క్రీడాకారులు ఆ ఏడాదిలో సాధించిన ప్రైజ్‌మనిని బట్టి ర్యాంకులు కేటాయిస్తారు. ఈ ఏడాదిలో మూడు ఛాంపియన్ షిప్‌లను గెలిచిన ఇటలీ ఫుట్‌బాల్ క్లబ్ మాంఛెస్టర్ యునైటెడ్ ఆదాయం 200 కోట్ల డాలర్ల పైనే. దీన్ని బట్టి క్రీడల్లో డబ్బు నిర్వహిస్తున్న పాత్రను గుర్తించవచ్చు. డబ్బుపై ఆశతో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తికి కూడా తిలోదకాలు ఇస్తున్నారు. క్రీడల్లో పెరగుతున్న ధన సంస్కృతి ఎక్కువ మంది ప్రజలను క్రీడలకు దూరం చేస్తున్నది. క్రీడలు సామాజిక వికాసానికి తోడ్పాడాలంటే అవి సామూహిక తత్వాన్ని కల్గివుండాలి. అయితే క్రీడల్లో పెరుగుతున్న ధనాపేక్ష ఒలింపిక్స్ లక్ష్యాలకే ముప్పుగా తయారయ్యింది. వివిధ దేశాలకు చెందిన ఎంతోమంది నైపుణ్యం కల్గిన క్రీడాకారులు డబ్బు యావతో అమెరికా వంటి దేశాలకు వలస పోతున్నారు. మొనాకొకు చెందిన మారథాన్ వరల్డ్ రికార్డు హోల్డర్ కన్నొచ్చి అమెరికా పౌరసత్వానికి వెంపర్లడటం ఇటీవలి ఉదాహరణ.

### సోషలిస్టు దేశాల్లో ఉజ్జ్వలంగా వర్థిల్లుతున్న క్రీడలు

ఒలింపిక్స్ లక్ష్యాలకు, క్రీడా స్ఫూర్తికి నిలువుటద్దంగా సోషలిస్టు దేశాల్లో క్రీడలు ప్రజారంజకంగా వున్నాయి. సామ్రాజ్యవాదుల కంబంద హస్తాల నుండి విముక్తి పొంది సోషలిస్టు పంథాను ఎంచుకున్న రష్యా, చైనా, క్యూబా, హంగేరి, బల్గేరియా, ప్రజాతంత్ర జర్మనీ ఇంకా మొదలుగు దేశాల్లో క్రీడలు విశేషమైన అభివృద్ధి సాధించాయి.

→

క్రీడల్లో డ్రగ్స్ వాడకానికి అద్యుడు బెన్ జాన్సన్




అమెరికా పౌరసత్వం కోసం వెంపర్లాడుతున్న మారథాన్ వరల్డ్ రికార్డు హోల్డర్ కన్నోచ్చి

నూతన సంవత్సర శుభాకాంక్షలతో....

# చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ

ఫోన్ : 22874, నర్సరావుపేట, గుంటూరుజిల్లా

**పూటుకూరి వెంకట సత్యనారాయణ,**

ప్రెసిడెంట్

ఫోన్ : మిల్ 22443, 24643 (ఆర్)

## వైస్ ప్రెసిడెంట్స్

**మాజేటి సాంబశివరావు,**

ఫోన్ : 22452

**కె.వి.ఆర్. సుబ్రమణ్యం**

ఫోన్ : 24567



**కొత్తూరి రామసుబ్బారావు**

ట్రెజరర్

ఫోన్ : షాప్ : 23054, 22043 (ఆర్)

**అత్తులూరి వెంకటేశ్వర్లు**

జనరల్ సెక్రటరీ

ఫోన్ : షాప్ : 22914, 22514 (ఆర్)

## సెక్రటరీస్

**షేక్ హుస్సేన్**

ఫోన్ : 22417 (ఆర్)

**చింతా పురుషోత్తమరావు**

(పుల్లారావు)

**సన్నిధి వెంకట సుబ్బారావు**

ఫోన్ : షాప్ : 23790

**చితిరాల గురు పెద్దన్న**

వైస్ ప్రెసిడెంట్

ఫోన్ : ఆఫీస్ 23782, 25502 (ఇల్లు)

సమాజంలోని ప్రజానీకం మొత్తాన్ని, ప్రతి పౌరున్ని క్రీడల్లో భాగాస్వామ్యున్ని చేసేందుకు ఈ దేశాల్లో విస్తృతమైన క్రీడా ఉద్యమాలు జరిగాయి. క్రీడలకు సామాజిక తత్వాన్ని అన్వయించి ప్రతి పౌరుడిలో నిగూఢమైవున్న నైపుణ్యాన్ని వెలికి తీయడం జరిగింది. ప్రతి రంగంలో ప్రజలందరికి ప్రాతినిధ్యం కల్పించినట్లుగానే క్రీడల్లో కూడా పూర్తి ప్రజానీకాన్ని భాగాస్వాముల్ని చేశారు. ఫలితంగా ఆరోగ్యకర వాతావరణంలో క్రీడలు అభివృద్ధి చెందాయి. కొద్దికాలంలోనే అంతర్జాతీయ రంగంపై సోసలిస్టు దేశాల క్రీడాకారులు ఆద్భుత విజయాలు సాధించారు. సోవియట్ యూనియన్ పతనంకాక పూర్వం ఒలింపిక్స్‌లో ఎప్పుడూ వీరిదే పై చేయి. క్యూబా చిన్న దేశమైనా పాన్ అమెరికా క్రీడల్లో, ఒలింపిక్స్‌లోను అమెరికాకు ధీటైన ప్రత్యర్థిగా వుంది. చైనా క్రీడాకారులు అసమాన విజయాలు సాధిస్తున్నారు. ఆసియా క్రీడల్లో చైనా నెంబర్‌వన్. అదే విధంగా ఒలింపిక్స్‌లోను చైనా ప్రత్యేక స్థానాన్ని కల్గివుంది. ప్రతి ఒలింపిక్స్‌కు చైనా తన పతకాల సంఖ్యను పెంచుకుంటున్నది. ఇంకా కొత్తకొత్త క్రీడల్లో ప్రవేశిస్తు నైపుణ్యాన్ని సాధిస్తున్నారు. ధన క్రీడగా కాక ప్రజాక్రీడగా రూపుదిద్దుకున్న సోషలిస్టు దేశాలలో ఒలింపిక్స్ లక్ష్యాలు నూరుకు నూరుశాతం నేరవేర్చబడ్డాయి.

జ్యోతిర్మయి సిక్దర్
ప్రతిభ వున్నా చేయూత కొరవ

ప్రతి అభివృద్ధి వెనుక అపశృతులు వున్నట్లుగానే ఈ శతాబ్దకాలంలో క్రీడా రంగంలో అభివృద్ధి కరమైన మార్పులు తోపాటు కొన్ని అనారోగ్య ధోరణులు కూడా చోటు చేసుకున్నాయి. ధనాపేక్ష ఎక్కువ పెరిగిపోవడంతో అథ్లెటిక్స్, వివిధ రంగాల క్రీడాకారులు డ్రగ్స్ వాడకం మొదలుపెట్టారు. డొపింగ్ టెస్టుల్లో దొరికిన ఎంతోమంది క్రీడాకారులు సస్పెండ్ అయ్యారు. ఈ ప్రహసనం ఇంకా సాగుతూనే వున్నది. క్రీడల్లో డ్రగ్స్ వాడకం నిరోధానికై అంతర్జాతీయ సదస్సు కూడా జరిగింది. ఇవేకాక క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్, బెట్టింగ్ ఆరోపణలు క్రీడా ప్రతిష్టను దెబ్బతీశాయి.

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీలోని 10 మంది సభ్యులు అవీనితి కారణంగా సస్పెండ్ అయ్యారు. ప్రపంచ బాక్సింగ్ ఫెడరేషన్‌లోని ఉన్నతాధికారులపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఇటీవల సిడ్నీ ఒలిపింక్స్ టిక్కెట్ల అమ్మకాలలో కూడా కుంభకోణం జరిగింది. ఇవన్నీ క్రీడల ప్రతిష్టను దిగజార్చే అంశాలు. పెట్టుబడిదారి వ్యవస్థ లక్షణాలైన ప్రొఫెషలనిజం, ధనాపేక్ష పెరిగిన కారణంగా పై రోగాలన్నీ క్రీడలకు అంటుకున్నాయి. ఇవేకాక మితిమీరిన జాతీయ భావం కూడా క్రీడల్లో ఒక్కొసారి అనర్థాలు తెచ్చిపెట్టింది.



హైజంప్‌లో ఒలింపిక్ స్వర్ణం, రెండు ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ టైటిళ్ళు, 4 ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ టైటిళ్ళు, పాన్ అమెరికన్ క్రీడల్లో వరుసగా 3 స్వర్ణాలుతో పాటు ప్రపంచ రికార్డును కలిగి వున్న క్యూబా అథ్లెట్ సోటో మేయర్

**భారత్‌కు స్పష్టమైన క్రీడావిధానం అవసరం**

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటన్ జెండా క్రింద ఒలింపిక్స్‌లో పాల్గొని హకీలో స్వర్ణాలు సాధించినప్పటికీ స్వాతంత్ర్యం తరువాతనే భారత్‌లో క్రీడలకు ఒక గుర్తింపు వచ్చింది. భారత్ ఒలింపిక్ అసోసియేషన్ ఏర్పాటుతోపాటు అన్ని రాష్ట్రాలలోను స్పోర్ట్స్ అథారిటీలు, ఒలింపిక్ అసోసియేషన్లు ఏర్పడ్డాయి. క్రీడలకు సామూహికత్త్వం అన్వయించి ప్రజానీకం మొత్తాన్ని క్రీడల్లో భాగస్వాములను చేయాలనేది ప్రారంభంలో భారత్ ప్రభుత్వం ఎంచుకున్న విధానం. ఈ విధానఫలితంగా గ్రామీణ ప్రాంత పాఠశాలల నుండే విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి వుండేది. కాని క్రీడలను ప్రధాన రంగంగా గుర్తించకపోవడం, దానిపై మరింత శ్రద్ధ, మరిన్ని నిధులు కేటాయించకపోవడం కారణంగా అంతర్జాతీయ స్థాయిలో భారత్ ఏమాత్రం ప్రతిభ చూపలేకపోయింది. రానురాను క్రీడలపై వెచ్చించే నిధులు పూర్తిగా తగ్గిపోతున్నాయి. తత్ఫలితంగా సామాన్య ప్రజానీకం క్రీడలకు దూర మవుతున్నారు. మరోవైపున ఆదాయం ఎక్కువగా వున్న క్రీడల శిక్షణను ప్రయివేటు సంస్థలు చేపడుతున్నాయి. దీంతో డబ్బున్న వారు మాత్రవే క్రీడల్లో ప్రవేశించగల్గుతున్నారు. కొద్దాగొప్పో ఆర్థిక స్తోమత కల్గివుండి కష్టపడి జాతీయస్థాయి వరకు ఎదిగిన క్రీడాకారులకు ప్రభుత్వం చేయూత

→

# మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ

18వ వార్డు, రేపల్లె - 522 265, ఫోన్: 72145 (ఆ), 72582 (ఇ)

ఖాదర్ షరీఫ్. ఎం.ఎ., సెక్రటరీ అండ్ కరస్పాండెంట్

- ☆ స్త్రీ విద్యకు ప్రోత్సాహం
- ☆ ఎ.సి., ఎస్.టి., బి.సి., ముస్లిం మైనారిటీ విద్యార్థినులకు విద్యావకాశాలు
- ☆ ఉపాధి కల్పించే వృత్తివిద్యా కోర్సులు

అభినందనలతో

**ఖాదర్ షరీఫ్**

సెక్రటరీ అండ్ కరస్పాండెంట్

**అనుబంధ సంస్థలు :**



S.N.B.T.M. COLLEGE BUILDING

## S.N.B.T.M. COLLEGE OF EDUCATION FOR WOMEN

*MUSLIM MINORITY B.Ed. COLLEGE*

**REPALLE-522 265**

Ph: 72145 (O) 72582 (R)

MEDIUM OF INSTRUCTION :

URDU, ENGLISH, TELUGU

HOSTEL FACILITY AVAILABLE

**KHADAR SHAREEF** M.A.,
SECRETARY & CORRESPONDENT

## S.N.B.T. DEGREE COLLEGE FOR WOMEN, REPALLE

72436 (O) 72582 (R)

B.SC. : M.P.C., C.B.Z. (ENGLISH & TELUGU MEDIA)
B.C.A. : ENGLISH MEDIUM
B.COM.,
B.A. : H.E.P., E.P.P.

**HUSNE JAHAN**
PRINCIPAL

Smt. HUSNE JAHAN

## J.L.B. JUNIOR COLLEGE FOR GIRLS, REPALLE

M.P.C., Bi.P.C. - ENGLISH & TELUGU MEDIA
H.E.C., C.E.C., H.E.S., M.E.C., NURSING (Vocational) - TELUGU MEDIUM

☎ 72145 (O) / 72582 (R)

**KHADAR SHAREEF** M.A.,
PRINCIPAL

అందించకపోవడంతో వారు నిరుత్సాహానికి గురౌతున్నారు. బ్యాంకాక్ ఆసియాక్రీడల్లో రెండుస్వర్ణాలు సాధించిన లాంగ్ డిస్టెన్స్ రన్నర్ జ్యోతిర్మయిలు సిస్టర్‌కు విదేశి శిక్షణ ఇప్పించడంలో ప్రభుత్వం మొండి చేయి చూపింది. అదే విధంగా స్విమ్మింగ్ పూల్ బంగారు చేప నిషామిల్లెట్, వెయిటిలిఫ్టింగ్‌లో ప్రపంచఛాంపియన్ కరణం మల్లేశ్వరిలకు తగిన సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వ విఫలమవ్వడంతో వీరు బహిరంగంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో క్రీడలకు అధిక ప్రాధాన్యత వుండేది. ఆస్థాయి నుంచి పేద విద్యార్థులుకూడా జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగారు. కాని ప్రస్తుతం విద్యారంగం ప్రైవేటీకరణ కారణంగా అన్నిచోట్ల ప్రయివేటు పాఠశాలలు, కళాశాలు వెలిసాయి. వీటిల్లో అసలు క్రీడల ప్రసక్తేలేదు. ఆర్థికస్థోమత కల్గిన విద్యార్థులు ప్రైవేటు క్రీడా సంస్థలలో తర్ఫీదు పొందుతున్నారు. నైపుణ్యం వుండి ఆర్థిక స్తోమత లేని క్రీడాకారులు స్థానిక పోటీలకే పరిమితమౌతున్నారు. ఇంకా మనదేశంలో అన్ని రంగాలకు సోకిన అవినీతి , ఆశ్రితపక్షపాతం క్రీడారంగంలో కూడా దర్శనమిస్తుంది. ఒకప్పుడు మహోజ్వలంగా వెలిగి హాకీ క్రీడ ప్రస్తుత అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ కారణంగా పూర్వ ప్రాభవాన్ని కోల్పోయింది. అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు నగదు బహుమతుని పెంచుతున్నట్లు ఇటీవల క్రీడా ప్రభుత్వం ప్రకటించింది. క్రీడాకారులకు ఇచ్చేనగదు బహుమతిని పెంచడం ద్వారా క్రీడలు అభివృద్ధి చెందవు. క్రీడలకు ఒకస్పష్టమైన విధానాన్ని రూపొందిచాలి. అట్టడుగు స్థాయి నుంచి యువకులలో నైపుణ్యాన్ని వెలుగుతీసే విధంగా, ప్రజలందరికి క్రీడల్లో భాగస్వామ్యం కల్పించేవిధంగా ప్రభుత్వాలు విధానాన్ని రూపొందించాలి. అప్పడే నూతన శతాబ్దిలో అంతర్జాతీయ రంగంపై భారత్‌కు సముచిత స్థానం లభిస్తుంది. *

## ఒకపుట

దేశం ఒకపుట
కాలం ఒక పుట
అనంత సృష్టి తాళపత్రానిది
ఊహ ఒక పుట
వాస్తవము ఒక పుట
చూడగలమా నవ నేత్రానిది

ఒకే పుటగల పత్రంలేదు
ఒకే తరంగాల నదిలేదు
ఒకటే ఒకటి ఏదీలేదు
సకలం ఆమ్రేడితం

-జె.బాపురెడ్డి

## ఆధునిక జూల్స్ వెర్న్

కొన్నిసార్లు వాస్తవం కల్పనకన్నా విచిత్రంగా వుంటుంది. జుల్స్‌వెర్న్ '80రోజులలో భూ ప్రదక్షణం' అనే పుస్తకం రాశారు. ఫిలాస్‌ఫాగ్ అనే పాత్ర 80 రోజుల్లో ప్రపంచాన్ని చుట్టిరావడం ఇతి వృత్తం. 62ఏళ్ళ చెపిటెంటి ఆరచనను నిజం చేసి చూపిస్తున్నాడు. లక్షకిలోమీటర్ల పొడవున 100 దేశాలు పర్యటించుతున్నాడు. 'ఓవర్‌లాండ్' అన్న పేరిట అయిదు దశల్లో వివిధ ట్రక్కులలో కేవలం భూమార్గానే ఆయన ప్రయాణం. తన యాత్రను టెంటి ప్రపంచ బాల బాలికలకు అంకితం చేశాడు. యునిసెఫ్ సందేశం ప్రచారం చేస్తున్నారు.

1995నవంబర్ 15న న్వన్థలమైన రోమ్‌లో టెంటి ప్రయాణం ప్రారంభమైంది. పట్టువిడుపులు గల మంచి డ్రైవర్ల జట్టుతో నాలుగు ఇవెకో ట్రక్కులలో బయలుదేరిన ఆయన సైబీరియా అలాస్కా, కెనడాల మీదుగా న్యూయార్క్ చేరుకున్నారు. రోడ్డుమార్గాన మొత్తం 139 రోజులపాటు 32వేల కిలోమీటర్లు ప్రయాణించాడు. మధ్యలో నదులు వగైరాలు ఖండాంతరయానానికి ఆటంకమవుతాయి గనక చలికాలాన్ని ఎంచుకున్నాడు. గడ్డకట్టిన నదుల మీదుగా ట్రక్కులు నడిపారు! మైనస్ 53డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఎముకలు కొరికేస్తున్నా లెక్కచేయకుండా ఆ బృందం యాత్ర సాగించింది. అనుకోకుండా వచ్చిన ఉష్ణ ప్రభంజనం మంచును కరిగించి వేయడంతో చిక్కులు ఎదురయ్యాయి. అప్పుడు రష్యన్ సైనిక విమానం వారికి సహాయపడింది. మంచు విరిగిపోయిన ఆ 300 కిలోమీటర్ల దూరం మినహాయిస్తే మిగిలిన ప్రయాణమంతా భూమార్గాన సాగింది.

140రోజులు పర్యటన పూర్తిచేశాక దక్షిణ ప్రాంతానికి రావాలని టెంటి భావించాడు. కాని అందుకు ఒక ఏడాది నిరీక్షణ అవసరమైంది. ఆ తర్వాత రెండవసారి న్యూయార్క్‌నుంచి బయలుదేరి దక్షిణాన గల 17దేశాలు సందర్శించాడు-20 డిగ్రీల సెల్సియస్ నుంచి 40 డిగ్రీల సెల్సియస్ వరకు వివిధ ఉష్ణోగ్రతల మధ్య 40 వేల కిలోమీటర్లు ప్రయాణించాడు. గ్యాటిమాలా, ఎల్ సాల్వడార్, హాండురాస్, నికరాగ్వా, కోస్టారికాలు దాటుకొని పనామా జలసంధి చేరాడు. చీకట్లో వాహనాలు పార్క్ చేసి, 50కిలోమీటర్ల దూరంలోని హోటల్‌కు వెళ్తుండగా వారిపై దొంగలుపడి మూడువేల డాలర్లు, వాచీలతో సహా అన్నీ కొల్లగొట్టారు. ఆఖరుకు ప్యాంట్లు కూడా వదల్లేదని టెంటి చెప్పాడు. అక్కడకూడా భూమార్గం లేనందువల్ల బృందాన్ని పడవలలో కొలంబియా చేర్చారు.

మార్చి 31న దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ నుంచి ఓవర్ లాండ్ -3వ దశ మొదలైంది. మహారణ్యాలు, జలపాతాలు వగైరాలు దాటాక మళ్ళీ సముద్రమార్గాన అరేబియాలో దించారు. యెమెన్‌లో ఒక టెర్రరిస్టు తమపై జరిపిన తుపాకీ దాడిని తప్పించుకున్నారు.

130రోజులలో 37దేశాలలో 30వేల కిలోమీటర్లు ప్రయాణించిన టెంటి బృందం ఒక శాటిలైట్ టెలిఫోన్ సహాయంతో కెమెరామెన్ ద్వారా తమ మొత్తం యాత్రను ఇటాలియన్ టీ.వి.ఛానల్‌కు అందించగలిగింది.

ఓవర్‌లాండ్ - 4 పోర్చుగల్ నుంచి పెకింగ్ వరకు చైనా, వియత్నాం, లావోస్, కాంబోడియా, థాయ్‌లాండ్. . . అలా సాగింది. బర్మా సైనిక పాలకులు సరిహద్దులు మూసివేయడం వల్ల టెంటి బృందం సింగపూర్ వెళ్ళి చెన్నయ్ ద్వారా ఇండియా చేరింది. అమృతసర్ వెళ్ళి, పాక్‌కు ప్రయాణించింది. 2000 సంవత్సరం సందర్భంగా డిసెంబర్ చివరకు మళ్ళీ రోమ్ చేరుకోవడం ఆయన లక్ష్యం. పేద కుటుంబంలో పుట్టిన టెంటి ప్రయాణాలు మీద ఆసక్తివల్ల తాపీపని విరమించాడు. ఇతరుల ఖర్చుతో ప్రయాణం చేయడం పనిగా పెట్టుకున్నాడు. ఈ ప్రపంచయాత్ర 'యునిసెఫ్' సందేశ వ్యాప్తికి ఉద్దేశించాడు. పర్వతారోహకుడు కూడా. హిమాలయ అధిరోహణలో ఇండియాకు 42 సార్లు వచ్చాడు. టెంటికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. భార్య మార్గరెట్ కూడా సాహసయాత్రల పట్ల ఆసక్తి వున్న వ్యక్తి.



నూతన సంవత్సర శుభాకాంక్షలతో

# ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ

## నరసరావుపేట డివిజన్, గుంటూరు జిల్లా.

| వరుస నెం | స్కీమ్/ సంవత్సరం | మంజూరైన గృహాల సంఖ్య | యూనిట్ కాస్ట్ | ప్రాజెక్ట్ కాస్ట్ లక్షలలో |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| **I.** | **గ్రామీణ శాశ్వత గృహపథకం (R.P.H.S.)** | | | |
| 1. | 1983-84 టు 1985-86 | 10,411 | 6,000-00 | 624.66 |
| 2. | 1986-87 టు 1993-94 | 19,161 | 8,000-00 | 1532.88 |
| 3. | 1994-95 | 940 | 10,000-00 | 94.00 |
| 4. | 1995-96 టు 1997-98 | 11,676 | 12,000-00 | 1401.12 |
| 5. | 1998-99 టు 1999-2000 | 7,568 | 17,500-00 | 1324.40 |
| **II.** | **ఇందిరా అవాస్ యోజన (I.A.Y.)** | | | |
| 6. | 1990-91 టు 1993-94 | 2,357 | 12,700-00 | 299.339 |
| 7. | 1994-95 | 31 | 14000-00 | 4.34 |
| 8. | 1995-96 టు 1997-98 | 5,202 | 16,500-00 | 858.33 |
| 9. | 1998-99 టు 1999-2000 | 4,770 | 20,000-00 | 954.00 |
| **III.** | **మత్స్యకార్మికుల గృహనిర్మాణ పథకం (FISHERIES)** | | | |
| 10. | 1998-99 | 690 | 20,000-00 | 138.00 |
| **IV** | **చేనేత కార్మికులు (WEAVERS)** | | | |
| 11. | 1998-99 | 1,215 | 20,000-00 | 243.00 |
| **V.** | **గ్రామీణ ఉపాధి కల్పన పథకం క్రింద గృహం (R.L.E.G.P.)** | | | |
| 12. | 1985-86 | 80 | 9,000-00 | 7.20 |
| 13. | 1986-87 టు 1988-89 | 343 | 10,000-00 | 34.30 |





**వి. శరత్‌బాబు**

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

నరసరావుపేట డివిజన్

గుంటూరు జిల్లా

# ఇంటర్నెట్‌తో ప్రింటింగ్ అంతర్ధానమవుతుందా?



ఇంటర్నెట్ ఆవిష్కరణతో "ప్రింటింగ్"కు కాలం చెల్లిపోయిందని అంటున్నారు. "ఇంటర్నెట్, "ప్రింటింగ్" రెండూ మేధో ఉత్పత్తిని నిక్షిప్తం చేసే పరికరాలే. ఒక ఆధునిక పరికరం ఉనికిలోకి రాగానే అంతకు ముందున్న పరికరం ఉనికి ప్రశ్నార్థకం కావచ్చు. కాని పాత టెక్నాలజీ పోవాలంటే కొత్త టెక్నాలజీని మానవాళి మొత్తంగానే స్వీకరించాలి. అలా స్వీకరించగలిగే స్థితిలో మానవ సమాజం లేదు. ప్రపంచంలో 600 కోట్ల జనాభా వుంది. వీరు సుమారు 200 దేశాలలో నివసిస్తున్నారు. వీరి అభివృద్ధిలో వ్యత్యాసాలు కొన్నిసందర్భాలల్లో ఆకాశానికి, భూమికి వుండేంత వ్యత్యాసం ఉంది. అమెరికాతో పోల్చితే టెక్నాలజీ రీత్యా మనం శతాబ్దం వెనుకబడి వున్నామని అంటున్నారు. అందువల్ల ఒక క్రొత్త పరికరం ఆవిష్కరణతో పాత పరికరం మొక్క కాలం చెల్లిపోదు.

మానవ మేధస్సు యొక్క ఉత్పత్తి, ఆలోచనలు, దానిని ఇతరులకు వ్యక్తం చేయటానికే ఉపకరణాలు కావాలి. మొదట మాట, తర్వాత భాష ఉపకారణంఅయింది. కొన్ని వేల సంవత్సరాల పాటు భాషకు లిపిలేకుండా వుంది. తర్వాత లిపి ఏర్పడింది. దానిని తాళపత్రాలపై గంటం ద్వారా రాయడం జరిగింది. అయినప్పటికి మన వేదవాఙ్ఞయం పాట రూపంలో కంటస్థం చేయబడి వేల సంవత్సరాలుగా తర్వాత తరాలకు అందించడం జరిగింది. తర్వాత తాళపత్రాలపై గ్రంథస్థం చేశారు. 15వ శతాబ్దంలో జాన్ గూటెన్‌బర్గ్ ప్రింటింగ్ మిషన్ కనుక్కున్నారు. నేటి వరకు మానవ విజ్ఞానం కోట్లాది గ్రంథాలల్లో వేలాది భాషలల్లో నిక్షిప్తం గావించబడింది.

ఆధునికంగా ఇంటర్నెట్ వచ్చింది. పర్సనల్ కంప్యూటర్‌లు వచ్చాయి. టెలిఫోన్ వచ్చింది. దానితో డిజిటల్ పబ్లిషింగ్ వచ్చింది. ఇంటర్నెట్ సహాయంతో ప్రపంచంలో ఎక్కడ ఏభాషలో ప్రచురింపబడినప్పటికి దానిని పర్సనల్ కంప్యూటర్ సహాయంతో చదువుకోవచ్చు. అందువల్ల ఇక ప్రింటింగ్ మీడియాకు నూకలు చెల్లిపోయాయని కొంత మంది వాదిస్తున్నారు. వారి వాదన ప్రకారం ప్రింటింగ్ మీడియా వల్ల రచయిత, పబ్లిషర్‌ను పట్టుకోవాలి. ఆయన రాసిన దానిని ప్రచురించాలి. ప్రచురించిన పుస్తకాలను బాషాను బట్టి ఆ ప్రాంతాలల్లో డిస్ట్రిబ్యూటర్లకు అందించాలి. ప్రతులను వారికి చేర్చాలి. వారు రిటైలింగ్ బుక్‌షాపుల సహాయంతో అమ్మాలి. ఆ పుస్తకం గూర్చి తెలిసి చదవాలని భావించిన వారు దానిని కొనుక్కొనైనా చదవాలి. లేదా గ్రంథాలయంలో లభిస్తే అక్కడైనా చదవాలి. ఇది చాలాఖర్చుతో కూడుకున్నది. ఒక వ్యక్తి 3000 గ్రంథాలను సమకూర్చుకోవాలన్నా వేలాది రూపాయలతో పని. అంతకన్నా పర్సనల్ కంప్యూటర్, టెలిఫోన్ సమకూర్చుకోవచ్చు అని వాదిస్తున్నారు.

1. ఈ క్రొత్త టెక్నాలజీ వల్ల డిస్ట్రిబ్యూషన్ అనే సమస్యలేదు. ఇది అందరికి అందుబాటులో వుంటుంది. ప్రపంచంలో ఏచోటనైనా లభిస్తుంది. చదువరుల ఆర్థిక స్థితిగతులతో సంబంధంలేకుండా లభ్యం అవుతుంది. సాంప్రదాయకంగా జరుగుతున్నది ఏమిటంటే ముందు ముద్రించాలి. తర్వాత డిస్ట్రిబ్యూట్ చేయాలి. కాని ఈ కొత్త టెక్నాలజీ వల్ల ముందు డిస్ట్రిబ్యూట్ చెయ్యబడ్తుంది. తర్వాత ఇంటర్నెట్‌లో డిజిటల్ పబ్లిషింగ్ ద్వారా ప్రింట్ చేయబడ్తుంది.

డిజిటల్ పబ్లిషింగ్‌లో వేగం వుంది. నిమిషాలల్లో డిస్ట్రిబ్యూట్ చెయ్యవచ్చని వాదిస్తూన్నారు.

ఈ వాదనను వ్యతిరేకించే వారు వున్నారు. పుస్తకాలు కొని, అందమైన లిపిని చూస్తూ ఆనందానుభూతిని అనుభవిస్తూ ఎంచక్కా కుర్చీలో కూర్చుని, లేదా పడుకునె ముందు చదువుకోవచ్చు. పర్సనల్ కంప్యూటర్ ముందు నిటారుగా కూర్చొని కళ్ళుచించుకొని చదవటంలో ఆనందంలేదని అంటున్నారు. పర్సనల్ కంప్యూటర్, ఇంటర్నెట్ సమాచారం కావాలన్న వారికి కామధేనువులాంటిది. అందుకు సందేహంలేదు. కాని పుస్తకం చదవడంలో గల ఆనందం కంప్యూటర్ ముందు కూర్చుంటే రాదని అంటున్నారు. వివాహబంధం కుటుంబం, మతం, నైతికత అంతర్ధానమవుతుందని వాదించారు. కాని అదికాలేదు. అందువల్ల పుస్తకం, ప్రింటింగ్ చాలాకాలం వుంటుందని వీరంటున్నారు.

విజ్ఞానాన్ని ఆర్జించడంలో మానవ ప్రవృత్తిని పరిగణించడంలేదు. ప్రొద్దున్నే కాఫీ తాగుతూ తనకిష్టమైన ఆసనంలో ఆశీనమై న్యూస్ పేపర్ వీక్షించడంలో ఆనందం గూర్చి ఆలోచించడంలేదు. అసలు న్యూస్ పేపర్లు, మ్యాగజైన్లు ఏమీ లేకుండా అయ్యాక మానవుడు తన షెల్ఫ్‌లలో ఏమి పెట్టుకోవాలి. ప్రతి పుస్తకం మనసు అనుభూతులలోకంలోకి తీసుకెళ్తుంది. ఆ ఆనందం ఇంటర్నెట్ ద్వారా పుస్తకం చదవటంలో కలుగుతుందా? అని ప్రశ్నిస్తున్నారు. కేవలం అమెరికాలో సహితం 25 శాతం జనాభా మాత్రమే ఇంటర్నెట్‌తో కనెక్టు చేయబడివుంది.

ఈ రెండు వాదనలల్లో ఆధునిక విజ్ఞానాన్ని పాత దాని స్థానం కొత్తది రాక తప్పదు. అది ప్రకృతి ధర్మం. అయితే పాత దాని స్థానం క్రొత్తది తీసుకోవడానికి చాలా కాలం పట్టవచ్చు. ....పాతది చాలా కాలం కూడా మనుగడలో వుండవచ్చు. ఈ రెండు రకాల వాదనలల్లో భౌతిక వాస్తవికతసమాజ ఉనికి మొక్క దృక్కోణం లోపించిందని భావించాలి. మానవ కళ్యాణానికి ఎప్పుడూ కొత్త టెక్నాలజీని ఆహ్వానించవలసిందె. ఆ టెక్నాలజీ కాకుండా పోరాడాల్సిందె. దోపిడికి సాదనం దానిని మానవులందరూ ఉపయోగించే వీలు కల్గెలా చేయాల్సిందె *

# మండేలా విడుదల



దక్షిణాఫ్రికా నల్లజాతి ప్రజల మహానాయకుడు నెల్సన్ మండేలా 27 ఏళ్ళ కారాగార జీవితం తర్వాత 1990 ఫిబ్రవరి 11న విడుదలయ్యారు. వర్ణవివక్షకు వ్యతిరేకంగా పెల్లుబికిన నిరసన ఫలితంగా శ్వేతజాతి దురహంకార పాలకులు ఆయనను విడుదల చేయక తప్పలేదు. మండేలాకు యావత్ ప్రపంచం ఘనస్వాగతం పలికింది. దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్‌లో ఆయన విడుదల సందర్భంగా లక్షలాది మందితో గొప్ప ర్యాలీ జరిగింది. మండేలా విడుదల నల్లజాతి ప్రజల విముక్తి పోరాటానికి కొత్త ఊపిరిలూదింది. తర్వాత కొద్ది కాలానికే శ్వేతజాతి పాలన అంతమై మండేలా నాయకత్వాన ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్ (ఎ.ఎన్.సి) ప్రభుత్వం ఏర్పడింది. మండేలా ఇండియాతో సహా అనేక దేశాలు సందర్శించి, ప్రజల నీరాజనాలందుకున్నారు. ప్రస్తుతం ఆయన పదవీ విరమణ చేశారు.

నూతన ద్విసహస్రాబ్ది శుభాకాంక్షలతో

అమెరికాలోని ప్రవాసాంధ్రుల రూపకల్పన

# Computer Institute

**DOEACC "O" Level Course**

Full Accreditation til 2005, Full O/154
Sensational Results in Last 4 Years
More than 400 Appeared, 50 passed
Atleast 300 passed 1/2/3 modules

**Inter or Studying Degree**

**Syllabus:** 4 Modules with Windows 98, Office 97 Visual Basic or C, FoxPro, Internet, IT, etc.

**Next "A" Level, more than BCA**

# DTP Centre with Offset Printing

తెలుగు, సంస్కృతములలో పుస్తక ముద్రణ క్యాలెండర్, పాఠశాల పుస్తకములు, అన్నిరకముల ముద్రణ మా ప్రత్యేకత గత 7 సం॥లనుంచి

# ఎమ్‌సెట్ సాఫ్ట్‌వేర్

కంప్యూటర్‌పై ఎమ్‌సెట్ నమూనా పరీక్షలు

**For Residential Colleges** Enter Questions or Modify, Add New Topics/Delete, Select Levels for questions Print Questions even by topic Print Results for each Student and compare batches too.

# Student Software

కంప్యూటర్‌పై పరీక్షలు,
సెకండ్లలో ఫలితములు
ఏ సబ్జెక్ట్‌లోనైనా పరీక్ష తీసుకొనవచ్చును.
అనేకవేల ప్రశ్నలనుంచి
పరీక్షల ద్వారా అంశములోనందు అభివృద్ధి

We have software to computerize Admissions/ Student Performace in School/Colleges

This was designed by Prabhala

3.5 Acre Site, Opp. Nagarjuna University

PRABHALA Hi-Tech Enterprises Pvt. Ltd
STEP INTO THE FUTURE WITH CONFIDENCE
GUNTUR

# ప్రభాల

Computer Institute:4th Line (near Jewellary Shops), Brodipet, Guntur-2
Regd.: D8-139/1, 3.5 Acre Site on NH5, Nagarjuna Nagar, Guntur
Ph:232095, 293100, 323960, 293700 e-mail: prabhala_india@vsnl.com


130

# రాబోయే శతాబ్దిని శాసించనున్న సమాచార విజ్ఞానం

జి.రఘుపాల్

పదార్థ పరిణామ క్రమంలో జీవకణం ఆవిర్భవించింది. జీవపరిణామ క్రమంలో ఆవిర్భవించిన మానవుడు పదార్థ పరిణామక్రమంలో అత్యున్నత రూపమైన 'మేధస్సు'ను సంతరించుకున్నారు. మానవుని 'మేధస్సు', దాని ఉత్పత్తి ప్రసార రూపమైన 'మాట', మానవుణ్ణి అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్ళింది. అతని 'మేధస్సు' అంతకంతకు ప్రకృతి రహస్యాలను ఛేదిస్తూ దానిని తనకనుకూలంగా మలచుకుంటూ ఉన్నత నాగరికతను నిర్మించడం జరిగింది. 10వేల సంవత్సరాల క్రితం నాగరికతా పరిణామక్రమం 'మాట'కు ప్రతినిధులుగా 'భాష', 'లిపి' ఏర్పడడంతో వేగం పుంజుకుంది.

మానవుడు సంఘజీవి. తన ఉనికికోసం ప్రకృతితో ఉమ్మడిగా పోరాటం సాగిస్తున్నాడు. ఈ పోరాటంలో ప్రతివ్యక్తి ఆచరణలో ఆలోచనలు కలగడం సహజం. ఈ ఆలోచనలు తోటి మానవునికి తెలియచేసే సాధనం భాష. ఒకరి ఆలోచనలు ఒకరు తెలుసుకోవడం ద్వారా అపారమైన విజ్ఞానం ఉమ్మడి సొత్తుగా మారుతుంది. ఈ విజ్ఞానం మరింత వేగంగా నాగరికతాభివృద్ధికి తోడ్పడుతుంది. అది మరింత విజ్ఞానం సృష్టించుతుంది. ఈ పరిణామం నిరంతరం జరుగుతూ ఉంటుంది. తనకు కలిగిన అభిప్రాయాన్ని, తెలిసిన సమాచారాన్ని ఇతరులకు ప్రసారం చెయ్యడం అవసరం.

ఆ విధంగా ప్రసారం చేసే ప్రథమ ఆధునిక సాధనం 15వ శతాబ్దంలో కొనుగొన్న ప్రింటింగ్ ప్రెస్. దీనిని గూటెన్‌బర్గ్ అనే శాస్త్రవేత్త కనుగొన్నారు.

మొదట మానవుడు తన ఆహారంకోసం తిరిగేవాడు. వ్యవసాయం చెయ్యడం ఆరంభించిన తర్వాత కుదురుగా ఒకే ప్రాంతంలో నివసించటం ఆరంభించాడు. దానితో నాగరికతాభివృద్ధికి అనువైన స్థితి ఏర్పడింది. తర్వాత 18వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇది యూరోప్ ముఖచిత్రాన్ని మార్చివేసింది. మన దేశంలో పారిశ్రామిక విప్లవం జరుగలేదు. దానికి ప్రధాన కారణం వలసపాలన. సహజంగా పెరుగుతున్న సమాజాభివృద్ధిని వలస పాలన మొగ్గలోనే తుంచివేసింది. నేడు మనం సమాచార విప్లవం మధ్యలో ఉన్నాం. 1970 నుంచి సమాచార విప్లవం ఉధృతంగా సాగుతోంది. ఈ విప్లవం సమాజం జీవనప్రమాణ స్థాయిపై ఎంతో ప్రభావం కలుగచేసింది. ఉత్పత్తిని విపరీతంగా పెంచింది. ఈ సమాచార విజ్ఞాన విప్లవమే 21వ శతాబ్దంలో మన సమాజాన్ని శాసించనున్నది. ఈ విప్లవం పూర్వాపరాలు తెలుసుకోవడం ఎంతైనా అవసరం.

## టెలిగ్రాఫ్ ఆరంభించిన విప్లవం

విద్యుచ్ఛక్తిని కనుగొన్న అనంతరం 1838లో సామ్యూల్ బి. మోర్స్ అనే శాస్త్రవేత్త టెలిగ్రాఫ్‌ను కనుగొనడం జరిగింది. టెలిగ్రాఫ్‌లో వాడే లిపిని మోర్స్ కోడ్ అని అంటారు. అది భాషలోని అక్షరాలకు చిహ్నంగా ఉంటుంది. కాంతి వేగంతో టెలిగ్రాఫ్ పయనించుతుంది. 19వ శతాబ్దంలో అమెరికా, బ్రిటన్ ఇతర



యూరోప్ దేశాల్లో రైలును, టెలిగ్రాఫ్‌లైనును నిర్మించడం జరిగింది. బ్రిటిష్ వలసగా ఉన్న ఇండియాలో తన సామ్రాజ్య సుస్థిరత కోసం టెలిగ్రాఫ్ నిర్మాణం వలస ప్రభువులు నిర్మించారు. 1853లో డైమండ్ హార్బర్ నుండి కలకత్తాలోని విలియం పోర్టుకు ప్రథమ టెలిగ్రాఫ్‌లైన్ నిర్మాణం జరిగింది. టెలిగ్రాఫ్ వున్నతమైన ఆవిష్కరణ టెలిప్రింటర్ 1930లో కనుగొనబడింది. చేపట్టారు. ఎక్కడో టైపు చేయబడితే ఇక్కడి కాగితంపై టైపు కాబడుతుంది. దీనితో టెలెక్స్ సిస్టం వచ్చింది. 1854 టెలిగ్రాఫ్ సిస్టం ఇండియాలో ప్రజల అందుబాటులోకి వచ్చింది. 1992-93 నాటికి టెలెక్స్ సిస్టం ఉన్నతశిఖరాలకు చేరుకుంది. 49,000 కనెక్షన్లు ఇండియాలో ఈ సంవత్సరం ఉన్నాయి. తర్వాత టెలెక్స్‌కన్నా అత్యున్నతమైన ఫాసీమెయిల్ సిస్టం వచ్చింది. 1996నాటికి ఫాక్స్ సిస్టం బాగా పెరిగి, తర్వాత పెరుగుదల ఆగిపోయింది. ఆ స్థానాన్ని ఎలక్ట్రానిక్-మెయిల్ ఆక్రమిస్తోంది. ఎలక్ట్రానిక్ మెయిల్ పర్సనల్ కంప్యూటర్ల ద్వారా నడుపబడుతుంది. నూతన టెక్నాలజీ రాగానే పాత టెక్నాలజీ వెనుకకు తగ్గుతుంది. టెలిగ్రాఫ్ వచ్చి 161 సంవత్సరాలు అయింది. టెలెక్స్ వచ్చి 70 సంవత్సరాలు కావస్తున్నది. ఫాక్స్ విధానం వచ్చి 10 సంవత్సరాలు కూడా కాలేదు. అప్పుడే ఎలక్ట్రానిక్ మెయిల అనే నూతన టెక్నాలజీ వచ్చింది. ఈ విధానాల ద్వారా సమాచారం మరోచోటికి పోతోంది.

## మానవగొంతు సమాచార సాధనం టెలిఫోన్

టెలిగ్రాఫ్ కనుగొన్న 38 సంవత్సరాల తర్వాత 1876లో అలెగ్జాండర్ గ్రహంబెల్ టెలిఫోన్ కనుగొన్నారు. 1878లో అమెరికాలో మొట్టమొదటి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ స్థాపించబడింది. 1882లోనే బ్రిటిష్ ఇండియాకు టెలిఫోన్ వ్యవస్థ వచ్చింది. అలెన్ బి. స్ట్రాగెర్ అనే వ్యక్తి శవపేటికలను తయారుచేసేవాడు. అయనకు వచ్చే ఫోన్‌లను టాప్ చేసి ఆయన పోటీదారులకు చెప్పేవారు టెలికాం ఉద్యోగులు. దానితో ఆయన ఆటోమాటిక్ టెలిఫోన్ సిస్టం కనుగొన్నారు. ఆయన పేరుమీదే నేటికీ స్ట్రాగర్ ఎక్స్ఛేంజ్ అని పిలుస్తారు. టెలిఫోన్ వచ్చి 123 సంవత్సరాలైంది. ముందు పట్టణాల వరకే పరిమితమైన టెలిఫోన్ విశ్వవ్యాప్తమైంది. అమెరికాలో 95 శాతం గృహాలకు టెలిఫోన్ సౌకర్యం ఉంది. మనకు 25,000 ఎక్స్ఛేంజ్‌లు, 2 కోట్లకు పైగా టెలిఫోన్‌లున్నాయి. అంటే 2 శాతం మాత్రమే టెలిఫోన్‌లున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో 50 నుండి 95 శాతం టెలిఫోన్లు ఉన్నాయి. ప్రపంచంలో 90 కోట్ల టెలిఫోన్‌లున్నాయి. ప్రపంచ జనాభా సుమారు 600 కోట్లు.

## దూరాన్ని దగ్గర చేసిన రేడియో తరంగాలు

గణిత శాస్త్రవేత్త మాక్స్‌వెల్, హెర్ట్‌జ్‌లు ఎలక్ట్రో మాగ్నటిక్ తరంగాలను కనుగొన్నారు. ఈ తరంగాలు కాంతివేగంతో పయనిస్తాయి. ఈ తరంగాలను ఉపయోగించుకునే అద్భుతసాధనం

→

రేడియో. దీనిని 1898 సంవత్సరంలో అంటే సరిగ్గా 101 సంవత్సరాల క్రితం ఫీగిలియో మార్కొని రేడియోను రూపొందించి సిగ్నల్స్‌ను పంపగలిగారు. అసలు టెలిఫోన్‌కు, టెలిగ్రాఫ్‌కు ఒక ప్రసార సాధనం తీగెలు ఉండాలి. సముద్రాలు దాటి ఇతర దేశాల్లోకి తీగెలు వేయడం అసాధ్యమైన విషయం. తీగెలు సమాచార ప్రసార సాధనాభివృద్ధికి అవరోధంగా ఉన్నాయి. ఈ స్థితిలోనే ఎలక్ట్రోమాగ్నటిక్ తరంగాలు. వాటి ఆధారంగా రూపొందిన రేడియో ఆవిష్కరించ బడింది. ఇది ఎంత దూరాన్నైనా దగ్గర చేసింది. 1920లో రేడియో బ్రాడ్ కాస్టింగ్ ఆరంభం అయింది. రేడియో మెకానిజం మీద ఆధారపడి 1930లో టెలివిజన్ సిగ్నల్స్ పంపడం జరిగింది. 1960నాటికి బ్లాక్ అండ్ వైట్ టి.వి. ఆవిష్కరింప బడింది. 50 కిలోమీటర్ల పరిధి వరకే టి.వి. బ్రాడ్ కాస్టింగ్ ఉండేది. 1965లో కమ్యూనికేషన్ల ఉపగ్రహం వచ్చింది. దాని ద్వారా నేడు ప్రపంచ మంతటా టి.వి. ప్రసారాలు చేయబడుతున్నాయి.

## టెలి, రేడియో విజ్ఞాన అనుసంధానం

టెలిగ్రాఫ్, టెలిఫోన్, ఫ్యాక్స్, టెలిప్రింటర్స్‌ల పరిజ్ఞానానికి రేడియో విజ్ఞానం అనుసంధానం చేయబడింది. ఫలితంగా దూరం, సమయం, బాగా కలసివచ్చాయి. సమాచార ఉపకరణాలుగా టెలిఫోన్, టెలివిజన్, రేడియోలు ముందుకువచ్చాయి. టెలిఫోన్‌లో 1930 నుండి ఎలక్ట్రానిక్స్ ఉపయోగం ఆరంభమయింది. 1948లో బెల్ టెలిఫోన్ లేబొరేటరీవారు ట్రాన్సిస్టర్‌ను కనుగొన్నారు. 1950నుండి టెలిఫోన్‌కు కాక్సిల్ కేబుల్ సిస్టం ఉపయోగించడం జరుగుతోంది. తర్వాత మైక్రోవేవ్ రేడియో రిలే సిస్టమ్ దానికి అనుసంధానం చేయబడింది. 1990 తర్వాత కాక్సికల్ కేబుల్ సిస్టం చేయడం ఆగిపోయింది. దాని స్థానంలో అత్యంత ఆధునికమైన ఆప్టికల్ ఫైబర్ సిస్టం వచ్చింది. ఇది వెంట్రుక అంత సన్ననైన సిలికాన్ డైయాక్స్ ్డదారం. సిలికా అంటే ఇసుక. ఇది విస్తారంగా లభ్యమవుతుంది. ప్రతి ఫైబర్‌లో 40 లైట్‌బీమ్స్ పాసు చేస్తుంది. ఒక్క ఆప్టికల్ ఫైబర్ 280 కోట్ల టెలిఫోన్ సంభాషణలను ప్రసారం చెయ్యగలదు. ఈ ఆప్టికల్ ఫైబర్ సిస్టంలో రేడియో తరంగాలను అనుసంధానం చెయ్యడం ద్వారా దూరం, వృధాకాకుండా బాగా కలసివచ్చింది.

## విజ్ఞానాన్ని నిక్షిప్తం, ప్రసారం చేసే సమాచార విజ్ఞానం

విజ్ఞానం అనంతమైంది. అది నిత్యం పెరుగుతూనే ఉంటుంది. ఒక వ్యక్తి డాక్టర్ పట్టా తీసుకున్నంత మాత్రాన జీవితకాలమంతా కాలానుగుణంగా డాక్టర్‌గా కొనసాగలేరు. ఆయన జీవితకాలంలోనే నాలుగు, అయిదు సార్లు అయిన రీట్రైనింగ్ పొందాల్సిన అవసరం వుంది. ఒక వ్యక్తి పుట్టుక నుండి గ్రాడ్యుయేట్ అయ్యేనాటికి విజ్ఞానం నాలుగు రెట్లు, ఆయన 50 సం॥లు వయస్సు వచ్చేనాటికి 32 రెట్లు విజ్ఞానం పెరుగుతుంది. పుట్టుకతోనే విజ్ఞానం అబ్బదు. నూటికి 100 శాతం మనం విజ్ఞానాన్ని ఆర్జించవలసిందే. ప్రస్తుతం 5 కోట్ల శాస్త్ర అధ్యయనాలు ఉనికిలో ఉన్నాయి. 1970లో ఇవి ఒక కోటి మాత్రమే ఉండేవి. ఇంత వేగంగా పెరుగుతున్న విజ్ఞానాన్ని పుస్తకాల్లో నిక్షిప్తంచేయడం అసాధ్యమైన, ఖర్చుతో కూడుకున్న విషయం. ఇంతటి విజ్ఞానాన్ని కంప్యూటర్ సిలికాన్ చిప్స్‌లో నిక్షిప్తం చేయవచ్చు. అవసరం అనుకొన్నప్పుడు ప్రసారం చేయవచ్చును.



ఇలా నిక్షిప్తం చెయ్యబడిన విజ్ఞానాన్ని ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ అని పిలుస్తారు. గతంలో ఒక్క ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ 100 డాలర్లు ఉండేది. ప్రస్తుతం ఒక్క అంకె డాలర్లలోనే లభ్యం అవుతుంది. మిలియన్ల కొలది పుస్తకాల విజ్ఞానాన్ని కొద్దిపాటి చిప్స్‌లలో నిక్షిప్తపర్చవచ్చు. ఇంత వేగంగా అభివృద్ధి అవుతున్న సమాచారాన్ని కొద్దిపాటి చిప్స్‌లలో నిక్షిప్తంచేసి ఆ సమాచారాన్ని ఆప్టికల్ ఫైబర్ సిస్టం ద్వారా అతివేగంగా టెలిఫోన్, టి.వి. పర్సనల్ కంప్యూటర్‌ల ద్వారా అంద చేయవచ్చు.

## భవిష్యత్ సమాజాన్ని శాసించనున్న విజ్ఞానం

టెలిఫోన్, టి.వి. పర్సనల్ కంప్యూటర్, ఇంటర్నెట్, వరల్డ్ వైడ్ వెబ్‌సైట్ సిస్టం ద్వారా సమాచారాన్ని అందించి పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు. అమెరికాలాంటి దేశంలో 95 శాతం గృహాలకు టెలిఫోన్, టెలివిజన్ సౌకర్యాలు ఉన్నాయి. వారు తమ ఉత్పత్తి కార్యకలాపాలన్నీ అంటే వ్యవసాయం, పరిశ్రమలు, సేవా కార్యక్రమాలు అంటే బ్యాంకులు, విద్య, వైద్యం, ఆరోగ్యం, గృహసౌకర్యాలను సైతం కంప్యూటరీకరించడం జరిగింది. ఇండియాలో టెలిఫోన్‌లు 2 కోట్లు మాత్రమే ఉన్నాయి. ఒక్క టెలిఫోన్ కనెక్షన్ ఇవ్వాలంటే 30,000 రూపాయలు ఖర్చు అవుతుంది. ప్రతి సంవత్సరం 35 లక్షల టెలిఫోన్లు ప్రస్తుతం మన దేశంలో ఇస్తున్నారు. చైనాలో ప్రతి సంవత్సరం 1 కోటి 80 లక్షల టెలిఫోన్ కనెక్షన్లు యివ్వబడుతున్నాయి. ఇండియాలో టెలిఫోన్ కన్నా టెలివిజన్‌లు ఎక్కువ ఉన్నాయి. దేశంలో నేడు 6 కోట్ల 50 లక్షల టెలివిజన్‌లున్నాయి. వీటిలో 2 కోట్ల 50 లక్షలు కేబుల్ టి.వి. కనెక్షన్లు కలిగి ఉన్నాయి. ఈ సౌకర్యం లేనిచోట పబ్లిక్ టెలిఫోన్ బూత్‌లను పబ్లిక్ టెలి-ఇన్ఫర్మేషన్ కేంద్రాలుగా మార్చగల అవకాశం ఉంది. టెలిఫోన్, టి.వి. సౌకర్యం లేనివారు దీన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ విజ్ఞానం వల్ల సమీప భవిష్యత్తులో ఒనగూడే సౌకర్యాలు కింది విధంగా ఉండే అవకాశం ఉంది.

## టెలిస్కూల్

సమాచార విజ్ఞానం యొక్క పూర్తి లాభం పొందాలంటే సమాజం విద్యావంతులై ఉండాలి. విద్యావంతులై ఉండడానికి ముందు అక్షరాస్యులు కావాలి. జనరల్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఇండియాలో అక్షరాస్యుల శాతం 62. ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యుల శాతం 54. అయితే సమాచార విజ్ఞానం త్వరితంగా అక్షరాస్యులను చేసే ద్వారా అవకాశం ఉంది. దానికి అమెరికాలో ఉటావా రాష్ట్రం ఉదాహరణ. ఇది చాలా పెద్ద రాష్ట్రం. జనాభా చాలా తక్కువ. సాంప్రదాయంగా స్కూళ్ల్ నెలకొల్పి విద్య కొనసాగించడం అసాధ్యమైంది. ఎందుకంటే ఒక్కొక్క విద్యార్థి 50 నుండి 75 కిలోమీటర్లు ప్రయాణించల్సి వుస్తుంది. అందుకే ఆ రాష్ట్రంలో టి.వి.ద్వారా స్కూలు నిర్వహించి అక్షరాస్యులను, విజ్ఞానవంతులను చెయ్యడం జరిగింది. అక్షరాస్యులనే కాదు ఇంజనీరింగ్, మెడిసిన్, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ.లాంటి విద్యార్థులకు సహితం నిష్ణాతులైన ప్రొఫెసర్స్ ద్వారా టెలివిజన్ ద్వారా విద్యాబోధన చెయ్యవచ్చు. అయితే ప్రతిగ్రామం, ఇల్లు సమాచార సాధనాలు కలిగివుంటేనే ఈ సౌకర్యాన్ని వినియోగించుకోగలం.

## టెలిమెడిసిన్

స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు పట్టణాల్లో నివసిస్తుంటారు. మనదేశ గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్లు లభ్యంకారు. వారు ఈ డాక్టర్ల దగ్గర కకెళ్లాడు. సమయంరీత్యా, డబ్బురీత్యా అసాధ్యంగా ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో సమాచార విజ్ఞానం సహకరిస్తోంది. దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగిని తీసుకురావాలి. అయితే ఆ ఆరోగ్య కేంద్రంలో సమాచార సాధనాలైన టి.వి., కంప్యూటర్, టెలిఫోన్ సౌకర్యం కలిగి ఉండాలి. ఇవికాకుండా వైద్య సంబంధమైనసమాచార సాధనాలు కలిగి ఉండాలి. వాటి సహాయంతో అక్కడ ఉన్న మంచివైద్యం ఉన్న నర్సుగాని, ఆరోగ్య కేంద్రం డాక్టర్‌గాని, కాంపౌండర్‌గానీ సమాచార సాధనాల ద్వారా స్పెషలిస్టులకు రోగి పరిస్థితిని తెలియచెప్పవచ్చు. →

నూతన సంవత్సర
శుభాకాంక్షలతో...

# ది లారీ ఓనర్స్ అసోసియేషన్

నర్సరావుపేట,
గుంటూరుజిల్లా

**సయ్యద్ బుడే సాహెబ్**
ప్రెసిడెంట్

**సయ్యద్ దరియా సాహెబ్**
సెక్రటరీ



**నిశ్శంకర సూర్యనారాయణ**
వైస్ ప్రెసిడెంట్



**దామరచర్ల సీతారామయ్య**
ట్రెజరర్

## రేపు దీపం

నిజంగా మాట్లాడితే
రేపును దీపంగా వెలిగించడం
నాకెంతో ఇష్టం

సంధిలో నిల్చున్నావు నీవు
ఉషస్సులా మొలుస్తున్నాను నేను
ఆశా ఉచ్ఛ్వాసాన్ని

అనంత స్పందనైక గీతాన్ని
అనూనక్రాంతి సస్య సర్వం సహా ఫలసాయాన్ని
రేపు రూపాన్ని
రేపు దీపాన్ని
నాపేరే రేపు

-కె.శివారెడ్డి

రోగి యొక్క గుండె చప్పుడును, నోటిని, ముక్కును, కళ్ళను, గొంతును సాధనాల సహాయంతో దూరంలో ఉన్న స్పెషలిస్టు చూడగలరు. రోగిని ప్రశ్నించగలరు. తద్వారా రోగి చరిత్రను, లక్షణాలను కనుక్కొని అక్కడ నుండే వైద్యం చేయగలరు. అత్యంత ఆధునిక పరికరాల సహాయంతో ఆపరేషన్ సహితం నిర్వహించగల అవకాశం ఉంది. ఆవిధంగా వచ్చే శతాబ్దంలో టెలిమెడిసిన్ బాగా పెరిగే అవకాశం ఉంది. అయితే టెలిమెడిసిన్ కావాల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎవరు ఏర్పర్చుతారు? అది ప్రజలు అందులోనూ సామాన్య ప్రజానీకం అందుబాటులో ఉండే స్థాయిలో ఈ వైద్యం వుంటుందా అనేది వేరే విషయం.

### ఎలక్ట్రానిక్ పరిపాలన

ప్రభుత్వం తన పౌరుల సౌకర్యార్థం పలు కార్యక్రమాలను నిర్వహించవలసి ఉంటుంది. స్కూళ్ళనిర్వహణ, ఆహారం, ఇంధనం, ఆయిల్‌సప్లైలు చేయవలసి ఉంటుంది. వ్యవసాయానికి కావల్సిన విద్యుత్, ఎరువులులాంటివి అందచేయవలసి ఉంటుంది. ప్రభుత్వం యొక్క పరిపాలనను సమాచార విజ్ఞానం ద్వారా మెరుగుపర్చుకోవచ్చు. ఆఫీసుల్లో పనిని అంతకంతకు పర్సనల్ కంప్యూటర్ల ద్వారా నిర్వహించవలసి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించనున్న కార్ట్ ప్రాజెక్టును పరిశీలించితే ఈ పరిపాలన ఏవిధంగా ఉంటుందో గవనించవచ్చు. ప్రతి రిజిష్టర్ ఆఫీసులో ప్రతి భూమి, ఆస్తికి సంబంధించిన సమాచారాన్ని నిక్షిప్తం చేయడం జరుగుతుంది. ఈ రోజున భూమి అమ్మడం, కొనడం కాని చాలా ఖర్చు, సమయంతో కూడుకున్న పనిగా ఉంది. ఈ కార్డ్ విధానం ద్వారా రాష్ట్రంలోని 230 రిజిస్ట్రేషన్ ఆఫీసులలోని కంప్యూటర్‌లలో అన్ని వివరాలు ఉంటాయి. అమ్మకంకాని, కొనుగోలుకాని, రిజిస్ట్రేషన్‌తో సహా 15నిమిషాలలో పని అయిపోతుంది. అయితే పూర్తి కంప్యూటరీకరణ అయిన తర్వాత ఎంతమంది ఉపాధి కోల్పోతారు, ఎంతమందికి నూతనంగా ఉపాధి లభ్యమైతుంది అనేది వేరే విషయం.

### ఎలక్ట్రానిక్ ఎన్నికలు

ప్రతి విషయం అణాపైసల లెక్కలతో తూచలేం. ప్రజాస్వామబద్ధంగా ఎన్నికలను నిర్వహించడం లాభనష్టాల బేరీజు వేసుకోవడం సరికాదు. ప్రజాస్వామ్యం అంటేనే ప్రతి పౌరుడు పరిపాలనలో భాగస్వామి కావడం. ఎన్నికల ఖర్చును తగ్గించడానికి కూడా సమాచార విజ్ఞానం ఉపయోగపడ్తోందట. 1967 ఎన్నికలకు 11 కోట్లు, 1984లో 82 కోట్లు, 1989లో 154 కోట్లు, 1991లో 359 కోట్లు, 1996లో 597 కోట్లు ఖర్చుఅయిందట. 1999లో జరిగిన 13వ లోక్‌సభ ఎన్నికలకు 800 కోట్లు ఖర్చు అయిందట. ఎన్నికల సభలకు, ప్రచారానికి సుమారు 5000 కోట్లు ఖర్చు అయిందట. అంటే మొత్తంమీద 6000 కోట్లు ఖర్చుఅయిందట. ఈ ఖర్చును ఎలక్ట్రానిక్ ఎన్నికల ద్వారా తగ్గించవచ్చుట. టి.విలో అభ్యర్థి ప్రసంగించవచ్చు. అతనిని ప్రేక్షకుడుగా ఉన్న ఓటరు ప్రశ్నించవచ్చు. ఉపన్యాసకుడు విన్న ప్రశ్నను తిరిగి చెప్పి సమాధానం చెప్పాలి. ఎఫ్.ఎం. బ్రాడ్‌కాస్టింగ్ పద్ధతిని ఉపయోగించాలి. ఇది ఒక్కొక్కటి 800 చ॥ కిలోమీటర్లు కవర్ చేస్తుంది. ఎన్నికల ముందు 15 రోజులు రోజుకు 16 గంటలు సమయం కేటాయించాలి. టెలిఫోన్‌ను ఉచితంగా ఉపయోగించే సౌకర్యం కలిగించాలి. ఆ విధంగా ప్రచారం చెయ్యడం ద్వారా పైన చెప్పిన ఖర్చు తగ్గుతుందని సమాచార విజ్ఞానవేత్తలు సెలవిస్తున్నారు. ప్రజలకు, నాయకులకూ యంత్రాల ద్వారానే సంబంధం వుంటుందన్న మాట. ఇప్పటికీ నాయకులు ఎన్నుకోబడిన తర్వాత ఎలాగూ ప్రజలకు దూరంగానే వుంటున్నారు. అయితే ఈ ఆధునిక సౌకర్యం వల్ల ఏ విధంగా ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చెయ్యవచ్చో బాగా ఆలోచించి చెయ్యాలి.

### ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్

బ్యాంకింగ్ వ్యవహారాలన్నీ సమాచార విజ్ఞానం సహాయంతో కంప్యూటరీకరణం చేసే అవకాశం వుంది. ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక గ్రామంలో వుండి టి.వి కంప్యూటర్, టెలిఫోన్ చిసహాయంతో విధేశాలలోని బ్యాంకుల్లో అకౌంట్లు తెరవవవచ్చు. కొనుగోలు చెయ్యవచ్చు. పేమెంట్లు చెయ్యవచ్చు. టెలిఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు మన అకౌంటు వివరాలను నిమిషాలలో తెలుసుకోవచ్చు.

### టెలిమెయిలింగ్

మనం ప్రపంచంలోని ఏ ప్రదేశానికైనా టెలిమెయిలింగ్ ద్వారా సమాచారాన్ని పంపించవచ్చు. అక్కడనుండి స్వీకరించవచ్చు. అంటే భవిష్యత్తులో పోస్టల్ వ్యవస్థ అవసరం ఒలేకుండాపోవచ్చు.

### టెలిబిజినెస్

ఒక్క టెలివిజన్, టెలిఫోన్, కంప్యూటర్ కలిగివుండి ఇంటర్నెట్ సహకారంతో బిజినెస్ నిర్వహించవచ్చు. తాను ఏ సరుకులను ఎంత ఏ నాణ్యతలో, ఏ ధరలో సప్లయ్ చెయ్యగలరో ఇంటర్నెట్ ద్వారా ప్రచారం చెయ్యవచ్చు. ఇంటర్నెట్ ద్వారానే ఆర్డర్లు పొందవచ్చు. ఆ సరుకులను ఉత్పత్తి లేదా వాణిజ్యం చేస్తున్న కేంద్రానికి ఆర్డరు గూర్చి తెలియజేసి దానిని రవాణా చేయించవచ్చు. డబ్బుయొక్క లావాదేవీలను ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ ద్వారా నిర్వహించవచ్చు. అయితే దీనిలో చాలా మోసాలకు ఆస్కారం వుందని విచారణలో అర్థమౌతున్నది.

### టెలి టూరిజం

తాను అనుకున్న చోటుకు వెళ్ళినట్లుగా ఆనందం పొందటానికి గానూ టెలిటూరిజంద్వారా ప్రపంచంలోకి ఏ ప్రదేశానికైనా పయనించవచ్చు. మనమనుకున్న చోటుకు ట్యూన్ చేసి ఆ పట్టణ వీధుల్లో విహరించే అనుభూతిని ఇంట్లో వుండి పొందవచ్చు.

### ముగింపు

సమాచార విజ్ఞానం అత్యంత వేగంగా అభివృద్ధి అవుతున్నది. దాని అభివృద్ధి ఆరంభమై 30 సంవత్సరాలు కావస్తున్నది. పారిశ్రామిక విప్లవం అనేక యంత్రాలను అవిష్కరింపచేసి మానవుని శారీరిక ఉత్పాదక శక్తిని ఎన్నో వేల రెట్లు పెంచింది. సమాచార విజ్ఞానం విప్లవం మానవుని మానసిక శక్తిని ఎన్నో వేల రెట్లు పెంచగల అవకాశముంది. కాని ఈ అత్యున్నత విజ్ఞానం లాభానికి పెట్టుబడికి ఊడిగం చేయడం ప్రస్తుతం జరుగుతోంది. ఈ విజ్ఞానం వల్ల అనూహ్యమైన స్థాయిలో లాభాలు సామ్రాజ్యవాద పెట్టుబడి ఆర్జింపగలుగుతుంది. అయితే విజ్ఞానంవల్ల ఉత్పత్తి ఉన్నత శిఖరాలకు చేరుకుంటుంది. అయితే అందుకు తగిన విధంగా మానవుని కొనుగోలు శక్తి జీవన ప్రమాణం పెరగదు. ఎందుకంటే లాభాలే ధ్యేయంగా వుండె సమాజంలో సంపద కేంద్రీకరణ అంతకంతకు తీవ్రతరవౌతుంది. అత్యధిక జనాభా నిరుపేదలుగా మారే అవకాశముంది. ఈ స్థితి సమాచార విజ్ఞాన విప్లవం మరింత ముందుకు పోవడానికి తోడ్పడదు. వచ్చే శతాబ్దిలో ఈ వైరుధ్యం బాగా ముందుకు వస్తుంది. ఈ వైరుధ్య పరిష్కారమే సమాజ ప్రగతికి బాట అవుతుంది. మరింతగా ఈ విజ్ఞాన అభివృద్ధికి దోహదకారి అవుతుంది.

*

# నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## "ఆరోగ్యమే మహాభాగ్యము"

ఫోన్స్ : (ఆఫీస్) 22830 (ఆర్.) 23830

**విద్యాతీర్థ మెడికల్ కార్పొరేషన్**
**ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్స్**

7-8-82, శ్రీరామ్‌పురమ్, నరసరావుపేట - 522 601
గుంటూరు జిల్లా (ఎ.పి.)
మే॥ పా॥ సిహెచ్. వి.ఆర్. నరసింహారావు (రాంబాబు)

ఫోన్స్ : (యం.) 22866 (ఆర్) 23866

**బాలాజి మెడికల్ స్టోర్స్**

స్టేషన్ రోడ్, నరసరావుపేట - 522 601
అన్ని రకాల ఇంగ్లీషు, ఆయుర్వేద మందులు అమ్మబడును.
స్టాకిస్ట్ : చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ : చింతలూరు
ప్రొప్రయిటర్ : ఎస్.వి. నరసింహారావు

ఫోన్స్ : 23066

**వెంకటకృష్ణ మెడికల్స్**

హోల్‌సేల్ అండ్ రిటైల్
మెయిన్ రోడ్, నరసరావుపేట - 522 601

ఫోన్స్ : 24798

**శ్రీ సాంబశివ మెడికల్ స్టోర్స్**

చిలకలూరి పేట రోడ్డు, నరసరావుపేట
ప్రొప్రయిటర్ : ఎం.సి. బాషా

ఫోన్స్ : 24177

**మురళీ మెడికల్స్**

సత్తెనపల్లి రోడ్డు - నరసరావుపేట, గుంటూరు జిల్లా.
ప్రొప్రయిటర్ : పి.వి.ఎస్. మోహన్‌రావు

**మారుతి ఎంటర్‌ప్రైజెస్**

ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్స్
డోర్‌నెం. 7-9-57, కాకుమానువారి వీధి,
నరసరావుపేట - 522 601, ఎ.పి.

ఫోన్స్ : 22145

**అనుపమ**
**మెడికల్ సిండికేట్**

ప్రొప్రయిటర్ : వి. సత్యన్నారాయణ

ఫోన్స్ : 25517

**అశ్వని** ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్స్

బత్తుల కాంప్లెక్స్, షాప్ నెం. 5, మెయిన్ రోడ్డు
నరసరావుపేట - 522 601

ఫోన్స్ : 24408,26558

**శ్రీ శివకామేశ్వరి మెడికల్ ఏజన్సీస్**

నరసరావుపేట, గుంటూరు జిల్లా.
ప్రొప్రయిటర్ : కొలిశెట్టి శ్రీనివాసరావు

సహస్రాబ్ది శుభాకాంక్షలతో....

# ప్రగతిపథంలో కాజ గ్రామ పంచాయతీ



ఆర్ధల రోశమ్మ,
సర్పంచ్

## మంగళగిరి మండలం - గుంటూరుజిల్లా

### ఉపసర్పంచ శ్రీ అప్పికట్ల ప్రకాశరావు



ఆరాధ్యుల శంకరరావు,
కార్యనిర్వహణాధికారి

**వార్డు సభ్యులు** (1) శ్రీమతి మారెళ్ళ నాగబుల్లెమ్మ (2) పోతురాజు సాంబశివరావు (3) మేడా వీరయ్య, (4) కారుమూరు మాధవరెడ్డి (5) శ్రీమతి తోలుసూరి పద్మ (6) రామనాథం శ్రీనివాసరావు (7) శ్రీమతి ఆర్ణల వెంకటేశ్వరమ్మ (8) కొండూరు సత్యనారాయణ (9) మాణిక్యాల వెంకట్రావు (10) శ్రీమతి పప్పుల శౌరమ్మ (11) చిలకలపూడి రామప్ప (12) రాజోలు శివయ్య (13) శ్రీమతి భూనం సరోజిని.

**అభివృద్ధి పనులు**
(1) 3 లక్షల వ్యయంతో పంచాయతీ నిధులు గ్రామంలో ప్రధాన వీదులు రబ్బీస్ రోడ్డు, మెటల్ రోడ్డు, తారు రోడ్డుల నిర్మాణం (2) రైస్ మిల్ దగ్గర నుండి నంబూరు పోవు రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణం (3) విస్తరించిన గ్రామ ప్రాంతంలో రు.1.65 లక్షలతో వాటర్ ట్యాంక్ ఎస్.సి., ఎస్.టి. ప్రాంతాలకు ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

**జె.ఆర్.వై. నిధులు**
1997 - 98 సంవత్సరంలో లక్ష రూపాయలతో సిమెంట్ రోడ్డు మరియు స్మశానం మరమ్మతులు రోడ్డు (2) 1998 - 99వ సంవత్సరంలో వెంకటరెడ్డిపాలెంకు 50వేలు రూపాయలతో సిమెంట్ రోడ్డు (3) లక్ష రూపాయలతో ఎస్.సి. కాలనీలో రీడింగ్ రూం నిర్మాణం (4) 20వేల రూపాయలతో మిషనరీ డ్రెయిన్ నిర్మాణం, 1998 - 99 సంవత్సరం గ్రామంలో సుమారు రు.2.50 లక్షలతో సిమెంట్ రోడ్డుల నిర్మాణం. లక్ష రూపాయలతో మెటల్, రబ్బీస్ రోడ్డుల నిర్మాణం, గ్రామంలో లక్ష రూపాయల సిమెంట్ రోడ్డుల నిర్మాణం.

**జన్మభూమి పనులు**
(1) రు.3.50 లక్షలతో లిఫ్ట్ ఇరిగేషన్ నుండి కాలువ రిపేరు, మెటల్ రోడ్డు, మురుగు కాలువ పూడిక తీయించడం జరిగింది. (2) 1998 -99 సంవత్సరంలో 1999 - 2000 సంవత్సరంలో 3 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డుల నిర్మాణం, 1997 - 98 సంవత్సరంలో 1.50 లక్షలతో సిమెంట్ రోడ్డుల నిర్మాణం.

**10వ ఆర్థిక సంఘం నిధులు**
లక్ష రూపాయల వ్యయంతో ఎం. వెంకటేశ్వరరావు ఇంటి నుండి జెడ్.పి. రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం. లక్ష రూపాయల వ్యయంతో జెడ్.పి. రోడ్డు నుండి ఆర్ల కుమరయ్య ఇంటి వరకు సి.సి. రోడ్డు, 1999 - 2000 సంవత్సరంలో వాటర్ సప్లై స్కీమ్‌లో మూడు బజారుల యజమానుల సొంత ఖర్చులతో పైప్ లైనులు విస్తరించుట, 70వేల రూపాయలతో 14 స్తంభాలు, ట్యూబ్‌లైట్లను ఏర్పాటుచేయుట

**ఇ.ఎ.ఎస్. నిధులు** ఇందిరాగాంధీ బొమ్మ నుండి చిలువూరు పోవు రోడ్డు 2 లక్షల రూపాయల వ్యయంతో రిపేరు, మెటల్ రోడ్డు

**శ్రీమతి ఆర్ధల రోశమ్మ**
సర్పంచ్ మరియు పాలకవర్గం
గ్రామ పంచాయతి కాజ

**ఆరాధ్యుల శంకరరావు**
కార్యనిర్వహణాధికారి మరియు సిబ్బంది
గ్రామపంచాయతి కాజ

# విద్యుత్ ఛార్జీల పెంపుదల అవసరంలేదు-నష్టాలను తగ్గించాలి

ప్రసార, పంపిణీ నష్టాలను, విద్యుత్ చౌర్యాన్ని తగ్గించేందుకు, నిర్ణీత ఫ్రీక్వెన్సీతో విద్యుత్ వ్యవస్థను నిర్వహించి, ప్రసార, పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు, విద్యుత్ వినియోగంలో ఆదాను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటే విద్యుత్ ఛార్జీలను పెంచాల్సిన అవసరమే వుండదని ప్రముఖ ఇంజనీర్ శ్రీ మైనేని హరిప్రసాదరావు పేర్కొన్నారు. అణువిద్యుత్‌మండలి డైరెక్టర్‌గా, పలు ప్రాంతీయ విద్యున్మండలుల సభ్యునిగా పనిచేసిన శ్రీహరి ప్రసాదరావు అణు విద్యుచ్ఛక్తి రంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 1984లో ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రదానం చేసింది. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానరంగంలో ఆయన సేవలకు 1983లో కేంద్ర ప్రభుత్వం సంజయ్‌గాంధీ జాతీయ అవార్డును ప్రదానం చేసింది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐ.ఎ.ఇ.ఎ.), అణుఇంధన సంస్థ (ఎన్.ఎఫ్.సి. కు సలహా దారుగా పనిచేశారు. కృష్ణా జిల్లా ఎడ్లలంక గ్రామంలో 1927లో శ్రీహరి ప్రసాదరావు జన్మించారు. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రంగ సమస్యలపై ఆయన విస్తృతంగా విశ్లేషణాత్మక వ్యాసాలు అనేకం రాశారు. పరిస్థితిని మెరుగుపరచేందుకు అనేక నిర్మాణాత్మక సూచనలు చేశారు. విద్యుత్ చౌర్యం, ప్రసార, పంపిణీ నష్టాలలో ఎక్కువ భాగాన్ని వ్యవసాయ రంగ వినియోగంలో చూపుతూ విద్యున్మండలి లెక్కలను దుర్బుద్ధితో కావాలని తప్పుగా చూపిందని, తన ఆర్థిక సమస్యలకు వ్యవసాయరంగానికి సబ్సిడీలనీయడమే ప్రధాన కారణమని దుష్ప్రచారం చేసిందని శ్రీ ప్రసాదరావు విమర్శించారు. వ్యవసాయ రంగంలో ప్రదేశానికి అనువైన సామర్థ్యం గల పంపుసెట్లతో మెరుగైన ఫలితాలను సాధించవచ్చునని, విద్యుత్ వినియోగాన్ని ఆదా చేయవచ్చునని ఎక్కువ సామర్థ్యంగల పంపుసెట్ల ఇంపెల్లర్ ట్రిమ్మింగ్ విధానాన్ని ఆయన స్వయంగా ప్రవేశపెట్టి ప్రయోగాత్మకంగా నిరూపించారు. ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి ఎం. వేణుగోపాలరావుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీప్రసాదరావు పలు అంశాలను వివరించారు. ఇంటర్వ్యూ వివరాలు:

**ప్రశ్న: వ్యవసాయరంగానికి సబ్సిడీధరలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం విద్యున్మండలి నష్టాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా ప్రచారం జరుగుతున్నది. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?**

జవాబు: ప్రసార, పంపిణీ నష్టాలు, విశృంఖలంగా వున్న విద్యుత్ చౌర్యం వల్ల మొత్తం పంపిణీ జరిగిన విద్యుచ్ఛక్తిలో 45శాతానికి పైగా నష్టం వాటిల్లుతున్నది. పంపిణీ చేసిన విద్యుచ్ఛక్తి నుండి మీటరు కొలిచిన విద్యుచ్ఛక్తిని, ప్రసార, పంపిణీ నష్టాలుగా చూపుటకు ముందుగా నిర్ణయించుకున్న విద్యుచ్ఛక్తిని తీసివేసి, మిగిలిన దానిని వ్యవసాయరంగం వినియోగిస్తున్నట్లు చూపుతున్నారు. ఆవిధంగా, విద్యుత్ చౌర్యాన్ని, ప్రసార, పంపిణీ నష్టాలలో తక్కువగా అంచనావేసిన విద్యుచ్ఛక్తిని కూడా కలిపి వ్యవసాయరంగం వాడకాన్ని సుమారు 3రెట్లు అధికంగా చూపటం పరిపాటి అయింది. లభ్యమైన సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 50లక్షల ఎకరాల విస్తీర్ణం అనగా దాదాపు 90శాతం భూగర్భజలాల క్రింద సాగవుతున్నది. విద్యుత్ కనెక్షన్లు ఇచ్చిన



మైనేని హరిప్రసాదరావు

వ్యవసాయపంపుసెట్లు 18,24,689 అని విద్యున్మండలి లెక్కలు తెలుపుతున్నాయి. 1961 నుంచి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వబడిన పంపుసెట్ల సంఖ్య ఇది. వాడకంలో లేని పంపుసెట్లను, ఒకసారి కనెక్షన్ తొలగించబడిన పంపుసెట్లను కూడా ఈ జాబితాలో కొనసాగిస్తున్నారు. వ్యవసాయరంగం వినియోగిస్తున్నట్లు చూపబడుతున్న విద్యుచ్ఛక్తి సగటు వినియోగం అంచనా ప్రకారం చూసినా 18.24 లక్షల పంపుసెట్లను వినియోగిస్తున్నారనే అంచనా వాస్తవం కాదని తేలుతున్నది. పనిచేస్తున్న నమోదైన వ్యవసాయ పంపుసెట్లు 13.6 లక్షలకు మించి వుండవు. అనుమతిలేని పంపుసెట్లు మరొక లక్ష వుండవచ్చు. 1997లో గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ అంచనా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 55 లక్షల ఎకరాలకు లభ్యంకాగల భూగర్భ జలాలను వినియోగించుకునేందుకు 5 హెచ్.పి. సామర్థ్యం గల 11 లక్షల పంపుసెట్లు అవసరమవుతాయి. ఆవిధంగా సుమారు మరో లక్ష పంపుసెట్లు అవసరమవుతాయి. నా అంచనాల ప్రకారం వ్యవసాయ రంగంలో వినియోగిస్తున్న విద్యుచ్ఛక్తి 4050 మిలియన్ యూనిట్లు మాత్రమే. ఇందులో అనుమతిలేని రైతుల వినియోగం 8శాతం చేరివుంది. వ్యవసాయరంగంలో ప్రస్తుతం అంచనావేసిన పంపుసెట్టుకు వినియోగిస్తున్న విద్యుచ్ఛక్తి హెచ్.పి.కి సగటున 667 యూనిట్ల లెక్కన దాదాపు 3500 యూనిట్లు. సగటున యూనిట్‌కు దాదాపు 38పైసల చొప్పున రైతులు విద్యుత్ ఛార్జీలను చెల్లిస్తున్నారు. విద్యున్మండలికి యూనిట్‌కు సగటున 2.19రూపాయల చొప్పున అవుతున్నట్లు చూపుతున్న వ్యయం ప్రకారం వ్యవసాయానికి వినియోగిస్తున్న విద్యుచ్ఛక్తి వ్యయం 886.95 కోట్ల రూపాయలు. ఇందులో రైతుల నుండి వసూలు చేస్తున్న 152కోట్ల రూపాయలు పోను సబ్సిడీగా ఇస్తున్నది 735కోట్ల రూపాయలు.

**ప్రశ్న: విద్యున్మండలి నష్టాలకు కారణాలేమిటి?**

జవాబు: 1997-98 సంవత్సరానికి విద్యున్మండలి అంచనాల ప్రకారం ప్రసార, పంపిణీ నష్టాలు దాదాపు 33శాతం. ఇందులో విద్యుత్ చౌర్యం 4శాతంగా చూపడం హాస్యాస్పదం. వాస్తవిక అంచనాలు విద్యుత్ చౌర్యం 15శాతానికి పైగా వున్నట్లు చూపుతున్నాయి. ఆ విధంగా మొత్తం ప్రసార, పంపిణీ నష్టాలు 44శాతం దాకా వుంటాయి. పారిశ్రామిక రంగం వినియోగిస్తున్నట్లు మీటర్లు కొలిచిన విద్యుచ్ఛక్తిలో 42శాతానికిపైగా చౌర్యం వుంది. మీటర్లు కొలిచిన గృహ విద్యుత్ వినియోగంలో 14శాతానికిపైగా చౌర్యం వుంది. వ్యవసాయరంగం వినియోగించినట్లు అంచనావేసిన విద్యుచ్ఛక్తిలో దాదాపు 8శాతం దాకా చౌర్యం వుంది. 1987-88లో 48శాతం నుండి పారిశ్రామిక రంగంలో విద్యుత్ వినియోగం 40.7శాతానికి పడిపోయినట్లు ఎ.పి.ట్రాన్స్‌కో పత్రంలో చూపారు. పారిశ్రామిక వేత్తలతో విద్యున్మండలి సిబ్బంది కుమ్మక్కుకావడమే పారిశ్రామికరంగంలో విద్యుత్ చౌర్యానికి కారణమనేది స్పష్టం. పారిశ్రామిక రంగానికి అధిక విద్యుత్ ఛార్జీల విధింపువల్ల నిజాయితీపరులైన వినిమయదారులు అంతకన్నా తక్కువ వ్యయంతో డీజిల్ వినియోగించి స్వంత విద్యుత్ ఉత్పత్తికి పూనుకొంటున్నారు. నిజాయితీలేనివారు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. దిగుమతులు అవసరం లేకుండా ఆహారధాన్యాలను ఉత్పత్తి చేస్తున్న రైతాంగం వ్యవసాయానికి 11శాతం విద్యుచ్ఛక్తి

→

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# అభివృద్ధి పథంలో పిడుగురాళ్ళ మండల పరిషత్

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

శ్రీ పాతూరి నాగభూషణం
జడ్.పి. ఛైర్మన్

వున్నం శేషారత్నం
అధ్యక్షురాలు, మండల పరిషత్,
పిడుగురాళ్ళ

టి.జడ్.జ్ఞానపాల్
ఎం.డి.ఒ., పిడుగురాళ్ళ.

## అభివృద్ధి కార్యక్రమాలు

1. 1998-99 ఆర్థిక సంవత్సరంలో మండల పరిషత్ సాధారణ నిధుల నుండి రు.14,54,000/-లతో 18పనులు చేపట్టటం జరిగింది.
2. జె.ఆర్.వై. నిధులతో రు.4,03,000/-లతో 17 అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది.
3. ఇ.ఎస్.ఐ. నిధుల క్రింద 1998-99సంవత్సరంలో 42 లక్షల రూపాయల అంచనాలతో 18 అభివృద్ధి పనులు మంజూరు చేయటం జరిగింది.
4. 76పనులు ఇప్పటివరకు జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో చేపట్టటం జరిగింది.
5. బి.సి.యాక్షన్ ప్లాన్ క్రింద, బాంక్‌లోన్ నుండి వివిధ యూనిట్లకై 40 మందికి సహాయం చేయటమైనది.
6. ఎస్.సి. యాక్షన్‌ప్లాన్ క్రింద 72 మందికి సహాయం.
7. మైనారిటీ యాక్షన్ ప్లాన్ క్రింద 46 మందికి సహాయం.
8. ఎస్.టి. యాక్షన్ ప్లాన్ క్రింద నలుగురికి సహాయం.
9. ఐ.ఆర్.డి.పి. పథకం క్రింద 128 మంది లబ్ధిదారులకు మండలం ద్వారా రుణ సహాయం చేయటం జరిగింది.
10. వికలాంగులకు చేయూత పథకం క్రింద 28 మందికి మూడు చక్రాల బండ్లు, 8 మందికి చెవిటి మిషన్లు పంపిణీ.
11. ఆదరణ పథకంక్రింద మండలంలో 1,289 బి.సి.లకి వివిధ యూనిట్ల మంజూరుకై కృషి.
12. 76 డ్వాక్రా గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్‌కై ప్రతిపాదనలు.
13. 29 సి.ఎం.ఇ.వై. గ్రూపులకు రుణ సహాయం.
14. 1,426 మందికి బాలికా సంరక్షణ పథకం క్రింద సహాయం.
15. 56 మందికి బాలికా సంవృద్ధి యోజన పథకం క్రింద సహాయం.
16. 77 మందికి బాలికా సంరక్ష యోజనా పథకం క్రింద సహాయం.
17. 1,114 మందికి ఒ.ఎ.పి. పథకం క్రింద వృద్ధాప్య పెన్షన్ పంపిణీ.
18. గర్భిణీ స్త్రీల సహాయ పథకం క్రింద 1,477 మందికి ఒక్కొక్కరికి రు500 చొప్పున సహాయం.
19. రూరల్ శానిటేషన్ క్రింద 1,300 మందికి వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు.
20. 87 మందికి వితంతు పెన్షన్‌లు
21. ఆదరణ పథకంక్రింద 700 మంది లబ్ధిదారులకు పరికరాల పంపిణీ
22. 4 డ్వాక్రా గృహాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం

**సిబ్బంది :** సీనియర్ అసిస్టెంట్స్ : సిహెచ్.రామయ్య, వి. జగ్గారెడ్డి, టి.శ్రీనివాసరావు, టైపిస్ట్ : పి.భారతీదేవి.
**అటెండర్స్ :** బి.కోటేశ్వరరావు నాయక్, టి.హుస్సేన్, పి.శ్రీహరిముని, హెచ్.రాజ్‌కుమార్
**విస్తరణ అధికారులు :** కె.సింహాద్రిరాజు ఎ.ఇ., ఎం.ప్రభుదాస్ ఎం.ఇ.ఒ.
**వి.డి.ఒ.లు :** పి.రత్నం, టి.మణిరాజు, ఒ.మైత్రమ్మ, కె. వెంకటరెడ్డి
**మండల ఉపాధ్యక్షులు :** పందిటి నర్సిరెడ్డి, సూపరింటెండెంట్‌మేకా సుబ్బారావు

**చీఫ్ విప్ :** ముచ్చర్ల శ్రీనివాసరావు
**జడ్.పి.టి.సి. మెంబరు :** వెంపల్లి బుచ్చయ్య

## ఎం.పి.టి.సి. మెంబర్లు

మల్లంపాటి వీరభద్రరావు
బలుగూరి కోటమ్మ
చింతలపూడి ద్వారక
వేముల పెదమారయ్య
షేక్ రంజాన్‌వలి
ఖాదర్‌వలి
చల్లా వెంకట్రామిరెడ్డి
లంజపల్లి పేరయ్య
కన్నెగంటి శారదాదేవి
తురకా ఆదిలక్ష్మి
చల్లా అక్కమ్మ
పణితి వజ్రమ్మ
దాదిబోయిన ఏడుకొండలు
బండ్ల నాగేంద్రమ్మ
రాయపాటి వీరయ్య
నలమాల లక్ష్మమ్మ
కుంభా కోటయ్య
దొండేటి వెంకటరెడ్డి
యరగాని వెంకటేశ్వర్లు కో-ఆప్షన్ మెంబరు
షేక్ ఇమామ్ సాహెబ్
కాట్రగుంట రమణ
షేక్ కళాయి రసూల్

వినియోగిస్తున్నారు. ఇంతకన్నా ఎక్కువగా వున్న విద్యుత్ చౌర్యం గురించి ఒక్కమాట మాట్లాడని ట్రాన్స్‌కో వ్యవసాయరంగానికి ఇస్తున్న సబ్సిడీయే తన నష్టాలకు కారణమన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నది.

**ప్రశ్న: గ్రిడ్‌లో నిర్ణీత ఫ్రీక్వెన్సీని నిర్వహించక పోవడం వల్ల నష్టమేమిటి? దీనిని సరిదిద్దేందుకు మీ సలహా ఏమిటి?**

జవాబు: విద్యున్మండలి ప్రకటిత ఫ్రీక్వెన్సీ 50 హెచ్‌జెడ్. (సైకిల్స్) కాగా, గత మూడేళ్ళుగా సగటు ఫ్రీక్వెన్సీ 48.5 హెచ్.జడ్ కన్నా తక్కువగా వుంది. ఇంత తక్కువ ఫ్రీక్వెన్సీతో పనిచేయడం విద్యుత్ ఉత్పత్తి యూనిట్లకు, వినిమయదారులకు కూడా నష్టం కలిగిస్తున్నది. ఇలా తక్కువ ఫ్రీక్వెన్సీతో గ్రిడ్‌ను నిర్వహించడం వల్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్లకు ఏటా దాదాపు 2400 మిలియన్ యూనిట్ల నివారించదగిన విద్యుత్ నష్టం వాటిల్లుతున్నది. దీని విలువ దాదాపు 320 కోట్ల రూపాయలు. వినిమయదారులకు కూడా ఏటా దాదాపు 100కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లుతున్నది. సెకండ్‌కు నిర్ణీత 50 సైకిల్స్ ఫ్రీక్వెన్సీతో వ్యవస్థను పనిచేయిస్తే ఇంధన వ్యయంలో 200 కోట్ల రూపాయల మేరకు ఆదాఅవుతుంది.

దక్షిణ ప్రాంత గ్రిడ్‌లో విద్యుత్ కొరత తక్కువ ఫ్రీక్వెన్సీకి కారణమని ట్రాన్స్‌కో చెబుతున్నది. మారుతున్న ఫ్రీక్వెన్సీ / ఓల్టేజ్‌తో వినిమయదారులకు విద్యుత్ సరఫరా చేయడం లేదా ఫ్రీక్వెన్సీ / ఓల్టేజ్ ప్రమాణాలను నిర్వహిస్తూ వినిమయదారులకు విద్యుత్ లేకుండా చేయడం ట్రాన్స్‌కో ముందున్న ప్రత్యామ్నాయాలని చెబుతున్నది. నిర్ణీత ఫ్రీక్వెన్సీని నిర్వహించేందుకు ముందు ప్రకటితవేళలలో రోజుకు 2గంటలు గృహ విద్యుత్ కోత విధించాలి. ఎల్.టి. పరిశ్రమకు కూడా ఇదే పద్ధతిని అవలంభించాలి. హెచ్.టి. పరిశ్రమకు ఎనర్జీపై దాదాపు 15శాతం కోత విధించాలి. వ్యవసాయరంగానికి రోజుకు పగలు 5 గంటలు, రాత్రి 4 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఫ్రీక్వెన్సీ తగ్గి పంపుసెట్టు నీటిని తోడిపోసే సామర్థ్యం తగ్గి పంపులను అయిదారు అడుగుల లోతుగల గోతులలో పెట్టాల్సి వస్తున్నది. దీనివల్ల రైతులు అనవసర వ్యయ, ప్రయాసలకు గురవుతున్నారు. రెండు షిఫ్టులకు కూలి నిమిత్తం రైతుకు అనవసర అధిక వ్యయం అవుతున్నది. వ్యవసాయానికి ఇవ్వదలచుకొన్న విద్యుచ్ఛక్తిని రోజూ ఒకే షిఫ్టులో నిర్ణీతకాలంలో నిర్విరామంగా సరఫరా చేయాలి. దీనివల్ల విద్యుత్ దుబారా కూడా తగ్గుతుంది. నీటిని కూడా పొదుపు చేయవచ్చు. అవసరమైన చోట పంప్ ఇంపెల్లర్‌ట్రిమ్మింగ్‌ను అమలు చేయాలని రైతులను ప్రోత్సహించాలి. ప్రసార పంపిణీ నష్టాలను ఏటా రెండు, మూడు శాతం మేరకు తగ్గించాలి. ఈ చర్యల ద్వారా దాదాపు 10 శాతం విద్యుచ్ఛక్తిని పొదుపుచేసి మరో 10 శాతం వినియోగదారుల అవసరాలను తీర్చవచ్చు. అదనపు ఆదాయం పొందవచ్చు.

**ప్రశ్న: విద్యుత్ ఛార్జీల విధానం ఎలా వుండాలి?**

జవాబు: విద్యుత్ సరఫరా, పంపిణీలను నిర్వహించే సంస్థ పనితీరు ఆధారంగా విద్యుత్ ఛార్జీలను నియంత్రించడం సముచితంగా వుంటుంది. లైసెన్సుదారు రుణంతో సమకూర్చిన పెట్టుబడిపై వడ్డీ నిమిత్తమయ్యే వాస్తవ వ్యయాన్ని తిరిగి పొందడానికి అనుమతించాలి. ఇది ప్రజాసేవకు సంబంధించిన అంశమనేది దృష్టిలో వుంచుకుని, ఈక్విటీ పై న్యాయమైన ఆదాయంరేటును అనుమతించాలి. కొన్ని తరగతుల వినిమయదారులకు విద్యుత్ ఛార్జీలలో ఇచ్చే సబ్సిడీ నిమిత్తమయ్యే వ్యయంలో 50 శాతం మొత్తాన్ని ప్రభుత్వం భరించి, బడ్జెట్ కేటాయింపు చేయాలి. మిగిలిన తరగతుల వినిమయదారుల నుండి మిగిలిన మొత్తాన్ని రాబట్టే విధంగా వారికి ఛార్జీలను నిర్ణయించాలి. వ్యవసాయ రంగానికి ప్రస్తుతమిస్తున్న స్థాయిలో విద్యుత్ ఛార్జీలలో రాయితీలను కొనసాగించాలి. తక్కువగా విద్యుచ్ఛక్తిని వినియోగించే రైతులకు, దుర్భిక్షానికి గురయ్యే వెనుకబడిన ప్రాంతాల రైతులకు విద్యుత్ రాయితీలలో ప్రాధాన్యత నిచ్చే విధంగా వినియోగం ప్రాతిపదికగా విద్యుత్ ఛార్జీలను నిర్ణయించే విధానాన్ని అవలంభించాలి. వ్యవసాయరంగంలో అన్ని సర్వీసు కనెక్షన్లకు మీటర్లను ఏర్పాటు చేయాలి. పంపు సెట్టు నిర్వహణ సామర్థ్యం ఆధారంగా శ్లాబ్‌రేటును పెంచే పద్ధతిలో యూనిట్‌కు రాయితీతో కూడిన కనీస ఛార్జీని నిర్ణయించాలి. విద్యుచ్ఛక్తిని పొదుపుగా వాడే రైతుకు ప్రోత్సాహకాలనివ్వాలి.

మారుతున్న లోడ్‌కు అనుగుణంగా రోజువారీ విద్యుత్ ఉత్పత్తిని థర్మల్, జలవిద్యుత్‌ను కలిపి ప్లాన్ చేసుకొనే విధానాన్ని కొనసాగించడం సరిపోతుంది. అందువల్ల సీజన్‌నుబట్టి, ఒక రోజులో నిర్ణీతకాలాన్ని బట్టి విద్యుత్ ఛార్జీలను నిర్ణయించడం వల్ల ప్రయోజనం వుండదు. విద్యుత్ ఛార్జీలను నిర్ణయించేటప్పుడు క్రాస్ సబ్సిడీ ఇచ్చేందుకు వినిమయదారు చెల్లించగలిగే సామర్థ్యాన్ని విద్యుత్ నియంత్రణ కమిషన్ పరిగణనలోకి తీసుకోవాలి. విద్యుత్‌ఛార్జీలు ఒక వినిమయదారుని విద్యుత్ వినియోగాన్ని మానుకొనే పరిస్థితికి నెట్టరాదు. విద్యుత్ వ్యవస్థను పనిచేయించడంలో సామర్థ్యాన్ని న్యాయంగా పెంచి, పెద్ద ఎత్తున జరుగుతున్న విద్యుత్ చౌర్యంలో అధికారిక కుమ్మక్కును తగ్గించితే, విద్యుత్ ఛార్జీలను పెంచాల్సిన అవసరమే వుండదు.

**ప్రశ్న: వ్యవసాయరంగంలో విద్యుత్ వినియోగాన్ని పొదుపు చేసుకునేందుకు మీరు చేసిన ప్రయత్నాలను వివరిస్తారా?**

జవాబు: నన్య విప్లవాన్ని నిలకడగా కొనసాగించేందుకు సాగు నిమిత్తం భూగర్భ జలాలను వినియోగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించాయి. విద్యుచ్ఛక్తిని తక్కువ ఛార్జీలకు, ఉచితంగా కూడా సరఫరా చేసేందుకు విద్యున్మండళ్ళను అనుమతించారు. విదున్మండళ్ళు మీటర్లను కూడా తొలగించి, స్లాబ్‌రేట్లను మోటార్ల హార్స్‌పవర్ సామర్థ్యం ఆధారంగా నిర్ణయించాయి. దానితో తమ పంపుసెట్ల నిర్వహణ సామర్థ్యాన్ని రైతులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. తరచుగా విధించే కోతను ఎదుర్కొనేందుకు దోహదం చేస్తుందనే పొరపాటు అవగాహనతో అవసరమైనదానికన్నా అధిక హార్స్‌పవర్‌గల పంపుసెట్లను రైతులు కొనుగోలు చేస్తున్నారు. 3.7 నుండి 2.2 కె.డబ్ల్యు మధ్య 3కె.డబ్ల్యు. శక్తిగల పంపుసెట్టును భారతీయ ప్రమాణాలలో సిఫార్సు చేయనందున, రైతులు ఎంపిక చేసుకునే 3.7 కెడబ్ల్యు సెట్లను సరఫరా చేయడానికే పంపు సెట్ల ఉత్పత్తిదారులు పూనుకొన్నారు. రైతులు సాధారణంగా అవసరమైనదానికన్నా 50 శాతం పెద్దదైన హెడ్‌ను పంపుకు వాడుతున్నారు. 3 హెచ్.పి.కన్నా తక్కువ సామర్థ్యంగల పంపుసెట్‌కు విద్యున్మండలి విద్యుత్ కనెక్షన్‌ను ఇవ్వడంలేదు.

→



## అలెండీ హత్య

లాటిన్ అమెరికా దేశమైన చిలీ అధ్యక్షునిగా ఎన్నికైన సాల్వడార్ అలెండీని 1973 సెప్టెంబర్ 11న సైనిక కుట్రలో కాల్చి చంపారు. మార్క్సిస్టు భావాలు గల అలెండీ దేశాధ్యక్షుడుగా చేపట్టిన సంస్కరణలు గుత్తాధిపతులకు, అంతకుమించి అమెరికా సామ్రాజ్యవాదులకు మింగుడుపడలేదు. అందుకే అత్యంత దుర్మార్గంగా సైన్యాన్ని రెచ్చగొట్టి కుట్ర జరిపించారు. అధ్యక్ష భవనంపై సైన్యం దాడిని అలెండీ వీరోచితంగా ఎదుర్కొని, ఆఖరుకు నేలకొరిగారు. ప్రజాస్వామ్య సూత్రాలు వల్లించే పెట్టుబడిదారుల నిజస్వరూపం ఆవిధంగా వెల్లడైంది. ఆ తర్వాత సైనిక నియంత పినోచిట్-సుదీర్ఘకాలంపాటు నిరంకుశాధిపత్యం సాగించి, చివరకు దిగిపోయారు. ఇప్పుడు ప్రవాసంలో వుండి, నేర విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికీ బ్రిటీష్, అమెరికా సామ్రాజ్యవాదులు ఆయనపట్ల సానుభూతి ప్రదర్శిస్తున్నాయి.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# ప్రగతిపథంలో పేరేచర్ల గ్రామపంచాయతీ



గద్దం రాంబాబు సర్పంచ్ పేరేచర్ల

## మేడికొండూరు మండలం, గుంటూరుజిల్లా.

10వేలకు పైబడి జనాభా కలిగి పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ 4118.07 హెక్టార్లు అవాస ప్రాంతమునకు విస్తరించి యున్నది. గత నాలుగు సంవత్సములలో గ్రామ పంచాయతీచే నిర్వహించబడిన అభివృద్ధి కార్యక్రమాలు

**I రోడ్లు:** 1) గ్రామంలో రు.2.5 లక్షల జె.ఆర్.వై. నిధులతో 6 మెటల్ రోడ్లు నిర్మించబడినవి. 2)రు.2.75 లక్షల పంచాయతీనిధులతో ఒక మెటల్ రోడ్డు, 26 గ్రావెల్ రోడ్లు నిర్మాణం జరిగింది. 3.)రైతులవసతి నిమిత్తం రు.60వేలతో డొంకల అభివృద్ధి, మరియు రు.75వేల రూపాయిలతో ప్రతిపాదనలు మంజూరు. 4)10వ ఆర్థిక సంఘం నిధులు మరియు 30% పంచాయతీ నిధులు రు.3.95 లక్షలతో సైడ్ కాలువలు మరియు మెటల్ రోడ్ల నిర్మాణం జరిగింది. 5) జె.జి.ఎస్.వై. పథకం క్రింద 1999-2000 సం॥నకు రు.2.25 లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నవి. 6) రు. 15 లక్షలతో పేరేచర్ల దోసపాలెం లింక్ రోడ్డు నిర్మాణం జరిగింది.

**II ప్రజారోగ్యం:** 1) 4118.07 హెక్టార్ల పరిధిలో విస్తరించిన గ్రామంలో ప్రతిరోజూ పారిశుధ్యపనుల నిర్వహణ.

2) రు.1.40 లక్షలతో 4 కల్వర్ట్ల నిర్మాణం, 3) లక్ష రూపాయలతో ఎం.పి. గ్రాంట్‌తో డ్రైన్ల నిర్మాణం కొరకు ప్రతిపాదనలు మంజూరు, 4) ఎస్.టి. ఏరియాలో 2 లక్షల రూపాయలతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గ్రాంట్, మరియు 30% ప్రజల విరాళముతో డ్రైన్ల నిర్మాణ ప్రతిపాదనలు.

**III వీధిదీపములు:** 1) గ్రామంలోని వీధులలో 130 మెర్క్యురీ లైట్లు, 210 ట్యూబ్‌లైట్లతో వీధి దీపములు నిర్వహణ

2) కొత్తగా అభివృద్ధి చెందిన గ్రామ వీధులయందు ఎం.ఎల్.ఎ. గ్రాంట్‌తో వేయబడిన విద్యుత్ స్తంభాలకు క్రొత్తగా 40 ట్యూబ్‌లైట్లు సెట్లు ఏర్పాటు జరిగింది.

**IV మంచినీటి సరఫరా :-** 1) ఎస్.సి. కాలనీలో రు.2.75 లక్షలతో మంచినీటి సరఫరా పథకం రెండవదశ నిర్మాణం పూర్తి. 2) గ్రామపంచాయతీచే 54 బోరుపంపులు నిర్వహణ, మరియు కొత్తగా 5 పంపులు ఏర్పాటుకి ప్రతిపాదనలు. 3) 60వేలు రూపాయల ఖర్చులు 3 మంచినీటి బావుల రిపేర్లు. 4) గ్రామమును ఆనుకొని వున్న 3 చెరువులు లోతు చేసి అభివృద్ధి పరచటమైనది.

**V విద్యాభివృద్ధికి కృషి :** 1) గ్రామంలో గల 3 ఎలిమెంటరీ పాఠశాలలను 60వేలరూపాయలతో జె.ఆర్.వై. నిధులతో అభివృద్ధి పరచటమైనది. 2) ఇ.ఎ.ఎస్.గ్రాంట్ రు.3.30 లక్షల ప్రజావిరాళంతో లక్ష రూపాయలతో ఎం.పి.పి. స్కూల్‌కు అదనపు గదులు నిర్మాణం. 3) ప్రస్తుతం ఉన్న ఎం.పి.యు.పి. స్కూల్‌ను హైస్కూల్‌గా అభివృద్ధి పరచడమైనది. అదనపు గదుల నిర్మాణం జరుగుచున్నది. 4) ఆదరణ పథకంలో గ్రామంలో 102 మంది లబ్ధిదారులై యుండుట.

రాబోవు 2సంవత్సరాల కాలంలో గ్రామం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు కృషి చేయుట గ్రామంలో మెటల్ రోడ్లన్నియు సిమెంట్ రోడ్లు, మరియు తారురోడ్లుగా నిర్మాణం చేయుటకు కృషి చేయగలం. పై కార్యక్రమాలన్నియు గ్రామపంచాయతీ సభ్యులు మరియు గ్రామ ప్రజల సహాయ సహాకారములతో చేపట్టి పూర్తి చేయబడుచున్నవి.

## డి. వేణుగోపాలరావు

కార్యనిర్వహణాధికారి, మరియు పంచాయతీ సిబ్బంది.

## గద్దం రాంబాబు,

సర్పంచ్, పేరేచర్ల, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా.
మరియు పంచాయతీ సభ్యులు.

దీనికితోడు 5 హెచ్.పి. పంపుసెట్ ధరకన్నా 3 హెచ్.పి. పంపుసెట్ ధర దాదాపు 5 శాతం మాత్రమే తక్కువ వుండేలా ఉత్పత్తిదారులు నిర్ణయిస్తున్నారు. దీనితో రైతులు 5 హెచ్.పి. పంపుసెట్లను కొని, చాలా తక్కువ సామర్థ్యంతో పని చేయిస్తున్నారు. ఈ కారణాలన్నింటివల్ల వ్యవసాయంలో అవసరమైన దానికన్నా అధికంగా విద్యుచ్ఛక్తి వినియోగం జరుగుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో రేపల్లె మండలం లంకలలో 1998మే, జూన్‌లలో నేను 70 పంపుసెట్ల ఇంపెల్లర్ వ్యాసాన్ని తగ్గించే ట్రిమ్మింగ్ ప్రక్రియను అమలుచేసి, ప్రదర్శించాను. దీనివల్ల అవసరమైన స్థాయిలో నీటిని తోడిపోయడంతో పాటు విద్యుత్, ఎనర్జీ వాడకం 20-25 శాతం మేరకు తగ్గింది. దీనిని విద్యున్మండలి అధికారులు కూడా నిర్ధారించారు. రైతులు సంతృప్తి చెందారు. ఈ మార్పు చేసేందుకు పంపుసెట్టుకు 600 రూపాయల చొప్పున వ్యయం జరిగింది. పొదుపు చేసే విద్యుచ్ఛక్తి రూపంలో ఈ వ్యయాన్ని 5 మాసాలలోనే తిరిగి పొందవచ్చు. ఈ ట్రిమ్మింగ్‌కైన వ్యయం కోసం విద్యున్మండలి రైతు పంపుసెట్టుకు తక్కువ సామర్థ్యం రేటింగ్ ఇవ్వాలి. అవసరమైన అన్ని పంపుసెట్లకు ఆ విధంగా ట్రిమ్మింగ్ చేస్తే యూనిట్‌కు 2రూపాయలు చొప్పున పొదుపుచేయబడిన దాదాపు 25 శాతం విద్యుచ్ఛక్తి కింద ఏడాదికి 202 కోట్ల రూపాయల మేర పొదుపుకాగలదు. అంతేగాక వ్యవసాయరంగానికి విద్యుత్ ఛార్జీలపై ప్రభుత్వమిచ్చే సబ్సిడీ వ్యయం కూడా తగ్గుతుంది. కృష్ణాజిల్లా అవనిగడ్డ సమీపంలో ఎడ్లలంక గ్రామంలో 13 హెచ్.పి.తో 35ఎకరాలలో చెరకును సాగుచేయవచ్చునని 1997 జులైలో ప్రజల, పత్రికల వారి ముందు నిరూపించాను. 3 హెచ్.పి. రెండు, 5 హెచ్.పి, 2హెచ్.పి. సామర్థ్యంగల పంపుసెట్లతో ఆవిధంగా ప్రదర్శించి, నిరూపించాను. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాను. అయినా ప్రభుత్వం ఈ మార్పులకు అనుమతించకుండా నిర్లక్ష్యం చేసింది.

**ప్రశ్న: పంపిణీ నష్టాలను తగ్గించేందుకు ఏమి చర్యలు తీసుకోవాలి?**

జవాబు: 1996-97నాటి లెక్కల ప్రకారం 33 కె.వి. ఫీడర్‌లైన్‌సగటున 20 కి.మీ. వుండగా, 11 కె.వి. ఫీడర్‌లైన్ సగటున 33.8 కి.మీ.గా వుంది. పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ నుండి 415 ఓల్టేజీ ఫీడర్ సగటు దూరం 2.73 కి.మీ. ఎక్కువగా వున్నట్లు కన్పిస్తున్నది. పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ సగటు లోడ్ 22 శాతం మాత్రమే. కొన్ని పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లను కొన్నిసార్లు ఓవర్‌లోడ్ చేయడం వల్ల ఇతర ట్రాన్స్‌ఫార్మర్లు చాలా తక్కువగా లోడ్ అవుతున్నాయి. పంపిణీ నష్టాలు అధికంగా వుండడానికి ఇవి కారణాలు. పంపిణీ నష్టాలను తగ్గించేందుకు 11 కె.వి. లైను పొడవును తగ్గించడానికి 33 కె.వి. సబ్‌స్టేషన్ల సంఖ్యను పెంచాలి. ఇతర అంశాలకు ప్రాధాన్యతనిచ్చే బదులు గ్రామీణ పంపిణీకి 33 కె.వి. సబ్‌స్టేషన్‌ను లోడ్ కేంద్రానికి సమీపంలో ఏర్పాటు చేయాలి. సగటులోడ్‌ను, 415 ఓల్టేజ్ ఫీడర్ల లైను పొడవును తగ్గించేందుకు తక్కువ సామర్థ్యంగల పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను పెంచాలి. ఇది సగటులోడింగ్‌ను మెరుగుపరచి, పంపిణీ చేసిన ఎనర్జీ నష్టాలను తగ్గిస్తుంది. ప్రస్తుతం సరఫరా చేస్తున్న విద్యుచ్ఛక్తి విలువలో ఏటా కనీసం 10 శాతం మేరకు ప్రసార, పంపిణీ నష్టాలను తగ్గించేందుకు ట్రాన్స్‌కో కృషి చేయాలి. దీనివల్ల 1000 మిలియన్‌యూనిట్ల మేరకు ఎనర్జీ ఆదా అవుతుంది.

**ప్రశ్న: సబ్సిడీ విధానంపై మీ అభిప్రాయమేమిటి? దీనికి ప్రాతిపదిక ఏమిటి?**

జవాబు: ఈ దశాబ్దంలో దేశంలోని విద్యున్మండళ్ళకన్నిటికి సబ్సిడీ రూపంగా అవి చూపించిన పూర్తి నష్టాలకే గాకుండా వాడకంలో వున్న వాటి ఆస్తుల విలువపై అదనంగా 3శాతం ఆదాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన మేరకయ్యే సబ్సిడీ మొత్తాలనే అవి విద్యున్మండళ్ళకు సమకూర్చాలి. ప్రధానంగా వ్యవసాయరంగానికి, దిగువస్థాయిలో గృహ విద్యుత్ వినియోగదారులకే ప్రభుత్వాలు సబ్సిడీలనివ్వాలని నిర్ణయిస్తున్నాయి. అయితే, ఆసబ్సిడీలకే పరిమితంగాకుండా విద్యున్మండళ్ళు చూపిన మొత్తం నష్టాలకు ప్రభుత్వాలు సబ్సిడీలనిస్తున్నాయి. అనగా, అసమర్థత, అవినీతి, విద్యుత్ చౌర్యాలకు కూడా ప్రభుత్వాలు సబ్సిడీలనిస్తున్నాయి.

**ప్రశ్న: సింగిల్ ఫేజ్ కనెక్షన్లు తీసుకొనేందుకు రైతులు సుముఖంగా లేరని ట్రాన్స్‌కో ప్రచారం చేస్తున్నది. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?**

జవాబు: విద్యుచ్ఛక్తి రంగం పునర్నిర్మాణం, ప్రైవేటీకరణ, ఛార్జీలపై మార్గదర్శక సూత్రాలను రూపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ హైఓల్టేజ్ పంపిణీ విధానాన్ని సిఫార్సు చేసింది. ఈ పథకం ప్రకారం త్రీఫేజ్ మోటార్ల బదులు సింగిల్ ఫేజ్ మోటార్లను వాడాలి. ఈ విధమైన హై ఓల్టేజ్ పంపిణీ విధానం సమర్థవంతమైనది, పొదుపైనది అని ఉన్నతస్థాయి కమిటీ పేర్కొన్నది. వాస్తవానికి, సింగిల్ ఫేజ్ మోటార్ సమర్థవంతమైనది గాని, పొదుపైనదిగాని కాదు. ఉత్తర అమెరికాలో పంపిణీ పద్ధతుల ఆధారంగా సిఫార్సు చేయబడిన ఈ విధానం మనదేశ పరిస్థితులకు సరిపోదు. ఈ విధానంలో విద్యున్మండలి తన పెట్టుబడిలో పొదుపు చేసుకొనే స్వల్ప మొత్తానికి గణనీయంగా విద్యుచ్ఛక్తిని నష్టపోవాల్సి వస్తుంది. మరోపక్క రైతు అధిక పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. త్రీఫేజ్ మోటార్లు 78.8శాతం సామర్థ్యంతో పనిచేస్తాయి. సింగిల్ ఫేజ్ మోటార్లు 69.1శాతం సామర్థ్యంతో పనిచేస్తాయి. విద్యున్మండలికి ఈ విధానంలో 15 నుండి 20 శాతం మేరకు పెట్టుబడి ఆదా అవుతుంది. అయితే, రైతుకు 30శాతం మేరకు అదనపు వ్యయభారం పడుతుంది. విద్యున్మండలికి 453 రూపాయల మేరకు పొదుపైతే, రైతుకు 630రూపాయల మేరకు అదనపు వ్యయం అవుతుంది. ఈ విధానంలో 5 హెచ్.పి. మోటారును ఏడాదికి 1200 గంటలు పనిచేయిస్తే పంపిణీ నష్టం 3శాతం మేరకు 180 యూనిట్లు తగ్గుతుంది. అయితే, రైతు అదనంగా 984 యూనిట్లను వినియోగించాల్సి వస్తుంది. ఆ విధంగా ఏడాదికి 804 యూనిట్ల మేరకు నష్టం వాటిల్లుతుంది. యూనిట్‌కు 2 రూపాయల చొప్పున లెక్కగట్టినా 1608 రూపాయల నష్టం వాటిల్లుతుంది. ప్రస్తుతమున్న శ్లాబ్‌రేటు ఛార్జీల విధానంలో రైతు అదనంగా చెల్లించేదేమీ లేనందున విద్యున్మండలికి పంపుసెట్టుకు 1046 రూపాయల చొప్పున నికరంగా నష్టం వాటిల్లుతుంది. అదనంగా వాడాల్సి వచ్చిన విద్యుచ్ఛక్తికి కూడా యూనిట్‌కు 2రూపాయల చొప్పున రైతు చెల్లించాల్సి వస్తే రైతుకు అయ్యే అదనపు వ్యయం 2598 రూపాయలవుతుంది. వ్యవసాయ రంగంలో 3 హెచ్.పి.కన్నా తక్కువ సామర్థ్యంగల పంపుసెట్లకు విద్యున్మండలి సర్వీసు కనెక్షన్లనీయడం లేదు. 2 హెచ్.పి. కన్నా అధిక సామర్థ్యంగల సింగిల్ ఫేజ్ మోటార్లను దేశంలో స్థిరపడిన ఉత్పత్తిదారులెవరూ తయారుచేయడం లేదు. ఈ నష్టదాయక ఫలితాలదృష్ట్యా వ్యవసాయానికి సింగిల్ ఫేజ్ కనెక్షన్లు తీసుకొనేందుకు రైతులు ఇష్టపడటం లేదు.

*

## దేవుడి పై టి.వి. ప్రాబల్యం

టెలివిజన్ వల్ల జరుగుతున్న సమయహరణం, దుష్ప్రభావం గురించి ఈనాడు పలువురు ఆందోళన చెందుతున్నారు. కాని బ్రిటన్‌లో 1965లోనే ఆ పరిస్థితి ఎదురైంది. ఆ ఏడాది సెప్టెంబర్‌లో ఎ.బి.సి. టెలివిజన్ 2211 మందిపై ఒక సర్వే జరపగా మూడింట రెండువంతుల మంది తాము దేవుళ్ళని నమ్ముతామని చెప్పారు. 14 శాతం ఎటూ చెప్పకుండా వుండిపోగా, 2 శాతం మంది నమ్మకం లేదన్నారు. అయితే టి.వి. వచ్చాక ఆదివారం చర్చికి వెళ్ళడం లేదని సర్వేలో వెల్లడైంది. 14 శాతం మాత్రమే చర్చికి వెళ్ళగా, 79 శాతంమంది టి.వి. చూస్తూ గడిపారన్నారు. 1957 -1965 మధ్య చర్చికి వెళ్ళే వారి సంఖ్య 14 శాతం తగ్గగా, టి.వి. వీక్షకుల సంఖ్య 49 శాతం పెరిగింది. అంటే దేవుడికన్నా మీడియాదే పైచేయి అన్న మాట!

నూతన సంవత్సర శుభాకాంక్షలు

# పంచాయతీరాజ్ శాఖ

## గ్రామీణ నీటిసరఫరా విభాగం

### నర్సరావుపేట డివిజన్,
### గుంటూరుజిల్లా

- మాన్యశ్రీ డా॥ కోడెల శివప్రసాదరావుగారి కృషితో నర్సరావుపేట గ్రామీణ నీటిసరఫరా కార్యాలయ పరిధిలోగల 20మండలాలలో అనేక గ్రామాలకు రక్షిత మంచినీటిపథకాలు, ఎస్.సి., ఎస్.టి. కాలనీలకు పైప్‌లైన్ల నిర్మాణం జరుగుచున్నాయి.
- నర్సరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఫ్లోరిన్ నీటితో ఇబ్బందిపడుతున్న 40 గ్రామాలలో సబ్ మిషన్ ప్రోగ్రాంక్రింద సుమారు రూ.9.00 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన రక్షిత మంచినీటిపథకాలు 2000 సం॥ జూన్ నెల నాటికి పూర్తిచేసి రక్షిత మంచినీరు సరఫరా చేయబడును.
- వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో సబ్ మిషన్ ప్రోగ్రాం క్రింద 56గ్రామాలకు సుమారు రూ.7 కోట్ల రూపాయల వ్యయంతో రక్షిత మంచినీటి పథకాల నిర్మాణం పూర్తయింది. పై అన్ని గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా జరుగుతున్నది.
- గురజాల అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.5కోట్ల రూపాయల వ్యయంతో మంచినీటి పథకం మంజూరయింది. సదరు పనిని వెంటనే ప్రారంభించి 2000 సంవత్సరం ఆఖరుకు పూర్తిచేయుటకు చర్యలు తీసుకోవడమైనది.
- డివిజన్‌లో నార్మల్ ప్రోగ్రాం క్రింద రూ.10.02 కోట్ల రూపాయల వ్యయంతో 96 గ్రామాలకు మంచినీటి వసతి 2000 సంవత్సరంలో పూర్తిచేయుటకు అన్నిచర్యలు తీసుకోవటమైనది.
- వివిధ మండలాలలో 32 గ్రామాలకు మంచినీటి పథకం మరియు పైప్‌లైన్ల విస్తరణ కొరకు రూ.8.29 కోట్లతో ప్రజల భాగస్వామ్యంతో పైలెట్ ప్రాజెక్ట్‌క్రింద ప్రతిపాదనలు సమర్పించటమైనది.

**పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతిపాదనలు**

కరువు ప్రాంతమైన మాచర్ల నియోజకవర్గంలోని ఈక్రింది మండలాలలో శాశ్వత మంచినీటి సరఫరా నిమిత్తం ప్రతిపాదనలు పంపించటమైనది.

**మాచర్ల మండలం:**

నాగార్జునసాగర్ రిజర్వాయర్ అనుపునుండి రూ.3 కోట్లు

**వెల్దుర్తి మండలం:**

జెర్రివాగునుండి రూ.12కోట్లు

**దుర్గి మండలం:**

బుగ్గవాగు రిజర్వాయర్‌నుండి రూ.3కోట్లు

**పి. వెంకటరత్నం**

కార్యనిర్వాహక ఇంజనీరు
పంచాయతీరాజ్‌శాఖ
గ్రామీణ నీటి సరఫరా విభాగం
నర్సరావుపేట డివిజన్




# కార్లకు కొత్త రూపు ఊపు

మానవులకు కావాల్సిన ఆహారం, బట్టలు, ఇల్లు అయాచితంగా ప్రకృతిలో లభించవు. ప్రకృతిలో లభించే ముడి పదార్థాలనుండి మానవ ఉపయోగ వస్తువులను ఉత్పత్తి చేసుకోవాల్సి వుంటుంది. ముడి సరకులు ఒకే చోట లభ్యంకావు. ఉత్పత్తి అయిన వస్తువులు అక్కడే ఉపయోగించబడవు. ఈ ఉత్పత్తి కార్యక్రమంలో మానవ శ్రమ కీలకమైంది. ఉత్పత్తి జరిగే స్థలం వేరు. మానవులు నివసించే స్థలం వేరు. అందువల్ల సరకులు, మానవులు అటు,యిటూ పయనించవలసి వుంటుంది. నాగరికత పెరుగుతున్న కొలది ఈ ఉత్పత్తి అత్యున్నత స్థాయికి చేరుకుంటుంది. దానితో రవాణా కూడా అత్యున్నత స్థాయికి చేరుకుంటుంది.

రవాణా ప్రధానంగా నాలుగురకాలు, సముద్ర, నది నౌకారవాణా, రైలు రవాణా, రోడ్డు రవాణా, వాయురవాణాలు, ఈ రవాణా మార్గాల్లో నౌకారవాణా, వాయురవాణా ప్రధానంగా దేశాల మధ్య జరుగుతూ వుంటుంది. రైలు రవాణా, రోడ్డు రవాణా దేశంలో అంతర్గతంగా వుంటుంది. సహజంగానే ఈ మిలీనియం నాగరికతాభివృద్ధి ఆయాదేశాలకు పరిమితమైంది. అందువల్ల వీటి అభివృద్ధి చాలా వ్యత్యాసాలు వున్నాయి. ఈ మిలీనియం చివరి దశాబ్దంలోనే ప్రపంచీకరణ ప్రక్రియ ప్రారంభం అయింది. అందువల్ల రవాణా అభివృద్ధి వేగం, పరిమాణం దేశంలో అంతర్గతంగా జరుగుతుంది. అందువల్ల సహజంగానే రైలు రవాణా, రోడ్డు రవాణా బాగా అభివృద్ధి అయ్యింది.

రాతి యుగం కాలంలో తమకవసరమైన సరకులను కట్టెలపై తోసుకుంటూ తెచ్చేవారు. క్రీ.పూ. 3000 సంవత్సరం నాటికి జంతువులను మచ్చిక చేసుకొని వాటి శక్తిని అటు ఉత్పత్తి లోనూ, రవాణాలోనూ ఉపయోగించడం జరిగింది. చక్రం ఉపయోగించి పశుశక్తితో నడిచే యిళ్ళు వచ్చాయి. అలాగే నౌకలు గూడా కట్టెలతో ఏర్పడ్డ తెరచాపలతో గాలివాటుగా నడిపే నౌకలువచ్చాయి. 1800 శతాబ్దంవరకు ఈ రవాణా సాధనాలే ప్రధాన సాధనాలుగా వున్నాయి. 1804లో రిచ్చర్డ్ ట్రెనీథిక్ అనే అతను ఆవిరి శక్తితో నడిచే తొలి సాధనాన్ని కనుగొన్నారు. అది 1825 నాటికి రైల్వేగా రూపాంతరం చెందింది. డార్లింగ్ టేన్ నుండి స్టాక్‌హోమ్ వరకు ప్రథమ రైల్వేను ఇంగ్లాండులో నిర్మించారు. 1839లో ప్రథమంగా పైడిల్ తొక్కి నడిపే సైకిల్‌ను కనుగొన్నారు. 1880లో అంటే సరిగ్గా 120 సంవత్సరాల క్రితం మోటారుకారు యొక్క ఆవిష్కరణ జరిగింది. 1776లో స్టీంతో నడిచే నౌకను కనుగొన్నారు. 1800 శతాబ్దం నాటికి స్టీం నౌకలు సర్వసాధారణం అయ్యాయి. 1700 టేల్ వేడిగాలిని నింపి బెలూన్‌ను పైకి పంపారు. అదే సూత్రంపై ఆధారపడి 1903లో రైట్ సోదరులు విమానాన్ని ఆవిష్కరించారు. 1950లో రోడ్లపై నడిచే ట్రాంబళ్ళు వచ్చాయి.

### ప్రధాన రవాణా సాధనం

మోటారు కారు నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలోనూ ప్రయాణికుల కోసం, సరుకుల రవాణా కోసం వినియోగించడం జరుగుతున్నది. కార్ల ఉత్పత్తి, వినిమయం యొక్క సూచిక ఆదేశం యొక్క జీవన ప్రామాణిక సూచకగా పరిగణించబడ్తున్నది. కార్ల ఉత్పత్తిలో పలు రకాలు వచ్చాయి. సరుకులు రవాణా కోసం భారీ వాహనాలు, చిన్న టెంపోలు వున్నాయి. ప్రయాణీకుల కోసం బస్సులు,కార్లు వచ్చాయి. కార్లలలో అయాదేశ రోడ్లకు అనుగుణమైన వివిధ మోడల్స్ వచ్చాయి. కార్లతో జీపులు వచ్చాయి. విలాసవంతమైన కార్లు వచ్చాయి. చిన్నకార్లు వచ్చాయి. స్పోర్ట్స్ కారులు కూడా వచ్చాయి. నేడు ప్రపంచంలో అత్యధికంగా కార్లను ఉత్పత్తి చేసి, వినియోగిస్తున్న దేశాలలో అమెరికా, జపాను, ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వున్నాయి. జపానులో 68 శాతం జనాభా, అమెరికాలో 73 శాతం జనాభా కార్లను స్వయంగా →

### తొలి టెస్ట్‌ట్యూబ్ బేబి

ప్రపంచంలో తొలి టెస్ట్‌ట్యూబ్ బేబీ బ్రిటన్‌లో 1978 జులై 26న జన్మించింది. అయిదు పౌండ్ల 12 ఔన్సుల బరువుగల ఆపాపకు లూసీబ్రౌన్ అని నామకరణం చేశారు. తల్లి, బిడ్డలు క్షేమంగా వున్నారని ఈ పరిశోధనకు ఆధ్వర్యం వహించిన పాట్రిక్ స్టెప్టో చెప్పారు. 1977 నవంబర్‌లో తల్లి గర్భకోశంలో పిండాన్ని ప్రవేశపెట్టారు. స్టెప్టో దాదాపు 12 ఏళ్ల పరిశోధనల తర్వాత ఈ విజయం సాధించారు. ఇందుకు సంబంధించిన వార్తలను 3 లక్షల పౌండ్లకు ముందే విక్రయించి, ఆ మొత్తాన్ని లూసీ భవిష్యత్తుకోసం కేటాయించారు.

కలిగివున్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో నేడు కారు కలగివుండటం కనీస అవసరంగా వుంది. 150కి పైగా వున్న అభివృద్ధి చెందుతూన్న దేశాలలో నేటికి ఇది విలాస చిహ్నంగానే వుంది. అమెరికా, జపాను లాంటి అభివృద్ధి చెందిన ఒ.ఇ.సి.డి. 20 దేశాలలో సరాసరి సరుకుల రవాణా 87 శాతం, ప్రయాణికుల రవాణా 93 శాతం కార్ల ద్వారానే జరుగుతూ వుంది.

అభివృద్ధి చెందుతూన్న దేశాలలో కార్లవినియోగం పెరిగింది. దానికి ఇంధనం పెట్రోలు, డీజిలు, ఈ దేశాలలో విస్తారంగా వుంది. అయితే ఇంకా విస్తారంగా అభివృద్ధి చెందుతున్న దేశాలైన గల్ఫ్ దేశాలలో అయిల్ నిక్షేపాలు పుష్కలంగా వున్నాయి. ప్రపంచంలో వినియోగించబడ్తూన్న పెట్రోలు, డీజిల్‌లో 51 శాతం గల్ఫ్ దేశాలనుండి సప్లయి కాబడ్తూన్నదంటే ఆశ్చర్యకరం కాదూ. అయితే ఈ నిక్షేపాలు తరగిపోకుండా, ఎప్పటికప్పుడు పునురుత్పత్తి అయ్యేవికాదు. ఎప్పటికయినా ఈ నిక్షేపాలు నిండుకొంటాయి. అప్పుడు ఏమిటి అనేది నేడు ఆటోమొబైల్ పరిశ్రమముందు, మానవాళి ముందు వున్న ప్రధాన సమస్య.

### ఇండియాలో ఆటోమొబైల్ స్థానం

స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో అంటే 1952లో దేశం మొత్తం ప్రయాణీకుల రవాణా, సరుకుల రవాణాలో రైల్వేలు 37 శాతం, 85 శాతం వుండింది. ప్రయాణీకుల రవాణాలో 56 శాతం బళ్ళలో జరిగేది. మిగతా ది ఇతర రవాణా సాధనాలు అంటే గుర్రపు సవారి, ఆటోమొబైల్ ద్వారా జరిగేది. 1999 సంవత్సరంలో ఈ శాతాలు తారుమారు అయ్యాయి. ప్రయాణీకుల రవాణాలో రైల్వేలు 30 శాతం కాగా, 60 శాతం ఆటోమొబైల్ ద్వారా మిగతా 10 శాతం ఇతర రవాణా సాధనాల ద్వారా జరుగుతుంది. అలాగే సరకుల రవాణాలో రైల్వేల శాతం 40 శాతానికి తగ్గింది. 50 శాతానికి పైగా ఆటోమొబైల్ ద్వారా జరుగుతుంది. క్రమంగా భూతల రవాణాలో బళ్ళ రవాణాస్థానాన్ని ఆటోమొబైల్ ఆక్రమించుకుంది. రైల్వేలు ఆటోమొబైల్ ముందు పోటీకి నిలబడ లేక పోతున్నాయి.

స్వాతంత్ర్యానంతరం ఇటలీకి చెందిన ఫియట్ కంపెనీ కార్లను ఉత్పత్తి చేసేది. తర్వాత కాలంలో ప్రభుత్వ రంగ సంస్థ మారుతి ఉద్యోగ్ లిమిటెడ్ ఆరంభమైంది. తర్వాత జపానుతో జాయింట్ కంపెనీగా మారింది. చిన్నకార్ల ఉత్పత్తిలో అమ్మకంలో 85 శాతం మారుతి ఉద్యోగ్ లిమిటెడ్ కలిగి వుంది. ప్రైవేటు రంగంలో టాటా, మహేంద్ర, అండ్ మహేంద్ర, కిర్లోస్కర్, బజాజ్‌కంపెనీ లు ఆటోరంగంలో ముందుకు వచ్చాయి. ముఖ్యంగా ఈకంపెనీలు భారీ వాణిజ్యవాహనాలను, జీపులను, ట్రాక్టర్లను, మోటారు సైకిళ్ళను ఉత్పత్తి చేయ్యడం జరిగింది.

1991లో సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చెయ్యడం ఆరంభించబడింది. ఆ విధానాల ఫలితంగా ప్రపంచీకరణం చెయ్యబడింది. ఫలితంగా కార్లను ఉత్పత్తిచేసె ప్రపంచ ప్రఖ్యాత బహుళ జాతి కార్పొరేషన్లు అయిన జనరల్ మోటార్స్, హోండా, దేవూ లాంటి కంపెనీలు ఇండియన్ కంపెనీలతో కలిసి జాయింటు కంపెనీలు స్థాపించాయి. గతంలో కొద్ది మోడల్స్ మార్కెట్‌లో కనబడేవి. కాని నేడు వినియోగదారులు తమ ఇష్టం వచ్చిన మోడల్‌కారును ఎన్నుకునే స్థితిలో మార్కెట్ వుంది. జనరల్ మోటార్స్ లాంటి బహుళజాతి కార్పొరేషన్లు చిన్న కార్ల మార్కెట్‌లో మారుతికి వున్న గుత్తాధిపత్యాన్ని బ్రద్దలు గొట్టే ప్రయత్నం చెయ్యడం లేదు. ఎందుకంటే మారుతి-800 సిసి, ధరలో పోటీ పడిపోవటం ప్రస్తుతం సాధ్యం కాదని ఈ కంపెనీలు భావిస్తున్నాయి. మారుతి -1000 జెన్‌లాంటి, పోటీపడి మధ్యస్థ రకానికి చెందిన కార్లను ఈ బహుళజాతి కార్పొరేట్లు ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ కార్పొరేట్ల నుండి ఓపెల్, ఆస్ట్రా, ఎస్కార్ట్, హోండా, మాటిజ్, సాంత్రో, ఇండికా లాంటి పేర్లతో వివిధ మోడల్స్‌తో ఆకర్షణీయమైన రంగులతో హంగులతో మార్కెట్‌లోకి వస్తున్నాయి. అయితే 1998-99 సంవత్సరం లోనే ఈ కార్లు మార్కెట్‌లోకి వచ్చాయి. అయితే ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో వుండటం వల్ల అమ్మకాలు ఆకర్షణీయంగా లేవు. అందువల్ల ఒకకారు కొంటే ఆకర్షణీయమైన బహుమానాలు కంపెనీలు ప్రకటించాయి. మారుతి ఉద్యోగ్ లిమిటెడ్ ఒక బంగారు నాణెం ప్రకటించింది.

→

## కాలం కాపలా

వెనుక తిరిగి చూసుకునే
అలవాటే లేదునాకు
అర నిమిషం దాటేసరి
కదే నాకు గత శతాబ్ది

ఎంచేతనంటే భవిష్యత్తు మీదే
ఎప్పుడూ నా నిఘావుంటుంది.
ఇవాళ కంటే రేపే
ఎంతో బాగుంటుందంటాను నేను

వెళ్ళు జాబిల్లీ వెళ్ళు
కవులను కదిలించడం అంటే
కాలం డొంకంతా అమాంతం
కదిలించడమే అవుతుంది.

ఇదిగో జాబిల్లినీవు
సముద్రం మీద సంతకం చేసేపుడు
గాలి దాన్ని చెరిపేయకుండా
కాలమే కాపలాకాస్తుందిలే

\- శ్రీ శ్రీ

క్రేన్ గ్రూప్ వారి నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు...

రెండు దశాబ్దాలుగా మీ అభిమానాన్ని
చూరగొన్న స్వచ్ఛమైన,
రుచికరమైన తాజా

# దుర్గా నెయ్యి

ఇప్పుడు రూ.2/- ప్యాక్‌లో
కూడా లభ్యం

## వనితాస్ ఇన్‌స్టెంట్ కర్రీ మసాలా

నూనె ఉల్లిపాయలతో పాటు
అన్నిమసాల దినుసులు కలసిన

## మహామసాల

మీరు ఇంకేమీ కలుపనవసరము లేదు.
తగుపాటి నీరు మరియు మసాల కలిపి
ఉడక పెట్టటమే!
చికెన్, మటన్ మరియు ప్రాన్స్ లేక
కూరగాయలకు మసాల నూరుకునే శ్రమలేదు.




ఇవి క్రేన్ గ్రూప్ వారి విశిష్ట ఉత్పాదనలు....

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

**Millennium**

ఎందరో మిలీనియం
మహనీయులు తమ
మేదస్సు, కృషి, శ్రమ,
పట్టుదలతో పరిశోధనలు
చేసి, ఈ 21వ శతాబ్దపు
పూల బాటలలో మన
మంతా శాంతి సౌకర్యలతో
పయనించుటకు, తమ
జీవితాలను త్యాగం చేశారు.
ఆ చిరస్మరణీయుల ఆశయాలకు
ఆదర్శంగా నిలవాలని
ఆకాంక్షిస్తూ....



**ఆలపాటి రాజేంద్రప్రసాద్**

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

రైతు సోదరులారా !

మీ పంటలపై జింకు లోపం రాకుండా
భూమిలో వేయుటకు సరికొత్త సూత్రీకరణ

# మెటావిన్




మెటావిన్.... మెటావిన్.... రైతుకు నేస్తం
మెటావిన్... మెటావిన్.... పంటకు శ్రేష్ఠం

న్యూ కెమికల్ కార్పోరేషన్

ప్లాట్ నెం. : 8 & 9, C.I.E., గాంధీ నగర్,
బాలానగర్, హైదరాబాద్ - 37, ఫోన్ : 3091877.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

# ప్రగతి పథంలో ముట్లూరు గ్రామపంగాయితీ వట్టి చెరుకూరు, మండలము, గుంటూరు జిల్లా.

శ్రీ యం.యం. సుభాని,
కార్యనిర్వహణాధికారి

డా. కె.శివప్రసాదరావు
ఎమ్.ఎల్.ఎ., నర్సరావుపేట

శ్రీమతి వి.మహేశ్వరి
సర్పంచ్.

డా. యమ్.పెదరత్తయ్య
ఎమ్.ఎల్.ఎ., ప్రత్తిపాడు

శ్రీ వి. సుబ్బారావు
గౌరవ సలహాదారులు

## యీ పంచాయతీ సర్పంచ్ మరియు సభ్యులతో ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

శ్రీమతి జి. రాణి
1వ వార్డు మెంబరు

శ్రీ మొవ్వారాజేష్ కుమార్
14వ వార్డు మెంబరు

### 1998-99 సం లో గ్రామ పంచాయతి నిధులతో చేసిన పనులు

| | | |
|---|---|---|
| 1. మెటల్ రోడ్డు | : రూ. | 47,000 |
| 2. గ్రావెల్ రోడ్డు, బావుల మరమ్మతులు ఆర్.సి.సి. తూములు ఏర్పాటు చేయుట | : రూ. | 1,50,000 |

### జె.ఆర్.వై. నిధులతో చేసిన పనులు

| | | |
|---|---|---|
| 1. రోడ్డు నిర్మాణమునకు | : రూ. | 90,000 |
| 2. గ్రామ చావిడి నుండి సీతాగుండం చెఱువు వరకు ప్రక్క కాలువ నిర్మాణం | : రూ. | 1,00,000 |
| 3. భావులకు ప్లాట్ ఫారములు ఏర్పాటు | : రూ. | 65,000 |

శ్రీమతి కన్న ఫాతిమా
2వ వార్డు మెంబరు

శ్రీ యొద్దూరి దాసు
ఉప సర్పంచ్
13వ వార్డు మెంబరు

### టి.ఎఫ్.సి. గ్రాంటు పనులు

| | | |
|---|---|---|
| 96-97 & 97-98 నిధులతో షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణము | : రూ. | 2,70,000 |

### జన్మభూమి నిధులతో (70% + 30%)

| | | |
|---|---|---|
| 1. 3వ జన్మభూమిలో జిల్లా వాగుపై సైఫన్ నిర్మాణము | : రూ. | 5,00,000 |
| 2. 6వ జన్మభూమిలో పశువుల ఆసుపత్రి రిపేరు | : రూ. | 50,000 |
| 3. ఎలిమెంటరీ పాఠశాల నుండి హరిజనవాడ మాలపల్లెకి రోడ్డు (6వ జన్మభూమి) | : రూ. | 30,000 |
| 4. జిల్లా పరిషత్ రోడ్డు నుండి హరిజనవాడ మాలపల్లె ఎలిమెంటరీ పాఠశాల వరకు రోడ్డు | : రూ. | 1,00,000 |
| గా॥ శ్రీ రాయపాటి సాంబశివరావు యం.పి. గారి గ్రాంటుతో వీధి దీపముల విస్తరణ | : రూ. | 1,20,000 |
| గా॥ శ్రీ మాకినేని పెదరత్తయ్య యం.ఎల్.ఏ గారి గ్రాంటుతో వీధి దీపముల విస్తరణ | : రూ. | 1,00,000 |

శ్రీమతి వెనిగళ్ళ రమణ
3వ వార్డు మెంబరు

శ్రీ పి. శ్రీనివాసరావు
12వ వార్డు మెంబరు

శ్రీ వి.కోటేశ్వరరావు
4వ వార్డు మెంబరు

శ్రీమతి ఆర్.సామ్రాజ్యం
11వ వార్డు మెంబరు

శ్రీ వి. పుల్లారావు
5వ వార్డు మెంబరు

శ్రీ యస్.సుబ్బారావు
6వ వార్డు మెంబరు

శ్రీ వి.సత్యనారాయణ
7వ వార్డు మెంబరు

శ్రీమతి గోవిందు సుశీల
8వ వార్డు మెంబరు

శ్రీ యస్. వీరస్వామి
9వ వార్డు మెంబరు

శ్రీ గడ్డం అంతయ్య
10వ వార్డు మెంబరు

మరో కంపెనీ ఇంట్లో అవసరపడే సరుకులను ఇస్తానని చెప్పింది.

మరో కంపెనీ విహారయాత్రలకు ఫ్రీ టికెట్లను ప్రకటించింది. మాంద్యస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం, ఆర్థిక సంస్థలు తక్కువలో, కొన్ని సందర్భాలలో కొంతకాలం పాటు ఎలాంటి వడ్డీ లేకుండా రుణాలు యివ్వడం జరిగింది. ఆర్డరు యివ్వటమే ఆలస్యం నయాపైసా చెల్లించక పోయినా కార్లు సప్లయి చెయ్యడం జరిగింది.

అయితే 1999-2000 సంవత్సరంలో పరిస్థితి భిన్నంగా వుంది. ఈ సంవత్సరం ప్రథమ 6 మాసాల్లో 3 లక్షల కార్లు అమ్ముడుపోయాయి. 1998-99 ప్రథమ అర్థ భాగంలో 2,05,087 కార్లు అమ్ముడు పోయాయి. దీనిలో 1,73,000 కార్లను మారుతి ఉద్యోగ్ లిమిటెడ్ అమ్మింది. అంటే 85 శాతానికి పైగా మారుతివారు అమ్మారు. 1999-2000 ప్రథమ అర్థ భాగంలో 50 శాతం అమ్మకాలు పెరిగాయి. మొత్తం 3 లక్షలల్లో 2 లక్షలు కార్లు మారుతి ఉద్యోగ్ లిమిటెడ్ అమ్మింది. మిగతావి అంటే 1 లక్షకార్లు నూతన జాయింట్ కంపెనీలు అమ్మాయి. అంటే మారుతి ఉద్యోగ్ లిమిటెడ్ గుత్తాధిపత్యం 85 శాతం నుండి 66 శాతానికి తగ్గింది.

స్వాతంత్ర్యానంతరం ఈ 53 సంవత్సరాల్లో మధ్య తరగతి వర్గం బాగా పెరిగింది. వారు 20 శాతం వుంటారని భావించుతున్నారు. అంటే సుమారు 20 కోట్ల మంది వుంటారన్న మాట. ఈ మార్కెట్‌ను కొల్లగొట్టాలని కార్లను ఉత్పత్తి చేసే భారీ బహుళజాతి కార్పొరేషన్లు భారత దేశంలోకి అడుగుపెట్టాయి. అయితే ఈ మార్కెట్ యొక్క కొనుగోలు శక్తిని అతిగా అంచనా వేసామని ఈ కంపెనీలు భావిస్తున్నాయి. దానికి తోడు ఈ కంపెనీలు ఉత్పత్తి ఆరంభించబడిన సంవత్సరం ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో వుంది. 1999-2000 సంవత్సరంలో మాంద్యం తొలగుతున్న సూచనలు గోచరిస్తున్నాయి. ఫలితంగా కార్ల అమ్మకాలు పెరిగాయి. అయినప్పటికీ ఈ మార్కెట్ కొల్లగొట్ట టానికి పలుకంపెనీలు పాటుపడ్తున్నాయి. ఇప్పటికే

1936 ఆగస్టు 25: బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి) డమ్మి బొమ్మలతోపాటు శబ్దాన్ని కూడా రప్పించడాన్ని చూసేం దుకు 7000 మంది లండన్‌లో గుమిగూడారు. అంతకు ముందు బొమ్మలు మాత్రమే కనిపించేవి.

డావూ కంపెనీ సంస్థలు దాని మాతృసంస్థ దివాళా తియ్యడం జరిగింది. ఎన్ని సంస్థలు ఈ పోటీలో నిలబడగలుగుతాయో చూడాలి.

ఏమైనా నాగరికత పెరుగుతున్న కొలది కార్లు విలాసవస్తువుకాకుండా అవసరవస్తువుగా మారుతుంది. మన జనాభాలో పది శాతం కార్లు కలసి వుంటే సంతోషమే మిగతా శాతం జనాభా కార్లను కలిగే స్థాయికి రావడానికి కృషి చెయ్యవలసి వుంటుంది.

## భవిష్యత్తులో కారు

1880లో కార్ల ఉత్పత్తి ఆరంభమైన నాటి నుండి దాని టెక్నాలజీ పలురకాల మార్పులకు గురైంది. కార్ల ప్రయాణం మరింత సుఖవంతమైందిగానూ, భద్రమైందిగానూ మారుతూ వచ్చింది. ఇంకా మార్పులకు గురవుతూనే వుంది. ఈ పరిణామక్రమం అనంతంగా కొనసాగుతూనే వుంటుంది. ఈ మధ్యనే జర్మనీ లోని ఫ్రాంకుఫర్టులో 58వ మోటార్ల ప్రదర్శన జరిగింది. ఆ ప్రదర్శనలో భవిష్యత్తు కార్లు ఎలా వుండనున్నాయో సూచన మాత్రంగా తెలియచేసాయి.

కార్ల ఉత్పత్తిలోని మూడు రంగాలల్లో మార్పులు వస్తున్నాయి. కార్లలో ఇప్పటికే ఎలక్ట్రానిక్ సిస్టం పలు రకాల సౌకర్యాల కోసం ప్రవేశపెట్టడం జరిగింది. అవి ఇంకా కంట్రోలు, భద్రత, కమ్యూనికేషన్లు, నావిగేషన్, ఎంటర్‌టెయిన్‌మెంటు లాంటి సౌకర్యాలను కలిగించడానికి ప్రవేశపెట్టబడే అవకాశం వుంది. కార్లబాడీని స్టీలుతో ప్రధానంగా తయారు చేస్తున్నారు. ఆస్థానాన్ని అల్యూమినియం, మెగ్నీషియం, ప్లాస్టిక్, వీటి సంయోగాలు ఉపయోగించే అవకాశాలు పెరగడం రెండవ విషయం. ఇక మూడవది ప్రధానమైన విషయం. అది ఇంధన విషయం. ప్రధానంగా పెట్రోలు,డీజిల్ తో కార్లునడుస్తున్నాయి. ఈ ఇంధన నిక్షేపాలు ప్రపంచంలో క్రమంగా నిండుకొంటున్నాయి. ఆస్థానంలో ఇంధనం ఏమిటనేది ప్రశ్న. ప్రధానంగా ఏ ఇంధనమైనా విద్యుత్తుగా మార్చి దానిని ఉపయోగించేవైపు టెక్నాలజీ పయనిస్తున్నది. ఈ విద్యుత్తు కోసం స్వచ్ఛమైన విద్యుత్తు, లిథూయం బ్యాటరీ, హైడ్రోజన్, మిథానల్ ఆధారంగా విద్యుత్తును ఉత్పత్తి చేసే టెక్నాలజీని అభివృద్ధి చెయ్యడం జరుగుతుంది. ఇంకా కార్లలో ప్రయాణం చేసే వారికి వారి సీట్లను ఎయిర్ కండిషన్ చెయ్యడం, శబ్ద కాలుష్యం లేకుండా చూడటం, ఎగుడు, దిగుడులల్లో ప్రయాణం చేస్తున్నప్పటికీ ఎలాంటి ఫీలింగ్ లేకుండా వుండేలా చూడటం జరుగుతుంది. రాబోయే మిలీనియంలో కార్లప్రయాణం ఎయిర్ కండిషన్ రూంలో పడుకొని ఎలాంటి ఆందోళనా లేకుండా గాలిలో తెలినట్లుగా వుంటే ఆశ్చర్య పడనవసరం లేదు.

*

సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## చేయిచేయి కలుపుదాం
## ప్రగతిపథంలో పయనిద్దాం

# M/s. శ్రీ రామకృష్ణ ఎంటర్‌ప్రైజెస్

## ప్రొ॥ పెద్దోజు రామసైదయ్యాచారి

పంచాయితి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్

దాచేపల్లి-522414, గుంటూరు జిల్లా.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

# క్రోసూరు మండల కిరోసిన్ హాకర్ల సంఘం

1. షేక్ అబ్దుల్ రెహమాన్
యూనియన్ అధ్యక్షులు, దొడ్లేరు హాకర్
2. షేక్ జాన్‌సైదా
వైస్ ప్రెసిడెంట్, క్రోసూరు హాకర్
3. చుండూరు కేశవరావు
సెక్రటరి, ఆవులవారిపాలెంహాకర్
4. షేక్ హసన్ అహ్మద్, క్రోసూరు హాకర్
5. షేక్ మస్తాన్, క్రోసూరు హాకర్
6. షేక్ మహ్మద్ ఖాశిం, యర్రపాలెం హాకరు
7. షేక్ మహబూబ్, పీసపాడు హాకరు
8. సయ్యద్ జాను, 88 తాళ్ళూరు హాకరు
9. షేక్ వలిసాహెబ్, ఉయ్యందన్‌హాకరు
10. సయ్యద్ జహరాబి,గుడిపాడు హాకరు
11. షేక్ పీరుసాహెబ్, గరికపాడు హాకరు
12. షేక్ సర్దార్, నాగవరం హాకరు
13. షేక్ ఖాజామొహిద్దీన్
హస్సానాబాద్ హాకరు
14. షేక్ చినజాన్ సైదా, పెరికపాడు హాకరు
15. షేక్ జూలకంటి నబిసాహెబ్
దొడ్లేరు హాకరు
16. షేక్ జానుసాహెబ్, దొడ్లేరు హాకరు
17. సయ్యద్ మస్తాన్‌వలి, దొడ్లేరు హాకరు)
18. షేక్ అల్లిబుదె, అనంతవరం హాకరు)
19. సయ్యద్ ఫకూర్, విప్పర్ల హాకరు)
20. సయ్యద్ మౌలాలి, ఊటుకూరు హాకరు)
21. సయ్యద్ మస్తాన్‌వలి, బయ్యవరం హాకరు)
22. షేక్ సిలార్ సాహెబ్, బాలె మర్రుహాకరు)
23. షేక్ వజార్, అందుకూరు హాకరు)

# స్వర్ణాంధ్రప్రదేశ్ అనబడు ప్రపంచీకరణ



ఎం. కోదండరామ్

స్వేచ్ఛా వ్యాపారం ద్వారా దేశాల మధ్య ఆర్థిక లావాదేవీలను పెంపొందించడాన్నే ప్రపంచీకరణ అంటారు. అంతర్జాతీయ మార్కెట్లలో అమ్మకాలు పడిపోయి, నిరుద్యోగం పెరిగి సంక్షోభంలో చిక్కుకొన్న పెట్టుబడిదారీ దేశాలు తమ ఆర్థిక సమస్యల పరిష్కారానికి ప్రపంచీకరణను తీసుకొచ్చాయి. స్వేచ్ఛా మార్కెటుపై ప్రభుత్వాలు పన్నుల రూపంలో, ఆంక్షల రూపంలో ఏర్పర్చిన ఆటంకాలను తొలగించి ప్రపంచాన్నంతటిని ఒకే మార్కెట్టుగా రూపొందిస్తే వాణిజ్యావకాశాలు, పెట్టుబడులు పెట్టే అవకాశాలు పెరుగుతాయని పెట్టుబడిదారీ దేశాలు భావిస్తున్నాయి. అయితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పులు తెచ్చే పనిని పెట్టుబడిదారీ దేశాలు తమంతట తాము చేపట్టలేదు. ఆ పనిని బ్రెట్టాన్ వుడ్స్ వ్యవస్థలు అంటే ప్రపంచబ్యాంకు, ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థలకు అప్పగించాయి. ప్రపంచబ్యాంకు, ద్రవ్యనిధి సంస్థాగత సర్దుబాటు పథకాల ద్వారా ఆర్థిక పునర్వ్యవస్థీకరణకై కృషి చేస్తుండగా ప్రపంచవాణిజ్య సంస్థ స్వేచ్ఛా వ్యాపారానికి కావలసిన నియమావళిని తయారు చేసి అమలు చేస్తున్నది.

ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకు, ప్రపంచవాణిజ్య సంస్థలు చేపడుతున్న చర్యల వలన మూడవ ప్రపంచదేశాల పాలనా పద్ధతుల్లో, విధానాల్లో ఇప్పటికే చాలా మార్పులు వచ్చాయి. ఇంకా ఎన్నో మార్పులు రానున్నాయి. ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ తగ్గింది. వస్తూత్పత్తి, పంపిణీ రంగాలు చాలామేరకు ప్రైవేటు పరమయ్యాయి. ప్రైవేటీకరణ ఇంకా అనేకరంగాల్లో కొనసాగే అవకాశం ఉన్నది. ఈ మారుతున్న పరిస్థితిలో ప్రైవేటు పెట్టుబడిదారులు ఎదగడానికి కావలసిన సౌకర్యాలను కల్పించడమే వాణిజ్యం తన ప్రధాన లక్ష్యంగా ఎంచుకొన్నది. ఈ లక్ష్యసాధనకు గాను ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని సంక్షేమరంగం నుంచి మళ్ళించి మౌలిక సదుపాయాల నిర్మాణానికి వెచ్చించాలని నిర్ణయించుకున్నాయి. ప్రభుత్వం చేయవలసిన పనులను బ్యాంకు చాలా సూటిగా వివరించింది. "గతంలో రాజ్యమే అభివృద్ధి తేగలదని భావించాము. రాజ్యం ప్రమేయం లేకుండా సామాజిక-ఆర్థికాభివృద్ధి సాధ్యమేకాదు. అయితే గత యాభై సంవత్సరాల అనుభవాన్ని బట్టి చూస్తే రాజ్యం తనంతటతాను అభివృద్ధి తేలేదని, భాగస్వామిగా, ప్రేరకంగా మాత్రమే అభివృద్ధికి తోడ్పడగలదని స్పష్టమైందని" బ్యాంకు పేర్కొన్నది.

ఈ అంతర్జాతీయ నేపథ్యంలో మనదేశంలో కూడా 1980ల నుండి రాజ్యం పాత్ర మారుతూ వచ్చింది. రాజీవ్‌గాంధీ నూతన ఆర్థిక విధానాలను ప్రకటించడంతో మార్పులు వేగాన్ని పుంజుకున్నాయి. అయితే 1990 వరకు వచ్చిన మార్పుల వలన సంక్షేమ కార్యక్రమాలు అంతం కాలేదు. పి.వి.నరసింహారావు ప్రభుత్వమే సంక్షేమ రాజ్యానికి చరమగీతం పాడింది. అప్పటినుండే కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ పాలనా వ్యవహారాలలో కూడా మార్పులు తేవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకిచ్చే అభివృద్ధి వ్యయాన్ని, కేటాయింపులను తగ్గించింది. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వాలను తమ విధానాలను మార్చుకోవలసిన స్థితికి నెట్టివేసింది.

1989-94 మధ్యకాలంలో మన రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఖర్చును తగ్గించడానికి ఉపాయాలను సూచించమని కమిటీలను నియమించాయి. సుబ్రహమణ్యం కమిటి, గంగోపాధ్యాయ కమిటీలు ఈ కాలంలో ఏర్పడినవే. కాంగ్రెసు కాలంలో ఆర్థిక సంస్కరణలు ఆలోచనగానే మిగిలిపోయాయి కానీ ఆచరణ రూపం దాల్చలేదు. ఆయా కమిటీల నివేదికలు 1994 ఎన్నికల తర్వాత గెల్చిన తెలుగుదేశం కాలంలోనే అమలులోకి వచ్చాయి.

చంద్రబాబు ప్రభుత్వం వచ్చాకే ప్రభుత్వ పాలనా విధానాలలో మౌలికమైన మార్పులు వచ్చాయి. చంద్రబాబు ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలతో సంస్కరణలకు నాంది పలికింది. శ్వేత పత్రం నిష్పాక్షికంగా విషయాలను వివరింపలేదు. రాష్ట్ర ఆర్థిక వనరులు శ్వేతపత్రం ప్రకారం పూర్తిగా జీతభత్యాలకు, సబ్సిడీ బియ్యం పథకానికే ఖర్చయిపోతున్నాయి. ఈ కారణంగానే ప్రభుత్వం ఆర్థికాభివృద్ధికి వనరులు కేటాయించ లేకపోతున్నదని ప్రకటించింది. సంక్షేమ పథకాలను వదులుకోకుండా, జీతభత్యాలను సబ్సిడీలను తగ్గించకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యంకాదని శ్వేతపత్రం పరోక్షంగా ప్రకటించింది. అంటే శ్వేతపత్రం సంక్షేమ పథకాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టే ప్రయత్నం చేసిందన్నమాట.

శ్వేతపత్రంపై చర్చ కొనసాగుతుండగానే ప్రభుత్వం 7200 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయానికై ప్రపంచబ్యాంకును ఆశ్రయించింది. ఆ సందర్భంగా ప్రపంచబ్యాంకు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిని సమీక్షించి ఎ.పి. ఎజెండా ఫర్ ఎకనామిక్స్ రిఫార్మ్స్ అనే నివేదికను తయారు చేసింది. నివేదిక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టవలసిన ఆర్థిక సంస్కరణల ఎజెండాను ప్రతిపాదించింది. (నివేదిక ప్రకారం రాష్ట్రంలో 1980-96 మధ్యకాలంలో సంక్షేమ పథకాలపై ఖర్చు పెరిగింది. సబ్సిడీ బియ్యం పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టివేయబడిందని నివేదిక పేర్కొన్నది. సబ్సిడీలపైన జీతభత్యాలపైన కూడా ఖర్చు బాగా పెరిగిందని బ్యాంకు వివరించింది) సంక్షేమ పథకాలపైన జీతభత్యాలపైన ఖర్చు పెరిగిపోవడం వల్లనే రాష్ట్ర

→

మిలీనియం సంవత్సర శుభాకాంక్షలతో...

ప్రజాసేవలో

# రేపల్లె లయన్స్‌క్లబ్



శ్రీ అన్నం సాంబశివరావు
లయన్స్‌క్లబ్ అధ్యక్షులు

రెవ.జి. సుజ్ఞాన సింహ
లయన్స్‌క్లబ్ సెక్రటరీ

## క్లబ్ జరిపిన కార్యక్రమములు

- ది: 14-7-99న నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవము జరిగింది.
- ది: 14-7-99న పేదలకు వస్త్రదానము, బీద విద్యార్థులకు పుస్తకములు, పేద కళాకారునికి ఆర్థిక సహాయము అందించుట జరిగింది.
- ది: 31-7-99న లయన్ పి. నాగమల్లేశ్వరరావుగారు అమెరికాలోని శాండియాగోలో జరిగిన అంతర్జాతీయ సమావేశానికి వెళ్ళి వచ్చిన సందర్భమున వారిని సన్మానించడమైనది.
- ది: 15-8-99న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున శ్రీ రామకృష్ణా విద్యాలయములో పతాకావిష్కరణ మరియు బాలబాలికలకు బహుమతులు మరియు స్వీట్లు పంచుట జరిగింది.
- ది: 5-9-99న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భమున శ్రీ శోభిరాల సత్యన్నారాయణ గార్ని, శ్రీ దున్నా రాజారావుగార్ని (పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు) సన్మానించారు.
- ప్రతినెల మొదటి, మూడవ గురువారం రెగ్యులర్ సమావేశాలు మరియు నెల చివరిలో బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశాలు జరుపుతున్నారు.
- ది: 16-9-99న జోన్ ఛైర్మన్ అధికార పర్యటన మరియు పత్రికా మహోత్సవము సందర్భమున శ్రీ ప్రభలహరి (ఆంధ్రప్రభ), శ్రీ జి. ప్రభాకరరావు (ప్రజాశక్తి), శ్రీ వై.వి. రామారావు (ఆంధ్రభూమి), శ్రీ జి. బాలాజీ (విశాలాంధ్ర)లను సన్మానించడం జరిగింది.
- ది: 02-10-99న గాంధీ జయంతి సందర్భంగా రేపల్లె ప్రభుత్వశాలలోని రోగులను పరామర్శించి, వారికి పాలు, పండ్లు, రొట్టె పంపిణీ చేశారు.
- ఎం.ఎల్.ఎ. శ్రీ ముమ్మనేని వెంకట సుబ్బయ్య, జాతీయ అవార్డు గ్రహీత, ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ ఎన్. లక్ష్మీనారాయణలగార్లని ఘనంగా సన్మానించారు.
- ది: 14-11-99న బాలల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోగల బేతపూడిలో అత్యంత వైభవంగా సభ జరిపి, పిల్లలకు వస్తువులను పంపిణీ చేశారు.

ప్రభుత్వం మౌలిక సదుపాయాలను విస్మరించిందని ఫలితంగా రాష్ట్రాభివృద్ధి కుంటుబడిందని బ్యాంకు తన నివేదికలో చెప్పింది. కనుక ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ఖర్చును తగ్గించుకుని, సబ్సిడీలను కుదించి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బ్యాంకు ప్రతిపాదించింది. అంతేకాక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఒక్క ప్రభుత్వ పెట్టుబడులు చాలవని ప్రైవేటు పెట్టుబడి దారులను కూడా ఆహ్వానించాలని బ్యాంకు సూచించింది. ప్రపంచబ్యాంకుతో అప్పుకొరకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొన్నది. ఒప్పంద ప్రకారం బ్యాంకు సూచనలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి అంగీకరించింది.

విజన్ 2020ని ఈ పరిణామాలకు కొనసాగింపుగానే చూడాలి. విజన్ డాక్యుమెంటు, సంక్షేమ రాజ్యం పలురకాలైన బాధ్యతలను నెత్తినవేసుకుని, ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని ప్రజలకు సేవనందించలేకపోయిందని విమర్శించింది. అందుకనే ఇకపై **"A.P. Government will be an enables of market-based development by providing of growth-conducucve deregulated policy enrvironment. Its role will be to faciliatate economic activity in sectors best operated by the private sector, and provide services in others"**. విజన్ ప్రకారం విద్య, వైద్య సౌకర్యాల నందించడం, మౌలిక సదుపాయాలను పెంపొందించడం వంటి కర్తవ్యాలను మాత్రమే రాజ్యం నిర్వహించాలి. మిగతా కార్యకలాపాలను ప్రైవేటు రంగానికి వదిలివేయాలి. అంతేకాదు విజన్ ప్రకారం, పెట్టుబడిదారులు ప్రవేశించడానికి రాజ్యం చేయూతనివ్వాలి. ఎందుకంటే ప్రైవేటు పెట్టుబడుదారుల వలన ఆర్థికాభివృద్ధి పెరుగుతుంది. అందువలన ఉద్యోగావకాశాలు కలుగుతాయి. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆ ఆదాయంతో ప్రభుత్వం మెరుగైన సేవలనందించగలదు. మొత్తం మీద ప్రైవేటు పెట్టుబడిదారీ వ్యవస్థ వల్లనే జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నమాట. విజన్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర వహించగల విజన్ మాటల్లో చెప్పాలంటే అభివృద్ధికి చోదక శక్తిగా వ్యవహరించగల 19 రంగాలను గుర్తించింది. ఈ రంగాల్లో పెట్టుబడి దారులను ఆకర్షించడం. వారు నిలబడటానికి కావలసిన సదుపాయాలను కల్పించడం ప్రభుత్వం తన ప్రధాన కర్తవ్యంగా ఎంచుకున్నది. ప్రొ॥డి. నర్సింహారెడ్డిగారు చెప్పినట్టు " సమానత్వాన్ని ప్రబోధించే ఆదర్శాలకు కాలం చెల్లిపోయింది. కాబట్టి మార్కెట్ శక్తుల ద్వారా తప్ప అభివృద్ధికి మరో మార్గంలేదని ప్రచారం చేసే ప్రకటనలాగా ఈ పత్రం (విజన్ 2020) కనిపిస్తోంది.

పై వివరణను బట్టి చూస్తే రాష్ట్రంలో 1996 నుండి అమలవుతున్న విధానాల్లో పెట్టుబడిపై విశ్వాసం వ్యక్తమౌతున్నది. పెట్టుబడికి సమాజాన్ని ముందుకు నడిపించగల శక్తి ఉందని పెట్టుబడి ద్వారా జీవన ప్రమాణాలు పెరుగుతాయని ప్రభుత్వం నమ్ముతున్నది. అందుకే పెట్టుబడి ప్రయోజనాలు అందరి ప్రయోజనాలకు లోబడి ఉండాలని ఈ ఆలోచనల్లో రెండు లోపాలున్నాయి.

1. పెట్టుబడి హేతుబద్ధంగా వ్యవహరించదు. ఉదాహరణకు పెట్టుబడిదారులు ఆఫ్రికన్లను బానిసలుగా మార్చిన విషయం అందరికీ విదితమే.

2. అభివృద్ధి వలన వచ్చే ఫలితాలు అందరికీ ఆటోమేటిక్‌గా చేరుతాయనుకోవడం ప్రస్తుత విధానాలకున్న రెండవ లోపం. చాలా సందర్భాల్లో ఆర్థికాభివృద్ధి వేగంగా సాగినా పేదరికం తగ్గలేదు. కొన్ని సందర్భాల్లో ఉదాహరణకు, మన రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు అభివృద్ధి కుంటుపడిందని చెప్పిన కాలంలో అంటే 1980-81 నుండి 1993-94 మధ్యకాలంలో సంక్షేమపథకాల వలన పేదరికం తగ్గింది. ఈ రెండు కారణాల వల్లనే మొత్తం ప్రజా సంక్షేమం కొరకు పెట్టుబడిని నియంత్రించడం అవసరమనే ఆలోచన కలిగింది. ఈ చారిత్రక అనుభవం వెలుగులో ప్రస్తుతం అమలవుతున్న విధానాలను ఎదిరించి సంక్షేమ పథకాలను కాపాడుకోవలసిన అవసరాన్ని గుర్తించాలి.

చివరిగా ఒక్క సూచన. పై విషయాలను పరిశీలిస్తే రాష్ట్రంలో అమలవుతున్న విధానాలన్నింటినీ ప్రపంచబ్యాంకు రాష్ట్రంపై బలవంతంగా రుద్దుతున్నదన్న అనుమానం కలగ వచ్చు. రోగి కోరుకునే మందునే వైద్యుడిచ్చినట్టు మన పాలకులకు కూడా బ్యాంకు విధానాలు నచ్చాయి. ప్రసుత్త విధానాలవల్ల పెట్టుబడికి ఇతోధికంగా అవకాశాలు పెరుగుతున్నాయన్న ఆనందం పాలకులకున్నది. అయితే ఈ విధానాల ఫలితంగా వచ్చే అసమానతల ఫలితంగా పెట్టుబడికి రక్షణ ఉండదన్న విషయాన్ని విస్మరిస్తున్నారు పాలకులు. *

## పోలండ్ కుట్రలో పోప్

1980వ దశకంలో పోలండ్‌లో సోషలిజాన్ని కూలద్రోసేందుకు అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌తో పోప్ జాన్‌పాల్ 2 చేతులు కలిపారు. రీగన్ వాటికన్ సందర్శన సందర్భంగా ఇందుకోసం ఒక పథకం రూపొందింది. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పోప్, జారు, పెట్టుబడి కుమ్మక్కవుతున్నాయని 'కమ్యూనిస్టు ప్రణాళిక' లో మార్క్స్, ఎంగెల్సులు చేసిన హెచ్చరిక ఆ విధంగా నిజమైంది. పోప్ జన్మతః పోలండ్ దేశస్థుడు. 1983 జూన్ 23న పర్యటన సందర్భంగా కమ్యూనిస్టు వ్యతిరేక సాలిడారిటీ నాయకుడు లెచేవ్‌లేసాను పోప్ అభినందిస్తున్న దృశ్యమిది. అప్పటికి పోలండ్‌యింకా కమ్యూనిస్టుల పాలనలోనే వుంది. కార్మికులు స్వతంత్ర ట్రేడ్ యూనియన్లల్లో చేరవచ్చునని పోప్ అచ్చమైన రాజకీయ ప్రసంగం చేశారు. ఈ హక్కు మనకు రాజ్యం ఇచ్చిందికాదు. సృష్టికర్త ఇచ్చాడని కూడా వ్యాఖ్యానించారు. క్యాథలిక్ అధినేత కమ్యూనిస్టు వ్యతిరేకత ఆ విధంగా బహిర్గతమైంది.

# 2000 సంవత్సర శుభాకాంక్షలతో

# నలబోతుల మల్లయ్య ఎం.పి.టి.సి. తుమ్మకోట,

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

జూలకంటి దుర్గాంభ
ఎం.ఎల్.ఎ., మాచర్ల



శ్రీ నలబోతుల మల్లయ్య
ఎం.పి.టి.సి. తుమ్మకోట.

## తుమ్మకోట (గ్రామము), రెంటచింతల (మండలం), మాచర్ల నియోజకవర్గం

## అభివృద్ధి పనులు

(1) ఇ.ఎ.ఎస్. పథకము క్రింద 3 లక్షలతో తుమ్మకోట చెరువు గండి పూడ్చివేత

(2) తుమ్మకోట నుండి మల్లవరం వరకు గ్రావెల్‌రోడ్ 50 వేల రూపాయలతో నిర్మించుట

(3) గంగరాజుపల్లి గ్రామములో 1 లక్ష రూపాయలతో ప్రొక్లైనర్‌ద్వారా రోడ్డు, సైడు కాలువల నిర్మాణము చేయుట.

(4) తుమ్మకోట నుండి జమ్మలమడుగు వెళ్ళే రోడ్-పాచింగ్ వర్క్ 1 లక్ష రూపాయలతో చేయుట.

ఎం.పి.టి.సి.గా గెలిపించిన తుమ్మకోట గ్రామ ప్రజలకు 5 సం॥లుగా నన్ను ఆదరించి, అడుగగానే నిధులు మంజూరు చేసిన ఎం.ఎల్.ఎ., ఎం.పి.పి.గార్లకు మరియు అధికారులకు, గ్రామ ప్రజలకు, సెగ్మెంట్ ఓటర్లకు నా కృతజ్ఞతలు

# ఆంధ్రభాషోద్ధారకుడు సి.పి.బ్రౌన్‌కు సహస్రాబ్ది నివాళులు



**వి.ఆర్.బొమ్మారెడ్డి**

**మా**నవ చరిత్రలో గడిచిన వేళ్ళేళ్ళు విప్లవాత్మకమైనవి. అంధ యుగాన్నుండి కంప్యూటర్ యుగంవరకూ మనిషి క్రమక్రమంగా ఎదిగి విశ్వరూపాన్ని సంతరించుకున్న ఈ సహస్రాబ్దిని అధ్యయనం చేసి, ఈ మహత్తర పురోగమానికి కారకులను గురించి స్మరించుకోవలసిన సమయమిది.

గతాన్ని విస్మరించిన వారికి భవిష్యత్తు వుండదు. గతాన్ని సవ్యంగా అర్థం చేసుకుని వర్తమానాన్ని సృజనాత్మకంగానూ, నిర్మాణాత్మకంగానూ రూపొందించుకున్నప్పుడు మాత్రమే భవిష్యత్తును మానవ కళ్యాణానికి బంగారు బాటగా రూపొందించుకోగలం.

అదేవిధంగా మన ఆంధ్ర దేశాన్ని పరిగణనలోకి తీసుకుంటే వివిధ రంగాల్లో మనలను ప్రభావితం చేసి, చిరస్మరణీయంగా పేర్కొనదగిన వారు పలువురున్నారు. అయితే మన దేశాన్ని దోపిడీ చేయడానికి ఏర్పడిన బ్రిటిష్ పాలనలో సహితం మనవారికంటే కూడా ఎక్కువగా మన రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా మన భాషా సంస్కృతులను అభివృద్ధికి మనము కృషి చేసిన నలుగురు విదేశీయులను నూతన సహస్రాబ్దిలో ప్రవేశించుతున్న సందర్భంగా స్మరించుకోని వారిని గురించి తెలియచేయడాన్ని ఈ వ్యాసం ప్రత్యేకంగా ఉద్దేశించబడింది.

ఆ నలుగురిలోనూ మొదటి వారు రాయలసీమ జిల్లాలకు ఈస్టిండియా కంపెనీ తరఫున మొదటి కలెక్టర్‌గా పనిచేసిన సర్ థామస్ మన్రో. ఈయన తన పాలనాకాలంలో ఆ ప్రాంతంలో శాంతిభద్రతలను నెలకొల్పి, పాళెగాళ్ళ అరాచకాలను అణచివేసి తెలుగు వారిలో "మండోలయ్య"గా ప్రజల మన్ననలను పొందిన వ్యక్తి. ఆయన మద్రాసు గవర్నరుగా పనిచేసినప్పుడు కంపెనీ ఉద్యోగులందరూ ప్రజల భాషల్లోనే ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహించాలని ఆదేశించిన ఘనుడు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 యేండ్ల గడిచినా మన దేశభాషను వరిపాలనా విద్యాభాషగా చేయలేకపోయినా నేటి మన స్వదేశీ పాలకుల నిర్వాకం చూస్తే మన్రో ఎంతటి ప్రజావాదో మనం అర్థంచేసుకోవచ్చు. ఈయనను కారల్‌మార్క్స్ సహితం తన భారతదేశ అధ్యయనాలలో ప్రజాపాలకుడుగా పేర్కొనడం గమనించదగిన విషయం.

అదేవిధంగా అపారమైన గోదావరి, కృష్ణా జలాలకు అడ్డంగా ఆనకట్టలను నిర్మించి, మన పొలాలను సశ్యశ్యామలం చేసి తెలుగు ప్రజలకు అన్నదాతగా ప్రఖ్యాతి చెందిన సర్ ఆర్థర్ కాటన్‌ను ఆంధ్ర ప్రజలు ఎన్నటికీ మరచిపోజాలరు.

ఇంకా మన తెలుగుభాషకు మనవారే చేయలేనంతగా సేవ చేసి చరితార్థులన, విదేశీయులు కల్నల్ వారికే, మెకంజీ, సి.పి. బ్రౌన్‌లు చేసిన మహోన్నత సేవలకు ఆంధ్రులంతా శాశ్వతంగా కృతజ్ఞులై ఉండాలి. ఇందులో మెకంజీ మన దేశ చరిత్రకు కావలసిన ముడిసరుకును కైఫీయత్తుల రూపంలో మనకు అందించిన మహనీయుడు. అయితే మినుకుమినుకుమంటున్న తెలుగు వాఙ్మయ దీపాన్ని స్నేహసిక్తం చేసి ప్రజ్వలింపచేసిన ఆంధ్రభాషా ద్వారకుడు సి.పి.బ్రౌన్.

చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తండ్రి రెవరెండ్ డేవిడ్ బ్రౌన్ క్రైస్తవ మత ప్రచారకుడిగా 1786లో కలకత్తాకు వచ్చారు. ఆనాడు కలకత్తా బ్రిటిష్‌వారి పాలనకు రాజధానిగా వుండేది. డేవిడ్ బ్రౌన్ రెండవ కుమారుడుగా సి.పి.బ్రౌన్ 1798 నవంబర్ 10వ తేదీన కలకత్తాలో జన్మించాడు. తండ్రి మరణానంతరం ఆయన కుటుంబం ఇంగ్లండుకు వెళ్ళిపోయింది.

ఈస్టిండియా కంపెనీకి ఇండియాలో ఉద్యోగానికి మొదటి మెట్టుగా బ్రౌన్ సోదరులిద్దరు లండన్‌లోని హెయిర్ బరీ కాలేజీలో చేరారు. కంపెనీ ప్రభుత్వం బ్రౌన్ సోదరులిద్దరిని ఇండియాలో పనిచేయడానికి ఎంపిక చేసింది. పెద్దవాడిని బెంగాల్ సర్వీసుకు, రెండోవాడైన సి.పి.బ్రౌన్‌ను మద్రాసు సర్వీసుకు కేటాయించడంతో ఆయన 1817లో మద్రాసు చేరుకున్నారు. అప్పటికి బ్రౌన్‌ను ప్రపంచంలో తెలుగు అనే భాష ఒకటి ఉన్నదనే విషయం కూడా తెలియదు. అప్పుడాయన వయస్సు పందొమ్మిదేళ్ళు. ఫోర్టు సెంట్‌జార్జి కాలేజీలో శిక్షణ కోసం చేరాడు. వెలగపూడి కోదండరామ పంతులుగారి వద్ద ఆయన తెలుగు అక్షరాలను నేర్చుకున్నారు. 16 మాసాల్లో బ్రౌన్ తెలుగులో ప్రావీణ్యాన్ని సంపాదించుకోగలిగారు.

1820 ఆగస్టులో బ్రౌన్ కడపలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. కడప కలెక్టర్‌కు అసిస్టెంటుగా పనిచేసేవారు. తెలుగు భాషను బాగా అధ్యయనం చేయడం, ప్రాచీనగ్రంథాలను వెలికితీసి, వాటిపై పరిశోధనలు చేయడం తన ప్రధాన ధ్యేయంగా వుంచుకొని కృషి ప్రారంభించారు. 1822 చివరి వరకు కడపలో పనిచేశారు. కొంతకాలం బందరు, గుంటూరు, చిత్తూరు, తిరునల్వేలి మున్నగుచోట్ల కూడా ఆయన పనిచేశారు. మరల 1828-29మధ్య కడపలో మరోసారి ఉద్యోగం చేశారు.

తన తెలుగు భాష అధ్యయనాలకు, పరిశోధనలకు కడప ప్రధాన కార్యస్థానంగా చేసుకున్నాడు. ఎక్కడ ఉద్యోగం చేసినా కడపనే తన సాహిత్య కార్యక్షేత్రంగా ఎంచుకున్నాడు. కడపలో పెద్ద బంగళాను, తోటను కొన్నాడు. ఆనాడాయనకు జీతం అయిదారు వందల వరకే వుండేది. తనకు వచ్చే ఆదాయంతో ఆ బంగళాలో పెద్ద గ్రంథాలయాన్ని నెలకొల్పాడు. తన స్వంత డబ్బుతో పండితులను నియమించి, ప్రాచీన తెలుగు గ్రంథాలను సేకరించి, ఆ బంగళాను ఒక "సాహిత్య కర్మాగారం"గా రూపొందించిన తెలుగు భాషాభిమాని ఆయన.

తను ఎక్కడ ఉద్యోగం చేస్తున్నా కడపలోని తన "సాహిత్య కర్మాగారం" నిత్య సంబంధాలను బ్రౌన్ కొనసాగించేవాడు. కడపలోని బంగళాను తోటవ్యవహారాలన్నింటినీ తనకు అత్యంత విశ్వాసపాత్రుడైన అయోధ్యాపురం కృష్ణారెడ్డి చూసేలా ఏర్పాటు చేసుకున్నాడు. అక్కడ జరుగుతున్న గ్రంథపరిష్కరణ, గ్రంథ సేకరణ మొదలుగా గల విషయాలన్నింటినీ కృష్ణా రెడ్డితో జాబుల ద్వారా ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ తగు సలహాలను యిస్తూ వుండేవాడు.

1924లో అబేదుబామ్ వ్రాసిన "హిందూ మేనర్స్, కస్టమ్స్ అండ్ సెర్మనీస్" అనే పుస్తకాన్ని చదువుతూచీ వుండగా బ్రౌన్‌కు వేమన ప్రస్తావన కనిపించింది. వెంటనే ఆయనకు వేమన పట్ల శ్రద్ధ పెరిగింది. వేమన పద్యాలు గల తాటాకు ప్రతులన్నింటినో తెప్పించి, తెలుగు పండితుల ద్వారా ఆ పద్యాల అర్థ తాత్పర్యాలను అవగాహన →

## పట్టణ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

# ప్రగతిపథంలో చిలకలూరిపేట పురపాలక సంఘం

### చిలకలూరిపేట పురపాలకసంఘంలో ప్రస్తుత పాలకవర్గం ఏర్పడినప్పటినుండి అనగా 1-4-95నుండి ఇప్పటివరకు చేపట్టబడిన అభివృద్ధి కార్యక్రమములు

| | | |
|---|---|---|
| రోడ్లు | 1. సిమెంట్ రోడ్లు | 2,01,85,811.00 |
| | 2. తారురోడ్లు | 34,58,000.00 |
| | 3. మెటల్‌రోడ్లు | 20,70,494.00 |
| | 4. గ్రావెల్‌రోడ్లు | 44,14,745.00 |
| | 5. కల్వర్టులు | 28,11,918.00 |
| | 6. డ్రెయిన్లు | 3,99,150.00 |
| | 7. స్కూలు భవనములు | 35,24,000.00 |
| | 8. పార్కులు | 4,00,000.00 |
| | 9. షాపు రూములు (ఐ.డి.ఎస్.ఎం.టి.) | 68,88,000.00 |
| | 10. కౌన్సిల్ మీటింగ్ హాలు | 5,42,000.00 |
| | 11. రోడ్ల రిపేర్లు (ప్యాచ్‌వర్కులు) | 5,55,375.00 |
| | 12. లైటింగ్ | 50,45,000.00 |
| | 13. లెట్రిన్స్ (ఎల్.సి.ఎస్) | 67,00,000.00 |
| | 14. శానిటేషన్ | 13,29,000.00 |
| | 15. నీటిసరఫరాకు సంబంధించి ట్రాక్టర్ల కొనుగోలు వగైరాలు | 35,70,000.00 |
| | 16. స్కూలు కాంపౌండ్‌వాల్ | 2,25,000.00 |

1993లో నీటిసరఫరా స్కీముకు సుమారు 8.70కోట్ల రూపాయల అంచనాలతో ప్రారంభించబడింది. ప్రస్తుత రివైజ్డ్ అంచనాలను అనుసరించి హడ్కోనుండి 8.00 కోట్ల రూపాయలు వెచ్చించి 4వ ఓవర్‌హెడ్ ట్యాంక్, 1.00 కోటి రూపాయలతో డిస్ట్రిబ్యూషన్ లైన్స్‌వేసి స్కీము పూర్తిచేయబడింది. పబ్లిక్‌హెల్త్ డిపార్ట్‌మెంట్‌వారు ట్రయిల్ రన్ ఇవ్వనున్నారు. మరియు సుమారు 35.00 లక్షల రూపాయలతో వివిధ సిమెంట్ రోడ్లు వేయుటకు టెండర్లు పిలువబడి పని ప్రారంభించబడుటకు సిద్ధంగా ఉన్నవి. మరియు ప్రభుత్వంచే చేపట్టిన పలు ప్రజా సంక్షేమ పథకాలు మున్సిపల్ పరిధిలో సమర్థవంతంగా అమలుజరుగుచున్నవి.

**శ్రీమతి పి. నాగవేణి,**
కమిషనర్,
చిలకలూరిపేట పురపాలకసంఘం.

**శ్రీమతి తవ్వా విజయలక్ష్మి**
చైర్‌పర్సన్
చిలకలూరిపేట పురపాలకసంఘం

చేసుకున్నాడు. దాదాపు రెండు వేల వేమన పద్యాలను సేకరించి, వాటిలో 693 పద్యాలను ఇంగ్లీషులో అనువదించి అచ్చువేయించాడు. ఆ విధంగా వేమన పద్యాలకు ప్రపంచంలో విస్తృత ప్రచారం కల్పించాడు. 1929లో వేమన పద్యాలను 500 ప్రతులను అచ్చువేయించాడు. వేమన మూఢ విశ్వాసాలను తన పద్యాలతో ఎండగట్టి, హేళన చేయటం గిట్టని కాలేజీ బోర్డులో ప్రాబల్యంగల కొందరు బ్రాహ్మణులు 450 ప్రతులను అందుబాటులో లేకుండా ఒక మూల పడవేశారు. పదేండ్లయిన తరువాత వాటిని చిత్తుకాగితాల కింద ఉపయోగిస్తున్నట్లు తెలియవచ్చింది. అది తెలిసి బ్రౌన్ వాటిని తిరిగి ప్రచురించి, వేమన పద్యాలను తెలుగు, ఇంగ్లీషులలో బహుళ ప్రచారానికి కృషి చేశారు.

ఆనాడు తెలుగుదేశానికి ప్రధాన పట్టణంగా వున్న బందరులో బ్రౌన్ మూడు సంవత్సరాలపాటు న్యాయాధిపతిగా పనిచేశాడు. ఆ కాలంలో ఆయన సంస్కృతాంధ్ర గ్రంథాల వ్రాతప్రతులను అనేకం సంపాదించాడు. అలా సేకరించడం ఆయనకు ఒక పిచ్చిగా పరిణమించిందంటే ఏ మాత్రం అతిశయోక్తి కాదు. తెలుగువాడు చేయలేని బృహత్తరమైన ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు చిత్తు ప్రతిని 1932లో ఆయన ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పూర్తి చేశాడు. 1844 సంవత్సరం ఆరంభంలో ఆయన తయారు చేసిన తెలుగు - ఇంగ్లీషు నిఘంటువును సరిదిద్ది ప్రచురించడమైంది. 1845 ఫిబ్రవరిలో ఇంగ్లీషు - తెలుగు నిఘంటువును పూర్తిచేశాడు. ఆ రెండు నిఘంటువులు నేటికీ ప్రామాణికంగా పరిగణించబడుతున్నాయి. వాటిని ఆ తరువాత ఎం.వెంకటరత్నం, కాంప్‌బెల్, కందుకూరి వీరేశలింగం గార్లు పూర్తిగా రివైజుచేసి, నేటి కాలానికి అవసరమైన పదాలను చేర్చి రాయగా, వాటిని "ఏసియన్ ఎడ్యుకేషన్ సర్వీసు"(న్యూ ఢిల్లీ) వారు ప్రచురించారు. నేటికీ ఆ నిఘంటువులను హైస్కూలు, కాలేజీలలో విద్యార్థులు, పండితులు ప్రామాణిక నిఘంటువులుగా ఉపయోగించుతున్నారంటే సి.పి.బ్రౌన్ గొప్పతనాన్ని వేరుగా చెప్పనవసరం లేదు. నిఘంటువులను తిరిగి 1966లో ఆంధ్ర. సాహిత్య అకాడమివారు ప్రచురించారు.

1825 బ్రౌన్ రాజమండ్రికి బదిలీ అయినప్పుడు ఆంధ్రమహాభారతాన్ని చదవసాగారు. తన స్వంత డబ్బుతో కొంతమంది పండితులను, వ్రాయసగాళ్ళను నియమించి, ఆంధ్రమహాభారతాన్ని, భాగవతాన్ని పరిష్కరింపజేసి అచ్చువేయించాడు.

*ఆంధ్ర సాహిత్యానికి సి.పి.బ్రౌన్ చేసిన సేవను గురించి ప్రముఖ పరిశోధకుడు బంగోరే (బండి గోపాలరెడ్డి) ఇలా వ్యాఖ్యానించారు.*

*"నిలవనీడ లేకుండా పోయిన తెలుగు సరస్వతిని ఆహ్వానించి, కడపలోని తన బంగళాలో ఒక సాహిత్య పర్ణశాల ఏర్పరచి, ఆ వాగ్దేవిని నిండు ముత్తైదువులాగా నడయాడేటట్లు చేయగలిగాడు బ్రౌన్'*

## యుగధర్మం

**తన చరిత్ర తనె పఠించి**
**ఫక్కున నవ్వింది ధరణి**
**తన గాథను తనె స్మరించి**
**భోరున ఏడ్చింది ధరణి**

**వృద్ధజగతి సమాధిపై సమధర్మం**
**ప్రభవించును**
**నిద్దుర చీకటి వెలుపల వేకువ మెలకువ**
**పుట్టును.**

**ధరణీచక్రం గిరగిర**
**పరిభ్రమిస్తుందదిగో**
**నిమ్నోన్నతముల జగతికి**
**ఉద్వాసన చదువుతోంది**

**నిర్భాగ్యులగుండె చీల్చి**
**ధనికులు త్రావిన రక్తం**
**నరభక్షకుడగు దుందుభి**
**కట్టిన ఎముకల దుర్గం**
**వర్థమానలోకంలో వ్యర్థగాథలైతీరును**
**భవిష్యత్తు వెలుగుల్లో చేరిగిన**
**వెతలైపోవును**
**భూమి తనయుల క్రాంతి శక్తి ఎత్తిన రక్త**
**ధ్వజం**
**దద్దరిల్లే దశదిశలను సోకిన విప్లవ కంఠం**
**యుగధర్మం, చైతన్యం, జనహృదయం,**
**పోరాటం**
**తిరుగుబాటు, తిరుగుబాటు తిరుగుబాటు**
**బావుటా**

**-సోమసుందర్**

వెంకంజీ నంపుటాల్లో హైదర్, టిప్పుసుల్తాన్‌లను గురించి మరాఠీ భాషలో రాయబడిన చిత్రమైన పుస్తకాన్ని చూసి బ్రౌన్ దానిని ఇంగ్లీషు భాషలోకి తర్జుమా చేశాడు. బ్రౌన్‌కు అనాటి పండితులు, ఇతరులు రాసిన జాబుల నంపుటాలు 20కిపైగా వున్నాయి. ఒక్కో సంపుటంలో 400పేజీల చొప్పున వున్నాయి. ఇవన్నీ కూడా మద్రాను ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీలో భద్రపరచబడి వున్నాయి. వాటిలో విలువైన చారిత్రక విషయాలున్నాయి. 1835-38మధ్య సెలవుపై లండన్‌కు వెళ్ళినప్పుడు కూడా విశ్రాంతి లేకుండా తెలుగుభాష కోసం బ్రౌన్ శ్రమించాడు. ఇండియా హౌస్ లైబ్రరీలో గుట్టలుగా పడివున్న దక్షిణ భారతభాషలో గ్రంథాల లిఖిత పత్రాలను 2106 వరకు మద్రాసు గ్రంథాలయానికి పంపించాడు. లండన్‌నుండి తిరిగి వచ్చిన తరువాత వసుచరిత్ర, మనుచరిత్రలకు వ్యాఖ్యానాలను రాయించాడు. కళాపూర్ణోదయం, పల్నాటి వీరచరిత్ర మొదలుగాగల 25 ప్రబంధాలను పరిష్కరింపచేశాడు. ఈ విధంగా ఆయన ఆంధ్రభాషకు చేసిన సేవలు అనన్యసామాన్యమైనవి.

1853లో యాభై అయిదో ఏట బ్రౌన్‌కు పక్షపాతం వచ్చింది. డాక్టర్లు ఆయనను నీలగిరి కొండల మధ్యనున్న ఉదకమండలానికి పంపించగా ఆయన ఆరోగ్యం కుదుట పడింది. ఆయన ఇండియా విడిచి ఇంగ్లాండుకు చేరిన తరువాత 70వ యేట మరలా ఆయనకు పక్షపాతం వచ్చింది. తన ఆఖరి సంవత్సరాలలో కూడా తెలుగు పుస్తకాలను చదవడం మానలేదు.

చివరిలో లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రొఫెసర్‌గా పనిచేశారు. అలాగే 1863లో భారత దేశ సివిల్ సర్వీసు పోటీ పరీక్షలు మొదలుపెట్టినప్పుడు ఆయనను తెలుగు పరీక్షకుడుగా నియమించారు. తన జీవితాంతం తెలుగుభాషా సాహిత్యాలకు సేవచేస్తూనే సి.పి.బ్రౌన్ తన ఎనభై ఏడవ యేట 1884 డిసెంబర్ 12వ తేదీన కన్నుమూశారు. సుమతీ శతకం నుండి ఆంధ్రశబ్దచింతామణి వరకు ఎన్నో తెలుగు గ్రంథాలను ఇంగ్లీషులోకి అనువదించి తెలుగు సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన బ్రౌన్ గురించి ఎంతగా వ్రాసినా, ఎంతగా కొనియాడినా తక్కువేకాగలదు. ఈ విధంగా ఆంధ్రసాహిత్యాన్ని విదేశీయుడైనా ప్రజ్వలింపచేసిన బ్రౌన్ సేవలను గురించి ప్రశంసించుతారు నాటి పండితుడు అద్వైత బ్రహ్మశాస్త్రిగారు ఇలా అన్నారు.

"సరస్వతికి ప్రస్తుత మందు తమరు ఒకరే నివాసస్థానంగా కనపడుతున్నారు. ఎక్కడ ఏవేఁ విద్యలు దాచబడి వున్నవో అవి అన్నీ తమంతటతామే తమ సన్నిధికి వస్తూవున్నాయి.... తమరు పుచ్చుకున్న ప్రయాసలవల్ల దేనిని పరిష్కారగ్రంథాలు అకల్పాంతమున్నూ తమ కీర్తిని విస్తరిస్తూ వుంటాయి."

ఆంధ్ర భాషోద్ధరణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బ్రౌన్ స్మృతి చిహ్నంగా కడపలో ఆయన నివసించి, సాహిత్య యజ్ఞం చేసిన స్థలంలో నేడు ఒక గ్రంథాలయం నిర్వహించబడుతున్నది. ఆ గ్రంథాలయంలో నేడు 11 వేల గ్రంథాలున్నాయి. జానమద్ది హనుమచ్ఛాస్త్రి ప్రభృతుల ఆ గ్రంథాలయాన్ని, పరిశోధనల కేంద్రాన్ని నిర్వహించుతున్నారు.

ప్రముఖ పరిశోధకులు బంగోరె నుడివినట్లు "నిలువ నీడలేకుండా పోయిన తెలుగు సరస్వతిని ఆహ్వానించి, తన బంగళాలో ఒక సాహిత్య పర్ణశాలను ఏర్పరచి, ఆవాగ్దేవినినిండు ముత్తైదువులాగా నడయాడేటట్లు చేయగలిగిన" మహనీయుడు చార్లస్ ఫిలిప్స్ బ్రౌన్‌కు ద్విశత జయంతి సహస్రాబ్దిలో ప్రవేశించుతున్న ఈ శుభసమయంలో ఆంధ్రులంతా గౌరవపూర్వకమైన, ప్రేమ పూర్వకమైన సహస్రాబ్ది నివాళులర్పించుతారు.

*

# తెలుగు సాహిత్యం - ధోరణుల పరిణామం

సాహిత్య చరిత్రను సమాజం నుంచి విడిగా చూడలేము. ఆనాటి రాజకీయ, సామాజిక పరిస్థితుల పరిణామ క్రమంలోనే సాహిత్య అవలోకనం చేయాలి. ఆయా రచనలు, కవుల దృక్పథం అసామాజిక పరిస్థితుల్లో నిర్వహించిన పాత్రను చూడాలి. సమాజం బానిస వ్యవస్థ నుంచి భూస్వామ్య వ్యవస్థలోకి అడుగెట్టిన తొలి దశలోనే లిఖిత సాహిత్యం ప్రారంభమైంది. రాచరికం, సంస్కృత ప్రభావం నుంచి తెలుగు సాహిత్యం ఆవిర్భవించిందనవచ్చును.

తెలుగులో ఆదికవిగా చరిత్ర గుర్తించిన నన్నయ్య కాలం నుంచి ఈ శతాబ్ది అంతం వరకు దాదాపు వెయ్యేళ్లగమనంలో వచ్చిన సాహిత్యం అస్పష్టంగానైనా సామాజిక పరిణామం దిశలను, దశలను ప్రతిబింబించింది. సమాజ దిశలాగే సాహితీ గమనంకూడా భావఘర్షణలతో పయనించిందనవచ్చును. తెలుగులో కూడా సాహిత్యం ఈ శాస్త్రీయ గమనంలోనే సాగినట్లు తెలుస్తోంది.

సాహిత్యం అనేది అక్షరాల్లో పొదిగే మనోవ్యాపారం. అది ఎలా సామాజిక వికాసానికి తోడ్పడుతుందనేది ఆ పొదుగు నుంచి జరిగే ఆవిర్భావంపైనే ఆధారపడివుంటుంది. ప్రాచీనకాలం నుంచి నేటి వరకు కవుల సాహిత్యాభిప్రాయాలను పరిశీలిస్తే సాహిత్య ధోరణులు ఎలా పరిణామం చెందాయో తెలుసుకోవచ్చు. ప్రాచీనులు, అనుభవాన్ని స్పృశించే అంతర్‌జగత్తుకు ప్రాధాన్యత ఇచ్చారనవచ్చు. ప్రజల్లో భౌతిక అవసరాలను గురించి ఆలోచించనీయని ప్రభువర్గ భావన ఇది. యశసంపద సాధనంగాను, అర్ధపుష్టిని, మోక్షానందాన్ని ఇచ్చేదిగాను వారు నాడు సాహిత్యాన్ని నిర్వచించుకున్నారు. ఇవేవీ సామాన్య ప్రజలకు సంబంధించినవి కావు. ఆధునిక యుగారంభంలో మాత్రం కవుల భావనలో పెనుమార్పులు వచ్చాయి. 19వ శతాబ్దంలో, ప్రపంచంలో ఆచరణ వాద అభ్యుదయ భావాలు విరజిమ్మిన మార్క్సిజం ప్రభావంతో ఆధునికులు, తెలుగు కవులు సైతం వర్గ ప్రాధాన్యతను గుర్తించారు. భౌతిక వాద దృష్టికి ప్రాముఖ్యత, ప్రచారం వచ్చాయి. సమాజ మార్పుకు సాహిత్యం ఒక ఉపకరణంగా గుర్తించారు. ప్రాచీన సమాజంలో వలె సాహిత్యం కేవలం భూస్వామ్య, ప్రభువర్గాల ఉమ్మడి సొత్తుగా ఉండరాదని, లేనివాళ్లకి ఆలంబన కావాలనేది ఆధునికుల అభిప్రాయంగా మారింది. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ మనో వికాసాన్ని ఇవ్వాలన్న మధ్యయుగానంతర కవుల అభిప్రాయంకంటే ఇది ఉన్నతమైనది. అయితే ఇది మన సాహితీ పూర్వీకులను తప్పుపట్టడం కాదు. ఏనాటి కవి - కకలంపైనైనా ఆనాటి పాలకవర్గాల అభిప్రాయాలు కొంతవరకు పనిచేస్తాయి. సాహిత్యం ఎవరైతే పోషించగలరో, కొనగలరో వారి భావాలే ప్రతిబింబిస్తాయి. ఆధునిక సాహిత్యంలో సైతం సమకాలీన పెట్టుబడిదారీ వర్గ అభిప్రాయాలు పనిచేస్తూ ప్రగతి నిరోధక భావాలు పొడచూపుతున్న వాస్తవాన్ని మనం చూస్తూనే ఉన్నాం. అయితే సమాజంలో భిన్నవర్గాల మధ్య జరిగే సంఘర్షణే ఆ అభిప్రాయాల్లో ప్రగతిపూర్వక మార్పును తీసుకువస్తాయి.

మధ్యయుగంగా చెబుతున్న క్రీ.శ. 8 నుంచి 18వ శతాబ్దం వరకు వచ్చిన సాహిత్యమే మనకు ప్రాచీన సాహిత్యం. సాహిత్యంలోనూ, సాహిత్యప్రయోజనం నిర్వచించడంలోనూ నాటి నుంచి నేటివరకు సాహితీ ధోరణులను మనం పరిశీలించవచ్చు. తెలుగులో తొలికావ్యంగా నన్నయ్య రాసిన ఆంధ్ర మహాభారత కాలం క్రీ.శ. 1036. ఈ కాలంలోనే భూస్వామ్యం స్థిరపడింది. ఫ్యూడలిజం సామాజిక చైతన్య రూపమే మతం. నన్నయ్య "గాసట బీసటే చదివి గాథలు త్రవ్వు తెలుంగు వారికిన్ వ్యాసముని ప్రతీతమైన... "అంటూ గత గాసటబీసట సాహిత్యాన్ని చదివిన తెలుగువారికి, వ్యాసుడు రాసిన మహాభారతాన్ని చవిచూపిస్తానన్నారు. అంటే అంతకు ముందర జానపదకవిత్వమున్నదని, పామరుల ఆ కవితా సంపదనే గాసటబీసట కవిత్వంగా ఆయన పేర్కొన్నాడని అర్ధమౌతున్నది. ఆయన 'విశ్వశ్రేయ: కావ్యం' అన్నాడు. అన్నంతనే మొత్తం ప్రజలందరి శ్రేయస్సుగా మనం చూడరాదు. ఆయన రచనలు ఎవరి ప్రయోజనాలకు దోహదపడ్డాయో పరిశీలించాలి. ఆ కాలంలో వర్ణాశ్రమ వ్యవస్థ రక్షణే రాజుల ప్రయోజనం. ఆ మేరకు రాజరాజ నరేంద్రుడి కోరిక మేరకే ఆదికవి మహాభారత రచనకు పూనుకున్నాడు.

యయాతి గురించి ఆయన మహాభారతంలో 'వర్ణధర్మముల్‌గనుచు వసుధయెల్ల ననఘ చరితుండయ్ ఏలిన' వాడని చెప్పిన ఉద్దేశ్యం అర్ధంకానిదేమీ కాదు. యయాతి నుంచి రాజరాజ వరకు రాజులందరూ వర్ణవ్యవస్థను కాపాడుతున్నారని చెపుతూ వ్యవస్థకు రాజును నాయకునిగా చిత్రించి రాజుపట్ల విధేయతను సమకూర్చడమే ఉద్దేశ్యం. అంటే 'మతం, రాజ్యం, పురోహితుడు, రాజు' పునాదిగా గల ఆనాటి ఆర్థిక, రాజకీయ వ్యవస్థను కీర్తించడం తద్వారా దానిని రక్షించడం ఆనాటి రచనా ప్రయోజనం. రాజరాజుని 'సమస్తవర్ణాశ్రమ ధర్మరక్షణ మహామహిమన్ మహినొప్పు సర్వలోకాశ్రయు' దని కీర్తించాడు. అణగారిన శూద్రులు, మహిళలను మరింతగా అణచివుంచే వర్ణాశ్రమ ధర్మాల రక్షణకు నాటి రాజులు ఎట్లు పూనుకున్నారో, అందుకు కవులు సహకరించి దీన్నిబట్టి ఏలా ప్రచారం చేశారో గుర్తించవచ్చు. అదే నన్నయ్య చెప్పిన విశ్వశ్రేయస్సుగా అర్ధం చేసుకోవాలి. ఈ విశ్లేషణ ఆదికవిని అవమానించడంకాదు. భారతం వంటి రచనను అనువదించి, తెలుగు కావ్యసంపదను సుసంపన్నం చేయడానికి దోహదపడటం, సారస్వతానికి బాటలు వేయడం వరకు ఆయన పూజ్యునీయులే. 12వ శతాబ్దికి చెందిన కుమార సంభవం రచయిత నన్నెచోడుడు తనది వస్తు కవిత్వంగా చెప్పుకున్నాడు. అంటే ప్రకృతిని వాస్తవంగా చెప్పడమని పలువురు అర్ధం చెప్పారు. "చేనబడినవిత్తు చేనికఫలకాంక్ష బేర్మి గ్రమ్మర వెదకునట్లు" అని కూడా ఆయన పేర్కొన్నాడు. శివుని వరం వల్లే తనకు కవితా శక్తి అబ్బిందని భావము. ఈ కవినాటికి వీరశైవం ప్రభావంతో ఒక భావసంఘర్షణతో మొదలైనట్లు తెలుస్తున్నది. సంస్కృతాన్ని కాదనడమేగాక, నన్నిచోడుడు 'జానుతెనుగు'అనే ప్రజల భాషా సిద్ధాంతాన్ని తెచ్చాడు. పద్యాల్లో తెలుగుతనాన్ని ఆదేశించాడు. "సరళముగాగ భవనములు, జాను తెరుంగునవింపు వంపుతో, చిరిగొన వర్ణనల్...' అన్నాడాయన. ఆ తర్వాత తిక్కన, సోమనలకు ఆచారణీయుడయ్యాడు. శైవకవి అయిన ఈయన శృతి - స్మృతి ధర్మాలపైనా, కుల కట్టుబాట్లపైనా దాదాపు తిరుగుబాటు చేశారు.

భారత రచనను కొనసాగించిన తిక్కన, మూల రచయిత వేదవ్యాసుడి గురించి 'ఆర్థిక లోకసహిత నిష్టంబుని కావించె'నంటూ పేర్కొన్నాడు. ఈయన తన రచనలో విరివిగా తెలుగు వాడటం ద్వారా సాహిత్యంలో సంస్కృత ప్రభావాన్ని తగ్గించి తెలుగుతనాన్ని నింపారు. ఆలోచనలు, మాటలు, పలుకుబడుల్లో సైతం ఈయన తెలుగుతనాన్ని →

మనకు చిరస్మరణీయులైన
ఎందరో మిలీనియం మహనీయులకు
నమస్సుమాంజలులు...

రాష్ట్రప్రజలకు నూతన సహస్రాబ్ది
శుభాకాంక్షలతో...



## కన్నా లక్ష్మీనారాయణ

కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు
పెదకూరపాడు, గుంటూరుజిల్లా.

తెచ్చారు. ఇది ఒక విధమైన వస్తుగత మార్పు అనువచ్చును. హరిహరనాధ తత్వాన్ని రూపొందించడం ద్వారా శైవ వైష్ణవ మత విబేదాలను సర్దిపుచ్చారు.

ఆంధ్రమహాభారతాన్ని సంపూర్తిచేసిన ఎర్రాప్రడగ తన కాలంనాటికి సాహితీ ప్రయోజనాన్ని నిర్వచించడంలో ఇసుమంత ముందుదారి చూపినట్లు కనబడుతుంది. సంస్కృతాదికవి వాల్మీకిని స్తుతిస్తూ 'వీనులతేనేయై కురియు వింతగు కావ్యరసంబు గ్రోలి యమ్మానవ కోటికిన్ బశుసమానత మానగ జేసే' అన్నాడు. వాల్మీకి తన కావ్యం ద్వారా మనావజాతికి పశు లక్షణాన్ని తొలగించాడన్న ఈ భావనకు ఆధునికుల అభిప్రాయాలలోని మూలం కనబడుతుంది. జంతువు నుంచి మానవుని వేరుచేస్తున్న గొప్ప భావన ఇది. కళాకారుడు సంస్కృతి నిర్మాతలలో ఒకరు అన్న శాస్త్రీయ భావానికి ఇది దగ్గరిది. అయితే రచన సామాజిక ప్రయోజనాన్ని కలిగి వుండాలనే భావనలో సాపేక్షత ఉంది. అర్వాచీనులు చెప్పిన ప్రయోజనానికి నేటి ప్రయోజనానికి ఆ విధమైన తారతమ్యాలు వున్నాయి. 12వ శతాబ్ది చివరివాడైన మల్లికార్జున పండితుడూ వీర శైవుడే. జగత్తు మిధ్య, రజ్జుసర్పభ్రాంతి వంటి శంకరాచార్యుని అభౌతిక భావాలతో విభేదించాడు. వైదిక ధర్మాలలోని ఛాందసాన్ని సవాల్ చేసిన శైవ కవులలో ఒకడైన పాల్కురికి సోమనాధుడు తాను సామాన్యులకోసం రచిస్తున్నట్లు చెప్పుకున్నాడు. ఈయన కాలం 1240 ప్రాంతం. సాహిత్యం సమకాలీన అవసరాలు తీర్చాలన్నది ఆయన అభిప్రాయంగా కనిపిస్తున్నది. వర్ణ వ్యవస్థను, సాంఘిక అసమానతలను వ్యతిరేకిస్తూ రచనచేయడంలోనే సోమన దృష్టిలో సాహిత్య ప్రయోజనం అగుపడుతున్నది. తన బసవపురాణంలో

"లోక హితార్ధంబుగాగ నా నేర్చుకొలది వర్ణనసేయు వాడ నవర
సికత భువి చేరుకున్న శివకవి ప్రవరుల చిత్తంబు లలర"

అని పేర్కొన్నాడు. బసవుని శరణుకోరితే బంధ విముక్తి, రోగనివారణ, తదితరాలు కలుగుతాయని దీని భావం. అంటే, శైవ మత ప్రచారం ఉద్దేశ్యమైనా ఇందులో సంఘ అవసరాల దృష్టి కనబడుతుంది. అంత వరకు అది ఆనాటికి అభ్యుదయకరమైనదే. 1372 ప్రాంతంలో వెన్నెలకంటి జన్నమంత్రి తెలుగుతనం నిండివున్న ద్విపదలతో దేవకినందన శతకం రాశాడు. అందు ఒక పద్యంలో బలహీనుల తరుపున చూపిన ఒక తెగువతనం కానవస్తున్నది.

" చీమల్ వుట్టల్ పెట్టుచుండనవి విస్తీర్ణంబు గావించినన్
పాముల్ జేరిన రీతి లోభిజన సంపనర్ధ రాసుల్ వృధా
భువీపాలుల పాలుగాక చనునా పుణ్యంబు లేలొల్లరో
సామాన్యంబు ధనాది నాధులకు ..."

15వ శతాబ్దికి చెందిన పోతనామాత్యుడు రాజులను కాదనుకున్నా, దైవాన్ని పెనవేసుకుపోయాడు. ఈయన రచనలు ఆధ్యాత్మిక చింతనకు ఆలంబనయ్యాయి. తొలినాడులు ప్రభు పారాయణం చేసినా ఆనక రాచభక్తిని కాలదన్నిన వాడిగా మనకు దూర్జటి మహాకవి కనిపిస్తారు. ఈయన 16వ శతాబ్ది కవి. ' రాజులు మత్తులు వారి సేవ నరకప్రాయంబు' అని స్పష్టం చేసివున్నాడు. ఇది అనుభవంలోంచి చెప్పిన మాట. పాలకవర్గాన్ని తోసిపుచ్చటమే కాక స్వేచ్ఛాభిలాషకు మచ్చుతునక. ఆనాడు ఈమాత్రపు తిరుగుబాటుతత్వం ఎంతైనా ఎన్నదగింది. అయితే ప్రభుభక్తి విలసిల్లిన ఆ రోజుల్లోనే, దానిపట్ల ఒకింత ఉదాసీనత కనబరిచి దైవభక్తి వైపు దృష్టి మళ్లించటంలోనూ కూడా ఒకింతైనా పాలకవర్గం పట్ల భక్తో,భయమో,ఉదాసీనతో కనిపించడం నాడు సహజం.

సాహిత్యాన్ని రాచరిక, ఆధ్యాత్మిక దృష్టి నుంచి రసానందం వైపు మళ్లించినవాడు శ్రీనాధుడు. పాఠక దృష్టిని వస్తువు కంటే శిల్పం వైపు మళ్లించినవాడూ ఈతడే. ఆనాటి సంఘంలోని మార్పులను ఆయన "ధరియింప నేర్చిరి దర్పవెట్టెడు వ్రేళ్ల లీల మాణిక్యాంగుళిలీయకము" అంటూ తన పరిశీలనగా వెల్లడించాడు. ఈ కాలంలో రాజుకు కవే ఒక ప్రచార సాధనంగా మారాడు. ఒకప్పుడు రాచరిక వ్యవస్థ వర్ణాశ్రమ వ్యవస్థ, ధర్మరక్షణకు ప్రచారకుడిగా వున్న కవి ఈ కాలంలో కేవలం రాజునే కావ్య నాయకుడిగా చేసి వ్యక్తిగత ఆపేక్షలు సంతృప్తి పరుస్తూ వచ్చాడు. పురాణపురుషుల వేషంలో రాజులు కావ్యనాయకులయ్యారు. వారి భోగజీవితమే కావ్య వస్తువైంది. కవి వుదర పోషణార్ధం ప్రబంధాల పేర ప్రతిష్టను ప్రదర్శించవలసి వచ్చింది. 1500-1875 మధ్యకాలంలో స్వతంత్ర కావ్యాల సృష్టి జరిగింది. ఈ దశలో శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యదలోను, తెనాలిరామకృష్ణుడు తన పాండురంగ మహాత్యంలోను ప్రజల గురించి రాయడం విశేషం. కవిరస దృషి కూడా క్షీణించి పదాల పటాటోపం, యతిప్రాసల కసరత్తులు రాజ్యం చేశాయి. సాహిత్యం ఒక క్షీణదశకు చేరుకుని ,దాని నుంచి బయటపడే పక్వతకు వచ్చింది. 17వ శతాబ్దంలో లజ్జావిహీనమైన కామపరాయణత్వం రచనల్లో చోటు చేసుకుంది. పరిణామం ఏమైనా కాని ముద్దుపళని వంటి కవయిత్రిశృంగారంలో స్త్రీ భావాలను రచనల్లో పొందుపరిచారు. స్త్రీలకు సంబంధించి ఇదొక భావఘర్షణ సూచిక. ఈ కాలంలో మహ్మదీయుల దండయాత్రలు, పాలనా ప్రభావం పడ్డాయి. ఈ కాలంలోనే గేయ కవిత్వం వచ్చింది. అనంతరం వేమన ప్రజల భాషలో భావం, శైలి, అచ్చతెనుగు వస్తువులతో సంఘ సంస్కార దృష్టితో రచనలు చేశారు.

14-18 శాతాబ్దాల మధ్యకాలం సరుకుల ఉత్పత్తి పెరిగి భూస్వామ్య శృంఖలాలు పడగొట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. అందుకే వర్ణ వ్యవస్థ రాజభక్తి నుంచి క్రమంగా దైవభక్తి, తర్వాత శృంగారం, తదుపరి ప్రజా కవిత్వాల దిశగా సాహిత్య పరిణామం చెందింది.

అనంతర జమిందారీ యుగాలలో సాహిత్యం కొడిగట్టింది. వివిధ రూపాల్లో శిల్పం వెర్రి తలలు వేసి వస్తు ప్రాధాన్యత తగ్గింది. రాజసందర్శనం చేసిన తిరుపతి వెంకటకవులు సైతం ' తమ సాహిత్యం చచ్చింద'ని ప్రకటించడం గమనార్హం. భూస్వామ్య దశ విచ్ఛిన్నం అవుతున్న చివరి దశలో ఆంగ్లేయుల ప్రభావంతో ఉపరితలంపైనేగానీ, పెట్టుబడిదారీశకం ప్రారంభమైంది. సాహిత్యంలోనూ ఆ మేరకు మార్పులు చోటు చేసుకున్నాయి. విదేశీ సాహిత్యంలోని మంచి సంస్కృతి, సంస్కరణలు దేశీయ సాహిత్యంలోనూ, అలాగే ఆంధ్ర సారస్వతంలోను చోటుచేసుకున్నాయి. ఈ దశలో ఖండకావ్య ప్రక్రియ ప్రారంభమైంది.

**- టి.వై.కె.**

## చార్లీ చాప్లిన్

**అంతర్జాతీయంగా అనమాన ఖ్యాతి సాధించిన మహానటుడు, మానవతావాది చార్లీ చాప్లిన్ 1977 డిసెంబర్ 24న తన 88వ ఏట స్విడ్జర్లాండ్‌లో మరణించారు. పెట్టుబడిదారీ దోపిడీని, ఫాసిస్టుల యుద్ధాన్ని తన చిత్రాల ద్వారా అద్భుతంగా ఎండగట్టిన చాప్లిన్ సందేశంతో పాటు సమృద్ధిగా నవ్వులు పరిడించారు. చిన్నతనంలో సరైన ఆలనపాలన లేక లండన్ వీధుల్లో పెరిగిన చాప్లిన్ 1910లో అమెరికా వెళ్లారు. అక్కడ ఆరు నిమిషాల లఘు చిత్రంలో నటించడం ద్వారా నటజీవితం ప్రారంభించారు. హిట్లర్ బెదిరింపులకు లొంగకుండా శాంతికోసం నిలబడ్డారు. చాలా కాలం ప్రవాస జీవితం గడిపిన అనంతరం 1912లో తిరిగి వచ్చి హాలివుడ్‌లో సత్కారం స్వీకరించారు.**

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# అభివృద్ధిపథంలో క్రోసూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ

## క్రోసూరు, గుంటూరుజిల్లా.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి

**1998 - 99 సంవత్సరం చేపట్టి పూర్తి చేసిన పనుల వివరములు:**

- బెల్లంకొండ బ్రాంచి కాల్వ క్రింద డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో ఎకరానికి రు. 50 చొప్పున, రు. 12.446 లక్షల విలువతో 26 పనులు చేపట్టి జూన్ 98 నుండి ఆగస్టు 98 లోపల పూర్తి చేయుటకు జరిగినది.
- 16 నీటి వినియోగదారుల సంఘముల పరిధిలో రు. 31.11 లక్షల విలువతో ఎకరానికి రు. 50 చొప్పున
- 54 పనులు చేపట్టి ఆగస్టు 98లో పూర్తి చేయడమైనది
- రిపేరు పనుల వివరములు : కాలువలోని పూడిక తీయుట, కాలువ కట్టలను బలపరచుట, అత్యవసర నిర్మాణ పనులకు మరమ్మతులు చేయడం జరిగినది.



**1999 - 2000 సం॥లో పూర్తి చేసిన పనులు:**

డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో ఎకరానికి రు. 79 చొప్పున కేటాయించిన రు. 48.78 లక్షలతో 7 పనులను బెల్లంకొండ బ్రాంచి కాలువ సైడ్ లైనింగ్ రిపేరు, పాడైపోయిన నిర్మాణము పనులకు రిపేరు పనులు, కాలువ కట్టలను బలపరచుట, జమ్ము, కార్నియ తొలగించుట, 98వ సంవత్సరములో చేయనిచోట కాలువ పూడిక తీయుట జరిగినది.

కాండ్రు రామయ్య - చైర్మన్

- 16 నీటి సంఘాల పరిధిలో ఎకరానికి రు. 100 చొప్పున 15% శ్రమదానంతో రు. 62.24 లక్షలతో 24 పనులు పూర్తి చేయడమైనది.

శ్రీ ఉప్పల వెంకటరెడ్డి, 41, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు-చి
శ్రీ మర్రి వెంకటేశ్వరరెడ్డి, 42, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ ముప్పాళ్ళ పేరయ్య, 43, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ మద్ది వెంకట నరసయ్య, 44, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ బద్దూరి కోటిరెడ్డి, 45, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ కీసర పేరిరెడ్డి, 46, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ అత్తోట గురవయ్య, 47, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ దాచేపల్లి రామకోటయ్య, 48, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ కాండ్ర రామయ్య, 49, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ కోటపాటి మాధవరావు, 50, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ తుమ్మపూడి ప్రభాకరరెడ్డి, 50ఎ, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ పొన్నేకంటి వల్లభరావు, 51, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ బుర్రి అప్పయ్య, 52, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ చల్లా శివనాగేశ్వరరావు, 53, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు
శ్రీ మల్లెల నాగేశ్వరరావు, 54, డబ్ల్యు.యు.ఎ. అధ్యక్షులు

**ఎన్.ఎస్.సి. ఒ. అండ్ ఎం. సబ్ డివిజన్ సిబ్బంది, క్రోసూరు** (1) శ్రీ ఎం. ధర్మారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (2) శ్రీ పి. ప్రభాకరశర్మ, అసిస్టెంట్ ఇంజనీర్ (3) శ్రీ టి. మురళీధరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ (4) శ్రీ ఎం. జోజయ్య, అసిస్టెంట్ ఇంజనీర్

# నూతన సంవత్సర శుభాకాంక్షలు



శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

## తెలుగుదేశంపార్టీ
## కాంతిపుంజం
## తెలుగుదేశంపార్టీ తేజోకిరణం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికోసం నిరంతరం కృషిసల్పుతున్న

ప్రియతమ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబునాయుడు

నాయకత్వంలో తెలుగుదేశం పార్టీకి గడిచిన
ఎన్నికల్లో అఖండ మెజార్టీని అందించిన
ప్రజలందరికీ కృతజ్ఞతాభివందనములు రానున్న
స్థానిక ఎన్నికల్లోనూ అదేవిధమైన
తీర్పునందిస్తారని, ఇవ్వాలని

ఆశిస్తూ..

అభిలషిస్తూ...

సదా మీ సేవలో



**శ్రీ మల్లెల సత్యనారాయణ**
కార్యదర్శి
పట్టణ తెలుగుదేశంపార్టీ కమిటీ,
చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.

# ప్రముఖులు - ప్రసిద్ధులు

**(తెలుగువారిలో ప్రసిద్ధులు, ప్రముఖులు అయిన కీర్తిశేషుల్లో కొందరు)**

## పొట్టి శ్రీరాములు

(1901-1952): ప్రముఖ జాతీయ నాయకుడు. జైలు శిక్ష అనుభవించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం నిరవధిక నిరాహారదీక్ష చేసి అసువులర్పించారు. అమరజీవిగా నిలిచిపోయారు.

## ప్రకాశం పంతులు

(1892-1957): స్వాతంత్ర్య పోరాటంలో అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించి 'ఆంధ్రకేసరి' అనిపించుకున్నారు. గొప్ప బారిష్టరు. అమిత ప్రజాభిమానం చూరగొన్నారు. సంపాదించినదంతా ధనదానాలకే ఉదారంగా ఖర్చుపెట్టారు. "స్వరాజ్య" పత్రిక నడిపారు. కాంగ్రెస్ నుంచి విడిపోయి ప్రజా సోషలిస్టు పార్టీ స్థాపించారు. 1953లో ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి అయ్యారు.

## పుచ్చలపల్లి సుందరయ్య

(1913-85): కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత. జాతీయోద్యమంలో ముఖ్యపాత్ర వహించారు. మొత్తం ఆస్తిని పార్టీకి ఇచ్చివేశారు. పార్లమెంటులో, శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా సత్సంప్రదాయాలు నెలకొల్పారు. సి.పి.ఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా చాలాకాలం పనిచేశారు. తెలంగాణా పోరాటంపై సాధికారికమైన సమగ్రగ్రంథంతో సహా పలు పుస్తకాలు రాశారు. త్యాగం, నిరాడంబర జీవితంతో ఆదర్శప్రాయంగా పేరుపొందారు.

## మాకినేని బసవపున్నయ్య

(1914-1992): కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకుల్లో ముఖ్యులు. గొప్ప సిద్ధాంతవేత్త. తెలంగాణా పోరాట సారథులలో ఒకరు. మంచి ఉపన్యాసకుడు.

## చండ్ర రాజేశ్వరరావు

(1914-1994): కమ్యూనిస్టు ఉద్యమ ప్రముఖ నాయకులు. ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమ నేతలలో, తెలంగాణా పోరాట సారథులలో ఒకరు. సి.పి.ఐ. ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేశారు.

## నీలం సంజీవరెడ్డి

(1913-1996): ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి. రాష్ట్రపతి పీఠం అధిష్టించారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా, కేంద్రమంత్రిగా ఇంకా పలు బాధ్యతలు నిర్వహించారు. జాతీయోద్యమంలో పాల్గొన్నారు.

## శ్రీరంగం శ్రీనివాసరావు

(శ్రీ శ్రీ, 1910-1993): "మహాప్రస్థానం"తో అభ్యుదయ కవిత్వానికి నాందివలికిన మహాకవి. మార్క్సిస్టు సిద్ధాంతాలను, కమ్యూనిస్టు ఉద్యమాన్ని విశ్వసించిన వ్యక్తి. సాహిత్యోద్యమ భాగస్వామి. అనేక కావ్యాలు, విమర్శలు, సినిమా గేయాలు రాశారు. పలు గౌరవాలు పొందారు. సాహిత్యరంగాన్ని అనితరసాధ్యమైన రీతిలో ప్రభావితం చేశారు.

## ఎన్.టి.రామారావు

(1923-1996): మహానటుడు. ఆంధ్రప్రదేశ్‌కు తొలి కాంగ్రేసేతర ముఖ్యమంత్రి. మూడుసార్లు ఆ పదవి నిర్వహించారు. జాతీయ రాజకీయాలలోను ఒక ముఖ్యపాత్ర నిర్వహించారు. 300 చిత్రాల్లో నటించిన ఎన్.టి.ఆర్. పౌరాణిక పాత్రలలో తనకు తానే సాటి అనిపించుకున్నారు.

## ఘంటసాల వెంకటేశ్వరరావు

(1922-1974): సంగీతాన్ని ప్రజలకు చేరువ చేసిన ప్రసిద్ధ సినీ గాయకుడు, సంగీత దర్శకుడు. స్వాతంత్ర్య పోరాటంలో కూడా పాల్గొన్నారు.

## కానూరి లక్ష్మణరావు (కె.ఎల్. రావు)

(1902-1986): ప్రఖ్యాత ఇంజనీరు. కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు.

## వై.నాయుడమ్మ

(1922-1985): ప్రఖ్యాత శాస్త్రవేత్త. చర్మశుద్ధి. సాంకేతిక పరిజ్ఞానంలో గొప్ప పట్టు సాధించారు. ఆ సంస్థకు అధ్యక్షులయ్యారు. సామాన్య మానవుని కొరకు విజ్ఞానశాస్త్రం అనే లక్ష్యంతో పని చేశారు. విమానప్రమాదంలో అకాలమరణం చెందారు.

## మాడపాటి హనుమంతరావు

(1885-1970): ఆంధ్రపితామహుడని పేరుపొందిన వ్యక్తి. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జాతీయ పునరుజ్జీవన బీజాలు నాటారు. హైద్రాబాద్ కార్పొరేషన్ తొలి అధ్యక్షులు. స్త్రీ విద్య కోసం కృషిచేశారు.

## గూడవల్లి రామబ్రహ్మం

(1898-1946): ప్రముఖ చలన చిత్ర దర్శకులు. సంపాదకులు. 'ప్రజామిత్ర' పత్రిక →

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# ప్రగతిపథంలో వినుకొండ గ్రామపంచాయతీ

## వినుకొండ, గుంటూరుజిల్లా



శ్రీ జనాబ్ సంద్రపాటి సైదా
సర్పంచ్

**విస్తీర్ణము:15.25 చ.కి.మీ.**

**జనాభా: ప్రస్తుతం 45వేలు**



శ్రీ పి. సుబ్బారావు
కార్యనిర్వహణాధికారి

### మంచినీటి సరఫరా:

1. రు.3లక్షల ప్రభుత్వ గ్రాంట్‌తో ఫిల్టర్‌బెడ్స్ అభివృద్ధి 2. ప్రభుత్వ గ్రాంట్ రు.35లక్షలు, పంచాయతీ నిధులు రు.10లక్షలు, మండల నిధులు రు.2లక్షలు, విరాళములు వెరసి రు.50లక్షల నిధులతో స్టోరేజి ట్యాంక్ అయిన సింగర చెరువుకు మరమ్మతులు చేయబడి, నిర్వహణలోవున్నది. 3. రు.1.5లక్షల పంచాయతీ నిధులతో కొత్తపేటలో మంచినీటి పైప్‌లైన్ విస్తరణ 4. పాటిమీద బజారులో 20,000 లీటర్ల కెపాసిటీ కలిగిన వాటర్‌ట్యాంక్ నిర్మాణం, పైప్‌లైన్ విస్తరణ 5. 1998-99 సంవత్సరము జె.ఆర్.వై. నిధులు 50శాతము, మండలం నిధులు 50 శాతం వెరసి రు.1.50లక్షలతో మరియొక నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణము చేపట్టబడింది.

### రోడ్డు కల్వర్టులు:

1) 1997-98సం॥ము పదవ ఆర్థిక సంఘము గ్రాంటు రు.4.5లక్షలు మరియు పంచాయతీ షేరుధనము రు.2.50లక్షలు. వెరసి రు.7లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం.
2) 1998-99 సం॥ము జె.ఆర్.వై. నిధులతో ధ్వజస్తంభం సందులో సైడ్ కాల్వల అభివృద్ధి
3) పంచాయతీ నిధులు రు.7లక్షల ఖర్చుతో కల్వర్టులు, సైడ్‌కాల్వలు, నాపరాయి రోడ్ల పనులు పూర్తి చేయబడినవి.

### కరెంటు సౌకర్యము:

1) సుమారు 150, 40డబ్బు ట్యూబ్‌లైట్లు, అంబేద్కర్ నగర్ కాలనీ, మాస్టిన్ కాలనీ, పాముల కాలనీలలో ఏర్పాటు
2) 250డబ్బు ఎస్.వి. లాంపులు 150కి పైగా గ్రామములోని ప్రధాన కూడలి ప్రాంతములలో ఏర్పాటు

### పాలకవర్గ సభ్యులు

1. శ్రీమతి చెరుకుపాలెం సాబిరాబి 9వ వార్డు మెంబరు, ఉపసర్పంచ్
2. కొలిశెట్టి వెంకటప్పయ్య 1వ వార్డు మెంబరు
3. శ్రీమతి బొంకూరి లింగమ్మ 2వ వార్డు మెంబరు
4. చందలూరి వెంకటసుబ్బారావు 3వ వార్డు మెంబరు
5. శ్రీమతి మాదిశెట్టి చెన్నమ్మ 4వ వార్డు మెంబరు
6. శ్రీమతి షేక్ రసూకబి 5వ వార్డు మెంబరు
7. బూదాల చిన్న 6వ వార్డు మెంబరు
8. పపూరి రాజారావు 7వ వార్డు మెంబరు
9. అనుమాల నాగప్రసాదరావు 8వ వార్డు మెంబరు
10. శ్రీమతి రెడ్డి కరుణా 10వ వార్డు మెంబరు
11. ఓడాలి నటరాజ్ 11వ వార్డు మెంబరు
12. బొల్లు శ్రీనివాసరావు 12వ వార్డు మెంబరు
13. పి.వి. రమణారెడ్డి 13వ వార్డు మెంబరు
14. పి.వి. చలపతిరావు 14వ వార్డు మెంబరు
15. డి. కుమార రాజా 15వ వార్డు మెంబరు
16. పొట్లూరి కోటేశ్వరరావు 16వ వార్డు మెంబరు
17. ఆకుల ధనలక్ష్మి 17వ వార్డు మెంబరు
18. దేయండ్ల యేసు 18వ వార్డు మెంబరు
19. పెండ్యాల శ్రీనివాసరావు 19వ వార్డు మెంబరు
20. షేక్ జానిభాషా 20వ వార్డుమెంబరు

నడిపారు. 'మాలపిల్ల', 'రైతుబిడ్డ', వంటి సినిమాలతో సామాజిక చైతన్యానికి కృషిచేశారు.

## అల్లూరి సీతారామరాజు

(1897-1923): బ్రిటిష్‌పాలనకు వ్యతిరేకంగా మన్య ప్రజలను నడిపించిన విప్లవవీరుడు. జాతీయోద్యమ నాయకుల మితవాద పోకడలను త్రోసిపుచ్చిన సమరశీలి. చివరకు బ్రిటిష్ పోలీసు కాల్పుల్లో ప్రాణాలర్పించారు.

## సర్ ఆర్థర్ కాటన్

( 1803-1899): కృష్ణా, గోదావరి సీమను సస్యశ్యామలం చేసిన మహనీయుడు. బ్రిటిష్ ఇంజనీరుగా వచ్చి 1847లో ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించారు. కృష్ణానదిపై ఆనకట్ట నిర్మాణాన్ని కూడా ప్రోత్సహించారు. ఆ ప్రాంత ప్రజలు కాటన్‌ను నిత్యం స్మరించుకుంటారు.

## చిత్తూరు నాగయ్య

(1904-1973): తెలుగులో తొలి తరం సినిమా హీరో. జాతీయోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. 'వందేమాతరం', 'దేవత' వంటి చిత్రాలతో పాటు వేమన, పోతన, త్యాగయ్య చిత్రాలతో గొప్ప ముద్ర వేశారు. ఎన్నో నాటకాలలో, 300 సినిమాల్లో నటించిన నాగయ్య దానధర్మాలకు పేరు పొందారు.

## కందుకూరి వీరేశలింగం

(1848- 1919): నవ్యాంధ్ర వైతాళికుల్లో ప్రథములు. సంస్కర్త. వితంతు పునర్వివాహాలను ఉద్యమంగా చేపట్టారు. మహిళల విద్యాభివృద్ధికి కృషిచేశారు. సాంఘిక దురాచారాలను నిరసించారు. సాహితీ రంగంలో గొప్ప కృషి జరిపారు. పలు పత్రికలు కూడా నడిపి, కొత్త రచయితలను ప్రోత్సహించారు. రచనల ద్వారా ఆచారాలకు కొత్తబాటలువేసి, కార్యశూరుడని నిరూపించుకున్నారు.

## గురజాడ అప్పారావు

(1861-1915): తెలుగు సాహిత్యంలో వ్యవహార భాషకు గౌరవ స్థానం కల్పించారు. 'ముత్యాలసరాలు' కవిత్వంలోనూ, 'కన్యాశుల్కం'తో నాటకరంగంలోనూ సంచలనం సృష్టించారు. మానవతా సందేశంతో నవకవిత్వానికి నాంది పలికారు. వాడుక భాష వ్యాప్తి కోసం గిడుగుతో కలిసి పోరాడారు. ఇతివృత్తాలలోనూ, పాత్రల ఎంపికలోనూ నూతన సంప్రదాయాలను ప్రవేశపెట్టారు. మూఢనమ్మకాలను త్రోసిపుచ్చారు.

## గాడిచర్ల హరిసర్వోత్తమరావు

(1883-1960): స్వాతంత్ర్య సమరయోధుడు. రచయిత, సంపాదకుడు, గ్రంథాలయోద్యమ ప్రముఖుడు. స్వరాజ్య పత్రికలో రాసిన పద్యానికి బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు జైలు శిక్ష విధించడంతో రాష్ట్రంలో తొలి రాజకీయ ఖైదీ అయ్యారు. అనేక ఉద్యమాలలో భాగస్వామి.

## కొడవటిగంటి కుటుంబరావు

(1909-1980): వాస్తవికతా దృక్పథంతో మధ్యతరగతి బోలు బతుకులను చిత్రించిన రచయిత. కవిత్వం, నాటకం తప్ప ఆయన తడమని సాహిత్య ప్రక్రియలేదు. 'గల్పిక' అనే ప్రక్రియను ప్రవేశపెట్టారు. వివిధ విషయాల మీద వెయ్యి పైచిలుకు వ్యాసాలు రాశాడు. 1931లో రాయడం ప్రారంభించిన కలాన్ని ఆఖరిక్షణం వరకు దించలేదాయన. చందమామ(1953-80) సంపాదకుడు.

## గిడుగు రామమూర్తి పంతులు

(1863-1940): శ్రీకాకుళంజిల్లాలో జన్మించారు. వ్యవహారిక భాషాభివృద్ధికి ఎనలేని సేవ చేశారు. గురజాడ అప్పారావు ఈ కృషిలో బాసటగా నిలబడ్డారు. బాలకవి శరణ్యం అనే పుస్తకం రాసి భాషా ఛాందసులను ఎదుర్కొన్నారు. గిడుగు కందుకూరికి అనుయాయుడు. సవర తెగల అభివృద్ధికి కృషి సల్పారు.

## బి.ఎన్.రెడ్డి

(1908-1977): బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి వ్యాపారం కోసంకాక తాను నమ్మిన విలువల కోసం సినిమాలు తీసిన గొప్ప దర్శకుడు. వందేమాతరం, స్వర్గసీమ, మల్లీశ్వరి, బంగారుపాప బాగా పేరు పొందిన చిత్రాలు. రంగులరాట్నం చివరి సినిమా. దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డు గ్రహీత (1974).

## కాశీనాథుని నాగేశ్వరరావు

(1876-1938): జాతీయోద్యమ నాయకులు. 1908లో తొలి తెలుగు దినపత్రికగా 'ఆంధ్రపత్రిక'ను స్థాపించారు. దాన్ని గ్రామగ్రామానికి పంపించి, రాజకీయ చైతన్యాన్ని, దేశాభివృద్ధిని పెంపొందించారు. సాహిత్య పునరుజ్జీవనానికి దోహదం చేశారు. ఆంధ్రవాఙ్మయ చరిత్ర రాశారు.

## త్రిపురనేని రామస్వామి చౌదరి

(1887-1943): హేతువాద ఉద్యమానికి ఊపిరి పోశారు. వైదిక ప్రాబల్యాన్ని సవాలుచేసే 'ఖూనీ', 'శంబుకవధ' వంటి నాటకాలు రాశారు. 'సూతపురాణం' తదితర కావ్యాలు వెలువరించి, సంచలనం కలిగించారు.

## గుర్రం జాషువా

(1895-1971): అట్టడుగు కులంలో పుట్టి అనేక అవమానాలు ఎదుర్కొని నిలబడ్డారు. 'గబ్బిలం' వంటి ఖండకావ్యాలతో దళితుల హృదయవేదనను అద్భుతంగా ఆవిష్కరించారు. 'పిరదౌసి', 'కాందిశీకుడు', 'ముంతాజ్‌మహల్' వగైరా ఖండకావ్యాలు రాసి కవికోకిల, నవయుగ కవి చక్రవర్తి అని బిరుదులు పొందారు.

## సురవరం ప్రతాపరెడ్డి

(1895-1953): తెలంగాణా వైతాళికులలో ఒకరుగా ఖ్యాతిగాంచారు. కవిగా, విమర్శకుడిగా, సంపాదకుడిగా, రచయితగా, సంస్కర్తగా బహుముఖ

→



సేవలందించారు. ఆంధ్రమహాసభల ఉద్యమంలో పనిచేయడమేగాక ఆంధ్రుల సాంఘిక చరిత్ర రాశారు. గోలకొండ అర్ధవారపత్రిక (బై వీక్లీ) (1925-1947) సంపాదకుడు, 'హిందువుల పండుగలు', 'రామాయణ రహస్యాలు' వీరి ఇతర రచనలు.

## తాపీ ధర్మారావు

(1882-1979): తాతాజీ అని పిలిపించుకున్న తాపీ ధర్మారావు హేతువాద భావాలు గల కవి, రచయిత, సంపాదకుడు, దేవాలయాలమీద బూతుబొమ్మలెందుకు, పెళ్ళి, దాని పుట్టుపూర్వోత్తరాలువంటి పుస్తకాలతో హేతువాదులు అనిపించారు. కొత్తపాళి, పాతపాళి విజయవిలాసము వంటి సాహిత్య గ్రంథాలు, వ్యాఖ్యానాలురాశారు. సంచలనాత్మకమైన 'మాలపిల్ల' స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాశారు.

## దామెర్ల రామారావు

(1897-1925): అత్యల్ప కాలంలో అనల్పమైన కీర్తి, ప్రతిష్టలు ఆర్జించిన తెలుగు చిత్రకారుడు. ఎ.జి. కుల్ట్రీ సహాయ సహకారాలతో చిత్రకళలో శిక్షణ పొందారు. వివిధ మాధ్యమాలలో 165 చిత్రాలు, 250 స్కెచ్‌లు చిత్రించి దేశ విదేశాలలో అనేక సత్కారాలందుకున్నారు. చిత్రకళా పునరుజ్జీవానికి దోహదకారులయ్యారు.

## చక్రపాణి

రచయితగా, అనువాదకుడుగా, సంపాదకుడుగా, సినిమా రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శించిన మేథావి. నాగిరెడ్డితో కలిసి ఆయన నిర్మించిన 'షావుకారు' (1950) చిత్రం తెలుగులో కొత్త ధోరణికి నాంది పలికింది.

## బళ్ళారి రాఘవాచారి

(1880-1946): ప్రముఖ రంగస్థల నటుడు. హిరణ్యకశిపుడు, చాణుక్యుడు, శివాజీలాంటి పాత్రలెన్నో వేసి మెప్పించాడు. ఇతర రాష్ట్రాలలోనూ, దేశాలలోనూ కూడా బాగా పేరు పొందాడు. ఇంగ్లీషు నాటకాల్లో కూడా నటించాడు.

## ఆదిభట్ల నారాయణదాసు

(1864-1945): హరికథా పితామహుడని పేరు. పండితకవి. బహుభాషా వేత్త. అచ్చ తెనుగులో కావ్యాలు రాశాడు. పండిత పామర జనరంజకంగా హరికథలు వూరూరా చెప్పేవాడు. ఏకకాలంలో అయిదు తాళాలు (తల, రెండు చేతులు, రెండు కాళ్ళతో) వేయగల దిట్ట. అతను 'శంభో' అని గొంతెత్తితో విజయనగరం మారుమోగేదని అంటారు.

## విశ్వనాథ సత్యనారాయణ

(1895-1976): కవి, విమర్శకుడు, నవలా రచయిత, నాటకకర్త, వ్యాసకర్త, వక్త. ప్రాచీన తొలి తెలుగు కవి

(1970). 'వేయిపడగలు', 'ఏకవీర', 'కిన్నెరసాని పాటలు బాగా పేరు పొందాయి.

## దేవులపల్లి కృష్ణశాస్త్రి

(1897-1980) భావకవిత్వ ఉద్యమానికి ప్రతినిధి. విమర్శలని లెక్కించకుండా దేశం నలుమూలలా కొత్త కవిత్వాన్ని విశేషంగా ప్రచారం చేశాడు. కవితా రచనలో, కవితా పఠనంలో, వేషంలో గిరిజాల జుట్టులో యువకవులకి ఆరాధ్యుడు. వీరి ప్రసిద్ధ రచన 'కృష్ణపక్షం' 1925లో వెలువడింది.

## గుడిపాటి వెంకటచలం

(1894-1979) : చలం సాహిత్యానికి కేంద్ర బిందువు స్త్రీ. 'స్త్రీ', 'ప్రేమలేఖలు', మ్యూజింగ్స్ లాంటి వ్యాస సంపుటాలు : ' ఓ పువ్వుపూసింది', 'కన్నీటికాలవ'లాంటి కథలు, 'మైదానం' 'బ్రహ్మణీకం'లాంటి నవలలు, 'పురూరవ', 'సావిత్రి'లాంటి నాటకాలు అనేకం రాశాడు. ఈయన వస్తువు, శైలి కూడా ఆంధ్రసాహిత్యాన్ని మలుపు తిప్పింది.




## సుంకర సత్యనారాయణ

(1909-1975)

## వాసిరెడ్డి భాస్కరరావు

(1914-57)లు జంట నాటక కర్తలు. 'అపనింద' , 'ముందడుగు', 'మా భూమి' నాటకాలు వీరివే. సుంకర ఒక్కరే 'భూమికోసం', 'గెరిల్లా', 'కోతలరాయుడు' అనే నాటకాలు, 'వీరకుంకుమ' , 'గిత్తలబేరం', 'కనువిప్పు' లాంటి నాటకాలు 'కష్టజీవి', 'అల్లూరి సీతారామరాజు', 'రుద్రమదేవి' లాంటి బుర్రకథలు రాశాడు. ఆయన రాసిన 'పంటచేనురొద' అనే పాటలో కర్షకుల కడగళ్ళు వినిపిస్తాయి. వాసిరెడ్డి తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషలలో పండితుడు. కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ప్రజాశక్తి' సంపాదకవర్గంలో కొంతకాలం పనిచేశాడు.

## ఆత్రేయ

(1921-1989) కవి, రచయిత, నాటకకర్త, ప్రయోక్త. వీరి నాటికలు 'ఎవరు దొంగ', 'ప్రగతి' , 'ఓటునీకే', 'అంతర్పణ', నాటకాలు పరివర్తన, విశ్వశాంతి, అశోకసామ్రాట్, గుమాస్తా(ఎన్.జి.వో.) సమకాలీన సమస్యల్ని తీసుకుని నాటికలు రాయడం వీరి ప్రత్యేకత. సినిమా మాటల్లో, పాటల్లో వాడుక భాషని శక్తివంతంగా వుపయోగించారు.

## సరోజిని నాయుడు

(1879-1949): ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో జన్మించారు. తండ్రి అఘోరనాథ చటోపాధ్యాయ. నిజాంకాలేజిలో పనిచేస్తుండేవారు. విద్యలో ప్రతిభ చూపడమేగాక 13ఏళ్ళ వయస్సులోనే కవిత్వం రాశారు. ఆమె ఆంగ్ల కవిత్వం నాలుగు సంపుటికలుగా వెలువడి ప్రపంచ ఖ్యాతి గాంచిరి.

స్వాతంత్ర్యోద్యమంలో అగ్రభాగాన ఉన్నారు. అనేక సార్లు జైలుశిక్షలు అనుభవించారు. స్త్రీవిద్యకోసం కృషిచేశారు. స్వాతంత్ర్యానంతరం యు.పి. గవర్నర్‌గా పనిచేశారు.

## దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

(1909-1981): జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్న మహిళ. రాజమండ్రిలో జన్మించారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని మూడుసార్లు జైలుకెళ్ళారు. సంఘసంస్కర్తగా కృషిచేశారు. పలు సంస్థలు స్థాపించారు.

## ఆరుద్ర



(1925-1989): సుప్రసిద్ధ అభ్యుదయకవి, రచయిత, పరిశోధకుడు, విమర్శకుడు. 'త్వమేవాహం'తో తెలుగు కవిత్వంలో కొత్త ప్రయోగశైలి ప్రారంభించారు. అనేక కావ్యాలు, పరిశోధనా గ్రంథాలు రాశారు. 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' 13 సంపుటాలు ఒక చేతిమీదుగా రచించి తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవ చేశారు. వందలాది వ్యాసాలు, సినిమా పాటలు రాశారు. మార్క్సిస్టు దృక్పథానికి కట్టుబడ్డ మహాకవి.

## సావిత్రి

(1937-1981): సుప్రసిద్ధ మహానటి. విజయవాడలో జన్మించారు. ఎన్నెన్నో తెలుగు, తమిళ చిత్రాలలో అసమాన నటనతో అశేష ప్రేక్షకుల అభిమానం చూరగొన్నారు. దర్శకత్వ బాధ్యతలు కూడా నిర్వహించారు. విషాద పరిస్థితుల మధ్య 1981 డిసెంబర్ 26న మరణించారు.

## యల్లాప్రగడ సుబ్బారావు

(1895-1948): టెట్రాసైక్లిన్, హైడ్రోజన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్-బి12 తదితర అనేక ఔషధాలను కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జన్మించారు. ఇంగ్లండులో చదివి ఉన్నత డిగ్రీలు సంపాదించారు. హార్వర్డ్ మెడికల్ కళాశాలలో, న్యూయార్క్ ఔషధ పరిశోధనా సంస్థలో అనేక బాధ్యతలు నిర్వహించారు. తన సోదరుడు రక్తహీనతతో మరణించడం వల్ల దానికి మందు కనుగొనాలని పట్టుదలగా కృషి చేసి, ఫోలిక్ యాడిస్ కనుగొన్నారు.

---

# భాషలు

మానవుల మధ్య పరస్పర సంబంధానికి సాధనం మాటే. మాటకు ప్రపంచంలో 4000 నుండి 5000 భాషా రూపాలు వున్నాయి. ఒకే భాషను వివిధ ప్రాంతాలలో వివిధ యాసలతో ఉచ్చరించవచ్చు. ఏ భాషను ప్రజలు మాట్లాడరో అది మృతభాషగా పరిగణించాలి. సంస్కృతం మనదేశంలో వ్యవహారిక భాషగా లేదు. ఈ భాషను రోజూ మాట్లాడేవారు లేరనే చెప్పవచ్చు. భారతదేశంలోనే 845 భాషలు మాట్లాడుతారు. ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాష చైనా భాష. అత్యధిక దేశాలలో మాట్లాడే భాష ఇంగ్లీషు. ఇంగ్లీషు ఇంగ్లండు, అమెరికా, న్యూజిలాండ్, ఐర్లండు, కరేబియన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాల మాతృభాషగా వుంది. అంతేకాకుండా అమెరికా, ఆసియా దేశాలలో అత్యధిక దేశాలు గతంలో బ్రిటన్ వలస దేశాలుగా వుండటం వల్ల ఈ దేశాలలో కూడా ఇంగ్లీషు మాట్లాడేవారు గణనీయమైన సంఖ్యలోనే వున్నారు. ఇండియాలో అత్యధిక సంఖ్యలో హిందీ మాట్లాడేవారు వున్నారు. లాటిన్ అమెరికన్ దేశాలలో ప్రధానంగా స్పానిష్, పోర్చుగీస్ భాషలలో మాట్లాడుతారు. స్పెయిన్ మాతృభాష స్పానిష్, పోర్చుగల్ మాతృభాష పోర్చుగీసు.

ప్రపంచ భాషలను 10 భాషా గ్రూపులుగా విభజించారు. (1) ఇండో-యూరోపియన్ (2)సికో-టిబెటన్ (3) బ్లాక్ ఆఫ్రికన్ (4) మలాయే-పాలనీసియన్ (5) ఆఫ్రో-ఆసియన్ (6) ద్రవిడన్ (7) జపానీస్-కొరియన్ (8) యూరాలిక్-అల్టాన్ (9) యొక్-ఖీమర్ (10) ఇతర భాషలు. అత్యధికులు ప్రపంచంలో మాట్లాడే భాష అయిన చైనీస్ భాష సినో-టిబెటన్ గ్రూపుకు చెందింది. మనదేశంలో ఇండో-యూరోపియన్ గ్రూపుకు చెందిన సబ్ గ్రూపు ఇండో ఇరానియన్‌కు చెందిన బెంగాలి, హిందీ, పుస్తూ, ఉర్దూ, పార్శీ, పంజాబీ భాషల మాట్లాడుతారు. అలాగే ద్రవిడియన్ గ్రూపుకు చెందిన తెలుగు, మళయాళం, తమిళం, కన్నడం మాట్లాడుతారు.

చైనీస్ భాష 84 కోట్ల 50 లక్షలు, ఇంగ్లీషు-48 కోట్ల 50 లక్షలు, హింది-33 కోట్ల 80 లక్షలు, స్పానిష్ 33 కోట్ల 10 లక్షలు, రష్యన్ 29 కోట్లు 10 లక్షలు, అరబిక్ 19 కోట్ల 20 లక్షలు, బెంగాలీ 18 కోట్ల 10 లక్షలు, పోర్చుగీసు 17 కోట్ల 10 లక్షలు, జర్మన్ 13 కోట్ల 80 లక్షలు, జపానీస్ 12 కోట్ల 40 లక్షలు, ఫ్రెంచి 11 కోట్ల 80 లక్షలు, ఇండోనేషియన్ 11 కోట్ల 70 లక్షల మంది మాట్లాడుతారు.

అక్షరాలు శతాబ్దాలకు చిహ్నాలు. అక్షరాలు పురాతన కాలంలోని చిత్రలిపి నుండి అభివృద్ధి చెందాయి. అతి పురాతనమైన అక్షరం 'o' 3000 సంవత్సరాలక్రితం దీనిని ఫైనోసియన్లు వాడారు. నాటినుండి నేటివరకు అది మారలేదు. ఈజిప్టులో లిపికి 5000 సంవత్సరాల వయస్సు ఉంది. బహుశా ఇది ప్రథమ లిపి కావచ్చు.

ఐర్లాండు, స్కాట్లండులలో గెయిలిక్ భాషను మాట్లాడుతారు. పురాతన రోమన్ సామ్రాజ్య భాష 'లాటిన్' ఇండియా పురాతన భాష సంస్కృతం. గ్రీస్‌లాండ్‌లో గ్రీకు భాష మాట్లాడుతారు. ఇంగ్లీషులో చాలా పదాలు గ్రీకునుండి ఎరువు తెచ్చుకున్నారు. హిబ్రూ భాష బైబిల్‌భాష, ఆధునిక ఇజ్రాయిల్‌వారు హిబ్రూలోనే మాట్లాడుతారు.

నూతన శతాబ్ది సందర్భంగా
నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులకు
శుభాకాంక్షలు...

**పోటు రఘుపతిరావు,** చైర్మన్

# మాచర్ల సబ్ డివిజన్ వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ

గురజాల-522 415

1998-99 గ్రాంటు వచ్చినది
రు.9,50,000/-

పోటు రఘుపతిరావు, చైర్మన్

## పనిచేసిన మేజర్లు

మల్లరం, పాలువాయి, రెంటచింతల, గొట్టి ముక్కల మైనరు, ధైదమేజరులకు మట్టిపని మరియు రబ్బరు చెట్ల తీసివేత జంగిల్ పని
1999-2000 గ్రాంటు రు.38,00,000/-

పై ఐదు మేజర్లకు సైడు గోడలు, కార్నియా, జంగిల్ క్లియరెన్స్, షట్టర్సు పనులు చేయుట జరిగింది. ఇందులో 50% సిమెంట్ పని 50% మట్టిపనిచేయుట జరిగింది.

168

# మహోదయం



రెండు సహస్రాబ్దాల సాక్షిగా
రెండు శతాబ్దాల మనిషిని నేను
వడగట్టిన శైశవ రేఖల వెలుగులో
తొలిదిక్కు కాన్వాసుపై
శతాబ్దపు ఇతి వృత్తాన్ని చిత్రిస్తున్నాను!
రెండు ప్రపంచ యుద్ధాల గుణపాఠాలు
హిరోషిమా నాగసాకి విధ్వంసాలు
పడగెత్తిన ఫాసిజం ఓటమి
గాండ్రించిన గర్జించిన కమ్యూనిజం
తప్పిదాల నేపథ్యమై రాలిన సోషలిజం!
స్వాతంత్ర్యం జన్మహక్కయి వలసపాలనకు స్వస్తి
శృంఖలాలు తెగి స్వేచ్ఛ ఝుంఝూ మారుతం
చంద్రుడు బొమ్మయి చేజిక్కిన చిత్రం
శాస్త్రసాంకేతికాలు శుక్రుడ్ని గెల్చిన విజయం!
ఆకసానికి నిచ్చెన వేసిన అభ్యుదయ సాహిత్యం
అధఃపాతాళానికి జారిన క్షుద్ర శృంగారాలు
పెట్టుబడి వ్యవస్థ జేబు బొమ్మగా ప్రపంచం
బహుళజాతి సంస్థలు పెంపుడు బిడ్డలై ప్రపంచీకరణ!
శ్వేత జాత్యహంకార వివక్షతా పాలన
జాతులన్నీ ఒక్కటై పోరిగెల్చిన గాథ
హింసా దౌర్జన్యాల రాజకీయ రక్తపు కూడు
ఆదమరిచిన వెన్నుపై కుతంత్రాల పోటు
పాలించే ప్రభుత్వాల స్కాముల పరంపర
అంబారీలో ఊరేగే అవినీతి తిమింగలాలు
శ్రమశక్తి అదనపు విలువలు అదృశ్యం
సమస్త దోపిడికి సర్వ శక్తియుక్తులు నియుక్తం!
రైతుల కడగండ్లు దళితులపై దాడులు
ఆకలి చావులు అత్యాచారాలు
రెక్కలు తెగి స్త్రీ ఆక్రందన
ఉవ్వెత్తు పోరాటాల పరాయీకరణ!
చీకటి ఒకడి తలరాత కాదు
వెలుగు ఒకడి హక్కు భుక్తంకాదు
ముడి లోహం కరిగే దాకా
రూపావిష్కరణ జరిగేదాకా
జీవం తొడిగి నడిచేదాకా
ఉద్యమించి సాధించేదాకా
నేరాస్తూనే వుంటాను
రాలిన సోషలిజం విత్తులు నారు మళ్ళవుతాయి
విశ్వవినువీధిన అరుణ పతాకాలు వెల్లివిరుస్తాయి
ఎదురు చూసే మనకోసం మహోదయ మిలీనియం!

-అడిగోపుల వెంకటరత్నమ్

2000 సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రజలందరికీ
అభినందన చందనాలను అందిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలతో

# చిలకలూరిపేట డివిజన్ సాగునీటి వినియోగదార్ల సంఘం

ప్రెసిడెంట్ : **వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ,** చిలకలూరిపేట : **వజ్జా సింగయ్య**, కనపర్రు.

**మరియు**

| | |
|---|---|
| **శ్రీ ఏనుగుల తిరపతయ్య**<br>కుందురువారి పాలెం, 71-గోళ్ళపాడు. | **శ్రీ వేములపల్లి వెంకటేశ్వర్లు**<br>నాదెండ్ల, 78-నాదెండ్ల-1 |
| **శ్రీ కొరిటాల శివరామకృష్ణయ్య**<br>జొన్నలగడ్డ,73-సాతులూరు-2 | **శ్రీ వేములపల్లి బసవయ్య**<br>నాదెండ్ల, 79-నాదెండ్ల-2 |
| **శ్రీ దాట్ల అప్పలనర్సింహరాజు**<br>రాజుగారిపాలెం, 75-తూబాడు. | **శ్రీ గంగా కుమారయ్య**<br>గణపవరం, 81-గణపవరం. |
| **శ్రీ కందుల పేరయ్య**<br>కావూరు, 77-కావూరు | **శ్రీ గుంటు వెంకటేశ్వరరెడ్డి**<br>అన్నపర్రు, 83-వరగాని |
| **శ్రీ గుండు రామిరెడ్డి**<br>చందవరం, 72-సాతులూరు-1 | **శ్రీ దేవాబత్తుని హనుమంతరావు**<br>నాదెండ్ల, 80-నాదెండ్ల-3 |
| **శ్రీ వజ్జా సింగయ్య**<br>74-కనపర్రు | **శ్రీ దండా నాగేశ్వరరావు**<br>జాలాది, 82-జాలాది. |
| **శ్రీ రంగనాధుల బ్రహ్మయ్య**<br>ఇర్లపాడు, 76-ఇర్లపాడు | **కొల్లా సుబ్బారావు**<br>కాకుమాను, 84-కొమ్మూరు. |

**మరియు**

## ఎన్.ఎస్.పి. కెనాల్ చిలకలూరిపేట డివిజన్ కార్యాలయపు అధికారులు సిబ్బంది

# జనాభా



ప్రపంచ జనాభా గత 50 సంవత్సరాలలో రెట్టింపు పైగా పెరిగింది. 1700 శతాబ్దం వరకు ప్రపంచ జనాభా పెరుగుదల చాలా తక్కువగా ఉండేది. కాని 1850లో జనాభా రెట్టింపు అయింది. ఇప్పుడు అది నాలుగు రెట్లకు పెరిగింది. 1950లో ప్రపంచ జనాభా 250 కోట్లు. 1999 సంవత్సరంలో అది 600 కోట్లకు పైచిలుకుగా వుంది. శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం 1వ శతాబ్దంలో ప్రపంచ జనాభా 20 కోట్లు. 1000 సంవత్సరంలో 25 కోట్ల యాభై లక్షలు, 1500 శతాబ్దంలో 42 కోట్లు, 1600లో 47 కోట్లు, 1750లో 70 కోట్లు, 1850లో 120 కోట్లు, 1900లో 160 కోట్లు, 1950లో 250 కోట్లు, 1980లో 450 కోట్లు, 1990లో 530 కోట్లు. 2000లో 640 కోట్లు. 2025లో 900 కోట్లకు పెరగగలదని అంచనా.

ప్రపంచంలోని ఏడు ఖండాలలో ఆసియా ఖండంలోనూ అత్యధికంగా ప్రజలు నివసిస్తున్నారు. ప్రతి 10 మందిలో ఆరుగురు ఆసియా ఖండంలో నివసిస్తున్నారు. అందులోనూ ప్రతి 10 మందిలో నలుగురు చైనా, ఇండియాలలోనే నివసిస్తున్నారు. ఆసియాలో 310 కోట్లు, ఉత్తర, మధ్య అమెరికాలో 42 కోట్లు, ఆఫ్రికాలో 79 కోట్ల యాభై లక్షలు, యూరోప్‌లో 64 కోట్ల 60 లక్షలు, దక్షిణ అమెరికాలో 29 కోట్లు, ఓసియానాలో 2 కోట్ల 60 లక్షల మంది నివసిస్తున్నారు.

ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో జనన, మరణాల రేటు సమంగా వుండడంవల్ల జనాభా పెరుగుదల పెద్దగాలేదు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో జననాల శాతం, మరణాల శాతంకన్నా అధికంగా ఉంది. అందువల్ల ఈ దేశాలలో జనాభా వేగంగా పెరుగుతూ ఉంది. ఆఫ్రికాలో ప్రతి 18 నుండి 23 సంవత్సరాలలో వారి జనాభా రెట్టింపు అవుతున్నది. స్వీడన్ లాంటి అభివృద్ధి చెందిన దేశంలో జనాభా తగ్గుతున్నది. ఏటా ప్రపంచ జనాభా 1.7 శాతం పెరుగుతున్నది. ఆఫ్రికాలో ఇది 3 శాతం, దక్షిణ అమెరికాలో 1.9 శాతం, ఆసియాలో 1.8 శాతం, ఓసియానాలో 1.4 శాతం, ఉత్తర అమెరికాలో 1.2 శాతం, యూరప్‌లో 0.2 శాతం పెరుగుతున్నది. ప్రస్తుతం మాత్రం జనాభా కేవలం 15 శాతం భూభాగంలోనే నివసిస్తోంది. మిగతాభాగం అధిక ఉష్ణం, లేదా చలితో వుండి జనవాసానికి అనువుగా లేదు.

## పట్టణాలు

1800 సంవత్సరాల్లో కేవలం 3 శాతం ప్రజలు మాత్రమే పట్టణాలల్లో నివసించేవారు. ఆ రోజుల్లో అవి పరిపాలన, మత సంబంధ కేంద్రాలు ఉండేవి. పారిశ్రామిక విప్లవం తర్వాత బహువేగంగా పట్టణాలు పెరిగాయి. ఉదాహరణకు 1840లో చికాగో నగర జనాభా 4000. 1890 నాటికి 10 లక్షలకు చేరుకొంది. 2000 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో 40 శాతం పట్టణాలలో, నగరాలలో నివసించవచ్చు. అత్యంత పురాతనమైన పట్టణంగా సిరియా రాజధాని డామాస్కస్‌ను పరిగణిస్తున్నారు. దాని చరిత్ర 4500 సంవత్సరాలు. ఇండియాలోని కలకత్తా, బొంబాయి నగరాలు 2000 సంవత్సరం నాటికి నాలుగు, ఐదు స్థానాలను ఆక్రమించవచ్చు.

| వ. సం | పట్టణం | జనాభా | జనాభా రీత్యా | విస్తీర్ణం రీత్యా | స్థానం | విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|
| 1 | టోక్యో | 2,69,52,000 | 1 | 3 | 2,820 | చ. కి.మీ |
| 2 | మెక్సికో సిటీ | 2,02,07,000 | 2 | 8 | 1351 | " |
| 3 | సావ్‌పాల్లో(బ్రెజిల్) | 1,87,01,000 | 3 | 12 | 1168 | " |
| 4 | సియోల్(కొరియా) | 1,62,68,000 | 4 | 20 | 885 | " |
| 5 | న్యూయార్క్ | 1,46,22,000 | 5 | 1 | 3299 | " |
| 6 | ఒసాకా/కవరానో (జపాన్) | 1,38,26,000 | 6 | 9 | 1282 | " |
| 7 | బాంబే | 1,17,77,000 | 7 | 49 | 246 | " |
| 8 | కలకత్తా | 1,16,63,000 | 8 | 30 | 541 | " |
| 9 | బ్యూమినాస్ (అర్జెంటీనా) | 1,15,18,000 | 9 | 7 | 1385 | " |
| 10 | రియోడి.జనీరో | 1,14,28,000 | 10 | 27 | 673 | " |

## పెద్ద దేశాలు - చిన్న దేశాలు

### పెద్ద దేశాలు

| వ.సంఖ్య | దేశం | విస్తీర్ణం | |
|---|---|---|---|
| 1. | రష్యా | 1,70,75,400 | చ.కి.మీ., |
| 2. | కెనడా | 99,70,610 | " |
| 3. | చైనా | 95,72,900 | " |
| 4. | అమెరికా | 93,72,571 | " |
| 5. | బ్రెజిల్ | 85,11,965 | " |
| 6. | ఆస్ట్రేలియా | 76,82,000 | " |
| 7. | ఇండియా | 31,66,414 | " |
| 8. | అర్జెంటీనా | 27,66,889 | " |
| 9. | సూడాన్ | 25,08,813 | " |
| 10. | అల్జీరియా | 23,81,714 | " |

### చిన్నదేశాలు

| వ.సంఖ్య | దేశం | విస్తీర్ణం | |
|---|---|---|---|
| 1. | వాటికన్ సిటీ స్టేట్ | 0.44 | చ.కి.మీ. |
| 2. | మొనాకో | 1.9 | " |
| 3. | నౌరూ | 21 | " |
| 4. | భూవాలు | 24 | " |
| 5. | సాన్‌మారినో | 61 | " |
| 6. | అచ్చీ టెన్‌స్టన్ | 160 | " |
| 7. | సెయింట్ కట్టీస్- నెవిస్ | 269 | " |
| 8. | మాల్దీవులు | 298 | " |
| 9. | మాల్టా | 316 | " |
| 10. | గ్రెనడా | 344 | " |

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

| | |
|---|---|
| **శ్రీనివాస వైన్స్**<br>స్టేషన్ రోడ్ | **రత్నం వైన్స్**<br>స్టేషన్ రోడ్ |
| **రత్నం వైన్స్**<br>స్టేషన్ రోడ్ | **విఘ్నేశ్వర వైన్స్**<br>స్టేషన్ రోడ్ |
| **విజేత వైన్స్**<br>పల్నాడు రోడ్ | **శివప్రియ వైన్స్**<br>పల్నాడు రోడ్ |
| **వాసుదేవ వైన్స్**<br>పల్నాడు రోడ్ | **విజయ వైన్స్**<br>ఏనుగుల బజార్ |
| **ఈగల్ వైన్స్**<br>గుంటూరు రోడ్ | **మోహన్ దుర్గా వైన్స్**<br>మార్కెట్ దగ్గర |
| **శ్రీనివాస వైన్స్**<br>గేటు దగ్గర, వి.ఎన్.కె.రోడ్ | **శివసాయి వైన్స్**<br>వి.ఎన్.కె.రోడ్ |

**తిరుమల వైన్స్**, బస్టాండ్ ఎదురు

## నరసరావుపేట, గుంటూరు జిల్లా.

# 20వ శతాబ్దంలో హతులైన దేశాధినేతలు!

సామాన్యుల సంగతి ఎవరికి ఎరుక... దేశాధినేతలకే రక్షణ కరువైన శతాబ్దికి తుది ఘడియలివి. ప్రపంచంలో పెచ్చరిల్లిన ఉగ్రవాదంకు ఎందరోనేతలు అమరులయ్యారు. 20వ శతాబ్ది ప్రముఖ నాయకుల మరణాలు ఎన్నిఉన్నా హతులైన వారి స్మరణ ముఖ్యమైనది. దారుణహత్యలకు గురైన ప్రపంచ గుర్తింపుపొందిన నేతలకు ఈ సందర్భంలో నివాళులరిద్దాం.

1951- పాకిస్తాన్ తొలిప్రధాని లియఖత్ ఆలీఖాన్‌ను అఫ్ఘన్ తీవ్రవాది కాల్చి చంపాడు. ఇదే ఏడాది జోర్డాన్‌రాజు అబ్దుల్లా ఇబున్‌హుస్సేన్ హత్య గావింపబడ్డారు.

1956- నికరాగువా అధ్యక్షుడు అనస్టాసియో సొమోజా దారుణ హత్య.

1957- గ్వాటిమాలా అధ్యక్షులు కార్లొస్‌కాస్టిలో ఆర్మీస్‌ను అంగరక్షకుడే హత్య చేశాడు.

1959- శ్రీలంక ప్రధాని సొలమన్ బండార నాయకేను బౌద్ధసన్యాసి హత్య చేశాడు.

1961- కాంగో మాజీ ప్రధాని పేట్రిస్ లుముంబా హత్య.

డొమినికన్ రిపబ్లిక్ నియంత రాఫెల్ లియొనిరాస్ ట్రాజిల్లో మొలినా హత్య.

1963- దక్షిణ వియత్నాం అధ్యక్షులు నిలగొడిన్ డైమ్‌ను అమెరికా ప్రోత్సాహంతో జరిగిన సైనికకుట్రలో హతమార్చారు. అమెరికా అధ్యక్షుడు జాన్‌ఎఫ్.కెన్నడీని టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్‌లో కాల్చి చంపారు.

1965- ఇరాన్ ప్రధాని హసన్ ఆలీమన్సూర్‌హత్య.

1966 - దక్షిణాఫ్రికా ప్రధాని హెండ్రిక్ ఎఫ్. వర్కర్డ్‌ను పార్లమెంట్‌లోనే కత్తులతో పొడిచి చంపారు.

1971- జోర్డాన్ ప్రధాని వాసిఫ్ టాల్‌ను కైరోలో పాలస్తీనియా గెరిల్లాలు హత్య చేశారు.

1973- చిలీ దేశాధ్యక్షులు సాల్వడార్ అలెండీకి వ్యతిరేకంగా జరిగిన కుట్రలో ఆయన మరణించారు.

1975-మడ్‌గాస్కర్ అధ్యక్షుడు రిచర్డ్ రాతిస్ మంద్రావాను కాల్చి చంపారు.

-సౌదీ అరేబియా రాజు ఫైసల్‌ను ఆయన మేనల్లుడే రాజభవనంలో చంపాడు.

-బంగ్లాదేశ్ అధ్యక్షుడు షేక్ ముజిఫర్ రహమాన్ హత్య.

1976 -నైజీరియా అధ్యక్షుడు జనరల్ ముర్తాలా రామత్ మహ్మద్‌ను కుట్రతో హత్యచేశారు.

1977- కాంగో అధ్యక్షుడు మెరైన్ నగేచిని బ్రెజివిల్లాలో కాల్చి చంపారు.

1979- దక్షిణకొరియా అధినేత పార్క్‌చంగేహిని విందు సందర్భంగా కొరియా సి.ఐ.ఎ. అధిపతి కాల్చి చంపాడు.

-ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు నూర్ మహమ్మద్ తరక్కే హత్య

1980- లైబీరియా అధ్యక్షుడు విలియం ఆర్. టోల్బార్ట్ హత్య.

1981- ఇరాన్ అధ్యక్షుడు మహమ్మద్ ఆలిరజి, ప్రధాని జొహమ్మద్ జాద్‌లు బాంబు ప్రేలుడులో మరణించారు.

-ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్‌ను కైరోలో మిలటరీ పెరేడ్ తిలకిస్తుండగా కమాండోలే కాల్చిచంపారు.

-బంగ్లాదేశ్ అధ్యక్షుడు జియాఉర్ రహమాన్‌ను సైనికులు తిరుగుబాటు చేసి హతమార్చారు.

1982- లెబనాన్ అధ్యక్షునిగా ఎన్నికైన బషీర్‌గెమాయెల్ బాంబుదాడిలో హతం.

1983-గ్రెనెడా ప్రధాని మౌరిస్ బిషప్‌ను సైనికులే చంపారు.

1984- అంగరక్షకుల చేతిలో భారత ప్రధాని ఇందిరాగాంధీ హత్య.

1986-స్వీడన్ ప్రధాని బలోఫ్ పామె స్టాక్‌హోంపాలీలో గుర్తుతెలియని వ్యక్తి చేతిలో చంపబడ్డారు.

1989-లెబనాన్ అధ్యక్షుడు రెనేమౌవర్ బాంబు ప్రేలుడులో మరణించారు.

-కామరోన్ దీవుల అధ్యక్షుడు అహమ్మద్ అబ్దుల్లా కుట్రలో హతమయ్యారు.

19991- భారత మాజీప్రధాని రాజీవ్‌గాంధీ మానవబాంబు పేలుడులో హతం.

1993. శ్రీలంక అధ్యక్షుడు రణసింఘేప్రేమదాస మానవబాంబుగా భావిస్తున్న తమిళ తీవ్రవాది చేతిలో హతం.

-ప్రజాస్వామ్యబద్ధంగా బరుండికి తొలి అధ్యక్షుడిగా ఎన్నికైన మొల్చొయర్ దదాయెను వ్యూహంప్రకారం టూట్సీ సైనికులు హత్య చేశారు.

1995-ఇజ్రాయిల్ ప్రధాని ఇత్జేన్‌రాబిన్ హత్య.

1999- ఆర్మేనియా ప్రధాని వాజెన్ సర్కిశ్యాన్‌ను పార్లమెంట్‌లోనే హత్య చేశారు.

ఘోరదురంతాలలో హతులైన నేతలు వీరు. కేవలం అర్ధశతాబ్దంలో ఇందరిని కోల్పోయిన ప్రపంచంలోని పలు దేశాలు అభివృద్ధి చెందని దేశాలుగానే ఉండటం విశేషం. వర్ధమాన దేశాల్లోనే ఈ రకమైన ఘోరాలు జరగడానికి గల కారణాలు అన్వేషించాలి. ఈ శతాబ్దంలోని పూర్వార్ధంలోనూ ఎందరో బలయ్యారు. మహాత్మగాంధీ వంటి వారిని గూర్చి తెలిసిందే. మరణించిన నేతలకు. అంజలి ఘటించి రేపటి భవితకు పునాదులేద్దాం.

**పొణకల అప్పారావు,**
'ప్రజాశక్తి' విలేకరి, చీరాల.

## మిలీనియం సంవత్సర శుభాకాంక్షలతో...

# రేపల్లె ఇంజనీర్స్, అధికారులు, నాయకులు

| | |
|---|---|
| **జి. సంగమేశ్వరరావు** డి.ఇ.ఇ.<br>రేపల్లె ఇరిగేషన్ సబ్ డివిజన్ | **ఎం. ప్రభాకరరావు** డి.ఇ.ఇ.<br>ఆర్ అండ్ బి సబ్ డివిజన్, రేపల్లె |
| **జి. రమేష్ చంద్రబాబు** డి.ఇ.ఇ.<br>సబ్ డివిజన్, డ్రైనేజీ, రేపల్లె, గుంటూరుజిల్లా. | **గోపాలకృష్ణ** ఎ.ఇ.<br>మండలపరిషత్, రేపల్లె, గుంటూరుజిల్లా. |
| **ఎం. శంకరరెడ్డి** ఎ.ఇ.<br>ఇరిగేషన్ సబ్ డివిజన్, రేపల్లె | **ఎం. బసవపున్నయ్య** ఎ.ఇ.<br>ఇరిగేషన్ సబ్ డివిజన్ - రేపల్లె |
| **బోసు** ఎ.ఇ.,<br>ఇరిగేషన్ సబ్ డివిజన్ - రేపల్లె | **సుబ్రహ్మణ్యం** ఎ.ఇ.<br>మండలం - రేపల్లె |
| **వాణీప్రసాద్** ఎ.ఇ.<br>సబ్ డివిజన్, డ్రైనేజీ - రేపల్లె | **వేదమణి** ఎ.ఇ.<br>మండలపరిషత్ -నిజాంపట్నం |
| **సూరినారాయణ** డి.టి.<br>రెవెన్యూ కార్యాలయం - రేపల్లె | **ఖాదర్‌బాషా** కో-ఆప్షన్ మెంబర్<br>పురపాలకసంఘం - రేపల్లె |
| **ఖాన్** జి.పి.ఎ.<br>రెవెన్యూ కార్యాలయం -రేపల్లె | **కె. రామ్మోహనరావు** ఛైర్మన్<br>అర్బన్‌బ్యాంక్-రేపల్లె |

174

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# ప్రగతి పథంలో అమరావతి మండలం

అమరావతి, గుంటూరుజిల్లా.



పేరుబోయిన లక్ష్మి
ఎం.పి.పి., అమరావతి



శ్రీ లక్ష్మీసాంబశివరావు
అమరావతి



వీపూరి కోటేశ్వరరావు
జడ్.పి.టి.సి., అమరావతి

అన్నంరాజు కాత్యాయిని
ఎం.డి.ఒ.., అమరావతి

Cell. 9392055065

**1) 15% జె.ఆర్.వై. నిధులతో చేపట్టిన పనులు**

1998-99వ సంవత్సరంలో 15శాతము జె.ఆర్.వై. నుండి 6 పనులు మంజూరు అయినవి. మొత్తం గ్రాంటుకు రు.1,40,000 విడుదల కాగా మొత్తం 6 పనుల క్రింద ఖర్చు అయినది. పనులు పూర్తి చేసియున్నారు.

**2) జన్మభూమి కార్యక్రమంలో చేపట్టిన పనులు :** ఎ) 6వ విడత జన్మభూమిలో 25 పనులు మంజూరు కాగా 10 పనులు పూర్తయినవి. మొత్తం ప్రభుత్వ నిధులు రు.10 లక్షలు ఖర్చుకాగా, రు.3 లక్షలు ప్రజా విరాళము. (బి) 9వ విడత జన్మభూమి కార్యక్రమంలో 21 పనులు మంజూరయినవి. అందులో 11 పనులు పూర్తి చేసియున్నారు. మొత్తం ప్రభుత్వ నిధులు రు.11 లక్షలు ఖర్చయినవి. ప్రజా విరాళం రు.4 లక్షలు

**3) మండల పరిషత్ గ్రాంటు ద్వారా చేపట్టిన పనులు :**

1998-99వ సంవత్సరంలో మండల పరిషత్ గ్రాంటు క్రింద 32 పనులు మంజూరు అయినవి. దానికిగాను రు.10,25,000 నిధులు ఖర్చుచేసి యున్నాము. పనులు మొత్తం పూర్తి చేసియున్నాము.

1999-2000 సంవత్సరంలో ఏడు పనులు మంజూరయినవి. దీనికిగాను రు,2,60,000 మంజూరు చేసియున్నాము. పనులు జరుగుచున్నవి.

10 శాతము మంచినీటి పథకం క్రింద 10 బోరులు మంజూరు చేసియున్నాము. దీనికిగాను ఒక్కొక్క బోరుకు రు.30వేలు అంచనాలతో రు.7లక్షలు మంజూరు చేసి యున్నాము. మొత్తం పనిపూర్తి అయినది. డబ్బులు కూడా ఖర్చయినవి.

2000-2001 సంవత్సరంలో 25 పనులు మంజూరు చేసియున్నాము. దానికిగాను రు.10,50,000ల అంచనాలతో పనులు మంజూరు చేసియున్నాము.

నూతన సహస్రాబ్ది స్వాగత శుభాకాంక్షలతో

# మండల పరిషత్ కార్యాలయం, నాదెండ్ల

శ్రీమతి కొమ్మూరి గ్రేస్
ఎం.పి.పి.

## షేక్. బూరే సైదా
జడ్.పి.టి.సి. సభ్యుడు కో-ఆప్షన్

## లక్ష్మీ కోటేశ్వరరావు
జడ్.పి.టి.సి. సభ్యుడు



శ్రీ డి.సుబ్బారెడ్డి
ఎం.పి.డి.ఒ.

### ఎం.పి.టి.సి. సభ్యులు

శ్రీ నందిగం వెంకట శివకోటేశ్వరరావు (సాతులూరు)
శ్రీమతి ఈదర వెంకాయమ్మ (సాతులూరు)
శ్రీ గాలి జయప్రకాష్ (కనపర్రు)
శ్రీ పెండేల శివశంకర్‌రావు (అప్పాపురం)
శ్రీ బొప్పూడి రామారావు(గణపవరం)
శ్రీ సుంకుల హనుమంతరావు (గణపవరం)
శ్రీ అనిశెట్టి కోటేశ్వరరావు (గణపవరం)
శ్రీ కథరు ముత్యాలు (నాదెండ్ల)
శ్రీమతి దావల లింగమ్మ (నాదెండ్ల)
శ్రీ తలతోటి శరాబంది (తూబాడు)
శ్రీమతి చుక్కా ఏసమ్మ (చిరుమామిళ్ళ)
శ్రీమతి కొసనా రాములమ్మ (సంక్రాంతిపాడు)
శ్రీమతి పల్లపు చంద్రమ్మ (గొరిజవోలు)

### జె.జి.ఎస్.వై.

1999-2000 సంవత్సరంలో మంజూరు అయిన మొదటి విడత మొత్తం= 5,12,166/-

### కార్యాలయ సిబ్బంది

| | |
|---|---|
| ఎం.పి.డి.ఒ. | - డి.సుబ్బారెడ్డి |
| సీనియర్ అసిస్టెంట్ | -ఎస్.సూర్యనారాయణ |
| జూనియర్ అసిస్టెంట్స్ | - కె.రవీంద్రబాబు, టి.రవిశంకర్ |
| టైపిస్ట్ | -ఎన్.విద్యాసాగర్ |
| వర్క్ ఇన్‌స్పెక్టరు | - కె.సుందరరావు |
| డ్రైవరు | -టి.వెంకటరెడ్డి |
| మండల ఇంజనీరింగ్ అధికారి | -ఎం.రామ్మోహనరావు |
| మండల విద్యాధికారి | - పి.కోటయ్య |
| అటెండర్లు: | టి.సరోజనమ్మ, కె.కోటమ్మ, ఎస్.డి.బాషా, ఎ.మస్తాన్‌రావు |
| వాచ్‌మెన్: | కె.నారాయణ |
| వ్యవసాయ సిబ్బంది: | యు.నర్సింహారావు(ఎ.ఒ.), సిహెచ్.పిచ్చయ్య, ఎస్‌కె.సైదాఖాన్, వెంకటేశ్వర్లు, ఎం.మరియదాసు. |

| | |
|---|---|
| గ్రామ పంచాయతీలు | - 15 |
| ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (గణపవరం, నాదెండ్ల) | - 2 |
| గ్రామీణ ప్రభుత్వ ఆరోగ్య ఉప వైద్య కేంద్రాలు | - 15 |
| పశువైద్య కేంద్రాలు | - 6 |

### విద్య

డిగ్రీ కళాశాల - 1
పాలిటెక్నిక్ - 1
జూనియర్ కళాశాల - 1
జిల్లా పరిషత్ పాఠశాలలు-7
ప్రాథమిక పాఠశాలలు-55
ప్రాథమికోన్నత పాఠశాలలు - 4
ఉపాధ్యాయుల సంఖ్య - 150

### గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం

1998-99 సంవత్సరం నుంచి మహిళా జన్మభూమి క్రింద మంజూరయిన మరుగుదొడ్లు - 300

### డ్వాక్రా పథకం

| | |
|---|---|
| డ్వాక్రా పథకం క్రింద ఏర్పడిన గ్రూపులు | -155 |
| మంజూరయిన రివాల్వింగ్ ఫండ్ | - 3,45,500 |
| బాలికా సంరక్షణ | - 144 |
| మహిళా మండలులు | - 30 |
| వృద్ధాప్య పింఛన్లు మొత్తం | - 1011 మందికి |
| వితంతు పింఛన్లు మొత్తం | - 100 మందికి |
| వికలాంగుల పింఛన్లు మొత్తం | - 37 మందికి |

### వి.డి.ఒ.లు

బి.కృష్ణారావు
ఎస్‌కె.ఫజలుల్లా బాషా
ఎస్.వి.ఆంజనేయులు
టి.పార్వతి

# ఆధునిక చిత్రకళా మార్గాన ఇండియా

టి.వెంకట్రావ్

రాజా రవివర్మ

అజంతా గుహలు, సిత్తన్న వాసల్, లేపాక్షి దేవాలయాల గోడలమీద పెయింటింగ్‌లు చూసినా, మొగల్ కాలంనాటి మినియేచర్ చిత్రాలు చూసినా మనదేశంలో ఒకనాటి చిత్రకళా వైభవం గురించి తెలుసుకోవచ్చు.

కాని బ్రిటిష్ వారి పరిపాలనాకాలంలో మన చేతివృత్తులూ, కళలూ మరుగున పడిపోయాయి. నశించిపోయాయి. తిరిగి 20వ శతాబ్దంలో మన చిత్రకళ పునరుజ్జీవనం పొంది అభ్యుదయ పథాన నడిచి ఆధునిక చిత్రకళగా వికసించింది.

ఆ పరిణామాన్ని పరిశీలించుతూ ఈ వ్యాసంలో కొందరు ప్రముఖ చిత్రకారుల కృషిని గురించి తెలుసుకుందాం.

20వ శతాబ్దం ప్రవేశించబోతున్నదనగా భారతదేశపు చిత్రకళారంగంలో ఒక వేగుచుక్క పొడిచింది. ఆయనే రాజారవివర్మ. 1883లో చికాగోలో జరిగిన ప్రపంచ చిత్రకళా ప్రదర్శనలో రాజా రవివర్మ చిత్రించిన చిత్రానికి బంగారు బహుమతి వచ్చింది. ఆ చిత్రం పేరు "అదుగో నాన్న వస్తున్నాడు". భారత దేశ చిత్రకళను అంతర్జాతీయ రంగంమీద నిలిపిన తొలి భారతీయ చిత్రకారుడు రాజారవివర్మే. అదే రోజులలో అదే చికాగోలో భారతదేశ సంస్కృతి గొప్పతనాన్ని చాటిన మరో మేధావి వున్నాడు ఆయనే స్వామీ వివేకానంద. త్రివేండ్రంకు 40 కిలోమీటర్ల ఉత్తరాన వున్న కిలిమానూరల్‌లో 1848లో జన్మించాడు రవివర్మ. ఆరేళ్ళ వయసులోనే గోడలపై బొమ్మలు గీస్తుండేవాడు. అతని మామ రాజవర్మ ప్రారంభ పాఠాలు నేర్పాడు. 13వ యేటనే తన చిత్రకళా నైపుణ్యంతో త్రివేండ్రం రాజాగారి ఆస్థానంలో స్థానం సంపాదించాడు. పెద్ద పెద్ద చిత్రకారులు రామస్వామి నాయకర్, థియోడోర్ జెన్సన్ లాంటి వారు వచ్చి ట్రావన్కూరు ఆస్థానంలో చిత్రాలు వేస్తుంటే పరిశీలిస్తుండేవాడు. రాజుగారి వద్ద వున్న పాశ్చాత్యుల పెయింటింగ్ ఆల్బంలను పరిశీలిస్తుండేవారు. తుదకు రామస్వామి నాయకర్ సహాయ చిత్రకారుడు ఆర్ముగన్ పిళ్ళై రహస్యంగా రవివర్మకు ఆయిల్ పెయింటింగ్ టెక్నిక్‌ని నేర్పాడు. పాశ్చాత్యుల ఆయిల్ మీడియానీ, రియలిస్టు చిత్రణనీ, పురాణ గాథలను, బైబిల్ కథలను, దేవతలను చిత్రించడాన్నీ విదేశాలకు వెళ్ళకుండానే తెలుసుకున్నాడు రవివర్మ. ఆ పంథాలోనే నడిచాడు. పాశ్చాత్యుల టెక్నిక్‌లో భారతీయ సంస్కృతిని చిత్రించాడు. నాటి నుండి నేటివరకూ భారతదేశ ఆధునిక చిత్రకళ ప్రధాన లక్షణం యిదే. 1900 సంవత్సరం నాటికి ఇండియాలో కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ప్రతి ఇంటా రవివర్మ చిత్రాలే. ఎవరయినా అందమయిన అమ్మాయి కనిపిస్తే ఆవిడను రవివర్మ బొమ్మలాగుందనేవారు. ఇంచుమించు ఆయన వేసిన చిత్రాలే ఇప్పటికీ క్యాలండరులలో వస్తున్న దేవతలు. మన సినిమా వాళ్ళు దేవతల పాత్రలను రవివర్మ చిత్రాల తీరులోనే వేషభాషణాలను రూపొందిస్తుంటారు. 1906లో డయాబిటీస్ వ్యాధితో మరణించాడు రవివర్మ.

20వ శతాబ్దపు ప్రారంభకాలం



దామెర్ల రామారావు

అమృతా షేర్ గిల్

టాగోర్‌లది. బెంగాలుకు చెందిన టాగోర్‌లలో నలుగురు చిత్రకారులున్నారు. మొదటివారు జోతిరింద్ర నాథ్ టాగోర్ (1870-1926), పోర్ట్రయిట్ పెయింటర్. ఆత్రేయులవద్ద నేర్చుకున్నాడు. ఆనాడు బ్రిటిష్‌వారి ఇండియాకు రాజధాని కలకత్తా. ఆంగ్లేయుల విద్యలు అక్కడే ప్రారంభం అయ్యాయి. ఆ తరువాత చిత్రకళారంగంలోకి ఇద్దరు సోదరులు దూకారు. వారు అవనీంద్రనాథ్ టాగోర్, గగనేంద్రనాథ్ టాగోర్‌లు. ప్రాచీన భారతీయ చిత్రకళను పునరుజ్జీవింపచేయాలని అవనీంద్ర నాథ టాగోర్ భావించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ ఓరియెంటల్ ఆర్టును 1907లో స్థాపించారు. అజంతా చిత్రాలూ, మొగలు-రాజస్థానీ మినియేచర్లు లాంటి చిత్రాలను వేస్తుండేవారు. అతని తమ్ముడు గగనేంద్రనాథ్ టాగూర్ క్యూబిజం (పికాసో సృష్టించిన శైలి) శైలిలో చిత్రణ ప్రారంభించాడు. రవీంద్రనాథ టాగోర్ కూడా తన ఆఖరి కాలంలో అరవైయేళ్ళ తరువాత చిత్రకళలో దిగాడు. ఎక్స్‌ప్రెషనిస్టు పద్ధతిలో చిత్రణ ప్రారంభించాడు. 1922 ప్రాంతంలో కలకత్తాలో ఐరోపావారి క్యూబిస్టు, ఎక్స్‌ప్రెషనిస్టు చిత్రాల ప్రదర్శన జరిగింది. వాటిని చూసి టాగోర్‌లు స్పందించారు. ఏ టాగోర్‌లైతే భారత ప్రాచీన చిత్రకళని పైకి తియ్యాలని భావించారో ఆ టాగోర్‌లే పాశ్చాత్య చిత్రకళను ఇండియాలో ప్రారంభించారంటే

→

నూతన సహస్రాబ్దిలోకి అడుగిడుతున్న ప్రజలకు
ఇవే మా హార్థిక శుభాకాంక్షలు

# సత్తెనపల్లి వైన్ డీలర్స్

గుంటూరు జిల్లా

| | |
|---|---|
| **కోకిల వైన్స్**<br>షాపు నెం. 147<br>గోళ్ళమూడి వారి వీధి<br>సత్తెనపల్లి, గుంటూరుజిల్లా. | **సునీలవైన్స్**<br>షాపు నెం. 150<br>బస్టాండ్‌వద్ద,<br>సత్తెనపల్లి, గుంటూరుజిల్లా. |
| **శ్రీనివాస వైన్స్**<br>షాపు నెం. 151<br>గోళ్ళమూడివారివీధి<br>సత్తెనపల్లి, గుంటూరుజిల్లా. | **వెంకట శ్రీనివాస వైన్స్**<br>షాపు నెం. 153<br>విజయబ్యాంకు వద్ద,<br>సత్తెనపల్లి, గుంటూరుజిల్లా. |
| **దుర్గావైన్స్**<br>షాపు నెం. 154<br>బస్టాండ్ వద్ద,<br>సత్తెనపల్లి, గుంటూరుజిల్లా. | **విజయదుర్గా వైన్స్**<br>షాపు నెం. 155<br>స్టేషన్‌రోడ్డు<br>సత్తెనపల్లి, గుంటూరుజిల్లా. |
| **విజయదుర్గా బీర్ & వైన్స్**<br>షాపు నెం. 156<br>శ్రీనివాసమహల్ సెంటర్,<br>సత్తెనపల్లి, గుంటూరుజిల్లా. | **బాబు వైన్స్**<br>షాపు నెం. 654<br>ఎన్.జి.ఓ.స్ హోం ఎదుట,<br>సత్తెనపల్లి, గుంటూరుజిల్లా. |

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

☏ (రె.) 55973
(ఆ.) 58642

**డి. రాములు**

మండల రెవెన్యూ అధికారి
నాదెండ్ల, గుంటూరుజిల్లా

☏ (రె.) 241751
(ఆ.) 58642

**కె. భాస్కరరావు**
బి.కాం.,

సూపరింటెండెంట్, ఎం.ఆర్.ఓ. ఆఫీసు,
నాదెండ్ల, గుంటూరుజిల్లా.

☏ (రె.) 52722
(ఆ.) 58642

**ఎం.సుకుమార్**
బి.ఎ.,

సీనియర్ అసిస్టెంట్, ఎం.ఆర్.ఓ. ఆఫీసు,
నాదెండ్ల, గుంటూరుజిల్లా.

# నాదెండ్ల మండల చౌకడిపో డీలర్లు

| | | |
|---|---|---|
| **జె. నాసరయ్య**<br>నాదెండ్ల, గుంటూరుజిల్లా. | **పి.ఎ.సి.ఎస్.**<br>నాదెండ్ల, గుంటూరుజిల్లా. | **పి. రామారావు**<br>నాదెండ్ల, గుంటూరుజిల్లా |
| **యం. కోటేశ్వరరావు**<br>జాప్తివారిపాలెం | **యన్. నాగేశ్వరరావు**<br>ఎండుగుంపాలెం | **డి. జాన్**<br>ఎండుగంపాలెం |
| **టి. భానుమతి**<br>తూబాడు | **యన్.రామయ్య**<br>తూబాడు | **పి. పోతురాజు (అ.భా)**<br>చిరుమామిళ్ళ |
| **టి. కోటేశ్వరరావు**<br>సంకురాత్రిపాడు | **యం. పద్మావతి**<br>సంకురాత్రిపాడు | **యం.బాలకోటేశ్వరరావు**<br>జంగాలపల్లి |
| **పి. పోతురాజు**<br>చందవరం | **యస్. వీరాస్వామి**<br>బుక్కాపురం | **సిహెచ్.నాగలక్ష్మి**<br>కనపర్రు |
| **పి. థామస్**<br>మల్లాయపాలెం | **జి. పద్మావతి**<br>సాతులూరు | **యస్. వెంకటేశ్వరరావు**<br>సాతులూరు |
| **బి. ప్రభుదాస్**<br>సాతులూరు | **వి. శివకుమారి**<br>సాతులూరు | **వై. సూరారెడ్డి**<br>గొరిజవోలు |
| **వై. కోటిరెడ్డి**<br>గొరిజవోలు | **యన్. నాగేశ్వరరావు**<br>అప్పాపురం | **వి. పాపారావు**<br>గణపవరం |
| **ఎ.వి. రమణయ్య**<br>గణపవరం | **షేక్ హుస్సేన్**<br>గణపవరం | **టి. శివకుమారి**<br>గణపవరం |
| **కె. చంద్రభూషణరావు**<br>గణపవరం | **పి. ఈశ్వరమ్మ**<br>గణపవరం | **యస్. సుబ్బారావు**<br>ఇర్లపాడు |
| | **తూబాటి వెంకటేశ్వర్లు**<br>కిరోసిన్‌హాకరు, చందవరం | |

విచిత్రంగా లేదూ!.

1931లో గురుదేవుడు రవీంద్రనాథ్ టాగోర్ విశ్వభారతి (శాంతినికేతన్)ను స్థాపించాడు. అందులోని కళాభవన్‌కు ప్రిన్సిపాల్‌గా నియమించబడిన చిత్రకారుడు నందలాల్ బోస్. 1966లో చనిపోయేవరకు ఆయన ఆ శాంతినికేతన్‌లోనే వుండిపోయి చిత్రకళకు అంకితమైనాడు. భారతీయ చిత్రకళకు ఎనలేని సేవచేశాడు. 1882లో బిహార్‌లోని ఖరగ్‌పూర్‌లో జన్మించి 16వ యేటి కలకత్తాకు వచ్చేశాడు నందలాల్. చదువు అబ్బలేదు. బొమ్మలు గీస్తుండేవాడు.

1909లో అజంతా గుహల చిత్రాలు కాపీ చెయ్యడానికి సిస్టర్ నివేదిత సలహా ప్రకారం ఒక ఆంగ్లేయ చిత్రకారిణి శ్రీమతి దేవిన్, అసిత్‌కుమార్ హల్దార్‌లతో బాటు నందలాల్ కూడా వెళ్ళాడు. అజంతా గుహల్లోని పెయింటింగ్‌లు నందలాల్ బోస్‌పై చెరగని ముద్రవేశాయి. అప్పటి నుండి ఆయన వాష్ పెయింటింగ్‌లు మానేసి టెంపెరామీడియంను అలవర్చుకున్నాడు. అతని పెయింటింగ్‌లలో బుద్ధుని జీవితానికి సంబంధించిన ఎన్నో చోటు చేసుకున్నాయి. భారతదేశ పురాణాలనూ, చరిత్రనూ, పక్షులను, జంతువులనూ యెన్నో చిత్రించాడు. భారతదేశ ప్రశౌన్నత్యాన్ని, సాంప్రదాయాన్ని చాటిన శాంతినికేతన్ చిత్రకళా రీతిని బెంగాల్ స్కూల్ అంటారు. దీనికి నాయకత్వం వహించిన వారు అవనీంద్రనాథటగోర్, నందలాల్ బోస్‌లు.

మహాత్మాగాంధీగారి కోరికపై లక్నో, ఫైజ్‌పూర్, హరిపురా సభలలో చిత్రకళా ప్రదర్శనలు నిర్వహించాడు. నందలాల్ అనేక బిరుదులు, సత్కారాలు అందుకున్నాడు. 1954లో భారత ప్రభుత్వం "పద్మవిభూషణ్" ప్రధానం చేసింది.

తొలితరం చిత్రకారుల్లో మన తెలుగు చిత్రకారుడు కూడా వున్నారు. ఆయనే దామెర్ల రామారావు. తన కళాచాతుర్యంతో భారతీయ

ఎస్.ఎం. పండిత్

పి.టి. రెడ్డి

మేధావులనేగాక విదేశీ పెద్దలను కూడా మెప్పించాడు. బెంగాల్‌లోని ఓరియంటల్ ఆర్ట్‌సొసైటీవారి పోటీకి రెండు చిత్రాలు పంపాడట. 1922లో. అందులో ఒకటి "ఋష్యశృంగ భంగం" ఈ చిత్రానికి వైశ్రాయ్ ఆఫ్ ఇండియా నగదు బహుమతి లభించింది. మరో చిత్రం "గోదావరి సౌందర్యం"ను వైశ్రాయి లార్డ్ రీడింగ్ కొనుక్కున్నారు. ఆ రోజుల్లోనే "సిద్ధార్థ రాగోదయం" అనే పెయింటింగ్‌ను శ్రీలంకకు చెందిన ధనవంతుడు కొనుక్కున్నాడు.

దామెర్ల రామారావు 1897లో రాజమండ్రిలో జన్మించారు. చిన్నతనంలో నాటక కేంద్రం వారి నాటకాల వేదికపై పెయింట్ చేయబడిన బ్యాక్‌డ్రాప్ చిత్రాలు చూసి మురిసిపోయాడు. అవి బెంగుళూరుకు చెందిన ఎ.ఎస్.రాం చిత్రించినవి. రాజమండ్రిలో స్థాపించబడ్డ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు 1909లో కూల్డ్రే దొరగారు ప్రిన్సిపాల్‌గా వచ్చారు. రామారావు చిత్రించిన ప్రకృతి దృశ్యాలు చూసి కూల్డ్రేగారు ముగ్ధులయ్యారట. తన శిష్యులలో ఒకనిగా చేసుకున్నారాయన.

కూల్డ్రేగారి సలహాపై 1916లో బొంబాయిలోని జెజె స్కూల్ ఆఫ్ ఆర్ట్సులో చేరడానికి వెళ్ళాడు రామారావు. రామారావు వేసిన చిత్రాలు చూసి ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఏకంగా 3వ సంవత్సరంలో చేర్చుకున్నారట. ఆ ప్రిన్సిపాల్ బర్న్స్‌గారు కూడా రామారావుని అభిమానించేవారు. శలవులలో మహారాష్ట్ర, గుజరాతులో పర్యటించి స్కెచ్‌లు వేసుకునేవాడు. 1918లో బొంబాయి ప్రభుత్వ బహుమతి "మేయో బంగారు పతకాన్ని" గెలుచుకున్నాడు. గుజరాత్‌లో దక్షిణామూర్తి విశ్వవిద్యాలయంలో విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ ప్రసంగిస్తుండగా ఆయన స్కెచ్‌ను గీసి ఆయన ఆశీస్సులు పొందారు.

1920లో రాజమండ్రికి తిరిగి వచ్చాడు.

జామినీరాయ్

సత్యవాణిని పెళ్ళి చేసుకున్నాడు. 1922లో బెంగాలుకు వెళ్ళి శాంతి నికేతన్‌ను దర్శించి అవనీంద్రనాథ్ టాగోర్‌ని కలుసుకున్నాడు. ప్రాక్ పశ్చిమ చిత్రకళాశైలులను మేళవించి ఆంధ్ర చిత్రకళాశైలిని సృష్టించాడు. రాజమండ్రిలో ఆంధ్ర సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్ అనే సంస్థను స్థాపించి 1924-25లలో అఖిల భారత చిత్రకళా ప్రదర్శనలను నిర్వహించాడు. చిన్న వయసులోనే 27 సంవత్సరాల వయసులోనే 1925 మశూచి వ్యాధితో మరణించాడు. దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీలో 24 ఆయిల్ పెయింటింగ్‌లు, 129 వాటర్ కలర్ పెయింటింగ్‌లు, 250 పెన్సిల్ స్కెచ్‌లు, 28 స్కెచ్ పుస్తకాలూ వున్నాయి.

1921 ప్రాంతంలో గ్రామీణ జానపద శైలినే యెంచుకుని ప్రపంచ ప్రఖ్యాతి గాంచినవాడు జామినీరాయ్. కలకత్తాలో నివశిస్తున్నా ఆయనది గ్రామీణ దృష్టి. ఆంగ్లేయుల చిత్రకళా వరవడిని నేర్చుకున్నా ఆయనది భారత సాంప్రదాయశైలి. ఆ విధంగా భారతదేశపు సాంప్రదాయ చిత్రకళ పునర్వికాశ బావుటాని చేబూని బ్రిటిష్ దాస్యశృంఖలాలను చిత్రకళారంగంలో ధిక్కరించినవాడు.

1887లో బెంగాల్‌లోని బంకూరా జిల్లాలోని బలియతోర్ గ్రామంలో జన్మించాడు జామినీరాయ్. ఫ్రెంచి ఇంప్రెషనిస్టులలాగానే ప్రకృతి దృశ్యాలు చిత్రిస్తుండేవాడు. కానీ ఆయనకు తృప్తి లేదు. కళారంగంలో కూడా పాశ్చాత్యులను ఎదిరించాలని భావించాడు. తుదకు 34 ఏళ్ళ వయస్సులో జానపద చిత్రకళను ఎంచుకున్నాడు. ఆయిల్ కలర్స్ వదిలేసి భారతీయుల మట్టిరంగులనే చేబట్టాడు. కాన్వాసువదిలేసి చెక్కలమీద, సున్నంపూసిన గుడ్డలమీదా చిత్రించాడు. ఆధునిక →

క్రేన్ గ్రూప్‌వారి నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

వారేవా !!

రుచిలో అద్భుతం ... ఎల్లవేళలా అద్భుతం ...

# క్రేన్

## వక్కపొడి

దీనికి సాటి మరొకటి లేదు

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

# ప్రగతి పథంలో శావల్యాపురం మండల పరిషత్

శావల్యాపురం మండల పరిషత్ కార్యాలయం, గుంటూరుజిల్లా, ఫోన్ : 59028.



శ్రీ వీరపనేని యల్లమందరావు
ఎం. ఎల్.ఎ., వినుకొండ,



శ్రీ కె. వెంకటేశ్వరరావు
ఇన్‌చార్జ్ (యం.పి.డి.ఓ.)

మండల పరిషత్ అధ్యక్షులు : శ్రీమతి జి. నారాయణమ్మ,

వైస్ ప్రెసిడెంట్ : శ్రీ చింతా వెంకటేశ్వర్లు

మండల అభివృద్ధి అధికారి : శ్రీ కె. వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్

శ్రీ కోటా పాపారావు జడ్.పి.టిసి. సభ్యులు, శ్రీ షేక్ మస్తాన్‌వలి కో-ఆప్టెడ్ సభ్యులు

## అభివృద్ధి కార్యక్రమాలు :

1. జన్మభూమి కార్యక్రమం క్రింద 24 పనులకు మొత్తం 25 లక్షలు
2. సి.యం.యు.వై. పథకం క్రింద 6 గ్రామాలకు లబ్ధిక్రింద అంచనా మొత్తం 6 లక్షలు
3. యన్.యమ్.బి.యస్. స్కీం క్రింద 99సం॥2000సం॥రాలుకి 292 మందికి 1,46,000/-
4. యన్.ఓ.ఎ.పి.పథకం క్రింద లబ్ధిదారుల సంఖ్య 864 మందికి 1,94,400/-
5. వితంతు పెంక్షన్ పథకం క్రింద 84 మందికి 12,600/-

## సభ్యులు :

శ్రీమతి జి. నారాయణమ్మ అధ్యక్షురాలు
శ్రీ చింతా వెంకటేశ్వర్లు వైస్‌ప్రెసిడెంట్
శ్రీ కోటా పాపారావు జడ్.పి.టి.సి.
శ్రీ జవ్వాది వెంకటసుబ్బారావు
శ్రీ పిడతల సుజ్ఞానమ్మ
శ్రీ కారుమంచి కోటయ్య
శ్రీ పెనుమాక సామ్రాజ్యం
శ్రీ బైలడుగు రామకోటయ్య
శ్రీ అమితపూడి కోటయ్య
శ్రీ అద్దంకి వీరమ్మ
శ్రీ బొర్లా బ్రహ్మానందం
శ్రీ షేక్ మస్తాన్‌వలి

# ప్రగతిపథంలో మాచర్ల పురపాలక సంఘం

మాచర్ల, గుంటూరు జిల్లా.

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

శ్రీమతి జూలకంటి దుర్గాంబ
ఎమ్.ఎల్.ఏ.

శ్రీ కూనిశెట్టి వెంకటేశ్వర్లు
ఛైర్‌పర్సన్

శ్రీ కనకంటి వరప్రసాద్
వైస్ ఛైర్మన్

శ్రీ బి. అజయ్‌కిషోర్, ఎమ్.ఏ.
కమిషనర్

1. **స్వర్ణజయంతి షహరి రోజ్‌గార్ యోజన పథకం :-** ఈ పథకం క్రింద 95 డ్వాక్రా గ్రూపులు నవంబరు 99 వరకు ఏర్పాటు కాబడినవి. స్వయం ఉపాధి పథకం క్రింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుటకు చర్యలు తీసుకొనుచున్నారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ద్వారా సుమారు రు. 8 లక్షల వరకు సి.సి.రోడ్లు నిర్మాణం, కాల్వలల నిర్మాణం, పైపులైనుల ఏర్పాటు, లైటింగు ఏర్పాటు మొదలగు పనులు పూర్తి చేయబడినవి.
2. **జాతీయ మురికివాడల అభివృద్ధి పథకం :-** ఈ పథకం క్రింద నిర్మింపబడిన మురికివాడలలో 50 శాతం సబ్సిడీపై మంచినీటి కుళాయిలు మంజూరు చేయబడుచున్నవి. సుమారు రు. 13 లక్షల మేరకు సిమెంటు రోడ్ల నిర్మాణం, కాల్వల నిర్మాణం, పైపులైన్లు మరియు లైటింగ్ ఏర్పాటు చేశాము. మరియు ప్రస్తుత సంవత్సరము సుమారు రు. 37 లక్షల పనులు చేపట్టాము.
3. **ముఖ్యమంత్రి యువశక్తి పథకం :-** ఈ పథకం క్రింద పట్టణంనందు నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించుటకు 13 గ్రూపులు ఎన్నిక కాబడినవి. ఒక్కొక్క గ్రూపునకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా మంజూరు చేయబడినవి. 99-2000 సం॥కు 50 గ్రామాలకు ఏర్పాటు చేయబడినది.
4. **లోకాస్ట్ శానిటేషన్ స్కీమ్ :-** ఈ పథకం క్రింద ఇప్పటి వరకు సుమారు 1355 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరిగినది. ప్రభుత్వం వారు "పచ్చదనం - పరిశుభ్రత" కార్యక్రమం క్రింద ఈ పథకంనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చుచూ పురపాలక సంఘానికి 5751 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుటకు రు. 2.66 కోట్లు మంజూరు చేసినారు. లబ్ధిదారుల ఎంపిక జరుగుచున్నది.
5. **ఎం.ఎల్.ఎ. గ్రాంట్ :-** మాచర్ల నియోజకవర్గమునకు సుమారు రు. 66.32 లక్షలు నవంబరు 99కు ఖర్చు చేయబడినది. రు. 2.40 లక్షల గ్రాంటు మంజూరు చేసియున్నారు. సదరు గ్రాంటును మంచినీటి సమస్య ఎదుర్కొను ప్రాంతాలలో బోర్లు ఏర్పాటుకు వినియోగించటమైనది.
6. **ఎం.పి. గ్రాంటు :-** ఈ గ్రాంటు క్రింద మంచినీళ్ల బోర్లు కొరకు రు. 2,76,500 లు మంజూరు చేసినారు. వివిధ వాడలలో బోర్‌వెల్స్ ఏర్పాటు చేయబడినవి.
7. **జన్మభూమి పథకం :-** ఈ పథకం క్రింద ఇప్పటి వరకు రోడ్ల నిర్మాణం, సైడు కాల్వల నిర్మాణం మొదలగు 59 పనులకు రు.1.20 కోట్లు మేరకు నిర్వహింపబడినది. ఇందులో పబ్లిక్ కంట్రిబ్యూషన్ క్రింద స్థానిక ప్రజలు మరియు కె.సి.పి. సంస్థవారు సహాయం అందించివున్నారు. ఇంతేకాకుండా పట్టణాభివృద్ధి కమిటీ మరియు సామాజిక అభివృద్ధి కమిటీలచే చేయబడిన సూచన మేరకు అభివృద్ధి పనులు చేపట్టబడుచున్నవి.
8. **జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్) :-** ఈ పథకం క్రింద రు. 5.35 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయగా రు. 3.85 లక్షలు పంపిణీ చేయబడినది.
9. **వరదగ్రాంటు :-** ఈ వరద గ్రాంటు క్రింద రు. 4,00,500 లు ప్రభుత్వం వారు నిధులు మంజూరు చేసియున్నారు. ఈ నిధులతో 11, 15, వార్డులలో సిమెంటు రోడ్ల నిర్మాణం జరిగింది.
10. **వృద్ధాప్య పెన్షన్లు :-** ఈ పథకం క్రింద గతంలో 446 మంది లబ్ధిదారులు వుండేవారు. 1999 ఏప్రిల్ నెలలో నర్సరావుపేట ఆర్.డి.ఓ. గారు మరో 136 మందికి పెన్షన్లు మంజూరు చేశారు. ప్రస్తుతం మొత్తం 582 మంది లబ్ధిదారులకు నెలకు రు. 75 చొప్పున అందజేయుచున్నాము.
11. **ఆదరణ పథకం :-** ఈ పథకం క్రింద కేటగిరి 1,2ల క్రింద 260 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వివిధ వస్తువుల మంజూరు నిమిత్తం బి.సి. కార్పొరేషన్‌కు పంపడమైనది. కేటగిరి 3,4 క్రింద 132 మంది లబ్ధిదారులను ఎంపిక నిమిత్తం స్థానిక ఎస్.బి.ఐ., ఆంధ్రాబ్యాంక్‌లకు పంపటమైనది. బి.సి. కార్పొరేషన్ ద్వారా ఇప్పటివరకు 8 మంది లబ్ధిదారులకు వస్తువులు అందజేయటమైనది.
12. **జాతీయ ప్రసూతి ప్రయోజన పథకం :-** ఈ పథకం క్రింద పట్టణంలో ఇప్పటి వరకు 400 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి, ఒక్కొక్కరికి రు. 500 చొప్పున అందజేయబడినవి.

**పాలకవర్గం**

**శ్రీ కూనిశెట్టి వెంకటేశ్వర్లు**
ఛైర్‌పర్సన్

**శ్రీ కనకంటి వరప్రసాద్**
వైస్‌ఛైర్‌పర్సన్

**కౌన్సిలర్లు :** బొమ్మిశెట్టి నాసరయ్య (1వ వార్డు), మాచర్ల ఏసోబు (2వ వార్డు), మాచర్ల సుందరరావు (3వ వార్డు), జంగం చినవెంకయ్య (4వ వార్డు), చల్లా భాగ్యం (5వ వార్డు), జగన్నాథం రాము (6వ వార్డు), ఉప్పు కృష్ణారావు (7వ వార్డు), పల్లెబోయిన గురవయ్య (9వ వార్డు), బండ్ల సీతామహాలక్ష్మి (10వ వార్డు), సొలస ఉమామహేశ్వరరావు (11వ వార్డు), మంజుల పున్నమ్మ (12వ వార్డు), మాచర్ల నరసమ్మ (13వ వార్డు), వడ్డెంగుంట నారాయణ (14వ వార్డు), చల్లా వెంకటేశ్వర్లు (15వ వార్డు), కామనబోయిన గురవయ్య (16వ వార్డు), బొడ్డు కోటేశ్వరమ్మ (17వ వార్డు), షేక్ షరీఫ్ (19వ వార్డు), విద్యాధరణి రాఘవరాజు (20వ వార్డు), గొట్టిపాళ్ళ సైదా (21వ వార్డు), మందా రాజకుమారి (22వ వార్డు), షేక్ హసన్‌బి (23వ వార్డు), షేక్ రంజాన్ (24వ వార్డు), షేక్ సుభాని సాహెబ్ (మైనారిటీ కో ఆప్టెడ్ మెంబర్)

## అభివృద్ధి పథంలో గోగులమూడి పంచాయితీ

పెదనందిపాడు (మండలం) గుంటూరు జిల్లా.

శ్రీ లావు సోమయ్య
గ్రామ సర్పంచ్

ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్
**శ్రీ లావు సోమయ్య**

ఉప సర్పంచ్ :
**చెన్నుపాటి పద్మావతి**

### సభ్యులు :

వెలువోలు కేశవరావు, ఎన్. అంకమ్మరావు
జి. సాంబశివరావు, కె. లలితాకుమారి,
డి. చిననాగేశ్వరరావు, జె. శ్రీనివాసరావు
కె. క్రిష్ణకుమారి, షేక్ బుడా, వై. సాంబశివరావు

### అభివృద్ధి కార్యక్రమాలు:

- జన్మభూమి పథకం క్రింద జడ్.పి.పాఠశాల భవనాలను నిర్మించాము రు. 11 లక్షలు.
- ఎస్.టి. కాలనీకి వెళ్లెందుకు వీలుగా మేకల వాగుపై వంతెన నిర్మాణం చేపట్టారు.
- రక్షిత మంచి నీటి చెరువు చుట్టూ పెన్సింగ్ నిర్మించాము (లక్ష రుపాయలు).
- రైతుల సాకర్యం కోసం 2 లక్షలతో డొంకలు రిపేర్లు చేయించాము.
- శ్రీ లావు సోమయ్య అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క గ్రామానికే కాక నియోజక వర్గ అభివృద్ధికి బహుముఖంగా దోహదపడిన పనులు కోకొల్లలున్నాయి.

With Best Compliments From

☎ : 245398

# PAVAN PLYWOODS

DISTRIBUTORS: PLYWOOD,
SUNGLASS& FLUSH DOORS

Door no. 6-7-35, 7th line,
Arundelpet, Guntur-
522002.

"రైతే - రాజు" కర్షక సోదరులకు నూతన శతాబ్ది శుభాకాంక్షలు

# దాచేపల్లి రామకోటయ్య

అధ్యక్షులు
అసోసియేషన్ నెం. 48
హస్నబాద్ సాగునీటి సంఘం
మాచర్ల మండలం, గుంటూరుజిల్లా.

*With Best Compliments*

**DETA BUDDHA BABU MEMORIAL TRUST**

CHINTHAYAPALEM-522111
Karlapalem Mandal, GUNTUR DT.

*Welfare of Poor and Orphan Students Being Provided Books, Clothes Etc.*
*In Loving memory of Deta Buddha Babu*
*by* Deta Thomas, Ratna Kumari and Moses Babu

---

అజ్ఞానమనే చీకటిని విద్యయనే
చిరుజ్యోతిని వెలిగించి పారద్రోలి,
విజ్ఞానమనే వెలుగును గ్రహించండి.
ప్రత్తిపాడు మండల పరిధిలోని
ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు

**వి.వెంకటేశ్వరరావు**, ఎం.ఇ.ఓ.
ప్రత్తిపాడు, గుంటూరుజిల్లా.

---

'మిలీనియం' సందర్భంగా
దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ
రానున్నకాలంలో మరింతగా ప్రజా సంక్షేమ
కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలుపుతూ...

**ట్రినిటీ ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ**

**సాంబశివనగర్, చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.**

డైరెక్టర్ : మద్దిరాల సుదర్శనరాజు

---



రైతు సోదరులకు నూతన సహస్రాబ్ది
శుభాకాంక్షలు తెలుపుతూ..

**మాచర్ల పట్టణ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్**

మాచర్ల, గుంటూరుజిల్లా.

---

క్రిస్టమస్, నూతన సంవత్సర
శుభాకాంక్షలు

**Christian Mission Service**

**Childrens Home**
**NARAKODURU**
**Chebrolu(mandal)**
**Guntur Dist**

తల్లిదండ్రులులేని అనాధపిల్లలకు ఉచితవిద్య,
వసతి సౌకర్యాలు కల్పించబడును.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

**నెం. 5074 పిడుగురాళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, పిడుగురాళ్ళ**

పిడుగురాళ్ళ మండలం, గుంటూరుజిల్లా

ప్రెసిడెంట్: అలపర్తి నాగేశ్వరరావు
సెక్రటరీ: **ఉప్పల కృష్ణమూర్తి**, బి.ఎస్‌సి., జె.డిసి.,



అలపర్తి నాగేశ్వరరావు
ప్రెసిడెంట్

సంఘ సభ్యులు - 7,300
సంఘ షేరు ధనము - 12 లక్షలు (12,00,000)

**సంఘము ఇచ్చిన ఋణములు**

(1) స్వల్పకాలిక ఋణములు - ఒక కోటి (1,00,00,000)
(2) దీర్ఘకాలిక ఋణములు - ఒక కోటి 40 లక్షలు (1,40,00,000)
(3) మధ్యకాలిక ఋణములు - 5లక్షల 75వేలు (5,75,000)
(4) 1998 - 99 సంవత్సరమునకు వసూళ్ళు - 85%

దీర్ఘకాలిక ఋణములు : ట్రాక్టర్లు - 25
కోళ్ళ ఫారములు - 4
ఆయిల్ ఇంజన్లు - 15

(5) ముగ్గురు వికలాంగులకు ట్రై సైకిళ్ళ పంపిణీ
(6) పచ్చదనం - పరిశుభ్రం కార్యక్రమాలు

సహస్రాబ్దికి స్వాగతం పలుకుతూ....

## యారం సుందరరావు

సర్పంచ్, నర్రావారిపాలెం,

కర్లపాలెం మండలం, గుంటూరుజిల్లా.

**అభివృద్ధి పనులు:** గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం చేపట్టడం, పంచాయతీ పరిధిలోని కట్టావాద గ్రామానికి ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం, స్వచ్ఛంద సేవా సంస్థ కాసా ఆధ్వర్యంలో 56 పక్కాగృహాల నిర్మాణం చేపట్టడం మొదలగునవి.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో ...

## రెంటచింతల ఎల్.ఎల్.ఆర్. ఎలిమెంటరీ స్కూలు

విద్యాకమిటీ ఛైర్‌పర్సన్ **మామిడి ఐజెక్(ఇసాకు)**

2000 సం॥ శుభాకాంక్షలతో స్కూలు విద్యార్థులు తల్లిదండ్రులు ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకొని, నాకు ఇచ్చిన అవకాశమును విజయవంతంగా నిర్వర్తించుటకు సహకరించిన పెద్దలకు, స్కూలు ఉపాధ్యాయులకు నా శుభాకాంక్షలు.

ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు ఉన్న డా॥ అంబేద్కర్ కాలనీలో శ్వాశ్వత స్కూలు బిల్డింగు రు.1,75,000 వేలతో చేపట్టినాము. నిధులు మంజూరు చేసిన సి.ఎం. గారికి ధన్యవాదములు.

**మామిడి ఐజెక్ (ఇసాకు)**

రెంటచింతల, గుంటూరు జిల్లా.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు

## జి. మాధవరావు

కాంట్రాక్టర్

పంచాయతీరాజ్, మాచర్ల.

గుంటూరుజిల్లా.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## శ్రీ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానము

చిలుమూరు, కొల్లూరు మండలం, గుంటూరుజిల్లా.

- ఇచ్చట శ్రీరామచంద్రుడు ప్రతిష్ఠా ముహుర్తము జరుగును
- సతీరత్నం సీతాదేవి శ్రీరామచంద్రుడి రాకకై పూజలు చేసి లింగముగా చేయును. ఆ శుభముహుర్తమున శివలింగ ప్రతిష్ఠ గావించి అభిషేకించును.
- ఈ ప్రతిష్ఠ రోజున ప్రజలు వేలాదిగా పాల్గొని పూజలు చేయును

**ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్**

శ్రీరామలింగేశ్వర స్వామివారి

దేవస్థానము-చిలుమూరు

---

'మిలీనియం' సందర్భాన్ని పురస్కరించుకొని

ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ

## పుల్లకూర అశోక్ కుమార్

డైరెక్టర్, అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్

మిషన్ (యు.ఆర్.డి.ఎం.)

2వ లైను, పండరీపురం

చిలకలూరిపేట - 522 616,

గుంటూరుజిల్లా.

**సంస్థ ఆధ్వర్యంలో :**

వీధిబాలల సంక్షేమ కేంద్రం నిర్వహణ

యువజన, స్త్రీ, సంక్షేమ కార్యక్రమాలు

వీధిబాలల సంక్షేమ కేంద్రంలో వీధిబాలలు

విద్య, వృత్తివిద్య, జీవనోపాయాలు పొందుతున్నారు.

---

నూతన శతాబ్ది శుభాకాంక్షలతో...

### శ్రీ విజయదుర్గ వైన్స్

దావులూరు అడ్డరోడ్

ప్రొ॥ ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి

ఫోన్ నెం. 44288

### సాయిలక్ష్మి మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్స్

కొల్లిపర,

ఫోన్ నెం. 44 - 144

ప్రొ॥ జి. ఆదాం, గుంటూరుజిల్లా

### శ్రీ వెంకటరెడ్డి అండ్ కో

జి. గోవర్ధనరెడ్డి,

హైదరాబాద్

### సాయిబాబా ఫెర్టిలైజర్స్ అండ్ జనరల్ స్టోర్స్

Ph: 44272, కొల్లిపర

ప్రొ॥ **ఆళ్ళ సుబ్బారెడ్డి**

ఎరువులు, పురుగుమందులు అమ్మబడును

కాలంలో ప్రాచీన చిత్రకారుడయిపోయాడు.

కలకత్తాలో ఆయన ఇల్లే ఒక చిత్రశాల. ఇక గ్యాలరీలలో ప్రదర్శనలకోసం ప్రాకులాడేవాడుకాదు. 1946లో లండన్‌లోను 1953లో న్యూయార్క్‌లోను ఆయన పెయింటింగ్‌లు ప్రదర్శించబడ్డాయి. 1955లో ప్రభుత్వం 'పద్మభూషణ్'తో గౌరవించింది. 1972లో ఆయన మరణించారు. ఆయన చిత్రాలలో గ్రామీణ దృశ్యాలు, గిరిజన తెగల జీవితాలూ, పౌరాణిక దృశ్యాలూ, బైబిలు దృశ్యాలు వున్నాయి.

1930 దశకంలో భారత చిత్రకళా రంగంలో ఒక తార మెరిసింది. తోకచుక్కలాగా కొద్ది కాలమే వున్నా అందర్నీ ఆకర్షించింది. ఆవిడే అమృతా షేర్‌గిల్.

భారతదేశ దేవుళ్ళనీ, దేవతలనీ రాజారవివర్మ ఇటాలియన్‌లాగా చిత్రించగా, అమృతాషేర్‌గిల్ భారత ప్రజల్ని ఫ్రెంచి చిత్రకారుల్లా చిత్రించింది. హంగేరీలో పుట్టి, ఫ్రాన్స్‌లో చిత్రకళ నేర్చుకొని, ఇండియాలో చిత్రాలు వేసిన అంతర్జాతీయ మహిళ ఆవిడ.

1913లో హంగేరీలోని బుడాపెస్ట్‌లో ఆమె జన్మించింది. ఆమె తల్లి హంగేరీ యువతి తండ్రి భారతదేశపు సిక్కు సర్దార్ ఉమ్రావోసింగ్. 1921లో వారు ఇండియాకి తిరిగి వచ్చేశారు. సిమ్లాలో స్థిరపడ్డారు. 1929వరకు అమృత సిమ్లాలోనే చదువుకుంది. 1929లో పారిస్‌లో చిత్రకళ నేర్చుకోవడానికి వెళ్ళింది. పోస్టు ఇంప్రెషనిస్టు చిత్రకారులు సిజాన్, గాగిన్ అంటే ఆవిడకిష్టం. ఫ్రాన్స్ చిత్రకారుడు గాగిన్ పసిఫిక్ దీవులలో నివసించి అక్కడి ప్రజల్ని, వాతావరణాన్ని ఆధునిక రీతిలో చిత్రించాడు. ఆ విధానాన్నే ఆవిడ ఆదర్శంగా తీసుకొన్నది. 1934లో ఇండియాకి వచ్చిన



దగ్గర్నుండి భారత ప్రజల్ని చిత్రించింది.

ఆమె నివసించిన సిమ్లా చుట్టుపట్ల వర్ధిల్లిన కాంగ్రా, బసోరీ, పహాడీ మినియేచర్ చిత్రాలను పరిశీలించింది. కొండప్రాంతాలలోని ప్రజల్ని చిత్రించింది. ఫ్రెంచి చిత్రకారులలాగానే ప్రజలనే చిత్రించింది గాని దేవుళ్ళని కాదు. "ముస్తాబవుతున్న పెళ్ళి కూతురు", "కొండజాతి మగవారు", సంతకు వెళ్తున్న దక్షిణాది స్త్రీలు, "గ్రామీణ బాలిక", అరటిపండ్లు అమ్మేవాడు", "బ్రహ్మచారులు", "గ్రామీణ దృశ్యం", కొండజాతి మహిళలు", స్నానం చేస్తున్న ఏనుగులు" వగైరా పెయింటింగ్‌లు ఎన్నో వేసింది. 1914లో మరణించింది.

బెంగాల్‌లో అవనీంద్రనాథ్ టాగోర్‌తో ప్రారంభమయిన "పునరుద్ధరణ" కాలం 35 ఏళ్ళు గడిచాక బెంగాల్‌లోనే సాంప్రదాయ చిత్రకళపై తిరుగుబాటు వచ్చింది. 1943లో కలకత్తా గ్రూప్ అనబడే చిత్రకారుల సంస్థ ఏర్పాటయింది. ప్రజల బాధలూ, గాధలూ చిత్రించబడాలి పాత చింతకాయ పచ్చడి కాదని వారి వాదన. ఆ వుద్యమం లోంచే పుట్టుకొచ్చాడు విప్లవ చిత్రకారుడు చిత్త ప్రసాద్. 1943–44ల్లో బెంగాల్ కరువు ప్రాంతాల్లో పర్యటించి గుండెల్ని పిండే ఆకలి చావుల్ని చిత్రించాడు. 1946లో అఖిల భారత రైతు మహాసభకు ఆంధ్రాకు వచ్చి వీర తెలంగాణా గాధల్ని చిత్రించాడు. 1946లో బొంబాయి వెళ్ళి నౌకాదళ తిరుగుబాటును, కార్మిక వర్గ సమ్మెలనూ చిత్రించాడు. పత్రికలలో ప్రచురణ కోసం ఆయన గ్రాఫిక్స్‌నే యెంచుకున్నాడు. ఇంక్ డ్రాయింగ్‌లను, వుడ్ కట్‌లనూ, లినోకట్‌లనూ కార్టూన్‌లనూ చిత్రించేవాడు. ఆయన డ్రాయింగ్స్, కార్టూన్‌లు కమ్యూనిస్టు పత్రికలు "పీపుల్స్ వార్", "పీపుల్స్ ఏజ్'"లో పడుతుండేవి. ఆయన చిత్రాలు సోవియట్ యూనియన్, అమెరికా, మెక్సికో, టాంజానియా, చెకోస్లావేకియా, డెన్మార్క్, నెదర్లాండ్‌లలో ప్రదర్శించబడ్డాయి. ఆయన కవి, కథారచయితా, గాయకుడు కూడాను.

1915లో బెంగాల్‌లోని 24 పరగణాల జిల్లాలో మిడ్నపూర్‌లో జన్మించాడు. విప్లవ కేంద్రాలయిన చిట్టగాంగ్, బంకూరాలలో విద్యాభ్యాసం చేశారు. 1945లో కలకత్తాలో వుండి 1946లో బొంబాయికి వచ్చి 1978 వరకు అక్కడే వుండి తన కార్యకలాపాలు సాగించాడు. 1978లో కలకత్తాలో చనిపోయాడు.

ఏ ఫైనార్ట్సు కాలేజీలోనూ చిత్రకళ నేర్చుకోలేదు. తన జీవితానుభవం నుండే నేర్చుకున్నాడు చిత్రప్రసాద్. అరవై మూడేళ్ళ జీవిత కాలంలో నలభై యేళ్ళపాటు అసంఖ్యాక కళాఖండాల్ని చిత్రించి ప్రజలకోసం జీవించి ధన్యుడయ్యాడు, అమరుడయ్యాడు.

1947లో స్వతంత్రం వచ్చిన సంవత్సరంలోనే ఇటు బొంబాయిలో కొందరు చిత్రకారులు కలిసి 'ప్రోగ్రెసివ్ ఆర్టిస్టు గ్రూప్"గా యేర్పడ్డారు. సాంప్రదాయ చిత్రకళలకు వారు కూడా తిరుగుబాటుదార్లే. కొత్తదనంకోసం ప్రాకులాడుతున్నవారు. వారిలో ఎమ్.ఎఫ్.హుసేన్, ఎన్.హెచ్.రభా, కె.హెచ్.ఆరా, మొదలగు వారున్నారు. తరువాత కొన్నాళ్ళకు క్రిషెన్‌ఖన్నా, అక్బర్ పదమ్సీ, రామ్‌కుమార్ వగైరాలు చేరారు.

1950లో తన మొట్టమొదటి వన్‌మాన్ షోను బొంబాయిలో నిర్వహించిన ఎం.ఎఫ్. హుస్సేన్ ఇక వెనుతిరిగి చూడలేదు. ఇంతింతై పెరిగిపోయాడు.

చిత్తప్రసాద్ (పైన) ఆయన గీసిన చిత్రం

→

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో ☎ :(O) 221560, (R) 231 682

## SRI RAGHAVENDRA
## TIP-TOP SUPPLY COMPANY & DECORATERS

OPP. GEETA MANDIRAM, KONETI ROAD,
GUNTUR-522 003, A.P., SOUTH INDIA
G. PARDHA SARADHI (Pardhudu)

*Plaster of Paris Model Decoration our Speciality*

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

## దాదాసాహెబ్ మెమోరియల్ హాస్పిటల్

డా॥ షేక్ నజీర్, M.B.B.S., A.F.R.S.S.D.I.

Regd No. 15874. Ph: 08647- 22742

వాసవీ కళ్యాణ మండపం ఎదురు, సత్తెనపల్లి రోడ్, నరసరావుపేట -522 601.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు

## చిరుమామిళ్ళ కిష్టయ్య

చైర్మన్
మార్కెట్‌యార్డు
మాచర్ల, గుంటూరుజిల్లా

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

"నీకు వలయు శక్తి, సహాయము
నీయందే కలవు. కావున నీ
భవిష్యత్తును నీవే నిర్మించుకొనుము."

## చెన్నూరి పూర్ణమాచారి

అధ్యక్షులు
గుత్తికొండ సాగునీటి సంఘం
అసోసియేషన్ నెం. 23
గుంటూరుజిల్లా

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

"ఎంత ఉపయోగించినా తరగని,
అరగని ఉత్పత్తి సాధనం
విజ్ఞానం మాత్రమే"

## తుమ్మా ఇన్నారెడ్డి

అధ్యక్షులు
అసోసియేషన్ నెం.11
పాలడుగు-2,
సాగునీటి సంఘం
గుంటూరుజిల్లా

---

నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు

## ఎస్. భాస్కరరెడ్డి

కాంట్రాక్టర్
కొప్పనూరు
మాచర్ల మండలం,
గుంటూరుజిల్లా.

నందలాల్ బోస్

ఈనాడు ఇండియాలో అత్యంత పలుకుబడిగల చిత్రకారుడు ఆయనే. ఆయన శైలి ఎక్స్‌ప్రెషనిస్టు చిత్రింపబడే విషయాలు ప్రజామోదం కలిగినవై ఉంటాయి. మదర్ తెరిస్సా, ఇందిరాగాంధీ, మాధురీ దీక్షిత్ వగైరాలను చిత్రించాడు. అంతకుముందు భారత రామాయణాలనుకూడా చిత్రించాడు.

మగ్బూల్ ఫిదా హుస్సేన్ 1915లో మహారాష్ట్రలో పండరిపూర్‌లో జన్మించాడు. పెద్దగా చదువుకోలేదు. ఇండోర్ స్కూల్ ఆఫ్ ఆర్ట్‌లో కొద్దికాలం చిత్రకళ అభ్యసించాడు. 1936లో బొంబాయి వచ్చేశాడు. సినిమా బ్యానర్ ఆర్టిస్టుగా పనిచేశాడు. 1947లో ప్రోగ్రెసివ్ ఆర్టిస్ట్స్ గ్రూప్‌లో చేరాడు. ప్రస్తుతం ఢిల్లీలో వుంటున్నాడు. నిరంతరం శ్రమించడం ఆయన ప్రత్యేకత. వందలాది వేలాది చిత్రాలు చిత్రించాడు. అన్ని రకాల మీడియాలలోనూ చిత్రించిన వాడు.

చిత్రకళకు జీవితమంతా అంకితం చేసి, మంచి చిత్రకళా గురువులుగా వెలుగొందిన వారిలో బేంద్రే ఒకరు. 1950లో బరోడాలో ఏర్పాటయిన ఫాకల్టీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌కు తొలి ప్రిన్స్‌పాలుగా వుండి 16 ఏళ్ళపాటు ఎందరో చిత్రకారులకు విద్య నేర్పారు. 1966లో బొంబాయి వచ్చి జీవితమంతా అక్కడే చిత్రకళా విన్యాసంలో గడిపారు. ఈయనది ఆధునిక శైలి. ఎక్స్‌ప్రెషనిజం, ఇంప్రెషనిజం, క్యూబిజం, పాయింటిల్లిజం వగైరా శైలులలో యెన్నో చిత్రాలు వేశారు. నారాయణ్ శ్రీధర్ బెంద్రే 1910లో మహారాష్ట్రలో జన్మించి ఇండోర్‌లో చిత్రకళ నేర్చుకొని బొంబాయిలో వుంటుండేవారు. 1941లో బొంబే ఆర్ట్ సొసైటీవారి గోల్డ్‌మెడల్ వచ్చింది. ఈయన ఇండియా అంతటా పర్యటించి ఎన్నో ప్రకృతి దృశ్యాలు చిత్రించారు. నీటి రంగులలో వేసేవారు. ఇంప్రెషనిస్టు శైలిలో వేశారు. ఇండియాలోని వివిధ జాతుల ప్రజల్ని చిత్రించారు కూడా. 1940 దశకంలో ఆయన చిత్రాలెన్నో ఇలస్ట్రేటెడ్ వీక్లీవారు ముఖచిత్రాలుగా వేసుకున్నారు.

కె.సి.ఎస్.పనిక్కర్ 1911లో మద్రాసు రాష్ట్రంలోని కోయంబత్తూరులో జన్మించాడు. వాటర్ కలర్స్‌తో ప్రకృతి దృశ్యాలు వేస్తుండేవాడు. 1928-30 మద్రాసు ఎగ్జిబిషన్‌లో తన చిత్రాలు ప్రదర్శించాడు కూడా. 1936లో మద్రాసులోని గవర్నమెంటు స్కూల్ ఆఫ్‌ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌లో విద్యార్థిగా చేరాడు. అప్పుడు దాని ప్రిన్సిపాల్ దేవీప్రసాదరాయ్ చౌదరిగారు.

1938లో తన వాటర్ కలర్ పెయింటింగ్‌కు కలకత్తా అకాడమీ వారి బహుమతి వచ్చింది. 1940లో పెయింటింగ్‌లో డిప్లోమా పొందారు. 1941లో తాను చిత్రకళ నేర్చుకున్న కాలేజీలోనే ఉపాధ్యాయుడుగా చేరారు. అదే మద్రాసులోని ప్రభుత్వ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌ప్రిన్సిపాల్ అయ్యారు.

1941-53లలో మద్రాసు, ఢిల్లీలలో అనేక వన్‌మాన్‌షోలు నిర్వహించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ ఇటలీలలో పర్యటించారు. లండన్, పారిస్‌లలో తన పెయింటింగ్‌లు ప్రదర్శించారు. 1954లో , 1959లో రష్యాలో కూడా పర్యటించారు.

మద్రాస్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నుండి ప్రిన్సిపాల్ బాధ్యతల నుండి రిటైర్ అయినాక 1966 నుండి చిత్రకారుల గ్రామం "చోళమండల్" స్థాపించి నిర్వహించాడు. అనేక మంది చిత్రకారులకు ఆచోటు వుపయోగపడింది. దక్షిణ భారతంలో ఆధునిక చిత్రకళకు కేంద్రంగా పనిచేసింది. మన చిత్రకారుల్ని బయటి ప్రపంచానికి పరిచయం చేసింది.

భారతావనిలో ఉద్భవించిన ప్రఖ్యాత ఆధునిక చిత్రకారులలో సి.టి.రెడ్డి గారు ఒకరు. 1941నాటికే తన పెయింటింగ్‌లతో ఒక పోర్టు పోలియోని పబ్లిష్ చేయించుకున్నాడు. ఇండియాలో అదే మొట్టమొదటిదని అంటారు. 1947 నాటికే ఇండియాలోని అగ్రచిత్రకారులలో ఒకడుగా భాసిల్లారు. కరీంనగర్ జిల్లాలోని అన్నారం గ్రామంలో 1915లో జన్మించారు. పాకాల తిరుమల రెడ్డి, స్కూలు చదువుతుండగానే బొంబాయి, మద్రాసులలో డ్రాయింగ్ పరీక్షలు పాసయ్యారు. బాల్యంలో అందరి చిత్రాకారులలాగానే ప్రకృతిని, ప్రజల్ని, జీవితాన్ని వాటర్ కలర్స్‌తో చిత్రించేవారు. 1935-39లో బొంబాయిలోని జెజె స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో చదివారు. 1937లో బొంబాయిలోని ఆర్ట్ సొసైటీ వారి ఎగ్జిబిషన్‌లో అవార్డు గెలుచుకున్నాడు. 1938లో "మిస్ డాలీ కర్సెట్జీ" బహుమతి గెలిచాడు. 1940లో కూడా బొంబాయిలో "లార్డ్ మేయో"స్కాలర్‌షిప్, డాలీకర్‌సెట్జీ ప్రథమ బహుమతులను సాధించాడు.

1941లో బొంబాయిలో "సమకాలీన చిత్రకారులు" సంస్థను స్థాపించాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. 1943లో బొంబాయిలో తన వన్‌మాన్‌షో నిర్వహించాడు. 1957-59లలో హైదరాబాద్‌లోనూ, దేశంలో వివిధ చోట్ల వన్‌మాన్ షోలు నిర్వహించారు. విదేశాలలో కూడా.

ఢిల్లీ, హైదరాబాద్ లలిత కళా అకాడమీలలో పెద్దపెద్ద బాధ్యతలు నిర్వహించారు. 1982లో "పి.టి.రెడ్డిగారి 40 యేళ్ళ చరిత్ర" పుస్తకం విడుదలయింది. ఈ నలభై ఏళ్ళలో ఆయన క్యూబిజం, ఎక్స్‌ప్రెషనిజం, సర్రియలిజం వగైరా ధోరణులతో చిత్రాలు వేశారు. తుదకు 1967 నుండి



ఎఫ్.ఎం. హుస్సేన్

తాంత్రిక చిత్రకళను వేస్తున్నారు. ప్రపంచంలోని ఆధునిక చిత్రకళాశైలులలో ఇది ఒకటి. దీని జన్మస్థలం ఇండియన్, గులామ్ రసూల్ సంతోష్, బిరేన్‌దే, పనిక్కర్, హరిదాసన్, స్వామినాధన్, వగైరాలు ఈ రకం చిత్రాలు వేశారు. ఈ చిత్ర కళా శైలిలో మనదేశపు తాంత్రిక మత శాఖల వారి పూజలలో వాడబడిన సింబల్స్ చక్రాలూ-యంత్రాలూ, పురుషుడు-ప్రకృతి, శివుడు-శక్తి, పంచభూతాలు వాటి వాటి సింబల్సు త్రిభుజాలు, వృత్తాలూ, చతుర్భుజాలూ మొదలైన వాటినే పెయింటింగ్‌లుగా వేశారు. పి.టి.రెడ్డిగారు కూడా ఈ శైలిలో 200 చిత్రాల వరకు వేశారు.

పి.టి.రెడ్డిగారు 1996లో చనిపోతూ తన చిత్రాలను తరతరాలకోసం "సుధర్మా ఆర్ట్ గ్యాలరీ" నిర్మించి అందులో వదిలవరిచి వెళ్ళారు. హైద్రాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో అది వున్నది.

ఈ విధంగా ఎంతోమంది కళాకారులు భారతదేశపు ఆధునిక చిత్రకళను రూపొందించారు. వర్గ దృక్పథంతో పరిశీలించేవారికి ఇందులో కొంత ప్రోగ్రెసివ్ గాను, మరికొంత రియాక్షనరీగాను కన్పించడం సహజం. తత్వశాస్త్రంలో భౌతికవాదం, భావవాదం వుండి సంఘర్షించుకున్నట్లే చిత్రకళలో కూడా ప్రజలకోసమా? కళకోసమా? అనే వైరుధ్యం వుండనే వుంది.

1986లో కేరళలో కొందరు యువ చిత్రకారులు కలిసి ఇండియన్ రాడికల్ పెయింట్స్ అండ్ స్కల్ప్టర్స్ అసోసియేషన్‌ను ప్రారంభించారు. వారికి నాయకుడు కె.పి.కృష్ణకుమార్ ఆ సంఘంలో అలెక్స్, మేత్యూ, ప్రభాకరన్, కరుణాకరన్, మధుసూధనం, అలెగ్జాండర్, పుష్కిన్, జ్యోతిబాసు రఘునాధన్ మొదలైన చిత్రకారులున్నారు. "కొత్త ఆధునిక చిత్రకళ కోసం పోరాటం" మాది అన్నారు. 198లో బరోడాలో రాడికల్ చిత్రకారుల ఎగ్జిబిషన్ నిర్వహించుతూ "ప్రజలలో జీవిస్తూ ప్రజలకోసం ప్రజాచిత్రకళను సృష్టిస్తామనీ చిత్రకళలో వర్గ పోరాటాన్ని నడుపుతామని" ప్రకటించారు. 1989లో కోజికోడ్‌లో మరో ఎగ్జిబిషన్‌ను నిర్వమించారు.

కేరళలోనే భారతదేశపు ఆధునిక చిత్రకళ ప్రారంభమయింది. కేరళలోనే భవిష్యత్ చిత్రకళకు పునాదులు పడుతున్నాయేమో ఎవరికి తెలుసు?

*

మిలీనియం స్పెషల్ శుభాకాంక్షలతో... ఫోన్ : 58721 పి.పి.

జంపాల రామమూర్తి
అధ్యక్షులు

**శ్రీ ప్రసన్నాంజనేయ లిఫ్టు ఇరిగేషన్**

(రైతుసేవాకేంద్రం)

నాదెండ్ల, గుంటూరుజిల్లా.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

**LOK SATTA**

**మీ సత్తా**

నరసరావుపేట శాఖ, గుంటూరుజిల్లా. ఫోన్:08647-22096

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

"చిన్న కొవ్వొత్తి వెలుగు ఎంతవరకు ప్రసరిస్తుందో, మంచి పని ఫలితం కూడా ఈ ప్రపంచంలో అంతవరకు వ్యాపిస్తుంది."

**ఎ. గురవయ్య**

అధ్యక్షులు
అసోసియేషన్ నెం.47
సాగునీటి సంఘం
88, తాళ్ళూరు
గుంటూరుజిల్లా.

---

**శ్రీ వీరాంజనేయ స్వామి కళ్యాణ మండపం**

వడ్డవల్లి, సత్తెనపల్లి, గుంటూరుజిల్లా.

ప్రజల ప్రయోజనార్థం కళ్యాణ మండపం తరపున వివాహాది శుభకార్యాలకు కావలసిన వంటపాత్రలు, బల్లలు, కుర్చీలు, అతి తక్కువ ధరలకు సప్లయ్ చేయుటకుగాను దాతలు దేవస్థానమునకు పై వస్తు సామాగ్రిని విరాళంగా సమర్పించవలసిందిగా దాతలందరిని ప్రార్థించుచున్నాము.

ఇట్లు

**ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్**

వడ్డవల్లి.

---

నూతన సహస్రాబ్ది
శుభాకాంక్షలు

**మారం ప్రసాద్**

కాంట్రాక్టర్

మాచర్ల, గుంటూరుజిల్లా.

---

నూతన శతాబ్దికి శుభాకాంక్షలు తెలుపుతూ...

**రాజబోయన కృష్ణమూర్తి**

వెల్దుర్తి మండల ఉపాధ్యక్షుడు

వెల్దుర్తి, గుంటూరుజిల్లా.

# మహత్తర విప్లవాలు, విజయాల ప్రస్థానం

## 20వ శతాబ్దిలో 4 ప్రధాన ఘటనలు

ఎం.కోటేశ్వరరావు

ద్వితీయ సహస్రాబ్ది మధ్యలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన పరిణామాలలో పారిశ్రామిక విప్లవం ఒకటి. ఫ్యూడల్, అర్ధఫ్యూడల్ వ్యవస్థలను విచ్ఛిన్నంచేసి వాటి స్థానంలో పెట్టుబడిదారీ వ్యవస్థను, యజమానులు - కార్మికులను సృష్టించింది. ఈ వ్యవస్థ అభివృద్ధి చెందిన కొలదీ మార్కెట్ల కోసం ప్రారంభమైన పోటీ నూతన ఖండాలు, దేశాలను కనుగొనటానికి, సముద్ర మార్గాల ఏర్పాటుకు దారితీసింది. తరువాత వలస దేశాల ఆక్రమణలో పెరిగిన పోటీ ప్రపంచ యుద్ధాలకు, ప్రపంచాన్ని పంచుకునేందుకు దారితీసింది. ప్రతి దోపిడీ వ్యవస్థ దోపిడీదారులతో పాటు దానిని ధ్వంసం చేసే శక్తులను కూడా సృష్టిస్తుంది. పారిశ్రామిక విప్లవం సృష్టించిన కార్మికులు దోపిడీని అంతం చేసి విముక్తి పొందేందుకు చేసిన పోరాటాలు, నిర్మించిన ఉద్యమాలు, దోపిడీ లేని సమాజం కోసం అనేక మంది తత్వవేత్తలు చేసిన ఆలోచనల నుండి శాస్త్రీయ కమ్యూనిజం సిద్ధాంతం 150 ఏండ్ల క్రితం తయారైంది. కారల్‌మార్క్స్, ఫెడరిన్ ఎంగెల్స్ కమ్యూనిస్టు ప్రణాళికను రూపొందించి నిర్దిష్టరూపం ఇచ్చారు. సామాజిక చరిత్రలో అనేక దేశాలలో వివిధ మతాలు, భావజాలం అనేక ప్రభావాలను కలగ చేశాయి. అయితే వాటికి పరిమితులు ఉన్నాయి. సమాజాన్ని కుల, మత, రంగు భేదాలతో విభజించాయి. దోపిడీ వ్యవస్థలు యధాతథంగా కొనసాగేందుకు సాధనాలుగా ఉపయోగపడ్డాయి. అయితే శాస్త్రీయ సోషలిజం, కమ్యూనిజం సిద్ధాంతం ఖండాలు, కులం, మతం, జాతి, రంగు భాషా భేదాలకు అతీతంగా అచిర కాలంలోనే ప్రపంచ వ్యాపితంగా ప్రభావం చూపి సకల కార్మిక జనావళి ఒక్కటే అన్న సోదరభావం కలగచేసింది. ఇంతతక్కువ వ్యవధిలో ఏమతం, యితర భావజాలం కూడా ఇంత వరకు అంతటి సౌహార్ద్రతముద్ర వేయలేదు. కార్మికవర్గ విముక్తికి యీ సిద్ధాంత ప్రాతిపదికన బలమైన కార్మికవర్గ పార్టీని నిర్మించిన లెనిన్ మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో రష్యాలో జారు సామ్రాజ్యాన్ని కూల్చివేసి మొదటి శ్రామిక వర్గ రాజ్యాన్ని నిర్మించారు. అదే సోవియట్ యూనియన్. సామ్రాజ్యవాదుల మధ్య తలెత్తిన పోటీలో జరిగిన తొలి ప్రపంచయుద్ధం బలహీనమైన ఒట్టోమన్, జారు, ఆస్ట్రో - హంగరీ సామ్రాజ్యాలను పతనం గావించింది. రష్యాలో కమ్యూనిస్టులు అధికారం చేజిక్కించుకొని శ్రామిక రాజ్యాన్ని ఏర్పరచగా పతనమైన ఒట్టోమన్ సామ్రాజ్యాన్ని మిగతా సామ్రాజ్యవాదులు పంచుకున్నారు. ఈ పరిణామాలు తరువాత కాలంలో అనేక పర్యవసానాలకు నాంది అయ్యాయి.

ప్రపంచ దేశాలను ఆక్రమించుకునే క్రమంలో ఘర్షణలు పడ్డ పశ్చిమ దేశాలు 20వ శతాబ్ది ప్రారంభం వరకు స్థానిక యుద్ధాలకే పరిమితం అయ్యాయి. ఆ క్రమంలోనే కూటములను నిర్మించి బలవంతులను ఎదుర్కొన్నాయి.

1914 జూన్ 28న బోస్నియాలోని సరజెవో పట్టణంలో ఆస్ట్రో - హంగరీ రాజరిక వారసుడు ఫ్రాంజ్ ఫెర్డినాండ్‌ను సెర్బ్ ఉగ్రవాదులు హత్య చేయటం మొదటి ప్రపంచయుద్ధానికి నాంది. ఈ హత్య సాధారణ ఘటనగానే జరిగినప్పటికే అప్పటికే అవకాశాల కోసం ఎదురు చూస్తున్న సామ్రాజ్యవాదులు దానిని ఆసరాగా చేసుకొని యుద్ధానికి దిగారు. సెర్బ్‌లను దెబ్బదీయాలంటే యుద్ధంలో ఓడించటమే మార్గమని నమ్మిన ఆస్ట్రియా అవసరమైతే తమకు సహాయం చేయాలని జర్మన్లను కోరి వారి హామీ పొంది జూలై 25న సెర్బియాపై యుద్ధం ప్రకటించింది.

బాల్కన్ ప్రాంతంపై కన్నేసిన రష్యన్ జారు చక్రవర్తి తన సెర్బ్ మిత్రులను రక్షించే పేరుతో జూలై 30న సైనిక సమీకరణకు ఆదేశాలిచ్చాడు. జర్మనీ ప్రతిచర్యలు తీసుకుంది. అదే సమయంలో ఫ్రాన్స్‌పై దాడి ప్రారంభించింది. ఆగస్ట్ ఐదు నాటికి కాల్పులు ప్రారంభం అయ్యాయి. ప్రారంభంలో జర్మనీ, ఆస్ట్రో - హంగరీ, ఇటలీ ఒక కూటమిగా రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్ మరో కూటమిగా ఏర్పడ్డాయి. ప్రారంభంలో తటస్థంగా ఉంటామన్న ఒట్టోమన్ సామ్రాజ్యం మూడు నెలల తరువాత జర్మనీతో చేయికలిపింది. ఆస్ట్రియాలో ఇటాలియన్లు నివసించే ప్రాంతాలను తనకు బదలాయించాలని కోరిన ఇటలీ ఆ సమస్య ఎటూ తేలకముందే ప్లేటు ఫిరాయించి బ్రిటన్‌తో చేతులు కలిపింది. బ్రిటష్ వారికి మద్దతుగా జర్మనీపై జపాన్ యుద్ధం ప్రకటించింది. యుద్ధం మొదటి మూడు సంవత్సరాలలో తటస్థంగా ఉన్న అమెరికా యుద్ధంలో జర్మనీ వ్యతిరేక కూటమికి ఆయుధాలు అమ్మి సొమ్ము చేసుకుంది. 1917 నాటికి జర్మనీ ఆధునాతన సబ్‌మెరైన్‌లను యుద్ధంలో ప్రవేశపెట్టింది. దాంతో తాము కూడా రంగంలోకి దిగక తప్పదన్న నిర్ణయానికి వచ్చి 1917 ఏప్రిల్ 6న జర్మన్ కూటమిపై అమెరికా యుద్ధం ప్రకటించింది.

యుద్ధంలో పాల్గొన్న దేశాలు వివిధ లక్ష్యాలు, ఆశలతో పాల్గొన్నాయి. యుద్ధం చివరిలో పతనం అయ్యేంతవరకు జర్మన్లు తాము ఐరోపా ఖండంపై ఆధిపత్యం సాధించాలనే లక్ష్యంతో పనిచేశారు. చివరకు అవమానకరమైన షరతులతో లొంగిపోయారు. బాల్కన్ ప్రాంతంలో తనకు తలనొప్పిగా పరిణమించిన సెర్బ్‌లను అణచా లన్నది ఆస్ట్రియా ఆకాంక్ష - జర్మనీ నుండి తనను తాను రక్షించుకోవడం, అంతకు ముందు దాని ఆక్రమణలోకి పోయిన ప్రాంతాలను తిరిగి సాధించాలన్నది ఫ్రెంచివారి లక్ష్యం. జర్మనీ వలస దేశాలను కబళించాలన్నది ఆంగ్లేయుల పేరాశ. కాన్‌స్టాంట్‌నోపుల్ నుండి తూర్పు ఐరోపా వరకు తన ఆధీనంలోకి తెచ్చుకోవాలన్నది రష్యన్ జార్ కల. ఆయుధాలు అమ్ముకొని గట్టు మీద కూర్చున్న అమెరికా యుద్ధం చివరిలో రంగం మీదకు వచ్చి, వర్సెయిల్స్ సంధిలో కీలకపాత్ర వహించింది. ఒట్టోమన్ సామ్రాజ్యాన్ని కూలదోసిన బ్రిటన్ అరేబియాలో పాగా వేసింది. రష్యాలో తొలి సోషలిస్టు రాజ్యం ఆవిర్భవించటంతో జార్ పతనమయ్యాడు. ఈ యుద్ధంలో జర్మన్లు ఆధునిక ఆయుధాలుగా సబ్‌మెరైన్లు, టాంక్‌లను ప్రవేశపెట్టినప్పటికీ పరాజయం చెందారు. విమానాలను కూడా పరిమితంగా ఉపయోగించారు. విషవాయు ప్రయోగం కూడా మొదటి సారి జరిగింది. కోటీ 30 లక్షల మందిని ఈ యుద్ధం బలి తీసుకుందని అంచనా.

జర్మనీ నుండి ప్రమాదంలేకుండా →

సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

వి.రామారావు

## దుర్గా ట్రేడర్స్

ఫోన్ : 222244

గుంటగ్రౌండ్ ఎదుట, కొత్తపేట, గుంటూరు.

## హరీష్ ట్రేడర్స్

ఫోన్ : 323744

పద్మజా పెట్రోల్‌బంక్ దగ్గర, మంగళగిరిరోడ్, గుంటూరు.

హరీష్ బి.కాం., బి.ఎల్., రాజేష్ బి.కాం.

---

ESTD: 1989 Phone: 46337



## సెయింట్ మేరీస్

ఇంగ్లీషు మీడియం స్కూలు

అచ్చంపేట

LKG నుండి 10th వరకు కంప్యూటర్ శిక్షణ

అనుభవజ్ఞులైన కేరళ బి.ఇ.డి టీచర్లచే బోధన

రిక్షా మరియు ఆయా వసతి కలదు

డైరెక్టర్: V.MARY B.A.B.Ed.

ప్రిన్సిపాల్: ఎ. ప్రతాపరెడ్డి B.A.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మంగళగిరి వైన్ డీలర్స్ అసోసియేషన్

మంగళగిరి, గుంటూరు జిల్లా

సుంకర శేషయ్య

గుంటక నాగిరెడ్డి

అంకం శరాబందిరాజు

గాదె పిచ్చిరెడ్డి

సుంకర సత్యనారాయణ

---

ఖాతాదారులకు నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

## వాసవి వైన్స్, దాచేపల్లి

ప్రొ॥ కొప్పుల గిరీష్‌కుమార్

దాచేపల్లి

పిన్-522 414

గుంటూరుజిల్లా.



కొప్పుల గిరీష్‌కుమార్

---

ఖాతాదారులకు నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

"సొంత లాభం కొంత మానుకుని పొరుగువానికి తోడ్పడవోయ్"

## శ్రీ సాయికృష్ణ వైన్స్

పులిపాడు

నాగేండ్ల చెన్నయ్య, పులిపాడు

ప్రొ॥ నాగేండ్ల చెన్నయ్య

పులిపాడు

గురజాల మండలం-522 415

గుంటూరుజిల్లా

---

## నెం.7 పాలువాయి-1 మైనర్స్ సాగునీటి సంఘం

పాలువాయి, రెంటచింతల మండలం, గుంటూరు జిల్లా.

(1) అయకట్టుమొత్తం 1700 ఎకరములు, (2) 8ఆర్. 10ఆర్ స్ట్రక్చర్స్, సైడు వాల్సు, షట్టర్స్ కాలువలోని పూడిక, కట్టలు బలపరచుట 1,75వేలతో పనులు పూర్తిచేయుట (3) డి.సి. ఛైర్మన్, పోటు రఘుపతిరావు అధ్వర్యములో పాలువాయి మేజర్ 0/0నుండి 2/3 వరకు జంగిల్ క్లియరెన్స్, డ్రాపులు, సైడు వాల్సు 4,57,000రూపాయలతో పనులు చేయించుట.

నెం.-7 పాలువాయి-1 మైనర్ సాగునీటి సంఘం ప్రెసిడెంట్‌గా ఎన్నుకొని, పనులుచేయించుటకు సహకరించిన ఆయకట్టు రైతు సోదరులకు, అధికారులకు, ఇంజనీర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

**టి.సి. మెంబర్లు:** ఉప్పుతోళ్ళ వెంకటేశ్వర్లు, వట్టికూటి రాధాకృష్ణమూర్తి, కొత్తపల్లి రాఘవేంద్రరావు, ఎర్రెడ్డు నర్సిరెడ్డి

ఎర్రెడ్డుల రామచంద్రారెడ్డి

సాగునీటి సంఘం ప్రెసిడెంట్,

పాలువాయి, రెంటచింతల మండలం,

గుంటూరుజిల్లా.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

జాతీయ బహుమతి గ్రహీత

శ్రీ కొడాలి రాజారామమోహన్‌రావు గారి ఆధ్వర్యంలో

**జ్ఞానోదయ ఎడ్యుకేషనల్ అకాడమీ**

3-1-6, రాజేంద్రనగర్, గుంటూరు-6

ఫోన్: 235628 (ఆ), 356898 (రెసి)

6 నుండి 10వ తరగతి వరకు తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో బోధన





ఎం.వెంకటరమణ, ఎం.ఎల్.ఎ.

కూచినపూడి

యువకుడు, విద్యావంతుడు, పేద ప్రజల

ఆశాజ్యోతి శ్రీ **ఎం.వెంకటరమణ** గార్కి

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

**విక్టరీ యూత్**

పి.హెచ్.సి. సెంటర్

నిజాంపట్నం, గుంటూరుజిల్లా.



నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

**కె. బాలయ్య**

కాంట్రాక్టర్

పంచాయతీరాజ్, మాచర్ల,

గుంటూరుజిల్లా



మిలీనియం స్పెషల్‌కు

అభినందనలతో...

**మెట్టు సూర్యనారాయణరెడ్డి**

వార్డెన్

**ఎస్.డబ్ల్యు. బాలుర హాస్టల్**

**నాదెండ్ల,**

**గుంటూరుజిల్లా.**



నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

"ప్రపంచం నా దేశం,

మంచి చేయడం నా మతం"

**తేలుకుట్ల వెంకటేశ్వరరెడ్డి**



అధ్యక్షులు

అసోసియేషన్ నెం. 6

సాగునీటి సంఘం,

కంభంపాడు,

గుంటూరు (జిల్లా)



2000

సంవత్సరంలోకి

అడుగుపెడుతున్న సందర్భంగా

అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

మీ

**చంద్ర ప్రసాద్**

శ్రీ శ్రీనివాస రైస్ కార్పొరేషన్

చిలకలూరిపేట,

గుంటూరుజిల్లా.



చేసేందుకు యుద్ధానంతరం దాని నౌకాదళాన్ని గణనీయంగా తగ్గించారు. వలసలన్నింటిని పంచుకున్నారు. అనేక స్వతంత్ర దేశాలు ఏర్పడ్డాయి. ఫ్రాన్స్, బ్రిటన్ విజేతలైనప్పటికీ అప్పుల పాలై ఇబ్బందులు పడ్డాయి. అమెరికా మధ్యవర్తిత్వంలో నానాజాతి సమితి ఏర్పడింది. ప్రపంచ అధికారకేంద్రం కేంద్రం లండన్ నుండి న్యూయార్క్‌కు మారింది. మొదటి ప్రపంచ యుద్ధంలో గెలిచిన, ఓడిన అన్ని దేశాలు అమెరికన్‌ల ఆర్థిక సహాయం కోరడంతో అగ్రరాజ్యంగా అవతరించి చక్రం తిప్పడం ప్రారంభించింది.

ప్రపంచమంతటా సోవియట్ యూనియన్ ఉత్తేజంతో కార్మికవర్గ, జాతీయ, విముక్తి పోరాటాలు వెల్లువెత్తాయి.

మొదటి ప్రపంచ యుద్ధం సామ్రాజ్యవాదుల కుమ్ములాటలను, పరిష్కరించ లేకపోయింది. ఐరోపాకే పరిమితమైన పోటీలో కొత్తశక్తి అమెరికా చేరింది. కూలిపోయిన ఒట్టోమన్, ఆస్ట్రో-హంగరీ, జారు సామ్రాజ్యాల స్థానే ఆవిర్భవించిన కొత్త దేశాల పై ఆధిపత్యం సమస్య తలెత్తింది. వీటిన్నింటికీమించి దోపిడీ వ్యవస్థలకు గోరికట్టే కొత్తభావన సోషలిజం సోవియట్ రూపంలో కార్యరూపం దాల్చింది. ఈ పరిణామం వలస దేశాలపై తీవ్ర ప్రభావం కలగజేసింది. వీటన్నింటినీ గమనించిన తరువాత కొందరు వ్యాఖ్యాతలు మొదటి ప్రపంచ యుద్ధం రెండవ ప్రపంచ యుద్ధానికి రంగం సిద్ధం చేసిందని వర్ణించారు.

మొదటి ప్రపంచ యుద్ధంలో విజేతలూ, పరాజితులూ, వారుభయులకూ ఆయుధాలు విక్రయించి, యుద్ధం ముగిసిన తరువాత కోలుకునేందుకు అప్పులిచ్చిన అమెరికా కూడా తరువాత కాలంలో తీవ్ర ఆర్థిక సంక్షోభాలకు గురి అయ్యాయి.

విజేతలు తమ స్థానాలను పటిష్టపరచుకోవడం, పరాజితులు పూర్వవైభవంకోసం చేసిన యత్నాలు, కొత్త వారు తమ వాటా కోసం పోటీబడటం, సోవియట్ నిలదొక్కుకుని సామ్రాజ్యవాదులకు సవాలుగా మారింది. పెట్టుబడిదారులు తమ సంక్షోభాన్ని కార్మికవర్గం, వలస దేశాలపైన రుద్దేందుకు ప్రయత్నించారు. పెట్టుబడిదారీ దేశాల మధ్య ఏర్పడిన ఒక సోషలిస్ట్ దేశానికి మిగతా ప్రపంచంతో సంబంధాలు ఎలా ఉండాలనేది కూడా కొత్త అనుభవం. మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రధాన పాత్రధారి అయిన జర్మనీని, కమ్యూనిస్టుల నాయకత్వంలోని సోవియట్ యూనియన్‌ను ఒకే గాటన కట్టి అంటరాని దేశాలుగా ఇరుగుపొరుగు దేశాలు చూశాయి ఈ క్రమంలోనే ఒక దశలో రెండు దేశాలు సంధిచేసుకున్నాయి. తన ఒంటరితనాన్ని పోగొట్టుకొనేందుకు సోవియట్ అనేక దేశాల స్వాతంత్ర్యాన్ని గుర్తించింది. వాటిలో జారిస్ట్

పోట్స్‌డామ్ సమావేశంలో స్టాలిన్, చర్చిల్, రూజ్‌వెల్ట్

రష్యానుండి విడిపోయినవి కూడా ఉన్నాయి. ఈ క్రమంలో సహజంగానే మిగతా సామ్రాజ్య వాదులకు యీ వైఖరి ఆగ్రహం తెప్పించింది. రాజకీయంగా సోవియట్‌ను గుర్తించకపోయినా సామ్రాజ్యవాదులు ఏదో ఒక రూపంలో 'వాణిజ్య' సంబంధాలు పెట్టుకొనేందుకు ప్రయత్నించారు. రాజకీయ విషయాలకు - ఆర్థిక అంశాలకు ముడిపెట్టే షరతులు విధించడంయీ సమయంలోనే ప్రారంభమైంది. తమతో వాణిజ్యం కొనసాగించాలంటే తమ దేశంలో కమ్యూనిస్ట్ భావాలను ప్రచారం చేయరాదని బ్రిటన్ షరతు విధించింది. అయితే సోవియట్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలోని అంతర్జాతీయ కమ్యూనిస్ట్ సంస్థ కొమింటర్న్ సోషలిస్ట్ భావాలను ప్రచారం చేసింది. ప్రభుత్వం, ఆ సంస్థ వేరువేరని సోవియట్ పేర్కొన్నది. తరువాత కాలంలో ఐరోపా అగ్రరాజ్యాలన్నీ బ్రిటన్ అడుగుజాడల్లో నడిచి సోవియట్‌ను గుర్తించక తప్పలేదు. వివిధ దేశాలలో కమ్యూనిస్టుల కార్యకాలపాలు పెరగడంతో సామ్రాజ్య వాదులందరూ సోవియట్‌ను దెబ్బతీసేందుకు అవకాశంకోసం చూశారు. అదే సమయంలో తమ మధ్య విభేదాలను పరిష్కరించుకోలేక మరో యుద్ధానికి తలపడ్డారు. జపాన్, జర్మనీ సామ్రాజ్యవాదుల పెరుగుదలను నిరోధించేందుకు ఫ్రాన్స్, బ్రిటన్, చివరికి అమెరికా సైతం సోవియట్‌తో ఒప్పందం చేసుకోక తప్పలేదు. సోవియట్, జర్మనీల మధ్య కూడా దురాక్రమణ నిరోధ ఒప్పందం కుదిరింది. ఇన్ని జరిగినా మరోసారి యుద్ధం జరిగింది. ఐరోపాలో కీలకస్థానంలో ఉన్న పోలండ్‌ను ఆక్రయించుకోవడం ద్వారా నాజీ జర్మనీ 1939 సెప్టెంబర్ ఒకటిన రెండవ ప్రపంచ యుద్ధానికి నాంది పలికింది. 1945 సెప్టెంబర్ రెండున యుద్ధం ముగిసింది. ఆరు ఖండాలలో, దాదాపు అన్ని సముద్రాలలో జరిగిన ఈ వినాశకర సంగ్రామం ప్రతి దేశాన్ని ఏదోవిధంగా ప్రభావితం చేసింది. దాదాపు ఐదు కోట్ల మంది పౌరులు, సైనికులు మృతిచెందారు. స్వచ్ఛమైన జర్మన్ జాతిని తయారుచేసే పేరుతో నాజీ మూకలు యూదులను వూచకోతకోశాయి. ఐరోపాలోని పలు

దేశాలలో దాదాపు 60 లక్షల మంది హిట్లర్ మారణకాండకు బలి అయి ఉంటారని అంచనా. యూదులు ఏసుక్రీస్తును మోసగించారని, హత్య చేశారన్న అభిప్రాయం తద్వారా యూదుల వ్యతిరేక భావాలు ఐరోపా సమాజంలో ఉన్నాయి. హిట్లర్ వాటిని మరింతగా రెచ్చగొట్టారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం సందర్భంగా, అంతకుముందు జపాన్ సామ్రాజ్యవాదులు చైనా, ఇండోచైనా, కొరియా పౌరులపై జరిపిన అత్యాచారాలు, హత్యాకాండ కూడా చిన్న దేమీకాదు. జర్మన్ల యుద్ధ నేరాలపై తరువాత న్యూరెంబర్గ్ విచారణ కూడా జరిగి అనేకమందికి శిక్షలు విధించారు.

సోవియట్, సోషలిజం, కమ్యూనిస్ట్ భావాల వ్యాప్తిపై సామ్రాజ్యవాదులలో ఉన్న భయాన్ని హిట్లర్ వినియోగించుకున్నాడు. అయితే హిట్లర్ ముందుగా సోవియట్‌నుగాక ఇతర దేశాలతో ఆక్రమణ ప్రారంభించడంతో యితరులు సోవియట్‌తో చేతులు కలపక తప్పలేదు.

మొదటి ప్రపంచయుద్ధంలో మాదిరి రెండవ యుద్ధంలో కూడా అమెరికా ప్రారంభంలో దూరంగా ఉంది. జర్మన్ నాజీలకు సోవియట్‌లో ప్రతిఘటన ప్రారంభమైన తరువాత తమ ఓటమి

→

సహస్రాబ్ది శుభాకాంక్షలు

## మద్రాసు టైలర్స్

4/1, అరండల్‌పేట,
గుంటూరు-2
ఫోన్: 234841

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు

## కిరణ్ నర్సింగ్ హోమ్

Dr.P. చక్రారెడ్డి M.B.B.S.

మెయిన్ రోడ్, రెంటచింతల, గుంటూరు జిల్లా, ఫోన్ : 58522

30 సం॥లుగా మా నర్సింగ్ హోమ్‌లో వైద్యము చేయించుకున్న మండలంలోని అన్ని గ్రామ ప్రజలకు రెంటచింతల పట్టణ ప్రజలకు, సహకరించిన అందరికీ నా శుభాకాంక్షలు

---

ఖాతాదారులకు నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

## శ్రీ వెంకట సాయి వైన్స్, నడికుడి



నర్రా వెంకటేశ్వర్లు

ప్రొ॥ నర్రా వెంకటేశ్వర్లు
ఉరఫ్ పుల్లయ్య
నడికుడి
దాచేపల్లి మండలం
పిన్ - 522 414
గుంటూరుజిల్లా

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
నూతన శతాబ్దికి
స్వాగతం
తెలుపుతూ

## ఆర్ & బి తెనాలి డివిజన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్

తెనాలి
గుంటూరుజిల్లా.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు

## చిరుమామిళ్ళ రామారావు

కాంట్రాక్టర్,
పంచాయతీరాజ్
చింతపల్లి
కారంపూడి (మం.),
గుంటూరుజిల్లా

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

## కామినేని శ్రీరాములు

కాంట్రాక్టర్
పంచాయతీరాజ్
ఉప్పలపాడు, వెల్దుర్తి (మండలము),
గుంటూరుజిల్లా.



నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

అన్నిరకముల శుభకార్యములకు సరసమైన ధరలపై టెంటు సామానులు - మండపములకు, డెకరేషన్‌లకు అద్దెకు ఇవ్వబడును.

**శ్రీ పల్చూరి టెంట్ హౌస్**

మెయిన్‌బజారు, రెంటచింతల

గుంటూరుజిల్లా-522 421

ప్రొ॥ పి. రామారావు



**SYNDICATE COMPUTERS**

COMPUTER TRAINING & D.T.P. CENTRE

D.NO. 5-87-123, 3rd Lane, Lakshmi Puram,

GUNTUR, Ph: 245586.

| COURSES OFFERED | Individual Courses |
|---|---|
| D.C.A. | C/ C++ |
| P.G.D.C.A | VC++ |
| M.D.C.A | Oracle |
| D.T.P. | Visual Basic |
| D.O.A | Java |



నూతన సహస్రాబ్ది

శుభాకాంక్షలు

**అరికట్ల చిన నాగిరెడ్డి**

కాంట్రాక్టర్

మాచర్ల

గుంటూరుజిల్లా





ఎం.వెంకటరమణ, ఎం.ఎల్.ఎ.

కూచినపూడి



పేర్లి బాబురావు

ఆర్.ఎం.పి. డాక్టర్

బడుగువర్గాల ఆశాజ్యోతి

కూచినపూడి ఎం.ఎల్.ఎ. శ్రీ మోపిదేవి వెంకటరమణ గార్కి

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ...

మీ డాక్టర్

**పి.బాబురావు**

రమ్య సాయి క్లినిక్

నగరం, గుంటూరు జిల్లా. ఫోన్ : 76834



శతాబ్ది స్పెషల్‌కు

అభినందనలతో

**టి. జయ మాణిక్యరావు**

డైరెక్టర్

చర్చ్ ఆఫ్ క్రైస్ట్

తూబాడు- 522234

నాదెండ్ల మండలం,

గూంటూరు జిల్లా.



నూతన సంవత్సర శుభాకాంక్షలతో...



పశువైద్య శస్త్రచికిత్సకులు

పశువైద్యశాల

పెదనందిపాడు, గుంటూరుజిల్లా

**ధారా సురేష్**

వి.వి.డబ్ల్యు

శుభాకాంక్షలతో

డా॥ డి.బి.ఆర్. అంబేద్కర్

బి.వి.ఎస్‌సి. & ఎ.హెచ్.

నుండి ప్రజలను తప్పుదారి పట్టించేందుకు జపాన్ వారు పెరల్ హార్బర్‌లోని అమెరికా నౌకలపై దాడిచేశారు. స్టాలిన్ నాయకత్వంలో నాజీలను తరిమికొట్టి అనేక దేశాలను సోవియట్ ఎర్రసైన్యం విముక్తంగావించి నూతన ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ప్రారంభించిన తరువాత అమెరికా ప్రపంచం అంతా కమ్యూనిస్టుల ప్రభావంలోకి చేరకుండా నివారించేందుకు యుద్ధంలో ప్రవేశించి ఆసియా, ఐరోపాలలో పాగా వేసేందుకు చూసింది. దాని ఫలితమే కొరియా, వియత్నాం, జర్మనీల విభజన. తమ వద్ద ఎంత ప్రమాదకర ఆయుధం ఉందో చూడండని ప్రపంచాన్ని భయపెట్టేందుకు లొంగిపోతున్న జపాన్ పై అమెరికన్లు అవసరంలేక పోయినా రెండు అణుబాంబులు వేసి విధ్వంస కాండ సృష్టించారు. రెండవ ప్రపంచ యుద్ధం ఫలితం ప్రపంచంలో వలస పాలనకు చరమగీతం పాడింది. బ్రిటిష్, ఫ్రెంచి జపాన్, ఇటలీ సామ్రాజ్యాలు పతనమయ్యాయి. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో అనేక జాతీయ ఉద్యమాలు విముక్త ఉద్యమాలుగా మారిపోయాయి. చైనాలో కమ్యూనిస్టులు అధికారా నికి వచ్చారు. తూర్పు ఐరోపా, మధ్య ఆసియా ప్రాంతం సోషలిస్ట్ శిబిరంలో చేరింది. మొత్తం ప్రపంచపటం రూపమే మారిపోయింది. జర్మనీ, జపాన్‌ల మిలటరీని రద్దుచేసి సమీప భవిష్యత్‌లో ప్రమాదం తలెత్తకుండా మిగతా సామ్రాజ్యవాదులు ఆంక్షలు విధించారు. నానాజాతి సమితిలో జర్మనీకి సైతం శాశ్వత సభ్యత్వం ఇచ్చారు. యీసారి దానిని పునరావృతం కాకుండా విజేతలు మాత్రమే అగ్రరాజ్య హోదాలో తరువాత ఏర్పాటు చేసిన భద్రతామండలిలో శాశ్వత సభ్య దేశాలుగా ఐ.రా.స.ను ఏర్పాటు చేశాయి. ప్రారంభంలో ఐ,రా,స.లో సామ్రాజ్యవాద దేశాలదే పైచేయి అయింది. సోషలిస్ట్, వర్ధమాన దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా సోవియట్ తన వీటో అధికారాన్ని ఉపయోగించింది. సోవియట్ 1989 నాటికి మొత్తం 114 సార్లు ఈ హక్కును వినియోగించగా 1965నాటికే వాటిలో 103 సందర్భాలు ఉన్నాయి. అప్పటి నుండి అమెరికా 67, బ్రిటన్ 30, ఫ్రాన్స్ 18, చైనా 3 సార్లు వీటో హక్కును వినియోగించాయి. బలాబలాల్లో తారుమారును ఈ వివరాలు వెల్లడిస్తున్నాయి.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం వలసలు అంతంకావడంతో దోపిడీ రూపాలు కూడా మారిపోయాయి. బలహీనమైన దేశాల మూలుగులను పీల్చిపిప్పి చేసి. వాటి మార్కెట్లను కొల్లగొట్టే కొత్త సాధనాలను పెట్టుబడిదారులు సృష్టించారు. ప్రపంచబ్యాంకు, ఐ.ఎం.ఎఫ్. గతంలో గాట్‌గా ఉండి ప్రస్తుతం ప్రపంచ వాణిజ్య సంస్థ రూపంలో ఉన్నవి ప్రపంచ పెట్టుబడి దారుల నూతన ఆయుధాలలో ప్రధానమైనవి.

రెండవ ప్రపంచ యుద్ధంలో వైమానిక దళం, రసాయనిక ఆయుధాలు ప్రధాన పాత్ర వహించాయి.


వియత్నాం విప్లవ నేత హోచ్‌మిన్

మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో ఆవిర్భవించిన ప్రథమ సోషలిస్ట్ రాజ్యం సోవియట్ ప్రపంచంపై చూపిన ప్రభావం ఎంతోఉంది. ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలో అప్పటివరకు ఉన్న సంస్కరణవాద ఉద్యమాలు విప్లవాలకు దారితీశాయి. భారత్, చైనా, వియత్నాం, కొరియావంటి అనేక దేశాలలో కమ్యూనిస్ట్ పార్టీలు ఏర్పడ్డాయి. కోట్లాది మంది శ్రమజీవులను ఏకతాటిపైకి తెచ్చి దోపిడీని ప్రతిఘటించాయి. వందలాది సంవత్సరాలుగా పలు దేశాలలో నిర్మితమైన నిరంకుశ, పెత్తందారీ వ్యవస్థలలో అత్యధిక భాగం 1917-1950 సంవత్సరాల మధ్య కూలిపోవటానికి రష్యన్ విప్లవమే ప్రధాన కారణం. అమెరికా అభివృద్ధి చెందటానికి వందల సంవత్సరాలు పట్టగా మూడు నాలుగు దశాబ్దాలలోనే సోవియట్‌ను ఆస్థాయికి చేర్చింది అక్టోబర్ విప్లవ చైతన్యమే. ప్రపంచాన్ని గడగడలాడించిన అనేక మందిచేత సలాం గొట్టించుకున్న హిట్లర్ ఒక నేలమాళిగలో ఆత్మహత్య చేసుకుని దిక్కులేని చావుకు పాల్పడిన పరిస్థితిని కల్పించింది కూడా సోవియట్ దేశభక్తులే. కార్మిక, కర్షకులు తమ రాజ్యాన్ని స్థాపించుకోగలగడమేగాక దోపిడీరహిత సమాజాన్ని రూపొందించుకోవచ్చునన్న విశ్వాసాన్ని, ధైర్యాన్ని కూడా ప్రపంచ పీడితవర్గానికి యిచ్చింది. పెట్టుబడిదారుల చేత కూడా సైద్ధాంతికంగా సంక్షేమ రాజ్య భావనను పలికించటమేగాక పరిమితంగానైనా సంక్షేమ పథకాలను అమలుజరిపించే స్థితికి నెట్టటానికి కారణం సోషలిస్ట్ రాజ్య భావనను ప్రత్యక్షంగా అమలు జరపడమే.

జారు సామ్రాజ్యంలో రష్యనేతర జాతులను అణచివేయడంతో సమాజంలో ఏర్పడిన వివక్ష సమస్యను పరిష్కరించగలిగింది మార్క్సిజం, లెనినిజం మాత్రమేనని సోవియట్ యూనియన్‌లో ఆ జాతులన్నీ పునరైక్యమైన తీరు స్పష్టం చేసింది.

అనేక వలస దేశాలలో చెలరేగిన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, అలీన ఉద్యమానికి, వర్ధమాన దేశాల ఆర్థిక స్వావలంబనకు, స్వాతంత్ర్య పరిరక్షణకు సోవియట్ అందించిన నైతిక, భౌతిక సహాయ ప్రాధాన్యతను చరిత్ర నుండి చెరపలేరు.

రష్యన్ అక్టోబర్ మహావిప్లవం రగిలించిన స్ఫూర్తితో జ్వలించిన చైనా రైతు నడిపిన మహాయాత్ర (లాంగ్‌మార్చ్) చైనా ఫ్యూడల్ వ్యవస్థను కూకటివేళ్ళతో పెకిలించి నవ చైనా నిర్మాణానికి నాంది పలికింది. జపాన్, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, వ్యాపారులు చైనా యుద్ధప్రభువులను లోబరచుకుని తమ దోపిడీని సాగించారు. దీనికి వ్యతిరేకంగా జాతీయవాదులు సన్‌యట్‌సేన్ నాయకత్వాన ఉద్యమించి రెండువేల సంవత్సరాలుగా కొనసాగిన రాజరిక వ్యవస్థ స్థానే రిపబ్లిక్‌గా మార్చారు. అయితే ఫ్యూడల్ ప్రభువులు దానిని విఫలంగావించారు. ఈ స్థితిలో రష్యన్ విప్లవం అక్కడి జాతీయోద్యమకారులలో కొత్త ఉత్సాహాన్ని నింపి కొత్తబాటను తొక్కించింది. 1919లో విద్యార్థుల సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం నుండి 1921లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది. జాతీయోద్యమాన్ని నడిపిన కొమింటాంగ్ పార్టీ సన్‌యట్ సేన్ మృతి అనంతరం యుద్ధ ప్రభువులు, సామ్రాజ్యవాదుల అనుకూలశక్తిగా మారింది. దాని నాయకుడు చాంగ్‌కైషేక్ కమ్యూనిస్టులను అణచివేశాడు. అయినప్పటికీ మావోసేటుంగ్ నాయకత్వాన కమ్యూనిస్టులు పునఃసమీకృతమై జరిపిన సాయుధ పోరాటంలో దోపిడీ శక్తులను పారద్రోలి అధికారాన్ని చేజిక్కించుకున్నారు.

నాజీలపై సోవియట్ నిర్ణయాత్మక విజయం, ప్రపంచంలో పెద్దదైన చైనాలో కమ్యూనిస్ట్ పార్టీ అధికారంలోకి రావడం, ఇండోచైనాలో కమ్యూనిస్టుల పోరాటాలు అమెరికన్లను గంగవెర్రులెత్తించాయి. ప్రపంచంలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టేందుకు ప్రంచమంతటా గల ప్రజా వ్యతిరేక శక్తులను చేరదీసి సి.ఐ.ఎ.ను ప్రయోగించి అనేక దేశాలలో కమ్యూనిస్ట్, వామపక్ష, అభ్యుదయ శక్తులను, సోషలిస్ట్ వ్యవస్థను దెబ్బదీసేందుకు అమెరికా ప్రచ్ఛన్న యుద్ధాన్ని నడిపింది.

చరిత్రలో అమెరికా సామ్రాజ్య వాదులను తొలిసారిగా మట్టికరిపించింది, ఏ యుద్ధంలో నష్టపోని విధంగా 58 వేల మంది అమెరికన్ సైనిక ముష్కరులను మట్టుబెట్టిందీ వీర వియత్నాం గెరిల్లా యోధులు. అందుకు నాయకత్వం వహించింది కమ్యూనిస్టు పార్టీ. మాతృభూమి, స్వాతంత్ర్యం, సోషలిజం కోసం ప్రపంచంలో అత్యంత బలాఢ్యులతో మూడు దశాబ్దాల పాటు పోరాడిన ఘనత వియత్నామీయులకే దక్కింది. అందుకు వారు చేసిన త్యాగాలు అనుపమానమైనవి.

→

గుదిబండి బసివిరెడ్డి
పంచాయతీ మాజీ సర్పంచ్

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

## గుదిబండి బసివిరెడ్డి, కొల్లిపర

తండ్రి అంజిరెడ్డి
మాజీ పంచాయతీ సర్పంచ్, కొల్లిపర
అవుతు రామిరెడ్డి : జూనియర్ కాలేజి కమిటీ మెంబరు

★ గుదిబండి వారిపాలెం రామాలయానికి శ్రీ రామనవమి ఉత్సవాల నిమిత్తం ఎ. 1.36 సెంట్లు దానం
★ కొల్లిపర జిల్లా పరిషత్ హైస్కూలులో స్టేజీ నిర్మాణానికి రు. 25 వేలు
★ కొల్లిపర జూనియర్ కాలేజీలో గది నిర్మాణానికి రు. 25 వేలు
★ కొల్లిపర పాతబస్టాండు సెంటర్లో బస్ షెల్టర్ నిర్మాణానికి రు. 70 వేలు

గుదిబండి బసివిరెడ్డి
మాజీ వి.ఎ.ఒ.

## గుదిబండి బసివిరెడ్డి

కొల్లిపర,గుంటూరుజిల్లా.

తండ్రి వీరారెడ్డి
మాజీ గ్రామ పరిపాలనాధికారి (వి.ఎ.ఒ)
కొల్లిపర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘమునకు
30.1.71 నుండి 31.3.86, 31.3.72 నుండి 30.6.74, 31.3.76 నుండి 28.4.78 వరకు అధ్యక్షులుగా ఉన్నారు. గ్రామాధికారి (మునసబ్)గా 30 సంవత్సరాలు గ్రామ పరిపాలనాధికారి (వి.ఎ.ఒ.)గా 5.2.92 నుండి 1.7.98 వరకు పనిచేశారు.

నూతన శతాబ్దికి స్వాగతం పలుకుతూ...

## వడ్లమూడి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం

వడ్లమూడి - చేబ్రోలు మండలం, గుంటూరుజిల్లా.

శ్రీ వాసిరెడ్డి శ్రీనివాస్

పరపతి సంఘాన్ని సంవత్సర కాలంలో కోటి రూపాయల టర్నోవర్‌కి తీసుకెళ్ళి సొసైటీని అభివృద్ధి చేయటం జరిగింది.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్
మంత్రి

"నాబార్డు" వారి సహకారంతో చేబ్రోలు గ్రామాన్ని దత్తత తీసుకొని మూడుకోట్లన్నర రూపాయల వ్యయంతో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదన తీసుకురావడం జరిగింది. రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖామాత్యులు **శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్**గారి ఆధ్వర్యంలో చేబ్రోలు మండలాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ....

**శ్రీ వాసిరెడ్డి శ్రీనివాసరావు**
వడ్లమూడి పి.ఎ.సి.ఎస్.అధ్యక్షుడు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

మిలీనియం సందర్భంగా
ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

స్వర్ణాంధ్ర ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తున్న ప్రియతమ ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబు**గారి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీకి గడచిన ఎన్నికల్లో అఖండమైన మెజార్టీతో గెలిపించిన ప్రజానీకానికి, అందరికీ కృతజ్ఞతాభినందనలు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే సహకారాన్ని అందివ్వాలని పట్టణ ప్రజలను కోరుతూ...



కరీముల్లా

మీ
## షేక్ కరీముల్లా

అధ్యక్షులు, పట్టణ తెలుగుదేశం పార్టీ,
చిలకలూరి పేట, గుంటూరుజిల్లా.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ప్రగతిపథంలో పరగటిచర్ల గ్రామపంచాయితి

రొంపిచర్ల (మండలం), గుంటూరు (జిల్లా).

**కామినేని కోటేశ్వరమ్మ**
సర్పంచ్

**శెట్టిపల్లి చినరాములు**
వైస్ ప్రెసిడెంట్

**సభ్యులు:** గుడిపూడి ప్రమీల, కొలికినేని సత్యనారాయణ, అల్లూరి బొర్రయ్య, గాలం ఎల్లమ్మ, భోనగిరి సీతయ్య, వాడవల్లి లాలుసాహెబ్, కొరిటాల శ్రీనివాసరావు, కొమ్ముల నాగేశ్వరరావు, కొల్లి రాఘవమ్మ

పెట్టుబడిదారీ విధాన అత్యున్నత దశ సామ్రాజ్యవాదం తనకు లొంగని ప్రజలను ఏ విధంగా హతమార్చేందుకు ప్రయత్నిస్తుందో తెలిపేందుకు వియత్నాం ఒక ఉదాహరణగా మిగిలిపోయింది.

ఫ్రెంచి సామ్రాజ్యవాదుల వలస పాలనలో మగ్గిన వియత్నాంలో మొదటి ప్రపంచ యుద్ధ పరిణామాలు, రష్యన్ విప్లవం జాతీయ, సోషలిస్ట్ భావాల ప్రభావాన్ని ఉధృతం చేశాయి. వియత్నాంకు స్వాతంత్ర్యం ఇవ్వాలని వర్సెయిల్స్‌లో సమావేశమైన మొదటి ప్రపంచ యుద్ధ విజేతలకు విజ్ఞప్తి చేసిన జాతీయవాదులలో సోషలిస్ట్ వియత్నాం నిర్మాత హోచిమిన్ ఒకరు. విజ్ఞాపనలతో లాభం లేదని వెంటనే అర్థమైంది. 1920లో ఫ్రెంచి కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాతలలో ఒకనిగా విప్లవ జీవితాన్ని కొత్తబాటలోకి మళ్ళించిన హోచిమిన్ 1930లో ఇండో చైనా కమ్యూనిస్ట్ పార్టీ నిర్మాణానికి మార్గదర్శకుడయ్యారు. తరువాత సోవియట్, చైనాలలో ప్రవాసం గడిపి 1941లో జపాన్ దురాక్రమణకు వ్యతిరేకంగా జాతీయ ఐక్య సంఘటనను నిర్మించారు. తరువాత ఆ సంఘటనే కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో 1945లో ఉత్తర వియత్నాంను విముక్తి చేసి స్వాతంత్ర్యం ప్రకటించింది. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఓడిపోయి లొంగిన తరువాత ఫ్రెంచి సామ్రాజ్యవాదులు మరోసారి వియత్నాంను ఆక్రమించేందుకు ప్రయత్నించి దక్షిణ వియత్నాంను స్వాధీనం చేసుకున్నారు 1946లో ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఉత్తర వియత్నాంపై దాడి ప్రారంభించారు. 1949లో చైనా కమ్యూనిస్ట్ పార్టీ అధికారంలోకి రావటంతో ఆ ప్రాంతంలో కమ్యూనిజాన్ని నిరోధించే బాధ్యత తీసుకున్న అమెరికన్లు ఫ్రెంచి మిలిటరీకి అనేక విధాలుగా సహాయం చేశారు. 1950లో కొరియా దురాక్రమణకు పాల్పడటమే గాక 1954 నాటికి ఇండోచైనాలో 80 శాతం ఫ్రెంచి దళాల దాడుల ఖర్చును అమెరికన్లు భరించారు. అదే ఏడాది దిన్‌బిన్‌ఫూ వద్ద ఫ్రెంచి దళాలు తెల్లజెండా ఎత్తాయి.

ఫ్రెంచి వారి స్థానం ఆక్రమించిన అమెరికన్‌లు దక్షిణ వియత్నాంలోని తొత్తు ప్రభుత్వంతో ఒక ఒప్పందం కుదుర్చుకుని సీటో కూటమిని ఏర్పాటు చేశారు. దక్షిణ వియత్నాం రక్షణ పేరుతో అక్కడికే సైన్యాన్ని కూడా తరలించారు. అంతకు ముందు కుదిరిన ఒప్పందం ప్రకారం 1956లో జరగాల్సిన ఎన్నికలను జరపకుండా నాగోడిన్ దివ్ కమ్యూనిస్ట్ విప్లవకారుల అణచివేతకు పూనుకున్నాడు. తొలుత డబ్బు, ఆయుధాలు, సలహాదారులను పంపిన అమెరికా క్రమంగా దక్షిణ వియత్నాం సైనిక దళాల వెంట తన సైన్యాన్ని కూడా జతచేసింది. 1963 నాటికి తన తొత్తు డిన్‌దిమ్ వలన ఫలితం లేదని భావించి తిరుగుబాటుతో డిమ్‌ను హత్య చేసి గుయిన్‌వాన్ తావ్‌ను గద్దెపై కూర్చోపెట్టింది. 1964లో టోంకిన్ గల్ఫ్‌లోని తన నౌకపై ఉత్తర వియత్నాం దాడి చేసిందనే కట్టుకథ అల్లి నేరుగా ఉత్తర వియత్నాంపై దాడికి అమెరికన్ సైన్యాలను వినియోగించేందుకు నాటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ అమెరికా పార్లమెంట్ అనుమతి తీసుకున్నాడు. 1966-67 నాటికి ఐదు లక్షల మంది సైన్యాన్ని దించారు.

ఏండ్ల తరబడి పంటలు పండకుండా వియత్నాంలో పచ్చని పంటపొలాలనురసాయనిక ఆయుధాలు ప్రయోగించి నాశనం చేశారు. కోటి మంది పౌరులను కొంపా గోడు నుండి తరిమివేశారు. లక్షల మంది ప్రాణాలు బలిగొన్నారు. ఇంత చేసినా అమెరికన్లకు చివరకు పరాజయమే దక్కింది. 15000 కోట్ల డాలర్లు ఖర్చు చేసిన అమెరికా 1975లో ఓటమి పాలైన తరువాత ఆ లోటును పూడ్చుకొనేందుకు తరువాత సంవత్సరాలలో నానా గడ్డీ కరిచింది. వియత్నాంపై రేపే విజయపతాక ఎగరవేయబోతున్నాం అని సంవత్సరాల తరబడి చెప్పిన పాలకులపై విశ్వాసం కోల్పోయిన అమెరికన్లు వెల్లువలా స్వదేశానికి గాయపడి, తిరిగి వచ్చిన సైనికులను చూసి యుద్ధం విరమించాలన్న ఆందోళనకు దిగారు. అధికారానికి వచ్చిన తరువాత పాత సంగతులు మరిచిపోయి గత అధ్యక్షుల మాదిరి వ్యవహరిస్తున్న బిల్ క్లింటన్ కూడా విద్యార్థిగా ఉండగా వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలలో పాల్గొన్నవాడే.

ప్రతిష్టకు పోయిన అమెరికన్లు చివరకు ఫ్రాన్స్ సహకారంతో 1969లో రహస్య చర్చలకు పూనుకున్నారు. తమతో ఒప్పందం కుదుర్చుకోపోతే దాడులను మరింతగా ఉధృతం చేస్తామని అక్కడ కూడా బెదిరించారు. అయినప్పటికీ వియత్నాం లొంగకపోవటంతో విధిలేక 1973 జనవరిలో అమెరికా తన సైన్యాలను ఉపసంహరించుకొని వెళ్ళిపోయింది. 1975 ఏప్రిల్ 30న దక్షిణ వియత్నాంలోని అమెరికన్ తొత్తు ప్రభుత్వం కూలిపోయి దేశం కమ్యూనిస్టుల వశమైంది.

ఓటమిని జీర్ణించుకోలేని అమెరికన్లు యుద్ధం ముగిసిన తరువాత అనేక సాకులను చెప్పేందుకు ప్రయత్నించారు. తమ వారు అనేక మంది వియత్నాంలో తప్పిపోయారని, వారి జాడ చెప్పాలని రెండు దశాబ్దాల వరకూ కథలు చెబుతూనే వచ్చారు.

వియత్నాం యుద్ధ పరాభవం కొత్త తరాల వారికి తెలియకుండా ఉండేందుకు 1980 దశకం చివరి వరకూ వియత్నాం అనుభవాల పేరుతో నిర్మించిన అనేక సినిమాలు, డాక్యుమెంటరీలలో వియత్నాం ప్రజలు, కమ్యూనిస్టులు, గెరిల్లాలను పచ్చి దుర్మార్గులుగా, అమెరికన్ సైనికులు వీరత్వాన్ని ప్రదర్శించిన యోధులుగా చిత్రీకరించి వాస్తవాలను వక్రీకరించారు.

వియత్నాంలో పరాజయం అక్కడి పాలకవర్గాన్ని ఎంతగా కుదిపివేసిందంటే 1991 గల్ఫ్ దాడిలో ఇరాక్‌పై విజయం సాధించిన తరువాత నాటి అధ్యక్షుడు జార్జిబుష్ ఒక ప్రకటన చేస్తూ వెంటాడుతున్న వియత్నాం పిశాచాన్ని శాశ్వతంగా అరేబియా సముద్ర ఇసుకలో పూడ్చి పెట్టామని చెప్పుకున్నారు.

ప్రపంచశక్తిగా అమెరికా ఎదిగిన తరువాత అది పూర్తిస్థాయిలో జరిపిన దాడి ఏదైనా ఉంటే అది వియత్నాంలోనే. మొదటి యుద్ధంలోనే ఓడిపోవటంతో మిగతా చిన్న దేశాలు కూడా తమను లెక్క చేయవనే ఆందోళన వారికి పట్టుకుంది. సోవియట్ పతనం అవుతున్న స్థితిలో ఇరాక్‌పై అవసరం లేకపోయినా అమెరికన్లు దాడికి దిగిన కారణాలలో ఇది కూడా ఒకటి. తమ వద్ద ఉన్న ఆయుధాలు ఎంతటి శక్తిగలవో ప్రపంచానికి చూపి భయపెట్టేందుకే ఇరాక్‌ను ఒక ప్రయోగశాలగా వాడుకుంది.

తరువాత బాల్కన్ ప్రాంతంలో కొసావోను సాకుగా చూపి యుగోస్లావియాపై దాడి జరిపి తన ఆయుధ పాటవాన్ని మరోసారి పరీక్షించుకుంది.

తొలిసారి కార్మికులు ఏర్పాటు చేసిన పారిస్ కమ్యూన్‌ను అణచివేసిన పాలకులు భవిష్యత్‌లో కార్మికవర్గం అధికారానికి రాకుండా మొగ్గలోనే తుంచి వేశామని భావించారు. దాన్నుండి గుణపాఠం తీసుకున్న కార్మికవర్గం తరువాత కాలంలో మరింత సంఘటితమై తన విముక్తికి అవసరమైన కార్మికవర్గ పార్టీ, వ్యూహం, ఎత్తుగడలను రూపొందించుకుంది. గడిచిన శతాబ్దికి మానవాళి చరిత్రలో ఎంతో ప్రాధాన్యత వుంది. సామ్రాజ్యవాదుల దుర్మార్గాలను, అణచివేతనూ దానికి ప్రతిఘటన, ప్రత్యామ్నాయ కార్మికవర్గ రాజ్యం ఆవిర్భావం, పతనాన్ని కూడా నమోదు చేసింది. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధితోపాటే సంక్షోభాలను తోడు తెచ్చుకుంటుందని రుజువుచేసింది. నరజాతి చరిత్ర సమస్తం అభివృద్ధి పథంవైపు నడిచింది తప్ప తిరోగమన దారిపట్టలేదు. పారిశ్రామిక విప్లవంతో ప్రారంభమైన పెట్టుబడిదారీ విధానానికి వయస్సు నాలుగు వందల సంవత్సరాలైతే దాని దోపిడీని అంతం చేసే సోషలిజం, కమ్యూనిజం వయస్సు 150 సంవత్సరాలే. ఫ్యూడల్, అర్థఫ్యూడల్ వ్యవస్థలను నాశనం చేసేందుకు పెట్టుబడిదారీ విధానం ప్రయత్నించినప్పుడు ఫ్యూడల్‌శక్తులు ప్రతిఘటించాయి. అదేవిధంగా సోషలిజం, కమ్యూనిస్ట్ వ్యవస్థల ఏర్పాటును అడ్డుకొనేందుకు పెట్టుబడిదారీ విధానం సర్వప్రయత్నాలు చేస్తుంది. ఈ క్రమంలో సోవియట్, తూర్పు ఐరోపా దేశాల సోషలిస్ట్ వ్యవస్థల పతనం బలమైన ఎదురుదెబ్బల వంటివి. కార్మికవర్గం, వారి మద్దతుదారులు చరిత్ర అనుభవాలన్నింటినీ తీసుకొని దోపిడీ వ్యవస్థ అంతానికి మరింత జాగరూకతతో ముందుకు సాగుతారు.

*

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## అభివృద్ధిపథంలో గ్రామపంచాయతీ పెరికపాడు

పరుచూరుమండలం, గుంటూరుజిల్లా

**సర్పంచ్ : బాణావతు మంగ్యానాయక్**

బాణావతు మంగ్యానాయక్, సర్పంచ్

- ☆ 70వేల రూపాయల జె.ఆర్.వై. నిధులతో గ్రామం అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాము
- ☆ 10వ ఆర్థిక నిధులు 30వేలతో మేడా గోపయ్య ఇంటివద్ద, 25వేలతో భూక్యా వాల్యానాయక్ ఇంటివద్ద కల్వర్టులు నిర్మించాము
- ☆ రు. 1,95,000తో జన్మభూమి పనులు చేపట్టాము
- ☆ ఇ.ఎ.ఎస్. నిధులు 1 లక్షతో పెరికపాడు తండా నుండి తుళ్ళూరు తండారోడ్ నిర్మాణం చేపట్టాము.
- ☆ రు. 85,000/-లతో డిపెప్ స్కూలు ఎస్.టి. కాలనీలో నిర్మించాము ప్రాథమిక పాఠశాలవద్ద బోర్‌వెల్ వేసి స్కూలు విద్యార్థులకు మంచినీటి కొరత తీర్చాము.

ఇట్లు

**సర్పంచ్,**
**పెరికపాడు,**
**క్రోసూరు మండలం**
**గుంటూరు జిల్లా.**

## కొల్లిపర ఇసుక క్వారీ ముఠా యూనియన్ నెం. 5

కొల్లిపర,గుంటూరుజిల్లా

ప్రెసిడెంట్ : **ఆరిమండ సంజీవరెడ్డి**, వైస్ ప్రెసిడెంట్ : **ఏ. నాగిరెడ్డి**
**మండ్రు గంటయ్య**, గౌరవాధ్యక్షులు, వ్యవసాయకార్మికసంఘం, తెనాలి డివిజన్ అధ్యక్షులు



కె. కాంతారావు, కార్యదర్శి, ఎ. సాంబిరెడ్డి, సహాయకార్యదర్శి,
మేమినేని శ్రీను, కోశాధికారి,
**కమిటీ సభ్యులు** : దాసరి జోసఫ్,
కంచర్ల కోటయ్య, గాదె పున్నారెడ్డి, భీమవరస సాంబిరెడ్డి,
గుర్రం కేశమరెడ్డి, కల్లం వెంకటరెడ్డి, పాముల సాంబశివరావు

సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## ప్రగతిపథంలో బయ్యవరం గ్రామపంచాయతీ

క్రోసూరు మండలం - గుంటూరుజిల్లా

- ★ జన్మభూమి కార్యక్రమంలో రు.1.50లక్షలతో బయ్యవరం నుండి గారపాడు వరకు రోడ్డు నిర్మాణం జరిగినది.
- ★ ఇ.ఎ.ఎస్. పథకం క్రింద రు.1.30 లక్షలతో మెయిన్ స్కూలు భవనము నిర్మాణము జరిగినది. చెరువు మరమ్మత్తులు 1.30 లక్షలతో చేపట్టాము.
- ★ 10వ ఆర్థిక సంఘం నిధులు రు.60వేలతో సైడు డ్రెయిన్స్ నిర్మాణము చేపట్టాము.
- ★ జె.ఆర్.వై. నిధులు 60వేలతో ఎస్.సి.కాలనీ మరియు గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణం జరిగింది.
- ★ లాల్‌జాన్ భాషా మాజీ ఎం.పి. నిధులతో పంచాయతీ ఆఫీసు నిర్మాణము, జె.ఆర్.వై. నిధులతో ఫినిషింగ్, ప్రహరీగోడ నిర్మాణము జరిగినది.
- ★ 15 డ్వాక్రా గ్రూపుల ద్వారా పొదుపు కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగింది.
- ★ 300మంది గర్భిణీ స్త్రీలకు అలవెన్స్ ద్వారా రు. 1.50లక్షలు పంపిణీ చేయటం జరిగింది.

**పయ్యావుల సీతారామయ్య**
సర్పంచ్

మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ఖాతాదారులకు నూతన సహస్రాబ్ది
శుభాకాంక్షలు

# శ్రీ సీతారామా
# గ్యాస్ & జనరల్ ట్రేడర్స్

గాంధీబొమ్మ సెంటర్, పెదనందిపాడు

**హెచ్‌పి. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్**

# కుల వివక్షపై ఐక్యంగా పోరాడుదాం

ఎస్. వినయకుమార్

ఆంధ్రప్రదేశ్‌ను తాను స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేపనిగా చెప్పుకొంటున్నారు. సమస్త రంగాలను ప్రయివేటీకరించడం ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమని ఆయన నమ్మబలుకుతున్నారు. ఆయన అనుసరిస్తున్న విధానాలు సామాజిక న్యాయం ఇప్పటికీ అందని ప్రజల స్థితిగతులను మరింత నాశనం చేస్తున్నాయి. ప్రజాధనంతో నిర్మించిన సౌకర్యాలను బడా పెట్టుబడిదారులకు అప్పగించి వారి దోపిడీని మరింత పెంచడానికి ఉపకరించే ప్రభుత్వానికి సామాజిక న్యాయం గురించి లక్ష్యశుద్ధి ఉండే అవకాశం లేదు.

మన రాష్ట్రంలో ఇప్పటికీ కుల వివక్ష, అంటరానితనం వివిధ రూపాలలో సాగుతూనే వున్నాయి. వాటిని తొలగించడానికి ప్రభుత్వం వైపు నుండి ఎలాంటి ప్రయత్నం లేదు. అనేక గ్రామాల్లో రెండుగ్లాసుల విధానం కొనసాగుతోంది. దేవాలయాల్లో దళితులకు ప్రవేశం లేదు. కొన్ని చోట్ల ఇతరులకు ఇచ్చే కూలికి దళితులకు ఇచ్చే కూలికి తేడా వుంది. దళితులకు, వెనుకబడిన తరగతుల్లోని కింది కులాలవారికి వెట్టిచాకిరి తప్పడం లేదు. చదువువల్ల, ఇతర ప్రాంతాలకు వెళ్ళివచ్చిన ప్రభావం వల్ల వివక్షను దళితులు ప్రశ్నించినచోట ఘర్షణలు జరుగుతున్నాయి. ఘర్షణలు జరిగినప్పుడు పాలకవర్గ పార్టీలు కొన్ని సానుభూతి మాటలు తప్ప దళితుల వైపు నిలవడం లేదు. ఈ చైతన్యం తమ ఓటుబ్యాంకులకు ఎక్కడ ప్రమాదం తెస్తుందేమోనని పాలకవర్గ పార్టీల నాయకులు బాధితుల వైపు నిలవడం లేదు. అనేక అంతరాలతో ఉన్న ఈ సమాజం యథాతథస్థితిలో వుండాలని వారు కోరుకొంటున్నారు. ఘర్షణ ఏర్పడిన గ్రామాలను ఆపార్టీ నాయకులు సందర్శించరు. సందర్శించినా పైవారి తరఫున నిలబడి తరతరాలుగా వస్తున్న ఆచారాలను అలాగే కొనసాగిస్తే పోలేదా అంటూ అన్యాయానికి గురవుతున్న వారికే ఉద్బోధిస్తుంటారు.

కులవివక్ష అంటరానితనంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పున్నయ్యకమిషన్ ముందు దళితులు తమకు జరుగుతున్న అన్యాయాలను మొరపెట్టుకొన్నారు. అలా మొరపెట్టు కోవడమే నేరం అయినట్లు భూస్వామ్య వర్గాలు దళితులపై దాడులు చేశాయి. ఆమాత్రం చైతన్యాన్ని కూడా అవి సహించలేకపోయాయి. మరోవైపు ప్రభుత్వం తన యంత్రాంగాన్ని వివక్ష, అంటరానితనాన్ని రూపుమాపడానికి ఉపయోగించడం లేదు. ఫ్యూడల్ వ్యవస్థ సృష్టించిన కులతత్వాన్ని బాగా ఒంటపట్టించుకొన్న ప్రభుత్వ యంత్రాంగానికీ ఆ విషయం పట్టదు. వారు ఘర్షణలను సామాజిక దృష్టితో కాకుండా శాంతిభద్రతల పరిరక్షణ దృష్టితో చూస్తున్నారు. దళితులు న్యాయం కోరడం వల్ల ఘర్షణలు జరిగి, తమ సుఖశాంతులకు భంగం వాటిల్లితోందని ప్రభుత్వ యంత్రాంగం భావిస్తోంది. కంప్యూటర్లు, మొబైల్ టెలిఫోన్లు వంటి సాధనాలవల్ల ఎంతటి ఉపయోగం ఉందో చెప్పడానికి ఏ చిన్న అవకాశం వదలుకోని ప్రభుత్వానికి కులవివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేయాలన్న ఆలోచన లేదు. ఈ దురాచారాలను రూపుమాపడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను ఉపయోగించదు. ప్రచార సాధనాలు కూడా ఈఅంశానికి ప్రాధాన్యత నివ్వడం లేదు. సంఘటన జరిగినప్పుడు ప్రకటనలు ప్రచురించడానికి లేదా ప్రసారం చేయడానికి ఇవి పరిమితం అవుతున్నాయి. ప్రభుత్వ ప్రసార సాధనాలయిన దూరదర్శన్, ఆకాశవాణిలకు ఈ అంశాలు అసలే పట్టవు.

రెండవ సహస్రాబ్దికి వీడ్కోలు పలికి మూడవ సహస్రాబ్దిలోకి అడుగుపెడ్తున్నప్పటికీ మన దేశంలో కులవివక్ష అంటరానితనం అంతరించలేదు. శాస్త్ర విజ్ఞాన రంగాల్లో సాధించిన పురోగతి కూడా భూస్వామ్య విధానం సృష్టించిన వర్ణవ్యవస్థను నాశనం చేయలేకపోయింది. తమ శ్రమతో సంపదలు సృష్టించి ఇచ్చే వారి మధ్య అనేక అంతరాలు సృష్టించి, ఆంక్షలు విధించి భూస్వామ్య వర్గం బలం పెంచుకొంది. తన స్థానాన్ని పదిలపరుచుకుంది. ఆ బలం ముందు కులవ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలు పూర్తిగా జయప్రదం కాలేకపోయాయి. సంపదలపై, విజ్ఞానంపై తద్వారా మొత్తం సమాజంపై కొందరికి మాత్రమే ఉన్న పెత్తనాన్ని చార్వాకుల కాలం నుండి ప్రశ్నిస్తూనే వున్నారు. భక్తివాద ఉద్యమాలు కులవ్యవస్థను ప్రశ్నించాయి. దేవుడి దృష్టిలో కులాలులేవని ప్రచారం చేశాయి. జ్యోతిబాపూలే, అంబేద్కర్‌లు కులవ్యవస్థపై అవిశ్రాంత పోరాటం చేశారు. ఈ పోరాటాలు వృధా కాలేదు. కింది కులాల వారికి కొన్ని అవకాశాలు లభించాయి. కొంతవరకు ఆంక్షలు సడలాయి. కాని కులవ్యవస్థ మౌలిక స్వభావం మారలేదు. స్వాతంత్ర్యోద్యమం సందర్భంగానూ కుల సమస్య ముందుకొచ్చింది. మహాత్మాగాంధీ అన్ని కులాలు సమానమంటూ →

అన్నము రాజేశ్వరి, వెంకటరెడ్డిగార్ల సౌజన్యంతో కొల్లిపర, గ్రామస్థుల సహాయ సహకారంతో

## శ్రీ గంగాపార్వతి సమేత ముక్తేశ్వర స్వామి దేవాలయం

కొల్లిపర
గుంటూరుజిల్లా



ఎ.కృష్ణారెడ్డి
కొల్లిపర దేవాలయం, ట్రస్టు ప్రెసిడెంట్



బొంతు నరసింహారెడ్డి

కమిటీ సభ్యులు : ఛైర్మన్ - ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, భీమవరపు బసిలిరెడ్డి, భీమవరపు రాధాకృష్ణారెడ్డి, కొల్లిపర దాసు, అద్దంకి శివమ్మ
గాలిగోపురం పునర్నిర్మాణానికి రు.82,000/- ప్రహరిగోడ గేటు, లెవలింగ్ రు.60,000/- ముఖమండపం స్లాబ్‌కి రు.50,000/-
అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినాము.

## శ్రీ జనార్థనస్వామి దేవాలయం

కమిటీ సభ్యులు : బొంతు నరసింహారెడ్డి - ఛైర్మన్, ఆరిమండల నాగిరెడ్డి, కోట విజయకుమారి, అయోధ్య శ్రీనివాసరావు, ఆళ్ళ వెంకటరెడ్డి, జొన్నల రాజగోపాలరెడ్డి & యూత్ ఆధ్వర్యంలో కరెంట్‌మోటార్, రంగులు, నాపరాయి, ఫ్యాన్లు, లైట్లకోసం 60వేల వ్యయంతో అభివృద్ధి చేశారు.

అభినందనలు : వీరభద్రస్వామి వారి దేవాలయం
గుదిబండి పున్నారెడ్డి : ఛైర్మన్, కొల్లి సాంబిరెడ్డి, గరిక సామ్రాజ్యం, ఆరిమండ్ల శేషిరెడ్డి, అయోధ్య పాములు

మిలీనియం శుభాకాంక్షలతో...

## గణపవరం గ్రామ పంచాయతీ

నాదెండ్ల మండలం, గుంటూరుజిల్లా.

సర్పంచ్ : శ్రీ కెల్లంపల్లి సుందరరావు, బి.కాం.,
కార్య నిర్వహణాధికారి : శ్రీ ఆనంగి బ్రహ్మనందరావు
ఉపసర్పంచ్ : శ్రీ గాలి అమరయ్య (4వ వార్డు)

### సభ్యులు

1) పెనుమల రత్నమ్మ (1వ వార్డు)
2) దేనువుకొండ పుల్లంరాజు (2వ వార్డు)
3) కాట్రు రోశయ్య (3వ వార్డు)
4) సింగు అప్పారావు (5వ వార్డు)
5) కురగుంట్ల ఇస్రాయేలు (6వ వార్డు)
6) నాగిరెడ్డి రామలక్ష్మయ్య (7వ వార్డు)
7) బొంత ఏసు (8వ వార్డు)
8) కాండ్రు సంపతమ్మ (9వ వార్డు)
9) వార్ల బాలనాగమ్మ (10వ వార్డు)
10) కొమ్మనబోయిన హనుమయ్య (11వ వార్డు)
11) తుమ్మా సాంబయ్య (12వ వార్డు)
12) షేక్ అమీనాబి ( 13వ వార్డు)
13) కుంభాల పెద అంకమ్మ (14వ వార్డు)
14) షేక్ ఖాశిం (15వ వార్డు)
15) షేక్ మస్తాన్ (16వ వార్డు)

### ఎం.పి.టి.సి. సభ్యులు

1) అనిశెట్టి కోటేశ్వరరావు
2) బొప్పూడి రామారావు
3) ముప్వా వెంకటేశ్వర్లు
4) సుంకుల హనుమంతరావు

### సిబ్బంది

1) షేక్ జాకీర్ హుస్సేన్, జె.ఎ.,
2) ఎం.రామ్మూర్తి, బి.సి.
3) సిహెచ్.అంజయ్య
4) కె.జానయ్య
5) టి.వెంకటేశ్వర్లు
6) టి.చిన్నమ్మాయి
7) ఎన్. అంజయ్య
8) ఎస్.కె.యం.సుభాని
మరియు ఇతర ప్రజారోగ్య సిబ్బంది.

సహస్రాబ్ది శుభాకాంక్షలతో....

## అమరావతి పట్టణ ఎరువులు, పురుగుమందులు డీలర్ల అసోసియేషన్

అమరావతి, గుంటూరుజిల్లా.

ప్రెసిడెంట్ : మద్దిధాత్రి నారాయణ
సెక్రటరి : కె.శ్రీనివాసరావు

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## అభివృద్ధిపథంలో అందుకూరు గ్రామపంచాయతీ

క్రోసూరు మండలం, గుంటూరుజిల్లా

- రు.2,50,000ల రూపాయల జె.ఆర్.వై. నిధులతో గ్రామంలోనూ, ఎస్.సి. కాలనీలోను అంతర్గతరోడ్లు నిర్మాణం చేపట్టాము.
- రు. 25,000తో ప్రాథమిక పాఠశాలవద్ద కల్వర్టు నిర్మించాము.
- 10వ ఆర్థికసంఘం నిధులు రు.94,000లతో సైడ్ డ్రైన్స్ జడ్.పి.రోడ్ నుండి ఎస్.సి.కాలనీవరకు, కంభంపాటి గంగయ్య ఇంటినుండి మాలపాటి దావీదు ఇంటివరకు 15% పంచాయతీ నిధులతో నిర్మించాము
- గ్రామంలో ఆర్.ఆర్.ఎం. నిధులు రు.16లక్షల 50వేలు, ఇ.ఎ.ఎస్. నిధులు 1లక్షా 50వేలతో రక్షిత మంచినీటి పథకం పూర్తిచేశారు.
- ఇ.ఎ.ఎస్. గ్రాంటు రు. 3లక్షలతో అందుకూరు నుండి బాలెమర్రుకు రోడ్డు వేశాము. మరో రు. 2లక్షలతో అందుకూరు నుండి గారపాడు రోడ్ చేయించాము.
- ఇ.ఎ.ఎస్. నిధులు రు.1.50వేలతో స్కూలు బిల్డింగ్ నిర్మించాము

**జన్మభూమి పనులు :**

- 1997-98లో అందుకూరు నుండి గారపాడు రోడ్ రు.1.00వేల నిధులతో (50% ప్రజావిరాళం)వేశాము.
- 98-99లో ఎస్.ఎస్.కెనాల్స్ మీదుగా గారపాడు రోడ్ రు.1లక్షా 50వేలతో వేశాము. (50% ప్రజా విరాళంతో)

**వాసిరెడ్డి విజయ, సర్పంచ్**
అందుకూరు గ్రామపంచాయతీ
క్రోసూరు మండలం, గుంటూరుజిల్లా.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

## ప్రగతిపథంలో రామచంద్రాపురం

(మంగలపాలెం) గ్రామపంచాయతీ, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా

సర్పంచ్ : **కమ్మ రామాంజమ్మ**

కమ్మ రామాంజమ్మ
సర్పంచ్

**జె.ఆర్.వై. (80%) నిధులు :-** * నర్రు చెన్నయ్య ఇంటి వద్ద నుండి మురికిపూడి రోడ్డు వరకు గ్రావెల్ వేయుట అంచనా రు.20,000

* చెన్నపాటి అంకమ్మ ఇంటినుండి, చెన్నపాటి రామకోటయ్య ఇంటివరకు సైడుకాలువ నిర్మాణం రు.25,000

**శ్రమదానం క్రింద :-** రామచంద్రాపురం నుండి మురికిపూడిరోడ్డు అభివృద్ధి చేయుటకు అంచనా రు.25,000

**జన్మభూమి :-** మంచినీటి బావి అభివృద్ధి చేయుటకు అంచనా రు.1,20,000

**ఇ.ఎ.ఎస్.:-** రామచంద్రాపురం మురికిపూడిరోడ్డు గ్రావెల్ వేయుటకు అంచనా రు.1,00,000

**10వ ఆర్థికసంఘం నిధులు :-**

* నర్రా చెన్నయ్య ఇంటివద్ద నుండి కల్వర్టు నిర్మాణం అంచనా రు.10,000
* గుత్తికొండ వెంకటేశ్వర్లు ఇంటివద్ద నుండి కల్వర్టు నిర్మాణం అంచనా రు.15,000
* ఎస్.సి.కాలనీలో మంచినీటి పైపులైను, పబ్లిక్‌టాప్‌లు వేయుటకు అంచనా రు. 2,00,000
* ఆర్.ఆర్.ఎం. రామచంద్రాపురం మెటల్‌రోడ్ రు.1,00,000
* రామచంద్రాపురం మురికిపూడి మెటల్‌రోడ్ రు.80,000

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

"ధైర్యంగా ముందుకు నడిస్తే అన్నీ జయాలే"

## ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ

వినుకొండ, గుంటూరుజిల్లా.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

## దొండపాడు గ్రామపంచాయతీ

నరసరావుపేట మండలం, గుంటూరుజిల్లా.

సర్పంచ్
**పుట్లూరి రామకోటిరెడ్డి**

వైస్ ప్రెసిడెంట్
**చిమటా నాగులు**

శ్రీ పుట్లూరి రామకోటిరెడ్డి
సర్పంచ్

**సభ్యులు :**

* చిమటా సామ్రాజ్యం, * బండారు మరియమ్మ, * బెజ్జంకి వీరయ్య, * కలెకూరి ప్రభాకరరావు, * పుట్లూరి సీతారామిరెడ్డి, * గద్దె నాగమణి, * పచ్చా రామచంద్రయ్య, * నవులూరి రామాంజిరెడ్డి, * నవులూరి రామిరెడ్డి.

---

## ప్రగతిపథంలో ఓలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (లి.)

నెం. జిఆర్-356

గొరిగపూడి, భట్టిప్రోలు మండలం, గుంటూరుజిల్లా

సంఘం అభివృద్ధికి నిర్విరామకృషి చేసి ప్రగతిపథంలో నిలిపిన ఘనత వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ముత్తిరెడ్డి లక్ష్మణరావుకు దక్కింది. కీర్తిశేషులైన శ్రీ లక్ష్మణరావు బాటలోనే సంఘం ముందుకెళ్తోంది.



**సంఘం సభ్యులు : 2000**
**షేరు ధనం : రు.10లక్షలు**
**స్వల్పకాలిక రుణాలు : రు.60లక్షలు**
**దీర్ఘకాలిక రుణాలు : రు.34 లక్షలు**

సభ్యుల సహకారంతో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ...

**పి.సుబ్బారావు**
పి.పి.ఐ.సి., కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్, తెనాలి

కార్యదర్శి
**బొందలపాటి బాబూరావు**

క్లర్కు
**బొందలపాటి కుమారరాజా**



బొందలపాటి బాబూరావు, కార్యదర్శి

నూతన సంవత్సర శుభాకాంక్షలతో..

# కావూరు గ్రామ పంచాయతీ

చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.

ప్రెసిడెంట్
**దారా కోటేశ్వరరావు**

వైస్ ప్రెసిడెంట్
**కుంచాల అంకమ్మ**

దారా కోటేశ్వరరావు,
ప్రెసిడెంట్.

**సభ్యులు :**

సాదా కోటమ్మ, నాయుడు లక్ష్మి, కావూరి చినమస్తాను, తమ్ములూరి రంగయ్య, జెర్రిపోతు మార్తమ్మ, వెలనాటి పాలు, కుంభా ముత్తయ్య, కోడె వీరాస్వామి,

అచ్చి వెంకాయమ్మ, పెడవల్లి రఘుశేఖర్, నాగబోతు వీరాస్వామి.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు....

# ది జనరల్ మర్చంట్స్ అసోసియేషన్

శ్రీ సీతారామస్వామివారి గుడివీధి, నరసరావుపేట, గుంటూరుజిల్లా.

**అధ్యక్షులు : పెనుగొండ వెంకటేశ్వరరావు**

కార్యదర్శి
**పూటుకూరి వెంకట కృష్ణారావు**

కోశాధికారి
**కూనిశెట్టి నాగేశ్వరరావు**

పెనుగొండ వెంకటేశ్వరరావు
అధ్యక్షులు

**అత్తులూరి రామకోటేశ్వరరావు**
(ఉపాధ్యక్షులు)

**సభ్యులు**

శిగినంశెట్టి వెంకటసుబ్బారావు,
రెడ్డి వెంకట సుబ్బారావు,
జూలకంటి కాశీవిశ్వనాథం.

---

## నూతన శతాబ్ది శుభాకాంక్షలతో...

# వి.జి.మోహన్

## పల్లవి స్టీరియో

మాచర్ల, గుంటూరు జిల్లా.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## "ప్రజలకు సేవ చేయడంలో వున్న సంతృప్తి నాయకత్వం వహించడంలో వుండదు"

సదా మీ సేవలో



# పాములపాటి శ్రీనివాసరావు

ఉపాధ్యక్షుడు, మండలపరిషత్,
మేడికొండూరు, గుంటూరుజిల్లా.

దళితులకు సమాజంలో గౌరవనీయ స్థానం కల్పించేందుకు కృషి చేశారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా దేశమంతా ఒక్కటై పోరాడాల్సిన సమయంలో కులాల మధ్య పోట్లాటలు తగదని స్వాతంత్ర్యం వచ్చాక కింది కులాల వారి రక్షణకు చట్టబద్ధ హక్కులు కల్పించి కులవ్యవస్థను రూపుమావవచ్చనే భావం ఆనాడు ముందుకొచ్చింది.

వర్ణాశ్రమ ధర్మాలు, పూర్వజన్మ సుకృతం పేర వేల సంవత్సరాలుగా మనదేశంలో రిజర్వేషన్లు కొనసాగాయి. విద్య, పరిపాలన, ఉత్పత్తి వనగులు కొందరికి మాత్రమేనంటూ రిజర్వు చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక దళితులు, గిరిజనులకు విద్యా ఉద్యోగాల్లో, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారు. ఉత్పత్తి వనరులమీద కొందరికి ఉన్న పెత్తనాన్ని మాత్రం ముట్టుకోలేదు. విద్యా, ఉద్యోగాల్లో, చట్టసభల్లో, దళితులు, గిరిజనులకు కల్పించిన రిజర్వేషన్లు కొంతవరకు ఆసెక్షన్లకు లాభం చేశాయి. కొందరయినా విద్య నేర్చుకోగలిగారు. ఉద్యోగాలు సంపాదించారు. రాష్ట్రాల్లో ప్రవేశపెట్టిన బి.సి. రిజర్వేషన్లు కొంతవరకు వెనుకబడినకులాలక వారికి ఉపకరించాయి. చట్టసభల్లో రిజర్వేషన్ల వల్ల మొత్తం పరిపాలనారంగంలో సమానహోదా పొందలేకపోయినప్పటికీ, కొంతలో కొంత ప్రయోజనం లభించింది. అయితే అదే సందర్భంలో వివక్ష, అంతరాల రద్దు పూర్తిగా జరగలేదు. ప్రజాప్రతినిధులుగా రిజర్వేషన్‌వల్ల ఎన్నికయినప్పటికీ పెత్తనంపై కులాల చేతిలో ఉంటోంది. విద్యావంతులయినప్పటికీ, మంచి ఉద్యోగాల్లో ఉన్నప్పటికీ దళితులు, గిరిజనులు, ఇతర అంటరానికులాలవారు ఇప్పటికీ సామాజిక వివక్షను అణిచివేతను ఎదుర్కొంటూనే ఉన్నారు. రిజర్వేషన్లలో వర్గీకరణ జరగాలన్న డిమాండు కూడా రిజర్వేషన్ల పరిమితులను తెలియ చేస్తోంది. ప్రయివేటీకరణ విధానాల వల్ల రిజర్వేషన్లకు అర్థం లేకుండా పోతున్నదశలో రిజర్వేషన్లు కాపాడుకొనేందుకు పోరాడవలసిన వారిలో వర్గీకరణ డిమాండ్ వల్ల చీలికలు రావడం ఒక అవాంఛనీయ పరిణామం.

రిజర్వేషన్లతోపాటు దళితులు, గిరిజనుల రక్షణ కోసం తెచ్చిన ఎస్.సి., ఎస్.టి. అత్యాచార నిరోధక చట్టం కూడా పాక్షిక ఫలితాన్నే ఇచ్చింది. ఈ చట్టం అమలు పట్ల ప్రభుత్వానికి, ప్రభుత్వ యంత్రాంగానికి చిత్తశుద్ధి లేదు. ఈచట్టం శృతిమించి ఉందన్న అభిప్రాయం చట్టాన్ని అమలు చేసే అధికారుల్లో బలంగా ఉంది. కనుక వారు స్వయంగా చట్టం అమల్లో కొన్ని మినహాయింపులు ఇచ్చేస్తున్నారు. మానవహక్కుల సంఘాలు, ఎస్.సి., ఎస్.టి. కమీషన్లు కూడా కొంతవరకు దళితులు, గిరిజనులకు ఉపయోగపడినా అవి కూడా పూర్తి రక్షణ కల్పించలేకపోతున్నాయి. వివక్ష, అంటరానితనం బలంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి వనరుల మీద పెత్తనం ఇప్పటికీ అగ్రకులాలకు చెందిన భూస్వాములదే ఆకారణంగా సామాజికంగా, రాజకీయంగా వారిదే పెత్తనం సాగుతోంది. సాగుతోంది. భూ పరిమితుల చట్టం అంటూ ఓ చట్టాన్ని ప్రభుత్వం తెచ్చినా అది లోపభూయిష్టమైంది. ఫలితంగా చెప్పుకో తగ్గ వ్యవసాయ యోగ్యమైన భూమి దళితులకు ఇతర పేదలకు దక్కలేదు. ఉత్పత్తి వనరుల మీద తమకున్న రిజర్వేషన్‌ను ఆసరా చేసుకొని భూస్వామ్య వ్యవస్థ క్రింది కులాల వారిని అణిచి పెడ్తోంది. తమ దోపిడీకి ఎదురు తిరిగిన వారిని పనులకు పిలవరు, సంఘ బహిష్కరణ చేస్తారు. కూలీపై ఆధారపడి జీవించే వారిని పనులకు పిలవకుండా అణిచివేయడాన్ని నిరోధించడానికి చట్టాలు లేవు. ఈ అణచివేత ఎందుకు నివారించరు అని అధికారులను ప్రశ్నిస్తే చట్టంలో తమకు అలాంటి అవకాశాలేవీ లేవన్న సమాధానం వస్తుంది. భూస్వామ్య వ్యవస్థకున్న ఈ ఆయుధాన్ని తొలగించకుండా వివక్షను ఎదుర్కోవడం సాధ్యం కాదు. ఈ వివక్షతను తొలగించడానికి సిద్ధపడకుండా ప్రబోధాలతో మానసిక పరివర్తన సాధించి వివక్షను అంతం చేయాలంటే అది సాధ్యం కాదు. సైద్ధాంతికంగా కుల దురాచారాలపై పోరాడుతూనే క్రింది కులాల వారికి ఆర్థిక ఆదెరువు కోసం కూడా పోరాడాలి. గ్రామాల్లో భూమిపై కొందరికి మాత్రమే పెత్తనం ఉన్నంతకాలం భూస్వామ్య పెత్తనం అంతం కాదు. అందుకని భూసంస్కరణలు అమలు జరిగి పేదలకు భూములు లభిస్తే వివక్షతకు వ్యతిరేకంగా సాగే పోరాటానికి ఒక ఆయుధం లభిస్తుంది.

కులవివక్ష పోరాటం దళితులకే పరిమితం కారాదు. వెనుకబడిన తరగతుల్లోని కొన్ని కులాలు కూడా అంటరానితనానికి తీవ్రంగా గురవుతుండగా, మిగతా కులాలు తరతమ తేడాలతో వివక్షకు గురవుతూనే వున్నాయి. కనుక వివక్షకు వ్యతిరేకంగా జరిగే పోరాటం వివక్షకు గురయ్యే వారందరినీ కలుపుకుపోయేదిగా ఉండాలి. అదేవిధంగా పైకులాలకు చెందినవారు కూడా దోపిడీకి గురవుతున్నారు. వేదనలను అనుభవిస్తున్నారు. నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో అభద్రతా భావంతో జీవిస్తున్నారు. వారిని కూడా కలుపుకొని పోరాటం సాగాలి. వర్గ పోరాటంతో ఈ పోరాటాలు సమ్మిళితమై సాగాలి. ఒకటవ శతాబ్దితో పోల్చుకొంటే రెండోశతాబ్దిలో ఈ రంగంలో ముందడుగు కన్పిస్తోంది. అది అనేక అనుభవాలను, గుణపాఠాలను నేర్పింది. వాటిని దృష్టిలో పెట్టుకొని మనం ముందుకు పోవాలి. కుల వివక్షపైయ ఐక్య పోరాటం చేయాలి అన్ని రంగాల్లోనూ సమానత్వాన్ని సాధించుకోవాలి.

*

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

భావితరాల బంగారుబాట

# వాణి కాన్వెంట్

బాలభారతి పబ్లిక్ స్కూల్

రామిరెడ్డిపేట, వాణినగర్, నరసరావుపేట-522 601.

ఫోన్: రెసిడెన్స్: 22599, కాన్వెంట్: 24624.

జి.వి.ఎస్.సుభాష్ చంద్రబోస్

వ్యవస్థాపకులు

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్

## గుంటూరుజిల్లా

మానం వెంకటేశ్వర్లు, ఛైర్మన్



మానం వెంకటేశ్వర్లు, ఛైర్మన్

**వినుకొండ బ్రాంచి**

వినుకొండ : ప్రెసిడెంట్ : డోగిపర్తి మీరాసాహెబ్

సెక్రటరీ : వి. చంద్రమౌళిశాస్త్రి

తిమ్మాయిపాలెం:ప్రెసిడెంట్:

కొడవటి భగవన్నారాయణ

సెక్రటరీ : శనివారపు రాఘవరెడ్డి

నూజెండ్ల : ప్రెసిడెంట్ : లగడపాటి వెంకటరావు

సెక్రటరీ : గంగినేని శ్రీనివాసరావు

వెల్లటూరు : ప్రెసిడెంట్ : దేవల డ్యాని

పేరూరపాడు : పర్సన్ ఇన్‌ఛార్జి : డి. శ్రీనివాసరావు

సెక్రటరీ : వి. లింగయ్య

గురపునాయుడుపాలెం : ప్రెసిడెంట్: వేళ్ళ మస్తాన్‌రావు

సెక్రటరీ : కంబరగుంట సుబ్బారావు

**శావల్యాపురం బ్రాంచ్**

శావల్యాపురం ప్రెసిడెంట్ :

కాకాని శ్రీనివాసరావు

సెక్రటరీ: టి. రాధాకృష్ణమూర్తి

**కారుమంచి**

ప్రెసిడెంట్ :

యర్రమాసు కోటేశ్వరరావు

సెక్రటరీ : చిమటా గురవయ్య

**చానంపూడి**

ప్రెసిడెంట్ :

ముండ్రు యలమంద

సెక్రటరీ : టి. రాధాకృష్ణమూర్తి

**పొట్లూరు**

ప్రెసిడెంట్ : జి. శ్రీనివాసరావు

సెక్రటరీ : టి. మల్లారెడ్డి

**వేల్పూరు**

ప్రెసిడెంట్ :పారా గోవిందరాజులు

సెక్రటరీ : కె.ఎస్.ఎస్. ప్రకాశరావు

**పెదకంచర్ల**

ప్రెసిడెంట్ :

మాదాల శ్రీనివాసరావు

సెక్రటరీ : జి. రమేష్‌బాబు

**నాగులవరం**

ప్రెసిడెంట్ : కె. వెంకటరెడ్డి

సెక్రటరీ : కె.ఎస్.ఎస్. ప్రకాశరావు

**ఈపూరు బ్రాంచ్**

ఈపూరు ప్రెసిడెంట్ : కాట్ల కోటేశ్వరరావు

సెక్రటరీ : టి. దేవదాసు

**అంగలూరు**

ప్రెసిడెంట్: బొల్లా వెంకటకోటయ్య

సెక్రటరీ : కె. కోటేశ్వరరావు

**ఎ. ముప్పాళ్ళ**

ప్రెసిడెంట్ : ఎం. కోటయ్య

సెక్రటరీ : రామిరెడ్డి

**కొండ్రముట్ల**

ప్రెసిడెంట్ :

ముత్తినేని నారాయణమ్మ

సెక్రటరీ : సీతారామాంజనేయశాస్త్రి

**కొచ్చెర్ల**

ప్రెసిడెంట్ :

ఐనాల కోటేశ్వరరావు

సెక్రటరీ : పి. ప్రేమనాథప్రకాశ్

**బొల్లాపల్లి**

ప్రెసిడెంట్ : షేక్ ఖాశిం

కార్యదర్శి : పి. నాగేశ్వరరావు

**బొల్లా వెంకట కోటయ్య**, జి.డి.సి.సి. బ్యాంక్ డైరెక్టర్

**బ్యాంకులో డిపాజిట్ చేయండి, అధిక వడ్డీ పొందండి**

**డి.ప్రసాద్**
ప్రొప్రయిటర్

నూతన సంవత్సర
శుభాకాంక్షలతో...

☎ : (O) 233326
(R) 357701

# నాగార్జున బోర్‌వెల్స్

హరిహరమహల్ సెంటర్, గుంటూరు-522 007.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# ప్రగతిపథంలో వెల్దుర్తి మండల పరిషత్

## వెల్దుర్తి, గుంటూరు జిల్లా

శ్రీ నారా చంద్రబాబునాయుడు,
ముఖ్యమంత్రి

శ్రీ పులుసు పెదనాగిరెడ్డి
ఎం.పి.పి.



శ్రీ బి.బాలునాయక్
ఎం.డి.ఓ.

శ్రీ రాజబోయిన కృష్ణమూర్తి
మండల ఉపాధ్యక్షుడు,

✣ జన్మభూమి కార్యక్రమం క్రింద రు. 10 లక్షల పనులు నిర్వహించుట. మండల స్థాయిలో గుండ్లపాడు పాఠశాల భవనము, శ్రీరాంపురంతండా చలమలకు రోడ్డు (మెటల్) బోదిలవీడు గ్రామంలో సి.సి. రోడ్లు, శిరిగిరిపాడులో సి.సి. రోడ్డు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రబ్బామలపాడు గ్రామంలోకాలువులు. ✣ 1998-99 క్రింద సి.ఎం.ఇ.వై. ముఖ్యమంత్రి యువశక్తి పథకం క్రింద 12 యువజనసంఘాలకు ఆర్థిక సహాయం అందించుట జరిగింది. పచ్చదనం -పరిశుభ్రత కింద 97,000 మొక్కలు నాటుట. ✣ ఆదరణ పథకం క్రింద బి.సి. లబ్దిదారులకు 400 యూనిట్లు పంపిణీ చేయటం జరిగింది ✣ ముందడుగు పథకం క్రింద ఎస్.సి.లకు 24 మంది సభ్యులకు పెన్షన్లు మరియు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ✣ 9వ విడత జన్మభూమి క్రింద 145 మందికి వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయడం జరిగింది. ✣ 10వ విడత జన్మభూమి కార్యక్రమం క్రింద 66 మంది పురుషులకు 66 మంది స్త్రీలకు, 37మంది వికలాంగులకు, 44 మంది వితంతువులకు మంజూరు చేయటం జరిగింది.

మండల సాధారణ నిధుల నుండి 8 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగింది. చేయూత పథకం క్రింద 50 ట్రైసైకిల్, చెవుటి మిషన్లు, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడం జరిగింది. దీపం పథకం క్రింద 380 మందికి గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయటం జరిగింది. ఐ.టి.డి.ఎ. (చెంచులకు) క్రింద 50 మందికి ఆర్థికసహాయం చేయటం జరిగింది. ఈ మండలంలో 16 గ్రామ పంచాయతీలు, రెవెన్యూ గ్రామాలు 12, జనాభా 40,280, 50 డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది.

అంగన్‌వాడీ బిల్డింగ్‌లు 26 మంజూరయ్యాయి. డిపెప్ భవనాలు 32 నిర్మించినాము.

అక్షరదీప్తి మాంఫింగ్ సెంటర్లు అభ్యాసకులుగా 4,214 నుంచి సెంటర్లు 45 (అక్షరదీప్తి ). మరుగుదొడ్లు 350 లక్షలు నిధులు మంజూరు.

**సిబ్బంది:**

1. డి. బలిరాం (ఎం.ఇ.ఒ)
2. సాయిభగవంతరాయి (సీనియర్ అసిస్టెంట్)
3) డి. ప్రసాదరావు (జూనియర్ అసిస్టెంట్)
4)కె.ఎస్. ప్రసాదరావు (గ్రామీణాభివృద్ధి అధికారి)
5) శేషగిరిరావు (అటెండర్)
6) శ్రీనివాసరావు (అటెండర్)

**ఖాళీగా వున్న ఉద్యోగాలు:**

(1) మండల అసిస్టెంట్ ఇంజనీర్
(2.) వర్క్ ఇన్స్‌పెక్టర్, (3). వి.డి.ఓ. 4,
(4) టైపిస్ట్-1, (5) సూపరింటెండెంట్ -1,
(6)అటెండర్లు-3,

మండల అధ్యక్షులు: **పులుసు పెదనాగిరెడ్డి,**
మండల ఉపాధ్యక్షులు: **గన్నెబోయిన కృష్ణమూర్తి**
జడ్.పి.టి.సి.-1, ఎం.పి.టి.సి.-10

# నూతన సహస్రాబ్ది ముంగిట్లో భారత ఆర్థిక వ్యవస్థ

గుడిపూడి విజయరావు

రెండున్నర శతాబ్దాల క్రితం బ్రిటీష్ వారు భారతదేశంలో నిలదొక్కుకోవడానికి ముందు భారతదేశంలో ఫ్యూడల్ వ్యవస్థ పరాకాష్ట దశకు చేరుకొని ఉన్నది. ఐరోపా దేశాల ఫ్యూడల్ వ్యవస్థకు భిన్నమైన ఫ్యూడల్ వ్యవస్థ భారతదేశంలో ఉన్నప్పటికీ ఆనాటి భారత సమాజంలో పెట్టుబడిదారీ పూర్వ సంబంధాలు బీజప్రాయంలో ఉన్నాయి. బ్రిటీష్ వారి రాకకు ముందు భారతదేశంలో చేతివృత్తులు ఉత్కృష్టదశకు చేరుకున్నాయి. విదేశీ వాణిజ్యం పెద్దఎత్తున సాగింది. విదేశీ వాణిజ్యంలో వ్యవసాయ ఉత్పత్తుల పాత్ర కూడా గణనీయంగా ఉండేది. చేతివృత్తుల వారి కార్ఖానాలు బెంగాల్, ఒరిస్సా, గోల్కొండ, గుజరాత్‌లలో పెద్దఎత్తున కొనసాగాయి. విదేశీ వాణిజ్యంతోపాటు వాటి కవసరమైన ఓడల నిర్మాణం కూడా భారతదేశంలో పెద్ద ఎత్తున కొనసాగింది. ఈ స్వతంత్ర ఆర్థిక పరిణామక్రమం బ్రిటీష్ వారి ప్రవేశంతో దెబ్బతిన్నది. బ్రిటీష్‌వారు తొలుత భారతదేశాన్ని తమ వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగాను, ఆ తర్వాత తమ దేశంలోని పరిశ్రమలకు ముడిసరుకులు సరఫరా చేసేందుకు అనుగుణంగాను, ఆ తర్వాత తమ పెట్టుబడులనే తెచ్చి ఇక్కడి చౌక శ్రమశక్తిని, మార్కెట్‌ను కొల్లగొట్టడానికి అనుగుణంగాను మార్చుకున్నారు. ఈ క్రమం అంతటా భారత ఆర్థిక వ్యవస్థ వలస ప్రయోజనాలను మాత్రమే నెరవేర్చింది. బ్రిటీష్‌వారు తమ అవసరాలకే అయినప్పటికీ తొలుత రైల్వేలు, అనంతరం వాటికి అవసరమైన పరిశ్రమలు స్థాపించడం భారతదేశంలో పారిశ్రామిక అభివృద్ధి జరగటానికి దారితీసింది. దీనిలో భాగంగానే భారతదేశానికి చెందిన పెట్టుబడిదారీ వర్గం కూడా ఆవిర్భవించింది. వీరు తొలుత వలస పాలకుల ప్రయోజనాలకు అనుగుణంగానే పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమం వూపునందుకొనే దశలో వీరు స్వతంత్ర ప్రతిపత్తిని పెంచుకోవడానికి ప్రయత్నిం చారు. స్వాతంత్ర్యానంతరకాలంలో అనుసరించిన విధానాలు వీరి అభివృద్ధికి ప్రధానంగా దోహదపడ్డాయి.

భారతదేశంలో అధికారంలోకి వచ్చిన బూర్జువావర్గం తమ స్వప్రయోజనాలకోసం భూస్వామ్యవర్గంతో కూడా పొత్తు పెట్టుకుంది. ఈస్థితిలో సమూలమైన భూసంస్కరణలను అమలువరచలేకపోయింది. ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తులకు దేశీయ మార్కెట్ పెరుగుదల పరిమితమయిపోయింది. అలాగే దేశీయ మార్కెట్ తగినంతగా పెరగకపోవడం పెట్టుబడుల సేకరణపై కూడా ప్రభావం చూపింది. స్వాతంత్ర్యానంతరం లోటుబడ్జెట్, పరోక్షపన్నులు, దేశ, విదేశీ రుణాలపై ఆధారపడి ప్రభుత్వరంగాన్ని నిర్మించడం దాని ఆధారంగా ప్రైవేటు పెట్టుబడిదారీ పరిశ్రమల అభివృద్ధి అన్న వ్యూహం అనుసరించబడింది. లోటుబడ్జెట్ ద్రవ్యోల్బణాన్ని అంటే ధరలను పెంచుతుంది, పరోక్ష పన్నులు అంటే అత్యధికం సాధారణ ప్రజలు మోసేవే, దేశ, విదేశీ రుణాల భారం కూడా పడేది

→



బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా బ్యాంకు ఉద్యోగుల సమైక్య ఆందోళన

శుభాకాంక్షలతో



# షేక్ జానీభాషా

ప్రెసిడెంట్

మేడికొండూరు

## మండల యూత్ కాంగ్రెస్

పేరేచర్ల, మేడికొండూరు మండలం,

గుంటూరు జిల్లా

**లక్ష్మి స్టోన్ క్రషర్(పద్మ)**

ఫోన్స్ : ఆఫీస్ : 290182, ఇల్లు : 290062

---

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...



షేక్ అబ్దుల్ నబి

జాయింట్ కన్వీనర్:
**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మైనారిటీ సెల్**

వైస్ ప్రెసిడెంట్: **ఎక్స్‌సర్వీస్‌మెన్ అసోసియేషన్, గుంటూరుజిల్లా.**

ఎక్స్ ఛైర్మన్: **గుంటూరుజిల్లా కాంగ్రెస్ & మైనారిటీ సెల్**

ఎక్స్ వైస్ ప్రెసిడెంట్: **వక్ఫ్ బోర్డు, గుంటూరుజిల్లా.**

ఎక్స్ ఛైర్మన్: **డెమోక్రటిక్ ఫ్రంట్, గుంటూరుజిల్లా.**

ఎక్స్ జనరల్ సెక్రటరీ: **ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీ**

ఎక్స్‌ప్రెసిడెంట్: **ఎక్స్‌సర్వీస్‌మెన్ అసోసియేషన్, గుంటూరు యూనిట్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం వారిని చైతన్యపరచి, రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అన్నిరంగాలలో అభివృద్ధి దిశలో పయనింపచేయటమే లక్ష్యంగా కృషిచేస్తున్నాము.

---

మిలీనియం సందర్భంగా

అందరికీ శుభాభినందనలు

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

# హనుమాన్ బుక్‌సెంటర్

ప్రొ॥ అర్వపల్లి మల్లిఖార్జునరావు

చిలకలూరిపేట. ఫోన్: 54833

మావద్ద **'O'** నుండి **P.G.** వరకు అన్నిరకముల పుస్తకములు, స్టేషనరీ, అక్కౌంట్ బుక్స్ లభించును.

**మాప్రత్యేకత:**

**పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ పుస్తకములు, పరికరములు లభించును.**

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో..

## వరగాని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్

నెం. 2507, సిరిపురం, మేడికొండూరు మండలం, గుంటూరుజిల్లా.

సంఘం స్థాపించిన తేది: 27-01-1978

సంఘ సభ్యులు: 10,906

స్వల్పకాలిక అప్పులు: 1,20,70,500

దీర్ఘకాలిక అప్పులు: 17,44,216

మధ్యకాలిక అప్పులు: 7,05,000

మొత్తం: 1,45,19,716

సభ్యుల షేరుధనం: 16 లక్షలు



మంచినేని ఉమామహేశ్వరరావు

అధ్యక్షులు, వరగాని పి.ఎ.సి.ఎస్.

### సంఘ పాలకవర్గం

ప్రెసిడెంట్: శ్రీ మంచినేని ఉమామహేశ్వరరావు

వైస్ ప్రెసిడెంట్: శ్రీ కంకణాల కృష్ణారావు

### డైరెక్టర్లు:

శ్రీ షేక్ అబ్దుల్ రెహమాన్, శ్రీ బోడపాటి ఆంజనేయులు, శ్రీ నూర్ బాషా కుదాన్ సాహెబ్, శ్రీ తిరుమలరెడ్డి శౌరిరెడ్డి, శ్రీ మేడా తాతయ్య, శ్రీమతి మేకల రత్తమ్మ, శ్రీమతి కల్లకుంట సరోజిని, శ్రీ పాటి వెంకటస్వామి, శ్రీ మర్రి లక్ష్మయ్య, శ్రీ సత్తెనపల్లి వెంకటనర్సు, శ్రీ గుడిపూడి వెంకటేశ్వర్లు.

### సంఘ ఉద్యోగులు:

శ్రీ కారసాని వీరారెడ్డి, కార్యదర్శి

శ్రీ బండ్లమూడి వెంకటేశ్వర్లు, క్లర్క్

శ్రీ కె.వెంకటేశ్వర్లు, అటెండర్.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

## కొల్లిపర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం

(నెం.1377) లిమిటెడ్, కొల్లిపర, గుంటూరుజిల్లా.

శ్రీ కొండా శివారెడ్డి
ప్రెసిడెంట్

### 1998-99లో సాధించిన ప్రగతి

| | |
|---|---|
| సంఘంలో సభ్యులు | 4138 |
| సభ్యుల షేరు ధనం | 15,30,500 |
| సభ్యులకు ఎస్.టి. లోన్లు | 43,05,700 |
| సభ్యులకు ఎల్.టి.లోన్లు | 64,22,190 |
| సభ్యులకు ఎం.టి. లోన్లు | 12,000 |

శ్రీ కొండా శివారెడ్డి :
ప్రెసిడెంట్

డైరెక్టర్లు : ఆరిమండ సాంబిరెడ్డి, కేసన సుబ్బారావు, చిమటా నాగబాబు, యేమినేని సీతారామయ్య, కట్టా ప్రభాకరరావు, దొప్పలపూడి నిర్మల, గుడిబండి చార్రారెడ్డి, వంగా శశిరెడ్డి, కళ్ళం పున్నారెడ్డి, బొమ్ము మోహన్‌రెడ్డి, శ్రీమతి భీమవరపు రమాదేవి

పోలిశెట్టి వామన మూర్తి
సెక్రటరీ

కొల్లిపర శివప్రసాదు
అటెండర్

---

నూతన శతాబ్ది శుభాకాంక్షలతో

## ఉచిత కంప్యూటర్ శిక్షణ

లయన్స్ క్లబ్ వారి సహకారంతో
గత 3 సం॥లనుండి విద్యార్థినీ విద్యార్థులకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు మరియు వ్యాపారస్తులకు శిక్షణ నిచ్చుచున్నాము

**D.C.A., P.G.D.C.A., D.T.P., ORACLE, VISUAL BASIC & JAVA**

కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

**TICT COMPUTERS**
R.AGRAHARAM,
ARYAVYSYABHAVAN,
GUNTUR-3

**TICT COMPUTERS**
ARUNDALPET 11/1,
OPP: LUNA SHOW ROOM.
GUNTUR-2

**TICT COMPUTERS**
BRINDAVAN LODGE
KAMALA NAGAR,
ANANTAPUR

**TICT COMPUTERS**
NAWABPET,
Opp: B.V.S.Girls High School,
NELLORE

---

సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

☎ STD 08640
46055

## డా॥ ఎం.మధుసూదనరావు
M.B.B.S.

## శ్రీ శ్రీనివాస నర్సింగ్‌హోమ్

అచ్చంపేట - 522 409, గుంటూరుజిల్లా.

ఇ.సి.జి.,
అల్ట్రాసౌండ్
నెబులైజర్
సౌకర్యంకలదు

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## సిరిపురం గ్రామ పంచాయతీ

మేడికొండూరు మండలం, గుంటూరుజిల్లా.

### అభివృద్ధి కార్యక్రమాలు:

- గ్రామ ప్రజలందరికీ రక్షిత మంచినీటి పథకం ద్వారా మంచినీరు సరఫరా చేయుట జరిగింది.
- జన్మభూమి పథకం క్రింద గ్రామంలో గల మూడు దళితవాడలలో పక్కా డ్రైన్స్, రోడ్లు, రక్షిత మంచినీరు, పక్కా గృహాల నిర్మాణం, తదితర కార్యక్రమాలతో దళిత వాడల్లో సమీకృత అభివృద్ధి జరిగింది.
- 25 ఎకరాల చెరువును అభివృద్ధి చేయటం జరిగింది.

చిగురుపాటి వీరభద్రరావు
సర్పంచ్, శిరిపురం.

కార్యనిర్వహణాధికారి
మరియు సిబ్బంది

చిగురుపాటి వీరభద్రరావు
గ్రామ సర్పంచ్ మరియు సభ్యులు

రాష్ట్ర ప్రజలను చైతన్యవంతులను గావించుటకు అహరహం కృషిచేస్తున్న 'ప్రజాశక్తి' మరిన్ని ప్రత్యేక సంచికలు తీసుకురావాలని ఆశిస్తూ... శుభాకాంక్షలతో...

# భావనా కంప్యూటర్స్

పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.

నూతన
శతాబ్ది
సందర్భంగా
పులిపాడు
గ్రామ ప్రజలకు
శుభాకాంక్షలు

## నాగేండ్ల పుల్లయ్య

సర్పంచ్, పులిపాడు

గురజాల మండలం

522 415

ప్రజలపైనే. వీటన్నింటివల్ల అసలే పరిమితంగా వున్న దేశీయ మార్కెట్ మరింతగా కుంచించుకుపోయింది. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడిపోయింది. ఈ సంక్షోభం నుండి బయటపడటానికి పాలక పెట్టుబడిదారీ వర్గం సరళీకృత, గ్లోబలైజేషన్ విధానాలను చేపట్టింది. 1991 నుండి పెద్ద ఎత్తున అనుసరించబడుతున్న ఈ విధానాలు ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేశాయేతప్ప, ఏమాత్రం తగ్గించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని మరింతగా కోల్పోవడమేకాకుండా ప్రజల స్థితిగతులు దారుణంగా దిగజారాయి.

ఈ నూతన ఆర్థిక విధానాలు దేశీయ మార్కెట్ మరింత కుదించుకుపోవడానికి అనేక విధాలుగా కారణమయ్యాయి. ఒకవైపున ద్రవ్యోల్బణం పెరుగుతుండగా మరొకవైపు వేతనాలు దిగజారాయి. ఫలితంగా కార్మికులు, ముఖ్యంగా వ్యవసాయ కార్మికుల పరిస్థితి మరింత అధ్వాన్నమయింది. టోకుధరల సూచీని మించి వ్యవసాయ కార్మికుల, కార్మికుల వినియోగధరల సూచి పెరగటం దీనికి నిదర్శనం. 1990-91 నుండి 1998-98 మధ్యకాలంలో వ్యవసాయ కార్మికుల వినియోగధరల సూచి 114.14శాతం, కార్మికుల వినియోగధరల సూచి 110.4శాతం, టోకుధరల సూచి 90.4శాతం పెరిగాయి.

ప్రత్యామ్నాయం కోసం చొరవ తీసుకోవలసింది సరళీకృత విధానాలవల్ల దారుణంగా దెబ్బతిన్న వ్యవసాయ కార్మికులు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు వారి ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు మాత్రమే. సరళీకృత విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటం నుండే ఈ ప్రత్యామ్నాయం ఆవిర్భవిస్తుంది.

రెండవ అంశం, ఈకాలంలో ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం తగ్గిపోవడం కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మొత్తంగా ప్రభుత్వ వ్యయం మొత్తం జి.డి.పి.లో 1990-91లో 36.9శాతం ఉండగా, 1996-97నాటికి 33.4శాతానికి పడిపోయింది. ఇదే సమయంలో ప్రభుత్వ కరెంట్ రెవిన్యూ జి.డి.పి.లో 23.1శాతం నుండి 23.3శాతానికి పెరిగింది. కరెంట్ రెవిన్యూ వాటా పెరిగినప్పటికీ దీనిలో పన్నుల వాటా మాత్రం' 18.4శాతం నుండి 17.8శాతానికి తగ్గింది. పన్నేతర వ్యయం అంటే ప్రధానంగా ప్రభుత్వరంగ సంస్థల నుండి లభించే ఆదాయం ఈ కాలంలో పెరిగింది. సరళీకృత ఆర్థిక విధానాలలో భాగంగా సంపన్నులకు అనేక పన్ను రాయితీలనివ్వడం, ఆర్థిక వ్యవస్థ మందగించడం వల్ల పరోక్ష పన్నులు వసూళ్ళు తగ్గడం ఒకవైపున జరిగితే మరొకవైపున తెల్లఏనుగులని ప్రచారం జరుగుతున్న ప్రభుత్వరంగ సంస్థల రాబడి మాత్రం పెరగడం విశేషం.

ప్రభుత్వవ్యయంలో కూడా అభివృద్ధి వ్యయం తగ్గడం ఒక అంశం. జి.డి.పి.లో ప్రభుత్వవ్యయం 1990-91లో 22.16శాతం నుండి, 1996-97లో 18.5శాతానికి తగ్గింది. ఇదే సమయంలో అభివృద్ధిఏతర వ్యయం అంటే ప్రధానంగా వడ్డీ చెల్లింపులు ఉండేభాగం ఈ కాలంలో జి.డి.పి.లో 5.2శాతం నుండి 6.1శాతంకు పెరిగింది.

మరొకవైపున సరళీకృత విధానాలలో భాగంగా దిగుమతులపై ఆంక్షలు ఎత్తివేయడం, విదేశీ సరుకులు ఇబ్బడిముబ్బడిగా వచ్చిపడటం, వాటివల్ల దేశంలో ఉన్న పరిశ్రమలకే దెబ్బతగిలి ఉపాధి తగ్గిపోయింది. ఈ రకంగా కార్మికుల కొనుగోలుశక్తి తగ్గి దేశీయ మార్కెట్ కుదించుకుపోయింది.

సరళీకృత ఆర్థిక విధానాల ప్రభావం వివిధరంగాలలో ఎలా ఉన్నదో పరిశీలిస్తే, పారిశ్రామిక రంగం తొలుత కొంత పుంజుకున్నట్లు కనిపించింది. కాని ఇది అప్పటివరకు విదేశీ సరుకులు, వినియోగవస్తువుల వ్యామోహం భారతదేశంలోనే నెరవేరడం వల్ల కలిగిన తాత్కాలిక ఉత్సాహం ఫలితం మాత్రమే. 1995-96నాటికి 12.8శాతానికి చేరిన వార్షిక పారిశ్రామిక అభివృద్ధి రేటు ఆ తర్వాత రెండేళ్ళు వరుసగా 5.5శాతం, 6.6 శాతానికి పడిపోయింది. 1998-99లో పారిశ్రామిక అభివృద్ధి రేటు కేవలం 3.8శాతం మాత్రమే. 1990-91 నుండి 1997-98 మధ్యకాలంలో సగటు వార్షిక పారిశ్రామిక అభివృద్ధి రేటు 5.9శాతం మాత్రమే. కాని 1990-91కి ముందు ఐదేళ్లలో సగటు పారిశ్రామిక వార్షిక అభివృద్ధి రేటు 8.4శాతంగా ఉంది.

వ్యవసాయరంగం పరిస్థితి కూడా ఇంతే ఉంది. వ్యవసాయరంగంలో వాస్తవ అదనపు ఉత్పత్తి విలువ సగటు వార్షిక అభివృద్ధి రేటు 1980-81 స్థిరధరల ప్రకారం 1990-91 నుండి 1996-97 మధ్యకాలంలో 2.5శాతం మాత్రమే. ఇది 1983-84 నుండి 1990-91 మధ్యకాలంలో 3.1శాతంగా ఉంది. ఆహారధాన్యాల ఉత్పత్తి పరిస్థితి మరింత దారుణంగా మారింది. 1990-91 నుండి 1996-97 మధ్యకాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తి వార్షిక పెరుగుదల రేటు 1.4శాతానికి అంటే జనాభా పెరుగదల రేటు కన్నా తక్కువకు పడిపోయింది. 1978-79 నుండి 1990-91 మధ్యకాలంలో ఈరేటు 2.4శాతంగా వుంది.

గ్లోబలైజేషన్ వల్ల ఎగుమతులు బాగా పెంచుకోవచ్చని చెప్పారు. కాని ఇది కూడా ఈకాలంలో కనిపించడం లేదు. సరుకుల వాణిజ్యం పెరగక పోగా, ద్రవ్యవ్యవస్థ ఎగుడుదిగుళ్ళకు కారణమయ్యే షేర్ మార్కెట్ స్పెక్యులేటివ్ పెట్టుబడుల రాకపోకలు అధికమయ్యాయి. విదేశీ పెట్టుబడులు, సరు కులు రాకపోకలపైన ఇప్పటికీ కొన్ని ఆంక్షలు ముఖ్యంగా పెట్టుబడి పద్దులో కూడా రూపాయికి స్వేచ్ఛా మారకాన్ని ప్రవేశపెట్టకపోయి నందువల్లనే పరిస్థితి తూర్పు ఆసియా దేశాల్లో మాదిరి తీవ్రసంక్షోభస్థితికి చేరుకోలేదు. అయితే ఈ పరిమిత ఆంక్షలను కూడా పూర్తిగా తొలగించే ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయన్న అంశాన్ని మనం గుర్తించాలి.

అయితే ఈ విధానా లకు ప్రత్యామ్నా యం లేదా? తప్పనిసరిగా ఉంది. ఈ ప్రత్యా మ్నా యంలో మొట్ట మొదటి అంశం సమూ లమైన భూసంస్క రణలను అమలుపరచడం. దీనివల్లనే వ్యవసాయరంగంలో ఉత్పాదకశక్తులు విడుదలవు తాయి. దేశీయ మార్కెట్ విస్తృతమవుతుంది. రెండవ అంశం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం. వ్యవసాయరంగం పెరుగుదలకు ఉద్దేశించిన మౌలిక సదుపాయాలపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచాలి. అప్పుడు ఆహార లభ్యత పెరుగుతుంది. విద్య, పారిశుధ్యం, ఆరోగ్యరంగాలపై కూడా వ్యయాన్ని బాగా పెంచాలి మూడవ అంశం. నిర్ణాయక శక్తిని, నిధులను వికేంద్రీకరించడం. స్థానిక సంస్థలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేయడం ద్వారా అభివృద్ధి మరింత వేగంగాను, సమర్థవంతంగాను జరుగుతుంది.

ఈ ప్రత్యామ్నాయం కోసం చొరవ తీసుకోవలసింది సరళీకృత విధానాలవల్ల దారుణంగా దెబ్బతిన్న వ్యవసాయకార్మికులు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు వారి ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు మాత్రమే. సరళీకృత విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటం నుండే ఈ ప్రత్యామ్నాయం ఆవిర్భవిస్తుంది.

*

# అభివృద్ధిపథంలో కొల్లిపర మండలపరిషత్

## కొల్లిపర, గుంటూరుజిల్లా

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి



శ్రీ మర్రెడి శివరామకృష్ణారెడ్డి
మండలప్రజాపరిషత్ అధ్యక్షులు

### అభివృద్ధి కార్యక్రమాలు

✪ ఆదరణ పథకం క్రింద 513 మంది లబ్ధిదారులకు పరికరాల పంపిణీ ✪ దీపం పథకం క్రింద 300మంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ ✪ ఎన్.సి. యాక్షన్‌ప్లాన్‌క్రింద ఆరుగురు లబ్ధిదారులకు ఆర్థికసహాయం ✪ సి.ఎం.ఇ.వై. క్రింద 17 గ్రూపులకు ఆర్థికసహాయం కొరకు ప్రతిపాదన ✪ ఎస్.జె.ఎస్.వై. పథకం క్రింద 20మందికి రెండు డ్వాక్రా గ్రూపులకు ఆర్థికసహాయం ✪ ప్రసూతి పథకం క్రింద (ఎన్.ఎం.బి.ఎస్) 323మంది మహిళలకు రు.1,61,500 ఆర్థికసహాయం అందించుట జరిగింది. ✪ 1నుండి 10 విడతలలో 55.10 లక్షలతో జన్మభూమి పనులు ✪ 10వ విడత జన్మభూమిలో జాతీయ వృద్ధాప్య పెన్షన్ పథకం క్రింద 910 మంది పింఛన్‌దారులకు పెన్షన్లు పంపిణీ ✪ వికలాంగులకు 34మందికి పెన్షన్లు పంపిణీ ✪ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 460మందికి 9.20లక్షలు పంపిణీ ✪ జె.ఆర్.వై. నిధులతో 5 పనులు 2.12 లక్షలతో పూర్తి ✪ ఇ.ఎ.ఎస్. నిధులతో 6 పనులు 8.64 లక్షలతో పూర్తి ✪ ఎం.పి. జనరల్ ఫండ్‌తో 18 పనులు 11.95 లక్షలతో పూర్తి.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# దాక్షిణ్య

## మానసిక వికలాంగుల శిక్షణ సంస్థ

4వ లైను, లక్ష్మీపురం, గుంటూరు -7, ఫోన్ : (0863), 350069, 359181

గుంటూరు జె.కె.సి. కాలేజి రోడ్డులోప్రభుత్వం నుండి కొనుగోలు చేసిన 3 ఎకరాల సువిశాల స్థలంలో

## శాశ్వత భవన నిర్మాణం

రూ. 48వేలు విరాళం ఇచ్చిన వారి పేరిట ఒక్కొక్క తరగతి గది నిర్మించబడును

రూ. 6వేలు, ఆపైన విరాళం ఇచ్చిన వారి పేర్లు భవన సముదాయములో పాలరాతిపై చెక్కించబడును

**ఈ విరాళాలకు "సె॥ 80 జి ప్రకారం" ఇన్‌కంటాక్స్ మినహాయింపు సౌకర్యం కలదు.**

విరాళాలను చెక్కు డిడి రూపంలో
"జనరల్ సెక్రటరీ శ్రీ దాక్షిణ్యభావ సమితి - గుంటూరు" పేరిట పంపప్రార్థన

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# SRI GURUKUBERA FINANCE & CHITS (P) LTD

Ahalya Towers 2nd Floor, Collectorate Road,
Guntur-522 004 Ph:222150, 211456

## CHIT PARTICULARS

| | | | | | |
|---|---|---|---|---|---|
| **LONG TERM GROUP** | | | | | |
| SGKL-D | 2,00,000/- | 50 | 50 | 4,000/- | 40% |
| SGKL-E | 1,00,000/- | 50 | 50 | 2,000/- | 40% |
| SGKL-F | 50,000/- | 50 | 50 | 1,000/- | 40% |
| SGKL-G | 25,000/- | 50 | 50 | 500/- | 40% |
| **SHOT TERM GROUP** | | | | | |
| SGKS-A | 2,00,000/- | 25 | 25 | 8,000/- | 30% |
| SGKS-B | 1,00,000/- | 25 | 25 | 4,000/- | 30% |

**N.PRABHAKAR**
G.M. ADMINISTRATION

**SK. IBRAHIM**
G.M. DEVELOPMENT



# ప్రగతిపథంలో పేటేరు గ్రామపంచాయతీ

## పేటేరు, రేపల్లె (రూరల్) మండలం

**శాసనసభ్యుడు శ్రీ ముమ్మనేని వెంకటసుబ్బయ్యగారి సహకారంతో గ్రామంలో చేపట్టిన అభివృద్ధిపనులు:**



గోలి రామశేషగిరిరావు
సర్పంచ్

1. 25లక్షల రూపాయల వ్యయంతో రక్షిత మంచినీటి పథకం - పదివేలమందికి మంచినీటి సౌకర్యం 2. 5లక్షల రూపాయలతో పంచాయతీ భవన నిర్మాణం జరుగుతోంది. 3. గృహ నిర్మాణ పథకం క్రింద 70 ఇళ్ళ నిర్మాణం, మరో 30 ఇళ్ళు త్వరలో ప్రారంభం 4. శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం: పూర్తయినవి-92, మంజూరు-160 5. గౌడపాలెంలో లక్షరూపాయలతో మెటల్‌రోడ్డు నిర్మాణం (ఇ.ఎస్. గ్రాంట్) 6. లక్ష రూపాయలతో భావనారుషి కాలనీలో కనీస సౌకర్యాల కల్పన, స్మశానవాటిక అభివృద్ధి 7. ఉత్తర స్మశాన అభివృద్ధికి 30వేల రూపాయలు 8. 40వేల రూపాయలతో తూర్పు మాలపల్లికి మెటల్‌రోడ్డు 9. జె.ఆర్.వై. నిధులతో గత సంవత్సరం లక్షా 80వేల రూపాయల పనులు 10. 3.50లక్షల రూపాయలతో పాఠశాల భవన నిర్మాణం జరుగుతోంది. 11. 38మందికి గ్యాస్ కనెక్షన్లు (దీపం పథకం) 12. నేషన్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (12మందికి ఆర్థికసాయం) 13. యు.పి. స్కూలును హైస్కూలుగా చేయడం 14. 200మందికి 9.50 ఎకరాల స్థలం నివేశనా స్థలాల మంజూరు 15. 24 డ్వాక్రా గ్రూపుల ఏర్పాటు 16. ఇవేగాక గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు, వితంతు, వృద్ధాప్య పెన్షన్ల మంజూరు

**పాలకవర్గం** సర్పంచ్: **గోలి రామశేషగిరిరావు** ఉపసర్పంచ్: **శ్రీమతి అల్లపర్తి సరోజ**

**వార్డు మెంబర్లు:** సంగాబత్తుల వెంకటచలపతిరావు, తాడిపర్తి హనుమంతరావు, శ్రీమతి సంగాబత్తుల శాంతిశ్రీలక్ష్మి, శ్రీమతి నారాయణం తిరుపతమ్మ, వీరంకి వసంతరావు, శ్రీమతి యార్లగడ్డ మంగమ్మ, కున్నెర్ల ఏకాంబరేశ్వరరావు, బోడాటి బాబూరావు, పోలన వెంకట సాంబశివరావు, తోడేటి వెంకటేశ్వరరావు, డొక్కు అర్జునరావు, అమర్తలూరి భాస్కరరావు, శ్రీమతి చందోలు సుధ **ఎం.పి.టి.సి. సభ్యులు:** **శౌంరి వెంకటేశ్వరరావు** ఇ.ఓ.: **కోసూరి కృష్ణమూర్తి**

**సిబ్బంది:** మహ్మద్ అబీద్‌హుసేన్, సాధు సుందరసింగ్, పి.వి. కృష్ణారావు, కె. శివప్రసాద్, బి. సీతారామయ్య, వి. సాంబశివరావు, ఎన్. సత్యం

# గ్రంథాలయోద్యమంలో గుంటూరు జిల్లా ప్రథమస్థానం



ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం

దేశ స్వాతంత్ర్యోద్యమంలోనూ, ఆంధ్రోద్యమంలోనూ అగ్రస్థానంలో నిలిచిన గుంటూరు జిల్లా గ్రంథాలయోద్యమంలో కూడా ప్రథమస్థానం పొందింది. 1914లో ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం ఏర్పడిన మరుసటి సం॥ 1915లో జిల్లా గ్రంథాలయ సంఘం తెనాలిలో ఏర్పడింది. ఆనాడు జిల్లాలో 40గ్రంథాలయాలు మాత్రమే ఉన్నాయి. గుంటూరు పట్టణంలో శ్రీ కృష్ణా థియోసాఫికల్ లైబ్రరీ (అమరావతిరోడ్), తెనాలి తాలూకాలోని కొల్లూరు మండలం రీడింగ్ క్లబ్ వాటిలో ముఖ్యమైనవి. ఆనాడు గ్రంథాలయోద్యమం ద్వారా ప్రతి గ్రామంలోనూ గ్రంథాలయాలు, పఠనాలయాలు ఏర్పాటుచేసి వయోజనవిద్య పాఠశాలలు నెలకొల్పి ప్రజలను విజ్ఞానవంతులను చేయాలని ఉద్యమకార్యకర్తలలోనూ, నాయకులలోనూ సంకల్పం కలిగింది.

దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులు, ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు, చోరగుడి వెంకటాద్రిపంతులు, శనగపల్లి రామస్వామి గుప్త, కోలవెన్నురామకోటేశ్వరరావు తదితర స్వరాజ్యయోధులే ఆనాడు గ్రంథాలయోద్యమానికి నాయకత్వం వహించారు. ఆనాడు కర్లపాలెం నారాయణప్పను అధ్యక్షునిగా, తాండంకి వెంకయ్యను కార్యదర్శిగా ఎన్నుకొని కృషిచేశారు. తర్వాత శరణు రామస్వామి చౌదరి, బెల్లంకొండ రాఘవరావు, ఊటుకూరి సుబ్బరాయ శ్రేష్టి, అడుసుమల్లి శ్రీనివాసరావు, కస్తూరి కుటుంబరావు, త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్త, గుంటుపల్లి జ్వాలా నరసింహారావు, చిర్రావూరి నాగభూషణాచార్యులు, వెలగా వెంకటప్పయ్య గ్రంథాలయోద్యమానికి గొప్పకృషి చేశారు. ఆనాడు తాలూకా గ్రంథాలయ సంఘాలు, గుంటూరు పట్టణ గ్రంథాలయ సంఘాలు ఏర్పాటుచేసి విరివిగా ప్రచారం చేసి, గ్రంథాలయాలు నెలకొల్పారు. గుంటూరు తాలూకాలో రాయునం వెంకటశివుడు, మందలపర్తి ఉపేంద్ర శర్మ, పెళ్ళూరి నాగభూషణం, మైలా శామ్యూల్ మొదలైనవారు కృషి చేశారు. 1957లో రావెల గ్రామంలో తాలూకా మహాసభ జరిగింది. 1959లో గుంటూరు పట్టణం బజారులోని సరస్వతీ గ్రంథాలయంలో గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ శిక్షణా శిబిరాన్ని నిర్వహించింది. ఆశిక్షణకు గుంటూరు, కృష్ణా, ఖమ్మం జిల్లాల నుండి మొత్తం 14 మంది గ్రంథాలయ కార్యకర్తలు హాజరై శిక్షణ పొందారు. శిక్షణ ఖర్చును సరస్వతీ గ్రంథాలయ అధ్యక్షులు అరవపల్లి బ్రహ్మానందం భరించారు. చుండూరి అప్పారావు ఈ శిబిరాన్ని నిర్వహించారు. తెనాలి ప్రాంతంలో భాగవతుల వెంకటసుబ్బయ్య, బావట్ల తాలూకాలో అడుసుమల్లి శ్రీనివాసరావు, సత్తెనపల్లి తాలూకాలో వావిలాల గోపాలకృష్ణయ్య, పల్నాడు తాలూకాలో కావూరి వెంకయ్య, నరసరావుపేట తాలూకాలో కోలవెన్ను రామకోటేశ్వరరావు, ఒంగోలు తాలూకాలో నాగినేని వెంకయ్య గ్రంథాలయోద్యమానికి ఎంతో కృషి చేశారు. 1964లో జిల్లా గ్రంథాలయ సంఘ స్వర్ణోత్సవ సంచికను ప్రచురించారు. దీనికి త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్త ఎంతో కృషి చేశారు. గుంటూరు నగరంలో ఉప్పుటూరి పున్నారావు, గుడివాడ పుల్లారావు, మందలపర్తి ఉపేంద్ర శర్మ కృషి చేశారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు ఉచితంగా పుస్తకాలు, పత్రికలు మందలపర్తి ఉపేంద్ర శర్మ అందజేశారు. ఆయన కృషిని గుర్తించి లండన్‌లో ఉన్న గిల్డ్ హాస్పిటల్ లైబ్రరీస్ కాన్ఫరెన్స్‌కు శర్మకు ఆహ్వానం పంపారు. తెనాలి ప్రాంతంలో బోటు గ్రంథాలయాన్ని కూడా నిర్వహించారు. 1984లో అవిభక్త మద్రాసు రాష్ట్ర గ్రంథాలయ చట్టం ప్రకారం జిల్లాలో లోకల్ లైబ్రరీ అథారిటీ అధీనంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం, కొన్ని ముఖ్యమైన పట్టణాల్లో గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. గుంటూరులో ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం ఏర్పడి పని చేస్తున్నది. గుంటూరులో శ్రీ కృష్ణ థియోసాఫికల్ లార్జ్ గ్రంథాలయం, జోసెఫ్ లైబ్రరీ, అంజుమాన్ ఇ-ఇస్లామియా లైబ్రరీ, తెనాలిలో కన్యకాపరమేశ్వరి గ్రంథాలయం, నరసరావుపేటలో వాసవీ కన్యకా పరమేశ్వరి గ్రంథాలయం చక్కగా పనిచేస్తున్న గ్రంథాలయాలలో కొన్ని.

# గతమెంతో ఘన చరిత్రగల గుంటూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖమైన జిల్లాలో ఒకటిగా భాసిల్లుతున్న గుంటూరు జిల్లా 1904వ సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన ఒకప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయబడింది. ప్రస్తుతం 11,391 చదరపు కి.మీ. విస్తీర్ణం, 41,06,999 మంది జనాభా కలిగిఉంది. జిల్లా, దాని కేంద్రమైన గుంటూరు అత్యంత ప్రాచీనమైన, వైభవోపేతమైన చరిత్రకలిగి వున్నాయి. తరతరాలుగా అనేక ప్రాంతీయ రాజవంశాల పాలనలోనూ, విదేశీయుల పాలనలోనూ జిల్లా కేంద్రస్థానాన్ని ఆక్రమించడమేగాక, అనేక ఉద్యమాలకు, సాహిత్య, సాంస్కృతిక కళారంగాల అభివృద్ధికి నిలయమై వున్నది.


అమరావతి స్తూపం నమూనా

ఆది మానవుడు జిల్లాలో సంచరించి నివాస మేర్పరచుకున్నట్లు ఆధారాలు కూడా ఉన్నాయి. అతడు వాడిన పాత రాతియుగపు పనిముట్లు జిల్లాలోని కారంపూడి, నాగార్జున కొండ ప్రాంతాలలో లభ్యమయ్యాయి. క్రీ.పూ. 10 వేల సంవత్సరంలో నీగ్రిటో జాతికి చెందిన పాత రాతియుగపు మానవుడు జిల్లాలో సంచరించాడనటానికి ఆ ధా రా లి వి. నాగార్జునకొండ లోయ ప్రాంతంలో జరిపిన త్రవ్వకాలు జిల్లాలో పాతరాతియుగం నుంచి నిరవధికంగా నాగరికత నడచినట్లు తెలియజేస్తున్నాయి. నవీన శిలాయుగపు పనిముట్లు, పెద్దరాతి సమాధులు (రాక్షసగుళ్ళు) జిల్లా అంతటా లభ్యమయ్యాయి. ప్రాంతీయంగా రాక్షసగుళ్ళు అని పిలవబడే ఈపెద్ద రాతి సమాధులు క్రీ.పూ. 500 సంవత్సరానికి చెందినవి. వీటిని ద్రావిడులు లేక మెడిటరేనియన్ జాతివారు నిర్మించారు. ఈద్రావిడులే ఆర్యుల దక్షిణాపథ విస్తరణను ప్రతిఘటించి వారి చేత రాక్షసులుగా వర్ణింపబడ్డారు. ఆర్య సంస్కృతి దక్షణా పథానికి విస్తరించడమే రామాయణ మూలగాథ. రామాయణానికి చెందిన అనేక ప్రధాన ఘట్టాలకు కేంద్రం జిల్లా ప్రాంతం అనడంలో అతిశయోక్తి లేదు. రామాయణంలో ప్రధాన నాయకుడైన రాముడు ఇక్ష్వాకు వంశానికి చెందిన రాజు. జిల్లాలో పాలనగావించిన తొలిరాజు వంశం ఇక్ష్వాకు వంశీయులే!

జిల్లా ఆంధ్రజాతికి మాతృభూమిగా వుండి ఆంధ్రజాతి నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించింది. మహాభారతం అనుసరించి ఆంధ్రజాతీయులు అనేక తెగలకు చెందినవారు తెలగలు, నాగులు, ములకలు, జక్కులు (యక్షులు), పల్లవులు, ముండారీలు, ఆంధ్రులు తదితర తెగలవారు ప్రాచీనకాలంలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తూండేవారు. చారిత్రక కాలంలో జిల్లా ఆంధ్రా పల్లవ బొగ్గ, ముండరాష్ట్రం, నాగదేశం అనే పరిపాలనా విభాగాలుగా విభజితమై వుండేది. జాతుల పేర్లను బట్టి ఆర్యావర్తం, మహారాష్ట్రం, ద్రావిడదేశం అని ప్రాంతాలకు పేర్లు వచ్చినట్లే ఆంధ్రులు, పల్లవులు, ముండారీలు, నాగులు మొదలగు తెగల పేర్ల మీదగానే పైన పేర్కొనబడిన ఆంధ్రదేశంలోని పరిపాలనా విభాగాలకు ఆపేర్లు వచ్చి వుంటాయి. గుంటూరుకు సమీపానగల మైదవోలులో లభ్యమైన క్రీ.శ. 3వ శతాబ్ది నాటి ఒక శాసనంలో ధాన్యకటకం (అమరావతి సమీపానగల ధరణికోట) ప్రాంతం ఆంధ్రాపథంగా పేర్కొనబడింది. అంతేగాక ధాన్యకటక ప్రాంతాన్ని పరిపాలించిన శాతవాహనులు, విష్ణుకుండినులు, కొండవీటి రెడ్డిరాజులు ఆంధ్ర జాతీయులని, ఆంధ్రాధీశ్వరులని వర్ణించబడ్డారు. వీటిననుసరించి మైదవోలు శాసనంలో పేర్కొనబడిన ఆంధ్రావథం మహాభారతంలోను, పురాణాలలోను చెప్పబడిన ఆంధ్రుల ప్రథమ నివాసస్థలమై ఉండి నేటి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రస్థానంగా వుండేది. క్రీ.పూ. 5వ శతాబ్ది నాటికి ఆంధ్రులు బలవంతులై, ఇరుగుపొరుగు తెగలవారిపై ఆధిపత్యాన్ని నెలకొల్పి క్రమేణా తమలో సంలీనం చేసుకొని ఆంధ్రజాతిని నిర్మించారు.

వాఙ్మయ ఆధారాల ప్రకారం ప్రతిపాలపుర రాజ్యం (భట్టిప్రోలుగా గుర్తింపబడింది) జిల్లాలో ఏర్పడిన ప్రథమ రాజ్యం. 'జైన ధర్మామృత' ననుసరించి జైన తీర్థంకరుడైన వానుపూజ్య (క్రీ.పూ. 5వ శతాబం) కాలంలో ఇక్ష్వాకు వంశస్థుడైన చెంపరాజ్య పాలకుడు యశోధరుడు దక్షిణాపథానికి వలస వచ్చి ప్రతిపాలపుర రాజ్యాన్ని స్థాపించినట్లు తెలియవచ్చింది. క్రీ.పూ. 4వ శతాబ్దిలో పాటలీపుత్ర ఆస్థానానికి రాయబారిగా వచ్చిన మెగస్థనీస్ ఆంధ్రులకు బలష్టమైన 30 దుర్గాలున్నాయని పేర్కొన్నారు. వాటిలో భట్టిప్రోలుతోపాటు, అమరావతి, తాంబ్రప్రస్థాన (చేబ్రోలు), చినగంజాలు చేరివున్నాయి. భట్టిప్రోలులో లభ్యమైన క్రీ.పూ. 2వ శతాబ్దికి చెందిన శాసనాలను బట్టి భట్టిప్రోలు ప్రాంతంలో కుబేరకా అనే రాజు నిగమ సభలేక పెద్దలసభ సహాయంతో పరిపాలన చేస్తున్నట్లు తెలియుచున్నది. కుబేరక రాజు యశోధర రాజవంశానికి చెందినవాడై వుండాలి.

ఆంధ్ర శాతవాహనుల కాలంలో (క్రీ.పూ. 225-క్రీ.శ. 225) జిల్లా ఉత్తరాన మాళ్వా నుండి దక్షిణాన మద్రాసు, మైసూరుల వరకు విస్తరించిన మహాసామ్రాజ్యానికి కేంద్రమై శకదండయాత్రల నుండి కాపాడుకునే నిమిత్తం శాతవాహనులు కొంత కాలం మహారాష్ట్రంలో గల పైఠాన్‌ను రాజధానిగా చేసుకున్నా క్రీ.శ. నుండి జిల్లాలోని ధాన్యకటకం ఆంధ్ర శాతవాహన మహా సామ్రాజ్యానికి రాజధానిగా పరిఢవిల్లింది. శాతవాహన రాజులలో అగ్రగణ్యుడైన 'గౌతమిపుత్ర శాతకర్ణి' ధాన్యకటకంనుండే తన

→

## నూతన శతాబ్ది శుభాకాంక్షలతో

స్వర్ణోత్సవాలు జరుపుకున్న తొలి రెసిడెన్షియల్ విద్యాసంస్థ

# శ్రీ రామా రూరల్ కళాశాల

50వ విద్యా సంవత్సరం

★ ఇంటర్‌లో M.P.C., Bi.P.C., M.E.C., C.E.C గ్రూపులకు తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో శిక్షణ

★ EAMCET దృష్ట్యా శ్రద్ధతో తొలినుండే అనుభవజ్ఞులైన వ్యక్తిగత అధ్యాపకులచే విద్యాబోధన

కె.వి. ఎస్.చౌదరి
449/500

జూనియర్ ఇంటర్ M.E.C. లో స్టేట్ ర్యాంకు సాధించిన కె.వి. ఎస్.చౌదరి

T. రామకృష్ణ
M.P.C. 401/470

కె. ఎమ్. మధుసూధనరావు
ప్రిన్సిపాల్

## శ్రీరామా రూరల్ కళాశాల

(గురుకులం)
లాల్ బహదూర్ గార్డెన్స్.
చిలుమూరు - 522301, గుంటూరు జిల్లా.
ఫోన్స్ 08644-71239 (O) 71271, 71231(R)

కె.టి.వి. ప్రసాద్ M.Tech.
డైరెక్టర్

100 కోట్ల భారతీయుల ఆకలి తీర్చుటకై శ్రమించే
రైతు సోదరులకు "సుబ్బారెడ్డి & కో" వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు...

నాణ్యమైన విత్తనములకు ప్రసిద్ధి

# సుబ్బారెడ్డి & కో

SUBBA REDDY & Co GUNTUR

బస్టాండ్ రోడ్, గుంటూరు - I. ఫోన్: 320560

డిస్ట్రిబ్యూటర్స్ : అంకూర్ సీడ్స్, అజిత్ సీడ్స్, పయనీర్ సీడ్స్, స్పిక్‌సీడ్స్, సీడ్‌టెక్, సీమాసీడ్స్, కావేరిసీడ్స్, లీడ్ బెటర్ సీడ్స్ మరియు ర్యాలీస్ సీడ్స్

ఆథరైజ్డ్ డీలర్స్ : మహికో సీడ్స్, జె.కె.సీడ్స్ మరియు ఇండో - అమెరికన్ సీడ్స్, వానపాముల సీడ్స్

అన్నిరకముల హైబ్రిడ్ పత్తి, మిర్చి, జొన్న, మొక్కజొన్న కూరగాయలు, వరి విత్తనములు లభించును.

# సుబ్బారెడ్డి అండ్ సన్స్

రాజాగారి తోట, టి.టి.డి. కళ్యాణమండపం ఎదుట, గుంటూరు. ఫోన్ : 321125

హైబ్రిడ్ మిర్చి: తేజస్విని, ఢిల్లీ హాట్, కిరణ్, అంకూర్ 228

# Royal Agencies

YBC

224920 (O)
322459 (R)

SIL

**Authorised Stockists :**

YBC, SIL & MBH
Ball & Roller Bearings
& Bushes

H.A. COMPLEX, STADIUM ROAD,
GUNTUR - 522 003



# నూతన శతాబ్దికి సుస్వాగతం

"ప్రజాశక్తి" దినపత్రిక
దినదినాభివృద్ధి చెందుతూ
'శతాబ్ది' ప్రత్యేకానుబంధం
ప్రచురిస్తున్న సందర్భంగా

**నూతన సంవత్సర శుభాకాంక్షలతో**
**2000కు సుస్వాగతం**

**E.S. నెహ్రూ**

మండల డెవలప్‌మెంట్ అధికారి.
తెనాలి మండల పరిషత్, తెనాలి.



నూతన సహస్రాబ్దిలోకి అడుగిడుతున్న
పాఠకులకు గడచిన దశదశాబ్దాల స్మృతులను
తెలియజేసేందుకు "ప్రజాశక్తి"
చేస్తున్న కృషికి అభినందనలు
తెలియజేస్తూ అది మరింత
పురోభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను.

**ఉమ్మడిశెట్టి పాండురంగారావు**

రిటైర్డ్ సబ్‌రిజిస్ట్రారు
సత్తెనపల్లి, గుంటూరు జిల్లా.



# సహస్రాబ్ది శుభాకాంక్షలు

**శ్రీ కె. దేవదానం**
B.Ed, M.Ed.

శ్రీ కె. దేవదానంగారు గుంటూరు జిల్లా ఉన్నవ గ్రామములో ౧౯౪౧ లో జన్మించిరి. హైస్కూలు విద్య జిల్లా బోర్డ్ హైస్కూలు, ప్రత్తిపాడులో కాలేజివిద్య ఆంధ్ర క్రిష్టియన్ కాలేజ్, గుంటూరులో చదివిరి, యూనివర్శిటి విద్య సెయింట్ జాన్స్ కాలేజ్, ఆగ్రాలో గణితము పొందిరి. B.Ed. M.Ed., A.L. College of Education, Guntur లోచేసిరి.

లూథరన్ మల్టి పర్పస్‌స్కూలు, గుంటూరు లూథరన్ హైస్కూలు, నరసరావుపేట, లూథరన్ హైస్కూలు ఎడ్లపాడులలో లెక్కలు మరియు ఇంగ్లీషు సబ్జక్టులు బోధించి, అఖండమైన, అపారమైన కీర్తిగడించిరి, లూథరన్ హైస్కూలు తర్లుపాడు ప్రకాశం జిల్లాలో ప్రధాన ఉపాధ్యాయులుగా 5 సం.రములు పనిచేసి ౧౯౯౯ అక్టోబర్‌లో పదవీ విరమణ చేసిరి.

ఆంగ్లభాషను బోధించుటలో మెళకువలకై RIEST (Bangalore) లోను CIEFL (Hyderabad) ఉన్నత శిక్షణ పొంది, Resource Person గా లెక్కలు మరియు ఇంగ్లీషు సబ్జక్టులకు గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ఉపాధ్యాయులకు Orientation తరగతులు నిర్వహించిరి.

కన్నడ భాషలో మైసూరు విశ్వవిద్యాలయము నుండి డిప్లొమా పొందిరి.

UTF వారు DSC పరీక్షలకు నిర్వహించిన ఉచిత శిక్షణ తరగతులలో ఖమ్మం మరియు గుంటూరు జిల్లాలోని అభ్యర్థులకు గణితము లోని సూక్ష్మపద్ధతులు నేర్పి ఉపాధ్యాయ లోకమునకు సేవలు చేసి అధికారులు, అధ్యాపకులు మెప్పబడసిరి.

వీరు నిగర్వి, హాస్యప్రియులు, సంభాషణచతురులు. సంగీత, సాహిత్య, నట, నాటక రంగములలో మంచి అభిరుచి గలవారు.

# EAMCET లో అగ్రగామి-వికాస్, గుంటూరు.

నూతన సహస్రాబ్దిలో 'విద్యారంగం' మానవత్వం
పరిమళించే మేధావులను తయారుచేస్తూ వినూత్న
విజయాలతో విరాజిల్లాలని ఆశిస్తూ
అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం

**Board of Directors**

కె. వివేకానంద
పి.వి. శంకరరావు
యస్. కోటేశ్వరరావు
డా॥ పి. సుఖదేవ్
కె. రామమోహనరావు

ప్రిన్సిపాల్ : జి.ఆర్.కె.రాజు

## వికాస్ విద్యా సంస్థలు

విద్యానగర్ సెంటర్, రింగ్‌రోడ్, గుంటూరు - 522 007
Ph : 350799, Fax : 0863-354421

ROUND THE CLOCK
ALL VEG TIFFINS
VEG LUNCH
MINI MEALS
NORTH INDIAN
ICE CREAMS
FRESH JUICES

2000 సహస్రాబ్దికి స్వాగతము

## హోటల్ స్వప్న

పట్టాభిపురం, మెయిన్‌రోడ్డు, స్వామిథియేటర్ వద్ద, గుంటూరు.

వెజిటేరియన్ A/c రెస్టారెంట్
కుటుంబసమేతంగా విచ్చేయగలిగిన
సరికొత్త వెజిటేరియన్ రెస్టారెంట్

## స్వప్న రెస్టారెంట్

Non-Veg A/c రెస్టారెంట్
అరండల్ పేట, 11వ లైను, గుంటూరు.

తండూరి
ఇండియన్
చైనీస్

# 1973 - 'MGS' manufactures India's first Hydraulic Cotton Baling Press

The 'MGS' hydraulic cotton baling press is the most ideal and economical equipment for pressing post-ginned cotton into bales weighing 170 kgs. The size of the bale is 48" X 18" X 18". It consists of (a) Pressurising system with electric motor as a prime mover. (b) Half Press. (c) Finisher. (d) Hydraulic cylinders and rams. (e) Feeding box portion of press. (f) Baling box portion. (g) Pincer and (h) Electric and Hydraulic Controls.

**The features of this press are :**

- **Single person operation.**
- **Negligible maintenance cost since working media is 'water'.**
- **Only 90 litres of lubricating oil is required for a years operation of press pumps.**
- **Both low pressure and high pressure pumps run at a low speed of 150 RPM thus minimising wear and tear and giving long life to both low pressure and high pressure pumps.**
- **Hydraulic pumps designed for continuous operation.**
- **Automatic unloader valves are provided to each pump thereby reducing power consumption considerably and also futhering the life of the pumps.**
- **Special arrangements provided for long life of packings (washers).**
- **Easy and convenient replacement of packings.**
- **Capacity : 25 - 30 bales per hour - standard size of 48" X 18" X 18", each bale weighing 170 kgs.**
- **Totally indigenous. Built to suit Indain climatic conditions.**

**'MGS' strides ahead introducing Hydraulic Cotton Baling Press with 60 H.P. Electric Motor instead of 75 H.P. while providing 'MGS' Pressure Regulator-cum-Automatic unloader valves.**

WARNING : Any infringement of design / model will attract legal action.

M.G.S
GUNTUR (AP)

244 PRESSES INSTALLED SO FAR

For further details please contact :

**M. GOVIND & SONS**
Raja's Garden, Guntur - 522 001 (A.P.)
Ph : Off : 224199 / 220845, Res : 355453,
Grams : 'YEMJEEYES'
Cellular No : 09849086199,
Telex : 0471 - 222 MGS-IN,
Fax No : 0863-223199
e-mail : mgs@vsnl.com

**'MGS' - A symbol of engineering excellence and a promise of perfection.**

* We also undertake modernisation of old presses by replacing it with our 'MGS' Hydraulic Plunger pumps.
* Also making Single Stage Presses with 30 H.P. Electric Motor Capacity 12 to 15 Bales / HR. Weighing 170 Kgs. of standard size.

# Today, 'MGS' continues to manufacture India's number one cotton baling press.

TARA • MGS • 4140/99 • ENG

- 220

దిగ్విజయ యాత్రలను ప్రారంభించి తన అశ్వాలకి మూడు సముద్రాలలో దప్పిక తీర్చాడు. దీర్ఘకాల శక-శాతవాహన సంఘర్షణ ఫలితంగా ప్రతిపాలపురంలోగల ఇక్ష్వాకులు బలపడి తమ రాజకీయ కేంద్రాన్ని శ్రీపర్వత-విజయపురం (నాగార్జునకొండ)కి మార్చారు. క్రీ.శ. 225 ప్రాంతంలో ఇక్ష్వాకు రాజు చాంతమూలుడు శాతవాహనులను జయించి తన సార్వభౌమాధికారాన్ని నెలకొల్పి తమ స్వస్థలమైన పలనాడు లేక పల్లవ బొగ్గ ప్రాంతంలోనే తమ పరిపాలన ప్రారంభించారని చెప్పవచ్చు. కానీ పల్లవులు కాంచీపురాన్ని రాజధానిగా చేసుకున్న అనంతరం పల్నాడు ప్రాంతానికి వెనుదిరిగి రాలేకపోయారు. పల్లవులు లనంతరం ఆనంద గోత్రజులు, విష్ణుకుండినులు గుంటూరు ప్రాంతాన్ని పరిపాలించారు. ఆనంద గోత్రజులకు చెందిన నాలుగు తరాల రాజవంశీకులు విజయ కందారపుర రాజధానిగా పాలించినట్లు శాసనాధారాలున్నాయి. ఈవిజయ కందారపురాన్ని గుంటూరుకు పదిమైళ్ళ సమీపంలో గల కంతేరుగా గుర్తించబడింది. ఆనంద గోత్రజుల అనంతరం గుంటూరుకు పదిమైళ్ళ సమీపంలో గల కంతేరుగా గుర్తించబడింది. ఆనంద గోత్రజుల అనంతరం గుంటూరు ప్రాంత రాజకీయ ఆధిపత్యం విష్ణుకుండినుల వశమైంది. వీరి స్వస్థలం జిల్లాలో గల వినుకొండ. వీరు శ్రీపర్వత స్వామి పాందారాధకులు అని తమ శాసనాలలో చెప్పుకున్నారు. శ్రీపర్వత స్వామిని బుద్ధునిగా గుర్తించారు. విష్ణుకుండిన రాజులలో గొప్పవాడైన మాధవవర్మ 11 అశ్వమేధ యాగాలు, 1 రాజసూయయాగం, అనేక క్రతువులు నిర్వహించి వైదికమతం పట్ల తమ అభిమానాన్ని, తమ గొప్పతనాన్ని చాటుకున్నారు. జిల్లా కేంద్రంగా విష్ణుకుండినరాజులు సాధించిన రాజకీయ, సాంస్కృతిక విజయాలు భారతదేశ చరిత్రలోనే అద్వితీయమైనవి.

ఆంధ్రదేశ మధ్యయుగ కాలంలో గుంటూరు ప్రాంతంలో విష్ణుకుండినులను ఓడించి బాదామి చాళుక్యరాజైన రెండవ పులకేశి క్రీ.శ 630లో కర్మరాష్ట్రాన్ని (గుంటూరు ప్రాంతం) వేంగీతో కలిపి తన తమ్ముడైన కుబ్జ విష్ణువర్ధనుని పాలకునిగా నియమించాడు. ఈకుబ్జ విష్ణువర్ధనుడే స్వతంత్రించి వేంగీ చాళుక్య లేక తూర్పు చాళుక్య రాజ్యాన్ని స్థాపించాడు. గుంటూరు ప్రాంతం వేంగీ సామ్రాజ్యంలో భాగంగా తూర్పు దక్కనులో రాజకీయంగా అత్యంత కీలకమైన స్థానంలో ఉండటం వలన ఈప్రాంతం పల్లవ-రాష్ట్రకూట, చాళుక్య-చోళ సంఘర్షణలకు యుద్ధభూమి అయింది. రాష్ట్రకూటులచే తరిమివేయబడిన వేంగీ చాళుక్యరాజు మొదటి యుద్ధమల్లుడు (క్రీ.శ. 930-34) చేబ్రోలును తన రాజధానిగా చేసుకున్నాడు. వేంగీ చాళుక్య రాజైన రాజరాజ నరేంద్రుని అనంతరం అతని కుమారుడు రాజేంద్రుడు 'కుళోత్తుంగ' అనే బిరుదుతో తంజావూరు చోళ సింహాసనాన్ని అధిష్ఠించడంతో గుంటూరు చోళ సామ్రాజ్యంలో అంతర్భాగమైంది. వేంగీ చాళుక్యుల బలహీన పాలనాకాలంలో కర్మరాష్ట్రం (గుంటూరు)లో అనేక చిన్నచిన్న రాజవంశీకులు అధికారంలోకి వచ్చారు. చందవోలు (చందోలు)లో వెలనాటి చోడులు, ధరిణికోటలో కోటరాజులు, నాదెండ్లలో దుర్జయులు, మాచర్ల-గురజాలలో హైహేయులు, అద్దంకిలో యాదవులు అధికారంలోకి వచ్చి సమయోచితంగా కర్మరాష్ట్రంపై విజయవంతంగా తమ సార్వభౌమాధికారాన్ని నెలకొల్పినా ప్రముఖ రాజవంశానికి తమ విధేయతను ప్రకటిస్తూ వచ్చారు. చందవోలు పాలకులైన వెలనాటి చోడులు కొంతకాలం తంజావూరు చాళుక్య-చోళుల (కుళోత్తుంగుని వారసులు) తరపున స్థానిక రాజవంశాలపై అధికారాన్ని సాగించారు. ఆవిధంగా జిల్లాలోని చందవోలు ఆంధ్రదేశానికి కొంతకాలం కేంద్రమైంది. వెలనాటి చోడుల ప్రాబల్యం క్షీణించడంతో స్థానిక రాజవంశీకుల మధ్య సంఘర్షణలు ప్రారంభమయ్యాయి. మాచర్ల-గురజాల ప్రాంతాన్ని పాలిస్తున్న హైహేయ రాజకుటుంబంలో ప్రారంభమైన సంఘర్షణ కారంపూడి యుద్ధం (పలనాటి యుద్ధం, క్రీ.శ. 1180)గా పరిణమించింది. ఈయుద్ధమే చాటువుల్లోను, వాఙ్మయంలోను ఆంధ్రకురుక్షేత్రంగా వర్ణింపబడింది. ఆంధ్రదేశంలోగల పలు స్థానిక రాజవంశాలు ఈ యుద్ధంలో పాల్గొన్నాయి. పల్నాటి యుద్ధ ఫలితంగా కర్మరాష్ట్రంలో గల స్థానిక రాజ వంశాలు పతనమయ్యాయి. తత్ఫలితంగా కర్మరాష్ట్రం వరంగల్లు పాలకులైన కాకతీయుల పాలనలోకి వచ్చింది. కాకతీయ రాణి రుద్రమదేవి పాలనాకాలంలో (క్రీ.శ. 1260-96) ఇటలీకి చెందిన వెనీషియా యాత్రికుడు మోటుపల్లి రేవు సందర్శించి రుద్రమదేవి ప్రతిభాసామర్థ్యాను, పాలనా పటిష్టతను, కాకతీయ రాజ్య ఆర్థికాభ్యుదయాన్ని కొనియాడారు.

క్రీ.శ. 1323లో వరంగల్లును ఢిల్లీ సుల్తానులు ఆక్రమించడంతో కాకతీయులు పతనంచెంది ఆంధ్రదేశం ముస్లింల పాలనలోకి వచ్చింది. ముస్లింల పాలనలో ఆంధ్ర ప్రజానీకం అనేక కష్టాలు అనుభవించారు. ఆంధ్రదేశ స్థితిగతులు పూర్తిగా దిగజారాయి. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలలో ధైర్యసాహసాలను, దేశభక్తిని పెంపొందించి, ముస్లింలను ప్రతిఘటించి తమ మతాన్ని, సంస్కృతిని పరిరక్షించుకోవడానికి ఒక పటిష్టమైన ఉద్యమాన్ని నిర్మించగల అసమాన నాయకులు జిల్లాలో ఉద్భవించారు. క్రీ.శ. 1325 నాటికి అద్దంకి రాజధానిగా ప్రోలయ వేమారెడ్డి స్వతంత్ర హిందూ రాజ్యాన్ని స్థాపించి ముస్లింల సైనిక ప్రవాహాన్ని అడ్డగించి "కుంభసంభం" అని పిలువబడ్డాడు. ప్రోలయ వేమారెడ్డి వారసుడు అనపోతారెడ్డి (క్రీ.శ. 1353-64) రాజధానిని గుంటూరుకు 15మైళ్ళ దూరంలో గల కొండవీడుకు మార్చాడు. జిల్లాలో గల కొండవీడు ముస్లింల విస్తరణను నిరోధించి ఆంధ్రుల సాహిత్య, సాంస్కృతిక అభ్యుదయానికి అత్యంత దోహదంచేసింది. ముస్లిం ప్రతిఘటనోద్యమంలో భాగంగానే క్రీ.శ. 1336లో సంగమ వంశీకులైన హరిహరరాయలు, బుక్కరాయలు విజయనగర రాజ్యాన్ని స్థాపించారు. దక్షిణాదికి ముస్లిం పాలకుల విస్తరణను నిరోధించి, హిందూ ధర్మాన్ని దక్షిణాదిలో పరిరక్షించింది ఈవిజయనగర రాజ్యమే! స్థానిక రికార్డులను అనుసరించి విజయనగర రాజ్య స్థాపకులైన హరిహరరాయలు, బుక్కరాయలులు మంగళనిలయ వాసులని తెలుస్తోంది. ఈ మంగళనిలయం గుంటూరుకు 15 మైళ్ళ దూరంలోగల మంగళగిరి అని చరిత్రకారుల అభిప్రాయం. ముస్లింల బారినుండి హిందూ ధర్మాన్ని రక్షించిన ఘనత ప్రోలయ వేమారెడ్డికి, హరిహర రాయలు, బుక్కరాయలకు దక్కితే, ఆమహానాయకులకు జన్మనిచ్చిన ఘనత జిల్లాదే. క్రీశ. 1424లో కొండవీటి రెడ్డిరాజ్యం పతనం చెందడంతో గుంటూరు ప్రాంతం మరొక పర్యాయం వివిధ రాజ్యపాలకుల అధికార దాహానికి బలి అయింది. ఒరిస్సా పాలకులైన గజపతులు, గుల్బర్గా పాలకులైన బహమనీలు, విజయనగర పాలకులు గుంటూరు ప్రాంతాన్ని పొందడానికి ప్రయత్నించడంతో ఈప్రాంతం వీరి మధ్య చేతులు మారింది. చివరగా క్రీ.శ. 1515లో విజయనగర ప్రాంతాన్ని విజయనగర సామ్రాజ్యంలో విలీనం చేశాడు. కాని క్రీ.శ. 1565లో జరిగిన తళ్ళికోట యుద్ధానంతరం గుంటూరు ప్రాంతం గోల్కొండ కుతుబ్‌షాహీల పాలనలోకి వచ్చింది. వీరిపాలనలో కొండవీడు పేరుకు 'మూర్తుజానగర్'గా మార్చి దానికి సర్కార్ స్థాయి కల్పించారు. క్రీ.శ. 1687లో మొగల్ చక్రవర్తి ఔరంగజేబు గోల్కొండను ఆక్రమించడంతో మూర్తుజానగర్ హైదరాబాద్ సుభా (మొగల్ సామ్రాజ్యంలో ఒక రాష్ట్రం)లో అంతర్భాగమైంది. క్రీ.శ. 1724లో నిజాం-ఉల్-ముల్క్ హైదరాబాద్ సుభాలో స్వాతంత్ర్యం ప్రకటించుకోవడంతో ఆంధ్రదేశంలో ఆసఫ్ జా పాలన ప్రారంభమై జిల్లా వారి అధీనంలోకి వచ్చింది.

కుతుబ్‌షాహీల పాలనా కాలంలోనే ఆంగ్లేయులు క్రీ.శ. 1611 సంవత్సరం నాటికి గుంటూరు కోస్తా ప్రాంతంలో ప్రవేశించి కుతుబ్‌షాహీల నుండి మోటుపల్లి, నిజాం పట్టణాలలో వర్తక, వాణిజ్య కేంద్రాల ఏర్పాటుకు అబ్లూరు, బాపట్ల, వేటపాలెం, పొన్నూరు, మంగళగిరి తదితర ప్రాంతాలలో వస్త్రాల వ్యాపారానికి అనుమతి పొందారు. 18వ శతాబ్ది మొదటి పాదంలో మొగల్ సామ్రాజ్యం బలహీనపడటం వలన ఏర్పడిన అనిశ్చిత

→

పరిస్థితులు, మరాఠుల దోపిడీదాడుల ఫలితంగా నాటికి భారతదేశంలో ప్రవేశించిన ఆంగ్లేయులకు, ఫ్రెంచి వారికి వర్తక, వ్యాపార విషయంలో స్పర్ధలు ప్రారంభమవడమేగాక రాజకీయ అధికార స్థాపనకు వారి మధ్య పోటీ ప్రారంభమైంది. హైదరాబాద్ సుభాలో ఆసఫ్‌జా పాలకుడైన నిజా-ఉల్-ముల్క్ 1748లో మరణించడంతో నాసిర్ జంగ్, ముజఫర్ జంగ్‌ల మధ్య వారసత్వపు యుద్ధం ప్రారంభమైంది. ఈ వారసత్వపు యుద్ధం ఆంగ్ల, ఫ్రెంచ్ ఇండియా కంపెనీలు తమ దృష్టి వ్యాపారం నుండి స్థానిక రాజకీయాలవైపు మరలించడానికి మంచి అవకాశమిచ్చింది. ముజఫర్ జంగ్ ఫ్రెంచ్ వారినుండి సహాయం పొంది దానికి కృతజ్ఞతాపూర్వకంగా గుంటూరుతో సహా ఉత్తర సర్కార్‌లను 1750 సంవత్సరంలో ఫ్రెంచ్ వారికి ఇచ్చాడు. 1752లో ఫ్రెంచ్‌వారు గుంటూరులో ఒక కోటను కూడా నిర్మించారు. కర్ణాటకలో అధికార స్థాపన కోసం ఫ్రెంచ్ వారికి, ఆంగ్లేయులకు జరిగిన మూడు యుద్ధాలలో మూడవ కర్ణాటక యుద్ధంలో (క్రీ.శ. 1757-63) ఫ్రెంచ్‌వారు ఓడిపోవడంతో ఆనాటి నిజాం ఆంగ్లేయులతో మైత్రి వహించి 1758లో గుంటూరు మినహా ఉత్తర సర్కార్‌లు ఆంగ్లేయుల పరం చేశాడు. జిల్లా తన సోదరుడగు బసాలత్ జంగ్‌కు మనోవర్తి జాగీరుగా అప్పటికే ఇవ్వబడి ఉండటం వలన అతని మరణానంతరం జిల్లాను ఇంగ్లీషు వారు పొందేవిధంగా అంగీకారం కుదిరింది. కానీ జిల్లాకు రాగల రాజకీయ, ఆర్థికపరమైన ప్రాధాన్యతను గుర్తించిన ఆంగ్లేయులు దాన్ని త్వరగా పొందడానికి ఉత్సుకత చూపారు. మైసూరు పాలకుడైన హైదర్ ఆలీ గుంటూరును ఆక్రమించే ప్రమాదం ఉందనే మిషతో నాటి మద్రాసు ప్రెసిడెన్సీ గవర్నర్ సర్ థామస్ రాంబోల్డ్ 1779 సంవత్సరంలో గుంటూరును ఆక్రమించాడు. ఈఆక్రమణ ఫలితంగా నిజాం-ఇంగ్లీషువారి బంధాలు చెడిపోయాయి. నిజాం ఆలీఖాన్ మరాఠా నాయకుడైన నానా ఫెడ్నవీస్ నాయకత్వంలో ఏర్పడిన ఆంగ్లవ్యతిరేక కూటమిలో చేరాడు. ఈతరుణంలో బెంగాల్ గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్స్ జోక్యం చేసుకొని గుంటూరు ప్రాంతాన్ని తిరిగి బసాలత్ జంగ్‌కు ఇప్పించారు. 1782లో బసాలత్ జంగ్ మరణించినా నిజాం ఆలీఖాన్ గుంటూరు ప్రాంతాన్ని ఆంగ్లేయులకు ఇవ్వడానికి వెనుకాడాడు. కానీ లార్డ్ కారన్‌వాలిస్ బెంగాల్ గవర్నర్ జనరల్‌గా గుంటూరును పొందే విషయంలో ప్రత్యేక ఉత్తర్వులతో భారతదేశానికి రావడంతో నిజాం ఆలీఖాన్ 1788, సెప్టెంబర్ 18వ తేదీన కెప్టెన్ కన్నేవేకు గుంటూరు సర్కార్‌ను ఇచ్చాడు.

ఉత్తర సర్కార్‌లు ఆంగ్ల ఈస్ట్‌ఇండియా కంపెనీ అధీనంలోకి వచ్చిన తరువాత వారు ఆప్రాంతాలలో మొగలుల పాలనా విధానాన్నే కొనసాగించి పాత జమీందారులనే వివిధ ప్రాంతాలలో పాలకులుగా నియమించారు. జిల్లా పాలన నాలుగు జమీందారీ కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. రేపల్లెలో మాణిక్యారావు వంశీకులు, చింతపల్లి-చిలకలూరిపేటలలో మాసూరు వంశీకులు పాలకులుగా నియమించబడ్డారు. 1788-94 మధ్యకాలంలో జిల్లా మచిలీపట్టణం నుండి కంపెనీ సలహా సంఘం రద్దుచేయబడి కలెక్టర్ల పాలన ప్రవేశపెట్టడంతో 1794లో కలెక్టర్ పాలన క్రింద జిల్లా ప్రత్యేక జిల్లాగా రూపొందించబడింది. దాచేపల్లి, తుమ్మకోట, ప్రత్తిపాడు, మార్టూరు, మంగళగిరి, బాపట్ల, పొన్నూరు, రేపల్లె, తెనాలి, గుంటూరు, పెదకూరపాడు, కొండవీడు, నరసరావుపేట, వినుకొండ అనే 14 తాలూకాలతో జిల్లా ఏర్పాటు చేయబడింది. జమీందారుల పాలనతో జిల్లా పాలన అస్తవ్యస్తం కావడంతో, ప్రజలపై పన్నుల భారం పెరగడంతో, జమీందారులు దురాశాపరులుగా మారడంతో 1802లో ఆంగ్ల ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రభుత్వం సొంతం చేసుకున్నది. 1788లో అనంతపురం, గుంటూరు జిల్లాలో సంభవించిన విషాద సంఘటనలలో చెప్పుకోదగినవి మూడు సంఘటనలు. 1816లో పిండారీలు జిల్లాపై దాడి చేసి అమరావతి, గుంటూరులతో సహా అనేక గ్రామాలను కొల్లగొట్టారు. 1823లో గుంటూరులో సంభవించిన ఘోరఅగ్నిప్రమాదం వల్ల బీభత్సం జరిగింది. 1832లో జిల్లా భయంకరమైన కరువుకాటకాలకు గురయింది. ఇదే డొక్కల కరువుగా పేరుపొందింది. 1859 సంవత్సరంలో పరిపాలనా సౌలభ్యం నిమిత్తం జిల్లా తిరిగి కృష్ణాజిల్లాలో చేర్చబడింది. కానీ జిల్లా కోర్టుతో సహా మరికొన్ని కార్యాలయాలు గుంటూరులోనే ఉంచబడ్డాయి. తుదిగా 1904, అక్టోబర్ 1వ తేదీన పరిపాలనా పటిష్టత నిమిత్తం తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, పల్నాడు, బాపట్ల, నర్సరావుపేట, వినుకొండ, రేపల్లె, ఒంగోలు తాలూకాలతో ప్రత్యేకంగా జిల్లా ఏర్పాటు చేయబడింది. కానీ 1970లో ఒంగోలు తాలూకాను పూర్తిగానూ, బాపట్ల, నర్సరావుపేట, వినుకొండ తాలూకాల్లో కొన్ని భాగాలను కలిపి ప్రకాశంజిల్లా ఏర్పాటు చేయబడింది.

## కోహినూర్ వజ్రం ఇక్కడిదే!

బ్రిటీష్ మహారాణి కిరీటాన్ని అలంకరించిన కోహినూర్ వజ్రం గుంటూరు జిల్లా లోనే దొరికింది. ప్రపంచప్రసిద్ధి చెందిన ఈ అపురూప వజ్రం ఇప్పటి బెల్లంకొండ మండలం కోళ్ళూరు గ్రామంలో గల వజ్రాలగనిలో దొరికింది. కొన్ని వందల సం॥రాల క్రితం కృష్ణా తీరంలోని అనేక గ్రామాలలో ఇటువంటి విలువైన వజ్రాలు దొరుకుతూ ఉండేవి. కోహినూర్ వజ్రం అనేక చేతులు మారి చివరికి ఆంగ్లేయులకు చిక్కింది. కోహినూర్ వజ్రం క్రీ.శ. 1300ల ప్రాంతంలో నూతన రాజుల అధీనంలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ రాజవంశం క్రీ.శ. 1305-1306 సం॥లో ఢిల్లీసుల్తాన్ అయిన అల్లాఉద్దీన్ చేతిలో ఓడిపోయింది. దీంతో వజ్రం కూడా ఢిల్లీసుల్తాన్‌ల వశమయింది. మొగలాయి చక్రవర్తి బాబరు క్రీ.శ. 1526లో పానిపట్టు వద్ద ఢిల్లీసుల్తాన్ అయిన ఇబ్రహీం లోడీని ఓడించి ఈవజ్రాన్ని స్వాధీనం చేసుకున్నాడు. బాబరు కోహినూర్ వజ్రాన్ని తన కుమారుడు హుమాయిన్‌కి కానుకగా ఇచ్చాడు. క్రీ.శ. 1530లో హుమాయిన్ షేర్షా చేతిలో ఓడిపోయి రహస్య జీవితాన్ని గడిపాడు. పర్షియా రాజు షాజహాయన్ సహాయంతో తిరిగి ఢిల్లీసుల్తాన్ కాగలిగాడు. తనకు సహాయం చేసినందుకు కృతజ్ఞతగా హుమాయిన్ క్రీ.శ. 1544 సం॥లో మరికొన్ని వజ్రాలతో పాటు ఈవజ్రాన్నికూడా షాజహాయన్‌కు కానుకగా యిచ్చాడు. కానీ ఈవజ్రం విలువ తెలియని పర్షియా రాజు దానిని తన మిత్రుడయిన అహ్మద్ నగర నవాబు నిజాంషాకు క్రీ.శ. 1547లో కానుకగా యిచ్చాడు. ఈవిధంగా కోహినూర్ మొదటిసారి విదేశాలకు వెళ్ళి తిరిగి భారతదేశం చేరుకుంది. అహ్మద్ నగర నవాబులవద్ద మంత్రిగా ఉన్న మీర్ జుమ్లాకతన చేతికి చిక్కిన కోహినూర్ వజ్రాన్ని తన మిత్రుడు ఔరంగజేబుకు సమర్పించాడు. ఈవిధంగా మొగలాయి చక్రవర్తులు చేజార్చుకున్న కోహినూర్ వజ్రం తిరిగి అదే వంశానికి చెందిన ఔరంగజేబుకు దక్కింది. 1739లో నాదిర్‌షా భారతదేశంపై దండయాత్రకు వచ్చి మొగల్‌రాజును నిర్బంధించి కోహినూర్ వజ్రాన్ని, నెమలిసింహాసనాన్ని దోచుకుని పోయాడు. కోహినూర్ వజ్రం క్రీ.శ. 1813సం॥లో మన దేశానికి రెండోసారి తిరిగివచ్చి లాహోర్ రాజు రంజింత్ సింగ్ వశమయింది. రంజిత్ సింగ్ మరణించిన తరువాత డల్హౌసి లాహోర్ రాజ్యాన్ని వశపరుచుకొని కోహినూర్ వజ్రాన్ని స్వాధీన పరుచుకున్నాడు. ఈరకంగా విదేశాలనుండి రెండుసార్లు మనదేశానికి తిరిగివచ్చిన కోహినూర్ ఆంగ్లేయుల పరమైంది. ఏది ఏమైనప్పటికీ కోహినూర్‌ను కన్న రత్నగర్భ గుంటూరుజిల్లా కావడం మనందరికీ ఎంతో గర్వకారణం.

రైతు సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఈ నూతన సంవత్సరంలో
వ్యవసాయంలో మీరు
మంచి ఫలితాలు
సాధించాలని ఆశిస్తూ...

## ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్

ఫిరంగిపురం, గుంటూరు జిల్లా.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

B.R.P.
BRAND

## సీతారామ రైస్‌మిల్

(సిల్కి అండ్ మిల్కి రైస్)
అచ్చంపేట-522 409, గుంటూరు జిల్లా.
ప్రొ: అన్నవరపు సీతారామస్వామి.

మావద్ద స్వచ్ఛమైన తెల్ల మసూరి మరియు సిల్కి అండ్ మిల్కి బియ్యం బి.ఆర్.పి. బ్రాండుపై సరసమైన ధరకు లభించును. వివాహాది శుభకార్యములకు ఆర్డర్లపై డోర్ డెలివరీ చేయబడును. మరియు 50 కిలోలు పైన కొన్నవారికి ఉచితంగా ఇంటికి పంపు సదుపాయము కలదు.

వివరములకు:

**బాలాజి రైస్ ప్రొడ్యూసర్స్**
ప్రొ: ఎ.సీతారామస్వామి
అచ్చంపేట-522 409, గుంటూరు జిల్లా.
ఫోన్: 08640-(ఎం)46057, (ఆర్)46038.

**బాలాజి రైస్ ట్రేడర్స్**
ప్రొ: ఎ.వెంకటరామమోహనరావు
68-188/1. అరండల్‌పేట, గుంటూరు.
ఫోన్: 0863-222358, సెల్: 098481-35475

---

రైతు సోదరులకు శుభాకాంక్షలతో...

## 46 గుడిపాడు నీటి వినియోగదారుల సంఘం

క్రోసూరుమండలం, గుంటూరు జిల్లా



శ్రీ కీసర పేరిరెడ్డి

**కీసర పేరిరెడ్డి** : అధ్యక్షులు

డైరెక్టర్స్

శ్రీ మాగంటి పుల్లయ్య
శ్రీ సబ్బినేని బుల్లిసైదయ్య
శ్రీ గన్నమనేని హరిబాబు
శ్రీ కనదం సుబ్బారావు
శ్రీ అంబటి జగన్నాథం
శ్రీ పోలేపల్లి జగన్నాథం

### 1998-99లో చేసిన పనులు :

- రు.1,73,000లతో మొక్కపాడు, నాగవరం, బృగుబండ, గుడిపాడు మైనర్లు రిపేర్లు చేశాము.
- రు. 3,45,000లతో షర్టర్లు, తూములు వేయుట, తూములవద్ద సిమెంట్ లైనింగ్ చేయుట, డ్రాపులు నిర్మించేపనులు చేపట్టాము. 1997-98 సం॥లో ఎకరానికి 50 రూ॥లు నిధులతో, 1998-99 సం॥లో ఎకరానికి రు.100/-లు 15% ప్రజావిరాళంతో పై పనులు చేపట్టాము.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

## కాజ పాల ఉత్పత్తిదార్ల పరస్పర సహాయక సహకార సంఘం

కాజ (రి.నెం. ఎ.ఎం.సి./గుంటూరు/డి.సి.ఓ./97/217)
మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా
ప్రెసిడెంట్ : చిర్రా శ్రీనివాసరెడ్డి
సెక్రటరీ : కారుమూరు ప్రతాపరెడ్డి

### పాలకవర్గ సభ్యులు

ఈదా రాజశేఖరరెడ్డి, ఆర్ల కోటేశ్వరరావు, కాట్రగడ్డ వెంకటేశ్వర్లు, శెన్నం సూరయ్య, వల్లూరు బాపయ్య, పటాపంతుల అన్నపూర్ణమ్మ, మాణిక్యాల వెంకటేశ్వర్లు, శ్యామల హనుమాయమ్మ

రు. 1.50 లక్షల విలువచేసే సొంత బిల్డింగ్ కలదు. సంగండైరీలో ఫిక్స్‌డ్ డిపాజిట్ 45 వేల రూపాయలు. మిల్క్ టెస్టర్ కలదు. 217 మంది సభ్యులతో డైరీకి 250 లీటర్ల పాలు పంపుతున్నాము. ఉత్పత్తిదార్లకు సబ్సిడీపై దాణా, జొన్న(గడ్డి) విత్తనాలు, మినరల్ మిక్చర్ సరఫరా చేయుట జరుగుతున్నది. 98-99 సంవత్సరంలో ఉత్పత్తిదార్లకు బోనస్‌గా 20వేల రూపాయలు పంపిణీ చేయుట జరిగింది.

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

అభివృద్ధిపథంలో పీసపాడు సొసైటీ, క్రోసూరు మండలం, గుంటూరుజిల్లా.

# ది పీసపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్

స్థాపితం 30-3-1959 రి. నెం. జెడ్ - 22

ఎ. వెంకటేశ్వర్లు
అధ్యక్షులు

**అత్తోట వెంకటేశ్వర్లు, అధ్యక్షులు**

**మంకు వెంకట శ్రీనివాసరావు, డైరెక్టర్**

❊ కంచేటి రామయ్య, ❊ శ్రీమతి పోపూరి నాగేంద్రమ్మ ❊ బోడేపూడి అప్పారావు, ❊ చాపా రోశయ్య, ❊ బొల్లెద్దు వెంకట్రావు, ❊ శ్రీమతి పోసిపోగు అనసూర్యమ్మ ❊ కొబ్బి వెంకయ్య, ❊ యలం వెంకట్రావు, ❊ పిల్లి నారాయణ, ❊ యడారి నాగేంద్రం, ❊ దేవండ్ల శ్రీరాములు, ❊ పీసపాటి శ్రీనివాసరావు (అకౌంటెంట్), ❊ కంచేటి నరసింహారావు (సేల్స్‌మన్), ❊ షేక్ జాన్ బాషా (క్లర్క్), ❊ కాకర్ల నాగేశ్వరరావు (అటెండర్).

ఎస్. మీరా సాహెబ్
సెక్రటరీ

### అభివృద్ధి కార్యక్రమాలు

☆ 276 మంది సభ్యులతో ప్రారంభించి, రు. 30,000 రుణాలు ఇచ్చాము
☆ 1999 నాటికి 4,320 మంది సభ్యులకు రు. 2,54,43,793లు రుణాలు ఇచ్చాము. స్వల్పకాలిక రుణాలు రు. 1,01,55,207లు ఇవ్వటం జరిగినది.
☆ మధ్యకాలిక రుణాలు రు. 94,69,454లు
☆ గ్యాస్ పథకానికి మధ్యకాలిక రుణాలు రు. 4,06,400లు, దీర్ఘకాలిక రుణాలు రు. 54,12,732
☆ 1983లో రు. 1,01,000లతో సొసైటీ భవనాన్ని నిర్మించుకున్నాము
☆ రుణ సదుపాయంతో పాటు, డిపాజిట్స్, సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు కూడా ఈ సొసైటీ సేకరిస్తుంది
☆ నిత్యావసర సరకుల పంపిణీ కూడా ఈ సొసైటీ నిర్వహిస్తుంది
☆ ఈ సొసైటీ వరుసగా పది సంవత్సరములకు పైగా 100% రుణ వసూలు చేసి బ్యాంకుకు చెల్లించవలసిన డిమాండ్ మొత్తం చెల్లించుచున్నాము
☆ బ్యాంకు పరిధిలోని 8 సొసైటీలలో రుణాలు ఇవ్వటంలో, వసూళ్ళలో మా సొసైటీ ముందువరుసలో వున్నది.
☆ వసూళ్ళకు సభ్యులు పూర్తి సహకారం ఇస్తే లాభాలు పంచుటకు వీలుగా వుండునని సంఘం కోరుచున్నది.
☆ రాజకీయాలకతీతముగా మా సొసైటీ విధి నిర్వహిస్తూ అభివృద్ధి వైపు పయనిస్తున్నది.

# రైతు సోదరులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ సత్తెనపల్లి వారి విజ్ఞప్తి

**మీరు పండించిన పంటలను మార్కెట్‌యార్డులోనే అమ్ముకొనవలయును. మీ సరుకును మిల్లుల వద్దగానీ, దుకాణాల వద్దగానీ, ఇండ్లు లేక కళ్ళముల వద్దగానీ అమ్ముకొన్నచో పోటీ వ్యాపారము లేక సరైన గిట్టుబాటు ధరరాదు. అంతేకాకుండా తూకముల విషయంలో దోపిడీకి గురి కాగలరు.**

★ యార్డు మార్కెట్‌లో అమ్మినచో పోటీ వ్యాపారం వలన ఎక్కువధర రాగలదు.
★ ఎక్కువ తూకము చేయకుండా లైసెన్స్ దడ్‌వాయిలతో తూకములు చేయబడును. ఎక్కువ తూకములకు ఆస్కారం ఉండదు.
★ సరుకు అమ్మిన వెంటనే తక్‌పట్టీ ద్వారా అదేరోజు మీ సరుకుకు డబ్బు చెల్లించబడును. మీ డబ్బుకు తగు భద్రత ఉండగలదు.
★ మార్కెట్‌యార్డులో సరియైన గిట్టుబాటు ధర రానిచో నామమాత్రపు అద్దెపై మీ సరుకును గోదాములలో రైతుబంధు పథకము ద్వారా నిల్వ ఉంచుకొను సౌకర్యం కలదు.
★ తూకములయందుగానీ ఇతర అవకతవకలు జరగకుండా యార్డువారి పర్యవేక్షణ ఉంటుంది. మరియు నిర్ణీత ఖర్చులకు మించి అదనంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయుటకు వీలు ఉండదు.
★ రైతులు యార్డులో సరుకును నిల్వవుంచి అట్టి సరుకు విలువలో 75శాతమును రు.50వేలకు మించకుండా నామమాత్రపు వడ్డీపైన స్వల్పకాలిక రుణం పొందవచ్చును. మొదటినెలకు వడ్డీలేదు.
★ రైతులు తమపంటల ఉత్పత్తులను యార్డుకు తరలించుటకుగాను గ్రామీణ లింకురోడ్లు నిర్మాణమును మార్కెట్ కమిటీ చేపడుతున్నది.
★ లాభనష్టాలకు అతీతంగా రైతుల శ్రేయస్సు కొరకు నమ్మకమైన కంపెనీలకు చెందిన ఎరువులు, పురుగుమందులను రైతులకు అందజేయుచున్నాము.

ఇట్లు

**పి.రామలింగయ్య, సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ, పర్సన్ ఇన్‌ఛార్జి**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ, సత్తెనపల్లి, గుంటూరుజిల్లా.**

# గుంటూరు సాంస్కృతిక రంగానికి 130 వసంతాలు

అనాది కాలంనుండి సాహిత్య, సామాజిక, రాజకీయ రంగాల్లో ఉత్తుంగ తరంగంలా ఎగసి చైతన్యానికి చిరునామాగా నిలిచిన గుంటూరు జిల్లా సాంస్కృతిక రంగంలోనూ తనదైన బాణీలో వరవీణా మృదుపాణీ సవ్వడులను వినిపించి అడుగుజాడగా నలిచింది. నటరాజు కాల మురిపాల మువ్వలై... కళామతల్లి ముద్దుబిడ్డలై... రచనకు రంగులు దిద్ది.... నటనకు మెరుగులు పెట్టి వరణీయులైన ఎందరో రచయితలు... నటులు... దర్శకులు కళారంగం చరిత్రలో సువర్ణాక్షర లిఖితమయ్యారు. తెలుగు నాటక ఆరంభ దశలో పౌరాణిక నాటకం, వికాసదశలో సంఘ సంస్కరణాత్మక, దేశభక్తి బోధన నాటకం, అద్యతన కాలంలో ఆధునిక సాంఘిక నాటకం మూడు తెరలూ, ఆరు ఫుట్‌లైట్లు, ఆరువందల నటులు, ఆరులక్షల ప్రేక్షకులతో అలరారింది. సుమారు 130 వసంతాల వయస్సుతో రంగరంగ వైభవంగా వెలిగిపోతున్న జిల్లా సాంస్కృతిక చరిత్రను రేఖా మాత్రంగా స్పృశించుకుందాం.

గుంటూరు హిందూ నాటక సమాజం అనే ఫస్ట్ కంపెనీ 1882 నుండి 1912 వరకూ కొండుభట్ల సుబ్బరాయశాస్త్రి, పాతూరి శ్రీరాములు, పోలూరు హనుమంతరావు, తోలేటి అప్పారావు ప్రభృతుల నిర్వహణలో ఎన్నో నాటకాలను ప్రదర్శించి జిల్లాలో నాటక రంగాన్ని బహుళ ప్రచారానికి తెచ్చింది. ఈసమాజంలో సభ్యుడై అద్యతన కాలంలో అనితరసాధ్యుడైన నటుడనే ఖ్యాతిని పొదిన హరిప్రసాదరావు రామదాసు, పద్మవ్యూహం, హరిశ్చంద్ర, చిత్రనళీయం, విషాద సారంగధర, అభిజ్ఞాన శాకుంతలం తదితర నాటకాలను జిల్లాలోనేగాక యావదాంధ్ర దేశంలో ప్రదర్శించి ఖ్యాతి నార్జించారు. ఆరోజుల్లోనే పొత్తూరి సుబ్బయ్య, సుదీపథ హితబోధినీ నాటక సమాజాన్ని 1890లో స్థాపించి 1895 వరకూ పలు నాటకాలు ప్రదర్శించారు. గుంటూరు ఫస్ట్ కంపెనీ నిలిచిపోయిన తదుపరి హరిప్రసాదరావు 1912లో సీనియర్ హిందూ థియేటర్‌ను స్థాపించి హరిశ్చంద్ర, సారంగధర, శకుంతల తదితర నాటకాలను ప్రదర్శించారు. ఈసమాజంలో నటులైన పర్వతనేని వీరయ్యచౌదరి, పిల్లలమర్రి సుందరరామయ్య, బెల్లంకొండ సుబ్బారావు, తూములూరి పుల్లయ్య గొప్ప పేరు ప్రతిష్టలు పొందారు. 1921లో భాగవతుల రాజగోపాలం, త్రిపురారిభట్ల వీరరాఘవయ్యలు కలిసి తెనాలిలో రామవిలాస సభను స్థాపించారు. తెలుగు నాటకరంగ ఆరంభదశలో గొప్ప నాటకాలు రావడంలో, గొప్పరచయితలు, గొప్పనటులను వెలికి తీసుకు రావడంలో రామవిలాస సభ పాత్ర ఎంతో ఉంది. ఇదే సమయంలో పులిపాటి వెంకటేశ్వర్లు ఆంధ్ర నటసభను స్థాపించి ఎన్నో నాటకాలను ప్రదర్శించారు. జిల్లాకేగాక యావదాంధ్ర దేశంలోనే పేరు ప్రతిష్టలు పొందిన పౌరాణిక నటులు వందమందికిపైగా ఉండటం ఒక విశేషం.

### స్త్రీ పాత్రల్లో మూడు వేల ప్రదర్శనలిచ్చిన స్థానం

పౌరాణిక, చారిత్రక, జానపద, సాంఘిక నాటకాలలో మేటి స్త్రీ పాత్రలను రంగస్థలం మీద మహోన్నత శిఖరాలకు తీసుకెళ్ళి నాలుగు దశాబ్దాలు ఏకఛత్రాధిపత్యం వహించిన స్థానం నరసింహారావు స్థానం సువర్ణాక్షర లిఖితం. స్థానం నరసింహారావు మూడువేల ప్రదర్శనల్లో స్త్రీ పాత్రలను పోషించారు. స్థానం వారికి 1956లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు బహూకరించింది. ఆయన జన్మస్థలం బాపట్ల. ఇక 'సావిత్రి'లో సత్యవంతుడు, 'శకుంతల'లో దుష్యంతుడు, వేణీసంహారం, ద్రౌపదీ వస్త్రాపహరణం, పాండవోద్యోగ విజయాలలో దుర్యోధనుడు తదితర పాత్రల పోషణలో యడవల్లి చూపిన ప్రతిభా పాటవాలు అద్వితీయం. శ్రీకృష్ణ పాత్రను తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం చేసిన మీసాల కృష్ణుడు బెల్లంకొండ సుబ్బారావు (కారంపూడి), దుర్యోధన పాత్రను రంగస్థలంపై నభూతో నభవిష్యతిగా పోషించిన నటరాజు మాధవపెద్ది వెంకటరామయ్య (బ్రాహ్మణకోడూరు), పద్యం, పాట, డైలాగ్ చెప్పి ఆ దృశ్యాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించగల మహానటులు పులిపాటి వెంకటేశ్వర్లు (తెనాలి), మైకులు లేనిరోజుల్లో ఆడిటోరియంలో కూర్చొన్న వేలాదిమంది ప్రేక్షకుల్లో చివరివరుసలో కూర్చున్న ప్రేక్షకునికి సైతం వినిపించేలా కంచుకంఠంతో డైలాగులు చెప్పే వేమూరి గగ్గయ్య (వేమూరు), యముడు, జరాసంధుడు, హిరణ్యకశివుడు, దక్షుడు వంటి ప్రతినాయక పాత్రలను అనితర సాధ్యంగా పోషించారు.

బలిజేపల్లి వారి హరిశ్చంద్ర నాటకంలోని హరిశ్చంద్రుని పాత్రను పోషించిన కోపల్లె హనుమంతరావు (గుంటూరు), ఆరు దశాబ్దాలుగా తెలుగుదేశంలో తన అమరగానంతో ఆబాల గోపాలాన్ని ముగ్ధుల్ని చేసి బాల్యంనుండి స్త్రీ, పురుష పాత్రలను అత్యద్భుతంగా అభినయించి చలన చిత్ర, రంగస్థల నటునిగా పండిట్ నెహ్రూ ప్రశంసలను, 'విశ్వకవి' ఠాగూర్‌చే 'ఆంధ్రా నైటింగేల్' అనే కితాబును అందుకున్న మహానటుడు కళ్యాణం రఘురామయ్య (సుద్దపల్లి), అర్జున పాత్రను అత్యద్భుతంగా పోషించిన కురిచేటి నాగేశ్వరరావు (ఉన్నవ)లది ఒక ఎత్తుకాగా, ఈ మాయల పకీరుకు చావులేదు కదూ... సంగూ... అంటూ సుమారు 5 నిముషాల పాటు సాగే వికటాట్టహాసం వింటే భయంతో గర్భిణీస్త్రీలు ప్రసవించేవారని, చిన్నపిల్లలు జడుపుతో జ్వరం వచ్చి మంచం ఎక్కేవారని పేరుగడించిన కళాజీవి వల్లూరి వెంకట్రామయ్య చౌదరి (కొలకలూరు)ది మరో ఎత్తు. మాయల పకీరు, శబరి వంటి నాటకాలతో పాటు, త్రిపురనేని వ్రాసిన రామరావణ యుద్ధ నాటకాన్ని ఆంధ్రదేశంలోని మారుమూల పల్లెల్లో సైతం వేలాది ప్రదర్శనలు ఇచ్చారు. వల్లూరి ఒకవ్యక్తి అనడం కంటే ఆయనే ఒక నాటక సంస్థ అనడం సమంజసం. హరిశ్చంద్ర నాటకం చూడని ప్రేక్షకుడు ఆంధ్రదేశంలో లేడంటే అతిశయోక్తి లేదు. ఆచంద్ర తారార్కం వీరి 'మాయా మేయ జగంబె నిత్యమని' అనే పద్యం తెలుగువారి కర్ణపుటాలలో గింగురు మంటూనే ఉంటుంది. ఆ మహారచయిత బలిజేపల్లి లక్ష్మీకాంతం (ఇటికంపాడు), స్థానం వారు చింతామణి పాత్రవేస్తే ఆ

→

నూతన సంవత్సర శుభాకాంక్షలు Ph : (0863) 241988, 241989

We Care Your Heart

GBSS

# గద్దె బ్రదర్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (ప్రై) లిమిటెడ్

**హార్ట్ అండ్ బి.పి. హాస్పిటల్**

డా॥ శివనాగమల్లేశ్వరరావు M.D., D.M.(Card) NIMS, Hyderabad.

ఛైర్మన్ : జి. చక్రపాణి ఎం.ఎస్.సి.

డోర్ నెం: 5-87-133, లక్ష్మీపురం, హరిహరమహల్ థియేటర్ దగ్గర, గుంటూరు-522 007

మా కష్టమర్లకు, రైతులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మాధవి ఎంటర్‌ప్రైజెస్**

బస్‌స్టాండ్ సెంటర్, కొల్లూరు,
గుంటూరుజిల్లా.

ప్రొప్రయిటర్: మారౌతు సుబ్బారావు

అన్నిరకముల విత్తనములు, పురుగుమందులు
సరసమైన ధరలకు లభించును

మారౌతు సుబ్బారావు

మా పాలసీదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు

నూతన శతాబ్ది శుభాకాంక్షలు

**రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు**

ఎల్.ఐ.సి. ఏజెంట్
కొల్లూరు,
గుంటూరుజిల్లా



P.Nagendra B.Tech.
M.CP, MCSD Manging Director

# SOFT TECH ®
## COMPUTER EDUCATION

**SOFT TECH** is a premier Software Development & Training company catering the needs of various companies, Engineers, MCA's, Computer Professionals, Employees & Students from the past 3 years in the field of Database, Internet Applications, Web Technology, Accounting& Languages like C, C++ , Java, Visual Basic etc... "Millenium Year 2000" for complete **"SWARNANDHRA PRADESH"**

**Highlights** * Microsoft Certified Professionals (MCP, MCSD) *Project Developments (Undertake projects for Final Year B.Tech, M.C.A., & B.C.A. Students) * Internet Services & Technologies

**Note:** We provide FREE EDUCATION for only 10 students in the first week of every month with prior registration whose source of income is less than Rs.2,000/- per month(Conditions Apply)

G-4 Hima Samraj Apartments, 1/2 Ashok Nagar, Guntur-2, Ph: 233126
Email : Stcgnt@vsnl.com, npolu@hotmail.com.

ENGINEERS IN SOFTWARE TECHNOLOGY

# వేళాంగిణి మాత ఆలయం

వేళాంగిణిమాత భక్తులందరకు
క్రీస్తు జయంతి 2000 సం॥
జూబ్లీ సంవత్సర
శుభాకాంక్షలు



**ఫాదర్ ఎన్.బాల-శౌరయ్య** అబ్బినేని గుంటపాలెం, గుంటూరు (జిల్లా) 522 015. ఫోన్ : (0863) 294225

సరసన నటించడంలో అతనికి అతడే సాటి అనిపించుకున్నాడు. ప్రముఖ రంగస్థల, సినీనటులు వంగర వెంకట సుబ్బయ్య (సంగంజాగర్లమూడి), రంగస్థలంపై దుర్యోధనునిగా, వెండితెరపై శకునిగా నటించి ప్రజల జేజేలందుకొన్న ధూళిపాళ్ళ సీతారామశాస్త్రి (దాచేపల్లి), స్థానం వారి తరువాత అసూయ పడేంత అందంతో స్త్రీ హొయలు, లయలూ ప్రదర్శించిన గొప్పనటుడు బుర్రా సుబ్రమణ్యశాస్త్రి (తెనాలి), రాముడు, కృష్ణుడుగా ఆబాల గోపాలానికి తెలిసిన సహృదయ నటుడు ఎ.వి. సుబ్బారావు (అనంతవరం)ల రాగం విననివారి జన్మవృధా అనేది లోకోక్తి. గయుడు పాత్రలో పాతూరి రామకృష్ణ శాస్త్రి (భట్టిప్రోలు), సుబ్బిశెట్టిగా అరవపల్లి సుబ్బారావు (కారుమంచి), కాళిదాసుగా కోటేశ్వరరావు (తెనాలి) పాత్ర పోషణను చూసి తీరవలసిందే. సరం వీరాస్వామి నాయుడు (గుంటూరు), పిల్లలమర్రి సుందరరామయ్య (గుంటూరు), బి.వి. బ్రహ్మయ్య (సంగం జాగర్లమూడి), రంగస్థలంపై దుర్యోధనుడిగా పేరు ప్రతిష్టలు పొందిన తుర్లపాటి రాధాకృష్ణమూర్తి (చిననందిపాడు), వి.వి. స్వామి (నరసరావుపేట), అల్లాభక్షు (వంకాయలపాడు) పేరు ప్రతిష్టలు పొందిన వారిలో ఉన్నారు.

రంగస్థలంపై నటించడానికి స్త్రీలు ముందంజ వేయని రోజుల్లో ఆనాటి కాలంలోనే సాహసించి నాటకాలు వేసిన గుంటూరు జిల్లా ఆడపడుచులకు యావదాంధ్ర దేశం నీరాజనాలర్పించింది. మంగళగిరి శ్రీరంజని (మురికిపూడి), రాజేశ్వరి (నెమలికల్లు) రంగస్థల సినీరంగాలలో గొప్పపేరు ప్రతిష్టలు పొందారు. వికాసదశలో తెలుగు పౌరాణికాలను హేతువాద దృష్టితో అధ్యయనం చేసి కురుక్షేత్ర సంగ్రామం, ఖూనీ, శంబుక వధ మొదలైన నాటకాలను వ్రాసి సంచలనం సృష్టించిన కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి (తెనాలి), స్వాతంత్ర సమర పోరాటంలో తనదైన బాణీలో 'గాంధీ స్వరాజ్య మండలిని' స్థాపించి గాంధీ మహోదయం, గాంధీ విజయం, పాంచాల పరాభవం వంటి నాటకాలను వ్రాసి ప్రదర్శించి శంఖారావాన్ని పూరించి తెల్లవారి గుండెల్లో నిదురించిన దామరాజు పుండరీకాక్షుడు గుంటూరు వాసుడు కావడం జిల్లాకే గర్వకారణం. రోషనార, అల్లీమురా, రాణాప్రతాప్, స్త్రీ సామ్రాజ్యం వంటి నాటకాలను రచించి ప్రదర్శించిన కొప్పరపు సుబ్బారావు (ముప్పవరం) రాష్ట్రేతరాల్లో కూడా తమ నాటకాలను ప్రదర్శించి నాటకరంగంలో గొప్ప గ్రంథాలను రచించారు. తెలుగునాటక పరిషద్వనంలో వికసించిన తొలిపుష్పం ఆంధ్రనాటక కళాపరిషత్. తెలుగు సాంఘిక నాటకరంగ వికాసానికి ఆంధ్రనాటక కళాపరిషత్ పాత్ర అమోఘమైంది. తెలుగుదేశంలో సాంఘిక నాటకం బలంగా నిలదొక్కుకోవడానికి మంచి పునాది వేసిన ఆంధ్ర నాటక కళాపరిషత్ స్థాపన తెనాలిలో జరగడం విశేషం. జిల్లాలో సాంఘిక నాటక రంగాన్ని పరిశీలిస్తే పరిషత్ చరిత్రలో సువర్ణాధ్యాయాలు సృష్టించిన ఘనత జిల్లా సాంస్కృతిక సంస్థలకు ఉంది. 1970కు పూర్వం తెనాలి ప్రాంతం, 1970 అనంతరం చిలకలూరిపేట ప్రాంతం సాంఘిక నాటకానికి పట్టాభిషేకం చేశాయి. గుంటూరు జిల్లాకు చెందిన నాటక రచయితల కలం నుండి అద్భుతమైన నాటకాలు జాలువారాయి. తొలిదశలో 'వీలునామా' వంటి అద్భుతమైన నాటకాలను వ్రాసి అటునాటక, సినీరంగాల్లో గొప్పరచయితగా స్థానం పొందిన డి.వి. నరసరాజు, ఛైర్మన్, లంకెలబిందెలు వంటి నాటకాలను వ్రాసిన కొడాలి గోపాలరావు (మంగళగిరి), తెలుగుకోపం, బంగారు సంకెళ్ళు, యధారాజా తథా ప్రజా వంటి వంద నాటకాలు, నాటికలు వ్రాసిన డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు (బాపట్ల), సంభవామి యుగేయుగే, రాజకీయ గయోపాఖ్యానం వంటి నాటకాలను వ్రాసిన బొల్లిముంత శివరామకృష్ణ (తెనాలి), సంఘం చెక్కిన శిల్పం, భోగిమంటలు వంటి నాటకాలను వ్రాసిన కె.ఎస్.టి. శాయి (బాపట్ల), శాంతి వంటి మూకాభినయ నాటకాలు వ్రాసిన అనిశెట్టి సుబ్బారావు (నరసరావుపేట), భలేపెళ్ళి వంటి హాస్యరసభరితమైన నాటకాలు వ్రాసిన గన్నిశెట్టి వెంకటేశ్వరరావు (గురజాల), తెలంగాణా పోరాట సమయంలో పోరాట స్ఫూర్తితో ఎన్నో నాటకాలు వ్రాసిన తిరునగరి రామాంజనేయులు (మాచర్ల), ఆసామి, పేదరైతు వంటి నాటకాలు వ్రాసిన పద్మశ్రీ నాజర్, నటనాలయం వంటి గొప్పనాటకాన్ని వ్రాసిన మోదుకూరి జాన్సన్ (దుగ్గిరాల), జరుగుతున్న చరిత్ర, సంస్కృతి వంటి నాటికలను వ్రాసిన వై. శంకరరావు (గుంటూరు), రాజీనామా, అక్షింతలు వంటి విజయవంతమైన నాటికలను రచించిన కోన గోవిందరావు (బాపట్ల), 30కి పైగా చారిత్రాత్మక నాటకాలు వ్రాసిన సోంపల్లి బాపయ్యచౌదరి (నూతక్కి), అసురసంధ్య, కుందేటి కొమ్ము, గప్‌చిప్ వంటి నాటికలను వ్రాసిన ఎం. దివాకర్‌బాబు (గుంటూరు), రోజూ చస్తున్న మనిషి, గొంగళిపురుగు వంటి నాటికలను రచించిన వై.ఎన్. కృష్ణేశ్వరరావు (పొన్నూరు), కాలజ్ఞానం, కోమా వంటి నాటికలను వ్రాసిన నుసుము నాగభూషణం (గుంటూరు), యుద్ధవిష్యం, శ్రీముఖ వ్యాఘ్రం, శ్రీచక్రం, హింసధ్వని నాటికలను రచించిన కావూరి సత్యనారాయణ (గుంటూరు), కల్పవృక్షం, చిటారు కొమ్మన మిఠాయిపొట్లం నాటికలను వ్రాసిన వరికూటి శివప్రసాద్ (గుంటూరు), సూరీడు, దండమయా విశ్వంభర నాటికల రచయిత కొలికపూడి న్యూటన్ (మంగళగిరి), చీ చీ, సృష్టి నాటికల రచయిత పి.వి.రావు (గుంటూరు), హోలికులూ సేమమా, బుద్ధుడు పుట్టిన భూమిలో నాటికల రచయిత జరుగుల రామారావు, గంగాజలం, పుణ్యఫలం రచయిత ఆరిశెట్టి (నందివెలుగు), సంచలనం, అసురకేళి రచయిత కె.వి. ప్రసాద్ (నర్సరావుపేట), శమీవృక్షం, వనితా మేధం రచయిత సుంకర కోటేశ్వరరావు (నర్సరావుపేట) గొప్ప రచయితలుగా లబ్ధప్రతిష్టులయ్యారు.

తెలుగు సాంఘిక నాటకరంగానికి వెన్నెముకగా నిలిచి ప్రాణం పోస్తున్నవి నాటక పరిషత్‌లు. రాష్ట్ర వ్యాప్తంగా గత దశాబ్ది కాలం నుండి గుంటూరు జిల్లా ప్రథమ స్థానంలో ఉండటం సాంస్కృతిక రంగంలో జిల్లాకే గర్వకారణం. పరిషత్‌ల నిర్వహణకు కందిమళ్ళ నారాయణమూర్తి (కళాసదస్సు) మంచి బీజం వేశారు. జిల్లాలో కాకతీయ కళాపరిషత్ (నాగభైరువారిపాలెం), ప్రగతి కళాపరిషత్, ఉషోదయ నాటక కళాపరిషత్ (సత్తెనపల్లి), టి. కృష్ణ కళాపరిషత్ (మిట్టపాలెం), గుంటూరు కళాపరిషత్ (గుంటూరు), కోన ప్రభాకరరావు కళాపరిషత్ (బాపట్ల), రసభావన (కాకుమాను), విశ్వశాంతి కళానికేతన్ పరిషత్ (వినుకొండ), తెనాలి రామకృష్ణ పరిషత్ (తెనాలి), రంగస్థలి (నర్సరావుపేట), కళానిలయం (చిలకలూరిపేట), కర్షక కళాపరిషత్ (గణేశునివారిపాలెం), నన్నపనేని వెంకటరత్నం, గడగొట్టు మోహనకృష్ణ కళాపరిషత్ (తాతపూడి), శ్రీనివాసా కళాపరిషత్ (పెదకొదమగుండ్ల) ప్రతియేటా నాటక పరిషత్‌లు నిర్వహిస్తున్నాయి. రాష్ట్రంలోనే నాటక రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన గుంటూరు జిల్లా నాటకరంగం చిరస్మరణీయమైంది.

**ది ఈపూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం లి.**
**ఈపూరు 2045, గుంటూరుజిల్లా.**

వరదకు పూర్తిగా పైర్లు నష్టపోయినందున ప్రభుత్వం లోన్‌లు రీ షెడ్యూలు చేయునప్పటికి 91 శాతం రుణాలు వసూలు చేయుట జరిగింది. గత నాలుగు సంవత్సరాలు నూటికి నూరుశాతం వసూళ్ళు పూర్తిచేశాం.

ప్రెసిడెంట్: పావులూరి రాధాకృష్ణమూర్తి
సెక్రటరీ: తుమ్మల పూర్ణచంద్రరావు

కంప్యూటర్ ట్రైనింగ్ మరియు సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో
నూతన శతాబ్ది శుభాకాంక్షలు

**ఉచిత కంప్యూటర్ శిక్షణ**

BCA, DTP, PGDCA, MDCA, ORACLE, VB., AUTOCAD, C, C++, ACCOUNTING PACKAGE, O-LEVEL, HARDWARE

**CARE COMPUTERS** 13/1 ARUNDELPET, GUNTUR

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

**SIVA ENTERPRISES**
**MEDICAL EQUIPMENTS**

| HEAD OFFICE | BRANCH OFFICE |
|---|---|
| OPP. DR.SADASIVARAO HOSPITAL<br>D.NO. 12-12-21,<br>OLD CLUB ROAD, KOTHAPET,<br>GUNTUR-522001. A.P.<br>☎ 222753; 210425 | VIZAG |



సహస్రాబ్ది ముగిసి 2000 సంవత్సరంలో
మిత్రులకు శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

మీ
**వణుకూరి నాగిరెడ్డి**
మండల కాంగ్రెస్ అధ్యక్షులు
ప్రత్తిపాడు, గుంటూరుజిల్లా

శుభాకాంక్షలతో
ఫోన్: 280 007
**డా॥ పి.దామోదరరావు,** M.B.B.S.
**చైతన్య నర్సింగ్‌హోం, ప్రత్తిపాడు**

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

సిహెచ్.శ్రీనివాసరావు
ప్రొప్రయిటర్.
☎ : 227226 (S)
: 223851 (R)

**శ్రీ ప్రొడక్ట్స్**

* ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పౌడర్
* పి.ఒ.పి. షీట్
* చాక్‌పౌడర్ &
* ఐరన్ మెటీరియల్
* హోల్‌సేల్ & రిటైల్

ఆఫీస్: డోర్ నెం. 9-8-4,
సిస్లా వారి వీధి, రైల్‌పేట,
గుంటూరు-522 001 (ఆం.ప్ర.)

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

☎: 249920

BR

**బృందావన్ రెసిడెన్సీ**

ఎయిర్ కండీషన్డ్ (డార్మెటరీ)
**ఎయిర్ కండీషన్డ్ డీలక్స్ బెడ్స్**
కృష్ణమహల్ వద్ద, స్టేషన్ రోడ్డు,
గుంటూరు-522 001.
కలర్ టి.వి. సదుపాయం కలదు.
24 గంటలు ఫోన్ సౌకర్యం కలదు.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...
సిహెచ్.హనుమంతరావు,
ప్రొప్రయిటర్
☎ (S) 220067
(R) 223851

**బృందావన్ ఎంటర్‌ప్రైజెస్**

రైల్‌పేట, క్లాత్ బజార్, గుంటూరు-522 001.

డీలర్స్:
వాల్‌పేపర్స్ & పోస్టర్స్
లామినేషన్స్, కార్పెట్స్
పి.వి.సి. ఫ్లోరింగ్
ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పౌడర్
ఆల్ కైండ్స్ ఆఫ్ ఫ్లాస్ సీలింగ్స్
& కాంట్రాక్టర్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
ఫోన్ : 24436

**భారతి నర్సింగ్ హోం**
(చిన్న పిల్లల వైద్యశాల)

మలబార్ హోటల్ ఎదురు - గడియారస్తంభం దగ్గర.
నరసరావుపేట - 522 601, గుంటూరుజిల్లా.

**డా॥కె.నాగేశ్వరరావు,** M.D. (Paed) FAGE.FIAP



# కరువుకు కళ్ళెం వేయాలంటే 'పులిచింతల' అవశ్యం

సాగర్‌నుండి డెల్టాను విడదీస్తేనే తెలంగాణా, రాయలసీమ లకు ఎక్కువనీరందించడానికి వీలుకలుగుతుంది. కనుక పులిచింతల నిర్మాణం వల్ల రాయలసీమ, తెలంగాణా కరువుప్రాంతాలకు ఉపయోగకరం. అంతకంతకూ తీవ్రమవుతున్న ఆహార ధాన్యాల సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కోవాలంటే కృష్ణా డెల్టాలో రెండోపంటగా వరి పండించటం ఎంతైనా అవసరం. అంటే అధిక నీటి సరఫరా అత్యావశ్యం. డెల్టాకు సక్రమంగా నీటిసరఫరా జరగాలన్నా పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం తప్పనిసరి.

1932-33 సంవత్సరాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి ఫలితంగా కృష్ణా, గుంటూరుజిల్లాలో 2లక్షల మంది కరువు రక్కసికి బలయ్యారని ప్రభుత్వ లెక్కలు తెలియజేస్తున్నాయి. ఈకరువు నివారణ చర్యలలో భాగంగానే 1955లో కృష్ణానదిపై విజయవాడ వద్ద ప్రకాశం బ్యారేజి నిర్మాణమైంది. దీంతో డెల్టాప్రాంత ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. కానీ కృష్ణా, గుంటూరు జిల్లాల మెట్టప్రాంతం ఎక్కడవేసిన గొంగళి అక్కడేఅన్న చందంగా ఉంది. ఈజిల్లాల్లోనేగాక ప్రకాశం, తెలంగాణాలో ఖమ్మం, నల్గొండజిల్లాల ప్రక్కనే కృష్ణానది వున్నా పంటలు పండక 1877 నుండి 1938 వరకు తరచూకరువుకు గురయ్యాయి. డెల్టా ప్రాంతంతో పోలిస్తే సాంఘిక, ఆర్ధిక, రాజకీయ రంగాలేకాక, విద్య, వైద్య, ఉద్యోగ వ్యాపారాల్లో సైతం మెట్టప్రాంతాల అభివృద్ధి 100 సంవత్సరాల పాటు వెనుకబడిపోయింది. ఉమ్మడి మద్రాస్ ప్రభుత్వం 'కృష్ణా-పెన్నార్' పథకాన్ని తలపెట్టింది. కృష్ణానదిపై సిద్దేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించి కుందేరు కాలువ ద్వారా కృష్ణా జలాలను పెన్నార్‌కు మళ్ళించి, అటునుండి సోమశిల వద్ద రిజర్వాయర్ నిర్మించి దక్షిణ చెంగల్పట్టు, చెంబరిబాకం మీదుగా కృష్ణానదికి 700 మైళ్ళ దూరంలోవున్న దక్షిణ ఆర్కాట్ జిల్లాకు సాగునీరందించాలని ఈపథకం ఉద్దేశ్యం. 1951 మొదటి పంచవర్ష ప్రణాళికలో ఈపథకాన్ని చేర్చటానికి ఆనాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి ఓమండూరు రామస్వామిరెడ్డియార్, పి.డబ్ల్యు.డి. మంత్రి భక్తవత్సలం సర్వంసిద్ధం చేశారు. ఈపథకం అమలు జరిగివుంటే నాగార్జునసాగర్ గానీ, విజయవాడ ధర్మల్ కేంద్రంగానీ మనకుదక్కేవి కాదు. అప్పటికే స్వాతంత్ర్య ఉద్యమం నడుస్తోంది. ఎ.ఐ.కె.ఎస్. (ఆలిండియా కిసాన్ సంఘం) కృష్ణాపెన్నార్‌పేరుతో కృష్ణానీరు మద్రాసుకు తరలించ రాదని, ప్రభుత్వం కనుక ఈచర్యను విడనాడనట్లయితే కృష్ణాపెన్నార్ కాల్వలో నీరుపారదని, ఆంధ్రుల రక్తం పారుతుందని హెచ్చరించింది. గుంటూరు జిల్లా రైతు నాయకులు ఆందోళన చేసిన ఫలితంగా ఆప్రాజెక్టు ఆగిపోయి, నాగార్జున సాగర్ ప్రాజెక్టు దక్కింది. 1903లోనే డెల్టా ప్రాంతానికి నీటిపారుదల సక్రమంగా సాగడానికి తూర్పుకనుమల్లో ఒక జలాశయం నిర్మించాలన్న ప్రతిపాదన వుంది. అంతకుముందే పులిచింతల వద్ద ప్రాజెక్టు నిర్మించవచ్చనే విషయాన్ని బ్రిటీష్ ఇంజనీర్ 'మెంకజె' గుర్తించాడు. అనంరతం 1908, 1913 సంవత్సరాల్లో కల్నల్ ఎల్లింగ్, కల్నల్ సి.పి. మల్లిన్స్ అనే బ్రిటీష్ ఇంజనీర్లు పులిచింతల ప్రాజెక్టుపై పూర్తిస్థాయి అంచనాలు (మ్యాపు-ప్లానులు) తయారు చేశారు. 2000 పేజీలతో మూడు సంపుటాలుగా వెలుబడిన ఈఅంచనాల ప్రకారం కృష్ణానదికి ఇరువైపులా 9లక్షల 15వేల ఎకరాల భూమి నూతనంగా సాగులోకి వస్తుంది. కృష్ణా డెల్టాలోని భూములకు రెండవ పంటకు నీరు లబిస్తుంది. వృధాగా సముద్రం పాలయ్యే నీటిని నియత్రించవచ్చని అచంనాలు తయారు చేశారు.

| | మొదటి అంచనాలు (1908)లో | రెండవ అంచనాలు (1949-52)లో |
|---|---|---|
| ప్రాజెక్టు డ్యాం ఎత్తు | 225అడుగులు | 212 అడుగులు |
| నిలవచేసే నీరు | 163 టి.ఎం.సి.లు | 156 టి.ఎం.సి.లు |
| అచంనావ్యయం | రూ. 8.36కోట్లు | రూ. 138కోట్లు |
| సాగులోకివచ్చే భూమి ఎకరాలలో | ఎకరాలు | రెండవ అంచనాలు కుడికాల్వ ద్వారా ఎకరాలలో |
| గుంటూరు(తాలూకా) | 2,78,000 | 2,34,917 |
| బాపట్ల " | 1,71,691 | 1,35,644 |
| ఒంగోలు " | 77,500 | 1,55,644 |
| సత్తెనపల్లి " | 76,569 | 97,715 |
| నర్సరావుపేట " | 70,544 | 1,35,644 |
| తెనాలి " | 6,671 | 12,319 |
| ఎడమకాల్వ ద్వారా ఎకరాలు | మొదటి అంచనాల ప్రకారం ఎకరాలు | రెండవఅంచనాలు |
| నందిగామ, విజయవాడతాలూకాల్లో | 2,34,767 | 2,34,767 |

రైతులు, రైతుసంఘాల ఆందోళనల ఫలితంగా 1951లో కేంద్ర ప్రణాళికా సంఘం పరిశీలనలో వున్న కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు పథకాన్ని పెండింగ్‌లో పెట్టారు. 1951 డిసెంబర్‌లో 'బోస్లా' కమిటీని కృష్ణానదిపై నిర్మించదగిన ప్రాజెక్టుల పరిశీలనకై నియమించింది. నాటి కేంద్ర జల విద్యుత్ కమిషన్ వైజ్ఞానిక పరిశోధనా శాఖ అదనపు కార్యదర్శి ఎ.ఎన్. భోస్లా ఈకమిటీకి అధ్యక్షులు. ఉత్తరప్రదేశ్ ఇరిగేషన్ శాఖ ఛీఫ్ ఇంజనీర్ మోతీరాయ్, కేంద్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ జి.ఆర్. గార్గె సభ్యులుగా వున్నారు. 'భోస్లా' కమిటీ 1952, ఫిబ్రవరి 17 నుండి 1952 మార్చి 4వ తేదీ వరకు ఆంధ్ర ప్రాంతంలో పర్యటించింది. కృష్ణానదీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించడానికి, నందికొండ వరకు వెళ్ళటానికి తగిన రహదారికి 'ముక్తాల రాజా' సహాయ సహకారాలందించారు. ఈకమిటీ 111 పేజీల నివేదికను తయారు చేసి 1952 డిసెంబర్ 12న ప్రభుత్వానికి సమర్పించింది. ఈనివేదికలో శిద్దేశ్వరం, నందికొండ, పులిచింతల వంటి చోట్ల ప్రాజెక్టులు దశలవారీగా నిర్మించాలని సూచించింది. కృష్ణా-పెన్నార్ పథకాన్ని మాత్రం అది సూచించలేదు. ఇంతలో నందికొండ వద్ద నాగార్జునసాగర్ నిర్మించాలనే ప్రతిపాదన పైకొచ్చింది. డ్యాంల కోసం రైతాంగం చేసిన పోరాటాల ఫలితంగా సాగర్ డ్యాం ప్రతిపాదన ముందుకు రావటం కృష్ణా, గుంటూరు మెట్టప్రాంత రైతులకు కొంత సంతృప్తినిచ్చింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ముందకు రావడంతో 'పులిచింతల' తాత్కాలికంగా తెరమరుగైంది.

ప్రతిసంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో సాగర్ రిజర్వాయర్ నీటిని ముందుగా కృష్ణా డెల్టాకు విడుదలచేసి, వర్షాలు పడి రిజర్వాయర్ పూర్తిగా నిండిన తర్వాతనే సాగర్ ఆయకట్టుకు నీరు విడుదలచేస్తారు. పులిచింతల ప్రాజెక్టు (బాలన్సింగ్ రిజర్వాయర్) వుంటే వర్షాలు పడకపోయినా నిల్వఉన్న

→

**Ravi Model School**
3/7 BRODIPET, GUNTUR
L.K.G. TO X Class
English Medium
Principal: C. Jhansilaxmi Bai M.A., M.Ed.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...
అన్ని స్కూల్స్ యూనిఫారములు & లేటెస్ట్ రెడీమేడ్ దుస్తులకు దర్శించండి
**భవానీ డ్రస్సెస్**
అరండల్‌పేట, మెయిన్‌రోడ్డు, గుంటూరు-2, ఫోన్: 233636

శుభాకాంక్షలతో
**భారత్ గ్యాస్**
వెంకటరమణ ఎంటర్‌ప్రైజస్
అమరావతి రోడ్,
గుంటూరు
✆ 220067

WITH BEST COMPLIMENTS FROM
✆: 230095
Prof: E.S.S.V.Prasada Rao
**PRASAD STUDIO**
Brodipet, MainRoad
Guntur-522 002.

శుభాకాంక్షలతో...
**చలపతి మెటల్ ఇండస్ట్రీస్,**
(నవభారత్ స్టోన్ క్రషర్)
నల్లపాడు, 8/4 కి.మీ. కాలువ వద్ద,
గుంటూరు-522005. ఫోన్ : 290031

శతాబ్ది స్పెషల్ సందర్భంగా అభినందనలతో
**శ్రీ ఈశ్వర ప్రసాద్**, డైరెక్టర్
నీడ్స్ సర్వీసింగ్ సొసైటీ, చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.
**శ్రీ చుక్కా విన్సెంట్‌పాల్**, డైరెక్టర్,
'రైజ్', చిలకలూరిపేట, గుంటూరుజిల్లా

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో... ఫోన్ : 238584
**శ్రీ సాయిసుధ స్పెషాలిటీ దంత వైద్యశాల**
11/1 అరండల్‌పేట, గుంటూరు-2
సంప్రదించు వేళలు
సమయం: 9 AM To 2 PM
5 AM - 9 PM
ఆదివారం - 9 AM – 1 PM.
(బై అప్పాయింట్‌మెంట్ ఓన్లీ)
డాక్టర్ సుధాకరరెడ్డి
బి.డి.ఎస్., ఎం.డి.ఎస్., ఎఫ్‌ఎజిఇ
దంత వైద్యనిపుణులు

మిలీనియం సందర్భంగా చిలకలూరిపేట పట్టణ పరిసర ప్రాంత
ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు..
రొటేరియన్ : ఇ.వెంకటేశ్వర్లు B.Tech., R&B Contractor
**E.V.R.హోంనీడ్స్**
BPL SHOW ROOM
Opp. గీతామందిర్, చౌత్రాసెంటర్,
చిలకలూరిపేట, PH: (S) 54878 (R) 53384

నూతన సంవత్సర శుభాకాంక్షలు
**శ్రీ విజయ టింబర్ డిపో**
వరవకట్ట, నరసరావుపేట, గుంటూరుజిల్లా.
ఫోన్: ఆఫీస్: 27770, రెసి: 23878
ప్రెసిడెంట్ ప్రొ: ఎ. మురళీధరరెడ్డి ఎం.కాం.
టింబర్ మర్చంట్ అసోసియేషన్

అభినందనలతో Ph: 58864 pp

**ఎల్.ఎ.రెడ్డి**
ప్రొప్రయిటర్
సాగర్ స్టూడియో
నాదెండ్ల, గుంటూరుజిల్లా.
వీడియో షూటింగ్ తీయబడును
స్పాట్ మిక్సింగ్ చేయబడును.

నీటిని సాగర్ కాల్వలకు ఇవ్వవచ్చుని, అవసరాన్ని, ప్రాధాన్యతను గుర్తించి డెల్టాకు సకాలంలో నీరందించవచ్చని 1984లో నాటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు 'కర్షకహిత జలనిధి' ప్రారంభించాలన్న ఉద్దేశ్యంతో 1984 మార్చి 15న గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో పులిచింతల డివిజన్ కార్యాలయం ప్రారంభించారు. మరలా అంచనాలు తయారుచేసి 1988 నవంబర్ 19న ఎన్.టి. రామారావు నల్గొండ జిల్లాలోని వజినేపల్లి గ్రామంవద్ద 'పులిచింతల కర్షక హితజలనిధి' అనేపేరుతో పులిచింతల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో పులిచింతల కేవలం డెల్టా భూములకు నీరందించే బాలెన్సింగ్ రిజర్వాయర్ మాత్రమేనని, 60 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, గుంటూరు, నల్గొండ, కృష్ణాజిల్లాల మెట్ట భూములకు నీరు వంటి బహుళ ప్రయోజనాలున్నాయని, పడిపోతున్న భూగర్భజలాలను పెంచుకొని బావులు, మోటార్ల ద్వారా పంటలు పండించవచ్చని ఎన్.టి.ఆర్. సభలో ప్రకటించారు.

| | 1988 అంచనాలు |
|---|---|
| పులిచింతల ప్రాజెక్టు డ్యాం ఎత్తు | 125 అడుగులు |
| నీటినిల్వ | 45 (టి.ఎం.సి.) శతకోటి ఘనపుటడుగులు |
| అంచనావ్యయం | రూ. 178.79 కోట్లు |

ఈప్రాజెక్టు చేపట్టినట్లయితే గుంటూరు, నల్గొండ జిల్లాల్లో 28 గ్రామాలు మునిగిపోతాయి. ఈగ్రామాలలోని 25,000 మందికి పునరావాసం కల్పించాలి. 36,000 ఎకరాల భూమి ముంపుకు గురవుతుంది (ఇందులో ఫారెస్ట్, సాగుభూమి వుంది). ఈప్రాజెక్టుకు ఎగువనుండి మూసీనది, నాగులేరు, చంద్రవంక వంటి పెద్దవాగులు, చిన్నవాగుల ద్వారా నీరు వచ్చి చేరుతుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత పెండింగ్ ప్రాజెక్టులు చేపడతానని చెప్పి 5 సంవత్సరాలు గడచినా 'ఎక్కడవేసిన గొంగళి'అక్కడే అన్న చందంగా మిగిలిపోయాయి. ఇటీవల 684కోట్ల రూపాయలు పులిచింతలకు కేటాయిస్తున్నట్లు పత్రికల్లో వచ్చింది. ముందుగా ముంపుకు గురయ్యే గ్రామాలను గుర్తించి వాటికి నష్టపరిహారం అందజేయాలని రైతు, స్వచ్ఛంద సంఘాలు ఆందోళనలు కూడా చేశాయి. ఇస్తామని చెప్పటం తప్ప ఆచరణ లేదు. వందల సంవత్సరాలు గడచిపోయినా లక్షల, కోట్ల రూపాయలు అనేక ప్రణాళికలలో ఖర్చుచేసినా ప్రాజెక్టులు చేపట్టే స్థితి కనుచూపుమేరలో కానరావడం లేదు. 21వ శతాబ్దంలోనైనా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయటానికి ఇలాంటి ప్రాజెక్టుల అవసరాన్ని ప్రభుత్వం గుర్తిస్తుందా అనేది సందేహాస్పదం. ప్రజలు పోరాటాలు చేస్తే తప్ప సాధ్యంకాని పరిస్థితులు ఏర్పడ్డాయి.

**తవ్వుల ఆంజనేయులు,**
'ప్రజాశక్తి' విలేకరి, క్రోసూరు.

# ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన "కె.సి.పి."

స్వర్గీయ వెలగపూడి రామకృష్ణ

నాణ్యత-ఆధునికత-సమిష్టి కృషిల మేళవింపుతో మాచర్ల కె.సి.పి. సిమెంట్ ఫ్యాక్టరీ జాతీయంగా, అంతర్జాతీయంగా పేరు ప్రతిష్టలు ఆర్జించడానికి దోహదపడింది. మాచర్ల పట్టణానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత కె.సి.పి.కే దక్కుతుంది. నూతన ప్రక్రియల ద్వారా నాణ్యమైన సిమెంటును ఉత్పత్తి చేస్తూ గత కాలపు పేరు ప్రతిష్టలను నిలబెట్టుకోవడమే గాక రీసెర్చ్ విభాగం ఎప్పటికప్పుడు ఇక్కడ కొత్తదనం తేవడానికి అహర్నిశలు కృషి చేస్తోంది. 1955లో ఐ.ఎ.ఎస్. అధికారిగా పనిచేస్తున్న వెలగపూడి రామకృష్ణ స్వచ్ఛంద పదవీ విరమణ తరువాత మాచర్ల పట్టణంలో ఈ సంస్థను స్థాపించారు. ఏడాదికి లక్ష టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో కె.సి.పి. సిమెంట్ ఫ్యాక్టరీ 1958లో ప్రారంభమైంది. ఆనాటి నుంచి దినదిన ప్రవర్ధమానమవుతూ నేడు 5 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఎందరో కార్మికులకు, అధికారులకు ఉపాధిని కల్పిస్తోంది. బహుళార్థసాధక ప్రాజెక్ట్ నాగార్జునసాగర్ నిర్మాణానికి కె.సి.పి. సిమెంటును వినియోగించారంటే ఆ సిమెంట్ నాణ్యత ఎటువంటిదో అందరికీ అవగతమవుతోంది. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణానికి 13,42,302.8 టన్నుల కె.సి.పి. సిమెంటు వినియోగించడం జరిగింది. ప్రారంభ దశ నుంచి ఉత్పత్తి రంగంలో నూతన సాంకేతిక విలువలను పాటిసూ కె.సి.పి. సిమెంటు రారాజుగా వెలుగొందుతోంది. ప్రపంచబ్యాంకు నిధుల సహకారంతో 5 అంచల ప్రీ కాల్సినర్ డ్రై ప్రాసెస్ ప్లాంటును 420 మిలియన్ల పెట్టుబడితో స్థాపించడం జరిగింది. దీనితో హైసెట్టింగ్ పోర్టు లాండ్ సిమెంట్, సల్ఫేట్ రెసిస్టెన్స్ సిమెంట్, రైల్వే స్లీపర్లకు, ఆయిల్ బావులకు పనికి వచ్చే సిమెంట్ తయారీకి కె.సి.పి. ఉపక్రమించింది. 1994లో ఎల్.ఆర్.క్యూ.ఎ. (ఇంగ్లండ్) ద్వారా ఐ.ఎస్.ఒ. 9002 సర్టిఫికెట్‌ను కె.సి.పి. పొందగలగడం గమనార్హం. ఆర్డినరీ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ తయారీలో రామకృష్ణ సిమెంట్స్ దేశంలోనే మొదటిస్థానం ఆక్రమించింది.

మాచర్ల పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న కె.సి.పి. పరిసర గ్రామాలకు కూడా తన అండదండలను అందించడం ముదావహం. పట్టణంలో కూరగాయల మార్కెట్‌ను నిర్మించి ఎన్నో సిమెంట్ రోడ్లను వేయించింది. జన్మభూమి కార్యక్రమాలలో ప్రజల విరాళం 30 శాతం నిధులను కంపెనీ సమకూర్చి అనేక పనులు చేపట్టడానికి కారణభూతమయింది. పట్టణంలోని వివిధ వార్డులలో సిమెంట్ రహదారుల నిర్మాణానికి సుమారుగా 11 లక్షల రూపాయల విలువైన సిమెంట్‌ను విరాళంగా అందజేశారు. అన్నింటికి మించి మాచర్ల ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడిని నివారించేందుకు గతంలో క్వారీగా ఉపయోగపడిన సుమారు 35 ఎకరాల ప్రదేశాన్ని స్థానిక పురపాలక సంఘానికి ఉచితంగా ఇచ్చి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు దోహదపడింది. అందుకే పట్టణ పౌరుల కృతజ్ఞతాసూచకంగా కె.సి.పి. మేనేజింగ్ డైరెక్టర్ వి.లక్ష్మణదత్తును మాచర్ల పట్టణ డెవలప్‌మెంట్ కమిటీ గౌరవ అధ్యక్షునిగా ఎన్నిక చేసుకున్నారు. వేలాదిమంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న మాచర్ల కె.సి.పి. కార్మికుల సంక్షేమం కోసం ఇతోధిక ప్రాధాన్యమిస్తోంది. కాలనీలు నిర్మించి, ఉద్యోగుల పిల్లలకు విద్య, వైద్య సౌకర్యాలను కలుగజేస్తోంది. కార్మిక కుటుంబాలలో మహిళలకు అక్షరదీప్తి, కుట్లు, అల్లికలు వంటి



పనులను నేర్పి మహిళాభ్యుదయం కోసం శ్రీమతి దుర్గాంబ రామకృష్ణ మహిళా మండలి పనిచేస్తోంది. ప్రస్తుతం మేనేజింగ్ డైరెక్టర్ వి.ఎల్.దత్తు, ఆయన సతీమణి ఇందిరా దత్తుల ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కె.రంగనాధసాయి పర్యవేక్షణలో కె.సి.పి. వేగంగా పురోగమిస్తోంది.

# డి.కృష్ణ

ప్రొప్రయిటర్ రవికలర్ స్టూడియో

ఎం.ఆర్.ఒ. ఆఫీస్ రోడ్, నాదెండ్ల.

వీడియో షూటింగ్ మాప్రత్యేకత

స్పాట్ మిక్సింగ్ జెనిఫ్లక్స్ మిక్సింగ్ స్పెషల్‌గా చేయబడును.

---

శతాబ్ది స్పెషల్‌కు అభినందనలతో...

# నడింపల్లి వెంకటేశ్వరరావు

విద్యాకమిటీ ఛైర్మన్, మండల కమిటీ మెంబర్

హెచ్.ఎం.: **కె. ఆదిలక్ష్మి**

మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాల

బండారుపల్లివారిపాలెం, (సాతులూరు), నాదెండ్ల (మం),

గుంటూరు (జిల్లా), ఫోన్: 44578

---

శతాబ్ది స్పెషల్ సందర్భంగా ప్రజలందరికీ
నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ...

# వాసవి హైటెక్ కేబుల్స్

ఆర్యవైశ్య కళ్యాణమండపం ఎదురు, చిలకలూరిపేట.

మేనేజింగ్ పార్ట్‌నర్స్ : లయన్ ఆలపాటి ఆంజనేయులు,
టి.సూర్యనారాయణరెడ్డి

---

మిలీనియం సంవత్సర శుభాకాంక్షలతో...
అందరికీ విద్య! అందరికీ ఆరోగ్యం!! అందరికీ విజ్ఞానం!!!

# యునెస్కో క్లబ్ ఆఫ్ కనగాల

రుచికి, శుచికి నేతి
మిఠాయిలు మరియు
అన్ని రకములు దొరుకు
ఏకైక స్వీట్ షాప్.

ప్రత్యేకంగా
డోర్ డెలివరీ
సౌకర్యం కలదు

పి. రమేష్, డైరెక్టర్

**రమేష్ స్వీట్స్**, రైల్‌పేట, రేపల్లె.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు

# పూటుకూరి వెంకట నారాయణ

గుంటూరు రోడ్, డి.నెం.15-1-34,
నర్సరావుపేట, -522 601 గుంటూరు (జిల్లా).
ఫోన్: ఆఫీస్:22110, రెసి:22430

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# A.P.N.G.O s Association

Town unit, Narasarao pet, Guntur Dt.

ప్రెసిడెంట్
**కృష్ణమోహన్**

సెక్రటరీ
**ఎన్.రేణుకాప్రసాద్**

---

స్థాపితం: 1993

21వ శతాబ్దానికి స్వాగతం పలుకుతూ..., శుభాకాంక్షలతో

# విద్వాన్ పబ్లిక్ స్కూల్

పోస్టాఫీసు ప్రక్కన, అచ్చంపేట, గుంటూరు జిల్లా

ఎల్.కె.జి. నుండి 10వ తరగతి వరకు
అనుభవంగల ఉపాధ్యాయులచే క్రమశిక్షణతో కూడిన విద్యను బోధిస్తున్న
ఏకైక సంస్థ. గత ఆరు సంవత్సరాలుగా 7, 10 తరగతులలో అత్యుత్తమ
ఫలితాలు సాధిస్తున్న సంస్థ.

☎ 46126(R) 46319(O)

డైరెక్టర్ :
యం.శ్రీరామచంద్రారెడ్డి

---

శతాబ్ది స్పెషల్‌కి ప్రత్యేక శుభాకాంక్షలు

# పాస్టర్ జి.రాజన్న

(స్వస్థత వరము, ప్రవచనవరము
వివేచనవరము కలిగియున్న దైవజనుడు)

శ్రీ రామనగర్ కాలని,
ప్రత్తిపాడు గ్రామము
గుంటూరుజిల్లా
- 522 019

ఎయిడ్స్
వ్యాధిగ్రస్తుల కొరకు
ప్రత్యేక ప్రార్థనలు
చేయబడును

రోగులకొరకు
ప్రతి శుక్రవారము
విజ్ఞాపన ప్రార్థనలు
చేయబడును

---

సహస్రాబ్ది ముగిసి 2000 సంవత్సరంలోకి అడుగిడుతున్న
మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు..

మీ...

# గింజుపల్లి రాధాకృష్ణమూర్తి

(మాజీ ఉపసర్పంచ్, 1981-88)

ప్రత్తిపాడు, గుంటూరుజిల్లా.

---



నూతన సంవత్సర శుభాకాంక్షలు

మాజీ ఎం.ఎల్.ఎ. వై. శ్రీనివాసరావు అండదండలతో ఆర్థికంగా ఆదుకొని స్థానికంగా గెలిపించిన యారం ప్రతాప్‌రెడ్డిగార్కి సర్పంచి కొమ్మారెడ్డి బాలజోజిరెడ్డిగారికి మరియు నా సెగ్మెంట్ ఓటర్లకు 2000 సం॥ శుభాకాంక్షలు

# తోకల ప్రకాశరావు

ఎం.పి.టి.సి.

రెంటచింతల, గుంటూరుజిల్లా

# ఆంధ్రప్రదేశ్ రూపురేఖలనే తీర్చి దిద్దిన నాగార్జునసాగర్ ప్రాజెక్ట్



**పుట్టుపూర్వోత్తరాలు :** 775 మైళ్ళ నిడివి, 97,050 చదరపు మైళ్ళ పరీవాహక ప్రాంతం గల కృష్ణానదిపై ఆంధ్రరాష్ట్రంలో ఆనాటి కృష్ణా జిల్లాలోని పులిచింతల వద్ద డామ్ కట్టాలనే ప్రతిపాదన 1903లో వచ్చింది. 1930వ సంవత్సరంలో ఆనాటి హైద్రాబాద్ ప్రభుత్వం ఈనాటి నాగార్జునసాగర్ డామ్ స్థలం వద్ద పరిశీలించి మద్రాస్ ప్రభుత్వంతో కలిసి సంయుక్తంగా ఒక పథకాన్ని అమలు పరచాలనే మలి ప్రతిపాదన చేయటం జరిగింది. దానికి మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయలేదు. ఆతదుపరి బ్రిటీషు పాలకులు కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టును ప్రతిపాదించడం జరిగింది. దానిని ప్రణాళికలో చేర్చటానికి ఆనాటి హైద్రాబాద్, మద్రాస్ రాష్ట్రాలు, రంగారెడ్డి- రాజాజీ ప్రభుత్వాలు అంగీకరించాయి. రాయలసీమ, తెలంగాణ కరువు ప్రాంతాల ప్రాజెక్టులను వెనక్కునెట్టి ప్రధానంగా మద్రాసుకు నీటి సరఫరాను దృష్టిలో పెట్టుకుని ప్రతిపాదించిన విషయాన్ని కమ్యూనిస్టు నాయకులు బయట పెట్టారు. ఎ.ఎన్. కోస్లా కమిటీ కూడా ఆవిషయాన్ని వెల్లడించింది. నందికొండ ప్రాజెక్టుకు, శ్రీరాంపాదసాగర్‌ను పోటీపెట్టి అటు, ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాలు నందికొండ ప్రాజెక్టును ప్రక్కకు నెట్టాయి. పార్లమెంట్‌లో ఆనాటి ప్రతిపక్షనాయకుడు సుందరయ్య ప్రభుత్వంపై వత్తిడి తేవడం, దానికితోడు ఆంధ్రలో కమ్యూనిస్టుల నాయకత్వాన ప్రజలు పోరాడి ఆప్రతిపాదనలను త్రిప్పికొట్టి ఆందోళన చేసి సాధించుకున్నదే నందికొండ ప్రాజెక్టు. తర్వాత నాగార్జునసాగర్‌గా నామకరణం చేయబడ్డ ఈబహుళార్ధ సాధక ప్రాజెక్టు ఆంధ్ర, తెలంగాణాలకు నారుబోసి నీరుపెట్టింది. ఆనాటి కృష్ణాజిల్లాకు చెందిన ముక్త్యాల రాజైన వి.ఆర్.జి.కె. మారుతీప్రసాద్ కూడా డామ్ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించి అమలు చేయటానికి అవిరళ కృషిసల్పారు.

### నిర్మాణ సాంకేతిక విశేషాలు

కృష్ణానది పుట్టిన దగ్గరనుండి 600 మైళ్ళ దూరాన గుంటూరు జిల్లా కొంత భాగంలో, నల్గొండ జిల్లా కొంత భాగంలో 15,956 పొడవుగల డ్యామ్ ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలకు వారధిగా నిర్మించబడింది. డ్యామ్ మధ్యభాగం కాంక్రీటు డ్యామ్‌గా 409 అడుగుల ఎత్తు, 4756 అడుగుల పొడవు కలిగివుంది. అటు, ఇటు యర్త్ డ్యామ్‌లు 85అడుగుల ఎత్తు, 8400 పొడవు (ఎడమకట్ట), 85 అడుగుల ఎత్తు, 2800 పొడవు కుడి యర్త్ డ్యామ్ కొలతలు కలిగిఉన్నాయి. వరదనీరు వదిలేందుకు 26 స్పిల్‌వేగేట్లు, విద్యుత్ ఉత్పత్తికి 8పెన్‌స్టాక్స్, కుడికాలువ ద్వారా నీరు వదిలేందుకు 3స్లూయిస్‌లు, ఎడమ కాలువ ద్వారా నీరు వదిలేందుకు 2 స్లూయిస్‌లతో పాటు 27 అడుగుల వ్యాసార్థంతో, 2,590 పొడవుగల డైవర్షన్ కమ్ ఇరిగేషన్ 'టన్నల్' కొండను త్రవ్వి సొరంగ మార్గంలో నిర్మించబడింది. ఈమొత్తం ప్రాజెక్టు వ్యయం అంచనా 323 కోట్ల రూపాయలు కాగా, సకాలంలో నిధులు కేటాయింపులు జరగనందున ఖర్చు వెయ్యికోట్లకు చేరింది.

### ప్రపంచ వ్యాప్తంగా ప్రాధాన్యత

350 మంది ఇంజనీర్లు, 450 మంది అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, 4వేల మంది సాంకేతిక నిపుణులు, 40వేల మంది అన్‌స్కిల్డ్ కార్మికులు మొత్తం 44,850 మంది ప్రతిరోజూ సంవత్సరాల తరబడి పనిచేసి నిర్మించబడిన మానవ నిర్మిత మహాసాగరం నాగార్జునసాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టు. ప్రపంచంలోకెల్లా (పెద్ద గుండ్ల బండ రాళ్ళతో) ఎత్తైన కాంక్రీట్ డ్యామ్ నాగార్జునసాగర్. ఘనపరిమాణలోనూ, రిజర్వాయర్ కెపాసిటీలోనూ 3వ స్థానంలో వుంది. 5.35 మిలియన్ క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ ఘనపరిమాణం కలిగి, 11,558 క్యూబిక్ మీటర్ల పెద్ద రిజర్వాయర్ కలిగియుండి, 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో భారతదేశంలో ఇతర డ్యామ్‌లతో పోల్చినపుడు ప్రథమస్థానంలో ఉంది. 124.7 మీటర్ల డ్యామ్ ఎత్తు కలిగియుండి, 22లక్షల ఎకరాల సాగునీటి ఆయకట్టు కలిగి భారత దేశంలో ద్వితీయ స్థానం ఆక్రమించింది.

### రాష్ట్ర పురోభివృద్ధికి బాటలు

20లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తూ ఏటా 30లక్షల టన్నులకు పైగా ఆహార ధాన్యాలు, వాణిజ్యపంటలు పండేందుకు దోహదపడుతుండగా, ఏటా 500 కోట్ల రూపాయలకుపైగా ఆదాయం వస్తోంది. నల్గొండ, ఖమ్మం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వచ్చాయి. ఏటా 6నెలలకుపైగా 1000 మెగావాట్ల విద్యుత్ తయారుచేస్తూ రాష్ట్రం పారిశ్రామికంగా ముందడుగు వేయటానికి దోహదపడుతోంది. విద్యుత్‌శ్చక్తి ద్వారా రోజుకు 7కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తున్నది. ఈ రిజర్వాయర్ ద్వారా 100 క్వింటాళ్ళ చేపలు పెంచబడి కలకత్తాకు ఎగుమతి చేయబడుతున్నాయి. ప్రపంచ పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన ఈ నాగార్జునసాగర్‌కు శంకుస్థాపన చేస్తూ ఆనాటి మన ప్రధాని శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పలికిన మాటలను గుర్తుకు తెచ్చుకుందాం. "ఈనాగార్జునసాగరానికి నేనిచ్చట జరిపే ఈశంకుస్థాపనను పవిత్ర కార్యంగా పరిగణిస్తున్నాను. ఇది భారత సౌభాగ్యమందిరానికే శంకుస్థాపన. ఈనాడు మనం అసేతు హిమాచల పర్యంతం నిర్మించుకుంటున్న మన దేవాలయాలకిది చిహ్నం" అని నెహ్రూ అన్నారు.

**- జె.వి.ఎస్. బసివిరెడ్డి,**

'ప్రజాశక్తి' విలేకరి, మాచర్ల.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు...

"బాలుడు నడవవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు వృద్ధుడైనను దానినుండి తొలగిపోడు" మంచి నడవడికి... అత్యున్నత ప్రగతికి....

# విధాన్ పబ్లిక్‌స్కూల్

శారదాకాలనీ, 30వ లైను, గుంటూరు

**L.K.G. to 10th T.M & E.M.**

Principal: N. Srinivasa Rao

PH: (R) 233 804 M.A. B.Ed. P.G.D.P.M. B.L.,

మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు విద్యార్థినీ విద్యార్థులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ...

మీ

# పి. దయారత్నం

మండల విద్యాశాఖాధికారి

పెదనందిపాడు

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# శరణ్య రెసిడెన్షియల్ స్కూల్

రామిరెడ్డిపేట, నరసరావుపేట,

గుంటూరుజిల్లా. ఫోన్: 27098

6 నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియం

డైరెక్టర్: పి. శౌరెడ్డి

M.Sc., B.Ed.

## నూతన శతాబ్ది శుభాకాంక్షలు

**సాల్వేషన్ ఆర్మి చర్చి**

కొల్లిపర, గుంటూరు జిల్లా

సిహెచ్. దేవదాసు, కోర్ ఆఫీసర్

**ఎల్లిఎం చర్చి**

కొల్లిపర మైఖేల్ డైరెక్టర్

కొల్లిపర

**ది ఇమ్మానియేల్ బైబిల్ మిషన్**

ఈమని మోహన్‌రావు (పాస్టర్)

కొల్లిపర,

గుంటూరు జిల్లా

**ఆంధ్రా ఇవాంజెలికల్ లూథరన్ సంఘం**

రెవ : యాళ్ళ సాల్మాన్‌రాజు

దావులూరి ప్యారిష్

కొల్లిపర, గుంటూరు జిల్లా

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో......

**శ్రీ కల్లూరి శ్రీనివాసరావు**

తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు

తిమ్మాపురం,

ప్రత్తిపాడు మండలం

**శ్రీ జాష్టి మోహన్‌ప్రసాద్**

తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు

పెదనందిపాడు, గుంటూరుజిల్లా.

శ్రీ మాకినేని పెదరత్తయ్య

ప్రత్తిపాడు ఎం.ఎల్.ఎ.

**శ్రీ గుంటుపల్లి వెంకట అప్పారావు**

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు

గొట్టిపాడు

గుంటూరుజిల్లా.

**శ్రీ పమిడి వెంకటరావు**

తెలుగుదేశం పార్టీ యువత

మండల అధ్యక్షులు

ప్రత్తిపాడు

గుంటూరుజిల్లా

234

# నాపరాయికి ప్రసిద్ధి పల్నాడు

నవనాగరిక ప్రపంచానికి నాపరాయిని, పాలిష్ రాయిని అందిస్తున్న పల్నాడులో నేడు ఈపరిశ్రమ సిరులు పండిస్తున్నది. బ్రిటీష్ వలస పాలకుల నుండి భారత దేశం విముక్తి చెందక ముందు నుండే ఈప్రాంతంలో నాపరాయి పరిశ్రమ నడిచింది. 1930వ దశకంలో ఈప్రాంతంలోని వారు రెవెన్యూ భూముల నుండి నాపరాయి త్రవ్వకాలకు బ్రిటీష్ వారి నుండి అనుమతి పొందిన క్వారీలు అనేకం వున్నాయి. 1950కి ముందు అంతగా అభివృద్ధి చెందక పోయినప్పటికీ, 1960వ దశకం నుండి ఈపరిశ్రమ బాగా పుంజుకుంది. అనేక మందిని ఈనాపరాయి పరిశ్రమ కోటీశ్వరులను చేసింది. మాచర్ల కేంద్రంగా ఉన్న పల్నాడు ప్రాంతంలో సుమారు 30గ్రామాలలో వేలాది ఎకరాల విస్తీర్ణంలో నాపరాయి నిక్షేపాలు వున్నాయి. మాచర్ల నుండి శ్రీశైలం వెళ్ళే రహదారికి ఇరువైపులా వున్న తేరాల, పోలేపల్లి, రచ్చమలపాడు, శ్రీరాంపురంతండా ప్రాంతాల్లో ఉన్న క్వారీలను వెస్ట్‌సైడు, రైట్‌సైడు క్వారీలుగా పిలుస్తుంటారు. వీటితోపాటు మాచర్ల మండలంలోని జెట్టిపాలెం, గోలి, మల్లవరం, పశర్లపాడు వంటి గ్రామాలు నాపరాయికి ప్రసిద్ధిగాంచాయి. గత సంవత్సరం తేరాల గ్రామం శివారులో వున్న కొన్ని క్వారీలలో అటవీ అధికారులు రిజర్వుఫారెస్ట్ భూమిపేరుతో నాపరాయి తవ్వకాలను నిలిపివేశారు. కేవలం వర్షాధారంపై ఆధారపడి జీవించే పల్నాడులో నావరాయి పరిశ్రమ వేలాది మందికి జీవనాధారంగా నిలిచింది. ముడి నాపరాయిని మెషిన్‌లతో అరగదీసి నలుపు, తెలుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగు రాళ్ళను తయారు చేసి దేశ, విదేశాలకు సైతం ఇక్కడ నుండి ఎగుమతి చేస్తున్నారు. దీంతో ఈప్రాంతంలో అనేక పాలిషింగ్ యంత్రాలు కూడా వెలిశాయి.

నావరాయి, పాలిష్‌రాయి పరిశ్రమలలో సుమారు 10వేల మంది కార్మికులు జీవనం సాగిస్తున్నారు. సాలీనా ఇక్కడ నుండి సుమారు 4కోట్ల చదరపు అడుగుల రాయిని ఉత్పత్తి చేస్తున్నారు. ఈరాయిని సామాన్య, మధ్యతరగతి ప్రజలు విరివిగా ఇళ్ళ నిర్మాణానికి, బండ వరుసకు ఉపయోగిస్తున్నారు. అంతేకాకుండా రోడ్లు, కాలువల నిర్మాణానికి కూడా ఉపయోగిస్తున్నారు. సాగర్ కుడి, ఎడమ కాల్వల నిర్మాణానికి లక్షలాది చదరపుటడుగుల నాపరాయిని వినియోగించారు. నాపరాయి పరిశ్రమ వలన మైనింగ్, కమర్షియల్, రెవెన్యూ శాఖలకు ఫీజుల రూపంలో కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జమ పడుతున్నాయి. ఈపరిశ్రమ వల్ల పల్నాడుకు 12నుండి 15 కోట్ల రూపాయల వరకు ఆదాయం వస్తుంది.

## కట్టు బానిసలుగా కార్మికులు

వలసపాలకుల పాలన అంతమై 52ఏళ్ళు గడిచినా నేటికీ నవనాగరిక ప్రపంచ నిర్మాణానికి నావరాయిని అందిస్తున్న ఈ కార్మికులు కట్టుబానిసలుగానే జీవిస్తున్నారు. క్వారీలలో ప్రత్యక్షంగా పనిచేసే కార్మికులు, మూడుబాడు తీసేకార్మికులు, బాడు కూలీలు మినహాయించి మిగిలిన రెండు రకాల కార్మికులు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తుంటారు. బాడు కార్మికులు మాత్రం రోజువారీ కూలిపై పనిచేస్తుంటారు. బాడు కార్మికులుగా స్త్రీలు, బాలకార్మికులు పనిచేస్తుంటారు. ఇందులో రాయి కొట్టే కార్మికులు నాపరాయి ఉత్పత్తిలో నైపుణ్యంగల వారు. వీరు రాయి పొరలను లేపి, ముక్కచీల్చి, కావలసిన సైజుల్లో రాయిని తయారు చేస్తారు. ఈక్రమంలో వీరు అనేక రకాల ప్రమాదాలకు గురౌతుంటారు. దీనికి తోడు అనేక మంది కార్మికులు యజమానులవద్ద నుండి తమ అవసరాలకు తీసుకున్న డబ్బును యజమానులు అప్పులుగా ఉంచి వారిని తమ వద్ద నుండి మరొకరి వద్దకు పనికి వెళ్ళనివ్వకుండా కట్టుబానిసలుగా చేసుకుంటారు. కార్మికునికి, యజమానికి ఎదైనా తేడా వస్తే, కార్మికుడు మరో యజమాని వద్ద పనిచేయాలంటే, ఆయజమాని కార్మికుడు చెల్లించవలసిన అప్పును చెల్లించి కొత్త యజమాని కార్మికుడిని తన అధీనంలో ఉంచుకుంటాడు. ఈవిధంగా 80శాతం కార్మికులు యజమానుల వద్ద కట్టుబానిసలుగానే జీవిస్తున్నారు. వెట్టి చాకిరీ విధానం రద్దు చట్టం 1976లోనే వచ్చినా అది ఇక్కడ అమలు జరిగిన దాఖలు లేవు. బాలకార్మిక వ్యవస్థ రద్దుచట్టం 1986లో చేసినా వేలాదిమంది బాలకార్మికుల బ్రతుకులు ఈ నాపరాయి క్వారీలలో బండలుగా మారుతున్నా, ఏచట్టంకాని, ప్రభుత్వం కాని వారిని పట్టించుకొన్న పాపానపోలేదు. కొండల మధ్య, అడవులలోనూ, క్వారీల ప్రక్కనే చిన్ని చిన్న పాకలు వేసుకుని, విషపు జంతువుల మధ్య జీవనం సాగిస్తున్నారు. అక్కడ కనీసం విద్య, వైద్య, వసతిలేక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ జీవిస్తున్నారు. వీరిలో అత్యధికులు బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు చెందినవారే. వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవీ దరిచేరవు. కనీస వేతనాలు కాని, కార్మిక చట్టాలు కానీ వర్తించవు. వేలాది మంది ఈనాపరాయి పరిశ్రమలో పనిచేస్తున్నా ప్రభుత్వం ఏనాడు వీరి సంక్షేమం గురించి ఆలోచించిన పాపాన పోలేదు.

## ఆధునిక యంత్రాలతో ఉపాధి కోల్పోతున్న కార్మికులు

1930వ దశకం నుండి 1990వ దశకం వరకు నాపరాయి క్వారీల నుండి పూర్తిగా మానవ శ్రమశక్తిపైనే ఆధారపడి ఉత్పత్తి చేశారు. కానీ 1990వ దశకంలో నూతన సాంకేతిక యంత్ర పరిజ్ఞానం నాపరాయి క్వారీలలో ప్రవేశించి కార్మికుల ఉపాధిని దెబ్బతిస్తున్నది. దీంతో వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోవలసి వచ్చింది. ఒకప్పుడు క్వారీలో రాయి పొరలపై ఉన్న రద్దును బాడు కూలీలచేత తీయించేవారు. నేడు ఆవనిని లోడర్స్, ప్రొక్లయినర్స్‌చేత తీయిస్తున్నారు. కార్మికులు రంధ్రాలు వేసి బ్లాస్టింగ్ చేసే ప్రక్రియలో, కంప్రెషర్ ద్వారా డ్రిల్లింగు చేసి బ్లాస్టింగ్ చేస్తున్నారు. అంతేకాకుండా నాపరాయి పొరలను చీల్చి కావలసిన సైజులలో కటింగ్ చేసేందుకు మెషిన్‌లు వాడుతున్నారు. యంత్రాలను ఉపయోగించి తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను ఆర్జించవచ్చునే భావనతో యజమానులు వీటిని ఉపయోగించి ఉత్పత్తి చేస్తున్నారు. దీనివల్ల రాయికొట్టే, బాడుమోసే వేలాది మంది కార్మికులు ఉపాధి కొల్పోయారు.

నవనాగరిక ప్రపంచ నిర్మాణానికి నావరాయి అందించి, తమ జీవితాలను సమిధలుగా అర్పిస్తున్న ఈ కార్మికులకు పక్కా ఇళ్ళనిర్మాణం, విద్య, వైద్యం, కనీసవేతనాలు, కార్మిక చట్టాలు అమలయ్యే విధంగా చూడాలి. ఉపాధి గ్యారంటీ, బాలకార్మికులకు విముక్తి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**- జె.వి.ఎస్. బసివిరెడ్డి,**

**'ప్రజాశక్తి' విలేకరి, మాచర్ల.**

# అర్ధ శతాబ్దిలో అందుకోలేని ఎత్తుకు...

నలభై అయిదు సంవత్సరాల క్రితం ఆయన ఒక అతి సామాన్యమైన వ్యక్తి. కేవలం 15 రూపాయలు జీతంతో జీవితాన్ని ప్రారంభించాడు. విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు ఆయనను వెన్నంటాయి. కేవలం వంద రూపాయిలతో ప్రారంభించిన వక్కపొడి వ్యాపారం నేడు సంవత్సరానికి 26 కోట్ల రూపాయలు టర్నోవర్‌కు చేరుకుందంటే వ్యాపార ఎదుగుదల వెనుక ఒక వ్యక్తి కృషి, పట్టుదల, నిరంతర శ్రమ ఏ విధంగా వుందో విశదమవుతుంది. నేడు విందు, వినోదం, పెళ్ళి, పేరంటం అన్నింటిలో కనిపించేది ఆ వక్కపొడే. ఆ వ్యక్తి పేరు గ్రంథి సుబ్బారావు. ఆ సంస్థ పేరు క్రేన్ వక్కపొడి. ఈ సంస్థ నుంచి ఆవిర్భవించి ఆయన కుమారుడు జి.వి.ఎస్.ఎల్.కాంతారావు ఆధ్వర్యంలో నడిచే విరాట్ క్రేన్ నుంచి ఉత్పత్తి అయ్యే 'క్రేన్ గుట్కా' నేడు దేశంలో అత్యంత డిమాండ్ వున్న ఉత్పత్తి. కొన్ని సంస్థలు ఆవిర్భవించి జిల్లాల పేరు ప్రతిష్ఠలు ఇనుమడింప చేస్తాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో వక్కపొడి వ్యాపారం, దేశవ్యాప్తంగా గుట్కా వ్యాపారం చేసే 'క్రేన్' సంస్థలు కారణంగా గుంటూరు జిల్లా విశిష్ఠత దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చింది. 1957లో కేవలం వంద రూపాయిల పెట్టుబడితో సుబ్బారావు వక్కపొడి వ్యాపారం ప్రారంభించారు. 'నూరు రూపాయిల పెట్టుబడితో చేయదగ్గ వ్యాపారం వక్కపొడిని మించింది లేదనిపించింది. ఐదు శేర్ల వక్కలు కొని వాటిని ముక్కలుగా చేసి, సన్నగా తరిగిన కొబ్బరి, కొన్ని సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి నేను స్వయంగా పొట్లాలు కట్టి ప్రతి షాపుకు వెళ్ళి అమ్మేవాడినని' సుబ్బారావు తన వ్యాపార ప్రారంభం గురించి చెపుతారు. ఏ వ్యాపారమైనా, పైగా వినియోగదారుడు ఉపయోగించే వస్తువు తయారు చేసే సంస్థలకు ప్రచారం లేనిదే ఆ వస్తువులు మార్కెట్‌లో అమ్ముడుపోవు. 'నాకు ఆనాడు ప్రచారం కోసం రిప్రజెంటేటివ్‌లను నియమించే స్థోమత లేదు. అందుచేత ఒక మిమిక్రీ ఆర్టిస్టుని తీసుకుని ఒకరోజు నాగార్జునసాగర్ డ్యాం చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్ళి అతని చేత పొట్లాలు ఉచితంగా పంచి పెట్టారు. రేకులపై స్టెన్సిల్ కట్ చేసి గోడలపై ఇంకుతో ముద్రించి క్రేన్ ప్రచారం ప్రారంభించాను. ఈ విధంగా పల్నాడు పలు ప్రాంతాలలో ప్రచారం చేసి ఒంగోలు, విజయవాడ, నెల్లూరు ఇలా ఆంధ్ర అంతా తిరిగాను. వ్యాపారం పెరిగిన తరువాత రిప్రజెంటేటివ్‌లను నియమించాను. 1976వ సంవత్సరంలో తమిళనాడులో శాఖ నేర్పరచాను' అన్నారు సుబ్బారావు.



గ్రంధి సుబ్బారావు

కర్ణాటకలోని మల్నాడు ప్రాంతంలోని 'వక్క' వక్కపొడి తయారీకి బాగుంటుందని చెపుతారు. వక్క పక్వానికి రాగానే కోయని పక్షంలో దాని రూపు, రుచి, వాసన మారిపోతుంది. వక్క సుగంధ ద్రవ్యాలు, మెంథాల్, ఎడిబుల్ ఆయిల్ చేర్చి వక్కపొడి తయారుచేస్తారు. దానిని కలిపే నిష్పత్తే ఆ వక్కపొడి రుచి, వాసనను నిర్ణయిస్తుంది. అదే మార్కెట్‌ను కలుగచేస్తుంది. వక్కపొడి పొట్లాలను మెషిన్ ప్యాకింగ్ ప్రారంభించి 'క్రేన్' సంస్థ 84, 85 సంవత్సరాలలో ఢిల్లీ నుంచి యంత్రాలు తర్వాత మరింత ఆకర్షణీయంగా, ఆధునిక జీవనానికి తగ్గట్టుగా వుండేందుకు తైవాన్ నుంచి పొరిస్టర్ ప్యాకింగ్ మెషినరీ దిగుమతి చేసుకొన్నారు. 'క్రేన్' సంస్థ మూడు వందల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నది. వీరిలో అధిక శాతం మహిళలు ప్రావిడెంట్ ఫండ్, ఇ.ఎస్.ఐ. వంటి సకల సదుపాయాలు సంస్థ కల్పిస్తుంది. 'క్రేన్' నుంచి అతి త్వరలో ఐదు రూపాయిలతో 'సిల్వర్ సుపారి' పేరుతో ప్రీమియం ప్యాకింగ్‌తో నూతన ఉత్పత్తులను అతి త్వరలో ప్రారంభిస్తున్నట్టు క్రేన్ అధినేత గ్రంథి సుబ్బారావు చెప్పారు. 'గతలో ఏ ఉత్పత్తి అమ్మకానికైనా నాణ్యత ప్రధానం. కాని నేడు ఇది చివరిస్థానంకు చేరుకుంది. ప్రస్తుతం ప్రచారం, ప్యాకింగ్ తీరు, మధ్య దళారీ, లాభం, నాణ్యతలు ఒకదానివెంట ఒకటి ఒక ఉత్పత్తి అమ్మకానికి దోహదం చేస్తున్నాయని సుబ్బారావు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. క్రేన్ వ్యాపారం సంవత్సరానికి 75 కోట్ల రూపాయల టర్నోవర్ చేస్తున్నది. విరాట్ క్రేన్ గ్రూప్‌లో విరాట్ క్రేన్, దుర్గా డెయిరీ, విజేత డిటర్జంట్స్, విలాస్ ఫైనాన్స్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థ అధిపతి క్రేన్ సుబ్బారావు కుమారుడు కాంతారావు. ఈయన 'క్రేన్' వ్యాపారాన్ని మరింత వృద్ధి చేశారు. 'వక్కపొడికి ఇక గ్రోత్ రాదు. ఎందుకంటే గుట్కా వాడకం బాగా పెరిగింది. కాలేజి పిల్లలు సైతం గుట్కా వాడుతున్నారు. ఫలితంగా ఏ వక్కపొడి వాడకం అయినా తగ్గుతున్నది. దక్షిణ భారతదేశంలో క్రేన్ గుట్కాకు ప్రత్యేక స్థానముంది. దేశంలో మొట్టమొదటిసారిగా గుట్కా పబ్లిక్ ఇష్యూకు వెళ్ళింది తామే' అని క్రేన్ అధినేత సుబ్బారావు చెప్పారు.

ఆర్థిక స్థోమత ఉండి చదువుకున్న యువతరం పరిశ్రమలను స్థాపించి, 'స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని, ప్రభుత్వం కూడా వీరికి సహాయ సహకారాలు అందించాలని శ్రీ గ్రంథి సుబ్బారావు సూచించారు.

ప్రభుత్వం మద్యపానం పెట్టి ప్రజలను బెగ్గర్లుగా తయారు చేస్తుందని, ప్రభుత్వం ప్రజలకు పని కల్పించి, వారి ఆదాయాలను పెంచాలని, అప్పుడే వారి పిల్లలను చక్కగా చదివించుకొని మంచి పౌరులను సమాజానికి అందిస్తారన్నారు. ఉదాహరణకు పూర్వం రాజస్థాన్‌లో జోధ్‌పూర్ మహారాజు కరువు సమయాలలో ప్రజలకు పనిలేనపుడు ఉమేథ్ పాలెస్, చిత్రా పాలెస్ అని రెండు కట్టడాలను ఖజానాలోని డబ్బుతో కట్టించారని ఆయన చెప్పారు. ప్రభుత్వం తల్చుకుంటే జరగనిది ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు కనీస అవసరాలు "కూడు, గూడు, గుడ్డ" ఈ మూడు తీర్చటం ప్రభుత్వం బాధ్యతని ప్రజలకు కనీస అవసరాలు లేకపోగా ఒక్కపూట కడుపు నిండా తిండి లేక తమ పిల్లలను పనులకు పంపిస్తున్నారని, బాలకార్మికుల చేత పని చేయించవద్దని చెప్పి ప్రభుత్వ జి.ఒ.లు ఈ పరిస్థితి రావటానికి కారణాలను సమీక్ష చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సరళీకరణ విధానాల వల్ల ఈనాడు రైతులు, సామాన్యజనం పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈరోజు ప్రతి పౌరునికి ఏడువేల అప్పును ప్రభుత్వం ప్రసాదించిందని సామాన్యుడు బ్రతికే రోజులు పోయాయని ప్రభుత్వం ఈ సమస్యల పట్ల శ్రద్ధ చూపి ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు.

మిలీనియం శుభాకాంక్షలతో...

## యు.టి.ఎఫ్. రేపల్లె డివిజన్

రేపల్లె, గుంటూరుజిల్లా.

| | |
|---|---|
| కె.వి. సత్యనారాయణరావు | యు.టి.ఎఫ్. జిల్లా కార్యదర్శి |
| వి. చంద్రశేఖరరావు | అధ్యక్షులు |
| పి.వి.వి. ప్రసాద్ | కార్యదర్శి, రేపల్లె రూరల్ మండలశాఖ |
| బి.వి. బ్రహ్మారావు | అధ్యక్షులు |
| కె.ఎల్.వి.ఎన్.ఎస్. ప్రసాద్ | కార్యదర్శి, రేపల్లె పట్టణశాఖ |
| యెల్లావుల శ్రీనివాసరావు | అధ్యక్షులు |
| జాలాది విల్సన్‌పాల్ | కార్యదర్శి, నగరం మండల శాఖ |
| వై. శేషతల్పసాయి | అధ్యక్షులు |
| కె. కోటేశ్వరరావు | కార్యదర్శి, నిజాంపట్నం మండలశాఖ |

మీరు సత్యమును గ్రహించెదరు. సత్యము మిమ్ము స్వతంత్రులను చేయును. యోహాను : 8:32

క్రిస్టమస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు

## సెయింట్ పాల్స్ చర్చి

ఫాదర్ : గోవిందు బాలస్వామి

ఆర్.సి.ఎం. చర్చి,

పాతరెడ్డిపాలెం

చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా.

WITH BEST COMPLIMENTS...

## M. JOHN PETER

Principal

## HIRD JUNIOR COLLEGE FOR WOMEN

NARASARAO PET, GUNTUR (Dist.)

## ది ఎంప్లాయిస్ రిక్రియేషన్ హోం

కొల్లూరు, గుంటూరుజిల్లా.

కొల్లూరు మండల పరిధిలోగల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఇట్లు

పాలకవర్గం,

ఎంప్లాయిస్ రిక్రియేషన్ హోం, కొల్లూరు

క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

"సారే జహాసే అచ్ఛా హిందుస్తాన్ హమారా"
అన్న కవి గీతాన్ని మనసా వాచా గౌరవించుదాం.
భిన్నత్వంలో ఏకత్వంతో ప్రపంచ దేశాల్లో సగర్వంగా
తలెత్తుకుంటున్న భారత దేశ ఐక్యతకై ప్రతిష్టతకై
కలిసికట్టుగా కృషిచేద్దాం.

## అంబటి మధుమోహనకృష్ణ ఎం.ఏ., ఎం.కాం.,

బి.జె.పి. జిల్లా కార్యవర్గ సభ్యులు

మంగళగిరి నియోజకవర్గం, గుంటూరుజిల్లా

ఫోన్: మంగళగిరి:34777, 34888

విజయవాడ 477908, 474831

సెల్: 098481-10107

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

# కె. శ్యాంబాబు

వార్డెన్, బి.సి. హాస్టల్

తూబాడు, నాదెండ్ల (మం), గుంటూరు (జిల్లా).

---

సహస్రాబ్ది శుభాకాంక్షలతో

ఫోన్ నెంబర్లు: ఆఫీస్: 90272

ఇల్లు: 290488, 290472

ఎ. మోహనరావు ఎ. బ్రహ్మాండరావు

# శ్రీ ఆలపాటి స్టోన్ క్రషర్

పెట్రోలు బంకు ఎదురు, పేరేచర్ల, గుంటూరు-9

1 1/2, 3/4, 1/2, 1/4 డస్టు మరియు గ్రావెల్ సప్లయ్‌చేయబడును.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

290022 (క్రషర్)
290131 (ఆఫీసు)

# శ్రీ రామ స్టోన్ క్రషర్

పెట్రోల్ బంక్ ప్రక్క రోడ్డు

పేరేచర్ల, గుంటూరు - 9

మేనేజింగ్ పార్టనర్

గోరంట్ల సాంబశివరావు

---

*With Best Compliments...* 220840, 232167

# DHARANI AGENCIES

Dealers in: BERGER, ASIAN, NEROLAC & I.C.I. PAINTS

Stadium Road, GUNTUR-3.

---

మిలీనియం ప్రత్యేకత సందర్భంగా చిలకలూరిపేట పట్టణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ

మీ

# గుర్రం సాంబశివరావు

అధ్యక్షులు: ఆర్యవైశ్యసంఘం

ఉపాధ్యక్షులు: తెలుగుదేశంపార్టీ & లయన్ చిలకలూరిపేట,

గుంటూరుజిల్లా

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

విద్యాసంస్థ ప్రారంభిస్తూనే అతిస్వల్ప వ్యవధిలో

ఎంసెట్-99 నందు **15** ర్యాంకులు సాధించిన విద్యాసంస్థ

# శ్రీ హంస ఎడ్యుకేషనల్ అకాడమీ

శ్రీ వెంకటేశ్వరస్వామి గుడివద్ద, రేపల్లె-522 265

సెక్రటరీ & కరస్పాండెంట్: గడ్డం సత్యనారాయణ

డైరెక్టర్స్

పరుచూరి విజయకుమార్, బి.కాం., బి.ఎల్., | జి. రాధాకృష్ణమూర్తి

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# అశోక పబ్లిక్ స్కూల్

పెదనందిపాడు (మం), గుంటూరుజిల్లా

10వ తరగతిలో, 7వ తరగతిలో మా ఫలితాలు

| 10th Class | 7th Class |
| --- | --- |
| 1995-96 -90% | 1992 టు 99 |
| 1996-97 -100% | వరకు |
| 1997-98 -85% | 8 సం॥రాలు |
| 1998-99 -100% | 100% |

1998-99లో ముప్వా అనూష 456/500 మార్కులు పొంది మండలంలో ప్రథమస్థానం కైవసం చేసుకుంది.

- ☆ కేరళ టీచర్స్‌చే ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన
- ☆ అత్యంత మేధాసంపత్తికలిగిన అధ్యాపకులచే విద్యాబోధన
- ☆ వ్యాన్ సౌకర్యం కలదు.

డైరెక్టర్: పోపూరి లక్ష్మీనారాయణ M.A.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు...

# 'తూములూరు' ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం,

తూములూరు, కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

పాలకవర్గ సభ్యులు

**కొల్లి రాఘవరెడ్డి** అధ్యక్షులు

చందు పూర్ణచంద్రరావు వైస్ ప్రెసిడెంట్

| | |
| --- | --- |
| మర్రెడ్డి రామిరెడ్డి | భీమవరపు ప్రేమ సుందరరెడ్డి |
| జొన్నల వెంకట్రామిరెడ్డి | అవుతు వెంకటరెడ్డి |
| దొంతగాని వెంకటప్పయ్య | పాలడుగు సుబ్బారావు |
| పీటా వెంకటస్వామి | సిద్దల మరియకుమారి |
| బాణావతు ధంజ్యానాయక్ | తోట నాగమల్లేశ్వరి |
| మత్తె రాజారావు, | మరియు ఆఫీసు సిబ్బంది |



కొల్లి రాఘవరెడ్డి,
అధ్యక్షులు

# గుంటూరుజిల్లాలో గ్రామపంచాయతీల పరిపాలన- తీరుతెన్నులు



ఆర్. జయప్రకాష్ నారాయణ్ ఎం.ఎ.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుంటూరు జిల్లాకు సాంస్కృతి, విద్యాపరంగా ఒక ప్రత్యేక స్థానమున్నది. అలాగే గ్రామస్థాయి పంచాయతీ పరిపాలనలో కూడా ఒక విశిష్ట శైలి జిల్లాలో కనపడుతున్నది.

గుంటూరుజిల్లాలో 1017 గ్రామ పంచాయతీలకు ప్రకటిత గ్రామపంచాయతీలు 120, అప్రకటిత గ్రామపంచాయతీలు 897 ఉన్నాయి. పరిపాలనా వ్యవస్థ నాలుగంచెలుగా వున్నది. గ్రామస్థాయిలో కార్యనిర్వహణాధికారులు, సర్పంచ్‌లు, మండలస్థాయిలో పంచాయతీల విస్తరణాధికారులు రెండు లేక మూడు మండలాలకు డివిజన్ స్థాయిలో డివిజనల్ పంచాయతీ అధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా పంచాయతీ అధికారుల పాలనాబాధ్యులు. జిల్లాలో 120మంది కార్యనిర్వహణాధికారులు, 21మంది పంచాయతీ విస్తరణాధికారులు, ముగ్గురు డివిజనల్ పంచాయతీ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారి కలరు.

1991 జనాభా లెక్కల ప్రకారం 30.09లక్షలమంది జిల్లాలో వున్నారు. 1018 పంచాయతీలకు గాను 596 గ్రామపంచాయతీలు స్వంత పంచాయతీ కార్యాలయ భవనములు కలిగివున్నవి. 425 గ్రామపంచాయతీలకు రక్షిత మంచినీటి సరఫరా పథకములు వున్నవి. 1998-99 సంవత్సరమునకు సంబంధించి గ్రామపంచాయతీల ఆదాయం 34కోట్లుకాగా వ్యయము 32కోట్లు రూపాయలు.

ప్రజారోగ్యం: పంచాయతీ స్థాయిలో ప్రజారోగ్యం సక్రమంగా వుండునట్లు చూచు బాధ్యత పంచాయతీలదే. అందుకు గాను స్థానికముగావున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో వున్న డాక్టర్ల సహాయము కూడా గైకొనబడును. జన్మభూమి కార్యక్రమముల జయప్రదం చేయుటలో పంచాయతీలు కీలక పాత్ర నిర్వహించినవి. 10విడతల జన్మభూమి కార్యక్రమంలో శానిటేషన్ పద్దు క్రింద గ్రామపంచాయతీలు దాదాపు రు.1.20 కోట్లు ఖర్చుచేశాయి. మెదడు వాపు, యితర అంటువ్యాధుల నిర్మూలనలో కూడా పంచాయతీల సిబ్బంది అధికారులు తమ వంతు బాధ్యత సక్రమంగా నెరవేర్చుచున్నారు.

తాగునీటి వనరులు: జిల్లాలో గ్రామ పంచాయతీలకు స్వంత రక్షిత మంచినీటి సరఫరా పథకములు కలవు. కొన్ని గ్రామపంచాయతీలు త్రాగు నీటికి చెరువులపై ఆధారపడి వున్నవి. త్రాగునీటి వనరులు క్లోరినేషన్ చేయుటకు మరియు సిబ్బంది జీత భత్యములు క్రింద పంచాయతీలు సంవత్సరానికి రు. 4.76 కోట్లు ఖర్చుపెట్టుచున్నవి. ఎండా కాలములో మంచినీటి ఎద్దడి ఉన్న గ్రామ పంచాయతీల యొక్క చెరువులను ముందుగానే అందుబాటులో వున్న కాలువల ద్వారా నీటితో నింపబడి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడబడుచున్నది.

జవహర్ గ్రామ సమృద్ధి యోజన: పూర్వమున్న జవహర్ రోజ్‌గార్‌యోజన పథకమును ప్రభుత్వం వారు జవహర్ గ్రామ సమృద్ధి యోజన పథకంగా మార్చినారు. 199-2000 సంవత్సరానికి గాను రు. 2.67కోట్లు జవహర్ గ్రామ సమృద్ధియోజన పథకము క్రింద గ్రామపంచాయతీలకు విడుదల కాబడిన ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రమేయం లేకుండా ప్రతి గ్రామపంచాయతీ గ్రామసభ ఆమోదముతో యాక్షన్ ప్లాను తయారుచేసుకొని రు. 50,000ల ఎస్టిమేట్ విలువ లోపు పనులు తమంతట తాముగా చేసుకొనుటకు జవహర్ గ్రామ సమృద్ధి యోజన పథకం నందు వెసలుబాటు కల్పించబడింది. ఈ విషయములో కొన్ని మార్గదర్శక సూత్రములుజారీచేయబడినవి. అందువలన గ్రామములందు వెంటవెంటనే పనులు జరిగి అభివృద్ధికి మార్గమేర్పడే అవకాశమున్నది.

పదవ ఆర్థిక సంఘం నిధులు: 1996-97 సంవత్సరమునకు రు.5.09కోట్లు, 1997-98 సంవత్సరమునకు రు. 3.81కోట్లు విడుదల కాబడి, 1996-97 సంవత్సరమునకు సంబంధించి అన్ని పనులు పూర్తి అయినవి. 1997-98 సంవత్సరమునకు సంబంధించి 60పనులు పూర్తి అయినవి. మిగతా పనులు వెంటనే పూర్తిచేయవలసినదిగా తగు ఆదేశములు జారీచేయబడినవి.

అభినందనలతో

## షేక్ జిలాని
## ప్రిన్స్ జ్యూయలర్స్

గణపవరం రోడ్, కర్లపాలెం, గుంటూరుజిల్లా.

మావద్ద వెండి, బంగారము ఆభరణములు ఆర్డరుపై తయారుచేసి సకాలంలో ఇవ్వబడును. ఫోన్: 72475

---

అత్యుత్తమ శిక్షణ! వ్యక్తిగత శ్రద్ధ!!

## శ్రీ సత్యసాయి విద్యానికేతన్

రైలుపేట, గుంటూరు-1. ఫోన్: 356285

ప్రతి సంవత్సరం 7,10 తరగతులలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న సంస్థ

విద్యతోపాటు నైతిక విలువలకు శిక్షణ ఇస్తున్న సంస్థ

LKG to 10th E.M.& T.M. || డే స్కాలర్స్ & రెసిడెన్షియల్

---

*With Best Compliments*

## K.C. Casting Works

N.T.R. Bye Pass Road

PERECHERLA, GUNTUR-9

---

20వ శతాబ్ది నుండి 21వ శతాబ్దంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ....

లయన్ **శ్రీ ఎం.వి.ఎన్.సాంబశివరావు (శంకర్)**

## రాఘవేంద్ర కట్‌పీసెస్,

తవ్వా బాపనయ్య వీధి, చిలకలూరిపేట. ఫోన్: 54213

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

## కనకదుర్గ వైన్స్

కొల్లూరు, బస్‌స్టాండ్ సెంటర్, గుంటూరుజిల్లా

డోర్ నెం.8-36, ఆంధ్రాబ్యాంక్ రోడ్, గుంటూరుజిల్లా

మేనేజింగ్ పార్టనర్: తూము నాగేశ్వరరావు

---

నూతన శతాబ్దికి శుభాకాంక్షలు తెలుపుతూ...

## నిమ్మగడ్డ శివరామకృష్ణప్రసాద్

మాజీ శాసనసభ్యులు

మాచర్ల, గుంటూరుజిల్లా

---

సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## డాక్టర్ టి.రాజారావు

ఎం.బి.బి.ఎస్.

**ప్రజావైద్యశాల**

బాపట్ల రోడ్, పొన్నూరు,

గుంటూరు జిల్లా.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

## నరసరావుపేట ఆయిల్ మిల్స్ అసోసియేషన్

నర్సరావుపేట, గుంటూరుజిల్లా

ప్రెసిడెంట్: మిరియాల నరహరిరావు

సెక్రటరీ: గుండా రామలింగేశ్వరరావు

ట్రెజరర్: వేములు వెంకట రామారావు

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కస్టమర్లకు నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

ప్రొ: ధనరాజ్ జైన్ ఫోన్: 240987

**చందన్ జ్యూయలర్స్**

ఎ/సి షోరూమ్

రోహిణి ప్లాజా, షాప్ నెం. 24/1,
బ్రాడీపేట, గుంటూరు-522 002.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

"విద్య లేనివాడు - వింత పశువు"

**భీమినేని ప్రసాద్**

విద్యా కమిటీ ఛైర్మన్
జిల్లా పరిషత్ హైస్కూలు
మేడికొండూరు, గుంటూరుజిల్లా.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

తాళ్ళూరి సత్యనారాయణ
ప్రొప్రయిటర్

**శ్రీ జయలక్ష్మి రైస్ మిల్**

ఓరేపల్లి
గుంటూరు - 522 009

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

**తియ్యగూర మంగమ్మ**

సర్పంచ్,
జంగంగుంటపాలెం
మేడికొండూరు మండలం,
గుంటూరుజిల్లా.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

ఫోన్: 230465,
352469 (రెసిడెన్స్)

**Kota Ramakoti Reddy M.D.**

**Kondaveedu**
**Cold Storage (P) Ltd.**

Behind Mirchi Yard, Nallapadu
Road, GUNTUR-522 004.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

**విజయసాయి టింబర్ డిపో**

ప్రొ॥ అడపా సాయిబాబు
వినుకొండరోడ్,
నర్సరావుపేట-522 601,
ఫోన్: 22616

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు... ఫోన్ : 21110

**SSNR**

**కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్**

బి.బి.రోడ్, కొత్తపేట, తెనాలి
డైరెక్టర్ : SSNR



డైరెక్టర్

MCA. B. Ed.
MBA. TTC, BCA
ఎంట్రన్స్‌లకు లాంగ్‌టర్మ్ & షార్ట్‌టర్మ్ కోచింగ్

BSRB, RRB
SSC
APPSC
లాంగ్ & షార్ట్ టర్మ్ కోచింగ్

---

**MUKTI**
SOCIETY FOR TRIBAL
INTEGRATION

**సంఘ ముఖ్య విధులు**

1. యానాదులను సంఘటితపరచి వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దటం.
2. విద్య, వైద్య, ఆర్థిక మరియు ఇతరసాంస్కృతిక రంగాల అభివృద్ధి
3. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నాయకులను గుర్తించి వారికి ట్రైనింగ్ ఇవ్వటం.

**Yanadi Aikyatha Samgam.**

Reg. Office Christu Bhavan, Bhattiprolu-522 256.
PH: (08648) 78237.
Field office MUKTI SOCIETY, Raghava Complex
Cherukupalli-522 309. Guntur Dist. PH: (08648) 77536.

# అంచెలంచెలుగా ఎదిగి మిలీనియంలోకి దూసుకుపోతున్న 'ఎం.గోవింద్ & సన్స్' కంపెనీ

"ఎం.జి.ఎస్" టుబాకో రీ డ్రైయింగ్ ప్లాంట్‌ను రూపొందించి పొగాకురంగంలో విప్లవాత్మకమైన మార్పులకు కారణమైన గుంటూరులోని 'ఎం.గోవింద్ &సన్స్' కంపెనీ నూతన సహస్రాబ్దిలోకి విజయగర్వంతో అడుగిడుతోంది. క్రీ.శే. ఎం. గోవింద్‌గారి సారథ్యంలో 1942లో ఒక చిన్న కంపెనీగా రూపొందిన ఈ సంస్థ ప్రస్తుతం అంతర్జాతీయ గుర్తింపు పొంది ఆంధ్రరాష్ట్రానికి గర్వకారణమైంది. ఆటోమొబైల్ ఇంజనీరింగ్ మరమ్మతులకోసం స్థాపించిన కంపెనీ తదనంతరం తన కార్యకలాపాలను మెటల్ స్ప్రేయింగ్, పప్పెర్ డ్రైయిర్‌కు విస్తరించింది. 1964-65లో వర్జీనియా పొగాకు విస్తారంగా ఉత్పత్తికావడంతో పొగాకు యంత్రాలకు డిమాండ్ ఏర్పడింది. ఆ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని గంటకు 1000కేజీల సామర్థ్యంగల ఎం.జి.ఎస్. టుబాకో రీడ్రైయింగ్ ప్లాంట్‌ను శ్రీ ఎం. గోవింద్ రూపొందించి గద్దే రత్తయ్య & కంపెనీకి సరఫరా చేశారు. ఇతర ప్లాంట్లకన్నా ఈ ప్లాంట్ అన్నివిధాల సాంకేతికంగా సమర్థవంతమైనదని రుజువుకావడంతో దేశీయంగా ఈ ప్లాంట్‌కు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఈ యంత్రం రూపొందించినందుకు భారత ప్రభుత్వం 1971లో శ్రీ ఎం. గోవింద్‌గారిని కాంస్యపతకంతో గౌరవించింది. 1973-74లో ఈ ప్లాంట్‌ను ఇండోనేషియాకు, 77-78లో బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేయడంతో 'గోవింద్ & సన్స్' ఖ్యాతి అంతర్జాతీయంగా మారుమోగింది. 1973లో గోవింద్‌గారు రూపొందించిన 'ఎంజిఎస్' హైడ్రాలిక్ కాటన్ బాలింగ్ ప్రెస్ కాటన్ జిన్నింగ్ పరిశ్రమలో కొత్త ఒరవడిని సృష్టించింది. ఈ యంత్రాన్ని 1986లో హైదరాబాద్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించగా, మొదటి బహుమతి సంపాదించింది.

శ్రీ ఎం. గోవింద్ (లేటు)
గుంటూరు

# గ్రామపంచాయతీల ద్వారా పథకాల అమలు

ఎం. రామేశ్వరరావు
డి.ఎల్.పి.ఒ., గుంటూరు

గుంటూరు డివిజన్ పరిధిలో మొత్తం గ్రామపంచాయతీలు 317, అందులో 39 నోటిఫైడ్, 278 నాన్ నోటిఫైడ్ గ్రామపంచాయతీలు కలవు. డివిజన్‌లో పంచాయతీ విస్తరణ అధికారులు 7గురు వున్నారని డి.ఎల్.పి.ఒ. శ్రీ ఎ. రామేశ్వరరావు 'ప్రజాశక్తి'కి తెలిపారు. 1997-98 సంవత్సరానికి తాడికొండ మండల కంతేరు గ్రామపంచాయతీ జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నిక కాబడిందన్నారు.

జవహర్ గ్రామీణ సమృద్ధ యోజన పథకం క్రింద 1998-99 సంవత్సరానికి అన్ని గ్రామపంచాయతీలకు పూర్తిస్థాయిలో నిధులు విడుదలయ్యాయని ఈ పథకం క్రింద జిల్లా పంచాయతీ అధికారి ఆర్. జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో డివిజన్‌లో అన్ని గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు సదస్సులు ఏర్పాటుచేసి పథకం అమలుకు సూచనలు తయారుచేసి పుస్తకం ద్వారా అందజేశామన్నారు. గ్రామపంచాయతీలు చెల్లించవలసిన గ్రంథాలయపు పన్నును 1998-99 సంవత్సరము వరకు జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లింపు చేయించారు. ప్రతినెల మూడవ శనివారం క్లీన్ అండ్ గ్రీన్ పథకం క్రింద డివిజన్‌లోని అన్ని గ్రామపంచాయతీలలోకాలువలు, రోడ్లు, శ్మశాన వాటికలను శుభ్రం చేయించి, ఖాళీస్థలాలలో మొక్కలు నాటే కార్యక్రమము శ్రీయూత డివిజినల్ పంచాయతీ అధికారి శ్రీ ఎ. రామేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్నది. గుంటూరు డివిజన్‌లోని సర్పంచ్ లందరూ పల్స్‌పోలియో ఇమ్మ్యూనైజేషన్ ప్రోగ్రాం క్రింద 0-5 సం॥ వయస్సు పిల్లలకు పోలియో చుక్కలు వేయు కార్యక్రమంలో సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గొని జయప్రదంచేస్తున్నారు. అలాగే మొదడు వాపు వ్యాధి నిరోధమునకు ఆ గ్రామపంచాయతీలు గ్రామములోని పందులను గ్రామానికి దూరంగా పారద్రోలి గ్రామాన్ని పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకొంటున్నారు.

# భారత సమైఖ్యతను పెంపొందించాలి

ఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ కె.ఆర్. నారాయణన్ చేతులమీదుగా సి.సి.ఆర్.టి. అవార్డు అందుకుంటున్న దాసరి స్వతంత్ర ప్రసాద్

ప్రస్తుత విద్యారంగంలో ఈవ్‌టీజింగ్‌కు స్వస్తిపలికి భార తీయ సమైక్యతను పెంపొందించే విధానాన్ని ప్రవేశ పెడతే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అత్యుత్తమ జాతీయ సి.సి.ఆర్.టి. పురస్కార అవార్డు గ్రహీత, స్థానిక నేషనల్ యు.పి.స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ దాసరి స్వతంత్ర ప్రసాద్ అన్నారు. మిలీనియం 2000 ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రాథమిక దశలోనే బాలబాలికల్లో సృజనాత్మక శక్తి కొరవడిందని దానిపెంపుదలకు కేంద్ర,రాష్ట్ర పాలకులు కృషి చేయాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా సిలబస్‌లో శాస్త్రీయమైన పాఠ్యాంశాలను పొందుపరచాలని అన్నారు. రీడింగ్, రైటింగ్, విజిటింగ్, స్పీకింగ్‌లలో ఆంగ్లబోధన చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడానికే పరిమితం కాక ప్రాక్టికల్ పద్ధతిలో సైన్స్ బోధన జరగాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు సామాజిక శాస్త్రాలను రద్దు చేయాలనే ప్రమాదకరపోకడల నేపథ్యంలో మానవాళికి వాటి ఆవశ్యకతను, ప్రాధాన్యతను విద్యార్థి లోకానికి వివరించాలని అన్నారు. చైనా, జపాన్, ఉత్తరకొరియా, క్యూబాదేశాలవలె మనరాష్ట్రంలో ప్రతి పాఠశాలలో క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. విద్యాలయాలను విపణులుగా మార్చక, జాతి రత్నాలను తయారుచేసే పవిత్ర ఆలయాలుగా మార్చటానికి పాలకులు చర్యలు చేపట్టాలని కోరారు. స్వతంత్ర ప్రసాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా, రేపల్లె డివిజన్ స్కూళ్ళు సహాయ కార్యదర్శిగా, స్థానిక టి.సి. సెంటర్ సెక్రటరీగా హర్షవిజ్ఞాన, పరిషత్ సభ్యుడుగా, లిటరసీ ఆర్గనైజర్‌గా, పోస్టులిటరసీ సభ్యుడుగా,డిఫెప్ రిసోర్స్ పర్సన్‌గా పనిచేస్తూ రేపల్లె పాతతాలూకా చరిత్రలో ముందెన్నడూ పొందని రాష్ట్రపతి చేతుల మీదుగా అత్యుత్తమ అవార్డును అందుకున్నారు.

"ప్రజాశక్తి" విలేకరి, రేపల్లె.

**D.T.P**

**OFFSET PRINTING**
**MULTI COLOR WORKS**
**PHOTO MODIFICATIONS**
**& ALL TYPES OF WORKS**

Contact :

# ANU GRAPHICS

2/3 BRODIPET, GUNTUR - 2 PHONE : 353195

నూతన శతాబ్ది శుభాకాంక్షలతో
2000 సంవత్సరమునకు స్వాగతం పలుకుతూ

ఆర్.ప్రశాంత్, కొల్లూరు

## రాజ్యలక్ష్మి మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్స్

కాలేజీరోడ్డు - కొల్లూరు, గుంటూరుజిల్లా.

మందులు, మరియు పశువుల మందులు అమ్మబడును.

ప్రొ॥ ఆర్.ప్రశాంత్

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు...

పాటపాడిన సభ్యునకు హామీ చూపిన రోజునే చెక్కు ఇచ్చే సంస్థ

ESTD: 1969
Ph : 222540
225896

## జ్యోతి చిట్స్

ఐ.సి.సి. బిల్డింగ్స్, జిన్నాటవర్ సెంటర్,
గుంటూరు - 1

మా కష్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు నూతన శతాబ్ది శుభాకాంక్షలు

## గాడేపల్లి రామకృష్ణప్రసాద్

MEMBER DISTINGUISHED CLUB FOR AGENTS 1999-2000

L.I.C. ఏజంట్,

బస్టాండ్ సెంటర్, కొల్లూరు,
గుంటూరుజిల్లా. ఫోన్ నెం. 43281

అభినందనలతో
శ్రీ సాయి మురళి ఆనందభవన్
కొల్లూరు సెంటర్

శుభాకాంక్షలు

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రైతు సోదరీ, సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## విశ్వసౌభాగ్య మిల్క్ ప్రొడక్ట్స్ ప్రై.లిమిటెడ్

వంకాయలపాడు, యడ్లపాడు (మం),
గుంటూరుజిల్లా.

నూతన శతాబ్దికి స్వాగతం పలుకుతూ



## రాఘవేంద్ర వైన్స్

మెయిన్‌రోడ్, కొల్లూరు.

ప్రొప్రయిటర్: మైనేని రాఘవరావు

నూతన శతాబ్దికి స్వాగతం పలుకుతూ...

స్థాపితం: 1995

## శ్రీ సత్యసాయి ట్యుటోరియల్స్

పాత పోలీసు స్టేషన్‌వద్ద, చేబ్రోలు.

6వ తరగతి నుండి 10వ తరగతివరకు కోచింగ్ ఇవ్వబడును.

డైరెక్టర్ : గట్టుపల్లి సుబ్రహ్మణ్యం

నూతన శతాబ్ది శుభాకాంక్షలతో...

## అవుతు రామిరెడ్డి బి.ఎ.,

మాజీ శాసనసభ్యులు,
కొల్లిపర,
గుంటూరుజిల్లా.

# 1952 నుంచి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు

అన్నిరంగాల్లో ముందంజవేస్తూ జాతీయస్థాయిలో ఒక విశిష్టస్థానాన్ని పొందిన గుంటూరు జిల్లా నుండి ఎన్నికైన ఎందరో మేధావులు, ఉద్దండులు దేశ, రాష్ట్ర రాజకీయాలలో కీలకపాత్ర వహించారు. ఎందరో ప్రజాప్రతినిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో కీలకపదవులను అలంకరించారు. రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేతలు పలువురు గుంటూరు జిల్లావాసులే కావడం విశేషం.

1952లో ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో వున్న ఒంగోలు, చీరాలతో కలుపుకొని మొత్తం 17 నియోజకవర్గాలు గుంటూరుజిల్లాలో వుండేవి. 1955 శాసనసభ ఎన్నికలనాటికి వారి సంఖ్య 24కు పెరిగింది. 1962 ఎన్నికల్లో సంతనూతలపాడుకు నియోజకవర్గ హోదా కల్పించడంతో జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాల సంఖ్య 25కు పెరిగింది. 1967లో జరిగిన ఎన్నికల్లో సంతనూతలపాడు నియోజకవర్గాన్ని రద్దుచేశారు. ప్రకాశంజిల్లా ఏర్పాటుచేయడంతో 1972 శాసనసభ ఎన్నికల్లో గుంటూరులో 19 శాసనసభ నియోజకవర్గాలు ఏర్పాటయ్యాయి. నాటినుండి నేటివరకు జిల్లాలో 19 నియోజకవర్గాలు కొనసాగుతున్నాయి. 1952 నుండి నేటివరకు శాసనసభకు ఎన్నికైన ఎం.ఎల్.ఏ.ల వివరాలు ఈక్రింది విధంగా ఉన్నాయి.

## 1952 శాసనసభ

| నియోజకవర్గం | గెలుపొందిన అభ్యర్థి | పార్టీ |
|---|---|---|
| అమృతలూరు | జి. జోసఫ్ | కమ్యూనిస్ట్ |
| బాపట్ల | వేములపల్లి శ్రీకృష్ణ | కమ్యూనిస్ట్ |
| బెల్లంకొండ | ఎం. బాపయ్యచౌదరి | స్వతంత్ర |
| చిలకలూరిపేట | కె. రంగారావు | కమ్యూనిస్ట్ |
| చీరాల | ప్రగడ కోటయ్య | కిసాన్‌మజ్దూర్ |
| దుగ్గిరాల | ఎ. రామిరెడ్డి | కాంగ్రెస్ |
| గుంటూరు | ఎస్.వి.ఎల్. నరసింహరావు | కిసాన్‌మజ్దూర్ ప్రజాపార్టీ |
| మంగళగిరి | డి. లక్ష్మయ్య | కమ్యూనిస్ట్ |
| నరసరావుపేట | నల్లపాటి వెంకరామయ్య | కిసాన్‌మజ్దూర్ ప్రజాపార్టీ |
| ఒంగోలు | కె. కొండయ్య (ఎస్.సి.) | కమ్యూనిస్ట్ |
| | ఎం. నారాయణస్వామి (జనరల్) | కమ్యూనిస్ట్ |
| పల్నాడు | కె. సుబ్బారెడ్డి | కమ్యూనిస్ట్ |
| ప్రత్తిపాడు | శ్రీమతి టి. కోటమ్మరెడ్డి | కాంగ్రెస్ |
| పొన్నూరు | కె. వెంకయ్య | కమ్యూనిస్ట్ |
| రేపల్లె | ఎన్. హనుమంతరావు | కమ్యూనిస్ట్ |
| సత్తెనపల్లి | వావిలాల గోపాలకృష్ణయ్య | స్వతంత్ర |
| తెనాలి | ఆలపాటి వెంకట్రామయ్య | కాంగ్రెస్ |
| వినుకొండ | పులుపుల వెంకటశివయ్య | కమ్యూనిస్ట్ |

## 1955 శాసనసభ

| | | |
|---|---|---|
| అద్దంకి | ఎన్. వెంకయ్య | కృషికార్‌లోక్‌పార్టీ |
| అమ్మనబ్రోలు | జె. చంద్రమౌళి | కాంగ్రెస్ |
| బాపట్ల | ఎం. వెంకట్రాజు | కాంగ్రెస్ |
| చీరాల | ప్రగడ కోటయ్య | కాంగ్రెస్ |
| దుగ్గిరాల | పి. శ్రీరాములు | కాంగ్రెస్ |
| గుంటూరు-1 | టి. జాలయ్య | కాంగ్రెస్ |
| గుంటూరు-2 | ఎం. నాగేశ్వరరావు | కాంగ్రెస్ |
| గురజాల | ఎం. బాపయ్యచౌదరి | కృషికార్‌లోక్‌పార్టీ |
| కూచినపూడి | అనగాని భగవంతరావు | కృషికార్‌లోక్‌పార్టీ |
| మంగళగిరి | కోటిరెడ్డి | కాంగ్రెస్ |
| మాచర్ల | ఎం. నాగిరెడ్డి | కమ్యూనిస్ట్ |
| మార్టూరు | బి. వెంకటశివయ్య | కృషికార్‌లోక్‌పార్టీ |
| నరసరావుపేట | ఎన్. వెంకటరామయ్య | కాంగ్రెస్ |
| ఒంగోలు | టి. జియ్యర్‌దాస్ (ఎస్.సి.) | కాంగ్రెస్ |
| | టి. ప్రకాశం (జనరల్) | కాంగ్రెస్ |
| పర్చూరు | కె. రామయ్య | కాంగ్రెస్ |
| పెదకాకాని | జి. బాపయ్య | కృషికార్‌లోక్ పార్టీ |
| పెదకూరపాడు | జి. రామస్వామిరెడ్డి | కృషికార్‌లోక్ పార్టీ |
| ఫిరంగిపురం | కాసు బ్రహ్మానందరెడ్డి | కాంగ్రెస్ |
| పొన్నూరు | సి. పరంధామయ్య | కృషికార్‌లోక్ పార్టీ |
| రేపల్లె | వై. చెన్నయ్య | కాంగ్రెస్ |
| సత్తెనపల్లి | వావిలాల గోపాలకృష్ణయ్య | కమ్యూనిస్ట్ |
| తెనాలి | ఎ. వెంకట్రామయ్య | కాంగ్రెస్ |
| వేమూరు | కె. చంద్రమౌళి | కాంగ్రెస్ |
| వినుకొండ | ఎన్. గోవిందరాజులు | కాంగ్రెస్ |

## 1962 శాసనసభ

| | | |
|---|---|---|
| అద్దంకి | పి. రంగనాయకులు | కమ్యూనిస్ట్ |
| అమ్మనబ్రోలు | ఎస్. సింగయ్య | కమ్యూనిస్ట్ |
| బాపట్ల | కె. వెంకటేశ్వరరావు | స్వతంత్ర |
| చీరాల | జె. లక్ష్మీనారాయణచౌదరి | కమ్యూనిస్ట్ |
| దుగ్గిరాల | ఎల్. లక్ష్మారెడ్డి | కాంగ్రెస్ |
| గుంటూరు-1 | కె. నాగయ్య | కమ్యూనిస్ట్ |
| గుంటూరు-2 | చేబ్రోలు హనుమయ్య | కాంగ్రెస్ |
| గురజాల | కె. వెంకటేశ్వర్లు | కాంగ్రెస్ |
| కూచినపూడి | ఇ. సుబ్బారావు | స్వతంత్ర |
| మంగళగిరి | వేములపల్లి శ్రీకృష్ణ | కమ్యూనిస్ట్ |
| మాచర్ల (ఎస్.టి.) | ఎం. కేశవనాయుడు | కాంగ్రెస్ |

→

సర్వేజనా: సుఖినోభవంతు

SUPHALITHA

సుఫలిత
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

5-1-462, పల్నాడ్‌రోడ్డు, నరసరావుపేట-522 601.
గుంటూరుజిల్లా. ఫోన్: 08647-23338.

ACCP*

3years - Aptech Certified Computer Professional - ADSE

2 years - Aptech Certified Systems Analyst - HDSE
*(Option to appear for Microsoft Certified Solutions Developer - MCSD exam)

1 year - Aptech Certified Visual Programmer - DISM
(Option to appear for Microsoft Certified Professional - MCP exam)

1 year - DICST - become Internet / Client server Technologies Professional

APTECH
COMPUTER EDUCATION
www.aptech-education,com
We change lives

APTECH
COMPUTER EDUCATION
Opp . ASN College, K.R.R. Complex
TENALI. Ph : 29265

నూతన శతాబ్ది సందర్భంగా నీటి వినియోగదారులకు శుభాకాంక్షలు



రావిపాటి శ్రీమన్నారాయణ,
ప్రెసిడెంట్
గొట్టిముక్కల, గురజాల మండలం - 522 415.
గుంటూరుజిల్లా.

| | | |
|---|---|---|
| మార్టూరు | ఎన్. వెంకటేశ్వర్లు | కాంగ్రెస్ |
| నరసరావుపేట | సి. రామయ్యచౌదరి | కాంగ్రెస్ |
| ఒంగోలు | బి.వి. లక్ష్మీనారాయణ | స్వతంత్ర |
| పర్చూరు | ఎన్. వెంకటస్వామి | కమ్యూనిస్ట్ |
| పెదకాకాని | పి. కోటేశ్వరరావు | కమ్యూనిస్ట్ |
| పెదకూరపాడు | జి. రామస్వామిరెడ్డి | కాంగ్రెస్ |
| ఫిరంగిపురం | కాసు బ్రహ్మానందరెడ్డి | కాంగ్రెస్ |
| పొన్నూరు | ఎన్. వెంకట్రావు | కాంగ్రెస్ |
| రేపల్లె | కొరటాల సత్యనారాయణ | కమ్యూనిస్ట్ |
| సత్తెనపల్లి | వావిలాల గోపాలకృష్ణయ్య | స్వతంత్ర |
| సంతనూతలపాడు(ఎస్.సి.) | చెంచయ్య | కమ్యూనిస్ట్ |
| తెనాలి | ఎ. వెంకట్రామయ్య | కాంగ్రెస్ |
| వేమూరు | కె. చంద్రమౌళి | కాంగ్రెస్ |
| వినుకొండ | పి. వెంకటశివయ్య | కమ్యూనిస్ట్ |

## 1967 శాసనసభ

| | | |
|---|---|---|
| కూచినపూడి | అనగాని భగవంతరావు | కాంగ్రెస్ |
| రేపల్లె | వై. చెన్నయ్య | కాంగ్రెస్ |
| వేమూరు | యడ్లపాటి వెంకట్రావు | స్వతంత్ర |
| దుగ్గిరాల | ఎ. రామిరెడ్డి | స్వతంత్ర |
| తెనాలి | దొడ్డపనేని ఇందిర | కాంగ్రెస్ |
| పొన్నూరు | పి. అంకినీడుప్రసాదరావు | కాంగ్రెస్ |
| బాపట్ల | కోన ప్రభాకరరావు | కాంగ్రెస్ |
| చీరాల | ప్రగడ కోటయ్య | కాంగ్రెస్ |
| పర్చూరు | గాదె వెంకటరెడ్డి | కాంగ్రెస్ |
| ఒంగోలు | చింతా రామచంద్రారెడ్డి | కాంగ్రెస్ |
| సతనూతలపాడు (ఎస్.సి.) | వి.సి. కేశవరావు | కాంగ్రెస్ |
| అద్దంకి | దాసరి ప్రకాశం | కాంగ్రెస్ |
| చిలకలూరిపేట | కె. బుచ్చయ్య | స్వతంత్ర |
| నరసరావుపేట | కె. బ్రహ్మానందరెడ్డి | కాంగ్రెస్ |
| ప్రత్తిపాడు | ఎం. చిననాగయ్య | స్వతంత్ర |
| గుంటూరు-1 | ఎస్. అంకమ్మనాయుడు | కాంగ్రెస్ |
| గుంటూరు-2 | చేబ్రోలు హనుమయ్య | కాంగ్రెస్ |
| మంగళగిరి | టి. నాగేశ్వరరావు | కాంగ్రెస్ |
| తాడికొండ | జి.వి. రత్తయ్య | కాంగ్రెస్ |
| సత్తెనపల్లి | వావిలాల గోపాలకృష్ణయ్య | స్వతంత్ర |
| పెదకూరపాడు | జి. రామస్వామిరెడ్డి | కాంగ్రెస్ |
| గురజాల. | కె. వెంకటేశ్వర్లు | కాంగ్రెస్ |
| మాచర్ల | వి. లింగారెడ్డి | కాంగ్రెస్ |
| వినుకొండ | భవనం జయప్రద | కాంగ్రెస్ |

## 1972 శాసనసభ

| | | |
|---|---|---|
| కూచినపూడి | ఎ. భగవంతరావు | కాంగ్రెస్ |
| రేపల్లె | వై. చెన్నయ్య | కాంగ్రెస్ |
| వేమూరు | వై. వెంకటరావు | స్వతంత్ర |
| దుగ్గిరాల | బి. గోపాలరెడ్డి | కాంగ్రెస్ |
| తెనాలి | డి. ఇందిర | స్వతంత్ర |
| పొన్నూరు | డి. రంగారావు | స్వతంత్ర |
| బాపట్ల | కోన ప్రభాకరరావు | కాంగ్రెస్ |
| ప్రత్తిపాడు | చుక్కా పీటర్‌పాల్ | కాంగ్రెస్ |
| గుంటూరు-1 | విజయరామానుజం | కాంగ్రెస్ |
| గుంటూరు-2 | ఎన్. వెంకటరత్నం | కాంగ్రెస్ |
| మంగళగిరి | వేములపల్లి శ్రీకృష్ణ | సి.పి.ఐ. |
| తాడికొండ | జి.వి. రత్తయ్య | కాంగ్రెస్ |
| సత్తెనపల్లి | గాదె వీరాంజనేయశర్మ | కాంగ్రెస్ |
| పెదకూరపాడు | ఫాతిమున్నీసాబేగం | కాంగ్రెస్ |
| గురజాల | ఎం. నాగిరెడ్డి | సి.పి.ఐ. |
| మాచర్ల | జె. నాగిరెడ్డి | స్వతంత్ర |
| వినుకొండ | భవనం జయప్రద | కాంగ్రెస్ |
| చిలకలూరిపేట | బి. సత్యనారాయణ | కాంగ్రెస్ |
| నరసరావుపేట | డి. కృష్ణారెడ్డి | కాంగ్రెస్ |

## 1979 శాసనసభ

| | | |
|---|---|---|
| కూచినపూడి | ఇ. సుబ్బారావు | జనతా |
| రేపల్లె | కొరటాల సత్యనారాయణ | సి.పి.ఎం. |
| వేమూరు | వై. వెంకట్రావు | కాంగ్రెస్ |
| దుగ్గిరాల | జి. వేదాంతరావు | కాంగ్రెస్ |
| తెనాలి | డి. ఇందిర | జనత |
| పొన్నూరు | జి. నాగేశ్వరరావు | కాంగ్రెస్ |
| బాపట్ల | కోన ప్రభాకరరావు | కాంగ్రెస్ |
| ప్రత్తిపాడు | కె. లక్ష్మీనారాయణరెడ్డి | కాంగ్రెస్ |
| గుంటూరు-1 | ఎల్. ఈశ్వరరావు | కాంగ్రెస్ |
| గుంటూరు-2 | జి. వీరాంజనేయశర్మ | కాంగ్రెస్ |
| మంగళగిరి | జి.వి. రత్తయ్య | జనత |
| తాడికొండ (ఎస్.సి.) | అమృతరావు | కాంగ్రెస్ |
| సత్తెనపల్లి | పి. వెంకట్రావు | కాంగ్రెస్ |
| పెదకూరపాడు | జి. రామస్వామిరెడ్డి | జనత |
| గురజాల | జి. మల్లిఖార్జునరావు | కాంగ్రెస్ |
| మాచర్ల | చల్లా గౌరపరెడ్డి | కాంగ్రెస్ |
| వినుకొండ | ఎం. వెంకటేశ్వర్లు | స్వతంత్ర |
| చిలకలూరిపేట | ఎస్.సాంబయ్య | కాంగ్రెస్ |
| నరసరావుపేట | కె.వి.కృష్ణారెడ్డి | కాంగ్రెస్ |

## 1983 శాసనసభ

| | | |
|---|---|---|
| కూచినపూడి | ఎం. నాగభూషణం | తెలుగుదేశం |
| రేపల్లె | డాక్టర్ వై. వెంకటరావు | తెలుగుదేశం |
| వేమూరు | నాదెండ్ల భాస్కరరావు | తెలుగుదేశం |
| దుగ్గిరాల | ఎం.వి.ఎస్. కృష్ణారెడ్డి | తెలుగుదేశం |
| తెనాలి | ఎ. సత్యనారాయణ | తెలుగుదేశం |
| పొన్నూరు | డి. వీరయ్యచౌదరి | తెలుగుదేశం |
| బాపట్ల | సి.హెచ్. విజయరామరాజు | తెలుగుదేశం |
| ప్రత్తిపాడు | డాక్టర్ ఎం.పి. రత్తయ్య | తెలుగుదేశం |
| గుంటూరు-1 | ఉమర్ పఠాన్‌ఖాన్ | తెలుగుదేశం |

→

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

# తుమ్మకోట నెం. 3 సాగునీటి సంఘం

మల్లవరం - మేజర్ రిపేరు, జమ్మలమడుగు, తుమ్మకోట, పాలువాయి, పశర్లపాడు, జెట్టిపాలెం, ఆయకట్టులకు రు. 3,70,000/- తూములు, గోడలు, మట్టి పని, కాలువలో పూడికలు, మైనర్స్‌లో షట్టర్స్ బిగించుట డి.సి. ప్రెసిడెంట్ పి.వి.ఎస్. రఘుపతిరావు ఆధ్వర్యంలో 0/0, 5/3, రు. 5,50,000లతో జంగిల్ క్లియరెన్స్, డ్రాపులు, కట్టడములను బలపరచుట, సైడు వాల్సు నిర్మించుట. పై పనులు చేయుటకు సహకరించిన రైతు సోదరులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో

**టి.సి. మెంబర్స్:**

**ఎ. దక్షిణామూర్తి**, అసిస్టెంట్ ఇంజనీర్,
ఒ. అండ్ ఎం. సబ్-డివిజన్ మాచర్ల

డేగ ఆలెయ్య
కోరబోయిన వెంకటేశ్వర్లు
తొంతిరెడ్డి రోశిరెడ్డి
శావల కృష్ణారెడ్డి
పులుకూరి శివరామకృష్ణ
సొంటిరెడ్డి పెద గురవారెడ్డి
కొండా చౌడయ్య
ములుకుల వెంకటరెడ్డి

**లింగా పున్నారావు**
సాగునీటి సంఘం అధ్యక్షులు,
తుమ్మకోట.

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

1. కె. రాజారావు, ఎం.ఆర్.ఒ.
2 వి. గురుప్రసాదరావు (సూపరింటెండెంట్)
3. బి.జి. చంద్రరావు (సివిల్ సప్లయర్స్ డిప్యూటీ తహశీల్దార్)
4. టి. రత్నరాజు, ఆర్.ఐ.
5. టి. జనార్ధనరావు, సీనియర్ అసిస్టెంట్
6. ఎం. వెంకటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్
7. ఎం. రఘుబాబు (టైపిస్ట్)
8. డి. కోటిరెడ్డి (సర్వేయర్)
9. బి. రామారావు (వి.ఎ.ఒ.) అందుకూరు
10. కె.వి.ఎస్.ఆర్.ఎ.వి. ప్రసాదరావు, వి.ఎ.ఒ. క్రోసూరు
బి. శ్రీరాములు, వి.ఎ.ఒ., గుడిపాడు
12. బి. మధుసూదనశర్మ వి.ఎ.ఒ., ఊటుకూరు

అటెండర్లు

పి. వెంకటేశ్వర్లు, టి. శ్రీనివాసరావు, బి. క్రిస్తువాచారి
క్రోసూరు, గుంటూరుజిల్లా.

*With Best Compliments...*



# FOR TASTY & HEALTHY USE EXPORT QUALITY 100% SORTEXED SILKY RICE

**READY FOR COOK**

IMPORTED MACHINERY FROM JAPAN
DOOR DELIVERY FREE

**AVAILABLE AT**
**VIGNESWARA RICE & DALLS**
7/1, ARUNDELPET, GUNTUR, PH: 350737

THE FIRST IMPORTED MACHINERY TO SORT ALL IMPURITIES FROM THE QUALITY RICE SELECTED PADDY FROM THE FARMERS

*Mg. Partner:*
**S. Yoganandam**

# SRI SRINIVASA RICE & FLOUR MILL

Atchampet-522409, GUNTUR Dist,
A.P. Ph: 46054, 46154, (R)46059

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

పిన్నెల్లి రామకృష్ణారెడ్డి,
కాంట్రాక్టర్
మాచర్ల, గుంటూరుజిల్లా

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

జూలకంటి బ్రహ్మారెడ్డి
తెలుగుదేశంపార్టీ నాయకులు
వెల్దుర్తి, గుంటూరుజిల్లా

*WELCOME TO NEW MELLIENIUM*

**SREE VELAGAPUDI RAMAKRISHNA MEMORIAL COLLEGE: NAGARAM**

**GUNTUR DT. AP. 522 268**

(Management : The Repalle Taluk Educational Improvement Society, Repalle)

Sri Vemulapalli Subba Rao,
Correspondent

**Courses Offering**

1. Intermediate : MPC. Bi.PC., CEC, HEC (Tel)
2. **B.Sc. :** MPC (Eng), CBZ (Tel), MPC (Tel)
3. **B.A :** (Hist, Eco & Poli) (Tel)
   (Maths, Stat, Comp., App) (Eng)
   (Vocational Courses)
4. **BCA**
5. **B.Com** (Tel)

Smt. Rajeswary Ramakrishnan — PRESIDENT
**Sri Adl Prasad** — SECRETARY
**Sri. V. Subba Rao** — CORRESPONDENT
**Dr. M.V. Subba Rao** — PRINCIPAL

అభివృద్ధిపథంలో నాగవరం సొసైటీ

ది నాగవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లిమిటెడ్
క్రోసూరుమండలం, గుంటూరుజిల్లా

రిజిష్టర్ నెం. ఐ. 1945  స్థాపితం : 14-5-1958

**డైరెక్టర్లు :** 1. ఈబూది చిన తిరుపతయ్య (ఉపాధ్యక్షులు), 2. కానారవు లింగయ్య, 3. బొలిగొర్ల కోటేశ్వరరావు , 4. వడ్లమూడి చిననాగయ్య , 5. శ్రీమతి వడ్లమూడి దానమ్మ, 6. శ్రీరాంశెట్టి వెంకటప్పయ్య, 7. దండెబోయిన పిచ్చయ్య, 8. మాతంగి అన్నమ్మ, 9. పఠాన్ జానీభాషా (బాబు) (గుడిపాడు), 10. పొత్తూరి బ్రహ్మాం (తుడిపాడు), 11. కుంభా ఏడుకొండలు (గుడిపాడు)

యర్రంశెట్టి చిన అప్పారావు,
అధ్యక్షులు: పి.ఎ.సి.ఎస్.
నాగవరం, క్రోసూరు మండలం

సొసైటీ పరిధిలోని గ్రామాలు : నాగవరం, హస్యానబాద, గుడిపాడు, గరికపాడు, గాదెవారిపాలెం

మొత్తం సభ్యులు : 3951 మంది, ఋణాలు పొందినవారు : 1009 మంది, వారి షేర్ ధనం : రు. 8,38,000, 1995లో ఇచ్చిన ఋణాలు - రు.28,24,000లు, 1996లో ఇచ్చిన ఋణాలు - రు.32,34,682లు, 1997లో ఇచ్చిన ఋణాలు - రు.40,21,000లు, 1998లో ఇచ్చిన ఋణాలు - రు.43,61,000లు, 1999లో ఇచ్చిన ఋణాలు - రు.78,02,000లు, స్వల్పకాలిక ఋణాలు : రు. 42,60,000లు, దీర్ఘకాలిక ఋణాలు : రు. 35,42,000లు, రెండవ విడత : 300మందికి 8 లక్షల రూపాయలు పంపిణీ చేయనున్నాము

నాగవరం సొసైటీ

చట్లా వెంకటేశ్వర్లు, (సెక్రటరీ)
కె. నాగమల్లేశ్వరరావు, (క్లర్కు)
ఎం. వెంకయ్య, (అటెండర్)

| | | |
|---|---|---|
| గుంటూరు-2 | ఎన్. వెంకటరత్నం | తెలుగుదేశం |
| మంగళగిరి | డా॥ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు | తెలుగుదేశం |
| తాడికొండ (ఎస్.సి.) | జె.ఆర్. పుష్పరాజ్ | తెలుగుదేశం |
| సత్తెనపల్లి | ఎన్. రాజకుమారి | తెలుగుదేశం |
| పెదకూరపాడు | ఎ. విశ్వేశ్వరరావు | తెలుగుదేశం |
| గురజాల | జె. నాగిరెడ్డి | తెలుగుదేశం |
| మాచర్ల | కె. సుబ్బారావు | తెలుగుదేశం |
| వినుకొండ | జి. వెంకటేశ్వర్లు | స్వతంత్ర |
| చిలకలూరిపేట | డాక్టర్ కె. కృష్ణమూర్తి | తెలుగుదేశం |
| నరసరావుపేట | డాక్టర్ కె. శివప్రసాదరావు | తెలుగుదేశం |

## 1985 శాసనసభ

| | | |
|---|---|---|
| కూచినపూడి | ఇ. సీతారావమ్మ | తెలుగుదేశం |
| రేపల్లె | నాగమునీంద్రరావు | తెలుగుదేశం |
| వేమూరు | కె. వీరయ్య | తెలుగుదేశం |
| దుగ్గిరాల | ఎ. ధర్మారావు | కాంగ్రెస్ |
| తెనాలి | ఎ. సత్యనారాయణ | తెలుగుదేశం |
| పొన్నూరు | డి. వీరయ్యచౌదరి | తెలుగుదేశం |
| బాపట్ల | డాక్టర్ యు. వెంకటేశ్వర్లు | తెలుగుదేశం |
| ప్రత్తిపాడు | డాక్టర్ ఎం. పెదరత్తయ్య | తెలుగుదేశం |
| గుంటూరు-1 | మహమ్మద్ జానీ | కాంగ్రెస్ |
| గుంటూరు-2 | సి.హెచ్. జయరాంబాబు | కాంగ్రెస్ |
| మంగళగిరి | డా॥ ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు | తెలుగుదేశం |
| తాడికొండ (ఎస్.సి.) | జె.ఆర్. పుష్పరాజ్ | తెలుగుదేశం |
| సత్తెనపల్లి | పి. వెంకటపతి | సి.పి.ఎం. |
| పెదకూరపాడు | డాక్టర్ కె. సదాశివరావు | తెలుగుదేశం |
| గురజాల | ఎం. అంకిరెడ్డి | తెలుగుదేశం |
| మాచర్ల | ఎన్. కృష్ణమూర్తి | కాంగ్రెస్ |
| వినుకొండ | జి. వెంకటేశ్వర్లు | సి.పి.ఐ. |
| నరసరావుపేట | డా॥ కె. శివప్రసాదరావు | తెలుగుదేశం |
| చిలకలూరిపేట | ఎస్. సాంబయ్య | కాంగ్రెస్ |

## 1989 శాసనసభ

| | | |
|---|---|---|
| కూచినపూడి | ఇ. సీతారావమ్మ | తెలుగుదేశం |
| రేపల్లె | ఎ. రాంబాబు | కాంగ్రెస్ |
| వేమూరు | ఎ. ధర్మారావు | కాంగ్రెస్ |
| దుగ్గిరాల | జి. వెంకటరెడ్డి | కాంగ్రెస్ |
| తెనాలి | ఎన్. భాస్కరరావు | కాంగ్రెస్ |
| పొన్నూరు | సి.హెచ్. వెంకట్రావు | కాంగ్రెస్ |
| బాపట్ల | సి.హెచ్. గోవర్ధన్‌రెడ్డి | కాంగ్రెస్ |
| ప్రత్తిపాడు | డా॥ ఎం. పెదరత్తయ్య | తెలుగుదేశం |
| గుంటూరు-1 | మహమ్మద్ జానీ | కాంగ్రెస్ |
| గుంటూరు-2 | సి.హెచ్. జయరాంబాబు | కాంగ్రెస్ |
| మంగళగిరి | జి. వీరాంజనేయులు | కాంగ్రెస్ |
| తాడికొండ (ఎస్.సి.) | డాక్టర్ టి. వెంకయ్య | కాంగ్రెస్ |
| సత్తెనపల్లి | డి. బాలకోటిరెడ్డి | కాంగ్రెస్ |
| పెదకూరపాడు | కె. లక్ష్మీనారాయణ | కాంగ్రెస్ |
| గురజాల | కె.వి. నర్సిరెడ్డి | కాంగ్రెస్ |
| మాచర్ల | ఎన్. శివరామకృష్ణప్రసాద్ | తెలుగుదేశం |
| వినుకొండ | ఎన్. రాజకుమారి | కాంగ్రెస్ |
| నరసరావుపేట | డాక్టర్ కె. శివప్రసాదరావు | తెలుగుదేశం |
| చిలకలూరిపేట | డాక్టర్ కె. జయమ్మ | తెలుగుదేశం |

## 1994 శాసనసభ

| | | |
|---|---|---|
| కూచినపూడి | ఇ. సీతారావమ్మ | తెలుగుదేశం |
| రేపల్లె | ఎం.వి. సుబ్బయ్య | తెలుగుదేశం |
| వేమూరు | ఎ. రాజేంద్రప్రసాద్- | తెలుగుదేశం |
| దుగ్గిరాల | జి. వెంకటరెడ్డి | కాంగ్రెస్ |
| తెనాలి | డా॥ ఆర్. రవీంద్రనాథ్‌చౌదరి | తెలుగుదేశం |
| పొన్నూరు | డి. నరేంద్రకుమార్ | తెలుగుదేశం |
| బాపట్ల | ఎం. శేషగిరిరావు | తెలుగుదేశం |
| ప్రత్తిపాడు | డా॥ ఎం. పెదరత్తయ్య | తెలుగుదేశం |
| గుంటూరు-1 | ఎస్.ఎం. జియావుద్దీన్ | తెలుగుదేశం |
| గుంటూరు-2 | చల్లా వెంకటకృష్ణారెడ్డి | తెలుగుదేశం |
| మంగళగిరి | ఎన్. రామమోహనరావు | సి.పి.ఎం. |
| తాడికొండ (ఎస్.సి.) | జి.ఎం.ఎన్.వి. ప్రసాద్ | సి.పి.ఐ. |
| సత్తెనపల్లి | పి. భారతి | సి.పి.ఎం. |
| పెదకూరపాడు | కె. లక్ష్మీనారాయణ | కాంగ్రెస్ |
| గురజాల | వై. శ్రీనివాసరావు | తెలుగుదేశం |
| మాచర్ల | కె. పున్నారెడ్డి | తెలుగుదేశం |
| వినుకొండ | డా॥ వి. యలమందరావు | తెలుగుదేశం |
| నరసరావుపేట | డాక్టర్ కె. శివప్రసాదరావు | తెలుగుదేశం |
| చిలకలూరిపేట | ఎస్. సాంబయ్య | కాంగ్రెస్ |

## 1999 శాసనసభ

| | | |
|---|---|---|
| కూచినపూడి | ఎం. రమణారావు | కాంగ్రెస్ |
| రేపల్లె | ఎం. వెంకటసుబ్బయ్య | తెలుగుదేశం |
| వేమూరు | ఆలపాటి రాజేంద్రప్రసాద్ | తెలుగుదేశం |
| దుగ్గిరాల | గుదిబండి వెంకటరెడ్డి | కాంగ్రెస్ |
| తెనాలి | డా॥గోగినేని ఉమ | తెలుగుదేశం |
| పొన్నూరు | ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ | తెలుగుదేశం |
| బాపట్ల | ఎం. అనంతవర్మరాజు | తెలుగుదేశం |
| ప్రత్తిపాడు | మాకినేని పెదరత్తయ్య | తెలుగుదేశం |
| గుంటూరు-1 | ఎస్.ఎం. జియావుద్దీన్ | తెలుగుదేశం |
| గుంటూరు-2 | శనక్కాయల అరుణ | తెలుగుదేశం |
| మంగళగిరి | మురుగుడు హనుమంతరావు | కాంగ్రెస్ |
| తాడికొండ (ఎస్.సి.) | జె.ఆర్.పుష్పరాజ్ | తెలుగుదేశం |
| సత్తెనపల్లి | వై.వి. ఆంజనేయులు | తెలుగుదేశం |
| పెదకూరపాడు | కన్నా లక్ష్మీనారాయణ | కాంగ్రెస్ |
| గురజాల | వై. శ్రీనివాసరావు | తెలుగుదేశం |
| మాచర్ల | జె.దుర్గాంబ | తెలుగుదేశం |
| వినుకొండ | డా॥వి.యలమందారావు | తెలుగుదేశం |
| నరసరావుపేట | డా॥కోడెల శివప్రసాదరావు | తెలుగుదేశం |
| చిలకలూరిపేట | ప్రత్తిపాటి పుల్లారావు | తెలుగుదేశం |

→

నూతన సంవత్సర శుభాకాంక్షలు

## కె. కిషోర్ మిత్రా

వినుకొండ, గుంటూరు (జిల్లా)

వ్యాపారస్థులకు, మా ఖాతాదారులకు, మిత్రులకు,
మా కామ్రేడ్స్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## భాగ్యలక్ష్మి బ్రోకర్స్

సత్తెనపల్లి రోడ్, నరసరావుపేట,

ఫోన్: 22133

కామ్రేడ్ దొడ్డా సీతారాములు ప్రొప్రయిటర్

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో..

## రామమోహన్ ఎంటర్‌ప్రైజెస్

ప్రొ॥ పరిటాల రామమోహన్‌రావు

రామాలయం ఎదురుగా,

మాచర్ల (గుంటూరుజిల్లా)

నూతన శతాబ్ది శుభాకాంక్షలతో

మా సభ్యులకు, శ్రేయోభిలాషులకు, ఏజెంట్లకు,
మిత్రులకు అభినందనలు తెలియజేస్తూ...
మీ ఆర్థిక అవసరములకు, అభ్యున్నతికి
సురక్షితమైన సంస్థ సుభద్ర

## సుభద్ర

చిట్‌ఫండ్ (ప్రై) లిమిటెడ్

బోస్‌రోడ్, తెనాలి. ఫోన్ : 24352

**Subhadra Chit Fund Pvt. Ltd.,**
Bose Road, Tenali

APGST NRP/04/2/3141/99-00 CST NRP/04/2/1708/99-00
Ph : 24371

## ANNAPURNA MUTUALLY AIDED CONSUMERS CO-OPERATIVE CENTRAL STORES LIMITED

**Super Bazar No. 474**

**Administrative Office :**
D.No. 12-5-1
Opp. St. Ann's School
Prakash Nagar
Narasaraopet - 522 601

**President:**
M. Gurukrishna
Vara Prasad
Sales Counter,
D.No. 9-1-58/4,
Station Road
Narasaraopet - 522 601

M. Gurukrishna
Vara Prasad
President

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## THE ROTARY OIL MILLER'S ASSOCIATION

Guntur Dist.
NARASARAOPET-522 601. A.P.

President: CHILAKALA APPA RAO
Secretary: KOTHURI RAMA SUBBA RAO
Treasurer: AKUTHOTA HARANATHA BABU

# లోక్‌సభ సభ్యుల వివరాలు

### 1952 లోక్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | ఎస్.వి.ఎల్. నరసింహం | స్వతంత్ర |
| నరసరావుపేట | జి. రామయ్యచౌదరి | స్వతంత్ర |
| ఒంగోలు | పి.వి. రాఘవయ్య | స్వతంత్ర |
| తెనాలి | కె. రఘురామయ్య | కాంగ్రెస్ |

### 1957 లోక్‌సభ

| | | |
|---|---|---|
| తెనాలి | ఎన్.జి. రంగా | కాంగ్రెస్ |
| గుంటూరు | కె. రఘురామయ్య | కాంగ్రెస్ |
| ఒంగోలు | ఆర్. నారపరెడ్డి | కాంగ్రెస్ |
| మార్కాపురం | సి. బాలిరెడ్డి | కాంగ్రెస్ |

### 1962 లోక్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | కె. రఘురామయ్య | కాంగ్రెస్ |
| మార్కాపురం | జి. యలమందారెడ్డి | కమ్యూనిస్ట్ |
| ఒంగోలు | ఎం. నారాయణస్వామి | కమ్యూనిస్ట్ |
| తెనాలి | కొల్లా వెంకయ్య | కమ్యూనిస్ట్ |

### 1967 లోక్‌సభ

| | | |
|---|---|---|
| ఒంగోలు | కొంగర జగయ్య | కాంగ్రెస్ |
| గుంటూరు | కె. రఘురామయ్య | కాంగ్రెస్ |
| నరసరావుపేట | మద్ది సుదర్శనం | కాంగ్రెస్ |

### 1971 లోస్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | కె. రఘురామయ్య | కాంగ్రెస్ |
| నరసరావుపేట | మద్ది సుదర్శనం | కాంగ్రెస్ |

### 1977 లోక్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | కె. రఘురామయ్య | కాంగ్రెస్ |
| తెనాలి | ఎం. నాగేశ్వరరావు | కాంగ్రెస్ |
| బాపట్ల | పి. అంకినీడుప్రసాదరావు | కాంగ్రెస్ |
| నరసరావుపేట | కె. బ్రహ్మానందరెడ్డి | కాంగ్రెస్ |

### 1980 లోక్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | ఎన్.జి. రంగా | కాంగ్రెస్ |
| తెనాలి | ఎం. నాగేశ్వరరావు | కాంగ్రెస్ |
| బాపట్ల | పి. అంకినీడుప్రసాదరావు | కాంగ్రెస్ |
| నరసరావుపేట | కె. బ్రహ్మానందరెడ్డి | కాంగ్రెస్ |

### 1984 లోక్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | ఎన్.జి. రంగా | కాంగ్రెస్ |
| తెనాలి | ఎన్. వెంకటరత్నం | తెలుగుదేశం |
| బాపట్ల | చిమటా సాంబు | తెలుగుదేశం |
| నరసరావుపే | కె. నారాయణస్వామి | తెలుగుదేశం |

### 1989 లోక్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | ఎన్.జి. రంగా | కాంగ్రెస్ |
| తెనాలి | ఎస్. బసవపున్నయ్య | కాంగ్రెస్ |
| బాపట్ల | ఎస్. బెంజిమన్ | కాంగ్రెస్ |
| నరసరావుపేట | కె.వి. కృష్ణారెడ్డి | కాంగ్రెస్ |

### 1991లోక్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | లాల్‌జాన్‌బాషా | తెలుగుదేశం |
| తెనాలి | డాక్టర్ యు. వెంకటేశ్వర్లు | తెలుగుదేశం |
| బాపట్ల | డాక్టర్ డి. వెంకటేశ్వరరావు | తెలుగుదేశం |
| నరసరావుపేట | కె.వి. కృష్ణారెడ్డి | కాంగ్రెస్ |

### 1996 లోక్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | రాయపాటి సాంబశివరావు | కాంగ్రెస్ |
| తెనాలి | టి.శారద | తెలుగుదేశం |
| బాపట్ల | డాక్టర్ యు. వెంకటేశ్వర్లు | తెలుగుదేశం |
| నరసరావుపేట | కోట సైదయ్య | తెలుగుదేశం |

### 1998 లోక్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | రాయపాటి సాంబశివరావు | కాంగ్రెస్ |
| తెనాలి | పి. శివశంకర్ | కాంగ్రెస్ |
| బాపట్ల | ఎన్. జనార్ధన్‌రెడ్డి | కాంగ్రెస్ |
| నరసరావుపేట | కె. రోశయ్య | కాంగ్రెస్ |

### 1999 లోక్‌సభ

| | | |
|---|---|---|
| గుంటూరు | యంపరాల వెంకటేశ్వరరావు | తెలుగుదేశం |
| తెనాలి | యు. వెంకటేశ్వర్లు | తెలుగుదేశం |
| బాపట్ల | డా॥డి. రామానాయుడు | తెలుగుదేశం |
| నరసరావుపేట | ఎన్. జనార్ధనరెడ్డి | కాంగ్రెస్ |

## డబ్ల్యు.టి.ఓ. నిబంధనలతో వ్యవసాయ సబ్సిడీలు పోవటం అనివార్యం

### పార్లమెంటు సభ్యులు వై.వి.రావు

ప్రపంచవాణిజ్య సంస్థలో సభ్యత్వం పొందిన కారణంగా భారతదేశపు వ్యవసాయరంగంలో సబ్సిడీలు అనివార్యంగా అదృశ్యమవుతాయని గుంటూరు పార్లమెంటు సభ్యులు వై.వి.రావు చెప్పారు. "మిలీనియం ప్రత్యేక సంచిక" సందర్భంగా 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రపంచమార్కెట్‌లో భారతదేశపు వ్యవసాయ ఉత్పత్తులు పోటీ పడలేకపోతున్నాయని చెప్పారు. ఉత్పత్తి ఖర్చును తగ్గించుకోవటం, దిగుబడులు పెంచుకోవటం పరిష్కారమార్గాలని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో ఉత్పత్తి ఖర్చులు మనదేశంలోకన్నా ఎక్కువే అయినప్పటికీ, అక్కడ అధిక దిగుబడులు, సబ్సిడీల కారణంగా వ్యవసాయోత్పత్తుల ధరలు తక్కువగా ఉంటున్నాయని, దీంతో అంతర్జాతీయ మార్కెట్ వారి వశమవుతోందని చెప్పారు. డబ్ల్యు.టి.ఓ. నిబంధనల వల్ల అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఇకపై సబ్సిడీలు ఇవ్వటం సాధ్యపడదని పేర్కొన్నారు. మనదేశంలో సమగ్ర సస్యరక్షణా పద్ధతుల అవలంభన, నాణ్యతగల విత్తనాలు, ఎరువుల వాడకం ద్వారా అధిక దిగుబడులు సాధించటమే మనముందున్న ఏకైక కర్తవ్యమని రావు స్పష్టం చేశారు. ఇటీవల పత్తి, ఆయిల్ దిగుబడులు వెల్లువలో రావటం వల్ల దేశీయ మార్కెట్‌లో ధరలు క్షీణించిన పరిస్థితిని ఆయన ప్రస్తావించారరి. గతంలో ఈ రెండు ఉత్పత్తుల దిగుమతులపై 50 నుండి 60శాతం వరకు యాంటీ డంపింగ్ సుంకం విధించేవారని, డబ్ల్యు.టి.ఓ.తో ఒప్పందం అనంతరం ఈ సుంకాలు 10 నుండి 15శాతానికి తగ్గిపోవటంతో దిగుమతులకు అడ్డూ అదుపులేకుండా పోయిందని వివరించారు. పత్తి ధరల క్షీణత, ఎగుమతులు లేకపోవటంపై తాను ముఖ్యమంత్రి ద్వారా కేంద్రప్రభుత్వంతో సంప్రదించనున్నట్లు చెప్పారు. సి.సి.వై., మార్క్‌ఫెడ్ వంటి సంస్థలు పత్తిమార్కెట్‌లో చురుకైన పాత్ర నిర్వహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. లేదంటే రైతులపరిస్థితి ఆగమ్యగోచరంగా వుంటుందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌పోటీలో ఎగుమతులు కోల్పోయి దిగుమతులు పెరిగిన దశలో రైతులను మార్కెట్ విచక్షణకు వదిలేయడం భావ్యం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# బుర్రకథ పితామహుడు పద్మశ్రీ నాజర్



"ఏస కొంచెము లేని మృదయంగ ముంబైన సిసలైన తెనుగు రంజిల్లుచోటో..." అంటే నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా గుంటూరు సీమ గురించి ప్రస్తావించినట్లే, గుంటూరుసీమ ఎందరో వీరభాషాభిరాములకు, కళాకారులకు నిలయం. ఎందరో మహనీయులైన కళాకారులకు పుట్టినిల్లు అయిన గుంటూరు సీమలో ఆవిర్భవించిన మణిపూస బుర్రకథా పితామహుడు పద్మశ్రీ నాజర్.

"వినరా భారత వీర కుమారా విజయగాథ నేడు" అంటూ తుది శ్వాస విడిచేంతవరకు ఆంధ్ర ప్రజానీకాన్ని చైతన్యపరచిన మహనీయ జానపద కళా తపస్వి పద్మశ్రీ నాజర్. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబంలో 1920 ఫిబ్రవరి 5వతేదీన నాజర్ జన్మించారు. కుటుంబం యావత్తూ పేదరికంలో మ్రగ్గుతున్నప్పటికీ, మస్తాన్ తన కుమారుడు నాజర్‌ను పాఠశాలలో చేర్పించాడు. "పువ్వుపుట్టగానే పరిమళిస్తుందనే' ' చందాన, చిరుప్రాయం నుంచి నాజర్ రాగయుక్తంగా పద్యాలు, పాటలను ఆలపిస్తూ అందరినీ మంత్రముగ్ధులను చేసేవారు. సంగీత నైపుణ్యాన్ని ఉగ్గుపాలతో సొంతం చేసుకున్న తపస్వి నాజర్. నాజర్‌లో వున్న ప్రజ్ఞాపాటవాలను గుర్తించిన ఆయన పెదనాన్న నాజర్‌కు సన్నాయిపై సరిగమలు నేర్పించారు.

వీధి భాగవతుల పాటలు, ఎరుకలసింగి, సంగడు, సోది బాణీలు, కృష్ణచెంచులు, జంట జేగంటలు వాయిస్తూ పాడే విధానం, దేవచెంచుల విరణం, చురుతాళ్ళు ప్రయోగిస్తూ పాడే పాటలు, గొల్లసుద్దులు, జక్కులు, సంబఅవాళ్ళుపాడే పదాలు, జనపద బాణీలను చిరుప్రాయంలోనే నాజర్ ఆకళింపు చేసుకున్నారు. చిరుప్రాయంలోనే ఆయన పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా "ద్రోణ విజయం' ' అనే నాటికంలో నాజర్ నటనాకౌశల్యానికి అబ్బురపడిన ప్రముఖ హార్మోనిస్టు ఖాదర్ సాహెబు నాజర్‌ను ప్రోత్సహించారు. అనంతరం నాజర్ బలరత్న సభలో చేరి టి.రామకృష్ణశాస్త్రి శిష్యుడయ్యారు. అప్పటివరకు మగ వేషాలు వేస్తున్న నాజర్ కృష్ణలీలలు, శ్రీకృష్టతులాభారం నాటకాలలో స్త్రీ వేషాలు వేసి విమర్శకుల మన్ననలను పొందారు. భక్తరామదాసు నాటకంలో చాందినీ పాత్ర ధరిండం కోసం, ప్రత్యేకంగా తెనాలిలో నెలరోజులపాటు నాట్యం నేర్చుకొన్నారు. కొంతకాలం తరువాత తాను పనిచేస్తున్న నాటక కంపెనీ మూతపడటంతో నాజర్ ఇంటిముఖం పట్టారు. పొట్టగడవటం కష్టంకావడంతో ఆయన ఒక దర్జీదగ్గర పనికోసం చేరాడు. అదే సమయంలో నరసరావుపేట బెంచి మేజిస్ట్రేటు, కళాభిమాని మురుగుల సీతారామశాస్త్రి నాజర్‌ను చేరదీశారు. అష్టకష్టాలు పడి పలువురు వధాన్యుల సహాయంతో ఐదు సంవత్సరాల అంకురిత దీక్షతో నాజర్ కర్నాటక సంగీతం నేర్చుకున్నారు. ప్రముఖ వయోలిన్ విద్వాంసులు సీతాపతి వద్ద వయొలిన్ నేర్చుకున్నారు. ఈసమయంలోనే ఆయన పొన్నెకల్లులో హరిదాసు మూట్లూరి కోటయ్య వద్ద హరికథా గానం నేర్చుకున్నారు. కళాసాధనలో తలమునకలైన నాజర్‌పై కుటుంబ పోషణ భారంకూడా పడింది. దీంతో బ్రతుకుతెరువు కోసం ఆయన కృష్ణాజిల్లాకు వలస వెళ్ళారు. అనంతరం, కొంతకాలానికి ఆయన తమ ఇంట్లో వున్న పాడిపశువులను విక్రయించి, కుట్టమిషన్ కొనుగోలు చేశారు. చిన్నతనంలో నేర్చుకున్న దర్జీపని ఆయన బతుకుతెరువుకు ఉపయోగపడింది. 1940వదశకంలో ఆర్యసమాజంతో సాన్నిహిత్యం ఏర్పడింది. త్రిపురనేని రామస్వామిచౌదరి జీవితాన్ని, సాహిత్యాన్ని అధ్యయనంచేసి హేతువాద ధృక్పధాన్ని అలవరుచుకొన్నారు. ఊళ్ళో పెద్దలను ఎదిరించి తర్కబద్ధంగా మాట్లాడిన ఫలితంగా నాజర్ జైలుపాలు కావడమేకాక, కొంత కాలం అజ్ఞాతవాసం గలపాల్సివచ్చింది. ఆయన పాదుకాపట్టాభిషేకం, కల్జీరాజ్యపతనం వంటి పౌరాణిక, చారిత్రిక నాటకాలలో వేషాలు కడుతూనే, మార్క్సిస్టుసాహిత్యాన్ని అధ్యయనం చేశారు. పలువురికి సంగీత సాధనలో శిక్షణ ఇస్తూ సంగీతం మాష్టారుగా పేరు గడించారు. ప్రముఖ సినీ సంగీత దర్శకుడు చక్రవర్తి ఆయన శిష్యపరమాణువులలో ఒకరు. పెద్దల ప్రోద్భల్బంతో నాజర్ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో బుర్రకథ కళారీతిని ఎంచుకున్నారు. వేపూరి రామకోటి ప్రధాన కథకునిగా, నాజర్ హాస్యపోషకునిగా, ముక్కామల పురుషోత్తం రాజకీయ పోషకునిగా ఒక బుర్రకథ దళం ఏర్పడింది. అంచెలంచెలుగా ఎదిగి నాజర్ ప్రధాన బుర్రకథకులు అయ్యారు. పీడిత, తాడిత వర్గాల ప్రజలను చైతన్యపరిచే కథలు, ప్రజలలో దేశ భక్తిని పెంపొందించే కథలను ఆయన తన బుర్రకథలద్వారా ప్రచారం చేశారు. 1943లో ఆయన ఆంధ్రప్రజానాట్యమండలిలో చేరి ఒక బుర్రకథ దళాన్ని ఏర్పాటుచేశారు. సుంకర సత్యనారాయణ రచించిన "కష్టజీవి" బుర్ర కథకు నాజర్ విస్తృత ప్రచారం చేశారు. 1944లో మంగళగిరి సమీపంలో పెదవడ్లపూడిలో జరిగిన రాజకీయ పాఠశాలలో పాల్గొన్న శ్రీశ్రీ, కొడవటిగంటి కుటుంబరావు ప్రసంగాలు విని ఉత్తేజితుడైన నాజర్ పాటలు వ్రాయడం ప్రారంభించారు. బెంగాల్‌లో కరువు సంభవించినపుడు బెంగాల్ కరువు, బొక్కల కరువు బుర్రకథలు వ్రాసి రాష్ట్రంలో విస్తృతంగా ప్రదర్శించి, బెంగాల్ కరువు భాధితుల కోసం

→

వివరాలు సేకరించారు ఊరు పేరు, అల్లూరి సీతారామరాజు, అభిమన్యు యుద్ధం వంటి అనేక బుర్రకథలతో ఆయన సామాన్య ప్రజానీకాన్ని చైతన్యపరిచారు.

నాటక రచనలో కూడా సిద్ధహస్తుడైన నాజర్ రచించిన "ఆసామి" నాటకం విశేష ప్రాచుర్యం పొందింది. సూపర్ హిట్ అయిన "రోజులుమారాయి" చిత్రానికి "ఆసామి" నాటకమే మాతృక అని భావిస్తారు. గరికపాటి రాజారావు నిర్మించిన "పుట్టిల్లు" చిత్రంలో ఆయన "రాణిరుద్రమ" బుర్రకథ చెప్పారు. అనంతరం ఆయన 'అగ్గిరాముడు', 'భలే బావ' చిత్రాలలో బుర్రకథకుడిగా నటించారు. నిలువుదోపిడి, 'పెత్తందార్లు' చిత్రాలలో బుర్రకథలకు దర్శకత్వం వహించారు. నాజర్ కేవలం కళారంగానికి పరిమితం కాకుండా, రాజకీయ రంగంలో ప్రవేశించి పీడిత, తాడిత ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేశారు. 1944-48 మధ్యకాలంలో ఆయన 7సార్లు జైలుకు వెళ్ళి, 1948లో కొంత కాలం అజ్ఞాత జీవితం గడిపారు. అంతరించిపోయే దశలో వున్న బుర్రకథకు ఆయన ప్రాణప్రతిష్టచేయడమే కాకుండా, పేద ప్రజల కష్టాలను ప్రజల ముందు సాక్షాత్కరింపజేసి, స్పందింపచేశారు. 1981లో ఆయనకు ఆంధ్రనటక అకాడమీ అవార్డు లభించింది. 1982లో ఆయన నాటక అకాడమీలో బుర్రకథ శిక్షకుడిగా వ్యవహరించారు. 1986లో భారత ప్రభుత్వం ఆయనకు "పద్మశ్రీ"బిరుదు ప్రదానం చేసింది. రాష్ట్రంలో ఎందరో బుర్రకథ కళాకారులను తయారుచేసిన కళాతపస్వి నాజర్ 1997 ఫిబ్రవరి 22న గుంటూరులో కన్నుమూసారు. పద్మశ్రీ నాజర్ మన మధ్యలేకపోయినా ఆంధ్రప్రజానీకం గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని చిరంజీవిగా నిలిచిపోయారు.

రాచరికపు కాలం నుండి బ్రిటీష్ పరిపాలనలోకి, ఆతర్వాత సమాజంలో సంతరించిన పలు మార్పుల వల్ల మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలలో ఒకటిగా ఏర్పడింది. ఈప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ తనదైన శైలిలో ప్రజలకు న్యాయం అందిస్తూ ఒక ప్రధాన విభాగంగా రూపొందడం జరిగింది.

ఈక్రమంలో భాగంగా ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నో చట్టాలు దాదాపు వందల్లో రూపొందించారు. కాని, భారతదేశంలో ఉన్న నిరక్ష్యరాస్యత, పేదరికం వల్ల వాటి ఉపయోగాలు, వినియోగించుకొనే క్రమాలు ప్రజలకు తెలియకపోవడం శోచనీయం. స్వాతంత్ర్యం లభించి మనకు 53సం॥రాలు దాటింది. ప్రభుత్వాలు అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలని ప్రవేశపెట్టాయి. ఇందులోభాగంగా 1976లో భారత రాజ్యాంగ సవరణ ద్వారా 39(ఎ) అధికరణాన్ని రూపొందించి బీద, బలహీన, బడుగు వర్గాలకు ఉచిత న్యాయం అందించడం రాష్ట్ర ప్రభుత్వాల విధిగా నిర్దేశించడం జరిగింది. దీనికిగాను, 1980 అక్టోబరు 26న భారత ప్రభుత్వం శ్రీజస్టిస్ పి.ఎన్.భాగవతి నేతృత్వంలో న్యాయ సహాయ పథకాల అమలు కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి మూలకారణం శ్రీజస్టిస్ భగవతిగారు. 1979.81,86లలో ఇచ్చిన తీర్పు. వీరు -హుస్సేన్ నారా కాతున్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్, ఖాత్రా వర్సెస్ స్టేట్ ఆఫ్ అరుణాచల ప్రదేశ్ అనే కేసులలో భారత ప్రజల నిరక్షరాస్యత, పేదరికం చట్టాల పరిజ్ఞానం లేకపోవడానికి కారణాలని న్యాయసహాయం అందించడం ప్రభుత్వాల భాధ్యత అని, దానిని భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కుగా అభివర్ణించడం జరిగింది.

పై తీర్పులను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం 1987వ సం॥లో న్యాయ సేవల అధికారికాల చట్టాన్ని రూపొందించారు. ఈచట్టం మూలంగా న్యాయ వ్యవస్థలో పలుమార్పులు సంభవించాయి. రాష్ట్ర, జిల్లా మరియు తాలూకా స్థాయిలలో ఉచిత న్యాయ సేవా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈకమిటీలు ముఖ్యంగా 1.న్యాయవిజ్ఞాన శిబిరాలు. 2. ప్రజాన్యాయ పీఠాలు(లోక్ అదలత్‌లు) 3. జైలు అదాలత్‌లు 4. ఉచిత న్యాయ సహాయం మొదలైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. జస్టిస్ డిలెయిడ్ ఈజ్ బరీడ్ అనే నానుడి నుండి న్యాయ వ్యవస్థను బయటకు తీసుకు వచ్చే ఉద్దేశ్యంతో పై నాలుగు విభాగాలు పనిచేస్తున్నాయి.

1. న్యాయవిజ్ఞాన శిబిరాలు: ఈశిబిరాల ద్వారా సామాన్యమానవునకు చట్ట పరిధిలో ఎలా వ్యవహరించాలి, చట్టోల్లంఘన జరిగితే ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలతో పాటు వివిధ చట్టాలలో పొందు పరిచిన హక్కులు, భాధ్యతలు తెలియజేయడం జరుగుతుంది. ఈశిబిరాలు ముఖ్యంగా గ్రామ స్థాయిల్లోను మరియు మారుమూల ప్రదేశాలలో జరపడంవల్ల అనుదినం కక్షలు, కార్పణ్యాలతో రగులుతున్న ప్రజలకు న్యాయ పరిజ్ఞానం గురించి తెలియజేసి వారిని చైతన్యవంతులుగా చేయడానికి దోహదపడ్తున్నాయి.

2. ప్రజాన్యాయ పీఠము: సత్వర న్యాయము అందించటం ఈ ప్రజాన్యాయ పీఠం యెక్క ముఖ్యఉద్దేశ్యం. వీటినే లోక్అదాలత్‌లు అంటారు. ఈలోక్ అదాలత్‌లలో ఏళ్ళతరబడి కోర్టులలో పేరుకుపోయిన కేసులతో సహా చిన్న తగాదాలు రోడ్డు ప్రమాదాల కేసులు, భరణం కేసులు మరియు అనేక ఇతర కేసులను అప్పటికప్పుడే పరిష్కరించుకొనే అవకాశం కక్షిదారులకు లభించింది. ఈఅదాలత్‌లలో పరిష్కరించబడ్డ కేసులకు అప్పీలు లేదు. అదే అంతిమ తీర్పు. మరియు వాదులు న్యాయస్థానాలకు కట్టిన ఖర్చులతో సహా తిరిగి వారికి యివ్వబడుతుంది.

3. ఉచిత న్యాయసహాయం: బీద, బలహీన, బడుగు వర్గాల వారికి న్యాయ సహాయంను అందుబటులోకి తీసుకురావడం, వారికి సామాజిక న్యాయం కలగజేయడానికి, ఉచిత న్యాయ సహాయాన్ని అందించడానికి భారత రాజ్యాంగం రాష్ట్ర ప్రభుత్వాల భాధ్యతగా 39(ఎ) అధికారికల చట్టం ప్రకారం ఈకమిటీలు ఉచిత న్యాయ సహాయం అందచేయుచున్నాయి. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు చెందిన వారు, యాచకులు, పిల్లలు, స్త్రీలు, మతిస్థిమితంలేనివారు. వార్షిక ఆదాయం రూ॥15వేలకు మించనివారు, ఈఉచిత న్యాయ సహాయం పొందేందుకు అర్హులు. ఈవిధంగా మన భారత న్యాయవ్యవస్థలో న్యాయ సేవల అధికారికల చట్టం ఈసహస్రాబ్దిలోనే మైలు రాయిగా నిలిచి, ఈచట్టం పర్యవసాన మూలంగా ఏర్పడిన లోక్ అదాలత్‌లు, జైలు అదాలత్‌లు, న్యాయవిజ్ఞాన శిబిరాలు, ఉచిత న్యాయ సహాయం వంటివి మూలంగా ప్రజలకు కేసుల సత్వర పరిష్కారం కలిగిస్తూ ప్రజలు యిప్పటి ఈన్యాయ వ్యవస్థపై ఉంచిన అపారమైన నమ్మకాన్ని వమ్ముచేయకుండా, యింకా పటిష్ట పరచడానికి దోహదపడుతుందని ఆశిద్దాం.

## ధరణి ఎంటర్‌ప్రైజెస్

బ్రాడీపేట, 4/1, గుంటూరు, ఫోన్: 232167

డీలర్స్: బర్జర్ పెయింట్స్

---

గ్రంథి సుబ్రహ్మణ్యం

ప్రొప్రయిటర్ విజయలక్ష్మి టెంట్ హౌస్

నాదెండ్ల, గుంటూరుజిల్లా.

---

## ప్రగతిపథంలో జెట్టిపాలెం గ్రామపంచాయితీ

రెంటచింతల, గుంటూరు జిల్లా.

సర్పంచ్ : నీలం చెన్నమ్మ

ఉపసర్పంచ్ : బోయిన చౌడయ్య

**అభివృద్ధి పనులు:**

1. వానమ్మ చెరువు కట్టమీద రోడ్డు పొలములలోనికి రైతులు వెళ్ళుటకు రు. 25,000 జన్మభూమి పనులు.
2. ఎలిమెంటరీ స్కూలు బిల్డింగుకు చుట్టు 3 వైపుల ప్రహరీగోడ నిర్మించుట లక్ష రూపాయలతో
3. 10th finance క్రింద స్కూలుకు ఎదరుగోడ గేటు రు. 47,000లతో
4. పశువుల హాస్పిటల్ బిల్డింగు 2 గదులు లక్ష రూపాయలతో నిర్మించుట.
5. జన్మభూమి క్రింద ఎస్.సి. కాలనీలో బ్రిడ్జి నిర్మాణము, 1 బజారు వేయుట రు. 75 వేలతో.
6. తాటిపర్తి చినగోపిరెడ్డి ఇంటి నుండి గోగు లింగయ్య ఇంటి వరకు మెటల్ రోడ్డు, సైడు కాలువ రు. 40 వేలతో.
7. ఎస్.టి. కాలనీలో మోడావత్ తులసి నాయక్ ఇంటి నుండి కోకె నాయక్ ఇంటివరకు మెటల్ రోడ్డు రు. 35 వేలతో.
8. కంచెనపల్లి పెద్ద శ్రీరాములు ఇంటినుండి సత్రశాల ఆర్ అండ్ బి రోడ్డు వరకు మెటల్‌రోడ్డు, సైడు కాలువలు రు. 30 వేలతో.

నన్ను గెలిపించిన జెట్టిపాలెం గ్రామ ఓటర్లకు, నాయకులకు పంచాయతీ అభివృద్ధి పరచుటలో సహకరించిన అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఇట్లు : నీలం చెన్నమ్మ, సర్పంచ్, జెట్టిపాలెం.

---

మాచర్ల పట్టణ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఇట్లు

పోలిశెట్టి శ్రీనివాసరావు, అధ్యక్షులు,

మాచర్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ,

గుంటూరు జిల్లా.

---

# VIJAY INTERNET SERVICES PVT. LTD.

Main Road, Lakshmipuram, Opp. Rajkamal Complex, GUNTUR - 522 007.

## GRAB THE MILLENIUM OPPORTUNITY

### WE PROVIDE UNIQUE TRAINING SERVICES LIKE

★ **Beginners Course** — Duration : 2 months
i) MS-Dos ii) MS - Windows iii) MS - Office

★ **DIPLOMA IN C AND JAVA PROGRAMMING** — Duration : 4 months
i) C ii) C++/Java iii) Advanced Java iv) Introduction to UML

★ **DIPLOMA IN INTERNET/WEB Designing programming** — Duration : 3 months
i) HML ii) DHML using Java Script iii) Concepts of XML
iv) ASP using Vb script v) Adobe Photo Shop

★ **DIPLOMA IN JAVA PROGRAMMING** — Duration : 2 months
i) Introduction ii) OOPS concepts iii) Exceptions iv) I/O streams
v) AWT vi) Multi Trading vii) Applets viii) Data Structures

★ **DIPLOMA IN ADVANCED JAVA PROGRAMMING** — Duration : 2 months
i) JDBC ii) Servlets iii) JFC swing iv) Java Bcams
v) Concepts of RMI Corba vi) Concepts of UML

★ **DIPLOMA IN CLIENT/ SERVER TECHNOLOGY** — Duration : 4 months
i) Oracle + VB

For Internet Connections contact us : Ph : 231486 ★ Contact us for Special Course on E-COMMERCE

# వ్యవసాయ రంగానికి వన్నెతెచ్చిన 'లాం'

వ్యవసాయ పరిశోధనా రంగంలో ముందుపీఠిన నిలిచిన 'లాం' ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు జరుపుకొంది. ప్రాంతీయ ప్రత్యేకతలకనుగుణంగా పరిశోధనలు జరిపి సఫలమైన ఘనత లాం ఫారం శాస్త్రవేత్తలకు దక్కుతుంది. 1922లో 'సర్కారు చిరుధాన్యాల పరిశోధనా కేంద్రం'గా ప్రారంభమైన 'లాంఫారం' లో ప్రాథమికంగా కొన్ని పంటలపైన, పశుసంపద అభివృద్ధిపైన మాత్రమే పరిశోధనలు జరిగాయి. ఆతర్వాత 1980లో 'లాం'ను కోస్తాలోని కృష్ణా-గోదావరి జోన్ హెడ్ క్వార్టర్స్‌గా మార్పుచేశారు. ప్రస్తుతం ఈజోన్ పరిధిలో కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని అన్ని మండలాలు, ప్రకాశం జిల్లాలోని 36 మండలాలు, తూర్పుగోదావరిలోని 30మండలాలు, ఖమ్మం జిల్లాలోని 18 మండలాలు, నల్గొండ జిల్లాలోని 15 మండలాలు ఉన్నాయి. జోనల్ కేంద్రంగా విస్తృతి పొందిన నాటినుండి అన్నిరకాల పంటలపై పరిశోధనల క్రమం ఊపందుకుంది. నేడు దేశంలోని అన్ని ప్రాంతాల్లో లాం శాస్త్రవేత్తలు రూపొందించిన రకరకాల వంగడాలు విరివిగా వినియోగిస్తున్నారనడం అతిశయోక్తికాదు. దేశంలోనే ఖ్యాతి గడించిన 'లాం' రాష్ట్రానికే తలమానికంగా భాసిల్లుతోంది. 'లాం'కి పరిశోధనారంగంలోని ప్రత్యేకతతోపాటు, సాంకేతిక నైపుణ్యాన్ని రైతులవద్దకు తీసుకువెళ్ళేందుకు చేసిన కృషిలో కూడా ప్రత్యేకత వుంది. సమగ్ర పోషక యాజమాన్యం, సమతుల్య పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణా పద్ధతులపై రైతులకు, వ్యవసాయశాఖ అధికారులకు అవగాహన కలిగించేందుకు 'లాం' పాలనాధికారులే చొరవచూపి శిక్షణా తరగతులు నిర్వహించడం కద్దు. నేల స్వభావం, నీటిపారుదల వసతి అంశాల ఆధారంగా ఇక్కడ పరిశోధనలు సాగాయి. కృష్ణా, గోదావరి జోన్ పరిధిలో 42.548 లక్షల హెక్టార్ల సాగు భూమి వుండగా, అందులో 23.215 లక్షల హెక్టార్లు (54.6శాతం) సాగవుతోంది. అందులో 15.86 లక్షల హెక్టార్ల (68శాతం) భూమికి నీటిపారుదల సౌకర్యం వుంది. అందులో కృష్ణా, గోదావరి నదుల ద్వారానే 76.8 శాతం భూమికి నీరందుతుంది. 1.5లక్షల హెక్టార్లు చెరువుల క్రింద (9.3శాతం), 1.3 లక్షల హెక్టార్లు (8.3శాతం) బావుల క్రింద సాగవుతున్నది. జోన్‌లో 74.4 శాతం గ్రామీణ ప్రజలు వ్యవసాయంపై ఆధారపడేవారే. ఈఅంశాలను దృష్టిలో పెట్టుకొని తక్కువ పెట్టుబడులతో గిట్టుబాటయ్యే విధంగా వ్యవసాయ పద్ధతులను 'లాం' శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. గుంటూరు జిల్లాలోని తాడికొండ, లాం ప్రాంతాల్లోని రైతులు ఈపద్ధతుల్లో ఇప్పటికే పంటలు పండిస్తున్నారు. లాంఫారం శాస్త్రవేత్తలు ప్రత్యేకించి 'అపరాలపై జరిపిన పరిశోధనలు చెప్పుకోదగ్గవి. ప్రత్యామ్నాయ పంటలుగా అపరాల ఆవశ్యకతను రైతులకు తెలియజేయడానికి శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. వాతావరణ పరిస్థితులు, చీడపీడలను ఎదుర్కొనే రకాల రూపకల్పన 'లాం' కేంద్రానికున్న మరో ప్రత్యేకతగా చెప్పాలి. సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను రైతులకు ఇక్కడి శాస్త్రవేత్తలు బోధిస్తుంటారు.

లాంలో రూపొందించిన వంగడాలు కొన్ని దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. ఇప్పటివరకు 'లాం' రూపొందించిన వాటిలో 53 రకాలు రైతుల్లో మంచి గుర్తింపు పొందాయి. వాటిలో మినుము (7), పెసర (5), కంది (3), నువ్వులు (3), పత్తి (10), మిరప (11), అల్లం (3) ఇతర చిరుధాన్యాల రకాలు 11వున్నాయి. మినుములో ఎల్.బి.జి.-17, ఎల్.బి.జి.-402, పెసరలో ఎల్.జి.జి.-407, ఎల్.జి.జి.-410, నువ్వులు 'స్వేత' వెరైటీలు, మిరపలో జి-4, జి-5, ఎల్.సి.ఎ.-235 వెరైటీలు, పత్తిలో ఎల్.కె.-861 రకం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. 'లాం'లో రూపొందిన ఎల్.ఆర్‌జి.-30 రకం కంది రాష్ట్రంలో 70శాతం పండిస్తున్నారు. ఎల్.బి.జి.-17రకం మినుము తెగుళ్ళను తట్టుకోవడంతోపాటు హెక్టారుకు 3.5 టన్నుల దిగుబడి ఇవ్వగలదు. 'లాం'లో చేసిన మినుము అభివృద్ధి పరిశోధనల కారణంగా రాష్ట్ర రైతాంగానికి 300 కోట్ల రూపాయల అదనపు ఆదాయం చేకూరినట్లు అంచనా. రబీ కందిలో తెగుళ్ళను నివారించి హెక్టారుకు 3.5 నుండి 4టన్నుల వరకు దిగుబడులు సాధించగలిగారు. దేశంలోనే తొలిసారిగా తెల్లదోమను నివారించగలిగే పత్తి ఎల్.పి.ఎస్.-141, ఎల్.కె.-861 రకాలను లాం అభివృద్ధి చేసింది. ఈమధ్యకాలంలో అధిక దిగుబడులనిచ్చే ఎల్-604 రకాన్ని రూపొందించింది. దేశవ్యాప్తంగా అధిక దిగుబడులకు ప్రాచుర్యం పొందిన ఎల్.ఎ.హెచ్.-4 రకం లాంలో రూపొందించిందే. ఇక గుంటూరు మిర్చి రకాలకు దేశవ్యాపితంగా మంచి గుర్తింపు వుంది. 'లాం'లో రూపొందిన జి-4, జి-5, ఎల్.సి.ఎ.-235 మిర్చిరకాలు జాతీయ రకాలుగా గుర్తింపు పొందాయి. అనేకరకాల తెగుళ్ళను తట్టుకోగలిగే ఎల్.సి.ఎ.-315, ఎల్.సి.ఎ.-304, ఎల్.సి.ఎ.-324, ఎల్.సి.ఎ.-334, మిర్చి రకాలు ఇక్కడ రూపొందించినవే. బహుళ ప్రయోజనకారులైన వంగడాల రూపకల్పనలోనేకాక, రైతుల ఆత్మహత్యలకు కారకాలవుతున్న అధిక పెట్టుబడులను తగ్గించడంలో కూడా 'లాం' శాస్త్రవేత్తలు చొరవ చూపుతున్నారు. అందుకే 'లాం'లో జరుగుతున్న పరిశోధనలకు, పరిశోధకులకు ఐ.సి.ఎ.ఆర్., ప్రపంచబ్యాంకు వంటి అత్యున్నత సంస్థల నుండి అభినందనలు అందాయి. ఉత్తమ పరిశోధనా కేంద్రంగా 'లాం' ను గుర్తించారు. లాంఫారంలోని అనేకమంది శాస్త్రవేత్తలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో అవార్డులు అందుకున్నారు.

'లాంఫారం' చరిత్ర పరిశీలిస్తే రెండువేల సంవత్సరాల క్రితం ఈప్రాంతంలో నివసించిన 'లామా' అనే బౌద్ధభిక్షువు వ్యవసాయరంగ అభివృద్ధికి విశేషమైన కృషిచేశారు. ఆయన గుర్తుగా వెలసిన 'లాం' గ్రామంలో పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించారు. 1980లో విస్తృతిపొంది ప్రొఫెసర్లను ఎ.డి.ఆర్.లుగా నియమిస్తూ వచ్చిన నాటినుండి పరిశోధనలు ఊపందుకున్నాయి. ప్రస్తుతం కృష్ణా, గోదావరి జోన్ కేంద్రస్థానంగా వున్న 'లాంఫారం' పరిధిలో వివిధ పంటలు, ఇతర అంశాలపై పరిశోధనలు జరిపే 25 పరిశోధనా కేంద్రాలున్నాయి.

**'ప్రజాశక్తి' విలేకరి, గుంటూరు.**

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

**FAME** Tailors

MASTER: Sk. Feroz (Basha)

5/2, BRODIPET, GUNTUR - 522 002. PH: 246153 P.P.

---

*With Best Compliments:-* Phone: 210674 (Resi)

**Dr. MOHD. SARTHAJUDDIN,** E.H.M.P.,

"Homoeopathic physician"

(Recognized by the Homoeopathy central Council)

Door No.12-1-46, Factory Road Corner, Sivalayam Road, Kothapet, Guntur-522 001.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో....

**దాసరి స్వతంత్ర ప్రసాద్**

ప్రధానోపాధ్యాయులు,సి.సి.ఆర్.టి. జాతీయ అవార్డు గ్రహీత

నేషనల్ అప్పర్ ప్రైమరీ స్కూల్

రేపల్లె, గుంటూరుజిల్లా

---

**రాజ్యలక్ష్మీ స్టీల్‌హౌస్** 4/1, బ్రాడీపేట, గుంటూరు. ఫోన్: 230548

**రాజేష్ సెలక్షన్స్** 5/2, బ్రాడీపేట, గుంటూరు. ఫోన్: 246153

డీలర్స్: ప్రెస్టీజ, హాకిన్స్, బటర్‌ఫ్లై కుక్కర్స్, మిక్సీస్, మిల్టన్ నావెల్టి, గిఫ్ట్స్, మొ॥

---

'ప్రజాశక్తి' మిలీనియం ప్రత్యేక సంచిక ప్రచురణ సందర్భంగా

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

**దామర్ల కేశవర్థిని,** ఎం.పి.టి.సి.మెంబర్

యాజలి, కర్లపాలెం మండలం, గుంటూరు జిల్లా - 522111

స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యసాధనలో భాగస్వాములుకండి

మీ **దామర్ల శ్రీహరి,** యాజలి, కర్లపాలెం మండలం.

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు

'శతాబ్ది' పూర్తిచేసుకొని నూతన శతాబ్దిలోకి అడుగిడుతున్న సందర్భంలో ప్రకాశంజిల్లా ప్రజలకు శుభాకాంక్షలు

**బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి,** కొల్లిపర

కొల్లిపర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, గుంటూరుజిల్లా,

కొల్లిపర అవుతు రామిరెడ్డి జూ॥ కాలేజీ కోశాధికారి

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో... రిజిష్టర్డ్ - 1970

**ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఆర్ అండ్ బి ఎంప్లాయీస్ యూనియన్**

నరసరావుపేట బ్రాంచి - 522 601

నర్సరావుపేట, గుంటూరుజిల్లా.

| ప్రెసిడెంట్ | సెక్రటరి |
|---|---|
| కె.వి.ఎస్.ఆర్.ప్రసాదరావు | జి.వీరాస్వామి |

గౌరవాధ్యక్షులు: జి.చిన్నపరెడ్డి

---



నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

వర్ధమాన గాయకులు

(కమర్షియల్)

**గుడిపూడి మహారాజ్**

ఫోన్: 76878

నగరం-522268. గుంటూరుజిల్లా

---

**BALAJI**

Supply Company

**Function Material Suppliers**

**G.V. Ramanamurthy**

Proprietor

*Steel *Brass *Chandini

* Folding Chairs *Tables

*Mats Cooking Articles

Plaster of Paries Gates & Boards

Decorations is our speciality

Opp. Venkateswara Swamy Temple,

Lalapet, GUNTUR-522 003

Phones: 222426, 356 142

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

**ఆయిల్ మర్చంట్స్ అసోసియేషన్**

నరసరావుపేట, గుంటూరు జిల్లా.

| | |
|---|---|
| శ్రీ గణేష్ ఏజన్సీస్ | సీతారామ ఆయిల్ డిపో |
| కోటేశ్వర ఆయిల్ మర్చంట్స్ | శంకర్ ఏజన్సీ |

విజయలక్ష్మీ ఆయిల్ ట్రేడర్స్

నాగసాయి ఆయిల్ మర్చంట్స్

శ్రీ అన్నపూర్ణ ఆయిల్ అండ్ జనరల్ మర్చంట్స్

---



డా॥ ఎస్.వి.శివప్రసాద్

పి.ఎం.పి.జనరల్

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

**శ్రీ వెంకటసాయి క్లినిక్**

డా॥ **ఎస్.వి.శివప్రసాద్**

మెయిన్‌రోడ్, రెంటచింతల-522421, గుంటూరుజిల్లా.

అన్నివర్గాల ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు

మీ డా॥ **ఎస్.వి.శివప్రసాద్**

పి.ఎం.పి. జనరల్, రెంటచింతల.

# ఈసహస్రాబ్దిలో గుంటూరు జిల్లా మంత్రులు

("ప్రజాశక్తి" విలేకరి-గుంటూరు సిటీ)

భౌగోళికంగా అతి కీలక స్థానంలో వుండి రాజకీయ చైతన్యానికి ప్రసిద్ధి నొందిన గుంటూరు మండలంలో 11వ శతాబ్ధం నుండి మంత్రులుగా వ్యవహరించినవారి సంక్షిప్తవివరాలు ఈదిగువన ఇస్తున్నాము.

| పేరు | శతాబ్ధం, నివాసం | తాలూకా | రాజు |
|---|---|---|---|
| రావుళ్ళ విజయప్రగడ | 11 కారంచేడు | బాపట్ల | విమలాదిత్య |
| అరవల్లి నాగమాంబ | 11 చిట్టిగామాలపాడు | గురజాల | అలగామరాజు |
| నండూరి కోమన్న | 11 నండూరు | బాపట్ల | రాజేంద్రచౌడ |
| రావూరి యెల్లన్న | 12 రావూరు | కొమన్నపాడు | తెలుగుచోడకొణిదెవ |
| గోపరాజు రామప్రధాని | 13 తంగెళ్ళమూడి | గుంటూరు | గణపతిదేవ |
| తూములూరి శివదేవయ్య | 13 తాళ్ళూరు | సత్తెనపల్లి | కాకతీయ గణపతి |
| నండూరి గందన్న | 13 నండూరు | బాపట్ల | వెలవాటి రాజేంద్రచోడ |
| అగస్త్యమహాకవి | 13 కొండవీడు | నర్సరావుపేట | ప్రతాపరుద్ర |
| ఎలియా వైద్యనాథ్ | | | వరంగల్ |
| శ్రీనాథ | 14 | ఒంగోలు | కోమటివేమారెడ్డి |
| నాదెండ్ల గోపన్న | 15 నాదెండ్ల | నర్సరావుపేట | వీరంకం పెలాత్య |
| మామిడి ఈగన్న | 15 బలిజేపల్లి | సత్తెనపల్లి | వేముభూపాల |
| వనస కందరమూర్తి | 15 రావెల | గుంటూరు | ముప్పా బూపాలుడు రామదుర్గం |
| దూపగుంట్ల కొమ్మన్న | 15 దూపగుంట్ల | ఒంగోలు | శిరిగిరి కోమటిరెడ్డి |
| శాలువ రాచయామాత్యులు | 16 కొండవీడు | నర్సరావుపేట | చంద్రగిరిరాజు |
| సాలువ తిమ్మరుసు | 16 కొండవీడు | నర్సరావుపేట | శ్రీకృష్ణదేవరాయలు |
| తరిగొప్పుల దాతన్న | 16 రాజన్నపురం | సత్తెనపల్లి | వెంకటపతిరాజు చంద్రగిరి |
| చందులూరి గంగయ్య | 16 చందలూరు | ఒంగోలు | బసవన్నపాలుడు |
| నాదెండ్ల అప్పన్నమూర్తి | 16 నాదెండ్ల | నర్సరావుపేట | విజయనగరం |
| రాయసం రామయ్యామాత్యుడు | 16 వినుకొండ | వినుకొండ | అచ్యుతారాయుడు మరియు బయకరి రామప్ప |
| సంపుటంతిమ్మరుసు | 16 గుంటూరు | గుంటూరు | అచ్యుతారాయుడు |
| సింగళి మాదన్న | 17 పిన్నెళ్ళి | పలవాడు | తాతీషా |
| వ్యాసతి మాధవరావు | 20 గుంటూరు | గుంటూరు | మైసూరు |
| టంగుటూరి ప్రకాశం | 20 టంగుటూరు | ఒంగోలు | ఉమ్మడి మద్రాసు రాష్ట్రం |
| కల్లూరి చంద్రమౌళి | 20 అమర్తలూరు | తెనాలి | ॥ |
| నూతక్కి రామశేషయ్య | 20 నూతక్కి | గుంటూరు | జైపూరు మరియు ఒరిస్సా మంత్రి వెంకట్రామరాజు |
| కేంద్రంలో కేబినెట్ మంత్రి కొత్త రఘురామయ్య | 20 జాగర్లమూడి | తెనాలి | భారత ప్రభుత్వంలో |
| కాసు బ్రహ్మానందరెడ్డి | 20 తూబాడు | నర్సరావుపే | ఆంధ్రప్రదేశ్ |
| అనగాని భగవంతరావు | 20 కూచినపూడి | రేపల్లె | ॥ |
| వెనిగళ్ళ సత్యనారాయణ | 20 దుగ్గిరాల | తెనాలి | ॥ |
| పాములపాటి అంకినీడుప్రసాద్ | 20 పొన్నూరు | బాపట్ల | ॥ |
| శ్రీమతిభవనం జయప్రద | 20 వినుకొండ | వినుకొండ | ॥ |
| చేబ్రోలు హనుమయ్య | 20 ఉప్పలపాడు | గుంటూరు | ॥ |
| యడ్లపాటి వెంకట్రావు | 20 వేమూరు | తెనాలి | ॥ |
| భవనం వెంకట్రామ్‌రెడ్డి | 20 ముప్పాళ్ళ | సత్తెనపల్లి | ॥ |
| కె. రోశయ్య | 20 వేమూరు | తెనాలి | ॥ |
| గోగినేని నాగేశ్వరరావు | 20 పొన్నూరు | పొన్నూరు | ॥ |
| కాసు వెంకటకృష్ణారెడ్డి | 20 నర్సరావుపేట | నర్సరావుపేట | ॥ |
| నాదెండ్ల భాస్కరరావు | 20దోనేపూడి | తెనాలి | ॥ |
| నన్నపనేని రాజకుమారి | 20 తెనాలి | తెనాలి | ॥ |
| గొల్లపూడి వేదాంతరావు | 20 | | |
| కోన ప్రభాకరరావు | 20 బాపట్ల | బాపట్ల | ॥ |
| అన్నాబత్తుని సత్యనారాయణ | 20 తెనాలి | తెనాలి | ॥ |
| ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు | 20 తెనాలి | తెనాలి | ॥ |
| డాక్టర్ కోడెల శివప్రసాద్ | 20 కళ్ళకుంట | నర్సరావుపేట | ॥ |
| ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి | 20 చింతలపూడి | పొన్నూరు | ॥ |
| జె.ఆర్. పుష్పరాజు | 20 తాడికొండ | గుంటూరు | ॥ |
| ఎం.డి. జాని | 20గుంటూరు | గుంటూరు | ॥ |
| ఆలపాటి ధర్మారావు | 20 తెనాలి | తెనాలి | ॥ |
| కన్నా లక్ష్మీనారాయణ | 20 గుంటూరు | గుంటూరు | ॥ |
| డా॥ మాకినేని పెదరత్తయ్య | 20 అబ్బినేనిగుంట పాలెం | ప్రత్తిపాడు | ॥ |
| డా॥ కోడెల శివప్రసాద్ | 20కళ్ళకుంట | నర్సరావుపేట | ॥ |

**కేంద్ర మంత్రులుగా చేసినవారు:** కె. రఘురామయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి, పాములపాటి అంకినీడుప్రసాద్, డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

# ఈసహస్రాబ్దిలో గుంటూరు పాలకులు వీరే

("ప్రజాశక్తి" విలేకరి-గుంటూరు రూరల్)

క్రీ.శ.945 ప్రాంతంలో అమ్మరాజు వేంగీ దేశాన్ని 25సంవత్సరాలు పాలించాడు. ఆసమయంలో గుంటూరు సీమను దుర్గరాజు పాలిస్తూ వుండేవాడు.

క్రీ.శ.945 : దుగ్గరాజు

క్రీ.శ. 1100-1120 : పల్లవ కేతరాజు

క్రీ.శ. 1120-1157 : భంగి,(పల్లవ కేతరాజు సోదరుడు)

**బొద్ధన భీమరాజులు**

క్రీ.శ. 1157 : పండయరాజు

క్రీ.శ. 1162 : కూచనప్రగడ

క్రీ.శ. 1200 : జాయప్ప సేనాని

క్రీ.శ. 1220 : మంత్రి భాస్కరుడు

క్రీ.శ. 1240 : కొమ్మన

క్రీ.శ. 1280 : ఉదయరాజు

క్రీ.శ. 1320 : కాకతీయుల ప్రతినిధి

క్రీ.శ. 1350-1560 : విజయనగర చక్రవర్తుల ప్రతినిధి

క్రీ.శ. 1579-1759 : గోల్కొండ నవాబుల మంత్రి రామారావు

క్రీ.శ. 1752 : ఫ్రెంచి సేనాని దుప్లెక్సు

క్రీ.శ. 1770 : జసాలత్ జంగ్

క్రీ.శ. 1778 : బ్రిటీషువారి స్వాధీనం

క్రీ.శ. 1790 : రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు

క్రీ.శ. 1820 : ఈస్టిండియా కంపెనీ పరిపాలన

క్రీ.శ. 1866 : బ్రిటీషువారి పరిపాలనలో

ది. 1-4-1866వ గుంటూరు పురపాలక సంఘం ఏర్పాటు.

శ్రీ జంగా కృష్ణమూర్తి, ఎం.ఎల్.ఎ.

బలహీనవర్గాల ఆశాజ్యోతి గురజాల ఎం.ఎల్.ఎ. శ్రీ జంగా కృష్ణమూర్తిని ఎంతో పట్టుదలతో గెలిపించిన బలహీనవర్గాల ప్రజలకు, ఓటర్లకు, కాంగ్రెస్ నాయకులకు, ముఖ్యంగా కాంగ్రెస్ మహిళా ఓటర్లకు పల్నాడు బలహీనవర్గాల సమాఖ్య తరపున మా నూతన సంవత్సర శుభాకాంక్షలు...

ఓర్సు ప్రేమరాజు

## ఓర్సు ప్రేమరాజు

పల్నాడు బలహీనవర్గాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి,
రెంటచింతల - 522 421, గుంటూరుజిల్లా.

*With Best Compliments From*

## R.R. గార్డెన్ రెస్టారెంట్

మెయిన్‌రోడ్, లక్ష్మీపురం, గుంటూరు
ఫోన్ : 232 624

నూతన సంవత్సర శుభాకాంక్షలు...

## హనుమాన్ లారీ సప్లయర్స్ ఆఫీస్

పేరేచర్ల, గుంటూరు.
ఫోన్: 290079, 290537.

ప్రొప్రయిటర్:
**నిమ్మగడ్డ రంగారావు.**

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

క్వాలిటీనే ప్రధానం అదే మా సేవాభావం

ఫోన్ : 32718

కొమ్మారెడ్డి నాని

## నాని స్వీట్స్

బందరు మిఠాయి
ఆర్.టి.సి. పాతబస్టాండ్,
మంగళగిరి - 522503
గుంటూరుజిల్లా.

Best Compliments

# THE NATIONAL X-RAY INSTITUTE, GUNTUR

FOUNDER : **Late Sri B.L.Narasimha Rao**

**MAIN OFFICE : (Estd : 1947)**
Equipped with 200 M.A., Behind the A.C. College,
Sambasivapet, GUNTUR - 1
☏: 222331

**BRANCH OFFICE : (Estd : 1961)**
Equipped with two 700 M.A., G.E.
Adjacent to Krishana Picture Palace,
Kothapet, GUNTUR - 1 ☏: 223379

Available Bed - Side X-Ray, E.C.G.
and Clinical Laboratory and Panoramic
Dental Unit (ROTOGRAPH 230 EVR)

**BRANCH OFFICE : (Estd : 1993)**
Equipped with 300 M.A.,Kondaveedu Towers Complex,
16/1, Arundelpet, GUNTUR - 2

Technical Director : **Y.V. Subrahmanyam,** B.E., C.R.A

# భూస్వామ్య వ్యవస్థపై పోరాటంలో అమరులైన పాలపర్రు వీరులు

1950 ప్రాంతంలో నైజాం పాలన అంతంకావాలని, దున్నేవానికే భూమిపై హక్కు ఉండాలని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పాత బాపట్ల తాలూకా ప్రస్తుత పెదనందిపాడు మండలం పాలపర్రు ప్రాంతంలో జరిగిన ఉద్యమం చరిత్ర ప్రసిద్ధికెక్కింది. స్వాతంత్ర్య పోరాట కాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు పోరాటాలు సాగించి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదులను పారద్రోలి స్వాతంత్ర్యం సాధించుకోవడం జరిగింది. అయితే అర్ధరాత్రి స్వాతంత్ర్యం మేకవన్నె పులుల కబంధ హస్తాల్లో చిక్కిందే తప్ప దారిద్ర్య రేఖకు దిగువన వున్న పేద, బడుగు, బలహీనవర్గాలకు ఎలాంటి లాభం చేకూరలేదని కమ్యూనిస్టు ఉద్యమకారులు అభిప్రాయపడ్డారు. ఈనేపధ్యంలో నైజాం పాలనలో ఘనీభవించి అమలుజరుగుతున్న పటేల్, పట్వారీల నియంతృత్వాన్ని, జెట్టి, నాగు తదితర పేర్లతో సాగిస్తున్న అక్రమ వడ్డీ విధానాలను, వెట్టిచాకిరీని వ్యతిరేకిస్తూ ఆంధ్రమహాసభ నాయకత్వాన ప్రారంభమైన పోరాటం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఉధృత రూపం దాల్చింది. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో పాలపర్రు ప్రాంత ప్రజానీకంచూపిన ఆదరణ ప్రశంసనీయం. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రు సమీపంలో, తుమ్మలపాలెం కొండలదగ్గర, తెనాలి, ఇతర గుర్తుతెలియని ప్రదేశాల్లో 1950లో 14 మంది కమ్యూనిస్టులను కాల్చి చంపింది. పోపూరి రంగారావు (పాలపర్రు), నాగభైరవ వీరయ్య (పాలపర్రు), కరణం శ్రీరాములు (పాలపర్రు), బండారు వెంకటప్పయ్య (పాలపర్రు), బత్తుల ధనుంజయ (పాలపర్రు), పెద్దిపాగ ప్రకాశం (పాలపర్రు), సజ్జా సూర్యబాలానందం (వేటపాలెం), చివుకుల శేషశాస్త్రి (బాపట్ల), జెట్టి సుబ్బారావు (మాచవరం),బండారు వెంకటేశ్వర్లు (పందిళ్ళపల్లి), ముక్తినూతల లక్ష్మీనారాయణ (బి.కె. పాలెం), అమరులయ్యారు. వీరు 1945వ సంవత్సరం నుండి తెలంగాణా సాయుధ పోరాటానికి అండగా వర్గ పోరాటాలు నిర్మించి, వ్యవసాయ కూలీలు, పాలేర్లు తదితర వృత్తి సంఘాలు ఏర్పరచి, వారిని చైతన్యపరచి పోరాటాలు నిర్వహించారు. వ్యవసాయ కూలీలకు అనుకూలంగా కూలిరేట్ల కోసం దాదాపు రెండు సంవత్సరాలు తిరుగుబాటుపంథాలో ఉద్యమం చేశారు. ఈనేపధ్యంలో వ్యవసాయ కూలీలు ఐకమత్యంగా సమ్మె చేస్తుండగా భూస్వాములు దూర ప్రాంతాల నుండి కూలీలను రప్పించి వ్యవసాయ పనులను చేయించుకోవటానికి పూనుకున్నారు. అయితే ఉద్యమకారులు వారికి నచ్చజెప్పి పంపివేయడంతో భూస్వాములు కక్షగట్టారు. భూస్వాముల పక్షాన వున్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలపర్రు గ్రామానికి చెందిన 8మందిని తమ తుపాకీ తూటాలకు బలిచేసింది.

### అమరవీరుల జీవిత విశేషాలు

బొందలపాటి అమ్మయ్య (26) : పాలపర్రుగ్రామంలో జన్మించి వ్యవసాయ కూలీలకు అండగా ఉంటూ, తెలివైనవాడిగా ప్రశంసలున వ్యవసాయ రంగంలో పలు బహుమతులు పొందారు. కష్టజీవుల తరపున పోరాడుతూ ప్రాణాలర్పించారు.

పోపూరి రంగారావు (18) : పాలపర్రులో జన్మించి, విద్యార్థి దశ నుండి వ్యవసాయ కూలీలకు తన మద్దతినిస్తూ 13-5-1950న ప్రభుత్వ తూటాలకు బలైయ్యారు.

నాగభైరవ వీరయ్య (28) : పాలపర్రులో జన్మించి సామాన్య వ్యవసాయ కూలీగా జీవిస్తూ పోలీసు తూటాలకు 19-4-1950న మరణించారు.

కరణం శ్రీరాములు (24) : పాలపర్రులో జన్మించి పేదల పక్షాన నిలిచి పాలేరుగా జీవితాన్ని సాగిస్తూ పాలకుల చేతిలో 13-5-1950న అమరుడయ్యారు.

బత్తుల ధనుంజయ (24) : పాలపర్రులో జన్మించి కార్పెంటర్‌గా జీవితాన్ని సాగిస్తూ, పెత్తందారీ విధానాలను అడ్డుకుంటూ 19-4-1950న ప్రభుత్వ తూటాలకు బలయ్యారు.

పెద్దిపాగ ప్రకాశం (20) : పాలపర్రులో జన్మించి వ్యవసాయ కార్మికుడిగా జీవిస్తూ కార్మికుల న్యాయం కోసం విప్లవ పోరాటాల్లో ముఖ్య పాత్ర పోషిస్తూ 19-4-1950న పోలీసుల తూటాలకు బలయ్యారు.

జెట్టి సుబ్బారావు (32): మాచవరం గ్రామంలో జన్మించి, మిలటరీలో పనిచేసి పదవీవిరమణ తర్వాత కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడై చివరకు పోలీసు కాల్పుల్లో మృతిచెందారు.

ముక్తినూతల లక్ష్మీనారాయణ (36) : 12-5-1950న పోలీసు తూటాలకు బలయ్యారు.

సజ్జా సూర్యబాలానందం (32) : భూస్వాములను గడగడలాడించి 12-5-1950న ఉద్యమంలో మృతిచెందారు.

చివుకుల శేషశాస్త్రి (33): బాపట్లలో జన్మించి కమ్యూనిస్టుపార్టీకి ఆకర్షితులై ఉద్యమాల్లో పాల్గొంటూ 12-5-1950న పోలీసు తూటాలకు బలయ్యారు.

బండారు వెంకటేశ్వర్లు (22): పందిళ్ళపల్లిలో జన్మించి నిరుపేదల పక్షాన పోరాడుతూ 12-5-1950న అమరుడయ్యారు.

కస్తూరి కుటుంబరావు (43): వేటపాలెంలో జన్మించి, రేపల్లె, పాత బాపట్ల తాలూకాలో చేనేత కార్మికులను సమీకరించి ఒకే త్రాటిపై నడిపించి 19-5-1950న అమరుడయ్యారు.

ఈఉద్యమ కారుల స్ఫూర్తితో నేటికీ ఈప్రాంతంలో యువత ఉద్యమాలు నిర్వహిస్తూనే వుంది. సి.పి.ఎం. ప్రతి సంవత్సరం పాలపర్రులో అమరవీరుల స్మారక సభలు నిర్వహించి అమరవీరుల ఆశయాల సాధనకోసం పునరంకితమవుతోంది.

**'ప్రజాశక్తి' విలేకరి,**
**పెదనందిపాడు.**

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# ది నన్నపనేని వెంకట్రావు సహకార చక్కెర కర్మాగారము లిమిటెడ్,

జంపని -522 261 వేమూరు మండలం, గుంటూరుజిల్లా. | గ్రామ్స్ : కో-ఆఫ్ షుగర్స్: తెనాలి.

ఎస్.టి.డి. కోడ్ : 08644 : పి.బి.యక్స్: 66246, 66256, 66276, ఎం.డి. 66296





హీరాలాల్ సమారియా,
జిల్లా కలెక్టర్, పర్సన్ ఇన్‌ఛార్జి



శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్
రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖామాత్యులు

శ్రీ ఎం.ఆదినారాయణ
మేనేజింగ్ డైరెక్టర్

**ఫ్యాక్టరీ పరిధి :** తెనాలి, వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరకుపల్లి, కొల్లిపర, మంగళగిరి, తాడేపల్లి, సత్తెనపల్లి, పెదకూరపాడు, అమృతలూరు, చుండూరు, చేబ్రోలు, అమరావతి, రాజుపాలెం, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ, మాచవరం, పొన్నూరు మరియు దుగ్గిరాల మండలంలో విస్తరించింది.

ది. 4-12-1974న రిజిష్టర్ కాబడి ది.8-1-1975 న పని ప్రారంభించి 12-2-84 నుండి వాణిజ్యపరంగా చెరకుగానుగాడుట ప్రారంభించి నేటికి 16 చెరకు గానుగాడు సీజన్‌లు పూర్తిచేసుకొని, సభ్యులకు, రైతులకు సేవలు అందిస్తూ 'బి' కేటగిరి నుండి 'ఎ' కేటగిరికి ఎదుగుతూ, 6,500 ఎకరాలలో చెరకు పంటను అభివృద్ధి చేసి నిత్యం రైతుసేవలో నిమగ్నమై సహకార రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ, జిల్లాలో చెరకు పంటను అభివృద్ధి చేయుచూ, పురోగమిస్తున్న జిల్లాలో ప్రప్రథమ చక్కెర కర్మాగారము.

| రైతులకు ప్రోత్సాహకాలు | రాయితీ నగదు | ఎరువులు అప్పుగా | |
|---|---|---|---|
| డిసెంబర్,జనవరి నెలలో చెరకు నాటినవారికి | రు.3,000/- | 3 బస్తాలు యూరియా | 1 బస్తా పొటాష్ |
| ఫిబ్రవరి నెలలో నాటినవారికి | రు.2,000/- | 3 బస్తాల యూరియా | 1 బస్తా పొటాష్ |
| మార్చి నెలలో నాటినవారికి | రు.1,000/- | 3 బస్తాల యూరియా | 1 బస్తా పొటాష్ |

ఇంకా రైతులకు ఎన్నో పోత్సాహకాలు కల్పిస్తూ రైతుల సంక్షేమమే ఫ్యాక్టరీ ధ్యేయంగా పనిచేస్తూ ఫ్యాక్టరీ పరిధిలోని రైతుసోదరులు అధికముగా చెరకు సాగుచేసి రాష్ట్రంలో అత్యుత్తమ సంస్థగా రూపొందించాలని కోరుతూ...

**పర్సన్ ఇన్‌ఛార్జి** | **మేనేజింగ్ డైరెక్టర్**

# నాడు శత్రుసేనలకు అభేధ్య దుర్గం

## గతవైభవ సాక్ష్యం కొండవీటి కోట

గుంటూరు జిల్లా యడ్లపాడు మండలంలో ఒక కుగ్రామంగా నేడు కంటికి కనిపించే కొండవీడు ఒకప్పుడు నిత్యం నృత్య, సంగీత కోలాహలంతో, అరివీరుల సింహనాధాలతో, విజయ గర్జనలతో దద్దరిల్లుతూ ఉండేది. కోటపైనుండి క్రిందకు దిగేవారే కానీ 'ఎదురు' ఎక్కేవారే లేరనే స్థాయిలో సాగిన ఒక మహాసామ్రాజ్యానికి రాజధాని... వినీల సాహిత్యాకాశంలో నెలవంకగా వెలిగిన సాహితీవనం... కొండవీడు. మనకు తెలిసిన కొడవీడు రెడ్డి రాజులకే కాక ఇంకా పూర్వంనుండి పలు సామ్రాజ్యాలకు రాజధాని. నేటికీ 30 మైళ్ళ విస్తీర్ణంలో నిశ్శబ్ధానికి, గత వైభవానికి గుర్తుగా శిధిలావస్థలో తరగని ఠీవితో నిలిచిన నేటి కొండివీటి కోట దాదాపు వేయి సంవత్సరాల పాటు, కోటి సూర్య ప్రభాతేజంతో పర రాజులు కన్నెత్తైనా చూడలేని కాంతులను విరజిమ్మింది. అలా సాగి బ్రిటీషు పాలనవరకు రాజకీయ జిత్తులతో, రణతంత్రపుటెత్తులతో, వారసత్వ యుద్ధాలతో, సాహిత్య, నృత్య గోష్టులతో, చీకటి వెలుగుల నడుమ నిత్య కోలాహలంగా నిలిచింది.

### యుగాంతరం నుండి రాజధాని

భోజరాజు, భీష్మకుడు (ఇతని కాలంలో కుండినపురం అనే పేరుతో ఉంది.)లకు కూడా



కొండవీడు రాజధానిగా ఉన్నట్లు 'దండకవిలె' శాసనం ద్వారా తెలుస్తోంది. 12 సంవత్సరాలు పాలించిన గజపతి వంశ క్షత్రియుడు విశ్వంభర దేవుడు ప్రపథమంగా కొండవీటి కొండపై కోటను నిర్మించాడు. ఈకొండపై నిర్మించిన కోటలు వెయ్యి సంవత్సరాల నాటివని చరిత్రకారుల అంచనా. ప్రోలయ వేమారెడ్డి కొండవీడును పాలించినట్లు ఇక్కడి శాసనాల ద్వారా తెలుస్తోంది. అనవేమారెడ్డి తన రాజధానిని ధరణికోటనుండి కొండవీడుకు మార్చినట్లు ఆంధ్రుల చరిత్ర చెబుతున్నది. కానీ రెడ్డిరాజులకు కొండవీడే రాజధాని అన్నది పలువురి అభిప్రాయం. 11వ శతాబ్ధంలో కరికాళ చోళుని (కుళోత్తుంగ చోళుడు) కాలంలో జరిగిన సీమల విభజన ఆధారంగా కృష్ణా, గోదావరి, గుంటూరు, నెల్లూరు, కర్నూలు మండలాల నడుమ ఈరాజ్యం వ్యాపించిఉన్నట్లు రెడ్డిరాజుల శాసనాలు చెబుతున్నాయి. ఈమహాసామ్రాజ్యం కొండవీడు, వినుకొండ, బెల్లంకొండ, నాగార్జునకొండ అను నాలుగు గిరిదుర్గాలుగా, 14 సీమలతో, 2,048 గ్రామాలతో, 22,500 చ.మై. విస్తీర్ణంలో అత్యంత సమర్ధవంతంగా పరిపాలించబడింది. కాకతీయుల అనంతరం తీరాంధ్రను ఏలిన రెడ్డిరాజులు నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా ముట్టింబాక గ్రామస్తులవటంవలన వీరు 'పంటరెడ్లు'గా పేరుపొందారు. రెడ్డిరాజుల పాలనకు ఆధ్యుడు కోమటి పోలారెడ్డి. 'పసరువీధి' వల్ల ధనవంతుడైన వేములు అనే కోమటిని ఈరెడ్లు హతమార్చి అతని ధనం హరించిన కారణంగా వీరు తమ పేర్లుకు కోమటి, వేమా పేర్లు తగిలించుకున్నారని ప్రతీతి. కొండవీటి సామ్రాజ్యానికి అద్ధంకి రాజధానిగా ఉన్నప్పుడే కొండవీడు సమస్త హంగులతో, సహజరక్షణ వలయంతో రాజధానికితగ్గ స్థాయిలో ఉంది. పటిష్టమైన రక్షణ నిమిత్తం 'వీరన్నపోతు' భిరుదాంకితుడు అనపోతారెడ్డి హయాంలో కొండవీటి రాజ్య రాష్ట్ర రాజధాని కొండవీడుకు మార్చబడింది. తరువాత కొండవీటి సామ్రాజ్య ప్రతిష్ట ఎంతగా పెరిగిందంటే ఈరెడ్డిరాజులు కూడా కొండవీటి రెడ్లుగా పేరుపడ్డారు. కొండవీటి సామ్రాజ్య అస్థిత్వానికే పెనుసవాలుగా నిలిచిన బహుమనీ సుల్తాన్‌లు, పద్మానాయకులు, విజయనగరాధీసుల తీవ్ర దాడులను ఎదుర్కొన్న అనపోతారెడ్డి నిరంతర యుద్ధాల్లో మునిగి తేలిన వీరుడు. ఇతని కాలంలో సామ్రాజ్యం ఉత్తరాన మేకలపర్వతం, పడమట శ్రీశైలం వరకు విస్తరించినట్లు శాసనాలు చెబుతున్నాయి.

తరువాత ఇతని కుమారుడు అనవేమారెడ్డి రాజయ్యాడు. మహా యోధుడైన ఇతని కాలంలో కొండవీటి సామ్రాజ్య ప్రాభవం అత్యున్నత స్థాయికి చేరింది.

### కోట నిర్మాణం

ఆనాడు కొండవీడు దుర్గంపై పాలకులు 50శిఖరాలు నిర్మించారు. పర్వత శిఖర పశ్చిమ భాగాన వెదుళ్ళ చెరువు నిర్మితమైంది. దీనికి పడమరగా 5 గజముల వెడల్పు, 20 గజముల పొడవుతో 36 స్థంభాలుగల మండపం రెడ్డిరాజుల భోజనశాల. ఆరున్నర గజాల పొడవు, నాలుగుగజాల వెడల్పు, ఒకిటిన్నర గజాల లోతుగల నిర్మాణమే విశేష ప్రాచుర్యం గల నేతికొట్టు. ఇందులో రాజులు నెయ్యిని పోయటం అప్పటి రాజ్య రమా వైభవానికి దర్పణం. అయితే

→

### పతనావస్థ

వారసత్వ యుద్ధాలు, పరరాజుల దాడుల ఫలితంగా ఈమహా సామ్రాజ్యం బీటలు వారి క్షీణ దశకు చేరింది. ఖజానా వట్టి పోయిన దశలో అరాచకం ప్రబలిన స్థితిలో కడపటి రాజైన రాచవేముడు విధించిన పురిటి సుంకం కొండవీటి సామ్రాజ్యానికి చరమగీతం పాడింది. ఈతి బాధలకు రెచ్చిపోయిన సవరం ఎల్లయ్య అనే వ్యక్తి ఎదురు తిరిగి కొండవీడులోని ముత్యాల గుడివద్ద రాచవేముని వధించాడు. సంవత్సరాలుగా అదును కోసం పొంచిన విజయ నగరాధీశులు దక్షిణ రాజ్యాన్ని, గజపతులు ఉత్తర భాగాన్ని ఆక్రమించటంతో కొండవీటి మహా సామ్రాజ్యం చరిత్రపుటల నుండి మాయమైంది.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

## బజాజ్ స్కూటర్ కొనండి! కోటి రూపాయలు సొంతం చేసుకోండి!!

# bajaj EXCHANGE MELA

ఏ కంపెనీ పాత ద్విచక్రవాహనమైనా తీసుకురండి. సరికొత్త బజాజ్ వాహనంపై సవారి చేస్తూ వెళ్ళండి.

పైగా

కోటి రూపాయలు బంపర్ ప్రైజ్ గెలుపొందే అవకాశం, ఇంకా అనేక ఆకర్షణీయమైన బహుమతులు

☆ ఋణసదుపాయం కలదు.

BUMPER PRIZE Rs.ONE CRORE

100 PRIZES Rs.ONE LAKH Each

700 SANSUI MUSIC Systems

7000 KODAK Cameras

TIMEX WATCHES

## ప్రతి బజాజ్ స్కూటర్ కొనుగోలుపై ఒక బహుమతి కలదు.

తేది : డిసెంబర్ 18, 19 తేదీలలో
స్థలం : Y.M.C.A. గ్రౌండ్,
హోటల్ విజయకృష్ణా ఇంటర్నేషనల్
ఎదురు, గుంటూరు.

R.C. బుక్, నివాస ధృవపత్రము తీసుకురావడం మరువకండి

పూర్తి వివరములకు : బజాజ్ అధీకృత డీలర్

**శ్రీ సాయి ఆటోమోటివ్స్**

హెడ్ పోస్టాఫీస్‌రోడ్, కొత్తపేట, గుంటూరు-1. ఫోన్స్: 225855, 225898.

షరతులకు లోబడి*

---

ఉత్తమ విద్యార్థిగా రూపొందేందుకు అధిక మార్కులు సాధించేందుకు
ప్రశాంత విద్యాతపోవనం "వివేకానంద విద్యాలయం"

S.R.J. GOWINDU BROTHERS EDUCATIONAL CONFEDERATION GUNTUR

# వివేకానంద విద్యాలయం

1998-99 సం॥ 10వ తరగతి పరీక్షలలో 99% ఉత్తీర్ణత సాధించిన విద్యాలయం

ఎల్.కె.జి.నుండి 10వ తరగతి వరకు
ఇంగ్లీషు మీడియంలోనూ
6వ తరగతినుండి 10వ తరగతివరకు
తెలుగు మీడియంలోనూ విద్యాబోధన

**కంప్యూటర్ ద్వారా విద్యాబోధన**

10వ తరగతి ఉత్తీర్ణత: 99% 7వ తరగతి ఉత్తీర్ణత: 100%

**బాలబాలికలకు వేర్వేరు హాస్టల్‌వసతి కలదు**

1998-99 సం॥లలో అధికమార్కులు సాధించిన మా విద్యార్థులు

**10th Class**

| | |
|---|---|
| **P. Anjani**<br>D/o. Sankara Pitchaiah<br>SBI Colony, Guntur<br>Marks:512/600 | **M. Naga Divya**<br>D/o. Nagi Reddy<br>S.V.N. Colony, Guntur.<br>Marks: 502/600 |

**S.K. Subhani**
Palakaluru
Marks:505/600

మిగతా వివరాలకు
సంప్రదించండి:

కరస్పాండెంట్

## వివేకానంద విద్యాలయం

జె.కె.సి. కాలేజిరోడ్, గుంటూరు ఫోన్: 355580

రెడ్డిరాజుల ఆయుధశాల అన్న మరో వాదన కూడా ఉంది. దీనికి ఉత్తరాన 24 స్తంభాలతో 2వరుసలతో నిర్మించిన మండప ద్వయం ఉంది. కొండపైకి పోయే మార్గం పక్కన శిథిలమైన నృసింహాలయం ఉంది. ప్రస్తుతమున్న అటవీశాఖ బంగళాకు తూర్పున రెండు వరుసలగల 16 స్తంభాల మండపం యోగివేమనదని ప్రసిద్ధి. కొండ క్రింద ప్రస్తుతం కోట గ్రామానికి దక్షిణంగా గోపినాధస్వామి దేవాలయం ఉంది. శిల్ప శాస్త్రానికే తలమానికంగా నిలిచిన ఈదేవాలయంలో కడు రమణీయంగా చెక్కిన స్తంభాలు, చిత్తరువులు అనేకం వున్నాయి. దీనికి పక్కగా వేయిగాళ్ళ మండపం వుంది. నాలుగు అంతరాళములుగా నిర్మించిన ఈమహా కట్టడం నేడు శిధిలావస్థకు చేరింది. దీనికి దక్షిణంగా గల శిథిల శివాలయం ద్ద దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన నందివిగ్రహం ఉంది. చోరులు నిధి నిక్షేపాల కోసం చేసిన ప్రయత్నంలో విగ్రహం కొంత దెబ్బతింది. కొండకు ఉత్తర భాగాన శ్రీనాధ ప్రేరితమై ఏకరాత్రంబున నిర్మించిన గృహరాజు మేడ స్థానంలో నేడు మట్టిదిబ్బలు మాత్రమే ఉన్నాయి. ఎన్నో సుందర పుష్పలతా చిత్ర స్తంభాలు ఇతర గ్రామాలకు తరలిపోయాయి. అతి సుందరమైన ఒక కళ్యాణ మండపం యావత్తు ఇక్కడికి సమీపంలోని పురుషోత్తమపట్నంలోగల విష్ణాలయంలో నిలిపారని తెలుస్తోంది. కొండపై అరకోట, పిల్లకోట, పెదమాలెముకోట, చినమాలెముకోట, తట్టకోట ఆనాడు రక్షణ ప్రయోజనాల నిమిత్తం నిర్మించారు. ఈకోటపైనే నాదెండ్ల, కొండపల్లి గవనుల ద్వారాలు నిర్మాణం చేయటం విశేషం. కొండపై నిర్మించిన 23 బురుజులలో కొన్ని శిథిలం కాగా, కొన్ని నామమాత్రంగా మిగిలాయి. ఆనాటి కొండవీటిపురం ఇప్పటి చంఘిస్‌ఖాన్ పేట వరకు వ్యాపించి 18 పేటలుగా విస్తరించి వుండేది. జనపనార, గుడ్డ పేలికల నుండి కాగితాల తయారీ తదితరమైనవి ఆనాటి ప్రధాన వృత్తులుగా పేర్కొనవచ్చు. అనవీరారెడ్డి కాలంలో సముద్ర వ్యాపారం మిక్కిలిగా జరగటమేకాక మోటుపల్లి రేవుపట్టణం దేశంలోనే ప్రథమ స్థానంలో వుండేది. ఇక తెలుగు సాహితీ రంగంలో రెడ్డి రాజులు చేసిన సేవలు మరువలేనివి. సాహిత్యంలో వీరవిహారం చేసిన శ్రీనాధుడు వారి కాలానికి చెందినవాడే.

**కత్తుల బావి కుతంత్రం**

కొండవీడు పేరువినగానే అందరికీ గుర్తుకువచ్చేది కత్తులబావి. ఇంత ప్రసిద్ధి చెందిన కత్తుల బావి నిర్మాణ కర్త అచ్యుతరాయలు. తన సామంతులలో 72 మంది తనకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు సిద్ధమౌతున్నారని గ్రహించిన అచ్యుతరాయలు తాను నిర్మించిన గోపినాధపురంలోని ఒక అంతరాళాన్ని బావిగా మార్చి అంతరాళం (గర్భగుడి ద్వారం)పై కాలువెూవగానే అడుగురాతి వలకలు తొలగిపోయేలా ఏర్పాటుచేశాడు. 72మంది సామంతులను ఆహ్వానించి స్వామి దర్శనానికి పంపాడు. 68 మంది ఈరాజకీయ ఎత్తుకు



బలైపోయారు. పోతున్నవారెవరూ తిరిగిరాక పోవడం గ్రహించిన నలుగురు మాత్రం పారిపోయి ప్రాణాలు నిలుపుకున్నారు. ఈదేవాలయంపైన చెక్కిన శిల్పాల నైపుణ్యం బహుఅరుదుగా కనిపిస్తుంది.

**విశ్వనాధుని ఖండ్రిక**

ప్రస్తుతం యడ్లపాడు రెవెన్యూ గ్రామంలో అంతర్భాగమైన విశ్వనాధుని ఖండ్రిక కొండవీటి రాజుల కాలంలో ఏర్పడింది. 1542లో అప్పటిరాజు సదాశివరాయలు యడ్లపాటి పొలంలో 30 తూపలు ఖండ్రికగా చేసి కొలచలమల విశ్వనాధుడు అనే విప్రునికి దానమిచ్చాడు. ఫలితంగా ఈగ్రామం విశ్వనాధుని ఖండ్రికగా పేరుపడింది. నేడు జనావాసం లేకపోయినా అదే పేరున రెవెన్యూ రికార్డుల్లో కొనసాగుతోంది.

**మహా సామ్రాజ్య పతనం**

చరిత్ర పుటల్లో దేదీప్యమానంగా వెలిగిన కొండవీటి సామ్రాజ్యపు పతన దశ 1515లో ప్రారంభమైంది. ఒరిస్సా పాలకులైన గజపతులు, గుల్బర్గా పాలకులైన బహుమనీ సుల్తానులు, విజయనగరాధీశులు 1424 నుండి జరిపిన దాడులను 90 సంవత్సరాలు నిరోధించిన ఈమహా సామ్రాజ్యం తర్వాత నిలవలేక పోయింది. విజయనగరాధీశుడు శ్రీకృష్ణ దేవరాయులు 1515లో కొండవీడులో గజపతుల గవర్నర్ కేశవపుత్రుని ఓడించి కొండవీడుతో సహా గుంటూరు ప్రాంతాన్ని తన సామ్రాజ్యంలో విలీనం చేసుకున్నారు. తరువాత 1565లో తళ్ళికోట యుద్ధంలో కొండవీడు గోల్కొండ కుతుబ్‌షాల పాలనలోకొచ్చి మూర్తజానగర్‌గా మారి సర్కార్ స్థాయిని పొందింది. తిరిగి 1687లో మొగల్ చక్రవర్తి ఔరంగజేబు గోల్కొండను ఆక్రమించాడు. దీంతో మూర్తజానగర్ మొగల్ సామ్రాజ్యంలోని హైదరాబాద్ సుభాలో భాగమైంది. 1724లో హైద్రాబాద్ సుభా నవాబు అసఫ్‌జా నిజాముల్‌ముల్కు స్వతంత్రం ప్రకటించుకోవటంతో ఆంధ్రదేశంలో అసఫ్‌జాల పాలన ప్రారంభమై కొండవీడు వీరి ఏలుబడిలోకొచ్చింది. 1788 సెప్టెంబర్ 18వ తేదీన లార్డ్ కారన్‌వాలీస్ గవర్నర్ జనరల్ హయాంలో కొండవీడు ఈస్ట్ ఇండియా కంపెనీ పరమైంది. దీంతో కొండవీటి సామ్రాజ్యం పూర్తిగా పతనమైంది. రాష్ట్ర రాజధానిగా వెలిగిన కొండవీడు జిల్లా స్థాయికి తగ్గింది. తరువాత గుంటూరు జిల్లాలో ఆనాటి 14 తాలూకాల్లో ఒకటిగా మారింది. బ్రిటీష్ ప్రభుత్వం జమిందార్లకిచ్చిన ఈనాముల్లో భాగంగా కొండవీడు చిలకలూరిపేట జమీందారులపరమైంది. జమీల రద్దు ఫలితంగా కొండవీడు ప్రభుత్వ పరమైంది. ఇలా సాగిన పతన పరంపర నేడు కొండవీడును యడ్లపాడు మండలంలోని ఒక కుగ్రామంగా మార్చింది. ప్రస్తుతం అదొక పంచాయతీ. అందులోను మైనర్ పంచాయతీ.

**కదనరంగంలో కొదమసింగాలే**

గొప్ప పరిపాలనా దక్షుడు, ప్రజారంజకంగా పాలించిన ప్రొలయ వేమారెడ్డి కొండవీడు దుర్గాన్ని నిర్మించాడు. 1324 ప్రాంతంలో దాదాపు 30 సంత్సరాలు పాలించిన వేమారెడ్డి ధరణికోట (చందవోలు), బెల్లంకొండ, వినుకొండ, కొండపల్లి దుర్గాలను కూడా నిర్మించాడు.

వేమారెడ్డి తరువాత అతని కుమారుడు అనపోతారెడ్డి తన 11 సంవత్సరాల పాలనలో కొండవీడు, చందోలు, కందుకూరు, దుర్గాలను శత్రు దుర్భేధ్యంగా తీర్చిదిద్దాడు. కొండవీటి సామ్రాజ్య రాజధానిని అద్దంకి నుండి కొండవీడుకు

→

## నూతన సంవత్సర శుభాకాంక్షలతో

# ప్రగతి పథంలో నకరికల్లు మండలం, గుంటూరు జిల్లా



శ్రీ రుసుం శేషయ్య
మండల పరిషత్ అధ్యక్షులు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి

శ్రీ యెండ్లూరి బ్రహ్మయ్య
యం.డి.ఒ.
నకరికల్లు మండలం

## సాధించిన అభివృద్ధి కార్యక్రమములు

- మండలంలోని 1060 మంది వృద్ధులకు వృద్ధాప్య ఫించనుల బట్వాడా
- గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారము తీసుకొను నిమిత్తము 1330 మందికి రు.500/- చొప్పన రు.6,65,000/- పంపిణీ చేయడమైనది.
- మండలంలోని గ్రామాలలో గ్రామీణ పారిశుధ్యం క్రింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిమిత్తం 971 మంది లబ్ధిదారులకు రు.2000/- చొప్పన రు.19,42,000/- లతో మరుగుదొడ్లు నిర్మాణం జరిగింది.
- బాలికా పరిరక్షణ పథకము క్రింద 115 మంది బాలికలకు రు.5000/- చొప్పన రు.5,75,000/- మొత్తం బ్యాంక్ నందు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడమైనది.
- బాలికా సమృద్ధి యోజన పథకము క్రింద 53 మంది లబ్ధిదారులకు రు.500/- చొప్పన రు.26,500/- పంపిణీ చేయడమైనది.
- గ్రామాలలోని వెనుకబడిన తరగతులకు చెందిన సన్న, చిన్నకారు రైతులకు ఆయిల్ ఇంజన్ల ద్వారా సాగుబడి కొరకు 67 మంది లబ్ధిదారులకు రు.12,39,500/- ల విలువ గల 67 ఆయిల్ ఇంజన్లు సరఫరా చేయడమైనది.
- వై.ఆర్.డి.పి. పథకము క్రింద గత రెండు సంవత్సరములలో 256 యూనిట్లు, వివిధ కేటగిరీలకు చెందిన లబ్ధిదారులకు పాడిగేదెలు, కుట్టుమిషన్లు, పరదాపట్టాల తయారీ, మరియు ఫ్యాన్సీ షాపులులాంటి పథకాలకు బ్యాంకుల సహకారంతో అందించడమైనది. వీటి విలువ సుమారుగా రు.25,60,000/- పైగా.
- మండలంలోని వెనుకబడిన తరగతులకు చెందిన గ్రామీణ చేతివృత్తులకు ఆధునిక పనిముట్లు సరఫరా నిమిత్తం రూపొందించిన "ఆదరణ పథకము" క్రింద 558 మంది లబ్ధిదారులను గుర్తించి అందులో 372మంది లబ్ధిదారులకు పాలక్యాన్లు, సైకిల్స్, కుట్టుమిషన్లు, క్యారికిట్స్, రజక సామానులు, కార్పెంటరీ పవర్‌టూల్స్, మ్యూజికల్ సామానులు వంటి ఆధునిక పరికరాలు రు.11,10,000/- విలువ గలిగినవి పంపిణీ చేయటమైనది.
- మండలంలో 350 డ్వాక్రా (డి.డబ్ల్యు.సి.ఆర్.ఎ.) గ్రూపులు ఏర్పాటు చేసి 4,200 మంది మహిళలను ఈ గ్రూపులందు సభ్యులుగా చేర్చడమైనది. ఈ గ్రూపులకు చెందిన మహిళలు డ్వాక్రాబజారు నందు పచ్చళ్ళు, మసాలాపొడులు వంటి ఉత్పత్తులు అమ్మి గుర్తింపు పొందినారు. ఈ గ్రూపులలోని సభ్యులు రివాల్వింగ్ ఫండ్ క్రింద రు.10,00,000/- డి.ఆర్.డి.ఎ. నుండి పొందడం జరిగింది.
- 1997-98 సం॥ల నుండి మండలంలోని వెనుకబడిన మరియు ఇతర కులములకు చెందిన 22 మంది లబ్దిదారులకు సామాజిక బావుల నిర్మాణం నిమిత్తం రు. 5,98,400/- విలువ గల 22 సామాజిక బావుల నిర్మాణం పూర్తి చేయడమైనది. ఇదే విధంగా 49 బావుల ప్రతిపాదనలు మంజూరు నిమిత్తం బి.సి. కార్పొరేషన్‌కు సమర్పించడమైనది.
- మండలంనందు జన్మభూమి పనుల క్రింద రు.58,00,000ల విలువ గల పనులు చేపట్టి పూర్తి చేయడమైనది.
- మండలంనందు 1998-99 సం॥లకుగాను 17 సి.ఎం.ఇ.వై. గ్రూపులు మంజూరు కాబడి రు.17,00,000/-ల విలువ గల వివిధ పథకములతో 85 మంది లబ్దిదారులకు ఆర్థిక పరిపుష్టి పొంది తమ జీవన స్థితిగతులను మెరుగుపర్చుకున్నారు.

మార్చి ఆంధ్రదేశ చరిత్రనే మలుపుతిప్పిన మహా రాజనీతిజ్ఞుడు అనపోతారెడ్డి. అయితే ఇతని హయాంలోనే కృష్ణానదికి ఉత్తరభాగం చేజారిపోయినట్లు 1355 నాటి ద్రాక్షారామ శాసనంవల్ల తెలుస్తోంది. ప్రసిద్ధకవి త్రిలోచకుడు ఇతని ఆస్థాన కవి. 1364 ప్రాంతంలో ఎన్నో విజయాలను పొందిన పోతారెడ్డి కృష్ణను దాటి దివిసీమ దుర్గాన్ని పట్టాడు. కృష్ణా, గోదావరి నదుల మధ్యగల పలు చిన్న రాజ్యాలను గెలిచాడు. కోనసీమ హైహయ నాయకుల మదమణగించాడు. తాను స్వయంగా పోకుండా తన దండనాయకుడు చెన్నయనాయుడిని పంపి సింహాచలం వరకు జయించిన రణపిపాసి ఇతడు. విలాసాలలో కూడా అగ్రగామిగా నిలచి 'కర్పూర వసంతరాయుడు' బిరుదును పొందాడు. తరువాత రాజైన కుమారగిరిరెడ్డి నాట్య శాస్త్రానికే నేటికీ తలమానికంగా నిలిచిన 'వసంత రాజీయం' అన్న గ్రంథ రచయిత. ఆస్థాన నర్తకి లకుమాదేవి ప్రేరణతో ఈగ్రంథరచన చేశాడు. దాయాదుల అంతఃకలహాలు, పెదకోమటి వేమారెడ్డి రాజ్యకాంక్ష లకు ఇతడు బలయ్యాడు. ఇతని దాయాది పెద కోమటి వేమారెడ్డి 1402 నుండి 18 సంవత్సరాలు పాలించాడు. క్షణం విశ్రాంతి ఎరుగని ఇతని పాలన జయాపజయాల కలపోతగా చరిత్రలో నిలిచింది. నలువైపులా చుట్టుముట్టిన రాజమహేంద్రవర రాజులు, విజయనగరాధీశులు, రాచకొండ వెలమల ధాటికి తట్టుకోలేక బహమనీ సుల్తానులతో సంధి చేసుకున్నాడు. అయినప్పటికీ అల్లాడరెడ్డి చేతిలో ఓడి మోటుపల్లి రేవును కోల్పోయాడు. విజయనగర రాజుల నుండి శ్రీశైలాన్ని సాధించాడు. రాచకొండ వెలమతి ఇతని 'కరారి'ని తీసుకోవడం ఇతని కీర్తికి మచ్చ తెచ్చింది. ఇతని ఆస్థానంలోనే కవిసార్వభౌముడు శ్రీనాథుడు విద్యాధికారిగా, శాసనకర్తగా ఉన్నాడు. 1410 సంవత్సరంలో సురమాంబ పేరిట నిర్మించిన 'సంతాన సాగరం' (మల్కా చెరువు) చెప్పుకోదగ్గది. కడపటి రాజైన రాచవేమారెడ్డి కాలంలో కొండవీటి సామ్రాజ్యంలో అరాచకం పెరిగిపోయింది. పురిటి సుంకం పన్ను విధించి చివరకు ఈరాజు దానికే బలైపోయాడు. దీంతో కొండవీడు ప్రాభవం అంతరించింది. రాజమహేంద్రవరంలో మాత్రం మరికొంత కాలం సాగింది.

### కొండవీటికి పెట్టని కోట శ్రీనాథుడు

సాహిత్య రంగంలో ప్రత్యేక అధ్యాయాన్ని సృష్టించి పూర్వ ప్రబంధ యుగ వాఙ్మయానికి 'శ్రీనాథయుగం'గా నామకరణం చేయించుకున్న గండపెండేర గ్రహీత, కనకాభిషిక్తుడు, ఈధరిత్రిపై తిరుగాడిన ఏకైక కవిసార్వభౌముడు శ్రీనాథుడు. కొండవీటి రాజుల ఆస్థాన కవిగా ఇతను ఈసామ్రాజ్యానికే పెట్టని కోటగా నిలిచాడు.

### వర్తమానం బాధాకరం

ఇంతటి చరిత్రకల కొండవీటి సామ్రాజ్యాన్ని చరిత్ర గురుతుగా కాపాడుకోవటం కూడా మన పాలకులకు చేతకాలేదు. మన పూర్వీకులు అత్యద్భుత కౌశలంతో నిర్మించిన అనేక కట్టడాలు కళ్లముందే శిథిలమైపోతున్నా పట్టించుకోని ప్రభుత్వం, చారిత్రక స్థలాలను అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతానంటూ మోసగింపు ప్రవచనాలతో కాలం వెళ్ళబుచ్చుతోంది. ఇంతటి చారిత్రక ప్రాంతాన్ని చూసేందుకు సరైన దారికూడా ఏర్పాటుచేసే ఆలోచన పాలకులకు లేకపోవడం శోచనీయం. ఇప్పటికైనా కొండవీటి కోటను చోరుల బాధనుండి, శిథిలావస్థ నుండి కాపాడి యాత్రిక కేంద్రంగా మారిస్తే ఇది అంతర్జాతీయ యాత్రా కేంద్రంగా భాసిల్లుతుంది.

### సున్నం గనుల ఖిల్లా పిడుగురాళ్ళ

గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ ప్రాంతంలో వందలాది ఎకరాల్లో సున్నపురాయి (తెల్లబంగారం) గనులు నిక్షిప్తమైన ఉన్నాయి. ఈప్రాంతంలో వెలసిన సున్నపు పరిశ్రమల ఆధారంగా అనేక మంది వ్యాపారులు అభివృద్ధి చెందుతుండగా వేలాది మంది కార్మికులు జీవనోపాధి పొందారు. 30 సంవత్సరాల క్రితం పిడుగురాళ్ళ ప్రాంతంలో చిన్న నాటు బట్టీలు సుమారు పది దాకా వుండి 16 టన్నుల సున్నం రాయిని నింపి కాల్చేందుకు 10రోజుల వరకు పట్టి నానా ఇబ్బందుల పాలయ్యేవారు. ఆసమయంలో సున్నపురాయి క్వారీల నుండి బట్టీలకు సున్నపురాయి రవాణా చేయాలంటే సరియైన మార్గాలు లేక ఒక్కొక్క బట్టీ సున్నపురాయితో నిండేందుకు వారం రోజులవరకు సమయం పట్టేది. అయితే 1983 నుండి ఖాదీ బోర్డు సున్నం బట్టీల నిర్మాణానికి రుణాలు ఇవ్వడం ప్రారంభించింది. దీంతో సున్నం పరిశ్రమ దశతిరిగింది. నేడు 400 బట్టీల నిలయంగా పిడుగురాళ్ళ తయారైంది. ఖాదీబోర్డు రుణాలతో నిర్మించబడిన కొత్త బట్టీలలో సున్నపురాయి పూర్తిగా కాలి నాణ్యత కలిగి వుండటంతో, కొత్త బట్టీలు నిర్మించేందుకు వ్యాపారుల ముందుకువచ్చారు. 1989లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి. రామారావు చిన్నతరహా పరిశ్రమలకు రాయితీలు ప్రకటించడం, అయిదు సంవత్సరాల వరకు సేల్స్‌టాక్సు కట్టే పనిలేకుండా జి.ఓ. జారీ చేయడంవల్ల వ్యాపారస్తులు ఈ'ఫైర్ బ్రిక్స్' బట్టీల నిర్మాణానికి ముందుకు వచ్చారు. పిడుగురాళ్ళలో తయారయ్యే సున్నంపొడి, కాల్చిన సున్నం, ముడిసున్నం రాయి, సెమ్, హైడ్రేటెడ్ లైమ్ మనరాష్ట్రంతో పాటు కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఒరిస్సా రాష్ట్రాలలోని షుగర్, స్టీల్, పేపర్, ఔషధాల తయారీ ఫ్యాక్టరీలకు సరఫరా అవుతోంది. పల్వరైజింగ్ మిల్లులు సుమారు 40వరకు వెలసిన పిడుగురాళ్ళ పట్టణంలో పరిశ్రమలలో, సున్నంరాయి క్వారీలలో పని చేసేందుకు వేలాది మంది కార్మికులు జిల్లాలోని నలుమూలల నుండి, ప్రకాశం జిల్లా నుండి వచ్చి ఇక్కడ జీవిస్తున్నారు. గతంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయ సహకారాలవల్ల పుంజుకున్న సున్నం పరిశ్రమ ప్రస్తుతం ప్రభుత్వం ఊతం ఇవ్వని కారణంగా సంక్షోభ స్థితిలో ఉంది. సున్నపురాయి గదులకు ఇటీవల వరకు 'లీజులు' ఇవ్వని కారణంగా అక్రమ తవ్వకాలు పెరిగిపోయాయి. బట్టీలు కాల్చేందుకు అవసరమైన బొగ్గు సరఫరాను ప్రభుత్వం పూర్తిగా నిలిపి వేయడంతో వ్యాపారులు 'ఝరియా' తదితర ప్రాంతాలలో అధిక ధరకు బొగ్గును కొంటున్నారు. బ్లాకులో అమ్ముకుంటున్నారనే కారణంతో నిలిపివేసిన బొగ్గు పర్మిట్లను పునరుద్ధరించి అవసరమైన 'సి' గ్రేడు బొగ్గును సరఫరా చేయాలని వ్యాపారులు కోరుతున్నారు. కొందరు వ్యాపారులు చేస్తున్న దుశ్చర్యలు కూడా పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టేందుకు దోహదపడుతున్నాయి. కొన్ని పరిశ్రమలకు అవసరమైన సున్నం పిడుగురాళ్ళ నుండి దేశం నలుమూలలకు గతంలో సరఫరా అయ్యేది. అయితే కల్తీ సున్నం సరఫరా చేయడం వలన యంత్ర పరికరాలు పాడైపోయి కర్మాగారాలకు నష్టం వాటిల్లడంతో ప్రైవేటు యాజమాన్యాలలో నడుస్తున్న అనేక పరిశ్రమలు ప్రస్తుతం పిడుగురాళ్ళ సున్నాన్ని ఉపయోగించడంలేదు. బయట మార్కెట్‌లో పిడుగురాళ్ళ సున్నానికి డిమాండ్ పూర్తిగా తగ్గిపోయి వ్యాపారస్తులకు గిట్టుబాటు కాని పరిస్థితులు ఏర్పడ్డాయి.

సున్నం పరిశ్రమలలో పనిచేసే కార్మికుల కోసం పిడుగురాళ్ళలో ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈఆసుపత్రి నిర్మిస్తామని అనేక మంది ఇచ్చిన హామీలు నీటి మూటలే అయ్యాయి. వెంటనే ప్రభుత్వాధికారులు స్పందించి పిడుగురాళ్ళ పట్టణంలో ఇ.ఎస్.ఐ. ఆసుపత్రిని నిర్మించవలసిందిగా కార్మికులు కోరుతున్నారు.

**'ప్రజాశక్తి' విలేకరి, పిడుగురాళ్ళ**

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

అభివృద్ధిపథంలో

## నాగవరం గ్రామపంచాయతీ

క్రోసూరుమండలం, గుంటూరుజిల్లా

సానికొమ్ము సహదేవరెడ్డి

సర్పంచ్

### 1999-2000 సం॥లో జన్మభూమి కార్యక్రమంలో చేపట్టిన పనులు :

- నాగవరం నుండి కందులవారిపాలెం పోవు రహదారి నిర్మాణము 2లక్షలు ఖర్చుచేశాము. ఇందులో (50% ప్రజావిరాళం)
- 1.75 లక్షల రూపాయలతో ఎస్.సి.కాలనీలో డిపెప్ స్కూలు భవన నిర్మాణం జరిగింది.
- మండల గ్రాంటు ద్వారా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అప్పర్‌ప్రైమరీ (6 నుండి 7వరకు) స్కూలుగా అప్‌గ్రేడ్ చేయడమైనది.
- 10వ ఆర్థిక సంఘం నిధులతో యు.పి. స్కూలు నందు మరుగుదొడ్డి నిర్మాణం జరిగింది.
- 50వేలతో పదవ ఆర్థికసంఘం నిధులనుండి ఎస్.సి. కాలనీలో కల్వర్టుల నిర్మాణం చేపట్టినాము.
- మంచినీటి కొరకు బి.సి.కాలనీలో 3 బోర్‌వెల్స్ నిర్మించడమైనది.

నూతన సహస్రాబ్ది, క్రిస్మస్ శుభాకాంక్షలతో

## ఎం.ఆర్.డబ్ల్యు.ఎస్.

స్నేహసదన్ - మల్లిఖార్జునపేట - గుంటూరు

### సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు

మా సంస్థ ఆధ్వర్యంలో 21 రెవిన్యూ మండలాలలో 132 గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం.

☆ బాలకార్మికుల కోసం ప్రత్యేక పాఠశాలను నిర్వహించుట,

☆ 467 పొదుపు సంఘాలను స్థాపించి, వాటిద్వారా పొదుపు, అభివృద్ధికార్యక్రమాలపై అవగాహనా సదస్సులు నిర్వహించుట

☆ పునరుత్పత్తి, శిశు ఆరోగ్యసేవలు, ఆర్.సి.హెచ్. కార్యక్రమాలు నిర్వహిస్తూ, వైద్య ఆరోగ్య సేవలను కొనసాగించుట. బాల్వాడీ పాఠశాలలను స్థాపించుట.

☆ పర్యావరణం, పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించుట

☆ గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటుచేయుట. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, లెదర్, రెక్సిన్ బ్యాగుల తయారీ, చెప్పుల తయారీ, విద్యుత్ గృహోపకరణాల రిపేరింగులు తదితర శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుట.

☆ డ్వాక్రా బజారులో, ఎగ్జిబిషన్‌లలోమా ఉత్పత్తులను విక్రయించాము.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

పరిపూర్ణ అందాలకు ప్రత్యేక వస్త్రనిలయం

✆:212137

అతిపెద్ద ఎ.సి. మెగా షోరూమ్

## వసుంధర

సకుటుంబ వస్త్రవేదిక

బాలాజీ హౌస్ &, జిన్నాటవర్ సెంటర్, గుంటూరు.

★ శారీస్ ★ సూటింగ్స్ ★ షర్టింగ్స్ ★రెడీమేడ్స్, ★ డ్రెస్ మెటీరియల్స్

మహిళలకోసం ప్రత్యేకంగా రూపొందించిన విభాగం

వసుధ

మ్యాచింగ్ సెంటర్

# గుంటూరు జిల్లా 153వ కలెక్టర్ హీరాలాల్ సమారియా

రాష్ట్రంలో వాణిజ్య, సాంస్కృతిక, విద్యా, రాజకీయ కేంద్రంగా వెలుగొందుతున్న గుంటూరు జిల్లాకు ఇప్పటివరకు 152 మంది కలెక్టర్లుగా పనిచేశారు. ప్రస్తుతం హీరాలాల్ సమారియా 153వ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు.

గుంటూరు జిల్లాకు 1971లో నతానియేల్ వెబ్ మొట్టమొదటి కలెక్టర్‌గా పనిచేశారు. మరలా 1860 నుండి 1904 వరకు గుంటూరు జిల్లా కృష్ణాజిల్లా పరిధిలోకి వెళ్ళింది. 1904లో తిరిగి గుంటూరు జిల్లాను ఏర్పాటు చేశారు. అనంతరం 1905లో జిల్లా కలెక్టర్‌గా శ్రీ ఎస్.ఎస్. బ్రాడీ పదవీబాధ్యతలు స్వీకరించారు. నాటి నుండి నేటివరకు ఎందరో కలెక్టర్లుగా పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషిచేశారు.

**1905 నుండి జిల్లా కలెక్టర్లుగా పనిచేసినవారి వివరాలు:**

| | |
|---|---|
| ఎస్.ఎస్. బ్రాడీ | 1905 |
| జె.టి. గిలెస్పి | 1906 |
| ఎల్.జి. మూర్ | 1906 |
| ఎం. ఎంగ్ | 1907 |
| ఎల్.జి. మూర్ | 1907 |
| ఎస్.ఎస్. బ్రాడీ | 1908 |
| ఎస్.డబ్ల్యు.జి.ఐ. మాక్‌లెవర్ | 1909 |
| జె.ఎన్. రే | 1912 |
| ఎస్.ఇ. మేర్‌జోరి బ్యాంక్ | 1915 |
| ఇ.ఎ. డెవిన్ (ఆక్టింగ్) | 1916 |
| ఖాన్‌బహుదూర్ | 1919 |
| ఎస్.ఎం.వి. ఉస్మాన్‌సాహెబ్ | -- |
| ఎఫ్.ఎస్.ఆర్. రాబర్ట్‌సన్ | 1920 |
| హెచ్.ఎన్ షీల్డ్ | 1921 |
| టి.జి. రూథర్‌ఫర్డ్ | 1922 |
| పి.ఎల్. మోర్ | 1922 |
| టి.జి. రూథర్‌ఫర్డ్ | 1923 |
| టి.హెచ్. హిల్ | 1924 |
| చార్లెస్ హన్‌దర్‌సన్ | 1925 |
| ఐ.బి. కోబాల్డ్ | 1926 |
| ఎ.సి. దుఫ్ | 1927 |
| ఎఫ్.డబ్ల్యు. స్టీవార్ట్ | 1928 |
| ఎస్.ఎ. వెంకట్రామన్ | 1931 |
| జి.డబ్ల్యు. ప్రెస్టిల్లీ | 1932 |
| ఎస్. రంగనాథన్ | 1934 |
| డి.ఎన్.స్ట్రేథీ | 1934 |
| జె.ఆర్. బెట్ | 1936 |
| రావుబహదూర్ ఎ.వి.వెల్లోడి | 1937 |
| ఎస్. వెంకటేశ్వరన్ | 1938 |
| ఎస్.ఎ. వెంకట్రామన్ | 1938 |
| డి.ఐ.ఆర్. మూర్ | 1939 |
| జె.డబ్ల్యు. ప్రింట్స్ చర్డ్ | 1939 |
| ఇ.సి. వుడ్ | 1940 |
| రావుబహదూర్ | 1941 |
| వి. పొన్నుస్వామిపిళ్ళై | -- |
| పి. అచ్యుతమీనన్ | 1941 |
| కె.ఎం. ఉన్నిదన్ | 1943 |
| ఖాన్‌సాహెబ్ అబ్దుల్ | 1943 |
| అజీజ్ సాహెబ్ | -- |
| టి. భాస్కరరావు | 1944 |
| ఖాన్‌సాహెబ్ మహమ్మద్ | 1945 |
| సుల్తాన్ మొహీద్దీన్ | -- |
| అజీజ్‌సాహెబ్ | -- |
| ఎ. దొరైరాజు | 1948 |
| టి. ప్రభాకరరావునాయుడు | 1949 |
| ఎస్. అరుల్‌దాస్ | 1950 |
| ఎస్. కనకసుందరం | 1951 |
| పి.పి.ఐ. వైద్యనాథన్ | 1952 |
| ఎ. కృష్ణస్వామి | 1953 |
| ఎస్. రమేశన్ | 1954 |
| ఎస్. భగవాన్‌దాస్ | 1955 |
| డి.ఆర్. సుందరం | 1956 |
| జె.సి.ఎల్. గ్యాన్ | 1957 |
| ఎం.ఆర్. పాయ్ | 1958 |
| ఎం.ఎ. హలీమ్ | 1958 |
| జి.వి.ఎస్. మణి | 1960 |
| పి.కె. దొరస్వామి (ఇన్‌ఛార్జి) | 1961 |
| శ్రావణ్‌కుమార్ | 1962 |
| వి. శ్రీనివాసాచారి | 1963 |
| ఎం. వెంకటరత్నం | 1966 |
| కె. జయభారతరెడ్డి | 1971 |
| కె. చంద్రయ్య | 1973 |
| ఆర్. కుప్పురావు | 2975 |
| మోహన్‌కందా | 1977 |
| సి.ఆర్. కమలనాథన్ | 1977 |
| జె. రాంబాబు | 1978 |
| టి. గోపాలరావు | 1981 |
| ఐ. నరసింహారావు | 1983 |
| ఎ. చెంగప్ప | 1984 |
| శ్రీమతి ఛాయారతన్ | 1986 |
| పి.కె. మహంతి | 1987 |
| జన్నత్ హుస్సేన్ | 1987 |
| ఎ.పి.వి.ఎస్. శర్మ | 1988 |
| ఎ. చెంగప్ప | 1989 |
| ప్రియదర్శినిదాస్ | 1989-90 |
| ఆర్.పి. పాటిల్ | 1990-91 |
| ఎం. నాగార్జున | 1991-92 |
| అజయేంద్రపాల్ | 1992-93 |

అనంతర కాలంలో కత్తి ప్రదీప్‌చంద్ర 149వ కలెక్టర్‌గా, సి. ఉమామహేశ్వరరావు 150వ కలెక్టర్‌గా పనిచేశారు. జి. నాగేశ్వరరావు 151వ కలెక్టర్‌గా, శశాంక గోయల్ 152వ కలెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం 153వ కలెక్టర్‌గా హీరారాల్ సమారియా పనిచేస్తున్నారు. □

# స్వాతంత్ర్య సమరానికి వేగుచుక్క తెనాలి

రవి అస్తమించని బ్రిటీషు సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భారతదేశం నుండి బ్రిటీష్ పాలకులను తరమి వేయడానికి యావత్ భారతదేశంలో మొట్టమొదటి సారిగా గొంతువిప్పిన ఘనత తెనాలి వాసులదే. బ్రిటీష్ సామ్రాజ్యాధినేతలతో పోరాటానికి దిగిన తొలి రోజుల్లోనే తెనాలి పట్టణ కీర్తి చరిత్ర పుటలలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది.

అది 1942 ఆగస్టు 12. అంతకు ముందు 7, 8 తేదీల్లో బొంబాయిలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో 'క్విట్ఇండియా' ఉద్యమం ప్రాణం పోసుకుంది. ఆవెంటనే మహాత్మాగాంధీని అరెస్ట్ చేయడం, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య తదితర నాయకులను బ్రిటీష్ ప్రభుత్వం చెరసాలలో బంధించడం జరిగింది. ఎ.ఐ.సి.సి. ఇచ్చిన క్విట్ ఇండియా, 'డూ ఆర్ డై' పిలుపుకు తెనాలి ప్రజానీకం తీవ్రంగా స్పందించింది. బొంబాయి సమావేశంలో పాల్గొన్న కల్లూరి చంద్రమౌళి, శరణు రామస్వామి చౌదరి ప్రభృతులు ఆగస్టు 11న తెనాలి చేరుకోవడం, క్విట్ఇండియా ఉద్యమ లక్ష్యాన్ని ప్రజలకు వివరించడం జరిగింది. ఆసందర్భంలో అవుతు సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం ఆగస్టు 12వ తేదీన బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చింది. అప్పటికే బ్రిటీష్ దాస్య శృంఖలాలను ఛేదించేందుకు ప్రజలు జాగృతులై వున్నారు.

యువకులు కొదమ సింహాల్లా బ్రిటీష్ పాలకులను దడదడ లాడించేందుకు ఉప్పొంగిన ఉత్సాహంతో దీక్ష బూనారు. 1942, ఆగస్టు 12న సూర్యోదయానికి మునుపే వేలాదిమంది యువకులు, నాయకులు రావి అమ్మయ్య, నన్నపనేని వెంకట్రావు, రావి సత్యనారాయణ, అవుతు సుబ్బారెడ్డి, ప్రభృతుల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించి విజయవంతం చేయడానికి కృషిచేశారు. పట్టణంలో దుకాణాలను, వ్యాపార సంస్థలను మూసివేయించారు. బంద్ జరుగుతున్న సమయంలో మద్రాసు నుండి వచ్చిన 'సైన్ డవున్' ప్యాసింజర్ రైలుకు నిప్పంటించారు. రైల్వేస్టేషన్ను ధ్వంసంచేసి టెలిఫోన్ తీగలను తెంపివేశారు. ఈవిషయాన్ని తెలుసుకున్న ఆనాటి జిల్లా కలెక్టర్ పి. అచ్యుత మీనన్, జిల్లాపోలీస్ ఉన్నతాధికారులు హుటాహుటిన సాయుధ పోలీస్ బలగాలతో తెనాలి తరలివచ్చారు. ఈసందర్భంగా ప్రజలు

**(మిగతా 270వ పేజీలో)**

# చరిత్ర గర్భంలో శిథిలాలయాలు ఈ ఉండవల్లి గుహాలయాలు

గుంటూరుజిల్లా తాడేపల్లి మండల పరిధిలో ఉండవల్లి గ్రామంవద్ద కృష్ణానదికి మైలున్నర దూరంలో వున్న చారిత్రక కట్టడాలే ఉండవల్లి గుహాలయాలు. దేశ వ్యాప్త ప్రాచుర్యం పొందిన ఈగుహలు విష్ణుకుండిన రాజుల కళా ప్రావీణ్యానికి ప్రత్యక్ష నిదర్శనాలు. సుమారు 1800 వసంతాల చరిత్రగలిగిన ఈగుహాలయాలు ప్రస్తుతం ఆలనాపాలనా లేక శిథిలావస్థలో ఉన్నాయి. చారిత్రక, పర్యాటక ప్రదేశంగా విలశిల్లాల్సిన ఈప్రాంతం పాలకుల నిర్లక్ష్యానికి ప్రబల నిదర్శనంగా నిలిచింది. ఈగుహాలయాల్లో 25 అడుగుల పొడవు, 6అడుగుల వెడల్పుగల ఏకరాతి అనంతపద్మనాభస్వామి విగ్రహం ప్రసిద్ధిగాంచింది. అతి ప్రాచీనమైన ఆంధ్రుల శిల్పకళా వైభవాన్ని, సంస్కృతిని ప్రతిఫింబించే బౌద్ధ గుహాలయం ఈఅనంత పద్మనాభస్వామి 4 అంతస్తుల గుహాలయం.

కొండను తొలిచి పొడవాటి స్థంభాలపై క్రీస్తు శకం 2లేక 3వ శతాబ్దంలో నాలుగు అంతస్థులుగా గుహాలయాన్ని చెక్కారు. క్రింది భాగం బౌద్ధారామం. మొదటి అంతస్థులో 16 మండపాలతో కూడిన గర్భాలయం ఉంది. రెండవ అంతస్తులో అనంతపద్మనాభుని ఏకరాతి విగ్రహం కన్పిస్తుంది. ఒకే రాతిలో అతుకులు లేకుండా చెక్కబడి వుండడం ఈవిగ్రహం ప్రత్యేకత. ఇక్కడ నటరాజ నాట్యకళలు, నయనార్ ఆళ్వార్ల ప్రీతిపాత్రమైన భంగిమలు, ద్వారపాలకులు జయవిజయుల విగ్రహాలు చెక్కబడివున్నాయి. ఈఉండవల్లి గుహల నుండి మంగళగిరి నర్శింహస్వామి కొండవరకు సొరంగ మార్గం వుందని ప్రతీతి. ఈగుహలపై 1955లో బాపట్ల ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాల చరిత్ర ప్రధానోపాధ్యాయుడు సి.సి.ఎస్. శాస్త్రి పరిశోధనలు చేశారు. అనేక బౌద్ధారామాలు నిర్మించిన గోవిందశర్మ ఈగుహలు నిర్మించారు. 6, 7 శతాబ్దాల కాలంలో రెడ్డిరాజులు గుంటూరు రాజధానిగా పాలిస్తున్న కాలంలో ఇటువంటి బౌద్ధాలయాలను హిందూ దేవాలయాలుగా మార్చాలనే తలంపుతో దీనికి కొన్ని మెరుగులుదిద్ది అనంత పద్మనాభస్వామి ఆలయంగా మార్చినట్లు కథనం. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ గుహాలయాలు ఆలనా పాలనా లేకపోవడంతో ఆకతాయిలు కొందరు కొన్ని విగ్రహాలు పాడుచేయడం, కొన్నింటిని దొంగలు పెకలించుకుపోవడం జరిగాయి. అయితే 1958లో ఈగుహలను పురావస్తుశాఖవారు స్వాధీనం చేసుకుని పాడైన కొన్ని శిల్పాలకు తుది మెరుగులు దిద్దారు. సొరంగ మార్గంవల్ల ఎవరికీ ప్రమాదాలు జరగకుండా దీనిని మూసివేసి వాచ్మెన్లను నియమించారు.

ఈ గుహలకు విద్యుత్ సౌకర్యం లేకపోవడం విచారించదగ్గ విషయం. గుహ పరిసరాలు అపరిశుభ్రంగా వుండడంతో ఇక్కడకు విదేశీ పర్యాటకులు రావడం మానుకున్నారు. అనంతశయుని గుహకు సమీపంలోనే పరవళ్ళు తొక్కుతున్న కృష్ణానది కనిపిస్తుంది. మూడు, నాలుగు అంతస్థుల్లోని విగ్రహాలు శిథిలావస్థలో ఉన్నాయి. గుహాలయాలకు బయటగా అనాథలను ఆదుకోవడానికి అప్పట్లో నిర్మించబడి ప్రస్తుతం అనాథగా మారిన సత్రం కనిపిస్తుంది. ఈగుహాలయాలు పడిపోయిన పిచ్చిచెట్లతో నిండివుండటం బాధాకరం.

**'ప్రజాశక్తి' విలేకరి, తాడేపల్లి.**

## నూతన సంవత్సర శుభాకాంక్షలతో...



శ్రీ నారా చంద్రబాబునాయుడు,
ముఖ్యమంత్రి

శ్రీ కోడెల శివప్రసాదరావు,
ఎం.ఎల్.ఎ.

# ప్రజారోగ్యశాఖ-నరసరావుపేట

## కార్యాలయము పరిధిలో జరుగుచున్న అభివృద్ధి పనులు

1. నరసరావుపేట పట్టణానికి మంచినీటి సరఫరా పథకములో భాగంగా చెరువు నిర్మాణం.
2. నరసరావుపేటలో కోటి రూపాయల వ్యయంతో టౌన్‌హాల్ నిర్మాణము.
3. 45 లక్షల రూపాయల వ్యయంతో డా॥ కోడెల శివప్రసాదరావు స్టేడియం నిర్మాణం.
4. కోటి రూపాయల వ్యయంతో పట్టణంలో మురుగుకాల్వల నిర్మాణము
5. కోటి రూపాయల వ్యయంతో పట్టణంలో రోడ్ల నిర్మాణము.

యింకను చిలకలూరిపేట, సత్తెనపల్లి, మాచర్ల పట్టణములలో వివిధ అభవృద్ధిపనులు.

**జి.కోటేశ్వరరావు**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
నరసరావుపేట
గుంటూరు జిల్లా

## స్వాతంత్ర్య సమరానికి వేగుచుక్క తెనాలి

(268వ పేజీ తరువాయి)

ఎదురొడ్డి నిలిచారు. ఏడుగురు పోలీస్ తూటాలకు గురై ఓవర్ బ్రిడ్జి వద్ద నేలకొరిగారు. వారిలో మాజేటి సుబ్బారావు, గిరిలింగం, భాస్కరుని లక్ష్మీనారాయణ, తమ్మినేని సుబ్బారెడ్డి, గాలి రామకోటయ్య, ప్రయాగ రాఘవయ్య, జాష్టి అప్పయ్య ఉన్నారు. మరెందరో దేశభక్తులు పోలీస్ లారీ దెబ్బలకు గురయ్యారు. పోలీసుల దౌష్ట్యానికి నిరసనగా తెనాలి, దుగ్గిరాల, చిలువూరు రైల్వేస్టేషన్‌లపై యువకులు దాడిచేసి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించారు. ప్రపంచ పటంలో తెనాలి పట్టణాన్ని చూపించాల్సిందిగా చర్చిల్ బ్రిటీషు అధికారులను కోరారు. 1942 ఆగస్టు 12న నేలకొరిగిన త్యాగధనుల తీపి గుర్తుగా ఓవర్‌బ్రిడ్జి దిగువ భాగంలో అమరవీరుల స్మారక స్థూపాలను 1959లో నాటి మున్సిపల్ ఛైర్మన్ ఆలపాటి వెంకట్రామయ్య నిర్మింపచేశారు. ప్రముఖ శిల్పి చిన్నాల రంగారావు ఈస్థూపాలను చెక్కడమే కాకుండా, తన దాస్య శృంఖలాల విముక్తికై అసువులు బాసిన ముద్దుబిడ్డలను ఒడిలోకి తీసుకున్నట్లు భారతమత విగ్రహాన్ని రూపకల్పన చేశారు. కాంగ్రెస్ పార్టీకి అప్పట్లో అధ్యక్షులుగా వున్న కామరాజ్ నాడార్ ఆనాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈస్థూపాలను ఆవిష్కరించారు.

బ్రిటీష్ సామ్రాజ్య దమననీతిని అడుగడుగునా ఎదిరించిన తెనాలి ప్రజానీకం హోమ్‌రూల్ ఉద్యమం, శాసనోల్లంఘన, ఉప్పుసత్యాగ్రహం, సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలు, సహాయ నిరాకరణ ఉద్యమాల్లో కూడా పాల్గొని స్వాతంత్ర్య సముపార్జనలో తమవంతు పాత్ర నిర్వహించాచారు.

**'ప్రజాశక్తి' విలేకరి, తెనాలి.**

# గుంటూరు రేంజిలో డి.ఐ.జి.లు వీరే

**శాం**తిభద్రతల పర్యవేక్షణలో భాగంగా తీసుకున్న వికేంద్రీకరణ చర్యలతో 1971లో గుంటూరు రేంజి ఏర్పాటైంది. 27 సంవత్సరాల పాటు డి.ఐ.జి. స్థాయి అధికారులు ఉన్న గుంటూరు రేంజిని ఇటీవల అప్‌గ్రేడ్‌చేసి ఐ.జి. స్థాయి అధికారిని నియమించారు. గతంలో ఇక్కడ డి.ఐ.జి.లుగా పనిచేసిన పలువురు రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్స్‌గా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డి.జి.పి.)గా పనిచేస్తున్న హెచ్.జె. దొర కూడా గుంటూరు రేంజి డి.ఐ.జి.గా పనిచేసినవారే. ఈరేంజిలో డి.ఐ.జి.లుగా పనిచేసి పలువురు రాష్ట్రంలో ఇతర కీలక పధవులలో వున్నారు. గుంటూరు రేంజి 1971లో స్థాపించిన నాటి నుండి నేటివరకు పనిచేసిన డి.ఐ.జి.ల వివరాలు ఈదిగువ ఉన్నాయి.

| డి.ఐ.జి. పేరు | పనిచేసిన సంవత్సరం |
|---|---|
| ఆర్.కె. మునుస్వామి | 1971 |
| ఎం.ఎ.ఎస్. ఖాన్ | 1974 |
| వి. శ్రీనివాసరావు | 1975 |
| కె. శరణ్యన్ | 1976 |
| ఎస్. సుబ్రహ్మణ్యం | 1977 |
| సి.కె. గజానన్ | 1979 |
| ఎం.వి. భాస్కరన్ | 1980 |
| ఎం.ఎస్. రాజు | 1981 |
| హెచ్.జె. దొర | 1982 |
| ఎం.ఎస్. రాజు | 1983 |
| వి.పి.జి. నాయర్ | 1983 |
| కె.వి. శ్రీరాంకుమార్ | 1984 |
| జి. రామస్వామి | 1984 |
| ఎస్.ఆర్. సుకుమార్ | 1986 |
| ఎస్.ఎస్.పి. యాదవ్ | 1988 |
| బి.ఎం. రామలింగేశ్వరరావు | 1989 |
| కె. అరవిందరావు | 1991 |
| ఎస్.కె. జయచంద్ర | 1993 |
| సి.ఎన్. గోపీనాధరెడ్డి | 1994 |
| ఎ.కె. ఖాన్ | 1995 |
| జి.ఎం.డి. మజహరుద్దీన్ | 1998 |

1998లో డి.ఐ.జి.గా నియమితులైన మజహరుద్దీన్ ప్రమోషన్ పొంది ప్రస్తుతం అప్‌గ్రేడ్ అయిన గుంటూరు రేంజిలోనే ఐ.జి.గా పనిచేస్తున్నారు.

## జిల్లా ఎస్.పి.లు

ఎ.పి.బి. నాయర్, ఎం.వి. థామస్, గిరీష్‌కుమార్, స్వర్ణజిత్‌సేన్, ఆర్.పి. సింగ్, ఆర్.పి. మీనా, ఎం. మాలకొండయ్య, వివేక్ దూబే వంటి ప్రముఖులు గుంటూరు జిల్లాకు ఎస్.పి.లుగా పనిచేశారు. ప్రస్తుతం జిల్లా ఎస్.పి.గా జె. పూర్ణచంద్రరావు పనిచేస్తున్నారు. 1957 నుండి ఎస్.పి.లుగా పనిచేసిన వారి పేర్లు ఈదిగువన ఇస్తున్నాము.

| ఎస్.పి. పేరు | సంవత్సరం |
|---|---|
| ఎస్. వేణుగోపాలరావు | 1957 |
| టి.వి. రాజేశ్వరరావు | 1959 |
| కె.జి. ఎరాడే | 1959 |
| టి. పున్నయ్య | 1962 |
| సి.హెచ్. రాధాకృష్ణనాయర్ | 1965 |
| వి. శ్రీనివాసరావు | 1967 |
| జి. హనుమంతనాయుడు | 1971 |
| ఎస్. చంద్రశేఖరన్ | 1973 |
| ఎం.వి. థామస్ | 1974 |
| ఆర్. ప్రభాకరరావు | 1975 |
| వి.పి.పి. నాయర్ | 1977 |
| బి. శ్రీకాంతరెడ్డి | 1980 |
| జె. నరసింహ | 1982 |
| ఆర్.ఆర్. గిరీష్‌కుమార్ | 1983 |
| స్వర్ణజిత్‌సేన్ | 1984 |
| పి.వి.వి. సత్యనారాయణ | 1985 |
| ఆర్.పి. సింగ్ | 1987 |
| బల్వీందర్‌సింగ్ | 1989 |
| వివేక్ దూబే | 1991 |
| ఆర్. సీతారామారావు | 1991 |
| ఆర్.పి. మీనా | 1993 |
| ఎన్. సాంబశివరావు | 1995 |
| ఎం. మాలకొండయ్య | 1996 |
| రాజీవ్ త్రివేది | 1997 |
| అంజనీకుమార్ | 1998 |
| టి. కృష్ణప్రసాద్ | 1999 |
| వి.ఎస్.కె. కౌముది | 1999 |
| జె. పూర్ణచంద్రరావు | 1999 |

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

మీ చిన్నారి పాపల ఉజ్వల భవిష్యత్తుకు చేయూతనివ్వండి

# నంబూరు చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీసు: డోర్ నెం.: 6-15-31, 1st ఫ్లోర్, 15/1,
అరండల్ పేట, గుంటూరు-522 002. ఫోన్స్: 220290, 220277.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ,
ఎం.ఎల్.ఏ., పెదకూరపాడు

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

## వరుసగా 3 సార్లు పెదకూరపాడు నియోజకవర్గాన్ని కైవసం చేసుకుని హ్యాట్రిక్ సాధించిన శ్రీ 'కన్నా'కు సహస్రాబ్ది శుభాకాంక్షలు

| | |
|---|---|
| **శ్రీ శింగడి వెంకటేశ్వర్లు (గాంధీ)**<br>అంకమ్మ తల్లి దేవాలయం ఛైర్మన్<br>నాగవరం, గుంటూరుజిల్లా. | **డాక్టర్ షేక్ షరీఫ్**<br>ప్రజావైద్యశాల, క్రోసూరు, గుంటూరుజిల్లా. |
| **శ్రీ కడియం వెంకటేశ్వర్లు**<br>ఎం.పి.టి.సి. సభ్యులు, బయ్యవరం | **శ్రీ పాశం శ్రీనివాసరెడ్డి**<br>పెదకూరపాడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కన్వీనర్, క్రోసూరు |
| **శ్రీ పోతురాజు శ్రీనివాసరావు**<br>ఎం.పి.టి.సి. సభ్యులు, అనంతవరం | **శ్రీ టీకొండ ప్రసాద్.**<br>సర్పంచ్, క్రోసూరు |
| **శ్రీ కాల్వపల్లి భాస్కరరెడ్డి**<br>సర్పంచ్, అనంతవరం | **శ్రీ ఏపూరి వెంకటేశ్వరరావు**<br>మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు, యర్రపాలెం |
| **శ్రీ కాల్వపల్లి సాంబిరెడ్డి**<br>మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, అనంతవరం | **శ్రీ షేక్ గుడిపూడి సైదా**<br>మండల ముస్లిం యూత్ నాయకులు, దొడ్లేరు |

# నిర్లక్ష్యం నీడలో... అవినీతి ఊడలు...

## గుంటూరు ప్రభుత్వాసుపత్రి గతమే ఘనం

రోగగ్రస్తుల పాలిట 'వరం'గా ఒక్కప్పుడు వెలుగొంది పాలకపక్షాల నిర్లక్ష్యానికి గురై నేడు రోగగ్రస్తుల పాలిట 'యమపాశం'గా మారిన ఘనత గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికే దక్కుతుంది. కోస్తా జిల్లాలకే తలమానికంగా వెలుగొందిన ప్రభుత్వ వైద్యశాల నేడు నిలువెల్లా జబ్బులతో కునారిల్లుతోంది. నిర్లక్ష్యం నీడలో... అవినీతి ఊడలు దిగి... సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడటం ఇక్కడ సర్వసాధారణమైంది. ఒకానొకప్పుడు ఆసుపత్రిలో 'బెడ్' కోసం సిఫార్స్ చేయించుకోవాల్సిన పరిస్థితి. కాగా నేడు ఇన్ పేషెంట్ వార్డులో 'బెడ్'లు ఖాళీగా దర్శనమిస్తాయి. ప్రమాదాల కేసులు, విషం తీసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్న కేసులు మాత్రమే నేడు ప్రభుత్వాసుపత్రికి వస్తున్నాయి.

కొన్నివార్డులలో డబ్బు ఇవ్వనిదే డాక్టర్ రోగి చెయ్యిపట్టుకోని దారుణమైన పరిస్థితి నెలకొని వుంది. పాడెమీదకెక్కినా పరవాలేదుగాని, కాసులివ్వకుండా కదలడానికి వీలేలేదనే వారు వాచ్‌మెన్, వార్డుబాయ్‌ల నుండి పెద్ద డాక్టర్ల వరకూ ఉన్నారు. ఆసుపత్రిపై సాలీనా కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించడం మినహా, సామాన్యులకు మాత్రం సరైన వైద్యం అందడంలేదు. ప్రకటించిన నిధులను కూడా విడుదల చేయకుండా ఆస్పత్రి నిర్వహణను ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలింది. సహాయం చేయకపోగా కొన్ని దశాబ్దాలుగా కోస్తా ప్రజానీకానికి అవర సంజీవనిగా సేవలందించిన గుంటూరు ప్రభుత్వాసుపత్రిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ఆలోచన కూడా ప్రభుత్వం చేసింది. అయితే ప్రజా ప్రతిఘటనకు భయపడి తాత్కాలికంగా విరమించుకుంది. ఆసుపత్రికి వచ్చిన రోగులు మందులను బయటనుండే తెచ్చుకుంటున్నారు. రోగి ప్రభుత్వాసుపత్రికి వెళ్ళినా, ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళినా దాదాపుగా ఒకేఖర్చు కావడంతో వారు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళడానికే ప్రాధాన్యమిస్తున్నారు. ఎందరో నిష్ణాతులైన వైద్యులు వున్నప్పటికీ పాలకపక్షాల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వాసుపత్రి అంటే రోగులు భయపడే స్థితి నేడు ఏర్పడింది.

గత కొద్ది సంవత్సరాలుగా రెగ్యులర్ సూపరింటెండెంట్ లేక ఆసుపత్రి అధోగతిపాలయింది. ఇన్‌ఛార్జిలు, అలాకాకుంటే ఆరు నెలలలోపు పదవీ విరమణ చేసే వారు ఆస్పత్రిని అధ్యయనం చేసేప్పటికి మారిపోతున్నారు. పేద ప్రజలకు స్వస్థత చేకూర్చడం కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణపట్ల పాలకపక్షాలు చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం గుంటూరు ప్రభుత్వాసుపత్రి.

ప్రైవేటు ఆసుపత్రులు అన్నీ ఆదునిక వైద్య పరికరాలతో విరాజిల్లుతుండగా, ప్రభుత్వాసుపత్రి మాత్రం కాలం చెల్లిన, పాడైపోయిన వైద్య పరికరాలతో కాలం గడుపుతోంది. ఆసుపత్రిలో సిబ్బంది కొరత తీవ్రంగా వుంది. దీనికితోడు వున్న సిబ్బందిలో కూడా కొంతమంది సక్రమంగా పనిచేయకపోవడం రోగుల పాలిట శాపంగా మారింది. ఆసుపత్రిలో పారిశుధ్యం పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కొన్ని వార్డుల్లోకి వెళితే రోగులకు వున్న రోగం కాకుండా కొత్త రోగం పుట్టే పరిస్థితులున్నాయి.

రక్తంలో సుగర్ శాతాన్ని పరీక్షించే చిన్న రక్తపరీక్ష సైతం ఆసుపత్రిలో అందుబాటులో లేదు. గతంలో ఇన్సులిన్ తీసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన ఒక డాక్టర్ని రక్షించుకోలేని దయనీయ పరిస్థితి ఆసుపత్రిలో నెలకొంది. ప్రభుత్వాసుపత్రికి నేడు దయాగ్నోసిస్ విభాగంలో అల్ట్రా సౌండ్, సి.టి. స్కాన్ పరికరాల అవసరం వుంది. గుంటూరు ప్రభుత్వాసుపత్రికి సి.టి. స్కాన్ మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా, అది నేటివరకు ఆసుపత్రికి చేరలేదు. గుంటూరు వైద్య కళాశాలలో విద్యనభ్యసించి, విదేశాలలో స్థిరపడిన పలువురు వైద్యులు గుంటూరు ప్రభుత్వాసుపత్రిని ఆధునీకరించడానికి నిధులు, ఆధునిక వైద్య పరికరాలు అందివ్వడానికి సిద్ధపడ్డారు. అయితే వీరిచ్చే నిధులు, పరికరాలు దుర్వినియోగం కావని వారికి నమ్మకం కలిగించడానికి కూడా ఎవరూ ముందుకురాని పరిస్థితి చాలాకాలం కొనసాగింది. గుంటూరు ప్రభుత్వాసుపత్రిని ఆధునీకరించడానికి, ప్రక్షాళన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా తగిన చర్యలు తీసుకోకపోతే భావితరాలకు అది ఒక స్మారక చిహ్నంగా మిగిలిపోయే ప్రమాదం వుంది.

**'ప్రజాశక్తి' విలేకరి,**

**గుంటూరు.**

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

**కల్పతరువు చిట్స్ కల్పతరువు ఫైనాన్సెస్**

హెడ్ ఆఫీస్ : డోర్ నెం : 9ఎ, ఆరె అచ్చిరెడ్డి కాంప్లెక్స్, ఎన్.ఆర్.టి. సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా. ఫోన్స్: 53279, 53460

బ్రాంచ్ ఆఫీసెస్ : డోర్ నెం : 6-9-27బి, 9/2, అరండల్ పేట, గుంటూరు. ఫోన్స్: 357981, 234681

డోర్ నెం : 14-1-31, ఎల్.బి. మార్కెట్ ఎదుట, వినుకొండ రోడ్డు, నర్సరావుపేట, గుంటూరు జిల్లా. ఫోన్స్: 24112, 26575


నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# ప్రగతిపథంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ నెం. 4 ఇంటూరు

## గోవాడ - అమృతలూరు (మండలం), గుంటూరుజిల్లా

కీ॥శే॥ ఎన్.టి.ఆర్.



శ్రీ నారాచంద్రబాబు నాయుడు
సి.ఎం.



శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్
రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖామాత్యులు,



శ్రీ మండవ తిరుమలరావు,
కమిటీ ఛైర్మన్

### వివిధ అభివృద్ధి కార్యక్రమాలు

1997 - 98 డైవర్షన్ ఫండ్, గ్రాంటు రు. 22 లక్షలతో డి.సి. పరిధిలో సాగునీటి కాలువల అభివృద్ధి 1998 - 99 గ్రాంటు రు. 88 లక్షలతో 5 శాతం మొక్కలు నాటేందుకు, రు. 30 లక్షలు 7 మీడియం డ్రైన్ల అభివృద్ధికి, 53 లక్షలు సాగునీటి కాలువల అభివృద్ధికి కేటాయింపు. గోవాడ సాగునీటి సంఘం పరిధిలో ముఖ్యమంత్రి గుళ్లపల్లి ఛానల్‌కి రీమోడలింగ్ క్రింద మంజూరైన గ్రాంటు 48 లక్షలతో 20 లక్షలతో మట్టిపని, తూముల నిర్మాణం, 28 లక్షలతో తూములు. షట్టర్లు, రిటైనింగ్ వాల్స్ ఈ వేసవిలో నిర్మించేందుకు నిర్ణయం, ప్రతి గ్రామంలో పశువుల చప్టాలు, రజకులకు బట్టలుతుకు మెట్లు, లెవల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం.

సాగునీటి సంఘాల అధ్యక్షులు వై. సాంబశివరావు, కఠవరం (104), ఈదర రంగనాయకులు, నేలపాడు (105), రాలి శివాజీ, పెరవలి (106), డి. హనుమంతరావు, ఆలపాడు (107), పర్చూరి రాధాకృష్ణమూర్తి, పెదగాదెలవర్రు (108), క్రొత్తపల్లి రవీంద్రబాబు, అమృతలూరు (109), కొట్రగడ్డ సూరిబాబు, ప్యాపర్రు (111), కాజా సాంబిరెడ్డి, ఇంటూరు (112), మంతెన అచ్యుత రామరాజు, పిలిపాలెం (113), ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, అల్లూరు (114), ఈపూరు సుబ్బారావు, పెద్దపల్లి (115) మరియు టి.సి. మెంబర్లు.

అభినందనలతో, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, **మండవ తిరుమలరావు**

# ప్రకాశం బ్యారేజి నిర్మాణం కథ

కృష్ణా, గుంటూరు జిల్లాలను కలుపుతూ కృష్ణానదిపై ఇంద్రకీలాద్రి పర్వతపాదం వద్ద విజయవాడకు వన్నెతెస్తూ కనిపించే ప్రకాశం బ్యారేజ్ మూడు జిల్లాల పొలాలకు జీవజలాలందిస్తున్నది. ప్రస్తుతం కనిపిస్తున్న రిజర్వాయర్ 1957లో నిర్మితమైంది. అయితే ఈఆనకట్టకు అంతకుముందు వందేళ్ళకు పైగా చరిత్ర వుంది. మనదేశంలో ఆంగ్లేయుల పాలనాకాలంలో చేసిన అతికొద్ది మంచి పనుల్లో రైల్వే లైన్ల తర్వాత నదులపై ఆనకట్టల నిర్మాణాలను చెప్పుకోవాలి. వారు చేసిన ప్రతిపనీ తమ పాలనను పటిష్టం చేసుకోవడానికే. అయితే అదే సందర్భంలో ఆ పనులు నవభారత నిర్మాణంలో సహకరించాయి.

ఆనకట్టలు కట్టకపూర్వం నదీ తీరప్రాంత వాసుల్ని అనావృష్టి, అతివృష్టి పీల్చి పిప్పిచేసేవి. ఒక్కోసారి కనీసం తాగడానికి కూడా నీరులేక విలవిల్లాడేవారు. వరదలు వచ్చినపుడు ఊళ్ళకు ఊళ్ళు కొట్టుకుపోయేవి. ఇటువంటి స్థితిలో బ్రిటీషు అధికారులకు ప్రజలు శిస్తు చెల్లించలేక పోయేవారు. ప్రజలపాట్లు ఎలా వున్నా తమకు శిస్తు కావాలి గనుక ఏదో ఒక రకంగా నదీజలాలను సక్రమంగా వినియోగపడేట్లు చూడటానికి ఆనాటి అధికారులు సంకల్పించారు. 1832వ సంవత్సరంలో కృష్ణా తీరం పొడవునా ఏర్పడిన కరువు పరిస్థితులు ఈనదిపై ఎక్కడో ఓచోట ఆనకట్ట కట్టాలన్నగట్టి నిర్ణయానికి దారి తీశాయి.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందడానికి వీలుగా అనేక ప్రాంతాలను పరిశీలించి చివరకు రెండు దశాబ్దాల ఆలోచనలు, ప్రణాళికల అనంతరం 1852లో విజయవాడ వద్ద రెండు కొండల నడుమ 4000 అడుగుల పొడవున కృష్ణా ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వేలాది మంది శ్రమశక్తితో 1855 మే నెల 9నాటికి ఆనకట్ట నిర్మాణం పూర్తయింది. రు. 1.4కోట్ల ఖర్చుతో 4.7లక్షల ఎకరాలకు సాగు నీరివ్వాలన్న లక్ష్యంతో దీనిని నిర్మించారు. కృష్ణా, గోదావరి తీర ప్రజలకు చిరస్మరణీయుడైన సర్ ఆర్థర్ కాటన్ సారధ్యంలో ఛార్లెస్ అలెగ్జాండర్ ఓర్ అనే ఇంజనీర్ పర్యవేక్షణలో ఆనకట్ట నిర్మితమైంది. తర్వాత నీటి అవసరం పెరగడంవల్ల 1893లో మూడు అడుగుల ఎత్తున ఆనకట్టకు తలుపులు ఏర్పాటు చేశారు. ఆతర్వాత తలుపులు దెబ్బతినడంతో వాటిని తొలగించి 1897లో రెండు అడుగుల ఎత్తున షట్టర్లు నిర్మించారు. తిరిగి 1989లో అవి కూడా తొలగించి 3అడుగుల ఆటోమేటిక్ షట్టర్లు బిగించారు. చివరగా 1923-25 సంవత్సరాల మధ్య 6అడుగుల షట్టర్లు నిర్మించారు. ఈఆనకట్టవల్ల సాగవుతున్న భూమి విస్తీర్ణం క్రమంగా పెరుగుతూ 1925 నాటికి 11.5 లక్షల ఎకరాలకు చేరుకుంది.

కృష్ణా ఆనకట్టను నిర్మించిననాడే ఇది ఖచ్చితంగా వందేళ్ళపాటు నిలుస్తుందని కాటన్ చెప్పాడని అంటుంటారు. అదేవిధంగా దానిపై వత్తిడి పెరిగి, నిర్మాణాలు దెబ్బతిని 1952లో పెద్ద ప్రమాదం సంభవించింది. 1952 ఆగస్టు చివర్లో ఆనకట్టకు గండిపడింది. కర్నూలు జిల్లా సుంకేశుల వద్ద కృష్ణానదికి వరదలు సంభవించాయి. ఆ సమాచారం విజయవాడకు చేరడం ఆలస్యమైంది. మధ్యలో ఎక్కడా ఆనకట్టలు లేకపోవడంవల్ల ఆవరద తాకిడి విజయవాడ ఆనకట్టను దెబ్బతీసింది. దాదాపు 100 అడుగుల మేర గండిపడింది. పంట పొలాలను సస్యశ్యామలం నీరంతా చేయవలసిన నీరంతా ఉప్పుసముద్రం పాలవుతోంది. అప్పుడు కృష్ణా డెల్టా సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా వేపా కృష్ణమూర్తి వున్నారు. గండిని పూడ్చి ఆనకట్ట ఇంకా దెబ్బతిని పోకుండా చూడాలని ఆయన తపనపడ్డారు. ఈకార్యక్రమాన్ని ఆయన స్వయంగా చేపట్టారు. పూడ్చివేతలో తొలిదశగా ఇసుక నింపిన లాంచీలను గండిపడిన స్థలానికి వంద అడుగుల దిగువున ముంచివేయాలని సంకల్పించారు. సెప్టెంబర్ 9వ తేదీన వేపా కృష్ణమూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది ఈకార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానది మధ్య గండివద్ద 'పంటు' మీద కృష్ణమూర్తి నిలుచున్నారు. సీతాపురం వైపు నుండి ఇసుకబస్తాతో వస్తున్న లాంచీ ఒకటి ప్రమాదవశాత్తూ వారు నిలుచున్న పంటును ఢీకొనడంతో మరో లాంచీని బంధించిన తాడు తెగిపోయింది. పంటు గండిలోకి జారిపోవడం, దానిమీద ఉన్న వారందరూ గల్లంతైపోవడం క్షణాల్లో సంభవించింది. ఇతర పంట్ల మీద ఉన్నవారందరూ నిశ్చేష్టులై చూస్తున్నారు. వేపా కృష్ణమూర్తి, ఒక ప్రైవేటు సంస్థలో ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఆయన బావమరిది, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆనకట్ట సూపరింటెండెంట్ ఫోర్మెన్, లస్కర్లు కృష్ణవేణి గర్భంలో కలిసిపోయారు. రెండురోజుల తర్వాత వారి మృతదేహాలు అక్కడక్కడా లభించాయి. ఆనకట్ట పూర్తిగా దెబ్బతినడంతో డెల్టా రైతుల ప్రయోజనార్థం వెంటనే ఇక్కడ ఇంకో రిజర్వాయర్ నిర్మించవలసిన అవసరం ఏర్పడింది. కృష్ణా డెల్టాలో మరొకసారి కరువు ఏర్పడింది. రిజర్వాయర్ నిర్మాణంకోసం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు జరిగాయి. ఎట్టకేలకు ఇంకో ఆనకట్ట నిర్మాణానికి ప్రభుత్వం సంసిద్ధమైంది. దాదాపు సంవత్సరంన్నర పోరాట ఫలితంగా 1954 మార్చి ఒకటవ తేదీన ఆనకట్ట నిర్మాణానికి ఆనాటి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు శంకుస్థాపన గావించారు. 1957 డిసెంబర్ 24వ తేదీన నిర్మాణం పూర్తయింది. దానికి అప్పుడు ప్రకాశం బ్యారేజి అని నామకరణం చేసి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. దీని నిర్మాణానికి 50వేల టన్నుల సిమెంట్, 5వేల టన్నుల ఉక్కు వినియోగించారు. ప్రస్తుతం ఈఆనకట్ట క్రింద 12.5 లక్షల ఎకరాలు సాగవుతోంది. బ్యారేజ్ ఎగువన నీరు నిల్వ వుంచేందుకు ఒక్కొక్కటి 17 టన్నుల బరువుగల 70 గేట్లను ఏర్పాటుచేశారు. వరద ప్రవాహం ఉధృతమైనపుడు మాత్రమే వీటిని పైకి ఎత్తుతారు. గేట్లు బిగించే సందర్భంగా షేక్ మహబూబ్ (ఫిట్టర్), టి. శీతారామరాజు (ఎలక్ట్రీషియన్) అనే కార్మికులు ప్రమాదవశాత్తు మరణించారు. అంతకు మించి చెప్పుకోదగ్గ ప్రమాదాలు జరగలేదు.

ప్రకాశం బ్యారేజి నిర్మాణం పూర్తయ్యాక కృష్ణాడెల్టా బాగా అభివృద్ధి చెందింది. ఈప్రాంతంలో ఏటా వందల కోట్ల రూపాయల విలువచేసే వరి, చెరకు పండుతోంది.

అయితే ఇబ్రహీం పట్టణంలోని థర్మల్ విద్యుత్ కేంద్రం వల్ల బ్యారేజికి ప్రస్తుతం ముప్పు వాటిల్లుతోంది. 1979 వరకు పంటలు లేని కాలంలో నీటిని పూర్తిగా సముద్రంలోకి వదిలేసి గేట్లకు గానీ, క్రింద కాంక్రీట్‌కు కాని ఏమైనా మరమ్మతులు అవసరమైతే చేసేవారు. అయితే థర్మల్ కేంద్రం పనిచేయడానికి అధికమైన నీరు కావాలి. అందుకే 1979లో దాని నిర్మాణం సందర్భంగా ఇరిగేషన్‌శాఖ, విద్యుత్‌బోర్డు ఒక ఒప్పందానికి వచ్చాయి. దాని ప్రకారం బ్యారేజ్‌వద్ద ఎల్లప్పుడూ 12 అడుగుల ఎత్తున నీరు ఉండవలసిందే. ఈకారణంగా గేట్లకు గానీ, లేదా కాంక్రీటు దిమ్మలుగానీ దెబ్బతిన్నా గుర్తించలేని, గుర్తించినా మరమ్మతు చేయ వీలులేని పరిస్థితి ఏర్పడింది. 1984లో మాత్రమే స్వల్పంగా మరమ్మతులు చేశారు. అప్పటినుండి మళ్ళీ 1997లో కొద్దిపాటి మరమ్మతులు చేశారు. అయితే నీరు పూర్తిగా ఖాళీచేసి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాల్సి ఉంది.

మెట్టప్రాంతాల్లో వ్యవసాయానికి, పరిశ్రమల అభివృద్ధికి, గృహాలకు విద్యుత్ అవసరమే. ఒక ప్రయోజనం కోసం మరో ప్రయోజనాన్ని బలిపెడుతున్న తీరుగా ఇరిగేషన్ శాఖ వ్యవహరిస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడూ 12 అడుగుల ఎత్తున నీరు వుండటం బ్యారేజికి క్షేమంకాదని ఇంజనీరింగ్ నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు. అయినా రానున్న ప్రమాదాన్ని గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. 1987లో ఎన్.టి.ఆర్. ప్రభుత్వం బ్యారేజ్‌కి సంభవించనున్న ముప్పు పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. వేసవిలో నీరు మొత్తం వదిలేసి మరమ్మతులు చేయవలసి వుందని సూచన చేసింది. అయితే విద్యుత్ బోర్డు అనంగీకారం వల్ల అది సాధ్యంకాలేదు. విద్యుత్ కేంద్రం తన అవసరాల నిమిత్తం వేసవిలో రెండునెలలపాటు మోటార్ల ద్వారా (ఎత్తిపోతల) నీటిని సరఫరా చేసుకుంటే ఆకాలంలో నీరు వదిలేసి బ్యారేజ్‌కి అవసరమైన మరమ్మతులు చేసుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ఈసలహాను కూడా ఎవరూ వినిపించుకోవడం లేదు. అజాగ్రత్తవల్లే 1952లో కృష్ణా ఆనకట్టకు గండిపడింది. ఇప్పుడు బ్యారేజ్ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి ఎటువంటి ముప్పుకు దారితీస్తుందోనని డెల్టా రైతాంగం తీవ్రంగా కలవరపడుతోంది. వెంటనే బ్యారేజ్‌కు అవసరమైన మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకోవలసి ఉంది. ❑

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

అభివృద్ధి పథంలో

# కొల్లిపర గ్రామపంచాయతీ

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

అవుతు రామకృష్ణ గోవర్దన ప్రసాదరెడ్డి, సర్పంచ్



శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
దుగ్గిరాల శాసనసభ్యులు

**అవుతు రామకృష్ణ గోవర్దన ప్రసాదరెడ్డి**
సర్పంచ్
**ఆరిమండ శేషిరెడ్డి** : ఉపసర్పంచ్
**ఎ. వేమారెడ్డి** : కార్యనిర్వహణాధికారి
**కె. బాలసుబ్రమణ్యేశ్వరరావు**
జూనియర్ అసిస్టెంట్
**అవుతు రామిరెడ్డి** జూనియర్ కాలేజి
కార్యదర్శి & కరస్పాండెంట్

**వార్డు సభ్యులు**

గుదిబండి సుబ్బారెడ్డి, డి. భీమవరపు శివమ్మ, కలవకొల్లు నరసింహం, కొల్లి రామకృష్ణారెడ్డి, షేక్ హబీమున్నీసా చాగంటిపాటి చలపతిరావు, ఉప్పాల శివయ్య, ఎం.అన్నమ్మ, కొల్లిపర సామ్రాజ్యం, భీమవరపు శేషిరెడ్డి, భీమవరపు సుబ్బారెడ్డి, పిల్లి నాగరత్నం, బొమ్ము నాగిరెడ్డి, కొల్లిపర బాబూరావు, జొన్నల శివారెడ్డి

సంస్థ డైరెక్టర్ : రెబ్బా ప్రసాదరావు దంపతులు

మిలీనియం నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

# ఐ.ఆర్.ఇ.ఎఫ్ సంస్థ అనాథల పాలిట హరివిల్లు



అధ్యక్షుడు: రెబ్బా ఇమ్మానియేలు

అనాథల పాలిట ఆపద్బాంధవునిగా అలరారుతున్న ఇండియా రూరల్ ఇవాంజిలికల్ ఫెలోషిప్ సంస్థ సుస్థిర స్థానాన్ని పదిలపరచుకుంటోంది. 1985లో అనాథ శరణాలయం ప్రారంభించి 5,200 మంది అనాథ బాలలకు పునరావాసం కల్పించారు. లెడియా చిల్డ్రన్ హోం, జాన్సన్ హైస్కూలు, ఆర్.సి. జూనియర్, డిగ్రీ కళాశాలలతోపాటు మల్టీపర్పస్ నర్సింగ్ ట్రెనింగ్ సెంటర్ద్వారా విద్యాబోధన కొనసాగుతోంది. అనాథబాలలు మినహా మిగిలిన ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులనుంచి సాధారణ ఫీజులు, ఎఫ్.సి. విద్యార్థులనుంచి నిర్ధారించిన ఫీజులను వసూలుచేస్తున్నారు. ఐ.ఆర్.ఇ.ఎఫ్. సంస్థ నిజాంపట్నం, నల్లూరుపాలెం, ఆరుంబాక ఆశ్రమ పాఠశాలలద్వారా 325మంది, రేపల్లె విద్యాసంస్థలో 900మంది విద్యార్థులను భావిపౌరులుగా తీర్చిదిద్దే ప్రక్రియను నిరంతరం సాగిస్తోంది. తూర్పు, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, వరంగల్, కరీంనగర్, కృష్ణాజిల్లాలకు చెందిన విద్యార్థులు ఐ.ఆర్.ఇ.ఎఫ్. సంస్థ చేయూతతో భవిష్యత్‌కు రాచబాట ఎంచుకునేందుకు మానసికంగా శ్రమిస్తున్నారు. ఈ సంస్థలో 150మంది సిబ్బంది పనిచేస్తున్నారు. 1984లో డైరెక్టర్ ప్రసాదరావు అమెరికా వెళ్ళొచ్చారు. వీరి సేవలు విదేశీయుల ఆదరణను చూరగొన్నాయి. ఐ.ఆర్.ఇ.ఎఫ్.సంస్థ అధ్యక్షుడుగా రెబ్బా ఇమ్మానియేలు పూర్తి సహకారం అందిస్తున్నారు. కోటిరూపాయల వ్యయంతో 30 అడుగుల ఎత్తు, 130 అడుగుల పొడవు, 100 అడుగుల వెడల్పుతో ఇవాంజిలికల్ చర్చి నిర్మించారు. ఈ సంస్థలో వైద్య సదుపాయాలు కూడా అందుబాటులోనే ఉన్నాయి. సంస్థ నిర్వహణా బాధ్యతలను రెబ్బా జాన్‌పాల్ (చంటి) పర్యవేక్షిస్తున్నారు.



ఇవాంజిలికల్ చర్చి

అనాథబాలల హైస్కూలు భవనం

275

# భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో అశువులు బాసిన రేపల్లె తాలూకా అమరవీరులు

అవి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి తొలిరోజులు. ఆనాటి పరిస్థితులన్నీ భూస్వాములకూ, స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకూ అనుకూలంగా ఉండేవి. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలందరూ ఫ్యూడల్ సంకెళ్ళతో బంధింపబడి బానిసలుగా జీవిచాల్సిన పరిస్థితి. స్వరాజ్యం సంపాధించిన పేదవర్గాల హక్కులను కొల్లగొట్టే కొన్ని శక్తులకు వ్యతిరేకంగా దేశమంతటా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో విముక్తి పోరాటాలు సాగుతున్నాయి. ప్రభుత్వం భూస్వాములకు కొమ్ముకాస్తూ ఆందోళన కారులపై ఉక్కుపాదం మోపుతున్న సమయంలో అధమన కాండకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో వందలాది మంది వీరులు నేలకొరిగారు. రేపల్లె ప్రాంతానికి చెందిన ఎందరో వీరులు తెలంగాణా సాయుధ పోరాటంలో కొరియర్లుగా, కార్యకర్తలుగా పనిచేస్తూ యూనియన్ సైన్యాల తుపాకీ గుండ్లకు బలయ్యారు. ఆవీరుల స్ఫూర్తితో వారి ఆశయాలను సాధించేందుకు నేటి తరం కర్తవ్యోన్ముఖులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నూతన సహస్రాబ్ది ప్రాంగణంలో ఉన్న మనం ఆ అమరవీరుల వీరోచిత గాథలను స్మరించుకోవడం ఎంతో అవసరం.

## ముత్తిరెడ్డి వెంకటాచలం

ముత్తిరెడ్డి వెంకటాచలం గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాకు చెందిన ఒక సామాన్య రైతు. స్వాతంత్ర్య పోరాటం తీవ్రంగా సాగుతున్న రోజుల్లోనే ఆయన కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులైనారు. స్వాతంత్ర్యానంతరం 1948-49లో కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీపై తీవ్ర నిర్భంధాన్ని విధించింది. ఆసమయంలో కృష్ణానదిని దాటి అవతలివైపు ఉన్న గెరిల్లా దళాన్ని కలుసుకొని వారిని సురక్షింతంగా తెలంగాణాకు చేర్చే బాధ్యత కామ్రేడ్ వెంకటాచలానికి అప్పగించబడింది. ఆయనకు సహాయ పడేందుకు ఈదశలో నిపుణులైన మరో ఇద్దరు యువకులను కూడా నియమించారు. దురదృష్టవశాత్తూ వారు నదిని దాటవలసిన రోజు తుపాన్ రావడంతో ఆప్రాంతమంతా వరదలతో హోరెత్తిపోతోంది. అటువంటి ప్రమాదకర పరిస్థితిలోనూ కర్తవ్యాన్ని విస్మరించకుండా వెంకటాచలం నదిలో దూకారు. చేసేది లేక మిగిలిన ఇద్దరు కూడా దుంగలు చేతితో పట్టుకొని వెంకటాచలం మార్గాన్నే అనుసరించారు. వరదతాకిడికి కొద్ది సమయంలోనే ఆఇరువురు యువకులు ఒడ్డుకు కొట్టుకువచ్చి స్పృహ కోల్పోయారు. తరువాత ఎంతగా వెతికినా వారికి వెంకటాచలం కన్పించలేదు. ఆయన మరణించినట్లు ధృవీకరించుకుని ఆ వార్తను మిగిలిన కామ్రేడ్స్‌కు చెప్పేందుకు ఆయువకులిద్దరూ తిరిగి వెనక్కి వచ్చేశారు. ఇది జరిగిన వారం రోజుల తరువాత గెరిల్లా దళాన్ని వెంటబెట్టుకొని కామ్రేడ్ వెంకటాచలం పార్టీ సభ్యులను చేరుకున్నారు. పార్టీ నిర్ణయంపట్ల ఆయనకున్న నిబద్ధతకు, ఆయన ప్రదర్శించిన అసమాన ధైర్య సాహసాలకూ ఇదొక మచ్చుతునక. తెలంగాణా సాయుధ పోరాటం ఉపసంహరించబడిన అనంతరం జరిగిన ఎన్నికల నిమిత్తం కామ్రేడ్ వెంకటాచలం కమ్యూనిస్టు పార్టీ తరపున ఉధృతంగా ప్రచారం చేశారు. అందులో భాగంగా ఒక గ్రామంలో సభ జరుగుతుండగా ఆకస్మికంగా పోలీసులు సభావేదికను చుట్టుముట్టి విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. తుదిశ్వాస విడిచేవరకూ తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన ఆ యోధుడు ఖాకీ ముష్కరుల కాల్పుల్లో నేలకొరిగాడు.

## దాసరి సుబ్బయ్య

రేపల్లె డివిజన్ ఇసుకపల్లి గ్రామానికి చెందిన దాసరి సుబ్బయ్య యువజన, రైతు, కార్మిక సంఘాలను నిర్మించి భూస్వాములకు సింహస్వప్నంగా నిలిచారు. పరిసర ప్రాంతాలలోని అన్ని గ్రామాల కార్మికులనూ సంఘటిత పరిచి ఉధృతమైన ఆందోళనలను నిర్వహించారు. ఆయన ధాటికి తట్టుకోలేని భూస్వాములు పోలీసులతో కుమ్మక్కై సుబ్బయ్యను హత్య చేసేందుకు ఎన్నో కుట్రలు పన్నారు. గొరికపూడి గ్రామంలో కామ్రేడ్ సుబ్బయ్యను పోలీసులు బంధించి ఇసుకపల్లిలోని ఒక ఇంటికి తెచ్చి చిత్రహింసలకు గురిచేసి గొంతునులిమి దారుణంగా హత్య చేశారు.

## కంఠంనేని వెంకట రత్నం

అతిపిన్న వయసులోనే పార్టీలో నాయకత్వ స్థానానికి వచ్చి అనేక వ్యవసాయ కార్మిక ఉద్యమాలను నిర్మించిన కామ్రేడ్ వెంకటరత్నం నేటి భట్టిప్రోలు మండలం పల్లెకోన సర్పంచ్‌గా పనిచేశారు. వెంకటరత్నం అప్పటిలో పార్టీ తెనాలి ప్రాంతీయ కమిటీకి చెందిన ఒక రహస్య కేంద్రాన్ని నడుపుతున్న కుటుంబంతో కలిసి గడిపారు. ఆఇంటిలోనే మోటూరు వెంకటరత్నం భార్య, కుమార్తె కూడా ఉండేవారు. ఒకనాటి రాత్రి పోలీసులు వారుండే ఇంటిని చట్టుముట్టారు. పోలీసులతో పోరాడి తాను వెనుక వస్తాననీ, ఈలోగా తప్పించుకొని సురక్షిత ప్రాంతానికి చేరాలనీ, కంఠంనేని వెంకటరత్నం మోటూరు కుటుంబానికి నచ్చచెప్పారు. అయినా వారు అందుకు నిరాకరించి చావో బ్రతుకో కలిసే తేల్చుకోవాలని పోరాటానికి దిగారు. ఒక పోలీసు అధికారిని నేల కూల్చారు. వారి సాహసానికి విభ్రాంతులైన పోలీసులు వారుండే ఇంటికి నిప్పంటించారు. ప్రత్యామ్నాయం లేక బయటకువచ్చిన కంఠంనేని, మోటూరులనూ, తల్లీ బిడ్డలనూ పోలీసులు పాశవికంగా కాల్చి చంపారు.

## కస్తూరి కుటుంబరావు

ఉపాధ్యాయ వృత్తిలో వుంటూ కామ్రేడ్ కస్తూరి కుటుంబరావు చేనేత కార్మికుల సమస్యలపై ఉద్యమాన్ని నిర్మించారు. రేపల్లె మండలం గుడ్డికాయలంక గ్రామానికి చెందిన కామ్రేడ్ గుమ్మడి సీతారామయ్య తదితర వారెందరో ఈప్రాంతంలో పార్టీకి జీవనం పోశారు. తెలంగాణా మహాయోధుల త్యాగం, దీక్ష అంతటి మహత్తరమైనవి.

**జి. ప్రభాకరరావు,**
"ప్రజాశక్తి" విలేకరి, రేపల్లె.

# ప్రైవేట్ సంస్థలకన్నా తక్కువ ఖర్చుతో 'జన్‌కో' ఉత్పత్తి చేయగలదు

## 'ప్రజాశక్తి'తో సాగర్ ఎస్.ఇ.

రాష్ట్రంలో ప్రైవేటు విద్యుత్ సంస్థలకన్నా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నిర్మాణం చేయగల సామర్థ్యం 'ఆంధ్రప్రదేశ్ 'జన్‌కో'కు వుందని నాగార్జున సాగర్ హైడల్ ప్రాజెక్టు ఎస్.ఇ. బి. అమృతానందమూర్తి ధీమా వ్యక్తం చేశారు. 'ప్రజాశక్తి' మిలీనియం స్పెషల్ సందర్భంగా ఆయనప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించడంపై అడిగిన ఒక ప్రశ్నకు బదులిస్తూ, 'జన్‌కో'లో 30 నుండి 40 సంవత్సరాల అనుభవం వున్న సిబ్బంది వున్నారని, అందులో నిర్మాణరంగంలో కూడా వున్నారని తెలిపారు. ప్రైవేటు సంస్థలు ఒక మోగావాట్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి 4కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తున్నాయని, తాము తక్కువ సమయంలో ఇంతకంటే తక్కువ ఖర్చుతో చేయగలమని, అందుకు రామగుండం, విజయవాడ థర్మల్ పవర్ ప్రాజెక్టులే నిదర్శనమని తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం ఉత్పత్తిలో 40శాతం హైడల్ ప్రాజెక్టుల నుండి, 60శాతం థర్మల్ ప్రాజెక్టుల నుండి ఉత్పత్తి అవుతున్నదని ఆయన చెప్పారు. హైడల్ పవర్ ఒకయూనిట్ ఖర్చు 10 నుండి 12 పైనలైతే, థర్మల్ పవర్ ఒక యూనిట్‌కు 2రూపాయలవరకు ఉత్పత్తి ఖర్చు అవుతుందన్నారు. హైడల్ పవర్ ప్లాంట్‌లను అధికం చేసుకుంటే ఉత్పత్తి ఖర్చు ఇంకా తక్కువ కాగలదన్నారు. ఒక టి.ఎం.సి. నీటితో 6 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని చెప్పారు.

రాష్ట్రంలో రోజుకు 130 మిలియన్ యూనిట్ల (ఎం.యు.) విద్యుత్ డిమాండ్ వుందన్నారు. దీనిలో 40 నుండి 45శాతం వ్యవసాయానికి, మిగిలినది పరిశ్రమలకు, గృహ అవసరాలకు వినియోగిస్తున్నారన్నారు. వినియోగమౌతున్న విద్యుత్‌లో 70శాతానికి మాత్రమే రెవెన్యూ వస్తోందని అన్నారు. సుమారు రోజుకు 26కోట్లు ఖర్చుకాగల విద్యుత్‌ను వినియోగించుకుంటే, రెవెన్యూ రాబడి రు. 18కోట్ల నుండి 19 కోట్ల మధ్యనే వుంటుందన్నారు. రైతులకు, పరిశ్రమలకు ఇస్తున్న సబ్సిడీని ప్రభుత్వం విద్యుత్ బోర్డుకు చెల్లించితే నష్టాలు తగ్గుతాయన్నారు.

నాగార్జున సాగర్ మెయిన్ ప్రాజెక్టు క్రింద మొత్తం ఎనిమిది పవర్‌యూనిట్లు ఉన్నాయన్నారు. మొదటి 110 ఎం.డబ్ల్యు. (మెగావాట్లు) యూనిట్‌ను 7.3.1978న రూ. 15.6కోట్ల ఖర్చుతో ప్రారంభించగా ఇప్పటివరకు 12121.38 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేశామన్నారు. రెండవ స్టేజీలో రివర్సబుల్ పంపు టైపు ఒక్కొక్కటి 100.8 మెగావాట్ల సామర్థ్యంగల నాలుగు యూనిట్లను రూ. 66కోట్ల ఖర్చుచేసి 11.4.1980న, 11.1.81న, 6.7.82న, 15.4.83ను ప్రారంభించామన్నారు. ఈనాలుగు యూనిట్ల నుండి ఇప్పటివరకు మొత్తం 22612.01 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేశామన్నారు. మూడవ దశ క్రింద మూడు యూనిట్లను రు. 55.78 కోట్లతో ఒక్కొక్కటి 100.8 మెగావాట్ల సామర్థ్యంగల యూనిట్లను 26.10.84, 31.3.85న, 24.12.85న ప్రారంభించి ఇప్పటివరకు 11465.11 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేశామన్నారు. అంతే కాకుండా కుడికాలువపై ఒక్కొక్కటి 30మెగావాట్ల సామర్థ్యంగల మూడు యూనిట్లను రు. 18.2 కోట్ల ఖర్చుతో 25.2.83 న, 14.9.83న, 31.3.90న ఉత్పత్తి ప్రారంభించి ఇప్పటివరకు వరుసగా 1158.20, 1150.01, 652.28 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేశామన్నారు. సాగర్ ఎడమ కాల్వపై రు. 34కోట్ల ఖర్చుతో ఒక్కొక్కటి 30 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు యూనిట్లలో 4.10.92న, 5.10.92న ఉత్పత్తి ప్రారంభించి ఇప్పటివరకు 318.81, 380.19 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేశామన్నారు. ఇప్పటివరకు సాగర్ ప్రాజెక్టుల క్రింద విద్యుత్ ఉత్పత్తి కోసం రు. 164కోట్లు ఖర్చు చేసి ఇప్పటివరకు 7,41,224 గంటలు పనిచేసి, 46,198.51 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేశామన్నారు.

సాగర్ మెయిన్ ప్రాజెక్టు క్రింద వున్న మొత్తం ఎనిమిది టర్బయిన్‌లలో ఏడు టర్బయిన్‌లకు రివర్సబుల్ పంపిణీ సదుపాయం వుందని, ప్రస్తుతం వాటిని సద్వినియోగం చేసుకొనలేక పోతున్నామని ఎస్.ఇ చెప్పారు. గుంటూరు జిల్లాలోని సత్రశాల వద్ద కృష్ణానదిపై 'టైయిల్‌పాడ్' వద్ద డ్యామ్ నిర్మించితే నీటిని వృదా కాకుండా కొంతమేరకు నిల్వచేసి రివర్సబుల్ పంపింగ్ ద్వారా నీటిని నిల్వ చేయవచ్చునన్నారు. అంతే కాకుండా టైయిల్ పాడ్ డ్యామువద్ద 2×25 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ కూడా ఉత్పత్తి చేయవచ్చునన్నారు. దీనికి సుమారు రు. 100 కోట్ల ఖర్చు కాగలదన్నారు. కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేస్తే ఇరిగేషన్‌తోపాటు, పవర్ జనరేషన్‌కు కూడా ఎక్కువగా చేయవచ్చునన్నారు. ప్రతి నీటి బొట్టును వృధాకాకుండా వాడుకోవలసిన అవసరం ఎంతైనా వుందన్నారు.

'ప్రజాశక్తి' విలేకరి, మాచర్ల.

# బలహీనవర్గాల అభివృద్ధికి బాటలు వేయాలి

## గుంటూరుజిల్లా కలెక్టర్ హీరాలాల్ సామరియా

ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాల్సి ఉందని గుంటూరుజిల్లా కలెక్టర్ హీరాలాల్ సామరియా అన్నారు. "ప్రజాశక్తి" మిలీనియం ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. చిత్తశుద్ధితో కూడిన కృషి మాత్రమే ఆయావర్గాల నిజమైన అభివృద్ధికి దోహదపడగలదని కలెక్టర్ భావించారు. లక్ష్యాలను నిర్దేశించుకోవటంతోపాటు వాటి అమలుతీరుపై నిత్యం పర్యవేక్షణ ఉంటేనే ఫలితాలు ప్రజలకు అందుతాయని అన్నారు. పర్యవేక్షణాలోపంతో కొన్నిసార్లు నిజమైన లబ్ధిదారులకు సహాయం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్యాల సాధనలో వెనుకబాటుతనాన్ని ఎంతమాత్రం సహించకూడదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలన్నీ సక్రమంగా నడిచేలా తాను కృషి చేస్తానని ఆయన చెప్పారు. 1999-2000 సంవత్సరంలో జిల్లాలో వివిధ పథకాల అమలుతీరును ఆయన వివరించారు. నవంబర్ మాసం వరకు ఎస్.సి.కార్పొరేషన్ యాక్షన్‌ప్లాన్ అమలులో 49శాతం ఫలితాలను సాధించామని, వాస్తవానికి ఈ శాతం మరింత ఎక్కువగా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. 4075 మంది ఎస్.సి. మహిళలకు ఆర్థిక సహాయమందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఇప్పటికీ 2631 మందికి (65శాతం) అందించగలిగామని చెప్పారు. ఎస్.సి. యాక్షన్ ప్లాన్‌లో ఐ.ఆర్.డి.పి. పథకం క్రింద 2125 మందికి సహాయం అందించాల్సివుండగా, 806 మందికి (38శాతం) మాత్రమే అందించారని చెప్పారు. ఇళ్ళపట్టాల పంపిణీ పథకంలో గణనీయమైన ఫలితాల్ని సాధించామని, 1,8749 మంది లక్ష్యం కాగా ఇప్పటికి 17,698 మందికి పట్టాలు ఇచ్చామని చెప్పారు. గిరిజన సంక్షేమంలోభాగంగా 76శాతం లక్ష్యాలను సాధించామని చెప్పారు. బి.సి.కార్పొరేషన్ ద్వారా 50,332 మందికి 711 లక్షల నిధులు అందుబాటులో ఉండగా ఇప్పటికీ 29,383 మందికి 632.55 లక్షల మేరకు సహాయం అందించినట్లు చెప్పారు. ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ 'సున్నా' శాతం ఫలితాలతో అట్టడుగున ఉన్నదని, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వివిధ పథకాలలో 16 శాతం ఫలితాల్ని మాత్రమే సాధించిందని పేర్కొన్నారు. ఈసంస్థలు పనితీరును మెరుగుపరుచుకోవాల్సి ఉందని, ఇటీవల 20 సూత్రాల ఆర్థిక పథకం సమీక్షా సమావేశం జరిపామని చెప్పారు.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

## వెంకట పద్మ ఐరన్ కంపెనీ

24-104, 105, మెయిన్ బజారు

వినుకొండ - 522 647; గుంటూరుజిల్లా.

ఫోన్స్ : (షాప్) 72370 (రె) 72069

ప్రొ॥ సిహెచ్.వి. పుల్లారావు

## శ్రీ రామ ఐరన్ & హార్డ్‌వేర్ స్టోర్స్

24-101 టు 103, మెయిన్ బజారు

వినుకొండ - 522 647, గుంటూరుజిల్లా.

ఫోన్స్ : (షాప్) 72070, 72370

(రె) 72069, 72612

ప్రొ॥ సిహెచ్. రామారావు

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

## కంతేరు పి.ఏ.సి.ఎస్. (1213 రి.నెం.)

తాడికొండ మండలం గుంటూరుజిల్లా



ప్రెసిడెంట్

నంద్యాల వెంకటేశ్వరరెడ్డి

సెక్రటరీ

దాది రంగారావు

నంద్యాల వెంకటేశ్వరరెడ్డి
ప్రెసిడెంట్

దాది రంగారావు
సెక్రటరీ

వైస్ ప్రెసిడెంట్ : కారంకి రామారావు

### డైరక్టర్స్

1. గుత్తికొండ శీతారామిరెడ్డి 2. దుగ్గిరాల వెంకటరామరావు 3. మల్లూరు రామ్మోహనరావు 4. శికా కాంతారావు 5. తోకల నాగయ్య 6. కర్రి ప్రసాద్ 7. షేక్ మీరావలి 8. అనవర్లపూడి వెంకటేశ్వర్లు 9. కందుల సత్యవతి 10. బొమ్మారెడ్డి శీతారావమ్మ 11. మల్లవరపు లీలావతి

గుమస్తా: గుంటుపల్లి లక్ష్మివరప్రసాద్

డిపాజిట్స్ : 40 లక్షలు, సభ్యులు : 2,200

---

ఉత్తమ విద్యకు! ఉదాత్త శిక్షణకు!

## ఆదర్శ మహిళా డిగ్రీ కళాశాల

ప్రత్తిపాడు 522019 గుంటూరుజిల్లా స్థాపితం 1994

కళాశాలలో క్రింది డిగ్రీ కోర్సులు బోధింపబడును

1. బి.ఎ. : హిస్టరీ, ఎకనామిక్స్ & పాలిటిక్స్ (తెలుగు మీడియం)
   మ్యాథ్స్, ఎకనామిక్స్ & స్టాటిస్టిక్స్ (తెలుగు మీడియం)
2. బి.కాం. : కామర్స్ సబ్జెక్టులు (తెలుగు మీడియం)
3. బి.ఎస్‌సి.. : మాథ్స్, ఫిజిక్స్ & కెమిస్ట్రీ (తెలుగు మీడియం)

సెక్రటరీ & కరస్పాండెంట్

డాక్టర్ బొంతగర్ల ప్రసాద్,
ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్

శ్రీ మలెం సుబ్బయ్య & నాగలక్ష్మమ్మ జూనియర్ కాలేజి

ప్రత్తిపాడు 522019

జక్కా వెంకటేశ్వరరావు,
వైస్ ప్రిన్సిపాల్

కళాశాలలో క్రింది ఇంటర్మీడియట్ కోర్సులు బోధింపబడును.

1. ఆర్ట్స్ గ్రూపులు : M.E.C., C.E.C. & H.E.C. (T.M.) 2. సైన్స్ గ్రూపులు : M.P.C., Bi.P.C. (T.M. & E.M.)
3. ఒకేషనల్ గ్రూపులు : 1) Accounting & Taxation, 2) Radio & T.V. Technicial Course, 3) Electrical Wiring & Contracting Course

గ్రామీణ వాతావరణంలో అతి తక్కువ ఖర్చుతో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఉత్తమ శిక్షణ మా ప్రత్యేకత

జక్కా వెంకటేశ్వరరావు వైస్ ప్రిన్సిపాల్

డా॥ బొంతగర్ల ప్రసాద్ ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్

---

2000 సహస్రాబ్ది మరియు రంజాన్ శుభాకాంక్షలతో...

అభివృద్ధి పథంలో

## హస్సానబాద గ్రామపంచాయతి

క్రోసూరుమండలం, గుంటూరు జిల్లా

షేక్ దస్తగిరి సాహెబ్
సర్పంచ్ :

### జన్మభూమిలో చేపట్టిన పనులు

- ☆ హస్సానబాద నుండి అవులవారిపాలెం గ్రామానికి రోడ్డునిర్మాణం. రు.1,50,000లతో (50% ప్రజానిధులతో)
- ☆ డిపెప్ స్కూలు భవననిర్మాణం (బి.సి.కాలనీలో) 1,75,000/-
- ☆ ఇ.ఎ.ఎస్. పథకంక్రింద 1,70,000లతో చెరువు రిపేరు, ఇసుకవాగు కాల్వ నిర్మాణం చేశాము.
- ☆ జె.ఆర్.వై. నిదులతో స్మశానం వరకు రోడ్ నిర్మాణం రు.25,000/-
- ☆ 10వ ఆర్థిక నిధుల నుండి వన్నాయపాలెం రోడ్‌లో కల్వర్టు నిర్మాణం రు.50,000/-
- ☆ 20వేల రూపాయలతో పంచాయతీ బి.సి.కాలనీలో రోడ్లు రిపేరు పనులు చేపట్టాము.
- ☆ వక్ఫ్‌బోర్డు నిధులు రు.35,000లతో మసీదు నిర్మాణపనులు చేపట్టాము.
- ☆ 15 డ్వాక్రా గ్రూపులద్వారా పొదుపుసంఘాలు ఏర్పాటు చేయడమైనది.

షేక్ సుభాని సాహెబ్, బిల్ కలెక్టర్

# స్వాతంత్ర్యోద్యమంలో సోషలిస్టు చైతన్యాన్ని రగిల్చిన కొత్తపట్నం, మంతెనవారిపాలెం రాజకీయ పాఠశాలలు

**1937** కొత్తపట్నం, 1938 మంతెనవారిపాలెం రాజకీయ పాఠశాలల వజ్రోత్సవ సభలు ఇటీవల జరిగాయి. స్వతంత్ర పోరాటకాలంలో రాష్ట్రంలోని ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులు, యువకులు, మహిళలను రాజకీయంగా చైతన్యవంతులుగా చేయటంలో, వారు వామపక్ష రాజకీయాలవైపు ప్రభావితులై జాతీయోద్యమంలో చురుకైన పాత్రను వహించటంలో ఈవేసవి రాజకీయ పాఠశాలలు ముఖ్య భూమిక నిర్వహించాయి. ఈ పాఠశాలలను నిర్వహించటంలో కమ్యూనిస్టు, కాంగ్రెస్ సోషలిస్టు, కాంగ్రెస్ వాదులు ప్రముఖ పాత్రను వహించారు. పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, మలునుల వెంకట శివయ్య, మాకినేని బసవపున్నయ్యల వంటి కమ్యూనిస్టు యోధుల కనుసన్నలలో జరిగిన ఈ రాజకీయ పాఠశాల స్వాతంత్ర్యోద్యమంలో కీలకఘట్టం నిర్వహించింది.

1937-39 ప్రాంతంలో రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి, విశాఖజిల్లా ఇచ్ఛాపురం, కర్నూలుజిల్లా కాల్వబుగ్గ, అనంతపురం జిల్లా హిందూపురం, కృష్ణాజిల్లా పామర్రు, తిరువూరు తాలూకాలోని తునికపాడు, గుంటూరు జిల్లా కొత్తపట్నం (అప్పట్లో గుంటూరు జిల్లాలో వుంది), మంతెనవారిపాలెం, సత్తెనపల్లి తాలూకాలోని ఉయ్యందన, 88 తాళ్ళూరు, పల్లెకోన, అమరావతి, గుంటూరు, నిడుబ్రోలు, పశ్చిమ గోదావరిలోని రాజోలు తదితర చోట్ల జరిగిన ఈ పాఠశాలల్లో విద్యార్థులకు జాతీయ రాజకీయాలు, చరిత్ర-తత్వశాస్త్రం, గతితార్కిక భౌతికవాదం, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల చరిత్ర, సోవియట్ యూనియన్ గురించి, సాంఘిక, ఆర్థిక విషయాలు, ఆరోగ్యం, వైద్యంతో పాటు విద్యార్థులకు డ్రిల్లు, వ్యాయామం, తేలికపాటి ఆయుధ శిక్షణగరిపారు. రాష్ట్ర ప్రముఖ నాయకులే కాకుండా అఖిలభారత నాయకులు కూడా వచ్చి బోధించేవారు. పాఠశాల జరిగినన్నాళ్ళూ ప్రక్క గ్రామాల్లో బహిరంగ సభలు జరిపి ప్రజలను రాజకీయంగా చైతన్యవంతులుగావించేవారు. ఈ పాఠశాలలను నిర్వహించటంలో నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు సహితం అనే కష్టనష్టాలకోర్చారు. ప్రభుత్వ నిర్బంధాలకు, పోలీసు లాఠీదెబ్బలకు, జైలుశిక్షలకు గురయ్యారు. అయినా నిరుత్సాహపడక పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో అదొక ఉద్యమంగా ఆపాఠశాలలను నిర్వహించారు. 60 సంవత్సరాలు పైబడిన ఆనాటి ఆపాఠశాలల నిర్వహణ తీరును, అధ్యాపకులను, విద్యార్థులను ఒక్కసారి స్ఫురణకు తెచ్చుకొని ఈతరంవారికి తెలియచేయడం మన బాధ్యత,



కర్తవ్యం కూడాను. మనమధ్యలేని, గతించిన ఆ మృతవీరులకు జోహార్లర్పిస్తూ ఇంకా ఈనాటికీ మనమధ్య సజీవంగా ఉన్న కొద్దిమంది ఆమహనీయులను గౌరవించటం మనవిధి.

గుంటూరు జిల్లాలో జరిగిన ఆవేసవి రాజకీయ పాఠశాలల చరిత్రనొకసారి పరికిద్దాం.

కొత్తపట్నం వేసవి ఆర్థిక రాజకీయ పాఠశాల

ఆనాటి గుంటూరుజిల్లా (ప్రస్తుత ప్రకాశంజిల్లా) ఒంగోలుకు 10 మైళ్ళ దూరంలో, సముద్రతీరంలో గల ఒకనాటి సుప్రసిద్ధ ఓడరేవు-కొత్తపట్నంలో 1937 మే 1నుండి జూన్ 10వరకు 40 రోజులు రాజకీయ పాఠశాలను నడపాలని రాష్ట్రపార్టీ ఆదేశానుసారం గుంటూరు జిల్లా కమిటీ నిర్ణయించింది. పి.వి. శివయ్య పాఠశాల ప్రిన్సిపాల్‌గా, కామ్రేడ్స్ చంద్ర రాజేశ్వరరావు, కంభంపాటి సత్యనారాయణ (సీనియర్), పోలేపెద్ది నరసింహామూర్తి, జొన్నలగడ్డ రామలింగయ్య, మునిపల్లె రామారావు, సి.వి.కె.రావు అధ్యాపకులుగా వ్యవహరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 180 మంది యువతీ యువకులు హాజరయ్యారు. రష్యావిప్లవ చరిత్ర, మార్క్సిస్టు మూలసూత్రాలు, రాజ్యాంగయంత్రం, విప్లవం, సామ్రాజ్యవాదం మొదలైనవి ఆనాటి పాఠ్యాంశాలు. ఆచార్య ఎన్.జి. రంగా పాఠశాలకు శుభాకాంక్షలందించారు. 1937 మే 1వ తేదీన కేరళ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత కామ్రేడ్ కృష్ణపిళ్ళై ఈపాఠశాలను ప్రారంభించారు. తర్వాత అజ్ఞాతవాస జీవితంలో ఉండగా, ఒకపల్లెలో 1943లో పాముకాటుకు గురై ఆయన మృతిచెందారు. పాఠశాలకు కావలసిన ఆర్థిక వనరులు సమకూర్చే బాధ్యతను అన్నాప్రగడ కామేశ్వరరావు భుజాన వేసుకోగా, పబ్లిసిటీ ఆఫీసర్‌గా వాసిరెడ్డి శివలింగప్రసాద్ వ్యవహరించారు. గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అన్ని విధాలా తన సహాయ సహకారాలను అందించింది. ముఖ్యంగా సహాయ మందించిన కాంగ్రెస్ నాయకులు సాగి విజయరామరాజు, గౌస్‌బేగ్, ఒంగోలు న్యాయవాదులు ఉప్పలపాటి సుబ్రమణ్యం, నేతి సుబ్రమణ్యం, మంతెన వెంకటరాజు, సూర్యనారాయణరాజు విరాళాలిచ్చారు. విద్యార్థుల నుండి భోజన ఖర్చులతో సహా 7రూపాయలు వసూలుచేశారు. ఉపన్యాసకులలో రాష్ట్రేతరుల నుండి వచ్చినవారిలో బాట్లివాలా, ఎస్.ఎ. డాంగే, సజ్జాద్‌జహీర్, దత్ మజుందార్ స్వామి సహజానంద, దినకర్ మోల్హాతే, ఇందుల్ యాజ్ఞిక్, హజరాబేగం, బి. శ్రీనివాసరావు, జయప్రకాష్ నారాయణ్, అచ్యుత్‌పట్ వర్ధన్ ఉన్నారు. పాఠశాల 15 రోజులు జరిగేసరికి పాఠశాల వ్యవహారాల్లో జోక్యం చేసుకో ప్రయత్నించిన పోలీసు అధికారులను లోనికిరానీయకుండా నిర్వాహకులు అడ్డుకున్నారు.

శాంతిభద్రతలకు భిన్నంగా ఉందనీ, పాఠశాలలో ఆయుధ శిక్షణ ఇస్తూ, రాజద్రోహకర చర్యలు చేపడుతున్నారని పోలీసులు పంపిన తప్పుడు రిపోర్టు ఆధారంగా ఆనాటి కె.వి. రెడ్డినాయుడు నడమంత్రపు ప్రభుత్వం 1937 మే 15వ తేదీన పాఠశాలను అక్రమ సంఘంగా ప్రకటించి నిషేధించింది. ప్రభుత్వ నిషేధాజ్ఞలను అధ్యాపకులు, విద్యార్థులు ధిక్కరించడానికి

→

నూతన శతాబ్ది శుభాకాంక్షలతో...

**M/s. కొప్పురావూరు వెంకటేశ్వరరావు**

పెయింట్స్, హార్డ్‌వేర్ శానిటరి సామానులు
హోల్‌సేల్ ధరలకే లభించును.
ఓల్డ్ టౌన్, పోలీస్ రోడ్, నరసరావుపేట, గుంటూరు జిల్లా.



Ph: 44755

**నర్రా వెంకటేశ్వరరావు**

ఆహార సలహా సంఘ సభ్యులు
సాతులూరు
నాదెండ్ల మండలం,
గుంటూరుజిల్లా.

మా తండ్రి గారైన
కీ॥శే॥ డి.సుందరరామయ్య

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

**శ్రీ లక్ష్మీనరసింహ రైస్‌మిల్**

పశర్లపాడు గ్రామము,
రెంటచింతల మండలం, గుంటూరు జిల్లా.

మా తల్లిగారైన
కీ॥శే॥ డి.అన్నపూర్ణమ్మ

ప్రొప్రైటర్లు: **దుర్గరాజు సాంబశివరావు**
**దుర్గరాజు పార్వతీశ్వరరావు**

పశర్లపాడు గ్రామములో 1981 సంవత్సరంలో స్థాపించి 18 సంవత్సరాలుగా మిల్లు నడుపుటకు సహకరించిన అన్నివర్గాల ప్రజలకు జెట్టిపాలెం, మల్లవరం, పశర్లపాడు రైతులకు, మా ఖాతాదారులకు 2000 నూతన సంవత్సరం శతాబ్ది శుభాకాంక్షలతో

మీ **దుర్గరాజు పార్వతీశ్వరరావు**
పశర్లపాడు.

పారస్ బ్రహ్మ ఫోటో సింథ్ పారస్ బ్రహ్మ ఫోటో సింథ్ పారస్ బ్రహ్మ ఫోటో సింథ్ పారస్ బ్రహ్మ ఫోటో సింథ్

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...
మేలైన విత్తనములకు ప్రసిద్ధిగాంచిన

**సాయిదేవ సీడ్స్ & పెస్టిసైడ్స్**

రాజాస్ గార్డెన్, ఫోన్: 322 726

డిస్ట్రిబ్యూటర్స్: పారస్ సీడ్స్, హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్, బిర్లా సీడ్స్

**శ్రీ సాయిదేవ సీడ్స్**

రాజాస్ గార్డెన్
టి.టి.డి. కళ్యాణ మండపం రోడ్, గుంటూరు

పార్టనర్స్: ఎం. విద్యాసాగర్ బి.ఎస్‌సి.(అగ్రికల్చర్)
వి. దేవేంద్రకుమార్ బి.కాం.

నాణ్యమైన అన్ని కంపెనీల ప్రసిద్ధిగాంచిన హైబ్రీడ్ ప్రత్తి, వరి, మిరప, జొన్న, మొక్కజొన్న, పుచ్చలు మరియు అన్నిరకముల కూరగాయల విత్తనాలు లభించును.

అత్యధిక దిగుబడులకు పారస్ ఫోటో సింథ్ వాడండి

పారస్ బ్రహ్మ ఫోటో సింథ్ పారస్ బ్రహ్మ ఫోటో సింథ్ పారస్ బ్రహ్మ ఫోటో సింథ్ పారస్ బ్రహ్మ ఫోటో సింథ్



నూతన సంవత్సర
శుభాకాంక్షలు

**క్రోసూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు**

గుంటూరు జిల్లా.

బి.జయచంద్ర,
సబ్-రిజిస్ట్రారు
ఎస్.లక్ష్మీనారాయణ,
జూనియర్ అసిస్టెంట్
కె.సాంబ-శివరావు,
జూనియర్ అసిస్టెంట్
ఎల్.లూర్దు,
అటెండరు
కె.మల్లయ్య,
అటెండరు

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

**శాంతి, సామరస్యం, ప్రజాస్వామ్యం**
**వర్ధిల్లాలి అని కోరుతూ...**



**శ్రీ ఆలూరి నాగేశ్వరరావు**

వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్
మంగళగిరి, గుంటూరు జిల్లా.

280

నిశ్చయించారు. నిషేధాజ్ఞలు అమలుచేయటానికి జిల్లా కలెక్టర్ వెల్లోడి రెండు వ్యానుల నిండా రిజర్వు పోలీసులతో, 'రాలి' అనే ఆంగ్లో ఇండియన్ సార్జంటు, ఎస్.ఐ. అక్బర్‌సాహెబ్, సి.ఐ.డి. ఇన్‌స్పెక్టర్ దామరాజు వెంకటేశ్వరరావులతో వచ్చి వల్లిసిటీ ఆఫీసర్‌గావున్న వాసిరెడ్డి శివలింగప్రసాద్‌ను అరెస్ట్ చేశారు. నిషేధాజ్ఞలను ధిక్కరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులపై లాఠీచార్జీ చేశారు. కొత్తపట్నంలోని శ్రీరాం వెంకట రంగాగారి సత్రం వద్ద ఉపన్యసిస్తున్న అల్లూరి సత్యనారాయణను క్రిందకులాగి విపరీతంగా కొట్టారు. కంభంపాటి సీనియర్, అన్నాప్రగడ కామేశ్వరరావు, చంద్ర రాజేశ్వరరావు, మునిపల్లె రామారావు, సంకు అప్పారావు, యాళ్ళబండి రంగనాయకులు, సి.పి. ఎలాంగో తదితరులను విపరీతంగా కొట్టి ఒంగోలు సబ్‌జైలుకు తరలించారు. మొత్తం 80మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో 16 మందిపై కేసులు పెట్టి 6నెలలు శిక్ష, 200 రూపాయల జరిమానా విధించారు.

కంభంపాటి సీనియర్, అల్లూరి సత్యనారాయణ, మునిపల్లె రామారావు, మైలవరపు రామారావు, సి.పి. ఎలాంగో (తమిళనాడు), ఉద్దరాజు సూరపరాజు, రావి ఆదిశేషయ్య, చాకిరి కృష్ణస్వామి, బీరం రామనాథం, కోసూరి సుబ్బరాజు, పూసపాటి నరసింహరాజు, కలిదిండి బంగారురాజు, శ్రీగిరిరాజు సత్యనారాయణ, కోట అబ్బయ్యశ్రేష్ఠి, తిమ్మావఝుల నరసింహం, వాసిరెడ్డి నారాయణరావు అరెస్టయ్యారు. వారిని బేషరతుగా విడుదల చేయాలని కొత్తపట్నం డిఫెన్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈకమిటీకి మద్దూరి అన్నపూర్ణయ్య, కాట్రగడ్డ వెంకటనారాయణ కార్యదర్శిగా, కోశాధికారిగా వ్యవహరించారు. మాడభూషి వేదాంతం నరసింహాచారి, ఎస్.వి.ఎల్. నరసింహం, వింజమూరి అనంతాచారి, పెద్దిభొట్ల రామచంద్రరావు డిఫెన్స్‌కై పనిచేశారు. లాఠీఛార్జీలో గాయపడిన వారికి డా॥ అమంచర్ల శేషాచలపతిరావు బృందం వైద్యసాయం అందించి ఆదుకుంది. పోలీసులు ఖైదీలకు భోజన సదుపాయాలు కల్గించనందున విద్యార్థి, యువజనకార్యకర్తలు 'మాధూకరం' లాగా ఇంటింటికీ తిరిగి తెచ్చిపెట్టారు. కాంగ్రెస్ నాయకులు తమ ఇళ్ళవద్ద భోజనాలు వండించి తెచ్చారు. ఖైదీలను చూడవచ్చిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్‌బేగ్, కార్యదర్శి మంతెన వెంకటరాజులను అకారణంగా పోలీసులు కొట్టారు.

1937 జులై 14న రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడిన తర్వాత ఈక్రింది హెచ్చరికతో కొత్తపట్నం ఖైదీలను కాంగ్రెస్ మంత్రివర్గం విడుదలచేసింది.

**"ఏ ఆశయంకోసమైనా సంఘటిత, లేక అసంఘటిత హింసను ఉపయోగించే అభిప్రాయాలనూ, వర్గ ద్వేషాన్నీ పురిగొల్పి వ్యాప్తి నొందించడాన్ని అరికట్టడానికి అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకొంటుంది. ప్రభుత్వం అలాంటి చర్యలను సహించదు."**

అని ప్రభుత్వం చేసిన హెచ్చరికపై రామచంద్రుని వెంకటప్పయ్య ఇలా పేర్కొన్నారు.




"ప్రభుత్వ ఉత్తర్వులోని ఈభాగం ఖైదీలకుగానీ, సానుభూతి పరులకుగానీ నచ్చలేదు. గతంలో నడమంత్రపు మంత్రివర్గం చేసిన లాఠీఛార్జి దెబ్బకన్నా ఇది వారికి చాలా బాధ కలిగించింది. విడుదలైన ఖైదీలు, వారి అభిమానులూ లాఠీచార్జి చురుకుకన్నా ఈ అవమానపు హెచ్చరిక మరింత బాధాకరమని భావించారు."

**కొత్తపట్నం పాఠశాలకు హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు!**

పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, పి.వి. శివయ్య, కంభంపాటి సీనియర్, జొన్నలగడ్డ రామలింగయ్య, కొల్లా వెంకయ్య, మాకినేని బసవపున్నయ్య, అన్నాప్రగడ కామేశ్వరరావు, మునిపల్లె రామారావు, పిడతల రంగారెడ్డి, చీమకుర్తి సేతుమాధవరావు, మాడభూషి వెంకటాచారి, అమరవాది కృష్ణమూర్తి, మద్దూరి అన్నపూర్ణయ్య, చాకిరి కృష్ణస్వామి, అల్లూరి సత్యనారాయణ, వాసిరెడ్డి నారాయణరావు, కోడి నరసింహం, కలిదిండి బంగారురాజు, దాట్ల సూర్యనారాయణరాజు, మైలవరపు రామారావు, బీరం రామనాథం, కోట అబ్బయ్యశ్రేష్ఠి, రావి ఆదిశేషయ్య, పూసపాటి నరసింహరాజు, బి.నరసింహాచార్య, శ్రీగిరిరాజు సత్యనారాయణ, చేగిరెడ్డి బాలిరెడ్డి, పుచ్చలపల్లి గోవిందమ్మ, బసవారెడ్డి శంకరయ్య, దొడ్డవరపు కామేశ్వరరావు, శాయన్న, అన్నం వెంకట సుబ్బయ్య, అల్లూరి అన్నపూర్ణమ్మ, అన్నాప్రగడ సరళాదేవి, కోసూరి సత్యవతి, యలమంచిలి (చంద్ర) సావిత్రి, వాసిరెడ్డి హనుమాయమ్మ, ఉద్దరాజు మాణిక్యమ్మ, జొన్నలగడ్డ అన్నపూర్ణమ్మ, తుమ్మల వెంకటరామయ్య, ఏటుకూరి బలరామమూర్తి, కడియాల గోపాలరావు, పోలేపెద్ది నరసింహమూర్తి, బసవారెడ్డి శ్రీదేవమ్మ, నూకలపాటి శంకరయ్య, దామినేని అక్కయ్య, సంకు అప్పారావు, యాళ్ళబండి రంగనాయకులు, పి. రమణారెడ్డి, పాలిచర్ల కోదండరామిరెడ్డి, కోట పెంచలు, ఉద్దరాజు సూరపరాజు, కోసూరి సుబ్బరాజు, తిమ్మావఝుల నరసింహం, ఎ.వి. సుబ్బారావు, తడికమళ్ళ రంగనాయకులు, సి.పి. ఎలాంగో (తమిళనాడు), సి.వి.కె. రావులు వున్నారు.

1937 మే 22న ఒంగోలులో ప్రకాశం పంతులు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం లాఠీఛార్జీని, అరెస్టులను ఖండించింది. ఆసందర్భంగా ఒంగోలు వచ్చిన అయ్యదేవర కాళేశ్వరరావు, బులుసు సాంబమూర్తి, కల్లూరి చంద్రమౌళి, షేక్ గౌస్‌బేగ్, వనమంద్ర వెంకటప్పయ్య, మాగంటి బాపిరాజు, గొట్టిపాటి బ్రహ్మయ్య, దేశభక్త కొండా వెంకటప్పయ్య ఈఅరెస్టులను ఖండించి కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పండిట్ నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్ కొత్తపట్నం స్కూలు లక్ష్యాలను హర్షించారు. నిర్వాహకులు, విద్యార్థుల క్రమశిక్షణను, పట్టుదలను కొనియాడారు. 1939 జనవరి 28, 29 తేదీల్లో బెజవాడలో జరిగిన రాష్ట్ర విద్యార్థి మహాసభలో ఆచార్య ఎన్.జి. రంగా తమ అధ్యక్షోపన్యాసంలో కొత్తపట్నం స్కూలు అధ్యాపకులు, విద్యార్థుల క్రమశిక్షణను బహుధా కొనియాడారు.

**మంతెనవారిపాలెంలో వేసవి ఆర్థిక రాజకీయ పాఠశాల - 1938**

ప్రభుత్వ నిషేధాజ్ఞల వల్ల అర్ధంతరంగా ఆగిపోయిన కొత్తపట్నం పాఠశాలను మరుసటి సంవత్సరం అదేచోట కొనసాగించాలని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ భావించినా, 1937లో కె.వి. రెడ్డినాయుడు రాష్ట్ర మంత్రివర్గం విధించిన నిషేధాజ్ఞలను, కాంగ్రెస్ మంత్రివర్గం వచ్చి కూడా తొలగించనందున వేరేచోట

→

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

కన్నా లక్ష్మీనారాయణ
ఎం.ఎల్.ఎ.,
పెదకూరపాడు

మానవత్వం
మూర్తీభవించిన మంచి
మనసుకు స్వాగతం!
మనిషిమనిషిలో...
మానవతా గీతం పలికించే

యేలూరి స్వామి
సొసైటీ ఉపాధ్యక్షులు
అచ్చంపేట.

ఆదర్శానికి అంకితం కావాలి ఈ సంకేతం! ఎన్నో మహోన్నత విజయాల స్ఫూర్తితో... మరెన్నో వైపరీత్యాలనధిగమించి, సాగివచ్చిన "20వ శతాబ్ది"... సర్వమానవాళి సుఖశాంతులతో మనుగడ సాగించాలని ఆకాంక్షిస్తూ...

**ఇదే నీకు సుస్వాగతం!**

# యేలూరి స్వామి

సొసైటీ ఉపాధ్యక్షులు, ప్రియాంకా స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు
మండల రజక యువసేన అధ్యక్షులు
ప్రొ: సీతారామ జనరల్ మర్చంట్, అచ్చంపేట, గుంటూరు జిల్లా.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# కర్నాటి కృష్ణమూర్తి

రాష్ట్ర నాయకులు
**నవభారత వికలాంగుల సంక్షేమ సంఘం**
నరసరావుపేట, గుంటూరు జిల్లా.

## నూతన శతాబ్ది శుభాకాంక్షలతో

జంగా కృష్ణమూర్తి, గురజాల
ఎం.ఎల్.ఎ.

పేద ప్రజల ఆశాజ్యోతి, అందరికీ అనుకూలుడు, అన్ని వర్గాల ప్రజల అండదండలతో గురజాల నియోజకవర్గం ఎం.ఎల్.ఎ.గా విజయం సాధించి నూతన సంవత్సరములోనికి అడుగువేస్తున్న యువ నాయకుడు గురజాల ఎం.ఎల్.ఎ. జంగా కృష్ణమూర్తి మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తూ...

# రాగిడి ప్రతాప్‌బాబు



జిల్లా ఎస్.సి.,
ఎస్.టి. సెల్, ప్రధాన కార్యదర్శి
రెంటచింతల, గుంటూరుజిల్లా.

ప్రగతి పథంలో

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# పీసపాడు గ్రామ పంచాయతీ

క్రోసూరు, గుంటూరుజిల్లా.

మొత్తం జనాభా : 2,450 మంది
సాలుసరి ఆదాయం : రు. 95,077

## గొర్రెపాటి దానయ్య

సర్పంచ్, పీసపాడు

**గ్రామ పంచాయతీ చేపట్టిన పనులు**

గొర్రెపాటి దానయ్య,
సర్పంచ్,

- 1997 - 98, 1998 - 99 జె.ఆర్.వై. నిధులతో 3 గ్రావెల్ రోడ్లు రు. 45,137లతో పూర్తి చేయుడం జరిగినది.

- 10వ ఆర్థిక సంఘం గ్రాంట్లు రు. 45,230లతో సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టినాము. (1) పీసపాడు నుండి పారుపల్లి రహదారి నిర్మాణం. మండల పరిషత్ గ్రాంటు రు. 24,842లతో పూర్తి చేశాము. (2) మంచినీటి బావుల మరమ్మతు రు. 24,083లతో పూర్తి చేశాము (3) డిపెప్ గ్రాంట్లు ద్వారా పాఠశాల అదనపు గదులు 85వేల రూపాయలు మరియు నూతన భవనము రు.1.75 లక్షలతో చేపట్టాము.

**జన్మభూమి ద్వారా చేపట్టిన పనులు**

(1) పారుపల్లి నుండి గోరంట్ల వరకు 10 లక్షల రూపాయలతో జన్మభూమి గ్రాంటుతో రోడ్డు నిర్మాణము జరిగినవి. (2) 1998లో ఒక లక్ష రూపాయలతో మరియు 99లో లక్ష రూపాయలతో సైడ్ కాల్వల నిర్మాణము చేయడం జరిగినది. (3) ఎస్.సి. కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని 75వేల రూపాయలతో మరియు పీసపాడు నుండి ఉత్తరపు డొంక రోడ్డు నిర్మాణము రు. 1,12, 500లతో పూర్తి చేయడము జరిగినది.4.ముస్లిం కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రు. 1,5 లక్షలు ఖర్చు చేయడం జరిగింది.
డి.ఆర్.డి.ఎ. ఋణాలు - రు. 5.80 లక్షలు, ఎస్.సి. ఎ.పి. స్కీము ద్వారా ఒక లక్ష రూపాయలతో రెండు ఆటోలు ఇప్పించినాము.

సుగాలీ లంబాడి మరియు బంజారా సోదరులకు నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరంలో మరింత ఐక్యతతో మరింత ముందుకు పయనిద్దాం



# ఎం.హరిజా నాయక్

జాయింట్ సెక్రటరీ,
సుగాలీ, లంబాడీ అండ్
బంజారీ వెల్ఫేర్ ట్రస్ట్,
గుంటూరు యూనిట్.

నిర్వహించటానికి నిర్ణయం జరిగింది. స్వల్పకాలంలో ఇతర ఏజిల్లాలోనూ నిర్వహించే అవకాశం లేనందున గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాలో సముద్ర తీరానికి దగ్గర్లోగల మంతెనవారిపాలెంలో 1938 మే నుండి నెల రోజులు నిర్వహించ నిశ్చయించారు. 1930-32 ఉద్యమకాలంలో ఈగ్రామం చురుగ్గా పాల్గొంది. 2000 జనాభాగల ఈగ్రామం నుండి ఎక్కువ మంది రైతులూ, మహిళలు సహితం జైలుకెళ్ళారు. పాఠశాల నిర్వహణకై రైతులు తమ ఇళ్ళను విద్యార్థుల వసతి కొరకు ఉచితంగా ఇచ్చి ఆహార పదార్థాలను అందించి తోడ్పడ్డారు. ఆంధ్రరాష్ట్రంలోని 11జిల్లాల్లో 10 జిల్లాల నుండి 280 మంది విద్యార్థులు వచ్చారు. వీరిలో 41మంది మహిళలు ఉన్నారు. వీరికోసం ప్రత్యేకంగా 2క్యాంపులు ఏర్పాటుచేశారు. రాష్ట్రకాంగ్రెస్ సోషలిస్టుపార్టీ, యువజన సంఘం, విద్యార్థి ఫెడరేషన్‌ల యాజమాన్యాన నడుపనున్న ఈపాఠశాలకు అన్నివిధాలా తోడ్పడాలని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ, ఈ పాఠశాలకు కూడా గతంలో వలె అన్నాప్రగడ కామేశ్వరరావు ఆర్గనైజర్‌గా, వానిరెడ్డి శివలింగప్రసాద్ పబ్లిసిటీ ఆఫీసర్‌గా పనిచేస్తారని ప్రకటించారు. పాఠశాలకు వచ్చే విద్యార్థుల్లో ఆంధ్రప్రాంతం వారి నుండి తలా 10 రూపాయలు, రాయలసీమ ప్రాంతం వారి నుండి తలా 5 రూపాయలు వసూలు చేశారు. రాదలచిన విద్యార్థులు ఆయా జిల్లాల కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ యువజన, విద్యార్థి, కార్మిక, రైతు, మహిళా,సంఘాలలో ఏదైనా ఒక సంఘ అధ్యక్ష కార్యదర్శుల నుండి ధృవపత్రం పొంది రావాలని, స్కూలులో 250 మందికన్నా ఎక్కువ చేర్చుకోరని ప్రకటించారు. జిల్లా యువజన సంఘ ఆర్గనైజర్ అమరవాది కృష్ణమూర్తి మరొక ప్రకటనలో జిల్లాలోని యువకులు ఈసదవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, పాఠశాల నిర్వహణకు కావలసిన 5వేల రూపాయలు ధన, వస్తురూపంలో చందాలు వసూలు చేసి పంపాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్‌బేగ్, రేపల్లె తాలూకా పార్టీ కార్యదర్శి కె. రామశాస్త్రి వేర్వేరు ప్రకటనల్లో ఈపాఠశాలకు అన్ని విధాలా తోడ్పడాలని, నిధి వసూళ్ళను జయప్రదం చేయాలని కోరారు. ఈపాఠశాలకు అన్ని విధాలా సహాయం చేసి జయప్రదం చేసేందుకు ఈక్రింది వారితో ఒక ఉపసంఘాన్ని నియమించారు. ప్రధానకార్యదర్శిగా రాపర్ల శివరామకృష్ణయ్య, అధ్యక్షులుగా గౌస్‌బేగ్, ధారా గోపాలశాస్త్రి, కల్లూరి చంద్రమౌళి, కాసు బ్రహ్మానందరెడ్డి, పాతూరు సుబ్బయ్యచౌదరి ఉన్నారు. మంతెన వెంకటరాజు పాఠశాలకు కాంగ్రెస్ నిధి నుండి 200 రూపాయలు విరాళం ప్రకటించారు. పి.వి. శివయ్య ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. కంభంపాటి (సీనియర్), కంభంపాటి (జూనియర్), సి.వి.కె. రావు, చంద్ర రాజేశ్వరరావు, డా॥ అష్రాఫ్, సజ్జద్ జహీర్, డా॥ అహమ్మద్, మెహరాలి, శాంతాగాంధీ, పి.సి. జోషి, మిరాజ్‌కర్, దేశపాండే, డా॥ అధికారి, దత్తు మజుందార్, బి.డి.ఎల్. బేడి, నర్గిస్ బాట్లివాలా, అజయ్‌కుమార్ ఘోష్, అశోక్‌మెహతా, బుఖారీ, రణదివే, అచ్యుత్ పట్‌వర్ధన్, కమలాదేవి, ఆర్.డి. భరద్వాజ్, పాట్కర్, ఎస్.వి. ఘాటే, సోమనాథ్ లాహిరి అనేక అంశాలను బోధించారు. విద్యార్థులను 3 తరగతుల వారీగా, అంటే ఇంగ్లీషు బాగా తెలిసివారు, తెలుగు బాగా తెలిసినవారు తెలుగులో ప్రాథమిక పరిజ్ఞానంగలవారుగా విభజించి మహిళలకు ప్రత్యేకంగా ఒక సెక్షన్ ఏర్పాటు చేసి బోధించారు. రాజనీతి శాస్త్రం, 1789 ఫ్రెంచి విప్లవం, 1917 రష్యావిప్లవం, మార్క్సిజం, గతితార్కిక, చారిత్రక భౌతికవాదాలు, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల చరిత్ర, వేదాంత శాస్త్రం, అర్థశాస్త్రం, సోషలిస్టు నిర్మాణం తదితర 60 అంశాలుగా పాఠ్యప్రణాళికను రూపొందించి ఒక్కొక్కరు ఒక్కో అంశంపై ఉదయం 7.30గంటల నుండి సాయంత్రం వరకు క్రమపద్ధతిలో బోధించేవారు. విద్యార్థుల స్థాయిని బట్టి ఫిలాసఫీ, ఆర్థిక, రాజకీయ పాఠాలను చెప్పేవారు. 1938 మే 4వ తేదీన గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులు, గ్రామ ప్రజలు కలసి కాంగ్రెస్ త్రివర్ణ పతాకాలు, ఎర్రజెండాలు ధరించి గొప్ప ఊరేగింపు జరిపారు. ఆ సాయంత్రం కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, మీరట్ కుట్రకేసు ముద్దాయి కామ్రేడ్ జోగ్లేకర్ ఈపాఠశాలను ప్రారంభించారు. అదేరోజున పాఠశాల ఆవరణలో చేగిరెడ్డి బాలిరెడ్డి, వెంకటమ్మల వివాహాన్ని సంస్కరణ పద్ధతిలో జోగ్లేకర్ జరిపించారు. ప్రతిరోజూ సాయంత్రం జరిగే సభలకు చుట్టుప్రక్కగ్రామాల నుండి ప్రజలు వచ్చేవారు. సంస్థాన ప్రజాపోరాటాన్ని బలపరుస్తూ మే 8న జరిగిన మైసూరు దినోత్సవం సభలో 2 వేల మందిపైగా రైతులు పాల్గొన్నారు. షావుకార్లు, జమీందారులు లేని, దోపిడీ పీడనలు లేని, రైతు, కూలీలు, సోవియట్ రష్యాలో ఏర్పడిన అద్భుతమైన సోషలిస్టు వ్యవస్థను గురించి నాయకులు చెపుతున్న విషయాలను వినడానికి పురుషులు, మహిళలు, వృద్ధులు సైతం గంటలకొద్దీ కూర్చునేవారు.

పాఠశాలలో ఏర్పాటు చేసిన సోవియట్ పోస్టర్ల ప్రదర్శనను చూసేందుకు దూరగ్రామాల నుండి రైతులూ, మహిళలు పెద్దఎత్తున వచ్చి ప్రదర్శన ఏర్పాటు చేసిన ప్రముఖ కళాకారులు కామ్రేడ్ టెండూల్కర్‌ను కొనియాడేవారు.

1938 జూన్ 12న "నేషనల్ ఫ్రంట్'లో అజయ్‌కుమార్ ఘోష్ తన వ్యాసంలో "ఈ 40రోజులు జరిగిన ఈపాఠశాల సోషలిస్టు ఉద్యమాభివృద్ధికి ఎంతో తోడ్పడింది. సోషలిస్టులకు ప్రజలతోగల సన్నిహిత సంబంధాలకు ఇది నిదర్శనం. ఇతర రాష్ట్రాల ఉద్యమకారులకు, విప్లవకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని, ఉత్తేజాన్ని ఇచ్చిందీ మంతెనవారిపాలెం" అని పేర్కొన్నారు.

**సత్తెనపల్లి తాలూకా రాజకీయ పాఠశాల**

**88 తాళ్ళూరు - 1939**

కొత్తపట్నం, మంతెనవారిపాలెం రాజకీయ పాఠశాలల నిర్వహణ తరువాత వచ్చిన ఫలితాలతో ఉత్తేజితులై సత్తెనపల్లి తాలూకా రాజకీయ పాఠశాలను ఉయ్యందన, తాళ్ళూరు గ్రామాలలో దాట్ల గురవరాజు ఆర్గనైజర్‌గా, మాదల వీరభద్రరావు కార్యదర్శిగా 1939 జనవరిలో నిర్వహించారు. మాదల వీరభద్రరావు కొత్తపట్నం, మంతెనవారిపాలెం పాఠశాలలకు స్వయంగా వెళ్ళి వచ్చారు. ఆనాటి వారి అనుభవాలతో ఉయ్యందన తాళ్ళూరులో పాకలు వేయించి, ఉచిత భోజనవసతి సౌకర్యాలను కలుగజేసి ఈస్కూలు నిర్వహించారు.

అన్నాప్రగడ . కామేశ్వరరావు కొత్తపట్నం, మంతెనవారిపాలెం అనుభవాలతో ఈ స్కూలుకి ప్రారంభం చేయగా, వావిలాల గోపాలకృష్ణయ్య, అమరవాది కృష్ణమూర్తి, పి.వి. శివయ్య, కె.ఎల్. నరసింహం, మునిపల్లె రామారావు, సి.వి.కె. రావు రెగ్యులర్‌గా పాఠాలు చెప్పేవారు. శనివారపు సుబ్బారావు, శరణు రామస్వామి చౌదరి కాంగ్రెస్ గాంధేయ నిర్మాణ పద్ధతులను వివరించేవారు. రాత్రిళ్ళు పరిసరగ్రామాల్లో సభలు జరిగేవి. ముగింపు సమావేశానికి మాగంటి బాపినీడు వచ్చి ప్రసంగించారు. ఈపాఠశాల తాలూకాలోని యువకులకు రాజకీయ శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రజల్లో జాతీయ భావాలను రేకెత్తించి చైతన్యం కలుగచేసింది. ఈప్రభావం జాతీయోద్యమంపై ఎంతగానో పనిచేసింది. 1938 మేలో మాదల గ్రామంలో పొట్టివారి సత్రంలో జరిగిన రాజకీయ కార్యకర్తల సమావేశంలో జొన్నలగడ్డ రామలింగయ్య, ఎ.వి.కె., వావిలాల ప్రసంగించారు. వావిలాల కార్యదర్శులుగా తాలూకా మాదల వీరభద్రరావు యువజన సంఘ నిర్మాణం జరిగింది.

→

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

# అభివృద్ధి పథంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ

శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

## తెనాలి, గుంటూరు జిల్లా.

రాష్ట్రాన్ని ప్రగతిపథంలోకి తీసుకెళుతున్న
ముఖ్యమంత్రి **శ్రీ నారాచంద్రబాబునాయుడు**,
రాష్ట్రమంత్రివర్యులకు, నూతన సహస్రాబ్దిలోకి అడుగిడుతున్న రైతు సోదరులకు, మిత్రులకు
శ్రేయోభిలాషులకు, మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్న సిబ్బందికి
నూతన సంవత్సర శుభాకాంక్షలు.

**కోగంటి రామారావు**, ఛైర్మన్

**చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు :** కోటి రూపాయల వ్యయంతో రైతుబంధు కార్డులు అందజేయటం జరిగింది. ప్రజలకు కూరగాయలను సరసమైన ధరలకు అందజేసేందుకు రైతుబజార్లు ఏర్పాటు చేయటం జరిగింది. నిమ్మకాయలను మార్కెట్‌లో సెంట్రలైజేషన్ చేయడం జరిగింది. రూ.50 లక్షల వ్యయంతో లింకురోడ్లు వేయడం జరిగింది. పని సౌలభ్యం కొరకు రూ.10 లక్షల వ్యయంతో కంప్యూటరీకరణ చేయడం జరిగింది. 4 ఎకరాలలోపు చిన్న సన్నకారు రైతులకు 75 శాతం లోనుతో ప్యాడీని సరఫరా చేస్తున్నాం. ఫార్మర్స్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్‌ని ప్రారంభించాం. గ్రామ సదస్సులు, రైతు సదస్సులు నిర్వహించి పంటలపై అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నాం. క్లీన్ అండ్ గ్రీన్, జన్మభూమి కార్యక్రమాల ద్వారా మార్కెట్ ఆవరణ చుట్టుప్రక్కల ప్రధాన రహదారిలో వేల సంఖ్యలో మొక్కలు నాటి కాలుష్యనివారణ కొరకు కృషి చేస్తున్నాం..

అభినందనలతో

వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్మన్: **కోగంటి రామారావు**

**పాలకవర్గసభ్యులు :** జవ్వాది అమ్మయ్య, వైస్‌ప్రెసిడెంట్, షేక్ మునాఫ్, శ్రీమతి తమ్మా పద్మావతి, దావులూరి శ్రీనివాసప్రసాద్, మేమినేని కోటేశ్వరరావు, ఉయ్యూరి వెంకటరెడ్డి, మాజేటి వెంకట సత్యనారాయణగుప్త, తుమ్మల శివకుమార్, గొసుగోరి.

ప్రజలందరికీ మిలీనియం, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ...



# బాల ఏసు పుణ్యక్షేత్రం

(బాల ఏసునగర్)
కనపర్రు (బావి సెంటర్)
చిలకలూరిపేట,
గుంటూరుజిల్లా.

అల్ఫోన్స్ రాజు, ఫాదర్

ఫాదర్ నరిశెట్టి అల్ఫోన్స్‌రాజు నేతృత్వంలో ఏర్పడిన 12 మందితో కూడిన కమిటీ సారథ్యంలో అనతికాలంలోనే పలు ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించి ప్రజలచేత మన్ననలను అందుకొని ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు సాధించదానికై ముమ్ముందుకు సాగుతున్న తరుణంలో అందరికీ అభినందనలు తెలుపుతూ ...

**సాధించిన అభివృద్ధి**

- ఇర్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్
- కనపర్రులో రు.8 లక్షలతో 200 ఎకరాలకు సాగునీటి వసతి కల్పిస్తూ లిఫ్ట్ ఇరిగేషన్
- కనపర్రులో రు.25 లక్షలతో 425 ఎకరాలకు సాగునీటి వసతి కల్పిస్తూ లిఫ్ట్ ఇరిగేషన్
- గోవిందపురం, ఇర్లపాడు, కనపర్రు తదితర గ్రామాల్లో పేదలకు 100 ఇండ్ల నిర్మాణం
- గోవిందపురంలో గ్రామ వాటర్ స్కీమ్ నిర్మాణం
- ఇర్లపాడులో పాడిగేదెల పంపిణీ

**లక్ష్యాలు :**
-5 ఎకరాల స్థలంలో పుణ్యక్షేత్రం (రోమన్ కేథలిక్ చర్చి) నిర్మాణంలో ఉన్న బాల ఏసునగర్ నిర్మాణం
-ఇంగ్లీషు మీడియం స్కూలు ఏర్పాటు -సొసైటీల నిర్వహణ (అమలులో వున్నది) -ప్రజల కోరికపై వృద్ధాశ్రమం నిర్మాణం
-పూదోట పాపయ్య అండ్ నిర్మల మెమోరియల్ డిస్పెన్సరీ ఏర్పాటు -చర్చి అభివృద్ధి -సంఘ సేవా కార్యక్రమాలు

284

### పల్లెకోన రాజకీయ పాఠశాల 1939 మే

ఆంధ్రరాష్ట్ర పార్టీ తీర్మానానుసారం గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా పల్లెకోనలో 1939 మే 1నుండి 15వరకు ఆర్థిక రాజకీయ వేసవి పాఠశాలను ఆగ్రామ పంచాయతీ బోర్డు అధ్యక్షులు దేవభక్తుని రామచంద్రయ్య ఇంట్లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మంతెన వెంకటరాజు అధ్యక్షతన జిల్లాబోర్డు అధ్యక్షులు కల్లూరి చంద్రమౌళి మేదినోత్సవం రోజున ప్రారంభించారు. దేశభక్తి, స్వాతంత్రేచ్ఛ కలిగి, గ్రామంలోని ప్రజల మధ్య జీవిస్తూ, శ్రామిక జనులకొరకు పాటుబడాలనే ఉద్దేశం కలిగిన, కాలేజి, హైస్కూళ్ళలో చదువుతున్న సుమారు 25 మంది విద్యార్థులు ఈపాఠశాలకు హాజరయ్యారు. పాఠశాలకు ఆర్గనైజింగ్ కమిటీగా పోలేపెద్ది నరసింహామూర్తి, కంఠంనేని వెంకటరత్నం, చెదలవాడ పిచ్చయ్య వ్యవహరించారు. పి.వి.కె. మూర్తి డ్రిల్లు, వాలంటీరు శిక్షణ ఇచ్చారు. భారతదేశంలోని వ్యవసాయ పద్ధతులు, అభివృద్ధిపై వాడపల్లి మురహరిరావు ఉపన్యసించారు. పాఠశాలలో కంభంపాటి (సీనియర్), వావిలాల, పి.వి. శివయ్య, పోలేపెద్ది నరసింహామూర్తి, మహీధర రామ్మోహనరావు కాంగ్రెస్ పుట్టుక, పోరాటచరిత్ర, త్రిపురకాంగ్రెస్, అంతర్జాతీయ రాజకీయాలు, రైతు ఉద్యమం, స్వదేశ సంస్థానాలు, కాంగ్రెస్ ఫెడరేషన్, అంతర్జాతీయ కార్మికోద్యమం, భారతీయ కార్మికోద్యమం-కాంగ్రెస్, 1857 స్వాతంత్ర్య పోరాటం అనే అంశాలపై విపులంగా బోధించారు. అమరవాది కృష్ణమూర్తి మార్క్స్, లెనిన్ జీవితాలు, వారి సిద్ధాంతాల గురించి బోధించారు. [illegible] పాటు ప్రతిరోజూ రాత్రులందు ప్రక్క గ్రామాల్లో రైతు కూలి ఉద్యమాల గురించి సభలు, విద్యార్థులందరూ గ్రామాల్లోని రైతుకూలి యువకులతో కలసి స్వాతంత్ర్య పోరాట నినాదాలు, జాతీయ గీతాలతో పాటలు పాడుతూ, ఎర్రజెండాలతో జరిపిన ఊరేగింపులు, బహిరంగ సభలు, బీదరైతుకూలీ, యువకుల హృదయాలను ఎంతగానో ఆకర్షించాయి. గుంటూరుజిల్లా కా॥సో॥ పార్టీ నిర్వహణలో గుంటూరు సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ వేసవి రాజకీయ పాఠశాల అమరావతిలో 1939 మే 18 నుండి జూన్ 2 వరకు జరిగింది.

## గుంటూరులో ఫాసిస్టు వ్యతిరేక రాజకీయ వేసవి పాఠశాల

గుంటూరు అరండల్‌పేట హిందూ హైస్కూలు బ్రాంచి స్కూలులో ఫాసిస్టు వ్యతిరేక రాజకీయ వేసవి పాఠశాల 1942 మే 20న జరిగింది. పాఠశాలను కా॥మేడ్ చలసాని వాసుదేవరావు ప్రారంభించారు. చలసాని వాసుదేవరావు, లావు బాలగంగాధరరావు, కొల్లా వెంకయ్య, ప్రతాప రామసుబ్బయ్య, మోటూరు హనుమంతరావు తదితరులు జర్మనీ, జపాను ఫాసిస్టు రాజ్యాల యుద్ధప్రమాదం, రెండోప్రపంచ యుద్ధ కారణాలు, సోవియట్ యూనియన్‌పై హిట్లర్ దాడి, కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ చరిత్ర-ప్రజాయుద్ధం-మనవైఖరి తదితర అంశాలపై ఉపన్యాసాలు చేశారు. ప్రతిరోజూ రాత్రిపూట కొరిటెపాడు, సంగడిగుంట, కొత్తపేటలలో సభలు నిర్వహించారు. పాటలు, బుర్రకథల ద్వారా జపాన్ యుద్ధ ప్రమాదాన్ని, గెరిల్లా పోరాట పద్ధతులను ప్రచారం చేసేవారు. సుమారు 40మంది విద్యార్థులు అన్ని తాలూకాల నుండి పాల్గొన్నారు. చివుకుల శేషశాస్త్రి, చాగంటి మల్లారెడ్డి, సాంబిరెడ్డి, కంభంపాటి శ్రీరామమూర్తి, ఏటుకూరి కృష్ణమూర్తి, కొమ్మినేని శీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. డా॥ దామరాజు పుండరీకాక్షుడు, డా॥ శంకర మల్లిఖార్జునరావు ప్రథమచికిత్స గురించి బోధించారు. కనపర్తి నాగయ్య కార్మికోద్యమం గురించి చెప్పారు.

### నిడుబ్రోలు రైతాంగ విద్యాలయం

ఆచార్య రంగా, పండితారాధ్యుల నాగేశ్వరరావు, అయ్యదేవర కాళేశ్వరరావు, రాజగోపాలరావు నాయుడు, ఉన్నవ లక్ష్మీనారాయణ తదితరులు విద్యార్థులకు జాతీయ రాజకీయాలు బోధిస్తూ వచ్చారు. శెట్టిపల్లి రైతు భజనావళి పాటలతో, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి రైతు సమస్యలపై మాట్లాడేవారు. ఆచార్య రంగా నిర్వాహకులుగా వ్యవహరించారు. అనేకమంది యువకులను ఈ తరగతులు రైతు ఉద్యమంవైపు, జాతీయోద్యమంవైపు కార్యకర్తలుగా తీర్చిదిద్దింది. 1937-1942 మధ్యకాలంలో గుంటూరుజిల్లాలో జరిగిన ఈ రాజకీయ పాఠశాలలతోపాటుగా రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా వేసవి రాజకీయ పాఠశాలలు జరిగాయి. అందులో ముఖ్యంగా కృష్ణాజిల్లా పామర్రు, (20) తిరువూరు తాలూకా (జులై 1939) (20) తునికపాడు, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి (1938 జులై) (30) (28), విశాఖజిల్లా ఇచ్ఛాపురం (1939), కర్నూలుజిల్లా కాల్వబుగ్గ (1939 మే, జూన్) (30) అనంతపురం జిల్లా హిందూపురం (1939మే), తూర్పుగోదావరి జిల్లా రాజోలు (15) మొదలగు చోట్ల రాజకీయ పాఠశాలలను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ నిర్వహించింది. పై అన్నిపాఠశాలల్లోనూ పాఠ్యాంశాలను నిర్ణయించి, సిలబస్ తయారుచేసి బోధించారు. ఉపాధ్యాయులుగా పై అన్ని పాఠశాలలకు ఆచార్య ఎన్.జి. రంగా, మద్దుకూరి చంద్రశేఖరరావు, కంభంపాటి (సీనియర్), జూనియర్, గద్దె రంగయ్యానాయుడు, విద్వాన్ విశ్వం, బుద్ధం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మునిపల్లె రామారావు, శెట్టిపల్లి వెంకటరత్నం, కాశీనాధుని పూర్ణమల్లిఖార్జునుడు, రాటకొండ నరసింహారెడ్డి, డి. సీతారామయ్య, డా॥ యేజెళ్ళ శ్రీరాములు, ఎన్. శ్రీరామశర్మ, సి.వి.కె. రావు, పి. శివయ్య, గాడిచర్ల, గోవరాజు రామచంద్రరావు, పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, స్వామి వెంకటాచలశెట్టి, పి. [illegible] మల్లిఖార్జునరావు, క్రొవ్విడి లింగరాజు, నిడమర్తి అశ్వనీకుమార్ దత్, రెబ్బాప్రగడ మందేశ్వరశర్మ, శనివారపు సుబ్బారావు, ఇవటూరి శరభరాజు, తరిమెల నాగిరెడ్డి, ఎం.వి.వి.కె. రంగాచార్యులు, పి. సూర్యనారాయణ, చెలికాని రామారావు, పుచ్చల సత్యనారాయణ, కోగ్రపాటి పట్టాభిరామయ్య, ప్రతివాది భయంకరాచారి, జొన్నలగడ్డ రామలింగయ్య, ఏటుకూరి బలరామమూర్తి, మహీధర రామమోహనరావు, వావిలాల, ప్రతాప రామసుబ్బయ్య, ఎం. బసవయ్య, పుల్లెల శ్యాం సుందరరావు, జి. రామకోటేశ్వరరావు, కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి, తుమ్మల వెంకట్రామయ్య, ఎం. వెంకటాచారి, టి. గంగయ్య తప్పనిసరిగా పాల్గొనేవారు. ఆంధ్రప్రాంతంలోని యువకుల్లో జాతీయ, రాజకీయ సిద్ధాంతపరమైన చైతన్యాన్ని పెంపొందింపజేసి, సోషలిస్టు, వామపక్ష రాజకీయాల వైపు ఆకర్షించటంలో, ఆంధ్రలో సోషలిస్టు, కమ్యూనిస్టు ఉద్యమాలను పటిష్ట పరచడంలో ఈ ఆర్థిక, రాజకీయ వేసవి పాఠశాలలు ఎంతగానో తోడ్పడ్డాయి. స్వాతంత్ర్య పోరాటంలో ఎనలేని త్యాగాలనొనర్చిన దేశభక్తులుగా స్వాతంత్ర్య పోరాట యోధులుగా ప్రజలను తీర్చిదిద్దటంలో ఈరాజకీయ పాఠశాలల కృషి అనన్యసామాన్యం. జాతీయ పోరాటకాలంలో ఇది ఒక మరచిపోలేని మహోజ్వల మధురఘట్టం. అట్టి మహనీయుల నొకసారి స్మరించుకుంటూ, నేటికీ మనమధ్యవున్న త్యాగమూర్తులైన పోరాటయోధులను చంద్రునికో నూలుపోగుగా గౌరవించడం మనందరికీ గర్వకారణం. ఉద్యమంలో అసువులుబాసిన అమరవీరులకు విప్లవ జోహార్లు. ❑

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు....

# ప్రగతిపథంలో క్రాప గ్రామపంచాయతీ

## క్రాప, కొల్లూరు మండలం, గుంటూరుజిల్లా.

**అభివృద్ధి కార్యక్రమాలు:** 10వ ఆర్థిక సంఘం నిధులతో 46వేలు వ్యయంతో సిమెంట్ రోడ్లు నిర్మాణం, 1.96లక్షల రూపాయల నిధులతో మెటల్, గ్రావెల్ రోడ్లు నిర్మాణం, 1.98 లక్షలతో పంపులు, రోడ్లు, ఎలక్ట్రికల్ లైట్లు వేయించి పంచాయతీ నిధులతో అభివృద్ధి చేయడం జరిగింది. నూతన సహస్రాబ్దిలోకి అడుగిడుతున్న శుభ సందర్భంలో గ్రామంలోని ప్రజలందరికీ శుభాకాంక్షలు. ప్రజాశక్తి దినపత్రిక శతాబ్ది స్పెషల్ వేస్తున్న సందర్భంగా అభినందలు తెలియజేస్తూ...

**శ్రీ కోగంటి వెంకటేశ్వరరావు**
ఉపసర్పంచ్

**శ్రీమతి రావి స్వరాజ్యం**
సర్పంచ్, క్రాప



# క్రోసూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.

No.4422

## అభివృద్ధి పథంలో క్రోసూరు. పి.ఎ.సి.ఎస్.

క్రోసూరుమండలం. గుంటూరుజిల్లా. ఫోన్ : 47128

టి.ఎస్.ఆర్. మోహనబాబు
సెక్రటరీ

**పాలకవర్గసభ్యులు** గోగిశెట్టి వెంకటేశ్వర్లు, గనుపల్లియోబు, నల్లగొండ కోటేశ్వరరావు, ఆది శ్రీను, పోలూరి పిచ్చయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, కుంభా ఏడుకొండలు, శ్రీమతి చిల్కా సుమతి, అనుముల రామిరెడ్డి, ఉసిరి కాయల శ్రీనివాసరావు, చీమలదిన్నె శ్రీనివాసరావు



శ్రీమతి చిల్కా ఎలీసమ్మ
ఉపాధ్యక్షురాలు

రిజిస్ట్రేషన్ తేదీ: 13-3-1959
ప్రారంభించినది: 14-5-1959
సంఘ సభ్యులు: 7850
షేర్‌ధనం: 17,85,500
రుణాలు తీసుకున్న సభ్యులు - 1550
స్వల్పకాలిక రుణాలు: 71,44,200
దీర్ఘకాలిక రుణాలు: 25,50,000
మధ్యకాలిక రుణాలు: 8,90,000



**గ్రామాలు:** క్రోసూరు విప్పర్ల, అనంతపురం, యర్రబాలెం
మధ్యకాలిక వాయిదా మార్పిడి అప్పులు 71,19,500
సొసైటీ సిబ్బంది: బండారు శీతారామయ్య (అకౌంటెంట్), బొల్లా బుల్లియ్య (క్లర్కు), షేక్ సుభాని (అటెండర్)
బ్రాంచిమేనేజర్: ఎం. రామారెడ్డి (మేనేజర్)
ఎ. సత్యనారాయణాచార్యులు (సూపర్‌వైజర్)

**గమనిక:** అధ్యక్షులు చనిపోయారు. ఛార్జి ఉపాధ్యక్షురాలు నిర్వహిస్తున్నది.

ఎం.ఆర్.ఒ. & స్టాఫ్

వి.ఎ.ఒ. & స్టాఫ్

మండలంలోని అన్నివర్గాలవారికి
2000 నూతన సంవత్సర శుభాకాంక్షలతో
మండల రెవెన్యూ అధికారి మరియు సిబ్బంది

# మండల రెవెన్యూ కార్యాలయం,

## రెంటచింతల మండలం, గుంటూరుజిల్లా

### మండలంలోని గ్రామ నౌకర్లు

**రెంటచింతల -1**
కిట్టిబోయిన చిన్నయ్య
పశులేటి వెంకటేశ్వర్లు
ఆడెపు సుందరరావు
కొండాటి వెంకటేశ్వర్లు

**రెంటాల**
కాశిబోయిన చినవెంకటేశ్వర్లు
గయి పార్వతమ్మ
కటికల ప్రకాశం
కటికల బాలయ్య

**మిట్టగుడిపాడు**
షేక్ హుస్సేన్ సాహెబ్
దుర్గం ఈసయ్య
మాచవరపు ఏసయ్య

**గోలి**
అట్లా లింగయ్య
తోటిచర్ల లాజరు
దావులూరి ముక్కంటి

**మల్లవరం**
షేక్ జాన్ అహ్మద్

**పశర్లపాడు**
ఏల్పుల మోషే
ఏల్పుల కోటయ్య
షేక్ మస్తాన్

**తుమృకోట**
షేక్ జమాల్ సైదా
షేక్ బుడే సాహెబ్
కర్రా దేవసహాయము
కొట్టిపోగు దానయ్య

**పాలువాయి**
షేక్ సైదాబి
షేక్ మొగలాలి
జొన్నలగడ్డ యల్లయ్య
కొమ్ము దానము

**మంచికల్లు**
షేక్ సైదా సాహెబ్
అనపర్తి లచ్చయ్య
పాముల మార్కు

కె. వెంకయ్య
ఎం.ఆర్.ఒ.

డి. సుబ్బారావు
సూపరింటెండెంట్

ఎన్. నరసింహయ్య
సీనియర్ అసిస్టెంట్

షేక్ మీరా సాహెబ్
ఆర్.ఐ.

జి. లేవి,
ఆర్.ఐ.

జె. సాలురాజు
ఎ.ఎస్.ఒ.

పి. జయరాజు
జూనియర్ అసిస్టెంట్

జి. వెంకటేశ్వర్లు,
సర్వేయర్

బి. వెంకటేశ్వర్లు
టైపిస్టు

షేక్ సంసోను
అటెండర్

ఎన్. నాగిరెడ్డి
వి.ఎ.ఒ.,
మంచికల్లు

గొట్టం సుబ్బారెడ్డి
వి.ఎ.ఓ., రెంటచింతల

ఆర్. సత్యనారాయణ
వి.ఎ.ఒ.,పాలువాయి

ఎస్.వి.ఎన్. మల్లిఖార్జునరావు
వి.ఎ.ఒ.,తుమృకోట.

ఆర్.వి. గోపాలకృష్ణ మూర్తి,
రెంటాల

పమ్మి అబ్బిరెడ్డి,
వి.ఎ.ఒ.,
పశర్లపాడు

ఎం. కృష్ణారెడ్డి,
గ్రూప్ వి.ఎ.ఒ., మల్లవరం

# కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం భవిష్యదవసరం

**సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ కె.కె.వి. ప్రసాదరావు**



**క**ర్నాటకలోని ఆలమట్టి డ్యాం నిర్మాణం పూర్తయితే మన రాష్ట్రానికి కృష్ణాజలాల లభ్యత తగ్గిపోతుందని, ఈ దృష్ట్యా కృష్ణా, గోదావరి నదులను అనుసందానం చేయక తప్పదని నాగార్జున సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు కె.కె.వి. ప్రసాదరావు చెప్పారు. గోదావరిలో నీటి వృధాను సద్వినియోగం చేసుకుంటేనే భవిష్యత్ వుంటుందని తెలిపారు. రోజురోజుకూ భూగర్భజలాలు అడుగంటుతున్నాయని, నదులను అనుసంధానం చేస్తే భూగర్భజలాలు మెరుగుపడే అవకాశం వుందన్నారు.

ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు క్రింద సాలీనా 40లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరుగుతున్నదన్నారు. 1967 నుండి రాష్ట్ర ఆహార ధాన్యాల ఉత్పత్తిలో సాగర్ ప్రాజెక్టు కీలక పాత్ర వహిస్తున్నదన్నారు. ఈ ప్రాజెక్టువల్ల 5జిల్లాలోని 20లక్షల ఎకరాల బీడు భూములు సాగులోకి వచ్చాయన్నారు. సాగర్ కుడికాలువ క్రింద గుంటూరు జిల్లాలో మాగాణి 2.47లక్షల ఎకరాలు, మెట్ట 4.2లక్షల ఎకరాలు, ప్రకాశం జిల్లాలో 1.77లోల ఎకరాల మాగాణిగాను, 2.64లక్షల ఎకరాలు మెట్ట భూమిగాను సాగవుతున్నదన్నారు. కుడి కాలువ క్రింద మొత్తం 11.13 లక్షల ఎకరాలు సాగుచేయవలసి వుండగా ప్రస్తుతం 11.09 లక్షల ఎకరాలు సాగవుతున్నదన్నారు. సాగర్ ఎడమ కాలువ క్రింద నల్లగొండ జిల్లాలో మాగాణి 3.38లక్షల ఎకరాలు, మెట్ట 29వేల ఎకరాలు ఖమ్మ జిల్లాలో 1.13 లక్షలు మాగాణిగాను, 1.23లక్షలు మెట్ట భూమిగాను, కృష్ణా జిల్లాలో 59వేల ఎకరాలు మాగాణిగాను, 2.28 లక్షల ఎకరాలు మెట్టభూమిగాను సాగవుతున్నదన్నారు. మొత్తం ఎడమ కాలువ క్రింద 5.11లక్షల ఎకరాలు మాగాణిగాను, 3.81 లక్షల ఎకరాలు మెట్టభూమిగాను సాగు చేయబడుతోందని ప్రసాదరావు తెలిపారు. 1999-2000 సంవత్సరం ఖరీఫ్ పంటకు కుడి కాలువకు 124 టి.ఎం.సి.ల నీటిని, ఎడమ కాలువలకు 121 టి.ఎం.సి.ల నీటిని విడుదల చేశామన్నారు. రబీ పంటకు కుడి, ఎడమ కాలువకు 150 నుండి 160 టి.ఎం.సి.ల నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాగర్ కుడికాలువ పరిధిలో రెండు సర్కిల్స్ క్రింద మొత్తం 9డివిజన్లు, ఎడమ కాలువ పరిధిలో మొత్తం 4సర్కిల్స్ క్రింద 9డివిజన్లు, నూజివీడు కన్‌స్ట్రక్షన్ సర్కిల్ క్రింద 3డివిజన్లు వున్నాయని, మొత్తం ప్రాజెక్టు కాలువలక్రింద 750 మంది టెక్నికల్ సిబ్బంది, 1750 మంది ఇతర అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు.

ప్రపంచబ్యాంకు నిధుల నుండి గత సంవత్సరం రు. 50కోట్ల రూపాయలు ఖర్చుచేసికాలువ చివరి భూములకు నీరు వచ్చే విధంగా కాలువల పూడిక తీయించామన్నారు. దీనివల్ల సుమారు 70వేల ఎకరాలకు నీరు అందుతున్నదన్నారు. ప్రతి సంవత్సరం పంటల సమయంలో సాగర్ కుడికాలువకు 5 నుండి 11మైలు మధ్య సీపేజి కాని, గండికాని పడుతున్న విషయాన్ని 'ప్రజాశక్తి' చీఫ్ ఇంజనీరు దృష్టికి తీసుకురాగా, లైనింగ్‌కు అంచనాలను రూపొందిస్తున్నామని, 2000 సంవత్సరంలో పనులు చేపడతామని చెప్పారు. ఇప్పటివరకు సాగర్ డ్యాము నిర్మాణానికి గానీ, అడ్మినిస్ట్రేషన్ ఖర్చుల క్రింద కానీ రు. 960 కోట్లు ఖర్చుచేశామని, దీనివల్ల వేలాది కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వచ్చిం దన్నారు. నీటి వినియోగం, నియం త్రణలలో నీటి సంఘాలు ఆశించిన మేరకు పనిచేయటలేదన్నారు. సాగర్ బ్రిడ్జి పైనుండి భారీ వాహనాలను నిలిపి వేసినందున, వాహన రాకపోకలకు పడిపోయిన బ్రిడ్జిస్థానంలో త్వరలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నామన్నారు. కుడి కాలువ క్రింద రైతులు ఎక్కువ కాలం పట్టే పంటలను వేస్తున్నారని, దానివలన నీరు అధికంగా ఖర్చు అవుతున్నదని, రైతులు 110 నుండి 120 రోజులలో పంట చేతికి వచ్చే వంగడాలను ఎంచుకోవాలని సూచించారు. కుడికాలువ క్రింద 1999-2000 రబీలో ఆరుతడి పంటలను మాత్రమే వేయాలని, మార్చి 15 నాటికి నీటిని పూర్తిగా నిలిపివేస్తామని చెప్పారు. ○


నూతన
సహస్రాబ్ది
శుభాకాంక్షలతో...

టౌన్ ట్రేడింగ్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్

నరసరావుపేట

గుంటూరుజిల్లా



నూతన సహస్రాబ్దికి స్వాగతం...



డా॥ ఓగూరి కోటయ్య,
ఎం.ఎస్. జనరల్
శస్త్రవైద్య నిపుణులు

విజయ పద్మావతి నర్సింగ్‌హోమ్

పల్నాడు బస్టాండ్, నరసరావుపేట - 522 601
ఫోన్ : (ఇ) 22872, (హా) 25144

# SEX AND AIDS TREATMENT CENTRE

*CONTACT FOR*

1. Sex problems & Sex Education Books
2. AIDS Treatment, Aids testing and Aids Books

**Dr. YERRA NAGESWARAO** M.B.B.S., ICSEP.

**Sri Lakshmi Venkateswara Nursing Home**

Bhagath Singh Centre, Kothapet, Guntur-522 001.

*Dr. A.Sambasiva Rao*, M.D. (Path) ☎ : 220382

# GUNTUR DOCTORS' X-RAY INSTITUTE (P) LTD.,

Bhagat Singh Centre, Kothapet, GUNTUR-522 001.
DOCTORS' BLOOD BANK (ROUND THE CLOCK)
X-Ray, E.C.G., Biochemistry, Clinical Pathology, Microbiology, Histopathology and Gastroscopy, Ultrasonography.

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డు పసుపు రైతాంగానికి, సిబ్బందికి, నియోజకవర్గ ప్రజానీకానికి అభినందనలు తెలియజేస్తూ



**వంగా సాంబిరెడ్డి**

దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్,
దుగ్గిరాల, గుంటూరు జిల్లా.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# ప్రజాసేవలో అచ్చంపేట గ్రామపంచాయతీ, గుంటూరుజిల్లా



టి.వి.ఎస్.మల్లిఖార్జునరావు,
సర్పంచ్

## 1998-99 సం॥లో గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు:

| | |
|---|---|
| ఎస్.టి. కాలనీకి మంచినీటి సరఫరా కొరకు అదనపు పైపు లైను ఏర్పాటు చేయుట. | రు. 3,00,000 |
| చామర్రు గ్రామమునుండి చింతపల్లి వెళ్లు డొంక జె.ఆర్.వై. గ్రాంటు ఏర్పాటుచేయుట | రు. 50,000 |
| అచ్చంపేటనుండి వెంకటాయి పాలెండొంక జడ్.పి. గ్రాంటు ఏర్పాటుచేయుట | రు. 50,000 |
| చామర్రు ఎస్.సి. కాలనీలో సిమెంట్‌సైడు కాలువల నిర్మాణం (జన్మభూమి) గ్రాంటు | రు.1,00,000 |

పి.డబ్ల్యు.ఎస్. ఓవర్ హెడ్ ట్యాంక్ చుట్టూ, ఫెన్సింగ్ మరియు ఒక ప్రక్క ప్రహరీ గోడ మరియు డిస్ట్రిబ్యూషన్ పైపు లైను జన్మభూమి గ్రాంటు ఏర్పాటు: 2,50,000

అచ్చంపేట గ్రామంలో 170మీటర్ల పొడవు గల సిమెంట్ రోడ్డు 10వ ఆర్థిక ప్రణాళిక గ్రాంటులో మరియు జె.ఆర్.వై. గ్రాంటుతోఏర్పాటు చేయబడినది. 1,36,000/-

మండల అభివృద్ధి గ్రాంటు క్రింద అచ్చంపేటకు 4 సిమెంట్ కాంక్రీటు రోడ్లు మంజూరైనవి రు.11,00,000

1999-2000 సం॥లో పదవ ఆర్థిక ఫైనాన్స్‌లో గ్రాంటుతో 5కల్వర్టులు, 2 సిమెంట్ సైడు కాలువలు వేయబడినవి. రు.1,40,000/-

**రామిశెట్ట నాగేశ్వరరావు**
కార్యనిర్వహణాధికారి,
గ్రామపంచాయతీ, అచ్చంపేట.
గుంటూరుజిల్లా

## గ్రామపంచాయతీ కార్యవర్గం

సర్పంచ్: శ్రీ టీ.వి.ఎస్. మల్లిఖార్జునరావు

ఉపసర్పంచ్ : తిమ్మిశెట్టి రాంబాబు

**వార్డు మెంబర్స్** చల్లా పద్మావతి
షేక్ మస్తాన్ వలి, కోడిగంటి వెంకటరత్నం, బత్తుల చిన అంకమ్మ, బైసాని విజయకుమారి, వలసుగు ఆదిలక్ష్మి, ఉప్పాల నాగేంద్రం, రాయిడి వెంకటేశ్వర్లు, సందెపోగు వెంకయ్య, చిలకా చిట్టెమ్మ, మద్దిరాల యల్లమందయ్య, గౌతకట్ల సాంబయ్య

అచ్చంపేట గ్రామపంచాయతీ జనాభా: 8015
ఓటుహక్కువున్న వారు 5953
ఇందులో స్త్రీలు: 3019
పురుషులు: 2934

*With Best Compliments From*

**BEST PHOTO LAMINATIONS IN GUNTUR**

## క్లాసికల్ లామినేషన్స్

గిఫ్ట్ ఆర్టికల్స్ హోల్ సేల్ & రిటైల్

1వ లైను, బ్రాడీపేట, గుంటూరు-2 ఫోన్:352905

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో... ☎ Shop : 24189 Res. : 24097

## SUCHARITHA

Canon Xerox & Computer Jobworks, Offset Printing
Opp. R.D.O's Office, Station Road, NARASARAOPET - 522 601.
proprietor: P.HANUMAT PRASAD

---

నూతన సంవత్సర శుభాకాంక్షలు ఫోన్:223954(ఆ), 224030(ఇ)

## శ్రీ హరనాథ్ మెడికల్ స్టోర్స్

జిన్నాటవర్ వద్ద, మెయిన్‌రోడ్స్, గుంటూరు.

డీలరు : జె అండ్ జె డీషన్ హెర్బో మినరల్ మందులు

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

## కంచర్ల కోటేశ్వరమ్మ

కొల్లిపర, గుంటూరు జిల్లా.
జూనియర్ ఇంటర్ ప్రథమ సంవత్సరం
వివేక జూనియర్ కాలేజి

---

మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఖాతాదారులకు, అనియత విద్యాబోధకులు, సూపర్‌వైజర్లకు శుభాకాంక్షలు

## కొలసాని వీరయ్య చౌదరి

(మోటివేటర్)
సహారా ఇండియా ఛాంబర్ ఆఫీసు
పెదనందిపాడు బ్రాంచి

**ఎ. సుబ్రమణ్యం**
అనియత విద్య ప్రాజెక్ట్ ఆఫీసర్, చిలకలూరిట ప్రాజెక్ట్

**ధారా సురేష్**, వి.వి.డబ్ల్యు, పెదనందిపాడు

---

# సహస్రాబ్ది శుభాకాంక్షలు

ఇల్లాలి చదువు - ఇంటికే వెలుగు
మహిళలు అన్ని రంగాలలో
ముందుండాలని కాంక్షిస్తూ.....
మహిళా రిజర్వేషన్ ఈ శతాబ్దంలోనైనా
అమలు జరుగుతుందని ఆశిస్తూ....



శ్రీమతి జూలకంటి దుర్గాంబ
శాసనసభ్యురాలు
మాచర్ల నియోజకవర్గం

శ్రీ నారా చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి

మహిళాభ్యుదయానికి పాటుపడుతూ...

సదా మీ సేవలో
**శ్రీమతి జూలకంటి దుర్గాంబ**, ఎం.ఎల్.ఎ.,
మాచర్ల.

# ఈ సహస్రాబ్ది మైలురాయి న్యాయసేవల చట్టం

రాచరికపు కాలం నుండి బ్రిటీష్ పరిపాలన, ఆతర్వాత సమాజంలో సంతరించిన పలు మార్పుల వల్ల మనదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో ఒకటిగా ఏర్పడింది. ఈప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థ తనదైన శైలిలో ప్రజలకు న్యాయం అదిస్తూ ఒక ప్రధాన విభాగంగా రూపొందడం జరిగింది.

ఈక్రమంలో ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని వందల్లో చట్టాలను రూపొందించారు. కానీ భారతదేశంలో ఉన్న నిరక్షరాస్యత, పేదరికం వల్ల వాటి ఉపయోగాలు, వినియోగించుకునే పద్ధతులు ప్రజలకు తెలియకపోవడం శోచనీయం. ప్రభుత్వాలు అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టాయి. ఇందులో భాగంగా 1976లో భారత రాజ్యాంగ సవరణ ద్వారా 39 (ఎ) అధికరణాన్ని రూపొందించి బీద, బలహీన వర్గాలకు ఉచిత న్యాయం అందించడం రాష్ట్ర ప్రభుత్వాల విధిగా నిర్ధేశించడం జరిగింది. దీనికిగాను 1980 అక్టోబర్ 26న భారత ప్రభుత్వం జిస్టిస్ పి.ఎన్. భగవతి నేతృత్వంలో న్యాయ సహాయ పథకాల అమలు కమిటీని ఏర్పాటు చేసింది. హుస్సేన్ నారాకాతున్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్, ఖాత్రి వర్సెన్ స్టేట్ ఆఫ బీమారు మరియు సుఖ్‌దార్ వర్సెన్ యూనియన్ టెర్రోటరి ఆఫ్ అరుణాచలప్రదేశ్ అనే కేసులలో "భారత ప్రజల నిరక్షరాన్యత, పేదరికం-చట్టాల పరిజ్ఞానం లేకపోవడానికి కారణాలు-న్యాయ సహాయం అందించడం ప్రభుత్వాల బాధ్యత"అని, పేర్కొంటూ దానిని భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కుగా భగవతి అభివర్ణించారు.

పై మార్పులను దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం 1987వ సంవత్సరంలో న్యాయసేవల అధికారాల చట్టాన్ని రూపొందించింది.

ఈచట్టం మూలంగా న్యాయ వ్యవస్థలో పలు మార్పులు సంభవించాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈచట్టాన్ని అనుసరించి, రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలలో ఉచిత న్యాయ సేవా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలు ముఖ్యంగా 1. న్యాయ విజ్ఞాన శిబిరాలు, 2. ప్రజాన్యాయ పీఠాలు (లోక్ అదాలత్‌లు), 3. జైల్ ఆదాలత్, 4. ఉచిత న్యాయ సహాయం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.

### న్యాయ విజ్ఞాన శిబిరాలు

ఈశిబిరాల ద్వారా సామాన్య మానవునికి చట్ట పరిధిలో ఎలా వ్యవహరించాలి, చట్టోల్లంఘన జరిగితే ఎలా ఎదుర్కోవాలి' అనే విషయాలతో పాటు వివిధ చట్టాలలో పొందు పరచిన హక్కులు, బాధ్యతలు తెలియజేయడం జరుగుతుంది. ఈశిబిరాలు ముఖ్యంగా గ్రామాలలో మారుమూల ప్రదేశాలలో జరపడంవల్ల అనుదినం కక్షలు, కార్పణ్యాలతో రగులుతున్న ప్రజలను చైతన్యవంతులుగా చేయడానికి దోహద పడతాయి.

### ప్రజా న్యాయ పీఠం

సత్వర న్యా యం అందించటం ఈప్రజా న్యాయ పీఠం ముఖ్య ఉద్దేశ్యం. వీటినే లోక్ అదాలత్‌లు అంటారు. ఈలోక్ అదాలత్‌లలో ఏళ్ళ తరబడి కోర్టులలో పేరుకుపోయిన కేసులతో సహా, చిన్న చిన్న తగాదాలు, రోడ్డు ప్రమాదాల కేసులు, భరణం కేసులు ఇతర కేసులను అప్పటికప్పుడే పరిష్కరించుకునే అవకాశం కక్షిదారులకు లభించింది. ఈ అదాలత్‌లలో పరిష్క రించే కేసులకు అప్పీలు లేదు. అదే అంతిమ తీర్పు. వాదులు న్యాయస్థానాలకు కట్టిన ఖర్చులను తిరిగి వారికి ఇస్తారు.

### జైలు అదాలత్

లోక్ అదాలత్ మాదిరిగానే జైలు ఆవరణలో జరుగుతుంది. సంవత్సరాల తరబడి న్యాయం పొందడంలో విచక్షణకు గురవుతున్న ముద్దాయిలకు సత్వర న్యాయం జరుగుతుంది. జైలులోనే కోర్టును నిర్వహించి కేసుల పరిష్కారం జరిపి తీర్పులను అప్పటికప్పుడే ఇవ్వడం జరుగుతుంది.

### ఉచిత న్యాయ సహాయం

బీద, బలహీన, బడుగు వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతగా భారత రాజ్యాంగం 39(ఎ) అధికరణ ప్రకారం నిర్ధేశించడం జరిగింది. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు చెందిన వారు, యాచకులు, పిల్లలు, స్త్రీలు, మతిస్థితిమతం లేని వారు, అంగవైకల్యం కలిగినవారు, పారిశ్రామిక కార్మికులు, వార్షిక ఆదాయం రూ. 15000లు మించని వారు ఈ ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అర్హులు. ఈవిధంగా మన భారత న్యాయవ్యవస్థలో న్యాయ సేవల అధికారికల చట్టం ఈసహస్రాబ్దిలోనే మైలురాయిగా నిలిచింది.

★ తక్కువ కళతో ఎక్కువ విషయాల్ని చెప్పగలగడమే నిజమైన కళ.
గొప్ప త్యాగాల వల్లనే గొప్పకార్యాలు సాధించబడతాయి.
చరిత్రను అభ్యసించినవారు వివేకవంతులవుతారు.
విప్లవం అనేది సాహిత్యం నుండి పుట్టదు. విప్లవం, సాహిత్యం రెండూ జీవితం నుండే పుడతాయి

\- కొడవగంటి కుటుంబరావు

★ వివేకులు శత్రువుల నుండి కూడా నేర్చుకుంటూరు

\- అరిష్టా ఫరీజ్

నూతన సంవత్సర శుభాకాంక్షలు
క్రాంతి ఎక్స్‌రే అండ్ మెడికల్ లేబొరేటరి
మెయిన్‌రోడ్ - రైల్వేగేటువద్ద, ఇస్రాయేల్‌పేట, గుంటూరు
ఫోన్స్: లాబ్ - 320730, రెసిడెన్స్ - 220703
మెడికల్ లాబ్, ఎక్సరే, ఇ.సి.జి. టెక్నాలజీ కోర్సులలో శ్రామిక విద్యాపీఠంవారిద్వారా శిక్షణ ఇవ్వబడును
ప్రిన్సిపాల్: కె. ప్రసాదరావు
లాబ్ టెక్నాలజీ ఇన్‌స్ట్రక్టర్, ఎస్.వి.పి., గుంటూరు

With Best Compliments From Ph: 238096 (S)
228776 (R)
Ashok Kumar Jain
AMBICA GLASS
Specialist in: DESIGN WORKS & STAIN GLASS PAINTING
8/2, ARUNDELPET, RAMRAJU TOWERS,
GUNTUR-2 (A.P.)
ALL TYPE OF FLOAT GLASS & MIRRORS

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

మిలీనియం మహనీయులకు నమస్సుమాంజలులతో...

# రామకృష్ణ కాలేజి-గుంటూరు

గుజ్జనగుండ్ల. ఫోన్: 355993.

ప్రిన్సిపాల్. కె.కన్నారెడ్డి ఎం.ఎస్‌సి. (కెమిస్ట్రీ)

---

'నూతన సంవత్సర శుభాకాంక్షలు'

ఫోన్:08644 44035

# పార్వతీపరమేశ్వర క్యాండిల్ వర్క్స్

కొల్లిపర, గుంటూరుజిల్లా.

ప్రో|| దాసరి గోపాలకృష్ణ

కొల్లిపర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఎల్.ఐ.సి. ఏజెంట్

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# అమృతా రెస్టారెంట్

మేనేజింగ్ పార్టనర్

## గుంటుపల్లి గాంధి

మాచర్ల మెయిన్ రోడ్డు,

మాచర్ల, గుంటూరు జిల్లా.

---

నూతన శతాబ్ది శుభాకాంక్షలతో...

# విప్పర్ల గ్రామపంచాయతీ

క్రోసూరు మండలం, గుంటూరుజిల్లా.

**జన్మభూమి పనులు**

- ✪ 1997- విప్పర్ల నుండి ఓర్వకల్లు వరకు రోడ్డు నిమిత్తం రు. 1.50లక్షలు
- ✪ 1998- విప్పర్లనుండి ఓర్వకల్లు వరకు రోడ్డు నిమిత్తం రు. 1.60లక్షలు
- ✪ 1999 విప్పర్ల నుండి ఓర్వకల్లు వరకు రోడ్డు నిమిత్తం రు.3 లక్షలు(50% ప్రజావిరాళం, 50% ప్రభుత్వ నిధులతో పనిపూర్తిచేయడం జరిగినది)
- ✪ 1999- అంతర్గత రోడ్లు, నిర్మాణం కొరకు రు.1.50లక్షల ఖర్చు చేయడము జరిగినది. ఇందులో (50% ప్రజావిరాళాలతో)
- ✪ 10వ ఫైనాన్స్ నిధులతో: హరిజన వాడలో రెండు కల్వర్టులు పాలకేంద్రం వద్ద ఒకటి, అత్తమళ్ళ రామయ్య ఇంటి వద్ద కల్వర్టు నిర్మించుటము జరిగినది.
- ✪ ఇ.ఎ.ఎస్. గ్రాంటుతో ఆర్అండ్ బి రోడ్డునుండి కప్పలవాగు వరకు 4 కి.మీ డ్రైన్ మరమ్మతు రు.2లక్షలతో చేసినాము.
- ✪ జడ్.పి. గ్రాంటుతో ఎస్.టి. కాలనీలో డిపెప్ స్కూల్ భవనము రు. 1.75లక్షలతో, ఎస్.సి.కాలనీలో ప్రాథమిక పాఠశాల భవనాన్ని రు. 1.25 లక్షలతో నిర్మించాము
- ✪ మండలం గ్రాంటుతో డిపెప్ స్కూల్ వద్ద రు. 20వేలతో పైప్ కల్వర్టు నిర్మాణము పూర్తిచేశాము.

ఇట్లు

**మందా రూబేను**

సర్పంచ్

---

మిలీనియం సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఈ నూతన సంవత్సరం అందరికీ శుభప్రదం కావాలని ఆశిస్తూ

## షేక్ పఠాన్ ఖాజా, ఛైర్మన్, గుంటూరుజిల్లా

**మహమ్మద్ ముజుబద్‌దేవా : కన్వీనర్, పోతవరం ఉర్దూ స్కూల్**

| | |
|---|---|
| జె.అన్నపూర్ణమ్మ : ఛైర్మన్ | వేముల వెంకటసుబ్బయ్య : ఛైర్మన్ |
| ఎ.నారయ్య : కన్వీనర్, | మందా అబ్బులు :కన్వీనర్. |
| ఎడవల్లి ఎలిమెంట్రీ స్కూల్ | ఎం.సుబ్బారావు : ఛైర్మన్ |
| సయద్ మొహిద్దీన్ షా : ఛైర్మన్ | ఎం.వి.రమాదేవి :కన్వీనర్, ఏలూరు. |
| చింతా సుబ్బారావు : కన్వీనర్, | బిట్రా చిన్నపుల్లయ్య : ఛైర్మన్ |
| పోతవరం యు.పి.స్కూల్ | కె.నర్సింహారావు : కన్వీనర్, రాజాపేట. |
| కొన్నిరాల గంగయ్య : ఛైర్మన్ | ఎస్‌కె.బాషా : ఛైర్మన్ |
| మాదల సుబ్బరామయ్య : కన్వీనర్, | ఎం.డి.యూసఫ్ : కన్వీనర్, రాజాపేట. |
| కోమటినేనివారిపాలెం. | కారుమూరి అంజయ్య :హెచ్.ఎం.డి. కన్వీనర్ |
| కుర్రా నారాయణ : ఛైర్మన్ | ఎలిమెంట్రీ స్కూల్, కావూరు. |
| షేక్ మహబూబ్ : కన్వీనర్, | కొండముది లూర్దు మేరి :టీచర్ |
| బొప్పూడి గ్రామం | ఎం.పి. ఎలిమెంట్రీ స్కూల్, కావూరు. |

'నూతన సంవత్సర శుభాకాంక్షలు'

**శ్రీ వేంకటేశ్వర సామిల్స్**, కొల్లిపర

ప్రొ॥ పఠాన్ మౌలాలి

కొల్లిపర, గుంటూరుజిల్లా

గుదిబండి బసివిరెడ్డి, డి.వి.ఆర్. కుమార్,

మల్లోల యేసోబు, కైలాప్రసాద్

---

'నూతన సంవత్సర శుభాకాంక్షలు'

**శ్రీరామకృష్ణ మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్స్**

కొల్లిపర, గుంటూరుజిల్లా.

పొ॥ మునగాల వీరభద్రయ్య, గుంటూరుజిల్లా.

వైస్ ప్రెసిడెంట్, అవుతు రామిరెడ్డి జూ॥ కాలేజి

---

కుర్రి హనిమిరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి ©: 78660

# నవోదయ

## రెసిడెన్షియల్ స్కూల్

వెల్దుర్తి, గుంటూరు జిల్లా.

ESTD-1991

నవోదయ యు.పి. స్కూలు (ప్రభుత్వ గుర్తింపు కల్గిన)

**నవోదయ** ఇంగ్లీషు మీడియం స్కూలు

(కేరళ టీచర్స్)చే విద్యాబోధన

**కె.శేషయ్య** ఎం.ఎ., టి.పి.టి.,

డైరెక్టర్



**కుర్రి సాయిమార్కాండారెడ్డి**, ఎం.ఎ., ఎం.ఇడి.,

ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్.

---

# IT'S ONLY AT
# BDPS

**YOU CAN DO A 2 HOURS INTERNET ABSOLUTELY FREE**

*For selected courses at Sattenapalli*

**MILLENNIUM OFFER**

**FEES SLASHED UPTO 50% ON ALL COURSES**

**GRAB THE OPPORTUNITY**

## ECIL-BDPS

**COMPUTER EDUCATION**

## BDPS Software Ltd

**In Association With ECIL**

**(A Govt. of India Enterprise)**

Off. Timings: 8 A.M. to 8 P.M. Sunday: 8 A.M. to 1 P.M.

For more details contact:

Rtn. Jujjuru Sambasivarao, B.Com., Franchisee

**ECIL-BDPS Computer Education Center**

Near Venkata Ramana Hotel, SATTENAPALLI-522 403., ©: 32167.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

**ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్**

**(R.M.P. (I) & P.M.P)**

అమరావతి-522 020, గుంటూరు జిల్లా.

డాక్టర్ ఎన్.రామకోటయ్య : ప్రెసిడెంట్.

డాక్టర్ ఎన్.సుబ్బారావు : ట్రెజరర్

డాక్టర్ పి.సత్యనారాయణ : సెక్రటరీ

నూతన సహస్రాబ్దికి స్వాగతం! సుస్వాగతం!!

అనాదికాలం నుంచి పల్లెలు, గిరిజన ప్రాంతములలో వైద్య సదుపాయము లేని ప్రాంతములలో కూడా ఆర్.ఎం.పి., పి.ఎం.పి. వైద్యులు వారి శక్తి మేరకు ప్రజాసేవకై అనాది నుండి వైద్యసేవలు అందించుచున్నారు. పల్లెపల్లెలో జనాదరణ పొందుచున్నారు. ఈ గ్రామీణ వైద్యులకు పల్లె ప్రజాదరణ తప్ప ప్రభుత్వపరంగా ఎటువంటి ఆదరణ లేదు. ప్రస్తుతం ఈ గ్రామీణ వైద్యులందరూ పల్లెప్రజల సహకారంతోనే మనుగడ సాగించుతున్నారు. వీరు అనేక ప్రభుత్వములకు వారివారి సమస్యలను విన్నవించుకొనియుంటిరి. అయిననూ ఏ ప్రభుత్వము కూడా వీరి సమస్యలను పరిష్కరించలేదు. గిరిజన గ్రామ ప్రాంతములలో ఖాళీగా యున్నటువంటి గ్రామప్రాంతములో వీరి సేవలను వినియోగించుకోవాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయము చేసియున్నారు.

కావున గౌరవనీయులైనటువంటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులకు, తదితర అమాత్యవర్యులకు ఆర్.ఎం.పి., పి.ఎం.పి. వైద్యసోదరులందరి సమస్యలను సత్‌హృదయంతో గ్రామీణ వైద్యులుగా గుర్తింపునివ్వవలసిందిగా కోరుచున్నాము.



**పి.సత్యనారాయణ, ఆర్.ఎం.పి.**

మండల అసోసియేషన్ సెక్రటరీ, అమరావతి.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

**లక్ష్మీస్** వారి **శారీస్ ఉత్సవ్**

మావద్ద మణిపూర్, కోట, సూపర్‌నెట్, గద్వాల్, కంచిపట్టు, కాంచీపురం, బెనారస్, బెంగుళూరు, హాండ్‌లూమ్ పట్టు మరియు ఫ్యాన్సీ చీరలు అమ్మకము మరియు ఊహించని **తగ్గింపు**

**Lakshmis**

**DEALERS IN SAREES**

# లక్ష్మీస్

4-2-12/3, Opp: జయవిజయ టవర్స్

4/4 లక్ష్మీపురం, గుంటూరు. ఫోన్: 350322.

293

# నిర్లక్ష్యానికి నిలువెత్తు దర్పణం

## నిజాంపట్నం హార్బర్

కాకినాడ, మచిలీపట్నం తరువాత సముద్ర తీరాన హార్బర్ నిర్మాణానికి నిజాంపట్నం సముద్రతీరం అనువైన ప్రదేశంగా సెంట్రల్ సర్వే అధికారులు గుర్తించడంతో నిజాంపట్నంలో హార్బర్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాని నిర్మాణానికి 310.50 లక్షల రూపాయల ప్రపంచబ్యాంకు నిధులను మంజూరు చేయడంతో నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి 1982 సెప్టెంబర్ 5వ తేదీన అప్పటి నౌకాయాన మంత్రి శ్రీ గోగినేని నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. దాంతో హార్బర్ నిర్మాణంనత్తనడకన సుమారు 10 సంవత్సరాల అనంతరం పూర్తయింది. అయితే 1982లో వున్న మరపడవల సంఖ్యను దృష్టిలో వుంచుకుని కేవలం 60 మరపడవలు నిలుపు చేసేందుకు వార్ఫ్ వాల్ (బోట్లు నిలబడే ప్లాట్‌ఫారం) నిర్మాణం చేపట్టారు. అయితే నేడు 400కు పైగా మరపడవలు వున్నందున వార్ఫ్‌వాల్ సరిపోక మత్స్యకారులు ఇక్కట్లకు గురవుతున్నారు. ఈవిషయమై గతంలో హార్బర్ అభివృద్ధి కమిటీ వాల్ వైశాల్యం పెంచాలని పలు తీర్మానాలు కూడా పంపడం జరిగింది. 122.7 లక్షల రూపాయలతో హార్బర్ నుండి సముద్ర తీరం వరకు 300 మీటర్ల పొడవున వుండే రిటైనింగ్ వాల్ పూర్తిచేశారు. అయితే రిటైనింగ్ వాల్ నిర్మాణం సముద్రంలోని మరో 200 మీటర్ల పొడవు పెంచినట్లయితే పాటు సమయంలో కూడా సముద్రపు మొగ వద్ద మరపడవలు దెబ్బతినే అవకాశం వుందదని, పోటు సమయంలో కూడా సముద్రంలోకి మరపడవలు వేటకు వెళ్ళవచ్చునని మత్స్యకారులు తెలుపుతున్నారు. 1.175లక్షలతో సముద్ర తీరాన ఏర్పాటుచేసిన లైట్‌హౌస్ నిరుపయోగంగా మారిందని, ప్రభుత్వం స్పందించి లైట్‌హౌస్ ఎత్తును పెంచి సముద్రపు మొగవద్ద రిటైనింగ్ వాల్స్ రెండు వైపుల రెండు లైట్లను కూడా అమర్చినట్లయితే మరపడవలు సముద్రం నుండి హార్బర్‌కు వచ్చేందుకు అనువుగా వుంటుందని సూచిస్తున్నారు. అలాగే నిజాంపట్నం డ్రెయిన్ ఏర్పాటుకు 27.708 లక్షల రూపాయలు, క్వారీవాల్ ఏర్పాటుకు 11.394 లక్షలు, ఆక్షన్‌హాలు ఏర్పాటుకు 10.491 లక్షలు కార్యాలయ భవనాల ఏర్పాటుకు 3.335 లక్షలు, క్యాంటిన్ ఏర్పాటుకు 1.948 లక్షలు, హార్బర్ రోడ్డుకు 27.098 లక్షలు, విద్యుత్ లైటింగ్‌కు 28.821 లక్షలు , తదితర ఖర్చులతో అప్పట్లో హార్బర్ నిర్మాణం చేపట్టారు. మళ్ళీ నేటివరకు వాటి మరమ్మతులు కూడా చేపట్టకపోవడం గమనార్హం. అప్పట్లో హార్బర్ నిర్మాణం పూర్తయిన వెంటనే 1988 ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం 10గంటలకు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుచే ప్రారంభించేందుకు ఆహ్వాన ముద్రికలు అచ్చేశారు. ఆయన పర్యటన రద్దు చేసుకోవడంతో ప్రారంభం ఆగింది. అయితే మళ్ళీపోర్టు ఉన్నత అధికారులు హార్బర్‌ను ప్రారంభించాల్సిందిగా ఆదేశాలు జారీచేయడంతో ఎవ్వరూ లేకుండా స్థానిక అధికారులే 1992 ఆగస్టు 1వ తేదీన హార్బర్ ప్రారంభించారు. హార్బర్ పనులను పూర్తిచేసిన చేపల రేవు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం ఇక్కడ నుండి ఎత్తివేశారు. దాంతో హార్బర్ ఆలన పాలనను పోర్టు కార్యాలయ సిబ్బందే చూస్తున్నారు. ప్రస్తుతం హార్బర్‌పై సంవత్సరానికి 3లక్షల రూపాయల ఆదాయం వస్తుందని పోర్టు అధికారి ఎ.వి. రమణారావు తెలిపారు. అంతేకాక లైట్‌హౌస్ నిరుపయోగంగా వున్నందున మళ్ళీ నూతన సెంట్రల్ లైట్‌హౌస్ నిర్మాణానికి గాను స్థల సేకరణ నిమిత్తం రెవెన్యూ అధికారులను కోరినట్లు ఆయన వివరించారు. హార్బర్ ప్రారంభించి 6సంవత్సరాలు అవుతున్నప్పటికీ హార్బర్‌లో పోర్టు అధికారులు కనీస మరమ్మతులు చేపట్టకపోవడం గమనార్హం. రాష్ట్రంలో కాకినాడ అనంతరం కమర్షియల్ హార్బర్‌గా అభివృద్ధి చెందే అవకాశాలు నిజాంపట్నం హార్బర్‌కు వున్నాయని 1989లో సర్వే నిమిత్తం వచ్చిన కెప్టెన్ టి.కె. సురేష్ తెలిపివున్నారు. అలాగే గతంలో కలకత్తా నుండి వచ్చిన జువలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్తల బృందం కూడా, ఈ హార్బర్ రేవులో 30రకాల ముఖ్యమైన చేపలను సేకరించడం జరిగిందని, రాష్ట్రంలో ఉన్న మైనర్ పోర్టులలో నిజాంపట్నం పోర్టు గణనీయంగా అభివృద్ధి చెంది కమర్షియల్ హార్బర్‌గా మారే అవకాశం వుందని శాస్త్రవేత్తల బృందం లీడర్ డాక్టర్ ఆర్.పి. బర్మన్ కదా తెలిపివున్నారు. అయితే అన్నీ వున్నా అల్లుడినోట్లో శని అన్న చందాన అన్ని హంగులు వున్నా నిజాంపట్నం హార్బర్ మాత్రం అభివృద్ధిలో గొర్రె తోకబెత్తెడు చందానే మిగిలిపోయింది. ఈవిషయమై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హార్బర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి మత్స్యకారులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

★ మానవత్వాన్ని మించిన మతంలేదు

★ మార్క్సిజం చదవనివాడు రాజకీయ బధిరుడు - నెహ్రూ

★ ప్రకృతిని గూర్చిన భయంతోనే మానవుడు మతాన్ని సృష్టించాడు - రస్సెల్

★ రాజకీయం ఒక శాస్త్రం, అది ఒక కళకూడా - లెనిన్

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు....

# (V) Vadde Filling Station

**(Indian Oil Dealers)**

**Nagarjunasagar Road, Macherla, Guntur (Dist.) Ph: 72028**

# SRI VENKATESWARA ROAD TRANSPORT

**Transport Contractors**

**Head Office: Vijayawada**

✆ : 542403,
542577, 542222
Fax: 544287
Res: 473377

**Branch Office:** N.S.Dam Road,
Macherla, Guntur (Dt)
✆ : 72028, 72287

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

అన్ని రకముల నోటి మరియు దంత సమస్యలకు అత్యాధునిక పరికరములతో చికిత్స చేయబడును.

# సుజన మల్టీ స్పెషాలిటీ దంతవైద్యశాల

లాడ్జిసెంటర్ 15/1, అరండల్‌పేట, కుబేరా టవర్స్, గుంటూరు. ఫోన్: 250813

**డా॥ ఆనంద్ మోహన్ , B.D.S., F.A.G.E. DentalSurgeon**

**Consultants:**

Dr. N.S. Raju M.D.S, Orthodontist
Dr. Srinivasa Chakravarthy
M.D.S., Oral & Maxillofacial Surgeon
Dr. A. AjayDev M.D.S. Prosthodontist
Dr. P. Durga Rao M.D.S. Periodontist

**Timings:**
9 a.m to 1.30 p.m
4 p.m. to 9 p.m.
Sunday 9 A. M to 2 P.M

# పోలీసు సంక్షేమ కార్యక్రమాలలో గుంటూరు జిల్లా ఫస్ట్

## ఎ.ఎస్.పి. రమణకుమార్

పోలీసులు, వారి కుటుంబాల సంక్షేమార్థం గత రెండు సంవత్సరాలుగా గుంటూరు జిల్లాలో చేపట్టినన్ని కార్యక్రమాలు రాష్ట్రంలో మరేఇతర జిల్లాలోను లేవని జిల్లా అదనపు పోలీసు అధికారి (ఎ.ఎస్.పి.) బి.వి. రమణకుమార్ చెప్పారు. 'మిలీనియం ప్రత్యేక సంచిక' కోసం 'ప్రజాశక్తి' ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. జిల్లాపోలీసు కార్యాలయం ఆవరణ, పోలీసు క్వార్టర్స్‌లలో అంతర్గతరోడ్లు, పోలీసు వెల్ఫేర్ క్యాంటిన్‌లతో పాటు అధునాత కంప్యూటర్ అకాడమి, టైప్ ఇనిస్టిట్యూట్, అతిపెద్ద టైలరింగ్ సెంటర్, అధునాతన జిమ్నాసియం, ఆర్మ్‌డ్‌రిజర్వ్, హోంగార్డుల క్వార్టర్లు వివిధస్థాయిల పోలీసులకు నిత్యం శిక్షణ వంటి ఎన్నో కార్యక్రమాలు గత రెండేళ్ళలో చేపట్టటం జరిగిందని ఎ.ఎస్.పి. వివరించారు. అంతర్గత రోడ్ల నిర్మాణానికి అప్పటి కలెక్టర్ జి.ఎస్. రావు జన్మభూమి విధులనుండి కేటాయించారని, రోడ్లతోపాటు మోటారు వాహనలషెడ్,డి.పి.ఓ.కు ప్రహరీగోడ నిర్మించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీసు కంప్యూటర్ అకాడమి మరెక్కడా లేని విధంగా 10 కంప్యూటర్లతో 'అకాడమి' ఏర్పాటు చేయటమేకాక 'ఆప్టెక్' సంస్థతో 'టైఅప్' పెట్టుకుని ఆసంస్థ ప్రమాణాల స్థాయిలో శిక్షణ గురవుతున్నట్లు వివరించారు. తొలుత ఇక్కడ పోలీసుల పిల్లలకు, అనంతరం బయటి విద్యార్థినులకు ప్రవేశం కల్పిస్తున్నామని చెప్పారు. కోర్సుఫీజు 'ఆప్టెక్' లో25,000 రూపాయలుంటే పోలీసు కంప్యూటర్ అకాడమిలో అదే కోర్సుకు 7,500 రూపాయలు మాత్రమే ఫీజు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా పెద్ద టైప్ ఇనిస్టిట్యూట్‌ను నడుపుతున్నామని హైయ్యర్ 40 రూపాయలకు, లోయర్ 30 రూపాయలకే నేర్పుతున్నామని, గంట, రెండు గంటలనే పరిమితి లేదని పేర్కొన్నారు.

రాష్ట్రంలోనే అతిపెద్ద టైలరింగ్ సెంటర్ గుంటూరులో నడుస్తోందని, ఇటీవల గుంటూరు వచ్చిన రాష్ట్ర హోంమంత్రి దేవేందర్‌గౌడ్ ఇక్కడ ఉన్న కంప్యూటర్ అకాడమి, కట్టుపని సెంటర్లను చూసి ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్నాయా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారని తెలిపారు. 30 సంవత్సరాల నుండి ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు, హోంగార్డులకు భవనాలులేక నానా ఇబ్బందులూ పడేవారని, 15లక్షల రూపాయలతో ఇటీవల నిర్మించిన భవన సముదాయాన్ని హోంమంత్రి ప్రారంభించారని తెలిపారు. పోలీసులకు ఫిట్‌నెస్ పెంచే ఉద్దేశ్యంతో గుంటూరు పోలీస్ పెరేడ్‌గ్రౌండ్స్‌లో జిమ్నాసియాన్ని నిర్మించామని, ఇంతపెద్ద జిమ్నాసియం రాష్ట్రంలోని మరే జిల్లాలోనూ లేదని చెప్పారు. పోలీసుల మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో కానిస్టేబుళ్ళు, షెడ్ కానిస్టేబుళ్ళకు రీఫ్రెషర్ కోర్సులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే రాజకీయ నాయకులు, ఇతర ప్రముఖుల బాడీ గార్డులుగా ఉన్నవారికి ప్రతిమూడు మాసాలకోసారి శిక్షణనిస్తున్నామని చెప్పారు.

పాలనా వ్యవహారాలలో సౌలభ్యతకోసం రాష్ట్రంలో మరేజిల్లాలో లేనివిధంగా 1999 జనవరినుండే జిల్లాలోని 83పోలీసుస్టేషన్ల పరిధిలోవున్న పోలీసులందరికీ బ్యాంకుల ద్వారా జీతాలు అందిస్తున్నట్లు చెప్పారు. హైద్రాబాద్, వైజాగ్, విజయవాడ నగరాలలో మాత్రమే ఈసౌకర్యం ఉందని, దీనివల్ల అవినీతికి ఆస్కారం లేకుండా పోయిందని చెప్పారు. జిల్లా పోలీసు కార్యాలయంలో క్వైట్ అవర్ సిస్టమ్ పెట్టిన అనంతరం పని త్వరితగతిన జరుగుతోందని చెప్పారు.

# మీడియానే మహిళా సమస్యలకు ప్రధాన కారణం

## ఎస్.పి. పూర్ణచంద్రరావు

ప్రసార మాధ్యమాలలోని విశృంఖలత సమాజంలో మహిళలపై వేదింపులు పెరగటానికి ప్రధాన కారణమని గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జె. పూర్ణచంద్రరావు స్పష్టం చేశారు. 'ప్రజాశక్తి' మిలీనియం ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మహిళా సమస్యలు, నేరాల పెరుగుదలకుగల సామాజిక, ఆర్థిక, రాజకీయ కారణాలను విశ్లేషించారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రభావంతో ఈవ్‌టీజింగ్, అత్యాచారాలు, అసభ్యకర ధోరణులు ప్రభలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వార్తా పత్రికలు సైతం ఫ్యాషన్‌షోలు, మోడలింగ్ పేరిట అశ్లీల చిత్రాలను ప్రచురించటం ఇటీవలి కాలంలో పెరిగిందన్నారు. పెచ్చుపెరిగిన టి.వి. ఛానల్స్‌లో నిత్యకృత్యమైన విశృంఖలత్వం యువతలో అవలక్షణాలను రేకెత్తిస్తున్నదని అన్నారు. గుంటూరు ఈప్రభావం మరింత ఎక్కువగా ఉందన్నారు. విద్యా కేంద్రమైన గుంటూరులో వివిధ జిల్లాలు, రాష్ట్రాలకు సంబంధించిన విద్యార్థులే కాక ఎన్.ఆర్.ఐ.ల బిడ్డలు కూడా విద్యనభ్యసిస్తున్నారని, ప్రత్యక్ష పర్యవేక్షణ కరువైన దశలో విద్యార్థుల ఆలోచనలు, ప్రవర్తన దారిమళ్ళే అవకాశాలు, ఆకతాయితనం అలవడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. విద్యార్థినులు, యువతులు అందం, అలంకరణల పట్ల చూపే మోజు కూడా ఈవ్‌టీజింగ్‌కు ఒకానొక కారణమేనని చెప్పారు. ఇలాంటి ప్రత్యేకమైన పరిస్థితులు ఈవ్‌టీజింగ్‌కు, శృతిమించితే వేదింపులకు దారి తీస్తున్నాయని వివరించారు. మహిళా సమస్యలతో పాటు జిల్లాలో ప్రధానంగా ఎస్.సి., ఎస్.టి.లపై దాడులు, కుల, మత ఘర్షణలు, ఫ్యాక్షనిజం, తీవ్రవాదం సమస్యలున్నాయని, క్రిమినల్ గ్యాంగ్‌ల పాత్ర కూడా ఎక్కువేనని పేర్కొన్నారు. నేరాల వెనుక కారణాలుగా ఆర్థిక, సామాజిక సమస్యలు ఉండవచ్చని, ఇవే ప్రధానమైన పాత్రను నిర్వహిస్తుంటాయని చెప్పారు. అన్ని రంగాలలో చైతన్యవంతమైన గుంటూరు జిల్లాలో ప్రజల ఆకాంక్షలు కూడా అధికంగానే ఉన్నాయని, పోలీసులు తలుచుకుంటే ఒక్కసారిగా అద్భుత ఫలితాలు వస్తాయనే భావనాలున్నాయని పేర్కొన్నారు. అయితే వాస్తవంలో ఫలితాలు ఆశించిన రీతిలో లేకపోవడంవల్ల నిరుత్సాహానికి గురై పోలీసులను నిందించటం జరుగుతున్నదని చెప్పారు. పోలీసుల నుండి ఏమీ ఆశించకూడదనేది తమ ఆలోచన కాదని ఎస్.పి. చెబుతూ, శాంతిభద్రతల అంశం కేవలం పోలీసులకే పరిమితం కాదని అన్నారు. పోలీసుల విధులు జనజీవన ప్రవంతికి అతీతమైనవి కావని స్పష్టం చేశారు. విధినిర్వహణలో పోలీసులు సమగ్ర ధృక్పధంతో వ్యవహరించాలని, అలాగే పోలీసుల పనిని కూడా ప్రజలు సమగ్ర దృష్టితో చూడాలని అన్నారు. జిల్లాలో ఇటీవల పెరుగుతున్న 'పీపుల్స్‌వార్' కార్యకలాపాలపై ఎస్.పి. మాట్లాడుతూ నక్సలైట్లు వ్యక్తిగతంగా ఎవరికీ శత్రువులు కారని; వారి ఆలోచనా ధోరణిలో ఉన్నమార్పులే వారిని జనజీవన ప్రవంతి నుండి వేరు చేస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో 20 పోలీస్‌స్టేషన్ల పరిధిలో వార్ నక్సలైట్లు ఉన్నారని, ఉనికికోసం, ప్రజల్లో భయం, ఆలోచన రేకెత్తించటం కోసం కొన్ని చర్యలకు పాల్పడుతున్నారని ఎస్.పి. పూర్ణచంద్రరావు పేర్కొన్నారు.

*With Best Compliments*

**GONUGUNTLA NAGESWARA RAO B.Com**
L.I.C Agent
Z.M.S. Club member Vishnukundi
Nagar, Vinukonda, Guntur (Dist.)

**A.Siva Reddy**
Dev. Officer: L.I.C. of India
Code No. 69268 Vinukonda, Guntur Dt.
✆ : Res: 72291, Off: 72115

**Ch. Koti Ramamurthi**
Agent, L.I.C. of India
Z.M.S. Club Member
Kothpeta Vidyanagar Vinukonda, Guntur Dt.

**KATTA SUBBA RAO**
L.I.C Agent Code No. 115-671
Z.M.S. Club member
Angalur (P.O) Ipur (MD) Guntur (Dt)
(Gic) United India Insurance Agent
✆ : Res. 58380, Off. 72115

**Evuri Mastan Reddy**
L.I.C Agent & D.M.S. Club
member Code No. 1274-691
Inumella Ipur (Md)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

**Indane**

**శ్రీ లక్ష్మీ ఏజెన్సీస్**

ఇండియన్ డిస్ట్రిబ్యూటర్స్

ఇం.నెం. 10-4-15/1ఎ, రామిరెడ్డి పేట, నరసరావుపేట,
గుంటూరుజిల్లా, ఫోన్: 22312, 25221.

**కె. అమర్‌నాథ్**
మేనేజింగ్ పార్టనర్

# ప్రజలకే అధికారం ఎప్పుడు నెరవేరుతుంది?

**భా**రతదేశ జనాభాలో 72శాతం గ్రామీణ ప్రజలకు, 80శాతం భూభాగానికి పంచాయతీరాజ్‌సంస్థలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఆ పంచాయతీరాజ్ సంస్థలలో భాగమైన గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు ఈనాడు సరియైన అధికారాలు, నిధులు లేక నీరసపడిపోతున్నాయి. ప్రజలకు కావాల్సిన మౌలికమైన ప్రాథమిక సౌకర్యాలైన త్రాగునీరు, రోడ్డు, డ్రెయిన్లు, లైటింగ్ మొదలగునవి సమకూర్చేది గ్రామ పంచాయతీలే.

కొన్ని వందల సంవత్సరాల పూర్వమే ఈ గ్రామ పంచాయతీ వ్యవస్థ ఏర్పడి ప్రజల మౌలికావసరాలను తీరుస్తున్నాయని చరిత్ర స్పష్టం చేస్తోంది. ప్రజాజీవనంలో క్రీ.పూ. నుంచి గ్రామపంచాయతీలు కీలకపాత్ర వహించాయి. కాని ఈనాడు ముఖ్యంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన ఈ అర్ధశతాబ్ది కాలంలో పంచాయతీ వ్యవస్థ అనేక ఆటుపోట్లకు గురై బలహీనపడిపోయింది. పాలకుల వ్యక్తిగత అభీష్టాలకు అనుగుణంగా పంచాయతీల రూపురేఖలు మారిపోయాయి. విఠల్ కమిటీనుంచి ఇంకా అనేక కమిటీలు రాష్ట్రస్థాయినుంచి కేంద్రస్థాయి వరకు ఏర్పడి అనేక సిఫార్సులు చేసినా గ్రామపంచాయతీలకు ఒరిగిందేమీలేదు. గ్రామీణ ప్రజలకు మేలు జరగలేదు.

రాజేంద్రప్రసాద్

ఇట్టి పరిస్థితుల్లో "ప్రజలకే అధికారం' ' అనే లక్ష్యంతో 1994వ సంవత్సరంలో 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టాలు పార్లమెంట్‌లో ఆమోదించబడి "నూతన పంచాయతీరాజ్ చట్టం' ' అమలులోకి వచ్చింది. దీనితో పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ ప్రతిపత్తి లభించి, తృతీయ ప్రభుత్వాలుగా ఆవిర్భవించింది. తద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు రక్షణ కల్పించబడి అనేక అధికారాలు, హక్కులు పంచాయతీలకు లభించాయి. వాటిలో ముఖ్యమైనవి: 1. గ్రామపంచాయతీలకు రాష్ట్రప్రభుత్వాలనుంచి చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా, న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు, విధులు, అధికారాలను బదలాయించేందుకు "స్టేట్ ఫైనాన్స్ కమిషన్" ఏర్పాటుచేయబడింది. 2. అలాగే గతంలోలాగా పది, పదిహేను సంవత్సరాలకొకసారి పాలకుల దయాదాక్షిణ్యాలమీద ఎన్నికలు జరిపేవిధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ తరహాలో రాష్ట్రంలో 'రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు' ' ఏర్పాటుచేయబడింది. 3. దశాబ్దాలకాలంనుంచి సర్పంచ్‌లుగా గ్రామాలను రాజ్యాలుగా మార్చుకొని ఏలుతున్న భూస్వాములు, పెత్తందారుల కబంధ హస్తాల్లోనుంచి సామాన్యుడికి అధికారం అందజేయడానికై పంచాయతీరాజ్ సంస్థలలోని పదవులకు రిజర్వేషన్‌లు ఏర్పాటుచేయబడ్డాయి. దాని ప్రకారం బి.సి.లకు 34శాతం, ఎస్.సి.లకు 17.56శాతం, ఎస్.టి.లకు 7.61శాతం మొత్తం కలిపి 59.17శాతం పదవులు రిజర్వ్ చేయబడ్డాయి. అలాగే మొత్తం పదవులలో 33శాతం పదువులు మహిళలకు రిజర్వ్ చేయబడ్డాయి. ఈ రిజర్వేషన్‌లు గ్రామపంచాయతీ వార్డు మెంబర్ స్థాయినుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్‌వరకు అన్ని పదవులకు వర్తింపబడతాయి.

4. అలాగే 73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243 జి, 11వ షెడ్యూలులో 29 అంశాలను పేర్కొని వాటిని గ్రామపంచాయతీలకు, మండల, జిల్లా పరిషత్‌లకు ఆయా స్థాయిల ప్రకారం బదిలీచేయమని స్పష్టంగా పేర్కొనబడింది. ఈ ప్రధానమైన 4 అంశాలతో పంచాయతీరాజ్ వ్యవస్థలో ఈ శతాబ్దంలోనే ప్రప్రథమంగా పెనుమార్పులు సంభవించాయి. సంచలనాలు సృష్టించబడ్డాయి.

అందులోభాగంగానే 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలకు అధికార వికేంద్రీకరణ, స్థానిక స్వపరిపాలన, స్వయం పోషకత్వాల్ని కలుగజేయాలని కోరుతూ 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం నూతనంగా వచ్చిన సర్పంచ్‌ల సామాజిక చైతన్యంతో "ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సర్పంచ్‌ల సంఘం" ఏర్పడి అనేక డిమాండ్లతో ఉద్యమాలు చేస్తున్నది. భారతదేశ పంచాయతీరాజ్ చరిత్రలోనే ప్రప్రథమంగా, దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనివిధంగా మన ఆంధ్రరాష్ట్రంలోనున్న మొత్తం 21934 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు ఐక్యంగా ఒకే సంఘంగా ఏర్పడి ఉద్యమించారు. దీనికి రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, పత్రికారంగం వెన్నుదన్నుగా నిలిచి తమ సహాయ సహకారాలనందించారు. ముఖ్యంగా ఈ సర్పంచ్‌ల ఉద్యమంలో మాకు ఎంతో అండదండలనిచ్చిన "ప్రజాశక్తి" దినపత్రికకు మరియు సి.పి.ఎం. పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ బి.వి. రాఘవులుగారికి ఈ సందర్భంగా రాష్ట్రంలోని సర్పంచ్‌లందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకొనుచున్నాము.

1995 సం॥నుంచి ఆందోళనలు చేసి చేసి విసిగిపోయిన సర్పంచ్‌ల సంఘం సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించకుంటే ఆత్మాహుతులకు పాల్పడతామని రాష్ట్రకమిటీ సభ్యులు 4-2-99న ఇచ్చిన అల్టిమేటంలో రాష్ట్రప్రభుత్వం 3-3-99న గ్రామ పంచాయతీలకు పెద్దఎత్తున నిధులను, అనేక పరిపాలనాధికారాలను ఇవ్వడం జరిగింది. ఈ పోరాటంద్వారా సుమారు రు.1165కోట్ల రూపాయలను గ్రామపంచాయతీలు తక్ష
లబ్ధిపొందటం జరిగింది. సుమారు 70 జి
విడుదల చేయించుకోగలిగాయి.
జి.ఇ.ఒ.ల రద్దు, గౌరవేతనం, ఉచి
ఫైనాన్స్ నిధులు, ఇసుక
అంశాల బదిలీ,
పరిపాలనాధికారం, పాత
అనేక ముఖ్యమైన డిమా
చారిత్రాత్మకమైన
సాధించుకోగలిగాము
విజయంగా మేము
పంచాయతీరాజ్ చ
"స్వర్ణయుగం" ఈ
శుభారంభమైంది

ఇంతట
సర్పంచ్‌ల సంఘ
ముఖ్యంగా పంచా
మార్పులకోసం,
మా కృషి కొనసాగు

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

# అభివృద్ధి పథంలో గురజాల గ్రామపంచాయతీ

## గురజాల మండలం, గుంటూరు జిల్లా.

శ్రీ జయప్రకాష్‌నారాయణ్,
డి.పి.ఓ.



శ్రీ కె. సైదయ్య,
ఇ.ఓ.

ఎం. వెంకటేశ్వర్లు, డి.ఎల్.పి.ఓ.
నరసరావుపేట,గురజాల గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్

### చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు :

1. 10వ ఆర్థిక కమిషన్ గ్రాంటుతో 8 కల్వర్ట్లు, 3 బజారులకు పక్కా సైడ్ కాల్వలు గ్రామపంచాయతీ మొదటి అంతస్తు
2. సమ్మర్ స్టోరేజ్ టాంక్ 9 లక్షల రూపాయలతో ఫెన్సింగ్ మరియు రివిట్‌మెంట్, యుద్ధప్రాతిపదికన పని ప్రారంభం.
3. ఫిల్టర్ బెడ్స్ మరమ్మతులకు రూ.2లక్షల రూపాయల వినియోగం;
4 ఎం.ఎల్.ఎ. గ్రాంటు క్రింద 2 లక్షల లీటర్ల సామర్ధ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్. పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తి చేయబడినవి.
5. త్వరలో నూతన ఒ.హెచ్.సి.ఆర్. ప్రారంభం.
6. రూ.1.5 లక్షల ఖర్చుతో హరిజనవాడలో పైప్‌లైను విస్తరణ.
7. జంగమహేశ్వరపురం మంచినీటి సరఫరాకు 7.5 హెచ్.పి. మోటారు వినియోగం
8. జన్మభూమి సందర్భంగా గురజాల గ్రామంలో పనులు చేపట్టబడినవి.
9. జె.ఆర్.వై. క్రింద 1,50,000 రూపాయలు వినియోగం
10. 2వ రక్షిత పథకం క్రింద బజారు వెంబడి రూ.9.9 లక్షలతో పైప్‌లైన్ పొడగింపు
11. త్వరలో పైపుల ద్వారా మంచినీరు విడుదల
12. పంచాయతీ కార్యాలయంపై 2 రూములు నిర్మాణం జరిగింది.

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

## శ్రీ సాయి వైన్ మాచర్ల

గుంటూరు జిల్లా.

1. వజ్రాల ఎల్లారెడ్డి
2. జూలకంటి నాగిరెడ్డి
3. నందివెలుగు చినవెంకటరెడ్డి
4. వెంపరాల వెంకటరెడ్డి
5. మద్ది నాగేంద్రం
6. మద్ది శ్రీరామమూర్తి.

---

జూలకంటి దుర్గాంబ
ఎం.ఎల్.ఎ., మాచర్ల

సహస్రాబ్ది నూతన సంవత్సర శుభాకాంక్షలు



జంగాల చినవెంకటేశ్వర్లు యాదవ్,
సర్పంచ్, తు మ్మకోట

మహిళా అభ్యర్థిగా సీటు సాధించిన **శ్రీమతి జూలకంటి దుర్గాంబను** ఎంతో పట్టుదలతో, శ్రమపడి ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ఓటర్లకు, ముఖ్యంగా తుమ్మకోట గ్రామములో మహిళలు, పురుషులు, అన్నివర్గాల ఓటర్లు పోలీసులలాఠీ దెబ్బలను కూడా లెక్క చేయకుండా పట్టుదలతో ఓటు వేసిన ప్రతిఒక్క ఓటరుకు మరియు నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో......

**జంగాల చిన వెంకటేశ్వర్లు యాదవ్,**
గ్రామ సర్పంచ్, తుమ్మకోట, గుంటూరుజిల్లా

మాకు ఓటువేసిన మా గ్రామీణ ప్రజలకు న్యాయం జరిగేంతవరకు మేము విశ్రమించేదిలేదు".

ఇన్ని నిధులను, అధికారాలను గ్రామపంచాయతీలు పొందడమనేది గత 50 సంవత్సరాల పంచాయతీరాజ్ చరిత్రలోనే ప్రప్రథమం. అందుకే ఇది చారిత్రాత్మక విజయంగా భావించుతున్నాము. రాష్ట్రంలోని 21934మంది సర్పంచ్‌లు ఐక్యంగా ఏకత్రాటిపై నిలిచి అన్ని పార్టీల సర్పంచ్‌లు రాజకీయాలకతీతంగా ఉద్యమించడంవల్లనే ఈ విజయం సాధించుకోగలిగాము. అందుకే మా ఈ విజయాల్ని గ్రామాల ప్రజలకే అంకితం చేస్తున్నాము.

సర్పంచ్‌ల ఈ పోరాటాలద్వారా సాధించుకున్న ఆర్థిక, పరిపాలనాపరమైన డిమాండ్లకన్నా ఎక్కువగా ఈనాడు సమాజంలో, ప్రజలలో పంచాయతీలన్నా, సర్పంచ్‌లన్నా ఒక గౌరవప్రదమైన స్థానాన్ని, గుర్తింపును పొంది మా "ఆత్మగౌరవాన్ని" నిలబెట్టుకున్నామనేది మటుకు వాస్తవం.

ఈ విజయాలతో సర్పంచ్‌లపైన మరింతభారం, బాధ్యతలు పెరిగినవి. ఈ నిధులను గ్రామాల అభివృద్ధికోసం సక్రమంగా సద్వినియోగం చేయాలి. అక్రమాలకు, అవినీతికి సర్పంచ్‌లు దూరంగా వుండాలని ఈ సందర్భంగా రాష్ట్రంలోని సర్పంచ్‌లకు విజ్ఞప్తి చేయుచున్నాను. ఈ మూడున్నర సంవత్సరాల సుదీర్ఘపోరాటాలద్వారాను, సాధించుకున్న విజయాలద్వారాను రాష్ట్రంలోని అందరి దృష్టి సర్పంచ్‌లమీదేవుంది. ఎక్కడ ఏ ఒక్క సర్పంచ్ తప్పు చేసినా దాని దుష్ప్రభావం రాష్ట్రంలోని ఇతర సర్పంచ్‌లందరిమీదా పడుతుందని ప్రతి ఒక్క సర్పంచ్ గుర్తుంచుకోవాలి. పరిపాలనావిధానంలో ఏకపక్ష విధానాలను, మొండివైఖరులను సర్పంచ్‌లు విడనాడాలి. వార్డుమెంబర్లు, గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజకీయాలకతీతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాభిప్రాయం ప్రకారమే సర్పంచ్‌లు గ్రామాలను పరిపాలించాలి. అలాగే పంచాయతీల పరిపాలనలో ట్రాన్సఫరెన్సీ (పారదర్శకత్వ), అక్కౌంటబిలిటీ (జవాబుదారీతనం)లతో సర్పంచ్‌లు వ్యవహరించాలి. "ప్రజలకే అధికారం' ' అనే పంచాయతీరాజ్ స్ఫూర్తిని నిలబెట్టాలి.

"మనల్ని నమ్మి మనకు ఓటేసి గెలిపించిన ప్రజలకు తగిన న్యాయం చేకూర్చడం కోసం" నిరంతరం కావలసిన త్రాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు, శానిటేషన్లు, లైట్లు మొదలగు ప్రాథమిక సౌకర్యాల కల్పనకోసం సర్పంచ్‌లు తగిన శ్రద్ధ వహించాలి. వీటి నిర్వహణలో పంచాయతీ సిబ్బందిని చక్కగా, ఖచ్చితంగా పనిచేయించుకోవాలి. ఇందుకోసం ప్రతి గ్రామ సర్పంచ్ నెలకోసారి అయినా గ్రామం మొత్తం అన్ని వీధులలోను కాలినడకన పర్యటించి సమస్యలను పరిశీలించి ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలి. ప్రజల దృష్టిలో ప్రతి గ్రామ సర్పంచ్ "పనిచేసే సర్పంచ్"గా పేరుప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా నేనాశిస్తున్నాను. ఈ పోరాటాలద్వారా సాధించిన విజయాలతో రాష్ట్రంలోని ప్రతి గ్రామ సర్పంచ్ గ్రామీణాభివృద్ధికి పునరంకితం కావాలి. అలాగే మహాత్మాగాంధీ కలలుగన్న ''గ్రామస్వరాజ్య'' సాధనకోసం తుదివరకు ఉద్యమించాలని కోరుతున్నాను.

**యలమంచిలి బాబూరాజేంద్రప్రసాద్**
**అధ్యక్షులు**
**ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సర్పంచ్‌ల సంఘం**

# రక్షణ కరువైన "కానుకొల్లు కోట''



**వడ్డాని రమణయ్య**
**పురాతన కోటకు ఇన్‌ఛార్జి**

**కృ**ష్ణాజిల్లా మండవల్లి మండలం కానుకొల్లు గ్రామంలో పురాతనమైన కోటకలదు. ఈ కోటను ప్రాచీనకాలంలో ఆంధ్రప్రాంతాన్నిపాలించిన శాల్యకణాంక రాజుల వంశీకుడు శ్రీ నందివర్మ కానుకొల్లు రాజధానిగా చేసుకొని పాలిస్తూ కానుకొల్లులో కోటను నిర్మించినట్లుగా ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి. రాజ్యాలు అంతరించిపోగా 1918లో ఈ కోటను కానుకొల్లు గ్రామ వాస్తవ్యులైన సర్దార్ వడ్డాని బుచ్చన్నగారికి సంక్రమించింది. ఈ కోటలో పాటిమట్టి కొరకు గ్రామస్తులు త్రవ్వుతుండగా 1927 లో 36 అడుగుల 9 అంగుళాల పొడవు, 18 అంగుళాల వెడల్పుగల వేణుగోపాలస్వామి విగ్రహం బయల్పడింది. ఆ విగ్రహం చాలా పురాతనమైనదని, అరుదైనదని పలువురు భావిస్తున్నారు. పాటి మట్టి త్రవ్వకాలలో 12 రాగి రేకులు, పాలి భాషలో ఉన్న శాసనాలు లభించాయి. వీటిని వడ్లాని బుచ్చన్నగారి వారసుడు అయిన వడ్లాని రమణయ్య, అప్పటి కానుకొల్లు గ్రామ కరణం అయిన విన్నకోట ప్రసాద్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ మ్యూజియంలో అప్పగించారు. కోటస్థలం షుమారు 16 ఎకరాలు కాగా దానిలో 3 ఎకరాలు ఆక్రమించబడి మిగిలిన 13 ఎకరాల స్థలం మరియు కోట మాత్రం ప్రస్తుతం వడ్లని వారి కుటుంబీకులతో సురక్షితంగా ఉంది. పురాతన రామాలయం ఈ వడ్లని వారి వీధిలో ఉండటంచే ఈ కోటలోపలగల చెర్వుపైవచ్చు ఆదాయంతో రామాలయంలో పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. కోట ప్రాంతాన్ని అప్పుడప్పుడు పోలీసులు ఫైరింగ్ ప్రాక్టీస్‌కు ఉపయోగించేవారు కోటబురుజువున్న ప్రాంతాన్ని ప్రభుత్వం రక్షిత ప్రాంతంగా ప్రకటించి నప్పటికి కోట బురుజుకు ప్రభుత్వం ఎటువంటి రక్షణ కల్పించలేదు. ఇటువంటి అరుదైన కోటలను ప్రభుత్వం సంరక్షించి వాటిని అభివృద్ధిపరిస్తే బాగుంటుందని పలువురు ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వడ్లాని రమణయ్య, వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, వడ్లాని రామచంద్రరావు, వడ్లాని వెంకటేశ్వరరావు(వెంకయ్య), వడ్లాని కుటుంబరావు, వడ్లాని పాండురంగారావు, వడ్లాని వీరరాఘవయ్య, వడ్లాని సత్యనారాయణగార్లు ఒక ట్రస్ట్‌గా ఏర్పాటయ్యి ఈ ప్రాంతపు కోటను సంరక్షిస్తున్నారు.

# సూర్య కిరణ్ పేరెంట్స్ అసోసియేషన్

మాచర్ల, గుంటూరు జిల్లా

బుద్ధి మాంద్యత కలిగిన పిల్లలకు శిక్షణ ఇచ్చే స్వచ్ఛంద సేవా సంస్థ

**దీనికి అనుబంధ శాఖలు**

**నాగార్జున సాగర్ (వి.పి.సౌత్)**

**కారంపూడి**

**పిడుగురాళ్ళ**

క్షణతోపాటు
ఉచిత హాస్టల్ నిర్వహిస్తున్నాము.
కనుక అవకాశమును సద్వినియోగం చేసుకొనగలరు.

సెక్రటరి
**V.B.S. ప్రకాష్ రాజు**
మాచర్ల
ఫోన్ - 08642 - 72371

---

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# విజయమారుతి ఎంటర్‌ప్రైజస్

ప్రొ॥ లఘుమవరపు వెంకట్రామయ్య

**L.V.R. & Sons**, పిల్లుట్ల. ఫోన్ : 44011, గుంటూరుజిల్లా.

---

## శుభాకాంక్షలతో

1998-99వ సంవత్సరపు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత **కుర్రా సాంబశివరావు**, ఎం.ఎల్.ఓ.
పెదగొల్లపాలెం, కర్లపాలెం మండలం, గుంటూరుజిల్లా.

భార్య: **శేషారత్నమ్మ** కూతురు: **రాజేశ్వరి** కొడుకు: **ఈశ్వరరావు**

---

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

# బి.బాబునాగేంద్ర



**18వ వార్డు కౌన్సిలర్, బాపట్ల**
**న్యూస్ సొసైటీ అధ్యక్షులు**

**అభివృద్ధి కార్యక్రమాలు**

- మార్కెట్ సెంటర్, రథంబజార్, ఎం.జి.రోడ్‌లలో డ్రైనేజీ, రోడ్లు నిర్మాణం పనులను చేపట్టం జరిగింది.
- ఎస్.వి.లైట్లు ఏర్పాటు చేయటం
- విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేసి లైట్లు అమర్చటం
- ఇంకా పలు కార్యక్రమాలను చేపట్టటం జరిగింది.

---

**నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో..**

# ది పెదపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్

అచ్చంపేట మండలం - గుంటూరు జిల్లా.

అధ్యక్షులు : పాలెపు శాయికృష్ణ  సెక్రటరి : వాలిశవర్ల రామలింగేశ్వరరావు

సొసైటి రిజిస్ట్రేషన్ తేది : 30-12-77
ప్రారంభించిన తేది : 20-1-78

సొసైటి పరిధిలోని గ్రామాలు
1. పెదపాలెం 2. మిట్టపాలెం 3. కొండూరు 4. నిండుజర్ల

సభ్యులు మొత్తం - 2496  షేర్ ధనం - రూ. 9,68,680/-

రుణాలు ఇచ్చిన సభ్యులు - 971

| | |
|---|---|
| స్వల్పకాలిక రుణాలు | - రు. 75,37,000/- |
| దీర్ఘకాలిక రుణాలు | - రు. 16,14,688/- |
| మొత్తం అప్పులు | - రు. 91,51,688/- |

సభ్యులు తీసుకున్న రుణాలపై వడ్డీలు - రు. 11,73,550/-

సొసైటీ కి సొంత భవనం, సొంత గోడౌను, పక్కా బిల్డింగ్ కలదు.

సొసైటి సిబ్బంది : రావూరి చంద్రశేఖర్ (క్లర్క్)
కట్టె పూర్ణచంద్రరావు (అటెండరు)

---

## నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలు

# వల్లెపు నాగేశ్వరరావు

**క్లాస్ 1 కాంట్రాక్టర్ మరియు**
**తెలుగుదేశం పార్టీ నాయకులు**
**అరండల్ పేట - నరసరావుపేట**
**గుంటూరు జిల్లా**



# బౌద్ధ సంస్కృతి ప్రాభవానికి చిహ్నాలు నాగార్జునకొండ, ఐలండ్ మ్యూజియం

ప్రపంచ పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన నాగార్జున సాగర్ గురించి తెలియని వారంటూ వుండరు. నాగార్జున సాగర్ పర్యటనకు విచ్చేసిన ప్రతి యాత్రికుడు తప్పనిసరిగా 'నాగార్జున కొండ మ్యూజియం'ను సందర్శిస్తాడు. ప్రపంచంలోనే రెండో 'ఐలాండ్ మ్యూజియం' అయిన నాగార్జున కొండ మ్యూజియంకు ఎంతో విశిష్టత వుంది. కృష్ణానది మధ్యలోని ఓ చిన్న పర్వతంపై ఈమ్యూజియం నిర్మించటం విశేషం. ఈమ్యూజియంకు చేరుకోవాలంటే విజయపురిసౌత్ లాంచి స్టేషన్ నుండి లాంచిలపై ప్రయాణం చేసి వెళ్ళాలి. సరిగ్గా 14 కి.మీ. దూరంలో ఉన్న ఈమ్యూజియంకు లాంచీలో ప్రయాణం చేయడం ఒక మధురానుభూతి, హోరు మనే శబ్దాలతో మంగళ గీతాలు ఆలపిస్తున్నట్లుండే సాగర్ జలాశయపు అలలు, చుట్టూ నీలికొండలు, వాటి అంచున వేలాడుతున్నట్లుండే వినీలాకాశం... ఇదే నాగార్జున కొండ మ్యూజియం పరిసర వాతావరణం. నేటికీ బౌద్ధమతం వ్యాప్తిలో ఉందంటే దానికి ప్రధాన కారకుడు ఆచార్య నాగార్జునుడే. బౌద్ధమతానికి జీవం పోసిన మేధావి ఆయన. క్రీస్తు పూర్వం రెండో శతాబ్దంలో బౌద్ధ సంస్కృతి పరివ్యాప్తమైంది. ఇక్ష్వాక చక్రవర్తుల ఆదరణతో వెలుగులోకి వచ్చిన ఆచార్య నాగార్జునుడు మహాయాన సిద్ధాంత ప్రవక్తగా కీర్తి గడించాడు. ఆచార్య నాగార్జున పేరుతోనే 'నాగార్జున కొండ' నాగార్జున కొండకు పూర్వం 'శ్రీపర్వతం' అని పేరు ఉండేది. ఇక్ష్వాకులు శత్రు దేశాలతో యుద్ధాలు చేస్తూ ఎప్పుడూ విజయంతో తిరిగి వచ్చేవారు. విజయాలకు, విజేతలకు నిలయంకనుక శ్రీపర్వతాన్ని విజయపురి అనికూడా పిలిచేవారు. ఆనాడు ఇక్కడ మహాస్థూపం, బౌద్ధరామాలు వెలశాయి. 1926లో ఆర్కియాలజిస్ట్ ఎ.ఆర్. సరస్వతి నాగార్జున కొండపై తవ్వకాలు జరిపించారు. 1931 వరకూ జరిపించిన తవ్వకాల్లో స్థూపాలు, విహారాలు, శిలా ఫలకాలు బయటపడ్డాయి. 1954-60 మధ్యకాలంలో విస్తారంగా సాగిన తవ్వకాల్లో వైదిక మత నిర్మాణాలు, నివాసగృహాలు మానవుల అవయవ అవశేషాలు బయటపడ్డాయి. ఇవేకాక అప్పటి మానవులు వాడే లోహపు పాత్రలు, మట్టి పాత్రలు, రాతి ఆయుధాలు బయటపడ్డాయి. శిధిలావశేషాలలో కొన్నింటిని యధాతధంగా మూలద్రవ్యాలతో ఈకొండపై పునర్ నిర్మించే ప్రయత్నాలు జరిగాయి. తవ్వాకాల నుండి ఇతరత్రా లభ్యమైన అవశేషాలను ఈమ్యూజియంలో వుంచారు. మ్యూజియంలో మొత్తం నాలుగు భాగాలుగా ప్రదర్శనా వస్తువులుంటాయి. మొదటి భాగంలో విశిష్ట వస్తువులు అంటే బంగారు ఆభరణాలు, నాణేలు, రేతు కరకండిలు, పూసలు, గాజులు, చలువరాతి శిల్పాలు, బుద్ధదేవుని విగ్రహం, శిల్ప ఫలకాలు, రాతియుగం నాటి సాధనాలు, మొగల్ కాలంనాటి సమాధులు వుంటాయి. రెండో భాగంలో పూర్వం స్థూపాలంకారంలో వినియోగించిన బుద్ధదేవుని జీవన సన్నివేశాలు, జాతక కథలు, చలువరాతి శిల్ప ఫలకాలు, ఇక్ష్వాకులు కాలం నాటి ప్రత్యేక చిహ్నాలు ద్వారాగ్రశాలలు, సున్నపు విగ్రహాలు, మృణ్మయ శిల్పాలు, వ్రాత ప్రతులను ఏర్పాటు చేశారు. మూడో భాగంలో భూమిపై జలాంతర్గమైన లోయ, ప్రతిరూపం, మధ్య పేటికలలో సూక్ష్మంగా తయారు చేసిన ఖనిజ సాధనముల ప్రతి రూపాలు వున్నాయి. నాలుగో భాగంలో స్థూప వాస్తు ఫలకాలు, అర్ధగోళ ఫలకాలు, ఇక్ష్వాకుల కాలం నాటి స్థంభాలు, మధ్యయుగం నాటి శిల్పాలు వున్నాయి. ఇవన్నీ జలాశంలో మునిగిపోకుండా వుండేందుకు పురాతత్వ శాఖ వారు తవ్వకాలు జరిపి 23 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో కొండపై మ్యూజియం నిర్మించి అందులో భద్రపరిచారు ఇన్ని నాగరికతలు నిరంతరంగా ఒకే స్థలంలో వర్ధిల్లటం సాధారణంగా జరగదు. అదే ఇక్కడి ప్రత్యేకత. ఈమ్యూజియానికి ప్రతిరోజూ వందల కొలదీ మాత్రికులు వస్తుంటారు. చైనా, జపాన్, టిబెట్, భూటాన్, తదితర దేశాల నుండి వచ్చే భక్తులు ఈమ్యూజియంను చూడటానికి ఎంతో ఆసక్తిని కనబరుస్తారు. 1982లో భూటాన్ రాజు 'జిగ్మే సింగ్మే వాంగ్‌ఛుక్' భారత ప్రభుత్వ ఆహ్వానం మేరకు విచ్చేసి ఈమ్యూజియంను చూసి తన్మయులయ్యారు. ఆయన రాగానే ఇక్కడినేలను ముద్దాడి, కొంత మట్టిని తనతోపాటు తీసుకువెళ్ళారు. ఎంతోమంది ప్రముఖులు, మంత్రులు, గవర్నర్లు, వివిధ మతాలకు చెందిన వారు ఈనాగార్జున కొండ మ్యూజియంను సందర్శిస్తూ వుంటారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రెండవ 'ఐలాండ్ మ్యూజియం' అయిన నాగార్జున కొండ మ్యూజియంకు దేశదేశాల్లో మంచి పేరు ప్రతిష్టలున్నాయి. (ప్రపంచంలో మొట్టమొదటి ఐలాండ్ మ్యూజియం ఈజిప్టులో వుంది. నైలునదిపై 'అశ్వాక్ డ్యామ్' నిర్మాణ సమయంలో జరిపిన తవ్వకాలలో బయల్పడ్డ పురావస్తు సంపదను ఆనది కొండపై మ్యూజియంను నిర్మించి భద్రపరిచారు. ఆర్కియాలజీ చదివే విద్యార్ధినీ విద్యార్ధులకు ఈమ్యూజియంలోని వస్తు సంపద, చారిత్రక కట్టడాల, శిలాఫలకాలు, విగ్రహాలు తదితర వివరాలు బాగా తోడ్పడతాయి. 1966 ఏప్రిల్‌నెల 23న అప్పటి భారత ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి ఎం.సి. చాగ్లీ చేతుల మీదుగా ప్రారంభమైన ఈమ్యూజియం 33 వసంతాలు పూర్తిచేసుకుంది. నిత్యనూతనంగా కన్పిస్తూంటుంది. నాగార్జున కొండ మ్యూజియంలో గడపటం ఒక మధురానుభూతి.

## గుంటూరు చరిత్రలో ముఖ్య ఘట్టాలు

- 1752 హిందూ కాలేజి ప్రాంతంలో ఫ్రెంచివారి సైనిక స్థావరాలు వుండేవి.
- 1763 లాలాపేట పెద్దమసీదు నిర్మాణం.
- ఉత్తర సర్కారు మొత్తం ఇంగ్లీషువారి పరిపాలనలో వుంది.
- 1788 నాటికి బ్రిటీషు పాలన రాలేదు.
- 1810లో మస్తాన్ దర్గా నిర్మాణం జరిగింది.
- 1818లో గుంటూరులో జిల్లాకోర్టు కార్యాలయం ఏర్పాటు జరిగింది.
- 1843లో కోడిగడ్డు సత్రం నిర్మాణం జరిగింది.
- 1844లో గన్‌దొర బంగళా ఏర్పాటయింది.
- 1846లో చలమయ్య సత్రం నిర్మాణం జరిగింది.
- 1865లో నల్లచెరువు కోనేరు నిర్మాణం
- 1865 దేవరాజు వంశీకులు జిల్లాకోర్టు శిరస్తాదారు జగన్నాధరావు పంతులు గారిచే ఆర్ అగ్రహారం కోనేరు నిర్మాణం జరిగింది.
- 1869లో మద్రాసు బ్యాంకు స్థాపన.
- 1885లో అమెరికా వారిచే ఎ.సి. కాలేజి ఏర్పాటు జరిగింది.
- 1888 విజయవాడ నుండి బళ్ళారి వరకు రైలుమార్గం నిర్మాణం
- 1904లో కూరగాయల మార్కెట్ ఏర్పాటు
- 1904లో చేపల మార్కెట్ ఏర్పాటు.
- 1904లో భారతదేశంలో భాషా రాష్ట్రాలు కావాలని గుంటూరు గాంధీ పార్కు నుండి పిలుపు ఇవ్వబడింది.
- 1905లో పసుపులేటి కృష్ణమనాయుడు గారిచే వెంగళాయపాలెం నుండి గుంటూరుకు మంచినీళ్ళ పథకం ప్రారంభం.
- 1911లో గుంటూరులో కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు.
- 1914లో గుంటూరు నుండి తెనాలి రైలు మార్గం ప్రారంభం.
- 1926లో ఎ.సి. కాలేజిలో బి.ఎ. క్లాసులు ప్రారంభం.
- 1927లో గుంటూరు నుండి మాచర్లకు రైలుమార్గం ప్రారంభం.
- 1952-53లో జాగర్లమూడి పైలెట్ పథకం గొట్టాల ద్వారా మంచినీళ్ళు సరఫరా.
- 5-7-1954లో గుంటూరులో హైకోర్టు ఏర్పాటు.

★ చీకటి నిండిన గర్భగుడిలో భగవంతుడు లేడు. నడిరోడ్డుపై రాళ్ళు కొట్టే శ్రమజీవి చెంత వున్నాడు - ఠాగూర్

★ తీరని ప్రాథమిక అవసరాలు, పేదరికం, అసమానతల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువ కాలం మనలేదు - నెహ్రూ

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో

# మహాలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్

**ప్రొ॥ ఎన్. విశ్వనాధం,**

లైసెన్స్ సర్వేయర్స్

(ఆర్కిటెక్, ఇంజనీరింగ్ కాంట్రాక్టర్స్)

13వ బ్లాక్, 10వ వార్డు, మాచర్ల, గుంటూరు

# పి.ఆర్ ప్లానర్స్ & ఆర్కిటెక్చర్స్

లైసెన్స్ సర్వేయర్స్

**బి. కోటేశ్వరరావు,**

**శ్రీశైలం రోడ్డు, మాచర్ల,**

**గుంటూరుజిల్లా.**

# సాయి ప్లానర్స్ & ఆర్కిటెక్చర్స్

లైసెన్స్ సర్వేయర్స్

**బి. శ్రీనివాసరావు**

శ్రీశైలం రోడ్డు, మాచర్ల,

గుంటూరుజిల్లా

303

# సహజవనరులు పుష్కలంగా వున్నా అభివృద్ధి సున్నా

ఈదా మాధవరెడ్డి

రాజకీయ, విద్యా, సాంస్కృతిక రంగాలలో గుంటూరు జిల్లాకు ఎంతో పేరు ప్రఖ్యాతులున్నాయి. 11,391 చ.కి.మీటర్ల వైశ్యాలం కలిగి 1991 జనాభా లెక్కల ప్రకారం 41,06,999 మంది జనాభాతో రాష్ట్రంలోనే రెండవ పెద్ద జిల్లాగా ఉంది. గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, మరో తొమ్మిది మున్సిపల్ పట్టణాలు, 57 మండల కేంద్రాలున్నాయి.

జాతీయోద్యమ కాలం నుండి అనేక విధాల అగ్రగామిగా ఉన్న గుంటూరు జిల్లా నుండి ఎంతోమంది ప్రముఖులు ఉన్నత స్థానాలకు ఎదిగారు. పలువురు కేంద్ర, రాష్ట్రస్థాయి మంత్రులు, ముఖ్యమంత్రులుగా కూడా ప్రసిద్ధి గాంచారు. కానీ, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి కాలేదు. వాణిజ్య పంటల జిల్లాగా పిలవబడే గుంటూరు జిల్లాలో ఎన్నో సహజవనరులున్నా, పారిశ్రామిక అభివృద్ధి నిర్లక్ష్యం చేయబడింది.

పొగాకు, మిర్చి, పత్తి, పసుపు, వేరుశనగ, చెరకు, అరటి, మినుము, జూట్, పూలు తదితర వాణిజ్య పంటలు పండిస్తూ జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో పేరు ప్రఖ్యాతులు సాధించింది గుంటూరు జిల్లా. కానీ వీటి ఆధారంగా వ్యవసాయాధిరిత పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో నిర్మించటంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. ఒకప్పుడు ప్రైవేటు రంగంలో జిల్లాలో వేలాది మందికి ఉపాధి కల్పించే పొగాకు పరిశ్రమ, ఆధునీకరణవల్ల అంతర్జాతీయ మార్కెట్లో వస్తున్న సంక్షోభాలు, ఇతర కారణాలవల్ల బాగా దెబ్బతింది. ఈ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు దాదాపు అందరూ ఉపాధి కోల్పోయారు. ఇటీవల కాలంలో ప్రైవేటు రంగంలో మూడు, నాలుగు క్రషింగ్ కంపెనీలు నెలకొల్పినా కొద్ది మందికి మాత్రమే ఉపాధి కల్పించబడింది. సాంప్రదాయకంగా వస్తున్న అనేక కంపెనీలు, ఈరంగంలో మూతబడి బోర్డులు మాత్రమే మిగిలిఉన్నాయి. పొగాకు ఆధారంగా సిగరేట్, లేక ఇతర పరిశ్రమగానీ ప్రభుత్వ రంగంలో నిర్మించబడలేదు.

అలాగే ఒకప్పుడు తెల్లబంగారంగా భావించిన పత్తి ఆధారంగా ఎన్నో పరిశ్రమలు వెలిశాయి. పెద్దసంఖ్యలో ఉపాధి కల్పించిన కాటన్, జిన్నింగ్ పరిశ్రమలన్నీ ప్రైవేటు రంగంలో వచ్చాయి. అలాగే టెక్స్‌టైల్ పరిశ్రమలు నెలకొల్పారు. సహకార రంగంలో శాతవాహన స్పిన్నింగ్ మిల్, యడ్లపాడు స్పిన్నింగ్ మిల్ నెలకొల్పబడ్డాయి. కానీ ఇటీవల కాలంలో కాటన్, జిన్నింగ్ పరిశ్రమ దెబ్బతినడం, ప్రైవేట్ నూలు మిల్లులు నష్టాలతో నడుస్తుండటం, సహకార రంగంలో పెట్టిన నూలుమిల్లులు, ప్రభుత్వ నిర్లక్ష్యంవలన నష్టాలపాలవటం వంటి కారణాలతో ఈరంగంలో పనిచేసే వారంతా ఉపాధి కోల్పోతున్నారు. వీటి ఆధారంగా బట్టల పరిశ్రమలను అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం పూనుకోలేదు. మిర్చి ప్రముఖమైన పంటగా ఉండి మంచి మార్కెట్ ఉన్నది. మిర్చి ఆధారంగా పరిశ్రమలు నిర్మించడానికి ప్రభుత్వం పూనుకోలేదు. అలాగే చెరకు పరిశ్రమలో నిర్మించిన సహకార చక్కెర ఫ్యాక్టరీలు రెంటిలో, గురజాల చక్కెర ఫ్యాక్టరీ మూతబడి ఉంది. జంపని షుగర్స్ కొన ఊపిరితో కొనసాగుతోంది. పసుపు ఆధారంగా అనేక వస్తువులు తయారుచేస్తున్నారు. అలాంటివి మన జిల్లాలో నిర్మించబడలేదు. ఇటీవల కాలంలో లిల్లీపూలతో సెంటు తయారుచేయడంవలన ఈపూల ఎగుమతి మంచి డిమాండ్ లభించింది. కానీ ఇక్కడ దీని ఆధారంగా పరిశ్రమ లేదు. గుంటూరులో జూట్ ఆధారంతో నడుస్తున్న ఏకైక భారీపరిశ్రమ భజరంగ జూట్‌మిల్ బి.ఐ.ఎఫ్.ఆర్. ముందుకెళ్ళి సిక్ ఇండస్ట్రీగా నడుస్తున్నది.

పైవిషయాలు పరిశీలించినపుడు జిల్లాలో పండిస్తున్న వాణిజ్య పంటలతో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో అనుబంధ పరిశ్రమల స్థాపనకు అవకాశాలు పుష్కలంగా వున్నాయన్న సత్యం అవగతమవుతుంది. భూగర్భ ఖనిజాలు పుష్కలంగానే ఉన్నాయి. కృష్ణానది, సముద్రపు వనరులు ఉన్నాయి. వీటి ఆధారంగా కూడా పరిశ్రమలు నిర్మించబడలేదు. ప్రభుత్వ రంగంలో మంగళగిరి వద్ద టైర్ల ఫ్యాక్టరీ నిర్మించాలని 1975లో నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ శంకుస్థాపన చేసినా ఈనాటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రైవేటు రంగంలో నిర్మించబడిన కృష్ణనగర్ ఎ.సి.సి. సిమెంట్ కంపెనీ మూతబడి ఉంది. పల్నాడులోనూ పలు సిమెంట్ పరిశ్రమలు సంక్షోభంలో ఉన్నాయి. ఇవిగాక జిల్లాలో అనేక చిన్నా, పెద్ద పరిశ్రమలు మూతబడుతున్నాయి. జిల్లాలో గ్రానైట్ తగినంతగా లభిస్తున్నా , ఇక్కడ పరిశ్రమలు లేక, ఇతర ప్రాంతాలకు తరలించుకు పోతున్నారు. బండ్లమూడిలో ఉన్న జింక్ ఫ్యాక్టరీ మూసివేసే స్థితికి వచ్చింది. నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాల వలన కొత్త పరిశ్రమలు రాకపోగా, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు నిర్మించబడకపోగా, ఉన్న పరిశ్రమలు మూతబడుతున్నాయి. వీటికి ప్రధాన కారణం విదేశాల నుండి విచ్చలవిడిగా దిగుమతికి అనుమతివ్వడం, ఉన్న పరిశ్రమలు నిలబెట్టడానికి మౌలిక వనరులు కల్పించకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణాలుగా కనబడుతున్నాయి. కనుక జిల్లాలో ఉన్న సహజ వనరులు పూర్తిగా ఉపయోగించుకోవటానికి, అనువైన మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పరిశ్రమలు నెలకొల్పడంతో పాటు, ఉన్న పరిశ్రమలు నిలబెట్టడాని తగిన కృషి ప్రభుత్వం చేయవలసి ఉంది. అందుకు తగిన ప్రజా ఉద్యమం కూడా అవసరం.

* దుర్బల దేశాలను దోపిడీ చేయడమే సామ్రాజ్యవాద తత్వం - గాంధీ
* దుర్మార్గాన్ని సహిస్తే అది వ్యవస్థనే విషపూరితం చేస్తుంది - నెహ్రూ
* శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించవలసింది మానవ కళ్యాణానికే గాని మారణహోమానికి కాదు - సి.వి. రామన్

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో....

# అభివృద్ధిపథంలో ఉమ్మడి అటవీ యాజమాన్య వనసంరక్షణ సమితులు

## మాచర్ల రేంజి, గుంటూరుజిల్లా.

ఉమ్మడి అటవీ యాజమాన్య సమీక్షా సమావేశంలో పాల్గొన్న మాచర్ల ఎం.ఎల్.ఎ శ్రీమతి దుర్గాంబ, డి.ఎఫ్.ఒ.: యూసఫ్ షరీఫ్

1. గుంటూరు డివిజన్, మాచర్ల రేంజియందు ప్రస్తుతం అటవీ భూభాగం 24,222 హెక్టార్లు ఉన్నది.



ఉప్పలపాడు వనసంరక్షణ సమితిలో పెంచుతున్న యూకలిప్టస్ తోట

2. మాచర్ల రేంజి పరిధిలో 18 వనసంరక్షణ సమితులలో మొత్తం స్త్రీ, పురుషులు 1391మంది సభ్యులతో ఏర్పాటు చేయబడినది.

వనసంరక్షణ సభ్యుల అవగాహనకొరకు రాజమండ్రి సర్కిల్‌కు వెళ్ళిన విజ్ఞానయాత్ర సభ్యులు

3. 1996నుండి ఎ.పి.ఎఫ్.పి., ఎఫ్ & ఎఫ్.పి., ఇ.ఎ.ఎస్. స్కీమ్‌లక్రింద 1950 హెక్టార్లలో అటవీభూమిని రక్షిత ప్రాంతంగా సమితులకు అప్పగించడమైనది.

4. 1999 సంవత్సరములో 148 హెక్టార్లలో సభ్యుల కోరికమేర, ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చు హైబ్రిడ్ రకం చింత, వెలగ, నేరేడు, క్లోన్స్ వంటి మొక్కలను తోటలలో వేసియున్నారు.

మండాది వనసంరక్షణ సమితియందు పెంచబడుతున్న అశ్వగంధి మందు మొక్కలు

5. వనసంరక్షణ సమితి సభ్యులను చైతన్యపరచుటకు సదస్సులను, విజ్ఞానయాత్రలను నిర్వహించుచున్నారు.

6. తక్కువకాలంలో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే ఆయుర్వేదిక మందుకు ఉపయోగించే అశ్వగంధ మొక్కలను పెంచుతున్నారు



వనసంరక్షణ సభ్యులకు అందజేస్తున్న అధికారి షేక్ కుమార్ (సి.ఎఫ్.)

7. వనసంరక్షణ సమితి సభ్యులకు అదనపు ఆదాయాన్ని కల్పించుటకుగాను కుట్టుమిషన్లు, పవర్‌స్ప్రేయర్లు, మైక్‌సెట్, సైకిళ్ళువంటి వస్తువులను పంపిణీ చేయడమైనది.

**మాచర్ల రేంజి అటవీశాఖ మరియు వనసంరక్షణ సమితి సభ్యులు**

# పుల్లరి ఉద్యమ సారధి కన్నెగంటి

స్వాతంత్ర్యం కోసం బ్రిటీషువారి నెదిరించి పోరాడి ప్రాణాలర్పించిన వీర నాయకులలో పల్నాటి ప్రాంతానికి చెందిన కన్నెగంటి హనుమంతు ఒకరు. దేశమాత దాస్యశృంఖలాలను తెంచేందుకు తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పల్నాటి వీరునికి దేశమాత ఎంతో రుణపడి వుంది. సహాయ నిరాకరణ ఉద్యమం దేశ వ్యాప్తంగా తారాస్థాయిలో జరుగుతున్న రోజుల్లో పల్నాటి ప్రాంతంలో 'పుల్లరి' ఉద్యమాన్ని కొనసాగించి బ్రిటీషు వారి తుపాకీ గుళ్ళకు బలై ధృవతారగా నిలిచారు. 1870వ దశకంలో దుర్గి మండలం మించాలపాడు గ్రామంలో వెంకటయ్య, అచ్చుమ్మ దంపతులకు హనుమంతు జన్మించాడు. 1920వ సంవత్సరంలో స్వరాజ్య సాధనకై పల్నాడు ప్రాంతంలో ఉన్న లక్ష్మీనారాయణ, నాళం మట్టుపల్లిలు శిస్తు నిరాకరణోద్యమం చేపట్టారు. నిత్యం దోపిడీ, నిరంతరం సీడనలతో జీవచ్ఛవాల్లాబతుకుతున్న సామాన్య జనాన్ని అధికారులు రాబందుల్లా పీక్కుతింటున్న రోజులవి. మించాలపాడు ఓమారుమూల కుగ్రామం. ఆగ్రామం కోలగుట్ల రెవెన్యూ గ్రామ పరిధిలో వుంది. అప్పట్లో వెన్నా సామిరెడ్డి (కాకిరాల) మునసబుగాను కోలగుట్లకు చెందిన యడవల్లి సదాశివయ్య గ్రామ కరణంగాను పెత్తనం సాగిస్తుండేవారు. అడవి నుండి పుల్లలు తెచ్చుకునే వారిపై పుల్లరి పన్ను విధించారు. అడవికి మేతకు వెళ్ళిన పశువుకు రెండు రూపాయల చొప్పున అటవీశాఖ అధికారులు వసూలు చేసేవారు. బ్రిటీష్ వారి ఆగడాలు చూడలేని హనుమంతు ప్రజలను ఏకంచేసి పుల్లరి చెల్లించకుండా తిరుగుబాటు చేయించాడు. బ్రిటీష్ అధికారులకు గ్రామల్లో వ్యతిరేకత ఎదురైంది. బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా సహాయ నిరాకరణ ఉద్యమంచేసి కనీసం వారికి మంచి నీరుకూడా ఇవ్వకుండా చేశారు. గ్రామ కరణం సదాశివయ్య హనుమంతును ప్రభుత్వ వ్యతిరేకిగాను, ఉగ్రవాదిగాను చిత్రీకరించి ఆమేరకు నివేదిక పంపాడు. ఉద్యమం ఉధృతం అవుతున్న తరుణంలో జిల్లా కలెక్టర్ రూథర్‌ఫర్డు బాధ్యతలు స్వీకరించాడు. మన్య ప్రాంతంలో ఉద్యమకారుడు అల్లూరి సీతారామరాజును మట్టుబెట్టి ఉద్యమాన్ని అణచివేసిన సమర్ధుడైన అధికారిగా పేరు



తెచ్చుకున్న రూథర్‌ఫర్డ్‌ను ప్రభుత్వం పల్నాటి ప్రాంతంలో జరువుతున్న పుల్లరి ఉద్యమ అణచివేతకై నియమించింది. మొదట ఉద్యమం తీవ్రంగా వున్నటువంటి గ్రామాలలో ప్రజల ఆత్మస్థైర్యం దెబ్బతీయాలని రూథర్‌ఫర్డ్ పోలీసులకు ఆదేశాలు జారీచేశారు. ఇందులో భాగంగా పొందుగుల, రామాపురం, జెట్టిపాలెం, జంగమహేశ్వరపురం, పాపయ్యపాలెం తదితర గ్రామాలపై పోలీసులు దాడులు జరిపారు. కనిపించిన మహిళలపై అత్యాచారాలు జరిపారు. ఎంతోమంది రైతులపై దాడిచేసి వారిని గాయపరిచారు. గ్రామాలపై రాత్రుళ్ళు మెరుపు దాడులు చేసి రాక్షసంగా వ్యవహరించారు. దీంతో ఆగ్రామాల ప్రజలు ఆత్మస్థైర్యం కోల్పోయి, బ్రిటీషు దొరలకు తలొగ్గారు. అయితే ఉద్యమం నీరుగాకుండా వుండేందుకు హనుమంతు ప్రజలను చైతన్యపరిచి తెల్లదొరలకు తలొగ్గవద్దని ప్రజా గర్జనను నలుదిశలా మోగించాడు. విధిలేని పరిస్థితులలో రూథర్‌ఫర్డ్ హనుమంతుతో రాజీకుదుర్చుకోవాలని కోలగుట్ల కరణం సదాశివయ్యను హనుమంతు దగ్గరకు సయోధ్యకై పంపాడు. సదాశివయ్య మించాలపాడు వెళ్ళి హనుమంతును కలసి ఉద్యమాన్ని ఆపి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తే జమిందారును చేస్తానని ప్రలోభ పెట్టబోయాడు. సదాశివరావు మాటలకు కోపోద్రిక్తుడైన హనుమంతు ప్రజాద్రోహం చేయలేనని, వెళ్ళిపొమ్మని కరణాన్ని గద్దించాడు. 1922వ సంవత్సరం ఫిబ్రవరి 22వ తేదీ (ఆదివారం) మహా శివరాత్రి రోజున మించాలపాడులో 100 మంది పోలీసులు ప్రవేశించారు. కలెక్టర్ రూథర్‌ఫర్డ్ కోలగుట్ల గ్రామంలో మకాంవేశాడు. అసిస్టెంట్ కన్సర్వేటర్, ఫారెస్ట్ రేంజర్, దుర్గి పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ రాఘవయ్య నాయుడుల నాయకత్వంలో కరణం సదాశివయ్య పర్యవేక్షణలో పశువులను బందెల దొడ్డికి తోలుకుని వెళ్తున్న పోలీసులను అడ్డగించిన హనుమంతు అల్లుడు పసుపులేటి చిన్నయ్యను తుపాకి మడమలతోకొట్టి హింసించారు. ఈదృశ్యం చూసి ఏనుగుల రామమ్మ అనే మహిళ గ్రామంలోకి వెళ్ళి ఈవిషయాన్ని హనుమంతుకు తెలియజేసింది. దీంతో ఆగ్రహించిన హనుమంతు గ్రామ ప్రజలతో కలిసి గ్రామం వెలుపల వున్న అధికారుల వద్దకు బయలుదేరాడు. ఎలాగైనా హనుమంతును హతమార్చాలన్న యోచనలో వున్న కరణం సదాశివయ్య కోలగుట్ల సమీపంలోని దంతెవాగువద్ద హనుమంతు రాకకోసం పోలీసులతో ఎదురు చూస్తున్నాడు. దట్టమైన కోరమీసంతో ఆరడుగుల ఆజానుబాహుడైన హనుమంతు రైతులతో రావడాన్ని చూసి 50 గజాల దగ్గరకు రాగానే పోలీసులకు చూపుతూ 'అతడే మనుమంతు మన దగ్గర కొస్తే మనలను బ్రతకనివ్వడు. వెంటనే కాల్చిచంపండి' అంటూ కేకలు వేశాడు. ఒక్కసారిగా 30 మంది పోలీసులు హనుమంతుపై తుపాకీ గుళ్ళవర్షం కురిపించారు. ఈకాల్పులలో హనుమంతు పాలేరు యల్లంపల్లి శేషు అక్కడికక్కడే నేలకొరిగారు. తుపాకీ తూట్లతో రక్తం కారుతున్న చేతులు ఎత్తి ప్రజలపై కాల్పులు జరపవద్దని అరుస్తూ హనుమంతు క్రిందకు పడిపోయాడు. ఈఘటనలో 8 మందిస్త్రీలతో సహా 28 మంది క్షతగాత్రులయ్యారు. కొనవూపిరితో దాహం.. దాహం అంటున్న హనుమంతు గొంతుపై నిర్ధాక్షిణ్యంగా తుపాకీ మడమతో పొడుస్తుండగా 'వందేమాతరం' అంటూ ప్రాణాలు విడిచాడు. హనుమంతు మృతదేహాన్ని బంధువుల కివ్వడానికి నిరాకరించిన బ్రిటీషువారు కోలగుట్ల సమీపంలోని దంతెవాగు ఒడ్డున అన్ని శవ పరీక్షలు జరిపించి పూడ్డిపెట్టారు.

**-'ప్రజాశక్తి' విలేకరి, దుర్గి.**

- ★ మోకరిల్లి బ్రతకడం కంటే కాళ్ళమీద నిలబడి మరణించడం మేలు - నార్మన్ బెతూన్
- ★ నాగరికత అనేది సమాజం యొక్క అభివృద్ధి క్రమంలో ఒక దశ.
- తప్పులు ఎవరైనా చేస్తారు, మూర్ఖులు మాత్రమే వాటిని సరిదిద్దుకోకుండా గడపుతారు - సిసిగో
- ★ మానవజాతి విముక్తికోసం జీవించానని సంతృప్తి పడగల జీవితాన్ని ప్రతి మానవుడు గడపాలి - లెనిన్

## రైతుసోదరులకు సహస్రాబ్ది శుభాకాంక్షలు

# ఈ నూతన సంవత్సరంలో రైతులు ఆధునిక పద్ధతులద్వారా అధిక ఉత్పత్తులను సాధించాలని ఆకాంక్షిస్తూ....

| అధ్యక్షుని పేరు | నీటిసంఘం పేరు | 1998-99, 1999-2000సం॥రాలలో చేపట్టిన అభివృద్ధి పనులు |
|---|---|---|
| శ్రీ మర్రి జానకి రమణారావు | 142 పొనుగుపాడు | 27 ఆర్ మెరికపూడి కాలువలో పూడిక తీయటం, సిమెంట్ పనులు చేయించటం జరిగింది. |
| శ్రీ కొర్రపాటి ఆంజనేయులు | 143 లక్కరాజుగార్లపాడు | 28ఎల్, 29ఆర్, 30ఆర్, 31ఎల్, 32ఆర్, 33ఎల్, 36ఆర్, 35ఎల్ కాలువల్లో పూడిక తీయడం సిమెంట్‌పనులు చేశారు. |
| శ్రీ ఆళ్ళ గురవయ్య | 144 నందిగామ | 37ఎల్ లింగంగుంట్ల మేజర్‌పై పూడిక, సిమెంట్ పనులు చేశారు. |
| శ్రీ మేదరమెట్ల సాంబశివరావు | 145లింగంగుంట్ల | లిఫ్ట్ ఇరిగేషన్ రిపేరు పనులు, మేజర్‌ను అభివృద్ధిపరచుట. |
| శ్రీ ఇందూరి చినవీరారెడ్డి | 146 113 తాళ్ళూరు | 38ఆర్‌నుండి 45 మేజరువరకు పూడికతీసి సిమెంట్ పనులు చేశారు. |
| శ్రీ దొడ్డా భాస్కరరెడ్డి | 147 యర్రగుంట్లపాడు | 39ఆర్ మేజర్‌పై 0/0 నుండి 5/0 +330వరకు పూడిక తీయడం, సిమెంట్ పనులు చేయడం జరిగింది. |
| శ్రీ మూలె రోసిరెడ్డి | 149 సొలస | 39ఆర్ మేజర్‌పై 9/7+ 110నుండి చివరి వరకు పూడిక, సిమెంట్ పనులు చేయడం, జంగాలపల్లి ఎత్తిపోతల పథకం |
| శ్రీ ధనేకుల బాబు | 150 మేడికొండూరు | 46ఎల్ నరుకుళ్ళపాడు మేజరుపై 0/0 నుండి 3/5వరకు పూడిక, సిమెంట్‌పనులు చేయడం జరిగింది. |
| శ్రీ కంకణాల కృష్ణారావు | 151 శిరిపురము | 46ఎల్ నరుకుళ్ళపాడు మేజరుపై 3/5 నుండి 8/6వరకు పూడిక, సిమెంట్ పనులు చేయడం జరిగింది. |
| శ్రీ కె. రఘునాధరావు | 152 పాటిబండ్ల | 46ఎల్ నరుకుళ్ళపాడు మేజరుమై 8/6నుండి మై 14-0-220 వరకు పూడిక, సిమెంట్ పనులు చేయడం జరిగింది. |

# సహకారరంగ విజయానికి మచ్చుతునక 'సంగం డెయిరీ'

సహకార రంగంలో దీటులేని సంస్థగా మునుగడ సాగిస్తూ 50కోట్ల రూపాయల ఆస్తులతో దక్షణ భారతదేశంలో అగ్రగామిగా నిలిచిన సంస్థ సంగండెయిరీ. జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ సహాయంతో పాలవెల్లువ పథకంలో 1997లో చేరిన సంగం డెయిరీ, అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రపంచ ప్రసిద్ధిచెందిన 'ఆనంద్' స్థాయికి చేరడానికి కృషి చేస్తున్నది. జిల్లాలో వ్యవసాయ ప్రగతికి తోడుగా, పాడిపరిశ్రమ అభివృద్ధి చెందడానికి సంఘం డైరీ దోహదం చేస్తుందనడంలో సందేహం లేదు. 'ఆనంద్' పద్ధతిలో మూడు అంచెల సహకార స్థాయిలో, గ్రామస్థాయిలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు, వీటికి అనుబంధంగా జిల్లా స్థాయిలో జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార యూనియన్ 1997 ఫిబ్రవరి 23న ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964 కింద రిజిష్టర్ చేయబడింది. అప్పటికే రిజిష్టర్ కాబడిన 81 సహకార సంఘాలు దీనికి అనుబంధాలు అయ్యాయి. ఈ డెయిరీ స్థాపన కోసం గుంటూరు, కృష్ణా,పశ్చిమ గోదావరి జిల్లాల పాల ఉత్పత్తిదారులు 1.50 కోట్ల రూపాయల విరాళం ఇచ్చారు. ఆ మొత్తంలో 1973, 74లో 34.46 ఎకరాల స్థలం కొనుగోలు చేసి, డైయిరీ నిర్మాణానికి అప్పగించారు. అనంతరం 53 ఎకరాల భూమిని కొనుగోలు చేసి అందులో పాల సేకరణ వనరుల విభాగం, వీర్య కేంద్రాలను ఎర్పాటు చేశారు. ఈవిధంగా ప్రారంభించిన సంగం డెయిరీ నేడు 635 సహకార సంఘాలు, 280 పాల సేకరణ కేంద్రాలతో రోజుకు 2 లక్షల లీటర్ల పాల సేకరణతో అభివృద్ధి చెందినది. పాడి పరిశ్రమాభివృద్ధికి సహకార పద్ధతిలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించటమేకాక, వారు పాలు అమ్ముకోవడానికి నమ్మకమైన మార్కెట్ కల్పించటములో సంగం డెయిరీ విజయవంతమైంది. పాడి ఉత్పత్తి దారుల చే ఎన్నుకోబడిన సంఘం ప్రతినిధులు సహకార యూనియన్‌లో పాలక వర్గ సభ్యులుగా పాల ఉత్పత్తిదారులకు చెల్లించే పాల ధరల నిర్ణయం ఇతర సదుపాయాల కల్పనను పర్యవేక్షిస్తున్నారు.

1972లో సంగం డెయిరీ 1.5 లక్షల లీటర్ల వ్యవస్థాపన నిర్వహణా సామర్థ్యంతో రోజుకు 12 టన్నుల పాల పొడి, 8 టన్నుల వెన్న, 2 టన్నుల నెయ్యి తయారీ సామర్థ్యంతో 2.88 కోట్ల రూపాయల వ్యయంతో స్థాపించబడింది. అనంతరం దీని సామర్థ్యం రోజుకు 2.5 లక్షల లీటర్లకు పెంచబడినది. నెలల తరబడి పాలను ప్యాకెట్టులలో నిల్వ ఉంచుటకుగాను 2.5 కోట్ల వ్యయంతో టెట్రా ప్యాక్ యూనిట్‌ను స్థాపించారు.

రాష్ట్ర ప్రభుత్వం తొలుత అందించిన 81 లక్షల సహాయాన్ని షేరు కాపిటల్‌గా మార్చారు. దీంతో సంగం డైయిరీ ఆస్థుల విలువ 12.60 కోట్ల రూపాయలకు చేరుకొంది. దీంతో రోజుకు 2.5 లక్షల లీటర్ల పాలు ప్రాసెసింగ్, 22 టన్నుల పాల పొడి 8 టన్నుల టేబుల్ బట్టర్, 10 టన్నుల నెయ్యి తయారు చేయగలసామర్థ్యం ఏర్పడింది. డెయిరీకి అనుబంధంగా గురజాలలో 80వేల లీటర్లు, నర్సరావుపేటలో 50 వేల లీటర్లు, భట్టిప్రోలులో 30వేలు వినుకొండ 30వేల లీటర్ల సామర్థ్యంగల శీతలీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.రోజుకు వందటన్నుల ఉత్పాదన సామర్థ్యం కలిగిన పశుదాణా కర్మాగారం వుంది. గుంటూరులో 'ఇండ్యా-స్విస్' ప్రాజెక్టు క్రింద 42లక్షల వ్యయంతో విత్తన శుద్ధి కర్మాగారాన్ని నిర్మిస్తున్నారు.

సంగడెయిరీలో తయారయిన టెట్రాప్యాక్ పాలను హైదరాబాద్, విశాఖపట్నం, కలకత్తా, బెంగుళూరు తదితర ప్రాంతాలకు పంపుతున్నారు. టెట్రాప్యాక్ విభాగంలో పాలనే కాకుండా, స్టెరిలైజ్‌డ్ క్రీమ్, పండ్ల రసాలను కూడా ప్యాక్ చేస్తున్నారు. మామిడిపండ్ల రసాన్ని ఒక లీటర్ ప్యాకెట్ ద్వారా మార్కెట్ చేస్తున్నారు. జిల్లాలో రోజుకు 50వేల లీటర్ల టోన్డు, ఫుల్‌క్రీమ్ పాలను విక్రయిస్తున్నారు. నాగపూర్, మద్రాస్ నగరాలకు ట్యాంకర్ల ద్వారా పాలను సరఫరా చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పరస్పర సహాయక, సహకార సంఘాల చట్టం పరిధిలోకి 1997 డిసెంబర్ 1వ తేదీన సంగం డెయిరీ చేరింది. దేశంలో ఈ విధంగా మారిన తొలి సహకార సంస్థ సంగం డెయిరీ కావడం విశేషం. దీనివలన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థగా సంగం డెయిరీ రూపాంతరం చెందింది. సంగం డెయిరీ పాడి పరిశ్రమాభివృద్ధికి పలు పథకాలను అమలు చేస్తున్నది.

## జాతి పశువుల అభివృద్ధి పథకం

మేలుజాతి పశు సంపదను పెంపొందించడానికి ముర్రాజాతి ఆంబోతులు, జెర్సీ హాల్‌స్టీన్, ఫ్రీసయన్ ఆంబోతుల నుంచి వీర్యం సేకరించి, దానిని ఘనీకృతపరచి నిల్వ చేస్తున్నారు. ఘనీకృత వీర్యాన్ని జిల్లాలోని 110 గ్రామ స్థాయి పాల ఉత్పత్తిదార్ల సహకార సంఘాలకు సరఫరా చేస్తున్నారు. వీర్యం పంపడానికి అవకాశం లేని గ్రామాలకు ప్రతి సంవత్సరం హర్యానా నుండి 5 వేల మేలుజాతి దున్నపోతులను తెప్పించి, సహకార సంఘాలకు ఉచితంగా పంపణీ చేస్తున్నారు.

పాల ఉత్పత్తిదారుల పశువుల ఆరోగ్య సంరక్షణ కొరకు పశువైద్యుడులేని గ్రామాలకు వినుకొండ, నర్సరావుపేట, గురజాల, సత్తెనపల్లి, వడ్లమూడి, రేపల్లె, బాపట్ల కేంద్రాలుగా సంచార పశువైద్య శాలలు పనిచేస్తున్నాయి. పశువైద్య ప్రథమ చికిత్సలో శిక్షణ పొందిన 180పాల సంఘాలకు చెందిన వర్కర్లకు ప్రథమ చికిత్స చేయడానికి అవసరమైన మందులను ఉచితంగా సరఫరా చేస్తున్నారు. బీమా కంపెనీతో ఒప్పందం చేసుకుని తక్కువ ప్రీమియంకే పశువుల బీమా పథకం అమలు చేస్తున్నారు.

## పశుగ్రాస ఉత్పత్తి కార్యక్రమం

అధిక దిగుబడి ఇచ్చే పారా గడ్డి, గిన్నిగడ్డి, కో-1,కో-2, కో-3 వంటి బహువార్షికములను సంగం డెయిరీలోని 20 ఎకరాలలో పెంచుతూ నాటి కణుపులను పాల సహకార సంఘాలకు సరఫరా చేస్తున్నారు. అంతేకాకుండా పలు రకాల విత్తనాలను సబ్సిడీపై పాల ఉత్పత్తి దారులకు సరఫరా చేస్తున్నారు. హైబ్రీడ్ పశుగ్రాస విత్తనాలను రైతులతో ఉత్పత్తి చేయించి, తక్కువ ధరకు పాల ఉత్పత్తిదారులకు అందజేస్తున్నారు. పాల ఉత్పత్తిదారులకు సబ్సిడీపై గడ్డి కత్తిరించే యంత్రాలను సరఫరా చేస్తున్నారు. పశువులకు అవసరమైన సమీకృత పశుదాణా తయారుచేసే ప్లాంట్‌ను 1982లో ఏర్పాటు చేశారు. లాభ నష్టాలతో సంబంధం లేకుండా ఉత్పాదక ధరకే పశు దాణాను రైతులకు అందిస్తున్నారు. పశువులకు అవసరమైన మినరల్ మిక్చర్‌ను 50శాతం సబ్సిడీపై పాల ఉత్పత్తిదారులకు సరఫరా చేస్తున్నారు.

పాల సేకరణ కేంద్రాలకు స్వంత భవనాలు నిర్మించడానికి సంగం డెయిరీ ఆర్థిక సహాయం చేస్తున్నది. ముర్రా జాతి పడ్డలను, ఇతర జాతి పడ్డలను కొనుగోలు చేసే పాల ఉత్పత్తిదారులకు సంగం డెయిరీ సబ్సిడీ ఇస్తున్నది. సంగం డెయిరీలో 40 పడకల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేసి పశువైద్యంలో ప్రథమ చికిత్సలో శిక్షణ అందజేస్తున్నది. సంగం డెయిరీకి వచ్చే లాభాలను దృష్టిలో ఉంచుకుని పాల సహకార సంఘాలకు 'బోనస్' ఇస్తున్నారు. పాల ఉత్పత్తిదారులకు సంగం డెయిరీ ప్రమాద జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నది. బీమా పథకం క్రింద లక్ష మంది పాల ఉత్పత్తిదారులు ఉపయోగపడాలనే ఉద్దేశంతో బీమా ప్రీమియం పూర్తి మొత్తాన్ని సంగం డెయిరీవారే చెల్లిస్తున్నారు.

# NIIT

## V.Srinivasa Rao

Managing Director
Lunar Information
Technologies (P.) Ltd.
(A Licensee of NIIT Ltd.)

**NIIT Narasaraopet Centre**

9-7-39, Arundelpet,
Narasaraopet-522 601
A.P. India
Tel : +91 (08647) 25240

# రజిత క్రాప్‌కేర్ ప్రై. లిమిటెడ్

జి 7 ఆదిత్య అపార్ట్‌మెంట్స్, దుర్గానగర్ కాలనీ,
పంజాగుట్ట - హైదరాబాద్

వాడండి ! మీ పంటల అధికోత్పత్తికి ధమన్ పెన్సిబావో



రైతు శ్రేయోరాజ్యానికి, 21వ శతాబ్దానికి ధమన్ స్వాగతం

ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్

## యిన్నారెడ్డి అండ్ బ్రదర్స్

ప్రొ : జి.యిన్నారెడ్డి
హెడ్డాఫీస్: తూబాడు, బ్రాంచ్: నాదెండ్ల
గుంటూరుజిల్లా.
ఫోన్: 58826 (ఇ), 58721 (ఆ)
"చిన్న" "స్వామి"

నూతన సంవత్సర శుభాకాంక్షలు...

# నవోదయ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ (మహిళా) ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్

12-1-106 షాలెమ్ నగర్,
నరసరావుపేట, గుంటూరుజిల్లా.
ఫోన్: 08647 - 23006

**ఎస్.కె.ఎండి.ఖాశింవలి,**
కరస్పాండెంట్

# కృష్ణ నర్సింగ్‌హోమ్

నాగసరపు రామారావు కాంప్లెక్స్, పల్నాడ్ రోడ్,
నరసరావుపేట - 522 601 Ph : Hosp : 27492

**డా॥ చదలవాడ కృష్ణమోహన్,** M.B.B.S., D.T.D.C.

గుండె, నిమ్ము, ఆయాసం, క్షయ (టి.బి.), ఎలర్జి, ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక వైద్యనిపుణులు
అత్యవసర చికిత్సా విధానంలో ఉస్మానియా జనరల్ ఆసుపత్రి హైదరాబాద్‌లో తర్ఫీదు పొందినారు.
సింగరేణి కాలరీస్ లిమిటెడ్‌లో ఫిజిషియన్‌గా పనిచేసినారు.

నరసరావుపేట పట్టణ మరియు పరిసర గ్రామ ప్రజలకు శుభవార్త. నరసరావుపేట పట్టణంలో మొట్టమొదటిసారిగా అతిచేరువలో గుండె, ఊపిరితిత్తుల నిపుణుల హాస్పటల్ ప్రారంభించడమైనది.

1. ఆయాసం ఎక్కువగా వున్న రోగులకు నెబ్యులైజర్ ద్వారా కొన్ని క్షణాల్లోనే ఉపశమనం కలిగించబడును.
2. ఊపిరితిత్తుల బలము తెలుసుకొనుటకు పీక్‌ఫ్లో మీటర్ ద్వారా చికిత్స చేయబడును.
3. ఇన్‌హేలర్స్, రోటోహేలర్స్ ద్వారా ఉబ్బసవ్యాధికి చికిత్స చేయబడును.

SR

# Sri Ranjitha

**CHITS (P) LTD**

D.No.6-20-84A,
8/1, ARUNDELPET
**GUNTUR-522 002**
**(A.P.)**
**PH: 230449**

*Chairman:*
**D. LINGA MURTHY**
*Mg. Director:*
**B. UMA MAHESWARA RAO**

# SIVAM
## INFO SERVICES

**WEB Hosting**

**WEB Designing**

**E-Commerce**
**JAVA, C, C++**

1. With Java we will Providing Sun Internation Original Meterial and
2. In Guntur first time we are providing 14 Hrs. On line Practicals per day

**SIVAM INTERNET SERVICES**
Grandhi Complex,
5/1 Brodipet, Guntur

**నీటి వినియోగదారులకు శతాబ్ది శుభాకాంక్షలు . .**

# వృధా నీటిని అరికడదాము !
# పంట భూములకు మళ్ళిద్దాము !!
# బంగారుపంటలు పండిద్దాము !!!


చావా రామారావు, ప్రెసిడెంట్

**చావ రామారావు** ప్రెసిడెంట్
నీటి వినియోగదారుల సంఘం
మాడుగుల , గురజాల మండలం - 522 415
గుంటూరుజిల్లా.

మిలీనియం 2000 సం॥ శుభాకాంక్షలు...

# అభివృద్ధిపథంలో కృష్ణనగర్ గ్రామ పంచాయతీ

## తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా



రెబ్బాపురం ఆదాం,
సర్పంచ్

చింతలపూడి దేవసహాయం
వైస్ ప్రెసిడెంట్

వి. చెన్నయ్య ఎం.ఎ.,బి.ఇడి.
ఇ.ఒ.

**పంచాయతీ పాలకవర్గం**

1. గోలి తేరేజమ్మ,
2. షేక్ అషపున్నిషా,
3. షేక్ అబ్దుల్‌నభి,
4. షేక్ సైదులు,
5. నల్లపు నవరత్నం,
6. సి.హెచ్. వెంకటేశ్వర్లు,
7. పెరవల కోటేశ్వరమ్మ,
8. ఎనమల ఏలిషా,
9. షేక్ ఇబ్రహీం,
10. షేక్ షఖీనాభీ,
11. కొర్రపాటి రమణ,
12. బూరగడ్డ మోజేష్,
13. కంచర్ల పెద్ద దుర్గారావు

**సిబ్బంది:** పి.వి. రమణమూర్తి-జూనియర్ అసిస్టెంట్, సి.హెచ్. బాలనరసింహరావు-బిల్‌కలెక్టర్, వి. వీరయ్య-అటెండర్

**ఎం.పి.టి.సి. మెంబర్లు:** షేక్ మీరాబీ, యండ్లూరి శోభారాణి, కొలనుకొండ యేషయ్య

## అభివృద్ధి పనులు

1. 3లక్షల రూపాయలతో ప్రకాష్‌నగర్, డోలాస్‌నగర్, నులకపేటల్లో సి.సి.రోడ్లు నిర్మాణం
2. 1.50లక్షలతో బ్రహ్మానందపురం డ్రెయిన్స్ నిర్మాణం
3. లక్ష రూపాయలతో ప్రకాష్‌నగర్ ప్రాంతములో డ్రెయిన్స్-కల్వర్టుల నిర్మాణం
4. 1.20లక్షలతో డోలాస్‌నగర్‌నుండి గాంధీనగర్‌వరకు డ్రెయిన్స్
5. నులకపేట ప్రాంతములో 50వేల రూపాయలతో డ్రెయిన్స్ నిర్మాణం
6. జడ్.పి. నిధులనుండి బ్రహ్మానందపురంనుండి కొలనుకొండ సరిహద్దువరకు 4లక్షలతో తారురోడ్డు నిర్మాణం
7. ఎం.పి. మాజీ ఎం.ఎల్.ఎ. నిమ్మగడ్డ కృషి ఫలితంగా 1.40లక్షలతో డోలాస్‌నగర్, ప్రభునగర్, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లోకి విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు
8. 2లక్షల రూపాయలతో గ్రామము మొత్తం రబ్బీసు రోడ్లు
9. మాజీ ఎం.పి. శివశంకర్, మాజీ ఎం.ఎల్.ఎ. నిమ్మగడ్డ రామ్మోహనరావు కృషిఫలితంగా 22 రిగ్గుపంపుల నిర్మాణం పూర్తయ్యాయి. మరో ఆరు శాంక్షన్ అయ్యాయి.
10. మెయిన్‌రోడ్డునుండి నులకపేటవరకు 3లక్షలు జిల్లాపరిషత్ నిధులతో తారురోడ్డు నిర్మాణం
11. 3లక్షల రూపాయలతో గ్రామములో వివిధస్కూళ్ళకు అదనపు గదుల నిర్మాణం
12. ఎం.పి., ఆర్.టి.సి. వారి సహకారంతో 50వేల రూపాయలతో నులకపేటలో బస్‌షెల్టర్ నిర్మాణం.
13. 6లక్షల రూపాయలతో 5 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పూర్తి.

# 200 సం॥ చరిత్రగలిగిన తోలుబొమ్మలాట

**తరతరాలుగా ఖ్యాతి గడించిన తోలుబొమ్మలాట కళ**

అనాదికాలంగా ప్రభుత్వ ఆదరణ కరువై తమ ప్రతిభను చాటుకునేందుకు అవకాశాలు లేక కనుమరుగై పోతున్న ప్రాచీన కళ అయిన 'తోలుబొమ్మలాట'లు నేటికీ తమ వృత్తిని పోగొట్టుకోకుండా అడపాదడపా ప్రదర్శనలతో తమ కీర్తి ప్రతిష్టలను మర్రిపాడు మండలం డి.సి. పల్లి నుండి డెన్మార్క్ వరకు తీసుకెళ్ళిన ఘనత డి.సి.పల్లి తోడుబొమ్మలాటల వాండ్లకు దక్కుతోంది. ఢిల్లీ నుంచి డెన్మార్క్ దాకా తోలుబొమ్మలాట ప్రదర్శించిన ఈ ఘనత వీరికి కిరీటం. ప్రాచీన కళల్లో ఒకటైన తోలుబొమ్మలాటకు అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించి పెట్టి నెల్లూరుజిల్లా కళాకారుల ప్రతిభా పాటవాలను వీరు చాటుకొన్నారు. డి.సి.పల్లి గ్రామంలో తోలుబొమ్మలాటలు ప్రదర్శించే 15 కుటుంబాలవారు నేటికీ వున్నారు. అయితే గత కాలంనాటి ప్రాభవం వారికిప్పుడు లేదు. మళ్ళీ ఆరోజులు వస్తాయోలేదో తెలియని ఆశలతో వారు వున్నారు. తోలుబొమ్మలాటలకు మళ్ళీ మంచిరోజులొస్తాయని ఆశిస్తూ, ప్రస్తుతం వారు గతకాలంనాటి స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకొంటూ మురిసిపోతూ వుంటారు. తోలుబొమ్మలాటలు మొట్టమొదటిగా నెల్లూరు జిల్లాలో వడియరాజుల కాలంనుండి తమ తాతముత్తాలు, తమతండ్రులు ప్రదర్శించేవారని డి.సి.పల్లిలోని కళాకారులలోని వృద్ధులు నుమరువేసి చెబుతున్నారు. వీరు చెప్పేదాన్ని బట్టి దాదాపు 200 సంవత్సరాల క్రితం నుంచి తోలుబొమ్మలాటలు ఆడించేవారు. ఈ తోలుబొమ్మలాటలనే కులవృత్తిగా స్వీకరించి వీరు అనేకప్రాంతాలకు వెళ్ళి తోలుబొమ్మలాటలాడి పొట్ట పోసుకొనేవారు. రైతులకు పంటలు పండి ఇంటి నిండా ధాన్యం వచ్చిన సమయంలో రైతులను తోలుబొమ్మలాటలద్వారా ఆనందింపజేసి మెప్పించి ఇంటింటికీ వెళ్ళి కొంత ధాన్యాన్ని సేకరించి ఆ వచ్చిన ఫలితంలో వారి పెద్దలు కాలం గడిపేరని ప్రస్తుతం వృద్ధులు తెలిపారు. కడప, అనంతపురం, బళ్ళారి, కాకినాడ, బద్వేలు, చెన్నంపల్లి వంటి ప్రాంతాలలోనే గాక నెల్లూరుజిల్లాలో మర్రిపాడు మండలంలోని డి.సి.పల్లి, అనంతసాగరం మండలం లింగంగుంట, మినగళ్ళు, ఆత్మకూరు మండలంలోని ఇసుకపల్లి, వెన్నవాడ గ్రామాలలో ఈ కళాకారులు నివసిస్తున్నారు. ప్రస్తుతం పెరిగిన నాగరికత దృష్ట్యా టి.వి.లు, వీడియోలు, సినిమా థియేటర్లు రంగప్రవేశం చేయడంతో తోలుబొమ్మలాటలకు గతకాలంనాటి ఆదరణ లేకుండా పోవడంతో వీరు ప్రస్తుతం ఎక్కడైనా ప్రభుత్వ సాంఘిక కార్యక్రమాలకు ఆహ్వానిస్తేనే వెళుతూ మిగిలిన సమయంలో కూలీనాలీ చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలోని డి.సి.పల్లిలో వున్నవారు మాత్రమే వీరు దీనిమీద ఆశలు పెంచుకొని ఆడపాదడపా ప్రదర్శనలకు వెళుతున్నారు. మిగిలినచోట్ల పూర్తిగా ఈ వృత్తికి స్వస్తిపలికి కొద్దిపాటి పొలాలను సాగుచేసుకొంటూ కూలీనాలీ చేసుకొంటూ బ్రతుకు వెళ్ళదీస్తున్నారు. డి.సి.పల్లిలో ప్రభుత్వ గుర్తింపు పొందిన వృద్ధ కళాకారుడు కుమార రాజా (85 సం॥) తోలుబొమ్మలాటల పుట్టుపూర్వోత్తరాలను 'ప్రజాశక్తి' కి తెలిపారు. ప్రస్తుతం రెండు కాళ్ళు చచ్చురావడంతో తిరగలేని స్థితిలో మంచంలోనే కాలం వెళ్ళదీస్తున్నాడు. ఆయన చెప్పిన దానిబట్టి తాము చిన్నతనంలోనే తన తాత ముత్తాతల నుంచి కళను నేర్చుకొన్నామని, డి.సి.పల్లిలోని 15 కుటుంబాలు నేటికీ తోలుబొమ్మలను నమ్ముకొని పూటగడవకపోవడంతో తమవారంతా కూలీపనికి వెడుతున్నారని అన్నారు. రవాణా సౌకర్యాలు కూడా లేని రోజుల్లో ఒంటెద్దుబండ్లు గూడూబండ్లు నిర్మించుకొని ఇంటిల్లిపాదీ మైళ్ళతరబడి వెళ్ళి తోలుబొమ్మలాటలు ప్రదర్శించే వారమని అన్నారు. ప్రజలు సుదూర గ్రామాలనుంచి సైతం కాలినడకన, ఎద్దులబండ్లలోను, వృద్ధులు డోలికలను వచ్చి తమ ప్రదర్శనలను చూసి ఆనందించేవారని, దానితో తాము తృప్తిగా ఫీలయ్యేవారమని ఆయన గత స్మృతులను నెమరువేసుకొని కుమారరాజా సంతోషించారు. మారుతున్న కాలంతోపాటు తమకళకు కాలం చెల్లుతోందని, భవిష్యత్‌లో ఈ కళ పూర్వపు స్థాయికి చేరుకుంటుందని ఆశమాత్రం తమకు వుందని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఏ కళఅయినా పూర్తిగా కనుమరుగయ్యాక ప్రజలకు మళ్ళీ ఆ కళను చూడాలనే ఉబలాటం పుట్టడం సహజమని, అలాగే తోలుబొమ్మలాటకు కూడా మంచిరోజులు వస్తాయని కుమార్‌రాజా వాదించారు. డి.సి. పల్లిలో ప్రారంభమైన తమ ప్రదర్శనలు స్వదేశంలోనే గాక డెన్మార్క్, కెన్యా లాంటి విదేశాలలో కూడా ఖ్యాతి గడించాయని కుమార్‌రాజా అన్నారు. తోలుబొమ్మలాట ప్రదర్శనలిచ్చి వీరు అనేకసార్లు ఎన్నో బహుమానాలను అందుకున్నారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిలు స్వయంగా తిలకించి తమతో మాట్లాడారని కుమార్‌రాజా తెలిపారు. 1981వ సంవత్సరంలో ఆనాటి రాష్ట్ర గవర్నర్ అబ్రహాంగారు, 1990లో సూర్జిత్‌సింగ్ బర్నాలా కూడా వేళాల సందర్భంగా డెన్మార్క్‌దేశంలో మనదేశ రాయభారి నుంచి అవార్డును పొందామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్ కుముద్‌బెన్ జోషి నుండి ఆమె మహారాష్ట్ర గవర్నర్‌గా వుండగా అవార్డులు పొందామని అన్నారు. విజయవాడ, కడప ఆకాశవాణి కేంద్రం, హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రాలలో కూడా తాము అనేకసార్లు ప్రదర్శనలిచ్చామన్నారు. రామాయణం, మహాభారతం ఇతి వృత్తాలుగా తీసుకొని తాము మైరావణ, అత్రికాయుద్ధం, ఇంద్రజిత్తుయుద్ధం, సులోచన సహగమణం, రామారావడయుద్ధం, లంకాదహనం, పాతాళదహనం, పద్మవ్యూహం, కర్ణపర్వం, ద్రోహపర్వం, విరాటపర్వం, శ్రీకృష్ణరాయభారం, అశ్వమేధయుగం, సైంధవవధ, గయోపాఖ్యానం లాంటి కథలను వీరు తోలుబొమ్మలాటలో ప్రదర్శించారు. వీరు ఎక్కడవున్నా ఐక్యమత్యంగా మెలుగుతారు. ఐక్యమత్యానికి తోలుబొమ్మలాట కళాకారులే నిదర్శనం. ఒక తోలుబొమ్మలాటను ప్రదర్శించాలంటే కనీసం ఎనిమిది మంది కళాకారులు అవసరం వుంటుంది. వారిలో ఇద్దరు మహిళా కళాకారులు తప్పనిసరి. ఒక ప్రదర్శనకు దాతలుగానీ, ప్రభుత్వంగానీ వెయ్యిరూపాయల నుండి 2వేల రూపాయల వరకూ పారితోషికంగా ఇస్తారు. ఆమొత్తాన్ని డి.సి.పల్లిలోని 15 కుటుంబాలవారు సమానంగా పంచుకోవడం వారి ఐక్యమత్యానికి మచ్చుతునక. ఏ కుటుంబంలోని వారు ప్రదర్శనలిచ్చినా మిగిలిన వారి కుటుంబాలలోని చంటిపిల్లవాడినుండి కురువృద్ధుల వరకూ వాటాలుపెట్టి పంచుకొంటారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం 3,4 ప్రదర్శనలను పౌరసంబంధాలశాఖ ఆధ్వర్యంలో ఆడించి తమకు పారితోషకం యిస్తుందని, ప్రతినెలా 4,5 ప్రదర్శనలను యిప్పించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. సాంఘిక, పౌరాణిక కళలకు ఆదరణ కరువవుతున్న ఈ రోజుల్లో ప్రభుత్వం అండదండలే తమకు శరణ్యమని కళాకారులు చెప్పారు. భారత సంస్కృతికి అద్దం పట్టే జానపదాలను బ్రతికించడం ప్రభుత్వధ్యేయంగా పెట్టుకోవాలని తమ కోరికగా వారు చెప్పారు. తోలుబొమ్మలాటలతో పాటు వీధినాటకాలు, భాగోతాలు ఆడడం కూడా ఈ కళాకారులకు వెన్నతో పెట్టిన విద్య. వీధినాటకాలలో చిత్రాంగి, దేవయాని, నిరాటపర్వం, సావిత్రి, హరిశ్చంద్ర, లవకుశ, యార్కండేయ, దక్షయజ్ఞం లాంటి నాటకాలు వీరు ప్రదర్శనలిస్తారు. ఈ ఆటలకు కూడా వీరికి అదే పారితోషకం ఇస్తారు. నాటకాలు ఆడేందుకు ప్రస్తుతం డ్రస్సులు, విగ్గులు మొదలగు నాటక ఖర్చులు అధికం కావడంతోనూ, ఛార్జీలు అధికం కావడంవల్ల తమకు చేతికి మిగిలేది చాలా కొద్దిమొత్తమేనని అన్నారు. గతంలో 26 సంవత్సరాలపాటు నెల్లూరుజిల్లా పరిశ్రమల కేంద్రంవారు డి.సి. గ్రామంలో తోలుబొమ్మల తయారీ కేంద్రాన్ని నిర్వహించారు. కుమార్‌రాజాను ఆ కేంద్ర నిర్వాహకునిగా ఎంపికచేసి మొదట్లో నెలకు 75 రూపాయల జీతం ఇచ్చేవారు. 1991లో ఆయన ఉద్యోగ విరమణ చేసేనాటికి అది 850 రూపాయలకు పెరిగిందని తెలిపారు. ఈ తోలుబొమ్మల తయారీకి అవసరమైన సామాగ్రిని, మేకతోలును జిల్లా పరిశ్రమల కేంద్రమే అందించేది. వీరు తయారుచేసిన బొమ్మలను కేంద్రమే దేశ, విదేశాలలో విక్రయించి లాభాలు గడించే ఈ బొమ్మలను మేకతోలుతోనే అధికంగా తయారుచేసేవారమని కుమార్‌రాజా తెలిపారు. మార్కెట్‌లో వీటికి డిమాండ్ తగ్గిపోవడంతో ఈ తోలుబొమ్మల తయారీ కేంద్రం మూతబడింది. ఇంత విశిష్టత కళ ఈ తోలుబొమ్మలాట కళను ప్రభుత్వం ఇకనైనా ఆదరించి తమను ఆదుకోవాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

**ఎన్. తిరుపతి, మర్రిపాడు.**

# ప్రగతిపథంలో ప్రత్తిపాడు గ్రామపంచాయతీ

## ప్రత్తిపాడు మండలం, గుంటూరుజిల్లా. ఫోన్: 280074

చెన్నుబోయిన యల్లమందరావు,
సర్పంచ్

డా॥కోడెల శివప్రసాదరావు
ఎం.ఎల్.ఎ.

మీర్ అబ్దుల్లా
కార్యనిర్వహణాధికారి


షేక్ కరీముల్లా,
ఉపసర్పంచ్

శ్రీ రామసుబ్బారావు
9వ వార్డు మెంబరు

### పంచాయతీ నిధులతో చేసిన అభివృద్ధి పనులు

**1996-97లో**

★ 48,719 వ్యయంతో 6 గ్రావెల్ రోడ్లు
★ 10,128 రు. వ్యయంతో ఒక మెటల్‌రోడ్డు రిపేరు
★ 19,146 రు. వ్యయంతో ఒక సైడ్ కాల్వ
★ రు.10,701 వ్యయంతో ఒక వాల్‌పేట్ నిర్మాణం
★ రు.9,529 వ్యయంతో రోడ్డు మరమ్మతుల రిపేరు
★ రు.11,261 వ్యయంతో చెరువుదగ్గర మెట్ల నిర్మాణం
★ రు.27,598 వ్యయంతో మూడు చెరువులకు మంచినీటి సరఫరా

**1997-98సం॥లో**

★ 63,875రూపాయల వ్యయంతో 8 గ్రావెల్‌రోడ్లు
★ రు.4,808 వ్యయంతో తూర్పుపాలెం చెరువుకు నీరుపెట్టుట

### చేయవలసిన పనులు

**1998-99సం॥లో**

★ 10వ ఆర్థిక కమిషన్ గ్రాంటుతో రెండులక్షల వ్యయంతో రెండు మెటల్‌రోడ్ల నిర్మాణం
★ 50వేల వ్యయంతో రెండ్లబండల రోడ్ల నిర్మాణం
★ 3లక్షల వ్యయంతో ఫిల్టర్‌బెడ్‌లో ఇసుక మార్పిడి

**జె.ఆర్.వై. నిధులతో**

★ 40వేలతో సైడ్‌కాల్వల నిర్మాణం
★ 10వేల వ్యయంతో తూర్పుపాలెంలో కల్వర్టుల నిర్మాణం
★ 30వేల వ్యయంతో 10వ వార్డులో కల్వర్టుల నిర్మాణం
★ లక్షా 42వేల వ్యయంతో గ్రావెల్‌రోడ్ల నిర్మాణం
★ మూడున్నర లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

టి. శ్రీనివాసరావు
2వ వార్డు మెంబరు

శ్రీ పమిడి సుబ్బారావు
10వ వార్డు మెంబరు

### జె.ఆర్.వై. గ్రాంటుతో చేసిన పనులు

**1996-97సం॥లో**

★ రు.57,669 వ్యయంతో 11 గ్రావెల్ రోడ్ల నిర్మాణం ★ రు.95,065 వ్యయంతో 4 కల్వర్టులు
★ రు.35,000 వ్యయంతో ఒక సైడ్‌కాల్వ

**1997-98సం॥లో**

★ రు.19,169 తో ఒక వాల్ ఫిల్ట్ నిర్మాణం ★ 20వేలరూపాయలతో పంచాయతీ పార్కు
★ 20,870తో పనులకు చెల్లించడం జరిగింది. ★ 12,067తో పి.ఎస్, ఛార్జీలు చెల్లించడం జరిగింది.

శ్రీమతి యల్లం పరమేశ్వరమ్మ
4వవార్డు మెంబరు

శ్రీ షేక్ నూర్‌బాషా బాబు
11వ వార్డు మెంబరు

మెంబర్లు:- శ్రీమతి గొడ్డేటి విజయలక్ష్మి, 3వ వార్డు మెంబర్
-శ్రీమతి ఆలపాటి ఆదెమ్మ 12వ వార్డు మెంబర్
-శ్రీ మెరికనపల్లి గోపాలరావు 13వ వార్డు మెంబర్
-వాసిమళ్ళ కోటేశ్వరరావు 15వ వార్డు మెంబరు
సిబ్బంది :- పి. శ్రీమన్నారాయణరెడ్డి బిల్ కలెక్టర్, కె. బాపయ్య, అటెండరు

శ్రీమతి బుర్రి లలితమ్మ
5వవార్డు మెంబర్

శ్రీ వెల్లటూరి సుబ్బారావు
14వ వార్డు మెంబరు


శ్రీ జి. కోటేశ్వరరావు.
6వ వార్డు మెంబర్

శ్రీమతి రాచకుంట సుభద్ర
7వ వార్డు మెంబర్

శ్రీ మంతెం కోటిరెడ్డి
8వవార్డు మెంబర్

శ్రీ ఎం. శ్రీనివాసరెడ్డి
16వ వార్డు మెంబరు

★ ప్రపంచంలో రెండే వర్గాలు. అవి దోచుకునేవారు, దోచుకోబడేవారు

- మార్క్స్

★ ఇతరుల దోషాలు ఎన్నడం తేలిక, తనలోని దోషాలను కనుగొనడం చాలా కష్టం

- గౌతమ బుద్ధుడు

★ విజయాల వెనుక రహస్య మేదీలేదు, కష్టించి పనిచేయడమే

- టర్నర్

★ పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని ఇల్లు వంటిది

- మావో

★ ఆలోచనను ప్రతిబింబింపచేయని చదువు జీర్ణంకాని ఆహారం వంటిది

- బర్క్

★ న్యాయం గెలుస్తుందన్నమాట నిజమే, కాని గెలిచేదంతా న్యాయం కాదు

- శ్రీ.శ్రీ.

★ సిద్ధాంతం లేని ఆచరణ అంధప్రాయం. ఆచరణ లేని సిద్ధాంతం వ్యంధ్య ప్రాయం.

సాంఘిక సమానత్వం నాజన్మహక్కు

- అంబేద్కర్

★ శ్రమించని మేధావి, నీరులేని మేఘం వంటివారు.

హక్కులు అప్పుడప్పుడు నిద్ర పోతాయితప్ప ఎప్పటికీ చచ్చిపోవు

- అనామిక్

★ చిన్నరాతిని పూజింతినే దేవుని పొందగలిగితే, నేను పెద్దకొండను పూజించుతాను

- కబీర్

★ ఈ ప్రపంచ విముక్తి కర్తవ్యాన్ని నిర్వహించటమనేది శ్రామికవర్గం యొక్క చారిత్రక కర్తవ్యం

- ఏంగెల్స్




Formals & Casuals - 100% Cotton Made from Imported Italian Fabric of Montie
❑ Check for 3D Hologram on genvine products ❑ (R) Trademarks registered. 154397 / 12.6.1952
The Crocodile Gallery : Guntur : Naaz Centre. Ph : 0863 225595
Prices Shirts Rs. 440/- Onwards. T-Shirts Rs.400/- onwards. Trousers Rs. 790/- Onwards. Jeans Rs. 630/- Onwards. Undergarments Rs. 46/- Onwards. *Maximum Recommended Retail Price
▼ Shirts ▼ T-Shirts ▼ Jeans ▼ Trousers ▼ Undergarments ▼ Socks ▼ Ties ▼ Belts

Grams: "SELWELL" Ph : Off: 231185, Res: 355656
GAS & GENERAL TRADERS
H.P.GAS DISTRIBUTORS
3rd line, Brodipet, GUNTUR-522 002.
K. Ravindra

మా యొక్క ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు 21వ శతాబ్ది శుభాకాంక్షలు
ఫోన్: నెం.237960 (షాప్), 231138 (రెసి)
నమ్మకమైన 22 కారట్ల బంగారునగలు కొరకు
తాజ్ జ్యూయలర్స్
షాప్‌నెం.4. రోహిణీప్లాజా, 4/1, బ్రాడీపేట, గుంటూరు - 2.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...
"పుస్తకాలు అలంకరణ కోసం కాదు. కాని పుస్తకాలంత అందంగా ఇంటిని అలంకరించే సామగ్రి మరొకటి లేదు"
యు. వెంకటరెడ్డి
అధ్యక్షులు
అసోసియేషన్ నెం. 41
గుండపల్లి సాగునీటి సంఘం,
గుంటూరుజిల్లా.

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...
బాపూజీ రైస్ & ఫ్లోర్ మిల్
పిల్లుట్ల, గుంటూరుజిల్లా.
ప్రొ॥ చింతారెడ్డి పుల్లారెడ్డి.

2000 నూతన సంవత్సర శుభాకాంక్షలతో


బలహీనవర్గాల నాయకుడు శ్రీ జంగా కృష్ణమూర్తిని గురజాల ఎం.ఎల్.ఏ.గా ఎంతో పట్టుదలతో గెలిపించిన, గెలుపుకు కృషిచేసిన నియోజకవర్గంలోని అన్నివర్గాల నాయకులకు, ఓటర్లకు, ముఖ్యంగా కాంగ్రెస్ మహిళా ఓటర్లకు, నూతన సంవత్సరంలోకి అడుగువేస్తున్న యువ నాయకుడు శ్రీ జంగా కృష్ణమూర్తిగారికి నా నూతన 2000 శతాబ్ది శుభాకాంక్షలతో...
మీ మాశెట్టి గురుస్వామి, రెంటచింతల

నూతన సహస్రాబ్ది శుభాకాంక్షలతో...

# అభివృద్ధిపథంలో ప్రాతూరు గ్రామపంచాయతీ

తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా



సర్పంచ్: **ప్రాతూరి సామ్యేలు**

ఉపసర్పంచ్: **ప్రాతూరి కోటేశ్వరమ్మ**



## పాలకవర్గం

1. ఓర్సు తిరుపతమ్మ,
2. కావూరి నరసింహారావు,
3. రెడ్డిబత్తుల చంద్రశేఖరరెడ్డి,
4. ప్రాతూరి గాయత్రి,
5. ప్రాతూరి వీరయ్య,
6. నెమలికంటి రవి,
7. డోకుపర్తి రాజు,
8. గుర్రపు రత్తయ్య,
9. ప్రాతూరి జాన్

## అభివృద్ధి పనులు

1. గ్రామములో 1.50లక్షలతో స్కూలు నిర్మాణం
2. 13మందికి వృద్ధాప్య పింఛన్లు ఇప్పించటం జరిగింది.
3. వితంతు పెన్షన్ ఒకరికి ఇప్పించడం జరిగింది.
4. ఆపద్బంధు స్కీమ్ క్రింద లక్ష రూపాయల చొప్పున ఇద్దరికి ఇప్పించారు.
5. జె.ఆర్.వై. నిధులు 40వేలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం
6. 10వ ఆర్థికసంఘం నిధులు 23వేలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం
7. లక్షరూపాయలతో పి.డబ్ల్యు.డి. కరకట్టమీద రబ్బిస్‌రోడ్డువేయుట
8. మార్కెట్‌యార్డునుండి మూలపాడు డొంక లక్ష రూపాయలతో నిర్మాణం
9. గత ఎం.పి., ఎం.ఎల్.ఎ. గ్రాంటునుండి 52 ఎస్.సి. కుటుంబాలకు గృహనిర్మాణం పథకం అమలుచేయటం జరిగింది.
10. వాటర్‌స్కీమ్‌కు 13వేలతో బోరు నిర్మాణం, 50వేలతో ప్రహరీగోడ నిర్మాణం
11. 1.25లక్షలతో అంగన్‌వాడీ బిల్డింగ్, 80వేలతో డిపెప్ బిల్డింగ్, 1.30లక్షలతో మహిళామండలి బిల్డింగ్ నిర్మాణం
12. గర్భిణీస్త్రీలకు 500 రూపాయలచొప్పున 46మందికి ఇప్పించటం జరిగింది.
13. డ్వాక్రా గ్రూపులు గ్రామములో 7 నడుస్తున్నాయి.
14. గ్రామములో ఎస్.సి. రైతులకు 3 పవర్ స్ప్రేయర్లు ఇప్పించడమైనది.
15. 27మందికి ఆదరణ పథకంద్వారా వృత్తి పరికరాలు అందజేత.
16. 99మంది డ్వాక్రా మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇప్పించుట.

మిలీనియం స్పెషల్ ప్రచురిస్తున్న "ప్రజాశక్తి"కి తాడేపల్లి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

# ప్రగతిపథంలో తాడేపల్లి గ్రామపంచాయతీ

తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా

శ్రీమతి డి.శ్రీనివాసకుమారి
సర్పంచ్



వై. మల్లారెడ్డి
ఇ.ఒ.:

## పంచాయతీ పాలకవర్గం

**1. శ్రీమతి డి. శ్రీనివాసకుమారి,** సర్పంచ్

2. శ్రీ ఎం.డి. ఉమ్మర్ ఉపసర్పంచ్
3. శ్రీమతి దొంతిరెడ్డి పద్మావతి,
4. శ్రీ బుర్రముక్కు వెంకటప్పారెడ్డి,
5. శ్రీమతి ఉయ్యాల వెంకాయమ్మ,
6. శ్రీమతి కె. అర్లమ్మ,
7. శ్రీమతి చేబ్రోలు సామ్రాజ్యం,
8. శ్రీ ఉడతా వీరాంజనేయులు,
9. శ్రీ రొడ్డా జయరాజు,
10. శ్రీ వెన్నపూస మాలకొండారెడ్డి,
11. శ్రీ మేడా కోటేశ్వరరావు,
12. శ్రీ సైనపు సోము,
13. శ్రీ నెరుసు శివాజీ,
14. శ్రీ గొట్టుముక్కల రంగారావు,
15. శ్రీ దేవళ్ల శంకరరావు,
16. తాడిబోయిన చుక్కమ్మ,
17. శ్రీ ఎం.డి. అక్బర్,
18. శ్రీమతి సాతులూరి మేరీ శ్యామల,
19. శ్రీమతి శంకరపు గిరిజ,
20. శ్రీ ముళ్లపూడి ఆంజనేయులు,
21. శ్రీ దేవళ్ల వెంకటేశ్వర్లు

**అభివృద్ధిపనులు: మంచినీటి సదుపాయం:** 13.50లక్షల రూపాయల వ్యయంతో ఆర్.ఎం.ఎస్. కాలనీవద్ద 20వేల మీటర్ల ఘ.ప. గల ఓవర్‌హెడ్ ట్యాంక్ అప్పటి శాసనసభ్యులు నిమ్మగడ్డ రామ్మోహనరావుగారి కృషితో నిర్మించడమైనది. రన్నింగ్‌రూం, లంబాడీపేట, ఆర్.ఎంఎస్. కాలనీ, సంజీవనగర్, పొలకంపాడు ప్రజలు లబ్ధి పొందుతున్నారు. కత్తులపేట, అమరారెడ్డినగర్, 1వ వార్డు, కె.ఎల్. రావు కాలనీ, ఎన్.టి.ఆర్. కాలనీ, సుందరయ్యనగర్ ప్రాంతాల్లో కొండపైభాగాల్లో పబ్లిక్ కుళాయిలు ఏర్పాటుచేసి మంచినీరు సమృద్ధిగా అందించడం జరుగుతుంది. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద సుందరయ్యనగర్, మహానాడు కొంత ఏరియాలో మంచినీటి ఎద్దడి నివారించేందుకు ట్యాంక్ నిర్మాణం కోసం (ఆర్.డబ్ల్యు.ఎస్) 30శాతం కంట్రిబ్యూషన్ చెల్లించడం జరిగింది. ఇవిగాక లక్ష రూపాయల వ్యయంతో పాత ఓవర్‌హెడ్‌ట్యాంక్ మరమ్మతులు పూర్తిచేయడం జరిగింది.

**కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేసి ప్రజలకు దిక్సూచిగా నిలిచిన పంచాయతీకి ఇ.ఒ., పంచాయతీ సిబ్బంది, ప్రజలనుండి తమ సహాయసహకారాలు అన్నివేళలా ఆశిస్తూ...**

**వై. మల్లారెడ్డి,**
కార్యనిర్వహణాధికారి,
తాడేపల్లి గ్రామపంచాయతీ

**శ్రీమతి డి. శ్రీనివాసకుమారి,**
సర్పంచ్, తాడేపల్లి.

316

| Check List | | | |
|---|---|---|---|
| Book Number | SSR03A232 | Date | 15/2/2021 |
| Front Cover | YES | Back Cover | NO |
| Blank Pages | NO | | |
| Missing Pages | NO | | |
| Prepared | K.Amrutha | Scanned | B.Sandhya |
| BOOK SIZE | H 10.8 W 7.8 | Pages | 320 |

Cutting/

① ~~Cutting~~/sandhya

② Yameena